కృశ్చేవ్ అసత్యాలు

గ్రోవర్ ఫర్

1956 ఫిబ్రవరి 25న సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ 20వ మహాసభలో కృశ్చేవ్ తన సంచలనాత్మక 'రహస్య ప్రసంగం' లో స్టాలిన్, బెరియాల 'నేరాల' గురించి వెల్లడించినదంతా అనత్యమని నిరూపించగలిగినదే.

అనువాదం
యార్లగడ్డ వెంకటరావు

నవశకం ప్రచురణలు
ఇంటి నెంబరు : 26-24-38, 8వ లైను, 2వ అడ్డరోడ్డు, ఎ.టి.అగ్రహారం,
గుంటూరు - 522004, ఆంధ్రప్రదేశ్.

కృశ్చేవ్ అసత్యాలు

ఆంగ్లమూలం : **గ్రోవర్ ఫర్**

అనువాదం : **యార్లగడ్డ వెంకటరావు**

ఫోన్ : 9490098020

Email : yvrao1951@gmail.com

సర్వహక్కులు రచయితవి.

నవశకం ప్రచురణలు

ఇంటి నెంబరు : 26-24-38, 8వ లైను,

2వ అడ్డరోడ్డు, ఎ.టి.అగ్రహారం, గుంటూరు - 522004.

ఆంధ్రప్రదేశ్

ప్రచురణ సంఖ్య : **5**

ప్రథమ ముద్రణ : **నవంబరు, 2019**

ప్రతులు : **1000**

వెల : **రూ. 300/-**

ముఖచిత్ర రూపకల్పన : **లింగిశెట్టి బాజీ**

ప్రతులకు

నవశకం ప్రచురణలు

(9908236747 / 9490098020)

ప్రజాశక్తి బుక్‌హౌస్, నవతెలంగాణ బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోనూ, నవోదయ బుక్‌హౌస్(హైదరాబాద్), మైత్రీ బుక్‌హౌస్(విజయవాడ) లోనూ ఈ పుస్తకం లభించును.

ముద్రణ

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ

విషయసూచిక

పేజీ నం.

మా మాట	9
ముందు మాట	13
కృతజ్ఞతలు, అంకితం	20
ఉపోద్ఘాతం. కృశ్చేవ్ అబద్ధాల పాఠశాల: 20వ శతాబ్దపు అత్యంత ప్రభావశీలమైన ప్రసంగం.	21
అధ్యాయం1: వ్యక్తి పూజ, లెనిన్ వీలునామా	26
1.వ్యక్తి పూజ	26
2.లెనిన్ వీలునామా	30
అధ్యాయం 2 : సమిష్టి తత్వం అణచి వెయ్యబడింది.	41
3.పనిలో సమిష్టి తత్వం	41
4. తనను వ్యతిరేకించిన నాయకులను నైతికంగానూ, భౌతికంగానూ నిర్మూలించేవాడు.	42
5. భారీస్థాయి అణచివేతల గురించి..	44
6. ప్రజా శతృవు	47
7. జినోవీవ్, కామెనేవ్ లు	49
8. ట్రాట్స్కీ వాదులు	50
9. స్టాలిన్ పార్టీని విస్మరించాడు	52
అధ్యాయం 3: పార్టీ పట్ల స్టాలిన్ నిరంకుశ వైఖరి.	55
10. 'కేంద్ర కమిటీ ప్రిసైడియం నియంత్రణలో పార్టీ కమిషన్' ప్రస్తావన: అణచివేతల కాలంలో సాక్ష్యాల సృష్టి.	55
11. 1934 డిసెంబరు 1వ తేదీ ఆదేశంపై ఎనుకిడ్జే సంతకం	59

12. కిరోవ్ హత్యలో స్టాలిన్ పాత్ర ఉన్నదని
కృశ్చేవ్ పరోక్ష ఆరోపణ 60
13. పాలిట్ బ్యూరో కు స్టాలిన్, ఝుడ్నోవ్ లు 1936 సెప్టెంబరు 25న
పంపిన టెలిగ్రాం 62
14. 1937 ఫిబ్రవరి–మార్చి కేంద్రకమిటీ ప్లీనంలో
స్టాలిన్ నివేదిక. 63
15. "చాలామంది సభ్యులు సామూహిక అణచివేతలను గురించి
ప్రశ్నించారు" – ప్రత్యేకించి పావెల్ పొస్తిషేవ్ 67
అధ్యాయం 4: పార్టీ సభ్యులకు వ్యతిరేకంగా పెట్టిన 'కేసులు',
కేసులకు సంబంధించిన ప్రశ్నలు. 70
16. ఎయిఖ్ 70
17. యఝోవ్ 76
18. రుద్జుతక్ 79
19. రోజెంబ్లియం 82
20. ఐ.డి.కాబకోవ్ 85
21–24. ఎస్.వి. కొసియర్, వి.ఐఎ.చుబార్,
పి.పి. పొస్తిషేవ్, ఎ.వి.కొసరేవ్ 87
25. జాబితాలు 94
26. 1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనం తీర్మానాలు 97
27. "బెరియా ముఠా" 99
28. "చిత్రహింస టెలిగ్రాం" 100
29. బెరియా ఆదేశాలపై రోడోస్ చుబార్ నూ కొసియర్ నూ
చిత్రహింసలు పెట్టాడు. 105
అధ్యాయం 5: స్టాలిన్, యుద్ధం. 108
30. స్టాలిన్ యుద్ధ ప్రమాద హెచ్చరికలను పట్టించుకోలేదు. 108
31. వోరోనత్సోవ్ లేఖ 110
32. జర్మన్ సైనికుడు. 112
33. కమాండర్ల హత్య. 113
34. యుద్ధం ప్రారంభమైన తర్వాత స్టాలిన్ పిరికితనం 115
35. స్టాలిన్ ఒక అసమర్థుడైన కమాండర్ 117
36. ఖార్కొవ్ 1942 117
37. స్టాలిన్ గ్లోబు మీద సైనిక వ్యూహాలు పన్నేవాడు 119

38. స్టాలిన్ ఝుకోవ్ ను అవమానించాడు 120

అధ్యాయం 6: కుట్రలూ, వ్యవహారాలూ 122

39. జాతుల దేశ బహిష్కరణ 122

40. లెనిన్ గ్రాడ్ కుట్ర. 127

41. మింగ్రెలియన్ వ్యవహారం. 129

42. యూగోస్లోవియా 131

43. డాక్టర్ల కుట్ర 132

అధ్యాయం 7: బెరియా, అతని 'కుట్రలు', 'నేరాలు'.

44. బెరియా 135

45. బెరియా ముస్సావత్ తో పని చేశాడని కామిన్స్కీ ఆరోపణ. 136

46. కర్త్వేలిష్విలి 137

47. కెడ్రోవ్ 139

48. ఆర్డోనికిడ్జ్ సోదరుడు 140

అధ్యాయం 8: భావజాలం, సంస్కృతి. 143

49. సంక్షిప్త స్టాలిన్ ఆత్మకథ 143

50. సంక్షిప్త కోర్స్ 148

51. 1951 జూలై 2న స్టాలిన్ తన స్మారక చిహ్న నిర్మాణ ఆదేశంపై తానే సంతకం చేశాడు. 150

52. సోవియట్ల సౌధం. 152

53. లెనిన్ బహుమతి 152

అధ్యాయం 9: స్టాలిన్ చివరి సంవత్సరాలు. 154

54. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలపై భారీ పన్నులు విధించాలని స్టాలిన్ సూచించాడు. 154

55. స్టాలిన్ పొస్తిషేవ్ ను అవమానించాడు. 155

56. పాలిట్ బ్యూరో పని అస్తవ్యస్తం. 157

57. వొరోషిలోవ్ 'ఇంగ్లీష్ ఏజెంట్' అని స్టాలిన్ అనుమానించాడు. 158

58. ఆండ్రీవ్, 158

59. మాలటోవ్. 158

60. మికోయాన్ 158

61. ప్రిసైడియం విస్తరణ. 162

అధ్యాయం 10: సందేహాస్పద ప్రకటనల క్రోడీకరణ 163
కృశ్చేవ్ సందేహాస్పద ప్రకటనల క్రోడీకరణ 163
అబద్ధాన్ని ఎత్తి చూపడమంటే నిజాన్ని
నిర్ధారించడం అని కాదు. 170
చారిత్రక సాక్ష్యాలూ – న్యాయపరమైన సాక్ష్యాలు. 171
చిత్రహింస, దానికి సంబంధించిన చారిత్రక సమస్యలు. 174
కృశ్చేవ్ సందేహాస్పద ప్రకటనల క్రోడీకరణ 177
'వెల్లడింపులు' (Revelations) 179
క్రోడీకరణ 181
అధ్యాయం 11: కృశ్చేవ్ 'వెల్లడింపు'ల ఫలితాలు, 187
తప్పుడు పునరావాసాలు. 187
అంతిమ అభిప్రాయాలు
అధ్యాయం 12: కొనసాగుతున్న కృశ్చేవ్ మోసాల వారసత్వం 222
కృశ్చేవ్ స్టాలిన్ పై ఎందుకు దాడిచేశాడు? 222
కృశ్చేవ్ కుట్ర? 227
అలెగ్జాండర్ యస్. షెర్బకోవ్ 233
పర్యవసానాలు: సోవియట్ సమాజం పై ప్రభావం. 239
రాజకీయ పర్యవసానాలు 243
ట్రాట్స్కీ 245
సోవియట్ సోషలిష్ట వ్యవస్థలో
పరిష్కరింపబడని బలహీనతలు. 246
అనుబంధాలు – ప్రాథమిక, ఇతర మూలాల నుండి ఉటంకింపులు 249
1. వ్యక్తి పూజ 249
2. లెనిన్ వీలునామా 265
3. పనిలో సమిష్టి తత్వం 273
4. స్టాలిన్ తనను వ్యతిరేకించిన నాయకులను
నైతికంగానూ, శారీరకంగానూ నాశనం చేశాడు 284
5. సాధారణ సామూహిక అణచివేతలు 284
6. ప్రజా శత ృవు. 291
6ఎ. 'నచ్చ జెప్పడం – బోధించడం' 294
7. జినోవీవ్, కామెనేవ్ లు 295
8. ట్రాట్స్కీ వాదులు 296

9.	స్టాలిన్ పార్టీని నిర్లక్ష్యం చేశాడు	301
10.	'కేంద్ర కమిటీ ప్రిసైడియం నియంత్రణలో పార్టీ కమిషన్' ప్రస్తావన: అణచివేతల కాలంలో తప్పుడు సాక్ష్యాల సృష్టి.	303
11.	1934 డిసెంబరు 1వ తేదీ ఆదేశంపై ఎనుకిడ్జే సంతకం	303
12.	కిరోవ్ హత్యలో స్టాలిన్ పాత్ర ఉన్నదని కృశ్చేవ్ పరోక్ష ఆరోపణ	304
13.	పొలిట్ బ్యూరో కు స్టాలిన్, ఝుడ్నోవ్ లు 1936 సెప్టెంబరు 25 న పంపిన టెలిగ్రాం	306
14.	1937 ఫిబ్రవరి-మార్చి కేంద్రకమిటీ ప్లీనంలో స్టాలిన్ నివేదిక.	308
15.	"చాలామంది సభ్యులు సామూహిక అణచివేతల గురించి ప్రశ్నించారు" - ప్రత్యేకించి పావెల్ పొస్తిషేవ్	317
16.	ఎయిఖ్	323
17.	యఝోవ్	328
18.	రుద్జుతక్	342
19.	రోజెంబ్లియం	346
20.	ఐ.డి.కాబకోవ్	348
21-24.	ఎస్.వి. కొసియర్, వి.ఐఎ.చుబార్, పి.పి. పొస్తిషేవ్, ఎ.వి.కొసరేవ్	353
25.	జాబితాలు	359
26.	1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనం తీర్మానాలు	359
27.	"బెరియా ముఠా"	364
28.	"చిత్రహింస టెలిగ్రాం"	366
29.	బెరియా ఆదేశాలపై రోడోస్, చుబార్ నూ కొసియర్ నూ చిత్రహింసలు పెట్టాడు.	371
30.	స్టాలిన్ యుద్ధ ప్రమాద హెచ్చరికలను పట్టించుకోలేదు.	372
31.	వోరోనత్సోవ్ లేఖ	378
32.	జర్మన్ సైనికుడు.	380
33.	కమాండర్ల హత్య.	385
34.	యుద్ధం ప్రారంభమైన తర్వాత స్టాలిన్ పిరికితనం	388
35.	స్టాలిన్ ఒక అసమర్థుడైన కమాండర్	392

36.	ఖార్కొవ్ 1942	394
37.	స్టాలిన్ గ్లోబు మీద సైనిక వ్యూహాలు పన్నేవాడు	399
38.	స్టాలిన్ ఝుకోవ్ ను అవమానించాడు	402
39.	జాతుల దేశ బహిష్కరణ	405
40.	లెనిన్ గ్రాడ్ కుట్ర.	407
41.	మింగ్రెలియన్ వ్యవహారం.	408
42.	యూగోస్లోవియా	410
43.	డాక్టర్ల కుట్ర	412
44.	బెరియా	415
45.	బెరియా ముస్సావత్ తో పని చేశాడని కామిన్స్కి ఆరోపణ.	419
46.	కర్త్వేలిష్విలి	422
47.	కెడ్రోవ్	423
48.	ఆర్డోనికిడ్జ్ సోదరుడు	427
49.	సంక్షిప్త స్టాలిన్ ఆత్మకథ	429
50.	సంక్షిప్త కోర్స్	434
51.	1951 జూలై 2న స్టాలిన్ తన స్మారక చిహ్న నిర్మాణ ఆదేశంపై తానే సంతకం చేశాడు.	436
52.	సోవియట్ల సౌధం	437
53.	లెనిన్ బహుమతి	439
54.	సమిష్టి వ్యవసాయ క్షేత్రాలపై భారీ పన్నులు విధించాలని స్టాలిన్ సూచించాడు.	444
55.	స్టాలిన్ పొస్తిషేవ్ ను అవమానించాడు.	447
56.	పాలిట్ బ్యూరో పని అస్తవ్యస్తం.	448
57.	వొరోషిలోవ్ 'ఇంగ్లీష్ ఏజెంట్' అని స్టాలిన్ అనుమానించాడు.	449
58.	ఆంద్రీవ్.	449
59.	మాలటోవ్.	449
60.	మికోయాన్	449
61.	ప్రిసైడియం విస్తరణ	453
బిబ్లియోగ్రఫీ, మూలాలు		456
సూచిక		457

మా మాట

ఇంగ్లీషులో గ్రోవర్ ఫర్ రచించిన 'Khruschev Lied' పుస్తకానికి తెలుగు అనువాదం – 'కృశ్చేవ్ అసత్యాలు' – నవశకం ప్రచురణలు వామపక్ష అభిమానులకు సవినయంగా సమర్పిస్తోంది. గ్రోవర్ ఫర్ ఏ రాయల్టీ తీసుకోకుండానే ఈ పుస్తకాన్ని తెలుగులో ప్రచురించడానికి అనుమతించారు. ఆయనకు మా కృతజ్ఞతలు.

అలాగే మేము కోరగానే పుస్తకానికి ముందు మాట రాసి ఇచ్చిన కామ్రేడ్ బి. వి. రాఘవులు గారికి నవశకం ప్రచురణలు కృతజ్ఞతలు తెలుపుకుంటోంది.

మా సంస్థ సభ్యులు కామ్రేడ్ యార్లగడ్డ వెంకట్రావు ఒక సంవత్సరం శ్రమపడి ఉచితంగా ఈ పుస్తకాన్ని అనువదించారు. సాధ్యమైనంత వరకూ మా ముద్రణ ఖర్చులు తగ్గించుకుని మేము మా ప్రచురణలను ఏ లాభాపేక్ష లేకుండా ముద్రణ ఖర్చుకే నేరుగా పాఠకులకు అందిస్తున్నాం. అలాగే ఈ పుస్తకాన్ని కూడా ముద్రణ ఖర్చుకే పాఠకులకు అందిస్తున్నాం.

కామ్రేడ్ రాఘవులు గారు తమ ముందు మాటలో పుస్తకంలోని విషయం గురించి చాలా వివరంగా పరిచయం చేశారు కాబట్టి పుస్తకంలోని అంశం గురించి ఇక్కడ మేము మాట్లాడబోవడం లేదు. కాని ఈ పుస్తకం గురించి రెండు మాటలు.

'కృశ్చేవ్ అసత్యాలు' కాల్పనిక నవల కాదు – చారిత్రక పరిశోధనా గ్రంథం.

ఈ పుస్తకాన్ని మేము ప్రచురించడానికి తలపెట్టినప్పుడు దాదాపు అందరూ, 'ఎప్పుడో 1950 దశకంలో జరిగిన సంఘటనల గురించి ఇప్పుడు ఈ పుస్తకం ప్రచురించడం ఎందుకు?' అనీ, ప్రజలకు పుస్తకాలు చదివే అలవాటు పోయిందనీ, ఇంత పెద్ద పుస్తకాలు చదవరనీ, తేలికగా కొరుకుపడని ఇటువంటి పరిశోధనా గ్రంథాలు అసలే చదవరనీ, చెప్పారు. ఈ అభ్యంతరాలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మా మీద ఉందనుకుంటున్నాము.

ఈ పుస్తకం సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని మేము ప్రచురించడంలేదు. కమ్యూనిస్టు ఉద్యమం ఈ నాడు ఈ దుస్థితికి ఎలా చేరింది అని ఆవేదన పడే కమ్యూనిస్టు పార్టీల సభ్యులనూ, వామపక్ష అభిమానులనూ దృష్టిలో ఉంచుకుని ప్రచురించాం.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను అధ్యయనం చెయ్యక పోతే కమ్యూనిస్టు ఉద్యమం సాధించిన మహత్తర విజయాల గురించీ, అది పొందిన ఘోర అపజయాల గురించీ, ఆ జయాపజయాలకు కారణాల గురించీ ఏమీ తెలియదు. 'మీరు గొప్పగా చెబుతున్న కమ్యూనిజం ఏ లోపాలూ లేకపోతే ఎందుకు కూలిపోయింది?' అని ప్రజలు అడుగుతున్న ప్రశ్నకు కమ్యూనిస్టులు సమాధానం చెప్పలేరు. కమ్యూనిస్టు చరిత్ర రక్తసిక్త చరిత్ర అని పెట్టుబడిదారీ ప్రపంచమూ, స్టాలినిస్టు రష్యా ఒక నిరంకుశ వ్యవస్థ అని ట్రాట్ స్కీయిస్టులూ నిరంతరం చేస్తున్న ప్రచారాన్ని ఎదుర్కోలేరు. ఈ జ్ఞానం కరపత్రాల ద్వారా, వార్తా పత్రికల ద్వారా రాదు. కష్టపడి సిద్ధాంత సాహిత్యాన్నీ చరిత్రనూ చదివి అర్థం చేసుకోవాల్సిందే – మరో మార్గం లేదు. దీనికి చిన్న, పెద్ద పుస్తకాలతో నిమిత్తంలేదు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రనంతా అధ్యయనం చేసి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీల సభ్యుల మీద ఉంది. కమ్యూనిస్టు పార్టీలు దిశ మార్చకుండా జాగ్రత్తపడాలంటే వర్గ సామరస్యాన్నీ, వర్గ సంకర రాజకీయాలనూ ప్రతిపాదించే తమ తమ పార్టీలలోని 'కృశ్చేవ్' లను సాధారణ సభ్యులు గుర్తించగలగాలి. నిజమైన ఎర్రజెండాకు, నకిలీ ఎర్రజెండాకు మధ్య తేడా గుర్తించగలగాలంటే కమ్యూనిస్టు పార్టీ సాధారణ సభ్యులు తమ సైద్ధాంతిక పరిజ్ఞానం పెంచుకోవాలి. ఈ సైద్ధాంతిక పరిజ్ఞానం అధ్యయనం ద్వారా మాత్రమే వస్తుంది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికీ, సోవియట్ యూనియన్ లో సోషలిజం నిర్మాణానికీ సంబంధించిన అనేక సమస్యలను ఎదుర్కొంటూ, ప్రతీ రోజూ ఎన్నో క్లిష్టమైన సమస్యలలో తలమునకలయ్యే స్టాలిన్, రోజుకు 300 పేజీలు చదివేవాడట. ఆయన పెర్సనల్ లైబ్రరీలో 5000 కు పైగా పుస్తకాలుండేవిట. ఆయనకూ మనకూ ఉన్నవి రోజుకు 24 గంటలే. ఆయన 300 పేజీలు చదవగలిగితే మనం కనీసం పది పేజీలైనా చదవలేమా? కమ్యూనిస్టు పార్టీల సభ్యులకు మేము సవినయంగా విన్నవించేదేమిటంటే, కమ్యూనిష్టు ఉద్యమ గత చరిత్ర తెలియకపోతే, మార్క్సిస్టు సైద్ధాంతిక జ్ఞానం లేకపోతే, మీరు ఎక్కడ ఉన్నారో మీకు తెలియదు; ఎందుకు, ఎలా పోరాడాలో తెలియదు. మిత్రులకూ, మిత్రులలా నటించే శత్రువులకూ మధ్య భేదాన్ని గమనించలేరు. కమ్యూనిస్టు ఉద్యమ వైఫల్యాల గురించి ప్రజలు అడిగే ప్రశ్నలకు

సమాధానం చెప్పలేరు. మీరు క్రియాశీలంగా ఆలోచించడం మానేసి పై నాయకులు ఏం చెబితే దానికి తలలూపుతూ కేంద్రీకృత ప్రజాస్వామ్యంలో మీ పాత్రను విస్మరించినవారవుతారు. సభ్యులు క్రియాశీలంగా లేకపోతే నాయకులు ముఠాలు కట్టగలుగుతారు సిద్ధాంత ప్రాతిపాదిక మీద ఏర్పడే ఉక్కు క్రమశిక్షణకు బదులు ముఠా క్రమశిక్షణ ప్రారంభమవుతుంది. ఈ ముఠాలు ఉద్యమాన్ని నాశనం చేస్తాయి. సభ్యులు ఎదగక పోతే ఉద్యమం ఎదగదు.

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రతో పరిచయం ఉన్న సీనియర్లు పుస్తక నేపథ్యాన్ని యువ కామ్రేడ్లకు చెప్పి చదవమని ప్రోత్సహించితే తప్పక చదువుతారని మేము ఆశిస్తున్నాం.

కొంచెం కష్టమైనా సరే – కమ్యూనిస్టు ఉద్యమాన్ని పునర్నిర్మించాలనే పట్టుదలతో ఉండే వ్యక్తులు ఈ పుస్తకాన్ని చదవాలని మా కోరిక.

వారి కోసమే ఈ పుస్తకం.

తోలేటి జగన్మోహనరావు
కార్యదర్శి
నవశకం ప్రచురణలు

ముందు మాట

మోంట్ క్లెయిర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గ్రోవర్ ఫర్ 2012లో రాసిన 'Kruschev Lied' అన్న పుస్తకాన్ని తెలుగులోకి అనువదించి ప్రచురించడం ఆహ్వానించదగిన విషయం. కొంత ఆలస్యం అయినట్టు అన్పించినా ఒక మంచి పుస్తకాన్ని తెలుగు పాఠకులకు అందిస్తున్నందుకు అనువాదకులనూ ప్రచురణకర్తలనూ అభినందించాలి.

1956లో జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ ముగింపు సందర్భంగా చేసిన రహస్య ప్రసంగంలో అప్పటి పార్టీ ప్రధాన కార్యదర్శి నికిటా కృశ్చేవ్, సోవియట్ చరిత్రలోని కొన్ని కీలక ఘట్టాలను, స్టాలిన్ పాత్రను, అబద్ధాలనూ వక్రీకరణలనూ దట్టించి, చీకటి కాలంగా చిత్రించాడు. కృశ్చేవ్ ప్రసంగం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తీవ్ర చర్చకు తెర లేపింది. ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన స్టాలిన్ ను ఈ ప్రసంగం దుయ్యబట్టింది. ఈ ప్రసంగాన్ని, దానిలోని అబద్ధాలను, అంతర్యుద్ధ మేధావులూ సామ్రాజ్యవాద ప్రచారకులూ కమ్యూనిస్టులపై తమ దుష్ప్రచారాలకు సాక్ష్యంగా వినియోగించుకున్నారు. అటువంటి ప్రసంగంపై పరిశోధనా గ్రంధం కాబట్టే ఈ పుస్తకం అందరి దృష్టిని ఆకర్షించింది. స్టాలిన్ ను తీవ్రంగా విమర్శించే వారూ, అభిమానించే వారూ సహజంగానే ఈ పుస్తకంపై స్పందించారు. కొంతమంది ఈ పుస్తకాన్ని స్టాలిన్ తప్పిదాలను కప్పి పెట్టే కుటిల ప్రయత్నంగా తూర్పారపట్టారు. ఇంకొందరు కృశ్చేవ్ కుటిలత్వానికి నిదర్శనంగానూ, మచ్చలేని విప్లవకారునిగా స్టాలిన్ వ్యక్తిత్వానికి రుజువుగానూ కొనియాడారు.

ఇంగ్లీషులో 415 పేజీలున్న ఈ పుస్తకంలోని సగభాగాన్ని అనుబంధం ఆక్రమించింది. రచయిత, తన నిర్ధారణలకు ఆధారమైన ప్రాధమిక ఆధారాలనూ, ద్వితీయ శ్రేణి ఆధారాలనూ అనుబంధంలో పేర్కొన్నారు. అసలు రచన కన్నా

అనుబంధం పెద్దదనిపించినా, తను చేసిన నిర్ధారణలు ఏదో పక్షపాతంతోనో, కృశ్చేవ్ లాగా దుర్బుద్ధితోనో చేసినవి కావనీ, స్పష్టమైన ఆధారాల ప్రాతిపాదికన చెప్పినవనీ పాఠకులను ఒప్పించేందుకు రచయిత అంత పెద్ద అనుబంధాన్ని ఇవ్వాల్సి వచ్చింది. చదువరులకు కొంత ఇబ్బంది అన్పించినా రచయిత మంచి పని చేశారు. అంతేకాక తను పరిశీలించిన ఆధారాలన్నింటిని బహిరంగంగా పరిశీలనకు వీలుగా అంతర్జాలంలో కూడా పెట్టారు.

ఫర్ తన పుస్తకాన్ని 12 అధ్యాయాలుగా విభజించారు. కృశ్చేవ్ చేసిన ప్రసంగంలోని 61 అభియోగాలను పూర్వపక్షం చెయ్యడానికి ప్రయత్నించారు.

పుస్తకంలోని విషయ సారాంశం పుస్తకం పేరులోనే ఉన్నది. కృశ్చేవ్ అబద్ధాలకోరనీ, అతను చెప్పినదాని మీద ఆధారపడి స్టాలిన్ గురించి కానీ, ఆయన బాధ్యత వహించిన కాలం గురించి కానీ నిర్ధారణకు రావడం ఘోరమైన తప్పిదమవుతుందనీ రుజువు చెయ్యడమే తన ఉద్దేశమని పేర్కొన్నారు రచయిత. ఈ విషయంలో రచయిత జయప్రదమయ్యారు. స్టాలిన్ గురించి కృశ్చేవ్ చెప్పిన విషయాలు తప్పుల తడకలూ, అబద్ధాల పుట్టలూ అని శాస్త్రీయంగా ఆధారాలను చూపి, నిక్కచ్చిగా రుజువు చేశారు. స్టాలిన్ గురించి కృశ్చేవ్ చేసిన ఒక్క ఆరోపణ కూడా నిజం కాదని పరిశోధనలో తేలిందని రచయిత పేర్కొన్నారు.

కృశ్చేవ్ తన ప్రసంగంలో, స్టాలిన్ తన వ్యక్తి పూజను పెంచి పోషించుకున్నాడనీ, సమిష్టి పని విధానాన్ని ధ్వంసం చేశాడనీ, సామూహిక హత్యాకాండకూ, అరెస్టులకూ పాల్పడ్డాడనీ ఆరోపించాడు. అసమర్థుడనీ, యుద్ధ నాయకుడిగా విఫలం చెందాడనీ, సైద్ధాంతిక స్థాయి లేని వాడనీ స్టాలిన్ వ్యక్తిత్వాన్ని చులకన చేసి తూలనాడాడు. ఈ ఆరోపణలను ఒక్కొక్కదాన్నే తీసుకుని ప్రొఫెసర్ ఫర్ తుత్తునియలు చేశారు.

వ్యక్తిపూజ గురించి. స్టాలిన్ వ్యక్తిపూజను ప్రోత్సహించాడని కృశ్చేవ్ చెప్పిన విషయం పచ్చి అబద్ధమనీ, దానికి భిన్నంగా స్టాలిన్ వ్యక్తి పూజను ధృఢంగా వ్యతిరేకించాడనీ చెబుతూ స్టాలిన్ వ్యక్తిపూజను అడ్డుకున్న కొన్ని సందర్భాలను కూడా ఫర్ ఉదాహరించారు. 'వ్యక్తి పూజ' పెరగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అనేక సందర్భాలలో చర్చ కూడా జరిపిందని పేర్కొన్నారు. ఫర్ చెప్పిన విషయాలన్నీ వాస్తవాలేనని ఇతర పరిశోధకులు అనేకమంది కూడా చెప్పారు.

ఫర్ చెప్పినట్లు, వ్యక్తి పూజ ప్రబలకుండా స్టాలిన్ అడ్డుకున్నా, ఆ ధోరణి బలపడకుండా ఆపగలిగారని చెప్పలేం. వ్యక్తి పూజకు స్టాలిన్ ను బాధ్యుడిని చేస్తూ

విమర్శలు గుప్పించిన కృశ్చేవ్ లాంటి వారే స్టాలిన్ వ్యక్తి పూజను పెంచి పోషించారు. 1939లో జరిగిన 18వ పార్టీ కాంగ్రెస్ లో కృశ్చేవ్, స్టాలిన్ ను **'మహా మేధావి మన నాయకుడు', 'మన గొప్ప స్టాలిన్', 'మన ప్రియాతిప్రియతమ నాయకుడు'** అని 26 సార్లు అన్నాడని డ్మిత్రి ఫెసిలోవ్ తన జ్ఞాపకాలలో రాశాడు. ఫ్యూడల్ భావజాలం ఇంకా బలంగా వుండి, ప్రజాస్వామిక విలువలు లోతుగా వేళ్ళూనుకోని సమాజాలలో వ్యక్తి పూజ ప్రబలేందుకు ఎప్పుడూ అవకాశం ఉంటూనే ఉంటుంది. విప్లవానంతర రష్యాలో సైతం వ్యక్తి పూజకు అవకాశం లేని పరిస్థితులు సంపూర్ణంగా ఏర్పడ్డాయని చెప్పలేం. అందువల్ల సమాజంలో వ్యక్తి పూజ ధోరణి పెరగడాన్ని అర్థం చేసుకోవడానికి వ్యక్తుల లోపంతో పాటు, సామాజిక పరిస్థితులను కూడా గమనంలో ఉంచుకోవాలి.

లెనిన్ వీలునామా గురించి. స్టాలిన్ ను దుయ్యబట్టడానికి కృశ్చేవ్ 'లెనిన్ వీలునామా' అని చెప్పబడే పత్రాన్ని వినియోగించుకున్నాడు. ప్రొఫెసర్ ఫర్ ప్రకారం ఇది 'వీలునామా' కాదు. వివిధ నాయకుల గురించి తన అంచనాను పార్టీ దృష్టికి తీసుకురావడానికి లెనిన్ రాసిన ఒక పత్రం. ఇందులో లెనిన్, స్టాలిన్ గురించి మాత్రమే కాక ట్రాట్స్కీ, బుఖారిన్ తదితరుల గురించి కూడా నిర్మొహమాటంగా తన అంచనాను వ్యక్తం చేశారు. స్టాలిన్ గురించి లెనిన్ చెప్పిన విషయాలు చాలా విమర్శనాత్మకంగా ఉన్నా అంతకన్నా కఠినంగానే మిగిలిన నాయకుల గురించి కూడా ఉన్నాయి. కృశ్చేవ్ తన ప్రసంగంలో లెనిన్ వీలునామాలో స్టాలిన్ అధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని రాశాడని చెప్పిన విషయం అబద్ధమనీ, ఆ మాటలను బుద్ధిపూర్వకంగా కృశ్చేవ్ స ృష్టించాడనీ ఫర్ ఆధారాలతో రుజువు చేశారు.

అలాగే స్టాలిన్ ఒక అసమర్థుడైన సేనాని అనీ, జర్మన్ దురాక్రమణ దాడి సమయంలో స్టాలిన్ చేష్టలుడిగి, నిరుత్సాహంలో పడ్డాడనీ కృశ్చేవ్ చెప్పిన విషయం వాస్తవ విరుద్ధమని, స్టాలిన్‌తో ఆ నాడు కలిసి పని చేసిన వారి జ్ఞాపకాలను ఉదాహరిస్తూ ఫర్ తేల్చారు.

స్టాలిన్ 'అకృత్యాల' గురించి. ఫర్ తన పుస్తకంలో స్టాలిన్ హయాంలో జరిగిందని చెప్పబడుతున్న నిర్బంధం గురించి ప్రధానంగా చర్చించారు. 1940 దశకంలో తీవ్రమైన నిర్బంధం, హత్యాకాండ జరిగిందనీ, దానికి స్టాలినే బాధ్యుడని చేసిన ఆరోపణ ఎలా తప్పో కృశ్చేవ్ నియమించిన పునరావాస కమిషన్ నివేదిక ఆధారంగానే చెప్పొచ్చనీ ఫర్ పేర్కొన్నారు. కృశ్చేవ్ కూడా అంతర్యుద్ధ సామ్రాజ్యవాద మేధావులు ప్రచారం చేసిన అభూత కల్పనలనే స్టాలిన్ ను నిందించడానికి వినియోగించుకున్నాడని స్పష్టం

చేశాడు. జరిగిన నిర్బంధానికీ, అక్రమాలకూ ప్రధానంగా యఝోవ్ కారణమనీ, అతని చర్యలు శృతిమించిన తర్వాత అతన్ని పదవి నుంచి తొలగించి నిర్బంధాన్ని నిలిపి వేయడంలో స్టాలిన్ ప్రధాన పాత్ర వహించారనీ ఫర్ సోదాహరణంగా వివరించారు.

ఈ విషయంలో ఫర్ పరిశోధన మాత్రమే కాక ఇతరులు చేసిన అనేక పరిశోధనలు కూడా ఆ నాడు జరిగిన ఘటనలపై వచ్చిన ఆరోపణలు అసత్యాలతో, ఉన్నదాని కన్నా ఎక్కువచేసి చెప్పడంతో కూడి ఉన్నాయని వెల్లడించాయి. ప్రముఖ చరిత్రకారులు జె. ఆర్చ్ గెట్టీ మరియు ఒలెగ్ వి. నౌమోవ్ లు, నిర్బంధానికి గురయిన వ్యక్తుల సంఖ్యను అంచనా వేశారు. కొంతమంది అంతర్యుద్ధ కాల చరిత్రకారులు 80 లక్షల నుండి రెండు కోట్ల దాకా నిర్బంధానికి గురయినట్లు ఇచ్చే లెక్కలన్నీ కమ్యూనిజాన్ని భూతంగా చూపి ప్రపంచ ప్రజలను భయపెట్టడానికి సృష్టించిన కల్పితాలనీ, 1937–38లో ప్రవాసంలో చని పోయిన వారిని కూడా కలుపుకున్నా, 1930 దశకంలో నిర్బంధానికి గురయిన వారి సంఖ్య 15 లక్షలకు మించదనీ పేర్కొన్నారు.

స్టాలిన్ హయాంలో జరిగాయని చెబుతున్న అకృత్యాలూ, హత్యాకాండల గురించి చిలవలూ పలవలూ చేసి కమ్యూనిస్టు వ్యతిరేకతను పోగు చేసుకోవాలని ప్రయత్నం చేసే వారికి అతికినట్లు సరిపోయే మాటలను ప్రముఖ అమెరికన్ సామాజిక శాస్త్రవేత్త సి. ఫ్రైట్ మిల్స్ చెప్పారు. క్యూబన్ విప్లవ సందర్భంలో అకృత్యాలు జరిగిపోయాయని దుమ్మెత్తి పోసే వారిని ఉద్దేశించి తన పుస్తకం 'వినండి....క్యూబా విప్లవం'లో, ఒక క్యూబన్ విప్లవకారుడి పాత్ర ద్వారా ఇలా చెప్పారు:

(క్యూబా విప్లవకారులు కొంతమంది, నియంత బాటిస్టా అనుయాయులను కాల్చివేసిన సందర్భంలో అమెరికాలో వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని – **'ఇది యుద్ధం....బాటిస్టా హయాంలో మా ప్రజలు వేలమంది హత్యగావించబడ్డారు..... అందుకు ప్రతిగా మీరు ఏమి ఆశిస్తారు? సామాన్య నైతిక పద్ధతుల్లో, ఓ హత్యయినా క్షమార్హం కాకపోవచ్చు.....కాని ఉద్దేశం ఎంత అనైతికమైనా వివిధ ప్రదేశాల్లో వివిధ సమయాల్లో చంపడాల ఫలితాలు వేరువేరుగా ఉంటాయి. ఎందుకంటే ఎవడు చస్తున్నాడో, ఎందుకు చస్తున్నాడో గమనించాల్సిన విషయం. నీవు అలా అనుకున్నా అనుకోకపోయినా నీకు మాత్రం అన్యాయం గురించి మాట్లాడే హక్కులేదు. హిరోషిమా ప్రజలకు ఎవరు ఏ న్యాయం చేశారు? ఇది కూడా యుద్ధమే. యాంకీల్లారా (అమెరికన్లు)! గుర్తుంచుకోండి, దీనంతటికి దూరంగా, దీనంతటినుండి రక్షణ కలిగి**

ఉండి, నువ్వు నీ ప్రశాంతమైన శివార్లలో కూర్చుని నైతికత గురించి మాట్లాడడం సులువు. నువ్వు ధనికుడివి, బలవంతుడివి అయి ఉండి, వినోదాలతో, నీ స్వంత నిర్లక్ష్యంతో, నీ వ్యక్తిగత జీవన శైలితో ప్రపంచం యొక్క అప్రసన్నతంతా నీ నుండి దాచబడి దూరంగా ఉంచబడినప్పుడు, నైతికత గురించి ఇతరులకు చెప్పడం సులువు...'

అందువలన, స్టాలిన్ పాత్రనూ, ఆయన వ్యక్తిత్వాన్నీ, ఆ నాటి సోవియట్ యూనియన్ పరిస్థితులనూ విడదీసి, విస్మరించి అంచనా వేయడం సాధ్యం కాదు. ప్రముఖ చరిత్రకారుడూ, సోవియట్ చరిత్ర గురించి బహుళ సంపుటాలలో గొప్ప రచన చేసిన ఎవర్డ్ హెవలెట్ కార్, స్టాలిన్ గురించీ, గొప్ప వ్యక్తుల పాత్ర గురించీ చేసిన వ్యాఖ్యలు స్టాలిన్ ను సంయక్ దృక్పథంతో అంచనా వేయడానికి తోడ్పడుతాయి.

'గొప్ప వ్యక్తులకూ చరిత్రకూ పరస్పర సంబంధం ఉంది. గొప్ప వ్యక్తి తన సమకాలీనులనూ, భావి తరాలనూ ప్రభావితం చేసి వారి గమ్యాన్ని తీర్చి దిద్దటంలో సహాయపడతాడు కనుకనే గొప్పవాడు. కాకపోతే గొప్ప వ్యక్తి కూడా పరిసరాల ప్రభావంతోనే ఉద్భవిస్తాడు.....తమ సమకాలీనుల ఆకాంక్షలకు....రూపునివ్వడం లేక వారి భావితరాల ఆకాంక్షలను అసాధారాణ స్థాయిలో ఊహించగలగడంలో ముందుంటాడు కాబట్టే గొప్పవాడు.' అలాగే స్టాలిన్ గురించి ఇలా అన్నాడు, 'గొప్ప నాయకులందరూ తాము నివసించిన స్థల కాలాల ప్రభావంతో తీర్చి దిద్దబడతారు. స్టాలిన్ ఇతర గొప్ప నాయకుల కన్నా ఇంకా ఎక్కువగా ఆ నాటి స్థల కాలాలను ప్రతిబింబిస్తాడు.'

అందువలన స్టాలిన్ ను అర్థం చేసుకోవాలంటే నాటి చారిత్రక పరిస్థితులను అర్థం చేసుకోవాలి. సోవియట్ చరిత్రలో లెనిన్ కాలం నుండి కృశ్చేవ్ కాలం వరకూ ప్రముఖ పాత్ర పోషించిన కగనోవిచ్, మాలటోవ్ ల జ్ఞాపకాలను పరిశీలిస్తే, 1930 దశకంలో జరిగిన పరిణామాలకు సంబంధించిన వస్తుగత నేపథ్యం మనకు అవగతం అవుతుంది.

వీరిద్దరి అభిప్రాయాన్నీ క్రింది విధంగా చెప్పవచ్చు.

1930 దశకం నుండి రెండో ప్రపంచ యుద్ధ ప్రారంభం వరకూ గడిచిన కాలం సోవియట్ సోషలిజానికి గడ్డు కాలం. సామ్రాజ్యవాద దేశాలు సోవియట్ యూనియన్ ను చుట్టుముట్టి ఉన్నాయి. యుద్ధ ప్రమాదం రోజురోజుకూ తీవ్రమవుతూ ఉన్నది. ఈ పరిస్థితులను ఎదుర్కొని సోషలిజాన్ని రక్షించుకోవాలంటే సోవియట్ యూనియన్ శరవేగంతో పారిశ్రామికీకరణ కావాలి. అందుకు అవసరమైన వనరులనూ,

నైపుణ్య వ్యక్తులనూ సమకూర్చుకోవడానికి శీఘ్రంగా సమిష్టి వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టాలి. పారిశ్రామికీకరణ, సమిష్టి వ్యవసాయ ప్రయత్నాలు సమాజంలో తీవ్రమైన మార్పులు తెస్తాయి. ఈ మార్పులు కొన్ని తరగతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తాయి. ప్రజలు ఎంతో త్యాగపూరితంగా ముందుకు రావాల్సి ఉంది.

ప్రయోజనాలు దెబ్బతిన్నవారూ, తామున్న పరిస్థితులు దిగజారిన వారూ, విధానాలను వ్యతిరేకించే శక్తులకు పునాదిగా పని చేశారు. ఈ స్థితి ప్రభుత్వ, పార్టీల ఐక్యతపై కూడా తీవ్ర ఒత్తిడిని కలిగించింది. పారిశ్రామికీకరణనూ సమిష్టి వ్యవసాయాన్నీ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కొంతమంది వ్యతిరేకించారు. కొన్ని సందర్భాలలో వ్యతిరేకించడానికి మాత్రమే పరిమితం కాకుండా విధానాలను భగ్నం చేసేందుకూ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకూ, హత్యలకూ, విధ్వంసానికీ కూడా పాల్పడ్డారు. కొందరు బరి తెగించి తిరుగుబాట్లకూ, విదేశీ శక్తులతో సహకరించే స్థాయికీ దిగజారిపోయారు. ఈ దశలో సైతం పార్టీ, స్టాలిన్, ఎంతో ఓపికతో వ్యవహించారు కాని రియూటిన్ వేదిక ఏర్పాట్లూ, లెనిన్ గ్రాడ్ పార్టీ నాయకుడు కిరోవ్ హత్య, పారిశ్రామిక ఉత్పత్తికి విఘాతం వంటి శత్రుపూరిత కార్యకలాపాలు పెరగడంతో స్టాలిన్, పార్టీలు తీవ్రంగా స్పందించాల్సి వచ్చింది. దీన్ని ఎదుర్కోవడానికి అంతర్గత రక్షణ బాధ్యతకు యఝోవ్ ను నియమించి, ప్రతీఘాత శక్తులను అణచి వేయడానికి పూనుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు వెనక్కు తిరిగి పరిశీలించుకుంటే ఈ సందర్భంలో కొన్ని అతిగా జరిగినట్లూ, చిత్ర హింసలూ, బలవంతపు ఒప్పుకోళ్ళూ, కొంతమంది అమాయకులు శిక్షించబడినట్లూ అర్థమవుతుంది. అయినా, ఆ నాటి పరిస్థితులలో పార్టీ నాయకత్వం, ప్రత్యేకంగా స్టాలిన్, అంత తీవ్రంగా, కఠినంగా వ్యవహరించి ఉండకపోతే సోషలిజం బతికి ఉండేది కాదు. ఫాసిజం ఓడించబడేది కాదు. ఇప్పుడు మరణించిన వారి కంటే అనేక రెట్లమంది తుడిచిపెట్టుకు పోయేవారు.

స్టాలిన్ ప్రదర్శించిన పట్టుదల, ధైర్యసాహసాలు, కఠినత్వం, ఆయన వ్యక్తిగత లక్షణాలు మాత్రమే కాదు, ఆ నాటి పరిస్థితులు ముందుకు తెచ్చిన లక్షణాలని మాలటోవ్, కగనోవిచ్ ల అభిప్రాయం.

కృశ్చేవ్, సోవియట్ చరిత్రలో, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంలో స్టాలిన్ నిర్వహించిన పాత్రను చెరిపేసే ప్రయత్నం చేశాడు. ఒంటరి దేశంలో సోషలిజం నిర్మాణంలో, సోవియట్ యూనియన్ ను సామ్రాజ్యవాద దేశాలకు దీటుగా తీర్చిదిద్దడంలో, ఫాసిజాన్ని ఓడించి ప్రపంచాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో స్టాలిన్ నిర్వహించిన పాత్రను చెరిపెయ్యడం ఎవరికీ సాధ్యం కాదు. లోపాలను చూపి స్టాలిన్ గొప్ప పాత్రను నిరాకరించడం సరికాదు.

కృశ్చేవ్ అబద్ధాలను ఫర్ పుస్తకం బట్టబయలు చేసినా, అసలు జరిగిన వాస్తవం ఏమిటి? అన్న దాని జోలికి పోలేదు. స్వయంగా రచయితే 'ఏం జరిగింది?' అన్న అంశాన్ని వివరించేందుకు పూనుకోవడం లేదని పేర్కొన్నారు. చదువరులకు ఆసక్తి రేకెత్తించి, దాన్ని తీర్చకుండా వదిలేశారన్న అసంతృప్తి మిగుల్చుతుంది. అయినా ఫర్ పుస్తకం విప్లవోద్యమ చరిత్రలో ముఖ్య ఘట్టానికి కృశ్చేవ్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

అందుకే ఈ పుస్తకం దోపిడీ రహిత సమాజాన్ని కోరే వారందరూ శ్రద్ధతో చదవాల్సిన పుస్తకం. మరోసారి పుస్తక అనువాదకులకూ, ప్రచురణకర్తలకూ హృదయపూర్వక అభినందనలు.

బి. వి. రాఘవులు
పోలిట్ బ్యూరో సభ్యులు
భారత కమ్యునిష్టు పార్టీ (మార్క్సిష్టు)

కృతజ్ఞతలు, అంకితం

అనువాదకుడూ, సంపాదకుడూ, మాస్కో వాసి అయిన మిత్రుడు వ్లాడిమిర్ ఎల్. బొబ్రోవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అడుగడుక్కీ అతని ప్రోత్సాహమూ, సహకారమూ లేకపోతే ఈ పుస్తకం రాయడం ఎప్పటికీ సాధ్యమయ్యేది కాదు.

వెతికిపట్టుకోవడం కష్టమైన సోవియట్, ఇతర పుస్తకాలూ, వ్యాసాలూ శ్రమ అనుకోకుండా నాకందించి సహకరించిన మోంటే క్లైర్ స్టేట్ లైబ్రరీ కి చెందిన హేరీ ఎస్ స్ప్రేగ్ లైబ్రరీ లోని ఇంటర్ లైబ్రరీ లోన్ లైబ్రేరియన్లు, కెవిన్ ప్రేన్దర్ గాస్ట్, అర్ధర్ హడ్సన్, సెర్గియో ఫెర్రీరాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అనుభవజ్ఞుడైన డీజిల్ ట్రక్ మెకానిక్, అద్భుతమైన స్నేహితుడూ, ఉత్తముడూ అయిన నా కుమారుడు జోసెఫ్ ఫర్ కు ఈ పుస్తకాన్ని అంకితమిస్తున్నాను.

గ్రోవర్ ఫర్

ఉపోద్ఘాతం

కృశ్చేవ్ అసత్యాల పాఠశాల

"20వ శతాబ్దపు అత్యంత ప్రభావశీలమైన ప్రసంగం"

ఫిబ్రవరి 25, 1956లో నికెటా యస్. కృశ్చేవ్, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ 20వ కాంగ్రెస్ లో చేసిన 'రహస్య ప్రసంగ' 50వ వార్షికోత్సవం గురించి ఊహించిన విధంగానే వ్యాఖ్యలు వచ్చాయి. లండన్ (యు.కె.) టెలిగ్రాఫ్ పత్రికలో ప్రచురింపబడిన ఒక వ్యాసం దీనిని "20వ శతాబ్దపు అత్యంత ప్రభావ శీలమైన ప్రసంగం" అని వ్యాఖ్యానించింది. 2004లో తన రచన కృశ్చేవ్ ఆత్మకథకు పులిట్జర్ బహుమతి పొందిన విలియం టాబ్మాన్, అదే రోజున న్యూయార్క్ టైమ్స్ లో ఒక వ్యాసం రాస్తూ, వార్షికోత్సవం నాడు 'వేడుకలు చేసుకోవలసిన' ఒక 'మహత్తర చర్య' అని ఈ ప్రసంగాన్ని వర్ణించాడు.[1]

అనేక సంవత్సరాల తర్వాత నేను కృశ్చేవ్ 'రహస్య ప్రసంగాన్ని' కొంతకాలం క్రితం తిరిగి చదివాను. 1962లో ది న్యూ లీడర్ ప్రత్యేక సంచిక లో ప్రచురింపబడిన ఈ ప్రసంగ HTML ప్రతిని నేను ఉపయోగించుకున్నాను.[2] అలా చదువుతున్న సందర్భంలో, పేరెన్నికగన్న మెన్షివిక్ మేధావి బోరిస్ నికోలయేవస్కీ, కృశ్చేవ్ ప్రసంగం మీద తన ఉటంకింపులలో, కృశ్చేవ్ చెప్పిన కొన్ని విషయాలు అబద్ధాలని చెప్పిన విషయం నేను గమనించాను. ఉదాహరణకు కృశ్చేవ్ తన ప్రసంగ ప్రారంభంలో ఈ విధంగా చెప్పాడు:

> *'ఈ మధ్య, ప్రత్యేకించి బెరియా ముఠా ముసుగు తొలగిపోయిన తరువాత, కేంద్ర కమిటీ ఈ ముఠా సృష్టించిన అనేక అసత్యాలపై దృష్టి సారించింది. ఇది స్టాలిన్ తప్పుడు ప్రవర్తనకు సంబంధించిన ఒక హేయమైన చిత్రాన్ని వెల్లడించింది.'*

బోరిస్ నికోలయేవస్కీ ఈ పేరా గురించి ఇచ్చిన నోట్ 8 ఈ విధంగా తెలియజేస్తున్నది:

'కృశ్చేవ్ ఇక్కడ చెప్పినది వాస్తవం కాదు:

వాస్తవానికి స్టాలిన్ జీవిత చరమ దశలో జరిగిన హింసాత్మక చర్యలపై విచారణలను బెరియా ప్రారంభించాడు..... స్టాలిన్ యుగంలో జరిగిన చిత్రహింసలపై తానే విచారణ ప్రారంభించానని ఇప్పుడు చెప్పుకుంటున్న కృశ్చేవే నిజానికి స్టాలిన్ మరణం తర్వాత మొదటి నెలలలో ఈ విచారణలను అడ్డుకొనే ప్రయత్నం చేశాడు.'

ఆర్చ్ గెట్టీ తన మహత్తర రచన 'గొప్ప ప్రక్షాళనల పుట్టుక' (Origins of the Great Purges)లో ఇటువంటిదే ఏదో రాసిన సంగతి నాకు జ్ఞాపకం వచ్చింది.

'కృశ్చేవ్ చెబుతున్నదాంట్లో అస్పష్టతలలో ఒకటి, యఝోవ్ బదులు బెరియాను ప్రస్తావించడం. కృశ్చేవ్ ఇక్కడ స్పష్టంగా గందరగోళపడ్డాడు. తరచు యఝోవ్ పేరు ప్రస్తావించినా, అనేక తప్పుడు పనులకూ, అణచివేతలకూ బెరియాను నిందించాడు కృశ్చేవ్. కాని 1938 వరకూ బెరియా ఒక సాధారణ ప్రాంతీయ కార్యదర్శి మాత్రమే. అదీ కాక, 1938లో బెరియా యఝోవ్ నుండి అధికార పగ్గాలు చేపట్టినప్పటినుండి పోలీసు హింస తగ్గుముఖం పట్టడం ప్రారంభించిందని అనేక నివేదికలు తెలియజేస్తున్నాయి. కృశ్చేవ్ తన కథలో తనకు అనుకూలమైన విధంగా యఝోవ్ బదులు బెరియాను ఉంచాడా? ***అతను ఇంకే తప్పులు చేసి ఉండవచ్చు?*** *ఏది ఏమైనా కృశ్చేవ్ తదితర నాయకులు బెరియాను కాల్చిచంపిన తర్వాత అతను ఒక బలిపశువుగా మారాడు.* ***అవకాశవాదంతో కృశ్చేవ్ బెరియాను వాడుకున్న తీరు కృశ్చేవ్ చేసిన ఇతర ప్రకటనలు నిజమైనవా కావా అనే అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి.*** *(p.268 n.28; వక్కాణింపు నాది – గ్రో. ఫ)'*

సోవియట్ పురాతన పత్ర సంగ్రహాలయం (archives) లో ఇంతవరకూ రహస్య పత్రాలుగా వుండినవి ఇప్పుడు అందుబాటులోకి రావడంతో, లోతైన పరిశోధన జరిగితే స్టాలిన్ గురించి కృశ్చేవ్ 'వెల్లడింపులు (revelations)' మరికొన్ని అసత్యాలుగా నిరూపించబడవచ్చునని నేను అనుమానించాను.

నిజానికి నేను నా పరిశోధనతో చాలా భిన్నమైన విషయాన్ని కనుగొన్నాను. ***స్టాలిన్, బెరియాలపై కృశ్చేవ్ చేసిన ఏ ఒక్క నిర్దిష్ట ప్రకటనా నిజంకాదని తేలింది.*** నిజమవునా కాదా అని సరిచూడగలిగిన వెల్లడింపులలో ప్రతీ వెల్లడింపు అసత్యమని తేలింది. స్టాలిన్, బెరియాల గురించి కృశ్చేవ్ కేవలం 'అసత్యం' మాత్రమే చెప్పలేదు

– అతను అబద్ధాలు చెప్పడం తప్ప మరేమీ చెయ్యలేదు. కృశ్చేవ్ 'రహస్య ప్రసంగం' అంతా కల్పితాల పుట్ట. విలియం టాబ్మన్ 'మహత్తర చర్య' అని కృశ్చేవ్ ను కీర్తించినది దీనికే (న్యూయార్క్ టైమ్స్ Op-Ed లో మోసపూరితమైన కృశ్చేవ్ ప్రసంగాన్ని కీర్తిస్తూ టాబ్మాన్ రాసిన వ్యాసంలోని అబద్ధాలను బహిరంగం చేస్తూ ప్రత్యేకంగా క్లుప్తంగా ఒక వ్యాసం రాయవచ్చు)[3].

ఒక పరిశోధకునిగా నాకు ఇది బాధాకరమైన, ఆహ్వానించలేని ఆవిష్కరణ. నేను ఊహించినట్లుగా కృశ్చేవ్ వెల్లడించిన విషయాలలో 25 శాతం అబద్ధాలని నేను కనుగొంటే, నా పరిశోధన తప్పకుండా కొంత సందేహాన్నీ, కొంత ఆశ్చర్యాన్నీ రేకెత్తించేది. కాని మొత్తం మీద 'గ్రోవర్ మంచి పరిశోధనే చేశాడు' అని నేను ఊహించినట్లు నా పరిశోధనను ఆమోదించి కీర్తించేవారు.

కాని నేను కృశ్చేవ్ వెల్లడించిన ప్రతీ విషయం అసత్యమని చెబితే, నేను చెప్పేది ఎవరూ నమ్మరని భయపడ్డాను. 2007 లో రష్యన్ భాషలో ఈ పుస్తకం ప్రచురించబడినప్పుడు నాకు ఎదురైన అనుభవమే నా భయానికి కారణం. కృశ్చేవ్ రహస్య నివేదికలో వెల్లడించిన ప్రతీ అంశం అసత్యమే అని నేను వాదిస్తే ఏ ఒక్కరూ నన్ను నమ్మరు. నా వాదనలకు మద్దతుగా నేనెంత సంపూర్ణంగా, జాగ్రత్తగా సాక్ష్యాధారాలు ఉదహరించినా ఏమీ ప్రయోజనం వుండదు. కృశ్చేవ్ ప్రసంగమంతా అబద్ధాల పుట్ట అని నిరూపించడమంటే, ఈ ప్రసంగం పునాదిగా రాయబడిన స్టాలిన్ యుగ సోవియట్ చరిత్ర మొత్తాన్ని సవాలు చెయ్యడమే.

చరిత్ర మొత్తంలో కాకపోయినా, 20వ శతాబ్దపు అత్యంత ప్రభావశీలమైన ఈ ప్రసంగమంతా ఒక అబద్ధాలపుట్ట అంటే? ఈ అభిప్రాయమే చాలా విపరీతంగా కనుపిస్తుంది. ఈ తర్కాన్ని ఆమోదిస్తే సోవియట్, కొమింటర్న్ ల చరిత్రనే కాకుండా చివరికి ప్రపంచ చరిత్రనే తిరగ రాయాల్సి వస్తుంది. అలా చరిత్రను తిరిగి రాయడానికి ఎవరు సిద్ధపడతారు? కృశ్చేవ్ అసత్యాలు చెప్పాడని నేను ఆరోపిస్తున్నట్లుగానే, నేనే విషయాలను వక్రీకరిస్తున్నాననీ, సత్యానికి రంగు పులుముతూ అసత్యాలతో నిండిన పుస్తకాలు రాసి పడేస్తున్నాననీ నమ్మటం చాలా తేలిక. అప్పుడు నా పరిశోధననంతా పక్కన పారవేయవచ్చు, సమస్య మాయమైపోతుంది. ప్రత్యేకించి నేను స్టాలిన్‌ను నాయకుడిగా గుర్తించిన ప్రపంచ వ్యాపిత కమ్యూనిష్టు ఉద్యమ సానుభూతిపరుడిగా అందరికీ తెలుసు కనుక నా పరిశోధనను ఏ ఇబ్బందీ లేకుండా ఉపేక్షించవచ్చు. ఒక పరిశోధకుడు తన పరిశోధన తర్వాత నిర్ధారణకు వచ్చిన అంతిమ అభిప్రాయాలు, అంతకు ముందే అతనికి ఉన్న అభిప్రాయాలను సమర్థించేవిగా ఉన్నాయని అనుమానించడానికి ఆస్కారం వున్నప్పుడు, పరిశోధన గురించి మరింత చెడు

అభిప్రాయం కాకపోయినా, ఆ పరిశోధన వాస్తవికంగా లేదని అనుమానించడం తెలివైన పనే.

అందుచేత నాపరిశోధన స్టాలిన్, బెరియాల గురించి కృశ్చేవ్ 'వెల్లడింపులలో' 25 శాతం మాత్రమే అబద్ధాలని నిరూపిస్తే నాకెంతో ఆనందంగా ఉండేది. కాని కృశ్చేవ్ వెల్లడించిన అంశాలలో, నిజమో కాదో సరిచూడగల అంశాలన్నీ వాస్తవానికి అసత్యాలైనప్పుడు, సాధారణ సందర్భానికి భిన్నంగా, పరిశోధకునిగా సాక్ష్యాధారాలు చూపించవలసిన బాధ్యత నా మీద మరింత ఎక్కువ ఉంది. అందువలన ఈ పరిశోధన గురించి నా నివేదికను కొంత అసాధారణ పద్ధతిలో తయారు చేశాను.

ఈ మొత్తం పుస్తకాన్ని రెండు విడి విడి భాగాలుగా, కాని పరస్పర సంబంధమున్న భాగాలుగా, విభజించాను.

మొదటి భాగంలో, అధ్యాయాలు 1 నుండి 9 వరకూ కృశ్చేవ్ తన రహస్య నివేదికలో వెల్లడించిన ప్రతీ విషయాన్నీ, ప్రకటననూ పరిశీలించాను. అతని 'వెల్లడింపులు' అని చెప్పబడుతున్న దాని సారాంశం ఇది. (కొంచెం ముందుకు వెళ్ళి నేను అటువంటి 61 వెల్లడింపులు గుర్తించానని చెబుతున్నాను).

ఈ వెల్లడింపులలో ప్రతీ వెల్లడింపు ప్రారంభంలోనూ కృశ్చేవ్ రహస్య ప్రసంగంనుంచి ఒక ఉటంకింపు ఉంటుంది. ఈ వెల్లడింపును డాక్యుమెంట్ల సాక్ష్యాధారాలతో పరిశీలిస్తాను. సాక్ష్యంలో చాలా భాగం ప్రాథమిక మూలాలనుండి ఉటంకింపుల రూపంలో ఉంటుంది. కొన్ని అరుదైన సందర్భాలలో మాత్రమే నేను ద్వితీయ మూలాలనుండి ఉటంకించాను. 20వ పార్టీ మహాసభలో కృశ్చేవ్ చేసిన ప్రసంగంలోని మోసపూరిత స్వభావాన్ని బహిరంగ పరచడానికి ప్రధానంగా సోవియట్ పురాతన పత్రాల సంగ్రహాలయాల నుండి నేను సేకరించగలిగిన అత్యుత్తమ ఆధారాలను మీ ముందుంచడం నా కర్తవ్యంగా నిర్ణయించుకున్నాను. కథనంలో భాగంగా డాక్యుమెంట్ల నుండి సుదీర్ఘమైన ఉటంకింపులను ఇస్తే చదువరులకు కష్టమవుతుందనే ఉద్దేశంతో కథనంలో నేను సంక్షిప్తంగా మాత్రమే సాక్ష్యం గురించి ప్రస్తావించాను. ప్రాథమిక మూలాలనుండి (అక్కడక్కడా ద్వితీయాధారాలనుండి) పూర్తి ఉటంకింపులను అనుబంధంలో ప్రతీ అధ్యాయానికి సంబంధించిన విభాగాలలో ఇచ్చాను.

ఈ పుస్తకంలోని రెండవ భాగంలో, 10– 12 అధ్యాయాలను పద్ధతికి సంబంధించిన ప్రశ్నలకూ, ఈ అధ్యయనంలో ఉత్పన్నమైన కొన్ని నిర్ధారణలపై చర్చలకూ కేటాయించాను. కృశ్చేవ్ చేసిన కల్పనల, లేదా వక్రీకరణల వర్గీకరణకు నేను ప్రత్యేక శ్రద్ధ చూపించాను. కృశ్చేవ్ రహస్య నివేదికలో పేర్కొన్న కొందరు

నాయకుల పునరావాసానికి సంబంధించిన సమాచార అధ్యయనాన్ని ఇక్కడ చేర్చడం జరిగింది.

నేను రెండు విధాలుగా ప్రాథమిక మూలాల సూచనలను వినియోగిస్తున్నాను. సంప్రదాయబద్ధంగా ఉపయోగించే అదోజ్ఞాపికలు, గ్రంధాల వివరాల పట్టికలకు (footnote and bibliography) తోడుగా, అవకాశమున్నప్పుడల్లా, పాక్షికంగా కాని లేదా పూర్తిగాకాని, అందుబాటులో వున్న ప్రాథమిక పత్రాలను అంతర్జాలంలో పాఠకులు చూడడానికి మార్గనిర్దేశం చెయ్యడానికి ప్రయత్నించాను. ఈ యు.ఆర్.ఎల్(URL) ప్రస్తావనలన్నీ ఈ పుస్తక ఆంగ్ల ప్రతి సిద్ధమయ్యేటప్పటికి అందుబాటులో వున్నవి.

కొన్ని సందర్భాలలో ముఖ్యమైన ప్రాథమిక పత్రాలను నేనే స్వయంగా ఇంటర్ నెట్‌లో పెట్టాను. సాధారణంగా అడోబ్ యాక్రోబేట్ (pdf)రూపంలో ఉన్నాయి. కొన్ని సందర్భాలలో పేజీ నంబర్లను సూచించటానికి నాకు ఇది తోడ్పడింది. హైపర్ మార్క్ అప్ లాంగ్వేజ్ (HTML) వినియోగించి ఇలా అందించడం అసాధ్యమయ్యేది లేదా గందరగోళంగా వుండేది.

ముగించే ముందు ఈ పుస్తక చిత్తు ప్రతులను చదివి తమ విలువైన సలహాలనిచ్చిన అమెరికా, రష్యాలలోని నా సహచరులకు నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. వారి సహకారం తర్వాత కూడా ఈ పుస్తకంలో ఏమైనా తప్పులు లేదా లోపాలు చోటుచేసుకుంటే వాటికి వారెవ్వరూ సహజంగానే బాధ్యులుకారు.

మాస్కోలోని నా ఆప్తమిత్రుడు, సంపాదకుడు, మేధావి, అనువాదకుడు, మాతృభాష రష్యన్ లోనూ ఆంగ్ల భాషలోనూ ప్రావీణ్యంగల ఉభయభాషా ప్రవీణుడూ అయిన వ్లాడిమిర్ లోవోవిచ్ బొబ్రోవ్ కు నా ప్రత్యేక కృతజ్ఞతలు. అతని స్ఫూర్తి, సహకారం, మార్గదర్శకత్వం లేకుండా నేను ఈ పరిశోధనను, పూర్తిచెయ్యడం మాట అటుంచి, చేపట్టేవాడినే కాదు.

ఈ రచన మీద పాఠకులు చేసే ఏవిధమైన వ్యాఖ్యలకైనా, విమర్శలకైనా నా కృతజ్ఞతలు.

♦

అధ్యాయం 1

వ్యక్తిపూజ – లెనిన్ వీలునామా

1. వ్యక్తిపూజ

కృశ్చేవ్:

'కామ్రేడ్స్! 20వ పార్టీ కాంగ్రెసులో, పార్టీ కేంద్ర కమిటీ సమర్పించిన నివేదికలోనూ, కాంగ్రెస్ కు హాజరయిన ప్రతినిధుల అనేక ప్రసంగాలలోనూ, అంతకుముందు (సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ) ప్లీనరీ సమావేశాలలోనూ, వ్యక్తి పూజ గురించీ, దాని ప్రమాదకర పర్యవసానాల గురించీ చాలా చెప్పడం జరిగింది. స్టాలిన్ మరణం తర్వాత పార్టీ కేంద్ర కమిటీ, ఒక వ్యక్తిని ఆకాశానికెత్తడం, అతన్ని దేవుడిలా, అద్భుతశక్తులు గల సుపర్ మాన్ లా మార్చడం అనుమతించకూడనిదనీ మార్క్సిజం–లెనినిజానికి విరుద్ధమైనదనీ వివరించే విధానాన్ని అమలు చెయ్యడం ప్రారంభించింది. అటువంటి వ్యక్తికి అంతా తెలుసు, అంతా గమనిస్తుంటాడు; అందరి తరఫున తనే ఆలోచిస్తాడు, ఏదైనా చెయ్యగలడు, అతని ప్రవర్తనలో ఏ తప్పూ ఉండదు. ఒక వ్యక్తి పట్ల అటువంటి నమ్మకం, ముఖ్యంగా స్టాలిన్ పట్ల, సంవత్సరాలుగా మనలో ఏర్పరచడం జరిగింది.

ప్రస్తుత నివేదిక లక్ష్యం స్టాలిన్ జీవితాన్నీ, కార్యకలాపాలనూ కూలంకషంగా అంచనా వెయ్యడం కాదు..

ప్రస్తుతం మనం మన పార్టీకి ఇప్పుడూ, భవిష్యత్తులోనూ అత్యంత ప్రాముఖ్యత గల ఒక సమస్య గురించి ఆలోచిస్తున్నాం. స్టాలిన్ వ్యక్తి పూజ క్రమంగా

ఎలా పెరిగిందీ, ఒక ప్రత్యేక దశలో ఈ వ్యక్తి పూజ పార్టీ సూత్రాలూ, పార్టీ ప్రజాస్వామ్యమూ, విప్లవవాత్మక చట్టబద్ధతలూ చాలా ప్రమాదకరమైన, తీవ్రమైన తప్పుదారి పట్టడానికి ఎలా మూలమైనదీ అన్న ప్రశ్న గురించి ఆలోచిస్తున్నాం."

స్టాలిన్ చేసిన నేరాలనూ, దుశ్చర్యలనూ వెల్లడించిన ఒక ప్రసంగంగా ఈ ప్రసంగాన్ని తరచు ఉదహరించడం జరుగుతోంది. స్టాలిన్ చుట్టూ నిర్మితమైన వ్యక్తి పూజ, లేదా ఒక వ్యక్తిపై భక్తి అనేదే ఈ ప్రసంగంలోని ప్రధాన అంశం. కృశ్చేవ్ వ్యక్తిపూజను కొత్తగా 'వెల్లడించలేదు'. అటువంటి వ్యక్తి పూజ ఉన్నదనే విషయం అందరికీ తెలిసిందే. స్టాలిన్ మరణించిన వెంటనే ప్రిసైడియం సమావేశాలలో దానిపై చర్చించడం జరిగింది.

అయినా స్టాలిన్ స్వయంగా ఈ వ్యక్తిపూజను ప్రోత్సహించాడని కృశ్చేవ్ ప్రారంభంలో **నిర్దిష్టంగా** చెప్పలేదు. కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగానే ఈ విధంగా చేశాడు. కృశ్చేవ్ తన ప్రసంగమంతటిలోనూ, తాను సాక్ష్యాధారాలతో రుజువు చెయ్యవలసిన, కాని రుజువు చెయ్యలేని, విషయాలను రుజువు అయిన విషయాలు అన్న అర్థం వచ్చేలా మాట్లాడాడు. అంటే నియంతృత్వాధికారాన్ని సాధించుకొనడానికి స్టాలినే స్వయంగా ఈ వ్యక్తిపూజను ప్రోత్సహించాడు అని నర్మగర్భంగా చెప్పాడు. వాస్తవానికి కృశ్చేవ్ తన ప్రసంగమంతటిలోనూ స్టాలినే ఈ వ్యక్తిపూజను ప్రోత్సహించాడని నిరూపిస్తూ కనీసం ఒక్క ఉదాహరణను కూడా ఇవ్వలేకపోయాడు. బహశా అతనికి ఒక్క ఉదాహరణ కూడా కనుపించి ఉండదు.

కృశ్చేవ్ ఉపన్యాసమంతా ఈ వంచన మీదే ఆధారపడి ఉంది. అతని ప్రసంగంలోని మిగిలిన 'వెల్లడింపులు' అన్నీ కూడా స్టాలిన్ స్వయంగా వ్యక్తిపూజను సృష్టించి, ప్రోత్సహించాడనే ఆరోపణ చట్రంలోనే ఇమడ్చబడ్డాయి.

ఈ అధ్యయనం స్టాలిన్ గురించి కృశ్చేవ్ వెల్లడించినవన్నీ అసత్యాలని నిరూపిస్తుంది. కాని మొట్టమొదటగా ఒక విషయం చెప్పాలి. స్టాలిన్ వ్యక్తిపూజను సృష్టించాడనీ, దాని ఫలితంగా శిక్షపడుతుందనే భయంలేకుండా స్టాలిన్ 'నేరాలు' చెయ్యగలిగాడనీ – కృశ్చేవ్ ప్రతిపాదించే ఈ వివరణాత్మక చట్రమే ఒక అసత్యం. కృశ్చేవ్ ఆపాదిస్తున్న నేరాలనూ, అక్రమాలనూ స్టాలిన్ చెయ్యకపోవడమే కాదు, తనచుట్టూ వ్యక్తిపూజను స్టాలిన్ సృష్టించలేదు. వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. అసహ్యకరమైన వ్యక్తిపూజను స్టాలిన్ వ్యతిరేకించాడని సాక్ష్యాధారాలు నిరూపిస్తున్నాయి.

తన వ్యక్తిపూజ పట్ల స్టాలిన్ వ్యతిరేకత ఒక వంచన అని కొందరు అంటారు. స్టాలిన్ మాటకు తిరుగులేదు, అతను నిజంగా వ్యక్తిపూజను ఆపాలనుకుంటే ఆపగలిగి

వుండేవాడు అంటారు. కానీ ఈ వాదన తాను నిరూపించవలసిన దానిని ఊహిస్తుంది. స్టాలిన్ అంత శక్తిమంతుడని భావించడమంటే, వ్యక్తి పూజ అసంబద్ధంగా చిత్రించినట్లుగానే స్టాలిన్ ఉన్నాడని – అంటే యు.యస్.యస్.ఆర్ లో ప్రతీ విషయం మీదా, ప్రతీ ఒక్కరి మీద అధికారం చలాయించే ఒక నియంత అని – భావించడమే.

1. వ్యక్తి పూజ పట్ల స్టాలిన్ వ్యతిరేకత

అనేక సంవత్సరాలుగా తన పట్ల పొగడ్తలనూ, ముఖ స్తుతినీ స్టాలిన్ అనేకమార్లు వ్యతిరేకిస్తూ వచ్చాడు. వ్యక్తిపూజ పట్ల లెనిన్ భావనతో అతను ఏకీభవించాడు. వ్యక్తిపూజ గురించి లెనిన్ చెప్పిన విషయాలే మౌలికంగా స్టాలిన్ కూడా చెప్పాడు. కృశ్చేవ్, లెనిన్ ను ఉటంకించాడు కాని స్టాలిన్ కూడా అవే విషయాలను చెప్పాడని చెప్పలేదు. తన వ్యక్తిపూజను వ్యతిరేకిస్తూ స్టాలిన్ ఉటంకింపుల పట్టికను సాక్ష్యంగా ఇక్కడ ఇస్తున్నాను.[4] మరెన్నో ఉటంకింపులను దీనికి చేర్చవచ్చు. ఎందుకంటే స్టాలిన్ తో వ్యక్తిగత పరిచయమున్న దాదాపు ప్రతీ వ్యక్తీ తన జ్ఞాపకాలలో స్టాలిన్ వ్యక్తిపూజను నిరసించేవాడనీ, తనను పొగడడాన్ని అసహ్యించుకునే వాడనీ రాశారు.

ఉదాహరణకు గతంలో జార్జియా ఫస్ట్ సెక్రెటరీగా ఉండి, తరువాత కృశ్చేవ్ చే శిక్షించబడి పక్కకు నెట్టివెయ్యబడ్డ అకాకీ గెలాడ్జే (Akakii Mgeladze) 'జ్ఞాపకాలు' – 'నాకు తెలిసిన స్టాలిన్' 'Stalin as I knew him' 2003) – అతని మరణానంతరం ఇటీవలనే ప్రచురింపబడింది. గెలాడ్జే 1980లో మరణించాడు. ఈ పుస్తకంలో రచయిత, 'తన వ్యక్తిపూజపట్ల స్టాలిన్ అయిష్టతను' తరచు ప్రస్తావించాడు. 1949లో స్టాలిన్ తన 70వ పుట్టిన రోజున ప్రత్యేక వేడుకలు జరుపడాన్ని అడ్డుకోవడానికి ఎలా ప్రయత్నించిందీ, ఆ వేడుకలు ప్రపంచ వ్యాపితంగా ఉన్న కమ్యూనిష్టు ఉద్యమ నాయకులను ఒక వేదిక మీదకు తెచ్చి కమ్యూనిష్టు ఉద్యమ ఐక్యతకు తోడ్పడతాయని పార్టీలోని ఇతర నాయకులు వాదించడంతో అయిష్టంగానే ఎలా అంగీకరించినదీ గెలాడ్జే చెప్పాడు.

1937లో మాస్కోనగరం పేరును 'స్టాలినోడార్ (స్టాలిన్ బహుమతి)' అని మార్చడానికి ఇతర పాలిట్ బ్యూరో సభ్యులు చేసిన ప్రయత్నాన్ని స్టాలిన్ ప్రతిఘటించాడు. హీరో ఆఫ్ సోవియట్ యూనియన్ పురస్కారాన్ని స్వీకరించడానికి కూడా స్టాలిన్ నిరాకరించాడు. తను జీవించి ఉండగా అతను ఎన్నడూ ఈ పురస్కారాన్ని స్వీకరించలేదు. అతను మరణించిన తర్వాత మాత్రమే అతని శవపేటికలోని ఒక దిండుకు ఈ పురస్కార పతకాన్ని గుచ్చారు.

2. వ్యక్తిపూజ విషయాన్ని చర్చించడానికి 1953 ఏప్రిల్ లో కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం ఏర్పాటుకు మాలెంకోవ్ చేసిన ప్రయత్నం.

స్టాలిన్ మరణించిన వెంటనే వ్యక్తిపూజ వలన కలిగిన దుష్పరిణామాలను చర్చించడానికి కేంద్ర కమిటీ ప్లీనం సమావేశమవ్వాలని మాలెంకోవ్ ప్రతిపాదించాడు. తనూ తన సహచరులే స్టాలిన్ వ్యక్తిపూజకు భాధ్యులమని మాలెంకోవ్ నిజాయితీగా అంగీకరించాడు. వ్యక్తిపూజకు వ్యతిరేకంగా స్టాలిన్ తరచు తమను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయిందని తన సహచరులకు గుర్తు చేశాడు. ఈ ప్రయత్నం ప్రిసైడియంలో విఫలమయ్యింది. ప్రత్యేక ప్లీనం ఎప్పుడూ సమావేశమవలేదు. ప్రత్యేక ప్లీనం జరిగివుంటే క్రుశ్చేవ్ 'రహస్య నివేదికకు' అవకాశమే ఉండేది కాదు.

క్రుశ్చేవ్, మాలెంకోవ్ ప్రతిపాదనను సమర్ధించాడా లేక వ్యతిరేకించాడా – ఈ అంశంపై స్పష్టమైన ఏ సాక్ష్యం లేదు – కాని చర్చలో అతను కూడా తప్పకుండా పాల్గొన్నాడు. వ్యక్తిపూజ గురించి చర్చించడానికి మాలెంకోవ్ 1953లో చేసిన ప్రయత్నం గురించి క్రుశ్చేవ్ కు బాగా తెలుసు. కాని క్రుశ్చేవ్ తన నివేదికలో ఆ విషయం గురించి ప్రస్తావించలేదు. ఆ విధంగా వాస్తవంలో అటువంటి ప్రయత్నం జరిగిందనే విషయాన్నే నిరాకరిస్తున్నాడు.

3. జులై 1953 ప్లీనం –వ్యక్తిపూజను వ్యతిరేకించినందుకు బెరియాపై దాడి

1953 జులైలో బెరియా విషయం చర్చించడానికి ప్లీనం సమావేశం జరిగింది. బెరియా ఈ సమావేశానికి హాజరు కాలేదు. (అప్పటికే అతను చనిపోయి ఉండి ఉండవచ్చు). ఈ ప్లీనంలో అనేకమంది వ్యక్తిపూజను వ్యతిరేకించినందుకు బెరియాను నిందించారు. ఈ ప్లీనంలోనూ, బెరియాను వ్యతిరేకించిన కుట్రదారుల ముఠాలోనూ క్రుశ్చేవ్ నిర్వహించిన ప్రముఖ పాత్ర, బెరియా మీద దాడిలోనూ, బెరియాను అపఖ్యాతిపాలు చెయ్యడానికి వ్యక్తిపూజను ఒక ఆయుధంగా వాడుకోవడంలోనూ అతను కూడా చేతులు కలిపాడని వెల్లడిస్తుంది.

4. వ్యక్తిపూజను పెంచి పోషించిందెవరు ?

వ్యక్తిపూజ పుట్టుకపై అధ్యయనం ఈ పుస్తక పరిధికి వెలుపలి విషయం. కాని స్టాలిన్ ప్రత్యర్ధులే ఈ వ్యక్తి పూజను ప్రారంభించారని కాని, లేదా తమ విచ్చిన్నకర కార్యకలాపాలకు ఒక ముసుగుగా ఈ వ్యక్తిపూజలో పాల్గొన్నారని కాని, నిరూపించడానికి బలమైన ఆధారాలున్నాయి. విచారణ సందర్భంగా ప్రశ్నిస్తున్నప్పుడు ఏమరుపాటుగా ఉన్న క్షణంలో, స్టాలిన్ ను విపరీతంగా పొగుడుతూ రాయమని

ఇజ్వెస్తియాలో పనిచేస్తున్న మాజీ ప్రత్యర్థులకు తాను చెప్పాననీ, వ్యక్తిపూజ అనే పదాన్ని తానే ప్రయోగించాననీ బుఖారిన్ అంగీకరించాడు. స్టాలిన్ ప్రత్యర్థి కార్ల్ రాడెక్ 1934 జనవరి 1 ఇజ్వెస్తియా సంచికలో 'సోషలిష్టు సమాజ సృష్టికర్త' అనే శీర్షికతో ఒక వ్యాసం రాశాడు. ఈ వ్యాసం తారాస్థాయిలో జరిగిన వ్యక్తిపూజకు ఒక ఉదాహరణ. తరువాత ఈ వ్యాసాన్ని ఒక కరపత్రంగా ముద్రించడం జరిగింది.

5. కృశ్చేవ్, మికోయాన్‌లు

స్టాలిన్ వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించి ప్రోత్సహించిన కృశ్చేవ్, మికోయాన్‌లు స్టాలిన్ కాలం నాటి పాలిట్ బ్యూరోలో ప్రముఖ వ్యక్తులు. 1930లలో వ్యక్తిపూజను చాలా ఉత్సాహంగా ప్రోత్సహించి అమలు జరిపిన వ్యక్తులలో ప్రముఖులు.

ఇదంతా వాస్తవమే అయితే, కృశ్చేవ్, మికోయాన్‌లు విస్మయపడేంతగా స్టాలిన్‌ను నిజంగా అభిమానించారని మనం ఊహించవలసి వుంటుంది. చాలామంది విషయంలో నిజంగా ఇది ఒక వాస్తవమే. స్టాలిన్ ను తిరస్కరించడం ఒక ఫేషన్ అయిన కాలంలో కూడా ఒక ప్రముఖ పార్టీ నాయకుడు స్టాలిన్ పట్ల అభిమానాన్ని కలిగి ఉండడం గురించి గెలాడ్జే తన జ్ఞాపకాలలో రాశాడు.

కాని 1953 మార్చ్ లో మాలెంకోవ్ వ్యక్తిపూజ గురించి చర్చించడానికి కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నించాడు. ఈ ప్రయత్నాన్ని భగ్నం చేసిన ప్రిసైడియం సమావేశంలో కృశ్చేవ్, మికోయాన్ లు పాల్గొన్నారు. వ్యక్తిపూజను వ్యతిరేకించినందుకు బెరియాను తీవ్రంగా విమర్శించిన జూన్ 1953 ప్లీనంలో వారే నాయకులు.

ఈ విషయాలతో పాటు కృశ్చేవ్ 'వెల్లడింపులు' అన్నీ వాస్తవానికి కల్పితగాధలు అనే నిజాన్ని గమనించినప్పుడు, దీని వెనుక మరేదో ఉన్నదని అర్థమవుతుంది.

2. లెనిన్ 'వీలునామా'

కృశ్చేవ్:

> *'పార్టీ, సోవియట్ రాజ్య భవిష్యత్తుల గురించి ఆందోళన పడుతున్న వి. ఐ. లెనిన్, స్టాలిన్ స్వభావం గురించి పూర్తిగా సరియైన చిత్రణ చేశాడు. స్టాలిన్ చాలా మొరటు అనీ, కామ్రేడ్స్ పట్ల సరిగ్గా వ్యవహరించడనీ, చపలచిత్తుడనీ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తాడనీ, ఆ కారణంగా అతన్ని సెక్రటరీ జనరల్ పదవినుండి బదిలీ చేసే విషయాన్ని పరిశీలించవలసిన అవసరం వుందనీ పేర్కొన్నాడు.*

1922 డిసెంబరు లో పార్టీ కాంగ్రెస్ కు రాసిన ఒక లేఖలో వ్లాదిమర్ ఇల్లిచ్ ఇలా రాశారు: 'సెక్రెటరీ జనరల్ పదవిని చేపట్టిన తర్వాత కామ్రేడ్ స్టాలిన్ చేతుల్లోకి అపరిమితమైన అధికారం పోగుపడింది, అతను ఈ అధికారాన్ని ఎల్లప్పుడూ తగినంత జాగ్రత్తగా వినియోగిస్తాడా అని నాకు ఒక సందేహం ఉంది.'

ఒక ముఖ్యమైన వాస్తవాన్ని తెలుసుకోవడానికి మనం ఈ ఉటంకింపు దగ్గర ఆగాలి. స్టాలిన్ **తన అధికారాలను దుర్వినియోగం చేస్తాడని** (abuses his power) లెనిన్ చెప్పినట్లు కృశ్చేవ్ చెబుతున్నాడు. వాస్తవానికి లెనిన్, అతను (స్టాలిన్) 'ఈ అధికారాలను ఎల్లప్పుడూ తగిన జాగ్రత్తలతో వినియోగిస్తాడా లేదా అనే విషయంపై అనుమానాన్ని' ('not certain whether he (Stalin) will be always able to use this power with the required care.') మాత్రమే వ్యక్తీకరించాడు. లెనిన్ లేఖలో స్టాలిన్ తన **'అధికారాలను దుర్వినియోగం చేస్తాడు'** (abusing his power) అని ఆరోపించే పదాలే లేవు.

కృశ్చేవ్ ఈ విధంగా తన ప్రసంగాన్ని కొనసాగిస్తున్నాడు:

ఈ లేఖను, మహత్తరమైన ప్రాముఖ్యత గల ఈ రాజకీయ పత్రాన్ని, పార్టీ చరిత్రలో లెనిన్ 'వీలునామా' అంటారు. ఈ లేఖను 20వ పార్టీ కాంగ్రెస్ డెలిగేట్లకు అందజెయ్యడం జరిగింది. మీరు చదివారు, నిస్సందేహంగా ఒకసారి కంటే ఎక్కువసార్లే చదువుతారు. పార్టీ, ప్రజలు, రాజ్యం, పార్టీ పాలిసీ భవిష్యత్తు దిశల గురించి వ్లాదిమిర్ ఇల్లిచ్ తన ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేసిన ఈ మాటల గురించి మీరు ఆలోచిస్తారు.

వ్లాడిమిర్ ఇల్లిచ్ ఇలా అన్నారు:

'...స్టాలిన్ మరీ మొరటు. ఈ లోపం, మన మధ్యలోనూ, కమ్యూనిస్టులమైన మనతో జరిపే వ్యవహారాలలోనూ సహించతగినది అయినప్పటికీ, జనరల్ సెక్రెటరీ పదవిని చేపట్టిన వ్యక్తిలో సహించరానిదవుతుంది. అందుకని ఆ పదవి నుంచి స్టాలిన్ ను తొలగించి అతని బదులు మరొక వ్యక్తిని నియమించడం గురించి కామ్రేడ్లు ఆలోచించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. ఆ మరొక వ్యక్తి ఒకే ఒక గుణంలో మాత్రమే, అంటే ఎక్కువ సహనమూ, కామ్రేడ్ల పట్ల ఎక్కువ చిత్త శుద్ధీ, మర్యాదా, సుహృద్భావమూ, చపలచిత్తత లేకపోవడం వగైరాలు కలిగి ఉండడం అనే గుణంలో మాత్రమే, స్టాలిన్ కంటే భిన్నంగా ఉండాలి.'

లెనిన్ రాసిన ఈ పత్రం గురించి 13వ పార్టీ కాంగ్రెస్ డెలిగేట్లకు తెలియజెయ్యడం జరిగింది. సెక్రటరీ జనరల్ పదవినుంచి స్టాలిన్ ను తొలగించే విషయం గురించి డెలిగేట్లు చర్చించారు. వ్లాడిమిర్ ఇల్లిచ్ విమర్శలను స్టాలిన్ పరిగణలోకి తీసుకుంటాడనీ, లెనిన్ కు తీవ్ర ఆందోళన కలిగించిన ఈ లోపాలను అధిగమించగలడనీ, ఆశిస్తూ స్టాలిన్ ఈ పదవిలో కొనసాగాలని డెలిగేట్లు తీర్మానించారు.

'కామ్రేడ్స్! పార్టీ కాంగ్రెస్ మరి రెండు కొత్త పత్రాలను గురించి తెలుసుకోవాలి. వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ తన 'వీలునామా'లో అంతకు మునుపే సూచించిన స్టాలిన్ స్వభావాన్ని ఈ రెండు పత్రాలూ ధృవపరుస్తాయి. ఈ రెండు పత్రాలు – ఒకటి, నాదెజ్డా కాన్ స్టాంటినోవ్నా కృపస్కయా, ఆ కాలంలో పాలిట్ బ్యూరో అధిపతిగా ఉన్న (లియో బి.) కామెనేవ్ కు రాసిన లేఖ. రెండోది, వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ స్టాలిన్ కు రాసిన ఒక వ్యక్తిగత లేఖ.

ఈ రెండు పత్రాలనూ ఇప్పుడు నేను చదువుతాను:

'లెవ్ బోరిసోవిచ్,

'వైద్యుల అనుమతితో లెనిన్ నాకు చెప్పి రాయించిన చిన్న లేఖ విషయంలో, స్టాలిన్ నిన్న నన్ను తీవ్రంగా నిందించాడు. పార్టీలో నేను నిన్న చేరలేదు. గడిచిన ముప్పై సంవత్సరాలలోనూ పార్టీలో ఏ కామ్రేడ్ నుండి కూడా ఒక్క దురుసు మాట నాకు వినబడలేదు. పార్టీ, ఇల్లిచ్ (లెనిన్)ల వ్యవహారాల పట్ల నాకున్న ఆప్యాయత స్టాలిన్ కున్న ఆప్యాయత కన్న తక్కువేమీ కాదు. ఇప్పుడు నాకు చాలా నిగ్రహం కావాలి. ఇల్లిచ్ కి ఏమి చెప్పాలో ఏమి చెప్పకూడదో డాక్టర్లకు మించి నాకే ఎక్కువగా తెలుసు. ఎందుకంటే లెనిన్ ని ఏది ఆందోళన పరుస్తుందో, ఏది ఆందోళన పరచదో నాకు తెలుసు. ఏది ఏమైనా, ఈ విషయం స్టాలిన్ కంటే నాకు బాగా తెలుసు. వి. ఐ. కు మరింత సన్నిహిత మిత్రులుగా భావించి మీకూ, గ్రిగోరీ కు (యఫ్. జినోవీవ్)కూ నేను ఇది విన్నవిస్తున్నాను. నా వ్యక్తిగత జీవితంలో మొరటుగా కలుగజేసుకోవడం, నీచమైన నిందలు, బెదిరింపులనుంచి నన్ను రక్షించవలసిందిగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. కంట్రోల్ కమిషన్ విషయం లేవనెత్తి స్టాలిన్ నన్ను బెదిరించాడు. కంట్రోల్ కమిషన్ ఏకగ్రీవ నిర్ణయం ఎలా ఉంటుందన్న విషయం గురించి నాకేమీ సందేహం లేదు.అయితే ఈ తెలివితక్కువ వివాదంలో తలదూర్చే సమయం కాని, శక్తి కాని నాకు లేవు. నేను సజీవంగా ఉన్న మనిషినే. నా నరాలు చిట్లిపోయేట్లున్నాయి.

యల్. కృపస్కయా'

నాదెజ్డా కాన్ స్టాంటినోవ్నా ఈ లేఖను 1922 డిసెంబరు 23న రాసింది. రెండు నెలల తర్వాత, 1923 మార్చిలో, వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్, స్టాలిన్ కు ఈ లేఖను పంపించారు.

'కామ్రేడ్ స్టాలిన్ కు,

ప్రతులు: కామ్రేడ్ కామెనేవ్, కామ్రేడ్ జినోవీవ్ లకు,

డియర్ కామ్రేడ్ స్టాలిన్,

నా భార్యను మొరటుగా ఫోను దగ్గరకు పిలిచి, మొరటుగా ఆమెను మందలించావు. జరిగినది మరచిపోతానని ఆమె నీతో చెప్పినా ఆ సంఘటన గురించి ఆమె కామెనేవ్, జివోనీవ్ లకు తెలియజేసింది. నాకు వ్యతిరేకంగా జరిగిన దానిని మర్చిపోవడానికి నేను సిద్ధంగా లేను. నా భార్యకు వ్యతిరేకంగా జరిగిన దానిని నాకు వ్యతిరేకంగా కూడా జరిగిన దానిగా నేను భావిస్తాననే విషయాన్ని ఇక్కడ నొక్కి చెప్పవలసిన అవసరం లేదు. అందుచేత నువ్వు అన్న మాటలను ఉపసంహరించుకుని క్షమార్పణ చెప్పటానికి అంగీకరిస్తున్నావా, లేక మన మధ్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలనుకుంటున్నావో జాగ్రత్తగా ఆలోచించమని కోరుతున్నాను.

గౌరవాలతో,

లెనిన్

మార్చి 5, 1923'

(హాలులో కలకలం)

కామ్రేడ్స్! ఈ రెండు పత్రాల గురించి నేనేమీ వ్యాఖ్యానించను. ఆ పత్రాలే స్వయంగా గట్టిగా మాట్లాడుతున్నాయి. లెనిన్ జీవితకాలంలోనే ఈ విధంగా స్టాలిన్ ప్రవర్తించగలిగితే; పార్టీకి సుపరిచితురాలు, లెనిన్ కు విశ్వాసపాత్రురాలు, పార్టీ పుట్టినప్పటినుంచీ ఒక క్రియాశీల యోధురాలు అయిన కృపస్కయా పట్ల ఇలా ప్రవర్తించగలిగితే – ఇతరుల పట్ల స్టాలిన్ ఎలా వ్యవహరించేవాడో మనం తేలికగా ఊహించగలం. అతనిలోని ఈ దుర్గుణాలు క్రమంగా పెరిగి, చివరి సంవత్సరాలలో భరించశక్యం కాని స్వభావాన్ని సంతరించుకున్నాయి.'

ఈ డాక్యుమెంటును పార్టీ చరిత్రలోఎక్కడా 'లెనిన్ వీలునామా' అని వర్ణించలేదు. ఈ 'వీలునామా' అన్న పదాన్ని కృశ్చేవ్ ట్రాట్స్కీ నుండి స్వీకరించాడు. ట్రాట్స్కీ 'లెనిన్ వీలునామా' అనే పేరుతో 1934లో ఒక పుస్తకం రాశాడు. ప్రతిపక్షాలు

తప్ప బోల్షివిక్ పార్టీ శ్రేణులు ఈ డాక్యుమెంటును వీలునామాగా ఎన్నడూ గుర్తించలేదు. 'లెనిన్ వీలునామా' అనే ఈ పదాన్ని ప్రయోగించడానికి ఒక చరిత్ర వుంది. ఈ చరిత్ర కృశ్చేవ్ కు గొప్ప గౌరవాన్ని కలిగించేదేమీ కాదు.

మాక్స్ ఈస్ట్ మాన్ తన పుస్తకం 'లెనిన్ మరణం నుండి'లో లెనిన్ ఒక 'టెస్టమెంటు' లేదా 'విల్లు' రాశాడని ఒక అసత్యం చెప్పాడు. 1925లో ట్రాట్స్కీ ఈ పుస్తకాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, వీలునామా అన్నది ఏదీ లేదని స్పష్టంగా ఖండించాడు. ఇతర పాలిట్ బ్యూరో సభ్యులతోపాటు ట్రాట్స్కీ కూడా లెనిన్ అటువంటి దేమీ వ్రాయలేదని చెప్పాడు. లెనిన్ ఈ పత్రాలను 'వీలునామా'గా ఉద్దేశించాడనడానికి ఆధారాలు ఏమీ లేనందున వారు చెప్పినది వాస్తవంగానే కనుపిస్తున్నది. కాని ఆ తర్వాత 1930లలో ట్రాట్స్కీ తన మనసు మార్చుకొని స్టాలిన్ పై మొదలు పెట్టిన గెరిల్లా దాడిలో భాగంగా 'లెనిన్ వీలునామా' గురించి రాయడం ప్రారంభించాడు. అందువలన కృశ్చేవ్ గాని, లేదా అతనితో కుమ్మక్కయిన మరొకరు గాని, ట్రాట్స్కీ నుండి ఈ పద ప్రయోగాన్ని అరువు తెచ్చుకున్నారు. కాని ఇలా చేశామని వారు ఎన్నడూ బహిరంగంగా ఆమోదించరు.

కృశ్చేవ్ ప్రసంగంలోని ఇతర అంశాలు ట్రాట్స్కీ రచనలను పోలి ఉన్నాయి. ఉదాహరణకు ట్రాట్స్కీ మాస్కో విచారణలను కట్టుకథలుగా వర్ణించాడు. ఇది సహజమే, ఎందుకంటే ఈ విచారణలలో ట్రాట్స్కీ గైరు హాజరైన సహ ముద్దాయి. మొదటి మాస్కో విచారణలలోని, మార్చి 1938 నాటి బుఖారిన్ విచారణలలోని, ముద్దాయి అక్బల్ ఇక్రమోవ్ కు 20వ మహాసభ అనంతరం[5] అధికారికంగా 1957 వరకు పునరావాసం కల్పించబడలేదు. కాని కృశ్చేవ్ 1956నాటి తన రహస్య నివేదికలో జినోవీవ్, కామినేవ్, ట్రాట్స్కీవాదుల మరణ దండనలను నిరసించాడు. 1936లో వారు తాము చేశామని అంగీకరించిన నేరాలు నిజమైతే వారికి పడ్డ శిక్ష కఠినమైనదని ఎవరూ అనలేరు. ఆ కారణంగా కృశ్చేవ్ నిరసన వారు నిర్దోషులు అని అర్థం వచ్చేటట్లు చేసిన ప్రకటన మాత్రమే.

కాని వాస్తవానికి కృశ్చేవ్ ప్రసంగం, అపారమైన నేరాలు చెయ్యడం ద్వారా సోషలిజాన్ని గాడి తప్పించినందుకు స్టాలిన్ ను మాత్రమే నిందించింది. ఈ నేరాలకు స్టాలిన్ ను మాత్రమే బాధ్యుడిని చేసింది. కృశ్చేవ్ ప్రసంగ స్వరం మొత్తం, ట్రాట్స్కీ స్టాలిన్ ను ఒక రాక్షసునిగా చిత్రించిన దానితో పోలిఉంది. ట్రాట్స్కీ భార్య ఇది గుర్తించి, కృశ్చేవ్ రహస్య ప్రసంగం చేసిన మరుసటిరోజే మరణించిన తన భర్త పునరావాసానికి అర్జీ పెట్టుకుంది.[6] నటాలియా సెడోవా ట్రాట్స్కాయా (ట్రాట్స్కీ భార్య)కు

రహస్యమని చెప్పబడిన ఈ ప్రసంగం గురించి ప్రసంగం జరిగిన వెంటనే తెలిసింది అనే వాస్తవం ట్రాట్స్కీ వాదులకు సమాచారం చేరవేసేవారు సి.పి.యస్.యు. ఉన్నత స్థాయి నాయకత్వంలో ఉన్నారని సూచిస్తుంది.

లెనిన్ 1923 మార్చి 5న స్టాలిన్ కు రాసినది అని చెప్పబడుతున్న లేఖ ఒక ఫోర్జరీ అని అనుమానించడానికి తగినన్ని ఆధారాలు ఉన్నాయి. వాలెంటీన్ ఎ. సఖరోవ్ ఈ విషయం గురించి ఒక పరిశోధనా గ్రంధాన్ని ప్రచురించాడు (మాస్కో యూనివర్సిటీ ముద్రణాలయం). సఖరోవ్ రాసిన అనేక వ్యాసాలలోనూ, ఈ పుస్తకం పైన వచ్చిన సమీక్షలలోనూ అతని వాదం గురించి చెప్పడం జరిగింది[7]

ఆ కాలంలో ఈ వీలునామా గురించి తెలిసిన అందరూ, స్టాలిన్ తో సహా, ఈ పత్రం నిజమైనదేనని నమ్మారనడంలో ఎటువంటి సందేహం లేదు. లెనిన్ 1923 మార్చి 5 న స్టాలిన్ కు రాసిన లేఖ, ఆ లేఖ వెల్లడించింది అని తరచు భావిస్తున్నట్లు, లెనిన్ స్టాలిన్ నుండి దూరమయ్యాడని సూచించదు. ఎందుచేతనంటే ఇది జరిగిన రెండు వారాలలోపే, లెనిన్ భార్య నదెజ్డా కాన్ స్టాంటినోవా కృపస్కయా (ఈ ఉత్తరప్రత్యుత్తరాలలో కామ్రేడ్ ఉల్యానోవా (U.K.) అని పేర్కొనబడింది), లెనిన్ శారీరకంగా చాలా బాధ పడుతున్నాడనీ, ఆ బాధనుండి విముక్తి చెందడానికి సైనైడ్ (విష) గుళికలు తీసుకోవాలనుకుంటున్నాడనీ, ఆ గుళికలు తనకు అందజేస్తానని స్టాలిన్ వాగ్దానం చెయ్యాలని పట్టుపడుతున్నాడనీ స్టాలిన్ కు చెప్పింది. స్టాలిన్ అందుకు అంగీకరించాడు కాని 'ఎంత మానవీయ చర్య అయినప్పటికీ' తానాపని చెయ్య లేనని మార్చి 23న స్టాలిన్ పాలిట్ బ్యూరోకు నివేదించాడు'.

లెనిన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అతని ఆత్మకథ రాసిన వొల్కొగొనోవ్ ఈ డాక్యుమెంటును ఉదహరించాడు.[8] కాంగ్రెస్ గ్రంధాలయంలో (లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్) వొల్కొగొనోవ్ పత్రాలలో ఈ డాక్యుమెంట్ల ప్రతులు ఉన్నాయి. ఆ పత్రాల విశ్వసనీయత పై ఎటువంటి అనుమానాలూ లేవు. తన అనారోగ్యం ఒకదశను దాటితే తాను సైనైడ్ గుళికలు అడుగుతానని లెనిన్ తనకు చెప్పారని లెనిన్ కార్యదర్శులలో ఒకరైన లిడియా ఫోతియేవా 1922లో ఒక నోట్ లో పేర్కొంది.[9]

అందుచేత లెనిన్ 1923 మార్చి 5న రాసిన లేఖ నిజమైనదైనా (సఖరోవ్ అధ్యయనం ఇది ఫోర్జరీ కావచ్చునని అనుమానిస్తోంది), లెనిన్ కు ఇంకా స్టాలిన్ అంటే విశ్వాసం ఉంది, అతని మీద ఆధారపడి ఉన్నాడు. వారిద్దరి మధ్య అగాధమేమీ లేదు, అని వెల్లడిస్తుంది.

వొల్కొగొనోవ్ (తదితరులు) చెప్పిన దాని ప్రకారం –

'(1922) డిసెంబరు 24 ఉదయం స్టాలిన్, కామెనేవ్, బుఖారిన్ లు పరిస్థితి గురించి చర్చించారు. తమ నాయకుడిని మౌనంగా ఉండమని చెప్పే అధికారం తమకు లేదని వాళ్ళు నిర్ణయించారు. కాని జాగ్రత్త, ముందు జాగ్రత్తలు, సాధ్యమైనంత ఎక్కువ ప్రశాంతత అవసరమని భావించారు. వారు ఈ నిర్ణయం తీసుకున్నారు:

'1. రోజూ ఐదు నుండి పది నిమిషాల పాటు ఏదయినా చెప్పి రాయించేందుకు వ్లాదిమిర్ ఇల్లిచ్ కి అనుమతి ఇవ్వబడింది. అయితే ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించకూడదు. ఇల్లిచ్ తన నోట్సుకు సమాధానాలు ఆశించ కూడదు. సమావేశాలు నిషేధించడమైనది.

2. ఏ రాజకీయ విషయాన్ని గురించి అయినా స్నేహితులు గాని, ఇంట్లో ఉండేవారు కాని (domestic persons) లెనిన్ కు చెప్పడం నిషేధించబడింది. ఆయన లోతైన ఆలోచనకు, ఆందోళనకు గురి కాకుండా ఉండేందుకు ఇది ఉద్దేశించబడింది.'[10]

రాబర్ట్ సర్వీస్ కథనం ప్రకారం (లెనిన్) ఈ దిగువన పేర్కొన్న తేదీలలో తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నాడు. (బహుశా పక్షవాత పోటులై ఉండవచ్చు)

- *మే 25, 1922 – తీవ్రమైన పక్షవాతపు పోటు. (పేజీ 443);*
- *డిసెంబరు 22 – 23, 1922 – లెనిన్ శరీరంలోని 'కుడి భాగమంతా నిరుపయోగకరంగా మారింది.' (పేజీ 461);*
- *1923 మార్చి 6–7 రాత్రి – లెనిన్ శరీరంలోని కుడి భాగంలోని కొనలు (extremities) పనిచెయ్యడం మానివేశాయి (పేజీలు 473 –4);*

పాలిట్ బ్యూరో డిసెంబరు 18న లెనిన్ ఆరోగ్య పరిరక్షణా భాధ్యతను స్టాలిన్ కు అప్పగించింది. ఎవరూ లెనిన్ తో రాజకీయాలు చర్చించకూడదని నిర్ణయించింది. కృపస్కయా ఈ నిర్ణయాన్ని అతిక్రమించిన కారణంగా డిసెంబరు 22న స్టాలిన్ ఆమెను మందలించాడు.. అదే రోజు రాత్రి లెనిన్ తీవ్రమైన పక్షవాత పోటుకు గురయ్యారు.

1923 మార్చ్ 5న, (1922) డిసెంబరులో స్టాలిన్ తనతో మొరటుగా మాట్లాడాడని కృపస్కయా లెనిన్ కు చెప్పింది. లెనిన్ ఆగ్రహించి స్టాలిన్ కు (ఇప్పుడు ప్రసిద్ధికెక్కిన) ఆ లేఖను రాశారు. కృపస్కయా కార్యదర్శి వి. ద్రిద్జో చెప్పిన దాని ప్రకారం ఈ సంఘటన ఇలా జరిగింది. 1989లో ద్రిద్జో కథనం ప్రచురింపబడింది:

'ఇప్పుడు కొన్ని ప్రచురణలలో నడ్జెదా కాన్ స్టాంటినోవా పేరూ, స్టాలిన్ కూ ఆమెకూ మధ్య ఉన్న సంబంధాలూ తరచు ప్రస్తావించబడుతున్నాయి. ఆ విషయాలపై నాకు స్పష్టంగా తెలిసినదంతా చెప్పదలచుకున్నాను.

నడ్జెదా కాన్ స్టాంటినోవాతో స్టాలిన్ దురుసుగా మాట్లాడిన రెండు నెలల తర్వాత మాత్రమే ఎందుకు వి.ఐ.లెనిన్, ఆమెకు క్షమార్పణ చెప్పాలని డిమాండు చేస్తూ స్టాలిన్ కు లేఖ రాశారు? అసలు ఏం జరిగిందో బహుశా నా ఒక్కడికే తెలుసు. ఎందుకంటే నడ్జెదా కాన్ స్టాంటినోవా తరచు నాకు ఆ విషయం గురించి చెప్పేది.

1923 మార్చి ప్రారంభంలో ఇది జరిగింది. నడ్జెదా కాన్ స్టాంటినోవా, లెనిన్ లు ఏదో మాట్లాడుకుంటుండగా ఫోను మోగింది. నడ్జెదా కాన్ స్టాంటినోవా ఫోనువద్దకు వెళ్ళింది.(లెనిన్ అపార్టుమెంటులో ఫోను ఎప్పుడూ కారిడార్ లోనే ఉండేది). ఆమె తిరిగి వచ్చిన తర్వాత ఎవరు ఫోను చేశారని లెనిన్ అడిగారు. ఆ ఫోను స్టాలిన్ నుండి వచ్చిందనీ, తామిద్దరం రాజీకి వచ్చాము అనీ ఆమె చెప్పింది. విషయమేమిటని లెనిన్ అడిగారు.

దానితో స్టాలిన్ తనను ఫోనులో పిలిచి చాలా మొరటుగా మాట్లాడడం, ఈ విషయాన్ని కంట్రోలు కమిషన్ ముందు పెట్టవలసి వస్తుందని తనను హెచ్చరించిన విషయం – జరిగినదంతా ఆమె లెనిన్ కు చెప్పవలసివచ్చింది. మొత్తం వివాదమంతా సమసిపోయిందనీ,తానూ మరిచిపోయాననీ, దానిని గురించి పెద్దగా పట్టించుకోవద్దనీ నడ్జెదా కాన్ స్టాంటినోవా లెనిన్ కు చెప్పింది. కాని లెనిన్ రాజీ పడడానికి అంగీకరించలేదు. నడ్జెదా కాన్ స్టాంటినోవా పట్ల స్టాలిన్ అమర్యాదకర ప్రవర్తన చాలా అవమానకరమైనదిగా లెనిన్ భావించాడు. 1923 మార్చి 5న ఆయన స్టాలిన్ కు ఒకలేఖ రాయించి (డిక్టేట్ చేసి) దాని ప్రతులను జినోవీవ్, కామినేవ్ లకు పంపారు. ఆ లేఖలో స్టాలిన్ క్షమార్పణ చెప్పాలని పట్టుబట్టారు. స్టాలిన్ క్షమాపణనైతే ఇచ్చాడు కాని ఆ విషయాన్ని ఎప్పుడూ మరిచిపోలేదు, నడ్జెదా కాన్ స్టాంటినోవాను ఎన్నడూ క్షమించలేదు. ఆమెతో స్టాలిన్ సంబంధాల మీద ఈ సంఘటన ప్రభావం ఉంది." [11]

ఆ మరుసటిరోజే లెనిన్ మరొకమారు తీవ్రమైన పక్షవాత పోటుకు గురయ్యాడు.

కృపస్కయా లెనిన్ తో రాజకీయ విషయాలను చర్చించిన ప్రతీ సందర్భంలోనూ లెనిన్ పక్షవాత పోటుకు గురయ్యాడు. ఒక పార్టీ సభ్యురాలిగా ఆమె చెయ్యగూడనిపని

చేసింది. ఏ విషయం గురించీ లెనిన్ ను ఆందోళనకు గురిచెయ్యరాదని డాక్టర్లు ప్రత్యేకంగా ముందే హెచ్చరించి ఉన్నందున ఆమె రాజకీయ విషయాలను చర్చించకుండా ఉండవలసింది. లెనిన్ చివరి రెండు తీవ్ర పక్షవాత పోటులకు కృపస్కయా చర్యలు కారణమై ఉండవచ్చు.

లెనిన్ కు దీర్ఘకాలం కార్యదర్శిగా పనిచేసిన లిడియా ఫోతియేవా ఇలా చెప్పింది:

'నాదెజ్డా కాన్ స్టాంటినోవా తను ప్రవర్తించవలసిన విధంగా ఎల్లప్పుడూ ప్రవర్తించేది కాదు. ఈ విషయం గురించి ఆమె వ్లాడిమిర్ ఇల్లిచ్ తో చర్చించి ఉండచ్చు. ప్రతీ విషయాన్ని ఆయనకు చెప్పే అలవాటు ఆమెకు ఉంది. అలా చెప్పకూడని సందర్భాలలో కూడా... ఉదాహరణకు, ఫోనులో స్టాలిన్ మొరటుగా మాట్లాడాడని ఆమె వ్లాడిమిర్ ఇల్యిచ్ కు ఎందుకు చెప్పింది?'[12]

స్టాలిన్ భార్య 1932లో ఆత్మహత్య చేసుకున్నప్పుడు, సానుభూతి తెలియజేస్తూ కృపస్కయా స్టాలిన్ కు ఈ దిగువనిచ్చిన లేఖను రాసింది. ఈ లేఖ 1932 నవంబరు 16వ తేదీ ప్రావ్దాలో ప్రచురించబడినది.

'ప్రియమైన జోసెఫ్ విస్సరియోనిచ్ :

ఈ రోజులలో ఏ సందర్భంలో నైనా నీ గురించే ఆలోచిస్తున్నాను. నీకు స్నేహ హస్తం అందించాలని అనిపిస్తోంది. నీవు ఆత్మీయురాలిని కోల్పోవటం చాలా దురదృష్టకరమైన విషయం. ఇల్లిచ్ అనారోగ్యంగా ఉన్నప్పుడు ఆయన కార్యాలయంలో నీతో జరిపిన సంభాషణలను గుర్తుతెచ్చుకుంటూ ఉంటాను. ఆ సమయంలో అవి నాకెంతో ధైర్యాన్ని ఇచ్చాయి.

నీకు మరొకమారు స్నేహహస్తాన్ని అందిస్తూ, ఎన్. కృపస్కయా.'[13]

1922 వివాదం తరువాత లెనిన్ భార్యతో స్టాలిన్ సంబంధాలేమీ చెడిపోలేదనే విషయాన్ని ఈ లేఖ మరొకమారు నిరూపిస్తుంది.

లెనిన్ కుటుంబంలోని అందరూ స్టాలిన్ ను ఎంతో గౌరవంగా చూసేవారు. అలెగ్జాండర్ బెక్ అనే రచయిత లిడియా ఫోతియేవా స్మృతులను రాశారు. అందులో ఆమె ఈ విధంగా చెప్పింది:

"ఆ కాలాన్ని మీరు అర్థం చేసుకోవడం లేదు. స్టాలిన్ కు ఎంత మహత్తర ప్రాముఖ్యత ఉండేదో మీరు అర్థం చేసుకోవడం లేదు. స్టాలిన్ ఒక మహనీయుడు..... లెనిన్ జీవించి ఉన్నప్పుడు మరియా ఇలినిచ్నా (ఉల్యానోవా – లెనిన్ సోదరి) నాకీవిధంగా చెప్పింది: 'లెనిన్ తర్వాత పార్టీలో స్టాలిన్

చాలా తెలివైన వ్యక్తి.... స్టాలిన్ మాకు సర్వజ్ఞుడు (authority). మేము స్టాలిన్ ను ప్రేమించాం, అతనొక గొప్పవ్యక్తి. అయినా ఆయన 'నేను లెనిన్ విద్యార్థిని మాత్రమే' అని తరచూ చెపుతుండే వాడు (In Bek,op.cit.)

ఏమి జరిగింది అనేదాన్ని గురించి ఒక అవగాహన కల్పించడానికి బదులు కృశ్చేవ్ స్టాలిన్ ను చెడ్డవాడుగా చూపే ప్రయత్నం చేశాడు.

లెనిన్ స్టాలిన్ కు రాసిన లేఖను కృశ్చేవ్ సందర్భానికి వెలుపల చూపించాడనేది స్పష్టమే. ఇలా చేసి కృశ్చేవ్ ఆ సంఘటనను తీవ్రంగా వక్రీకరించాడు. లెనిన్ ఆరోగ్యాన్ని కాపాడడానికి రాజకీయ విషయాలేవీ ఆయనకు చెప్పకూడదని నిషేధిస్తూ (isolate from political issues), ఈ నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను కేంద్రకమిటీ స్టాలిన్ కు అప్పగించిన విషయాన్ని కృశ్చేవ్ వెల్లడించలేదు. ఈ నిషేధ ఆదేశం 'స్నేహితులు', 'ఇంట్లో ఉన్న వ్యక్తులు (domestic perons)' అని స్పష్టంగా పేర్కొంది. లెనిన్ కార్యదర్శులు ఎవ్వరూ కేంద్రకమిటీ ఆదేశాలను ఉల్లంఘించే ఆవకాశం లేనందున 'ఇంట్లో ఉన్న వ్యక్తులు' అనే పదాన్ని ప్రత్యేకంగా లెనిన్ సోదరిని, భార్య కృపస్కయాను ఉద్దేశించి ప్రయోగించి ఉండవచ్చు. ఈ ఆదేశాన్ని అతిక్రమించినందుకే స్టాలిన్ కృపస్కయాను విమర్శించాడు.

లెనిన్ రాసిన లేఖకు 1923 మార్చి 7న స్టాలిన్ రాసిన జవాబు గురించి కాని, తర్వాత లెనిన్ స్టాలిన్ ను విషం కావాలని అడగడం గురించి కాని, కృశ్చేవ్ ప్రస్తావించలేదు. ఈ వాస్తవాలను వెల్లడించకుండా దాచి కృశ్చేవ్, 1923 మార్చి 5న లెనిన్ స్టాలిన్ కు రాసిన లేఖ సందర్భాన్ని తీవ్రంగా వక్రీకరించాడు. లెనిన్ స్టాలిన్ ల మధ్య ఉన్న సంబంధాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించాడు.

లెనిన్ సోదరి మరియా ఇలినిచ్నా చెప్పిన విషయాలను కృశ్చేవ్ పరిగణలోకి తీసుకోకుండా వదిలేశాడు. ఈ ప్రసంగం నాటికి లెనిన్ కార్యదర్శులు వొలోదిచేవా, ఫోతియేవాలు, కృపస్కయా కార్యదర్శి ద్రిద్జో ఇంకా జీవించే ఉన్నా కృశ్చేవ్ వారి వాంగ్మూలం సేకరించే ప్రయత్నం చెయ్యలేదు. లెనిన్ ఆరోగ్యాన్ని కాపాడడానికి ఆందోళన కలిగించే విషయాలను ఆయనకు చెప్పకూడదని నిషేధిస్తూ కేంద్రకమిటీ చేసిన నిర్ణయాలను కృపస్కయా ఉల్లంఘించిందనీ, లెనిన్ రెండు పక్షవాత పోట్లకు గురికావడానికి ఆమె చర్యలు కారణం కావచ్చుననే విషయాలను కృశ్చేవ్ చెప్పకుండా వదిలేశాడు. స్టాలిన్ తో తనకున్న సంబంధాలను లెనిన్ తెగతెంపులు చేసుకొనకపోవడమే కాకుండా, రెండువారాల తర్వాత తను కోరినప్పుడు విషం

అందించమని రహస్యంగా స్టాలిన్ ను అడగడం ద్వారా లెనిన్ కు స్టాలిన్ లో మాత్రమే విశ్వాసం ఉంది అనే వాస్తవాన్ని కూడా కృశ్చేవ్ మరుగు పరిచాడు. చివరగా కృపస్కయా స్టాలిన్‌తో రాజీకి వచ్చిందనే విషయాన్ని కూడా కృశ్చేవ్ వెల్లడించలేదు.

ఎలాగో అలా ఈ విషయంలో స్టాలిన్ ను దుర్మార్గుడిగా చిత్రించడానికి కృశ్చేవ్ ప్రయత్నించాడు. అసలు వాస్తవంగా ఏం జరిగింది అనే విషయాన్ని తెలుసుకోవడానికి కాని, సంఘటనలను ఆయా సందర్భాలలో సరైన రీతిలో అవగాహన చేసుకోవడానికి కాని అతను ఆసక్తి చూపలేదు.

♦

అధ్యాయం 2

సమానత్వ సంబంధాలను (collegiality) అణగదొక్కడం జరిగింది

3. పనిలో 'సమానత్వ సంబంధాలు'.

కృశ్చేవ్ తన ప్రసంగంలో అనేక చోట్ల స్టాలిన్ కాలంలో సమానత్వ సంబంధాలుండేవి కావనీ, సమిష్టి నాయకత్వ సూత్రాన్ని ఉల్లంఘించాడనీ ఆరోపించాడు. ఉదాహరణకు ఈ ధోరణితో ఉన్న ఈ పేరాను చూడవచ్చు:

'స్టాలిన్ జీవిత కాలంలో జరిగినది మళ్ళీ ఏ రూపంలోనూ జరిగే అవకాశం లేకుండా చెయ్యడానికి ఈ విషయాన్ని మనం సీరియస్ గా పరిశీలించి విశ్లేషించాలి. నాయకత్వంలోనూ, పనిలోనూ స్టాలిన్ సమానత్వ సంబంధాలను ఏ మాత్రం అంగీకరించేవాడు కాదు. తనను వ్యతిరేకించిన వారిని మాత్రమే కాకుండా అతని చపలచిత్త, నియంతృత్వ స్వభావానికీ, అతని భావాలకూ విరుద్ధంగా కనుపించిన వారిని కూడా అతను క్రూరంగా హింసించేవాడు.'

స్టాలిన్ తో కలిసి పనిచేసిన వారి – వీరిలో కొంతమంది కృశ్చేవ్ కన్నా ఎంతో సన్నిహితంగా స్టాలిన్ తో కలిసి పని చేశారు – వాంగ్మూలాన్ని ఉదహరించడం ద్వారా ఈ సాధారణ ఆరోపణను అదే సాధారణ పద్ధతిలో తేలికగా ఖండించవచ్చు. యుద్ధకాలంలో స్టాలిన్ తో సన్నిహితంగా కలిసి పనిచేసిన మార్షల్ జార్జి ఝుకోవ్ స్టాలిన్ పని విధానం గురించి చెప్పాడు. స్పష్టంగా 'రహస్య ప్రసంగం' దృష్టిలో ఉంచుకుని మొదటి ఉటంకింపులో కృశ్చేవ్ ను అబద్ధాలకోరు అన్నాడు. జనరల్ స్టెమెంకో కూడా చాలా వరకు అదే మాట అన్నాడు.[14]

చాలా కాలం వ్యవసాయ శాఖా మంత్రిగా పనిచేసిన ఇవాన్ ఎ. బెనిడిక్టోవ్, నిర్ణయాలను ఎప్పుడూ సమిష్టిగా తీసుకోవడం జరిగేదని చెప్పాడు. డిమిత్రీ టి. షెపిలోవ్ స్టాలిన్ కన్నా చాలా చిన్నవాడు. స్టాలిన్ తో అంత సన్నిహితంగా కలిసి పనిచెయ్యలేదు కాని అతను చెప్పిన వృత్తాంతం చాలా వెల్లడిస్తుంది. చివరకు కృశ్చేవ్ కూడా, తాను చేసిన ఆరోపణలను తానే ఖండిస్తూ, ఎవరైనా స్టాలిన్‌ను వ్యతిరేకిస్తూ తన అభిప్రాయాన్ని చక్కగా సమర్థించుకున్నప్పుడు, స్టాలిన్ తన అభిప్రాయాన్ని మార్చుకోవడం స్టాలిన్ 'విశిష్టత' అని తన 'జ్ఞాపకాలలో' చెప్పాడు.

అనస్తాస్ మికోయాన్ స్టాలిన్ పట్ల చాలా వ్యతిరేకత కలిగి ఉండేవాడు. కృశ్చేవ్ ను మనస్ఫూర్తిగా సమర్థించాడు. అయినప్పటికీ కృశ్చేవ్, బ్రెజ్నేవ్ ల కాలంలో ఎన్నడూ సమిష్టి నాయకత్వం, ప్రజాస్వామ్యాలను అమలు చెయ్యడం జరుగలేదని అతను ఆరోపించాడు.

కృశ్చేవ్ స్వయంగా సమిష్టి నాయకత్వాన్ని నిరాకరించాడు. ఆ కారణంగానే 1964లో అతను పదవినుండి తొలగించబడ్డాడు. కృశ్చేవ్ కు వ్యతిరేకంగా ప్రధాన ప్రసంగం చేసిన మిఖాయిల్ సుస్లోవ్ తన ప్రసంగ పాఠంలో, 1922లో స్టాలిన్ స్వభావాన్ని ప్రస్తావించిన లెనిన్ లేఖను, స్టాలిన్ వ్యక్తిపూజ మీద కృశ్చేవ్ రహస్య ప్రసంగంలో చేసిన దాడిని, ప్రస్తావించాడు. ఈ వ్యంగ్యోక్తి కృశ్చేవ్, అతని శ్రోతలూ గమనించే ఉంటారు.

4. తనను వ్యతిరేకించిన నాయకులను స్టాలిన్ 'నైతికంగానూ భౌతికంగానూ నిర్మూలించేవాడు'

కృశ్చేవ్:

"స్టాలిన్ వ్యక్తులను ఒప్పించి, వివరించి, ఓపిగ్గా సహకరించి పనిచేసే వాడు కాదు. తన భావాలను రుద్ది తన అభిప్రాయాన్ని మారుమాట్లాడకుండా అంగీకరించాలని డిమాండు చేసేవాడు. అతని అభిప్రాయాన్ని వ్యతిరేకించినా, లేదా తన అభిప్రాయం సరియైనదని రుజువు చెయ్యడానికి ఎవరైనా ప్రయత్నించినా, స్టాలిన్ అతన్ని సమిష్టి నాయకత్వం నుంచి తొలగించేవాడు. తర్వాత నైతికంగానూ భౌతికంగానూ నిర్మూలించేవాడు."

తనతో విభేదించినందుకు ఏ వ్యక్తినయినా స్టాలిన్ 'సమిష్టి నాయకత్వం' నుండి 'తొలగించిన' దృష్టాంతం ఒక్కటి కూడా స్టాలిన్ జీవితకాలమంతటిలోనూ

లేదు. కృశ్చేవ్ స్వయంగా ఏ నిర్దిష్ట సంఘటనను ప్రస్తావించలేదన్న విషయం గమనించదగ్గది.

స్టాలిన్, పార్టీ కేంద్రకమిటీకి జనరల్ సెక్రటరీ. ఏ సమయంలోనైనా కేంద్ర కమిటీ ఆయనను ఆ పదవి నుండి తొలగించవచ్చు. పాలిట్ బ్యూరోలోనూ, కేంద్ర కమిటీలోనూ ఆయనకు ఒక్కటే వోటు ఉంది. జనరల్ సెక్రటరీ పదవికి రాజీనామా ఇవ్వడానికి స్టాలిన్ నాలుగు మార్లు ప్రయత్నించాడు. ప్రతి సందర్భంలోనూ అతని ప్రయత్నాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. చిట్టచివరగా 1952 అక్టోబర్ లో 19వ మహాసభలో అలా రాజీనామా చెయ్యడానికి ప్రయత్నించాడు. అప్పుడు కూడా ఆ రాజీనామాను తిరస్కరించారు.

కృశ్చేవ్ తదితరులు స్టాలిన్‌ను వాస్తవానికి కొన్ని సందర్భాలలో వ్యతిరేకించారు కూడా. దిగువన కొన్ని ఉదాహరణలు ఇస్తున్నాను. ఉదాహరణకు రైతాంగంపై పన్నులు పెంచాలని 1953 ఫిబ్రవరిలో ప్రతిపాదించబడింది.[15] పన్ను పెంపుదలను వ్యతిరేకించిన ఎవ్వరినీ 'సమిష్టి నాయకత్వం నుండి తొలగించడం' కాని, 'నైతికంగా నిర్మూలించడం' (దీని అర్థం ఏమైనా) కాని లేదా 'భౌతికంగా నిర్మూలించడం' కాని జరగలేదు.

తనను వ్యతిరేకించినందుకు స్టాలిన్ ఎప్పుడూ ఎవ్వరినీ నాయకత్వం నుండి తొలగించలేదు, కాని కృశ్చేవ్ ఆ పని చేశాడు. కృశ్చేవ్ తదిరులు 1953 జూన్ 26న లావ్రెంటి బెరియాను హఠాత్తుగా ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండానే తప్పుడు ఆరోపణలు చేసి నిర్బంధించారు. ఆ తర్వాత వారు బెరియాను, అతని ఆరుగురి సన్నిహిత సహచరులు మెర్కులోవ్, దెకానొజోవ్, కొబులోవ్, గోగ్లిడ్జ్, మెషిక్, వ్లోజిమిర్స్కి తోపాటు, హత్య చేశారు.

తనతో విభేదించినందుకు నాయకత్వం నుండి కృశ్చేవ్ తప్పించినది ఒక్క బెరియాని మాత్రమే కాదు. తన రాజకీయవిధానాలతో ఏకీభవించక మెజారిటీ ఓటు ద్వారా పార్టీ నాయకత్వం నుండి తనను తప్పించడానికి ప్రయత్నించినందుకు మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్, షెపిలోవ్ లను 1957 జులైలో కేంద్ర కమిటీ ప్రత్యేక ప్లీనం ఏర్పాటు చేసి నాయకత్వం నుండి కృశ్చేవ్ తొలగించాడు. 1964లో కేంద్ర కమిటీ కృశ్చేవ్ ను పదవినుండి తొలగించడానికి ప్రధాన కారణం అతనికున్న ఈ దురహంకారమే.

స్టాలిన్ తో కలిసి నాయకత్వంలో ఉన్న సంవత్సరాలలో కృశ్చేవ్, అతని సమర్ధకులూ, స్టాలిన్ చేశాడని చెబుతున్న 'నేరాలను' ఏ నాడూ వ్యతిరేకించ లేదు.

అలా వ్యతిరేకించనందుకు ఏదో రకమైన వివరణ ఇవ్వడం వారికి అవసరమైంది. స్టాలిన్ 'చంపేస్తాడు' అనేది వారికి ఒక సాకు అయినట్లు కనుపిస్తోంది. 'తాము' 'పార్టీలో లెనిన్ విలువలను పునరుద్ధరించాలి' అని కాని, లేదా స్టాలిన్ ను రాజీనామా చెయ్యమని కాని కోరి వుంటే, తమ 'ఒక్క రక్తపు మరక కూడా కనపడేది కాదు' అని కృశ్చేవ్ చాలా మార్లు స్పష్టంగా చెప్పాడు.[16]

కమ్యూనిష్టు ఉద్యమంలో ఉన్న ఇతరులు ఈ బలహీనమైన సాకులోని డొల్లతనాన్ని గమనించారు:

'1956లో జరిగిన చైనా కమ్యూనిష్టు 8వ మహాసభకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గ నాయకుడుగా వచ్చిన అనస్తాస్ మికోయాన్ ను పెంగ్ (టే-హుయి), సోవియట్ పార్టీ ఇప్పుడే ఎందుకు స్టాలిన్‌ను నిందిస్తున్నదని ముఖం మీదే అడిగాడు. 'ఆ కాలంలో మా అభిప్రాయాలను బయటపెట్టడానికి సాహసించలేకపోయాం. అలా అభిప్రాయం బయటపెట్టడమంటే చావును కోరి తెచ్చుకోవడమే' అని మికోయాన్ జవాబు చెప్పినట్లు తెలుస్తోంది. దానికి 'చావుకు భయపడేవాడు ఎటువంటి కమ్యూనిస్టు?' అని పెంగ్ ఘాటుగా వ్యాఖ్యానించాడు.[17]

కృశ్చేవ్ చేసిన ఈ ఆరోపణే తప్పుడు ఆరోపణ.

5. భారీస్థాయి అణచివేతల గురించి ...

కృశ్చేవ్ :

'ట్రాట్స్కీవాదులు, జినోవివైట్లు, బుఖారినైట్లు తదితరులతో తీవ్రమైన సైద్ధాంతిక పోరాటం జరుగుతున్న కాలంలో కూడా, వారికి వ్యతిరేకంగా తీవ్రమైన అణచివేత చర్యలను ప్రయోగించలేదన్న విషయం గమనించదగ్గది. పోరాటమంతా సైద్ధాంతిక విషయాల మీదే జరిగింది. కాని కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత, మన దేశంలో సోషలిజం మౌలికంగా నిర్మించబడిన తరువాత, దోపిడీవర్గాలు సాధారణంగా నిర్మూలించబడిన తరువాత, సోవియట్ సామాజిక నిర్మాణం విప్లవాత్మకంగా మారిన తర్వాత, పార్టీ వ్యతిరేక సామాజిక నమూహాలకూ, రాజకీయ ఉద్యమాలకూ సామాజికపునాదులు కుచించుకుపోయిన తర్వాత, పార్టీని సైద్ధాంతికంగా వ్యతిరేకించే వారు రాజకీయంగా పరాజితులైన చాలా కాలం తర్వాత – వారికి వ్యతిరేకంగా ఈ అణచివేత ప్రారంభమైంది. ప్రత్యేకించి ఈ కాలం(1935 – 1937 –

1938) లో ప్రభుత్వ యంత్రాంగం ద్వారా సామూహిక అణచివేతల విధానం తలెత్తింది. రాజకీయంగా చాలాకాలం క్రితమే ఓడిపోయిన లెనినిజం శతృవులు – ట్రాట్స్కీవాదులు, జినోవివైట్లు. బుఖారినైట్లకూ వ్యతిరేకంగా – మొదట ప్రారంభమైంది. ఆ తరువాత ఎంతోమంది నిజాయితీపరులైన కమ్యూనిష్టులకు వ్యతిరేకంగానూ, అంతర్యుద్ధ కాలంలోనూ, పారిశ్రామికీకరణ, సమిష్టి వ్యవసాయీకరణ ఉద్యమాల కాలంలోనూ ఎనలేని భారాన్ని మోసిన, లెనినిష్టు పంధా కొరకు అటు మితవాదులతోనూ ఇటు ట్రాట్స్కీ వాదులతోనూ క్రియాశీలంగా పోరాడిన పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగానూ, ఈ సామూహిక అణచివేత కొనసాగింది.'

కృశ్చేవ్ ప్రసంగంలో, స్టాలిన్ పెద్ద ఎత్తున ఉన్నత స్థాయి బోల్షివిక్ నాయకుల మీద అక్రమ అణచివేతను రెచ్చగొట్టాడు అనే ఆరోపణను మించి మరే విషయమూ మనల్ని ఇంత దిగ్భ్రాంతికి గురి చెయ్యదు. కృశ్చేవ్ చేసిన నిర్దిష్ట ఆరోపణలను మనం ఈ దిగువన పరిశీలిద్దాం. ఆ పరిశీలనకు ముందు కొన్ని ప్రాథమిక అంశాల గురించి చెప్పుకుందాం.

1936 నుండి 1938 చివరి వరకూ ఎన్. కె వి. డి. ప్రధాన అధికారిగా ఉండిన నికోలాయ్ యఝోవ్‌ను మినహాయించి, మరెవ్వరి కంటే కూడా భారీ అణచివేతలకు కృశ్చేవే బాధ్యుడు. యఝోవ్ నిశ్చయంగా రక్తపుటేరులు పారించాడు.[18] అణచివేతకు గురైన వారిలో చాలామంది, బహుశా మెజారిటీ, నిరపరాధులనీ, లేదా సరియైన విచారణ లేకుండా వారి చావుబతుకులను నిర్ణయించడం జరిగిందనీ, కృశ్చేవ్ రిపోర్టులు అందుకుంటున్న స్టాలిన్ కూ, కేంద్ర పార్టీ నాయకత్వానికి తెలియకపోయినా, యఝోవ్ తదితరులకు తెలిసినట్లు కృశ్చేవ్ కు కూడా తెలిసే ఉండాలి.

యఝోవ్ నూ, (అతనికి ముందు ఎన్.కె.వి.డి. ప్రధానాధికారిగా పనిచేసిన) గెనెరిక్ యగోడానూ, తను రహస్య ప్రసంగం చెయ్యడానికి 24 రోజుల ముందువరకూ, అంటే 1956 ఫిబ్రవరి 1 వరకూ, కృశ్చేవ్ సమర్థిస్తూనే ఉన్నాడు. 1956 ఫిబ్రవరి 18న తన ప్రసంగ చిత్తు ప్రతిలో కూడా, కొంచెం తక్కువగా నైనా, మళ్ళీ సమర్థించాడు. కుట్రలనేవి ఏవీ జరగలేదనీ, అందుచేత అణచివేతకు గురైనవారంతా అమాయకులనీ అప్పటికే చెప్పే ప్రయత్నంలో ఉంటే తప్ప కృశ్చేవ్ సమర్థనను అర్థం చేసుకోవడం చాలా కష్టం. 20వ పార్టీ మహాసభ ముగిసిన కొంతకాలం తర్వాత కృశ్చేవ్ అటువంటి వైఖరే అవలంబించాడు. యఝోవ్ తీసుకున్న అణచివేత చర్యలన్నింటికీ స్టాలినే బాధ్యుడని కృశ్చేవ్ తన ప్రసంగంలో చెప్పాడు. ఈ నాడు మనకందుబాటులో

ఉన్నదాని కంటే ఎక్కువ సాక్ష్యాధారాలు అతనికి అందుబాటులో ఉన్నందున తాను చెబుతున్నదంతా అబద్ధమనే విషయం కృశ్చేవ్ కు తెలిసే ఉండాలి. ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న స్వల్ప ఆధారాలతోనే భారీస్థాయిలో జరిగిన ఈ చట్టవిరుద్ధ అణచివేతలన్నింటికీ యఝోవే బాధ్యుడని స్పష్టమవుతోంది.

యఝోవ్ ను నేరస్తునిగా నిర్ధారించిన విచారణ జరిగిన కాలంలో కృశ్చేవ్ పాలిట్ బ్యూరోలో క్యాండిడేట్ సభ్యునిగానో లేదా పూర్తిస్థాయి సభ్యునిగానో ఉన్నాడు. అలాగే మికోయాన్, మాలటోవ్, కగనోవిచ్, వొరోషిలోవ్ వంటి ఇతరులు కూడా ఉన్నారు. మికోయాన్ కృశ్చేవ్ కు తోడుదొంగ కాబట్టి అతన్ని సమర్ధించాడు. కాని కృశ్చేవ్ ప్రసంగానికి మాలటోవ్, కగనోవిచ్, వొరోషిలోవ్ ల అంగీకారం తాత్కాలికమే అయినా, దానిని అదే విధంగా వివరించ లేము. [19]

మరణ శిక్షకు గురయిన పార్టీ నాయకులకు సంబంధించిన డాక్యుమెంట్లలో కొన్నింటిని మాత్రమే బహిరంగం చేసిన తర్వాత, ఈ నాయకులు నిరపరాధులని ప్రకటించి కృశ్చేవ్ వారికి 'పునరావాసం' కల్పించాడు. కాని ఈ నాడు మనకు లభ్యమవుతున్న సాక్ష్యాధారాలు వీరు నేరస్తులని రుజువు చేస్తున్నాయి. వారు అపరాధులా, నిరపరాధులా అని సాక్ష్యాధారాలను పరిశీలించే ప్రక్రియ పూర్తికాకుండానే, ప్రాసిక్యూషన్ అభ్యంతరాలను పరిగణించకుండానే, సుప్రీం కోర్టు నిర్ణయం రాకముందే లేదా విచారణ ప్రారంభించకముందే, కృశ్చేవ్ వారు నిరపరాధులనీ, ఏ సాక్ష్యం లేకుండా వారు అపరాధులని ముందుగానే నిర్ణయించి అణచివెయ్యడం జరిగిందనీ ప్రకటించాడు. పార్టీ నాయకులు అన్యాయంగా మరణ దండనకు గురిచెయ్యబడ్డారని కృశ్చేవ్ ముందస్తుగానే తీసుకున్న నిర్ణయాన్ని సమర్ధించడానికి అనువుగా పోస్పెలోవ్ నివేదిక తయారు చెయ్యబడింది. [20] మనకిప్పుడు తెలిసిన చాలా సాక్ష్యాధారాలను ఈ నివేదిక పరిగణనలోనికి తీసుకోలేదు. పోస్పెలోవ్ నివేదిక తను పరిశీలించిన వ్యక్తులు నిరపరాధులని రుజువు చెయ్యదు.

అనేక మంది ప్రముఖ పార్టీ నాయకులూ, ఎన్.కె.వి.డి. అధిపతులు యగోడా, యఝోవ్ లు ఇద్దరూ, ఉన్నత స్థాయి సైనికాధికారులూ, మరెందరో పాల్గొన్న ప్రభుత్వ వ్యతిరేక మితవాద – ట్రాట్స్కీవాద కుట్రలు విస్తారంగా ఉన్నాయని ఇప్పుడు మనకందుబాటులో వున్న సాక్ష్యాధారాలు సూచిస్తున్నాయి. [21] స్థూలంగా చెప్పాలంటే, మితవాద కుట్రలో యఝోవ్ పాత్ర లాంటి కీలక వివరాలు మినహాయించి, ఆ కాలంలో స్టాలిన్ ప్రభుత్వం ఇంచుమించు ఇలాగే చెప్పింది. ఈ కీలక వివరాలను ఎప్పుడూ బహిరంగం చెయ్యలేదు.

మితవాద–ట్రాట్స్కీవాద కుట్రలలో కృశ్చేవ్ స్వయంగా భాగస్వామి అని అనుమానించడానికి చాలా ప్రాసంగిక సాక్ష్యం (circumstantial evidence) ఉంది.[22] మనకున్న ఆధారాలను బట్టి అటువంటి ఊహకు ఆస్కారం ఉన్నా అది ఒక సూచన మాత్రమే తప్ప నిశ్చయంగా చెప్పగలిగినది కాదు. కాని అటువంటి ఊహ, స్టాలిన్ పై కృశ్చేవ్ దాడినీ, తదనంతర సోవియట్ కమ్యూనిష్ట పార్టీ (CPSU) చరిత్రనూ వివరించడానికి చాలా అనువుగా ఉంటుంది.

అనుబంధంలో చేర్చబడిన, అంతర్జాలంలో ఇంగ్లీషులోనూ, రష్యన్ బాష లోనూ అందుబాటులో ఉన్న పత్రాలు ఇవి:

- ♦ *కృశ్చేవ్ అమలు చేసిన సామూహిక అణచివేతల గురించి సాక్ష్యాధారాలు.*
- ♦ *యగోడా, యఝోవ్, ఫ్రినోవస్కీ (యఝోవ్ తర్వాత రెండో స్థానంలో ఉన్న అధికారి)లు, మితవాద – ట్రాట్స్కీవాద కుట్రలలో తమ పాత్రను అంగీకరిస్తూ ఇచ్చిన వాంగ్మూలంలోని భాగాలు, యఝోవ్ కు సంబంధించిన ప్రత్యేక భాగంలో ఇవ్వబడ్డాయి.*

6. 'ప్రజా శత్రువు'

కృశ్చేవ్:

'ప్రజా శత్రువు' అనే భావనను స్టాలిన్ సృష్టించాడు. ఈ భావనను సృష్టించడంతో, ఒక వివాదంలో ఒక వ్యక్తి లేక వ్యక్తుల సైద్ధాంతిక తప్పిదాలను రుజువు చెయ్యాల్సిన అవసరం లేకపోయింది. ఈ పదం, విప్లవాత్మక న్యాయబద్ధత నూత్రాలన్నింటినీ తుంగలోకి తొక్కి, స్టాలిన్ తో ఏదో రకంగా విభేదించినవారిని ఎవరినైనా, వ్యతిరేకమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారని కేవలం అనుమానించబడిన ఎవరినైనా, చెడ్డ పేరు గలవారిని ఎవరినైనా, అత్యంత క్రూరమైన అణచివేతకు గురిచెయ్యడానికి ఉపయోగపడింది. 'ప్రజా శత్రువు' అనే ఈ భావన వాస్తవంలో, ఏ రకమైన సైద్ధాంతిక సంఘర్షణా జరిగే, ఒక విషయం గురించి – ఆచరణాత్మక స్వభావంగల విషయాల గురించి కూడా – ఒక వ్యక్తి తన అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని నిర్మూలించింది. వాస్తవంలో అమలులో ఉన్న న్యాయ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా, నేరస్తుడు తన నేరాన్ని అంగీకరించిన 'ఒప్పుకోలు (Confession)' ఒక్కటే నేరానికి రుజువయ్యేది. తర్వాత విచారణలు వెల్లడించినట్లు, ఈ ఒప్పుకోళ్ళను నేరాలు ఆరోపించబడిన వ్యక్తులను చిత్రహింస చెయ్యడం

ద్వారా సంపాదించడం జరిగేది. ఇది విప్లవాత్మక న్యాయబద్ధతను ఉల్లంఘించడానికి దారి తీసింది. అంతకు ముందు పార్టీ పంథాను సమర్థించిన అనేక మంది నిరపరాధులు శిక్షించబడడానికి కారణమైంది.

ఆ కాలంలో పార్టీ పంథాను వ్యతిరేకించిన వ్యక్తులకు సంబంధించి, వారిని భౌతికంగా నిర్మూలించడానికి తగిన తీవ్రమైన కారణాలేమీ లేవన్న విషయాన్ని మనం నొక్కి చెప్పాలి. 'ప్రజా శతృవు' అనే ఫార్ములా అటువంటి వ్యక్తులను భౌతికంగా నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రవేశ పెట్టబడింది.'

'ప్రజా శతృవు అనే భావన' నిశ్చయంగా స్టాలిన్ తో ప్రారంభం కాలేదు. ఫ్రెంచ్ విప్లవంలో L'ennemi du people అనే పదం విస్తారంగా ప్రయోగించబడింది. 1793లో విప్లవ పత్రిక L'Ami du Peuple మొదటి సంచికలోనే రచయిత జీన్ పాల్ మారట్ ఈ పదాన్ని ప్రయోగించాడు.[23] అనంతరకాలంలో ఫ్రెంచ్ విప్లవాన్నుండి గ్రహించిన ఈ పదాన్ని ఉపయోగించడం మొదలు పెట్టారు. ఇబ్సెన్ రాసిన ప్రముఖ నాటకం పేరు ఈ పదమే. మాగ్జిం గోర్కీ తన స్కెచ్ 'The Taudde Chersonese' (Khersones Tavricheskii)లోనూ, 'Oath of the Chersonesers' లోనూ ఈ పదాన్ని ఉపయోగించాడు. 'Oath of the Chersonesers' 1897లో ప్రచురించబడింది.

1917 కాలం నాటి విప్లవకారులంతా రష్యన్ విప్లవాన్ని 1789 విప్లవ కళ్ళద్దాలతో చూడడం ప్రారంభించడంతో, ఈ పదాన్ని మొట్టమొదటినుంచి విస్తారంగా వాడడం జరిగింది. లెనిన్ ఈ పదాన్ని విప్లవానికి ముందు వాడాడు. కేడెట్స్ అని పిలవబడిన పెద్ద పెట్టుబడిదార్ల పార్టీ 'కాన్ష్టి ట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ'ని 1917 నవంబరు28న ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ 'ప్రజా శతృవు' గా భావించి నిషేధించింది. ఆ నిషేధ పత్రంపై లెనిన్ సంతకం చేశారు.

1930లలో 'ప్రజా శతృవు' అన్న పద ప్రయోగానికి ప్రామాణిక ఉదాహరణ, 1932 ఆగష్టు 7న కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటి, ప్రజా కమిస్సార్ల సోవియట్ లు జారీ చేసిన డిక్రీ. ఈ డిక్రీనే 'ది లా ఆఫ్ త్రి ఇయర్స్' అని కూడా వాడుకలో అంటారు. ఈ డిక్రీలో 'ప్రజా శతృవు' అన్న పదం పార్టీలోని ప్రతిపక్షవాదులను సూచించదు, దొంగలు, బందిపోట్లు, వివిధ రకాల మోసగాళ్ళను సూచిస్తుంది. కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటి (చట్ట సభల విభాగం) అధ్యక్షుడు కాలినిన్, ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ (ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్) అధ్యక్షుడు మాలటోవ్, కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సెక్రెటరీ ఎనుకిడ్జేలు, ఈ చట్టం మీద సంతకం చేశారు. సోవియట్ ప్రభుత్వ చట్ట సభల విభాగంలో కాని, ఎగ్జిక్యూటివ్ శాఖలో కాని ప్రధాన సభ్యుడు కానందున స్టాలిన్ ఈ చట్టం మీద సంతకం చెయ్యలేదు.

1917 నుండి స్టాలిన్ రచనలలో 'ప్రజా శత్రువు' – రష్యన్ భాషలో 'ప్రగ్ నరోడ' – అన్న పదం ఒక డజను మార్లు కనుపిస్తుంది. కృశ్చేవ్ కూడా ఈ పదాన్ని తరచుగా వాడాడు.[24]

7. జినోవీవ్, కామెనేవ్ లు

కృశ్చేవ్:

'తన 'వీలునామా'లో లెనిన్, 'జినోవీవ్, కామెనేవ్ ల అక్టోబరు సంఘటన ఒక యాదృచ్ఛిక ఘటన కాదు' అని హెచ్చరించాడు. కాని లెనిన్ వారిని అరెస్టు చెయ్యాలని అనలేదు. కాల్చి వెయ్యాలని అసలు అనలేదు.'

ఇక్కడ కృశ్చేవ్, స్టాలిన్ సరైన కారణం లేకుండానే జినోవీవ్, కామెనేవ్ లను కాల్చి చంపించాడు అని అర్థం వచ్చేలా మాట్లాడాడు. 1936 విచారణలలో తాము తీవ్రమైన నేరాలు చేశామని అంగీకరిస్తూ వారిచ్చిన నేరామోద వాంగ్మూలాలను మొత్తం అతను పక్కన పెట్టాడు. ఇదే మనం గమనంలోకి తీసుకోవలసిన ప్రధాన విషయం.

బోల్షివిక్ విప్లవ సమయంలో 'సమ్మె విచ్చిన్న చర్యలకు' జినోవీవ్, కామినేవ్ లపై లెనిన్ మండిపడ్డాడు. కాని వారిని అరెస్టు చెయ్యడం, మరణదండన విధించడం అన్న ప్రశ్నే తలెత్తలేదు. ఆ కాలంలో హత్యలలో భాగస్వాములన్న నేరారోపణను వారు ఎదుర్కోలేదు.

జినోవీవ్, కామినేవ్ ల నేరామోద ఒప్పుకోళ్ళు వాస్తవమైనవి కావని సూచించే సాక్ష్యాధారాలేవీ ఎన్నడూ లభ్యం కాలేదు. 1991 నుండి వారి నేరామోద ఒప్పుకోళ్ళు వాస్తవమైనవని నిరూపించే సాక్ష్యాధారాలు లభ్యమవుతున్నాయి. వారి కేసు దర్యాప్తు వివరాలను బయటపెట్టడానికి రష్యన్ ప్రభుత్వం ఇంతవరకూ నిరాకరిస్తూనే ఉన్నది. కాని వారి నేరాల గురించి ఇప్పుడు మన దగ్గర అదనపు సాక్ష్యాధారాలు ఉన్నాయి.

అటువంటి సాక్ష్యం ఒకటి, కనీసం వారు నేరం చేశారనీ కుట్రలు నిజంగా జరుగుతున్నాయని స్టాలిన్ నమ్మాడనే దానికి సాక్ష్యం స్టాలిన్, కగనోవిచ్ కు వ్యక్తిగతంగా రాసిన లేఖ. ఈ లేఖను మొదటి సారి 2001లో ప్రచురించారు. విచారణలో ప్రతివాదులు ఇచ్చిన నేరామోద వాంగ్మూలాలను స్టాలిన్ చదువుతున్నాడనీ, వాటిని అర్థం చేసుకొని ఒక నిర్ణయానికి రావడానికి ప్రయత్నిస్తున్నాడనీ ఈ లేఖను బట్టి స్పష్టమవుతుంది.

2004లో ప్రచురించబడిన డిమిట్రీవ్ నేరామోద భాగం, బెరియా 1938 అక్టోబర్ 23న స్టాలిన్ కు పంపిన విచారణ నివేదికలోని ఒక భాగం. ఆ కాలంలో

బెరియా, అమాయకులను నేరస్తులుగా ఇరికించాలని కుట్రలు పన్నిన, విచారణలను తప్పుదోవ పట్టించిన, సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయడంలో బుఖారిన్, రైకోవ్, తదితతర మితవాద కుట్రదారులకు సహకరించిన ఎన్.కె.వి.డి. అధికారులను ఏరివేసే ప్రక్రియను చేపట్టాడు. స్టాలిన్ ప్రస్తావించిన 'కామినీవ్' భార్య విచారణ గురించి ఇక్కడ నిందితుడైన స్వెర్డ్ లోవస్క్ ఒబ్లాస్ట్ లో ఎన్.కె.వి.డి. అధిపతి అయిన డి.ఎం.డిమిట్రీవ్ సూటిగా ప్రస్తావించాడు. ఆ విధంగా స్టాలిన్ 1936 ఆగస్టు 23వ తేదీన కగనోవిచ్ కు రాసిన లేఖ వాస్తవమేనని తిరుగులేని విధంగా ధృవీకరించాడు. ఈ లేఖను ఇతర డాక్యుమెంట్లతో పాటు అనుబంధంలో ముద్రించడం జరిగింది. ఇది ఒక మితవాద కుట్ర ఉంది అనేదానికి పూర్తిగా అనుగుణంగా వుంది.

జినోవీవ్, కామెనేవ్, బుఖారిన్ ల విచారణకు ముందు దర్యాప్తుకు సంబంధించిన పత్రాలు కొన్ని ఇప్పుడు మనకు వొల్కొగొనోవ్ పత్రాలలో లభ్యమవుతున్నాయి. ఈ పత్రాలలో వీరందరూ ఒకరినొకరు పరస్పరం నిందించుకున్నారు. అంటే వారి నేరామోద వాంగ్మూలాలు పరస్పరం ఒకదాన్ని మరొకటి బలపరుస్తున్నాయి. విచారణలో వారు ఇచ్చిన వాంగ్మూలాలకు అనుగుణంగా ఉన్నాయి.

శిక్ష విధించబడిన తర్వాత క్షమాభిక్ష కోరుతూ సుప్రీం కోర్టుకు వారు చేసుకున్న అప్పీళ్ళు కూడా మనవద్ద ఉన్నాయి. వాటిలో వారు తమ నేరాన్ని పునరుద్ఘాటించారు. 1989లో ప్రచురింపబడిన వారి పునరావాన నివేదికను పెద్ద ఎత్తున పరిష్కరించినప్పటికీ (edited), వారు నేరస్తులనే సూచనలు ఇంకా ఉన్నాయి. ఎందుకంటే జినోవీవ్ తాను 'ఇంకేమాత్రమూ' 'శత్రువు'ను కానని రెండుమార్లు చెప్పాడు.

ప్రస్తుతం మనముందున్న అన్ని సాక్ష్యాధారాలూ సూచిస్తున్నట్లు జినోవీవ్, కామెనేవ్ లు అపరాధులే అయితే, దేశ ద్రోహ నేరానికి ఇతరులతోపాటు వారికి విధించబడిన మరణ శిక్షలు నిర్హేతుక నిర్ణయాలు కావు. వారు నిర్దోషులని నిరూపించడానికి కృశ్చేవ్ వద్ద ఆధారాలేవీ లేవని మనం భావించవచ్చు. అటువంటి ఆధారాలేమైనా ఉంటే అతను వాటిని తప్పక బహిరంగం చేసేవాడు. అందుచేత జినోవీవ్, కామినేవ్ లను అక్రమంగా శిక్షించడం జరిగిందని చెప్పడంలో కృశ్చేవ్ మోసపూరితంగా అబద్ధాలు చెప్పాడని మనం నిర్ధారణకు రావడానికి ఆస్కారం ఉంది.

8. ట్రాట్స్కీవాదులు

కృశ్చేవ్:

'....లేదా, మనం ట్రాట్స్కీవాదుల ఉదాహరణ తీసుకుందాం. ఇప్పుడు, తగినంత

సుదీర్ఘమైన చారిత్రక కాలం గడిచిన తర్వాత, ట్రాట్స్కీవాదులతో పోరాటం గురించి మనం పూర్తిగా ప్రశాంతంగా మాట్లాడుకోవచ్చు, నిష్పక్షపాతంగా ఈ విషయాన్ని విశ్లేషించవచ్చు. ఏ విధంగానూ బూర్జువా సమాజం నుంచి వచ్చిన వారు అని చెప్పలేని వ్యక్తులు ట్రాట్స్కీ చుట్టూ ఉండేవారు. వారిలో కొంతమంది పార్టీ మేధావులుండేవారు. కొంతమంది కార్మికవర్గాన్నుంచి వచ్చిన వారుండేవారు. ఒక కాలంలో ట్రాట్స్కీవాదులతో తిరిగిన అనేకమంది వ్యక్తుల పేర్లు మనం చెప్పవచ్చు. విప్లవానికి ముందు కార్మికోద్యమంలోనూ, సోషలిస్టు అక్టోబరు విప్లవంలోనూ, విప్లవాలలో మహత్తర విప్లవమైన అక్టోబరు విప్లవ విజయాన్ని సుస్థిరం చెయ్యడంలోనూ, ఈ వ్యక్తులే ఒక క్రియాశీల పాత్రను పోషించారు. వారిలో చాలామంది ట్రాట్స్కీయిజంతో సంబంధాలు తెంచుకుని లెనినిస్టు మార్గంలోకి తిరిగి వచ్చారు. అటువంటి వ్యక్తులను నాశనం చెయ్యడం అవసరమా?'

ఫిబ్రవరి – మార్చిలో జరిగిన ప్లీనంలో మార్చి 3న ప్రసంగిస్తూ స్టాలిన్ చాలా తీవ్రమైన పదజాలంతో ట్రాట్స్కీవాదులను ప్రస్తావించాడు. కాని మాజీ ట్రాట్స్కీవాదులను హింసించాలని స్టాలిన్ ప్రతిపాదించలేదు. అనుక్షణం జాగరూకతతో ఉండవలసిన ఆవశ్యకత గురించి నొక్కి చెబుతూ, నాయకత్వంలోని కార్యకర్తలందరికీ ప్రత్యేక సైద్ధాంతిక కోర్సులను ఏర్పాటు చెయ్యాలని స్టాలిన్ ప్రతిపాదించాడు. అంటే బోల్షివిక్కులలో రాజకీయ అవగాహన తక్కువ స్థాయిలో ఉన్న కారణంగా ట్రాట్స్కీయిజం సమస్య ఏర్పడుతోందని స్టాలిన్ గుర్తించాడు.

అదే ప్లీనంలో మార్చి 5న తన ముగింపు ప్రసంగంలో, గతంలో ఎప్పుడో ట్రాట్స్కీవాదులుగా ఉన్నవారినందరినీ శిక్షించడాన్ని స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రతి వ్యక్తి పట్లా వేరు వేరు విధానాలను అనుసరించాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. సరిగ్గా ఇదే స్టాలిన్ చెయ్యలేదని కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో ఆరోపించాడు. ఫిబ్రవరి – మార్చి 1937 ప్లీనంలో స్టాలిన్ చేసిన ప్రతిపాదనను స్టాలిన్ చెయ్యలేదని చెబుతూ[25] సరిగ్గా అదే ప్రతిపాదనను కృశ్చేవ్ తిరిగి చేశాడు. స్టాలిన్ ప్రసంగంనుండి కృశ్చేవ్ ఈ ప్రసంగ భాగాన్ని కాపీ కొట్టి ఉంటాడనుకొనేంత ఎక్కువగా కృశ్చేవ్ స్టాలిన్ ల ప్రసంగాల మధ్య సారూప్యత ఉంది.

ట్రాట్స్కీ, అతని అనుయాయులూ, నాజీలతో చేతులు కలపడంతో సహా, సోవియట్ వ్యతిరేక కుట్రలు చేశారనడానికి రుజువుగా చాలా పత్రాలున్నాయి. ఈ డాక్యుమెంట్లను ప్రత్యేకంగా అధ్యయనం చెయ్యవలసి ఉన్నది.[26] ఈ సందర్భంలో

జనరల్ పావెల్ A. సుదోప్లటోవ్ ప్రతిపాదన, దానితో పాటు అతను నిజమే చెప్పాడని రుజువు చేసే కొన్ని నాజీ పత్రాలు, అనుబంధం 1లో ఇవ్వబడ్డాయి.

9. స్టాలిన్ పార్టీని నిర్లక్ష్యం చేశాడు.

కృశ్చేవ్:

'లెనిన్ మరణానంతరం కొద్ది సంవత్సరాలపాటు, కొంచెం అటూ ఇటుగా పార్టీ మహాసభలూ, కేంద్ర కమిటీ ప్లీనంలూ క్రమం తప్పకుండా జరుగగా, ఆ తర్వాత, స్టాలిన్ మరింతగా తన అధికారాన్ని దుర్వినియోగం చెయ్యడం ప్రారంభించిన తర్వాత, ఈ నియమాలు దారుణంగా అతిక్రమించబడ్డాయి. ఇది ప్రధానంగా స్టాలిన్ జీవితకాలంలో చివరి 15 సంవత్సరాలలోనూ స్పష్టంగా కనపడుతుంది. 18వ – 19వ మహాసభల మధ్య 13 సంవత్సరాల కాలంలో మన పార్టీ, దేశం అనేక ముఖ్యమైన సంఘటనలు ఎదుర్కొంది. మహాసభలకు మధ్య 13 సంవత్సరాల వ్యవధి ఉండడం సాధారణ పరిస్థితేనా?'

స్టాలిన్ 13 సంవత్సరాల పాటు పార్టీ మహాసభను పిలవలేదని కృశ్చేవ్ సూచనప్రాయంగా చెబుతున్నాడు. 1947లోనో, లేదా 1948లోనో పార్టీ మహాసభ జరపాలని స్టాలిన్ నాయకత్వం భావించినట్లూ, బహిరంగం కాని కొన్ని కారణాలవలన ఈ సూచనను పాలిట్ బ్యూరో తిరస్కరించినట్లూ, సోవియట్ పురాతన పత్రాల సంగ్రహాలయాలు ప్రచురించిన కొద్దిపాటి ఆధారాలు సూచిస్తున్నాయి. స్టాలిన్ కు అత్యంత సన్నిహితుడైన ఝుడ్నోవ్ ఈ ప్రతిపాదన చేశాడు. స్టాలిన్ ఆమోదం లేకుండా ఝుడ్నోవ్ ఈ ప్రతిపాదనను చేసి ఉండడు.

అంతేకాదు, పాలిట్ బ్యూరో సభ్యుడిగా కృశ్చేవ్ ఈ ప్రతిపాదన గురించి వినే ఉంటాడు. మహాసభను పిలవడానికి స్టాలిన్ 'తిరస్కరించాడు' లేదా 'విఫలమయ్యాడు' అని స్పష్టంగా కృశ్చేవ్ చెప్పలేదు అనే వాస్తవం గమనించదగినది. 20వ మహాసభ ప్రతినిధులలో చాలామందికి ఇంతకుముందు మహాసభ జరపాలనే ప్రతిపాదన గురించి తెలిసే వుంటుంది. కృశ్చేవ్ 1941 – 45 యుద్ధం గురించి కాని, లేదా 1939 – 40ల నాటి రష్యన్ – ఫిన్నిష్ యుద్ధం గురించి కాని ప్రస్తావించలేదు. శాంతియుత పరిస్థితులున్న సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటే, 1939లో 18వ మహాసభ అనంతరం మూడు శాంతియుత సంవత్సరాల (1940 – 41, 1946, 1947)తర్వాత, 1947 లేదా 1948 లో మహా సభ జరిపితే సకాలంలో జరిపినట్లే.[27]

అందుచేత కృశ్చేవ్ నిజాయితీగా లేడని మరొకమారు స్పష్టమవుతోంది. 1947

లేదా 1948లో మహాసభ జరపడానికి నిర్ణయించారు కాని ఆ సభ జరగలేదు. మహాసభ జరగకపోవడానికి గల కారణాలతో సహా ఆసక్తికరమైన ఈ చర్చ వివరాలు అన్నీ కృశ్చేవ్ కు తెలిసే వుంటాయి. కానీ అతనెప్పుడూ ఈ నిజాలను చెప్పలేదు. అతను కాని, అతని తరువాత అధికారపగ్గాలు చేపట్టినవారు కాని, ఈ సమావేశ వ్రాతప్రతుల నకళ్ళను (transcripts) కాని ఆ తరువాత జరిగిన ప్లీనం వ్రాతప్రతుల నకళ్ళనుకాని బహిరంగం చెయ్యలేదు. ఈ రోజు వరకూ ఈ పత్రాలను బహిరంగం చెయ్యలేదు.

కృశ్చేవ్ ఈ దిగువ ఇవ్వబడిన తప్పుడు ఆరోపణ కూడా చేశాడు:

'దేశభక్తి ప్రపూరిత యుద్ధం జరిగిన అన్ని సంవత్సరాలలోనూ కేంద్ర కమిటీ ప్లీనం ఒక్కసారి కూడా సమావేశం కాలేదని చెప్పడం సరిపోతుంది. 1941 అక్టోబరులో కేంద్ర కమిటీ ప్లీనం సమావేశానికి పిలుపునిచ్చే ప్రయత్నం జరిగిన మాట వాస్తవమే. అప్పుడు దేశమంతటినుండీ కేంద్ర కమిటీ సభ్యులను మాస్కోకు పిలవడం జరిగింది. వారు రెండు రోజులు ప్లీనం సమావేశం కోసం ఎదురు చూశారు, కాని ఫలితం లేకపోయింది. స్టాలిన్, కేంద్ర కమిటీ సభ్యులను కలిసి మాట్లాడడానికి కూడా ఇష్టపడలేదు. యుద్ధ కాలంలో తొలి నెలలలో స్టాలిన్ ఎంత అధైర్యంగా ఉన్నాడో, ఎంత అహంకారంగా, అలక్ష్యంగా కేంద్ర కమిటీ సభ్యుల పట్ల వ్యవహరించాడో, ఇది వెల్లడిస్తుంది.'

న్యూ లీడర్ పత్రికలో ఈ ప్రసంగం మాతృక ప్రచురణకు రాసిన నోట్ లో బోరిస్ నికోలేవస్కీ కూడా ఇది అబద్ధమని గుర్తించాడు. కాని చివరి వాక్యంలో తాను స్టాలిన్ యుగం నాటి సోవియట్ మూలాధారాలకన్నా కృశ్చేవ్ నే నమ్ముతానన్నట్లు చెప్పాడు:

'సోవియట్ అధికార మూలాలను నమ్మినట్లయితే, కృశ్చేవ్ చెప్పినది అసత్యమవుతుంది. 'సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసుల, కేంద్ర కమిటీ ప్లీనంల తీర్మానాలు, నిర్ణయాలు' (1954లో పార్టీ కేంద్ర కమిటీ యొక్క మార్క్స్-ఏంగెల్స్-లెనిన్-స్టాలిన్ ఇనిస్టిట్యూట్ ప్రచురణ) ప్రకారం, యుద్ధ కాలంలో ఒక కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం జరిగింది (1944 జనవరి 27). వివిధ యూనియన్ రిపబ్లిక్కులకు, తమ విదేశాంగ మంత్రాలయాలను ఏర్పరుచుకునే హక్కు ఇవ్వాలని ఆ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అంతర్జాతీయ గీతం స్థానంలో కొత్త సోవియట్ జాతీయ గీతం ఉండాలని కూడా నిర్ణయించబడింది. బహుశా 1944లో

కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం జరగలేదనీ, ప్లీనం సమావేశం జరిగినట్లు ప్రకటించబడింది కాని ఎప్పుడూ జరుగలేదనీ, ఒక మోసం జరిగిందనీ, కృశ్చేవ్ చెప్పినది నిజమే కావచ్చు

ఇదంతా నికోలయేవస్కీ ఊహే. ఎందుకంటే కృశ్చేవ్ ఇక్కడ అబద్ధం చెపితే, మరి ఇంకా ఎక్కడెక్కడ అబద్ధాలు చెప్పాడు? కృశ్చేవ్ ప్రసంగం 1989 లో రష్యన్ భాషలో ప్రచురించబడింది. ఈ ప్రచురణ కృశ్చేవ్ అసత్యం చెప్పాడని స్పష్టంగా చెప్పకపోయినా, ఈ రెండు ప్లీనం సమావేశాలు జరపాలని నిర్ణయించబడిందనీ,[28] అందులో ఒక ప్లీనం సమావేశం జరిగిందనీ అంగీకరించింది.

1941 అక్టోబరులో ప్రముఖ పార్టీ సభ్యులంతా యుద్ధరంగంలో ఉన్నారు, అది యుద్ధంలో అత్యంత కీలకమైన సమయం. నాజీ సైన్యాలు మాస్కో పొలిమేరలలో ఉండగా వారిని కేంద్ర కమిటీ సమావేశానికి వెనుకకు పిలవడం సాధ్యం కాదు. వాస్తవానికి 1944 జనవరి 27న కేంద్ర కమిటీ ప్లీనం జరిగింది, ఆ ప్లీనంలోనే సోవియట్ జాతీయ గీతం మార్చబడింది. 1956లో కృశ్చేవ్ ప్రసంగం వింటున్న 20వ మహాసభ ప్రతినిధులందరికీ ఈ విషయం తెలిసే ఉండాలి. అయినా కృశ్చేవ్ ఆ అబద్ధం చెప్పాడు.[29] బహుశా కృశ్చేవ్ చేసిన అతిపెద్ద తప్పులలో ఇది ఒకటి అని చెప్పవచ్చు. నిశ్చయంగా కృశ్చేవ్ తన ప్రసంగంలో చెప్పిన అనేక అబద్ధాలలో ఇది ఒకటి అనేది ఆ సమయంలో కూడా అందరికీ స్పష్టమయి ఉంటుంది.

♦

అధ్యాయం 3

పార్టీ పట్ల స్టాలిన్ 'నిరంకుశ వైఖరి'

10. 'కేంద్ర కమిటీ ప్రిసైడియం నియంత్రణలో ఒక పార్టీ కమిషన్', అణచివేతలలో కట్టుకథల గురించి ప్రస్తావన

కృశ్చేవ్:

'పెద్ద ఎత్తున కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తప్పుడు కేసులకూ, తప్పుడు ఆరోపణలకూ, సోషలిస్టు చట్టబద్ధతను దుర్వినియోగం చెయ్యడానికీ సంబంధించి యన్.కె.వి.డి. సంగ్రహాలయంలో ఉన్న పత్రాలనూ, ఇతర పత్రాలనూ కమిషన్ పరిశీలించింది. ఈ తప్పుడు కేసులు అనేకమంది అమాయకుల మరణానికి కారణమయ్యాయని నిర్ధారణకు వచ్చింది. 1937–38 కాలంలో 'శతృవులు'గా ముద్ర వెయ్యబడిన పార్టీ, సోవియట్, ఆర్థిక కార్యకర్తలలో చాలామంది నిజానికి ఎన్నడూ శతృవులూ, గూఢచారులూ, విధ్వంసకారులూ కానే కారు. వాళ్ళు ఎప్పుడూ నిజాయితీ పరులైన కమ్యూనిస్టులే. వాళ్ల మీద ఆ ముద్ర పడింది. తరచు క్రూరమైన చిత్రహింసలు భరించలేక (నేరవిచారణ చేస్తున్న న్యాయమూర్తులు ఆదేశించినట్లు) నమ్మశక్యంగాని అన్ని రకాల తీవ్ర నేరాలను అంగీకరించారు.'

....

'17వ కాంగ్రెసుకు పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయిన 139 సభ్యులూ, కేండిడేట్లలో, 98 మంది, అంటే 70 శాతం, ఆరెస్టయి, కాల్చివేయబడ్డారు (చాలామటుకు 1937–38లలో) (హాలులో ఆగ్రహం)....కేంద్ర కమిటీ సభ్యుల విషయంలోనే కాదు, 17వ పార్టీకి హాజరయిన డెలిగేట్లలో మెజారిటీకి కూడా అటువంటి గతే పట్టింది. ఓటింగు హక్కులు కాని, సలహా హక్కులు కాని

ఉన్న 1966 మంది డెలిగేట్లలోనూ, 1108 మంది, విప్లవ వ్యతిరేక నేరాల మీద అరెస్టయ్యారు, అంటే ఖచ్చితంగా మెజారిటీ కన్నా ఎక్కువే.'

ఈ క్రింది కారణాలవలన ఈ కథనం నేనెంచుకున్న మూడు 'ప్రత్యేక అంశాలలో[30] ఒకటి: స్టాలిన్ ఏదో చేశాడని కృశ్చేవ్ సూచిస్తున్నాడు కాని అదేమిటో స్పష్టంగా చెప్పడు. ఒక స్పష్టమైన ఆరోపణా చెయ్యడు. అందుచేత కుండబద్దలు కొట్టినట్లు చెప్పాలంటే ఇక్కడ ఏ 'వెల్లడింపూ' లేదు, వెల్లడించడానికి ఏమీలేదు.

కాని కృశ్చేవ్ ప్రకటన నిశ్చయంగా స్టాలిన్ ఈ పార్టీ సభ్యులందరినీ హత్యచేయించాడనే అర్థాన్ని సూచించడానికి ఉద్దేశించబడినది. ఈ సూచన పూర్తిగా తప్పు. ఈ వ్యాసంలోని ఈ భాగంలో దీన్ని ఖండించడం జరుగుతుంది. అయితే ఈ సూచన స్పష్టంగా ఉద్దేశపూర్వకంగానే చేసినా, మనం ఇది అబద్ధమని ముందు చూస్తాం, స్టాలిన్ పై **నిర్దిష్టమైన** ఆరోపణ ఏదీలేదు.

మార్క్స్–ఏంగెల్స్–లెనిన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టరూ, కేంద్ర కమిటీ కార్యదర్శి అయిన పీటర్ ఎన్. పోస్పెలోవ్ పేరుతో పరిచయమైన 'పోస్పెలోవ్ కమిషన్' నివేదిక ఇప్పుడు మనకు లభ్యమవుతోంది.[31] పోస్పెలోవ్ ఒక చరిత్రకారుడు. ఈ కమిషన్ కు నాయకత్వం వహించాడు. ఆ తర్వాత ఇతనే కృశ్చేవ్ 'రహస్య ప్రసంగ' మొదటి చిత్తుప్రతిని రాశాడు. స్టాలిన్ జీవిత కాలంలో అతి హేయంగా అతని 'వ్యక్తిపూజ' చేసిన రచనలలో పోస్పెలోవ్ రచనలు ఉన్నాయి. అతను కృశ్చేవ్ కు అత్యంత సన్నిహితుడయ్యాడు. పోస్పెలోవ్ చాలా రాజకీయ పక్షపాతం గల చరిత్రకారునిగా పరిగణించబడ్డాడు. అతని పాత్రని బట్టి చూస్తే, అతనలా ఉండకపోతేనే ఆశ్చర్యకరంగా ఉండేది. అతని గురించి మనకేమీ తెలవక పోయినా, అతని పేరుతో ఉన్న ఈ నివేదిక ఈ విషయాన్ని సూచించేది.

మరణశిక్షకు గురైన చాలామంది పార్టీ వ్యక్తులు అమాయకులని పోస్పెలోవ్ కమిషన్ నివేదిక నిర్ణయించింది. ***కాని కమిషన్ నివేదికలో ఉదహరించిన సాక్ష్యాలు వారు నిరపరాధులని నిరూపించడంలేదు.*** వారు అమాయకులని కమిషన్ కేవలం ప్రకటించింది. ఈ నివేదిక తయారు చేసిన తీరు, సామూహిక అణచివేతలకు స్టాలిన్ బాధ్యుడని నిరూపించడానికేననీ, ఈ ముందస్తు నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాధారాలను తొక్కి పెట్టడానికేననీ స్పష్టం చేస్తుంది.

1930లలో అణచివేతలకు గురైన పార్టీ ప్రముఖుల పునరావాసం కొరకు తయారు చేయబడిన సంక్షిప్త నివేదికలు కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్నింటిని పోస్పెలోవ్ నివేదికకన్నా ముందు తయారు చెయ్యగా, చాలామటుకు ఆ నివేదిక తరువాత తయారు చేసినవే. అలెగ్జాండర్ ఎన్. యాకోవ్లేవ్ 'మెమోరియల్' ఫండ్ ఈ నివేదికలను సవరించి ప్రచురించింది. వీటిలో పోస్పెలోవ్ నివేదికతో

పాటు మరెంతో సమాచారం ఉన్నది. ఈ మెమోరియల్ కమ్యూనిష్టు వ్యతిరేక సంస్థ, స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే సంస్థ. స్టాలిన్ అమాయకులను చిత్ర హింసలకు గురిచేసి అణచివేశాడని సూచించే ఏ సాక్ష్యాన్నీ వదలక మొత్తం సాక్ష్యాధారాలనన్నింటినీ వారు అందులో చేర్చి ఉంటారని మనం భావించవచ్చు.[32]

ఈ భాగంలో ఈ దిగువన పేర్కొన్న అంశాలను మనం పరిశీలిస్తున్నాం:

- *కృశ్చేవ్ పార్టీలోని ఉన్నత స్థాయి నాయకుల అణచివేతల గురించి ఉదహరించాడు. ఈ నాయకులలో గణనీయ సంఖ్యలో చాలామంది నేరస్తులే అని సూచించే సాక్ష్యం చాలా ఉంది. కనీసం వారు నేరస్తులనడానికి తగినంత సాక్ష్యం ఉంది. వారి అమాయకత్వాన్ని నిరూపించడానికి వారి కేసులపై పోస్పెలోవ్ నివేదిక ఇచ్చిన సంక్షిప్త సారాంశాలు సరిపోవు.*
- *చాలా మంది సోవియట్ పౌరులకు వ్యతిరేకంగా తప్పుడు కేసులను బనాయించడానికి యఝోవ్ బాధ్యుడు. కృశ్చేవ్ ఉదహరించిన పార్టీ సభ్యుల కేసులలో కొంతమంది కేసులు కూడా ఇటువంటివే కావచ్చు. యఝోవ్ తాను అలా అక్రమ కేసులు బనాయించానని అంగీకరించాడు. ఆ నేరానికి అతన్ని విచారించి కాల్చివేయడం జరిగింది. (దిగువన యఝోవ్ గురించి ప్రత్యేకంగా 17వ భాగాన్ని చూడండి)*
- *యఝోవ్ కాలంలో జరిగిన తప్పుడు నేరామోదపత్రాలు సృష్టించడం, అరెస్టయిన వారిని చిత్ర హింస చెయ్యడం మొదలైన నేరాలను నిర్ధారించిన విచారణలు చాలా మటుకు 1938 చివరి భాగంలో యఝోవ్ స్థానంలో బెరియా అధికారాన్ని చేపట్టిన తరువాత జరిగాయి.*
- *కేంద్ర కమిటీ సభ్యుల అరెస్టులకు గల నిర్దిష్ట కారణాలు, విచారణలు, మరణ శిక్షలకు సంబంధించిన సమాచారమూ, వెలుగులోకి రాకుండా కృశ్చేవ్ తొక్కి పెట్టాడు.*

1934లో 17వ పార్టీ మహాసభలో పాల్గొన్న, కేంద్ర కమిటీకి ఎన్నికయిన, డెలిగేట్లలో అధిక శాతం మహాసభ అనంతరం అణచివేతకు గురవడం గురించి కృశ్చేవ్ ప్రస్తావించాడు. తర్వాత ప్రచురింపబడిన కేంద్ర కమిటీ డెలిగేట్ల 'లెక్కల'[33] వివరాల విషయంలో లాగానే, ఇక్కడ కూడా ఎప్పుడు, ఎందుకు వివిధ డెలిగేట్లు అరెస్టయ్యారు, విచారణ తర్వాత కాల్చివేయబడ్డారు, అన్న వివరాలు కృశ్చేవ్ వెల్లడించలేదు. అతని కథనం కేసుల మధ్య తేడాలను పరిగణలోకి తీసుకోకుండా స్టాలిన్ ఇదంతా గంపగుత్తగా చేశాడనే అభిప్రాయాన్ని కలిగిస్తుంది.

కాని కృశ్చేవ్ కు చాలా తెలుసు. మనం ఇది ఖచ్చితంగా చెప్పొచ్చు. ఎందుకంటే

పోస్పెలోవ్ నివేదికతో సహా 'పునరావాస' నివేదికలు మనకు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఆ నివేదికలలోని సమాచారం, ఈ అరెస్టులకూ, మరణ శిక్షలకూ అనేక కారణాలున్నాయని స్పష్టం చేస్తోంది.

కమిషన్ నివేదిక ప్రకారం –

- *వీరిలో 'చాలామంది' నిరపరాధులు. అంటే కొంతమంది అమాయకులు కారని ఈ నివేదిక సూచిస్తుంది. ఒక్క యఝోవ్ కేసులో తప్ప, ఎవరు దోషులు అన్న విషయం ఈ కమిషన్ నిర్దిష్టంగా పేర్కోలేదు.*
- *కొందరిని ఇతరులు దోషులుగా చిత్రించి ఇరికించారు. తమను కొట్టినప్పుడు, లేదా మరో రకంగా హింసించినప్పుడు, ఆ హింసను భరించలేక కేంద్ర కమిటీ సభ్యులతో సహా కొంతమంది మీద తప్పుడు ఆరోపణలు చేశామని ఎయిఖ్, ఇ.జి. ఎవ్డోకిమోవ్ లు చెప్పారు.*
- *కొందరిని హింసించి, ఇతరులకు వ్యతిరేకంగా తప్పుడు నేరామోద పత్రాలపైనా, ఆరోపణ పత్రాల పైనా సంతకం పెట్టించారు.*

అంతేకాకుండా, చాలా మంది నేరారోపిత వ్యక్తుల నేరామోద పత్రాలూ, విచారణాంశాలను స్టాలిన్ కు పంపించినట్లూ, ఆ తర్వాత వాటిని అతను ఇతర పాలిట్ బ్యూరో సభ్యులకు పంపించినట్లూ ఈ కమిషన్ నొక్కి చెప్పింది. వీటిలో కొన్ని ఇప్పుడు ప్రచురించబడినందున ఇది వాస్తవమని మనకు తెలుసు.

పోస్పెలోవ్ కమిషన్, కృశ్చేవ్ లు, అణచివేతలకు బెరియా, యఝోవ్ లు ఇద్దరూ బాధ్యులని నిందించే ప్రయత్నం చేశారు. కాని యఝోవ్ కాలంలో ఎన్. కె. వి. డి. చేసిన నేరాలూ, దుర్మార్గాల గురించి బెరియా విచారించినప్పుడు సేకరించిన వాస్తవాలూ, వారి స్వంత గణాంకాలూ ఇది అసత్యమని తేల్చి చెబుతున్నాయి. వాస్తవమేమిటంటే బెరియా యఝోవ్ ఉన్మాదానికి (యఝోవిశ్చినా – Ezhovshchina) **ముగింపువాక్యం పలికాడు.**

ఏమి జరిగిందనే విషయం గురించి కృశ్చేవ్ రహస్య ప్రసంగం వాస్తవాన్ని పూర్తిగా కప్పి పుచ్చితే, పోస్పెలోవ్ కమిషన్ తెర కొద్దిగా పైకి లేపింది. కాని యు.యస్.యస్.ఆర్. జీవించి ఉన్న కాలంలో కాని, 1991 తర్వాత కాని, దీనికి సంబంధించిన సమాచారమేదీ పరిశోధకులకు లభ్యం చెయ్యబడలేదు. అసలు ఏమి జరిగింది అనే వాస్తవాన్ని కప్పి పుచ్చడం కొనసాగుతూనే ఉంది. అన్ని అక్రమ చర్యలకూ స్టాలిన్, బెరియాలను బాధ్యులను చేస్తూ కృశ్చేవ్ అతని సహచర బృందం నిందించారు. అటువంటి సమాచారం వెలుగులోకి వస్తే స్టాలిన్, బెరియాలు ఇద్దరూ

నిర్దోషులని వెల్లడవుతుందన్న భయమే ఈ సమాచారాన్ని కప్పి పుచ్చి ఉంచడానికి కారణం అని మనం ఊహించవచ్చు.

వాస్తవానికి సామూహిక అణచివేతకు పాల్పడిన నేరస్తులలో కృశ్చేవ్ ఒకడు. ఇంతకు ముందటి అధ్యాయంలో ఈ అంశాన్ని మనం క్లుప్తంగా చర్చించాం. సాక్ష్యాధారాలుగా అనుబంధంలో డాక్యుమెంట్లను ఉటంకించాం.

ఈ అధ్యాయంలోనూ, తరువాతి అధ్యాయంలోనూ కృశ్చేవ్ పేర్కొన్న అణచివేతకు గురయిన పార్టీ వ్యక్తుల ప్రతి ఒక్కరి కేసునూ పరిశీలిద్దాం. పోస్పెలోవ్ కమిషన్ నివేదికతో సహా పునరావాస సమాచారం ఎక్కడా ఈ వ్యక్తులు నిరపరాధులని నిరూపించడానికి తగినంత సాక్ష్యాధారాలను ఉదహరించలేదు. వాస్తవానికి అనేక కేసులలో సాక్ష్యం వైరుధ్యపూరితంగా ఉందని ఆ నివేదికే అంగీకరించింది.

సోవియట్ యూనియన్ పతనానంతరం మాజీ సోవియట్ పురాతనపత్ర సంగ్రహాలయం తలుపులను పరిశోధకులకు పాక్షికంగా తెరిచిన తర్వాత, కృశ్చేవ్ పేర్కొన్న, పోస్పెలోవ్ కమిషన్ నివేదికలో చర్చించిన, కొందరు ఉన్నతస్థాయి పార్టీ నాయకులపై నేరారోపణకు సంబంధించిన సాక్ష్యాధారాలు కొన్ని వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యక్తులలో ఏ ఒక్క వ్యక్తికి సంబంధించిన పూర్తి విచారణ వివరాలను బయటపెట్టడానికి రష్యన్ ప్రభుత్వం నిరాకరించింది. అందుచేత వీరంతా నేరస్తులే అని మనం నిశ్చితంగా చెప్పలేం. కానీ నేడు మనకు అందుబాటులో ఉన్న సాక్ష్యం వీరంతా నిర్దోషులని పోస్పెలోవ్ కమిషన్ చేసిన నిర్ధారణ సరియైనది కాదని నిరూపిస్తుంది. నేడు మనకు అందుబాటులో ఉన్న విస్తృత సాక్ష్యాధారాలు వారు నేరస్తులని ఎత్తిచూపుతున్నాయి.

11. ఎనుకిడ్జ్ సంతకం చేసిన 1934 డిసెంబరు 1తేదీగల 'ఆదేశం'.

కృశ్చేవ్:

'1934 డిసెంబరు 1 సాయంకాలం, స్టాలిన్ చొరవతో (పాలిట్ బ్యూరో ఆమోదం లేకుండా – ఇది రెండు రోజుల తర్వాత గుడ్డివేటుగా ఆమోదించబడింది).....'

ఇది తప్పుడు ఆరోపణ. ఈ ఉత్తర్వు మీద పార్టీ పాలిట్ బ్యూరో కాక ప్రభుత్వ సంస్థ, టి.యస్.ఐకె ప్రిసైడియం (Presidium of the TsIK) సంతకం చేసిందని పార్టీ నాయకత్వానికి కృశ్చేవ్ ఫిర్యాదు చేస్తున్నాడు.

కాని సోవియట్ రాజ్యాంగంలో పార్టీ పాలిట్ బ్యూరో గురించి ప్రస్తావనే లేదు.

ఆ కారణంగా ఈ నిర్ణయాన్ని పాలిట్ బ్యూరో ఆమోదించాల్సిన అవసరం లేదు. ఈ ఉత్తర్వుపై కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటి అధ్యక్షుడు, కార్యదర్శులుగా కాలినిన్, ఎనుకిడ్జేలు సంతకం చేశారు. 'స్టాలిన్ చొరవతో' ఈ ఉత్తర్వును ఆమోదించారనేదానికి ఏ ఆధారాన్నీ కృశ్చేవ్ చూపించలేదు. ఈ ఉత్తర్వు చిత్తు ప్రతిపై 'నేను ఇది ప్రచురించాలనుకుంటున్నాను' అని స్టాలిన్ ఒక నోటు రాశాడు. ఉత్తర్వు ప్రచురణను స్టాలిన్ అంగీకరిస్తున్నాడా లేదా అనే విషయం గురించి ఇది స్టాలిన్‌కు పంపించబడిందని దీనర్థం. ఇది స్టాలిన్ కు నివేదించబడినది కనుక ఈ చిత్తు ప్రతి మొదట స్టాలిన్ నుండి వచ్చి ఉండదు.[34]

1989లో రష్యన్ భాషలో అధికారికంగా ప్రచురింపబడిన కృశ్చేవ్ రహస్య ప్రసంగంలో ఈ డిక్రీకి సంబంధించిన విషయాన్ని వక్రీకరించడం జరిగింది. అందులో యు.యస్.యస్.ఆర్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ అంగీకారానికి ఈ నిర్ణయాన్ని సమర్పించలేదని రాశారు. ఈ వ్యాఖ్యకు మద్దతుగా ఎటువంటి అధారాన్నీ ఇవ్వలేదు. ఇది నిజమైనా, దీనికీ స్టాలిన్ కూ సంబంధమేమిటి? ఆయనేమీ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కాదు. ఇక్కడ మన పరిశీలనకు ఇది ప్రాసంగికత లేని విషయం. ఎందుకంటే కృశ్చేవ్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటి ఆమోదం గురించి ప్రస్తావించడం లేదు. పార్టీ సంస్థ అయిన పాలిట్ బ్యూరో ముందుగా దీనిని ఆమోదించ లేదని అతను ఆరోపిస్తున్నాడు. కాని ఆ విధంగా పాలిట్ బ్యూరో అనుమతి పొందవలసిన అవసరమేమీ లేదు.

ఈ డిక్రీ జారీ చెయ్యడానికి స్టాలిన్ పాలిట్ బ్యూరో అనుమతిని కోరలేదని కృశ్చేవ్ ఫిర్యాదు చెయ్యడం కొంతమంది పరిశోధకులు ప్రతిపాదించిన ఒక సూత్రీకరణను బలపరుస్తోంది. సమాజ, ఆర్థిక వ్యవస్థల నిర్వహణ నుండి పార్టీని దూరం చెయ్యాలని స్టాలిన్ ప్రయత్నిస్తున్నాడనీ, కృశ్చేవ్ స్టాలిన్ పై దాడి చెయ్యడానికి కారణాలలో ఇది ఒకటి అనీ ఈ పరిశోధకులు అంటున్నారు. ఈ సూత్రీకరణను ఈ పుస్తక రచయితతో సహా యూరీ ఝుకోవ్,ఆర్చి గెట్టీ, యూరీ ముఖిన్ వంటి పరిశోధకులు అనేక విధాలుగా సమర్థిస్తున్నారు.[35]

12. కిరోవ్ హత్యలో స్టాలిన్ కు పాత్ర ఉంది అని కృశ్చేవ్ పరోక్షంగా ఆరోపించాడు

కృశ్చేవ్:

'కిరోవ్ హత్య జరిగిన పరిస్థితులు, వివరించలేని, నిగూఢమైన అనేక

విషయాలను ఈ నాటి వరకూ కప్పిపుచ్చుతున్నాయన్న విషయం గురించి నొక్కి చెప్పాలి. ఈ పరిస్థితులను జాగ్రత్తగా పరిశోధించాల్సిన అవసరం ఉంది. కిరోవ్ హంతకుడు నికోలయేవ్ కు కిరోవ్‌ను కాపాడవలసిన వ్యక్తులనుండి సహకారం లభించిందని అనుమానించడానికి ఆస్కారం ఉంది. హత్య జరగడానికి ఒక నెల ముందు అనుమానాస్పద ప్రవర్తన మీద నికోలయేవ్ అరెస్టయ్యాడు కాని విడుదలయ్యాడు. అతని గురించి దర్యాప్తు కూడా జరుగలేదు. కిరోవ్ రక్షణకు నియమించబడిన ఛెకిస్టు (పోలీసు అధికారి – అను), 1934 డిసెంబరు 2న విచారణకు తీసుకు వస్తున్నప్పుడు. 'ప్రమాదం'లో మరణించడం అనుమానించవలసిన సంఘటనే. కారులో మరెవ్వరికీ ఏ హానీ జరుగలేదు. కిరోవ్ హత్య తరువాత, లెనిన్ గ్రాడ్ యన్.కె.వి.డి.లోని ఉన్నతాధికారులకు చిన్న చిన్న శిక్షలు మాత్రమే విధించబడ్డాయి కాని 1937లో వారిని కాల్చివేయడం జరిగింది. కిరోవ్ హత్యను ఏర్పాటు చేసిన వారి జాడలు తుడిచి వెయ్యడానికి వారిని కాల్చి చంపడం జరిగిందని మనం భావించవచ్చు.'

బాహాటంగా చెప్పకపోయినా ఈ పేరాలో కిరోవ్ హత్యలో స్టాలిన్ పాత్ర ఉన్నదని కృశ్చేవ్ పరోక్షంగా సూచిస్తున్నాడు. ఆర్చ్ గెట్టీ పేర్కొన్నట్లు, సోవియట్ కాలంలోనూ, సోవియట్ అనంతర కాలం లోనూ నియమించబడిన అనేక కమిషన్లు కిరోవ్ హత్యలో స్టాలిన్ భాగస్వామి అని నిరూపించే ఆధారాల కోసం ప్రయత్నించాయి. కాని అన్ని ప్రయత్నాలూ విఫలమయ్యాయి. 'ద రోడ్ టు టెర్రర్' (పేజీ 141 – 7) పుస్తకంలో చేసిన సుదీర్ఘ చర్చలో కిరోవ్ హత్యలో స్టాలిన్ కు పాత్ర ఉందని నిరూపించే సాక్ష్యాధారాలేమీ ప్రస్తుతానికి లేవని ఆర్చ్ గెట్టీ అభిప్రాయపడ్డాడు. సుదోప్లటోవ్ కూడా కిరోవ్ హత్యలో స్టాలిన్‌కు పాత్ర ఉన్నదని అనుమానించడానికి ఆస్కారం ఏదీ లేదని అభిప్రాయపడ్డాడు.

స్టాలిన్ తన ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారికి వ్యతిరేకంగా కిరోవ్ హత్య సందర్భంలో తప్పుడు కేసు సృష్టించి, ఇరికించి, విచారణ జరిపి, శిక్ష విధించి, కాల్చి చంపాడని ఇతర రష్యన్ పరిశోధకులతో పాటు గెట్టీ కూడా నమ్ముతున్నాడు. కాని వారిమీద తప్పుడు కేసులేమీ పెట్టలేదనే దానికి చాలా సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఉదాహరణకు, కిరోవ్ హత్యపై జరిగిన విచారణ వివరాల సమాచారం పరిశోధకులకు చాలా కొంచమే లభ్యమైనప్పటికీ, ప్రచురించబడినదానిలో చాలా తక్కువే అయినప్పటికీ, కిరోవ్ హంతకుడు నికోలయేవ్ విచారణల వ్రాతపతి నకలు పాక్షికంగా మనకు

లభ్యమవుతోంది. ఆ వ్రాతప్రతిలో కొటోలినోవ్ కూడా సభ్యుడుగా ఉన్న ఒక రహస్య జినోవీవిస్టు గ్రూపుపై నికోలయేవ్ నేరారోపణ చేశాడు. నికోలయేవ్ విచారణకు ఒకరోజు ముందు కొటోలినోవ్ పాక్షిక విచారణ జరిగింది. ఈ పాక్షిక విచారణలో కొటోలినోవ్, నికోలయేవ్ కిరోవ్ ను హత్య చెయ్యడానికి 'తన రాజకీయ, నైతిక బాధ్యతను' అంగీకరించాడు.[36]

13. పాలిట్ బ్యూరోకు స్టాలిన్, ఝుడ్నోవ్ లు 1936 సెప్టెంబరులో పంపిన టెలిగ్రాం

కృశ్చేవ్:

'1936 సెప్టెంబరు 25న సోచీ (ఆరోగ్యకేంద్రం – అను) నుండి స్టాలిన్, ఝుడ్నోవ్ లు, కగనోవిచ్, మాలటోవ్ తదితర పాలిట్ బ్యూరో సభ్యులకు ఒక టెలిగ్రాం పంపించిన తర్వాత 1936 చివరనుండి ప్రజల అణచివేతలు చాలా ఎక్కువయ్యాయి. ఆ టెలిగ్రాంలో ఇలా ఉంది:

'కామ్రేడ్ యఝోవ్ ను అర్జెంటుగా ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ పదవికి నియమించడం చాలా అవసరం అని మేం భావిస్తున్నాం. యగోడా, తను ట్రాట్స్కీయైట్–జినోవీవైటు బ్లాక్ ను బయటపెట్టలేని అసమర్థుడినని రుజువు చేసుకున్నాడు. ఒ.జి.పి.యు. ఈ పరిణామానికి నాలుగు సంవత్సరాల వెనుకనుంది. ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలందరూ, యన్.కె.వి.డి. ప్రతినిధులలో మెజారిటీ, గుర్తించారు.'

ప్రజల అణచివేతలో 'యన్.కె.వి.డి నాలుగు సంవత్సరాలు వెనుకనుంది' అనీ, నిర్లక్ష్యం చెయ్యబడ్డ పనిని 'వేగంగా పూర్తి చెయ్యాల్సిన అవసరం ఉందనీ' చెప్పే ఈ స్టాలినిస్టు సూత్రీకరణ, యన్.కె.వి.డి. అధికారులను, భారీ అరెస్టుల, కాల్చివేతల మార్గంలోకి ప్రత్యక్షంగా నెట్టింది.'

స్టాలిన్ ప్రయోగించిన పదం సామూహిక అణచి వేతలను కాదు కదా కనీసం అణచివేతను కూడా సూచించదు. ఈ పదం ఇటీవల వెల్లడైన ట్రాట్స్కీవాద, జినోవీవ్ వాద ముఠాల గురించి జరుగుతున్న విచారణ నత్తనడకన సాగటంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. 'నాలుగు సంవత్సరాలు వెనుకబడ్డాము' అంటే రియూటిన్ వేదిక (Riutin Platform) కాలం నుండి కాక, 1932లో మితవాద, ట్రాట్స్కీవాద కూటమి ఏర్పడినప్పటి నుండి నాలుగు సంవత్సరాలు అని గెట్టీ నిరూపించాడు.[37] అంటే ఇది యగోడా పట్ల అనుమానాన్ని సూచిస్తున్నది. ఈ అభిప్రాయంతో థర్ స్టన్, జాన్సన్, పెట్రోవ్ లు ఏకీభవించారు.[38]

నిజానికి ఈ విషయం కృశ్చేవ్ కు కూడా తెలుసు, కాని ఈ వాస్తవాన్ని తన 'రహస్య ప్రసంగం'లో వెల్లడించలేదు. పోస్పెలోవ్–అరిస్టోవ్ లు తయారు చేసిన కృశ్చేవ్ ప్రసంగ పాఠ చిత్తుప్రతిలో '1932లో ఈ ముఠా ఏర్పడినప్పటినుండి నాలుగు సంవత్సరాలు' అని సూటిగానే రాశారు. (*Doklad Khrushcheva, 125*). పోస్పెలోవ్, అరిస్టోవ్ లు '*naverstat' upushchennoe*' (నిర్లక్ష్యం చెయ్యబడిన దానిని అందుకోండి) అనే పదాన్ని ప్రయోగించారు. ఈ పదం వారు సృష్టించినది మాత్రమే. స్టాలిన్ ఈ పదాలను ప్రయోగించలేదు.

కృశ్చేవ్ ఈ అభిప్రాయాన్ని స్వీకరించాడు కాని ఈ 'నాలుగేళ్ళు' అనేది ఈ ముఠా ఏర్పడినప్పటి నుండి అనే వాస్తవాన్ని చెప్పకుండా వదిలేశాడు. పోస్పెలోవ్ నివేదిక కూడా ఈ ముఠా గురించి ప్రస్తావించకుండా, 'నాలుగు సంవత్సరాలు' అంటే అణచివేతలకు అవసరమైన సమయంగా వ్యాఖ్యానించింది (Doklad Khrushcheva, 220). కృశ్చేవ్, పోస్పెలోవ్ ల ప్రతిపాదనలో ఏ ముఠా లేదు అనేది ఒక ముఖ్యమైన భాగం.

స్టాలిన్, ఝుడ్నోవ్ ల టెలిగ్రాం లో 'నిర్లక్ష్యం చెయ్యబడిన పని' అన్న పదానికి అర్థం – మితవాద–ట్రాట్స్కీవాద ముఠా గురించీ, హత్యలతో 'భీభత్స కాండ' (terror) సృష్టించడానికీ, ఒక 'అంతఃపుర తిరుగుబాటు' తీసుకురావడానికీ విదేశీ ప్రభుత్వ ప్రతినిధులతో ఈ ముఠాకు సంబంధాల గురించీ – అని స్పష్టమవుతుంది. గెట్టీ, ప్రముఖ ట్రాట్స్కీవాద చరిత్రకారుడు పియరీ బ్రో (Pierre Brou'e) – ఇద్దరూ అటువంటి ముఠా ఒకటి ఉన్నదని ధృవీకరించారు. హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో 1980లో ప్రారంభమైన 'ట్రాట్స్కీ ఆర్కైవ్స్' లో వారు చేసిన అధ్యయనం ఏ సందేహానికి తావులేకుండా దీనినే నిరూపిస్తోంది.[39]

14. 1937 ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ నివేదిక

కృశ్చేవ్:

'1937 ఫిబ్రవరి–మార్చిలలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, 'పార్టీ పనిలో లోపాలు – ట్రాట్స్కీయిట్లనూ, రెండు ముఖాల వారినీ నిర్మూలించడానికి పద్ధతులు' అన్న పేరుతో స్టాలిన్ సమర్పించిన నివేదికలో, మనం సోషలిజం వైపుకు ప్రయాణించిన కొలదీ వర్గ పోరాటం తీవ్రమవుతుందనే నెపంతో, విస్తృత భీభత్స (మాస్ టెర్రర్) విధానాన్ని సైద్ధాంతికంగా సమర్థించడానికి

చేసిన ప్రయత్నం ఉంది. చరిత్రా, లెనినూ తనకు ఇది నేర్పారని స్టాలిన్ చెప్పాడు.'

స్టాలిన్ ఈ ప్లీనంలో సమర్పించిన నివేదికలో అటువంటి సైద్ధాంతిక సమర్థన ఏదీలేదు. స్టాలిన్ చెప్పినదానిని కృశ్చేవ్ తీవ్రంగా వక్రీకరించాడు. 'మనం సోషలిజం వైపు పురోగమించినకొలదీ వర్గపోరాటం తీవ్రమై తీరాలని' స్టాలిన్ ఎప్పుడూ చెప్పలేదు. అతను చెప్పినది ఇది:

'. . . . మనం మునుముందుకు పురోగమించిన కొలదీ, మనం మరిన్ని విజయాలు సాధించిన కొలదీ, నడుం విరిగిన దోపిడీ వర్గాల అవశేషాల ఆగ్రహం మరింత ఎక్కువవుతుంది. మరింత వేగంగా వారు తీవ్ర పోరాట రూపాలను చేపడతారు, సోవియట్ దేశానికి మరింత హాని చెయ్యడానికి ప్రయత్నిస్తారు, మునిగిపోయే వాడు గడ్డిపరక పట్టుకున్నట్లు వారు మరింత తెగింపుతో పోరాడతారు. యు.యస్.యస్.ఆర్ లో నడుం విరగ్గొట్టబడిన దోపిడీ వర్గాల అవశేషాలు ఒంటరిగా లేవని మనం గుర్తు పెట్టుకోవాలి. వారికి మన దేశ సరిహద్దులకు వెలుపల ఉన్న మన శత్రువుల ప్రత్యక్ష మద్దతు ఉంది.'[40]

స్టాలిన్ ప్రతీ కేసునూ విడివిడిగా పరిశీలించమనీ, రాజకీయ విద్య గరపమనీ పిలుపిచ్చాడు తప్ప అణచివేతలకూ, భయోత్పాతానికీ పిలుపివ్వలేదు. కాని యు.యస్.యస్.ఆర్ కు వెలుపల ఉన్న శత్రువుల మద్దతుకు సంబంధించి స్టాలిన్ చెప్పినది సబబే. గూఢచార కార్యకలాపాలకూ, విచ్ఛిన్నకర చర్యలకూ సోవియట్ పౌరులను విదేశీ ఏజెంట్లు రిక్రూట్ చేస్తున్నారనడానికి చాలా సాక్ష్యాధారాలను అప్పటికే సేకరించడం జరిగింది. ప్లీనం జరిగిన తరువాతి నెలలలో మరెంతో బయటపడింది.

1929 ఏప్రిల్ లో చేసిన ప్రసంగంలో స్టాలిన్ ఉటంకించిన ఒక పేరాలో నిజానికి లెనిన్ కూడా ఇంచుమించు ఇదేవిధంగా చెప్పాడు. ఈ ప్రసంగంలో కూడా స్టాలిన్ చూపిన పరిష్కారాలు: జాగరూకతతో పాటు ఒక స్థాయిని మించిన నాయకులందరికీ రాజకీయ విద్య కోర్సుల నిర్వహణ. ఇప్పుడు సామూహిక అణచివేత కాక రాజకీయ శిక్షణ అవసరం అని స్టాలిన్ తన ప్రసంగాన్ని ముగిస్తూ చెప్పాడు.

1937 మార్చి 5న ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో మరొక నివేదికను, ముగింపు నివేదికను, స్టాలిన్ సమర్పించాడు. ఈ ప్లీనం ముగింపు ప్రసంగాన్ని 'సామూహిక భీభత్సకాండ విధానానికి సైద్ధాంతిక సమర్థనగా' చెప్పడం సాధ్యం కాదు. నేర విచారణలో ప్రతీ కేసు విడి విడిగా, కేసు కూ కేసుకూ మధ్య వ్యత్యాసాన్ని

పరిగణలోకి తీసుకుని విచారించే పద్ధతి ఉండాలని స్టాలిన్ చాలా స్పష్టంగా చెప్పాడు. ఈ నివేదికలోనే మరొక చోట సామూహిక అణచివేతలను వ్యతిరేకిస్తూ స్టాలిన్ ఇదే అంశాన్ని తిరిగి చెప్పాడు. ఎక్కువలో ఎక్కువగా కొన్నివేల మంది పార్టీ సభ్యులు మాత్రమే ట్రాట్స్కీ వాదుల పట్ల సానుభూతి కలిగి ఉన్నారని చెప్పవచ్చు, లేదా 'ఏదో మేరకు ట్రాట్స్కీయిజం పట్ల సానుభూతి చూపిన సభ్యులు సుమారు 12,000 మంది ఉండవచ్చు, ట్రాట్స్కీ వాద పెద్దమనుషుల మొత్తం బలమేమిటో ఇక్కడ మీరు గమనించారు.' అన్నాడు స్టాలిన్.[41]

సామూహిక భీభత్సకాండ విధానానికి పిలుపివ్వడంకాక, స్టాలిన్ దానికి వ్యతిరేకంగా బలంగా వాదించాడు. యూరీ ఝుకోవ్ (ఇనొయ్ స్టాలిన్, 360 ff) స్టాలిన్ ప్రసంగం చాలా సౌమ్యంగా ఉందని అంగీకరించాడు. ఈ నివేదికపై ఒక తీర్మానం తయారు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు కాని ఈ తీర్మానాన్ని ఎప్పుడూ ప్రచురించలేదు. ఝుకోవ్ ఈ తీర్మానాన్ని పురాతన పత్రాల నకలు నుండి ఉదహరించాడు (362–3).

కృశ్చేవ్ తప్పుడుగా ఆపాదించినట్లు 'సామూహిక అణచివేతకు' పిలుపునివ్వడం కాక స్టాలిన్, పార్టీలో, ప్రత్యేకించి కేంద్రకమిటీ ప్లీనంలో, ఉన్న నాయకులు వంటి పార్టీ నాయకులకు అంతర్గతంగా మరింత రాజకీయ శిక్షణ ఇవ్వాలని పిలుపునిచ్చాడు. అటువంటి ప్రతి నాయకుడూ తన స్థానంలో పని చెయ్యడానికి కనీసం ఇద్దరిని నియమించాలి. ఆ విధంగా ఆ నాయకుడు నాలుగు నెలల పాటు పార్టీ తరగతులకు వెళ్ళగలడు. స్థానిక పార్టీ నాయకులు ఆరు నెలల రాజకీయ తరగతులకు వెడతారు.

కేంద్ర కమిటీ ప్లీనం కు హాజరైన చాలా మంది, లేదా మెజారిటీ ప్రతినిధులు, 'పార్టీ ఫస్ట్ సెక్రటరీలు, స్థానిక పార్టీ సెక్రటరీలు'. ఈ ప్రణాళికను వారు తమకు పొంచి ఉన్న ప్రమాదంగా అర్థం చేసుకొని ఉండవచ్చు. వారు తమ స్థానాల్లో పని చేసే వారిని తామే సూచించాలి. ఈ ఉన్నత స్థాయి పార్టీ పదవులకు ఒక విధమైన 'పోటీ' ఏర్పడబోయేలా అగుపించింది. ఈ పార్టీ సెక్రటరీలు ఈ రాజకీయ విద్యా తరగతులకు వెళితే, వారు తిరిగి అదే స్థానంలోకి వస్తారని గేరంటీ ఏముంది?

వాస్తవంలో, మనం గమనించినట్లు, కృశ్చేవ్ తో సహా దేశమంతటా ఉన్న పార్టీ ఫస్ట్ సెక్రటరీలూ తదితరులూ సామూహిక అణచివేతలకు పాల్పడ్డారు. ఈ తరగతులు ఎప్పుడూ ప్రారంభం కాలేదు. కాని ఇందుకు బదులుగా, ఫస్ట్ సెక్రటరీలు జూన్ 1937లో జరిగిన తరువాతి ప్లీనంలో, తిరిగి తలెత్తుతున్న కులక్ ల నుండీ, అభివృద్ధి నిరోధక శక్తులనుండీ ఎదురవుతున్న ప్రమాదాల గురించి భయపెట్టే

కథనాలతో స్టాలిన్ వద్దకు వచ్చారు. ఇటువంటి విప్లవ వ్యతిరేక శక్తులను వేల సంఖ్యలో కాల్చి చంపడానికీ, అరెస్టు చెయ్యడానికీ అసాధారణ అధికారాలు కావాలని డిమాండు చేశారు.

ఈ విషయం గురించి దిగువన మరింత లోతుగా చర్చించడం జరిగింది.

ఇంతకుముందు ప్లీనంలో కూడా ఫిబ్రవరి 27న బుఖారిన్, రైకోవ్‌ల పై విచారణా కమిషన్ నివేదికను స్టాలిన్ సమర్పించాడు. దీనితో స్టాలిన్ ఈ ప్లీనంలో సమర్పించిన నివేదికలు మూడు అయ్యాయి. ఏ ప్లీనంలోను స్టాలిన్ ఇన్ని నివేదికలు సమర్పించలేదు.ఈ నివేదికలో స్టాలిన్ చాలా మృదువైన పరిష్కారాన్ని సిఫార్సు చేశాడు. గెట్టీ, నుమోవ్ లు (411–416) కమిషన్ ఓటింగు వివరాలను అధ్యయనం చేశారు. స్టాలిన్ సిఫార్సు చేసిన శిక్ష – 'అంతర్గత (దేశంలోపల) ప్రవాసం', ఇతరులు సిఫార్సు చేసిన శిక్షలన్నింటికన్నా తేలికపాటి శిక్ష అని వారిద్దరూ పేర్కొన్నారు. రిపోర్టరయిన యఝోవ్ తో పాటు బుడెన్నీ, మాన్యులిస్కీ, ష్వెర్నిక్, కొసరేవ్, యకీర్‌లు 'ఈ వ్యక్తులను కాల్చి చంపాలనే సిఫారసుతో విచారణకు అప్పగించాలని' వోటు వేశారు.

స్టాలిన్ నేరస్తులను కాల్చి చంపాలని ప్రతిపాదించగా యకీర్ ఆ ప్రతిపాదనను వ్యతిరేకించాడని తన జ్ఞాపకాలలో బుఖారిన్ భార్య లారినా ఒక కట్టుకథ ప్రచారంలో పెట్టింది. వాస్తవంగా ఏం జరిగిందో సరిగ్గా దానికి వ్యతిరేకంగా చెప్పింది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత డాక్యుమెంట్లు ప్రచురింపబడే దాకా ఈ స్టాలిన్ వ్యతిరేక 'జానపద కథ'ను ఒక చారిత్రక వాస్తవ స్థాయికి లేవనెత్తడం జరిగింది. ఈ కట్టుకథను వ్లాడిమిర్ బోబ్రోవ్, ఇగార్ పైఖలోవ్‌లు[42] వివరంగా పరిశీలించిన వ్యాసాన్ని చూడవచ్చు.

సోవియట్ యూనియన్ సోషలిజం వైపు పురోగమించినకొలదీ వర్గపోరాటం తీవ్రమవుతుందని స్టాలిన్ ఒక అభిప్రాయాన్ని వెల్లడించాడు. కాని ఇలా చెప్పినది 1937లో కాదు, 1928 ఏప్రిల్ 1న జరిగిన కేంద్ర కమిటీ, కేంద్ర కంట్రోలు కమిషన్ ల సంయుక్త ప్లీనంలో:

> *'ఇక్కడ విషయం ఏమిటి? మనం మునుముందుకు వెళ్ళుతున్నకొద్దీ సోషలిష్టు నిర్మాణం మరింత బలపడుతున్నకొలదీ పెట్టుబడిదారుల వ్యతిరేకత మరింత ఎక్కువగా పెరుగుతుంది అనే విషయం కాదు.* ***అది సమస్య కాదు*** *సమస్య ఏమిటంటే పెట్టుబడిదారుల వ్యతిరేకత ఎందుకు బలపడుతోంది అనేది? (వక్కాణింపు గ్రోవర్ ఫర్ ది).*[43]

బోర్డిగోవ్, కోజ్లోవ్ ల అభిప్రాయం ప్రకారం ఈ సిద్ధాంతాన్ని 1928 సెప్టెంబర్

ప్లీనంలో వలెంట్రియన్ క్యుబిషేవ్ మరింతగా వివరించాడు. 1929 ఏప్రిల్ ప్లీనంలో బుఖారిన్ దీనిని వ్యతిరేకించాడు కాని స్పష్టంగా కాకుండా రకరకాలుగా వ్యాఖ్యానించే విధంగా మాట్లాడాడని వారు పేర్కొన్నారు. కొన్ని కాలాలలో వర్గపోరాటం పదునెక్కిందనీ, 1929 అటువంటి కాలాలలో ఒకటనీ అంగీకరించాడు. కాని ఇది ఒక సాధారణ సూత్రం కాదని అన్నాడని వారు చెప్పారు.

15. 'అనేకమంది సభ్యులు, ముఖ్యంగా పావెల్ పొస్తిషేవ్, సామూహిక అణచివేతను ప్రశ్నించారు'

కృశ్చేవ్:

'1937 ఫిబ్రవరి–మార్చిలలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, 'రెండు ముఖాల'తో పోరాటం అనే నెపంతో సామూహిక అణచివేత సరియైనదేనా అని అనేకమంది సభ్యులు ప్రశ్నించారు. కామ్రేడ్ పొస్తిషేవ్ ఈ సందేహాలను చాలా సమర్థవంతంగా వ్యక్తీకరించాడు. అతను ఇలా అన్నాడు:

'తీవ్రమైన పోరాటాల కాలం ముగిసిందని నేను సూత్రీకరించాను. వెన్నెముకలేని పార్టీ సభ్యులు ముక్కచెక్కలయ్యారు, లేదా శత్రు శిబిరంలో చేరారు. ఆరోగ్యకరమైన శక్తులు పార్టీ కోసం పోరాడాయి. పారిశ్రామికీకరణ, వ్యవసాయ సమిష్టీకరణ సంవత్సరాలు ఇవి. తీవ్రమైన ఈ పోరాటాల యుగం గడచిన తర్వాత, కార్పోవ్, అతని లాంటి వారూ, శత్రు శిబిరంలో చేరడం సాధ్యమని నేను ఎన్నడూ అనుకోలేదు (యుక్రేనియన్ కేంద్ర కమిటీలో కార్పోవ్ ఒక కార్యకర్త. పోస్తీషేవ్ కు బాగా తెలుసు). ఇప్పుడు, సాక్ష్యం ప్రకారం, ట్రాట్స్కీయైట్లు కార్పోవ్ ను 1934లో రిక్రూట్ చేసుకున్నట్లు కనుపిస్తోంది. పార్టీ శత్రువులకు వ్యతిరేకంగానూ, సోషలిజం కోసమూ పట్టువిడవని పోరాట మార్గంలో చాలా దూరం నడిచిన నిజాయితీగల పార్టీ సభ్యుడెవరూ 1934లో శత్రు శిబిరంలో చేరుతాడని నేను వ్యక్తిగతంగా నమ్మడంలేదు. ఇది నేను నమ్మను....గడ్డు సంవత్సరాలలో పార్టీతో ప్రయాణించి, ఆ తర్వాత 1934లో ట్రాట్స్కీయైట్లతో చేతులు కలవడం ఎలా సాధ్యమో నేను ఊహించలేకపోతున్నాను. ఇది అసహజమైన విషయం ...' [44]

1990 దశాబ్ద మధ్య భాగంలో, 1937 మార్చి కేంద్ర కమిటీ ప్లీనం చర్చల వ్రాతప్రతి నకలును చివరకు ప్రచురించారు. పొస్తిషేవ్ ప్రసంగం నుంచి

ఈ ఉల్లేఖనం నిజమైనదే కాని కృశ్చేవ్ వ్యాఖ్యానం మాత్రం ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించేదిగా ఉందని మనం గమనించవచ్చు.

ఈ విషయంలో తాను అబద్ధం చెబుతున్నానని కృశ్చేవ్ కు కూడా స్పష్టంగా తెలుసు. "చాలా మంది సభ్యులు ... ఇలా చెయ్యడం సరైనదా అని ప్రశ్నించారు..." అని కృశ్చేవ్ చెప్పాడు. వాస్తవానికి **ఒక్క సభ్యుడు కూడా** అలా ప్రశ్నించలేదు. పొస్తిషేవ్ కూడా అలా ప్రశ్నించలేదు! కృశ్చేవ్ ఉటంకించిన భాగం తర్వాత పొస్తిషేవ్ కార్పోవ్ నూ, శత్రువులతో చేతులు కలిపిన ప్రతి ఒక్కరినీ ఖండించాడు.

వాస్తవానికి పెద్ద ఎత్తున సభ్యులను పార్టీ నుండి వెళ్ళగొట్టే విషయంలో పొస్తిషేవ్ అందరికంటే చాలా కఠినంగా వ్యవహరించాడు. ఆ కారణంగానే 1938 జనవరిలో జరిగిన కేంద్రకమిటీ ప్లీనంలో అతని పాలిట్ బ్యూరో క్యాండిడేట్ సభ్యత్వాన్ని రద్దుచేశారు. అణచివేతలు మితిమీరి చేసినందుకు పొస్తిషేవ్ ను ఈ ప్లీనంలో చాలా తీవ్రంగా విమర్శించారని గెట్టీ చెప్పాడు. 'పార్టీ నుండి సామూహిక బహిష్కరణలను నిలిపివేసే ఉద్దేశంతో అతిగా అప్రమత్తతను ప్రదర్శించిన పొస్తిషేవ్ ను ఏ విధంగా బలి చేశారో' గెట్టీ సుదీర్ఘంగా వివరించాడు...[45] (గెట్టీ మరియు నుమోవ్ 517; cf 533ff.)

ఫస్ట్ సెక్రెటరీలు అమలు చేస్తున్న మితిమీరిన చట్టవిరుద్ధ అణచివేతలను ఆపు చెయ్యడానికి 1938 జనవరి ప్లీనంలో స్టాలిన్ నాయకత్వం మరో ప్రయత్నం చేసిందని యూరీ ఝుకోవ్ కూడా అంగీకరించాడు. అమాయకులను సామూహికంగా అణచివేసినందుకు పొస్తిషేవ్ ను పార్టీ నుండి వెళ్ళగొట్టి అరెస్టు చెయ్యడాన్ని ధృవపరుస్తున్న డాక్యుమెంటు అనువాదాన్ని గెట్టీ, నుమోవ్ లు సుదీర్ఘంగా ఉటంకించారు.

1938 కేంద్ర కమిటీ ప్లీనంకు కృశ్చేవ్ హాజరయ్యాడు. పొస్తిషేవ్ కు ఏం జరిగిందో, ఎందుకు అతన్ని తొలగించారో ఆ విషయాలన్నీ నిస్సందేహంగా కృశ్చేవ్ కు తెలుసు. ప్లీనంలో పాల్గొన్న ఒక వ్యక్తిగా కృశ్చేవ్ కు కూడా ఆ ప్లీనంలో "చాలామంది సభ్యులు" అణచివేతల "న్యాయాన్యాయాల గురించి ప్రశ్నించలేదని" తెలుసు. ఫిబ్రవరి–మార్చి ప్లీనంలో కృశ్చేవ్ స్వయంగా చాలా కఠినంగా మాట్లాడాడు. ఆ ప్రసంగంలో కృశ్చేవ్ అణచివేతలను హృదయపూర్వకంగా సమర్ధించాడు.

అంతే కాదు, పొస్తిషేవ్ స్థానంలో పాలిట్ బ్యూరోలో క్యాండిడేట్ సభ్యునిగా వచ్చింది కృశ్చేవే.[46] గెట్టీ, నుమోవ్ లు చెప్పినదాని ప్రకారం "పొస్తిషేవ్ కు వ్యతిరేకంగా తీవ్రంగా మాట్లాడినవారిలో" కృశ్చేవ్ ఒకడు.[47]

అందుచేత కృశ్చేవ్ అబద్ధమాడుతున్నాడు. 'సామూహిక అణచివేతలను' ప్రశ్నించడం కాకుండా అణచివేతలను క్రూరంగా అమలుజరిపిన వారిలో పొస్తిషేవ్ ఒకడు. అతని అణచివేత చర్యలు ఏ స్థాయిలో ఉన్నాయంటే, ఆ నేరాలకు అతన్ని పాలిట్ బ్యూరో క్యాండిడేట్ సభ్యత్వం నుండి ముందు తొలగించారు. తర్వాత పార్టీనుండి వెళ్ళగొట్టబడి అరెస్టయ్యాడు. పాక్షికంగా ఇప్పుడందుబాటులో ఉన్న ఈ ప్లీనం వివరాల వ్రాతప్రతి నకలు దీనినే ధృవీకరిస్తున్నది. 1938 జనవరి 31న ఆంధ్రీవ్ స్టాలిన్ కు రాసిన లేఖలో పొస్తిషేవ్ చట్టవిరుద్ధ, నిరంకుశ అణచివేతల గురించి వివరంగా రాశాడు.

పొస్తిషేవ్ ను వెంటనే అరెస్టు చేశారు. తను ఒక మితవాదుల కుట్రలో పాల్గొన్నానని అతను ఒప్పుకున్నాడు. ఈ కుట్రలోని ఇతర ఫస్ట్ సెక్రెటరీలు, కేంద్ర కమిటీ సభ్యులతోపాటు అనేకమంది పేర్లను వెల్లడించాడు. వ్లాదిమిర్ కార్పోవ్ చెప్పినదాని ప్రకారం పొస్తిషేవ్ తన నేరాన్ని మాలటోవ్ సమక్షంలో అంగీకరించాడు.

పైన పేర్కొన్న పత్రాలు అందుబాటులో ఉన్న, కానీ బహిరంగం చెయ్యబడని, పత్రాలలో చాలా స్వల్ప భాగం మాత్రమే. ఈ కొద్ది పత్రాలను పరిశీలిస్తే పొస్తిషేవ్ అరెస్టు, విచారణ, కాల్చివెయ్యడం సమర్థనీయమే అని నమ్మడానికి తగిన కారణాలు ఉన్నాయని తెలుస్తుంది. అరెస్టయి ఒక సంవత్సరం పైగా గడిచిన తర్వాతే అతని మరణశిక్ష అమలు జరిగింది. అతని విచారణ గురించి చాలా పెద్ద విచారణ ఫైలు, విచారణ అంశాల వ్రాతప్రతి నకలూ ఉన్నాయని మనకు తెలుసు. వాస్తవానికి వీటిలో వేటినీ రష్యా ప్రభుత్వం బహిరంగం చెయ్యలేదు.

♦

అధ్యాయం 4

పార్టీ సభ్యులకు వ్యతిరేకంగా 'కేసులు' – ఆ కేసులకు సంబంధించిన ప్రశ్నలు

16. ఎయిఖ్ (Eikhe)

కృశ్చేవ్:

'17వ పార్టీ కాంగ్రెసులో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయిన సభ్యులకు వ్యతిరేకంగా అల్లబడిన కట్టుకథల 'కేసుల' గురించి కాంగ్రెసుకు తప్పనిసరిగా తెలియజెయ్యాల్సిన అవసరం ఉందని కేంద్ర కమిటీ భావిస్తోంది. నీచమైన, అసహ్యకరమైన కల్పనకూ, విప్లవాత్మక చట్టబద్ధత అతిక్రమణకూ ఒక ఉదాహరణ 1905 నుండి పార్టీ సభ్యుడిగా ఉన్న కామ్రేడ్ ఎయిఖ్ కేసు. కామ్రేడ్ ఎయిఖ్ కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో మాజీ సభ్యుడు. పార్టీలోనూ, సోవియట్ ప్రభుత్వంలోనూ చాలా గౌరవనీయుడైన కార్యకర్త.'

1939 అక్టోబరు 27న ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖలోని ఒక భాగంతో సహా ఎయిఖ్ కేసుకు సంబంధించిన అనేక పత్రాలనుండి కృశ్చేవ్ ఉదహరించాడు. తన పట్ల సవ్యంగా వ్యవహరించలేదని ఫిర్యాదు చేస్తూ ఎయిఖ్ రాసిన ఈ లేఖ నిజంగానే ఉంది. తానెప్పుడూ చెయ్యని పనులను తాను చేసినట్లు అంగీకరించేలా విచారణాధికారులు తనను కొట్టారని ఎయిఖ్ చేసిన ఫిర్యాదును అనుమానించడానికి ఆస్కారమేమీ లేదు. కాని ఎయిఖ్ నిజమే చెబుతున్నాడనీ, లేదా అతను పూర్తి నిజం చెబుతున్నాడనీ నమ్మడానికి కూడా ఆస్కారమేదీ లేదు.[48]

పోస్పెలోవ్ నివేదిక ఎయిఖ్ లేఖ నుండి మరి కొంత ఎక్కువగా ఉటంకించింది. కాని ఎయిఖ్ ను దోషి గానో, నిర్దోషిగానో నిరూపించగల ఏ ఆధారం అందులో

లేదు. 'ప్రస్తుతానికి ఎయిఖ్ పైన పెట్టిన కేసు తప్పుడు కేసు అని నిస్సందేహంగా నిరూపించబడింది' అన్న ఒకే ఒక్క వాక్యంతో పోస్పెలోవ్ నివేదిక ముగిసింది.[49]

'చిత్ర హింస గురించి'

స్పష్టత ఉన్న, ఉండాల్సిన, కొన్ని విషయాలను మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఒక వ్యక్తిని కొట్టారు లేదా చిత్రహింసలకు గురి చేశారు అంటే అర్థం అతను 'నిర్దోషి' అని కాదు. ఒక వ్యక్తి చిత్రహింసలను భరించలేక తప్పుడు వాంగ్మూలం ఇచ్చినంత మాత్రాన అతను మరొక నేరమేదీ చెయ్యలేదని అర్థం కాదు. ఒక వ్యక్తి, తప్పుడు నేరాంగీకార ఒప్పుకోలు పత్రాలు ఇవ్వమని తనను కొట్టారనీ, చిత్రహింసలకు గురి చేశారనీ, బెదిరించారనీ, మరి ఇతర పద్ధతులలో బలవంతం చేశారనీ దావా చేసినంత మాత్రాన అతను నిజం చెబుతున్నాడని కాదు. అంటే వాస్తవానికి ఆతనిని చిత్రహింసలకు గురి చేశారని కాని, ఆతని ఒప్పుకోలు అసత్యమని కాని అర్థంకాదు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే సాక్ష్యాధారాలకు ప్రత్యామ్నాయం లేదు. అతనిని చిత్రహింసలకు గురి చేశారా లేదా అనే విషయంతో సహా దేనిని నిరూపించడానికైనా 'ఎయిఖ్ లేఖ' తగిన సాక్ష్యాధారం కాదు.

1940లో యఝోవ్ విచారణకు సంబంధించిన కొన్ని ఉటంకింపులు మనకు లభిస్తున్నాయి. ఒక ఉటంకింపులో తప్పుడు ఒప్పుకోలు ఇవ్వమని తనను కొట్టారని యఝోవ్ కూడా చెప్పాడు. అయినప్పటికీ, తప్పుడు నేరాంగీకార పత్రాలను సృష్టించడం, అమాయకులను కొట్టి హింసించడం, అనేకమంది నిరపరాధులపై తప్పుడు కేసులు బనాయించి కాల్చి చంపడం లాంటి నేరాలను యఝోవ్ చేశాడనడంలో ఎటువంటి అనుమానం లేదు.

కాని ఎయిఖ్ కథలో ఇది ఒక భాగం మాత్రమే. మనకు పూర్తి కథ తెలవదు. ఎందుకంటే కృశ్చేవ్ కాని, అతని అనంతరం సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ అధిపతులుగా ఉన్న వారు కాని, గోర్బచేవ్, ఎల్సిన్, పుతిన్ లు కాని – ఎవ్వరూ కూడా ఎయిఖ్ కేసుకు సంబంధించిన పత్రాలను ప్రచురించడం అవసరం అని భావించలేదు. కనీసం ఎయిఖ్ కేసును పరిశోధకులకు పరిశోధనకు కూడా అందజేయలేదు.

వేలాదిమందిని కాల్చి చంపడానికీ, మరిన్ని వేలమందిని 'గులగ్' లని పిలవబడిన నిర్బంధ శిబిరాలలోకి పంపడానికి విశేషాధికారాలు కావాలని డిమాండు చేసిన ఫస్ట్ సెక్రెటరీలకు ఎయిఖ్ నాయకుడు అనడానికి సాక్ష్యం చాలా ఉంది. అంటే కృశ్చేవ్ ఏ సామూహిక అణచివేతలను ఖండించాడో, ఆ అణచివేతలను

ప్రారంభించినది ఎయిఖే.[50] మనకు తెలిసిన వివరాలను యూరీ ఝుకోవ్ సంక్షిప్తంగా చిత్రించాడు.(KP, Nov. 16, 2002). ఈ విషయంలో యఝోవ్ ఫస్ట్ సెక్రెటరీలతో కలిసి పనిచేశాడనీ, ఈ ఫస్ట్ సెక్రెటరీలను స్టాలిన్ వ్యతిరేకించి వుంటే, అతన్ని కూడా అరెస్ట్ చేసి, కాల్చి చంపేవాడనీ యూరీ ఝుకోవ్ భావిస్తున్నాడు. (నవంబరు 16, 2002; నవంబరు 20, 2002)

యఝోవ్, యన్.కె.వి.డి లో అతని తరువాత రెండవ స్థానంలో ఉన్న ఫ్రినోవస్కీల కేసులలో, ప్రతీ ఒక్కరిపై జరిగిన ఒకే ఒక సుదీర్ఘ విచారణ వివరాల వ్రాతప్రతి నకళ్ళను 2006 ప్రారంభంలో ఒక సంపుటంగా ప్రచురించారు.[51] యఝోవ్‌కు ముందు యన్.కె.వి.డి అధిపతిగా వున్న యగోడా, బుఖారిన్, రైకోవ్ లతో కూడిన మితవాదుల కుట్రలో తాము భాగస్వాములమని ఇద్దరూ అంగీకరించారు. యగోడా, ఎవ్డోకిమోవ్, యఝోవ్ లు ప్రముఖ మితవాద కుట్రదారులని ఫ్రినోవస్కీ పేర్కొన్నాడు. అతను ఎయిఖ్ గురించి రెండు మార్లు ప్రస్తావించాడు. ఎయిఖ్, మొదటిమారు ఎవ్డోకిమోవ్ ను ఒంటరిగానూ, రెండవమారు యఝోవ్, ఎవ్డోకిమోవ్ లు ఇద్దరినీ కలిశాడని ఫ్రినోవస్కీ చెప్పాడు.[52] ఎవ్డోకిమోవ్, యఝోవ్ కు చాలా సన్నిహితుడు. యఝోవ్ తో పాటు అతన్ని కూడా విచారించి, శిక్షించి, 1940 ఫిబ్రవరిలో కాల్చి వేశారు. తనూ, యఝోవ్, ఎవ్డోకిమోవ్, తదితరులతో కూడిన అదే మితవాదుల కుట్ర ముఠాలో ఎయిఖ్ కూడా ఉన్నాడని ఫ్రినోవస్కీ అనుమానించాడని స్పష్టమవుతోంది. లేకపోతే అతను ఈ సందర్భంలో ఎయిఖ్ గురించి ప్రస్తావించి ఉండేవాడు కాదు. కాని అతను ఎయిఖ్ గురించి వివరాలు ఏమీ చెప్పలేదు.

1939 ఏప్రిల్ 11 నాటి ఫ్రినొవస్కీ ప్రకటన ప్రచురణకు ముందే, అప్పటికే తెలిసిన విషయాలను ఝుకోవ్ బాగా వివరించాడు. ఫ్రినొవస్కీ తన ప్రకటనలో సోవియట్ యూనియన్ అంతటా విస్తరించిన విశాలమైన మితవాద కుట్ర ఉందని ధృవీకరించాడు. 1934 నాటికే యు.యస్.యస్.ఆర్ అంతటా, సోవియట్ అధికార యంత్రాంగంలో చాలా పెద్ద ఎత్తున ప్రముఖ అధికారులను మితవాదులు తమ కుట్రలో చేర్చారని 1934లో ఎవ్డోకిమొవ్ ఫ్రినొవస్కీకి కుట్ర వివరాలు వెల్లడిస్తూ చెప్పాడు.[53] సరిగ్గా ఇటువంటి వ్యక్తుల విచారణలు, కాల్చివేతల గురించే కృశ్చేవ్ ఆ కేసులన్నీ స్టాలిన్ కల్పనలని ఆరోపించాడు. ఫ్రినొవస్కీ చెప్పినది ఇవేమీ కల్పనలు కావని స్పష్టం చేస్తోంది.

ప్రారంభమవడానికి సిద్ధంగా ఉన్న తిరుగుబాట్ల వెల్లువకు నాయకత్వం వహించడానికి, ఇప్పుడు క్రింది స్థాయి పార్టీ నుండీ, ప్రభుత్వ యంత్రాంగం నుండీ,

రైతాంగం నుండీ – అంటే ఖోల్మ్‌జ్ సభ్యులనుండీ – రిక్రూట్ చెయ్యాల్సిన అవసరం ఉందని ఎవ్డోకిమొవ్ నొక్కి చెప్పాడు. ఈ వెల్లువను ప్రభుత్వాన్ని కూలద్రోసే ఒక ఉద్యమంగా నిర్మించాలని మితవాదులు ఆశిస్తున్నారని చెప్పాడు.[54]

జాన్సెన్, పెట్రోవ్ లకు అందుబాటులో ఉన్న పత్రాల (ఈ పత్రాలలో చాలావాటిని రష్యా ప్రభుత్వం మళ్ళీ రహస్య పత్రాలుగా వర్గీకరించింది) ప్రకారం, ఎయిఖ్, యన్.కె.వి.డి ఆంతరంగిక విషయాలలో కలుగ జేసుకునే వాడు. నేరాల గురించి ఎటువంటి సాక్ష్యాధారాలూ లేని వ్యక్తులను అరెస్టు చెయ్యమని ఒత్తిడి చేసేవాడు.[55] ఎయిఖ్ ను వ్యతిరేకించవద్దనీ, అతనికి సహకరించమనీ, యఝోవ్ తన క్రింది అధికారులకు చెప్పాడు. తమ కుట్రను కప్పి పుచ్చుకుంటూ కుట్రదారులపై పోరాడుతున్నట్లు కనపడడానికి, అమాయకులను హింసించడం, వారిపై తప్పుడు కేసులు పెట్టడం యఝోవ్, తానూ చేశామని ఫ్రినొవస్కీ చెప్పినదానికి ఇది అనుగుణంగానే ఉంది.

ప్రభుత్వ వ్యతిరేక శక్తుల కుట్రలు ఎంతో ప్రమాదకరంగా పరిణమించాయని చూపించడం ద్వారా, ఎంత మూల్యమైనా చెల్లించి, 1937 డిసెంబరులో జరగబోయే పోటీ ఎన్నికలను నివారించడం ఫస్ట్ సెక్రెటరీలతో పాటుగా ఎయిఖ్ లక్ష్యం అని ఝుకోవ్ భావిస్తున్నాడు.[56] వారు (ఎయిఖ్ తదితరులు – అను) కుట్ర ప్రమాదాన్ని నమ్మినా నమ్మకపోయినా, 1937 అక్టోబరు ప్లీనంలో పోటీ ఎన్నికలను రద్దు చెయ్యడానికి స్టాలిన్, మాలటోవ్ లను ఒప్పించడంలో సఫలమయ్యారు. స్టాలిన్ మీద ఇతర ఒత్తిళ్ళు కూడా ఉన్నాయి. రాజ్యాంగాన్ని తయారు చెయ్యడంలోనూ, పోటీ ఎన్నికల నిర్వహణ విషయంలోనూ స్టాలిన్ తో కలసి సన్నిహితంగా పని చేసిన ఐ.ఎ. యాకోవ్లేవ్ 1937 అక్టోబరు 12న హఠాత్తుగా అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా ఇచ్చిన ఒప్పుకోలులో, లెనిన్ మరణానంతర కాలం నుండీ తాను ట్రాట్స్కీయిస్టు రహస్య ముఠాలో పని చేస్తున్నాననీ, ఒక జర్మన్ గూఢచారి ద్వారా ట్రాట్స్కీకి సహకరిస్తున్నాననీ యాకోవ్లేవ్ చెప్పాడు.[57] సోవియట్ ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ, సైన్యంలోనూ అత్యున్నతస్థాయిలో ఉన్న వారు భాగస్వాములైన చాలా ప్రమాదకరమైన కుట్రలు నిజంగా జరుగుతున్నాయని వెల్లువలా సాక్ష్యాధారాలు వెల్లడవుతుంటే, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి పూర్తి స్థాయిలో ఒక యుద్ధం జరగాలని అనేకమంది ఫస్ట్ సెక్రెటరీలు చేస్తున్న డిమాండును స్టాలిన్, పాలిట్ బ్యూరోలు ఇంకెంతమాత్రమూ ఉపేక్షించలేని పరిస్థితి ఏర్పడింది.

యఝోవ్ నూ, అతని సహచరులనూ విచారించి కాల్చివేసిన సమయంలోనే ఎయిఖ్ ను కూడా విచారించి కాల్చి వేసినట్లు కనపడుతున్నది. ఇది ఆసక్తి కలిగించే

విషయం. ఎయిఖ్ విచారణలో అసలు ఆరోపణ గూఢచర్యం కాక, ఏ సాక్ష్యం లేకుండా అమాయకుల మీద తప్పుడు ఆరోపణలు చేసి, చిత్రహింసలకు పాల్పడి, కాల్చివేయడంలో అతను యఝోవ్ తో చేతులు కలిపి ఒక కుట్ర చేశాడని అనే ఆరోపణ అనవచ్చా? ప్రఖ్యాత విమానాల డిజైనర్ ఎ.ఎస్. యాకోవ్లేవ్ తన స్మృతులలో 'అనేకమంది అమాయకులను హత్యచేసినందుకు'యఝోవ్ ను కాల్చివేయడం జరిగిందని స్టాలిన్ తనకు చెప్పాడని రాశాడు.[58] అందుకూ, మితవాద కుట్రదారులతో భాగస్వామి అయినందుకూ యఝోవ్ ను కాల్చివేసినట్లు కనుపిస్తున్నది. బహుశా ఎయిఖ్ విషయంలో కూడా అదే విధంగా జరిగి ఉండవచ్చు.

1939 అక్టోబర్ 27న ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖ పూర్తి పాఠాన్ని పోస్పెలోవ్ కమిషన్ నివేదికలో అనుబంధంగా ఇచ్చారు. కుట్ర పన్నినందుకో లేదా యఝోవ్ తో సన్నిహితంగా కలిసి పనిచేసినందుకో తనపై నేరం మోపబడిందని ఆ లేఖలో ఎయిఖ్ స్పష్టం చేశాడు. (పేజీ 229) ఇక్కడ మేమిస్తున్న సాక్ష్యాధారం యఝోవ్ చేసిన సామూహిక అణచివేతలలో ఎయిఖ్ పాత్ర చాలా ప్రముఖమైనదని బలంగా సూచిస్తున్నది. ఈ సాక్ష్యం పెట్రోవ్ కు అందుబాటులో ఉంది.

తనను కొట్టి, చిత్రహింసలకు గురిచేసి, తననుండి నేరామోదాన్ని పొందారని ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖలో ఆరోపించాడు. ఇది నమ్మదగినదే. ఎందుకంటే తనను హింసించారని ఎయిఖ్, ఉషకోవ్, నికోలయేవ్ (–ఝూరిడ్)ల పేర్లను పేర్కొన్నాడు. ఎయిఖ్ వెల్లడించడమే కాకుండా, ఈ ఇద్దరు ప్రత్యేక యన్.కె.వి.డి అధికారులూ అనేకమందిని చిత్రహింసలకు గురిచేశారని మనకు మరో విధంగా కూడా తెలుసు. బెరియా యన్.కె.వి.డి. అధిపతి అయిన తర్వాత, సరిగ్గా ఇదే నేరానికి వీరిద్దరినీ విచారించి కాల్చివేయడం జరిగింది.

చివరకు బెరియా నాయకత్వంలో 1939 అక్టోబరులో నికోలయేవ్–ఝూరిడ్ ను అరెస్టు చెయ్యడం జరిగింది. ఈ నెలలోనే ఎయిఖ్, స్టాలిన్ కు తన లేఖ రాశాడు. బహుశా యఝోవ్, ఎయిఖ్ ల తో పాటు 1940 ప్రారంభంలో నికోలయేవ్–ఝూరిడ్ విచారణ కూడా జరిగి, వారితో పాటు అతన్ని కూడా కాల్చివేసి ఉండవచ్చు. ఉషకోవ్ విషయంలో కూడా ఇలాగే జరిగి ఉండవచ్చు.

యఝోవ్, అతని మనుషులూ, తమ బాధ్యతను కప్పిపుచ్చుకొనడానికి ఒకరిపై మరొకరు ఆరోపణలు చెయ్యడానికి ప్రయత్నించారని ఇది సూచిస్తున్నది. యఝోవ్ గురించి ఫ్రినొవస్కీ చేసిన చిత్రణకు ఇది అనుగుణంగానే ఉంది. జకోవస్కీని కాల్చి చంపమని యఝోవ్ డిమాండు చేసినట్లు ఫ్రినోవస్కీ చాలా స్పష్టంగా చెప్పాడు. అలా జకోవస్కీని కాల్చివేస్తే బెరియా తనను ప్రశ్నించలేడనీ, సామూహిక చట్టవిరుద్ధ

అణచివేతలలోనూ, మితవాదుల కుట్రలలోనూ తన పాత్ర గురించి తెలుసుకోలేడనీ బహుశా యఝోవ్ భావించాడని ఫ్రినోవస్కీ చెప్పాడు.[59]

బెరియా యన్.కె.వి.డి. బాధ్యతలు చేపట్టడానికి చాలా కాలం ముందే, 1938 ఏప్రిల్ 29న ఎయిఖ్ అరెస్టయ్యాడు. అంటే బెరియా ఎయిఖ్ ను ప్రశ్నిస్తాడని యఝోవ్ భయపడటానికి ముందే అరెస్టయ్యాడు. జాన్సెన్, పెట్రోవ్ లు తాము చూడడానికి వీలు పడిన పత్రాల సంగ్రహం నుండి మనం గ్రహిస్తున్నదాన్ని బట్టి యఝోవ్, ఎయిఖ్ ల మధ్య ఒక విధమైన భేదాభిప్రాయం ఉన్నదని స్పష్టమవుతోంది. తాము అరెస్టు చేసిన వారు నేరస్తులయినా కాకపోయినా, యఝోవ్, అతని అనుచరులూ వారి దగ్గరనుండి తాము నేరస్తులమని ఆమోదించే ఒప్పుకోళ్ళను సంపాదించడానికి చిత్రహింస చేసేవారని ఫ్రినోవస్కీ ప్రకటనల నుండీ మరి ఇతర అధారాలనుండీ మనకు తెలుసు.

మనవద్ద లేనిదల్లా, విచారణ పత్రాలతో సహా, ఎయిఖ్ కు సంబంధించిన మిగిలిన కేసు ఫైలు – 1940 ఫిబ్రవరిలో ఎయిఖ్ విచారణ సందర్భంలో అతనిపై చేసిన అసలు ఆరోపణలు, రుజువులు, సాక్ష్యం, వాంగ్మూలం, ప్రాసిక్యూషన్ వారి నేరారోపణ (obvinitel'noe zakliuchenie), పడిన శిక్ష, తదితర విచారణా పత్రాలతో సహా మిగిలిన కేసు ఫైలు. ఎయిఖ్ రాసిన లేఖను 'పురాతన దర్యాప్తు ఫైలు' (archival-investigatory file)నుండి తీసుకోవడం జరిగిందని ఉదహరించినందున (పే. 229) అతని పై ఆ దర్యాప్తు ఫైలు ఉన్నదని, లేదా కృశ్చేవ్ కాలంలో ఉందని, మనకు తెలుసు.

కాని ఎయిఖ్ కేసు ఫైలు నుండి బహిరంగమైనది ఒకే ఒక పత్రం, అతను స్టాలిన్ కు రాసిన లేఖ. ఆ ఫైలు లోని మిగిలిన విషయాలను ఇంకా బహిరంగం చెయ్యలేదు. కృశ్చేవ్ ప్రసంగంలో కాని, పోస్పెలోవ్ నివేదికలో కాని ఎయిఖ్ లేఖ పూర్తి పాఠం లేదు. ప్రత్యేకించి ఎయిఖ్ ఈ విధంగా రాసిన భాగం వాటిలో లేదు:

" .... యఝోవ్ ఒక విప్లవ ప్రతీఘాతకుడిగా బహిరంగమై అరెస్టయ్యాడు. అతని కారణంగా నేను ఈ స్థితికి చేరాను (లేదా యఝోవ్ నన్ను నాశనం చేశాడు). అటువంటి యఝోవ్ కోసం మళ్ళీ తన్నులు తినడం నా శక్తికి మించిన పని." 60

ఈ క్రింది గీతలు గీయబడిన పదాలు పోస్పెలోవ్ నివేదిక నుండి జాగ్రత్తగా తొలగించబడ్డాయి:

'యఝోవ్ తో నాకున్న విప్లవ ప్రతీఘాత సంబంధాల గురించి నేనిచ్చిన ఒప్పుకోళ్ళు, నా మనస్సాక్షిపై చెరగని నల్లటి ముద్రలు'

యఝోవ్ విప్లవ ప్రతీఘాతకుడని ఎయిఖ్ స్పష్టంగా నమ్మాడు, యఝోవ్ తో తనకు ప్రతీఘాత విప్లవ సంబంధాలున్నాయని ఆమోదించాడు. ఆ సంబంధాలున్న విషయాన్ని ఇక్కడ తిరస్కరిస్తున్నాడు. తన పతనానికి బెరియాను కాక యఝోవ్ ను నిందించాడు.

కృశ్చేవ్, యఝోవ్ కు బదులు బెరియాను బాధ్యుడిని చెయ్యాలనుకున్నాడు. ఎయిఖ్, యఝోవ్ ను నిందించాడు. అందుచేత కృశ్చేవ్, ఎయిఖ్ ప్రకటనలోని ఈ భాగాన్ని ఎందుకు వదిలేశాడో తెలుసుకోవడం తేలికే. యఝోవ్ విప్లవ ప్రతీఘాతకుడనే ఎయిఖ్ ఆరోపణ, కేంద్ర కమిటీ సభ్యుల మనసులలో అనుమానాలు రేకెత్తించేది. అలా అనుమానాలు కలుగడం కృశ్చేవ్ కు ఇబ్బంది అవుతుంది. ఇటీవలనే ప్రచురించబడిన యఝోవ్ పై విచారణలు, ఫ్రినోవస్కీ ప్రకటనా, యఝోవ్ కుట్రపూరిత చర్యలనూ, అమాయకులపై అతడు పెట్టిన తప్పుడు కేసులనూ వెలికి తెచ్చాయి. నేరాన్నంతా స్టాలిన్, బెరియాలపై మోపడానికి కృశ్చేవ్, పోస్పెలోవ్ లు వాటిని కూడా కప్పిపుచ్చారు.

ఇంకా చాలా ఎక్కువగా తెలుసుకోవాలని మనం అనుకున్నా, ఫ్రినోవస్కీ, యఝోవ్ ల విచారణలూ / ఒప్పుకోళ్ళూ పైన వెల్లడించిన వాస్తవాలకు పూర్తిగా అనుగుణంగా ఉన్నాయి.

17. యఝోవ్

ఈ విషయం ఎయిఖ్ తో చాలా దగ్గర సంబంధం కలిగి ఉన్నందున, కొంతమేరకు అసలు వరుస క్రమాన్నుండి తొలగుతున్నప్పటికీ, యఝోవ్ గురించి కృశ్చేవ్ ఏం చెప్పాడో ఇక్కడ తెలుసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

కృశ్చేవ్:

'1937లో జరిగిన అక్రమాలకు యఝోవ్ ను మనం సరిగానే తప్పు పడుతున్నాం. కాని మనం ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి: ఉదాహరణకు, స్టాలిన్ కు తెలియకుండానే యఝోవ్, కొసియర్ ను అరెస్టు చెయ్యగలడా? దీనికి సంబంధించి ఏమైనా చర్చ జరిగిందా, లేదా పాలిట్ బ్యూరో నిర్ణయం ఏదైనా ఉందా? లేదు, ఈ రకమైన ఇతర కేసులలో లేనట్లుగానే ఈ కేసులో కూడా అటువంటిదేమీ లేదు. అటువంటి పార్టీ ప్రముఖుల జీవితాలను నిర్ణయించే ఇటువంటి ముఖ్యమైన విషయాల గురించి యఝోవ్ ఒక్కడే నిర్ణయం తీసుకోగలడా? లేదు, ఇది యఝోవ్ పని మాత్రమే అని భావించడం

తెలివితక్కువతనాన్ని ప్రదర్శించడమే అవుతుంది. ఈ విషయాలను స్టాలిన్ నిర్ణయించేవాడనీ, అతని ఆదేశాలు, అనుమతి లేకుండా యఝోవ్ ఇదంతా చేసి ఉండేవాడు కాడనీ స్పష్టమవుతోంది.'

2006 ప్రారంభంలో ప్రచురించబడిన యఝోవ్, ఫ్రినోవస్కీ ల దర్యాప్తులకు (interrogations) సంబంధించిన వివరాలు, యఝోవ్ ఉద్దేశపూర్వకంగా అనేకమంది అమాయకులను చిత్రహింసలు చేసి హత్య చేసినట్లు పూర్తిగా ధృవీకరిస్తున్నాయి. మితవాదుల కుట్రలోనూ, జర్మనీ సైనిక గూఢచర్యంలోనూ, స్టాలిన్ ను కాని లేదా మరొక పాలిట్ బ్యూరో సభ్యుని కాని హత్య చెయ్యడానికి జరిగిన కుట్రలోనూ, సైనిక తిరుగుబాటు ద్వారా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొనడానికి పన్నిన కుట్రలోనూ తన పాత్రను కప్పి పుచ్చడానికి యఝోవ్ భారీ స్థాయిలో ఈ అత్యాచారాలు చేశాడు.

మనం పరిశీలిస్తున్న విషయానికి సంబంధించి ఈ ఒప్పుకోళ్ళు అనేక సంవత్సరాల తర్వాత ప్రత్యక్షమైన చాలా నాటకీయంగా ఉన్న కొత్త పత్రాలు. ఈ పత్రాలు ప్రతీ విషయం లోనూ కృశ్చేవ్ చేసిన ఆరోపణలకు – స్టాలిన్ ఆదేశాలతో మాత్రమే యఝోవ్ పని చేశాడనీ, సైనికాధికారులపై కేసులు కల్పితాలనీ, (కృశ్చేవ్ సూచించినట్లు) మాస్కో విచారణలు నకిలీ విచారణలనీ అన్న ఆరోపణలకు – పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు(2010లో) యఝోవ్ దర్యాప్తుకు సంబంధించిన అనేక వివరాలు మనవద్ద ఉన్నాయి. అవన్నీ కూడా అతను పన్నిన తీవ్రమైన కుట్ర ఉనికిని ధృవీకరిస్తాయి, ఆ కుట్ర గురించి మరిన్ని వివరాలను వెల్లడిస్తాయి.[61]

కృశ్చేవ్ కూ, అతని అనుచరులకూ, పోస్పెలోవ్ కమిషన్ నివేదిక కొరకు, పునరావాన నివేదికల కొరకు పరిశోధనలు చేసిన వారికీ – అందరికీ ఈ సమాచారమంతా అందుబాటులో ఉంది. ఈ సమాచారమంతా అందుబాటులో ఉన్నప్పుడు, ఆ నివేదికలు తయారు చేసేటప్పుడు ఈ సమాచారాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు? నిజాన్ని దాచిపెట్టి దానికి విరుద్ధమైన అసత్య నిర్ణయాలు చెయ్యడానికే వారు ఆ విధంగా చేశారని స్పష్టమవుతోంది.

యఝోవ్ ఇదంతా ఎందుకు చేశాడనే ప్రశ్న సహజంగానే వస్తుంది. ఏదో రకమైన కుట్రలో యఝోవ్ అనేక మంది ఫస్ట్ సెక్రటరీలతో చేతులు కలిపి ఉంటాడని ఝుకోవ్ భావిస్తున్నాడు. రాష్ట్రాలలో యఝోవ్ మనుషులు ఫస్ట్ సెక్రెటరీలతో కలిసి పనిచేశారు. 1990ల ప్రారంభంలో జాన్సెన్, పెట్రోవ్ లకు కొన్ని డాక్యుమెంట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ డాక్యుమెంట్ల నుండి తమ పుస్తకంలో విస్తారంగా ఉటంకింపులు ఇచ్చారు. ఎయిఖ్ ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండానే వ్యక్తులను

అరెస్టు చెయ్యమని ఒత్తిడి చేస్తున్నా, విచారణలలో వ్యక్తిగతంగా జోక్యం చేసుకున్నా, అతన్ని అడ్డుకోవద్దని యఝోవ్ తనను ఆదేశించాడని పశ్చిమ సైబీరియా ప్రాంత యన్.కె.వి.డి. ఉన్నతాధికారి అయిన ఎస్. ఎన్. మిరొనోవ్ చెప్పాడని ఈ పత్రాలు వెల్లడిస్తున్నాయి.[62] యఝోవ్ విచారణతో పాటు జరిగిన ఇతరుల విచారణల వ్రాత ప్రతులు ఇంకా బహిరంగం కాలేదు. కాని అమాయకులను హత్యచేసినందుకు వీరిలో చాలామందిని విచారించి శిక్షించినట్లు కనపడుతున్నది. ఎయిఖ్ వీరిలో ఒకడు.

ఇటీవలనే ప్రచురించబడిన ఫ్రినోవస్కీ, యఝోవ్ ల నేరాంగీకార పత్రాలు, జర్మన్ సైన్యంతో కుమ్మక్కయిన ఒక ముఖ్యమైన మితవాద కుట్రకు యఝోవ్ స్వయంగా నాయకత్వం వహించాడనీ, యు.యస్.యస్.ఆర్ లో అధికార పగ్గాలను చేపట్టడానికి కుట్ర పన్నాడనీ ధృవీకరిస్తున్నాయి.

ఈ సమాచారమే కాక ఇంకా చాలా ఎక్కువ సమాచారమే కృశ్చేవ్ కూ, అతని పరిశోధకులకూ అందుబాటులో ఉంది. అయినా 1956 ఫిబ్రవరి 1న కూడా యఝోవ్ పూర్తిగా అమాయకుడనీ, స్టాలినే దీనికంతటికీ బాధ్యుడనీ కృశ్చేవ్ చెప్పాడు.[63] యఝోవ్ చర్యలన్నిటికీ స్టాలిన్ పై బాధ్యతను మోపే తన ప్రయత్నంలో ఈ అభిప్రాయాన్ని తన రహస్య నివేదికలో స్వల్పంగానే మార్చాడు.

కాని స్టాలిన్ యఝోవ్ నే బాధ్యుడిని చేశాడు. అతని (యఝోవ్) వాంగ్మూలం జాన్సెన్, పెట్రోవ్ లు సమర్పిస్తున్న సాక్ష్యాధారాలకు పూర్తిగా అనుగుణంగా ఉంది. విమానాల డిజైనర్ ఎ. యాకోవ్లేవ్ తన స్మృతులలో యఝోవ్ ఏవిధంగా అమాయకులను తప్పుడు కేసులలో ఇరికించాడో స్టాలిన్ తనకు చెప్పినట్లు రాశాడు. ఈ స్మృతుల భాగం గురించి రష్యాలోనైనా చాలామందికి తెలుసు. ఫెలిక్స్ చుయేవ్ తో తమ ఇంటర్వ్యూలలో మాలటోవ్, కగనోవిచ్ లు కూడా ఇటువంటి విషయాలే చెప్పారు.

స్పష్టంగా, అతికష్టం మీద యఝోవ్ ను పదవినుండి తొలగించడం జరిగింది. విచారణలలో కొట్టడం, ఒప్పుకోళ్ళను తప్పుగా మార్చడం, చిత్ర హింసలు, చట్టవిరుద్ధంగా కాల్చివెయ్యడం వంటి తీవ్ర నేరాలను చేసినందుకు 1939 ఏప్రిల్ లో యఝోవ్ అరెస్టయ్యాడు. అరెస్టయిన వెంటనే తన నేరాన్ని అంగీకరించాడు. ఇప్పుడు పరిశోధకులకు ఇంకేమాత్రం అందుబాటులో లేని కొన్ని పత్రాల మీద కొంత ఆధారపడి, 2006లో బహిరంగమైన కొన్ని పత్రాల మీద కొంత ఆధారపడి, జేన్సెన్, పెట్రోవ్ లు ఈ దుర్వినియోగం ఎంత విస్తృతంగా జరిగిందో నిరూపించారు. యఝోవ్, అతని మనుషులూ ఆచరించిన నేరపూరిత పద్ధతులను వర్ణించారు. స్టాలిన్ కాని, కేంద్ర నాయకత్వం కాని, ఈ విధంగా చెయ్యమని అతనిని ఆదేశించారని చెప్పడానికి

ఏ మాత్రం ఆధారాలు లేవు. ఈ చర్యలు నేరపూరితమైనవని వారు భావించారనడానికి సాక్ష్యం మాత్రం పుష్కలంగా ఉంది.

18. రుడ్జుటక్

కృశ్చేవ్:

'కామ్రేడ్ రుడ్జుటక్ పాలిట్ బ్యూరో కేండిడేట్–సభ్యుడు, 1905 నుండి పార్టీ సభ్యుడుగా ఉన్నాడు, జారిస్టు కఠిన శ్రమ (కేంపు)శిబిరంలో పదేళ్ళు శిక్ష అనుభవించాడు. తన మీద బలవంతంగా రుద్దబడిన ఒప్పుకోలును అతను కోర్టులో పూర్తిగా ఉపసంహరించాడు.... 1955లో అతని కేసును జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, అతని మీద చేసిన ఆరోపణలు అసత్యాలనీ, ఆ కేసు అపనిందల సమాచారం మీద ఆధారపడినదనీ రుజువైంది. మరణానంతరం రుడ్జుతక్ నిర్దోషి అని పునరావాసం కల్పించబడింది.'

పునరావాస పత్రాలు వెల్లడిస్తున్న దాన్ని బట్టి రుడ్జుటక్ తన నేరాన్ని ఆమోదించాడు.[64] ఇది చాలా వివరణలతో కూడిన నేరామోదపత్రమనేది స్పష్టం. ఈ పత్రంలో, ఎయిఖ్ తో సహా 60 మందితో కలిసి కుట్రలో పాల్గొన్నానని అతను అంగీకరించాడు. అతని పునరావాస నివేదికలో ఎయిఖ్ పేరును రెండు పేజీలలో రెండు చోట్ల ప్రస్తావించడం జరిగింది. విచారణ సమయంలో తననుండి బలవంతంగా ఒప్పుకోలును సేకరించారని చెప్పి తన ఒప్పుకోలును ఉపసంహరించుకున్నాడు. ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే తనను చిత్రహింసలకు గురిచేశారని అతను స్పష్టంగా చెప్పలేదు. అతను అలా చెప్పి ఉంటే రుడెంకో నివేదిక ఆ విధంగా చెప్పి ఉండేది. రుడ్జుటక్ చిత్రహింసలకు గురయ్యాడనీ, నేరాన్ని ఆమోదించలేదనీ మాలటోవ్ తరువాత చుయేవ్ కు చెప్పాడు.[65]

అతనికి వ్యతిరేకంగా చాలా పెద్ద ఎత్తున సాక్ష్యం ఉన్నది. 1955 డిసెంబరు 24న రుడెంకో సమర్పించిన పునరావాస నివేదిక రుడ్జుటక్ అమాయకుడని నిరూపించలేదు. అంతేకాక అతను నేరం చేశాడని చాలామంది ఇతర ముద్దాయిలు చెప్పారని ఆ నివేదిక అంగీకరించింది.

ఒక తీవ్రమైన నేరం విషయంలో ఒప్పుకోలునే పరిగణనలోకి తీసుకొని ఎవరినైనా శిక్షించడంలో ఒక సమస్య ఉంది. అదే విధంగా ఒక వ్యక్తి నిలకడగా నేరం చెయ్యలేదని చెబుతున్నంత మాత్రాన అతనిని నిర్దోషిగా ప్రకటించకూడదు. కాని వేరు వేరు ముద్దాయిలు స్వతంత్రంగా చేసే ఆరోపణలూ, వేరు వేరు

విచారణాధికారులు సాగించిన విచారణలూ ఏ న్యాయ వ్యవస్థలోనైనా బలమైన సాక్ష్యంగా నిలుస్తాయి. ఉదాహరణకు నేటి అమెరికాలో ప్రతివాదులను కేవలం వారి సహచరులని చెప్పబడ్డవారి వాంగ్మూలాల ఆధారంగానే కుట్రకు పాల్పడ్డారని సాధారణంగా శిక్షించడం జరుగుతోంది. ఆ కుట్రలో భాగస్వాములైన ఇతర కుట్రదారులు చేసిన నేరాలకు సహచర కుట్రదారులు కూడా నేరస్తులవుతారు.

కృశ్చేవ్ పేర్కొన్నట్లు పునరావాస నివేదికలో రుడ్జుటక్ నిరపరాధి అనడానికి సాక్ష్యమేమీ లేదు. పునరావాస నివేదికలో పేర్కొనబడిన ఒకే ఒక సాక్ష్యం ఏమిటంటే అతనికి వ్యతిరేకంగా ఇవ్వబడిన వాంగ్మూలాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని. అవన్నీ అబద్ధాలనడానికి ఇది సాక్ష్యం కాదు. సరిగ్గా దానికి విరుద్ధంగా: తగినన్ని నేరామోదాలుకాని, వాంగ్మూలాలు కాని ఒకే విధంగా ఉంటే అవి ఏదో విధంగా రాబట్టబడినవి అనే దానికి ప్రాథమిక సాక్ష్యం అవుతుంది.

రుడ్జుటక్ తానిచ్చిన నేరామోదాన్ని వెనక్కు తీసుకున్నాడని స్పష్టమవుతోంది. కాని అతను తన నేరామోదాన్ని **పూర్తిగా** వెనక్కు తీసుకున్నాడా లేదా అనే విషయం మనం ఖచ్చితంగా చెప్పలేము. 1955నాటి రుడెంకో పునరావాస పత్రాలు, రుడ్జుటక్ కు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణల గురించి విస్తారమైన సమాచారం ఇస్తున్నాయి. పోస్పెలోవ్ నివేదిక, రుడ్జుటక్ "ఒక లాత్వియా జాతీయ వాదుల సంస్థలో ఉన్నాడనీ, విధ్వంసక కార్యకలాపాలలో పాల్గొన్నాడనీ, ఒక విదేశీ గూఢచార సంస్థ గూఢచారి అనీ" వచ్చిన ఆరోపణల గురించి మాత్రమే ప్రస్తావించింది.[66] దీన్ని కూడా కృశ్చేవ్ వక్రీకరించాడు:

> *'వారు అతన్ని (రుడ్జుటక్ ను – అను) పాలిట్ బ్యూరో సమావేశానికి కూడా పిలవలేదు. అతనితో మాట్లాడడానికి స్టాలిన్ ఇష్టపడలేదు.... 1955లో సమగ్రంగా జరిపిన ఒక విచారణలో రుడ్జుటక్ కు వ్యతిరేకంగా పెట్టిన కేసు అబద్ధం అని నిర్ధారణ అయ్యింది. అపవాదులే సాక్ష్యంగా అతనిని శిక్షించడం జరిగింది.*

రుడెంకో సమాచారంలో కాని, పోస్పెలోవ్ కమిషన్ నివేదికలో కాని దీన్ని గురించి ఏమీ లేదు. బహుశా కృశ్చేవే వాటిని కల్పించి ఉంటాడు.

చాలా విషయాలను వదిలి వెయ్యడం జరిగింది. ఉదాహరణకు, బహిష్కరణలు మొదలైన విషయాలలో[67] రుడ్జుటక్ కు తుఖాచ్ వస్కీతో సన్నిహిత సంబంధం ఉన్నప్పటికీ, రుడ్జుటక్ పునరావాస వివరాలలో తుఖాచ్ వస్కీని గురించి ప్రసావించను కూడా ప్రస్తావించలేదు.

పునరావాస నివేదిక రుడ్జుటక్ ను నిర్దోషిగా నిర్ణయించకపోతే, అప్పుడు రుడ్జుటక్

నిర్దోషా కాదా అన్న విషయం కృశ్చేవ్ కు వాస్తవంగా తెలియదు. దీన్ని బట్టి కృశ్చేవ్ అబద్ధాలు చెప్పాడని మనకు తెలుస్తున్నది. 'విస్మయం కలిగించేలా వాస్తవం పట్ల నిరాదరణ' గురించి కృశ్చేవ్ మాట్లాడాడు. అసలు నిజమేమిటో అతనికి తెలిసి ఉండకపోవచ్చు కాని అంతా తెలిసినట్లు మాట్లాడాడు. కృశ్చేవ్, పోస్పెలోవ్ లకు రుద్జుటక్ పైలు, దానితో సంబంధమున్న విచారణల వివరాలూ అందుబాటులోనే ఉన్నాయి. ఒకవేళ రుద్జుటక్ నిరపరాధి అనే ఆధారాలు ఉంటే, వారు ఆ ఆధారాలను ఎందుకు ఉటంకించ లేదు?

యఖోవ్, అతని ఆదేశాలపై ఆతని మనుషులూ, వేలాది మంది ప్రజలకు వ్యతిరేకంగా తప్పుడు ఒప్పుకోళ్ళు సృష్టించారని ఇప్పుడు మనకు తెలుసు. రుద్జుటక్ విషయంలో కూడా కొంత కల్పన ఉండే అవకాశం ఉంది. కొన్ని విషయాలలో రుద్జుటక్ తన నేరాన్ని అంగీకరించినా, అనేకమంది చేత ఇరికించబడినా కూడా, యఖోవ్, అతని విచారణాధికారులూ రుద్జుటక్ కేసులో కొంత సమాచారాన్ని తారుమారు చేసి ఉండవచ్చు.

ఆ కాలంలో సోవియట్ విచారణాధికారులకూ, న్యాయస్థానాలకూ అందుబాటులో ఉన్న అన్ని సాక్ష్యాలను జాగ్రత్తగా పరిశీలించడం చాలా ముఖ్యమైన విషయం. కాని సరిగ్గా ఇదే మనం చెయ్యలేకపోతున్నాం. కృశ్చేవ్ కాలంలో కాని, గ్లాస్ నాస్ట్, నిష్కాపట్యత, ఆర్కైవ్స్ తలుపులు తెరుస్తాయని భ్రమించిన గోర్బచేవ్ కాలంలో కాని, నేడు కాని – 1936, 1937, 1938 లో జరిగిన మూడు మాస్కో విచారణలలోను ప్రధాన ముద్దాయిలకు వ్యతిరేకంగా సేకరించబడిన పరిశోధనా సమాచారంలో ఒక అత్యల్ప భాగం తప్ప బహిరంగం చెయ్యబడలేదు. యు.యస్.యస్.ఆర్ ఉన్నప్పుడు కాని, అది పతనమైన తర్వాతి కాలంలో కాని ఇప్పటివరకూ రుద్జుటక్ కేసుకు సంబంధించిన వివరాలను ప్రచురించలేదు. తుఖాచ్ వస్కీ తో అత్యంత సన్నిహితంగా ఉన్నందునే రుద్జుటక్ ను అరెష్టు చేసినందున ఇది అనుమానాస్పదంగా ఉన్నది.

1937 జూన్ 2న, విస్తృత సైనిక సోవియట్ అసాధారణ సమావేశంలో, సైనిక కుట్రలో పాల్గొన్నారని స్టాలిన్ ఆరోపించిన వ్యక్తులలో రుద్జుటక్ ఒకడు.[68] అయినప్పటికీ తుఖాచ్ వస్కీ ముఠాను కాల్చి చంపిన ఒక సంవత్సరం తరువాత, 1938 జులై 28 నాటికి కాని అతని మరణశిక్ష అమలు కాలేదు. సుదీర్ఘమైన, లోతైన విచారణ జరిగినట్లు ఇది సూచిస్తున్నది. ఆ వివరాలేవీ మనకందుబాటులో లేవు.

అతను తన నేరాన్ని ఆమోదించినట్లు ఏ ఒప్పుకోలు లేనప్పటికీ, ఇతరుల

వాంగ్మూలాల ఆధారంగా రుడ్జుటక్ కు శిక్ష విధించారు. లుబియాంకా 2లో ప్రచురించిన అనేక యన్.కె.వి.డి. పత్రాలలో అతని పేరు కనుపిస్తుంది:

- *నం. 290 ఎం. ఎల్. రుఖిమోవిచ్ యొక్క సవివర నేరామోద పత్రం. రుడ్జుటక్ పేరు 484వ పేజీలో ఉంది.*
- *నం. 323. పిపి, 527 – 37, 530*వ పేజీలో రుడ్జుటక్ పేరు ఉంది.

అవేవీ అతన్ని నేరస్తుడిగా నిరూపించని మాట నిజమే. అంతేకాక అవన్నీ యఝోవ్ యన్.కె.వి.డి. ఉన్నతాధికారిగా ఉన్న సమయంలో సృష్టించబడిన నేరామోద పత్రాలు. యఝోవ్ ఆధ్వర్యంలో ఎటువంటి నేరామోద పత్రాలు ఎలా సేకరించబడ్డాయో మనం పైన చూశాం. కాని అవి రుడ్జుటక్ నిర్దోషి అనే వాదనకు – అంటే అతని పునరావాసానికి – సరిపోవు. ఒక ముద్దాయి యిచ్చిన నేరామోద వాంగ్మూలం ఏదో ఒక కారణం వలన నిజం కాకపోవచ్చు. కానీ అదెప్పటికీ అతను నిర్దోషి అని నిరూపించడానికి సాక్ష్యం కాలేదు.

వీటిపైనా, మరి ఇతర పత్రాలపైనా, స్టాలిన్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు,[69] తనకు అందజేయబడుతున్న పోలీసు నివేదికలనుండి విషయాలను తెలుసుకోవడానికి అతను ప్రయత్నం చేస్తున్నాడని వెల్లడిస్తాయి కాని ఏదైనా కల్పించడానికి ప్రయత్నిస్తున్నాడని వెల్లడించవు. తను చేస్తున్న వ్యాఖ్యలు నిజమని నమ్మకపోతే, తన సన్నిహిత అనుచరులు మాత్రమే చూడడానికి ఉద్దేశించబడిన అటువంటి వ్యాఖ్యలు ఎవరైనా చేస్తారని ఊహించడం కష్టం.

1938 మాస్కో విచారణలలో ముద్దాయిలైన గ్రింకొ, రోజెన్ గోల్ట్స్, క్రెస్టిన్స్కి లు అనేకమార్లు రుడ్జుటక్ పేరును ప్రస్తావించారు. ఈ ముద్దాయిలు అతని గురించి సుదీర్ఘమైన, వివరణాత్మకమైన వాంగ్మూలాలు ఇచ్చారు. మరొక విచారణ సందర్భంలో, 2006 ప్రారంభంలో ప్రచురించబడిన ఒప్పుకోలులో, తామరిన్ తనను మితవాద–ట్రాట్స్కీవాద కుట్రలో రిక్రూటు చేసిన వ్యక్తిగా రోజెన్ గోల్ట్స్ పేరును చెప్పాడు.[70]

క్రెస్టిన్స్కి చెప్పినదాని ప్రకారం, మొత్తం కుట్రకు సూత్రధారి రుడ్జుటక్. తనను కొట్టి చిత్రహింసలకు గురి చేసినా నేరాన్ని ఆమోదించలేదని రుడ్జుటక్ తనకు చెప్పాడని మాలటోవ్ అన్నాడు. కాని రుడ్జుటక్ కు వ్యతిరేకంగా చాలా సాక్ష్యం ఉంది.[71]

19. రోజన్ బ్లియం

కృశ్చేవ్:

'మాజీ యన్.కె.వి.డి. అధికారులు, రక రకాల కల్పిత 'సోవియట్ వ్యతిరేక కేంద్రాలు', 'ముఠాలు' ఏ పద్ధతుల ద్వారా సృష్టించేవారో కామ్రేడ్ రోజన్

బ్లియం ఒప్పుకోలును బట్టి తెలుస్తుంది. కామ్రేడ్ రోజన్ బ్లియం 1906 నుండి పార్టీ సభ్యుడు. 1937లో లెనిన్ గ్రాడ్ యన్.కె.వి.డి. అతన్ని అరెస్టు చేసింది.

1955లో కామరోవ్ కేసును పరిశీలిస్తున్నప్పుడు, రోజన్ బ్లియం ఇలా వెల్లడించాడు: 1937లో రోజన్ బ్లియం అరెస్టయినప్పుడు, అతన్ని భయంకరమైన చిత్రహింసకు గురి చేశారు. చిత్రహింస చేస్తూ తన గురించీ, ఇతరుల గురించీ తప్పుడు సమాచారాన్ని ఒప్పుకోమని ఆదేశించారు. ఆ తర్వాత అతన్ని జకోవస్కీ ఆఫీసుకు తీసుకు వెళ్ళారు. 'లెనిన్ గ్రాడ్ లో ఒక టెర్రరిస్టు కేంద్ర విద్రోహ, గూఢచార, తప్పుదోవ పట్టించే కార్యకలాపాల' గురించి యన్.కె.వి.డి. 1937లో తయారు చేసిన ఒక తప్పుడు ఒప్పుకోలును కోర్టు ముందు అంగీకరిస్తే, రోజన్ బ్లియం ను విడుదల చేస్తామని జకోవస్కీ ఒక షరతు పెట్టాడు. (హాలులో కలకలం). నమ్మశక్యం కాని క్రూరత్వంతో, 'సోవియట్ వ్యతిరేక కుట్రలను' మోసపూరితంగా సృష్టించే ఒక కిరాతక విధానం గురించి జకోవస్కీ అతనికి చెప్పాడు.

'రోజన్ బ్లియం ఇలా చెప్పాడు: 'నాకు ఒక ఉదాహరణ చూపించడానికి జకోవస్కీ, ఈ కేంద్రాన్నీ, దాని శాఖలను ఎన్ని రకాలుగా సృష్టించవచ్చునో చెప్పాడు. సంస్థ గురించి వివరించిన తర్వాత, యన్.కె.వి.డి. ఈ కేంద్రం గురించి ఒక కేసు తయారు చేస్తుందనీ, బహిరంగ విచారణ జరుగుతుందనీ నాకు చెప్పాడు. కోర్టు ముందుకు ఈ కేంద్రానికి చెందిన నలుగురైదుగురు సభ్యులను – ఛుదోవ్, యుగరోవ్, స్మోరోడిన్, పోజర్న్, షపోష్నికోవా (ఛుదోవ్ భార్య) తదితరులను – తీసుకు వస్తారు. వీరితో పాటు ఈ కేంద్రానికి చెందిన శాఖలనుంచి ఇద్దరుముగ్గురు సభ్యులను తీసుకు వస్తారు....

'.....లెనిన్ గ్రాడ్ కేంద్రం కేసు చాలా బలంగా ఉండాలి. అందుకని సాక్షులు కావాలి. (గతంలో) సాక్షి ఏ సామాజిక వర్గం నుంచి వచ్చినదీ, పార్టీలో అతని స్థానం ఏమిటి అన్న అంశాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జకోవస్కీ ఇంకా ఇలా చెప్పాడు, 'నువ్వు ఏవీ సృష్టించాల్సిన అవసరం లేదు. కేంద్రం యొక్క ప్రతీ శాఖ గురించి యన్.కె.వి.డి. ఒక నోటు తయారు చేసి ఇస్తుంది. నువ్వు దాన్ని జాగ్రత్తగా చదివి, కోర్టు అడిగే ప్రశ్నలు, జవాబులు బాగా జ్ఞాపకం ఉంచుకోవాలి. నాలుగైదు నెలలలో, లేదా అర్ధ సంవత్సరంలో, ఈ కేసు తయారవుతుంది. విచారణ నీరుగారకుండా, నీకు ప్రమాదం లేకుండా ఈ కాలంలో నువ్వు బాగా తయారవ్వాలి. విచారణ ఎలా జరుగుతుందీ,

ఫలితాలు ఏమిటీ అన్న దాని మీద నీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. నువ్వు అబద్ధం చెప్పడం, తప్పుడు వాంగ్మూలం ఇవ్వడం ప్రారంభించావంటే, (ఫలితానికి – అను) నిన్ను నువ్వే నిందించుకోవాలి. నువ్వు ఈ విచారణలో సహకరిస్తే, నీ తల నిలుస్తుంది. నువ్వు చచ్చేదాకా ప్రభుత్వ ఖర్చుతో నీకు తిండీ బట్టా ఏర్పాటు చేస్తాము.'

అప్పుడు ఇటువంటి కిరాతకమైన పనులు జరిగేవి.'

(హాలులో కలకలం)

కృశ్చేవ్ ఎప్పుడూ స్పష్టంగా చెప్పడు కాని ఇందులో స్టాలిన్ పాత్ర ఉందనే భావాన్ని బలంగా సూచిస్తాడు. నిజానికి, అప్పుడు కృశ్చేవ్ కు అందుబాటులో ఉండిన, ఇప్పుడు మనకందుబాటులోకి వచ్చిన, సాక్ష్యాధారాలు జకోవస్కి, యఝోవ్ మనిషి అని తెలియజేస్తున్నాయి.

జకోవస్కి తప్పుడు కేసులను బనాయించడం గురించి రోజెన్ బ్లియం తన వాంగ్మూలంలో చెప్పాడు. జకోవస్కీ 'యఝోవ్ కు అత్యంత సన్నిహితులైన అధికారులలో' ఒకడు.[72] జకోవస్కీని 1938 ఏప్రిల్ 30న అరెస్టు చేసి 1938 ఆగష్టు 29న మరణ శిక్ష విధించారు. 1938 ఆగష్టులో బెరియాను యఝోవ్ క్రింది అధికారిగా రెండో స్థానంలో నియమించారు.

రోజెన్ బ్లియం ఇక్కడ నిజాన్నే చెబుతున్నట్లయితే, అప్పుడు రెండు అభిప్రాయాలు తలెత్తుతాయి.[73] మొదటగా, యఝోవ్ నాయకత్వం లేకపోతే జకొవస్కీ ఇదంతా చేసే వాడు కాదు. అందువలన పెద్ద ఎత్తున కుట్రలను సృష్టించడం ద్వారా తనను తాను గొప్పవానిగా చిత్రించుకొనడానికి యఝోవ్ ఏదో రకమైన పెద్ద కుట్రలో పాలు పంచుకున్నట్లు స్పష్టమవుతున్నది. మనం పైన సంక్షిప్తంగా పరిశీలించిన, యఝోవ్ కుట్రకు సంబంధించి జాన్సెన్, పెట్రోవ్ లకు అందుబాటులో ఉండిన, వారు నివేదించిన వివరాలతో ఇది సరితూగుతున్నది.

రెండో విషయం. బెరియా – అంటే స్టాలిన్, అతనితో ఉన్న పాలిట్ బ్యూరో సభ్యులు అని అర్థం – ఈ కుట్ర గురించి పరిశోధించడంలో, చివరకు బహిరంగంచేసి నిర్మూలించడంలో పని చేశాడు. స్టాలిన్, బెరియాలు ఈ కుట్రను ధ్వంసం చేశారు కాని కుట్ర రగలడానికి తోడ్పడలేదు. ఇది ఝుకోవ్ నిర్ణయాలకు అనుగుణంగా ఉంది.

తనకు (యఝోవ్ కు)వ్యతిరేకంగా సాక్ష్యమివ్వకుండా తప్పించడానికి, జకోవస్కీని 1938 ఆగష్టున కాల్చివేశానని యఝోవ్ అన్నాడని జాన్సెన్, పెట్రోవ్ లు (151) ఉటంకించారు. 1939 ఏప్రిల్ 1 న ఫ్రినొవస్కీ తన ఒప్పుకోలులో దీనిని

ధృవీకరించాడు. ఈ ఒప్పుకోలు ఇటీవలనే (ఫిబ్రవరి 2006లో) ప్రచురించబడింది. ఫ్రినొవస్కీ చెప్పిన దాని ప్రకారం, మనకు ఇప్పుడు లభ్యమైన ఇతర సాక్ష్యాధారాల ప్రకారం, యఝోవ్ జరిపిన కుట్రలో జకోవస్కీ భాగస్వామి. 1937 అక్టోబరులో జకోవస్కీ పూర్తిగా 'మన మనిషి' అని యఝోవ్ తనతో చెప్పినట్లు ఫ్రినొవస్కీ చెప్పాడు. జకోవస్కీ తదితర యగోడా మనుషుల కేసులను బెరియా తిరగదోడవచ్చుననీ, ఆ కేసులు మనకు వ్యతిరేకంగా తిరిగే అవకాశం ఉందనీ, అందుచేత యగోడా మనుషులందరినీ కాల్చివేసేటట్లు చూడమని యఝోవ్ కుడిభుజమైన ఎవ్డోకిమోవ్ ఆ తర్వాత 1938 ఆగష్టు 27–28 లలో ఫ్రినొవస్కీతో చెప్పాడు.[74]

1939 జనవరి 10న స్టాలిన్ పంపిన టెలిగ్రాంలో(వాస్తవానికి దీనిని జులైలో పంపడం కాని లేదా మరలా పంపడం కాని జరిగింది. ఈ టెలిగ్రాం కొరకు దిగువన చూడండి.) ప్రజలను సాధారణంగా చిత్రహింసలకు గురి చేసినందుకు జకొవస్కీని స్పష్టంగా నిందించడం జరిగింది. యఝోవ్, ఫ్రినోవస్కీ తదితరుల ప్రకటనలూ, ఒప్పుకోళ్ళు లేకపోయినా, స్టాలిన్ ఇటువంటి ప్రవర్తనకు వ్యతిరేకి అనే దానికి ఇది బలమైన సాక్ష్యంగా ఉంటుంది.

కాని స్టాలిన్ పట్ల తాను కల్పించదలుచుకున్న అభిప్రాయానికి స్టాలిన్ టెలిగ్రాంలోని ఈ భాగం నిస్సందేహంగా విరుద్ధంగా ఉంటుంది కనుక కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో ఈ భాగాన్ని విస్మరించాడు. ఆ విధంగా కృశ్చేవ్ యఝోవ్ కుట్రలకు స్టాలిన్ ను బాధ్యుడిని చేస్తున్నాడు. కాని వాస్తవానికి సరిగ్గా ఈ కుట్ర చేసినందుకే స్టాలిన్ యఝోవ్ ను అరెష్ట చేయించి, విచారణ జరిపించి, కాల్చివేయించాడు.

20. ఐ.డి. కాబకోవ్

కృశ్చేవ్:

'రాష్ట్రాలలో అంతకంటే ఎక్కువగా తప్పుడు కేసులను సృష్టించడం జరిగింది. స్వెర్డ్ లోవ్ ఒబ్లాస్ట్ లోని యన్.కె.వి.డి. కేంద్ర కార్యాలయం 'యురల్ తిరుగుబాటుదారులు' అనే మితవాదులు, ట్రాట్స్కీయిస్టులు, సోషలిస్టు రివల్యూషనరీలు, చర్చి నాయకులతో కూడిన ఒక ముఠాను 'ఆవిష్కరించింది'. ఈ ముఠాకు నాయకుడు స్వెర్డ్ లోవ్ ఒబ్లాస్ట్ పార్టీ కమిటీ సెక్రటరీ, ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అయిన కాబకోవ్ అని ఆరోపించబడింది. కాబకోవ్ 1914 నుండి పార్టీ సభ్యుడిగా ఉన్నవాడు. ఆ కాలం నాటి విచారణ పత్రాలు,దాదాపు అన్ని క్రెయిస్ లు, ఒబ్లాస్ట్ లు

(రాష్ట్రాలు), రిపబ్లిక్కులలోనూ 'మితవాద ట్రాట్స్కీ యైట్, గూఢచార, విధ్వంసక సంస్థలూ, కేంద్రాలూ ఉన్నాయని' చెబుతాయి. మనకు తెలియని ఏదో కారణం వలన ఈ సంస్థల నాయకులుగా సాధారణంగా ఒబ్లాస్ట్ లేదా రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీ కమిటీల లేదా సెంట్రల్ కమిటీల ఫస్ట్ సెక్రటరీలు ఉంటారు.'

ఈ కాలానికి సంబంధించిన విచారణ పత్రాలను విడుదల చేయడానికి రష్యన్ ప్రభుత్వం తిరస్కరించినప్పటికీ కాబకోవ్ కు వ్యతిరేకంగా చాలా సాక్ష్యం ఉంది.

ఆర్థిక మాంద్య కాలంలో అమెరికన్ గనుల ఇంజినీర్ జాన్ డి. లిటిల్ పేజ్ ను యు.యస్.యస్.ఆర్ లో గనులను అభివృద్ధి చెయ్యడానికి రప్పించడం జరిగింది. అతను అమెరికాకు తిరిగి వెళ్ళిన తర్వాత రష్యాలో తను గడిపిన సంవత్సరాల గురించి ఒక పుస్తకం – *In Search of Soviet Gold* – రాశాడు (అతను అలాస్కాకు చెందిన వాడు) (*In Search of Soviet Gold* NY: Harcourt, Brace and Co., 1938 (1937). ఈ పుస్తకంలో లిటిల్ పేజ్ యురల్స్ గనులలో విధ్వంసక చర్యల గురించి రాశాడు. అతను ప్రత్యేకంగా కాబకోవ్ ను అనుమానించాడు. కాబకోవ్ తన నాయకత్వంలో చాలా విలువైన గనుల ప్రాంతాన్ని సవ్యంగా వినియోగించలేదని లిటిల్ పేజ్ ఆరోపించాడు. ఇలా జరగడంలో ఏదో కుట్ర ఉందని తను అనుమానించానని చెప్పాడు. పియాటకోవ్ విచారణ తర్వాత కాబకోవ్ అరెస్టవడం అతనికి ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే వాళ్ళిద్దరూ చాలా సన్నిహితంగా మెలిగేవారు. ఇటీవల జేమ్స్ హేరిస్, కాబకోవ్ కేసు చూసి, అందులోంచి కాబకోవ్ కు వ్యతిరేకంగా సాక్ష్యాన్ని ఉటంకించాడు. ఈ సాక్ష్యం నకిలీ అని అతను చెప్పలేదు.[75]

1937 మే 17–19 తేదీలలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో సభ్యులకు పంచబడిన ఒక తీర్మానం ద్వారా కాబకోవ్ ను కేంద్రకమిటీ నుండీ పార్టీ నుండీ తొలగించారు. ఈ తీర్మానం 1937 జూన్ 29న ఆమోదించబడినది. ఇదే సమయంలో యగోడాను తీవ్రంగా ప్రశ్నిస్తున్నందున, మితవాద కుట్రతో కాని, లేదా ఆ సమయంలో వెల్లడవుతున్న తుఖాచ్ వస్కీ సైనిక కుట్రతో కాని కాబకోవ్ కు ఏదో సంబంధం ఉందని ఇది సూచిస్తుంది.

కజకస్తాన్ కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ ఫస్ట్ సెక్రెటరీ ఎల్. ఐ. మిర్జోయన్, కాబకోవ్ మితవాద–ట్రాట్స్కీవాద రహస్య ముఠాకు నాయకుడని వెల్లడించాడు[76]. 1937 జూన్ లో కుట్ర విస్తృతి గురించి వివరిస్తూ కేంద్రకమిటీ ప్లీనంకు యఝోవ్ ఇచ్చిన నివేదికలో అతని పేరు ఉంది.[77]

1938 మార్చి నాటి బుఖారిన్ 'మాస్కో విచారణల' కేసులో ముద్దాయిలలో

ఒకరైన పి.టి. జుబరేవ్, యురల్సులో మితవాదుల కుట్రలో 1929 సంవత్సరం నుండీ కాబకోవ్ భాగస్వామిగా ఉన్న విషయం తనకు తెలుసునని చెప్పాడు. అప్పటి నుండి మితవాదుల కుట్రలో తాను కాబకోవ్ తో సన్నిహితంగా కలిసి పనిచేస్తున్నానని చెప్పాడు. బుఖారిన్ తో పాటు ప్రధాన ముద్దాయిలలో ఒకరైన రైకోవ్ కూడా మితవాదుల కుట్రలో కాబకోవ్ ఒక ముఖ్యమైన సభ్యుడని పేర్కొన్నాడు. రైకోవ్ ను గాని, ఈ కేసులోని మరి ఇతర ముద్దాయిలను గాని, చిత్రహింసలకు గురిచేసినట్లు సాక్ష్యమేమీ లేదు.

కాబకోవ్ తరువాత అతని స్థానంలో వచ్చిన స్వెర్డ్ లోవ్ ఒబ్కామ్ ఫస్ట్ సెక్రెటరీ ఎ. య. స్తోలియర్ సంతకంతో పాలిట్ బ్యూరోకు సమర్పించిన నోట్ లో యురల్సులోని విప్లవ ప్రతీఘాత శక్తుల సంస్థకు కాబకోవ్ నాయకుడని పేర్కొనబడింది. తరువాత స్వెర్డ్ లోవస్క్ లోని యన్.కె.వి.డి. మనిషి, డి. యం. డిమిట్రోవ్ తాను కూడా కుట్రలో భాగస్వామినని ఒప్పుకుంటూ, స్తోలియర్ కూడా కుట్రదారుడే అంటూ వేలెత్తి చూపాడు. కాని అతను 1937లో యురల్సు లో 'కాబకోవిస్చినా నిర్మూలన' గురించి కూడా మాట్లాడాడు. అంటే కాబకోవ్ మొదట బహిరంగమైనా తనూ, స్తోలియర్ లతో సహా ఇతర కుట్రదారులూ, మిగిలి ఉన్నారని చెప్పాడు. 'స్తోలియర్' నోటు మీద స్టాలిన్ వ్యాఖ్య, అతను (స్టాలిన్) ఈ వార్తలను స ృష్టించడం లేదనీ, ఈ వార్తల ద్వారా జరుగుతున్నది తెలుసుకుంటున్నాడని సూచిస్తుంది.[78]

కృశ్చేవ్ ఇంతకు ముందు 1936 విచారణల గురించి ప్రస్తావిస్తూ జినోవీవ్, కామినేవ్ ల వట్ల మరీ మొరటుగా వ్యవహరించారనీ, ఆ విచారణ అనుమానాస్పదమైనదనే సందేహం కలిగేలా మాట్లాడాడు. ఇక్కడ కూడా కాబకోవ్ 'పునరావాసాన్ని' ప్రకటించి, కృశ్చేవ్ 1938ల మాస్కో విచారణలు కూడా అనుమానాస్పదమైనవనే సందేహం కలిగేలా మాట్లాడాడు. కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో నిజం చెప్పలేదని స్పష్టమవుతోంది.

21-24 యస్. వి. కొసియర్, వి. ఐఎ. చుబార్, పి. పి. పొస్తిషేవ్, ఎ. వి. కొసరేవ్

కృశ్చేవ్:

'అమానుషంగా తప్పుడు కేసులు బనాయించిన కారణంగా, అన్నిరకాల నిందాపూరితమైన 'ఒప్పుకోళ్ళు' అంగీరించిన కారణంగా, తమకూ, ఇతరులకూ వ్యతిరేకంగా బలవంతంగా ఆరోపణలను రాబట్టే విధానం కారణంగా, అనేక వేలమంది నిజాయితీ పరులైన, అమాయకులైన

కమ్యూనిస్టులు బలైపోయారు. ప్రముఖ పార్టీ, ప్రభుత్వ కార్యకర్తలైన కొసియర్, చుబార్, పొస్తిషేవ్, కొసరేవ్ తదితరులకు వ్యతిరేకంగా ఈ పద్ధతిలోనే 'కేసులను' తయారు చెయ్యడం జరిగింది.'

(పొస్తిషేవ్ వివరాల కొరకు 3వ, 9వ అధ్యాయాలను చూడండి.)

యు.యస్.యస్.ఆర్. సుప్రీం కోర్టు కు చెందిన సైనిక కళాశాల అధ్యక్షుడు వి. వి. ఉల్ రిఖ్ 1939 మార్చి 16న స్టాలిన్ కు రాసిన లేఖలో కొసియర్, చుబార్, పొస్తిషేవ్, కొసరేవ్ ల పేర్లు అదే క్రమంలో ఉన్నాయి. ఈ లేఖను http://www.memo.ru/history/vkvs/images/ulrih-39.jpgలో చూడవచ్చు.

ఈ లేఖలో సంబంధిత భాగంలో ఈ క్రింది విధంగా ఉన్నది:

మిలటరీ కొలీజియం

ఆఫ్ ద సుప్రీం కోర్టు

ఆఫ్ ద యూనియన్ ఆఫ్ యు. యస్. యస్. ఆర్.

.....

మార్చి 15, 1939

నం. 001119...

ఆర్ ఇ: నం. 1-68 /112

అత్యంత రహస్యం.

కాపీ నం. 1

కేంద్ర కమిటీ ACP(ఎ),

కామ్రేడ్ జె.వి.స్టాలిన్ లకు

1939 ఫిబ్రవరి 21 – మార్చి 14 తేదీల మధ్య యు.యస్.యస్.ఆర్ సుప్రీం కోర్టుకు చెందిన సైనిక న్యాయస్థానం (మిలటరీ కొలీజియం) మాస్కోలో జరిపిన రహస్య విచారణలో 436 మందిపై అభియోగాలను వింది.

413 మందికి మరణశిక్ష విధించడమైనది. 1934 డిసెంబరు 1న జారీ చేసిన చట్టం ఆధారంగా ఈ శిక్షలను అమలు చెయ్యడం జరిగింది.

మిలటరీ న్యాయస్థానం కోర్టు సెషన్ లో ఈ దిగువ వ్యక్తులు తమ నేరాన్ని పూర్తిగా అంగీకరించారు: కొసియర్ .ఎస్. వి., చుబార్. వి. ఐఎ., పొస్తిషేవ్. పి.పి., కొసరేవ్. ఎ.వి. ....

ఉల్ రిఖ్ ఇచ్చిన నోటులో మిగిలిన భాగంలో చెప్పిన వివరణ ప్రకారం, ఇతర ముద్దాయిలు తామిచ్చిన ఒప్పుకోళ్ళను ఖండించారు. కాని "కేసులోని ఇతర సాక్ష్యాధారాల వలన వారి నేరాలు వెల్లడయ్యాయి". అంటే ఇతరులు చేసినట్లు,

కొసియర్, చుబార్, పొస్తిషేవ్, కొసరేవ్ లు తమ ఒప్పుకోళ్ళను వెనుకకు తీసుకోకపోవడం మాత్రమే కాదు, విచారణలో వాటిని తిరిగి ధృవీకరించారు.

కొసియర్, చుబార్

యఝోవ్ ను ప్రశ్నిస్తున్న సమయంలో, 1939 ఏప్రిల్ 26న యఝోవ్ తన వాంగ్మూలంలో జర్మన్ గూఢచార శాఖకు సమాచారాన్ని అందిస్తున్న అనేకమంది సోవియట్ ఉన్నతాధికారులలో – మామూలు భాషలో చెప్పాలంటే జర్మన్ గూఢచారులలో – ఇద్దరిగా చుబార్, కొసియర్ ల పేర్లను చెప్పాడు. జర్మన్ ఏజెంట్ నార్డెన్ కు అనేకమందితో సంబంధాలున్నాయని యఝోవ్ చెప్పాడు.[79]

కృశ్చేవ్ కోసం తయారుచేయబడిన పొస్తిషేవ్ పునరావాస సమాచార పత్రాల ప్రకారం, కొసియర్ మొదట పొస్తిషేవ్ ను ఇరికించి ఆ తర్వాత తన వాంగ్మూలాన్ని వెనుకకు తీసుకొన్నాడు. మరలా తన ఆరోపణలను పునరుద్ఘాటించాడు.[80] పొస్తిషేవ్ తన ఒప్పుకోలులో కొసియర్, యకీర్, చుబార్ తదితరులను ఇరికించాడు. (ibid, 218). ఏంటిపోవ్, కొసియర్, ప్రామ్నెక్, సుఖోమ్లిన్, పొస్తిషేవ్, బోల్దిరేవ్ తదితరులు, 'మితవాద, ట్రాట్స్కీవాద' కుట్రలో చుబార్ ను ఇరికించారు.[81]

ఫెలిక్స్ చుయేవ్ తో ఇంటర్వ్యూలో వయసు మళ్ళిన లాజర్ యమ్. కగనోవిచ్ తాను కొసియర్, చుబార్ లను రక్షించే ప్రయత్నం చేశాననీ, కాని తన నేరాన్ని ఆమోదిస్తూ చుబార్ స్వహస్తాలతో రాసి ఇచ్చిన సుదీర్ఘమైన పత్రాన్ని చూసిన తరువాత ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాననీ చెప్పాడు.[82] చుబార్ స్నేహితుడు ఏంటిపోవ్, చుబార్ పై నేరారోపణ చేస్తున్నప్పుడు తానక్కడే ఉన్నానని మాలటోవ్, చుయేవ్ తో చెప్పాడు. చుబార్ ఈ ఆరోపణను చాలా తీవ్రంగా వ్యతిరేకించాడు. ఏంటిపోవ్ పై ఆగ్రహంతో విరుచుకుపడ్డాడు. వారిద్దరూ మాలటోవ్ కు బాగా తెలిసినవారే.[83]

కృశ్చేవ్ కొరకు తయారు చేయబడిన పోస్పెలోవ్ నివేదిక ప్రకారం, 1938 మే 3వ తేదీన – అంటే యఝోవ్ యన్.కె.వి.డి. లో ఉన్నప్పుడు – కొసియర్ ను అరెస్టు చేశారు. ఏక బిగిని 14 గంటల కాలం చిత్రహింస చేస్తూ ప్రశ్నించారు (వివరాలేమీ ఇవ్వ లేదు). కొసియర్ ను 54మార్లు ప్రశ్నించారు కాని నాలుగు మార్లు ప్రశ్నించిన రికార్డులు మాత్రమే జాగ్రత్త చేశారు.[84] ఇదంతా యఝోవ్ కల్పనలా కనుపిస్తోంది.

కాని యఝోవ్ ను పదవి నుంచి తొలగించిన మూడు నెలల తరువాత 1939 ఫిబ్రవరి 26న కొసియర్ కు శిక్ష విధించబడినది. ఈ సమయానికి కేసులన్నింటినీ సమీక్షించడం జరుగుతోంది. యఝోవ్, అతని మనుషులూ

అమాయకులను చిత్రహింసలకు గురి చేశారనే విషయాన్ని చాలా కాలం క్రిందటే గుర్తించడం జరిగింది.

విచారణలో ఇతరులు తమ నేరాన్ని ఆమోదించనప్పటికీ, కొసియర్, చుబార్ లు తమ నేరాన్ని ఆమోదించారని పైన పేర్కొన్న ఉల్ రీఖ్ లేఖద్వారా మనకు తెలుసు. పోస్పెలోవ్ నివేదికలో కాని, పునరావాస సమాచారంలో కాని ఈ విచారణల వివరాలేవీ విడుదల చెయ్యలేదు. కృశ్చేవ్ కాలంనాటి విచారణల వివరాలు, హేతుబద్ధ అధ్యయనం కాక శిక్షకు గురైన వారందరూ అమాయకులని నిరూపించే ఉద్దేశంతో రాసిన తప్పుడు రాతలని మరొక మారు స్పష్టమౌతున్నది.

1938 అక్టోబరు విచారణలలో ప్రశ్నించినప్పుడు, స్వెర్డ్ లోవస్కి యన్.కె.వి.డి. మాజీ అధిపతి డిమిట్రోవ్ ఒప్పుకోళ్ళ వ్రాత ప్రతుల నకలులో, 'యుక్రెయిన్ లో అత్యంత రహస్య మితవాద తిరుగుబాటుదారులలో ఒకడైన కొసియర్ నాయకత్వంలో 'విప్లవ ప్రతీఘాత రహస్య ముఠా' గురించి చెప్పినట్లు ఉంది.[85]

మరికొంత సమాచారం లేకపోయినా యఝోవ్ ఒప్పుకోలు, చుబార్, కొసియర్ లు మితవాద రహస్య సంస్థలో పాల్గొన్న నేరం చేశారని స్పష్టంగా తెలియజేస్తున్నది. అదికూడా లేకున్నా, కొసియర్ కు వ్యతిరేకంగా చాలా సాక్ష్యమున్నదనేది స్పష్టం. ఆ సాక్ష్యాన్ని కృశ్చేవ్ విడుదల చెయ్యలేదు. అప్పటి నుండి ఇప్పటివరకూ అది బహిరంగం కానేలేదు.

కొసరేవ్

కొసరేవ్ కు వ్యతిరేకంగా పెట్టిన కేసు సృష్టించబడినదని పునరావాస వివరాలు నిర్ధారించాయని కృశ్చేవ్ చెప్పినది నిజం కాదు.

ప్రచురించబడిన పునరావాస పత్రాలలో కొసరేవ్ ను గురించి సమాచారం చాలా కొద్దిగా ఉంది. (*Rehabilitatsiia Kak Eto Bylo* 1, 79-80; 166-8; 219; in future RKEB1). 1954 నాటి పునరావాస నివేదిక, నేరాన్ని ఆమోదిస్తూ వాంగ్మూలం ఇవ్వమని బెరియా కొసరేవ్ ను చిత్రహింసలకు గురిచేశాడని చెబుతున్నప్పటికీ (167), కొసరేవ్ తన నేరాన్ని ఒప్పుకున్నాడు. ఆ ఒప్పుకోలు నుండి చిన్న భాగాలు ప్రచురించబడినాయి. విచారణలు, అతన్ని ప్రశ్నించడం మొదలైన వివరాలు ఉన్న అతని కేసు ఫైలును ఎప్పుడూ పరిశోధకులకు ఇవ్వలేదు.

ఉల్ రీఖ్ 1939 మార్చి 16న రాసిన లేఖలో, విచారణ సందర్భంగా తమ నేరాలను ఆమోదించినట్లు ధృవీకరించిన నిందితులలో కొసరేవ్ ఒకడని పేర్కొన్నాడు. (పైన చూడండి). కొసరేవ్ పై పొస్తిషేవ్ నేరారోపణ చేసిన విషయం కూడా మనకు తెలుసు.

పునరావాస నివేదిక ప్రకారం, బెరియా జార్జియా పార్టీ ఫస్ట్ సెక్రెటరీగా ఉన్నప్పుడు కొసరేవ్ కూ అతనికీ పడేది కాదు. తన నేరాన్ని ఆమోదించేలా కొసరేవ్ ను చిత్రహింస చేశారనీ, బహుశా తప్పుడు కేసులో కూడా ఇరికించారనీ ఆ నివేదికలో చెప్పారు. పునరావాస నివేదిక ప్రకారం, తన నేరాన్ని ఆమోదిస్తే తాను రక్షించబడతానని భావించేలా చేసి కొసరేవ్ ను వంచించారు. విచారణ సమయంలో కొట్టి నేరామోద పత్రాలు తీసుకున్నారని చెప్పి కోర్టులో తమ నేరామోదాన్ని వాపసు తీసుకున్న ఉదాహరణలు మనకు తెలుసు. కాని తనను తాను రక్షించుకొనడానికి కోర్టులో మరణ శిక్ష పడే నేరాన్ని ఎవరైనా ఎందుకు అంగీకరిస్తారో ఊహించడం కష్టం!

ప్రతి విషయానికీ బెరియాను నిందించాలనే ఆతృత కొసరేవ్ పై ఇచ్చిన పునరావాస నివేదికలలో కనుపిస్తున్నది. 1953 డిసెంబరు లో బెరియా తదితరులు కోర్టులో విచారణను ఎదుర్కొంటున్నారని భావిస్తున్న సమయంలో, కొసరేవ్ వితంతువు తన ఉత్తరంలో ఇలాగే బెరియాను నిందించింది, (RKEB 1, 79–60). బెరియా యన్.కె.వి.డి. అధిపతిగా ఉన్న కాలంలో అరెష్టు చెయ్యబడిన, శిక్షించబడిన వారందరూ వాస్తవానికి తప్పుడు కేసులలో ఇరికించబడిన వారే అని కృశ్చేవ్ వెనువెంటనే ప్రకటించాడు.

యఝోవ్ ను పదవి నుండి తొలగించిన తర్వాత 1937 నవంబరు 29న కొసరేవ్ అరెస్టయ్యాడు. యఝోవ్ భార్య ఆధ్వర్యాన నడుస్తున్న ఒక కామ్సోమాల్ వార్తాపత్రిక సంపాదకుడిగా ఉన్న కారణంగా యఝోవ్ తో అతనికి కొంత పరిచయం ఉంది. జాన్సెన్, పెట్రోవ్ లు అతనికి యఝోవ్ తో ఏదో విధమైన సంబంధం ఉందని ఊహించారు కాని ఇలా సంబంధం ఉండక పోవచ్చునని కూడా వారు హెచ్చరించారు.

కాని ఇటీవలనే ప్రచురింపబడిన (ఫిబ్రవరి 2006) విచారణ పత్రాలలో, యఝోవ్ మేనల్లుడు, తోటి కుట్రదారుడు, యఝోవ్, యఝోవ్ భార్యల నైతిక పతనాన్ని చూసిన వాడు అయిన ఎ. యన్. బాబులిన్, తర్వాత యఝోవ్ తో పాటు విచారించబడి మరణశిక్షకు గురయిన పియాటకోవ్, యురిట్స్కి, మైఖేల్ కోల్ స్తోవ్, గిల్కినా, యగోడా, ఫ్రినోవస్కీ, మిరొనోవ్, అగ్రనోవ్ తదితర యన్.కె.వి.డి. అధికారులతో పాటు కొసరేవ్ కూడా యఝోవ్ ఇంటికి తరచు వచ్చేవాడని పేర్కొన్నాడు. ఒక అమాయకుడైన కావ్సోమాల్ నాయకుడు అటువంటి ముఠాలో ఉండడం ఒక వింతే. ఇటీవలనే ప్రచురించబడిన యఝోవ్ విచారణ పత్రాలలో, బాబులిన్ తరచుగా వచ్చే అతిధిలుగా పేర్కొన్న కోల్ స్తోవ్, గిల్కినాలు, యఝోవ్

భార్య యవ్ జీనియాతో సహా ఇంగ్లీషు గూఢచారులని తనే (యఝోవ్) స్వయంగా వెల్లడించాడని ఉంది.

కామ్సోమోల్ కార్యకర్తలను అక్రమంగా అణచివేసినందుకు కొసరేవ్ ను కామ్సోమాల్ అధిపతిగా అతని పదవినుండి తొలగించి అరెష్టు చేశారని వాడిమ్ రోగొవిన్ రాశాడు. కొసరేవ్ మీద చేసిన ఆరోపణలు తప్పు అంటూ పత్రికలలో చాలా వ్యాసాలు వచ్చాయి. వీటిలో కొన్ని కొసరేవ్ కుటుంబ సభ్యులు రాసినవి. కొసరేవ్ తన పట్ల తప్పుగా వ్యవహరించాడని కామ్సోమాల్ కార్యకర్త ఓల్గా పి. మిష్కోవా ఒక తప్పుడు ఆరోపణ చేసిందని ఈ వ్యాసాలు చెప్పాయి.[86]

గెలాడ్జే తన స్మృతులలో దీని గురించి ప్రస్తావించాడు కనుక, తప్పెవరిదయినప్పటికీ, ఈ కారణం వలన కొసరేవ్ ను అరెష్టు చేసినట్లు కనుపించదు. 1954 నాటి పునరావాస నివేదిక దీని గురించి ప్రస్తావించనే లేదు. బెరియాకు వ్యతిరేకంగా కొసరేవ్ మాట్లాడాడనీ, ఆ కారణంగా బెరియాకు వ్యక్తిగతంగా కొసరేవ్ అంటే ద్వేషం ఉండి అరెస్టు చేశాడనీ ఈ నివేదిక చెప్పింది.

1953 జూన్ లో బెరియాను అరెష్టు చేసిన తర్వాత, మిగతా సి.పి.యస్.యు నాయకుల ప్రోత్సాహంతో కృశ్చేవ్ బెరియాను అన్ని విధాలా రాక్షసునిగా చిత్రించడం ప్రారంభించాడు. అణచివేతకు గురైనవారికి వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాలను సీరియస్ గా అధ్యయనం చెయ్యకుండా, రాజకీయ కారణాలవలన పునరావాస నివేదికలలో తప్పుడు సాక్ష్యాలను సృష్టించారనడానికి కొసరేవ్ అరెష్టుకు నిజమైన కారణాలను చెప్పకపోవడం మరొక నిదర్శనం.

కొసరేవ్ కు సంబంధించి నీలివార్తలు, కథల మీద ఆధారపడిన సమాచారం తప్ప, తగినంత నమ్మదగిన సమాచారం మన దగ్గర లేదు. కొసరేవ్ కు యఝోవ్ తోనూ, అతని భార్యతోనూ, యఝోవ్ సహచరులతోనూ అనుమానాస్పద సంబంధం ఉందనడం కంటే ఎక్కువ సమాచారం లేదు. యఝోవ్ యన్.కె.వి.డి. కేంద్రంగా ఉన్న మితవాద కుట్రలో వీరందరూ భాగస్వాములు అనిపిస్తుంది.

కొసరేవ్ ను చిత్రహింసలకు గురి చేశారని అతని పునరావాస నివేదికలు ఆరోపిస్తున్నాయి. (RKEB 1, 79–80; 166–8; 219). తన కుట్రల గురించి జరుగుతున్న విచారణల దారిని మళ్లించడానికి యఝోవ్, నిందితులనూ, తన స్నేహితులలో కొంతమందితో సహా అమాయకులనూ, చిత్రహింసల పాలు చేశాడని ఖ్రినొవస్కీ చెబుతున్నందున కొసరేవ్ ను కూడా అతను చిత్రహింసలకు గురి చేసి ఉండవచ్చు. (పైన 16 లో యఝోవ్ గురించి చూడండి).

స్టాలిన్ కాని, లేదా బెరియా కాని కొసరేవ్ ను కేసులో ఇరికించారనడానికి మనదగ్గర ఆధారాలేమీ లేవు. స్టాలిన్ గురించి చెప్పే కథలలో కూడా స్టాలిన్ తేలిగ్గా అంతా నమ్ముతాడనే ఆరోపణ కనిపిస్తుంది. కృశ్చేవ్, పునరావాస కమిషన్ లు, ఇతరుల విషయంలో మాదిరిగానే, కొసరేవ్ విషయంలో కూడా చాలా సమాచారాన్ని కప్పి పుచ్చారని మనకు తెలుసు.

కొసరేవ్ విషయంలో, అతని నాశనానికి దారి తీసినట్లు కనపడుతున్న అతనికీ, యఝోవ్ కూ మధ్య ఉన్న సంబంధాన్ని దాచిపెట్టారు. కృశ్చేవ్ యుగం నాటి పునరావాస సమాచారంలో వీటి గురించి కనీస ప్రస్తావన కూడా లేదు. మనం ఎంతో జాగ్రత్తగా రాగల అభిప్రాయం ఏమిటంటే, సత్యానికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా, కొసరేవ్ నేరస్తుడా లేక నిరపరాధా అనే విషయం మీద ఎటువంటి గాఢమైన అధ్యయనం చెయ్యకుండానే, అతనిని నిరపరాధి అని కృశ్చేవ్ ప్రకటించాడు అని.

1930లలో ఒక కామ్సోమోల్ ప్రముఖుడయిన అకాకీ గెలాడ్జే, అనంతర కాలంలో జార్జియా ఫస్ట్ సెక్రెటరీ గా పని చేశాడు. కొసరేవ్ కామ్సోమోల్ అధిపతిగా ఉన్నప్పుడు అతను కొసరేవ్ ను అభిమానించి గౌరవించేవాడు. 1960లలో అతను తన జ్ఞాపకాలను రాశాడు. అవి ఇటీవలనే ప్రచురించబడ్డాయి. ఆ జ్ఞాపకాల ప్రకారం గెలాడ్జే 1947లొ కొసరేవ్ విషయం స్టాలిన్ తో చర్చించాడు. (పేజీ 165). స్టాలిన్ అతను చెప్పినదంతా విని, ఆ తరువాత కొసరేవ్ నేరం గురించి ఝుడ్నోవ్, ఆంద్రీవ్ లు జాగ్రత్తగా పరిశీలించారని ఓపికగా వివరించాడు.[87]

ఈ కథనం మన ఇతర మూలాల నుంచి తెలుసుకున్న దానికి అనుగుణంగా ఉంది. అంటే ప్రముఖ పార్టీ సభ్యులకు వ్యతిరేకంగా యన్.కె.వి.డి ఆరోపణలనూ, అరెస్టులనూ పరిశీలించే బాధ్యత ఈ పాలిట్ బ్యూరో సభ్యులకూ తదితరులకూ అప్పగించబడింది అని మనం తెలుసుకున్న దానికి అనుగుణంగానే ఉంది.[88] కొసరేవ్ పూర్తిగా అమాయకుడనీ, వ్యక్తిగత కారణాలతో బెరియా అతనిని ఈ కేసులలో ఇరికించాడనీ, లేదా చిన్నచిన్న తప్పులు ఏవో చేశాడనీ నమ్ముతున్న గెలాడ్జే, తను ఈ నివేదికలు చదివాననీ, తానే కాకుండా ష్కిరియటోవ్ అనే వ్యక్తి కూడా ఈ నివేదికలను చదివాడనీ, ఆ నివేదికలో ఝుడ్నోవ్, ఆంద్రీలు చెప్పినదాన్ని అనుమానించడం అసాధ్యమని గ్రహించామని తరువాత స్టాలిన్ తో చెప్పాడు.

గెలాడ్జే కథనం గమనించదగ్గది. ఎందుకంటే కొసరేవ్ నేరస్తుడని అతను నమ్మలేకపోయాడు. ఈ అపనమ్మకం ఎంతగా ఉందంటే అతను మర్యాదపూర్వకంగా అయినా స్టాలిన్ దగ్గర ఈ ప్రశ్న లేవనెత్తాడు. స్టాలిన్ ప్రశాంతంగా, కొసరేవ్ నేరస్తుడు

అని విచారణ పై ఆధారపడిన తన నమ్మకాన్ని పునరుద్ఘాటించాడు. గెలాడ్జే చెప్పినదాని ప్రకారం, స్టాలిన్ ప్రతి ఒక్కరూ తప్పులు చేశారనీ, 1937లో చాలా తప్పులు జరిగాయనీ చెప్పాడు. కాని కొసరేవ్ కేసు విషయంలో తప్పు జరిగిందని స్టాలిన్ భావించలేదు.

కొసరేవ్ ను పదవి నుండి తొలగింపు, అరెష్టు, నేర విచారణ, కోర్టు విచారణలకు సంబంధించిన పత్రాలను రష్యన్ ప్రభుత్వం ఇప్పటికీ రహస్యంగానే ఉంచింది. 1938 నవంబరు 19–22లలో మాస్కోలో జరిగిన కామ్సోమోల్ కేంద్రకమిటీ 7వ ప్లీనంలో కొసరేవ్ ను విమర్శించి, కామ్సోమోల్ నాయకత్వాన్నుండి తొలగించడం జరిగింది. ఈ ప్లీనం వివరాల రాత ప్రతుల నకలు ఉంది, ఈ ప్లీనంలో మాట్లాడిన జార్జి యం. పోపోవ్ జీవిత చరిత్ర ఇటీవల ప్రచురింపబడింది. అందులో దీన్ని గురించి ఉటంకింపు ఉంది. అందుచేత కృశ్చేవ్ కాలంలో ఇది ఉంది కాని కృశ్చేవ్ ఎన్నడూ దాని గురించి ప్రస్తావించలేదు.[89]

25. జాబితాలు

కృశ్చేవ్:

'సైనిక న్యాయస్థాన పరిధిలో కేసులు ఉన్న వ్యక్తుల జాబితాలను యన్.కె.వి.డి తయారుచేసి, వారికి వెయ్యవలసిన శిక్షలను ముందే నిర్ణయించే దుర్మార్గమైన విధానాన్ని ఆమోదించడం జరిగింది. ప్రతిపాదించిన శిక్షల అమలుకు ఆమోదానికి యఝోవ్ వ్యక్తిగతంగా ఈ జాబితాలను స్టాలిన్ కు పంపేవాడు. 1937– 38లలో పార్టీ, సోవియట్, కామ్సోమోల్, సైనిక,ఆర్థిక రంగాలలో పనిచేసే వారి అనేక వేల పేర్లున్న 383 జాబితాలను స్టాలిన్ కు పంపారు. స్టాలిన్ వాటిని ఆమోదించాడు.'

జాబితాలు ఉన్నాయి. వాటిని సవరించి మొదట సి.డి.లు గానూ ఇప్పుడు అంతర్జాలంలోనూ[90] 'స్టాలినిష్టు కాల్చివేత జాబితాల' పేర ప్రచురించారు. కాని ఇది ఒక అంతరార్థం గల, వాస్తవాన్ని వక్రీకరించే పేరు. ఈ జాబితాలు 'కాల్చివేతకు' ఆమోదించబడిన వ్యక్తుల జాబితాలు కావు.

కృశ్చేవ్ చేసినట్లే, జాబితాలను సవరించిన స్టాలిన్ వ్యతిరేకులు కూడా ఈ జాబితాలను ముందస్తుగా శిక్షలను తయారుచేసిన జాబితాలని అంటున్నారు. కాని వారి స్వంత పరిశోధనలే ఈ వాదనను ఖండిస్తున్నాయి. ఈ జాబితాలు, వ్యక్తులు దోషులుగా నిర్ధారించబడితే, ప్రాసిక్యూషన్ వేసే శిక్షలను తెలియజేస్తాయి. అంటే ప్రాసిక్యూషన్ వారు కోర్టులను అమలు జరపమని కోరే శిక్షలు. వాస్తవానికి ఈ జాబితాలు స్టాలిన్ కు (మరి ఇతర పాలిట్ బ్యూరో లేదా కార్యదర్శి వర్గ సభ్యులకు)

'సమీక్ష కొరకు' పంపబడినవి. 'సమీక్ష (rassmotrenie)' అన్న పదాన్ని ఈ జాబితాల పరిచయంలో చాలా మార్లు వాడారు.

(http://www.memo.ru/history/vkvs/images/intro1 .htm)

శిక్ష పడని, లేదా నేర తీవ్రత అంతగా లేని నేరాలకు శిక్షపడి, ఆ కారణంగా కాల్చివేయబడని వ్యక్తుల ఉదాహరణలను అనేకం మన ఇవ్వవచ్చు. కృశ్చేవ్ తన ప్రసంగంలో ప్రస్తావించిన ఎ.వి. స్నెగోవ్ పేరు జాబితాలలో కనీసం రెండుమార్లు ఉన్నది.

- At http://stalin.memo.ru/spiski/pgl3026.htm No. 383;
- At http://stalin.memo.ru/spiski/pg05245.htm No. 133.

ఈ రెండో జాబితాలో, స్నెగోవ్ పేరు కేటగిరీ 1 లో ఉంది – అంటే శిక్ష పడితే గరిష్ట శిక్ష, మరణ శిక్ష పడుతుంది. అతనికి వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యం సంక్షిప్తంగా ఇవ్వబడింది. ఈ సంక్షిప్త సాక్ష్యంలో స్నెగోవ్ కు వ్యతిరేకంగా చాలా ఎక్కువగానే ఉన్నట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ స్నెగోవ్ కు మరణ శిక్ష విధించలేదు. అందుకు బదులుగా దీర్ఘ కాలం లేబర్ క్యాంపు శిక్ష విధించారు.

ఈ జాబితాల సంపాదకులు చెప్పినదాని ప్రకారం, ఈ జాబితాలలో పేర్లు ఉన్న చాలా మందిని వాస్తవానికి కాల్చి చంపలేదు. కొందరిని విడుదల కూడా చేశారు.

ఉదాహరణకు 'క్యుబిషేవ్ ఒబ్లాస్ట్' జాబితా మీద 1938 సెప్టెంబరు 29న సంతకం చెయ్యబడింది. ఈ జాబితా పాక్షిక అధ్యయనం, జాబితాలోని ఒక్కరికి కూడా వి.కె.వి.ఎస్ (సుప్రీం కోర్టు యొక్క సైనిక న్యాయస్థానం) శిక్ష విధించ లేదని తెలియజేస్తుంది. గణనీయమైన కేసులను మొత్తంగా కొట్టివేశారు.

- http://www.memo.ru/history/vkvs/images/intro1.htm

అంటే స్టాలిన్ ప్రతీ వ్యక్తినీ శిక్షించలేదనీ, తనకు సందేహం ఉన్న సందర్భాలలో సమీక్షిస్తున్నాడనీ కృశ్చేవ్ కు తెలుసు. కృశ్చేవ్ కు ఇది తెలుసు అన్న సంగతి మనం ఖచ్చితంగా చెప్పగలం. ఎందుకంటే ఆంతరంగిక వ్యవహారాల (MVD) మంత్రి ఎస్. ఎన్. కుర్గోవ్ 1954 ఫిబ్రవరి 3న కృశ్చేవ్ కు పంపిన నోట్ ఇప్పటికీ నాశనం చెయ్యబడకుండా ఉంది. ఈ నోట్ ముందస్తుగా నిర్ణయించిన శిక్షల గురించి ఎక్కడా చెప్పలేదు, కాని నిజాన్ని వెల్లడిస్తున్నది:

> ఈ జాబితాలను 1937, 1938లలో యు.ఎస్.ఎస్.ఆర్ కు చెందిన యన్.కె.వి.డి సంకలనం చేసి ఆల్ కమ్యూనిష్ట పార్టీ బోల్షివిక్ కేంద్ర కమిటీకి **సమీక్ష కొరకు** నివేదించింది. (వక్కాణింపు – గ్రోవర్ ఫర్).[91]

ప్రాసిక్యూటర్ కేవలం సాక్ష్యాధారాలతో మాత్రమే కాక, దోషులని నిర్ధారణ అయినప్పుడు విధించవలసిన శిక్షల గురించి న్యాయమూర్తులకు సిఫారసులతో వెళ్ళాడు.

పార్టీయేతర వ్యక్తుల పేర్లు కాక, పార్టీ సభ్యుల పేర్లను మాత్రమే సమీక్షకు పంపినట్లు కనపడుతున్నది. కుగ్లోవ్ నోట్ కపటంగా, జాబితాలపై సంతకం చేసినది "అందరు పాలిట్ బ్యూరో సభ్యులు కాక స్టాలిన్ తో సన్నిహితంగా ఉన్న పాలిట్ బ్యూరో సభ్యులు మాత్రమే" అని పేర్కొంది.[92] కాని ఆ జాబితాలను పాలిట్ బ్యూరోకు కాక పార్టీ సెక్రటేరియట్ సభ్యులకు సమర్పించడం జరిగిందని సాక్ష్యాధారాలు సూచిస్తున్నాయి. యఝోవ్ పాలిట్ బ్యూరో సభ్యుడు కాదు, కేంద్ర కమిటీ సభ్యుడు. అతను 'కేంద్ర కమిటీ కార్యదర్శిగా' సంతకం చేశాడని సంపాదకులు కూడా పేర్కొన్నారు.[93]

ఈ జాబితాల్లో చేర్చడానికి వ్యక్తులను ఎంచుకోవడంలోనూ, ఆ వ్యక్తులకు ఏ విధమైన శిక్షలు వెయ్యాలో ప్రతిపాదించడంలోనూ స్టాలిన్ కాక తానే స్వయంగా ప్రముఖ పాత్ర వహించిన వాస్తవాన్ని కృశ్చేవ్ దాచిపెట్టాడు. జాబితాలను యన్.కె.వి.డి తయారుచేసినట్లు కృశ్చేవ్ పేర్కొన్నాడు. కాని యన్.కె.వి.డి పార్టీనాయకత్వంతో కలిసే ఈ పనిచేసిందనే విషయాన్నీ, ఈ జాబితాలలోని పేర్లలో చాలా పెద్ద భాగం – బహుశా యు.యస్ ఎస్.ఆర్ లో ఏ ఇతర ప్రాంతం కన్నా కృశ్చేవ్ స్వయంగా అధికారం చెలాయిస్తున్న ప్రాంతాల నుండే వచ్చిందనే వాస్తవాన్ని కృశ్చేవ్ వెల్లడించలేదు.

1938 జనవరి వరకూ కృశ్చేవ్ మాస్కో, మాస్కో ఒబ్లాస్ట్ (రాష్ట్రం)లలో ఫస్ట్ సెక్రటరీ పదవిలో ఉన్నాడు. ఆ తర్వాత అతను యుక్రెయిన్ ఫస్ట్ సెక్రటరీ అయ్యాడు. 8500 మంది ప్రజలను కాల్చి వేయడానికి అనుమతి కోరుతూ కృశ్చేవ్ 1937 జులై 10న స్టాలిన్ కు లేఖ రాశాడు (4వ అధ్యాయంలో చూడండి). మాస్కోనుండి మొదటి 'కాల్చివేతల జాబితా' అందినది కూడా ఆ తేదీనే.[94]

జాబితాలలోని ఈ పేర్లను ఎంపిక చెయ్యడానికి బాధ్యత వహించిన ట్రయోకాలో, మాస్కో యన్.కె.వి.డి డైరెక్టరేట్ ప్రధానాధికారి యస్.యఫ్. రెడెన్స్, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ కె. ఐ. మస్లోవ్ లతో పాటు తను కూడా ఉన్నానని అదే లేఖలో కృశ్చేవ్ ధృవీకరించాడు.(అవసరమైనప్పుడు తన స్థానంలో రెండో సెక్రటరీ ఎ. ఎ. వోల్కోవ్ పని చేశాడని కృశ్చేవ్ అంగీకరించాడు).

వోల్కోవ్ మాస్కో ప్రాంత ఎ.యు.సి.పి(బి) రెండో సెక్రటరీగా 1937 ఆగష్టు ప్రారంభం వరకు మాత్రమే పనిచేశాడు. తర్వాత అతను బైలో రష్యా కు ఫస్ట్ సెక్రటరీగా వెళ్ళాడు. ఆ తర్వాత అతను ఇంకెంతమాత్రం కృశ్చేవ్ క్రింది అధికారిగా లేడు. ఇదే

అతని జీవితాన్ని కాపాడి ఉండవచ్చు.[95] మస్లోవ్, మాస్కో రాష్ట్ర ప్రాసిక్యూటర్ గా 1937 నవంబరు వరకూ ఉన్నాడు. ప్రతీఘాత విప్లవ విధ్వంసక చర్యలకు పాల్పడిన నేరానికి అతను 1938లో అరెస్టయి, 1939 మార్చిలో కాల్చి వేయబడ్డాడు.[96] మస్లోవ్ స్థానంలో మొదట వచ్చిన కె. ఐ. మమనోవ్ కు కూడా అదే గతి పట్టింది. మస్లోవ్ ను కాల్చివేసిన రోజునే అతను కూడా కాల్చివేయబడ్డాడు.[97] రెడెన్స్ కూడా శిక్షనుండి తప్పించుకోలేక పోయాడు. అతను 1938 నవంబరు లో 'పోలిష్ గూఢచార ముఠా' సభ్యుడిగా అరెష్టయ్యాడు. విచారణ తర్వాత శిక్షకు గురై 1940 జనవరి 21న కాల్చి వేయబడ్డాడు. జాన్సెన్ – పెట్రోవ్ లు, రెడెన్స్ "యఝోవ్" మనుషులలో ఒకడని పేర్కొన్నారు.[98] 'థా' (thaw) సంవత్సరాలలో, కృశ్చేవ్ పట్టుబట్టడంతో రెడెన్స్ కు పునరావాసం కల్పించబడింది. కాని 1988లో, పెద్ద ఎత్తున పునరావాసాల కెరటం విరుచుకుపడ్డ సమయంలో,[99] మొరటుగా చట్టాన్ని ఉల్లంఘించి రెడెన్స్ కు కల్పించిన పునరావాసాన్ని రద్దుచేసారు.

మరొక మాటలో చెప్పాలంటే, వోల్కోవ్ తప్ప మాస్కోలోనూ, మాస్కో రాష్ట్రంలోనూ అణచివేతలలో పాల్గొన్న కృశ్చేవ్ సహచరులందరినీ తీవ్రంగా శిక్షించడం జరిగింది. అటువంటి శిక్షనుండి కృశ్చేవ్ ఎలా తప్పించుకోగలిగాడు? ఈ ప్రశ్నకు జవాబు మీద ముసుగును ఇంకా తొలగించవలసే ఉంది. ఆఖరి అధ్యాయంలో, కృశ్చేవ్ తరువాత మాస్కో పార్టీ నాయకునిగా వచ్చిన ఎ.ఎస్. షెర్బకోవ్ గురించిన కొన్ని ఆసక్తికరమైన వాస్తవాలను మనం పరిశీలిద్దాం. ఈ ప్రశ్నకు సమాధానం వెతకడంలో ఈ వాస్తవాలు ఉపయోగపడతాయేమో చూద్దాం.

26. 1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనం తీర్మానాలు

కృశ్చేవ్:

'1938 లో జరిగిన అఖిల యూనియన్ కమ్యూనిష్టు పార్టీ (బోల్షివిక్) కేంద్రకమిటీ ప్లీనంలో చేసిన తీర్మానాలు పార్టీ సంస్థలను కొంత మేరకు మెరుగు పరిచాయి. కాని 1938లో కూడా అణచివేత విస్తారంగానే ఉంది.'

స్టాలిన్ ప్రోత్సాహంతో అణచివేత జరిగిందని ఇక్కడ కృశ్చేవ్ సూచించాడు. మరికొంత ముందుకు వెళ్ళిన తర్వాత ఆ విషయాన్ని ప్రకటించాడు. ఈ అణచివేతను ప్రోత్సహించినది యఝోవ్, కృశ్చేవ్ తో పాటు అనేక మంది ఫస్ట్ సెక్రటరీలనీ, ప్రముఖ అణచివేతదారులలో కృశ్చేవ్ ఒకడనీ, సాక్ష్యాధారాలు బలంగా సూచిస్తున్నాయి. స్టాలిన్, మితవాద కుట్రలలో లేని పార్టీ కేంద్ర నాయకులూ, ఈ అణచివేతలను

పరిమితం చెయ్యాలని భావించారు. చిట్టచివరన, తప్పుడు కేసులు సృష్టించి అమాయకులను చంపడమో లేక శిక్షించడమో చేశారని నిరూపణ అయిన వారిని తీవ్రంగా శిక్షించారు.

గెట్టి, నుమోవ్ లు ఈ 1938 జనవరి ప్లీనం గురించి సుదీర్ఘ అధ్యయనం చేశారు.[100] స్టాలిన్, కేంద్ర పార్టీ నాయకత్వమూ, బాధ్యతారహితమైన అణచివేతల గురించి చాలా ఆందోళన చెందారని వారి కథనం స్పష్టం చేస్తోంది. అటువంటి కారణాల వలననే ఈ ప్లీనంలోనే పొస్తిషేవ్ ను తొలగించారు. సాధారణంగా స్టాలిన్, ఫస్ట్ సెక్రటరీలనూ, యన్.కె.వి.డి. నూ, అణచివేతలనూ అదుపులో ఉంచడానికి ప్రయత్నం చేశాడని తర్ స్టన్(Thurston) చేసిన చర్చ ధృవపరుస్తోంది.[101]

స్పష్టంగా స్టాలిన్ భావాలనే ప్రతిధ్వనిస్తూ, 1938 కేంద్ర కమిటీ ప్లీనంలో మాలెంకోవ్ తన నివేదికలో, చాలా అధిక సంఖ్యలో, ఇష్టంవచ్చిన రీతిలో, బహిష్కరణలు జరిగాయని చెప్పాడు. ప్రస్తుతం మనకు సంబంధించినంతవరకూ, పొస్తిషేవ్ ఒక్కడినీ అతిపెద్ద నేరస్తుడిగా కేంద్ర కమిటీ గుర్తించడం చాలా ముఖ్యమైన విషయం. 1938 జనవరి 9 నాటి తీర్మానం పొస్తిషేవ్ ను ప్రత్యేకంగా నిందించింది, మందలించింది, క్యుబిషేవ్ ఒబ్కాం (నగర కమిటీ)ఫస్ట్ సెక్రటరీ పదవి నుండి తొలగించింది.

1938 నుండి 1953 వరకూ కేంద్ర కమిటీలో వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారి (ప్రజా కమిస్సార్ లేదా వ్యవసాయ శాఖ ఫస్ట్ డిప్యూటీ మినిష్టరు)గా ఎ.ఐ. బెనెడిక్టోవ్ ఉన్నాడు. అతను తరచు పాలిట్ బ్యూరో సమావేశాలకు హాజరవుతుండేవాడు. అతని కథనం ప్రకారం స్టాలిన్, ఈ ప్లీనంలో అణచివేతల క్రమంలో జరిగిన చట్టవిరుద్ధ చర్యలను సరిదిద్దడం ప్రారంభించాడు. కృశ్చేవ్ వక్రీకరణల గురించి లెవ్ బలైయాన్ చేసిన అధ్యయనం అసంపూర్తిగానే ఉన్నప్పటికీ చాలా ఉపయోకరమైనది. అతని అధ్యయనం మరికొన్ని వివరాలను తెలియజేస్తుంది.

ఎ.ఐ. యుస్పెన్స్కి 1938 జనవరి నుండి యుక్రెయిన్ లో కృశ్చేవ్ యొక్క యన్.కె.వి.డి అధికారిగా ఉన్నాడు. యఝోవ్ హెచ్చరించడంతో యుస్పెన్ స్కీ నీపర్ నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఒక లేఖ రాసి, 1938 నవంబరు 14న అరెష్టు కాకుండా తప్పించుకొని పారిపోయాడు. చిట్టచివరకు యుస్పెన్ స్కీ ని వెతికి పట్టుకుని 1939 ఏప్రిల్ 14 న అరెష్టు చేశారు. తను టెలిఫోనులో కృశ్చేవ్ తో మాట్లాడుతున్నప్పుడు యఝోవ్ రహస్యంగా విని యుస్పెన్ స్కీ ని హెచ్చరించాడని స్టాలిన్ అనుమానించాడు.

యుస్పెన్స్కీ ఏ నేరాలు చేశాడో అవే నేరాలు – అమాయకులను అపరాధులుగా ఆరోపించడం – కృశ్చేవ్ కూడా చేసి ఉండాలి. ఎందుకంటే వారు ఇద్దరూ అదే ట్రయోకాలో ఉన్నారు.[102] భారీ ఎత్తున తప్పుడు కేసులు పెట్టమని యఝోవ్ ఆదేశించాడని యుస్పెన్ స్కీ బయటపెట్టాడు. ఈ విచారణ పత్రాలు పరిశోధకులకు ఇప్పుడు అందుబాటులో లేవు.[103] (జాన్సెన్, పెట్రోవ్ 84; 148)

27. బెరియా ముఠా

కృశ్చేవ్:

'ఇంతలో, ప్రభుత్వ భద్రతా సంస్థలను తన అధీనంలో నడుపుతున్న బెరియా ముఠా, తాను సృష్టించిన తప్పుడు సాక్ష్యాలతో అరెస్టయిన వారు దోషులని నిరూపించడంలో తనను తాను మించిపోయింది.'

కృశ్చేవ్ చెప్పినది తప్పు. బెరియా యన్.కె.వి.డి పగ్గాలను చేపట్టిన వెంటనే జరిగిన సంఘటనలను కృశ్చేవ్ ఎలా వక్రీకరించాడో, బెరియా నాయకత్వంలో ఆశ్చర్యం గొలిపేలా ఉదారవాదం ఎలా చోటు చేసుకున్నదో థర్ స్టన్ వివరించాడు. చిత్రహింసలు ఆగిపోయాయి. ఖైదీల హక్కులు పునరుద్ధరించబడ్డాయి. యఝోవ్ మనుషులను పదవులనుండి తొలగించారు. వారిలో చాలా మంది అణచివేతలకు బాధ్యులుగా గుర్తించబడి, విచారణ తర్వాత శిక్షించబడ్డారు.[104]

పోస్పెలోవ్ నివేదిక ప్రకారం, 1937–1938లతో పోల్చి చూసినప్పుడు 1939–1940లలో అరెస్టులు భారీగా, 90 శాతానికి పైగా, తగ్గిపోయాయి. 1937–1938లతో పోల్చి చూస్తే 1939–1940లలో సామూహిక కాల్చివేతలు 1 శాతం కన్నా తక్కువే ఉన్నాయి.[105] 1938 డిసెంబరులో బెరియా యన్.కె.వి.డి అధిపతిగా పగ్గాలను చేపట్టాడు. అందుచేత ఇదంతా స్పష్టంగా బెరియా అధికారంలో ఉన్న కాలంలోనే జరిగింది. కృశ్చేవ్ కు ఇదంతా తెలుసు, కాని తన రహస్య ప్రసంగంలో ప్రస్తావించలేదు. డెలిగేట్లకు ఈ నిజం తెలియకుండా కప్పిపుచ్చాడు.

బెరియా అధికారంలో ఉన్న కాలంలోనే చట్ట విరుద్ధ అణచివేతలకూ, సామూహిక హత్యలకూ, చిత్రహింసలకూ, తప్పుడు నేరాలు మోపినందుకూ బాధ్యులైన వారి విచారణలు, కాల్చివేతలు సంభవించాయి. చట్టవిరుద్ధంగా నిర్బంధ శ్రమ శిబిరాలలో(గులాగ్), జైళ్లలో నిర్బంధించబడిన వారు చాలామంది విడుదలయ్యారు. ఈ సంఖ్య లక్షకంటే ఎక్కువే ఉంటుంది.[106] కృశ్చేవ్ కు ఈ విషయం తెలుసు. దీనిని కూడా దాచిపెట్టాడు.

28. 'చిత్రహింస టెలిగ్రాం'

కృశ్చేవ్:

'1939లో భారీ స్థాయి అరెస్టులు ఆగిపోతున్నప్పుడు, ప్రాంతీయ పార్టీ సంస్థల నాయకులూ, యన్.కె.వి.డి కార్యకర్తలూ అరెస్టయిన వ్యక్తులను శారీరకంగా హింసిస్తున్నారని ఆరోపించడం ప్రారంభిస్తున్నప్పుడు, 1939 జనవరి 10వ తేదీన ఒబ్లాస్టుల, క్రెయిస్ ల కమిటీ సెక్రటరీలకూ, రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీలకూ, ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్లకూ, యన్.కె.వి.డి. సంస్థల అధిపతులకూ స్టాలిన్ కోడ్ లో ఉన్న ఒక టెలిగ్రాం పంపించాడు. ఆ టెలిగ్రాంలో ఇలా ఉంది:

'ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ అనుమతించినట్లుగా 1937 నుండి అరెస్టయిన వ్యక్తుల మీద యన్.కె.వి.డి. శారీరక హింస పద్ధతులను (methods of physical pressure) అనుసరించడం అనుమతించబడిందని ఆల్-యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ వివరిస్తోంది....సోషలిస్టు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా అన్ని బూర్జువా గూఢచార సంస్థలు శారీరక హింస పద్ధతులను ప్రయోగిస్తున్న సంగతి అందరికీ తెలుసు. చాలా క్రూరమైన రూపాలలో ఆ సంస్థలు ఈ హింసను ప్రయోగిస్తాయి. ప్రమాదకరమైన బూర్జువా ఏజెంట్లకు వ్యతిరేకంగా, కార్మిక వర్గానికి, కోల్కోజ్ కార్మికులకు అత్యంత ప్రమాదకరమైన శతృవులకు వ్యతిరేకంగా, సోషలిస్టు గూఢచార శాఖ ప్రయోగించే పద్ధతులు మరింత మానవత్వంతో ఎందుకు ఉండాలి అనే ప్రశ్న తలెత్తుతోంది. ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ, ప్రజాశతృవులు అని వెల్లడైన, మొండిగా ఉండే వ్యక్తులకు వ్యతిరేకంగా అరుదుగా శారీరక హింస ప్రయోగం సమర్థనీయమనీ, తగినదనీ, భావిస్తోంది.'

ఆ విధంగా, ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ పేరుతో స్టాలిన్, సోషలిస్టు న్యాయసూత్రాలను అత్యంత క్రూరంగా అధిగమించడాన్నీ, చిత్రహింసనూ, అణచివేతనూ, అనుమతించాడు. ఇది అమాయక ప్రజలను నిందలకు గురిచేయడానికీ, తమ మీద తాము నిందలు మోపుకోవడానికీ దారి తియ్యడం మనం చూశాం.'

కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగానే డెలిగేట్లను కనీసం మూడు విధాలుగానూ, బహుశా నాలుగు విధాలుగానూ మోసగించాడు.

- *తన వాదనలను నిర్వీర్యం చేసే టెలిగ్రాం లోని ముఖ్యమైన భాగాలను కృశ్చేవ్ విస్మరించాడు.*
- *తనవద్ద ఉన్న 'టెలిగ్రాం' పాఠ్యాంశాన్ని ఎప్పుడూ ఎవరికీ పంప లేదని తన శ్రోతలకు అతను చెప్పలేదు. వాస్తవానికి మనవద్ద ఉన్న టెలిగ్రాం పాఠం 1956 లో తయారు చేసిన ఒక కాపీలాగా కనపడుతున్నది.*
- *టెలిగ్రాం అని చెప్పబడుతున్న దానిలోని పాఠ్యాంశం యొక్క సందేహాస్పద స్వభావం గురించి కృశ్చేవ్ వెల్లడించలేదు. మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్ లను శిక్షించడానికై 1957 జూన్ లో పిలవబడిన ప్లీనంలో దీనిని చర్చించినందున ఈ విషయం మనకు తెలుసు.*
- *వాస్తవానికి ఈ టెలిగ్రాం కృశ్చేవ్ తయారు చేయించిన ఒక ఫోర్జరీ అయి ఉండవచ్చు.*
- *1990లో ప్రచురింపబడిన ఈ టెలిగ్రాం 'మాతృక (original)' పాఠ్యాంశానికి సంబంధించి అనేక సమస్యలున్నాయి. అన్ని చిక్కుముళ్ళనూ విడదీయడానికి ఒక పూర్తి స్థాయి వ్యాసం అవసరమవుతుంది. ఈ చిక్కు ముడులలో కొన్ని ఈ క్రింది చర్చలో స్పష్టమవుతాయి.*

పార్టీ సెక్రెటరీలను దేవదూతలుగా ప్రదర్శిస్తున్న మొదటి వాక్యంతో ప్రారంభించి, కృశ్చేవ్ ప్రసంగంలోని ఈ టెలిగ్రాం భాగమంతా చాలా అనుమానాస్పదమైనది. కృశ్చేవ్ తన ప్రసంగంలో సరిగ్గా ఈ విషయాన్నే, అంటే పార్టీ సెక్రెటరీలు దేవదూతలనే విషయాన్నే, చెప్పాడు – 'ప్రాంతీయ పార్టీ సంస్థల నాయకులు' చిత్రహింస గురించి ఆరోపణ చేశారు, ఇదంతా స్టాలిన్, బెరియాల తప్పు! స్టాలిన్, అతని అనుంగు బంటు బెరియా, ఇద్దరూ 'దుర్మార్గులు', పార్టీ ఫస్ట్ సెక్రెటరీలు వారిని అడ్డుకొనే ప్రయత్నం చేశారు!

ఝుకోవ్ పుణ్యమా అని అతని రచన 'ఇనోయ్ స్టాలిన్ (స్టాలిన్ మరొక రూపం)' లో ప్రచురించిన డాక్యుమెంట్ల ప్రాథమిక పరిశోధన, ఈ పార్టీ ఫస్ట్ సెక్రెటరీలే మొదటినుంచీ సామూహిక మరణ శిక్షలకు పట్టుబట్టారని మనకు తెలియజేస్తుంది. స్టాలిన్, పాలిట్ బ్యూరో కేంద్ర నాయకత్వం (ఝుకోవ్ చెప్పినట్లు నాయకత్వంలోని 'చిన్న భాగం') దీన్ని (సామూహిక మరణ శిక్షలను) తీవ్రంగా ప్రతిఘటించింది. ఒకటవ కేటగిరీలో శిక్షించవలసిన వారి సంఖ్యను వారి పేర్లేమీ ఇవ్వకుండానే 20,000కు పెంచమని అనుమతి కోరుతూ కృశ్చేవ్ పంపిన పత్రాన్ని తాను చూసినట్లు

ఝుకోవ్ వెల్లడించాడు. రెండు కేటగిరీలు కలిపి 41,000 మంది ప్రజలను శిక్షించడానికి కృశ్చేవ్ అనుమతి కోరాడని గెట్టీ ఉదహరిస్తున్నాడు.[107]

అందుచేత తనలాంటి ఫస్ట్ సెక్రటరీల రక్తదాహాన్ని కప్పి పుచ్చడమే రహస్య ప్రసంగం ప్రధాన ఉద్దేశంలా కనుపిస్తోంది. యఝోవ్ పేరును కొన్నిమార్లు ప్రస్తావించి కృశ్చేవ్ కొంతమేరకు అతనిని నిందించినప్పటికీ, తాను నిజంగా ద్వేషిస్తున్న బెరియాను కృశ్చేవ్ ప్రధానంగా నిందిస్తున్నాడు. కాని బెరియాయే నిజానికి యఝోవిశ్చినా (యఝోవ్ ఉన్మాదాన్ని)ను ఆపి, శిక్షలను సమీక్షించి, దుర్వినియోగాన్ని సరిదిద్దాడు. అణచివేతలను ఆపటంలో అందరికన్నా ఎక్కువ బాధ్యత వహించిన స్టాలిన్ మీదా కృశ్చేవ్ ఈ నేరాల బాధ్యతను మోపుతున్నాడు.

మనం గుర్తించవలసిన మొదటి విషయం – కృశ్చేవ్ ఏ ఏ అంశాలను దాటవేశాడనే విషయం. కృశ్చేవ్ ప్రస్తావించకుండా వదిలివేసిన ఈ ప్రకరణమంతా చిన్న అక్షరాలలో ఇవ్వబడింది. (ఉటంకింపులను చూడండి). ఈ ప్రకరణంలో చాలా ముఖ్య విషయాలున్నాయి:

- *ఇది 'శారీరక ఒత్తిడుల పద్ధతులు' ఏ పరిస్థితులలో అనుసరించాలో పరిమితులు విధిస్తుంది.*
- *ప్రముఖులైన అత్యున్నత స్థాయి యన్.కె.వి.డి అధికారుల పేర్లను పేర్కొని వారు శిక్షించబడ్డారని నొక్కి చెబుతున్నది. ఈ అధికారులు యఝోవ్ సన్నిహిత సహచరులు.*

తప్పుడు ఆరోపణల ప్రధాన సృష్టికర్త అని రోజెన్ బ్లియం చెప్పిన జకోవస్కీ పేరు కూడా ఇందులో ఉంది. కృశ్చేవ్ కూడా దీనినే ఉదహరించాడు (పైన 18వ భాగంలో చూడండి.) టెలిగ్రాం లోని ఈ భాగాన్ని కృశ్చేవ్ ఉదహరించి ఉంటే, స్టాలిన్ సామూహిక అణచివేతలను అదుపులో ఉంచడం కాక వాటిని ప్రోత్సహించాడని కృశ్చేవ్ తన ప్రసంగమంతటా లేవనెత్తిన ప్రధాన ఆరోపణను అది త్రోసిరాజనేది. ఇటీవలనే బహిరంగమైన యఝోవ్ నేరామోద పత్రంలో, తన అత్యంత సన్నిహితులలో 'జకోవస్కీ' ఒకడని యఝోవ్ చెప్పాడు. తనూ, తన మనుషులు సృష్టించిన తప్పుడు కేసులు, హత్యల గురించి జకోవస్కీ బెరియాకు చెప్పకుండా ఉండేటందుకు అతనిని చంపమని అదేశాలిచ్చానని ధృవీకరించాడు.

ఘడియకొక మాట చెప్పే కృశ్చేవ్ ధోరణికి చిత్రహింసల టెలిగ్రాం ఒక ఉదాహరణ. ఈ టెలిగ్రాం గురించి సుదీర్ఘమైన విశ్లేషణాత్మక అధ్యయనం అవసరం. మనకు సంబంధించి ముఖ్యమైన అంశాలు ఇవి:

1. మనవద్ద ఉన్న డాక్యుమెంటు, 1939 జనవరి 10వ తేదీగల డాక్యుమెంటు.

అది ఒక ముసాయిదా ప్రతి మాత్రమే. అది అధికారిక స్టేషనరీ మీద లేదు. దానిమీద స్టాలిన్ సంతకం కాని మరెవరి సంతకం కాని లేదు. ఇటీవలి పాక్షిక అధికారిక ప్రచురణలో స్టాలిన్ ఈ టెలిగ్రాం మీద సంతకం చేశాడని ప్రకటించలేదు. కాని దానికి సవరణలను స్టాలిన్ తన స్వహస్తాలతో రాశాడని చెబుతున్నది.[108] ఇది కేవలం డబాయింపు మాత్రమే. సంపాదకులు ఈ విషయంలో ఎటువంటి అధారాన్నీ ఉదహరించలేదు. ఇది 1939 నాటి నిజమైన పత్రమే అని పాఠకులను నమ్మించాలని సంపాదకులు ప్రయత్నించారని స్పష్టమవుతోంది.

2. అది ఫోర్జరీ కాకపోతే, ఈ ముసాయిదా పత్రాన్ని ఎవరికైనా పంపించి ఉండవచ్చు, పంపించి ఉండకపోవచ్చు. ఇది 1956లో టైపు చేసిన కాపీ లాగా కనుపిస్తున్నది. ఎందుకంటే ఈ పత్రం మీదే అలా చెప్పబడింది. అదీకాక, ఈ 1956 నాటి ప్రతిలో టైపు చేసిన అక్షరాలూ, టెలిగ్రాంలో టైపు చేసిన అక్షరాలూ ఒకేలాగా ఉన్నాయి.

ఇదంతా శాస్త్రీయంగానూ, నిష్పాక్షికంగానూ పరిశోధించాలి. ఈ పత్రం విషయంలో కాని, యు.యస్.యస్.ఆర్. పతనం తర్వాత కనుగొనబడినవని చెప్పబడుతున్న సందేహాస్పదమైన అనేక ఇతర పత్రాల విషయంలో కాని, రష్యన్ ప్రభుత్వం ఈ రకమైన అధ్యయనం చేయడానికి సిద్ధంగా లేదు. ఇది బహుశా ఒక కాపీ కావచ్చు. ఇది కాపీయే అయితే దీని మాతృక ఎక్కడ ఉన్నది?

3. 1957 జులై లో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, ఒక సంవత్సరం క్రితం మాలటోవ్, మాలెంకోవ్, కగనోవిచ్, షెపిలోవ్ లు కృశ్చేవ్ ను పదవినుండి తొలగించడానికి ప్రయత్నించారని ఒక ఆరోపణ చెయ్యబడింది. ఈ ప్లీనంలో మాలటోవ్ కొంతమంది ఖైదీలపై 'శారీరక ఒత్తిడి (physical pressure)'ని ప్రయోగించడాన్ని అనుమతిస్తూ ఒక నిర్ణయం ఉందనీ, పాలిట్ బ్యూరో సభ్యులందరూ ఆ పత్రం మీద సంతకాలు చేశారనీ చెప్పాడు. అప్పుడు కృశ్చేవ్ అటువంటి పత్రాలు రెండు ఉన్నాయనీ తాను రెండవ దాని గురించి మాట్లాడుతున్నాననీ నొక్కి చెప్పాడు. అతను మొదటిదానిలో ఉన్న విషయమేమిటో మళ్ళీ ఎప్పుడూ ప్రస్తావించలేదు. మొదటి పత్రం ఏమిటి? అందులో ఉన్నది ఏమిటో మనకు ఎప్పటికీ తెలియదు.

ఉంది అని చెప్పబడుతున్న రెండవ పత్రానికి సంబంధించి, ఈ చర్చలలో పాల్గొన్న మరొక కేంద్ర కమిటీ సభ్యుడు చెప్పినదాని ప్రకారం అసలు ప్రతి నాశనం చెయ్యబడింది. నకలు ప్రతి ఒకటి 'డాగెస్తాన్ ఒబ్కాం' (ప్రాంతీయ కమిటీ)లో మిగిలింది. కాని అది మనదగ్గర ఉన్న ప్రతి కాదు. ఎందుకంటే మన వద్ద ఉన్న ప్రతిలోని పాఠ్యాంశం అధికారిక స్టేషనరీ మీద ఉన్నది కాదు. ఇది ఒక ముసాయిదా,

బహుశా తరువాత (1956లో) టైపు చెయ్యబడిన ముసాయిదా కాపీ, బహుశా పూర్తిగా ఫోర్జరీ అయి ఉండవచ్చు. అటువంటి కాపీ మరేదీ వెలుగులోకి రాలేదు. 'డాగెస్తాన్ ఒబ్కాం' పత్రం కూడా వెలుగులోకి రాలేదు.

అందులో తనపైనే ఏదో విధమైన నేరారోపణ ఉంటే తప్ప, స్టాలిన్ కు వ్యతిరేకంగా ఉన్న అంత విలువైన సాక్ష్యాన్ని కృశ్చేవ్ ఎప్పుడూ ధ్వంసం చేసి ఉండడు. లేదా అసలు అటువంటి పత్రం అన్నది లేకపోయి ఉండవచ్చు కూడా. ఈ సందర్భంలో నకలు ప్రతి ఒకటి 'డాగెస్తాన్ ఒబ్కాం' లో ఉంది అని ఎ. బి. అరిస్తోవ్ (కేంద్ర కమిటీలో కృశ్చేవ్ ముఖ్య అనుచరులలో ఒకడు) చేసిన ప్రస్తావన, 'పార్టీ వ్యతిరేక ముఠా ముద్ర వేయబడిన వారిని ఇతర కేంద్ర కమిటీ సభ్యుల ముందు భయపెట్టడానికి ఒక బుకాయింపు' మాత్రమే.[109]

1939 జులై 27 తేదీ గల అదే రకమైన టెలిగ్రాంలో పాఠ్యాంశాన్ని తాను కనుగొన్నానని గెట్టీ చెప్పాడు.[110] అది నిజమైనదైతే (అది ప్రచురించబడలేదు), పాలిట్ బ్యూరో సభ్యులందరూ అటువంటి టెలిగ్రాంపై సంతకం చేశారని మాలటోవ్ చెప్పినది నిజమైతే, కృశ్చేవ్ కూడా ఈ టెలిగ్రాం మీద సంతకం పెట్టి ఉండవచ్చు. ఎందుకంటే 1938 జనవరిలో కేంద్ర కమిటీ సమావేశం తర్వాత (అవమానానికి గురైన పోస్తి షేవ్ స్థానంలో) క్యాండిడేట్ సభ్యుడిగా ఉన్న కృశ్చేవ్ 1939 మార్చి 22న పాలిట్ బ్యూరో సభ్యుడయ్యాడు. ఆ కారణంగా మాలటోవ్, మాలెంకోవ్, కగనోవిచ్ లతో పాటు దీనికి కృశ్చేవ్ కూడా బాధ్యుడే.

కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో పేర్కొన్న విధంగా ఈ టెలిగ్రాంను 1939 జనవరి 10న పంపించి ఉంటే, అతను దానిపై సంతకం చేసి ఉండడు. కాని (ఎ) అతను తప్పక దానిని చూసి ఉంటాడు (బి) తప్పక ఆ ఆదేశాలను, అంటే ఖైదీలపై శారీరక హింసను ప్రయోగించడం, అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అతని మీద ఉంది. ఎందుకంటే అతను యుక్రెయిన్ లో ఫస్ట్ సెక్రటరీగా ఉన్నాడు. ఈ హోదాలో అతను వేలాదిమంది ప్రజలను అణచివేస్తున్నాడు.

అందుచేత కృశ్చేవ్ 1939 జులై 27 తేదీ టెలిగ్రాం అసలు ప్రతుల కోసం వెతికి, కనుపించిన వాటిని నాశనం చేసే అవకాశం ఉంది. అలా చేసే ముందు అదే పాఠ్యాంశంతో ఉన్న ఒక నకలును (తరువాతి ప్రతిలో ఉన్న యఝోవ్ పేరును వదిలివేసి), తాను పాలిట్ బ్యూరోలో చేరకముందు తారీఖుతో తయారు చేయించి ఉంటాడు. ఈ విషయాన్ని మనం ఖచ్చితంగా చెప్పలేము.

చాలామంది పరిశోధకులూ, ఇతరులూ కృశ్చేవ్ పెద్ద సంఖ్యలో పత్రాలను నాశనం చేశాడని గట్టిగా చెప్పారు. యూరీ ఝుకోవ్, నికిటా పెట్రోవ్, మార్క్ జుంగ్,

రోల్ఫ్ బిన్నర్ మొదలైన వారందరూ కృశ్చేవ్ మరెవరికన్నా ఎక్కువగా పత్రాలను నాశనం చేసినది వాస్తవం అని తెలిపారు.[111] ఇదే విషయాన్ని గతంలో వ్యవసాయ శాఖా మంత్రిగా పనిచేసిన బెనెడిక్టోవ్ 1989లో ప్రచురింపబడిన ఒక వ్యాసంలో చెప్పాడు. ఈ నేపథ్యంలో, కృశ్చేవ్ కు కనుపించని, ఆ కారణంగా నాశనం కాని, కాపీని గెట్టీ కనుగొన్నాడు. నిజమేమిటో మనకు తెలియదు.

తన శ్రోతలను మోసగించే ఉద్దేశంతో కృశ్చేవ్ ఈ పత్రాలనుండి ఎంపిక చేసిన భాగాలనే ఉటంకించాడని మాత్రం మనకు తెలుసు.

29. బెరియా ఆదేశాల మీద రోడోస్– చుబార్, కొసియర్లను చిత్రహింస చేశాడు.

కృశ్చేవ్:

'ఇటీవలనే – ప్రస్తుత కాంగ్రెస్ సమావేశానికి కొన్ని రోజుల ముందే – న్యాయమూర్తి రోడోస్ ను కేంద్ర కమిటీ ప్రిసైడియం సమావేశానికి పిలిచి ప్రశ్నించాం. రోడోస్ తను న్యాయమూర్తిగా ఉన్నప్పుడు కొసియర్, చుబార్, కొసరేవ్ ల కేసులు విచారించాడు. అతను కోడిబుర్ర ఉన్న ఒక కిరాతకుడు (Vile person). పూర్తిగా నైతికంగా దిగజారిపోయిన వ్యక్తి. ఈ వ్యక్తి ప్రముఖ పార్టీ కార్యకర్తల చావుబతుకులను నిర్దేశించిన వ్యక్తి. ఈ విషయాలలో రాజకీయాలకు సంబంధించి కూడా అతను తీర్పులు చెప్పాడు. ఎందుకంటే, వారి 'నేరాలను' రుజువు చేసిన తర్వాత, ఆ నేరాలనుండి ముఖ్యమైన రాజకీయ పర్యవసానాలను నిర్ణయించేందుకు అతను సమాచారం ఇచ్చాడు.

ఇక్కడ ఒక ప్రశ్న ఎదురవుతుంది – అటువంటి (కోడి) బుర్ర గల ఒక వ్యక్తి ఒంటరిగా కొసియర్ లాంటి వ్యక్తుల నేరాలను రుజువు చేసే విధంగా విచారణ చెయ్యగలడా? లేదు, తగిన ఆదేశాలు లేకుండా అతను ఇది చేసి ఉండడు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలో అతను మాకు ఈ విధంగా చెప్పాడు: 'కొసియర్, చుబార్ లు ప్రజా శత్రువులనీ, ఆ కారణంగా విచారణ చేస్తున్న న్యాయమూర్తిగా, తాము శత్రువులమని వాళ్ళ చేత ఒప్పించాలని నాకు చెప్పడం జరిగింది'. (హాలులో హాహాకారాలు)

అతను సుదీర్ఘ చిత్రహింసల తర్వాత మాత్రమే ఇలా ఒప్పించగలడు. బెరియానుంచి వివరంగా ఆదేశాలు అందుకుని అతను ఇది చేశాడు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలో రోడోస్ మూర్ఖంగా ఇలా అన్నాడని నేను చెప్పాలి:

'పార్టీ ఆదేశాలను నేను అమలు చేస్తున్నానని అనుకున్నాను.' ఈ విధంగా, అరెస్టయిన వ్యక్తుల మీద శారీరక హింసా పద్ధతులు ఉపయోగించడానికి సంబంధించిన స్టాలిన్ ఆదేశాలను ఆచరణలో అమలు చెయ్యడం జరిగింది.

ఈ వాస్తవమూ, అనేక ఇతర వాస్తవాలూ, సరియైన విధంగా సమస్యలు పరిష్కరించే పార్టీ నియమాలన్నింటినీ పక్కకు నెట్టడం జరిగిందనీ, ప్రతీదీ ఒక్క వ్యక్తి ఇచ్ఛ మీద ఆధారపడి ఉందనీ, వెల్లడిస్తాయి.'

కొట్టడంద్వారా రోడోస్ రాబట్టిన ఒప్పుకోలు మీద ఆధారపడి మాత్రమే చుబార్, కొసియర్ లను శిక్షించి కాల్చివేయడం జరిగిందని సూచిస్తూ చెప్పడంలోనే కృశ్చేవ్ కపటత్వం ఉంది. శారీరక ఒత్తిడితో సంబంధం లేకుండానే చుబార్, కొసియర్ లకు వ్యతిరేకంగా చాలా సాక్ష్యం ఉందన్న విషయం మనం ఇంతకు ముందే గమనించాం. ఉదాహరణకు 1939 ఏప్రిల్ 26న తన విచారణ సందర్భంగా చేసిన ఒప్పుకోలులో యఝోవ్ వీరిద్దరూ మితవాత కుట్రలో సభ్యులనీ, జర్మన్ గూఢచారులనీ చెప్పాడు.

రోడోస్, బెరియా మనిషి అని కృశ్చేవ్ సూచిస్తున్నాడు.[112] కాని యఝోవ్ పదవీ కాలంలో జరిగిన అనుమానితుల విచారణలలో ఇతను కూడా ఉన్నాడు అని పునరావాస వివరాలు చెబుతున్నాయి. (RKEB 1, 176).

తాను కేవలం ఆదేశాలను పాటించానని రోడోస్ చెప్పాడు. ఇది నిజమే కావచ్చు. కృశ్చేవ్, చిత్రహింస టెలిగ్రాంలు చెబుతున్నట్లు, చిత్ర హింసను కేంద్ర కమిటీ ఆమోదించి ఉంటే, కొంతమంది ఖైదీలను చిత్రహింసలకు గురి చెయ్యమని రోడోస్ కు చెప్పి ఉంటే, అప్పుడు అతను కేవలం ఆదేశాలను అమలు జరుపుతున్నాడు. కొంతమందిని చిత్రహింస చేశానని అతను ఒప్పుకున్నట్లు కనుపిస్తోంది. ఇదే నిజమయితే అతను ఏ నేరమూ చెయ్యలేదు. బహుశా అతడు చేసిన నిజమైన నేరం బెరియా, యఝోవ్ ల క్రింద విచారణాధికారిగా పనిచెయ్యడమే. ప్రతీ విషయానికీ బెరియాను నిందించడానికి కృశ్చేవ్ చెయ్యగలిగినదంతా చేశాడు.

20వ మహాసభ జరుగుతున్న కాలంలో, 1956 ఫిబ్రవరి 21–26 తేదీలలోనే రోడోస్ ను విచారించి శిక్షించారు.[113] (RXEB 1 411, n. 13). కారణ మేమిటి? రోడోస్ నోరు మూయించడానికే అతనిపై విచారణ జరిపి కాల్చి వేశారని ఇది సూచిస్తోంది. యన్.కె.వి.డి విచారణ విభాగ అధిపతిగా రోడోస్, యఝోవ్ కార్యకలాపాల విచారణలో చురుకుగా పాల్గొని ఉండి ఉంటాడు. యఝోవ్ భార్య సన్నిహిత సహచరులయిన ఐజక్ బేబెల్, సెవొలాద్ మీర్ ఖోల్డ్ లతో సహా ఇతరుల విచారణలకు కూడా బాధ్యుడయి ఉంటాడు.

మరొక సంభావ్యత ఏమిటంటే, చేపట్టిన పునరావాస కార్యక్రమాలలో సహకరించాలనీ, అతను (కృశ్చేవ్) కోరినట్లు చెప్పాలనీ, ఆ విధంగా చెయ్యకపోతే రోడోస్ కు పట్టిన గతే మీకూ పడుతుందని ఇతరులను హెచ్చరించడానికి అతన్ని ఈ విధంగా శిక్షించి ఉండవచ్చు. బెరియాకు వ్యతిరేకంగా తప్పుడు కేసులను బనాయించడానికి తిరస్కరించినందుకు బెరియా క్రింది అధికారులలో ఒకడైన పావెల్ సుదోప్లతోవ్ ను పదిహేను సంవత్సరాలు జైలులో నిర్బంధించినట్లు కనుపిస్తుంది. కొన్ని సంవత్సరాలు పిచ్చివాడుగా నటించడం ద్వారా మాత్రమే మరణదండన నుండి అతను తప్పించుకున్నాడు.

రోడోస్ విచారణ వివరాలను ఎన్నడూ బహిరంగం చెయ్యలేదు. యఝోవ్ ఉద్వాసన తర్వాత, ముద్దాయిలను చిత్రహింసలకు గురి చేసినందుకు, వారిపై తప్పుడు కేసులు సృష్టించినందుకు చాలా మంది యన్.కె.వి.డి అధికారులపై విచారణలు జరిపినట్లు రోడోస్ పై విచారణలు జరపలేదు. రోడోస్, బెరియాలను అణచివేతలకు నిందించడానికి కృశ్చేవ్ ఇది ఖచ్చితంగా అనుకూలమైన అంశమే. కృశ్చేవ్ ఫస్ట్ సెక్రటరీలలో ఒకడుగా ఉన్నప్పటినుండీ కృశ్చేవ్, యఝోవ్ ల మధ్య ఏదోఒక విధమైన సంబంధం ఉండి ఉండవచ్చు. రోడోస్ ను వదిలించుకోవడానికి కృశ్చేవ్ చూపిన ఈ ఆతృత, మనకు ఈ నాటికీ తెలియని అటువంటి సంబంధం ఏదో ఉందని సూచిస్తోంది.

సోవియట్ ప్రభుత్వ ప్రాసిక్యూటర్, కృశ్చేవ్ బంటూ అయిన రోమన్ రుడెంకో, బెరియా మరణానంతరం బెరియాకు వ్యతిరేకంగా తప్పుడు వాంగ్మూలం రాసివ్వమని జనరల్ పావెల్ సుదోప్లటోవ్ ను అడిగాడు. సుదోప్లటోవ్ అందుకు నిరాకరించగా అతన్ని అరెస్టు చేసి, బెరియా పన్నాడని చెప్పబడుతున్న ఒక ఊహాజనిత కుట్రలో బాగస్వామిని చేశారు. సుదోప్లటోవ్ చెప్పినదాని ప్రకారం, హీరో ఆఫ్ సోవియట్ యూనియన్ పురస్కార గ్రహీత జనరల్ ఇవాన్ మస్లెన్నికోవ్ తప్పుడు సాక్ష్యమివ్వడానికి ఇష్టపడక ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్ని సంవత్సరాలు పిచ్చివాడుగా నటించడం ద్వారా మాత్రమే సుదోప్లటోవ్ మరణదండన నుండి తప్పించుకున్నాడు. కాని పదిహేను సంవత్సరాలు జైలులోనే ఉండి పోయాడు.[114] ఇటువంటిదే ఏదో రోడోస్ విషయం లో కూడా జరిగి ఉండవచ్చు.

♦

అధ్యాయం 5

స్టాలిన్ – యుద్ధం

30. స్టాలిన్ యుద్ధం గురించి హెచ్చరికలను లక్ష్య పెట్టలేదు.

కృశ్చేవ్:

'ఒక వ్యక్తి – స్టాలిన్ – చేతుల్లో, పోగుపడిన అధికారం దేశభక్తి ప్రపూరిత మహా యుద్ధంలో తీవ్ర పరిణామాలకు దారి తీసింది.....యుద్ధం జరుగుతున్నప్పుడూ, యుద్ధం ముగిసిన తర్వాతా, యుద్ధం మొదటి దశలో మన దేశం అనుభవించిన విషాదం 'అనుకోని విధంగా' జర్మనీ సోవియట్ యూనియన్ మీద దాడి చెయ్యడం వలన జరిగినదే అనే సూత్రీకరణను స్టాలిన్ ప్రతిపాదించాడు.....ఈ హెచ్చరికలను స్టాలిన్ లక్ష్యపెట్టలేదు. అంతేకాదు, సైనిక చర్యలను ప్రారంభించడానికి (జర్మనీకి) అవకాశం ఇవ్వకుండా ఉండడానికి ఇటువంటి సమాచారానికి ఎటువంటి విలువా ఇవ్వకూడదని స్టాలిన్ ఆదేశించాడు.....ప్రతీ హెచ్చరికా నిర్లక్ష్యం చెయ్యబడింది – కొంతమంది సైన్య కమాండర్ల హెచ్చరికలు, శత్రు సైన్యాన్ని విడిచి పెట్టి మనవైపు వచ్చిన వారి వాంగ్మూలాలు, బహిరంగ శత్రు చర్యలూ – ప్రతీదీ ఉపేక్షించబడింది..... ముఖ్యమైన ఈ చారిత్రక సమయంలో పార్టీ, ప్రభుత్వ అధినేత జాగరూకతకు ఉదాహరణ ఇదా?'

జర్మనీ నిజంగానే సోవియట్ యూనియన్ మీద దురాక్రమణ దాడి చేసింది. కృశ్చేవ్ చెప్పిన విషయాలలో ఇది నిస్సందేహంగా నిజమే. అతను చెప్పిన మిగిలిన విషయాలను తిరస్కరించడానికి చాలా పెద్ద ఎత్తునే సాక్ష్యముంది.

విజయం యొక్క కీర్తిని ఉన్నత స్థాయి సైనిక కమాండర్లు అందరూ

పంచుకున్నట్లే, ఇతర విషయాలకు బాధ్యతను కూడా పంచుకోవాలని మార్షల్ ఎ. ఇ. గొలొవనోవ్ అన్నాడు.

సోవియట్ పతనం తరువాత ప్రచురించిన పత్రాలన్నీ స్టాలిన్, సోవియట్ నాయకత్వమూ జర్మన్లు దాడిచేస్తారని ఊహించారనీ, కాని గూఢచార విభాగం నుండీ, ఇతర మూలాల నుండీ వస్తున్న హెచ్చరికలు పరస్పర విరుద్ధంగానూ, అనిశ్చితంగానూ ఉన్నాయనీ సూచిస్తున్నాయి. శత్రువు ఉద్దేశపూర్వకంగా ఇచ్చే తప్పుడు సమాచారాన్ని గుర్తించడంలోనూ, ఖచ్చితమైన సమాచారం నుండి సాధారణ పొరపాటును గుర్తించడంలోనూ, గూఢచార సమాచారాన్ని అంచనా వేయడంలోనూ ఇమిడి ఉన్న సమస్యల గురించి వి. వి. కొఝినోవ్ పేర్కొన్నాడు. సోవియట్ నాయకత్వానికి చేరిన గూఢచార సమాచారం ఎంత పరస్పర విరుద్ధంగా ఉన్నదో అతను చెప్పాడు.

సోవియట్ నాయకత్వానికి తప్పుడు సమాచారం అందజేయడానికి జర్మన్ సైన్యం ఒక తప్పుదోవ పట్టించే పథకాన్ని తయారు చేసింది. ఈ మేరకు 1941 ఫిబ్రవరి 15వ తేదీన ఫీల్డ్ మార్షల్ విల్ హెల్మ్ కెయిటెల్ పంపిన సవివరమైన ఆదేశం ప్రచురించబడింది.[115]

కొఝినోవ్ పేర్కొన్నట్లు, ఇక్కడ కృశ్చేవ్ చేస్తున్న ఆరోపణలను అతని సూత్రీకరణ ప్రకారమే తిప్పి కొట్టవచ్చు. పెరల్ హార్బర్ పై దాడిని ముందుగానే ఊహించ లేకపోయినందుకు చరిత్ర కారులు ప్రెసిడెంటు రూజ్వెల్టును నిందించరు. అందుచేత నాజీ దాడి జరిగే సమయాన్నీ, స్థలాన్నీ ఖచ్చితంగా ముందుగానే ఊహించలేక పోయినందుకు స్టాలిన్ ను నిందించడమంటే "వ్యక్తిపూజ" ప్రభావంలో పడి, స్టాలిన్ కు ఏవో మానవాతీత శక్తులున్నాయనీ, వాటిని అతను ఉపయోగించడంలో వివరించలేని విధంగా విఫల మయ్యాడని నమ్మడమే.[116]

సైనిక సమీకరణను అంతర్జాతీయంగా యుద్ధ ప్రకటనగా గుర్తిస్తారు కాబట్టి సోవియట్ ప్రభుత్వం సైనిక సమీకరణను ప్రకటించలేకపోయింది. సరిగ్గా ఇటువంటి సైనిక సమీకరణే మొదటి ప్రపంచ యుద్ధానికి దారి తీసింది. సైనిక సమీకరణ జరిగి ఉంటే అది హిట్లర్ కు యుద్ధ ప్రకటన చెయ్యడానికి అవకాశం ఇచ్చేది. హిట్లర్ కూ మిత్ర దేశాలకూ (పాశ్చాత్య దేశాలకూ) మధ్య ఒక ప్రత్యేక ఒడంబడికకు అవకాశమిచ్చి సోవియట్ యూనియన్ ను ఒంటరిని చేసి, క్లిష్ట పరిస్థితులలోకి నెట్టేది. 1940లో ఆపరేషన్ 'ఒస్ట్' కోసం తయారు చేసిన ఒక ప్రణాళికలో జర్మన్ జనరల్-మేజర్ మార్క్స్ "రష్యా (ముందుగా) మాపై దాడి చేసి మాకు సహకరించలేదు" అని చింతాపూర్వక వ్యాఖ్య చేశాడు.[117]

హిట్లర్ ను సోవియట్ కు వ్యతిరేకంగా రెచ్చగొట్టి యుద్ధంలోకి దించి, ఇద్దరినీ బలహీన పరచాలని స్పష్టంగా బ్రిటిష్ వారు కోరుకుంటున్నందున సోవియట్ ప్రభుత్వం బ్రిటిష్ హెచ్చరికల మీద ఆధారపడ లేదు. లేదా బ్రిటిష్ అధికార వర్గంలో చాలా మంది కోరుకుంటున్నట్లు, ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సోవియట్లకు వ్యతిరేకంగా హిట్లర్ తో సంధి చేసుకోవాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నందున, సోవియట్ ప్రభుత్వం బ్రిటిష్ హెచ్చరికలను నమ్మలేకపోయింది.

యుద్ధ ప్రారంభానికి ముందు పరిస్థితి చాలా సంక్లిష్టంగానూ, ముందు ఏం జరగబోతోందో ఊహించడం అసంభవంగానూ ఉన్నదని మార్షల్ కె.ఎ. మెరెట్స్ కొవ్ చెప్పాడు. ఇతనికి స్టాలిన్ అంటే ఏ మాత్రం అభిమానం లేదు. కృశ్చేవ్ ను పదవి నుండి తొలగించిన తర్వాత 1968లో అతని స్మృతులను ప్రచురించారు. యుద్ధం తరువాత మార్షల్ ఝుకోవ్ ను (జర్మనీ నుంచి విలువైన కళాసంపదను దోచుకు వచ్చినందుకు – అను) అవమానకర పరిస్థితులలో స్టాలిన్ తొలగించాడు. 1957లో స్టాలిన్ పై కృశ్చేవ్ చేసిన దాడిలో ఝుకోవ్ సహకరించాడు. స్టాలిన్ నాయకత్వంలో సోవియట్ యూనియన్ యుద్ధానికి సంసిద్ధమవడానికి తాను చెయ్యగలిగినదంతా చేసిందని ఝుకోవ్ అభిప్రాయపడ్డాడు.

సైనిక బలగాలన్నింటినీ సరిహద్దులలో కేంద్రీకరించడానికి స్టాలిన్ ఆదేశించి ఉండవలసిందా అన్న విషయంలో మార్షల్ వాసిలేవస్కీ, మార్షల్ ఝుకోవ్ లు విభేదించారు. కృశ్చేవ్ కు ఉద్వాసన జరిగిన తరువాత 1965లో వాసిలేవస్కీ రాసిన వ్యాసంపై వ్యాఖ్యానిస్తూ ఆ విధంగా చేసిఉంటే అది తీవ్రమైన తప్పిదమయ్యేదని ఝుకోవ్ రాశాడు.

ప్రఖ్యాతిగాంచిన సోవియట్ గూఢచారి రిచర్డ్ సార్జ్ జర్మనీ దాడి చెయ్యబోతోందని హెచ్చరిక చేశాడన్నఒక వార్త ప్రచారంలో ఉంది. కృశ్చేవ్ ఇక్కడ ఆ వార్త గురించి చెప్ప లేదు. ఈ వార్త కృశ్చేవ్ కాలంలో సృష్టించబడిన మోసమని ఇటీవల ఖండించడం జరిగిందన్న సంగతి ఇక్కడ ప్రస్తావించడం అవసరం. రిచర్డ్ సార్జ్ జపాన్లో ని జర్మన్ దౌత్యకార్యాలయంలో ఉండేవాడు.[118]

31. వొరోన్ త్సేవ్ లేఖ

కృశ్చేవ్:

'మన స్వంత సైనిక, దౌత్య మార్గాల ద్వారా కూడా సోవియట్ యూనియన్ మీద జర్మన్ సైనిక బలగాలు దాడి చేసే ప్రమాదం గురించి సమాచారం వస్తోందన్న విషయాన్ని మనం నొక్కి చెప్పాలి. కాని నాయకత్వం అటువంటి

సమాచారాన్ని అంగీకరించే స్థితిలో లేనందువలన, అటువంటి సమాచారాన్ని భయంతోనూ, సందేహంతోనూ పంపించడం జరిగేది.

ఉదాహరణకు, 1941 మే 6న బెర్లిన్ లోని సోవియట్ మిలిటరీ అధికారి (attache) కెప్టెన్ వొరోన్ త్సేవ్ పంపిన సమాచారం ఈ విధంగా ఉంది: 'సోవియట్ పౌరుడు బోజర్.....హిట్లర్ హెడ్ క్వార్టర్స్ లో పని చేస్తున్న ఒక జర్మన్ ఆఫీసర్ చెప్పినదాని ప్రకారం, జర్మనీ మే 14న ఫిన్లాండు, బాల్టిక్ దేశాలు, లాత్వియాలనుండి సోవియట్ యూనియన్ పై దాడి చెయ్యడానికి సన్నాహాలు చేస్తోంది అన్న సమాచారాన్నిఉప నావికాధికారి (ఎటాచి)కి పంపించాడు. అదే సమయంలో మాస్కో, లెనిన్ గ్రాడ్ ల మీద కూడా తీవ్రమైన దాడులు జరుగుతాయి. సరిహద్దు పట్టణాలలో పేరాట్రూపర్లు దిగుతారు....'

ఈ విషయంలో కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పాడని మనకు తెలుసు. వొరోన్ త్సేవ్ రాసిన లేఖ పూర్తి పాఠం మన వద్ద ఉన్నది. ఈ లేఖ గురించి అడ్మిరల్ కుజ్నెట్సోవ్ విశ్లేషణను కృశ్చేవ్ చెప్పలేదు. అలా చెప్పకుండా వదిలివేయడం వలన మొత్తం లేఖ అర్థమే మారిపోయింది. సోవియట్ నాయకత్వాన్ని తప్పుదోవ పట్టించడానికి ఇవ్వబడిన తప్పుడు సమాచారం ఇది అని నావికా సైన్యం భావించిందన్న విషయాన్ని కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగా తన శ్రోతలనుండి దాచి పెట్టాడు! (అనుబంధం లో చూడండి.)

వొరోన్ త్సేవ్ లేఖను మోసపూరితంగా కృశ్చేవ్ ప్రస్తావించడం స్పష్టంగా అతని (కృశ్చేవ్) స్వంత ఆలోచనే. పోస్పెలోవ్ నివేదికలో ఈ లేఖ ప్రస్తావన లేదు. 1956 ఫిబ్రవరి 18న పోస్పెలోవ్ – అరిస్తోవ్ లు తయారు చేసిన కృశ్చేవ్ ప్రసంగ పాఠం చిత్తుప్రతిలో కాని, లేదా 1956 ఫిబ్రవరి 19న కృశ్చేవ్ ఆ చిత్తుప్రతికి చేసిన సవరణలలో కాని, ఈ లేఖ ప్రస్తావన లేదు. ఈ లేఖను ఏ విధంగా, ఎవరినుండి కృశ్చేవ్ సంపాదించాడనేది మనకు తెలియదు.

'డోక్లాడ్ కృశ్చేవా' పుస్తక సంపాదకులు దీనిని పునర్ముద్రించలేదు, లేదా దీని మాతృకను ఎక్కడ ముద్రించారో చెప్పలేదు, లేదా దానిపై ఏ విధమైన చర్చా చెయ్యలేదు. ప్రముఖ సైనిక పత్రిక *Voenno-Istoricheskii Zhurnal (No. 2, 1992, 39–40)* లో దీన్ని ప్రచురించినందున లేఖ మాతృక గురించి వారికి తెలియదు అనుకోవడానికి లేదు. బోజర్ "సోవియట్ పౌరుడని" స్పష్టంగా గుర్తించినప్పటికీ, అతన్ని జర్మన్ SS విభాగంలో ఉన్న సోవియట్ గూఢచారి షుల్జ్–బోసెన్ గా తప్పుగా గుర్తించారు.

కృశ్చేవ్ చెప్పిన అబద్ధాన్ని కప్పి పెట్టాలని వారు భావించినట్లు కనపడుతున్నది. ఇదంతా అధికారిక ప్రచురణగా చెప్పబడుతున్న ఈ పుస్తక సంపాదకులు ఉద్దేశ పూర్వకంగా చేసిన కప్పి పెట్టే ప్రయత్నమని ఎత్తిచూపుతున్నది.

వొరోన్ త్సేవ్ లేఖ వంటి ఉదాహరణలు కృశ్చేవ్ రహస్య ప్రసంగం వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని పరిశోధించమని మనల్ని పురిగొల్పుతున్నాయి.

32. జర్మన్ సైనికుడు

కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో మరికొంత సమయం తర్వాత తిరిగి 'హెచ్చరికల' విషయానికి వచ్చాడు:

'ఇప్పుడు నేను చెప్పబోయే విషయం కూడా అందరికీ తెలుసున్నదే: సోవియట్ యూనియన్ మీద జర్మన్ సైన్యం దాడి చెయ్యబోతోందనగా, ఒక జర్మన్ సైనికుడు సరిహద్దు దాటి వచ్చి, సోవియట్ యూనియన్ మీద జూన్ 22 రాత్రి 3.00 గంటలకు దాడి ప్రారంభించమని జర్మన్ సైన్యాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాడు. వెంటనే ఈ సంగతి స్టాలిన్ కు తెలియజేశారు కాని ఈ హెచ్చరిక కూడా నిర్లక్ష్యం చెయ్యబడింది'

కృశ్చేవ్ చేసిన ఈ ప్రకటన కూడా అబద్ధమే. ఇటీవలివరకూ రహస్యంగానే ఉన్న వొరోన్ త్సేవ్ లేఖలా కాక, ఈ జర్మన్ సైనికుడి కథ కృశ్చేవ్ శ్రోతలలో చాలామందికి తప్పకుండా గుర్తు ఉండే ఉంటుంది.

ఈ సైనికుడి పేరు ఆల్ఫ్రెడ్ లిస్కో. అతని హెచ్చరికను ఏ మాత్రం విస్మరించడం జరగలేదు. అతను జూన్ 21 రాత్రి 9 గంటలకు జర్మన్ సైన్యం నుండి పారిపోయి వచ్చాడు. ఆ విషయాన్ని జూన్ 22 తెల్లవారకట్ల 3 గంటల 10 నిమిషాలకు, అంటే నాజీ దురాక్రమణ ఇంకా 40 నిమిషాలలో ప్రారంభమవుతుందనగా టెలిఫోనులో తెలియజేశారు. అందుచేత స్టాలిన్ కు ఈ విషయాన్ని 'తక్షణమే తెలియజెయ్యలేదు' అన్న ఆరోపణకు కాని, కృశ్చేవ్ చెప్పినట్లుగా స్టాలిన్ ఈ హెచ్చరికను ఉపేక్షించాడనడానికి కాని, అధారమేదీ లేదు. లిస్కో ప్లెటూన్ కమాండర్ లెఫ్టెనెంట్ షుల్జ్, చెయ్యబోయే దాడి గురించి 'సాయంత్ర సమయంలో' (pod vecherom) తన సైనికులకు చెప్పాడు.

లిష్కోను మాస్కోకు పంపారు. 1941 జూన్ 27న అతని కధనాన్ని ప్రావ్దా ప్రచురించింది.[119] అతని కధ, ఫొటో, జర్మన్ సైన్యాన్ని వదలి సోవియట్ వైపుకు రమ్మని జర్మన్ సైనికులకు అతని విజ్ఞప్తితోనూ ఒక కరపత్రాన్ని తయారు చేశారు. ఒక కధనం ప్రకారం ఒక సైనిక యూనిట్ ఒక వంతెనను పేల్చివేసి ఆత్మరక్షణకు ఉపక్రమించింది, కొన్ని గంటల తరువాత జరిగిన జర్మన్ దాడిలో ఈ యూనిట్ లోని సైనికులందరూ మరణించారు.

కృశ్చేవ్ 1960లో తను స్వయంగా రాసిన జ్ఞాపకాలలో జర్మన్ సైనికుని హెచ్చరికను విస్మరించారని మళ్ళీ చెప్పలేదు.

33. కమాండర్ల హత్య

కృశ్చేవ్:

'స్టాలిన్ అనుమాన స్వభావం, తప్పుడు ఆరోపణల కారణంగా 1937–1941 కాలంలో అనేకమంది సైనిక కమాండర్లూ, రాజకీయ కార్యకర్తలూ బలైపోయారు. ఫలితంగా యుద్ధ ప్రారంభంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ కాలంలో మిలిటరీ కేడర్ లలో కొన్ని విభాగాలలో అణచివేత జరిగింది. కంపెనీ, బెటాలియన్ కమాండర్ స్థాయి మొదలుకుని ఉన్నత సైనిక కేంద్రాల వరకూ ఈ అణచివేత విస్తరించింది. ఈ కాలంలో స్పెయిన్ లోనూ, దూర ప్రాచ్యంలోనూ యుద్ధానుభవం గడించిన నాయకులను పూర్తిగా నిర్మూలించడం జరిగింది.'

కృశ్చేవ్ సూటిగా చెప్పకుండా, ఆ తర్వాత తనూ, మరి ఇతరులూ చేసిన ఆరోపణల గురించి చూచాయగా ప్రస్తావించాడు. ఆ ఆరోపణలు ఇవి:

- *1937 జూన్ 1న శిక్షించబడి కాల్చి వేయబడిన తుఖాచ్ వస్కీ, ఏడుగురు కమాండర్లూ అమాయకులు. ప్రభుత్వాన్ని కూలదోయడానికి వారు కుట్ర పన్నారనీ, జపాన్, జర్మనీలతో వారికి గూఢచార సంబంధాలు ఉన్నాయనీ వారిపై తప్పుడు నేరం మోపబడింది.*
- *చాలామంది సైనిక కమాండర్లు కాల్చి వేయబడ్డారు లేదా పదవి నుండి తొలగించ బడ్డారు. దీనితో సోవియట్ సైనిక సన్నద్ధత బాగా దెబ్బ తిన్నది. కాల్చి వేయబడిన, లేదా పదవి నుండి తొలగించబడిన సైనిక కమాండర్లు చాలా సమర్థులైన కమాండర్లు – వారిస్థానంలో వచ్చిన వారికన్నా బాగా చదువుకున్న వారు, ఎక్కువ సైనిక అనుభవం కలవారు.*

పరిశోధన ఈ ఆరోపణలను ఖండించింది. వాస్తవాలు మరొక విధంగా ఉన్నాయి.

1. సోవియట్ యూనియన్ పతనం తర్వాత, పెద్ద ఎత్తున ప్రచురించబడిన సాక్ష్యాధారాలు, తుఖాచ్ వస్కీ, ఇతర కమాండర్లూ, వారిపై మోపబడిన అభియోగాలలో ఉన్నట్లు నేరస్తులే అని ధృవపరుస్తున్నాయి. కృశ్చేవ్ కాలం నుండీ ఈ కమాండర్లను గొప్ప వీరులుగా చిత్రిస్తున్నారు. ఇప్పుడు, సోవియట్ శకం ముగిసిన తరువాత రష్యాలో కూడా అదే విధంగా భావిస్తున్నారు. ఈ కేసుకూ, 1936 – 1938 విచారణలకూ,

నేరపరిశోధనలకూ సంబంధించిన పత్రాలు అధ్యక్షుడి ఆర్కైవ్స్ లో భద్రపరచబడ్డాయి. ఈ ఆర్కైవ్స్ ను తన అధీనం లో ఉంచుకున్న ప్రభుత్వం, ఈ డాక్యుమెంట్లలో చాలా కొద్ది భాగాన్ని మాత్రమే బహిరంగం చేసింది. అధికారిక చరిత్రకారులు ఇప్పటికీ ఈ కమాండర్లు దోషులు అని అంగీకరించడం లేదు.

కాని ఆ డాక్యుమెంట్లు కూడా వారు నేరస్తులని ఏ అనుమానానికీ తావులేకుండా నిరూపిస్తున్నాయి. ఉదాహరణకు ఇటీవలనే ప్రచురింపబడిన (2006 ఫిబ్రవరి) 1939 ఏప్రిల్ 26వ తేదీ గల యఝోవ్ విచారణ–ఒప్పుకోలు, పరస్పరం పోటీ పడుతున్న మూడు విడి విడి సైనిక కుట్రలున్నాయని ధృవపరుస్తోంది. ఒకటి మార్షల్ ఎ. ఐ. ఎగొరోవ్ నాయకత్వంలో ప్రధాన సైనికాధికారుల కుట్ర, రెండోది గామర్నిక్, యకీర్, యుబోరెవిచ్ ల ట్రాట్స్కీవాద ముఠా, మూడవది తుఖాచ్ వస్కీ నాయకత్వంలోని "బోనపార్టిష్ట అధికారుల ముఠా".[120]

మరింత మోసపూరితంగా 1957లో తుఖాచ్ వస్కీ తదితరులకు కృశ్చేవ్ పునరావాసం కల్పించాడు. కాని 1962 వరకూ కృశ్చేవ్ వారి నేరాలను విచారించడానికి ఒక కమిషన్ ను వెయ్యలేదు. వారి నేరాల గురించి అదనపు సాక్ష్యాలు ఉన్న ఆ కమిషన్ నివేదికను 1994 వరకూ రహస్యంగానే ఉంచారు.[121]

2. కృశ్చేవ్, అతని తర్వాత వచ్చిన కమ్యూనిస్ట్ వ్యతిరేక చరిత్రకారులూ, 1937 – 38 లలో మరణ శిక్షకు గురయిన, పదవులనుంచి తొలగించబడిన సైనికాధికారుల సంఖ్యనూ, శాతాన్నీ చాలా ఎక్కువ చేసి చెప్పారు. ఈ అంశంపై జరిగిన చాలా మంచి అధ్యయనాలు కృశ్చేవ్ కాలంలోనే ఉన్నాయి, ఇప్పుడుకూడా జరుగుతున్నాయి. అదే విధంగా అరెస్టయిన, మరణశిక్ష పడిన, పదవినుండి తొలగించబడిన వారి స్థానంలో పదోన్నతి పొంది వచ్చిన కొత్తవారిని నియమించడం వలన సైనిక శిక్షణ స్థాయి, యుద్ధరంగ అనుభవం, కనీసం మొదటి ప్రపంచ యుద్ధం అనుభవం కన్నా, మెరుగైనాయని ఈ అధ్యయనాలు వెల్లడించాయి.

ఈ అంశాలపై ఇటీవలి రష్యన్ ప్రచురణల సంక్షిప్త సారాంశాలను ఈ దిగువనిస్తున్నాము:

- Gerasimov, G.I. "Destvitel' noe vliyanie repressiy 1937-1938 gg. Na ofitserskiy korpus RKKA. Rossiiskiy Istoricheskiy Zhurnal/ No. 1, 1999. Also at http://www.hrono.ru/statii/2001/rkka_repr.html
- Pykhalov, Igor'. Velikaya Obolgannaya Voyna. Moscow: "Yauza", "Eksmo", 2005. Ch. 2: "Byla li' Obezglavlena' Krasnaya Armiya?" Also at http://militera.lib.ru/research/pyhalov_i/02.html

1965లో మార్షల్ కోనేవ్, రచయిత కాన్ స్టాంటిన్ సైమనోవ్ తో సంభాషిస్తూ కృశ్చేవ్ తో తీవ్రంగా విభేదించాడు.

అంతే కాకుండా కీవ్ (యుక్రెయిన్) సైనిక జిల్లాలో చాలామంది కమాండర్లను నిర్మూలించడానికి కృశ్చేవ్ ప్రత్యక్షంగా బాధ్యుడు. 1938 మార్చిలో కృశ్చేవ్ పంపిన ఆదేశ పాఠాన్ని వొల్కొగొనోవ్ ఉటంకించాడు. రష్యన్ ప్రతినుండి అనువదింపబడిన సుదీర్ఘ పాఠం ఇక్కడ ఇవ్వబడింది (అనుబంధం చూడండి.) చాలా సంక్షిప్త రూపంలో ఆంగ్ల ప్రచురణలో ఇవ్వబడింది. Dmitrii A. Volkogonov, Stalin: *Triumph and Tragedy*. (NY: Grove Weidenfeld 1991), p. 329.

34. యుద్ధం ప్రారంభమైన తర్వాత స్టాలిన్ 'నిరుత్సాహం, పిరికితనం'

కృశ్చేవ్:

'యుద్ధ రంగంలో మొట్టమొదటి అపజయం, తీవ్ర వినాశనం తర్వాత స్టాలిన్ అంతా అయిపోయింది అని భావించాడన్న విషయాన్ని మరచిపోవడం తప్పు. ఆ రోజుల్లో ఒక ప్రసంగంలో స్టాలిన్ ఇలా అన్నాడు:

'లెనిన్ సృష్టించినదంతా మనం శాశ్వతంగా కోల్పోయాం.'

మొదటి పరాజయం తర్వాత స్టాలిన్ చాలా కాలం పాటు సైనిక కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండిపోయాడు.'

ఇది పూర్తిగా అబద్ధం. ఇది అబద్ధమన్న విషయం కృశ్చేవ్ కు కూడా తెలిసే ఉండాలి. యుద్ధం ప్రారంభమైన తొలి వారాలలోనూ (ఆ తరువాత కూడా) స్టాలిన్ తో సన్నిహితంగా పనిచేసినవారు ఇంకా జీవించే ఉన్నారు, ఉన్నత స్థానాలలో ఉన్నారు. అయినా వారెవ్వరూ ఈ విధంగా చెప్పలేదు. ఈ కాలమంతా కృశ్చేవ్ యుక్రెయిన్ లో ఉన్నాడు. అందుచేత స్టాలిన్ ఏం చెప్పాడు, లేదా ఏం చేశాడు, అన్నదాన్ని గురించి కృశ్చేవ్ కు ప్రత్యక్షంగా తెలిసే అవకాశం లేదు.

ప్రతీ రోజూ స్టాలిన్ ను కలవడానికి అతని ఆఫీసుకు వచ్చిన వారి వివరాలుండే లాగ్ బుక్స్ ఇప్పుడు ప్రచురించబడినాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజు నుండే స్టాలిన్ చాలా క్రియాశీలంగా ఉన్నాడని అవి రుజువు చేస్తున్నాయి. ఈ లాగ్ బుక్స్ కృశ్చేవ్ కు కూడా అందుబాటులో ఉన్నాయి. 1941 జూన్ 21-28 కాలం నాటి లాగ్ బుక్స్ *Istoricheskii Arkhiv* No. 2, 1996, pp. 51-54లలో ప్రచురించబడినాయి. ఈ లాగ్ బుక్స్ లో స్టాలిన్ నిరంతర కార్యకలాపాలు డాక్యుమెంటు చేయబడినాయి. ఈ లాగ్ బుక్స్ లో చేతివ్రాతతో ఉన్న పేజీల కాపీలను అంతర్జాలం లో పెట్టాము.[122]

మార్షల్ ఝుకోవ్ కు స్టాలిన్ మీద ప్రత్యేకమైన అభిమానం ఏమీ లేదు. యుద్ధకాలంలో జర్మనీ నుండి సంపదను కొల్లగొట్టి తన వద్ద ఉంచుకున్న నేరానికి శిక్షగా స్టాలిన్, ఝుకోవ్ హోదాను తగ్గించి దిగువ శ్రేణికి పంపించాడు. 1957లో స్టాలిన్ అనుయాయులైన మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్ లను పదవినుండి తొలగించడంలో ఝుకోవ్ కృశ్చేవ్ కు సహకరించాడు కూడా. అయినప్పటికీ ఝుకోవ్ లో స్టాలిన్ అంటే ఇంకా గౌరవం ఉన్నట్లే కనుపిస్తుంది. ఝుకోవ్ తన జ్ఞాపకాలలో కృశ్చేవ్ వ్యాఖ్యలను ఖండించాడు.

1941 జూన్ 22న ఉదయం 7 గంటలకు క్రెమ్లిన్ కు రమ్మని తనను ఆదేశించారని కొమింటర్న్ నేత, బల్గేరియా నాయకుడు అయిన జార్జి డిమిట్రోవ్ తన డైరీలో రాశాడు. క్రెమ్లిన్ లో, పొస్క్రెబిషేవ్ (స్టాలిన్ వ్యక్తిగత కార్యదర్శి), మార్షల్ టిమోషెంకో, అడ్మిరల్ కుజ్నెట్సోవ్, ప్రావ్దా సంపాదకుడు, సైన్యంలో రాజకీయ విభాగ అధిపతి అయిన లెవ్ మెఖ్లిస్, యన్ కె వి డి అధిపతి బెరియాలను అతను చూశాడు. అక్కడ వాతావరణం గురించి అతను ఇలా రాశాడు: 'స్టాలిన్ లోనూ, అక్కడ ఉన్న ఇతరులలోనూ ఆశ్చర్యాన్ని కలిగించే ప్రశాంతత, ధృఢత్వం, ఆత్మ విశ్వాసం చూశాను'.[123]

స్టాలిన్ యుద్ధ వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉన్నాడు అనే కృశ్చేవ్ తప్పుడు ప్రచారానికి మద్దతు పలుకుతూ స్టాలిన్ జీవిత చరిత్ర రచించిన ప్రచ్ఛన్నయుద్ధ కాల రచయితలు, స్టాలిన్ కార్యాలయానికి వచ్చే వారి వివరాలను నమోదు చేసిన లాగ్ బుక్ లో జూన్ 29, 30 తేదీలలో ఎంట్రీలు ఏమీ లేవనీ, ఆ సమయంలో స్టాలిన్ కుప్పకూలిపోయి ఉంటాడనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే సోవియట్ వ్యతిరేక చరిత్రకారుడు రాయ్ మెద్వెదేవ్ ఈ కథనాలు అబద్ధమని ఖండించాడు. కృశ్చేవ్ చెప్పినదంతా "పూర్తిగా కల్పన" అనీ,[124] కాని జొనాథన్ లెవీస్, ఫిలిప్ వైట్ హెడ్ (1990), అలాన్ బుల్లక్ (1991) రచించిన స్టాలిన్ జీవిత చరిత్రలోనూ, ఆక్స్ ఫర్డ్ ఎన్ సైక్లోపేడియా ఆఫ్ ద సెకండ్ వరల్డ్ వార్ (1995) లోనూ ఈ కల్పనను చేర్చారని అతను చెప్పాడు. మెద్వెదేవ్ సాక్ష్యాధారాలను ఉటంకించాడు.

జూన్ 29– 30ల తో సహా, జూన్ 22 నుండి స్టాలిన్ విరామం లేకుండా చాలా చురుకుగా పని చేశాడు. జూన్ 29న తిమోషెంకో, ఝుకోవ్ లతో సహా కమాండర్లకు, స్టాలిన్ కు మధ్య ఒక ప్రసిద్ధి చెందిన వాదన జరిగింది. ఈ విషయాన్ని

మికోయాన్, జి.ఎ. కుమనేవ్ కు వివరించాడు (*Riadom so Stalinym*, pp. 28–9). అంతే కాకుండా స్టాలిన్ జూన్ 29న పార్టిజాన్ యుద్ధం గురించి ముఖ్యమైన ఆదేశాన్ని తయారు చేసి సంతకం చేశాడు. జూన్ 30న స్టేట్ డిఫెన్స్ కమిటీని ఏర్పాటు చేస్తూ సుప్రీం సోవియట్, ప్రజా కమిస్సార్ల కౌన్సిల్, పార్టీ కేంద్ర కమిటీలు ఒక డిక్రీని జారీ చేశాయి.

జనరల్ డిమిట్రి వొల్కొగొనోవ్, పావెల్ సుదోప్లటోవ్ లు ఇద్దరూ కృశ్చేవ్ అబద్ధం చెప్పాడని అంగీకరించారు. 1990లలో ఈ ఇద్దరూ తమ పుస్తకాలను రాసిన కాలంలో, స్టాలిన్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నవారే. వొల్కొగొనోవ్ మరీ తీవ్రంగా స్టాలిన్ ను వ్యతిరేకించేవాడు.

35. స్టాలిన్ ఒక అసమర్థుడైన కమాండర్

కృశ్చేవ్:

'యుద్ధరంగంలో ఏర్పడుతున్న వాస్తవ పరిస్థితి గురించి స్టాలిన్ కు ఏ మాత్రం సరియైన అవగాహన ఉండేది కాదు. ఇది సహజమే. ఎందుకంటే దేశభక్తి యుద్ధం జరిగిన మొత్తం కాలంలో, అతను యుద్ధ రంగంలో ఏ భాగాన్నీ, విముక్తి పొందిన ఏ నగరాన్నీ చూడలేదు. ఒకే ఒక్క సారి, యుద్ధరంగంలో పరిస్థితి స్థిరపడిన తర్వాత, మొజాయిస్క్ హైవే లో కొద్ది నేపు ప్రయాణించాడు. ఈ సంఘటన గురించి పూర్తిగా కల్పనలతో కూడిన రచనలూ, అనేక పెయింటింగులూ మనం చూస్తాం. ఆపరేషన్స్ లో స్టాలిన్ కలుగజేసుకునే వాడు. యుద్ధ రంగంలో ఒక నిర్దిష్ట విభాగంలోని వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకొనకుండా ఆదేశాలిచ్చేవాడు. ఈ ఆదేశాలవలన ప్రయోజనం లేక పోగా సైన్యానికి విపరీతమైన నష్టాలు కలిగేవి.'

కృశ్చేవ్ తప్ప మరెవ్వరూ ఇలా చెప్పలేదు! కృశ్చేవ్ పదవినుండి తొలగించబడిన తర్వాత మార్షల్ ఝుకోవ్, 'స్టాలిన్ చాలా సమర్థుడైన సైనిక నాయకుడని' తాను భావిస్తున్నానని చెప్పాడు. మార్షల్ వాసిలేవస్కీ తన జ్ఞాపకాలలో కృశ్చేవ్ ప్రకటనను ప్రత్యేకంగా ఉటంకించి తీవ్రంగా ఖండించాడు. మార్షల్ గొలోవనోవ్ స్టాలిన్ గురించీ అతని శక్తి సామర్థ్యాల గురించీ చాలా గొప్పగా చెప్పాడు.

36. ఖార్కోవ్ 1942

కృశ్చేవ్:

'యుద్ధ రంగాలలో స్టాలిన్ ఆపరేషన్స్ ను ఎలా నిర్వహించాడో వెల్లడించే ఒక వాస్తవాన్ని మీకు తెలియజేస్తాను. ఇక్కడ ఈ సమావేశంలో మార్షల్

బగ్రమియాన్ ఉన్నాడు. అతను ఒకప్పుడు నైరుతి యుద్ధరంగ హెడ్ క్వార్టర్స్ లో చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ గా పని చేశాడు. నేను చెప్పబోయే విషయాన్ని అతను ధృవపరచగలడు. 1942 లో ఖార్కోవ్ ప్రాంతంలో మన సైన్యానికి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఎదురైనప్పుడు....దీని ఫలితం ఏమిటి? మేము ఊహించిన వినాశనమే. జర్మన్లు మన సైన్యాన్ని చుట్టుముట్టారు. పర్యవసానంగా మనం లక్షలమంది సైనికులను కోల్పోయాం. ఇదీ స్టాలిన్ మిలిటరీ 'ప్రతిభ (genius)'. ఈ ప్రతిభ మనకు ఇంత విపత్తును తెచ్చి పెట్టింది.'

పై కథనం తప్పు మాత్రమే కాదు. చాలామంది జనరల్స్ స్టాలిన్ ను ఇందుకు బాధ్యుడని నిందించలేదు. కొంతమంది కృశ్చేవే దీనికి బాధ్యుడన్నారు.

'కృశ్చేవ్ రహస్య ప్రసంగం' మీద రాసిన ఒక వ్యాసంలో, రచయిత సెర్గీ కాన్ స్టాంటినోవ్ స్టాలిన్ మీద కృశ్చేవ్ చేసిన విమర్శలపై అనేకమంది సైనికాధికారుల ప్రతిస్పందనల గురించి వివరించాడు (అనుబంధంలో చూడండి.) అకెడమీషియన్ ఎ. యం. శామ్సొనోవ్ ప్రకారం, కృశ్చేవ్ కథనంతో ఝుకోవ్ విభేదించాడు. తన జ్ఞాపకాలలో ఝుకోవ్ స్టాలిన్ ను పాక్షికంగా మాత్రమే విమర్శించాడు.[125]

మార్షల్ వాసిలేవస్కీ ఖార్కోవ్ రక్షణకు సంబంధించి కృశ్చేవ్ చెప్పినదంతా అబద్ధమని స్పష్టంగా ఖండించిన విషయం మనం చూశాం (సెక్షను 35, అనుబంధం చూడండి). కృశ్చేవ్, జనరల్ కిర్పోనోస్ లకు రాకెట్-లాంచర్ల ప్లానులు, నమూనాలు అందజేయడం జరిగిందనీ, తమకు అవసరమైన ఆయుధాలను స్వంతంగా ఎలా తయారు చేసుకోవాలో సలహాలు కూడా ఇవ్వడం జరిగిందనీ మార్షల్ వాసిలేవస్కీ చెప్పాడు. నిజానికి తప్పు కృశ్చేవ్ దనీ, స్టాలిన్ తప్పేమీ లేదనీ వాసిలేవస్కీ చెప్పాడు. మాలెంకోవ్ ను అవఖ్యాతి పాలు చెయ్యడానికి కృశ్చేవ్ ఈ కథనాన్ని వినియోగించుకున్నాడని చరిత్రకారుడు వాడిమ్ కొఝినోవ్ పేర్కొన్నాడు.[126] మూడు సంవత్సరాలకు పైగా యుక్రెయిన్ ఫస్ట్ సెక్రెటరీగా ఉన్న కృశ్చేవ్, తను చాలా కాలం ముందే రైఫిళ్ల తయారీ గురించి ఆలోచించి ఉండాల్సిందనే విషయాన్ని ప్రస్తావించకుండా వదలివేశాడని వాడిమ్ కొఝినోవ్ చెప్పాడు.

కృశ్చేవ్ కు ఉద్వాసన జరిగిన తరువాత ప్రచురింపబడిన దేశభక్తి ప్రపూరిత మహాయుద్ధ సంక్షిప్త చరిత్ర (1970 ప్రచురణ, పేజీలు 164-5) ఈ కథనాన్నే చెప్పింది. కాని స్టాలిన్ ను, జనరల్ కమాండు ఆఫీసును కాక యుద్ధరంగంలోని కమాండును తప్పు పట్టింది. ఇది 1942 జూన్ 26న స్టాలిన్ లేఖలో ఉన్నదానికి

అనుగుణంగానే ఉంది. ఈ లేఖను, 'పోర్తుగల్స్కిఎట్ ఆల్' (Portu-gal'skii etal.'s biography of Timoshenko) రాసిన టిమోషెంకో జీవిత చరిత్ర లో సహా, చాలా మంది ఉటంకింస్తుంటారు. ఈ లేఖ బాగ్రమియన్ నే కాకుండా, టిమోషెంకో, కృశ్చేవ్ లను కూడా బాధ్యులను చేసింది.

తన రహస్య ప్రసంగంలో అంతకు ముందు కృశ్చేవ్ 'ఈ భావనను వ్యతిరేకించిన, లేదా తన దృక్కోణం సరియైనదేనని రుజువు చెయ్యడానికి ప్రయత్నించిన వారిని సమిష్టి నాయకత్వం నుండి తొలగించడం జరిగేది, తర్వాత నైతికంగా, భౌతికంగా నిర్మూలించడం జరిగేది' అని చెప్పాడు. ఇది నిజం కాదు. దీనిని నిరూపించడానికి కృశ్చేవ్ ఒక్క ఉదాహరణ కూడా ఇవ్వలేదు. స్టాలిన్ మరణానంతరం, మార్షల్ టిమోషెంకో 17 సంవత్సరాలు, కృశ్చేవ్ 18 సంవత్సరాలు, మార్షల్ బాగ్రమియాన్ 29 సంవత్సరాలు జీవించారు. వారంతా తమ 'దృక్కోణా'న్ని గట్టిగా సమర్థించారు. కాని వారిని నిర్మూలించడం మాట అటుంచి శిక్షించడం కూడా జరగలేదు.

స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే డిమిట్రి వొల్కొగొనోవ్, అన్ని సంవత్సరాలు గడచిపోయినందున కృశ్చేవ్ జరిగిన విషయాలను మరిచిపోయి అయినా ఉండాలి లేదా తన రహస్య ప్రసంగంలో ఈ విషయం గురించి కేవలం అబద్ధమన్నా చెప్పి ఉండాలి అన్నాడు.

37. స్టాలిన్ మిలిటరీ ఆపరేషన్స్ కు గ్లోబును ఉపయోగించేవాడు కృశ్చేవ్:

'నేను వాసిలేవస్కీకి ఫోను చేసి ప్రార్థించాను: 'అలెగ్జాండర్ మైఖేలోవిచ్, మేప్ తీసుకో' – వాసిలేవస్కీ ఇక్కడే ఉన్నాడు – 'మేపు తీసుకుని ఏర్పడిన పరిస్థితి గురించి కామ్రేడ్ స్టాలిన్ కు వివరించు.' స్టాలిన్ ఒక గ్లోబు మీద ఆపరేషన్స్ ను ప్లాను చేసేవాడనే విషయం ఇక్కడ మనం గమనించాలి (హాలులో కలకలం). అవును కామ్రేడ్స్, అతను గ్లోబు తీసుకుని దాని మీద యుద్ధరంగ రేఖ గీసేవాడు. కామ్రేడ్ వాసిలేవస్కీతో నేను చెప్పాను: 'పరిస్థితిని దేశ పటం (మేపు) మీద స్టాలిన్ కు చూపించండి.....'

బహుశా ఇది కృశ్చేవ్ ప్రసంగమంతటిలోనూ చాలా స్పష్టంగా కనుపించే అబద్ధం. ఈ ఆరోపణను ఏ ఒక్కరూ సమర్థించలేదు. విషయం గురించి తెలిసిన

వారు చాలామంది దీనిని ఖండించారు, కొందరు చాలా ఆగ్రహంతో ఖండించారు. సైనికాధికారులు, అలాగే మాలటోవ్, చెప్పినదాన్నుంచి ఉటంకింపులనూ చూడమని నేను పాఠకులను కోరుతున్నాను.

38. ఝుకోవ్ హోదా తగ్గింపు

కృశ్చేవ్:

'ఒక సైనికాధికారిగా కామ్రేడ్ ఝుకోవ్ గురించి అంచనా ఏమిటి అనేది తెలుసుకోవాలని స్టాలిన్ కు చాలా ఆసక్తిగా ఉండేది. నన్ను తరచు ఝుకోవ్ గురించి నీ అభిప్రాయం ఏమిటి? అని అడుగుతుండేవాడు. అప్పుడు నేను స్టాలిన్ కు ఇలా చెప్పాను, 'ఝుకోవ్ నాకు చాలా కాలంగా తెలుసు. అతను ఒక సమర్థుడైన జనరల్, ఒక సమర్థుడైన సైనికాధికారి.'

యుద్ధం తర్వాత స్టాలిన్ ఝుకోవ్ గురించి చాలా చెత్త (nonsense)గా మాట్లాడసాగాడు. అటువంటి మాటల్లో ఒకటి – 'నువ్వు ఝుకోవ్ ను పొగుడుతావు, కాని అతను ఈ పొగడ్తకు తగడు. యుద్ధ రంగంలో ప్రతీ ఆపరేషన్ ప్రారంభించడానికి ముందు ఝుకోవ్ 'గుప్పెడు మట్టి తీసి వాసన చూసి, మనం యుద్ధం ప్రారంభించవచ్చు' అనేవాడు, లేదా దానికి వ్యతిరేకంగా 'మనం ప్లాను చేసిన యుద్ధం చెయ్యలేం' అనేవాడు అని విన్నాను' అని స్టాలిన్ నాతో చెప్పాడు. అప్పుడు నేను స్టాలిన్ తో అన్నాను, 'కామ్రేడ్ స్టాలిన్, ఈ కట్టుకథ ఎవరు కల్పించారో నాకు తెలియదు, కాని ఇది వాస్తవం కాదు'. మార్షల్ ఝుకోవ్ పాత్రను, సైనిక ప్రతిభను తక్కువ చేసి చూపించే ఉద్దేశంతో స్టాలినే స్వయంగా ఈ కథ కల్పించి ఉండవచ్చు.'

స్టాలిన్ ఈ విధంగా చెప్పగా మరెవ్వరూ వినలేదు. ఝుకోవ్ చెప్పినదాని ప్రకారం స్టాలిన్, ఝుకోవ్ పదవి హోదాను తగ్గించాడు తప్ప అవమాన పరచలేదు. ఝుకోవ్ చెప్పిన ఈ విషయాన్ని చాలామంది ఉటంకించారు. ఝుకోవ్ చేసిన ఈ వ్యాఖ్య సూటిగా కృశ్చేవ్ ను మందలించడానికి అయి ఉండవచ్చు. ఎందుకంటే ఈ వ్యాఖ్య చెయ్యడానికి మరేకారణం కనుపించదు.

జర్మనీ తో యుద్ధం తరువాత, భారీ స్థాయిలో మార్షల్ ఝుకోవ్ జర్మనీ నుంచి విలువైన సంపదను దోచుకుని, యుద్ధంలో సర్వ నాశనమైన దేశ పునర్నిర్మాణానికి సమర్పించకుండా తన స్వంత ప్రయోజనానికి వాడుకుంటున్నాడని బయటపడినప్పుడు ఒక శిక్షగా స్టాలిన్ ఝుకోవ్ పదవి హోదాను తగ్గించాడు.[127]

ఝుకోవ్ పదవి హోదాను తగ్గించారు అనే విషయం అందరికీ తెలుసు. కాని ఎందుకు ఇది జరిగిందన్న వివరాలు మాత్రం చాలా మందికి తెలియని కారణంగా, బహుశా కృశ్చేవ్ ఇక్కడ కేవలం ఝుకోవ్ మెప్పును పొందడానికి ప్రయత్నిస్తూ ఉండవచ్చు. ఎందుకంటే ఆ తరువాతి సంవత్సరంలో స్టాలిన్ అనుయాయులైన మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్, షెపిలోవ్ లను తొలగించడానికి కృశ్చేవ్ కు ఝుకోవ్ సహకారం అవసరం.

♦

అధ్యాయం 6

కుట్రలు–కుతంత్రాలు

39. జాతుల బహిష్కరణ

కృశ్చేవ్:

'కామ్రేడ్స్, మనం కొన్ని వాస్తవాలు చూద్దాం. సోవియట్ యూనియన్ ను అనేక జాతులతో కూడిన రాజ్యానికి ఒక నమూనా(మాడల్) గా పరిగణిస్తారు. ఎందుకంటే మనం ఆచరణలో మన దేశంలో నివసించే జాతుల సమానత్వ, మిత్రత్వ సూత్రాన్ని అనుసరించాం.

స్టాలిన్ చేపట్టిన రాక్షస చర్యలు సోవియట్ ప్రభుత్వ జాతుల విధానాన్ని రూపొందించిన మౌలిక లెనినిస్టు సూత్రాలను మొరటుగా అతిక్రమించడమే. కమ్యూనిస్టులు, కామ్సోమాల్స్ తో సహా, ఏ మినహాయింపు లేకుండా మొత్తం జాతులను తాము పుట్టిన ప్రదేశాలనుండి బహిష్కరించడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఈ బహిష్కరణ చర్య ఏ సైనిక కారణాల వలనా జరుగలేదు.... కొంతమంది వ్యక్తుల, వ్యక్తుల సమూహాల శత్రు చర్యలకు మొత్తం జాతులను బాధ్యులుగా చేసి, స్త్రీలు, పిల్లలు, ముసలివారు, కమ్యూనిస్టులు, కామ్సోమాల్స్ తో సహా ప్రజలందరిని అణచి వెయ్యడం, కష్టాలపాలు చెయ్యడం, ఒక మార్క్సిస్టు–లెనినిస్టు మాత్రమే కాదు, ఇంగిత జ్ఞానం ఉన్న ఏ మనిషీ అర్థం చేసుకోలేదు.'

ఈ బహిష్కరణల గురించి కృశ్చేవ్ కొత్తగా ఏమీ చెప్పడం లేదు. బహిష్కరణలు జరిగిన కాలంలో అవి అందరికీ తెలిసినవే. అతను చెప్పిన దానిలో 'కొత్తదనం' ఏమిటంటే స్టాలిన్ మీద అతను మోపుతున్న మూడు నిందలు: (1) "ఎటువంటి

మినహాయింపు లేకుండా" ఈ బహిష్కరణలు జరిగాయి. (2) ఈ బహిష్కరణలను 'సైనిక అవసరాల రీత్యా' చెయ్యలేదు. (3) "కొద్ది మంది వ్యక్తుల లేదా కొన్ని ముఠాల ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు" 'మొత్తం జాతులనే' శిక్షించారు. కృశ్చేవ్ చేసిన ఈ మూడు ఆరోపణల గురించి ఇప్పుడు చూద్దాం.

కృశ్చేవ్, కరాచె, కాల్ముక్స్, చెచెన్–ఇంగుష్, బాల్కర్ జాతుల గురించి ప్రస్తావించాడు. ఏ కారణం వలనో, అతను క్రిమియన్ తార్తార్ల గురించి కాని, లేదా వోల్గా జర్మన్ల గురించి కాని, ప్రస్తావించలేదు.

ఈ బహిష్కరణలకు దారి తీసిన పరిస్థితుల గురించి, బహిష్కరణల గురించి, ఆ తరువాత జరిగినదాని గురించి, సోవియట్ పురాతన పత్ర భాండారాలలో చాలా విస్తారంగా సమాచారం ఉంది. సోవియట్ యుగం ముగిసే వరకు ఈ పత్రాలలో ఏవీ ప్రచురింపబడనప్పటికీ, కృశ్చేవ్‌కు ఈ పత్రాలన్నీ అందుబాటులో ఉన్నాయనడంలో సందేహం లేదు. కృశ్చేవ్ చేస్తున్న ప్రతీ విమర్శ అబద్ధమని అతనికీ, అతని అనుయాయులకూ కూడా తెలిసి ఉండాలి.

1.బహిష్కరణలలో మినహాయింపుల గురించి, ఈ అంశాలపై ప్రధాన రష్యన్ నిపుణుడూ, స్టాలిన్ అంటే తీవ్ర వ్యతిరేకతగల పరిశోధకుడూ అయిన యన్.యఫ్. బుగై ప్రచురించిన పత్రాలనుండి పైఖలోవ్ ఉటంకించాడు.

2. ఎర్రసైన్యానికి వెనుక తట్టును సురక్షితంగా ఉంచడానికి ఈ బహిష్కరణలు ఒక సైనిక అవసరమయ్యాయి. ప్రవాసానికి పంపబడిన జాతులలో ప్రతీ జాతిలోనూ అత్యధిక ప్రజలు, సోవియట్ ప్రభుత్వంపై తిరుగుబాటులో చురుకుగానో, లేదా పరోక్షంగానో, జర్మనీకి సహాయపడ్డారు. అందువలన సోవియట్ సైనిక బలగాలకు తీవ్రమైన ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది.మరో విషయం ఏమిటంటే, గత మూడుసంవత్సరాలలో జరిగినట్లుగానే 1944 లో కూడా జర్మన్ సైన్యాలు మళ్లీ తూర్పు రంగంలో దాడి చేసే ప్రమాదం ఉంది. 1944లో ఇటువంటి దాడి జరగదన్న హామీ ఏమీ లేదు.

తీవ్రంగా స్టాలిన్ ను వ్యతిరేకించి, బహిష్కరణలను ఏ మాత్రం అంగీకరించని బుగై, ఎ.యం. గోమోవ్ ల ప్రకారం:

> '.. సోవియట్ ప్రభుత్వం, మొత్తం మీద దాని ప్రాధాన్యతలను సరిగ్గానే నిర్ణయించింది. యుద్ధరంగ వెనుక తట్టును, ప్రత్యేకించి ఉత్తర కకాసస్ ను, సురక్షితంగా ఉంచడానికి తనకు గల హక్కు మీద ఆధారపడి ఆ ప్రాధాన్యతలను నిర్ణయించింది.'[128]

కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో శ్రోతలను నవ్వించడానికి ప్రయత్నిస్తూ ఇలా అన్నాడు:

'సంఖ్య ఎక్కువ కనుకా, అందరినీ ప్రవాసం పంపించడానికి ఎక్కడా స్థలం లేదు కనుకా, యుక్రెయిన్ ప్రజలు బహిష్కరణ పాలవలేదు. లేకపోతే, స్టాలిన్ వాళ్ళను కూడా ప్రవాసానికి పంపించేవాడు.' (హాలులో నవ్వులు, కలకలం)

ఇది ఒక హాస్యోక్తి అని మనం అనుకోవాలి. ఎందుకంటే స్టాలిన్ యుక్రెయిన్లందరినీ ప్రవాసం పంపించాలని అనుకున్నాడని కృశ్చేవ్ సీరియస్ గా చెప్పలేదు. కాని బహుశా ఒక కారణంతో కృశ్చేవ్ యుక్రెయిన్ల గురించి ప్రస్తావించి ఉండవచ్చు. నాజీలతో పాటు సోవియట్ యూనియన్ లో ప్రవేశించిన కొద్దిమంది యుక్రేనియన్లు నాజీలకు అనుకూలంగా, సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు, నాజీల నేరాలను ప్రోత్సహించారు.

1944-45లో సోవియట్ ఎర్ర సైన్యం పశ్చిమ దిశగా పోలెండు, జర్మనీల వైపు పురోగమించినప్పుడు, యుద్ధరంగానికి వెనుక తట్టున ఈ తిరుగుబాటు పెద్ద ఎత్తున సమస్యలను సృష్టించింది.[129] చెచెన్-ఇంగూషియా, క్రిమియన్ తార్తార్ల తిరుగుబాట్లు చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్నందున, అక్కడ జరిగినట్లే ఇక్కడా(యుక్రెయిన్ లో) జరుగుతుందని సోవియట్లు భయపడడానికి చాలా అవకాశం ఉంది.

3. మొత్తంగానే జాతులను బహిష్కరించాలా లేదా అనే ప్రశ్న రెండు అంశాలకు సంబంధించినది. మొదటగా, ఈ జాతి సమూహాలలో తిరుగుబాట్లు ఎంత విస్తృతంగా ఉన్నాయి? ఈ సమూహంలోని జనాభాలో అత్యధికులు పాల్గొంటున్నంత విస్తృతంగా అవి ఉన్నాయా? ఇక్కడ ఉదాహరణగా చెప్పడానికి ఈ జాతులలో మేము ఎంచుకున్న రెండు జాతులకు సంబంధించి, తిరుగుబాట్లు చాలా విస్తృతంగా ఉన్నాయనడానికి ఆధారాలను ఈ దిగువన ఇస్తున్నాము. ఈ తిరుగుబాట్లలో ఈ రెండు జాతులలోనూ సగానికి పైగా జనాభా పాల్గొన్నారు.

రెండవది, మారణహోమానికి సంబంధించిన ప్రశ్న. ఒక ప్రత్యేకమైన భాష, చరిత్ర, సంస్కృతిచే ధృఢంగా బంధించబడి ఉన్న అతి చిన్న జాతిని చీల్చడమంటే ఆ జాతిని సమూలంగా నిర్మూలించడమే.

చెచెన్-ఇంగూష్, క్రిమియన్ తార్తార్ జాతుల విషయంలో, ఈ జాతుల వ్యక్తులు విస్తారంగా జర్మనీతో చేతులు కలిపారు. జనాభాలో చాలామంది జర్మనీకి సహకరించారు. వారిలో నేరస్తులను మాత్రమే వేరుచేసి శిక్షించే ప్రయత్నం చెయ్యడమంటే, ఆ జాతిని చీల్చడం అయ్యేది. అలా చెయ్యడంవలన ఆ జాతి

నాశనమయ్యే అవకాశం ఉంది. అందుకు బదులుగా ఆ జాతి సమూహాన్ని ఏకంగా ఉంచారు. వారి జనాభా పెరిగింది.

వ్యక్తులు చేసిన నేరాలకు వ్యక్తులను విడివిడిగానే శిక్షించాలని నాలాగానే నా పాఠకులు కూడా అనుకుంటారని నేను భావిస్తున్నాను. కాని ఈ సమూహాలు నాజీలకిచ్చిన సహకారం ఎంత విస్తృతంగా ఉన్నదంటే, నేరం చేసిన వ్యక్తులను విడివిడిగా శిక్షిస్తే, ఈ జాతి సమూహాల మనుగడే ప్రమాదంలో పడేది. దీనర్థం అరెస్టయ్యో, లేదా మరణశిక్షకు గురయ్యో ఈ సమూహాలలోని యువకుల సంఖ్య తగ్గిపోయేది. యువతులు పెళ్ళాడటానికి కొద్దిమంది యువకులు మాత్రమే మిగిలేవారు.

బహిష్కరణ ఈ సమూహాలను చెక్కుచెదరకుండా ఉంచింది. ఈ బహిష్కరణలు దాదాపు ప్రాణనష్టం ఏమీ లేకుండానే జరిగాయి. ఇది భవిష్యత్ సంవత్సరాలలో, నేటి వరకూ, ఈ జాతుల సమూహాలు పెరగడానికి అవకాశం కల్పించింది. అందుచేత వారి సంస్కృతి, భాష, ప్రజలుగా వారి ఉనికి, సజీవంగా మిగిలాయి. అంతేకాక ప్రవాసం పంపించిన ప్రదేశాలలో వారు బాగా స్థిరపడ్డారు. తరువాత వారికి అనుమతి లభించినప్పటికీ వారిలో చాలామంది తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళలేదు..

ఇక్కడ తికమక పెట్టే సమస్య ఇది: సైన్యం నుండి పారిపోయినందుకో, నాజీలతో చేతులు కలిపినందుకో వ్యక్తులను మాత్రమే శిక్షిస్తే, అది వ్యక్తులను శిక్షించాలి కాని సామూహికంగా శిక్షించకూడదనే నాగరిక అభిప్రాయానికి అనుగుణంగా ఉండేది. ఆ అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. కాని అది మరింత చెడుకు, అంటే జాతి సమూహాలనే 'ప్రజలు'గా మిగలకుండా నాశనం చేసేది. ఒక్క మాటలో చెప్పాలంటే జాతి నిర్మూలనకు దారితీసేది.

క్రిమియన్ తార్తారులు

క్రిమియన్ తార్తారులను సామూహికంగా ప్రవాసానికి పంపించారు. గతంలో రహస్య పత్రాలుగా వర్గీకరించబడి, సోవియట్ పురాతన పత్ర భాండాగారాలలో భద్రపరచబడిన వాటి నుండి, వారి ప్రవాసానికి సంబంధించిన అనేక పత్రాలను రష్యాలో ప్రచురించారు. సహజంగానే ఈ పత్రాలను కమ్యూనిష్టు వ్యతిరేక పరిశోధకులు ప్రచురించారు. వారి వ్యాఖ్యానాలు చాలా అంతరార్థంతో కూడుకున్నవి. కాని ఆ పత్రాలు మాత్రం చాలా ఆసక్తికరమైనవి.

1939లో 2,18,000 క్రిమియన్ తార్తారులుండేవారు. దీనర్థం, మొత్తం జనాభాలో 22,000, అంటే సుమారు 10 శాతం, సైన్యంలో చేరే వయస్సులో ఉంటారు. ఆ కాలం నాటి సోవియట్ లెక్కల ప్రకారం, 1941లో 20,000 మంది

తార్తారు సైనికులు ఎర్ర సైన్యాన్ని వదిలిపెట్టి పారిపోయారు. 1944 నాటికి 20,000మంది క్రిమియన్ తార్తారు సైనికులు నాజీలతో చేతులు కలిపి ఎర్ర సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

అందుచేత తార్తారులు నాజీలతో పెద్ద ఎత్తున చేతులు కలిపారనే ఆరోపణ నిజమే.[130] ఇక్కడ ఎదురయ్యే ప్రశ్న:

వారినేమీ చేసి ఉండాల్సింది కాదు – వారికి ఏ శిక్షా వెయ్యకుండా వదిలి వెయ్యాలి –అని చెప్పవచ్చు. కాని సోవియట్ ప్రభుత్వం అలా చెయ్యదలుచుకోలేదు.

పరారైన 20,000 మంది సైనికులను కాల్చివేయవచ్చు, లేదా జైళ్ళలో నిర్బంధించి ఉంచవచ్చు. వారిని మాత్రమే, అంటే సైన్యంలో చేరడానికి అర్హమైన వయస్సులో ఉన్న యువకులను మాత్రమే – ప్రవాసం పంపించి ఉండవచ్చు. ఏం చేసినా, తరువాతి తరం తార్తారు యువతులకు పెళ్ళిళ్లు కాక క్రిమియన్ తార్తారు జాతి సమూలంగా నాశనమయ్యేది.

ఇలా చెయ్యడానికి బదులు, సోవియట్ ప్రభుత్వం ఈ జాతి మొత్తాన్ని మధ్య ఆసియాకు ప్రవాసం పంపాలని నిర్ణయించింది. 1944లో అలా ప్రవాసం పంపించారు. వారికి భూములిచ్చారు. కొన్ని సంవత్సరాలపాటు పన్నులు వెయ్యకుండా ఉపశమనం కల్పించారు. తార్తారు జాతి చెక్కు చెదరకుండా నిలిచింది. 1950ల చివరినాటికి వారి జనాభా గణనీయంగా పెరిగింది.

చెచెన్లు, ఇంగుష్ లు

1943లో చెచెన్ – ఇంగుష్ అటానమస్ సోవియట్ సోషలిష్ట రిపబ్లిక్కులో (CHASSR) 4,50,000 మంది చెచెన్లూ, ఇంగుష్ లూ ఉండేవారు. దీనర్థం 40,000 నుండి 50,000 మంది సైన్యంలో చేరే వయసు వచ్చిన వారు అయి ఉండేవారు. నాజీల సైనిక విజయాలు శిఖరాన్ని చేరిన 1942లో, 14,576 మందిని రష్యన్ సైన్యంలో చేర్చుకోవడం జరిగింది. అందులో 13,560 మంది, లేదా 93 శాతం, సైన్యం నుండి పరారవడమో, దాక్కోవడమో, తిరుగుబాటుదార్లలో చేరడమో, కొండలలోని బందిపోటు దొంగలలో చేరడమో చేశారు.

చెచెన్–ఇంగుష్ ప్రజలు జర్మన్ సైనిక బలగాలకు భారీ సహకారం అందించారు. 2000 ఫిబ్రవరి 23న, రేడియో స్వోబోదా చెచెన్ జాతీయవాదులను ఇంటర్వ్యూ చేసింది. జర్మన్లు కకాసస్ వైపుకు చొచ్చుకు వస్తున్నప్పుడు, 1943 ఫిబ్రవరిలో జర్మనీకి అనుకూలంగా, సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ

తిరుగుబాటు గురించి ఈ ఇంటర్వ్యూలో చెచెన్ జాతివాదులు గర్వంగా గొప్పలు చెప్పుకున్నారు.

ఈ కథనంలో ఉన్న సమస్య ఏమిటంటే – జరిగినదంతా చెప్పకుండా కొంత వదిలెయ్యడంలోనే ఈ కథనం అబద్ధం చెబుతోంది. తిరుగుబాటు జరిగింది, కాని ఈ తిరుగుబాటు నాజీ జెండా నీడన జరిగింది. నాజీ సహకారంతో జరిగింది.

ప్రవాసానికి పంపబడిన వారిలో ప్రయాణంలో మరణాలు తక్కువే. బుగై, గోమోవ్ ల ప్రకారం ప్రవాసానికి పంపబడిన వారిలో చనిపోయినవారు 0.25 శాతం మాత్రమే.

'చెచెన్, ఇంగుష్ జాతీయులతో పాటు అదే సమయంలో బహిష్కరింపబడిన ఇతర జాతులను కూడా కలిపి, 4,93,269 మందితో 180 రైళ్ళు వెళ్ళినట్లు యన్.కె.వి.డి రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ చర్య సందర్భంలో 50 మంది చంపివేయబడగా 1,272 మంది ప్రయాణంలో చనిపోయారు.(పేజీ 56)'

ఈ కార్యక్రమమంతా శీతాకాలంలో, యూరోపియన్ చరిత్రలో, బహుశా ప్రపంచ చరిత్ర లోనే, అత్యంత తీవ్రమైన యుద్ధం జరుగుతున్న సందర్భంలో జరిగినందున ఈ మరణాల సంఖ్య ఎక్కువ అనిపించదు.

ఇక్కడ మనం దాన్ని గురించి మాట్లాడడం లేదు. కృశ్చేవ్ ఆరోపణలు నిజమా కాదా అనేది చూడడం, లేదా ఖండించడమే మన ఉద్దేశం. కృశ్చేవ్ ఆరోపణలు: (1) 'ఎటువంటి మినహాయింపూ లేకుండా' జాతి సమూహాలను ప్రవాసానికి పంపారు. (2) ఈ బహిష్కరణలకు సైనికపరమైన కారణాలేమీ లేవు. (3) దేశద్రోహమూ, శత్రువుకు సహకరించడమూ 'కొందరు వ్యక్తులు లేదా ముఠాల చర్యలు మాత్రమే'. కృశ్చేవ్ చేసిన ఈ మూడు ఆరోపణలూ అబద్దాలే. (1) మినహాయింపులు ఉన్నాయి (2) సైనిక పరమైన కారణం ఉంది. (3) ద్రోహం వ్యక్తిగతంగా కాక సామూహికంగా జరిగింది.కృశ్చేవ్ చేసిన ప్రకటనలు నిజం కావు.మినహాయింపుల ప్రశ్నకు అనుబంధంలోని ఉటంకింపులు సమాధానమిస్తాయి.

40. లెనిన్ గ్రాడ్ ఉదంతం

కృశ్చేవ్:

'దేశభక్తి ప్రపూరిత యుద్ధం ముగిసిన తర్వాత సాటిలేని త్యాగాలు, బ్రహ్మాండమైన కృషి ద్వారా మహత్తర విజయాలు సాధించి సోవియట్ యూనియన్ సగర్వంగా నిలిచింది. దేశమంతటా ఒక రాజకీయ ఉత్సాహం నెలకొంది....

సరిగ్గా ఇటువంటి కాలంలోనే 'లెనిన్ గ్రాడ్ సంఘటన' అని చెప్పబడేది

సంభవించింది. ఇప్పుడు మనం రుజువు చేసినట్లు ఈ కేసు ఒక కల్పన. నిరపరాధులైన వొజ్నెజెన్స్కీ, కుజ్నెట్సోవ్, రోడియోనోవ్, పోపోవ్ తదితరులు బలైపోయారు....

ఈ వ్యక్తులను ప్రజా శత్రువులుగా ముద్ర వేసి నిర్మూలించడం ఎలా జరిగింది? 'లెనిన్ గ్రాడ్ సంఘటన' కూడా పార్టీ కేడర్ కు వ్యతిరేకంగా స్టాలిన్ ఇచ్ఛానుసారం జరిగినదేనని వాస్తవాలు రుజువు చేస్తున్నాయి.'

లెనిన్ గ్రాడ్ ఉదంతం నిగూఢమైన, ముఖ్యమైన, దిగ్భ్రాంతి కొలిపే ఉదంతం. ఇది కేవలం కల్పన మాత్రమే కాదు, దీని వెనుక చాలా తీవ్రమైన నేరాలు దాగి ఉన్నాయని భావించడానికి చాలా కారణాలున్నాయి.

అదృష్ట వశాత్తూ మనం ఇక్కడ దాని గుట్టు విప్పే ప్రయత్నం చెయ్యవలసిన పనిలేదు. ఈ కేసు "ఇచ్ఛాపూర్వకంగా స్టాలిన్ పెట్టిన కేసు" అని కృశ్చేవ్ చేసిన ప్రకటన అబద్ధమని మనం నిరూపిస్తే సరిపోతుంది.[131] సత్యం పట్ల కృశ్చేవ్ కు "ఎటువంటి గౌరవం లేదనడానికి" ఇది ఒక ఉదాహరణ.

లెనిన్ గ్రాడ్ వ్యవహారానికి బాధ్యులెవరు అనే విషయం గురించి 'ఆ క్షణంలో తన అవసరానికి తగినట్లు', అనేక మార్లు కృశ్చేవ్ తన కథనాన్ని మార్చాడు. 1953 జూన్ 25న, కృశ్చేవ్ చేతుల్లో తాను అరెస్టు కావడానికి (బహుశా హత్య చెయ్యబడడానికి) ఒక రోజు ముందు, బెరియా, మాజీ యన్.కె.వి.డి. అధికారి, యం. డి. రియుమిన్ విచారణ గురించి ప్రిసైడియంకు ఒక లేఖ రాశాడు. ఈ లేఖలో లెనిన్ గ్రాడ్ ఉదంతాన్ని రియుమిన్ తప్పుదోవ పట్టించాడని ఆరోపించాడు. కృశ్చేవ్ సమస్య ఏమిటంటే, ఈ ఆరోపణ ప్రత్యక్షంగా ఇగ్నటేవ్ ను ఈ వ్యవహారంలో చిక్కుకునేలా చేస్తుంది. ఈ ఇగ్నటేవ్ యం.వి.డి. మాజీ అధిపతి, స్టాలిన్ పదవినుంచి తొలగించిన వ్యక్తి.

ఒక సంవత్సరం తరువాత 1954 మే 3న, కృశ్చేవ్ నాయకత్వాన సమావేశమైన ప్రిసైడియం "లెనిన్ గ్రాడ్ ఉదంతానికి సంబంధించి సి.పి.యస్.యు కేంద్రకమిటీ ప్రిసైడియం తీర్మానం" జారీ చేసింది. "ఈ పత్రం అబకుమోవ్, బెరియాలను నిందించింది. కాని లెనిన్ గ్రాడ్ ఉదంత కాలంలో కాని, దానికి సమీప కాలంలో కాని, బెరియాకు యం.జి.బి. తో కాని యం.వి.డి తో కాని ఎటువంటి సంబంధం లేదు.

రెండు సంవత్సరాల తరువాత తన రహస్య ప్రసంగంలో కృశ్చేవ్ స్టాలినే దీనికి బాధ్యుడని ఆరోపించాడు. ఆ తర్వాత 1957 జూన్ లో, అంటే తన రహస్య ప్రసంగానంతరం మరొక సంవత్సరం పైగా గడిచిన తర్వాత, వొజ్నెజెన్స్కీ తదితరుల

అరెస్టును స్టాలిన్ వ్యతిరేకించాడనీ, బెరియా, మాలెంకోవ్ లు ఆ అరెస్టులను ప్రేరేపించారనీ ప్రకటించాడు.

మాలెంకోవ్ పాత్ర ఏమైనప్పటికీ, ఆ సమయంలో బెరియా యం వి డి (MVD)లో లేనందున ఆతనికి ఈ కేసులో ఖచ్చితంగా ఎటువంటి పాత్రా లేదు. కాని ఇక్కడ కృశ్చేవ్ నిజం చెప్పాడని నమ్మడానికి వీలులేదు. కృశ్చేవ్ నిజం చెప్పాడని ఎన్నడూ నమ్మలేనట్లే 1957లో కూడా నిజం చెప్పాడని నమ్మలేము.

41. మింగ్రెలియన్ ఉదంతం

కృశ్చేవ్:

'జార్జియాలో ఉందని చెప్పబడిన మింగ్రెలియన్ జాతివాద సంస్థ కేసు కూడా ఇటువంటిదే. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, నవంబరు 1951లోనూ మార్చి 1952లోనూ ఈ విషయం గురించి తీర్మానాలు చేసిన సంగతి అందరికీ తెలుసు. పాలిట్ బ్యూరోలో ముందుగా చర్చలు జరుగకుండా ఈ తీర్మానాలను ఆమోదించడం జరిగింది. స్టాలిన్ స్వయంగా ఈ తీర్మానాలను డిక్టేట్ చేశాడు. ఈ తీర్మానాలు విశ్వాసపాత్రులైన కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తీవ్రమైన ఆరోపణలు చేశాయి. తప్పుడు పత్రాల ఆధారంగా, జార్జియాలో ఒక జాతివాద సంస్థ ఉన్నట్లు, సామ్రాజ్యవాద దేశాల సహకారంతో ఆ రిపబ్లిక్ లోని సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు, రుజువు చెయ్యడం జరిగింది.'

కృశ్చేవ్ ఇక్కడ ఒకే ఒక్క నిర్దిష్ట ఆరోపణ చేశాడు. స్టాలిన్ స్వయంగా 1951 నవంబరు, 1952 మార్చి కేంద్ర కమిటీ (CC) నిర్ణయాలను డిక్టేట్ చేశాడనీ, పాలిట్ బ్యూరోలో ముందుగా వీటిని చర్చించ లేదనీ కృశ్చేవ్ ఆరోపించాడు. ఇది వాస్తవం కాదని మనకు తెలుసు.

1951 నవంబరు 9 నాటి పాలిట్ బ్యూరో తీర్మానం యొక్క 'విమర్శనాత్మక ప్రచురణ' వెలువడింది. మాతృక పాఠానికి స్టాలిన్ చేసిన దిద్దుబాట్లను సంపాదకులు ప్రస్తావించారు. కొన్ని చోట్ల మరింత స్పష్టత కోసం, మరికొన్ని చోట్ల జాతీయవాదం గురించిన కఠినమైన ఆరోపణల తీవ్రతను తగ్గించడానికి స్టాలిన్ ఈ సవరణలను చేశాడు.[132] కాని ఈ తీర్మానాన్నీ, 1952 మార్చి 27 నాటి పాలిట్ బ్యూరో తీర్మానాన్నీ (ibid., 352–4) రెంటినీ పాలిట్ బ్యూరో సమావేశాలలోనే చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. (ibid., p. 351 n. 1; p. 354 no. 1). రెండవదాని విషయంలో స్టాలిన్ శీర్షికలో మాత్రమే రాశాడు. కాని పాలిట్ బ్యూరో ఎజెండాలో ఆ తీర్మానం ఉంది.[133]

కాని కృశ్చేవ్ ప్రధాన ఆరోపణ: ఈ కేసు కల్పనకు స్టాలిన్ బాధ్యుడు – "ఇదంతా సరదాగా అందరితో కలిసిపోయే, 'జార్జియా జాతి ఉత్తమ పుత్రుడు' అని జార్జియన్లు పిలుచుకునే స్టాలిన్ నాయకత్వంలో జరిగింది". కాని ఇది నిజం కాదు. కమ్యునిష్టుల పట్ల తీవ్ర వ్యతిరేకత గల పరిశోధనా సంస్థ మెమోరియల్ తరఫున పని చేసిన, స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే పరిశోధకుడు నికిటా పెట్రోవ్ ఉటంకించిన పత్రాలు, ఈ కేసు వెనుకనున్న అసలు విషయం "జార్జియన్ నాయకత్వంలోని జాతివాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం" అని సూచిస్తున్నాయి.[134]

స్టాలిన్ మరణానంతరం ఒక నెల తర్వాత, 1953 ఏప్రిల్ 10న, సి.పి.యస్.యు కేంద్ర కమిటీ ప్రిసైడియం, ఈ మొత్తం వ్యవహారాన్ని కల్పించినందుకూ, ఈ సందర్భంలో అరెస్టయిన అనేక మందిని దీర్ఘకాలం పాటు హింసించినందుకూ, జైళ్ళలో ఉంచినందుకూ, వారితో సవ్యంగా వ్యవహరించనందుకూ, యం.జి.బి. అధిపతి యస్. డి. ఇగ్నటేవ్ ను ఇతరులతో పాటు బాధ్యుడిని చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కృశ్చేవ్ స్వయంగా ఈ ప్రిసైడియంలో సభ్యుడే!

తన క్రింది అధికారులైన యం.డి. రియుమిన్, సెపోవ్ తదితరులను అదుపులో ఉంచనందుకు ఇగ్నటేవ్ ప్రత్యేకించి బాధ్యుడని చెప్పడం జరిగింది. 1953 ఏప్రిల్ 1న ప్రిసైడియం, డాక్టర్ల కుట్ర కల్పనకు కూడా ఇగ్నటేవ్ ను నిందించింది. అతని నిర్లక్ష్యానికి గాను కేంద్ర కమిటీ కార్యదర్శి పదవి నుండి ఏప్రిల్ 3న తొలగించింది (పేజీ.24). 1953 జూన్ 25న బెరియా ప్రిసైడియంకు సమర్పించిన నివేదికలో, లెనిన్ గ్రాడ్ వ్యవహారంలోని నిందితులను చిత్రహింస చెయ్యడానికి తన క్రింద పనిచేసే రియుమిన్ తదితర అధికారులను అనుమతించినందుకుగాను, ఇగ్నటేవ్ ను నిందించాడు. (పేజీ.66).[135]

అయినప్పటికీ, బెరియా అరెష్టు అయిన లేదా హత్య చెయ్యబడిన తరువాత, ఇగ్నటేవ్ ను బాధ్యతాయుతమైన పదవులలో కృశ్చేవ్ తిరిగి నియమించాడు. 20వ మహాసభలో ఇగ్నటేవ్ ఉన్నాడు. ఏ డాక్టర్ల కుట్ర విషయంలో ప్రిసైడియం ఇగ్నటేవ్ ను తీవ్రంగా విమర్శించి, పదవి హోదాను తగ్గించిందో, ఆ డాక్టర్ల కేసు గురించి మాట్లాడుతూ కృశ్చేవ్ ఇగ్నటేవ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాడు. న్యూ లీడర్స్ ఎడిషన్ కు బోరిస్ నికోలయేవస్కీ ఇచ్చిన నోట్ కూడా "మింగ్రేలియన్ కుట్ర"లో ఇగ్నటేవ్ బాధ్యతను ఎత్తి చూపింది.

'మింగ్రెలియన్ కుట్ర గురించి కృశ్చేవ్ చేసిన ప్రకటన 1952లో జార్జియాలో జరిగిన ప్రక్షాళనలను గురించి వివరిస్తుంది. "లెనిన్ గ్రాడ్ కుట్ర కేసు"

మాదిరిగానే "మింగ్రేలియన్ కుట్ర కేసు" కూడా బెరియా, అబకుమోవ్ ల కల్పితమని కృశ్చేవ్ సూచిస్తున్నా, ఇది ఉద్దేశపూర్వక వక్రీకరణే. బెరియాకు బద్ధ శత్రువులలో ఒకడైన యస్. డి. ఇగ్నటేవ్ ను 1951 నవంబరులో రాష్ట్ర భద్రతా మంత్రిగా నియమించారు. అందువలన "మింగ్రేలియన్ కుట్రల కేసు"ను బెరియా మీద తీసిన దెబ్బగా వర్ణించడం జరిగింది.'

42. యుగోస్లోవియా

కృశ్చేవ్:

'దేశ ఆంతరంగిక జీవితానికి సంబంధించిన విషయాలలో మాత్రమే కాక సోవియట్ యూనియన్ విదేశాంగ వ్యవహారాలలో కూడా స్టాలిన్ తనకు ఏది తోస్తే అది చేసేవాడు.

యుగోస్లోవియాతో సంఘర్షణకు దారి తీసిన కారణాలపై కేంద్ర కమిటీ జులై ప్లీనం కూలంకషంగా అధ్యయనం చేసింది. ఇక్కడ స్టాలిన్ వహించిన పాత్ర సిగ్గుచేటుగా ఉన్నది. పార్టీల మధ్య చర్చలలో కామ్రేడ్లు ద్వారా పరిష్కారం కాని జటిల సమస్యలేవీ యుగోస్లోవియా వ్యవహారంలో లేవు. ఈ వ్యవహారం ఇలా మలుపు తిరగడానికి ముఖ్యమైన కారణాలేమీ లేవు. ఆ దేశంతో సంబంధాలు తెగిపోకుండా నిరోధించడం పూర్తిగా సాధ్యమే. దీనర్థం యుగోస్లోవియా నాయకులు తప్పులేమీ చెయ్యలేదనీ, వారిలో లోపాలు లేవనీ కాదు. కానీ ఈ తప్పులనూ, లోపాలనూ ఒక క్రూరమైన పద్ధతిలో పెద్దవి చేసి చూపాడు స్టాలిన్. ఒక మిత్ర దేశంతో సంబంధాలు తెగిపోవడానికి ఇది దారితీసింది.'

ఇది మరొక అబద్ధం. యుగోస్లోవియాతో సంబంధాల మెరుగుదలకు బెరియా ప్రయత్నించినందుకు, 1953 జులై లో కృశ్చేవ్, మాలటోవ్, మాలెంకోవ్ లు అతనిపై దాడి చేశారు. మరో వైపు, వారే టిటో, రాంకోవిచ్ లను "సామ్రాజ్యవాద ఏజంట్లనీ, సోవియట్ యూనియన్ కు శత్రువులులా ప్రవర్తించారనీ' నిందించారు.

కాని ఇక్కడ కృశ్చేవ్, టిటో, రాంకోవిచ్ లను 'కామ్రేడ్స్' అని సంబోధిస్తున్నాడు. మరొక మాటలో చెప్పాలంటే యుగోస్లోవియాతో స్నేహ సంబంధాలను పునరుద్ధరించడానికి ప్రయత్నించినందుకూ, వారిని 'కామ్రేడ్స్' అని సంబోధించినందుకూ కృశ్చేవ్ బెరియాపై దాడిచేశాడు. అదే పనిని కృశ్చేవ్ ఇక్కడ చేస్తున్నాడు. ఆ పనినే చెయ్యనందుకు స్టాలిన్ మీద దాడి చేశాడు.

43. డాక్టర్ల కుట్ర

కృశ్చేవ్:

'డాక్టర్ల కుట్ర వ్యవహారం' కూడా మనం గుర్తు చేసుకుందాం (హాలులో కలకలం). వాస్తవానికి లేడీ డాక్టర్ తిమాషుక్ ప్రకటన తప్ప 'కుట్ర' అనేది ఏదీ లేదు. బహుశా ఎవరో ఆవిడను స్టాలిన్ కు లేఖ రాయమని ఆదేశించి ఉంటారు, లేదా ప్రేరేపించి ఉంటారు (ఆవిడ అనధికారికంగా రాజ్య భద్రతా సంస్థలతో పని చేస్తోంది). ఈ లేఖలో ఆవిడ, డాక్టర్లు వైద్య చికిత్సలో తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నారని ఆరోపించింది.

సోవియట్ యూనియన్ లో డాక్టర్ కుట్రదారులున్నారని వెంటనే ఒక నిర్ణయానికి రావడానికి స్టాలిన్ కు అటువంటి లేఖ చాలు. ప్రముఖ మెడికల్ స్పెషలిస్టులను అరెస్టు చెయ్యమని అతను ఆదేశించాడు. అరెస్టయిన వ్యక్తుల విచారణ ఎలా జరపాలి, వారిని ఎలా ప్రశ్నించాలి అన్న విషయాల గురించి అతను స్వయంగా సలహా ఇచ్చాడు. ఎకడమీషియన్ వినోగ్రదోవ్ కు సంకెళ్ళు వేయాలనీ, మరొక వ్యక్తిని కొట్టాలనీ అతను చెప్పాడు. ఇక్కడ ఈ కాంగ్రెస్ లో ఒక డెలిగేట్ గా మాజీ దేశ భద్రత శాఖ మంత్రి కామ్రేడ్ ఇగ్నటేవ్ ఉన్నాడు. స్టాలిన్ అతనితో మొరటుగా ఇలా అన్నాడు: 'నువ్వు డాక్టర్ల దగ్గరనుండి ఒప్పుకోళ్ళు సంపాదించకపోతే, నీ తల తీసేస్తాం.'

విచారణ జరుపుతున్న న్యాయమూర్తిని స్టాలిన్ స్వయంగా పిలిచి ఎలాంటి విచారణ పద్ధతులను ఉపయోగించాలో ఆదేశాలు, సలహాలు ఇచ్చాడు. ఈ పద్ధతులు చాలా సరళమైనవి – కొట్టు, మళ్ళీ కొట్టు, ఇంకో సారి కొట్టు.

డాక్టర్లు అరెస్టయిన కొద్ది కాలం తర్వాత, పాలిట్ బ్యూరో సభ్యులైన మేము డాక్టర్ల నేరాంమోద ఒప్పుకోళ్ళ పత్రాలను అందుకున్నాం. ఈ పత్రాలను అందరికీ ఇచ్చిన తర్వాత స్టాలిన్, 'పిల్లి పిల్లల్లా మీరు గుడ్డివాళ్ళయిపోయారు. నేను లేకపోతే ఏమవుతుంది? మీకు శత్రువును ఎలా గుర్తించాలో తెలియదు కనుక దేశం నాశనమైపోతుంది.'

ఏ వాస్తవాల మీద విచారణ ఆధారపడి ఉందో సరిచూడడానికి అవకాశం లేకుండా కేసును తయారు చెయ్యడం జరిగింది. నేరాలను ఆమోదించిన వ్యక్తులను కలిసి వాస్తవాలను సరిచూడడానికి ఏ అవకాశం లేదు.

అయినా అరెస్టయిన డాక్టర్ల కేసు సందేహాస్పదమైనదని మేము అనుకున్నాం. ఈ వ్యక్తులలో కొంతమంది మాకు వ్యక్తిగతంగా తెలుసు.

ఎందుకంటే ఆ వ్యక్తులు ఒకప్పుడు మాకు వైద్యం చేశారు. స్టాలిన్ మరణం తర్వాత మేము ఈ 'కేసు'ను పరిశీలించినప్పుడు, మొదలు నుండి తుది దాకా ఈ కేసు కల్పితమని మేము కనుగొన్నాం.

ఈ నీచమైన 'కేసు' స్టాలిన్ కుట్రే, కాని ఈ కేసును తుది దాకా (అతను భావించిన 'తుది') తీసుకువెళ్ళడానికి అతనికి వ్యవధి చిక్కలేదు. ఆ కారణంగా డాక్టర్లు ఇంకా బతికే ఉన్నారు. ఇప్పుడు అందరికీ పునరావాసం కల్పించబడింది. ఇంతకు ముందు పని చేసిన స్థానాలలోనే వాళ్ళు పని చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులతో సహా ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులకు వైద్యం చేస్తున్నారు. వారి పట్ల మాకు పూర్తి నమ్మకం ఉంది. ఇంతకు ముందు లాగానే వారు తమ విద్యుక్త ధర్మాలను నిజాయితీతో నిర్వహిస్తున్నారు.

స్టాలిన్ విశ్వాసాన్ని పొందిన మన పార్టీ శత్రువు, విదేశీ గూఢచార శాఖల ఏజెంటు అయిన బెరియా అసహ్యకరమైన, అవమానకరమైన వివిధ కేసుల సృష్టిలో చాలా నీచమైన పాత్ర పోషించాడు.'

డాక్టర్ల కుట్రకు సంబంధించి ఇది పూర్తిగా తప్పుడు కథనం.[136]

- డాక్టర్ల కుట్ర కేసును యం.జి.బి1952లో చేపట్టింది. తిమాషుక్ ఉత్తరాలు రాసింది 1948లో. ఝుడ్నోవ్ అంతిమ దశలో అనారోగ్యంతో ఉన్నప్పుడు అతనికి ఇవ్వబడిన చికిత్సకు సంబంధించిన లేఖలు ఇవి. ఈ లేఖలలో యూదు వైద్యుల గురించి అసలు ప్రస్తావించనేలేదు. తిమాషుక్ కు డాక్టర్ల కుట్రతో ఎన్నడూ ఏ రకమైన సంబంధమూ లేదు. ఆ లేఖలు రాసిన మూడు-నాలుగు సంవత్సరాల తర్వాత మాత్రమే ఈ కేసు తలెత్తింది. కృశ్చేవ్ ఇక్కడ ఆమెను కేవలం నిందిస్తున్నాడు.
- ఈ సమయంలో కె.జి.బి కి అధిపతిగా ఉన్నది ఇగ్నటేవ్, బెరియా కాదు. 1953 ఏప్రిల్ 1న, స్టాలిన్ మరణానంతరం ఒక నెలలోగా, కృశ్చేవ్ సభ్యుడుగా ఉన్న ప్రిసైడియం డాక్టర్ల కుట్రను సృష్టించడంలో అతని బాధ్యతకు గాను 'ఇగ్నటేవ్'ను విమర్శించింది.(బెరియా పేజీ 22.). స్టాలిన్ ను బాధ్యుడిని చెయ్యాలని వారికి ఆ సమయంలో తట్టలేదు.
- డాక్టర్ల కుట్ర కేసును ఆపు చేసినది బెరియా. అతను డాక్టర్లను విడుదల చేశాడు. ఇగ్నటేవ్ తో సహా ఇందుకు బాధ్యులైన వారినందరినీ బెరియా అరెష్టు చేశాడు. 1953 జూన్ అంతంలో బెరియా అడ్డు తొలగిన తరువాత (అరెష్టు లేదా హత్య చెయ్యడం జరిగిన తరువాత) స్వల్ప కాలంలోనే ఇగ్నటేవ్ ను విడుదల చేశారు.

♦ *స్టాలిన్ కూతురు –స్వెత్లానా కథనం ప్రకారం, కుట్ర కేసులో లో యూదు వైద్యులు నేరస్తులని స్టాలిన్ నమ్మలేదు.*

స్టాలిన్ పాక్షికంగా బాధ్యతలనుండి తొలగి విశ్రాంతి దశలో ఉన్నాడు. వర్తమాన పరిణామాలను ఆయనకు తెలిపేవారు కాదు. యం.జి.బి. సంస్థలో తీవ్రమైన సమస్యలున్నాయని స్టాలిన్ భావించాడు (మలిషేవ్, డిసెంబరు 1 ప్రిసైడియం సమావేశం గురించి, వెస్టనిక్ 5లో (1957), పేజీ 141). మింగ్రెలియన్ వ్యవహారం కూడా అతని మనస్సులో ఉన్నప్పటికీ, ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రత్యేకించి కల్పిత డాక్టర్ల కుట్ర గురించి, బెరియాకు బాధ్యతలను అప్పగించాలని స్టాలిన్ భావించాడనడానికి అవకాశం ఉంది.

ఇంతకూ ముందే ఒక అంగీకారం ఉండి ఉండకపోతే, స్టాలిన్ మరణశయ్య ప్రక్కన జరిగిన అత్యవసర ప్రిసైడియం సమావేశంలో, బెరియాను యన్.కె.వి.డి., యం.జి.బి. లకు ఏకకాలంలో అధిపతిగా ఎలా ఎంపిక చేశారనేది ఊహించడానికి కష్టం. ఇది ఒకే వ్యక్తి చేతిలో అత్యంత అధికారాన్ని కేంద్రీకరించడం అవుతుంది. స్టాలిన్ చనిపోతాడని ఎవ్వరూ ఊహించలేరు కనుక, స్టాలిన్ అనారోగ్యంతో ఉన్న రోజులలోనే అటువంటి ఒప్పందం జరిగి ఉండదు. అందువలన ఈ రెండు మంత్రిత్వశాఖలకు బెరియా సంయుక్త నియామకం స్టాలిన్ ఆమోదంతో, బహుశా ఆయన సూచనపై జరిగి ఉండే అవకాశం ఎక్కువగా ఉంది.

స్టాలిన్ చనిపోబోయే ముందు వార్తా పత్రికలలో డాక్టర్ల కుట్రకు సంబంధించిన వార్తల ప్రచురణ ఆగిపోయింది. ఇతర వాస్తవాలతోపాటు ఇది, స్టాలినే స్వయంగా పత్రికలలో డాక్టర్ల కుట్ర గురించి దాడులను ఆపాడని సూచిస్తున్నదని, స్టాలిన్ వ్యతిరేకి, మాజీ అసమ్మతివాది అయిన థోర్స్ మెద్వెదేవ్ చెప్పాడు. మొదటినుంచీ డాక్టర్ల కుట్ర గురించి ప్రచారంలో భాగంగా ఉన్న యూదు మత వ్యతిరేకతను స్టాలిన్ వ్యతిరేకించినట్లు మెద్వెదేవ్ అభిప్రాయపడ్డాడు.(Zhores Medvedev, Stalin I Evreiskaia Problema. (Moscow, 2003), 208ff; 216.f).[137] మెద్వెదేవ్ అంగీకరించినట్లు స్టాలిన్ స్వయంగా ఏంటీ–సెమిటిజానికి వ్యతిరేకి.

♦

అధ్యాయం 7

బెరియా – అతని కుట్రలు, నేరాలు

44. బెరియా

కృశ్చేవ్:

'అసహ్యకరమైన, సిగ్గుమాలిన కేసులు బనాయించడంలో, మన పార్టీకి కరడు గట్టిన శతృవు, విదేశ గూఢచార సంస్థ ఏజెంటు అయిన బెరియా, స్టాలిన్ విశ్వాసం పొంది, చాలా నీచమైన పాత్ర పోషించాడు.'

బెరియా విదేశీ ఏజెంటు అని కృశ్చేవ్ చెప్పిన కథను ఈ నాడు ఎవ్వరూ సమర్థించడం లేదు. సాక్ష్యాధారాలు ఈ కట్టుకథను తుత్తునియలు చేశాయి. అంతే కాక, మాలటోవ్ కాని, కగనోవిచ్ కాని ఆ కాలంలో కూడా దీన్ని నమ్మలేదు. అయితే 1953లో వారు ఆ విధంగా చెప్పలేదు.

మికోయాన్ అంగీకరించినట్లు, 1953లో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో బెరియా మీద విషపూరితమైన దాడులు జరుగుతున్న సందర్భంలో కూడా ఎవరూ అటువంటి ఆరోపణ చెయ్యలేదు.[138] బెరియా చేసిన తటస్థ ఐక్య జర్మనీ ప్రతిపాదన "పశ్చిమ దేశాలకు లొంగిపోవడమేనని" కృశ్చేవ్ చెప్పాడు. కాని 1952 మార్చిలో తటస్థ ఐక్య జర్మనీ ప్రతిపాదనను స్టాలిన్ మిత్రదేశాలకు సూచించాడు. స్టాలిన్ మరణానంతరం ప్రావ్దా పత్రిక ఈ ప్రతిపాదనను కొన్ని మార్పుచేర్పులతో 1953 ఏప్రిల్, మే నెలలలో ప్రచురించింది. పార్టీకి చెందిన వార్తా పత్రికలో తనకు తానుగా బెరియా వీటిని ప్రచురించగలిగేవాడు కాదు.

వాస్తవానికి ఇది "పశ్చిమ దేశాలకు లొంగిపోవడం" అనే కృశ్చేవ్ వాదన సరైనది కాదు. మిత్ర దేశాలు కూడా ఈ ప్రతిపాదనను తీవ్రంగానే వ్యతిరేకించాయి. ఐక్య జర్మనీ గురించి ఏ ఆలోచననైనా పరిశీలించడానికి తిరస్కరించాయి. సోవియట్

యూనియన్ ఈ ప్రతిపాదనకు కట్టుబడి ఉంటే, ఈ ప్రతిపాదన ప్రతి జర్మన్ దేశీయుడికీ చాలా ఆకర్షణీయంగా ఉండి, పశ్చిమ దేశాలకు చాలా ఇబ్బందికరంగా ఉండేది. పశ్చిమ దేశాలు సోవియట్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఉంటే, యుద్ధం తరువాత యు.యస్.యస్. ఆర్ కాక పశ్చిమ దేశాలే జర్మనీకి విరోధులుగా కనుపించి ఉండేవి.

బెరియా తటస్థ జర్మనీని ప్రతిపాదించడం "సామ్రాజ్య వాద ఏజంటు పనిగా" తానూ భావిస్తున్నానని ఫెలిక్స్ చుయేవ్ తో సంభాషిస్తూ వయసు మీరిన మాలటోవ్ వివరించాడు.[139] 1953 జులై ప్లీనంలో లేవనెత్తిన ఆరోపణ ఇదే. కాని ప్రిసైడియంలో బెరియా ఒక సభ్యుడు మాత్రమే. అది ఒక ప్రతిపాదన మాత్రమే. ఈ ప్రతిపాదన చెయ్యడంలో బెరియా తప్పేమీ చెయ్యలేదు. ప్రిసైడియం ఆమోదం లేకుండా దానిని అమలు చెయ్యడం సాధ్యం కాదు. నిజంగానే బెరియా విదేశీ గూఢచార సంస్థల ఏజంటా? ఈ ఆరోపణ సాక్ష్యాధారాలతో నిరూపించబడినదా? అని చుయేవ్ సూటిగా ప్రశ్నించగా మాలటోవ్ లేదని సమాధానమిచ్చాడు.

45. బెరియా ముస్సావత్ తో పని చెయ్యడం గురించి కామిన్‌స్కీ కృశ్చేవ్:

'బెరియా పార్టీ శత్రువు అనడానికి ఏమైనా సంకేతాలున్నాయా? ఉన్నాయి. 1937లోనే, ఒక కేంద్ర కమిటీ ప్లీనంలో, మాజీ ఆరోగ్య శాఖ ప్రజా కమిస్సార్ కామిన్ స్కీ, బెరియా ముస్సావత్ గూఢచార శాఖ తరఫున పని చేశాడని చెప్పాడు. కాని కేంద్ర కమిటీ ప్లీనం ముగిసీ ముగియకముందే కామెన్ స్కీని అరెస్టు చేసి కాల్చి వేశారు. కామెన్ స్కీ వెల్లడించినది స్టాలిన్ పరిశీలించాడా? లేదు, ఎందుకంటే బెరియా అంటే స్టాలిన్ కు నమ్మకం ఉంది. అది చాలు అతనికి.'

కృశ్చేవ్ చెబుతున్న ఈ కల్పితాలను తిరస్కరిస్తూ సోవియట్ యూనియన్ పతనం తర్వాత చాలా సమాచారం ప్రచురింపబడింది. ఉదాహరణకు, బెరియా పార్టీ తరఫున జాతీయవాదుల మధ్య రహస్యంగా పని చేశాడని 1937 జూన్ లో పవ్లనోవస్కి రాసిన లేఖ ఈ మధ్యనే ప్రచురింపబడింది.

బెరియా తన ఆత్మకథలో జాతీయవాదుల మధ్య తాను పార్టీ తరఫున రహస్యంగా పని చెయ్యడం గురించి చెప్పాడు. ఇది తాను పార్టీకి చేసిన గొప్ప సేవగా అతను భావించి ఉండకపోతే, అతనెప్పుడూ ఆ విధంగా రాసుకుని ఉండేవాడు కాదు.[140]

జాలెస్కి రాసిన బయోగ్రాఫికల్ ఎన్ సైక్లోపీడియా, ఇమ్పెరియా స్టాలినాలో

(Biographical encyclopedia, *Imperiia Stalin*) స్టాలిన్ వ్యతిరేకత చాలా ఉంది, కాని తను పార్టీ తరఫున రహస్యంగా పని చేశానని బెరియా చెప్పినది అది ఆమోదిస్తుంది. పార్టీ పట్ల బెరియా విధేయత చాలా స్వచ్ఛంగా లేకపోతే, సెర్గో బెరియా తన జ్ఞాపకాలలో రాసినట్లు సెర్జీ కిరోవ్, బెరియా తరఫున మధ్యవర్తిత్వం వహించడం కాని, ఆర్డోనికిడ్జ్ కుటుంబంతో బెరియా కుటుంబానికి ఉన్న సన్నిహిత సంబంధాలను కాని ఊహించడం కష్టమే.

బెరియా జాతీయవాదుల మధ్య రహస్యంగా పార్టీ పని చేస్తున్న రోజుల నుండి బెరియా గురించి ప్రచారంలో ఉన్న నీలివార్తను కృశ్చేవ్ మరలా తవ్వి తోడినట్లు కనుపిస్తున్నది. రహస్యంగా పని చెయ్యడం చాలా ప్రమాదకరం. బెరియా 'ముసుగు', 'ముస్సావత్' పార్టీ కూడా అతను తమ కోసమే పనిచేస్తున్నాడని నమ్మేటంత మంచిగా ఉండాలి. ఆ ముసుగు బోల్షివిక్ పార్టీ సాధారణ శ్రేణులను కూడా మభ్యపెడితే ఆశ్చర్యపోవలసిన పనిలేదు. బెరియా 1933లో స్వయంగా ఆర్డోనికిడ్జ్ కు రాసిన లేఖ అతను ఈ విషపూరితమైన నీలివార్తను త్రోసిపుచ్చేందుకు ఇంకా ప్రయత్నిస్తున్నాడని సూచిస్తున్నది. అతను తన ఈ రహస్య జీవిత విషయాన్ని వ్రాతపూర్వకంగా భద్రపరచాలనుకొనకపోతే ఈ విషయం గురించి ఒక ప్రముఖ పాలిట్ బ్యూరో సభ్యునికి రాసేవాడు కాడు.

ఇప్పుడు మనకందుబాటులో ఉన్న సమాచారమే కాక ఇంకా చాలా సమాచారం కృశ్చేవ్ కు అందుబాటులో ఉన్నది. ఇదంతా అబద్ధమని అతనికి తెలిసే ఉంటుంది. అయినా బెరియాపై బురద చల్లడానికి ఇది అతనికి మరొక సాధనమైంది.

46. కర్ట్సేలిష్ విలి

కృశ్చేవ్:

'కర్ట్సేలిష్ విలి, బెరియాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు లేని విషయం చాలామందికి తెలుసు. ట్రాన్స్ కకాసస్ లో కామ్రేడ్ సెర్గో (ఆర్డోనికిడ్జ్) క్రియాశీలంగా పని చేస్తున్న కాలం నుంచీ ఈ సంబంధాలు అలాగే ఉన్నాయి. కర్ట్సేలిష్ విలి, ఆర్డోనికిడ్జ్ కి అత్యంత సన్నిహితుడైన అనుచరుడు. స్నేహపూర్వకమైన సంబంధాలు లేని కారణంగా బెరియా, కర్ట్సేలిష్ విలికి వ్యతిరేకంగా ఒక 'కేసు' అల్లాడు. బెరియాకు వ్యతిరేకంగా కర్ట్సేలిష్ విలి టెర్రరిస్టు చర్యకు పాల్పడ్డాడన్నది ఆరోపణ.'

1937 జూన్ నాటి కేంద్రకమిటీ ప్లీనంలో, కర్ట్సేలిష్ విలి (రష్యన్ పేరు లావ్రెంటేవ్) ని, పార్టీ నుండి వెళ్ళగొట్టి 1937 జూన్ 22న అరెస్టుచేశారు. బెరియా

కాక యఝోవ్ యన్.కె.వి.డి అధిపతిగా ఉన్నప్పుడు 1938 ఆగష్టులో అతన్ని కాల్చి వేశారు.

కర్త్వేలిష్ విలి కూడా భాగస్వామిగా ఉన్న ఒక మితవాద రహస్య ముఠాను జార్జియాలో బెరియా కనుగొన్నట్లు స్టాలిన్ కు బెరియా వ్రాసిన వివరణ నోటు ఒకటి ఉన్నది.

కాని,

- *ఆ నోట్ కర్త్వేలిష్ విలి అరెష్టు అయిన ఒక నెల తరువాత, అంటే 1937 జులై 20న రాసినది. (లుబియంకా 2, నం. 142 పేజీ 252)*
- *ఇతర పత్రాలలో కర్త్వేలిష్ విలి పేరును లిష్కోవ్ ప్రస్తావించాడు. ఇతను యఝోవ్ మనిషి కాని బెరియా మనిషి కాడు. (No. 196 of Sept. 11. 1937, pp. 347 ff; No. 207 of September 19, 1937, pp. 368 ff.; No. 309 of March 29. 1938). యఝోవ్ పన్నిన కుట్రలో లిష్కోవ్ భాగస్వామి. అతను అనేకమంది అమాయకులను హింసించి, కాల్చి చంపాడు. కాని యఝోవ్ నూటికి నూరు పాళ్ళు బెరియాకు వ్యతిరేకి. అందువలన కర్త్వేలిష్ విలి పేరును కుట్రలో ఇరికించటంలో బెరియాకు లిష్కోవ్ సహకరించే అవకాశమే లేదు.*
- *పొస్తిషేవ్ పునరావాస పత్రాల ప్రకారం, కర్త్వేలిష్ విలి కుట్ర దారుడని పొస్తిషేవ్ కూడా గుర్తించాడు. (RKEB 1, 219).*
- *1936 నాటి సోవియట్ రాజ్యాంగ ముసాయిదాను రూపొందించడంలో స్టాలిన్ కు సన్నిహిత సహచరుడూ, కంట్రోల్ కమిషన్ ఉపాధ్యక్షుడూ, పార్టీ కేంద్రకమిటీ సభ్యుడూ అయిన ఐ. ఎ. యాకోవ్లేవ్, 1937 అక్టోబర్ 12న ఆకస్మికంగా అరెష్టు అయ్యాడు. 1937 అక్టోబర్ 15-18ల మధ్య తన నేరాన్ని ఆమోదిస్తూ అతను వివరంగా చెబుతూ ఇతరులతో పాటు కర్త్వేలిష్ విలి పేరును కుట్ర దారుడిగా పేర్కొన్నాడు. ఈ కేసుకు సంబంధించిన పత్రాల మీద స్టాలిన్ చేసిన వ్యాఖ్యానాలూ, నోట్లు చూస్తే, యాకోవ్లేవ్ నేరామోదాన్ని చూసి స్టాలిన్ ఆశ్చర్యపోయాడని స్పష్టమౌతున్నది.*

కర్త్వేలిష్ విలి పునరావాస ఫైలు (RXEB 1, 331-2) ప్రతీ దానికి బెరియానే నిందిస్తుంది. కర్త్వేలిష్ విలిపై ఒకవేళ తప్పుడు కేసు పెట్టినప్పటికీ బెరియా ఇదంతా చేశాడనడం నిజం కాదు. కర్త్వేలిష్ విలికి వ్యతిరేకంగా ఉన్న చాలా పత్రాలు లిస్కో ద్వారా లేదా యాకోవ్లేవ్ యొక్క నేరామోద పత్రాలనుండి సేకరించినవి తప్ప బెరియాకు వీటితో ఎటువంటి సంబంధం లేదు.

బెరియాకు సోవియట్ యన్.కె.వి.డి తో ఎటువంటి సంబంధం లేని

కాలంలో, 1937 జూన్ లో కర్వేలిష్ విలి అరెష్టు అయ్యాడు. అతన్ని ఏ తేదీన కాల్చి వేయడం జరిగిందో తెలుసుకోవడం కష్టం. ఒక 'మెమోరియల్' వెబ్ పేజి 1938 ఆగష్టు అని తెలియజేస్తున్నది. అదే నిజమైతే, యన్.కె.వి.డి లో యఝోవ్ క్రింద రెండవ స్థానంలో బెరియా 1938 ఆగష్టు 21 లేదా 22 లలో మాత్రమే చేరినందున, కర్వేలిష్ విలి విచారణలో, ఏదైనా హింసించడం జరిగినా, ఆ విచారణలో బెరియా ప్రమేయం ఏమీ లేదు. బెరియా, జార్జియా కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రెటరీగా 1938 ఆగష్టు 31 వరకూ కొనసాగినట్లు కనపడుతున్నది. తన పదవిలో చేరడానికి సెప్టెంబరు 1 వరకు బెరియా మాస్కోకు రాలేదన్నది స్పష్టమవుతోంది.[142]

పోస్పెలోవ్ నివేదిక ప్రకారం (RKEB 1, 332), లావ్రెంటేవ్ కర్వేలిష్ విలీ ని నేరాన్నామోదించమనీ, ఇతర నేరస్తుల పేర్లు చెప్పమనీ హింసించారు. ఇది జరిగి ఉండవచ్చు. ఎందుకంటే యఝోవ్, అతని క్రింది అధికారులు, స్వయంగా ఫ్రినోవస్కీ తో సహా, చిత్ర హింసకు పాల్పడేవారని ఫ్రినోవస్కీ ఇచ్చిన ప్రకటన మనవద్ద ఉన్నది.

ఇచ్చిన తేదీల ప్రకారం, ఈ కేసుకు బెరియా బాధ్యుడు కాదు. కృశ్చేవ్ కు ఈ విషయం తెలిసే ఉండాలి. బహుశా ఈ కారణంగానే, బెరియాను నిందించడానికి క్ర శ్చేవ్ కు వీలు కల్పించడానికి తయారు చేయబడిన పోస్పెలోవ్ నివేదికలో లావ్రెంట్రీవ్ కర్వేలిష్ విలీని కాల్చివేసిన తేదీని ఇవ్వలేదు. యన్.కె.వి.డి లో బెరియా చేరకముందటి తేదీని లావ్రెంట్రీవ్ కర్వేలిష్ విలీని కాల్చివేసిన తేదీగా ఉటంకించడమంటే, పోస్పెలోవ్ నివేదికను తయారు చేసిన ఉద్దేశానికి విరుద్ధంగా ఉండేది. ఈ నివేదిక ఉద్దేశం సత్యాన్ని కనుగొనడం మాత్రం కాదు.

47. కెడ్రోవ్

కృశ్చేవ్:

'కామ్రేడ్ ఆంద్రీయేవ్ (కామ్రేడ్ ఆంద్రీయేవ్ అప్పుడు ఒక కేంద్ర కమిటీ సెక్రటరీ) ద్వారా పాత కమ్యూనిస్టు, కామ్రేడ్ కెడ్రోవ్ ఇలా విన్నవించాడు: 'లెఫోర్టోవస్కీ జెయిలులో ఒక చీకటి కూపం నుంచి మీతో మాట్లాడుతున్నాను. నా భయానక ఆక్రందన మీ చెవుల పడనివ్వండి, చెవిటివారుగా ఉండిపోవద్దు, నన్ను రక్షించండి, పీడకలలాంటి విచారణలనుంచి నన్ను కాపాడండి. ఇదంతా ఒక పొరపాటు అని వెల్లడించండి.'

నిర్దోషినయిన నేను ఇదంతా అనుభవిస్తున్నాను....'

ఆ పాత బోల్షివిక్, కామ్రేడ్ కెడ్రోవ్ ను సైనిక న్యాయస్థానం (కొలీజియం)

నిర్దోషి అని వెల్లడించింది. అయినా, బెరియా ఆదేశాలపై అతను కాల్చివేయబడ్డాడు'.

పరిశోధకులకు పత్రాలేవీ అందుబాటులో లేనందున కెడ్రోవ్ కేసుకు సంబంధించిన వివరాలేవీ మనకు తెలియవు. కాని ఇక్కడ మనకు అవి అవసరం లేదు. ఒక రష్యన్ ప్రభుత్వ సంస్థ, పత్రాల సంకలనాన్ని ప్రచురించింది. ఈ సంకలనాన్ని బట్టి, కెడ్రోవ్ మరణ దండన ఆదేశాల మీద ప్రభుత్వ ప్రాసిక్యూటర్ బొచ్కోవ్ సంతకం చేశాడని మనం నిశ్చయంగా చెప్పగలం.[143] బెరియా ఆ ఆదేశాలను అమలు మాత్రమే చేశాడు కాని అది అతని 'ఆదేశం' కాదు.

కెడ్రోవ్ కేసు గురించి ఇప్పుడు మనకు మరింత తెలుసు. ఉదాహరణకు అతనికి మరణ శిక్షను కోర్టు విధించిందనే దానిలో అనుమానమేమీ లేనట్లున్నది. కెడ్రోవ్ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను అన్వేషించడానికి మనకిక్కడ అవకాశం లేదు. కాని ఈ సమాచారమంతా కృశ్చేవ్ కు అందుబాటులోనే ఉంది. బెరియా, కెడ్రోవ్ లను గురించి చెప్పినప్పుడు, కృశ్చేవ్ మరోసారి అబద్ధం చెప్పాడు.

48. ఆర్డోనికిడ్జ్ సోదరుడు

కృశ్చేవ్:

'కామ్రేడ్ ఆర్డోనికిడ్జ్ కుటుంబం వట్ల కూడా బెరియా క్రూరంగా వ్యవహరించాడు. ఎందుకని? ఎందుకంటే బెరియా తన నీచ పథకాలను అమలుజరుపకుండా ఆర్డోనికిడ్జ్ అడ్డుపడ్డాడు. తనను అడ్డుకోగలవారని భావించిన వారందరినీ బెరియా తన మార్గం నుండి తొలగించాడు. ఆర్డోనికిడ్జ్ ఎప్పుడూ బెరియాను వ్యతిరేకిస్తుండేవాడు. ఈ విషయం స్టాలిన్ కు కూడా చెప్పాడు. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి బదులు స్టాలిన్, ఆర్డోనికిడ్జ్ సోదరుడి హత్యను అనుమతించాడు. ఆర్డోనికిడ్జ్ ని కూడా తనను తాను కాల్చుకునే స్థితికి చేరుకునేలా చేశాడు.'

ఒలెగ్ ఖ్లేవ్ నుక్ పరిశోధన ప్రకారం (స్టాలిన్ నీడలో: సెర్గో ఆర్డోనికిడ్జ్ జీవితం. NY: Sharpe, 1995), బహుశా తీవ్ర అనారోగ్య కారణంగా సెర్గో ఆత్మహత్య చేసుకున్నాడు, అతను చాలాకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వాస్తవానికి తన జీవితంలో ఆఖరి రోజున కూడా అతను మామూలుగానే పని చేశాడు.[144]

అతని మరణానికీ, స్టాలిన్, అతని (ఆర్డోనికిడ్జ్) సోదరుడు, లేదా బెరియాలకూ ఎటువంటి సంబంధం లేదు. దానికి విరుద్ధంగా: 'తెలిసిన వాస్తవాల ఆధారంగా

నిర్ణయానికి వస్తే, ఆర్డోనికిడ్జ్ బెరియాను క్రియాశీలంగా రక్షించే ప్రయత్నం చేశాడు, 1930ల మధ్యవరకూ బెరియాతో అతనికి సత్సంబంధాలున్నాయి.' (106).

వ్లాదిమిర్ ఎల్. బొబ్రోవ్ పరిశోధన ఆర్డోనికిడ్జ్ ఆత్మహత్య చేసుకున్నాడనే కథనానికి కూడా ఆధారమేమీ లేదని నిరూపించింది. ఇది కృశ్చేవ్ యుగం సృష్టించిన మరొక కట్టుకథ. ఆ కాలంలో చెప్పబడినట్లు, నిస్సందేహంగా సహజ కారణాలవలన – గుండె ఆగి పోవడం వలన – ఆర్డోనికిడ్జ్ మరణించాడు.[145] కృశ్చేవ్ కాలంలో రాయబడిన ఆర్డోనికిడ్జ్ జీవిత కథకు ముందుమాటలో ఖ్లేవ్ నుక్, అబద్ధాలనే ఒక వాస్తవంగా పునరుద్ఘాటించాడు. కృశ్చేవ్ ను తొలగించిన నాలుగు సంవత్సరాల తర్వాత ఈ పుస్తకాన్ని పునర్ముద్రించినప్పుడు ఈ ముందు మాట లేదు.[146]

1936 అక్టోబరు 24న కాని, ఆ దరిదాపుల్లో కాని, తన 50వ పుట్టిన రోజున, తన సోదరుడు 'పాపులియా'ని జార్జియాలో అరెష్టు చేశారని సెర్గో విన్నాడు (పేజీ 105).[147] సెర్గో సోదరుడు వలికో, జార్జియన్ కేంద్ర కమిటీలో పాపులియాను సమర్ధించాడు. ఆ కారణంగా అతను పదవి నుండి తొలగించబడ్డాడు. బెరియా ఆ కాలంలో జార్జియా పార్టీకి అధిపతిగా ఉన్నాడు. అందుచేత సెర్గీ, బెరియా సహాయం కోరుతూ డిసెంబరు మధ్యలో ఫోను చేశాడు. ఖ్లేవ్ నుక్ కథనం ప్రకారం "బెరియా చాలా ఆందోళన వ్యక్తం చేశాడు.....", ఆ విషయాన్ని పరిశీలించాడు, వలికోను పదవిలోకి తిరిగి నియమించాడు. సెర్గోకు మర్యాదపూర్వకంగా ఒక నోట్ పంపించాడు (పేజీ 108).[148]

1937 ఫిబ్రవరి 17–18 రాత్రి సమయంలో సెర్గో గుండె ఆగి చనిపోయాడు (147).[149] అతను ఆ దినమంతా మామూలుగానే పని చేశాడు. కాని అతను దీర్ఘ కాలంగా అనారోగ్యంతో ఉన్నాడు. అతని ఆరోగ్యం రాను రాను క్షీణించింది. స్టాలిన్ ను తీవ్రంగా ద్వేషించే ఖ్లేవ్ నుక్, సెర్గీ మరణంలో స్టాలిన్ పాత్ర ఉందని నిరూపించడానికి ఆధారాలకోసం గట్టిగానే ప్రయత్నం చేశాడు. స్టాలిన్, సెర్గీల మధ్య టెలిఫోన్ లో (జరిగిందని చెప్పబడుతున్న) ఒక వాగ్వాదాన్ని పునర్నిర్మిద్దామని ప్రయత్నించాడు. కాని ఆ విధంగా చెయ్యలేకపోయాడు. టెలిఫోను సంభాషణ విషయం అటుంచి, అసలు అటువంటి టెలిఫోన్ కాల్ ఉందని కూడా ఖ్లేవ్ నుక్ నిరూపించలేకపోయాడు.

పాపులియాని 1937 నవంబరులో కాల్చివేశారు. ఈ అంశంపై ఖ్లేవ్ నుక్ వద్ద ఏ ఆధారాలూ లేనందున మరే సమాచారమూ ఇవ్వలేదు. పాపులియా మరణశిక్షకూ సెర్గో మరణానికీ ఏ సంబంధమూ లేదని స్పష్టమవుతున్నది.

సెర్గో బెరియా కథనం ప్రకారం, సెర్గోకూ అతని సోదరుడు 'పాపులియా'కూ మధ్య సంబంధాలు సరిగా లేవు. పాపులియా సోవియట్ యూనియన్ వ్యతిరేకి. సెర్గో, టిబిలిసి నగరానికి వచ్చినప్పుడల్లా తన స్వంత సోదరునితో కాకుండా బెరియా కుటుంబంతో ఉండేవాడు.

కృశ్చేవ్ కాలంలోనూ, ఆ తరువాత గోర్బచేవ్ కాలంలోనూ, ఆర్డోనికిడ్జ్ ఉదారవాది అనీ, మాస్కో విచారణలను వ్యతిరేకించాడనీ మొదలైన కట్టుకథలను వాస్తవాలుగా ప్రచారంలో పెట్టారు. ఈ కట్టుకథలకు ఆధారాలు లేవు. ఆర్చ్ గెట్టీ కథనం ప్రకారం:

> *'జినోవీవ్, కామినేవ్, బుఖారిన్ లకు వ్యతిరేకంగా జరిగిన భీభత్సం (టెర్రర్) తో సహా, సాధారణంగా భీభత్సాన్ని ఆర్డోనికిడ్జ్ వ్యతిరేకించినట్లు కనబడడంలేదు. వాస్తవానికి 1937 ఫిబ్రవరి లో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, పరిశ్రమలలో విధ్వంస చర్యల గురించి ప్రధానోపన్యాసం చెయ్యమని స్టాలిన్ ఆర్డోనికిడ్జ్ ను అడిగాడు (n. 64). ముఖ్య రిపోర్టర్ గా పరిశ్రమలలో విధ్వంసం గురించి కేంద్ర కమిటీ ప్లీనంలో తను ఇవ్వబోతున్న నివేదిక ముసాయిదాను ఆర్డోనికిడ్జ్ తయారు చేశాడు, స్టాలిన్ ఆ ముసాయిదాను ఆమోదించాడు. ఈ నివేదిక ఆకాలం నాటి కఠిన వైఖరి లక్షణంతోనే ఉంది. RTsKhIDNI (TsPA), f.558, op.1 d. 3350, II. 1–16.*[150]

ముగింపుగా చెప్పాలంటే, బెరియా, ఆర్డోనికిడ్జ్ ల గురించి కృశ్చేవ్ చేసిన ప్రతి ప్రకటనా అబద్దమే.

- *ఆర్డోనికిడ్జ్, బెరియా శత్రువు కాదు. అతను టిబిలిసి నగరానికి వెళ్ళినప్పుడల్లా తన సోదరుడు పాపులియా వద్ద కాక బెరియా కుటుంబంతో ఉండేవాడు.*
- *క్లేవ్ నుక్ కథనం ప్రకారం, సెర్గో చనిపోయిన (1937 ఫిబ్రవరి 17–18) చాలా కాలం తరువాతనే, పాపులియాని 1937 నవంబరులో కాల్చివేశారు. అందుచేత సెర్గో మరణం, పాపులియా మరణ కారణంగా సంభవించి ఉండదు.*
- *ఆర్డోనికిడ్జ్ మరణానికీ బెరియాకూ ఏ సంబంధమూ లేదు. స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే ఒలెగ్ క్లేవ్ నుక్, తీవ్ర అనారోగ్య కారణంగా ఆర్డోనికిడ్జ్ ఆత్మహత్య చేసుకున్నాడని భావించాడు. ఈ ఆత్మహత్యా కథనమంతా కృశ్చేవ్ యుగ కట్టుకథ అని సాక్ష్యాధారాలు సూచిస్తున్నాయి.*

♦

అధ్యాయం 8

భావజాలం, సంస్కృతి.

49. స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర

కృశ్చేవ్:

'కామ్రేడ్స్), ప్రధానంగా స్టాలిన్ కారణంగానే వ్యక్తి పూజ ఇటువంటి వికృత స్థాయికి చేరింది. ఎందుకంటే స్టాలిన్ ఊహించగలిగిన అన్ని రకాల పద్ధతులను అవలంబించి తన వ్యక్తి పూజను ప్రోత్సహించాడు. అనేక వాస్తవాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. స్టాలిన్ తనను తాను కీర్తించుకునేవాడు అనడానికి, లేదా అతనికి కనీన నమ్రత కూడా లేదనడానికి, చాలా ప్రముఖమైన ఉదాహరణలలో ఒకటి 1948లో ప్రచురింపబడిన స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర (Short Biography).

ఏ మాత్రం సిగ్గులేని పొగడ్తలకు ఈ పుస్తకం ఒక ఉదాహరణ. ఒక మనిషిని దేవుడిని చెయ్యడానికి, ఎన్నడూ ఏ తప్పూ చెయ్యని రుషిగా మార్చడానికి, 'ఏ కాలంలోనూ, ఏ దేశంలోను లేని మహా నాయకుడు, అద్భుతమైన వ్యూహకర్త' గా కీర్తించడానికి ఒక ఉదాహరణ. చివరకు స్టాలిన్ ను ఆకాశంలోకి లేపడానికి మరి ఇంక మాటలే దొరకలేదు.

జుగుప్స కలిగించే పొగడ్తలతో నిండిన ఈ పుస్తకం నుండి మనం ఇక్కడ ఉదాహరణలు ఇవ్వనక్కర్లేదు. స్టాలిన్ ఈ పొగడ్తలను అంగీకరించాడనీ, స్వయంగా ఎడిట్ చేశాడనీ, పుస్తకం చిత్తుప్రతిలో తన స్వహస్తాలతో కొన్ని పొగడ్తలను చేర్చాడని మనం చెబితే సరిపోతుంది.

ఈ పుస్తకంలో ఏది రాయడం అవసరమని స్టాలిన్ అనుకున్నాడు? తన సంక్షిప్త జీవిత చరిత్రను రాస్తున్న భట్రాజుల అత్యుత్సాహాన్ని అదుపు

చెయ్యాలనుకున్నాడా? లేదు, తన గురించి తగినంత పొగడ్త లేదు అన్న చోట అతను గుర్తులు పెట్టాడు. స్టాలిన్ కార్యకలాపాల గురించి స్టాలిన్ స్వహస్తాలతో చేర్చిన దానికి కొన్ని ఉదాహరణలు:

'సంశయవాదులూ, లొంగుబాటుదారులూ అయిన, ట్రాట్స్కీ వాదులు, జినోవీవైట్లు, బుఖారినైట్లు, కామెనీవైట్లకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో, లెనిన్ మరణానంతరం పార్టీలో నాయకత్వ కేంద్రం ఏర్పడింది... లెనిన్ మహోన్నత పతాకాన్ని ఎత్తి పట్టుకున్నది, లెనిన్ ఆదేశాల వెనుక పార్టీని సమీకరించింది. సోవియట్ ప్రజలను విస్తార పారిశ్రామికీకరణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సమిష్టీకరణ మార్గంలో నడిపించింది. ఈ నాయకత్వ కేంద్ర నాయకుడు, పార్టీకి, ప్రభుత్వానికి మార్గదర్శకుడు కామ్రేడ్ స్టాలిన్.' (1) – (క్రింద చర్చ చూడండి – గ్రో.ఫ).

స్టాలిన్ తన స్వహస్తాలతో అలా రాసిన తర్వాత, ఇది చేర్చాడు:

'స్టాలిన్, పార్టీ, ప్రజల నాయకుడిగా ఎంతో నైపుణ్యంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించి ఏ మినహాయింపులూ లేకుండా మొత్తం సోవియట్ ప్రజల సహకారాన్ని పొందినప్పటికీ, అతను ఏ మాత్రం అతిశయం, గర్వం, స్వీయ ముఖస్తుతి తన పనికి అడ్డుపడనిచ్చేవాడు కాడు. (2) – (క్రింద చర్చ చూడండి – గ్రో. ఫ)

ఎక్కడైనా, ఎప్పుడైనా ఒక నాయకుడు తనను తాను అలా పొగుడుకోగలడా? మార్క్సిస్టు–లెనినిస్టు తరహా నాయకుడికి ఇది తగినదేనా? లేదు, సరిగ్గా దీన్ని వ్యతిరేకిస్తూ మార్క్స్, ఏంగెల్స్ లు తీవ్రంగా మాట్లాడారు. వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ కూడా దీన్ని తీవ్రంగా ఖండించాడు.

పుస్తక చిత్తుప్రతిలో 'స్టాలిన్ నేటి లెనిన్' అని ఒక వాక్యం ఉంది.

ఈ వాక్యం స్టాలిన్ కు తక్కువ అనిపించింది. అందుకని తన స్వహస్తాలతో స్టాలిన్ ఆ వాక్యాన్ని ఇలా మార్చాడు: 'స్టాలిన్ లెనిన్ పనిని కొనసాగించడానికి అర్హుడైన వ్యక్తి, లేదా మన పార్టీలో అంటున్నట్లు స్టాలిన్ నేటి లెనిన్.' ((3) – క్రింద చర్చ చూడండి – గ్రో. ఫ). ఎంత గొప్పగా ఇది చెప్పడం జరిగిందో చూడండి – దేశం కాదు, స్టాలిన్ స్వయంగా చెప్పుకున్నాడు.

స్టాలిన్ స్వహస్తాలతో పుస్తకం చిత్తుప్రతిలో చేర్చిన తనను తాను కీర్తించుకుంటూ చేసిన పొగడ్తలను ఎన్నింటినో ఉదహరించవచ్చు. ముఖ్యంగా తన మిలిటరీ ప్రతిభ గురించి, వ్యూహం విషయంలో తన తెలివితేటల గురించి స్టాలిన్ తనను తాను విపరీతంగా పొగుడుకున్నాడు.

స్టాలినిస్టు మిలిటరీ ప్రతిభ విషయం గురించి స్టాలిన్ చేర్పు మరొకటి ఉదహరిస్తాను. 'ఆధునిక సోవియట్ యుద్ధ శాస్త్రం కామ్రేడ్ స్టాలిన్ చేతుల్లో మరింత పురోగమించింది. యుద్ధ ఫలితాలను నిర్ణయించే శాశ్వతంగా పని చేసే అంశాల సిద్ధాంతాన్ని కామ్రేడ్ స్టాలిన్ మరింత విశదీకరించాడు, క్రియాశీల రక్షణ (active defense), దాడి (offensive), ఎదురుదాడి (counteroffensive) సూత్రాలు, ఆధునిక యుద్ధంలో అన్నిరకాల ఆయుధాల, బలగాల సమన్వయం, ఆధునిక యుద్ధంలో టాంకు సమూహాల, విమాన బలగాల పాత్ర, సాయుధ బలగాలలో ఫిరంగి దళం అత్యంత శక్తివంతమైన దళంగా గుర్తింపు – ఈ విషయాలన్నింటినీ స్టాలిన్ వివరించాడు. యుద్ధ వివిధ దశలలో స్టాలిన్ ప్రతిభ, పరిస్థితులను పరిగణలోకి తీసుకుని సరియైన పరిష్కారాలను కనుగొంది.' (4) – క్రింద చర్చ చూడండి – గ్రో.ఫ).

స్టాలిన్ ఇంకా ఇలా రాశాడు: 'రక్షణ యుద్ధాలలోనూ దాడులలోనూ స్టాలిన్ సైనిక నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కామ్రేడ్ స్టాలిన్ ప్రతిభ, శత్రువుల పధకాలను ముందే ఊహించి ఓడించడాన్ని సాధ్యం చేసింది. కామ్రేడ్ స్టాలిన్ సోవియట్ సైన్యాన్ని నడిపించిన యుద్ధాలు ఆపరేషనల్ సైనిక నైపుణ్యానికి ఉదాహరణలు.' (5) – క్రింది చర్చ చూడండి – గ్రో.ఫ).

ఈ రకంగా స్టాలిన్ ను ఒక వ్యూహకర్తగా కీర్తించడం జరిగింది. ఈ పొగడ్త ఎవరు చేశారు? స్వయంగా స్టాలిన్ – ఒక వ్యూహకర్త పాత్రలో కాదు, ఒక రచయిత–ఎడిటర్ పాత్రలో, పొగడ్తలతో నిండిన తన జీవిత చరిత్ర ప్రధాన సృష్టికర్తలలో ఒకడు. కామ్రేడ్స్, ఇవీ వాస్తవాలు – వాస్తవాలు అనడం కంటే సిగ్గుపడాల్సిన వాస్తవాలు అని చెప్పాల్సి ఉంటుంది.'

ఈ జీవితచరిత్రలో స్టాలిన్ చేసిన మార్పులు మొదటగా 1990లో ఇజ్వెస్తియా (Izvestiia TsK KPSS No. 9, 1990) లో ప్రచురింపబడ్డాయి. ఆ తరువాత విస్తృతంగా పునర్ముద్రించబడ్డాయి. ఈ జీవితచరిత్రలో స్టాలిన్ చేసిన మార్పులను గురించి కృశ్చేవ్ ఏ విధంగా అబద్ధాలు చెప్పాడో చూడడానికి ఇది అవకాశం కల్పిస్తోంది. రచయితలు తన గురించి అతిశయోక్తులతో రాసిన ప్రశంసలను తొలగించి, వాటి స్థానంలో స్టాలిన్ నమ్రతతో ఉండే మనిషిగా చూపించేటట్లుగా స్టాలిన్ చాలా సవరణలు చేశాడని ఈ జర్నల్ కోసం ఈ ఎంపికలు చేసిన స్టాలిన్ వ్యతిరేకి అయిన సంపాదకుడు వి.ఎ. బెలియనోవ్ కూడా అంగీకరించాడు.

కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగానే తాను ఉటంకించిన భాగాల అర్థాలను వక్రీకరించాడు. ఉదాహరణకు పైన (2) గా గుర్తించబడిన వాక్యంలో మొదటి భాగాన్ని

మాత్రమే కృశ్చేవ్ ఉటంకించాడు. ఈ విధంగా చెయ్యడం ద్వారా ఆ పూర్తివాక్యం అర్థాన్నే కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగా మార్చివేశాడు. ఈ వాక్యంలో కృశ్చేవ్ వదిలివేసిన భాగాన్ని దిగువన ఇస్తున్నాము:

'జర్మన్ రచయిత లుడ్విగ్ కు తానిచ్చిన ఇంటర్వ్యూలో 'మా దేశం యొక్క రూపురేఖలను మార్చడంలో మేధావి లెనిన్ మహత్తర పాత్ర' గురించి చెప్పిన చోట, తన గురించి చెప్పుకుంటూ 'నాకు సంబంధించి, నేను లెనిన్ శిష్యుడిని మాత్రమే, నా ధ్యేయం లెనిన్ కు తగ్గ శిష్యుడుగా ఉండడమే' .

పైన (1) గా గుర్తింపబడిన వాక్య భాగంలో, మూడు చుక్కలున్న చోట స్టాలిన్ చేర్చిన చాలామంది పార్టీ నాయకుల పేర్లను కృశ్చేవ్ వదిలివేశాడు. ఆ పేరా పూర్తి భాగాన్ని ఇక్కడ ఇస్తున్నాము. కృశ్చేవ్ వదిలివేసిన భాగాన్ని క్రింది గీతలతో గుర్తిస్తున్నాము:

'సంశయవాదులూ, లొంగుబాటుదారులూ అయిన, ట్రాట్స్కీ వాదులు, జినోవీవైట్లు, బుఖారినైట్లు, కామెనీవైట్లకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో, లెనిన్ మరణానంతరం పార్టీలో నాయకత్వ కేంద్రం ఏర్పడింది... లెనిన్ మహోన్నత పతాకాన్ని ఎత్తి పట్టుకున్నది, లెనిన్ ఆదేశాల వెనుక పార్టీని సమీకరించింది. సోవియట్ ప్రజలను విస్తార పారిశ్రామికీకరణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సమిష్టీకరణ మార్గంలో నడిపించింది. ఈ పార్టీ ప్రధాన కేంద్ర నాయకత్వంలో స్టాలిన్, ***మాలటోవ్, కాలినిన్, వొరోషిలోవ్, క్యుబిషేవ్, ఫ్రున్జ్, జెర్జెన్స్కీ, కగనోవిచ్, ఆర్డోనికిడ్జ్, కిరోవ్, యరొస్లవస్కీ, మికోయాన్, ఆండ్రీవ్, ష్వెర్నిక్, ఝుడ్నోవ్, ష్కిరియతోవ్ తదితరులు... ఉన్నారు.'***

పైన (3)గా గుర్తింపబడిన వాక్య భాగంలో, మాతృక లేకపోయినా, స్టాలిన్ 'తనను లెనిన్ తో సమానంగా' చూపిన భాగాన్ని, 'లెనిన్ ప్రారంభించిన పనిని కొనసాగించే వాడుగా మాత్రమే' చూపే విధంగా మార్చాడని స్పష్టమౌతున్నది. (4), (5)లుగా గుర్తించిన భాగాలను స్టాలిన్ రాసినట్లు కృశ్చేవ్ ఆపాదించాడు. కృశ్చేవ్ ఈ విధంగా ఆపాదించడం తప్పు. స్టాలిన్ జీవిత చరిత్రలో ఈ భాగాన్ని రాసిన జనరల్–మేజర్ ఎం. ఆర్. గలక్తియొనొవ్ ఆ వాక్యాలను రాశాడు. ఈ వాస్తవాన్ని పేర్కొన్న ఎల్. వి. మేగ్జిమెంకోవ్ ఈ విధంగా అభిప్రాయ పడుతున్నాడు:

'అంతేకాదు, కృశ్చేవ్ స్టాలిన్ కు వ్యతిరేకంగా చేసిన ఆరోపణకు విరుద్ధంగా, పాఠ్యాంశాన్ని సవరించడంలో, క్రమంగా స్టాలిన్ తన గొప్పతనాన్ని తగ్గించివేశాడు. ఉదాహరణకు, అసలులో ఉన్న 'జనరలిస్సిమో స్టాలిన్' బదులు 'కామ్రేడ్ స్టాలిన్', (శాశ్వతంగా పనిచేసే అంశాల) 'బోధన' బదులు 'స్థానం'

పదాలను స్టాలిన్ చేర్చాడు. 'ఆచంద్ర తారార్కం నిలిచే సైనిక ఆపరేషన్ల కళ' బదులు 'ప్రాముఖ్యతగల' పదం చేర్చాడు.' [151]

యుద్ధానంతరం స్టాలిన్ జీవిత చరిత్ర రెండవ ముద్రణ చిత్తుప్రతి గురించి స్టాలిన్ చేసిన తీవ్ర విమర్శ ఇప్పుడు మనకందుబాటులో ఉంది. దీన్ని గురించి మేగ్జిమెంకోవ్ సుదీర్ఘమైన చర్చ చేశాడు. లెనిన్ జీవిత చరిత్ర తిరిగి రాయమని స్టాలిన్ మొదటి ఆదేశమని ఆ పత్రం మాతృక వెల్లడిస్తోంది. కృశ్చేవ్ యుగంలో కాని, ఆ తరువాత గోర్బచేవ్ 'పెరిస్త్రొయికా' కాలంలో కాని, ఎవరూ ఈ వాస్తవం గురించి ప్రస్తావించలేదు.

సంక్షిప్త జీవిత చరిత్ర రచయితల పొగడ్తల 'సోషలిష్ట విప్లవకారుల స్వభావాన్ని'(అభివృద్ధినిరోధక స్వభావాన్ని – అను) స్టాలిన్ తీవ్రంగా విమర్శించాడు. అది 'విగ్రహారాధకుల విద్య' అని మందలించాడు. తనేదో బోధనలు చేసినట్లు చిత్తుప్రతిలో తనకు గౌరవాన్ని ఆపాదించడాన్ని స్టాలిన్ తిరస్కరించాడు. ఆ ఘనత అంతా లెనిన్ దే అని చెప్పాడు.

మేగ్జిమెంకోవ్ ఈ విధంగా తన కధనం ముగించాడు: "ఈ జీవిత చరిత్రకు స్టాలిన్ చేసిన మార్పుల స్వభావాన్ని కృశ్చేవ్ పూర్తిగా వక్రీకరించాడు. కృశ్చేవ్ యుగంలో కాని, కృశ్చేవ్ తరువాత సోవియట్ కాలంలో కాని, ఇతర రచయితలెవ్వరూ ఆ తప్పులను సరిచెయ్యలేదని పేర్కొన్నాడు. మొదట రచించిన రచయితలు వదిలివేసిన, స్టాలిన్ చేర్చిన, జీవిత చరిత్రలోని ఇతర భాగాలలో, విప్లవంలోనూ, సోవియట్ సామాజిక వ్యవస్థలోనూ స్త్రీల ప్రాముఖ్యతపై సుదీర్ఘమైన ఒక భాగం ఉన్నది.

స్టాలిన్ జీవిత చరిత్ర రాసిన రచయితల బృందంలో ఒకడైన వి.డి. వ్యక్తిగత పత్రాలను 1998లో పరిశీలిస్తుండగా, ఈ జీవిత చరిత్రకు సంబంధించి స్టాలిన్ తో తను (మోచలోవ్) జరిపిన రెండు సంభాషణల వివరాలను, మోచలోవ్ స్వహస్తాలతో రాసిన పత్రాలను, రిచర్డ్ కొసొలపోవ్ కనుగొన్నాడు. వాటిని అతను తన పుస్తకం Slovo Tovarishchu Stalinu, పేజీలు 451 – 476లో ప్రచురించాడు.

కొసొలపోవ్ స్టాలిన్ అభిమాని, రష్యా లోని నయా కమ్యూనిష్ట పార్టీలలో ఒక దానికి నాయకుడు. కాని స్టాలిన్ పట్ల చాలా ప్రతికూలతతో రాబర్ట్ సర్వీసు ఇటీవల రచించిన 'స్టాలిన్ జీవిత చరిత్ర'[152] లోని ఫుట్ నోట్లలో కొసొలపోవ్ రచన నుండి అనేకమార్లు ఉటంకించాడు. కనుక దానిని మనం కూడా ఇక్కడ ఉటంకించడం సవ్యమని భావించవచ్చు. స్టాలిన్ తన జీవిత చరిత్ర మొదటి చిత్తు ప్రతిలో తనపై కురిపించిన పొగడ్తల వర్షాన్ని ఏ విధంగా ఖండించాడో వెల్లడించే ఆ పుస్తకం లోని ఒక భాగాన్ని అనుబంధంలో చూడవవచ్చు.

50.సంక్షిప్త పాఠ్యాంశం (కోర్స్)

కృశ్చేవ్:

అఖిల యూనియన్ కమ్యూనిష్టు (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త పాఠ్యాంశాన్ని ఒక పార్టీ కేంద్ర కమిటీ కమిషన్ రాసిందని మనకు తెలుసు. స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర చిత్తుప్రతిలో ఈ వాస్తవం ఈ క్రింది విధంగా ప్రతిబింబించింది:

'అఖిల యూనియన్ కమ్యునిష్టు పార్టీ (బోల్షివిక్) కేంద్ర కమిటీ నియమించిన ఒక కమిషన్, కామ్రేడ్ స్టాలిన్ నిర్దేశకత్వంలో, అతని అత్యంత క్రియాశీల వ్యక్తిగత భాగస్వామ్యంతో, అఖిల యూనియన్ కమ్యూనిష్టు (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త పాఠ్యాంశమును తయారు చేసింది".

ఈ పదాలు కూడా స్టాలిన్ కు సంతృప్తిని కలిగించలేదు. అంతిమంగా ముద్రించబడిన సంక్షిప్త జీవిత చరిత్ర ప్రతిలో పై పదాలకు బదులు ఈ క్రింది వాక్యాన్ని చేర్చారు: "కామ్రేడ్ స్టాలిన్ చేత రాయబడి, అఖిల యూనియన్ కమ్యూనిష్టు (బోల్షివిక్) కేంద్ర కమిటీ నియమించిన ఒక కమిషన్ ఆమోదించిన, అఖిల యూనియన్ కమ్యూనిష్టు (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త పాఠ్యాంశము 1938లో ప్రచురింపబడింది." దీనికి మరింత పొగడ్తను చేర్చగలమా?

ఒక బృందం రాసిన పుస్తకం ఆశ్చర్యకరంగా స్టాలిన్ రాసిన పుస్తకంగా మారిపోవడం మీరు చూడవచ్చు. ఈ మార్పు ఎందుకు, ఎలా చోటు చేసుకున్నదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. .....

అఖిల యూనియన్ కమ్యూనిష్టు (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త కోర్సును తానే రాశానని స్టాలిన్ స్పష్టంగా చెబుతున్నప్పుడు ఇది కనీసం ఆశ్చర్యాన్నయినా కలిగించాలి. తనని తాను ఆకాశానికి ఎత్తుకుంటూ ఒక మార్క్సిష్టు లెనినిష్టు ఎవరైనా ఇలా రాయగలరా?'

ఈ సంక్షిప్త కోర్సును తానే రాశానని స్టాలిన్ చెప్పాడని కృశ్చేవ్ తప్ప మరెవ్వరూ చెప్పినట్లు కనుపించదు. తానే రాశానని స్టాలిన్ చెప్పాడని నిరూపించే సాక్ష్యమేదీ నికెటా కృశ్చేవ్ కాని మరెవ్వరూ కాని ఎప్పుడూ చూపించలేదు. సంక్షిప్త కోర్సును తాను రాశానని స్టాలిన్ ఎప్పుడూ చెప్పలేదని మాలటోవ్ స్పష్టంగా చెప్పాడు.

అదట్లా ఉండనివ్వండి, ఈ సంక్షిప్త పాఠ్యాంశం ఎవ్వరు రాశారు అనడానికి మొట్టమొదటి సూచన మొదటిసారిగా స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర మొదటి ప్రచురణలో (1940)లో కనుపించింది. (పైన పేర్కొన్న) మేగ్జిమెంకోవ్ ప్రకారం, ఆ పుస్తకంతో

రచయితగా కాని లేదా సంపాదకునిగా కాని స్టాలిన్ కు ఎటువంటి సంబంధమూ లేదు. మేగ్జిమెంకోవ్ ఈ విధంగా వివరిస్తున్నాడు:

'సోవియట్-ఫిన్నిష్ శీతాకాల యుద్ధంలో తలమునకలై ఉన్న స్టాలిన్ ఈ పుస్తకానికి సంపాదకత్వ బాధ్యత నుండి తప్పుకున్నాడు..... స్టాలిన్ 60వ పుట్టిన రోజుకు ఒక వారం ముందు, 1939 డిసెంబరు 14న, ఆయన పేరుతో ఉన్న జీవిత చరిత్ర మొదటి చిత్తుప్రతిని, మిటిన్, పోస్పెలోవ్ లు రాసిన లేఖతోపాటు ఆయనకు పంపారు. ఆ లేఖలోఈ విధంగా ఉంది: "మార్క్స్-ఏంగెల్స్-లెనిన్ ఇన్స్టిట్యూట్" వారు తయారు చేసిన మీ 'సంక్షిప్త జీవిత చరిత్ర'ను, ప్రచారం, ఆందోళనకు సంబంధించిన ఆదేశాలతో పాటు పంపుతున్నాము. ఈ పుస్తకాన్ని చదివి, దాని ప్రచురణ అవకాశం గురించి మీ ఆదేశాలు ఇవ్వమని మిమ్మల్ని కోరుతున్నాము." స్టాలిన్ మొత్తం లేఖలోని పాఠ్యాంశాన్ని క్రింది గీతలతో గుర్తించి ఆకుపచ్చ పెన్సిల్ తో పేజీకి అడ్డంగా "చదవడానికి సమయం లేదు, మెలి (మార్క్స్-ఎంగెల్స్-లెనిన్ ఇన్స్టిట్యూట్)కు తిప్పి పంపడమైనది. జె. స్టాలిన్", అని రాసి వెనుకకు పంపించాడు.[153]

సంక్షిప్త పాఠ్యాంశం రచనలో స్టాలిన్ పాత్ర గురించి ఉన్న వాక్యాన్ని స్టాలిన్ చేర్చలేదు. ఆ వాక్యం ఆ పుస్తకాన్ని వ్రాసిన అనేకమంది రచయితలూ, సంపాదకులలో ఎవరో ఒకరు వ్రాసినది. ఇక్కడ కృశ్చేవ్ మరొకమారు అబద్ధం చెప్పాడు.

ఈ సంక్షిప్త పాఠ్యాంశం రచన లో స్టాలిన్ పాత్ర ఏమిటి? అనే ప్రశ్న మాత్రమే మిగిలింది.

రాయ్ మెద్వెదేవ్ కు స్టాలిన్ పట్ల అభిమానం లేదు. అతను స్టాలిన్ సంక్షిప్త పాఠ్యాంశం ప్రధాన రచయిత అని రాశాడు. స్టాలిన్ గ్రంధచౌర్యానికి పాల్పడ్డాడని కృశ్చేవ్ చేస్తున్న నేరారోపణకు ఏ ఆధారమూ లేదని ఈ చరిత్రకారుడు పేర్కొన్నాడు. తన సూత్రీకరణకు మద్దతుగా అతను (మెద్వెదేవ్) 'వోప్రోసి ఇస్తొరి' (Voprosy Istorii)లో ప్రచురింపబడిన దాన్ని ప్రస్తావించాడు. అందులో స్టాలిన్ దిద్దుబాట్లతో ఉన్న టైపు చెయ్యబడిన పాఠ్యాంశాలు, ఇతర సమాచారమూ ప్రచురింపబడింది.[154]

మెద్వెదేవ్ అభిప్రాయం ప్రకారం, స్పష్టంగా కొన్ని ఖాళీలు ఉన్నా, ప్రాధమిక పత్రాలు అసంపూర్ణంగా ఉన్నా, సంక్షిప్త పాఠ్యాంశం స్టాలిన్ నిర్దేశకత్వంలో, ఆ పుస్తక ప్రధాన రచయితలలో ఒకడిగా క్రియాశీల పాత్రతో, తయారయిందనడానికి సందేహమేమీలేదు.

స్టాలిన్ ఆ సంక్షిప్త పాఠ్యాంశాన్ని రాయని కారణంగా అతనికి అది తానే

వ్రాశానని చెప్పుకొనే హక్కు లేదని క్రుశ్చేవ్ చెప్పాడు. కాని వాస్తవానికి ప్రధాన గ్రంధకర్తలలో తానూ ఒకడినని స్టాలిన్ చెప్పుకొనడానికి హక్కు ఉన్నప్పటికీ, అతను (స్టాలిన్) ఆ విధంగా ఎవరితోనూ, ఎక్కడా చెప్పుకోలేదు. ఆ పుస్తకంలో ఎంతమేరకు స్టాలిన్ వ్రాశాడనేది అతని సన్నిహిత సహచరుడైన మాలటోవ్ కు కూడా స్పష్టంగా తెలియదు. స్టాలిన్ గతి తర్క భాగాన్ని రాసి ఉండవచ్చునని అతను అభిప్రాయ పడ్డాడు. ఎందుకంటే ఒక సమయంలో స్టాలిన్, మాలటోవ్ లు ఈ విషయాన్ని చర్చించారు.

ఈ విషయంలో క్రుశ్చేవ్ తను తప్పిన గొయ్యిలో తానే పడ్డాడు. తనకు అర్హతలేని గ్రంధ కర్తృత్వాన్ని స్టాలిన్ తనకు ఆపాదించుకున్నాడని క్రుశ్చేవ్ ఆరోపించాడు. వాస్తవంలో స్టాలిన్ తానే ప్రధాన గ్రంధకర్త అయినప్పటికీ, ఎప్పుడూ ఆ విధంగా చెప్పుకోలేదు.

51. 1951 జులై 2న స్టాలిన్ తన స్మారక చిహ్న నిర్మాణం గురించిన ఆదేశాల మీద సంతకం చేశాడు

క్రుశ్చేవ్:

'వోల్గా–దాన్ కాలువ మీద బ్రహ్మాండమైన స్టాలిన్ స్మారక చిహ్న నిర్మాణం గురించి యు.యస్.యస్.ఆర్. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ చేసిన ఒక తీర్మానం మీద స్టాలిన్ స్వయంగా 1951 జులై 2న సంతకం చేశాడు అన్నది ఒక వాస్తవం. ఈ స్మారక చిహ్న నిర్మాణానికి 33 టన్నుల రాగిని కేటాయించవలసిందని అదే సంవత్సరం సెప్టెంబరు 3న అతను ఒక ఆదేశాన్ని జారీ చేశాడు.'

ఇది వాస్తవం కాదు, కేవలం వట్టి మాటే. క్రుశ్చేవ్ చెప్పడం తప్ప దీనికి ఏ ఆధారమూ లేదు. దానికి సంబంధించిన ఏ పత్రాలు ఎన్నడూ చూపించలేదు. మరెవ్వరూ వాటిని చూశామని చెప్పనూ లేదు. ఈ స్మారక చిహ్న నిర్మాణాన్ని స్టాలిన్ **ప్రతిపాదించాడని** లేదా **సూచించాడని** క్రుశ్చేవ్ ఎప్పుడూ చెప్పలేదు. అందుచేత స్టాలిన్ దీనిని ప్రతిపాదించలేదని మనం భావించవచ్చు.

"క్రెమ్లిన్ లోని స్టాలిన్ కార్యాలయానికి (ఆఫీసుకు) వచ్చివెళ్ళే సందర్శకుల జర్నల్" ప్రకారం, 1951 జులై 2న స్టాలిన్ 1గంట 45నిమిషాలు పని చేశాడు. జూన్ 26న ప్రిసైడియం సమావేశమయ్యింది. బెరియా, బుల్గానిన్, కగనోవిచ్, మికోయాన్, మాలటోవ్, క్రుశ్చేవ్ లు సభ్యులుగా ఉన్న ప్రిసైడియం 'బ్యూరో' జులై2న 9గం. 30ని. నుండి 11గం. 15ని. వరకూ స్టాలిన్ తో సమావేశంలో ఉంది.[155] అందుచేత అటువంటి మంత్రివర్గ తీర్మానం దేనినైనా అతని ముందు ఆ రోజున

ఉంచి ఉంటే స్టాలిన్ సంతకం చేసి ఉంటాడు. ఆ విధంగా జరిగిందో లేదో మనకు తెలవదు.

స్టాలిన్ సంతకం అందులో ఉన్నంత మాత్రాన ఈ కాలంలో దానికి ఏమీ ప్రత్యేకత లేదని మనం గుర్తించడం ముఖ్యం. 1951 ఫిబ్రవరి 16 న, ప్రిసైడియం కు వేరొకరు అధ్యక్షత వహిస్తారనీ, దేశాధిపతిగా (చైర్మన్, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్) స్టాలిన్ సంతకం అవసరమైనప్పుడు స్టాలిన్ సంతకం బదులు రబ్బరు స్టాంపును ఉపయోగించాలని పొలిట్ బ్యూరో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ పత్రాన్నీ, రబ్బరు స్టాంపునూ మాస్కోలో ప్రదర్శించారు.[156] (ఈ ప్రదర్శించిన పత్రాల URLs కోసం అనుబంధంలో చూడండి.)

అంటే 'యు.యస్.యస్.ఆర్ మంత్రివర్గం చేసిన నిర్ణయాల, సూచనల మీద' స్టాలిన్ ఇంకేమాత్రమూ సంతకం చెయ్యడం లేదు. కాని అతని పరోక్షంలో అతని సంతకం తోనే జారీ చెయ్యడం కొనసాగింది. 1951 ఫిబ్రవరి నుండి ఈ విధంగా జరుగుతున్నందున, అదే సంవత్సరం జులైలో గూడా అదే విధంగా జరిగి ఉంటుందని భావించడం తార్కికంగా సరైనదే. కాని స్టాలిన్ ఈ పత్రాల మాతృకలను చూడకుండానే సంతకం చేశాడా లేదా అనేది ఇదమిద్ధంగా మనం చెప్పలేము.

1951 సెప్టెంబరు 4 ఆదేశానికి సంబంధించి, స్టాలిన్ ఈ ఆదేశాన్ని జారీ చేసి ఉండడు. బహుశా అనారోగ్యం కారణంగా 1951 ఆగస్టు 10 నుండి 1952 ఫిబ్రవరి 11 వరకూ అతను సెలవులో ఉన్నాడు. ఫిబ్రవరి 11న మాత్రమే అతను ఆఫీసుకు తిరిగి వచ్చాడు.

ప్రధానమైన విషయం ఇది – ఈ విషయం కృశ్చేవ్ కు తెలుసు – స్టాలిన్ ఈ సమయంలో అప్పుడప్పుడు మాత్రమే రాజకీయంగా క్రియాశీలంగా ఉన్నాడు. స్టాలిన్ రాజకీయంగా క్రియాశీలంగా లేడని కృశ్చేవ్ తో సహా పొలిట్ బ్యూరో సభ్యులు 1953 లో ప్రకటించారు. ఇదే విషయాన్ని. "నేను ఇంకేమాత్రమూ పత్రాలను చదవడం లేదు" అని స్టాలిన్ 1952 అక్టోబరులో జరిగిన పార్టీ కాంగ్రెస్ లో చెప్పాడు.[158]

క్రెమ్లిన్ లోని స్టాలిన్ ఆఫీసు సందర్శకుల జర్నల్ ప్రకారం, 1950 ఫిబ్రవరి నుండి స్టాలిన్ మీద పని భారం తగ్గడం ప్రారంభించింది. ఈ మూలాన్ని పరిశీలిస్తే, స్టాలిన్ 1950లో 73 రోజులు పనిచేశాడు. 1951లో 48 రోజులు, 1952లో 45 రోజులు మాత్రమే పని చేశాడు.[159]

ఆ కారణంగా 1951 సెప్టెంబరు 4 ఆదేశం మీద స్టాలిన్ స్వయంగా సంతకం చేశాడా అనేది చాలా సందేహాస్పదమైన విషయమే. 1951 జులై 2 ఆదేశానికి సంబంధించి మనకేమీ తెలియదు.

స్టాలిన్ ఈ పత్రం మీద స్వయంగా సంతకం చేసి ఉన్నా – అంటే అతని సంతకం బదులు స్టాంపు ఉపయోగించాలని పాలిట్ బ్యూరో నిర్ణయం లేకపోయినా – దీనికంత ప్రాముఖ్యత లేదు. స్మారక చిహ్న నిర్మాణ ఆదేశం స్టాలిన్ చొరవతో జారీ అయిందని కృశ్చేవ్ కూడా చెప్పలేదు.

52. సోవియట్ల సౌధం (Palace of Soviets)

కృశ్చేవ్:

'అదే సమయంలో లెనిన్ స్మృతుల పట్ల తనకు గౌరవం లేదని స్టాలిన్ రుజువు చేశాడు. 30 సంవత్సరాల క్రితం వ్లాడిమిర్ ఇల్లిచ్ స్మారక చిహ్నంగా పేలేస్ ఆఫ్ సోవియట్స్ ను నిర్మించాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది కాని ఈ సౌధాన్ని నిర్మించలేదు. ఈ సౌధ నిర్మాణాన్ని వాయిదా వేస్తూ పోవడం, ఇది నిర్మించక పోవడం యాదృచ్ఛికం కాదు. అంతిమంగా ఈ నిర్మాణాన్ని ఆపివెయ్యడం జరిగింది.'

ప్లానులు, నిర్మాణ నైపుణ్య పోటీలు, అంతిమంగా సోవియెట్ల సౌధ నిర్మాణం రద్దుల చరిత్రపై మాక్సిం వొల్చెంకోవ్ ఇటీవల రాసిన ఒక వ్యాసంలో నేరుగా కృశ్చేవ్ ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, ఈ సందర్భంలో కృశ్చేవ్ ప్రకటనలు నిజం కాదని నిరూపించాడు. ఈ సౌధాన్ని కృశ్చేవ్ కూడా నిర్మించలేదు. ఈ భవన నిర్మాణానికి నియమించబడిన కమిటీ క్రమక్రమంగా తన దృష్టిని ఇతర భవనాల నిర్మాణం వైపు మళ్ళించింది. సోవియట్ల సౌధ నిర్మాణ ప్రణాళికను రద్దు చేసినది స్టాలిన్ కాదు, అతని తరువాత అధికారంలోకి వచ్చినవారే.

53. లెనిన్ బహుమతి

కృశ్చేవ్:

'విద్యాసంబంధమైన కృషికి లెనిన్ బహుమతుల'కు సంబంధించి సోవియట్ ప్రభుత్వం 1925 ఆగస్టు 14న ఆమోదించిన తీర్మానాన్ని మనం మరచిపోలేం. ఈ తీర్మానం పత్రికలలో ప్రచురించబడింది, కాని ఈ రోజు వరకూ లెనిన్ బహుమతులనేవి లేవు. దీన్ని కూడా మనం సరి చెయ్యాలి.'

ఇది వాస్తవం కాదు. 20వ మహాసభలోని ప్రతినిధులలో చాలామందికి ఇది తప్పక తెలిసే ఉంటుంది. వాస్తవానికి 1925 నుండి 1934 వరకూ విజ్ఞాన శాస్త్రము, సాంకేతిక శాస్త్రము, సాహిత్యము, కళలు, నిర్మాణ శాస్త్రాల రంగాలకు 'లెనిన్

బహుమతులు' ఉండేవి. ఏ కారణంచేత వీటిని ఆపివేశారో స్పష్టంగా తెలవదు. దీనికి స్టాలిన్ ను ఎవ్వరూ నిందించినట్లు కనపడదు.[160]

కాని లెనిన్ ఆర్డర్ (ఆర్డర్ లెనినా) యు.యస్.యస్.ఆర్ లో ఇవ్వబడిన అత్యున్నత పురస్కారం. 1930 నుండి సోవియట్ యూనియన్ పతనమయ్యే వరకు ఈ పురస్కారాన్ని అనేక రంగాలలో అత్యుత్తమ విజయాలు సాధించిన వారికి ఇస్తూనే ఉన్నారు. స్టాలిన్ తన గౌరవార్థం 'స్టాలిన్ ఆర్డర్' పురస్కారాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదనను తిరస్కరించాడు కూడా. దీనికి సంబంధించిన సమాచారాన్ని అనుబంధం లో ఇచ్చాము. కృశ్చేవ్ కు ఈ విషయం తెలిసే ఉంటుందనుకోండి.

1939 డిసెంబరులో స్టాలిన్ 60వ జన్మదిన ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నప్పుడు, స్టాలిన్ పేరుమీద బహుమతిని ఏర్పాటుచెయ్యాలనే ప్రశ్న మళ్ళీ తలెత్తింది.[161] ఈ ప్రతిపాదనను ముందుకు తేవడంలో స్టాలిన్ కు ఏమైనా సంబంధం ఉన్నదా అనే విషయం పై సూచనలు ఏమీ అగుపడలేదు. కాని ఒక విషయం మాత్రం స్పష్టం: స్టాలిన్ బహుమతులను 'లెనిన్ బహుమతుల'కు బదులుగా కాని, లేదా వాటి స్థానంలో గాని ప్రతిపాదించలేదు. యు.యస్.యస్.ఆర్ లో శాస్త్రాలు, కళల్లో వార్షిక బహుమతులు లేనప్పుడు, ఈ బహుమతులను ఏర్పాటు చేశారు. అందుచేత కృశ్చేవ్ 'లెనిన్ బహుమతుల'కూ 'స్టాలిన్ బహుమతుల'కూ మధ్య పోటీ తేవడం సరైనది కాదు, నీతిబాహ్యమైనది.

♦

అధ్యాయం 9

అధికారంలో స్టాలిన్ చివరి సంవత్సరాలు.

54. స్టాలిన్ ఖోల్కోజ్ మీద భారీ పన్ను ప్రతిపాదించాడు

కృశ్చేవ్:

'అంతే కాదు, ఈ ప్రాజెక్టుని సమీక్షిస్తున్నప్పుడు (ఖోల్కోజ్ లకు భౌతిక ప్రోత్సాహకాలను, మెషీన్ ట్రాక్టర్ స్టేషన్లను, పశుపోషణ అభివృద్ధికై సోవ్ ఖోజ్ కార్మికులనూ ఏర్పాటు చెయ్యడానికి ఉత్పాదకాల ధరలను పెంచాలని) స్టాలిన్, ఖోల్కోజ్ లు, ఖోల్కోజ్ కార్మికులు చెల్లిస్తున్న పన్నులను అదనంగా 40 బిలియన్ రూబుల్స్ పెంచాలని ప్రతిపాదించాడు. అతను చెప్పినదాని ప్రకారం – రైతులు ధనికులయ్యారు, ఖోల్కోజ్ కార్మికుడు తన పన్నును పూర్తిగా చెల్లించడానికి ఇంకో కోడిని మాత్రమే అమ్మితే సరిపోతుంది.

దీనర్థం ఏమిటో ఆలోచించండి. ఖోల్కోజ్ కార్మికులు తాము ఉత్పత్తి చేసినదంతా ప్రభుత్వానికి అమ్మినా 40 బిలియన్ల రూబుల్స్ పొందలేరు. ఉదాహరణకు, 1952లో ఖోల్కోజ్ లూ, ఖోల్కోజ్ కార్మికులూ తాము ఉత్పత్తి చేసినదంతా ప్రభుత్వానికి అమ్మి 26,280 మిలియన్ రూబుల్స్ పొందారు.

స్టాలిన్ ప్రతిపాదన ఏ రకమైన గణాంకాల మీదేనా ఆధారపడినదా? లేదు, అటువంటి సందర్భాలలో అంకెలు, వాస్తవాలు అంటే స్టాలిన్ కు ఆసక్తి లేదు'

కృశ్చేవ్ చెప్పినదాని ప్రకారం 1953 ఫిబ్రవరిలో తాను చనిపోబోయే ముందు స్టాలిన్ ఈ ప్రతిపాదన చేశాడు. కృశ్చేవ్ చెప్పడమే తప్ప మరెవ్వరూ దీనిని నమోదు చెయ్యలేదు.

బెరియాను ఖండించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 1953 జులై కేంద్ర కమిటీ ప్లీనంలో ఈ పన్నుల పెంపుదల విషయాన్ని కృశ్చేవ్ మొట్టమొదటగా ప్రస్తావించాడు. కృశ్చేవ్ ప్రస్తావన తరువాత మికోయాన్, మాలెంకోవ్ లు "40 బిలియన్ల రూబుళ్ళ" సంఖ్యను ప్రస్తావించారు. కాని కృశ్చేవ్ ప్రస్తావించకముందు తాము ఎన్నడూ ఈ ప్రతిపాదన గురించి వినలేదని స్పష్టమయ్యేటట్లు ప్రస్తావించారు.

1952 ప్లీనంలో రైతాంగంపై అదనపు పన్నులను వ్యతిరేకించిన మికోయాన్, స్టాలిన్ రైతాంగం నుండి పన్నుగా 'మరొక కోడిని మాత్రమే' అని సూచించాడని ధృవపరిచాడు. కాని తను ఆ సమావేశంలో లేనందున ఆ విషయాన్ని తను స్వయంగా వినలేదని అంగీకరిస్తున్నాడు. మికోయాన్ తన జ్ఞాపకాలలో ఈ విషయాన్ని చర్చించిన సందర్భంలో 40 బిలియన్ రూబుళ్ళ గురించి ప్రస్తావించలేదు.[162]

55. స్టాలిన్ పొస్తిషేవ్ ను అవమానించాడు

కృశ్చేవ్:

'తన ప్రసంగాలలో ఒక ప్రసంగంలో స్టాలిన్ పొస్తిషేవ్ పట్ల అసంతృప్తి వెల్లడించి ఇలా అడిగాడు, 'వాస్తవంగా నువ్వు ఎవరివి?'

'నేను ఒక బోల్షివిక్ ను కామ్రేడ్ స్టాలిన్, ఒక బోల్షివిక్ ను' అని పొస్తిషేవ్ స్పష్టంగా సమాధానమిచ్చాడు.

పొస్తిషేవ్ ఇలా సమాధానానం చెప్పడం మొట్టమొదట స్టాలిన్ పట్ల అగౌరవం చూపించడంగా భావించడం జరిగింది. తర్వాత ఇది ఒక ప్రమాదకరమైన చర్య అని భావించడం జరిగింది. చివరకు పొస్తిషేన్ ను ఏ కారణం లేకుండా 'ప్రజా శత్రువు' గా ముద్ర వెయ్యడానికీ, అంతం చెయ్యడానికీ దారి తీసింది.'

ఎటువంటి ఆధారాలు లేకుండా పెద్ద ఎత్తున పార్టీ సభ్యులను అణచివేసిన నేరానికి పొస్తిషేవ్ ను పదవి నుంచి తొలగించి, అరెష్టు చేసి, విచారణ జరిపి కాల్చివెయ్యడం గురించి మనం ఇంతకుముందు తెలుసుకున్నాం. ఈ నిర్ణయం తీసుకున్న ప్లీనంలో (జనవరి 1938) కృశ్చేవ్ ఉన్నాడు, ఈ విషయం అతనికి తెలుసు. అందుచేత "ఏ కారణం లేకుండా" పొస్తిషేవ్ ను అణచివేశారని కృశ్చేవ్ చెప్పినప్పుడు అతను అబద్ధమాడాడు.

పైన పేర్కొన్న స్టాలిన్ – పొస్తిషేవ్ ల మధ్య సంభాషణ విషయంలో కూడా కృశ్చేవ్ అబద్ధం చెప్పాడనడానికి ఎక్కువ ఆస్కారం ఉంది. కృశ్చేవ్ మాత్రమే ఈ ఇద్దరి మధ్య జరిగిందని చెప్పబడే సంవాదాన్ని విన్నాడు. ఆ విషయాన్ని తన రహస్య ప్రసంగంలో మాత్రమే వెల్లడించాడు. స్టాలిన్ అలా సంభాషించగా విన్నామని మరెవ్వరూ చెప్పినట్లు లేదు. కృశ్చేవ్ జ్ఞాపకాలలోకూడా ఇది లేదు.

గెట్టీ, నుమోవ్ ల కథనం ప్రకారం, 1938 జనవరి ప్లీనం వరకూ స్టాలిన్ – పొస్తిషేవ్ ల మధ్య ప్రత్యేకంగా ఘర్షణ ఏదీ ఉన్నట్లు ఆధారాలేమీ లేవు. మనం గమనించినట్లుగా ఆ ప్లీనంలో పొస్తిషేవ్ ను పాలిట్ బ్యూరో క్యాండిడేట్ సభ్యత్వం నుండి తొలగించారు. ఆ తరువాత ఎంతో కాలం గడవకుండానే అరెష్టు చేశారు. అందుచేత స్టాలిన్ చేశాడని చెబుతున్న ఈ ప్రసంగం – అసలు జరిగి ఉంటే – అది 1938 జనవరి ప్లీనంలోనే జరిగి ఉండాలి.

1937 ఫిబ్రవరి – మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో ఈ సంభాషణ జరిగిందని బోరిస్ నికోలయేవస్కీ వంటి వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు. ఎందుచేతనంటే పొస్తిషేవ్ ఈ ప్లీనంలో స్టాలిన్ ను వ్యతిరేకించాడని కృశ్చేవ్ తన రహస్య నివేదికలో చెప్పినది వారు నమ్మారు. కానీ ఈ సుదీర్ఘ ప్లీనంకు సంబంధించిన భారీ వ్రాతప్రతులను 1992 – 95 మధ్య ప్రచురించారు. మనం ఇంతకు ముందే చూసినట్లు ఈ వ్రాత ప్రతి కృశ్చేవ్ అబద్ధమాడుతున్నాడని మరొకమారు రుజువు చేసింది. ఆ ప్లీనంలో పొస్తిషేవ్ స్టాలిన్ ను వ్యతిరేకించనూ లేదు, వారిమధ్య జరిగిందని చెప్పబడుతున్న సంభాషణ జరగనూ లేదు.

1938 జనవరి ప్లీనం వ్రాతప్రతులను పూర్తిగా ప్రచురించలేదు. వాటిని కొన్ని భాగాలుగా ప్రచురించారు. ఆర్కైవ్స్ లో ఉన్న పూర్తి వ్రాతప్రతులను కొంతమంది పరిశోధకులు చదివారు. వారెవ్వరూ ఈ సంభాషణలను చూశామని చెప్పలేదు. కాబట్టి ఇక్కడ కృశ్చేవ్ మళ్ళీ అబద్ధం చెప్పాడు. కాని మనం ఈ విషయాన్ని ఖచ్చితంగా చెప్పలేము.

ఏదో ఒక రోజున స్టాలిన్ ఆ విధంగా అన్నాడని ఆధారాలు వెలుగులోకి వచ్చినా, పొస్తిషేవ్ అరెస్టుకూ, విచారణకూ, కాల్చివెయ్యబడడానికీ అది నిశ్చయంగా కారణం కాదు. పెద్దసంఖ్యలో పార్టీ సభ్యులను అణచివేసినందుకు ఆ శిక్షలు పడ్డాయి. స్టాలిన్ ఆ విధంగా అన్నా, అనకపోయినా – మళ్ళీ చెబుతున్నాం, కృశ్చేవ్ మాటలు తప్ప స్టాలిన్ అలా అన్నట్లు సాక్ష్యం లేదు – పొస్తిషేవ్ జీవితం ఈ విధంగా ముగియడానికి ఇది కారణమని చెప్పడంలో కృశ్చేవ్ మరలా అబద్ధమాడాడు.

కృశ్చేవ్ ఇలా ఎందుకు చెప్పాడు? బహుశా చాలా కాలం పాలిట్ బ్యూరోలో

స్టాలిన్ తో కలిసి పనిచేసిన పాలిట్ బ్యూరో సభ్యులకు ఒక సాకును కల్పించడానికి కావచ్చు.

స్టాలిన్ చేశాడని కృశ్చేవ్ ఆరోపిస్తున్న నేరాల గురించి అతని (స్టాలిన్) సన్నిహిత సహచరులు ఎవ్వరూ, ఎందుకు చెప్పలేదు? ఈ విషయాలు తెలిసినప్పుడు వారు స్టాలిన్ ను ఆపే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు? అని చాలా మంది కమ్యూనిష్టులూ, సోవియట్ పౌరులూ ఆశ్చర్యపోవచ్చు. కృశ్చేవ్, ఇతరులూ చెప్పగలిగిన కుంటిసాకు ఈ ఒక్కటి మాత్రమే – "మేము అభ్యంతరం చెప్పి ఉంటే మమ్మల్ని కూడా చంపేసేవాడు, 'నేను బోల్షివిక్ ను' అని చెప్పినందుకే పొస్తిషేవ్ కు ఏం జరిగిందో చూడండి!"

56. పాలిట్ బ్యూరో పని 'అస్తవ్యస్తం' అవడం

కృశ్చేవ్:

'పాలిట్ బ్యూరోలో వివిధ కమిషన్లను – క్వింటెట్స్, సెక్సెట్స్, సెప్టెట్స్, నోవెనరీలు (the so-called 'quintets', 'sextets', 'septets' and 'novenaries') – సృష్టించడంతో కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో ప్రాధాన్యత తగ్గింది, పని అస్తవ్యస్తమైంది. ఉదాహరణకు 1946 అక్టోబర్ 3 వ తేదీగల పాలిట్ బ్యూరో తీర్మానాన్ని ఇక్కడ చూద్దాం:

స్టాలిన్ ప్రతిపాదన:

1. విదేశీ వ్యవహారాల పాలిట్ బ్యూరో కమిషన్ (సెక్సెట్) భవిష్యత్తులో, విదేశీ వ్యవహారాలే కాకుండా, అంతర్గత నిర్మాణం, దేశీయ విధానాలను కూడా చూస్తుంది.

2. సెక్సెట్, తనలో యు.యస్.యస్.ఆర్ ఆర్థిక ప్రణాళిక స్టేట్ కమిషన్ అధ్యక్షుడు కామ్రేడ్ వొజ్నెజెన్స్కి ని చేర్చుకుని సెప్టెట్ గా వ్యవహరించబడుంది. (సం) కేంద్ర కమిటీ సెక్రటరీ, జె. స్టాలిన్.

పేకాట రాయుడి పదజాలం, ఎలాంటి పదజాలం? (హాలులో నవ్వులు). పాలిట్ బ్యూరోలో ఈ రకమైన – క్వింటెట్స్, సెక్సెట్స్, సెప్టెట్స్, నోవెనరీల – కమిషన్ల ఏర్పాటు నమిష్టి నాయకత్వ సూత్రానికి విరుద్ధమైనదని స్పష్టమవుతుంది. దీని ఫలితం ఏమిటంటే, ఈ విధంగా కొంతమంది పాలిట్ బ్యూరో సభ్యులను చాలా ముఖ్యమైన ప్రభుత్వ విషయాలలో పాల్గొనకుండా దూరం చెయ్యడం జరిగింది.'

ఇక్కడ కూడా కృశ్చేవ్ అబద్ధమాడుతున్నాడని, స్టాలిన్‌ను చాలా తీవ్రంగా

వ్యతిరేకించే స్టాలిన్ జీవిత చరిత్ర రచయిత ఎడ్వర్డ్ రాడ్జిన్స్కీ అంగీకరించాడు. సాధారణంగా పాలిట్ బ్యూరోలో ఉపసంఘాల ఏర్పాటు, పని విభజనలో భాగం మాత్రమే. ఇదేమీ కొత్తదీ కాదు, స్టాలిన్ ఆవిష్కరణా కాదు – రాడ్జిన్స్కీ

57. వొరోషిలోవ్ 'ఇంగ్లీషు ఏజెంటు' అని స్టాలిన్ అనుమానించాడు

కృశ్చేవ్:

'అతని తీవ్ర అనుమాన స్వభావం కారణంగా, వొరోషిలోవ్ ఇంగ్లీషు ఏజెంటనే అసంబద్ధమైన, హాస్యాస్పదమైన అనుమానం స్టాలిన్ కు కలిగింది (హాలులో నవ్వులు). ఇది నిజం – ఇంగ్లీషు ఏజెంటట... '

ప్రచారంలో ఉన్న నీలివార్తల గురించి కృశ్చేవ్ తన జ్ఞాపకాలలో 'మనలో కొద్దిమందికి మాత్రమే' తెలుసునని చెప్పాడు. ఈ సందర్భంలో మరే విధమైన లిఖిత పూర్వక ఆధారమూ లేదు.

ఉదాహరణకు, చాలా తప్పుడు 'జ్ఞాపకాలు'న్న మికోయాన్ జ్ఞాపకాలలో ఇది లేదు. మికోయాన్, తుఖాచ్ వస్కీ నేరం గురించి బెనెస్ తనకు (స్టాలిన్ కు) చెప్పినట్లు స్టాలిన్ తనతో (మికోయాన్ తో) చెప్పాడు అని తన జ్ఞాపకాలలో రాశాడు. ఈ సంభాషణ అసలు జరుగనే లేదు.[163] కాబట్టి మికోయన్ కు ఇది 'గుర్తున్నప్పటికీ' ఆ జ్ఞాపకాలను న్యాయంగానే ప్రశ్నించవచ్చు. నిజానికి మికోయాన్ తన జ్ఞాపకాలలో అలా రాయలేదు.

58. ఆండ్రీవ్ 59. మాలటోవ్ 60. మికోయాన్

ఆండ్రీవ్

కృశ్చేవ్:

'ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని స్టాలిన్, పాలిట్ బ్యూరో పని నుంచి మరొకరిని – ఆండ్రీ ఆండ్రియేవిచ్ ఆండ్రీయేవ్ ను – కూడా తప్పించాడు. స్టాలిన్ తన ఇష్టానుసారం చేసిన అత్యంత నిరంకుశ చర్యలలో ఇది ఒకటి.'

నిజం చెప్పాలంటే అధికారిక వ్రాతప్రతులను ప్రచురించని కారణంగా స్టాలిన్ ఏమి చెప్పాడనేది మనకు ఖచ్చితంగా తెలియదు. (మికోయాన్ చెప్పినదాని ప్రకారం, రాతప్రతులను తయారు చెయ్యలేదు). 19వ పార్టీ కాంగ్రెస్ వ్రాతప్రతులను కూడా ప్రచురించలేదు.[164] స్టాలిన్ మరణం సంభవించిన తక్షణమే ఈ రెండు సమావేశాలలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలన్నిటినీ తిరగదోడడానికీ, వాటి జ్ఞాపకాలను తుడిచి వెయ్యడానికీ, పార్టీ నాయకత్వం చెయ్యవలసినదంతా చేసింది.

అందుచేత కొత్తగా పేరు మార్చిన ప్రిసైడియంలో (ఇంతకు ముందు పాలిట్

బ్యూరో అనేవారు) ఆండ్రీవ్ ను ఏ కారణం వలన కొనసాగించ లేదో మనకు **అధికారికంగా** తెలియదు. కాని కృశ్చేవ్ నిజం చెప్పడం లేదని తెలుసుకొనడానికి మనకు ఇతర మూలాల నుండి కావలసినంత సమాచారం లభ్యమవుతోంది.

స్టాలిన్ మరణించి పదిరోజులైన తరువాత, 1953 మార్చి 15న ఆండ్రీవ్, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌లో తన స్థానాన్ని కోల్పోయాడు.[165] ఆండ్రీవ్ ను సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలో తిరిగి నియమించక పోవడం, స్టాలిన్ ఇష్టానుసారం అడ్డూ ఆపూ లేకుండా చేసిన పని అయితే, కృశ్చేవ్, మాలెంకోవ్, బెరియాలు అతన్ని సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ నుండి కూడా ఎందుకు తొలగించారు? (అతన్ని అంత ప్రాముఖ్యత లేని సుప్రీం సోవియట్ ప్రిసైడియం లో నియమించారు)

మనకు అందుబాటులో ఉన్న 1952 అక్టోబరు 16 నాటి కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ ప్రసంగ భాగం ప్రకారం, ఆండ్రీవ్ చెవిటితనం కారణంగా నూతన ప్రిసైడియం లోనికి అతన్ని తీసుకోలేదు.[166] కాన్ స్టాంటిన్ సైమనోవ్ కూడా ఈ రకంగానే చెప్పాడు.[167] ప్లీనంలో ఆండ్రీవ్ ప్రస్తావన ఉన్న భాగాలు ఇవి మాత్రమే. రెండూ కూడా అనారోగ్య కారణంగానే ఆండ్రీవ్ ను స్టాలిన్ తొలగించాడని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

అందుచేత, అధికారిక ప్రాతప్రతులు లేనప్పటికీ కృశ్చేవ్ అబద్ధమాడాడు అనడానికి ఇది మంచి ఉదాహరణ. స్టాలిన్ ఏక పక్ష నిర్ణయం కారణంగా ఆండ్రీవ్ ను పదవి నుంచి తొలగించలేదు.

మాలటోవ్, మికోయాన్

కృశ్చేవ్:

> *'19వ పార్టీ కాంగ్రెస్ తర్వాత జరిగిన కేంద్ర కమిటీ ప్లీనం మొదటి సమావేశం గురించి మాట్లాడుకుందాం. ఈ ప్లీనంలో స్టాలిన్ ప్రసంగిస్తూ మన పార్టీ పాత కార్యకర్తలు వి. యం. మాలటోవ్, అనస్తాస్ ఇవనోవిచ్ మికోయాన్ లు ఏవో ఆధారరహితమైన నేరాలు చేశారని చెప్పాడు. కామ్రేడ్ స్టాలిన్ మరి కొన్ని నెలలు అధికారంలో వుంటే కామ్రేడ్ మాలటోవ్, మికోయాన్ లు బహుశా ఈ కాంగ్రెస్ లో మాట్లాడగలిగి ఉండేవారు కాదన్న సంగతిని మనం కాదనలేం.'*

ఈ ప్లీనంలో పాల్గొని, ప్లీనం గురించి నోట్స్ రాసుకున్న కొందరి ద్వారా మనకు తెలిసిన దానినిబట్టి మాలటోవ్, మికోయాన్ లను స్టాలిన్ విమర్శించాడన్నది స్పష్టంగా తెలుస్తున్నది.

కృశ్చేవ్ నిజమే చెబుతున్నాడో లేదో తెలుసుకోవడానికి మనం ఈ దిగువ విషయాలను పరిశీలించ వలసి ఉంది.

- *మాలటోవ్, మికోయాన్ లకు వ్యతిరేకంగా స్టాలిన్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవా, కాదా;*
- *స్టాలిన్ బ్రతికి ఉంటే వారు (మాలటోవ్, మికోయాన్)లు 20వ మహాసభలో మాట్లాడి ఉండేవారు కాదా,*
- *స్టాలిన్ ప్రసంగం గురించి ఆ ప్లీనంలో పాల్గొన్న వారు చెప్పిన నాలుగు కథనాలు ఉన్నాయి. అవి: మికోయాన్ స్వయంగా చెప్పినది (Tak Bylo, Ch. 46), రచయిత కాన్ స్టాంటిన్ సైమనోవ్ చెప్పినది (Glazami cheloveka moego pokolenia), డిమిత్రీ షెపిలోవ్ చెప్పినది (Neprimknuvshii, pp. 225–8.), లియోనిడ్ నికోలయేవిచ్ ఎఫ్రిమోవ్ చెప్పినది (Soveiskaia Rossiia, january 13, 2000, p. 6). మికోయాన్ దీర్ఘకాలం కేంద్ర కమిటీలో, పాలిట్ బ్యూరోలో సభ్యుడుగా ఉన్నాడు. మిగిలిన ముగ్గురూ సరికొత్తగా కేంద్ర కమిటీలోకి తీసుకొనబడిన వారు. సైమనోవ్ 1953 మార్చి లో రాసిన చిన్న నోటు తప్ప, మిగిలినవన్నీ సంఘటన జరిగిన చాలా సంవత్సరాల తరువాత రాసినవి.*

మాలటోవ్ గురించి స్టాలిన్ విమర్శలను షెపిలోవ్ కొన్ని పేరాలలో వివరించాడు. మికోయాన్ గురించి స్టాలిన్ విమర్శలను చాలా క్లుప్తంగా చెప్పాడు. మికోయాన్ తనను తాను సమర్థించుకుంటూ, కాల్చివేయబడిన వొజ్నెజెన్స్కీ ఒక పెద్ద నేరస్తుడని చెప్పి, వోజ్నె జెన్స్కీ తో సన్నిహితంగా ఉన్నందుకు మాలటోవ్ పై దాడి చేశాడని షెపిలోవ్ చెప్పాడు. మాలటోవ్, మికోయాన్ ల పై ఆరోపణలు నిరాధారమైనవి అని షెపిలోవ్ భావించలేదు. ఈ ఆరోపణలలో ఏ రకమైన బెదిరింపును అతను చూడలేదు. ప్రిసైడియం ఏర్పరచిన కొత్త బ్యూరోలో వారిని చేర్చుకొనక పోవడానికి స్టాలిన్ చూపించిన కారణాలుగానే వాటిని అతను భావించాడు.

1953 మార్చిలో ప్లీనం గురించి తన మొదటి నోట్ లో సైమనోవ్, మాలటోవ్, మికోయాన్ ల మీద స్టాలిన్ చేసిన విమర్శల గురించి వ్యాఖ్యానించలేదు. కాని లెనిన్ ఎంత నిర్భయంగా ఉండేవాడో వారు కూడా అంత నిర్భయంగా ఉండాలని స్టాలిన్ నొక్కి చెప్పాడని రాశాడు. 1979లో సైమనోవ్ కు గుర్తున్నదల్లా మాలటోవ్ పట్ల స్టాలిన్ విమర్శలలోని తీక్షణత, మాలటోవ్, మికోయాన్ లు లొంగుబాటు తత్వం కలిగి ఉన్నారనే ఒక అస్పష్ట భావన మాత్రమే. అప్పుడు మికోయాన్ ను స్టాలిన్ విమర్శించాడని సైమనోవ్ అంగీకరించాడు కాని ఎందుకు విమర్శించాడో గుర్తుకు

తెచ్చుకోలేకపోయాడు. ఆ ఇద్దరూ స్టాలిన్ విమర్శకు జవాబు చెప్పారని అతడు చెప్పాడు. ఇలా సమాధానం చెప్పడం, స్టాలిన్ 'పూర్తిగా లొంగి ఉండాలని' డిమాండు చేసేవాడనే కృశ్చేవ్ ఆరోపణను ఖండిస్తోంది. విమర్శలకు కారణాలు ఏమైనప్పటికీ, ఈ విమర్శలు ప్రిసైడియం ఏర్పరచిన కొత్త బ్యూరోలో మాలటోవ్, మికోయాన్ లను చేర్చుకొనక పోవడాన్ని సమర్థించడానికి పనికి వచ్చాయని సైమనోవ్ భావించాడు.

కొన్ని సంవత్సరాల తరువాత రాసిన మికోయాన్ కథనం ప్రకారం కూడా, స్టాలిన్ విదేశాంగ విధానంలో బలహీనతలకు మాలటోవ్ ను, ఆంతరంగిక వ్యవహారాలలో బలహీనతలకు మాలటోవ్ నూ, తననూ (మికోయాన్ ను) విమర్శించాడని అంగీకరించాడు. మికోయాన్ కథనం ప్రకారం స్టాలిన్ తమను విమర్శించాడు, కాని తమ పట్ల గౌరవ భావంతోనే ఉన్నాడు. తనను స్టాలిన్ బెదిరించాడని మికోయాన్ ఎక్కడా ప్రస్తావించలేదు. ఎఫ్రిమోవ్ కథనం కూడా స్టాలిన్ విమర్శలను రేఖామాత్రంగా చిత్రించిందే తప్ప ఈ విమర్శలు బెదిరింపులుగా ఉన్నాయని చెప్పదు.

తన జ్ఞాపకాలలో కృశ్చేవ్, 1952 అక్టోబరు ప్లీనం గురించి కొన్ని వాక్యాలు మాత్రమే చెప్పాడు. మికోయాన్, మాలటోవ్ లకు ఏ రకమైన ప్రమాదం ఉన్నట్లు చెప్పలేదు. మికోయాన్, మాలటోవ్, వొరోషిలోవ్ లను ప్రిసైడియం కు ప్రతిపాదించడం జరిగింది. కాని 'ప్రిసైడియం బ్యూరో'కు, మికోయాన్, మాలటోవ్ లను కాక, వొరోషిలోవ్ ను ప్రతిపాదించారు.

కృశ్చేవ్ ఆరోపణలలో నిజమెంత? (స్టాలిన్) ఆరోపణలు – ఆరోపణలు అనే పదం కంటే విమర్శలు అన్న పదం ప్రయోగించడం ఉచితంగా ఉంటుంది – నిరాధారం కానట్లు కనుపిస్తుంది. అవి సరైనవి కావచ్చు, కాకపోవచ్చు. సారంలో అవి స్టాలిన్ కూ ఈ ఇరువురు పాలిట్ బ్యూరో సభ్యులకూ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నాయి.

నిజం చెప్పాలంటే 'స్టాలిన్ బ్రతికి ఉంటే, మాలటోవ్, మికోయాన్ లు 20వ మహాసభలో ప్రసంగించగలిగేవారు కాదు' అనే కృశ్చేవ్ ప్రకటనను నిరూపించడం కాని, తిరస్కరించడం కాని సాధ్యం కాదు. కాని కృశ్చేవ్ చెప్పినది 19వ కాంగ్రెస్ లో స్టాలిన్ ప్రవర్తనకు విరుద్ధంగా ఉంది. మికోయాన్, మాలటోవ్ లు ఇద్దరూ అత్యున్నత పార్టీ సంస్థ (ప్రిసైడియం బ్యూరో)లో సభ్యులు కాకపోయినా, 25 మంది సభ్యుల ప్రిసైడియంలో ఇంకా ఉన్నారు. అందుచేత తరువాతి మహాసభలో ప్రసంగించగల పరిస్థితిలో ఉండేవారు.

తన స్వంత జ్ఞాపకాలలో, మికోయాన్, మాలటోవ్ లు ఏదో రకమైన ప్రమాదంలో ఉన్నారు అనే కథనాన్ని కృశ్చేవ్ తిరిగి చెప్పలేదు.

61. ప్రిసైడియం విస్తరణ

కృశ్చేవ్:

'పాత పాలిట్ బ్యూరో సభ్యులను అంతం చెయ్యడానికి స్టాలిన్ స్పష్టంగా ఒక పధకం వేశాడు. పాలిట్ బ్యూరో సభ్యుల స్థానంలో కొత్తవారు రావాలని తరచు అనేవాడు. 19వ కాంగ్రెస్ తర్వాత కేంద్ర కమిటీ ప్రిసైడియం కు 25 మంది వ్యక్తులను ఎన్నుకోవడం గురించిన అతని ప్రతిపాదన, పాత పాలిట్ బ్యూరో సభ్యులను తొలగించడానికీ, అన్ని విధాలుగా తన్ను కీర్తించే విధంగా అనుభవంలేని వారిని చేర్చడానికీ, ఉద్దేశించబడింది. పాత పాలిట్ బ్యూరో సభ్యులను భవిష్యత్తులో నాశనం చెయ్యడానికి ఇది ఒక పధకం అని కూడా మనం భావించవచ్చు. సిగ్గులేని స్టాలిన్ చర్యలను కప్పి పుచ్చడానికి ఇది ఒక ముసుగు. ఈ చర్యలనే మనం ఇప్పుడు పరిశీలిస్తున్నాం.'

ఇక్కడ కూడా కృశ్చేవ్ అబద్ధమాడాడు. వాస్తవానికి అతని ఆరోపణకు కొద్దిపాటి ఆధారం కూడా లేదు. మనకు లభ్యమవుతున్న ప్లీనం వివరాలు ఈ ఆరోపణకు ఎటువంటి మద్దతు ఇవ్వవు. 1952 అక్టోబరు కేంద్ర కమిటీ ప్లీనం గురించి ఎఫ్రిమోవ్ నోట్ ప్రకారం, పాత పాలిట్ బ్యూరో పరిమితులను అధిగమించి ప్రిసైడియంను విస్తరించాలనే తన ప్రతిపాదన గురించి స్టాలిన్ కు చాలా స్పష్టమైన అవగాహన ఉంది. ఎఫ్రిమోవ్ అప్పుడు తొలిసారి ప్లీనంలో పాల్గొంటున్న యువకుడు. నాయకత్వంలో యువరక్తాన్ని తీసుకు రావాల్సిన అవసరం గురించి స్టాలిన్ నొక్కి చెప్పడం అతన్ని ఆకర్షించి ఉంటుంది. ఎందుకంటే అతని నోట్స్ లో గణనీయమైన భాగాన్ని స్టాలిన్ వివరణ ఆక్రమించింది.

♦

అధ్యాయం 10

అసత్యాల వర్గీకరణ.

కృశ్చేవ్ అసత్యాల వర్గీకరణ

కృశ్చేవ్ నిర్దిష్ట వక్రీకరణ పద్ధతులను చర్చించడానికి ముందు, మనకు అందుబాటులో ఉన్న పాఠాంతర ప్రచురణ కూడా వక్రీకరించబడినదేనని మనం అర్థం చేసుకోవాలి.

> *ఇంతకుముందు ఇజ్వెస్తియా TsK KPSS లో ప్రచురించబడిన కృశ్చేవ్ నివేదిక పాఠం, 1956 మార్చ్ 1న కృశ్చేవ్ సి.పి.యస్.యు కేంద్ర కమిటీకి సమర్పించిన పాఠం మీద ఆధారపడినది. పరిష్కరించిన తర్వాత 1956 మార్చి 7న కేంద్ర కమిటీ ప్రిసైడియం ఈ పాఠాన్ని స్థానిక శాఖలకు పంపడానికి ఆమోదించింది.* ***ఈ పాఠమూ, కాంగ్రెస్ లో సభా వేదికనుండి కృశ్చేవ్ చేసిన ప్రసంగ పాఠమూ ఒకటి కాదు.*** *ఉదాహరణకు, ఆ సమావేశంలో పాల్గొన్న వారందరూ చెప్పినదానిని బట్టి, ఆ నివేదికను చదువుతున్నప్పుడు సభా మందిరంలో పూర్తి నిశ్శబ్దం అలుముకొంది. కాని దీనిని ఇజ్వేస్తియా TsK KPSS లో ప్రచురించినప్పుడు శ్రోతల స్పందనలను – 'హాలులో కలకలం', 'హాలులో ఆగ్రహం', 'ప్రశంస' మొదలైన స్పందనలను చేర్చారు. ఇది రహస్య సమావేశంలో నెలకొన్న అసలు వాతావరణాన్ని ప్రతిబింబించలేదు.*
>
> - V.IU. Afiani, Z.K. Vodop 'ianova', "Arkheograficheskoe predislovie" ('Archeographical preface') 'in Aimermakher, K, et al., Doklad NS. Khrushcheva o Kul' te Lichnosti Stalina na XX S' ezde KPSS. Dokumenty. Moscow: ROSSPEN, 2002, p. 44. (వక్కాణింపు గ్రోవర్ ఫర్ ది.)

ఈ 'సభాసదుల స్పందనలనే' ఆంగ్ల అనువాదంలోకి చొప్పించారు. అందుచేత విషయమే కాక, దానిని సమర్పించిన తీరు కూడా వక్రీకరించబడిన ఒక పాఠాన్ని మనం పరిశీలిస్తున్నాం. గత అధ్యాయాలలో ఇవ్వబడిన కృశ్చేవ్ ప్రసంగం నుంచి ఉటంకింపులలో 'సభాసదుల ప్రతిస్పందనలు' లో చాలావాటిని, ఈ పాఠంలోని ఉద్దేశపూర్వక వక్రీకరణలను నిరంతరం గుర్తుచేసేందుకు అలాగే ఉంచాం.[168]

కృశ్చేవ్ రహస్య ప్రసంగం అని చెప్పబడుతున్నదానిలో కృశ్చేవ్ 61 'వెల్లడింపులు', లేదా స్టాలిన్, బెరియాలకు వ్యతిరేకంగా ఇంతవరకూ తెలియని, అవమానకరమైన ఆరోపణలను, చేశాడనే నిర్ణయానికి నేను వచ్చాను. ఈ వెల్లడింపులు కృశ్చేవ్ ప్రసంగ సారం. ఈ వెల్లడింపులు బహిరంగమైనప్పుడు ప్రపంచాన్ని కుదిపి వేశాయి.

కృశ్చేవ్ చేసిన ప్రతీ ప్రకటనా అబద్ధమని చెప్పడం అసంగతమవుతుంది. కృశ్చేవ్ వెల్లడింపులలో నిజమైన దానికి ఒక నాటకీయ ఉదాహరణ ఈ దిగువన ఇవ్వబడింది:

> *'17వ మహాసభ సమయానికి ఉన్న 139 మంది కేంద్ర కమిటీ సభ్యులూ, క్యాండిడేట్ సభ్యులలో 98మందిని,[169] అంటే 70 శాతం మందిని, అరెస్టు చేసి కాల్చివేశారు (ముఖ్యంగా 1937 – 1938 లలో) (సభలో ఆగ్రహం). 17వ మహాభకు ఎన్నికైన ప్రతినిధుల పొందిక ఏమిటి? 17వ మహా సభకు హాజరైన ఓటుహక్కుగల ప్రతినిధులలో 80శాతం మంది విప్లవానికి ముందు, పార్టీ రహస్యంగా పని చేస్తున్నప్పుడూ, అంతర్యుద్ధ కాలంలోనూ పార్టీలో చేరిన వారు, అంటే 1921కి ముందు పార్టీలో చేరినవారు. మహాసభకు హాజరైన ప్రతినిధులలో అత్యధికులు కార్మికవర్గానికి చెందిన వారు. (ఓటు హక్కు ఉన్న సభ్యులలో 60 శాతం మంది)'*

కృశ్చేవ్ తన ప్రసంగంలో 'స్టాలిన్, బెరియా' లకు వ్యతిరేకంగా వెల్లడించిన లేదా చేసిన ప్రతీ ఆరోపణా అబద్ధమని చెప్పినప్పుడు, నేను పై ప్రకటనను చేర్చడం లేదు. ఎందుకంటే స్టాలినే వారందరినీ చంపించాడని ఆరోపణ చెయ్యకుండా ఈ సందర్భంలో కృశ్చేవ్ జాగ్రత్త పడ్డాడు[170], అతను ఈ ఆరోపణను స్పష్టంగా చేసి ఉంటే, అది నిరూపించగలిగిన అబద్ధమై, కృశ్చేవ్ ప్రసంగంలోని ఇతర తప్పుడు ఆరోపణల జాబితాలో చేరేది.[171]

1930వ దశాబ్దపు చివరలో కాల్చి వేయబడిన చాలామంది ప్రముఖ కేంద్ర కమిటీ సభ్యుల పేర్లను కృశ్చేవ్ ప్రస్తావించాడు. 1934లో కేంద్రకమిటీలో ఎంతో

ప్రముఖుడైన పూర్తి సభ్యుడు నికోలాయ్ యఝోవ్ విషయంలో, అతను కూడా కాల్చివేయబడ్డాడని కృశ్చేవ్ చెప్పలేదు. కృశ్చేవ్ తన ప్రసంగంలో స్పష్టంగా ప్రస్తావించిన కేంద్రకమిటీ సభ్యులందరి విషయంలో సాక్ష్యాధారాలను మనం పరిశీలిద్దాం.

కొత్త వరవడిని ప్రవేశపెట్టడంలో ఎదురయ్యే సమస్యలు

ఒక పరిశోధకునికి సాధారణంగా ఎదురయ్యే సమస్య ఏమిటంటే అతను తన సూత్రీకరణను నిరూపించడానికి అవసరమైన సాక్ష్యాన్ని సమకూర్చుకోవాలి, తన సూత్రీకరణ నిరూపించబడేలా ఈ సాక్ష్యాన్ని తార్కికంగా ఏర్పాటు చెయ్యాలి. కాని ఈ పుస్తకం రాసేటప్పుడు నేను మరో సమస్య, మరింత పెద్ద మొండి సమస్య, ఎదురవుతోందని గుర్తించాను.

కృశ్చేవ్ రహస్య ప్రసంగం కేవలం నిజమని లేదా అబద్ధమని నిరూపించగల ప్రకటనల పరంపర కాదు. అది వెంటనే సోవియట్ చరిత్రలో మొత్తంగా ఒక నూతన వరవడికి పునాది పత్రమయింది. ఈ నూతన వరవడి పూర్తిగా కొత్తది కాదు. ఇంతకు ముందు ట్రాట్స్కీవాదులూ, మెన్షివిక్కులూ, సోవియట్ ప్రవాసులూ సోవియట్ వాస్తవికతపై ఇచ్చిన వ్యాఖ్యానాల మీద ఆధారపడినది. నూతన వరవడి పాక్షికంగా ఈ వ్యాఖ్యానాలను ధృవపరిచింది.

ప్రపంచవ్యాపితంగా కమ్యూనిష్టు ఉద్యమం వేగంగా దీనిని స్వీకరించడంతోనూ, ప్రసంగం వెంటనే ఇంతకు ముందు స్టాలిన్ హయాంలో దేశద్రోహ చర్యలకు శిక్షలకు గురైన వారందరికీ పునరావాసం కల్పించడంతోనూ, ఇంతకు ముందు ఏ వరవడికీ లేని విస్తృత ఆమోదాన్ని కృశ్చేవ్ వరవడి పొందగలిగింది. ఇది ప్రబలమైన వరవడి అయింది.

ఆ కారణంగా కృశ్చేవ్ ప్రసంగ ప్రామాణికతను ఎదుర్కోవడమంటే, స్టాలిన్ వ్యతిరేక వరవడి అని నేనంటున్న ఈ నూతన వరవడి పునాదులను ఎదుర్కోవడం అవుతుంది. నేను చెబుతున్నదేమిటో వివరించడానికి రెండు ఉదాహరణలు ఇస్తాను:

- *నేను కృశ్చేవ్ రహస్య ప్రసంగం మీద నా పరిశోధన ఫలితాల్లో కొన్నింటిని ఒక సంక్షిప్త ప్రసంగంగా ఒక మార్క్సిష్టు విద్యావంతుల సమూహ వార్షిక సమావేశంలో ఇచ్చాను. ప్రశ్నోత్తరాల సమయంలో 'నువ్వు స్టాలిన్ కు పునరావాసం కల్పిస్తున్నావు' అని సుదీర్ఘకాలంగా మార్క్సిస్ట్ గా ఉన్న ఒక వ్యక్తి నిందాస్వరంతో అన్నాడు.*
- *మరో ప్రశ్న: 'ట్రాట్స్కీ సంగతి ఏమిటి': కృశ్చేవ్ తన ప్రసంగంలో ట్రాట్స్కీ గురించి ప్రస్తావించలేదు.*

- *నా సహచరుడు ఒకరు కృశ్చేవ్ ప్రసంగంపై నా పరిశోధన ప్రాజెక్ట్ గురించి ఒక ప్రముఖ మార్క్సిష్టు పత్రిక సంపాదకుని వద్ద ప్రస్తావించినప్పుడు, అతను ఎగతాళిగా 'గులాగ్ లు అనేవి లేవని అతనంటున్నాడా?' అన్నాడు. (కృశ్చేవ్ తన ప్రసంగంలో గులాగ్ గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు).*
- *సానుభూతి గల ఒక పాఠకుడు ఇంతకు ముందటి చిత్తుప్రతిని చదివినప్పుడు, దీని బదులు 1930లలో జరిగిన అణచివేతల చరిత్ర గురించి వ్రాయమని నాకు సలహా ఇచ్చాడు.*
- *మొదట్లో ఈ విధమైన వ్యాఖ్యలను నేను అర్థం చేసుకొనలేక పోయాను. ఈ స్పందనలు నా ప్రసంగానికి వ్యతిరేకంగా కాక నా ప్రసంగం సూచిస్తున్న దానికి వ్యతిరేకంగా వచ్చినవని గ్రహించాను. సోవియట్ చరిత్రలో 'స్టాలిన్ వ్యతిరేక వరవడికి' కృశ్చేవ్ ప్రసంగం పునాది పత్రం మాత్రమే కాదు. ఒక భాగం మొత్తాన్ని సూచించినట్లు కృశ్చేవ్ ప్రసంగం ఆ వరవడికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో చేసిన ప్రకటనలు అబద్ధాలని నిరూపించడానికి నేను ప్రయత్నించినప్పుడు, కృశ్చేవ్ ఎన్నడూ ప్రస్తావించని ఈ వరవడి లోని అన్ని భాగాలూ కూడా అసత్యాలని నేను అంటున్నట్లు భావించడం జరుగుతోంది.*

దేనినైనా నిరూపించడానికి ఒక సిద్ధాంత పత్రాన్నో లేదా పుస్తకాన్నో రాసినప్పుడు దానిని అది నిరూపిస్తుందని ఆశించడం సహేతుకమే. ఒక అంశంపై రాసిన సిద్ధాంత పత్రమో లేదా పుస్తకమో ఒక చారిత్రిక వరవడిని మొత్తంగా త్రోసిపుచ్చాలనీ, ఈ క్రమంలో నిర్వచించబడని, వాస్తవానికి ఈ పత్రంలో భాగాలుకాని అసంఖ్యాకమైన అంశాలను, ఖండించాలనీ, ఆశించడం అహేతుకం.

అందుచేత ఇప్పటి ఈ పుస్తకం ఒక వింతైన స్థితిని ఎదుర్కొంటున్నది. కృశ్చేవ్ రహస్య ప్రసంగం, స్టాలిన్ వ్యతిరేక వరవడికి ఏ మేరకు ప్రాతినిధ్యం వహిస్తున్నదంటే, ఆ ప్రసంగం గురించి ఏ ప్రస్తావన అయినా మొత్తం వరవడిని గురించిన దానిలా అగుపిస్తుంది. కొన్నిసార్లు ప్రతిస్పందన కోపానికి దారితీస్తుంది. స్టాలిన్ వ్యతిరేక వరవడిలో కొంత భాగాన్ని మాత్రమే నేను నిరాకరిస్తున్నప్పుడు, స్టాలిన్ వ్యతిరేక వరవడి మొత్తాన్ని నిరాకరిస్తున్నట్లు ఇందులో ఎలా చొప్పించగలను? కాని ఇతరులకు ఈ పుస్తకం నిరాశను మిగులుస్తుంది. కృశ్చేవ్ తన రహస్య ఉపన్యాసంలో ప్రస్తావించని, గులగ్ (నిర్బంధ శ్రమ శిబిరం – అను), లేదా ట్రాట్స్కీ, లేదా బుఖారిన్, లేదా కామిన్ ఊచకోతల, లేదా కృశ్చేవ్ ప్రస్తావించని మరికొన్ని విషయాల గురించి ఇది మాట్లాడదు.

"స్టాలిన్ వ్యతిరేక" వరవడికి కృశ్చేవ్ రహస్య ప్రసంగం ఒక పునాది పత్రమని

నేనంగీకరిస్తాను. అంతేకాక కృశ్చేవ్ రహస్య ప్రసంగం మొదటి నుండి చివరివరకు కల్పన అయిన కారణంగా మరింత పరిశోధన చెయ్యవలసిన చిక్కుముడులు ఎన్నో దానిలో ఉన్నాయి. "స్టాలిన్ చేసిన నేరాలను" బహిర్గతం చెయ్యడం అనే లక్ష్యంతో మొదట్లోనే జరిగిన ఈ వక్రీకరణ స్థాయిని గమనిస్తే ఈ కథ ఇంతటితో ముగిసిపోయే అవకాశం లేదు. కృశ్చేవ్ వెల్లడించిన విషయాలలో మరికొన్ని అయినా అసత్యాలని నిరూపించబడే అవకాశం ఉన్నదని అనుమానించడానికి ఆస్కారం ఉన్నది.

"స్టాలిన్ వ్యతిరేక" వరవడి రంగస్థలంపై బాగానే రక్తికడుతున్నది. ఉదాహరణకు రాయ్ మెద్వెదేవ్ రచన "చరిత్రను నిర్ధారించ నివ్వండి" (1971), [*Let History Judge*(1971)] రాబర్ట్ కాంక్వెస్ట్ రచన "భయానక భీభత్సం – 1930ల స్టాలిన్ ప్రక్షాళన" (1968)[*The Great Terror, Stalin's Purge of the Thirties* (1968)] – రెండు రచనలూ కృశ్చేవ్ యుగ వెల్లడింపుల ప్రధాన సంశ్లేషణలు, ప్రజాదరణ పొందిన స్టాలిన్ వ్యతిరేక వరవడిని ప్రచారం చేసిన రచనలు. సోవియట్ పత్రికల నుండీ, పునరావాస ప్రకటనలనుండీ, ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులనుండీ ఆ రచయితలు సేకరించిన సమాచార సంక్షిప్తీకరణే ఆ రచనలు. (అలెగ్జాండర్ సోల్జెనేత్సిన్ కథనం కోసం వివరణ 172 లో చూడండి)[172]. మెద్వెదేవ్, కాంక్వెస్ట్ లు ఇరువురూ కృశ్చేవ్ రహస్య ఉపన్యాసంతో సహా ఈ వెల్లడింపులను స్వీకరించారు. వాటి ముఖవిలువను మించి చాలా ముందుకు వెళ్లి వాటినే నిజాలుగా స్వీకరించారు. కృశ్చేవ్ ప్రసంగం అసత్యమని నిరూపిస్తే ఈ ఇతర విషయాల పరిస్థితి ఏమిటి?

కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో చేసిన ఆరోపణలు నిజమా, కాదా అని పరిశీలించడానికి నేను చేసిన ప్రయత్నం, ఆ పరిశీలన ఫలితంగా దాదాపు ఆ ఆరోపణలు అన్నీ అబద్ధాలేనని నేను చేసిన నిర్ణయాలూ, స్టాలిన్ వ్యతిరేక వరవడిని నిర్మూలించడానికి నేను ప్రత్యక్షంగా చేసిన ప్రయత్నం అవదు. కాని ఈ వరవడి ఆధారపడిన ప్రధాన స్తంభాలలో కనీసం ఒకదాన్ని తొలగిస్తుంది. కృశ్చేవ్ ప్రసంగం జాగ్రత్తగా, వివరంగా తయారు చెయ్యబడిన ఒక సుదీర్ఘ అబద్ధం తప్ప మరేమీ కాదని నమ్మకం కలిగిన తర్వాత, స్టాలిన్ యుగం నాటి సోవియట్ చరిత్రను గతంలో లాగా ఎవ్వరూ చూడలేరు.

వాస్తవాలను వాస్తవికత స్థాయి మీద ఆధారపడి అంచనా వెయ్యాలి. మనవద్ద ఉన్న సాక్ష్యం మీద ఆధారపడి, అటువంటి వ్యాఖ్యానాలు వాస్తవానికి ఎంత దగ్గరగా ఉన్నవా అని ఆలోచించాలి. ఒక, లేక అనేక, వ్యాఖ్యానాలను ఖండించడం ద్వారా ఏ వరవడిని ఖండించలేం.

నేను ప్రస్తావించిన నా సహచరులూ, విమర్శకులూ, అసంఖ్యాకమైన ఇతరులూ, నా మరొక సహచరుడు చెప్పినట్లు, "ఒక నిర్హేతుక కథనం లో చిక్కుకున్న సహేతుకమైన ప్రజలు". ఆ నిర్హేతుక కథనం కృశ్చేవిజం ముసుగులో ఉన్న స్టాలిన్ వ్యక్తిపూజ.

వ్యక్తిపూజను విమర్శిస్తున్నాననీ, ఆ దెయ్యాన్ని వదిలిస్తున్నానీ కృశ్చేవ్ చెప్పినప్పటికీ, అతను వాస్తవంలో చేసినదేమిటంటే, తలక్రిందుల రూపంలో దానిని బలోపేతం చెయ్యడం. వ్యక్తిపూజలో "అన్నీ తెలిసిన, అంతా మంచే చేసిన స్టాలిన్" స్థానంలో "అంతే శక్తిమంతుడు, కాని కపటి అయిన స్టాలిన్" ను ఉంచే ప్రయత్నం చేశాడు. ఈ విషయంలో కృశ్చేవ్ ట్రాట్స్కీని పోలి ఉన్నాడు. ట్రాట్స్కీ కూడా తన బద్ధవిరోధి అయిన స్టాలిన్ యొక్క వ్యక్తిగత లోపాలు అని తాను భావించిన వాటి మీద దృష్టి కేంద్రీకరించాడు. స్టాలిన్ నాయకత్వంలోకి ఎదగడానికీ, విధానాలకూ, వ్యతిరేకతకూ, అణచివేతలకూ – అన్నింటికీ స్టాలిన్ జిత్తులమారితనం, క్రూరత్వం, నైతిక విలువల లేమి కారణమని చెప్పాడు.

ప్రచార మాధ్యమం గురించి నోమ్ ఛోమ్స్కీ విమర్శను రేఖామాత్రంగా వివరిస్తూ మార్క్ గ్రిమ్స్లే ఈ విధంగా రాశాడు:

> *"ప్రపంచం అంగీకరించిన దృక్పథంలో ఇమిడిపోయే ప్రకటనకు వివరణ అవసరం లేదు. అందుచేత కొద్ది మాటలలోనే దాన్ని వివరించవచ్చు. ప్రపంచం అంగీకరిస్తున్న దృక్పథాన్ని ప్రశ్నించే ప్రకటనను ఒప్పించడానికి చాలా ఎక్కువగానే వివరించాల్సిన అవసరం ఉంది."*[173]

విస్తృత ప్రజామోదం పొందిన ఒక వరవడిని ప్రశ్నించే ఏ పరిశోధనకైనా కూడా ఇది వర్తిస్తుంది.

అటువంటి పరిస్థితులలో, "సమానత్వం అంటే అసమానత్వమే". ఒక పేజి తప్పుడు ప్రచారం చెయ్యడానికి అవసరమైన సమయం, శ్రమ కన్నా దానిని ఖండించడానికి చాల ఎక్కువ సమయం, శ్రమ అవసరమవుతాయి. ఉనికిలో ఉన్న వరవడిలో ఇమిడిపోయే పరిశోధన చేసే పరిశోధకునికి ఒకటే కర్తవ్యం ఉండగా, ఆ 'వరవడిని' ప్రశ్నించే ఏ పరిశోధకునికైనా రెండు కర్తవ్యాలుంటాయి. మొదటి పరిశోధకుడు, అప్పటికే ఆమోదం పొందిన పద్ధతిని అనుసరించడానికి జాగ్రత్తలు తీసుకోవడం మాత్రమే చెయ్యాలి. అతని పరిశోధన ప్రపంచం అంగీకరిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే, తన పాఠకులు అప్పటికే నిజమని నమ్ముతున్నదానినే అతను చెబుతున్నాడు. అందరూ అంగీకరించిన, అంగీకరించడానికి ఇష్టపడే, చరిత్ర నమూనాలో అతను ఖాళీలను మాత్రమే నింపుతున్నాడు.

కానీ ప్రబలంగా ఉన్న వరవడిని సవాలు చేసే పరిశోధకుడు చెయ్యవలసిన పని చాలా ఉన్నది. అతని పరిశోధన, పరిశోధకులు అనుసరించాల్సిన పద్ధతులను – సాక్ష్యాధారాల వినియోగం, తర్కం మొదలైనవి – అనుసరించడం మాత్రమే కాదు, ఇంతవరకూ గతాన్ని గురించి వారి అవగాహనకు ఆకృతిని కలిగించిన చారిత్రక కారణాల మొత్తం నమూనాను ప్రశ్నించే విధంగా, అతను తన పాఠకులను ఒప్పించవలసి ఉంటుంది. వారు అంగీకరించిన చరిత్ర నమూనా మొత్తంగానే తప్పయ్యే ఆవకాశం ఉన్నదేమో తీవ్రంగా పరిశీలించమని అతను వారికి ఒక సవాలు విసురుతాడు. ఈ సవాలును చాలామంది త్రోసి పుచ్చుతారు. మరికొంతమంది చాలా దారుణంగా ఉందని ఖండిస్తారు.

అందుచేత చాలా స్పష్టంగా ఉండవలసిన, కాని స్పష్టంగా లేని, విషయాన్ని నేను పునరుద్ఘాటించవలసి ఉంటుంది. ఈ పుస్తకం యొక్క విషయం, ప్రచురణ రూపంలో ఉన్న 1956 ఫిబ్రవరి 25న కృశ్చేవ్ చేసిన రహస్య ప్రసంగం. ఆశ్చర్యకరమైన, కనీసం నాకు దిగ్భ్రాంతి కలిగించిన, నా పరిశోధన ఫలితం ఇది: ఈ ప్రసంగం దాదాపు అంతా వక్రీకరణలతో కూడి ఉంది. ఆ పరిశోధనా ఫలితాన్ని అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలతో నిరూపించడమే ప్రస్తుత పుస్తక లక్ష్యం. ఈ సాక్ష్యాధారాలలో చాలామటుకు సోవియట్ ఆర్కైవ్స్ నుండి గ్రహించినవే.

కృశ్చేవ్ చెప్పిన దానిలో కనీసం కొన్ని అయినా అసత్యాలున్నాయనీ, గట్టిగా పరిశోధిస్తే కనీసం మరికొన్ని ప్రకటనలు అసత్యమని రుజువవుతాయనే అనుమానంతో నేను ఈ పుస్తకం రాయడం ప్రారంభించాను. కృశ్చేవ్ వెల్లడింపులలో ప్రతీ ఒక్కటీ అసత్యమని గ్రహించి నేను ఆశ్చర్యపోయాను. దిగ్భ్రాంతికి గురయ్యాననడం అశయోక్తి కాదు.

విడి భాగాల (parts) కన్నా మొత్తం (whole) ఎక్కువేనని నేను గుర్తిస్తున్నాను. నేను కృశ్చేవ్ వెల్లడింపులలో సగమో, మూడొంతులో అబద్ధాలని చెబితే కలిగే సందేహం కన్నా కృశ్చేవ్ వెల్లడింపులన్నీ అసత్యాలని చెప్పడం మరింత ఎక్కువ సందేహాన్ని కలిగిస్తుందని కూడా గుర్తిస్తున్నాను. కృశ్చేవ్ ఏదో విధంగా తన మానవత్వాన్ని నిలుపుకున్నాడనీ, అతని ప్రసంగం ఒక మహత్తర చర్య అనీ టాబ్మాన్ అన్నాడు. ప్రస్తుతమున్న వరవడిలో ఈ ఆలోచనా ధోరణి ఒక ముఖ్యమైన భాగమైంది. ఇటువంటి స్టాలిన్ వ్యతిరేక వరవడిలో కృశ్చేవ్ అన్ని విషయాలలోనూ అసత్యమాడాడు అన్నది ఇమడదు.

ఒక అబద్ధాన్ని బయట పెట్టడమూ, నిజాన్ని నిరూపించడమూ ఒకటి కాదు

కృశ్చేవ్ చేసిన ఉద్దేశపూర్వక వక్రీకరణల విశ్లేషణ, పరస్పర సంబంధం గల, కాని భిన్నంగా ఉన్న, రెండు కర్తవ్యాలను సూచిస్తోంది. కృశ్చేవ్ నిజం చెప్పడం లేదని చూపడం చాలా తేలికైన పని, ఈ పుస్తకం లోని అంశం ఇదే.

ఆసక్తిగల విద్యార్థి సహజంగానే కృశ్చేవ్ అబద్ధమాడాడనే వాస్తవాన్నే కాకుండా ఇంకా చాలా తెలుసుకోవాలనుకుంటాడు. వాస్తవమని కృశ్చేవ్ చెబుతున్నది అబద్ధమని ఒక మారు నమ్మాక, నిజంగా ఏం జరిగింది అనేది తెలుసుకోవాలనుకుంటాడు.

కానీ ప్రస్తుత అధ్యయనం ఆ ఉత్సుకతను సంత ృప్తిపరచలేదు. ప్రతి కేసు విషయంలోనూ ఒక ప్రత్యేక పరిశోధన అవసరమవుతుంది – 61 వక్రీకరణలకూ 61 అధ్యయనాలు అవసరమవుతాయి. విషయాన్ని నిర్ధారించడానికి మన వద్ద తగినన్ని సాక్ష్యాధారాలు లేనందున కొన్ని అధ్యయనాలు చిన్నవిగా ఉంటాయి.

మనం సేకరించి పరిశీలించాల్సిన సమాచారం చాలా ఎక్కువగా, తరచు పరస్పర విరుద్ధంగా ఉన్నందున, ఇతర అధ్యయనాలు సుదీర్ఘంగా ఉంటాయి. కొన్ని, బహుశా చాలా, అసంపూర్తిగా ఉండిపోతాయి. ఎందుకంటే మనం ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రావడానికి తగినంత సాక్ష్యం అందుబాటులో లేదు. ఏమైనప్పటికీ, ప్రస్తుతం మనకు లభ్యమవుతున్న సాక్ష్యాధారాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వాస్తవంగా ఏం జరిగింది అని తెలుసుకోవడానికి కృశ్చేవ్ చేసిన వక్రీకరణలలో ప్రతి దానినీ లోతుగా అధ్యయనం చెయ్యడం ఈ పుస్తక పరిధి లోకి రాదు.

స్టాలిన్‌ను ఒక సామూహిక హంతకునిగా చిత్రించడం కృశ్చేవ్ కాలంలో ప్రారంభమైంది.[174] అటువంటి ఆరోపణలు మొదటగా కృశ్చేవ్ రహస్య ప్రసంగంలో ఉన్నాయి. ఈ ఆరోపణలు ఈ కట్టుకథకు పునాది అయ్యాయి. ఈ కట్టుకథనే మనం ఇక్కడ పరిశీలిస్తున్నాం. కృశ్చేవ్ వెల్లడించిన విషయాలన్నింటిలోనూ తీవ్రమైన ముద్ర వేసిన ఆరోపణలు, 'స్టాలిన్ చాలామంది ప్రముఖ బోల్షివిక్కులను ఉద్దేశపూర్వకంగా హత్య చెయ్యడాన్ని ప్రారంభించాడు లేదా ఆమోదించాడు' అనే ఆరోపణలు.

రహస్య ప్రసంగం తర్వాత స్టాలిన్ చేశాడని ఆరోపించే నేరాల పరిమాణం పెరుగుతూ పోయింది. ఎంతో కాలం గడవక ముందే, తప్పుడు ఆరోపణల అధారంగా ప్రముఖ సైనికాధికారుల కాల్చివేతకు స్టాలిన్ ను నిందించడం ప్రారంభమైంది. కృశ్చేవ్ అధికారంలో ఉండగా పాక్షిక అధికార రచయితలూ, కిరాయి రాతగాళ్ళూ, అన్యాయంగా శిక్షలకు గురయిన బాధితుల జాబితాలను అలుపూసొలుపూ లేకుండా పెంచుతూ పోయారు. ఈ జాబితాలలో చాలామందిని నిరపరాధులుగా ప్రకటించి పునరావాసం కల్పించారు.

1964 అక్టోబరులో కృశ్చేవ్ ను అధికారం నుండి తొలగించడం జరిగింది. ఆ సమయానికి అమాయక బాధితుల సామూహిక హంతకుడిగా స్టాలిన్ పై ముద్ర స్థిరపడిపోయింది. 1960ల చివరలోనూ, 1970ల ఆరంభంలోనూ స్టాలిన్ చేశాడని చెప్పబడే నేరాల వివరణాత్మక వర్ణనలతో, సోవియట్ అసమ్మతివాది రాయ్ మెద్వెదేవ్, బ్రిటిష్ సోవియట్ వ్యవహారాల నిపుణుడు రాబర్ట్ కాంక్వెస్ట్ ల భారీ రచనలు పాశ్చాత్య దేశాలలో ప్రచురించబడినాయి. క శ్చేవ్ ఆధ్వర్యంలో ప్రచురించబడిన సమాచారం మీద వారు ఎక్కువగా ఆధారపడ్డారు. గోర్బచేవ్, ఎల్సిన్ ల హయాంలో భయంతో వణికించే, రక్తం గడ్డ కట్టించే మరిన్ని 'చరిత్రలు' ప్రచురించబడ్డాయి.

ఈ కారణం చేత రహస్య నివేదికలో కృశ్చేవ్ చెప్పిన మరిన్ని అబద్ధాలను గుర్తించడం కన్నా 'సామూహిక అణచివేతలపై' ఏమి చెప్పాడనే దాని గురించి జాగ్రత్తగా పరిశోధిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అటువంటి పరిశోధన వలన స్టాలిన్ ను ఒక 'సామూహిక హంతకుడిగా' చిత్రించిన కట్టుకథ మూలాలను గుర్తించడం సాధ్యమవుతుంది. అసలు ఈ కట్టుకథ సృష్టించడానికి వెనుకనున్న మూల కారణాలలో కొన్నింటినైనా వెల్లడించడం ప్రారంభమవుతుంది.

చారిత్రక సాక్ష్యం – న్యాయపరమైన సాక్ష్యం

న్యాయ విచారణలో ఏది సాక్ష్యంగా పరిగణించబడుతుంది, చరిత్రలో ఏది సాక్ష్యంగా పరిగణించబడుతుంది అనే విషయంలో చరిత్రకూ, న్యాయ ప్రక్రియకూ మధ్య గుణాత్మక వ్యత్యాసం ఉన్నది.

(చనిపోయిన) ప్రతివాదుల దర్యాప్తులో లేదా విచారణలో కొన్ని చట్టపరమైన ప్రక్రియలు లేదా ఇతర ప్రక్రియలు అనుసరించారా లేదా అని నిర్ణయించడం మీద సాధారణంగా పునరావాస నివేదికలు ఆధారపడ్డాయి. ఈ ప్రక్రియలలో ఉల్లంఘనలు జరిగాయని, చనిపోయిన ప్రతివాదులకు శిక్ష విధించి ఉండవలసింది కాదని ఉద్ఘాటించి ఆ శిక్షలను రద్దు చేశారు. కొన్ని సందర్భాలలో ఈ ప్రక్రియల ఉల్లంఘన జరిగినదానికి ఆధారాలను చూపారు, కొన్ని సందర్భాలలో కేవలం ఉల్లంఘనలు జరిగాయని మాత్రమే పేర్కొన్నారు.

ఒక ముద్దాయికి విధించిన శిక్షను రద్దు చేసినందున, అతనిపై తిరిగి విచారణ జరగనందున, అతన్ని 'నిర్దోషిగా' గుర్తించాలి, అందుచేత చనిపోయిన ముద్దాయి 'నిర్దోషి' కనుక పునరావాసం కల్పించాలి! ఒక చరిత్రకారుని దృష్టిలో ఇదంతా తప్పు.

ఒక న్యాయస్థానం ఖైదీల హక్కులను పరిశీలించాలి, వాటిలో కొన్ని చట్టపరమైన ప్రక్రియకు సంబంధించినవి. ఉదాహరణకు, ఒక ముద్దాయి తాను నేరం చేశానని

ఒప్పుకుంటాడు, కాని అతను నేరం చేశాడనడానికి ఏ ఇతర ఆధారాలూ లేవు, లేదా నేరం జరిగిందని నిరూపించే ఏ ఇతర ఆధారాలూ లేవు. అటువంటప్పుడు సాధారణంగా అతనిని శిక్షించడానికి అతని నేరాంగీకారం సరిపోదు. నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత ప్రభుత్వ న్యాయవాదిపై ఉంది. తాను నిర్దోషినని ముద్దాయి నిరూపించుకోగలిగితే నిరూపించుకోవచ్చు, కాని అతను తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొననవసరం లేదు.

చిత్రహింస ద్వారా సంపాదించిన సాక్ష్యం చెల్లదు. నిందితుని హక్కులను కాపాడవలసి ఉండడం అందుకు ఒక కారణం. ఒక వేళ హింసాప్రయోగం ద్వారా సాక్ష్యాలను సేకరించడానికి పోలీసులను అనుమతిస్తే, వారు వాస్తవంగా దర్యాప్తు చెయ్యకపోవచ్చు. ఆ కారణంగా చాలామందికి శిక్షలు వేయించినప్పటికీ, ఏ కేసునూ సక్రమంగా పరిష్కరించరు.

కాని చరిత్ర అంటే ముద్దాయికి వివిధ హక్కులు ఉన్న 'విచారణ' కాదు. మృతులకు పరిరక్షించవలసిన హక్కులేమీ ఉండవు. అదే విధంగా, ముద్దాయిలకు న్యాయమైన విచారణ జరిగిందా లేదా అన్న విషయంలో మనకు ఆసక్తిలేదు. (అయితే ఇది నిర్వచించబడింది). మన ఆసక్తి అంతా వారు నేరస్తులా, కాదా అనే దాని మీదే.

ముద్దాయిలకు న్యాయమైన విచారణ జరిగిందా లేదా అన్నది పరిశీలించవలసిన మరొక ప్రత్యేక అంశం. కాని అది అపరాధం, నిరపరాధం వంటిది కాదు. ఉదాహరణకు 1886 –87 లలో ఇల్లినాయిస్ రాష్ట్రం చట్టబద్ధంగా హత్యచేసిన "హే మార్కెట్ మృతవీరుల" కేసులో, వారు నేరస్తులా లేక నిర్దోషులా అనే అంశాన్ని ఇటీవల కొన్ని విద్యా విషయిక వ్యాసాలలో లేవనెత్తారు. వారికి న్యాయమైన విచారణ జరిగిందా లేదా అన్నదానిని ఎవరూ ప్రశ్నించలేదు – వారికి న్యాయమైన విచారణ జరగలేదు. కొన్ని సంవత్సరాల తర్వాత ఇల్లినాయిస్ రాష్ట్ర తదుపరి గవర్నరు ముద్దాయిల మరణానంతరం క్షమాభిక్ష పెట్టారు.

సాక్కో–వాంజెట్టీ కేసులో కనీసం సాక్కో నేరస్తుడని నిరూపించడానికి ఇప్పుడు ఎంతో కొంత సాక్ష్యం ఉంది. కాని ఈ నాటి ప్రమాణాల ప్రకారం ఆ ఇద్దరు ముద్దాయిలకూ న్యాయమైన విచారణ లభించలేదు అని స్పష్టమవుతున్నది. జూలియస్ రోజెన్ బర్గ్ నిజంగా అణు రహస్యాలను (రష్యాకు) అందించాడా, లేక వీలయితే అందించడానికి ప్రణాళిక వేశాడా అనే దాని మీద సుదీర్ఘ చర్చ నడిచింది. కాని అతనికీ, అతని భార్యకూ న్యాయమైన విచారణ జరగలేదన్న దాంట్లో అనుమానమేమీ లేదు.

చరిత్రకారులు న్యాయ విధానాలను పట్టించుకోవలసిన అవసరం కూడా లేదు. ముద్దాయిలకు న్యాయమైన విచారణ జరిగిందా లేదా అన్నది, ఆ కాలంలో, ఆ రోజున అమలులో ఉన్న న్యాయ విధానం మీదా, వాస్తవంగా ఏ విధానాలను అనుసరించారు అనే దాని మీదా ఆధారపడి ఉంటుంది. నువ్వు వాస్తవంగా ఏది "న్యాయమైనదని" భావిస్తున్నావో దానితో పోల్చి చూడడంపై ఆధారపడి ఉంటుంది.

చరిత్రకారులు లభ్యమవుతున్న ఆధారాలనన్నిటినీ సేకరించి, విశ్లేషించి, ఆ విశ్లేషణ మీద ఆధారపడి ఒక నిర్ణయానికి వస్తారు. ఇది, ఒకానొక వ్యక్తికి న్యాయమైన విచారణ జరిగిందా లేదా అనే నిర్ధారణకు రావడం వంటిది కాదు. ఒక ముద్దాయి నేరస్తుడు కావచ్చు, కాని అదే సందర్భంలో అతనికి న్యాయమైన విచారణ లభించి ఉండకపోవచ్చు. ఒక చరిత్రకారునికి 'నేరస్తుడా కాదా' అనే అంశం మీదే ఆసక్తి ఉంటుంది. 1960ల వరకూ దక్షిణ అమెరికాలో ఏ నల్ల జాతీయునికీ న్యాయమైన విచారణ లభించకపోయే అవకాశం ఉంది. కాని దానర్థం ప్రతి నల్లజాతి ముద్దాయీ నిర్దోషి అని కాదు.

1930ల నాటి సోవియట్ న్యాయ వ్యవస్థ ప్రమాణాల ప్రకారం ముద్దాయిల విషయంలో న్యాయమైన విచారణ జరిగిందా లేదా అన్నది ఈ పుస్తకానికి సంబంధం లేదు. విచారణల చట్టబద్ధతతో – అత్యవసర పరిస్థితులలో వేగవంతంగా చెయ్యబడిన విచారణలు చట్ట బద్దమా లేక చట్టవిరుద్ధమా అన్నదానితో – కూడా ఈ పుస్తకానికి సంబంధం లేదు. ముద్దాయి నేరస్తుడా లేక నిర్దోషా అని నిర్ధారించే సాక్ష్యాధారాల తోనే మనకు సంబంధం.

కృశ్చేవ్ రహస్య ప్రసంగంలో ప్రస్తావించిన ముద్దాయిలందరి కేసుల విషయంలో వారు నేరస్తులని పేర్కొంటున్న సాక్ష్యాధారాలు మనవద్ద చాలా ఉన్నాయి. కాని మనముందున్న వాస్తవ విషయం ఇది: కృశ్చేవ్, అతని సలహాదారుల నివేదికలు మనవద్ద ఉన్నందున, ఈ కేసులన్నిటిలోనూ కృశ్చేవ్ కూ, అతని సలహాదారులకూ తెలుసున్నదంతా మనకు తెలుసు. కృశ్చేవ్ చెప్పినట్లు వారు నిర్దోషులని ఆ నివేదికలేవీ వారి నిర్దోషిత్వాన్ని నిరూపించవు.

తనంతట తాను నేరాన్ని అంగీకరించడం ఒక్కటే సాక్ష్యంగా ఉన్న ఏ ఒక్క కేసు పైనా నేను అధారపడలేదు. నిర్మొహమాటంగా చెప్పాలంటే, అదొక్కటే మనకున్న సాక్ష్యాధారమైతే అప్పుడు మనం దానిపైనే ఆధారపడాలి. మరింకేమీ లేదు. అదేవిధంగా 'పదంతుల' సాక్ష్యం ఒక్కటే మనకున్న సాక్ష్యమైతే అప్పుడు తగిన విధంగా సందేహాలనూ ఆక్షేపణలనూ వ్యక్తం చేసి మనం వాటిపైనే ఆధారపడాలి.

చిత్రహింస – సంబంధింత చారిత్రక సమస్యలు

1930లలో యు.యస్.యస్.ఆర్ లో రాజకీయ కారణాల వలన అరెష్టు చెయ్యబడిన చాల మంది వ్యక్తులను చిత్రహింసకు గురిచేశారనే విషయాన్ని స్టాలిన్ కాలం నుండీ ఎవరూ నిరాకరించ లేదు. కృశ్చేవ్ కాలంలోనూ, కృశ్చేవ్ అనంతర కాలంలోనూ "పునరావాస న్యాయస్థానాలు" తరచుగా ముద్దాయిలను చిత్రహింస చేశారనే కారణంతో పునరావాసం కల్పించాయి. సాధారణంగా ఈ పునరావాసం ముద్దాయిలకు విధించబడిన శిక్షలు చెల్లవనే రూపం తీసుకుంది. న్యాయ విధానంలో, స్టాలిన్ కాలం నాటి యు.యస్.యస్.ఆర్ లో కూడా, ముద్దాయిని హింసించి సంపాదించిన సాక్ష్యం చెల్లదు. ఆ సాక్ష్యాన్ని ప్రామాణికంగా ఉపయోగించ కూడదు.

ముద్దాయి హింసించ బడ్డాడంటే అర్థం అతను నిర్దోషి అని కాదు. ముద్దాయి నిర్దోషి అని అనడానికి ఇది సాక్ష్యం కాదు. కాని తరచు అలా తప్పుగా భావించడం జరుగుతుంది.

వాస్తవానికి ఇక్కడ వివిధ అవకాశాలున్నాయి:

- *ఒక వ్యక్తి దోషి అవవచ్చు, హింసించబడి ఉండ వచ్చు, నేరాన్ని ఆమోదించి ఉండవచ్చు;*
- *ఒక వ్యక్తి దోషి అవవచ్చు, హింసించబడి ఉండ వచ్చు, నేరాన్ని ఆమోదించక పోవచ్చు;*
- *ఒక వ్యక్తి నిర్దోషి అవవచ్చు, హింసించబడి ఉండవచ్చు, నేరాన్ని ఆమోదించి ఉండవచ్చు (హింస నుండి తప్పించుకొనడానికి);*
- *ఒక వ్యక్తి నిర్దోషి అవవచ్చు, హింసించబడి ఉండవచ్చు, అయినా నేరాన్ని ఆమోదించకపోయి ఉండవచ్చు*
- *ఒక వ్యక్తి నిర్దోషి అవవచ్చు, హింసించబడక పోవచ్చు, మరొక నేరాన్ని చేసినట్లు అంగీకరించవచ్చు (పునరావాస నివేదికలలో వీటికి ఉదాహరణలు ఉన్నాయి).*
- *ఒక వ్యక్తిని హింసించి ఉండవచ్చు, కాని ఇతర సాక్ష్యాల ద్వారా, అంటే ఇతర ప్రతివాదుల వాంగ్మూలాలు లేదా భౌతిక సాక్ష్యం వంటి ఇతర సాక్ష్యాల ద్వారా, అతన్ని దోషిగా గుర్తించి ఉండవచ్చు. ఇతర వ్యక్తుల వాంగ్మూలాలు, ఇతర సాక్ష్యం, సాధారణంగా రంగంలోకి వస్తాయి.*

ఎవరైనా నిజంగా హింసించబడ్డారని నిరూపించడం ఎల్లప్పుడూ అంత తేలిక కాదు. తనను హింసించినందున తాను నేరాన్ని ఆమోదించానని ఎవరన్నా వాదించడం

హింసించబడ్డాడనడానికి రుజువు కాదు. వ్యక్తులు తామిచ్చిన నేరామోద వాంగ్మూలాన్ని ఒక్కొక్కప్పుడు వెనుకకు తీసుకొనడానికి అనేక కారణాలుంటాయి. తమను హింసించిన కారణంగా నేరాన్ని ఆమోదించామని చెప్పడం తమ పరువును కొంతమేరకు కాపాడుకునే ఒక మార్గం. అందుచేత ఒకరిని హింసించారనే నిర్ధారణకు రావడానికి మరికొంత సాక్ష్యం కావాలి. హింసించినవారే తాము హింసించామని ఇచ్చిన ప్రకటన లేదా ఒప్పుకోలు, లేదా ప్రత్యక్ష సాక్ష్యం వంటి మరికొన్ని సాక్ష్యాలు కావాలి.

ముద్దాయిని హింసించారనే దానికి ఆధారాలు లేనప్పుడు, పరిశోధకుడు ముద్దాయి హింసించబడ్డాడనే నిర్ధారణకు రాకూడదు. స్పష్టంగా ఉండే ఈ వాస్తవాన్ని తరచు ఉపేక్షించడం జరుగుతోంది. ఎందుకంటే ప్రతి ఒక్కరినీ హింసించారు, ప్రతి ఒక్కరూ నిర్దోషి, అనే వరవడి బలంగా అటు పరిశోధకుల మనస్సులలోనూ, ఇటు పాఠకుల మనస్సులలోనూ నాటుకొని పోయి ఉంది.

అనుమానితుడిని హింసించడానికి నేర పరిశోధకునికి వేరు వేరు కారణాలు ఉంటాయి. పరిశోధకులు, అనుమానితుడు ప్రమాదకరమైన నేరస్తుడని లేదా గూఢచారి అని నమ్మకానికొచ్చి, ప్రాణాలను లేదా ఆస్తులను రక్షించడానికీ, అతని సహచరుల నేరాల గురించి తెలుసుకొనడానికీ, లేదా పాత కేసుల పరిష్కారానికి తోడ్పడే సమాచారాన్ని రాబట్టడానికీ, హింసను అనుమానితులపై ప్రయోగించవచ్చు.

లేదా నేర పరిశోధకులు బహుశా తమ పరపతిని పెంచుకొనడానికీ, తామెన్నడూ చెయ్యని నేరాన్ని చేశామని అనుమానితులచేత ఒప్పించడానికీ, అనుమానితులపై హింసను ప్రయోగించవచ్చు. ఇతరులపై నేరం మోపేటట్లు చెయ్యడానికి డిటెన్యూలను హింసించవచ్చు. అదే ఉద్దేశంతో ఆ విధంగా నేరం మోపబడిన వారిని కూడా తిరిగి హింసించవచ్చు. ఈ విధంగా ఏ ఆధారం లేకుండానే ఒక పెద్ద కుట్ర జరిగిపోతున్నట్లు ఒక కథను అల్లవచ్చు.

యన్.కె.వి.డి. అధిపతి (ఆంతరంగిక వ్యవహారాల కమిస్సార్) అయిన నికోలాయ్ యఝోవ్ కు డిప్యూటీ అయిన మైఖేల్ ఫ్రినోవస్కీ ఒక నేరామోద వాంగ్మూలం ఇచ్చాడు. ఈ నేరామోద వాంగ్మూలాన్ని అనేక మార్లు ఉటంకించడం జరిగింది, కాని 2006 ఫిబ్రవరిలో మాత్రమే పూర్తి పాఠాన్ని ప్రచురించారు. ఈ వాంగ్మూలంలో తనూ, యఝోవ్ తమ క్రింది పని చేసేవారిని ఆ విధంగా చెయ్యమని (ఒక పెద్ద కుట్ర కథను సృష్టించమని – అను) ఆదేశించినట్లు చెప్పాడు.[175]

కాని ఎల్లప్పుడూ ఇలా జరగలేదని ఫ్రినోవస్కీ చెప్పాడు. అతని క్రింది పని చేసే వారందరూ అలా చేశామని అంగీకరించలేదు. యఝోవ్ పదవిలో ఉన్న కాలంలో అనేకమంది ప్రతివాదులను అరెస్టు చెయ్యడం జరగలేదు. ఈ రకమైన భారీ

దుర్వినియోగ ఆరోపణలను పరిశోధించడానికి పంపబడిన ఉన్నత స్థాయి కమిషన్లూ, స్టాలిన్, కూడా వాటిని ఆపడానికి ధృఢమైన చర్యలు తక్షణం తీసుకున్నారనీ, బాధ్యులైన వారిని అరెస్టు చేశారనీ మనకు తెలుసు. ఇంతకుముందు రహస్య పత్రాలుగా ఉండి ఇప్పుడు బహిరంగమైన పత్రాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

నేను పైన ఉదహరించిన విచారణలలో, భారీ స్థాయిలో అమాయకులను కేసుల్లో ఇరికించి చిత్రహింస చేశానని యఝోవ్ అంగీకరించాడు. సోవియట్ వ్యవస్థ మీద వ్యతిరేకతను సృష్టించి, జపాన్ కాని, జర్మనీ కాని దాడి చేసిన పక్షంలో సోవియట్ ప్రభుత్వాన్ని, పార్టీ నాయకత్వాన్ని కూలద్రోయడానికి అసంతృప్తిని రగిలించే ఉద్దేశంతో ఇది చేశానన్నాడు యఝోవ్.

ఇక్కడ సాక్ష్యం యొక్క అవసరాన్ని మనకు గుర్తు చెయ్యడానికి ఇదంతా ఉపయోగపడుతుంది.

- *ఒక వ్యక్తి చిత్రహింస చెయ్యబడ్డాడు అనడానికి ఏ సాక్ష్యం లేకుండానే అతన్ని చిత్రహింస చేశారని మనం భావించలేము.*
- *ఒక వ్యక్తి హింసించబడినందున లేదా హింసించబడ్డాడనే ఆరోపణ ఆధారంగా మాత్రమే, అతను అపరాధనో, నిరపరాధనో మనం భావించలేము.*
- *లభ్యమైన సాక్ష్యం ఆధారంగా ప్రతీ కేసునూ విడి విడిగా పరిశీలించాలి.*

చాలా సందర్భాల్లో సోవియట్ పరిశోధకుడికి లభ్యమైనంత సాక్ష్యం మన దగ్గర లేదు. స్టాలిన్ అనంతర ప్రభుత్వం కాని, లేదా సోవియట్ రష్యా అనంతర ప్రభుత్వం కాని ఈ సాక్ష్యాన్ని బహిరంగం చెయ్యలేదు. బహిరంగం చెయ్యబడిన వాటిని ఏవో కొన్ని ప్రమాణాల ఆధారంగా బహిరంగం చేశారు. ఆ ప్రమాణాలు ఏమిటో మనకెప్పుడూ చెప్పలేదు. కాని ఈ విషయాలు స్టాలిన్ ప్రభుత్వం "కల్పించినవిగా" కనుపించే విధంగా తరచుగా సమాచారాన్ని ఎంపిక చేసినట్లు కనిపిస్తోంది.

అదృష్టవశాత్తూ సమాచారం తరచుగా వివిధ మూలాల నుండి, వేర్వేరు సమయాలలో వస్తోంది. సమాచారాన్ని విడుదల చేసిన వారు వేరు వేరు కారణాలతో ప్రవర్తించినట్లు కనుపిస్తోంది. అనేక శకలాలుగా ఉన్న సాక్ష్యాల మధ్య వైరుధ్యాలు తరచు చాలా వెల్లడవున్నాయి.

అయినా మనకు ఇంకా పూర్తి కథ దాదాపు తెలియదు. ప్రభుత్వ ప్రాసిక్యూటర్ల వద్ద ఉన్న పూర్తి సాక్ష్యం మనకు ఇప్పటికీ తెలియదు. కృశ్చేవ్, గోర్బచేవ్, ఎల్సిన్, తరువాత వచ్చిన రష్యన్ ప్రభుత్వాల స్టాలిన్ వ్యతిరేక మొగ్గు, వారు విడుదల చేసిన సమాచారాన్ని విశ్లేషించడంలో మనకు తోడ్పడుతుంది. స్టాలిన్ లేదా అతని సన్నిహిత

సహచరులపై నేరారోపణకు కావలసిన ఆధారాలు ఏమైనా ఉండి ఉంటే, వారు విడుదల చేసి ఉండేవారని మనం ఒక సహేతుక నిర్ణయానికి రావచ్చు.

కృశ్చేవ్ కాలంలోనూ (1956 – 64), గోర్బచేవ్ కాలం నుండీ, అంటే దాదాపు 1987 నుండి ఇప్పటి వరకూ, సోవియట్, రష్యన్ ప్రభుత్వాలు 'స్టాలిన్ ను నేరస్తునిగా' నిరూపించడానికి పెద్ద ఎత్తున వనరులను వినియోగించాయి. ప్రచురింపబడిన పునరావాస పత్రాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. అమాయకులను ఇరికించడంలో స్టాలిన్ పాత్ర ఉన్నదని నిరూపించే ఆధారాలు ఏమైనా ఉంటే ఉపేక్షించారని ఊహించడం కష్టం.

అదే విధంగా, ప్రచురింపబడని చాలా సమాచారం, 'అధికారిక' స్టాలిన్ వ్యతిరేక కథనం పై అనుమానాన్ని వ్యక్తం చేస్తుందని మనం అనుకోవచ్చు. వాస్తవానికి అప్పుడప్పుడు విడుదల చెయ్యబడిన పత్రాలు స్టాలిన్ నిరపరాధి అనే భావనను కల్పించేవిగా ఉన్నాయి. కొన్ని సందర్భాలలో నిరంకుశాధికారవర్గ ముఠా(బ్యూరోక్రాటిక్) అంతఃకలహాల కారణంగా వీటిని విడుదల చేస్తున్నట్లు కనుపిస్తోంది. ఇలా ఎందుకు చేశారన్నది సాధారణంగా మనకు తెలియదు. కొన్ని సందర్భాలలో అవే పత్రాలను అనేక మార్లు విడుదల చేశారు. తరువాత విడుదలయిన కథనాలు అంతకు ముందు వచ్చిన కథనాలతో చాలా విభేదిస్తున్నాయి. చిట్టచివరగా ఒక ఫోర్జ్ చేసిన కథనాన్ని 'అధికారిక' పత్రంగా ప్రకటించి ఆర్కైవ్స్ లో చొప్పించే ఉద్దేశంతో '[ప్రాధమిక' పత్రాలను మారుస్తున్నారు అనేది స్పష్టమవుతోంది.

ఎప్పటి లాగానే చరిత్రను రాసేటప్పుడు మన నిర్ణయాలు తాత్కాలికంగా ఉండాలి. ఖచ్చితత్వం అనేది ఉండదు. 'ఖచ్చితత్వాలతో' వ్యవహరించేటప్పుడు చరిత్రకారులు నిశ్చింతగా ఉండరు. భవిష్యత్తులో మరికొన్ని ఆధారాలు వెలుగులోనికి వచ్చినప్పుడు అవసరమైతే సర్దుబాటుకు, ఇంతకు ముందు చేసిన నిర్ణయాలను వదులుకొనడానికి సంసిద్ధులమై ఉండాలి.

అవసరమైతే మనం ఇంతకు ముందు ఏర్పరుచుకున్న మన అభిప్రాయాలను ప్రశ్నించడానికి సిద్ధంగా ఉండాలి. ఇది అంత తేలిక కాదు. కాని మనం ఈ విధంగా చేయవలసిన అవసరాన్ని మనసులో ఉంచుకోకపోతే. మనం ఇంతకు పూర్వం ఏర్పరచుకున్న ఆలోచనలకు మద్దతునిచ్చే సాక్ష్యాలను మాత్రమే సానుకూలంగా చూస్తాం, నిరాకరించే సాక్ష్యాలను విమర్శనాత్మకంగా చూస్తాం.

కృశ్చేవ్ వక్రీకరణల వర్గీకరణ

కృశ్చేవ్ వెల్లడింపుల వర్గీకరణ, ప్రతీ కేసులోని సాక్ష్యాల వర్గీకరణ, కృశ్చేవ్

తన శ్రోతలను తప్పుదారి పట్టించడానికి ఎన్నుకున్న వివిధ మార్గాలను గుర్తించడానికి నేను చేసిన ప్రయత్నాన్ని సూచిస్తుంది.

అమెరికన్ హెరిటేజ్ ఇంగ్లీషు డిక్షనరీ 'అబద్ధాన్ని' ఈ విధంగా నిర్వచిస్తున్నది:

1. *ఉద్దేశపూర్వకంగా నిజంగా చెప్పబడిన ఒక తప్పుడు వ్యాఖ్య అసత్యం*
2. *మోసగించడానికి లేదా తప్పుడు అభిప్రాయాన్ని కలిగించడానికి ఉద్దేశించబడినది అసత్యం.*

ఇక్కడ చెప్పినట్టుగా, 'అబద్ధానికి' నిర్వచనాలలో సాధారణంగా అబద్ధమాడేవాడికి తను చేస్తున్న ప్రకటన అబద్ధమని ముందుగానే తెలుసు అనేది ఉంటుంది. చారిత్రిక పరిశోధనలో, ఎల్లప్పుడూ కాకపోయినా తరచుగా, దీన్ని నిరూపించడం కష్టం. అందుచేత నేను ఈ పుస్తకంలో ఒక విశాల నిర్వచనాన్ని ఉపయోగించాను. కృశ్చేవ్ చేసిన ప్రకటన 'అబద్ధమని' నేనన్నప్పుడు, ఈ దిగువనివ్వబడిన రెండింటిలోనూ **ఏదో ఒకటి** అని అర్థం:

1. *తను ప్రకటన చేసినప్పుడే అది అబద్ధమని కృశ్చేవ్ కు తెలిసి ఉండాలి.*
2. *'సత్యంపట్ల ఘోరమైన నిర్లక్ష్యంతో' కృశ్చేవ్ ఈ ప్రకటన చేశాడు. ఈ సందర్భంలో తన ప్రకటన అబద్ధమనే విషయం కృశ్చేవ్ కు స్పష్టంగా తెలుసు అని మనం నిశ్చయంగా చెప్పలేం. సరియైన ఆధారాలు లేకుండా ఆ ప్రకటనను సత్యంగా కృశ్చేవ్ చెప్పాడు అని మనం భావించాలి.*

ప్రతి కేసులోనూ, కృశ్చేవ్ కూ అతని అనుయాయులకూ ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలన్నీ మరింత పెద్ద మొత్తంలో అందుబాటులో ఉన్నాయి. మొత్తం పత్రాలన్నీ అందుబాటులో ఉన్నాయి. అందుచేత ఈ ప్రకటనలు అసత్యాలని కృశ్చేవ్ కు తెలిసే ఉండవచ్చు.

పరిశోధకులు సాధారణంగా 'అబద్ధం' అనే పదాన్ని చాలా కఠినమైన పదంగా, నిశితంగా చేసే పరిశోధనలో అరుదుగా వాడవలసిన పదంగా, భావిస్తారు. ఆ పదాన్ని వాడకుండా ఉండడానికి నేను చెయ్య గలిగినదంతా చేస్తాను.

మర్యాద కంటే ముఖ్యమైనది విశ్లేషణ. వివిధ రకాల వక్రీకరణలన్నింటికీ 'అబద్ధమో' లేక మరొక పదమో అన్వయించడం, కృశ్చేవ్ తప్పుదోవ పట్టించడానికి ఉపయోగించిన సాధనాల సూక్ష్మ భేదాలను వెల్లడించదు.

ఏదో ఒక విషయం ఉమ్మడిగా ఉన్నందున, భిన్నమైన విషయాలను కలగాపులగం చేసే ప్రయత్నమే వర్గీకరణ. ఈ కేసులో కృశ్చేవ్ చేసిన అబద్ధపు ప్రకటనలన్నిటి వెనుక మోసగించాలనే ఉద్దేశం ఉంది, కాని కొంచెం భిన్నమైన మార్గాలలో ఈ మోసం చెయ్యడానికి కృశ్చేవ్ ప్రయత్నించాడు.

వెల్లడింపులు

సం.	కృశ్చేవ్ "వెల్లడింపులు"	వర్గీకరణ వివరణ
1.	వ్యక్తిపూజ	అ
2.	లెనిన్ వీలునామా	అ
3.	సమిష్టితత్వం లేదు	అ
4.	స్టాలిన్ తనతో విభేదించిన వారిని నైతికంగానూ భౌతికంగానూ నిర్మూలించాడు	అ
5.	మొత్తంగా సామూహిక అణచివేత ఆచరణ	ప్ర
6.	ప్రజా శతృవు అనే పదం	అ
7.	జినోవీవ్, కామినేవ్ లు	ప్ర
8.	ట్రాట్స్కీవాదులు	అ
9.	పార్టీ జీవిత నియమాల పట్ల స్టాలిన్ నిర్లక్ష్యం	అ
10.	పాలిట్ బ్యూరో కమిషన్	ప్ర
11.	ఎనుకిడ్జే సంతకం చేసిన 1934 డిసెంబరు 1 నాటి ఆదేశం	అ
12.	కిరోవ్ హత్యకు స్టాలిన్ బాధ్యుడని కృశ్చేవ్ సూచిస్తున్నాడు	అ
13.	1936సెప్టెంబరు 25న స్టాలిన్, ఝుడ్నోవ్ లు పాలిట్ బ్యూరోకు పంపిన టెలిగ్రాం	అ
14.	1937 ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ ఉపన్యాసం	అ
15.	అనేకమంది కేంద్ర కమిటీ సభ్యులు, ప్రత్యేకించి పోస్పెలోవ్, సామూహిక అణచివేతల విధానాన్ని అనుమానించారు	అ
16.	ఆర్. ఐ. ఎయిఖ్ కేసు	అ.ఆ.స.ని
17.	ఎన్. ఐ. యఝోవ్	అ.ఆ.స.ని
18.	ఐఎ, ఎ. రుడ్జ్ తక్ కేసు	అ.ఆ.స.ని
19.	ఎ.యం. రోజెన్ బ్లియం నేరామోదం	అ.ఆ.స.ని
20.	ఐ. డి. కాబకోవ్ కేసు	అ.ఆ.స.ని
21–24	ఎస్.వి. కొజియర్, వి.ఐఏ. చుబార్, పి.పి.పొస్తిషేవ్, ఎ.వి. కొసరేవ్	అ.ఆ.స.ని
25.	స్టాలిన్ కాల్చివేతల జాబితాలు	అ
26.	1938 కేంద్ర కమిటీ ప్లీనం నిర్ణయం	అ
27.	'బెరియా' ముఠా	అ

28. చిత్ర హింస టెలిగ్రాం అ
29. బెరియా ఆదేశాలపై రోడోస్, కొసియర్, చుబార్ లను హింసించాడు అ.ఆ.స.ని
30. యుద్ధ హెచ్చరికలను స్టాలిన్ నిర్లక్ష్యం చేశాడు. అ
31. వొరోన్ త్సేవ్ లేఖ అ
32. జర్మన్ సైన్యం నుంచి వచ్చిన సైనికుడు అ
33. కాల్చి వేయబడిన సైనిక కమాండర్లు ఆ.అ.స.ని
34. యుద్ధం ప్రారంభమైన తరువాత స్టాలిన్ "నిరుత్సాహం" అ
35. స్టాలిన్ అసమర్ధుడైన సైన్యాధిపతి అ
36. 1942 ఖార్కోవ్ ఉదంతం అ
37. స్టాలిన్ సైనిక కార్య కలాపాల ప్రణాళికను గ్లోబు మీద చేసే వాడు. అ
38. స్టాలిన్ ఝుకోవ్ ను తక్కువ చేసి మాట్లాడాడు. కృ. మా
39. ప్రజల సామూహిక బహిష్కరణ అ
40. లెనిన్ గ్రాడ్ ఉదంతం అ
41. మింగ్రేలియన్ ఉదంతం అ
42. యుగోస్లోవియాతో సంబంధాలు కృ. మా
43. డాక్టర్ల కుట్ర అ
44. బెరియా " విదేశీ గూఢచారి" అ
45. బెరియా ముస్సావిటిస్టుల తో కలిసి పనిచేశాడని కామిన్ స్కీ ఆరోపణ. అ
46. 'కర్త్వేలిష్ విలీ – లావ్రెంటీవ్ కేసు' అ
47. యం.యస్.కెడ్రోవ్ మీద ప్రతీకారం అ.ఆ.స.ని
48. ఆర్డోనికిడ్జ్ సోదరుడు పపూలియా అ
49. జె.వి. స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర అ
50. ఎ.యు.సి.బి.(బి) చరిత్ర సంక్షిప్త కోర్సు అ
51. స్టాలిన్ తన స్మారక చిహ్నం ఏర్పాటుకు 1951 జులై 2న సంతకం పెట్టాడు. తె
52. సోవియట్ల సౌధం అ
53. లెనిన్, స్టాలిన్ బహుమతులు అ
54. వ్యవసాయ క్షేత్రాలపై పన్నులు పెంచాలని స్టాలిన్ ప్రతిపాదించాడు. కృ.మా
55. స్టాలిన్ పొస్తిషేవ్ ను అవమానించాడు. కృ.మా
56. పాలిట్ బ్యూరో పని అస్తవ్యస్తం అ

57. స్టాలిన్ వొరోషిలోవ్ ను ఇంగ్లీషు ఏజెంటుగా అనుమానించాడు. అ
58. ఆంద్రీవ్ కు సంబంధించి నిరంకుశత్వం అ
59 – 60 మాలటోవ్, మికోయాన్ లపై ఆధారాలు లేని ఆరోపణలు అ. X2
61. ప్రిసైడియం విస్తృతి అ

వర్గీకరణ

తె – 'తెలవదు' – 1 ప్రకటన. (#51). 1951 జులై 2న స్టాలిన్ స్వయంగా తన స్మారక చిహ్న నిర్మాణ ఆదేశంపై సంతకం చేశాడని కృశ్చేవ్ చెప్పినప్పుడు అతను నిజం చెబుతున్నాడా లేక అబద్ధం చెబుతున్నాడా అనేది సంబంధిత డాక్యుమెంటు అసలు ప్రతిని అధ్యయనం చెయ్యకుండా చెప్పలేం. కొన్ని భాగాలను వదిలివెయ్యడం ద్వారా కృశ్చేవ్ ఖచ్చితంగా సందర్భాన్ని వక్రీకరించాడు.

ఈ ప్రకటన నిజమనో అబద్ధమనో ఒక రుజువు స్పష్టంగా లేదు. ఉదాహరణకు, కృశ్చేవ్ వ్యాఖ్యను మనం పరిశీలిస్తున్నప్పుడు దానిని వివరించడానికి ఒక ఫోటో కాపీ మాత్రమే ఉంటే సరిపోదు.

కృ. మా. – 'కృశ్చేవ్ మాట మాత్రమే' – 4 ప్రకటనలు. స్టాలిన్ ఏదో చెప్పాడని కృశ్చేవ్ చెబుతాడు. కాని ఇతరులెవ్వరూ దానిని ధృవీకరించ లేదు, ఇతరులు దానిని ఖండించినప్పటికీ అది నిశ్చయంగా అబద్ధం చెప్పినట్లు నిరూపించడం కాదు.

కాని స్టాలిన్ ఆ విధంగా చెప్పగా తానొక్కడినే విన్నానని ఒకే ఒక సందర్భంలో కృశ్చేవ్ చెప్పినందున, ఈ ప్రకటనలు బహుశా అబద్ధాలు కావచ్చు. మిగిలిన వ్యాఖ్యలు (స్టాలిన్) ఇతరుల ముందు చేసి ఉంటే, కృశ్చేవ్ రహస్య ప్రసంగం తరువాత అవి అందరికీ తెలిసినందున, అలా విన్న వారిలో ఎవరో ఒకరు వాటిని ధ్రువీకరించి ఉండేవారు. మనం ఇది ఖచ్చితంగా చెప్పలేము. అందుకే ప్రత్యేకంగా "కృ.మా" గా ఈ వర్గీకరణ.

అ.ఆ.స.ని – 'అబద్ధం. ఆ సమాచారం నిలిపివేయబడింది.' –12 ప్రకటనలు. ముఖ్య సందర్భాన్ని, ఇతర సమాచారాన్ని, వెల్లడించకుండా వదలి వేసినందున ఇవి తప్పుదు అభిప్రాయాన్ని కలిగించే ప్రకటనలు. స్వయంగా కృశ్చేవ్ కు ఈ సందర్భం గురించి తెలిసి ఉండనూ వచ్చు లేదా తెలియకపోనూ వచ్చు, కాని పరిశోధించి అతనికి నివేదికలిచ్చిన వారికి ఖచ్చితంగా తెలుసు. ఇప్పుడు మనకు తెలిసినదానికన్న ఎక్కువే వారికి అప్పుడు ఖచ్చితంగా తెలుసు. కృశ్చేవ్ పరిశోధకులు ఈ విషయాన్ని కృశ్చేవ్ కు తెలపకుండా దాచిపెట్టి ఉండడానికి సాహసించి ఉండరు.

ప్ర. – 'ప్రత్యేకమైన కేసు' – 3 సందర్భాలు. ఇవి చాలా విశాలమైన ప్రకటనలు. జాగ్రత్తగా పరిశీలించినప్పుడు ప్రత్యేకంగా స్టాలిన్ కు వ్యతిరేకంగా ఏ ఆరోపణా చెయ్యవు, కాని ఒక ఆరోపణ ను సూచిస్తాయి. అందుచేత వాస్తవానికి ఏ ఆరోపణా చెయ్యకుండానే చేసినట్లు భ్రమ కలిగిస్తాయి.

అ – 'అబద్ధం' – 41 ప్రకటనలు, వర్గీకరణలో అతి పెద్ద వర్గం. ఈ ప్రకటనలు నిరూపించగలిగిన అబద్ధాలు, లేదా వాస్తవాల పట్ల దారుణమైన నిర్లక్ష్యంతో చేసినవి. ఈ రెండవ సందర్భంలో వాస్తవంగా అవి నిజమో కాదో కృశ్చేవ్ కు తెలియదని మనం నిరూపించగలం.

ప్రతి వర్గం నుండి ఒకటి, రెండు ఉదాహరణలు (మొదట ఉదహరించినది తప్ప. అది ఇంతకుముందే ఉటంకించబడింది) వర్గీకరణ విధానం గురించీ, ప్రతీ వర్గంలోనూ ఎంత మోసం ఉంది అన్న విషయం గురించీ ఒక అవగాహన ఇస్తాయి.

కృ. మా. – 'కృశ్చేవ్ మాట'

కృశ్చేవ్ చెప్పిన దాని ప్రకారం, కృశ్చేవ్ సమక్షంలో స్టాలిన్ ఈ విధంగా అన్నాడు: "నేను చిటికెన వేలు కదిలిస్తే టిటో ఉండడు. కూలిపోతాడు" (పేజీ 35). స్పష్టంగా చెప్పక పోయినా స్టాలిన్ ఈ విధంగా మాట్లాడిన దానికి తానొక్కడే సాక్ష్యమని కృశ్చేవ్ సూచిస్తున్నాడు. అదే నిజమయితే, దాన్ని ధృవీకరించడానికి మార్గమేదీ లేదు. ఎవరూ దీన్ని ధృవీకరించ లేదు.

రెండవ ఉదాహరణ, రైతాంగంపై పన్నులు 40 బిలియన్ల రూబుళ్ళకు పెంచాలని స్టాలిన్ ప్రతిపాదన చేశాడనే విషయం. 1952 చివరలోనో, లేదా 1953 ప్రారంభంలోనో, రైతాంగంపై పన్ను 40 బిలియన్ల రూబుళ్ళకు పెంచాలని స్టాలిన్ ప్రతిపాదన చేశాడని కృశ్చేవ్ చెబుతున్నాడు. స్టాలిన్ ఆ విధంగా కృశ్చేవ్ కు మాత్రమే చెప్పాడనో, లేక కృశ్చేవ్ దీన్ని కల్పించాడనో మనం నిరూపిస్తాం.

మిగతా రెండు ఆరోపణలు : స్టాలిన్ మార్షల్ ఝుకోవ్ ను అవమానించాడని, స్టాలిన్, పావెల్ పొస్తిషేవ్ ను అవమానించాడని కృశ్చేవ్ చేసిన ఆరోపణలు.

కృశ్చేవ్ నిజాయితీపరుడే అయితే, ఇతర సందర్భాలలో అతను చేసిన ప్రకటనలు నమ్మదగినవే అయితే, అప్పుడు మనం మచ్చలేని అతని పేరు మీద ఆధారపడి, ఈ ప్రకటనలు నిజమని భావించవచ్చు. కాని కృశ్చేవ్ కేవలం అరుదుగా మాత్రమే నిజాలు చెప్పాడు. అందుచేత నేనొక్కడినే సాక్షిని అని అతను చెప్పేది అబద్ధమయ్యే అవకాశం ఎక్కువ. కాని మనం పూర్తిగా నిశ్చయంగా చెప్పలేం. అందుచేత ఈ వర్గీకరణ.

అ. ఆ. స. ని – 'అబద్ధం, ఆ సమాచారం నిలిపివేయబడింది.'

'ఇదే విధంగా ప్రముఖ పార్టీ, ప్రభుత్వ కార్యకర్తలు కొజియర్, చుబార్, పొస్తిషేవ్, కొసరేవ్ తదితరులపై తప్పుడు కేసులు సృష్టించారని' కృశ్చేవ్ చెప్పాడు. (నం. 21 – 24)

పరిస్థితి కృశ్చేవ్ పేర్కొన్నంత స్పష్టంగా లేదు. కొసరేవ్ నేరం చేసినట్లుగా తెలిపే కొంత సమాచారం ఇప్పుడు మనకు అందుబాటులో ఉంది. కొజియర్, చుబార్, పొస్తిషేవ్ ల గురించి మరింత సమాచారం అందుబాటులో ఉంది. ఉదాహరణకు, తన ప్రాంతంలో పార్టీ సభ్యులను నిరాధార ఆరోపణలతో అణచివేసినందుకు గాను పొస్తిషేవ్ ను మందలించారు, పదవి నుండి తొలగించారు. చివరకు అరెష్టు అయి, దోషిగా నిర్ధారించబడి, శిక్షకు గురయ్యాడు. 1938 కేంద్ర కమిటీ ప్లీనంలో పొస్తిషేవ్ తన నివేదికను సమర్పించాడు. ఈ ప్లీనంలోనే అతనిని తీవ్రంగా విమర్శించడం జరిగింది. అదే ప్లీనంలో కృశ్చేవ్ కూడా ఉన్నాడు.

మాలటోవ్, పొస్తిషేవ్ ను జైలులో కలిశాడనీ, పొస్తిషేవ్ తన తప్పును మాలటోవ్ వద్ద అంగీకరించాడనీ కృశ్చేవ్ కు తెలిసే ఉంటుంది. అదే విధంగా, పొస్తిషేవ్ తదితరులు, కొజియర్, చుబార్ లపై నేరారోపణ చేసిన విషయమూ, చుబార్ నేరామోదాన్ని నమోదు చేసిన నోట్ బుక్ మొత్తాన్నీ తాను చూశానని కగనోవిచ్ చెప్పిన విషయమూ, కృశ్చేవ్ కు తెలిసే ఉండాలి. ఇతర ముద్దాయిలు తమ ఒప్పుకోలును వెనుకకు తీసుకున్నప్పటికీ, ఈ నలుగురూ విచారణలో తమ నేరాన్ని అంగీకరించారని ఇటీవలనే ప్రచురించిన పత్రం వెల్లడిస్తోంది. కృశ్చేవ్ కు ఇది కూడా తెలిసే ఉండాలి.

ఐదవ ఉదాహరణ – జకొవస్కీ ఏ విధంగా నేరామోదాలను సృష్టించాడో తెలిపే రోజెన్ బ్లియం కథనం. ఖచ్చితంగా చెప్పకపోయినా దీని వెనుక స్టాలిన్ ఉన్నాడనే భావనను కృశ్చేవ్ కలిగించాడు. ఒక కుట్రలో భాగంగా, యఝోవ్ ఆదేశాల పై జకొవస్కీ పనిచేశాడనేందుకు గట్టి ఆధారాలు మనవద్ద ఉన్నాయి. అనుమానితులను హింసించినందుకు గాను జకొవస్కీని స్టాలిన్ తీవ్రంగా ఖండించాడని తెలియజేసే డాక్యుమెంట్లు మనవద్ద ఉన్నాయి.

'అబద్ధం', 'ఆ సమాచారం నిలిపివేయబడినది' వర్గాలకు చెందిన కొన్ని కేసులు 'అబద్ధం' వర్గం లో కలుస్తాయని గమనించాలి. 33 మరియు 47 నంబరు గల కేసులు ఇందుకు ఉదాహరణలు. కాల్చివేయబడిన సైనిక కమాండర్ల విషయంలో (నం. 33) కృశ్చేవ్ ఎంత అస్పష్టంగా చెబుతాడంటే అతను చెప్పేదేమిటో ఖచ్చితంగా తెలుసుకోవడం అసాధ్యం. అదే కారణం చేత అతను ఖచ్చితంగా అబద్ధం

చెబుతున్నాడని చెప్పడం కూడా అసాధ్యమే. 1937లో శిక్షించబడిన తుఖాచ్ వస్కీ, ఇతర కమాండర్లూ, వారిపై మోపబడిన నేరాలు చేసిన నేరస్తులే అని నిరూపిస్తున్న సాక్ష్యాధారాలు చాలా ఉన్నాయి. ఇవి ప్రచురింపబడ్డాయి కూడా. అందుచేత కృశ్చేవ్ చేసిన ఈ ప్రకటనను వర్గీకరించడం కష్టం. అందుచేత ఆ ప్రకటనను "అబద్ధం, సమాచారం నిలిపివేయబడింది" (అ . ఆ . స. ని) వర్గంలో చేర్చాము.

'యం. ఎస్ .కెడ్రోవ్ పై క్రూరమైన ప్రతీకారం' (నం. 47) అటువంటి మరొక ఉదాహరణ. కెడ్రోవ్ ను కాల్చి చంపింది "బెరియా అదేశాలపై" కాదని, అంటే అతని ప్రేరేపణతో కాదని, గ్రహించడం చాలా తేలిక. ఆ కేసు బెరియా అధికారంలో ఉండగా ప్రారంభం కాలేదు. యు.ఎస్.ఎస్.ఆర్. ప్రాసిక్యూటర్ బొచ్కోవ్ తో ధృవీకరణ తర్వాత, అంతరంగిక వ్యవహారాల కమిస్సారుగా బెరియా, కెడ్రోవ్ కాల్చివేత నిర్ణయాన్ని అందుకున్నాడు. అందుచేత కెడ్రోవ్ కాల్చివేతకూ బెరియాకు ఏ సంబంధం లేదని చెప్పడం కూడా సరైనది కాదు. అతను తప్పక 'ఆదేశం' ఇచ్చి ఉంటాడు.

ఈ రెండు కేసుల్లోనూ చాలా కొద్దిగా బహిరంగం చెయ్యబడిన రహస్య పత్రాల మీద ఆధారపడి మనం ఆ సంఘటనల గురించి పూర్తి అవగాహనకు రావడం అసంభవం. అయినా కృశ్చేవ్ ఈ కేసులకు సంబంధించి కనీసం కొన్ని అంశాలలోనయినా (బహుశా చాలా ఎక్కువే) అబద్ధమాడాడని రుజువు చెయ్యడానికి మన దగ్గర ఉన్న సమాచారం సరిపోతుంది. అందుకని ఈ రెండు కేసులూ 'అబద్ధం'. 'ఆ సమాచారం నిలిపివేయబడినది' కూడా, లేదా ఈ రెండింటి సమ్మేళనం.

ప్ర – 'ప్రత్యేకమైన కేసు:'

నిర్దిష్ట అణచివేతలను చర్చించే ముందు కృశ్చేవ్, సామూహిక అణచివేతల గురించి (నం.5), సాధారణంగా చర్చిస్తాడు. 1935 – 38 వరకూ మాస్కో ఒబ్లాస్ట్ (రాష్ట్రం), నగర కమిటీల ఫస్ట్ సెక్రెటరీగానూ, ఆ తరువాత 1938 జనవరి నుండి యుక్రెయిన్ ఫస్ట్ సెక్రెటరీగాను (1938 – 39), సామూహిక అణచివేతలలో తను స్వయంగా ఎక్కువగా పాల్గొన్నాడనే విషయాన్ని ప్రస్తావించడు.

ఏ ఇతర పార్టీ నాయకుని కన్నా చాలా ఎక్కువ మంది ప్రజలను కృశ్చేవ్ అణచివేసి ఉంటాడని ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్న అధ్యయనాలు సూచిస్తున్నాయి. అణచివేతలలో అగ్రస్థానంలో ఉన్నవారిలో అతను ఒకడు. రహస్య ప్రసంగంలో ఈ సందర్భం అసలు కనుపించదు. స్టాలిన్, బెరియాలు అణచివేతలకు బాధ్యులని శ్రోతల మనస్సులో ఒక అభిప్రాయం కలిగించాలన్నది కృశ్చేవ్ ఉద్దేశం అయినప్పటికీ, ఈ అణచివేతంటికీ స్టాలిన్ నూ లేదా బెరియానూ బాధ్యులని కృశ్చేవ్

స్పష్టంగా నిందించనందున, నేను దీనిని "అ.ఆ.స.ని.", 'అబద్ధం – ఆ సమాచారం నిలిపివేయబడినది' కన్నా "ప్ర. – ప్రత్యేకమైన కేసు"గా వర్గీకరిస్తున్నాను.

ఇదే వర్గీకరణకు చెందిన మరొక ఉదాహరణ జినోవీవ్, కామేనేవ్ ల విషయంలో కృశ్చేవ్ ప్రకటన:

"జినోవీవ్, కామినేవ్ ల అక్టోబర్ సంఘటన ఆకస్మికంగా జరిగినది కాదని" లెనిన్ "తన వీలునామా"లో హెచ్చరించాడు. కాని లెనిన్ వారిని అరెష్టు చెయ్యాలని కాని, లేదా కాల్చివేయాలని కాని ప్రతిపాదించ లేదు.' (పేజీ. 9)

సోవియట్ ప్రభుత్వాన్ని కూల్చివెయ్యడానికి కుట్ర చెయ్యడంలోనూ, కిరోవ్ హత్యలో వారి పరోక్ష పాత్ర విషయంలోనూ, జినోవీవ్, కామినేవ్ లు నేరస్తులా లేక నిర్దోషులా అనే ప్రశ్నను ఈ ప్రకటన విస్మరిస్తుంది. 1936 ఆగష్టులో మాస్కోలో జరిగిన మొదటి బహిరంగ విచారణలో వారిపై మోపబడిన నేరాలు ఇవి. ఆ నేరాలు చేశామని వారు అంగీకరించారు. ఈ నేరామోద పత్రాలతో పాటు మొత్తం ఆ కేసు విచారణకు సంబంధించిన పత్రాలన్నీ కృశ్చేవ్ కు అందుబాటులో ఉన్నాయి.

నేడు మనకున్న కొద్దిపాటి ఆధారాలు, జినోవీవ్, కామినేవ్ లు తాము ఆమోదించిన నేరాలు చేశారని సూచిస్తున్నాయి. ఇతర ఉన్నత పార్టీ నాయకుల విషయంలో నేరస్తులనడానికి చాలా పెద్ద ఎత్తున సాక్ష్యాధారాలున్నా, వారు నిరపరాధులని క్రుశ్చేవ్ ప్రకటించాడు. కాని జినోవీవ్, కామెనేవ్ లు నిరపరాధులని కృశ్చేవ్ కూడా ప్రకటించలేదు. అలా ప్రకటించకుండా, వారి కాల్చివేతకు స్టాలిన్ నిరంకుశత్వం కారణమన్నాడు. సాక్ష్యాధారాలు నిరూపిస్తున్నట్లు వారు నేరస్తులైనప్పుడు వారి కాల్చివేతలు నిరంకుశత్వం అనడానికి లేదు.

'ప్రత్యేకం' వర్గానికి చెందిన కేసులలో చివరి ఉదాహరణ కృశ్చేవ్ ప్రస్తావించిన 10వ నంబరు కేసు:

"కేంద్ర కమిటీ ప్రెసైడియం నియమించబడిన ఒక పార్టీ కమిషన్ ..... 17వ మహాసభకు ఎన్నికైన అత్యధిక కేంద్ర కమిటీ సభ్యుల అణచివేత ఏ కారణాల వలన జరిగింది అనేది పరిశోధించడానికి ...."

కృశ్చేవ్, ఈ కమిషన్ 'కమ్యూనిష్టులకు వ్యతిరేకంగా తప్పుడు కేసులను సృష్టించడం, తప్పుడు ఆరోపణలు, సోషలిష్ట న్యాయసూత్రాలను ఘోరంగా ఉల్లంఘించడం వలన అనేకమంది అమాయకుల మరణాల వంటి అనేక విషయాలకు సంబంధించి వాస్తవాలను" నిరూపించిందని చెప్పాడు.

వాస్తవానికి, ప్రచురింపబడిన[176]. ''పోస్పెలోవ్ కమిషన్'' నివేదిక ఈ వాస్తవాలను నిరూపించలేదు. ఒక లక్ష్యంతో చేసిన ఈ అధ్యయనం, కృశ్చేవ్ కు

అనుకూలమైన నిర్ధారణలకు రావడానికి, ముందే నిర్ణయించుకున్న ఎజెండా తో సాగింది, అనేక కేసులలో ఈ అధ్యయానికి మద్దతుగా ఏ ఆధారాలూ లేవు. అంతేకాక ఈ కమిషన్ ఎక్కడా ఈ అధికార దుర్వినియోగానికి స్టాలిన్ బాధ్యుడని నిరూపించలేదు. చాలామంది అమాయకులు అన్యాయంగా కాల్చివేయబడ్డారని ఆ కాలంలో (1939లోనూ, ఆ తరువాత) కూడా విస్తృతంగా అంగీకరించిన విషయమైనందున ఇదేదో కొత్తగా కృశ్చేవ్ వెల్లడించినది ఏమీకాదు.

అ. – అబద్ధం

ఇక్కడ ఉన్న అతి పెద్ద వర్గం 'అ' – పూర్తి అసత్యాలు. ఈ అసత్యాలన్నీ సందర్భం మీద ఆధారపడుతాయి. ఏదో ఒక సందర్భంలో అవి వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయని గుర్తించగలుగుతాం. నిర్దిష్ట సందర్భం మీద ఆధారపడి, అవి అ.ఆ.స.ని. విభాగంలో చేరుతాయి.

కాని కొన్ని పచ్చి అబద్ధాలు. "వొరోన్ త్సేవ్ ఉత్తరం" (నం. 31) వంటివి దీనికి ఉదాహరణలు. ఇక్కడ కృశ్చేవ్ ఆఖరి పేరాను వదలివేశాడు. దానితో మొత్తం లేఖ అర్థమే తలక్రిందులయింది. ఈ ఆఖరి పేరా నిజానికి అతను చెప్పదలుచుకున్నదాన్ని ఖండిస్తుంది.

మరొక ఉదాహరణ "చిత్రహింసల టెలిగ్రాం" (No. 28), ఇక్కడ కూడా మళ్ళీ ఆ పత్రంలోని కీలకమైన భాగాలను వదిలి వేశాడు. ఆ టెలిగ్రాంలో స్టాలిన్ కరడుగట్టిన నేరస్తులపై హింసా ప్రయోగాన్ని ఆమోదిస్తూనే,[177] ఒక మినహాయింపుగా మాత్రమే హింసను ప్రయోగించాలి కాని సాధారణ నియమంగా పాటించరాదని చెప్పాడు. హింసను సాధారణ నియమంగా అనుసరించిన కొంతమంది ప్రముఖ యన్.కె.వి.డి. అధికారులను శిక్షించడం జరిగిందని (స్టాలిన్) చెప్పాడు. కృశ్చేవ్ ఉటంకింపు, అరుదైన సందర్భాలలో మాత్రమే హింసను ప్రయోగించాలని ఉన్న స్టాలిన్ ఆదేశంలోని భాగాన్ని తొలగించింది.

మూడవ ఉదాహరణ: యుద్ధ ప్రారంభ సమయంలో స్టాలిన్ కుప్పకూలిపోయాడన్న కృశ్చేవ్ ప్రకటన (నం. 34). ఈ ప్రకటనను, ఆ సమయంలో స్టాలిన్ తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరూ ఖండించారు. ఆ సమయంలో కృశ్చేవ్, స్టాలిన్ దగ్గర కాని, మాస్కోలో కాని లేడు, కీవ్ లో ఉన్నాడు.

♦

అధ్యాయం 11

కృశ్చేవ్ 'వెల్లడింపుల' ఫలితాలు

తప్పుడు పునరావాసాలు
తివెల్-పొస్తిషేవ్-కొసరేవ్-రుడ్జుటాక్-కాబకోవ్-ఎయిఖ్

కృశ్చేవ్ తన ప్రసంగంలో, 'కేంద్ర కమిటీ ప్రిసైడియం నియంత్రణలో ఏర్పాటు చెయ్యబడిన ఒక పార్టీ కమిషన్' –

'.....పార్టీ, సోవియట్, ఆర్థిక రంగ కార్యకర్తలు అనేకమందిని 1937-1938 సంవత్సరాలలో 'శతృవులు' గా ముద్ర వెయ్యడం జరిగింది. ఈ ముద్ర వెయ్యబడిన వారు శతృవులు, గూఢచారులు, విధ్వంసకారులు మొదలైనవారు కారనీ, ఎల్లప్పుడు నిజాయితీగా ఉన్న కమ్యూనిస్టులే అని నిర్ణయించిందని' చెప్పాడు.

ఆ తర్వాత కృశ్చేవ్ అనేక నిర్దిష్ట కేసుల గురించి చర్చించి వారందరూ నిరపరాధులని నిరూపించబడిందని చెప్పాడు.

యు.యస్.యస్.ఆర్ పతనం తరువాత, పీటర్ పోస్పెలోవ్ అధ్యక్షత వహించిన ఈ కమిషన్ నివేదించిన పత్రాలను ప్రచురించారు. అదే విధంగా పోస్పెలోవ్ నివేదికకు ఆధారమైన యు.యస్.యస్.ఆర్ ప్రధాన ప్రాసిక్యూటరు రుడెంకో (సంతకం చేసిన) పునరావాస నివేదికలను కూడా ప్రచురించారు.[178] పోస్పెలోవ్ నివేదికకు రుడెంకో పునరావాస నివేదికలు ఆధారమనీ, ఈ నివేదిక పునరావాస నివేదికలనుంచి సమాచారాన్ని సూటిగా స్వీకరించిందనీ, మక్కీకి మక్కీ ఉటంకింపులు, ఇతర పోలికలు, తెలియజేస్తాయి.

పోస్పెలోవ్ నివేదిక గురించి సీరియస్ గా పరిశీలించకుండా తేలికగా నమ్మే

ధోరణిలో కొన్ని మార్లు చర్చలు జరిగాయి, కాని ఈ ధోరణి అందులో ఉన్న తప్పులను వెల్లడించడంలో విఫలమైంది. ఈ వైఫల్యాలలో కొన్ని చాలా స్పష్టమైనవి. ఉదాహరణకు ఈ నివేదికలోని ఒక భాగం, ప్రతిపక్ష కార్యకలాపాల 'బ్లాకులు', 'కేంద్రాలు' అన్నీ కూడా యన్.కె.వి.డి పరిశోధకుల కల్పితాలని నిర్ధారించింది. మితవాదులతో కలిసి తన సమర్ధకులు ఏర్పరచిన ఒక బ్లాకు గురించి ట్రాట్స్కీ తన పత్రాలలో పేర్కొన్నాడు.[179] అందుచేత ఈ నిర్ధారణ నిజం కాదని మనకు తెలుసు.

కాని పునరావాస నివేదికలను ఎన్నడూ పరీక్షించలేదు. కృశ్చేవ్ ప్రసంగంలో ప్రస్తావించబడిన రోగొవిన్, నుమోవ్ వంటి వారి పునరావాసాల అధ్యయనాలు, కృశ్చేవ్ స్వంత జ్ఞాపకాల సారాంశం వంటివే. కృశ్చేవ్ స్వంత డబ్బా కథనాలను ఈ అధ్యయనాలు అంగీకరించాయి.[180]

ఈ క్రింది పేజీలలో కృశ్చేవ్ నివేదికలో ప్రస్తావించబడిన కొందరు పార్టీ నాయకుల పునరావాస నివేదికలను చర్చించి, ఈ నివేదికలలో ఉన్న అంశాలను యు.యస్.యస్.ఆర్ పతనం తర్వాత ప్రచురించబడిన ఇతర మూలాల నుండి మనం తెలుసుకున్నదానితో పోల్చి చూద్దాం. ముద్దాయిల అపరాధాన్ని లేక అమాయకత్వాన్ని కనుగొనడానికి ఈ పునరావాస నివేదికలను సంకలనం చెయ్యలేదనే నిర్ణయానికి మనం వచ్చాం. ఈ వ్యక్తులను గురించి ఇప్పుడు మనవద్ద ఉన్న సమాచారాన్ని కూడా వారు సమీక్షించలేదు. వారి నేర విచారణ, న్యాయ విచారణ ఫైళ్ళలో మనకు తెలియనిది మరేమున్నదో ఎవరికి తెలుసు?

అసలు పునరావాస నివేదికలను ఎందుకు తయారు చేశారు? కృశ్చేవ్ ప్రసంగంలో ప్రస్తావించబడిన కేంద్ర కమిటీ సభ్యులందరికి సంబంధించి, వారంతా నిర్దోషులని కృశ్చేవ్ చెబుతున్న దానికి మద్దతుగా, సత్యంగా అగుపించే పత్రాలను అతనికి అందించడమే ఈ పునరావాస నివేదికల లక్ష్యం.

క్రింది స్థాయి అధికారుల, తక్కువ స్థాయి పార్టీ సభ్యుల, తదితర వ్యక్తులకూ సంబంధించిన వేలాది పునరావాస నివేదికల విషయంలో ఇది కారణమై ఉండదు. అన్నీ కాకపోయినా, చాలా వరకు ఈ నివేదికలను ముద్దాయిల బంధువులు సమర్పించిన అర్జీల కారణంగా తయారు చేశారు, వీటిలో కొన్నింటిని ప్రచురించారు. ఈ కేసులలో గూడా ముద్దాయిలు నేరస్తులా లేక నిర్దోషులా అని నిర్ణయించడానికి సరైన నేర పరిశోధన జరిగిందని మనం నమ్మలేం. ఇందుకు ఉదాహరణ అలెగ్జాండర్ యూలోవిచ్ తివెల్ – లెవిట్.

తివెల్

ప్రచురింపబడని తివెల్ పార్టీ ఫైలును గెట్టీ చూడడం జరిగింది. ఆ ఫైల్లో ఉన్న తివెల్ కేసు సారాంశాన్ని ఆయన క్లుప్తంగా చెప్పాడు. 1937లో ఆయనకు విధించబడిన శిక్షనూ, ఆయనను పార్టీ నుండి బహిష్కరించడాన్నీ, 1957 లో (కృశ్చేవ్ రహస్య నివేదిక తర్వాత) యు.యస్.యస్.ఆర్ సుప్రీం కోర్టు తిరగదోడింది. కాని తివెల్ కేసును లోతుగా అధ్యయనం చేసినట్లు ఆధారాలు ఏమీ లేవు. సందేహాస్పదమైన, పరస్పర విరుద్ధమైన సాక్ష్యాల ఆధారంగా అతనికి శిక్ష పడింది అని మాత్రమే సుప్రీం కోర్టు చెప్పింది.[181]

ఇప్పుడు మన వద్ద తివెల్ కు సంబంధించిన సమాచారం చాలానే ఉంది. అతను "సోవియట్ మనిషి" కాదు అని గెట్టీ పేర్కొన్నాడు.[182] కామింటర్న్ మొదటి పది సంవత్సరాల అధికారిక చరిత్రను రాసిన వారిలో తివెల్ ఒకడు. పార్టీ 17వ మహాసభ వ్రాతప్రతులలో, 1934 ఫిబ్రవరి 2న జపనీస్ కమ్యూనిష్టు పార్టీ ప్రతినిధి 'ఒకానొ' ప్రసంగించినప్పుడు అనువాదకునిగా తివెల్ పేరును పేర్కొన్నారు.

పాశ్చాత్య దేశాలకు పారిపోయిన అలెగ్జాండర్ బార్మిన్ అనే సోవియట్ అధికారి, తివెల్, జినోవీవ్ కార్యదర్శిగా పనిచేశాడని రాశాడు. తివెల్ 'నాతో చేతులు కలిపిన వ్యక్తి' అని రాడెక్ చెప్పాడు. అతనికి జినోవీవ్ ముఠాతో సంబంధం ఉందని వాంగ్మూలం ఇచ్చాడు. 1937 విచారణలలో ప్రధాన ముద్దాయిలు, యూరి పియాటకోవ్, గ్రిగోరి సొకొల్నికోవ్ లు 'తివెల్' ను సహ కుట్రదారునిగా పేర్కొన్నారు. స్టాలిన్ ను హత్య చెయ్యడానికి కుట్ర పన్నుతున్న ట్రాట్స్కీ ముఠా సభ్యునిగా తివెల్ తనను కలిశాడని సొకొల్నికోవ్ చెప్పాడు.

సొకొల్నికోవ్ : 1935లో తివెల్ నా వద్దకు వచ్చి తనకు జాక్స్– గ్లాద్ నేవ్ ఉగ్రవాద ముఠాతో సంబంధం ఉందని చెప్పాడు. ఈ ముఠా తదుపరి కార్యక్రమాలను గురించి సూచనలను అడిగాడు.....

ప్రెసిడెంట్: ఎవరిని హత్య చెయ్యడానికి ఈ ముఠా ప్రయత్నిస్తోంది?

సొకొల్నికోవ్: స్టాలిన్ కు వ్యతిరేకంగా ఒక తీవ్రవాద చర్యను సిద్ధం చెయ్యమని తమకు ఆదేశాలు వచ్చాయని తివెల్ నాకు చెప్పాడు.... నాకు తివెల్ తో వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి, తివెల్ కు జాక్స్– గ్లాద్ నేవ్ ముఠాతో వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి. తివెల్ ఈ ముఠాలో స్వయంగా సభ్యుడా కాదా అన్నది నాకు తెలియదు.[183]

ఇక్కడ మరి కొంత కథ ఉంది. జినోవీవ్ లెనిన్ గ్రాడ్ పార్టీ కార్యదర్శిగా

ఉన్నప్పుడు, లెనిన్ గ్రాడస్కియా ప్రావ్దాకు సంపాదకునిగా పనిచేసిన జాక్స్– గ్లాద్ నేవ్, జినోవీవ్ కు బావమరిది. అప్పుడు పార్టీ నాయకులుగా ఉన్న బుఖారిన్, స్టాలిన్ లకు వ్యతిరేకంగా ట్రాట్స్కీయిష్టుల ప్రదర్శన విఫలమైన తరువాత, పార్టీ నాయకత్వానికి నిరసనగా అడాల్ఫ్ యోఫే ఆత్మహత్య తర్వాత (యోఫే నిబద్ధుడైన ట్రాట్స్కీ వాది), 1927 లో జాక్ అపార్టుమెంటులో జినోవీవ్ తో ఒక సమావేశం జరిగిందని విక్టర్ సెర్గీ రాశాడు. ఈ సమావేశంలో వారు ఒక రహస్య ప్రతిపక్షాన్ని నిర్మించాలని పథకం వేశారు.

విచారణ సందర్భంగా ఇచ్చిన వాంగ్మూలంలో సొకొల్నికోవ్, పియాటకోవ్ లు, తివెల్ గురించి ప్రస్తావించినందున, విచారణకు ముందు జరిగిన నేర పరిశోధనలో వారు మరింత వివరంగా అతని గురించి చెప్పి ఉంటారనడంలో సందేహం లేదు.[184] వారు విచారణలలో తివెల్ గురించి ప్రస్తావించిన సమయంలో తివెల్ జీవించే ఉన్నాడు. 1936 ఆగష్టు లో పార్టీ నుండి బహిష్కరించినప్పటికీ, అతన్ని ఇంకా అరెష్టు చెయ్యలేదు. బహుశా అదే నెలలో జరిగిన జినోవీవ్–కామినేవ్ ల విచారణల సందర్భంగా అతని పేరు బయటపడి ఉండవచ్చు. యఝోవ్ కూ, బుఖారిన్–కులికోవ్ లకూ మధ్య 1936 డిసెంబరులో జరిగిన ముఖాముఖి సంవాదంలో తివెల్ పేరును యఝోవ్ పేర్కొన్నాడు. కులికోవ్, బుఖారిన్ మీద ఆరోపణ చేసిన వ్యక్తులలో ఒకడు.[185]

గెట్టీ చెప్పినదాని ప్రకారం, 'ప్రజా శతృవు బిడ్డ' అని తన బిడ్డ మీద పడ్డ మరకను తొలగించే ఉద్దేశంతో తివెల్ వితంతువు చేసిన విజ్ఞప్తుల ఫలితంగా తివెల్ కు పునరావాసం కల్పించబడింది. అతనికి పునరావాసం కల్పించబడినప్పటికీ 1930ల చివరలో జరిగాయన్న కుట్రలలో తివెల్ కు భాగస్వామ్యం ఉందని నిరూపించే సాక్ష్యం చాలా ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొద్దిపాటి పత్రాలను పరిశీలించినా ఇది స్పష్టమవుతుంది. కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో ప్రస్తావించిన ప్రముఖ బోల్షివిక్ నాయకుల విషయంలో ఇది మరింత నిజం.

పొస్తిషేవ్

1937 ఫిబ్రవరి–మార్చి ప్లీనంలో "చాలామంది కేంద్ర కమిటీ సభ్యులు" "సామూహిక అణచివేతల యుక్తాయుక్తాల" గురించి ప్రశ్నించారనీ, 'పొస్తిషేవ్ మరింత సమర్ధవంతంగా ఈ సందేహాలను వ్యక్తపరిచాడనీ' కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో పేర్కొన్నాడు. 1995 మధ్యలో ఈ ప్లీనం చర్చల వ్రాతప్రతులను ప్రచురించే వరకూ కృశ్చేవ్ ప్రకటనలోని ఈ భాగం నిజమవునా కాదా అని పరిశీలించడం కుదరలేదు.[186]

ఈ ప్రకటన ఉద్దేశపూర్వకంగా చెప్పిన అబద్ధంగా తేలింది. వాస్తవంలో పావెల్

పొస్తిషేవ్ కాని మరే ఒక్క సభ్యుడు కాని ఆ ప్లీనంలో అణచివేతలను గురించి ప్రశ్నించలేదు.

కృశ్చేవ్ చేసిన వంచన దీనికంటే ఘోరమైనది. స్వయంగా పొస్తిషేవ్ భారీ అణచివేతలకు పాల్పడిన నేరస్తుడు. పొస్తిషేవ్ చర్యలను, తన ప్రాంతంలోని అమాయకులైన పార్టీ సభ్యుల 'నరమేధం..... కాల్చివేతలు" అని స్టాలిన్ వర్ణించాడు. ఈ కారణం చేతనే పొస్తిషేవ్ పార్టీ పదవినుండి, పాలిట్ బ్యూరోలో క్యాండిడేట్ సభ్యత్వం నుండి తొలగించబడి, కేంద్ర కమిటీ నుండీ, ఆ తరువాత పార్టీ నుండీ వెళ్ళగొట్టబడి, అరెస్టయి, విచారించబడి, కాల్చివేయబడ్డాడు. (పొస్తిషేవ్ గురించి కృశ్చేవ్ కథనం గురించి మా వివరణాత్మక విశ్లేషణనూ, మేము సేకరించిన సాక్ష్యాధారాలనూ మూడవ అధ్యాయంలో చూడండి.)

ఈ రోజుకి కూడా పొస్తిషేవ్ కేసు ఫైలు ప్రచురణకూ, లేదా కనీసం దానిని చూడడానికి కూడా, రష్యన్ ప్రభుత్వం అనుమతించడం లేదు.[187] పొస్తిషేవ్ ఒప్పుకోళ్ళూ, స్వయంగా చేసిన ప్రకటనలూ, అతనిపై ఆరోపణలు చేసిన వారూ, అతనిచే నేరారోపణకు గురైనవారూ చేసిన ప్రకటనలూ, నేరామోదపత్రాలూ, విచారణ వ్రాతపతులూ వంటివి పరిశీలించకుండా అసలేమి జరిగింది అనేది పూర్తిగా మనం చెప్పలేం. అమాయకులైనప్పటికీ అన్యాయంగా కాల్చివేయబడ్డారని కృశ్చేవ్ పేర్కొన్న వ్యక్తులందరి కేసుల పరిస్థితీ ఇదే.

దేశద్రోహ నేరానికి మరణదండన విధించబడిన వారి కుటుంబ సభ్యులు, వివిధ అధికారిక, అనధికారిక పద్ధతులలో వివక్షతకు గురిచెయ్యబడినందున, 'పునరావాసం' ఆ వ్యక్తుల కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది. అనేక కేసులలో కుటుంబ సభ్యులు పునరావాసానికి అర్జీ పెట్టుకున్నా, పొస్తిషేవ్ కేసులో మాత్రం కృశ్చేవ్ తనంతట తానే చొరవ తీసుకుని ఉండవచ్చు.

అందుచేత పొస్తిషేవ్ కేసులో కాని, మరే ఇతరుల కేసుల్లో కాని, పూర్తి కథ ఏమిటో మనకు తెలియదు. మనం చెయ్యగలిగింది ఏమిటంటే, ఇప్పుడు ప్రచురించబడిన పునరావాస నివేదికలను, బహిరంగమైన ఇతర మూలాల నుండి పొస్తిషేవ్ గురించి మనం తెలుసుకున్నదానితో సరిపోల్చి చూడడమే.

పోస్పెలోవ్ నివేదికలోని పొస్తిషేవ్ పునరావాసానికి సంబంధించిన భాగం, సంక్షిప్త పునరావాస నివేదిక కన్నా చాలా చిన్నది. పూర్తిగా దాని నుండే గ్రహించబడింది. ఈ భాగానికి స్టాలిన్ మీద వ్యక్తిగత దాడిని చేర్చారు.[188] వాటిని ప్రిసైడియం సభ్యులందరికీ పంపినందున కృశ్చేవ్ వాటిని తప్పక చూశాడు. వాటిలో కొన్నింటిపై

వారు సంతకం చేశారు, మరికొన్ని నివేదికలను వ్యక్తిగతంగా కృశ్చేవ్ కు పంపించారు.[189] మరింత విస్తృతమైన పునరావాస నివేదికపై మనమిక్కడ కేంద్రీకరించి పరిశీలిద్దాము.

ఒక విషయం మనకు వెంటనే స్పష్టమౌతుంది. అదేమిటంటే పొస్తిషేవ్ పునరావాస నివేదిక, చాలా అధిక సంఖ్యలో పార్టీ సభ్యులను చట్టవిరుద్ధంగా కాల్చి చంపడంలో అతని పాత్ర గురించి ఏమీ చెప్పదు. ఈ విషయం గురించి ఇప్పుడు మనవద్ద లిఖిత పూర్వక సమాచారం చాలా ఉంది.[190] ఈ విషయాన్ని ప్రస్తావించి ఉంటే పొస్తిషేవ్ పట్ల సానుభూతిని, స్టాలిన్ పట్ల ద్వేష భావాన్ని, ఈ నివేదిక ప్రేరేపించగలిగేది కాదు.

నిజంగా పొస్తిషేవ్ ను నిర్దోషిగా నిరూపించాలంటే దానిని అందులో చేర్చాలి, కాని ఈ నివేదికలో అలా చేర్చలేదన్నది గమనించాల్సిన విషయం. పొస్తిషేవ్ కేసును విశ్వసనీయంగా సమీక్షించాలంటే అతని ఆధ్వర్యంలో జరిగిన సామూహిక హత్యల విషయాన్ని తిరిగి పరిశీలించాల్సి ఉంటుంది. ఆ సమాచారాన్ని కూడా చేర్చి ఉంటే, దానిని కృశ్చేవ్ విస్మరించి ఉండేవాడు. కాని ఇది కాగితాల మీద ఒక ఆధారాన్ని వదలి ఉండేది. కృశ్చేవ్ రాజకీయ ప్రత్యర్థులలో ఒకరైన మాలటోవ్ లేదా కగనోవిచ్ లు పునరావాస నివేదికను చదివి, జరిగిన వంచనను గమనించి ఉండేవారు.

ఈ అణచివేతకు పొస్తిషేవ్ ను విమర్శించి, కేంద్రకమిటీ నుండి బహిష్కరించిన 1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనంలో కృశ్చేవ్ స్వయంగా ఉన్నాడు. పొస్తిషేవ్ ఏమి చేశాడో, ఏ కారణంచేత అతన్ని కేంద్ర కమిటీ నుండి బహిష్కరించారో కృశ్చేవ్ కు తెలుసు. పొస్తిషేవ్ ను పార్టీ నుంచి తొలగించే ప్రతిపాదనకు కృశ్చేవ్ స్వయంగా వోటు వేశాడనేదానిలో సందేహమేమీ లేదు.

సాక్ష్యాధారాలను పరిశీలిస్తే, పునరావాస నివేదిక, పోస్పెలోవ్ నివేదిక – రెండూ కూడా అసత్యాలనేది స్పష్టమౌతున్నది. పొస్తిషేవ్ కేసును నిజంగా సమీక్షించడానికి కాక అతన్ని నిరపరాధిగా ప్రకటించడానికి ఒక సాకును చూపడానికి తయారుచేసిన నివేదికలు ఇవి. కృశ్చేవ్ కు ఈ విషయం తప్పకుండా తెలుసు. కృశ్చేవ్ ఆదేశాలు లేకుండా ఈ పని చెయ్యడానికి ఎవరూ సాహసించే వారు కాదు.

పొస్తిషేవ్ పునరావాసం, అతనితోపాటు ఇతరులలో చాలామందికి, లేదా అందరికీ పునరావాసాల విషయంలో, కృశ్చేవ్ తో పాటు 1938 లో పాలిట్ బ్యూరోలో ఉన్న ప్రిసైడియం సభ్యులు – మాలటోవ్, కగనోవిచ్, మికోయాన్, వొరోషిలోవ్ లకు కేసు అంతా తెలిసే ఉంటుందన్నది గమనించాల్సిన అంశం.[191]

పొస్తిషేవ్ ను, ఒకటి లేదా పరిమిత సంఖ్యలో, మరణశిక్ష పడే తీవ్ర నేరాలకు

మాత్రమే విచారించి ఉండవచ్చు – ఉదాహరణకు, మితవాద–ట్రాట్స్కీవాద కుట్రలో పాల్గొన్నందుకు. ముద్దాయికి మరణ శిక్ష పడే అవకాశమున్న ప్రతి కేసులోనూ విచారించక పోవడం అమెరికాలోనూ సాధారణమే. మరణ శిక్ష పడే అవకాశమున్న ఇతర కేసులలో పొస్తిషేవ్ ను విచారించి ఉండక పోవచ్చు. ఒక మనిషిని ఒక మారే ఉరి తియ్యగలరు కదా!

కాని అటువంటి సందర్భంలో, అతనికి పూర్తిగా పునరావాసం కల్పించడానికి చెయ్యవలసినది ఏమిటంటే, **ఏ నేరానికి అతనికి మరణ శిక్ష పడిందో** ఆ కేసులో అతనికి పడిన మరణ శిక్షను కొట్టివెయ్యడమే. ఆ మరణ శిక్షను రద్దు చెయ్యగలిగితే అతను నిర్దోషే, దానర్థం అతనికి పడిన ఒకే ఒక శిక్ష రద్దయ్యింది. అదే జరిగినట్లు కనుపిస్తున్నది. ఇదే విధంగా పోస్పెలోవ్ నివేదిక ఆధారంగా పునరావాసం పొందిన అందరి విషయంలో కాకపోయినా, చాలా మంది విషయంలో జరిగి ఉండవచ్చు.

మితవాద – ట్రాట్స్కీవాద కుట్రలో పాల్గొన్నట్లూ, పోలెండు తరపున గూఢచర్యం జరిపినట్లూ పొస్తిషేవ్ నేరాన్ని ఆమోదించాడని ఆ నివేదిక నిర్ధారిస్తున్నది. ఈ నేరంలో తన సహచరులని పొస్తిషేవ్ చెప్పిన వారిలో కొంతమంది తమ నేరామోద వాంగ్మూలాలలో పొస్తిషేవ్ పేరును పేర్కొనలేదు, లేదా తమ కుట్రల లక్ష్యం పొస్తిషేవ్ అని చెప్పారు.[192]

ఈ నివేదికలోని కొన్ని విషయాలు వింతగా ఉంటాయి.

- *తనూ, బాల్టిస్కీ, యకీర్ లూ, తమ సోవియట్ వ్యతిరేక పథకంలో పొస్తిషేవ్ ను ఉపయోగించుకునే ప్రయత్నం చేశామనీ కాని విఫలమయ్యామని పోపోవ్ తన వాంగ్మూలంలో చెప్పాడు. ఇది ఆసక్తికరమైన విషయం! పొస్తిషేవ్ అమాయకుడైతే, తనను కుట్రలో భాగస్వామిగా చేర్చుకొనడానికి జరిగిన ప్రయత్నాలను అతను (సంబంధిత అధికారులకు) తప్పక చెప్పి ఉండేవాడు. అతనలా చేసి ఉంటే ఈ వాస్తవం అతని కేసులో ఒక అనుకూల అంశంగా తప్పనిసరిగా గుర్తించబడేది. కాని అతను అలా చేశాడనడానికి ఆధారాలు లేకపోతే అతను అమాయకుడు ఎలా అవుతాడు?*
- *తుఖాచ్ వస్కీతోపాటు విచారించబడి, కాల్చివేయబడిన సైనిక కమాండర్లలో ఒకడైన యకీర్, పొస్తిషేవ్ ను తన సహకుట్రదారులలో ఒకడిగా పేర్కొన్నాడు, కాని 'తన నేరామోద వాంగ్మూలాలలో వేటిలోనూ' పొస్తిషేవ్ ను పేర్కొనలేదు. పొస్తిషేవ్ గురించి యకీర్ ను ప్రత్యేకంగా ప్రశ్నించారా? అలా కాకపోతే పొస్తిషేవ్ పేరును అతను ప్రస్తావించకపోవడం అంత ముఖ్యమైన విషయం కాకపోవచ్చు. ఈ వివరాలను నివేదికలో ఎందుకు చేర్చలేదు?*

- *'యన్.వి. కొసియర్ విచారణ ప్రారంభంలో,యుక్రెయిన్ లో జరిగిన సైనిక కుట్రలో పొస్తిషేవ్ ఒక కుట్రదారుడు అని పేర్కొన్నాడు. తర్వాత ఆ వాంగ్మూలాన్ని వెనుకకు తీసుకున్నాడు, ఆ తర్వాత మళ్ళీ ఆ విషయాన్ని ధృవీకరించాడు.' నేరామోదం నేరాన్ని రుజువు చెయ్యనట్లే, నేరామోద ఉపసంహరణ నేరం జరుగలేదని సూచించదు.*
- *"కొసియర్ కేసు ఫైలులో, పొస్తిషేవ్ కు కొసియర్ కు మధ్య చాలా అసాధారణ వ్యక్తిగత సంబంధాలున్నాయనీ, కాని పొస్తిషేవ్ యుక్రెయిన్ లోని ప్రతీఘాత విప్లవ సంస్థల సాధారణ కేంద్ర సభ్యుడు కాదనీ, ధృవీకరిస్తూ యన్.కె.ఏంటిపోవ్ ఇచ్చిన ప్రకటన ఉంది."*
- *1937 మార్చి తర్వాత పొస్తిషేవ్ ను యుక్రెయిన్ నుండి క్యుబిషేవ్ ఒబ్లాస్ట్ (రాష్ట్ర) కార్యదర్శి పదవికి బదిలీ చేశారు. యుక్రెయిన్ కుట్రల నాయకత్వంలో అతను లేడన్న వాస్తవం అతను మరే నేరం చెయ్యని నిర్దోషి అని నిరూపించదు.*
- *ప్రాథమిక విచారణ సందర్భంలో పొస్తిషేవ్, యు.యన్.యన్.ఆర్ విదేశ వ్యవహారాల ప్రజా కమిస్సారియేట్ తూర్పు డివిజన్ సభ్యులైన బి. ఎన్. మెల్నికోవ్, ఐ. కోజ్లోవస్కీల ద్వారా జపాన్ గూఢచార విభాగంతో తను సంబంధాలు ఏర్పరుచుకున్నానని అంగీకరించాడు. బి. ఎన్. మెల్నికోవ్ తను జపాన్ గూఢచార విభాగంతో చేతులు కలిపి నేరం చేశానని తన వాంగ్మూలంలో ఒప్పుకున్నప్పటికీ, పొస్తిషేవ్ గురించి ఏమీ చెప్పలేదు. బి. ఐ. కోజ్లో వస్కీ అరెష్టు కూడా కాలేదు. ఈ విధంగా యుక్రెయిన్ లో తన విప్లవ ప్రతీఘాత కార్యక్రమాల గురించీ, జపాన్ గూఢచార విభాగంతో తన సంబంధాల గురించీ, పొస్తిషేవ్ ఒప్పుకోలు ధృవీకరించబడలేదు. ప్రస్తుతం నిరూపితమైనట్లు, ఈ ఒప్పుకోళ్ళను యన్.కె.వి.డి వక్రీకరించింది".*

పైన చెప్పిన దానికి భిన్నంగా, తను జపాన్ ఏజంటుననీ, మెల్నికోవ్ తన సహచరుడనీ పొస్తిషేవ్ ఒప్పుకుంటే, మెల్నికోవ్ స్వయంగా తను జపాన్ ఏజంటునని అంగీకరిస్తే, మెల్నికోవ్ పొస్తిషేవ్ పేరును ప్రస్తావించాడా లేదా అనే దానితో సంబంధం లేకుండా, పొస్తిషేవ్ నేరస్తుడని ఇది రుజువు చేస్తుంది తప్ప అతను నేరం చెయ్యలేదని నిరూపించదు.

ఒక నిర్దిష్ట విచారణ రాతప్రతిని తనూ, మరొక దర్యాప్తు దారుడు విజెల్, జి.యన్. లులోవ్ యొక్క సూచనలపై రాసినట్లు దర్యాప్తుదారుడు పి.ఐ. సెర్పంటో, యన్.కె.వి.డి. ముందు అంగీకరించాడు. లులోవ్ బహుశా వారి పై అధికారి అయి ఉంటాడు. ఈ రాతప్రతిలోని విషయాలను ధృవీకరించమని పొస్తిషేవ్ ను లులోవ్

హెచ్చరించాడు. కేసుల వక్రీకరణలో సెర్పెంటో స్వయంగా పాల్గొన్నాడని చెప్పడం జరిగింది. పొస్తిషేవ్ విచారణలో ఒకే ఒక్క సందర్భంలో వక్రీకరణలో తాను సహకరించినట్లు సెర్పెంటో అంగీకరించాడు. కాని ఈ ప్రత్యేక విచారణ విషయాల గురించి సూచన ఏదీ లేదు. ఇక్కడ ఒకే ఒక్క విచారణ జరిగిందని మాత్రమే మనకు తెలియజేయబడింది.

పొస్తిషేవ్ పునరావాస నివేదిక యొక్క అంతిమ ప్రకటన కేవలం ఈ విధంగా చెప్పింది:

'పొస్తిషేవ్ కేసును మూసివేసి అతనికి పునరావాసం కల్పించే ఉద్దేశంతో, యు.యస్. యస్.ఆర్ సుప్రీం కోర్టు మిలిటరీ కొలీజియం అతనికి విధించిన శిక్షను రద్దు చెయ్యడం సాధ్యమని ప్రాసిక్యూటర్ ఆఫీసు భావిస్తోంది. పొస్తిషేవ్ కేసును మూసివేసి, అతనికి మరణానంతర పునరావాసం కల్పించడానికై, విధించబడిన శిక్షను ధృడంగా వ్యతిరేకించడం సాధ్యమని ప్రాసిక్యూటర్ కార్యాలయం భావిస్తున్నది. మేము మీ ఆమోదాన్ని కోరుతున్నాము.'

ఈ పునరావాస పత్రం మీద 1955 మే 19 తేదీ ఉంది. రెండు నెలల తరువాత 1955 జులై 18న యుఖనోవ్ పునరావాస నివేదికలో ఈ విధంగా చెప్పారు:

'యుఖనోవ్ కేసు దర్యాప్తును యు.యస్.యస్.ఆర్. యన్.కె.వి.డి మాజీ అధికారులు లులోవ్, సెర్పెంటోలు చేసినట్లు రుజువైంది. తర్వాత ఈ ఇద్దరూ రాజ్య భద్రతా సంస్థలలోకి చొరబడిన నేరస్తులుగా బహిరంగమయ్యారు. దర్యాప్తులను వక్రీకరించడంతో పాటు అనేక నేరాలు చేసినందుకు గాను వీరికి మరణ శిక్ష విధించబడింది.

లులోవ్ క్రిమినల్ కేసు ఫైలు నుండి అతని విదేశీ మూలాలు స్పష్టంగా వెల్లడయ్యాయి. లులోవ్ సోదరుడు మెండెల్ పాలస్తీనాలో పెద్ద పెట్టుబడిదారుడు. 'జినోవీవ్' ప్రసంగాలను ఆమోదిస్తూ అతను 'జినోవీవ్' కు రాసిన నోటు అతని కేసు ఫైలులో ఉన్నది. సెర్పెంటో, 1934లో సారటోవ్ యూనివర్సిటీలో ఒక విప్లవ ప్రతీఘాత ట్రాట్స్కీవాద ముఠాలో సభ్యుడని అతని కేసు ఫైలు స్పష్టం చేస్తోంది. ఆ సమయంలో సెర్పెంటోను ప్రభుత్వేతర ఏజెంటుగా, పరిశీలకునిగా, యన్.కె.వి.డి రిక్రూట్ చేసింది. 1937లో యు.యస్.యస్.ఆర్ యన్.కె.వి.డి లో ప్రభుత్వ అధికారిగా సెర్పెంటో బదిలీ అయ్యాడు.

అరెష్టు చేసిన వ్యక్తులను విచారించే సందర్భంలో, నిరపరాధులకు, ప్రత్యేకించి ప్రముఖ నాయకులు, సోవియట్ కార్యకర్తలకు వ్యతిరేకంగా తప్పుడు నేరారోపణలను చెయ్యమని బలవంతపెట్టినట్లు రుజువు చేసే అనేక వాస్తవాలు

సెర్పెంటో, లులోవ్ ల ఒప్పుకోళ్ళలో ఉన్నాయి. సెర్పెంటో, లులోవ్ లు, పార్టీలోని, ప్రభుత్వంలోని కొందరు నాయకుల గురించి తప్పుడు వాంగ్మూలాలు బలప్రయోగం ద్వారా సేకరించి తప్పుడు క్రిమినల్ కేసులు పెట్టారు. ఆ విధంగా ఇప్పుడు పూర్తిగా పునరావాసం కల్పించబడిన పొస్తిషేవ్,తదితర కేసులతో సహా అనేక కేసులను సెర్పెంటో, లులోవ్ లు వక్రీకరించారు.[193]

ఒక్క మాటలో చెప్పాలంటే, లులోవ్, సెర్పెంటోలు, మితవాదుల (లులోవ్ –జినోవీవ్), ట్రాట్స్కీ (సెర్పెంటో) అనుయాయులని ఆరోపించబడింది. పొస్తిషేవ్ విషయంలో దీనర్థం ఏమిటో దిగువన చూస్తాము. కాని ఇది ట్రాట్స్కీవాదుల కుట్రలు ఉన్నాయని ధృవీకరిస్తుంది. ట్రాట్స్కీవాదుల కుట్రలున్నాయనే విషయాన్ని ఆ తర్వాత తొమ్మిది నెలలలోపే పోస్పెలోవ్ నివేదిక ఖండించింది.

యన్.కె.వి.డి లో యఝోవ్ కుడి భుజం మిఖాయిల్ ఫ్రినోవస్కీ ఒక దర్యాప్తు సందర్భంలో చేసిన ప్రకటన నుండి, యుఖనోవ్ నివేదిక యధాతధంగా (verbatim) ఉటంకించింది. ప్రభుత్వ వ్యతిరేక మితవాద– ట్రాట్స్కీవాద కుట్రలో తన నాయకత్వ పాత్రను కప్పి పుచ్చుకోవడానికి, చిత్రహింసల ద్వారా రాబట్టిన వాంగ్మూలాల ఆధారంగా యఝోవ్ తప్పుడు కేసులను ఎలా సృష్టించాడో ఆ ప్రకటనలో ఫ్రినోవస్కీ వివరంగా చెప్పాడు. ఎంపిక చెయ్యబడిన భాగాలు మాత్రమే తరచు ఈ డాక్యుమెంటులో ఉటంకించారు. మొట్టమొదటి మారుగా ఇటీవలనే ఈ పత్రాన్ని రష్యాలో ప్రచురించారు (2006 ఫిబ్రవరిలో).[194]

ఇదంతా కూడా మనకు కొన్ని ముఖ్య విషయాలను తెలియజేస్తుంది.

- న్యాయస్థానంలో విచారించి కాల్చివేసే ముందే పొస్తిషేవ్ ను ఒక సారి విచారించారు.
- పొస్తిషేవ్ కు వ్యతిరేకంగా లులోవ్, సెర్పెంటో లు తప్పుడు కేసులు సృష్టించిన విధంగానే, యఝోవ్ కూడా అసత్యపు వాంగ్మూలాలను సృష్టించి తప్పుడు కేసులు పెట్టిన పద్ధతిని అతని కుడి భుజమైన ఫ్రినోవస్కీ వర్ణించినట్లు అతన్ని ఉటంకించారు.
- దీనర్థం, 1938 నవంబరులో యఝోవ్ స్థానంలో బెరియా వచ్చిన తర్వాత, బెరియా హయాంలో పొస్తిషేవ్ కేసును సమీక్షించడం జరిగింది. స్పష్టంగా ఈ సమీక్ష 1938 ఫిబ్రవరి 26న పొస్తిషేవ్ ను విచారించి, కాల్చిచంపి వెయ్యడానికి ముందే జరిగింది.[195] పొస్తిషేవ్ ను ప్రశ్నించిన సెర్పెంటోను, అతని కమాండరు లులోవ్ ను, తప్పుడు కేసులు సృష్టించినందుకు గాను న్యాయస్థానంలో విచారించి కాల్చివేశారు. అంటే ఇది కూడా బెరియా హయాంలోనే జరిగింది.

- పొస్తిషేవ్ పునరావాస నివేదికలో పార్టీ నాయకుల సామూహిక అణచివేత అంశం అసలు తలెత్తలేదు కూడా. అయినా పునరావాస నివేదిక మాతృకను సమర్పించిన రెండు నెలల తరువాత పొస్తిషేవ్ కు పూర్తి పునరావాసం కల్పించారు.
- పొస్తిషేవ్ తన నేరామోద వాంగ్మూలంలో నిందితులుగా పేర్కొన్న అనేకమంది తిరిగి (కొసియర్) అతనిపై ప్రత్యారోపణ చేశారు, లేదా నేరస్తుడని ప్రత్యారోపణ చెయ్యలేదు (యాకిర్, అంటిపోవ్, మెల్నికోవ్ లు), కాని అతను నిర్దోషి అని కూడా చెప్పలేదు.
- పొస్తిషేవ్ కు వ్యతిరేకంగా కుట్ర పన్నామని అంగీకరించిన కొందరు కుట్రలున్నాయన్న విషయాన్ని ధృవీకరించారు.
- ఒక వేళ పొస్తిషేవ్ కుట్రలో భాగస్వామి అయి ఉంటే, ఆ విషయం ఏ కొద్దిమందికో తప్ప తెలియదు. అందుచేత ఇతర కుట్రదారులు పొస్తిషేవ్ కు వ్యతిరేకంగా తాము కుట్ర పన్నామని నేరామోద వాంగ్మూలమిచ్చినా అది పొస్తిషేవ్ నేరస్తుడు కాదని నిరూపించదు.

ముగింపు

పొస్తిషేవ్ పునరావాస నివేదిక ఒక మోసం అనేదే ఈ విషయాలన్నింటినీ వివరించగల ఒకే ఒక సూత్రీకరణ. పొస్తిషేవ్ కు వ్యతిరేకంగా ఉన్న ఏ ముఖ్య ఆరోపణపైనా దర్యాప్తు నిజంగా జరగలేదు, అందుచేత ఆ ఆరోపణలు అసత్యాలని రుజువు కాలేదు. ఈ నివేదిక ఉద్దేశం పొస్తిషేవ్ దోషా లేక నిర్దోషా అని నిగ్గుదేల్చడం కాదు. పొస్తిషేవ్ ను కాల్చివేయడానికి స్టాలిన్ ను బాధ్యుడిని చేసి నిందించడానికి ఒక సాకుగా కృశ్చేవ్ కు ఉపయోగపడేందుకు చేయబడిన ఒక మోసపూరిత పరిశోధన ఇది.

ఈ పునరావాస నివేదికలను ఆధారం చేసుకొని తయారుచేసిన పోస్పెలోవ్ నివేదిక మరొక మోసం. పొస్తిషేవ్ గురించి అందులో రాసిన భాగం చాలా తక్కువ వివరాలు ఇస్తుంది, స్టాలిన్ ను మరింత నేరుగా నిందిస్తుంది. కేసును విశ్లేషించడానికి కాక కేవలం స్టాలిన్ ను దోషిగా నిరూపించే ఉద్దేశంతో తయారు చెయ్యబడింది ఈ నివేదిక.

కొసరేవ్

అలెగ్జాండర్ కొసరేవ్ పునరావాస నివేదిక మనకు లభ్యమవుతోంది.[196]

పోస్పెలోవ్ నివేదికలో కాని, పోస్పెలోవ్–అరిస్టోవ్ ల ప్రసంగ పాఠ ముసాయిదాలో కాని,[197] లేదా కృశ్చేవ్ చేర్పులున్న ముసాయిదాలో కాని, అతని గురించి ప్రత్యేక విభాగమేదీ లేదు.[198] అందుచేత కృశ్చేవే దానిని స్వయంగా అందులో చేర్చాడు. పోస్పెలోవ్ నివేదిక, పోస్పెలోవ్–అరిస్టోవ్ ల ముసాయిదాల మీదనే కాక పునరావాస నివేదికల మీద కూడా కృశ్చేవ్ ఆధారపడ్డాడనే దానికి ఇది ఉత్తమ సాక్ష్యంగా నిలుస్తుంది.

పొస్తిషేవ్ కేసులో మనకు తెలిసిన దాని కంటే చాలా తక్కువే కొసరేవ్ గురించి తెలుస్తోంది. ఎందుకంటే కొసరేవ్ కేసుకు సంబంధించి రష్యన్ ప్రభుత్వం ఏ సమాచారమూ విడుదల చెయ్యలేదు. 1954 ఆగష్టు 4వ తేదీతో ఉన్న అతని పునరావాస నివేదిక, బెరియా వ్యక్తిగత కక్ష కారణంగా 1938 నవంబరు 28న అతన్ని అరెష్టు చేశాడని చెబుతుంది. మొట్టమొదట కొసరేవ్ తాను ఏ విధమైన దేశద్రోహ నేరం చేశాననీ అంగీకరించలేదు, కాని అతన్ని కొట్టి హింసించిన తర్వాత, డిసెంబరు 5న ఒక తప్పుడు నేరామోద పత్రం మీద సంతకం చేశాడు. ఆ పత్రంలో, సోవియట్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి పన్నిన మితవాద–ట్రాట్స్కీవాద కుట్రలో తాను భాగస్వామినని అంగీకరించాడు.

ప్రతీదానికీ బెరియాను నిందించడం జరుగుతోంది. జార్జియన్ బోల్షివిక్ పార్టీ చరిత్రను వక్రీకరించినందుకూ, పాత జార్జియన్ బోల్షివిక్ పార్టీ నాయకులను అణచివేసినందుకూ కొసరేవ్ బెరియాను అవహేళన చేశాడనీ, అందువలన బెరియాకు కొసరేవ్ అంటే ద్వేషం ఉందనీ చెప్పబడుతోంది. యన్.కె.వి.డి ఉన్నతాధికారిగా తనకు చిక్కిన మొదటి అవకాశాన్ని ఉపయోగించుకొని కొసరేవ్ నూ, అతని భార్యనూ బెరియా అరెష్టు చేశాడు, నేరాన్ని ఆమోదించడానికి తిరస్కరించినప్పుడు, నేరాన్ని ఆమోదిస్తూ తప్పుడు వాంగ్మూలం ఇచ్చేవరకూ కొసరేవ్ ను బెరియా కొట్టించాడు, అని చెప్పబడుతోంది.

వాలెంటినా పికినా, కొసరేవ్ తో పాటు కామ్సోమల్ లో పని చేసిన కార్యకర్త. బెరియా, తన కుడి భుజమైన బోగ్డాన్ కోబులోవ్, ప్రధాన దర్యాప్తు అధికారి లెవ్ ష్వార్ట్ మాన్ లను పికినా ను కొట్టమని ఆదేశించాడని ఆరోపించబడింది. అయినా ఆమె కొసరేవ్ కు వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణ చెయ్యడానికి నిరాకరించింది. విచారణ సమయంలో తన నేరాన్ని అంగీకరిస్తే ప్రాణాలతో విడిచి పెడతామని బెరియా, కొబులోవ్ లు కొసరేవ్ కు హామీ ఇచ్చినందునే, విచారణలో అతను తన నేరాన్ని అంగీకరించాడని మనకు చెబుతున్నారు. ఆతరువాత కొసరేవ్ అప్పీలును

కోర్టుకు పంపడానికి బెరియా తిరస్కరించాడు. కొసరేవ్ ను కాల్చివేశారు. – ఇదీ కథ.

1953లో కృశ్చేవ్, బెరియానూ, కోబులోవ్ తో సహా అతని (బెరియా) సన్నిహిత సహచరులను ఏడుగురినీ, కాల్చి వేయించాడు. పునరావాస నివేదికలోని దాదాపు మొత్తం సమాచారాన్ని, కొసరేవ్ వితంతువుతో పాటు, దర్యాప్తు అధికారి ష్వార్ట్ మాన్ ఇచ్చాడు. 1955లో కృశ్చేవ్ అతన్ని కూడా కాల్చివేయించాడు. ఆ నివేదిక చెప్పిన 'బెరియా భీభత్సకాండ' కథనం గూడా కృశ్చేవ్ ప్రచారం చేసిన ఇతర కథనాల వంటిదే. ఎటువంటి రాజకీయ కారణం లేకుండానే, కేవలం కక్ష తీర్చుకొనడానికే బెరియా ఇదంతా చేశాడని చెప్పబడింది.

కొసరేవ్ పై రాజకీయ ఆరోపణలు ఉన్నాయని ఇతర పత్రాలద్వారా మనకు తెలిసినందున ఈ కథనమే అనుమానాస్పదమైనది. వీటిని ఈ దిగువన (#24) క్లుప్తంగానూ, ఈ అధ్యయన భాగంలో మరికొంత వివరంగానూ, మనం సమీక్షిద్దాము. పునరావాస నివేదిక వాటిని ఖండించడం మాట అటుంచి, కనీసం వాటి గురించి ప్రస్తావించనన్నాలేదు.

రోగొవిన్ ఒక ఉదంతం ఉటంకించాడు. లెనిన్ గ్రాడ్ కామ్సోమాల్ మాజీ నాయకుడు సెర్జీ ఉట్కిన్ ను 1938లో కొసరేవ్ కలిసినప్పుడు, అసత్యపు ఆరోపణలు చెయ్యమని యన్.కె.వి.డి తనను బలవంతపెట్టిందని అతను కొసరేవ్ కు ఫిర్యాదు చేశాడు. కొసరేవ్ అప్పుడు ఉట్కిన్ గురించి యఝోవ్ కు చెప్పగా అతన్ని 16 సంవత్సరాలు నిర్బంధ శ్రమ క్యాంపుకు పంపారు. కొసరేవ్, యఝోవ్ ల మధ్య ఉన్న సన్నిహిత సంబంధం గురించి యఝోవ్ మేనల్లుడు అనటోలీ బాబులిన్ కూడా ధృవీకరించాడు. అతని ప్రకటనను ఇటీవలనే ప్రచురించారు.

గోర్బచేవ్ కాలంలో ప్రచురించిన వాటి పై ఆధారపడిన రోగొవిన్ కథనం ప్రకారం, వాస్తవానికి 1938 నవంబరు 19–22 లలో కామ్సోమాల్ కేంద్ర కమిటీ ప్లీనం జరిగిన వెంటనే కొసరేవ్ ను అరెస్టు చేశారు. ఈ సమావేశంలో పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులలో చాలామంది – స్టాలిన్, మాలటోవ్, కగనోవిచ్, ఆంద్రీవ్, ఝుడ్నోవ్, మాలెంకోవ్, ష్కిరియటోవ్ లు – ప్రసంగించారు. మిషాకొవా అనే కామ్సోమాల్ కేంద్ర కమిటీ శిక్షకుడు ఛువాషియా లో అనేక మంది కామ్సోమాల్ సభ్యులను ద్రోహులుగా వెల్లడించాడు. కొసరేవ్ అతని సహచరులూ, మిషాకొవాను పదవినుండి తొలగించి వేధించారు.

అకాకీ గెలద్జే మొదట కామ్సోమోల్ లో ఉండేవాడు. తరువాత అతను జార్జియా పార్టీ నాయకుడయ్యాడు. అతను 1960లలో రాసిన జ్ఞాపకాలను 2001 లో ప్రచురించారు. ఈ జ్ఞాపకాలలో అతను స్టాలిన్ తో తన సమావేశాల గురించి

రాశాడు. తాను ఎంతో గొప్పగా ఆరాధించిన కొసరేవ్ గురించి 1950 దరిదాపుల్లో స్టాలిన్ ను అతను అడిగాడు. కొసరేవ్ పై వచ్చిన ఆరోపణలను తాను నమ్మననీ, ఎక్కడో తప్పు జరిగి ఉంటుందనీ అతను స్టాలిన్ తో చెప్పాడు.

స్టాలిన్ అతను చెప్పినదంతా ప్రశాంతంగా విని, తనతో సహా, ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారని జవాబిచ్చాడు. పాలిట్ బ్యూరో కొసరేవ్ కేసును రెండు మార్లు చర్చించి, యన్.కె.వి.డి నివేదికలను పరిశీలించి, కొసరేవ్ పై చెయ్యబడిన ఆరోపణలు నిజమా కాదా అని పరిశీలించడానికి అండ్రీవ్, ఝుడ్నోవ్ లను నియమించిందని స్టాలిన్ చెప్పాడు. ఆ తరువాత గెలద్జే తన జ్ఞాపకాలలో, ఆండ్రీవ్, ఝుడ్నోవ్ ల ప్రసంగాలతో సహా కామ్సోమోల్ ప్లీనం వ్రాత ప్రతులనూ, ష్కిరియటోవ్ నివేదికనూ చదివాననీ, కొసరేవ్ కు వ్యతిరేకంగా గట్టి కేసు ఉందని పూర్తిగా నమ్ముతున్నాననీ రాశాడు.

కొసరేవ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన తీవ్ర రాజకీయ ఆరోపణలు ఉన్నాయి. మితవాద–ట్రాట్స్కీ వాద కుట్రలో తాను స్వయంగా నాయకత్వం వహించానని అంగీకరించిన యఝోవ్ తో సంబంధాల గురించి కూడా ఆ ఆరోపణలలో ఉండి ఉంటాయి. కామ్సోమాల్ ప్లీనం వ్రాతప్రతి, యన్.కె.వి.డి దర్యాప్తు నివేదికలూ, బహుశా మరికొన్ని సాక్ష్యాధారాలు కృశ్చేవ్ కాలంలో కూడా ఉన్నాయి, బహుశా ఇప్పుడు కూడా ఇంకా ఉండే ఉంటాయి. ఈ పత్రాలను చరిత్ర పరిశోధకులకు ఇవ్వలేదు.

1964 లో పదవినుంచి తొలగించబడిన తర్వాత కృశ్చేవ్ ప్రచురించిన జ్ఞాపకాలలో కొసరేవ్, మిషకోవ్ ల గురించీ, కొసరేవ్ పై వచ్చిన ఆరోపణలను గురించీ ప్రస్తావించాడు. బెరియా ప్రతీకారం గురించి అక్కడ ఏమీ రాయలేదు.[199] అయినా 1954 ఆగష్టులో సమర్పించబడిన రుడెంకో నివేదిక ఈ విషయాలేవీ ప్రస్తావించకుండా, ప్రతీ విషయానికీ బెరియా ప్రతీకార కాంక్ష కారణమని నిందించింది!

నిజమేమైనప్పటికీ, ఇదంతా వాస్తవం కాదని మనం గట్టిగా నమ్మవచ్చు. కృశ్చేవ్ తన రహస్య ప్రసంగానికి ఆధారంగా చేసుకున్న పునరావాస నివేదిక ఇది.

రుడ్జుటక్

తుఖాచ్ వస్కీ ఇతర సైనికాధికారులూ అరెస్టు చెయ్యబడిన 1937 మే నెలలోనే ఇయాన్ రుడ్జుటక్ కూడా అరెస్టయ్యాడు. అతనికి ఆ కుట్రతో సంబంధం ఉందని ఆరోపణ చెయ్యబడింది.[200] సైనిక సోవియట్ విస్తృత సమావేశంలో మితవాద–ట్రాట్స్కీవాద–తుఖాచ్ వస్కీల కుట్ర గురించి మాట్లాడుతూ స్టాలిన్, ఆ సమావేశం

జరిగిన రోజుకు గుర్తించబడిన 13 మంది కుట్రదారులలోనూ రుడ్జుటక్ ఒకడని పేర్కొన్నాడు.[201]

1954 డిసెంబరు 24 నాటి పునరావాస నివేదికలో దీనిని గురించి ఏమీ చెప్పలేదు.[202] ప్రాథమిక ఒప్పుకోలులో రుడ్జుటక్ తన సోవియట్ వ్యతిరేక కార్యకలాపాలను ధృవీకరించాడనీ, కాని ఒప్పుకోలు వ్యాఖ్యలు 'వైరుధ్యపూరితంగా, అనిర్దిష్టంగా (అంటే ప్రత్యేకంగా కాకుండా), నమ్మలేని విధంగా' ఉన్నాయనీ, విచారణలో రుడ్జుటక్ తన ఒప్పుకోలులో చెప్పినదాన్ని, 'ఊహలు' అని చెప్పి తిరగదోడాడనీ, మనకు చెప్పడం జరిగింది. సైనిక కుట్రలో అతని పాత్ర గురించి ఏమీ చెప్పలేదు.

పోస్పెలోవ్ నివేదికలోని రుడ్జుటక్ కు సంబంధించిన చిన్న సెక్షన్ పూర్తిగా ఈ పునరావాస నివేదికపై ఆధారపడింది.[203] '1955లో ఎంతో జాగ్రత్తగా చేసిన ఒక పరిశీలన, రుడ్జుటక్ కు వ్యతిరేకంగా తప్పుడు కేసు పెట్టబడిందనీ, అపవాదుల ఆధారంగా అతనికి శిక్ష విధించడం జరిగిందనీ నిర్ణయించింది' అని పోస్పెలోవ్ నివేదిక చేర్చింది. మనం కింద నిరూపిస్తున్న విధంగా ఇది అబద్ధం. రుడ్జుటక్ పునరావాస నివేదిక నిజాన్ని మరుగుపరిచే చర్య.

చాలామంది ముద్దాయిలు రుడ్జుటక్ పై నేరారోపణ చేశారు. పునరావాస నివేదిక వివిధ విధాలుగా ఈ ఆరోపణలను కొట్టిపడేసింది:

- *కొందరు (మగాలిఫ్, ఎయిఖ్ తదితరులు) తమ నేరామోద వాంగ్మూలంలో 'రుడ్జుటక్' ను పేర్కొన్నారు కాని తరువాత వారు తమ వాంగ్మూలాన్ని ఉపసంహరించారు.*

నేరామోద వాంగ్మూలాన్ని వెనుకకు తీసుకొనడమంటే మొదట ఇచ్చిన వాంగ్మూలం కన్నా ఉపసంహరణ ఎక్కువ విశ్వసనీయమైనదని అర్థం కాదు.

- *కొందరు (జర్మన్ జాతీయుడైన అల్కస్నిన్, లాత్వియన్ జాతీయులైన మరికొందరు సోవియట్, పార్టీ కార్యకర్తలు) రుడ్జుటక్ పేరును ప్రస్తావించారు కాని వారిపై జరిగిన దర్యాప్తు, చట్టాన్ని అత్యంత తీవ్రంగా ఉల్లంఘించి చేసిన దర్యాప్తు అయిన కారణంగా, దానిని పరిగణలోకి తీసుకోలేదు.*
- *అల్కస్నిన్ పునరావాస నివేదికను మూడువారాల తరువాత కాని తయారు చెయ్యలేదు.[204] దర్యాప్తు సందర్భంలో, అల్కస్నిన్ నేరాన్ని ఆమోదించి, విచారణ సమయంలో తన ఒప్పుకోలును ధృవీకరించాననీ, కాని తనను చిత్రహింస చేసిన కారణంగా అలా చేశాననీ చెప్పాడు. అతన్ని దర్యాప్తు చేసినది, చిత్రహింస చేసినది ఎవరు మొదలైన వివరాలు ఈ ప్రకటనకు మద్దతుగా ఇవ్వలేదు.*
- *కొందరిని (చుబార్, క్నోరిన్, గమర్నిక్, బామన్ లను) అప్పటికే నిర్దోషులుగా*

ప్రకటించడం జరిగింది. "పర్యవసానంగా వారికి రుద్జుటక్ తో సోవియట్ వ్యతిరేక సంబంధాలు కలిగి ఉండే అవకాశం లేదు."

- చుబార్ పునరావాస నివేదిక ప్రకారం, చుబార్ స్వయంగా (251 – 2) తను ఒక మితవాద – ట్రాట్స్కీవాద కుట్రలో పాల్గొన్నానని ఒప్పుకున్నాడు. ఏంటిపోవ్ లాంటి అనేకమంది కూడా అతని పేరు పేర్కొన్నారు. ఏంటిపోవ్ పేరును రైకోవ్ చెప్పాడు. జర్మనీ తరఫున గూఢచర్యం జరిపానని కూడా చుబార్ ఒప్పుకున్నాడు. చుబార్, విచారణ సమయంలో న్యాయస్థానంలో కూడా పూర్తిగా తన నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ విషయం గురించి ఈ పుస్తకంలో మేము చెప్పాము.
- బుఖారిన్, రైకోవ్ ల నేరామోద వాంగ్మూలాలు రుద్జుటక్ మితవాది మాత్రమేననీ, తమ పట్ల సానుభూతి కలిగి ఉన్నాడనీ, కాని బహిరంగంగా చెప్పడానికి భయపడ్డాడనీ వెల్లడించాయి.
- క్రెస్టిన్స్కీ, రోజెన్ గోల్ ట్స్, గ్రింకో, పోస్నికోవ్, ఏంటిపోవ్, ఝుకోవ్ తదితరుల ఒప్పుకోళ్ళు "చాలా వైరుధ్యపూరితంగానూ, నిర్దిష్టరహితంగానూ' ఉన్నాయి. 'ఆ కారణంగా ఈ ఒప్పుకోళ్ళను రుద్జుటక్ నేరం చేశాడనడానికి సాక్ష్యంగా స్వీకరించడం సాధ్యం కాదు.'

ఇక్కడ వాగాడంబర భాషా ప్రయోగం కొంత జరిగింది. దానిని మనం గమనంలో ఉంచుకోవాలి.

- నేరామోద వాంగ్మూలాన్ని ఉపసంహరించినంత మాత్రాన నేరామోద వాంగ్మూలం అబద్ధమనీ, ఉపసంహరణ నిజమనీ కాదు. ఈ కేసులో ఈ రెండింటిలో ఏది నిజమో ఏది అబద్ధమో మనకు తెలియదు.
- రుద్జుటక్, నేరామోద వాంగ్మూలాన్ని పూర్తిగా వెనుకకు తీసుకున్నాడా, లేక అందులో కొంత భాగాన్నే వెనుకకు తీసుకున్నాడా, అనేది కూడా మనకు తెలియదు. ఇతర కేసులలో, వాయుసేన జనరల్ లెఫ్టెనెంట్ రిచగోవ్, మాజీ యన్.కె.వి.డి అధిపతి యగోడాల వంటి కేసులలో, ముద్దాయిలు తాము సోవియట్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రలు చేశామనీ, విధ్వంస కార్యక్రమాలు చేపట్టామనీ అంగీకరించారు, కాని జర్మనీ తరఫున గూఢచర్యానికి పాల్పడ్డారు అనే ఆరోపణను తీవ్రంగా ఖండించిన విషయం మనకు తెలుసు.[205] బుఖారిన్ కూడా కొన్ని నిర్దిష్ట నేరాలను చేశానని ఆమోదించాడు. కొన్నింటిని తాను చెయ్యలేదని గట్టిగా తిరస్కరించాడు.
- చుబార్, మరి ముగ్గురికీ పునరావాసం కల్పించారు. సాధారణంగా దీని అర్థం

ఏమిటంటే, విధానపరమైన కారణాల వలన వారి శిక్షలను రద్దు చేశారు అని. శిక్షలు రద్దు చెయ్యడమంటే వారు నిర్దోషులని కాదు. అయినా వారిని నిర్దోషులుగా అంగీకరించడం జరిగింది.

- వైరుధ్యాల కారణంగా అటువంటి నేరామోద వాంగ్మూలాలను తిరస్కరించడానికి అధారం ఏమీ లేదు. వేరు వేరు ముద్దాయిల నుండి వచ్చే అనేక నేరామోద వాంగ్మూలాల మధ్య వైరుధ్యాలు ఉంటాయని మనం ఊహించవచ్చు. దీనర్థం సాక్ష్యంగా వాటికేమీ విలువలేదని కాదు. దానికి విరుద్ధంగా వేరు వేరు ముద్దాయిలు ఇచ్చే ఒకే రకమైన నేరామోద వాంగ్మూలాలు చాలా అనుమానాస్పదమైనవి.

1938 మార్చి నాటి బుఖారిన్ విచారణ వ్రాతప్రతిలో రుద్జుటక్ పేరును గ్రింకో, రోజన్ గోల్ట్ లు కూడా ప్రస్తావించడం కనుపిస్తుంది. క్రెస్టిన్స్కీ అనేకమార్లు పేర్కొన్నట్లు కనుపిస్తుంది. పునరావాస నివేదిక ఈ సాక్ష్యాన్ని అసలు పట్టించుకోలేదు.

ఈ మధ్యనే ప్రచురించిన నేరామోద వాంగ్మూలాలలో రోజెంగోల్ట్స్ పేరును యఝోవ్, అతని సహచరుడూ, బంధువూ అయిన ఎ.యం. తామరిన్ లు, పేర్కొన్నారు. యఝోవ్ స్వయంగా పన్నిన మితవాద కుట్రతో రోజెంగోల్ట్స్ కూ సంబంధం ఉందని వెల్లడించారు. ఈ వాస్తవం రుద్జుతుక్ తదితరులపై రోజెంగోల్ట్స్ చేసిన అభియోగాల విశ్వసనీయతను పెంచుతున్నది.

1938 ఫిబ్రవరి 8 నాటి రుఖిమోవిచ్ యొక్క నేరామోద వాంగ్మూలంలో (లుబియాంకా 2, నం. 290) కూడా రుద్జుటక్ పేరు ఉంది. ఇటీవలనే ప్రచురించబడిన ఫ్రినొవస్కీ ప్రకటన ధృవీకరించినట్లు, యఝోవ్, అతని మనుషులూ తప్పుడు నేరామోద పత్రాలను సృష్టించి, చిత్రహింస చెయ్యడం ద్వారా వాటిపైన ముద్దాయిల సంతకాలు సంపాదించారనే విషయంలో సందేహం ఏమీ లేదు. యఝోవ్ మనుషులు కాకపోయినా ఇతరులు, రుఖిమోవిచ్ ను కొట్టారనేదానికి ప్రత్యక్ష సాక్ష్యముంది. వారిలో అనేకమందిని తరువాతి కాలంలో తప్పుడు నేరామోద వాంగ్మూలాలను సృష్టించినందుకు శిక్షించడం జరిగింది.[206] కాని ఒకరిని కొట్టారంటే అర్థం, అతని ప్రకటనలు లేక నేరామోద వాంగ్మూలాలు నిజమనో లేక అబద్ధమనో కాదు.

కాబకోవ్

ఇవాన్ కాబకోవ్ పై పునరావాస నివేదిక ఏదీ లేదు. ఎయిఖ్, ఎవ్డోకిమొవ్ లతో పాటు 36 మంది జాబితాలో అతని పేరును చేర్చారు. అతనిపై ఉన్న నేరారోపణలను పరిశీలించే ప్రయత్నమేదీ చెయ్యలేదు. ఈ నాడు మనకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం (నం.19) కాబకోవ్ కు వ్యతిరేకంగా చాలా సాక్ష్యం

ఉంది. ఈ సమాచారం మాత్రమే కాకుండా మరెంతో సమాచారం 1956లో కృశ్చేవ్ కు అందుబాటులో ఉంది.

1938 మార్చి నాటి బుఖారిన్ కేసులో ముద్దాయిలైన రైకోవ్, జుబరేవ్ లు ఇద్దరూ కాబకోవ్ తమ సహ కుట్రదారుడని పేర్కొన్నారు. ఈ ముద్దాయిలను హింసించారని కాని లేదా మరో విధంగా భయపెట్టడం జరిగిందని కాని ఎవరూ చెప్పలేదు. అందరికీ తెలిసిన ఈ వాంగ్మూలాన్ని పోస్పెలోవ్ నివేదిక, కృశ్చేవ్ లు విస్మరించారు. అమెరికా నుండి వచ్చిన గనుల ఇంజనీర్ జాన్ లిటిల్ పేజ్, కాబకోవ్ కు ఏదో రకమైన విధ్వంసక కార్యక్రమంలో పాత్ర ఉందని నమ్ముతున్నానని చెప్పాడు. అమెరికన్ పరిశోధకుడు జాన్ హేరిస్, కాబకోవ్ 'డెలో', లేదా దర్యాప్తు ఫైలును చూశాడు, దానినుండి ఉటంకించాడు. కాబకోవ్ నేరామోద వాంగ్మూలం నిజం కాదనే సూచనలు ఏవీ హేరిస్ ఉదహరించలేదు.

ఎయిఖ్

స్టాలిన్ అన్యాయంగా అణచివేశాడని కృశ్చేవ్ పేర్కొన్న మొదటి వ్యక్తి రాబర్ట్ ఐ. ఎయిఖ్. ఇతర కేసుల కన్నా ఎక్కువ వివరాలను ఈ కేసు వెల్లడించినందున మేము ఎయిఖ్ కేసును చివరగా పరిశీలిస్తున్నాం.

ఎయిఖ్ గురించిన విభాగంలో (నం.16), అతని అరెస్టు, విచారణలకు సంబంధించి మాకు తెలిసిన వివరాలను ఇస్తున్నాం. ఇతర ముద్దాయిల విషయంలో లాగానే సోవియట్ ప్రభుత్వం కాని, నేటి రష్యన్ ప్రభుత్వం కాని, అతని దర్యాప్తు ఫైలునూ, న్యాయస్థానంలో విచారణ వివరాలనూ చరిత్ర పరిశోధకులకు విడుదల చెయ్యలేదు. కాని యన్.కె.వి.డి తో చేతులు కలిపి ఎయిఖ్ స్వయంగా భారీ ఎత్తున అమాయకులను అణచివేశాడనేది స్పష్టం. ఇతర నేరాలతో పాటు బహుశా ఇందుకే అతన్ని శిక్షించి ఉంటారు. ఈ అణచివేతలలో అతను యఝోవ్ తో ఎంతో సన్నిహితంగా కలసి పని చేశాడనే వాస్తవం, కుట్రలో వీరిద్దరూ భాగస్వాములా అనే అనుమానాన్ని ఏ పరిశోధకుడిలోనయినా రేకెత్తిస్తుంది. మరింత సాక్ష్యం లేకుండా మనం ఖచ్చితంగా ఈ విషయం గురించి చెప్పలేం.

కృశ్చేవ్ తన ప్రసంగంలో ఎయిఖ్ గురించి ఉన్న భాగం ముగించిన తర్వాత ఈ విధంగా చెప్పాడు:

"ఎయిఖ్ పై కేసు కల్పితమని ఇప్పుడు స్పష్టంగా నిర్ధారించబడింది, మరణానంతరం అతనికి పునరావాసం కల్పించబడింది".

కృశ్చేవ్ చేసిన ఈ ప్రకటన అబద్ధం. 1956 ఫిబ్రవరి 25న కృశ్చేవ్

ప్రసంగించాడు. పునరావాస సమాచార ప్రకారం, మార్చి 6 వరకూ ఎయిఖ్ కు పునరావాసం కల్పించబడలేదు. అణచివేతకు గురైన ఇతర పార్టీ నాయకులకన్నా ఎక్కువ సమయాన్ని ఎయిఖ్ కేసుకు కృశ్చేవ్ వెచ్చించినప్పటికీ, ఎయిఖ్ పునరావాస నివేదిక ఏదీ లేదు. గంపగుత్తగా 1956 మార్చి 2న పునరావాసానికి సిఫారసు చెయ్యబడిన 36 మంది పార్టీ నాయకులలో అతను ఒకడు.[207] ఈ పత్రం ఒక జాబితా మాత్రమే. అందులో ఏ ఒక్క వ్యక్తి గురించీ వివరాలు లేవు.

ఎయిఖ్ గురించి కృశ్చేవ్ చేసిన ప్రసంగంలో ప్రధాన భాగం, 1939 అక్టోబరు 27న ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖ నుండి సుదీర్ఘమైన ఉటంకింపు. అత్యంత భావోద్వేగంతో ఉన్న ప్రసంగ భాగాలలో ఇది ఒకటి అనడంలో సందేహమేమీ లేదు. ఎయిఖ్ తాను నిర్దోషినని తీవ్రంగా చెబుతాడు, తానెప్పుడూ చెయ్యని నేరాలను తాను చేసినట్లు ఆమోదించమని తనను ఏ విధంగా చిత్రహింస చేశారో చెబుతాడు, పార్టీ పట్లా, వ్యక్తిగతంగా స్టాలిన్ పట్లా, తన విధేయతను పదే పదే నొక్కి చెబుతాడు.

ఈ లేఖ, నూటికి నూరు పాళ్ళూ నిబద్ధుడైన ఒక కమ్యూనిష్టు, కల్పిత ఆరోపణల కారణంగా ఉరికంబమెక్కుతున్నాడు అనే అభిప్రాయాన్ని కలుగజేస్తుంది. ఇది దురభిప్రాయం కలిగించే వాంగ్మూలం. 2002లో మాత్రమే ఈ లేఖ పూర్తి పాఠం ప్రచురింపబడింది. పూర్తి లేఖను చూసిన తర్వాత, కృశ్చేవ్ తన ప్రసంగంలో లేఖలోని ముఖ్యమైన భాగాలను వదిలి వేసి, ఈ లేఖను దారుణంగా వక్రీకరించాడని మనం చెప్పగలం.

ఎయిఖ్ 1939 అక్టోబరు 27 న స్టాలిన్ కు రాసిన లేఖలోని భాగాలని పోస్పెలోవ్ నివేదికలో ప్రచురించిన భాగాలూ, కృశ్చేవ్ తన ప్రసంగంలో ఉటంకించిన భాగాలూ, అన్ని సందర్భాలలోనూ ఒకే విధంగా లేవు. మాతృకగా మనకు కనుపిస్తున్న లేఖలో ఉన్నదానితో పోల్చినప్పుడు రెండు డాక్యుమెంట్లలోనూ గణనీయమైన వక్రీకరణలు ఉన్నాయి. ఈ లేఖను ప్రచురించిన సంపాదకులు ఇది మాతృకకు నకలు అని అంగీకరించినందున నేను 'కనుపిస్తున్న' అనే పదాన్ని వాడాను.

ఆ డాక్యుమెంటు చివరలో అవి పాత పత్రాలుగా సూచించే (ఆర్కైవల్ ఐడెంటిటి) గుర్తులేవీ లేవు. దీని మాతృక "ఎయిఖ్ దర్యాప్తు ఆర్కైవల్ ఫైలులో" ఉన్నది అనే వివరణ మాత్రమే ఉన్నది. దానికి కూడా పాత పత్రాలుగా సూచించే(ఆర్కైవల్ ఐడెంటిటి) గుర్తులేవీ లేవు. ఎయిఖ్ దర్యాప్తు ఫైళ్ళు అనేవి ఇంకా ఉండి ఉంటే, అవి ఎక్కడున్నాయో పరిశోధకులకు తెలవడం రష్యన్ ప్రభుత్వానికి ఇష్టం లేదని దానర్థం.

ఈ అధికారిక పత్రాల సంకలన కర్తలూ, సంపాదకులూ కూడా ఈ పత్రాల అసలు ప్రతులను, లేదా ఎయిఖ్ అసలు ఫైలును చూడడానికి అనుమతించ లేదు![208] కారణమేమిటో మనకు తెలియదు. కాని కృశ్చేవ్ ప్రసంగంలో కాని పొస్పెలోవ్ నివేదికలో కాని చేర్చని ఎయిఖ్ లేఖలోని కొన్ని భాగాల అధ్యయనం కొన్ని జవాబులను సూచిస్తుంది.[209]

ఎయిఖ్ లేఖ పూర్తి పాఠం అనువాదాన్ని ఈ అధ్యాయం చివరలో ఇచ్చాము. ఏ ఏ భాగాలు కృశ్చేవ్ ప్రసంగంలో చోటుచేసుకున్నాయో, ఏ ఏ భాగాలు పొస్పెలోవ్ నివేదికలో చోటుచేసుకున్నాయో, ఏ ఏ భాగాలు రెండింటిలోనూ ఉన్నాయో స్పష్టంగా తెలియడానికి వ్యాఖ్యానాలు ఇచ్చాము. మనకు ఇక్కడ అతి ముఖ్యమైనది – కృశ్చేవ్, పోస్పెలోవ్ లు ఇరువురూ వదలివేసిన భాగాలను – ప్రత్యేకంగా గుర్తించాము.

ఈ లేఖ పూర్తి పాఠాన్ని బహిరంగం చెయ్యడం ఏ విధంగానూ కృశ్చేవ్ కు ఉపయోగపడదని మనకు వెంటనే స్పష్టంగా తెలుస్తుంది.

- *"కమిస్సార్ యల్. పి. బెరియా"కు తను రాసిన ఒక లేఖ గురించి ఎయిఖ్ ప్రస్తావించాడు – దీనర్థం 1938 ఏప్రిల్ 29న, తను అరెస్టయిన తర్వాత చాలా కాలానికి, ఈ లేఖను రాశాడు. యఝోవ్ స్థానంలో కమిస్సార్ గా బెరియా నియామకం 1938 నవంబరు చివరలో కాని జరగలేదు.*
- *తన నేరామోద వాంగ్మూలంలో అంగీకరించిన దేశద్రోహ చర్యల కథనాలన్నింటినీ తను సృష్టించడం సాధ్యం కాదనే తన అభిప్రాయంతో "కమిస్సార్ కొబులోవ్" ఏకీభవించాడని ఎయిఖ్ చెప్పాడు. బెరియాతో సన్నిహితంగా ఉన్నందుకు చట్టబద్ధంగా 1953 డిసెంబరులో హత్య చెయ్యబడిన ఏడుగురిలోనూ కొబులోవ్ ఒకడు. లేఖలోని ఈ భాగం కొబులోవ్, బెరియాలను బాధ్యతాయుత వ్యక్తులుగా చూపుతుంది. అందుచేత ఈ భాగాన్ని బహిరంగం చెయ్యడానికి కృశ్చేవ్ అంగీకరించలేకపోయాడు.*
- *చాలా మంది ఇతర పార్టీ నాయకులు ఎయిఖ్ కుట్రదారుడని ఆరోపణలు చేసినట్లు ఎయిఖ్ లేఖ తెలియజేస్తున్నది. ఎయిఖ్ ఆ ఆరోపణలన్నిటినీ రెచ్చగొట్టే చర్యలని వర్ణించి, వాటికి వేరు వేరు వివరణలు ఇచ్చాడు. ఇవన్నీ అతన్ని అరెష్టు చెయ్యడం అవసరమే అని సూచిస్తున్నాయి. అనేక మంది కుట్రదారులు తమ సహ కుట్రదారుడని పేర్కొన్న వ్యక్తి వాస్తవంగా నేరస్తుడై ఉంటాడు. ఎయిఖ్ నిజం చెబుతున్నాడా లేక అబద్ధం చెబుతున్నాడా అనే నిర్ధారణకు రావడానికి ఎయిఖ్ దర్యాప్తు ఫైలును మొత్తంగా పరిశీలించాలని అందరూ*

అంగీకరిస్తారు. అటువంటి పరిశీలన కృశ్చేవే నిజాన్ని చెప్పడం లేదని వెల్లడించేది.

- ఇద్దరు యన్.కె.వి.డి. అధికారులు, ఉషకోవ్, నికొలేవ్–ఝూరిడ్ లు, తనను హింసించారని (కొట్టారని) ఎయిఖ్ చెప్పాడు. ఈ ఇద్దరి కార్యకలాపాల గురించి మనకు కొద్దిగా తెలుసు. వీరిద్దరూ యఝోవ్ ఆదేశాలపై పనిచేశారు. అరెస్టయిన వారిని హింసించినందుకూ, తప్పుడు నేరామోద వాంగ్మూలాలను సృష్టించినందుకూ గాను ఈ ఇద్దరూ అరెష్టు చెయ్యబడి, విచారణ తర్వాత కాల్చివేయబడ్డారు. ఉషకోవ్, నికొలేవ్–ఝూరిడ్ లు యఝోవ్ కు ఎంత సన్నిహితులంటే ఈ ఇద్దరినీ కూడా యఝోవ్ తో పాటు ఇంచుమించు ఒకే సమయంలో విచారించి కాల్చివేశారు.[210]
- ఖైదీలను హింసించి, తప్పుడు నేరామోద వాంగ్మూలాలను సృష్టించిన యన్.కె.వి.డి అధికారుల అరెస్టులూ, దర్యాప్తులూ బెరియా నాయకత్వంలో జరిగాయి. 1953లో బెరియాను చట్టబద్ధంగా హత్య చెయ్యడంలో ప్రధాన సూత్రదారి కృశ్చేవ్. బెరియాను నిందించడానికి ఏ అవకాశాన్నీ అతను వదులుకోలేదు. కృశ్చేవ్ తన ప్రసంగంలో ఎయిఖ్ కు పట్టిన గతికి, బెరియా చెయ్యని పనికి అతన్ని నిందించిన కారణంగా, ఎయిఖ్ లేఖ పూర్తి పాఠాన్ని బహిరంగం చెయ్యడం కృశ్చేవ్ ప్రయోజనాలకు విరుద్ధమైనది.
- అదేవిధంగా, ఏదో విధమైన సరైన దర్యాప్తు ప్రక్రియ, అంటే న్యాయ ప్రక్రియ, బెరియా హయాంలో ఉందని ఎయిఖ్ లేఖ స్పష్టం చేస్తున్నది. యన్.కె.వి.డి ప్రధానాధికారిగా (అంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్) ఉన్న బెరియాకు అతను లేఖ రాయడానికి అనుమతించారు. యన్.కె.వి.డి దర్యాప్తు అధికారీ, బెరియా మనుషులలో ఒకడూ అయిన కొబులోవ్, తాను నిర్దోషిని అని ఎయిఖ్ చెబుతున్న దానితో కొంత మేరకు అంగీకరించాడు, లేదా ఏది నిజం, ఏది అబద్ధం అనేదాన్ని కనిపెట్టే ప్రయత్నం చేశాడు. ఎయిఖ్, స్టాలిన్ కు ఈ లేఖ రాయడాన్ని అనుమతించారు, ఈ లేఖ స్టాలిన్ కు చేరిందని కృశ్చేవ్ సూచిస్తున్నాడు.
- ఇదంతా బెరియా, స్టాలిన్ లు, సవ్యమైన దర్యాప్తు జరిపించడానికీ, తప్పొప్పులను కనుగొనడానికీ ప్రయత్నించారనే భావనను కలిగిస్తున్నది. కృశ్చేవ్ శ్రోతలు స్టాలిన్ నుండి కనీసం దీనిని ఆశించి ఉంటారు. కాని ఇది కృశ్చేవ్ ప్రసంగ ఉద్దేశాన్ని తలక్రిందులు చేస్తుంది. స్టాలిన్, బెరియాలు బాధ్యతాయుతంగా పని చెయ్యలేదని చెప్పడమే కృశ్చేవ్ ప్రసంగ ఉద్దేశం.

- కుట్రలు జరుగుతున్నాయని ఎయిఖ్ స్పష్టంగా చెప్పాడు. చాలామంది ప్రముఖ కేంద్ర కమిటీ సభ్యులు ఈ కుట్రలలో భాగస్వాములనో, లేదా తనపై తప్పుడు ఆరోపణలు చేశారనో అతను చెప్పాడు. ఈ కుట్రలన్నింటి గురించీ ఒక అనుమానాన్ని రేకెత్తించడమే కృశ్చేవ్ ప్రసంగ లక్ష్యం.
- ఎవ్డోకిమొవ్, క్రినొవస్కీలు ఇద్దరూ, యఝోవ్ కుట్ర కార్యకలాపాలలో తన (ఎయిఖ్) పాత్ర ఉన్నట్లు చెప్పి తనను చిక్కులలోకి నెట్టారని ఎయిఖ్ చెప్పాడు. యఝోవ్, ఉషకోవ్ లు తనను కొట్టించి తప్పుడు వాంగ్మూలమిచ్చేటట్లు బలవంతం చేశారని నిందించాడు. క్రినోవస్కీ తనకూ యఝోవ్ కూ మధ్య కుట్రపూరిత సంబంధాలున్నాయని చెప్పినప్పటికీ, యఝోవ్ తో తనకు అటువంటి సంబంధాలు లేవని ఎయిఖ్ చెప్పాడు.
- యఝోవ్ స్వయంగా పన్నిన కుట్ర విషయం లేవనెత్తుతూ, 'అరెష్టు చేయబడిన, ముసుగు తొలగిన విప్లవ ప్రతీఘాతకుడు' అని యఝోవ్ ను వర్ణించాడు ఎయిఖ్. యఝోవ్, క్రినొవస్కీ లు విడిగా ఇచ్చిన నేరామోద వాంగ్మూలాలను ప్రచురించినప్పుడు ఈ నిజం ఇటీవలనే వెల్లడైంది. (ఫిబ్రవరి 2006).

యఝోవ్ మనుషులు ఎయిఖ్ ను కొట్టి తప్పుడు ఒప్పుకోలు సంపాదించారనడంలో సందేహించడానికి ఏమీ లేదు. ఎందుకంటే క్రినోవస్కీ, యఝోవ్ లు సరిగ్గా ఇటువంటి పద్ధతులే అనేకమంది పట్ల అవలంబించామని అంగీకరించారు. కాని ఈ కేసులో ఎయిఖ్ ను కొట్టారన్న నిజం తప్పనిసరిగా అతను నిరపరాధి అని సూచించదు. బెరియా ప్రశ్నించినప్పుడు తమకు ఎదురు తిరగకుండా, యఝోవ్, తనూ, తమ మనుషులకు వ్యతిరేకంగా తప్పుడు కేసులు సృష్టించి కాల్చి చంపామని క్రినోవస్కీ అంగీకరించాడు.

మొత్తం ఎయిఖ్ దర్యాప్తు ఫైలు సంగతి అటుంచి, ఎయిఖ్ లేఖ పూర్తి పాఠాన్ని వెల్లడించడం, పరిస్థితిని మొత్తంగా తలక్రిందులు చేసేది. యఝోవ్ కుట్ర ప్రశ్న లేవనెత్తేది. ప్రతిదానికీ స్టాలిన్ ను నిందించే కృశ్చేవ్ లక్ష్యానికి ఈ కథనం అడ్డుపడేది. అది అనేకమంది ఉన్నత పార్టీ నాయకుల పేర్లను బయటకు లాగేది. ఏది నిజమైన నేరామోద వాంగ్మూలమో, ఏది కాదో నిర్ణయించే ముందు ఈ కేసులన్నింటినీ పరిశీలించవలసి ఉంటుందని వెల్లడించేది.

- క్రినొవస్కీ, యఝోవ్ లు ఇద్దరూ, తమ సహ కుట్రదారుడని చెప్పిన ఎవ్డోకిమొవ్ పేరును అది బయటకు లాగేది. కాని ఎవ్డోకిమొవ్ పేరు కూడా ఎయిఖ్ పేరున్న 1956 మార్చి 2నాటి పునరావాస జాబితాలోనే ఉన్నది.
- ఎయిఖ్ కేంద్ర కమిటీ సభ్యులు ప్రామ్నెక్. పఖోమోవ్, మెజ్లాక్, కొసియర్ ల

పేర్లను కూడా పేర్కొన్నాడు. ప్రామ్నెక్, పఖోమోవ్ లు తనను తప్పుడు కేసులో ఇరికించారని చెప్పాడు.

నేరం చేయలేదని స్టాలిన్ కు ఎయిఖ్ రాసిన లేఖవంటిది, నేరం చేశామని అంగీకరించిన దానికన్నా, దానంతట అదే ఎక్కువ విశ్వసనీయమైనది కాదు. అయినప్పటికీ కృశ్చేవ్ కాని లేదా పోస్పెలోవ్ నివేదిక కాని ఎయిఖ్ నిరపరాధి అని రుజువు చెయ్యడానికి చూపించిన సాకులు ఎయిఖ్ లేఖ నుండి జాగ్రత్తగా ఎంపిక చేసుకున్న భాగాలే.

ఎయిఖ్ లేఖ పూర్తి పాఠాన్నీ, సామూహిక అణచివేతలలో ఎయిఖ్ పాత్రకు సంబంధించిన ఇతర సమాచారాన్నీ ప్రక్క ప్రక్కన పెట్టి చూస్తే, ఒక అనివార్యమైన నిర్ధారణకు వస్తాం: ఎయిఖ్ నేరాన్ని నిరూపించే ఏ సాక్ష్యాన్నయినా కప్పి పుచ్చడానికి కృశ్చేవ్, పోస్పెలోవ్ లు తాము చెయ్యగలిగినదంతా చేశారు. ఆ విధంగా చెయ్యడం ద్వారా ఎయిఖ్ కేసు లో లోతైన విచారణ జరుగకుండా అడ్డుపడ్డారు. దీనికి కొనసాగింపుగా యఝోవ్ కుట్ర గురించి కూడా లోతైన దర్యాప్తు జరగకుండా అడ్డుపడ్డారు.

కేంద్ర కమిటీ సభ్యులందరూ "పాలిట్ బ్యూరో ప్రత్యేక ఫైళ్ళలోని విషయాలను తెలుసుకొనడానికి అనుమతించబడిందని" స్టాలిన్ అన్నట్లు ఎయిఖ్ చెప్పాడు. 1956నాటి కేంద్ర కమిటీ సభ్యులకు బహుశా ఈ ఫైళ్ళ లో (osobye papki) ఏమి ఉన్నదో స్పష్టంగా తెలిసి ఉండకపోవచ్చు. కాని తమకు ఈ ఫైళ్ళను చూడడానికి అటువంటి (స్టాలిన్ ఆ నాటి పాలిట్ బ్యూరో సభ్యులను అనుమతించిన విధంగా) అనుమతి ఉన్నదా అని ప్రశ్నించుకుని ఉండాల్సింది.

కేంద్ర కమిటీ సభ్యులు, ఈ కేసులోనూ, ఇతర కేసులలోనూ దర్యాప్తు సమాచారాన్ని సమీక్షించే హక్కు తమకున్నదని నమ్మిఉంటే, ఆ హక్కును తిరస్కరించడం కృశ్చేవ్ కు అసాధ్యమై ఉండేది. ఆ హక్కు కేంద్ర కమిటీ సభ్యులకు లేదని మనం నమ్మవచ్చు. ఎందుకంటే మాలటోవ్, కగనోవిచ్ వంటి పాలిట్ బ్యూరో సభ్యులు కూడా ఈ దర్యాప్తు వివరాలను చూడలేదు. బహుశా కృశ్చేవ్ వారికి అటువంటి అవకాశం ఇవ్వనందున ఆ విధంగా జరిగి ఉండవచ్చు. అలా జరిగి ఉండకపోతే, 1957లో 'పార్టీ వ్యతిరేక ముఠా'కు వ్యతిరేకంగా కొన్ని తప్పుడు ఆరోపణలు చేసి, కృశ్చేవ్, అతని అనుయాయులూ తప్పించుకొనడాన్ని ఊహించడం అసాధ్యం.

సంక్షిప్తంగా: ఎయిఖ్ లేఖను **మొత్తంగా తీసుకుంటే** కృశ్చేవ్ కేసుకు చాలా నష్టం కలిగించేది. అందులోని విషయాలు స్టాలిన్, బెరియాలను నిందలనుండి

తప్పించేవి. ఇతరులతోపాటు కనీసం కొందరు కేంద్ర కమిటీ సభ్యులు భాగస్వాములుగా ఉన్న తీవ్రమైన కుట్ర ఒకటి ఉన్నదని ధృవీకరించేది. తన అనుయాయులు తప్ప మరెవ్వరూ ఈ లేఖను చూడకుండా ముందే జాగ్రత్తపడి ఉంటేనే కృశ్చేవ్ వాటిని ఉటంకించగలడు.

XXXXX

ఈ మూడు పునరావాస నివేదికల పరిశీలన, క్రుశ్చేవ్ ప్రసంగంపై మన అధ్యయనానికి ముఖ్యమైన కొన్ని నిర్ణయాలకు రావడానికి త్రోవ చూపుతుంది.

- *ఈ నివేదికలు 'పునరావాసం' పొందిన వ్యక్తులకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యంలో చాలా భాగాన్ని ఉపేక్షిస్తున్నాయి.*
- *ఈ సాక్ష్యాలలో దేనినీ ఈ నివేదికలు నిశితంగా విశ్లేషించలేదు. వివిధ నేరామోపణ వాంగ్మూలాల మధ్య ఏ మాత్రం వైరుధ్యమున్నా, ఆ వైరుధ్యం వాటిని మొత్తంగా తిరస్కరించడానికి సరిపోతుందని భావించడం జరిగింది.*
- *దర్యాప్తు వివరాలన్నీ పరిశోధకులకు అందుబాటులోకి వచ్చేవరకూ అసలేమి జరిగిందనేది మనం తెలుసుకోలేం. మనకు ప్రస్తుతానికి ఇది అవసరం లేదు. మనం చెప్పగలిగినది ఇదే.*
- *పునరావాస నివేదికలు 'పునరావాసం' పొందిన వారి నిర్దోషిత్వాన్ని నిరూపించలేదు.*
- *ఈ నివేదికలు నిజమేదో తెలుసుకొనే ప్రయత్నమేదీ చెయ్యలేదు, కాని వ్యక్తులను నిర్దోషులుగా ప్రకటించడానికి అవసరమైన పునాది పత్రాలను చేకూర్చే ప్రయత్నం చేశాయి.*
- *క్రుశ్చేవ్ వద్ద, పోస్పెలోవ్ వద్ద ఏమున్నాయో, రుడెంకో వారికి ఏమి నివేదించాడో – అవన్నీ మనవద్ద ఉన్నాయి. ఈ సమాచారం గురించి మా విశ్లేషణ అనివార్యంగా ఒక నిర్ధారణకు దారి తీస్తోంది: క్రుశ్చేవ్ మసిపూసి మారేడు కాయ చెయ్యమని రుడెంకోను ఆదేశించాడు – అంటే నేరస్తులు నిర్దోషులు అని సాధ్యమైనంత నమ్మకం కలిగించేలా పత్రాలు సిద్ధం చెయ్యమని చెప్పాడు.*
- *ముద్దాయిలకు వ్యతిరేకంగా ఉన్న ఆరోపణల గురించి మనకు తెలుసున్న దానినీ, పొస్తిషేవ్, కొసరేవ్, రుద్జుటక్ ల పునరావాస నివేదికలనూ ఒకదాని ప్రక్కన ఒకటి పెట్టి చూస్తే, ఈ పునరావాస నివేదికలు పరీక్షకు నిలబడవు. అటువంటి అభిప్రాయం, అనేక సందర్భాలలో క్రుశ్చేవ్ చెప్పాడని మనం ఇప్పుడు నిరూపించగలిగిన వాస్తవానికి అనుగుణంగానే ఉంటుంది.*

1939 అక్టోబరు 27న ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖ

Text from Doklad Khrushcheva o Kul'te Lichnosti Stalina na XX S" ezde KPSS. Dokumenty. Ed. K. Aimermakher et al. Moscow: ROSSPEN, 2002, pp. 225-228.

బోల్డు –	–	కృశ్చేవ్ ప్రసంగం.
బోల్డు ఇటాలిక్స్ లో ఉన్న భాగం	–	పోస్పెలోవ్ నివేదిక
ఇటాలిక్స్ భాగం	–	కృశ్చేవ్ ప్రసంగం, పోస్పెలోవ్ నివేదికలు – రెండిం టిలోనూ ఉన్నది.
మామూలుగా ఉన్న భాగం	–	రెంటిలోనూ వదిలివేసినది.

ఆర్. ఐ. ఎయిఖ్ స్టాలిన్ కు రాసిన లేఖ.
అక్టోబరు 27, 1939.
అత్యంత గోపనీయమైనది.

ఈ సంవత్సరం అక్టోబరు 25న నా కేసులో దర్యాప్తు పూర్తయిందని నాకు తెలియజేశారు. ఈ దర్యాప్తు పత్రాలను నన్ను చూడనిచ్చారు. నా మీద ఆరోపించబడిన నేరాలలో వందోవంతు నేరాలను నేను చేసి ఉన్నట్లయితే, మరణించే ముందు ఈ విన్నపాన్ని నీకు పంపించే సాహసం చేసి ఉండేవాడిని కాను. నా మీద చెయ్యబడిన ఆరోపణలలో ఒక్క నేరమూ నేను చెయ్యలేదు. ఏ విధమైన మచ్చ లేకుండా నా హృదయం స్వచ్ఛంగానే ఉంది. నేను నా జీవితంలో ఎన్నడూ నీకు అబద్ధం ముక్క

ఒక్కటి కూడా చెప్పలేదు. ఇప్పుడు కూడా, నా రెండు కాళ్ళూ సమాధిలో ఉన్నప్పుడు కూడా, నేను అబద్ధం చెప్పడం లేదు. నా కేసు మొత్తం, ఆగ్రహం కలిగించే, నిందలు మోపే, విప్లవాత్మక న్యాయబద్ధత ప్రాధమిక పునాదిని అతిక్రమించే కేసుకు ఒక సాధారణ ఉదాహరణ. 1937 సెప్టెంబరు లేదా అక్టోబరులోనే నాకు వ్యతిరేకంగా ఏదో అన్యాయమైన కుట్ర జరుగుతోందని గుర్తించాను. యన్.కె.వి.డి. నోవోసిబిర్స్క్ ప్రాంతంలో క్రస్నోయారస్క్ ప్రాంతం నుండి ఖైదీల మార్పిడి సందర్భంగా, ఖైదీల దర్యాప్తుకు సంబంధించిన అధికారిక రాతప్రతులలో (నేరారోపణ చెయ్యబడిన షిర్షోవ్ లేదా ఆర్లోవ్ ల రాతప్రతిలో), రెచ్చగొట్టే ఈ ప్రశ్న ఉంది: 'కుట్ర సంస్థతో ఎయిఖ్ సంబంధం గురించి నువ్వు వినలేదా?' సమాధానం: 'నన్ను రిక్రూట్ చేసిన వ్యక్తి ఒక యువకుడిగా నువ్వు ఇప్పటికే విప్లవ ప్రతీఘాత సంస్థలో సభ్యుడవనీ, ఆ విషయం గురించి నువ్వు తర్వాత తెలుసుకుంటావనీ చెప్పాడు.'

ఆ అసహ్యకరమైన తప్పుడు కుయుక్తి తెలివిమాలినదిగానూ, గజిబిజిగానూ నాకు కనుపించింది. అందుచేత సి.పి.యస్.యు కేంద్ర కమిటీకి కాని మీకు కాని తెలియజేయవలసిన అవసరం ఉన్నదని నేను భావించలేదు. కాని నేను నిజంగానే శతృవునై ఉంటే ఈ తెలివిమాలిన చర్యను నాకు మంచి రక్షణ కవచంగా ఉపయోగించుకొని ఉండే వాడిని. నేను అరెష్టు అయిన చాలా కాలం తర్వాత మాత్రమే నా స్వంత కేసులో ఈ చర్య అర్ధమేమిటో నాకు తెలిసింది. దీని గురించి నేను కమిస్సార్ బెరియాకు రాసాను.

ఈ విధమైన ప్రవర్తనకు రెండవ మూలం నోవోసిబిర్స్క్ జైలు. ఇందులో వేరు వేరు ఏర్పాట్లు లేనందున అప్పటికే శతృవులని వెల్లడించబడిన వారూ, నా ఆదేశాలపై అరెస్టయిన వారూ ఒకే చోట కలిసి ఉన్నారు. నాపై విషం కక్కడానికి పధకం వేశారు, "మనలను కేసులలో ఇరికించినవారిని ఇప్పుడు మనం కేసులలో ఇరికించాలని" బహిరంగంగానే చెప్పారు. యన్.కె.వి.డి ఆఫీసు ప్రధానాధికారి గోర్బాచ్ కధనం ప్రకారం, రవాణారంగ కమిస్సారియట్ లో ఉండిన వాన్ ఇయాన్ అలా అన్నాడు. ఎందుకంటే అతని అరెష్టు విషయంలో నేను క్రియాశీలంగా పని చేశాను. నా ఫైలులో చేర్చబడిన నేరామోప వాంగ్మూలాలు అసంబద్ధం మాత్రమే కాక, 'ఆల్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ (బోల్షివిక్) కేంద్ర కమిటీ మీద, ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ మీద అనేక నిందలు మోపుతున్నాయి. ఎందుకంటే నా చొరవ, నా భాగస్వామ్యం లేకుండా ఆల్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ (బోల్షివిక్) కేంద్ర కమిటీ, ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ చేసిన సరైన తీర్మానాలను, నా సూచనలపై చేసిన 'విప్లవ ప్రతీఘాత సంస్థల

శత్రు చర్యలుగా' అవి (నేరామోద వాంగ్మూలాలు) చూపుతున్నాయి. ప్రింట్సెవ్, లియాషెంకో, నెలూబిన్, లెవిట్స్, ఇతరుల నేరామోద వాంగ్మూలాలలో ఉన్న విషయమిదే. అంతే కాకుండా, దర్యాప్తులో అక్కడికక్కడే పత్రాలతో, వాస్తవాలతో ఈ నింద స్వభావాన్ని నిరూపించడానికి పూర్తి అవకాశం ఉంది.

సమిష్టి వ్యవసాయ క్షేత్ర భవనంలో నేను విధ్వంసక చర్యలకు పాల్పడ్డానని ఆరోపించే నేరామోద వాంగ్మూలాలలో ఇదంతా మరింత స్పష్టంగా కనపడుతుంది. ప్రాంతీయ సమావేశాలలోనూ, ఎ.సి.పి. (బి) ప్రాంతీయ కమిటీల ప్లీనంలలోనూ నేను భారీ వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు గురించి మాట్లాడాను. నా ఈ ప్రసంగాలనన్నిటి వ్రాతప్రతులు తయారు చేశారు, ప్రచురించారు. కాని కనీసం ఒక నిర్దిష్ట వాస్తవాన్ని కాని, లేదా ఒక్క ఉటంకింపును కాని నాపై నేరారోపణలలో ఉదహరించలేదు. ఎవ్వరూ ఎప్పుడూ ఆ ఆరోపణను రుజువు చెయ్యలేరు. ఎందుకంటే ఆ కాలమంతా నేను సైబీరియాలో పని చేశాను. నేను పార్టీ విధానాలను పట్టుదలతో నిర్దాక్షిణ్యంగా అమలు జరిపాను. సోవియట్ యూనియన్ లో ధాన్యం పండించే ఇతర ప్రాంతాలతో పోల్చిచూసినప్పుడు పశ్చిమ సైబీరియాలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు అత్యుత్తమమైనవి.

సైబీరియాలో ఉన్న సిర్ త్సోవ్, అతని కార్యకర్తలూ నాకు వ్యతిరేకంగా ఎలా పోరాడారో మీకూ, కేంద్రకమిటీ సభ్యులకూ తెలుసు. 'ఏ విలువలూ లేని ముఠా' అని ఎ.సి.పి (బి) కేంద్ర కమిటీ ఖండించి నిర్మూలించిన ఒక ముఠాను వారు 1930లో స్థాపించారు. అయినా నేను ఈ ముఠాకు మద్దతు ఇచ్చాననీ, సిర్ త్సోవ్ సైబీరియానుండి వెళ్ళిపోయిన తరువాత నేను నాయకత్వంలో ఉన్నాననీ ఆరోపించారు. ప్రత్యేకించి కొట్టొచ్చినట్లు కనపడే విషయం, సైబీరియాలో నేను ఒక విప్లవ ప్రతీఘాత లాత్వియన్ జాతీయ సంస్థను స్థాపించాననే ఆరోపణ. నాపై ప్రధానంగా ఆరోపణలు చేసిన వ్యక్తి లిథుయేనియన్, లాత్వియన్ కాదు (నాకు తెలిసినంత వరకూ). ఎందుకంటే నాకు లాత్వియన్ భాష చదవడం కాని మాట్లాడడం కాని రాదు. అతను 1935లో సైబీరియాలో పనిచెయ్యడానికి వచ్చిన లిథుయేనియన్ తుర్లో. కాని తుర్లో వాంగ్మూలం 1924 నుండి ఒక విప్లవ ప్రతీఘాత జాతీయ సంస్థ ఉందని చెబుతుంది. (ఏ విధమైన పద్ధతులతో నా కేసుపై దర్యాప్తు జరిగిందో తెలుసుకొనడానికి ఇది చాలా ముఖ్యమైనది). దీనికి తోడు, 1924 నుండి లాత్వియన్ జాతీయవాద విప్లవ ప్రతీఘాత సంస్థ ఉన్నదని ఎవరిద్వారా విన్నాడో కూడా తుర్లో చెప్పలేదు. తుర్లో వాంగ్మూల వ్రాతప్రతి ప్రకారం, అతను లిథుయేనియన్. లాత్వియాను సోవియట్ యూనియన్ నుండి విడగొట్టి లిథుయేనియాతో ఐక్యం చేసే లక్ష్యంతో అతను లాత్వియన్ జాతీయవాద

విప్లవ ప్రతీఘాత సంస్థలో చేరాడు. తుర్లో, ట్రెడ్జెన్ ల నేరామోద వాంగ్మూలాలలో సైబీరియాలోని లాత్వియన్ వార్తా పత్రిక పెట్టుబడిదారీ లాత్వియాను పొగుడుతూ రాసిందని చెప్పారు తప్ప ఒక్క ఉల్లేఖనాన్ని ఇవ్వలేదు, ఒక్క సంచికను కూడా గుర్తించలేదు. జర్మన్ రాయబార కార్యాలయంతో సంబంధాలను గురించీ, గూఢచార చర్యల గురించీ నాపై వచ్చిన ఆరోపణల గురించీ నేను ప్రత్యేకంగా మాట్లాడాలి.

కాన్సుల్ లో విందులూ, నేను పార్టీ కార్యకర్తలను అవినీతి పాలు చెయ్యడం గురించీ వాగనోవ్ తన ఒప్పుకోలులో చెప్పాడు. వాగనోవ్ 1932లోనో 1933లోనో సైబీరియా వచ్చాడు. కాని ఈ ఆరోపణలు 1923 తో ప్రారంభమవుతాయి (తుర్లో ఒప్పుకోలు విషయంలో లాగానే అదే చర్యల ఫలితం ఇది). విందుల పిచ్చి, నైతిక పతనం మొదలైన వాటి గురించి వర్ణించాడు కాని ఎవరి దగ్గర నుండి ఇది తెలుసుకున్నాడో చెప్పలేదు. నిజం ఇది. నేను ప్రాంతీయ కార్యనిర్వాహక వర్గ అధ్యక్షునిగా ఉన్నప్పుడు, విదేశ వ్యవహారాల కమిస్సారియేట్ ప్రతినిధి లేనప్పుడు, సంవత్సరానికి రెండు మార్లు నేను కాన్సుల్ లో రిసెప్షన్లకు హాజరయ్యేవాడిని (వెయిమార్ రాజ్యంగాన్ని ఆమోదించిన దినం, రేపల్లో సంధి మీద సంతకాలు జరిగిన దినం). కాని నేను విదేశీ వ్యవహారాల కమిస్సారియేట్ సిఫారసు మీదే హాజరయ్యాను. నేను తిరిగి కాన్సుల్ అధికారులకు విందులు ఇవ్వలేదు. అటువంటి ప్రవర్తన సరియైనది కాదని నాకు సూచించారు. కాన్సుల్ తో నేను వేటకు ఎప్పుడూ వెళ్ళలేదు. కార్యకర్తల అనైతిక ప్రవర్తనను అనుమతించలేదు. మాతో నివసించిన ఇంటి పనులు చేసే వ్యక్తీ, ఆ ప్రాంత కార్యనిర్వాహక కమిటీ ఆర్థిక విభాగ కార్యకర్తలూ, నా కారులో నాతో పాటు ఉన్న డ్రైవర్లూ నేను చెబుతున్న దానిలో వాస్తవాన్ని ధృవీకరించగలరు. ఈ ఆరోపణలలో ఉన్న గందరగోళం కూడా స్పష్టంగా కనపడుతున్నది. నేను నిజంగా జర్మన్ గూఢచారినే అయి ఉంటే, జర్మన్ గూఢచార సంస్థ నా ముసుగును కాపాడడానికి, జర్మన్ కాన్సుల్ తో నేను బహిరంగంగా కనుపించడాన్ని ఖచ్చితంగా నిషేధించేది. కాని నేనెప్పుడూ ప్రతీఘాత విప్లవకారుడిని, లేదా శత్రు గూఢచారిని కాదు. ప్రతీ గూఢచారీ సహజంగానే అత్యంత రహస్య నిర్ణయాలనూ, ఆదేశాలనూ తెలుసుకొనే ప్రయత్నం తప్పక చేస్తాడు. మీరు, ప్రతీ కేంద్రకమిటీ సభ్యుడికీ పాలిట్ బ్యూరో ప్రత్యేక ఫైళ్ళలోని ("Osobye Papki"-- GF) విషయాలను తెలుసుకొనే హక్కు ఉన్నదని కేంద్ర కమిటీ సభ్యులకు నా సమక్షంలో అనేకమార్లు చెప్పారు. కాని నేనెన్నడూ ప్రత్యేక ఫైళ్ళను చూసే ప్రయత్నం చెయ్యలేదు. ఈ విషయాన్ని పోస్క్రెబిషేవ్ ధృవీకరించగలడు.

సైబీరియన్ మిలిటరీ డిస్ట్రిక్ట్ మాజీ కమాండర్ గైలిట్ తన ఒప్పుకోలులో నా

గూఢచర్యం గురించి ధృవీకరించాడు. ఈ ఒప్పుకోళ్ళను ఏ విధంగా సృష్టిస్తున్నారో మీకు వివరించవలసిన స్థితికి నేను నెట్టబడ్డాను.

గైలిట్ ఒప్పుకోలునుండి కొంత భాగాన్ని 1938 మే నెలలో మేజర్ ఉషకోవ్ నాకు చదివి వినిపించాడు. తను ఏ పని చెయ్యకుండా విశ్రాంతిగా ఉన్న ఒక రోజున నేను జర్మన్ కాన్సుల్ తో కలిసి నడుస్తుండగా అతను చూశాడుట. తన నుండి నాకు చేరిన రహస్య సమాచారాన్ని నేను జర్మన్ రాయబారికి అందిస్తున్నానని అతను అర్థం చేసుకున్నాడుట. 1935తో ప్రారంభించి, ఒక కమిస్సారూ, యన్.కె.వి.డి గూఢచార సంస్థకు చెందిన ఒకరూ, నాతోపాటు ఉంటున్న విషయాన్ని మేజర్ ఉషకోవ్ కు నేను చెప్పినప్పుడు, నేను కారులో వారినుండి తప్పించుకున్నానని అందులో (గైలిట్ ఒప్పుకోలులో) చేర్చే ప్రయత్నం చేశారు. కాని కారెలా నడపాలో నాకు తెలియదని వారికి స్పష్టం చేసినప్పుడు, వారు నన్ను వంటరిగా వదిలివేశారు. ఇప్పుడు నా కేసు ఫైలులో గైలిట్ ఒప్పుకోలు ప్రాతప్రతి ఒకటి చేర్చబడింది. ఈ ప్రాతప్రతిలో ఆ భాగం తొలగించబడింది.

1938 జనవరి నాటి ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ ప్లీనంలో నాతో ప్రతీఘాత విప్లవ సంబంధాలను ఏర్పరచుకున్నానని ప్రామ్నెక్ తన ఒప్పుకోలులో చెప్పాడు. ఇది శుద్ధ అబద్ధం. నేను ఎప్పుడూ ప్రామ్నెక్ తో ఏ విషయమూ మాట్లాడలేదు. ఎ.సి.పి(బి) కేంద్ర కమిటీ జనవరి ప్లీనంలో, ప్రాంతీయ కమిటీల కార్యదర్శుల గ్రూపులో ట్రిబ్యునల్ ముందు ప్రామ్నెక్ తన నివేదికను సమర్పించిన తర్వాత, అనేక ప్రశ్నలను పరిశీలించడానికి పి.సి.ఎ. ను కలవడానికి టైము అడిగినప్పుడు, అక్కడే ఈ క్రింది సంభాషణ జరిగింది. పి.సి.ఎ. కు ఎప్పుడు రావచ్చు అని ప్రామ్నెక్ అడిగాడు. మర్నాడు అర్ధరాత్రి 12 గంటల తర్వాత అతనికి టైము ఇచ్చాను కాని అతను రాలేదు. నేను అప్పుడు అనారోగ్యంగా ఉన్నానని ప్రామ్నెక్ అబద్ధం చెబుతున్నాడు. నేను జనవరి 11న హాస్పిటల్ నుండి విడుదలయ్యాను. ఆ రోజునుండీ నేను కమిస్సారియేట్ లో ప్రతీ రోజూ తెల్లవారకట్ల 3-4 వరకూ ఉంటూనే ఉన్నాను. ఈ విషయాన్ని సెక్రటరీలు, యన్.కె.వి.డి. కమిస్సార్ ద్వారా ధృవపరుచుకోవచ్చు. అనుభవంగల నాలాంటి కుట్రదారుడు మెజ్లాక్ అరెస్టయిన నెల రోజుల తర్వాత నిర్భయంగా మెజ్లాక్ ద్వారా సంబంధం ఏర్పరుచుకున్నాడని ఆరోపించడంలోనే ఈ అపవాదు విపరీత స్వభావం స్పష్టమవుతోంది.

1937 జూన్ ఎసిపి (బి) కేంద్ర కమిటీ ప్లీనం సమయంలో కూడా తనూ, ప్రామ్నెక్ – ఇద్దరూ వ్యవసాయ శాఖ కమిస్సార్ గా నన్ను, ఏ విధంగా ప్రతీఘాత విప్లవ సంస్థకు ఉపయోగించుకోగలం అని చర్చించుకున్నామని ఎన్. ఐ. పఖోమోవ్

తన ఒప్పుకోలులో చెప్పాడు. 1937 అక్టోబరు ప్లీనం ముగిసిన తర్వాత మాత్రమే నేను ఈ పదవీ నియామక ప్రతిపాదన గురించి మీ ద్వారానే తెలుసుకున్నాను. ఈ ప్రతిపాదన గురించి పోలిట్ బ్యూరో సభ్యులందరికీ తెలియదు అనే విషయం నాకు గుర్తుంది. ప్రామ్నెక్, పఖోమోవ్ ల ఒప్పుకోళ్ళలో ఉన్న ఈ ఆరోపణలను నమ్మడం ఎలా సాధ్యం?

1938 ఆగస్టులో కుట్రలో నా భాగస్వామ్యం గురించి తెలుసుకున్నాననీ, నా జీవితాన్ని కాపాడడానికి చర్యలు తీసుకుంటున్నాననీ యఝోవ్ తనతో చెప్పాడని ఎవ్డోకిమోవ్ చెబుతున్నాడు.

1938 జూన్ లో ఉషకోవ్, నేను యఝోవ్ ను హత్య చెయ్యడానికి ప్రయత్నించానని ఒప్పించేలా చిత్రహింసలు చేశాడు. నా ఒప్పుకోళ్ళను నికోలయేవ్ రాశాడని యఝోవ్ కు తెలుసు. ఎవ్డోకిమోవ్ చెప్పేదానిలో అణుమాత్రం నిజం ఉన్నా యఝోవ్ ఈ విధంగా ప్రవర్తించేవాడా?

ఎవ్డోకిమొవ్ తో పాటు నేను కూడా యఝోవ్ కుటీరంలో ఉన్నాను, కాని యఝోవ్ నన్ను ఎన్నడూ స్నేహితుడని గాని మద్దతుదారుడని గాని అనలేదు, ఆలింగనం చేసుకోలేదు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న మాలెంకోవ్, పోస్క్రిబిషేవ్ లు ధృవపరచగలరు.

తన ఒప్పుకోళ్ళలో ఫ్రినోవస్కీ నాకేసు విషయంలో మరొక అపవాదు అంశాన్ని తెరపైకి తెచ్చాడు. 1937 ఏప్రిల్ లో, నేను కుట్రలో ఉన్నట్లు తను యఝోవ్ ద్వారా తెలుసుకున్నానని ఫ్రినోవస్కీ చెప్పాడు. అప్పుడు నోవోసిబిర్స్క్ లో యన్.కె.వి.డి అధిపతి అయిన మిరొనోవ్, ఒక లేఖలో కుట్రదారుల సంస్థలో పాల్గొన్నవాడిగా ఎయిఖ్ విషయం తను (మిరొనోవ్) మాట్లాడవచ్చునా అని యఝోవ్ ను అడిగాడని కూడా ఫ్రినోవస్కీ తన ఒప్పుకోళ్లలో చెప్పాడు. మిరొనోవ్ 1937 మార్చి ఆఖరులో మాత్రమే సైబీరియా వచ్చాడు. ఏ వివరాలూ లేకుండానే కేసుల్లో ఇరికించదలుచుకున్న వారి విషయంలో యఝోవ్ నుండి ప్రాథమిక అనుమతిని పొందాడు. ఫ్రినొవస్కీ ఒప్పుకోళ్ళు నన్ను రక్షించే ప్రయత్నం కాక కేసుల్లో ఇరికించే ప్రయత్నమని ఎవరైనా అర్థం చేసుకొనగలరు. తుర్లో, వాగనోవ్ ల ఒప్పుకోళ్ళ విషయంలో వారు ఏ సంవత్సరం నుండి తమ ఒప్పుకోళ్ళను ప్రారంభించారు అన్న విషయం గురించి చెప్పాను. నన్ను కొట్టి తీసుకున్న తప్పుడు ఒప్పుకోళ్ళకూ, సైబీరియా నుండి వచ్చిన ఒప్పుకోళ్ళకూ మధ్య ఉన్న వైరుధ్యం గురించీ, నా ఒప్పుకోళ్ళను టెలిఫోను ద్వారా నోవోసిబిర్స్క్ కు పంపిన విషయం గురించీ, నా కేసులో ప్రధాన దర్యాప్తు అధికారి అయిన ఉషకోవ్ కు ఎత్తి చూపి ఉండవలసింది.

ఇది కఠోర ద్వేషంతో జరిగింది. నా సమక్షంలోనే లెఫ్టినెంట్ ప్రోకోఫేవ్, నోవోసిబిర్స్క్ కు టెలిఫోన్ చెయ్యమని ఆదేశమిచ్చాడు. ఇప్పుడు నేను నా జీవితంలో అత్యంత అవమానకరమైన, మీకూ, పార్టీకీ వ్యతిరేకంగా నేరపూరితమైన అపరాధం చేసే భాగానికి చేరుకున్నాను. ఇది నేను విప్లవ ప్రతీఘాత కార్యక్రమాలలో పాల్గొన్నానని ఇస్తున్న ఒప్పుకోలు. **ఇదంతా ఎవరూ కల్పించలేరని కమిస్సార్ కుబులోవ్ నాతో అన్నాడు. నేను ఇదంతా ఆలోచించి ఉండను.** జరిగింది ఇది: ఉషకోవ్, నికోలేవ్ లు – ముఖ్యంగా నా విరిగిన వెన్నెముక పూర్తిగా నయమవలేదనీ చాలా బాధ పెడుతున్నదనీ తెలిసిన ఉషకోవ్ – పెట్టిన హింసను భరించలేక నాపై నేను నేరాలు మోపుకుంటూ ఇతరులపై నేరాలు మోపాను.

నా ఒప్పుకోలులో చాలా పెద్ద భాగం ఉషకోవ్ సూచించగా, లేదా ఆదేశించగా చేసినది. మిగిలినది పశ్చిమ సైబీరియా యన్.కె.వి.డి సమాచారం నుండి నేను పునర్నిర్మించినది, దానికి నేను పూర్తి బాధ్యత వహిస్తున్నాను. ఉషకోవ్ సృష్టించిన కథలోని ఏదన్నా భాగం నేను సంతకం చేసినదానితో సరితూగకపోతే, కథ మార్చి సంతకం చెయ్యమని నన్ను బలవంత పెట్టారు. మొదట రిజర్వు నెట్ సభ్యుడుగా ప్రకటించబడిన రుఖిమోవిచ్ విషయంలో కూడా ఇదే జరిగింది. తరువాత నాకు ఏ కారణాలూ చెప్పకుండా అతని పేరును రిజర్వు నెట్ నుండి తొలగించారు. 1935లో బుఖారిన్ సృష్టించాడని చెప్పబడుతున్న రిజర్వు నెట్ నాయకుడి విషయంలో కూడా ఇలాగే చేశారు. మొదట నేను నా పేరు వ్రాశాను, ఆ తరువాత వి. ఐ. మెజ్లుక్ పేరును చేర్చమని ఆదేశించారు. ఇటువంటివే ఇతర సంఘటనలు కూడా ఉన్నాయి.

1918లో లాత్వియన్ SPC దేశద్రోహం చేసిందన్న కట్టు కథ గురించి ఇక్కడ నేను చెప్పాలి. ఈ కట్టుకథను పూర్తిగా ఉషకోవ్, నికోలయేవ్ లు సృష్టించారు. లాత్వియన్ సోషల్ డెమోక్రాట్లలో రష్యానుండి విడిపోవాలనే భావన ఎప్పుడూ లేదు. నేనూ, నా వయసు గల నా తరం కార్మికులూ, రష్యన్ సాహిత్యాన్ని, విప్లవ సాహిత్యాన్ని, బోల్షివిక్కులు ప్రచురించిన రహస్య, బహిరంగ సాహిత్యాన్ని చదివిన వాళ్ళం. ప్రత్యేక లాత్వియన్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ అనే భావన నాకూ, చాలామందికీ చాలా వికృతంగా కనుపించింది. రీగాలో సోవియట్ల ప్రథమ సమావేశంలోనే నేను ఈ భావనకు వ్యతిరేకంగా నిలిచాను. నాతో పాటు అనేకమంది ఈ భావనను వ్యతిరేకించారు. సోవియట్ రిపబ్లిక్ ఏర్పాటు ఆర్.సి.పి.(బి) కేంద్ర కమిటీ నిర్ణయం అని ప్రకటించిన తర్వాత మాత్రమే సోవియట్ రిపబ్లిక్ ను ఏర్పాటు చెయ్యాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నేను సోవియట్ లాత్వియాలో సుమారు రెండు వారాలు మాత్రమే పని చేశాను. 1918 నవంబరు చివరన యుక్రెయిన్ లో తాత్కాలికంగా పని చెయ్యడానికి వెళ్ళాను. లాత్వియాలో సోవియట్ ప్రభుత్వం కూలిపోయే దాకా నేను అక్కడే ఉన్నాను. తెల్లసైన్యం చుట్టుముట్టిన కారణంగా రీగా కూలిపోయింది. ఎస్తోనియాలో తెల్లసైన్యం నెగ్గి బాల్క్ ను ఆక్రమించింది. తెల్ల సైన్యం విల్నో, మితవాలను ఆక్రమించి ద్విన్స్క్ వైపుకు పురోగమిస్తోంది. ఈ సందర్భంలో 1919 మార్చిలో రీగాను ఖాళీ చెయ్యాలనే నిర్ణయం తీసుకోబడింది. కాని 1919 మే 15 వరకూ రీగా నిలిచింది.

కౌసియర్ లేదా మెజ్లాక్ లతో పాటు నేనెప్పుడూ ప్రతీఘాత విప్లవకారుల సమావేశంలో పాల్గొనలేదు. నా ఒప్పుకోళ్ళలో నేను తెలియజేసిన సమావేశాలు ఇతరుల సమక్షంలో జరిగాయి. వారిని కూడా ప్రశ్నించి నిజాలు తెలుసుకోవచ్చు. యఝోవ్ తో నాకు ప్రతీఘాత విప్లవ సంబంధాలు ఉన్నాయని నేనిచ్చిన ఒప్పుకోలు నా అంతరాత్మ మీద మాయని మచ్చ. ***దర్యాప్తు అధికారి 16 గంటలకు పైగా ఏకధాటిగా ప్రశ్నించి దాదాపు స్పృహ కోల్పోయే పరిస్థితిలోకి నెట్టినప్పుడు, నేను ఈ తప్పుడు ఒప్పుకోలు ఇచ్చాను. రెండింటిలో (కలమా లేక కొరడాయా) ఏదో ఒక దానిని నేను ఎంచుకోవాలని ఆ దర్యాప్తు అధికారి తుది హెచ్చరిక చేసినప్పుడు, వారు కాల్చివెయ్యడానికే నన్ను కొత్త జైలుకు తీసుకు వచ్చారని నమ్మి, మరొకమారు గొప్ప పిరికితనం ప్రదర్శించి, అపఖ్యాతిని నెత్తికి ఎత్తుకొని, తప్పుడు ఒప్పుకోలు ఇచ్చాను. ఎంత త్వరగా వీలుపడితే అంత త్వరగా నన్ను కాల్చివేస్తే మెరుగు అనే ఉద్దేశంతో ఏ నేరాలను నేను అంగీకరిస్తున్నాను అనే విషయాన్ని కూడా పట్టించుకోలేదు. ప్రతీఘాత విప్లవకారుడుగా వెల్లడై అరెష్టు చెయ్యబడిన యఝోవ్, ఎప్పుడూ ఏ నేరం చెయ్యని నన్ను నేరస్తుడిగా నిలబెట్టాడు. అతని కోసం మరలా హింసకు గురవడం అనేది నా శక్తికి మించినది.***

నా కేసుకూ, నాకూ సంబంధించిన నిజం ఇది. నా జీవితంలో నేను వేసిన ప్రతి అడుగూ పరిశీలించవచ్చు. అలా పరిశీలించినప్పుడు పార్టీ పట్లా, మీ పట్లా అంకితభావం తప్ప మరొకటి కనుపించదు.

నా కేసును మరలా పరిశీలించమని మిమ్మల్ని నేను ప్రాధేయపడుతున్నాను. నా ప్రాణాలు కాపాడుకోవడానికి నేను ప్రాధేయపడడం లేదు. ఒక కొండ చిలువలా అనేకమంది చుట్టూ బిగిసిన ఒక నీచమైన కుట్ర మీద ముసుగు తొలగించడానికి నేను ప్రాధేయపడుతున్నాను. కొంతమేరకు నా పిరికితనం వలన కూడా ఇది జరిగింది. నేనెప్పుడూ పార్టీకి కాని, మీకు కాని ద్రోహం చెయ్యలేదు. పార్టీకీ, ప్రజలకూ శత్రువులైనవారు చేసిన నీచమైన కుట్ర కారణంగా నేను బలైపోతున్నానని నాకు

తెలుసు. **పార్టీ కోసం, మీ కోసం ప్రాణాలు ఇవ్వాలనే నేను కలగన్నాను. ఆ కల ఇప్పటికీ నిలిచే ఉంది.**

ఎయిఖ్

ఈ వాస్తవమైన ప్రకటన ఎయిఖ్ పురాతన దర్యాప్తు ఫైలులో కనుగొనబడింది.

♦

“జాబితా ప్రకారం పునరావాసం”

ఎ.యు.సి.పి (బి) 17వ మహాసభలో ఎన్నికైన ఎ.యు.సి.పి (బి) కేంద్ర కమిటీ సభ్యుల, క్యాండిడేట్ సభ్యుల కేసులను పునఃసమీక్షించమనీ, పునరావాసం కల్పించమనీ ఐ.ఎ. సెరోవ్, ఆర్.ఎ. రుడెంకోలు, సి.పి.యస్.యు కేంద్ర కమిటీ కి చేసిన విజ్ఞాపన. మార్చి 2, 1956.

సి. సి., సి.పి.యస్.యు

17వ మహాసభలో ఎన్నికై శిక్షలకు గురయిన ఎ.యు.సి.పి (బి) కేంద్ర కమిటీ సభ్యుల, క్యాండిడేట్ సభ్యుల కేసులను సమీక్షించిన తర్వాత, యు.యస్.యస్.ఆర్ మినిష్టర్ల కౌన్సిల్ యొక్క స్టేట్ సెక్యూరిటీ కమిటీ (కె.జి.బి), యు.యస్.యస్.ఆర్ ప్రొక్యూరసీలు, ఈ కేసులలో అత్యధిక భాగం దర్యాప్తు సంస్థలు సృష్టించిన తప్పుడు కేసులనీ, ఒప్పుకోళ్ళు అని చెప్పబడుతున్నవి ఈ సభ్యులను విపరీతంగా కొట్టి సంపాదించినవనీ, నిర్ణయానికి వచ్చాయి.

ఈ నివేదికను సమర్పించిన తరువాత, యు.యస్.యస్.ఆర్ సుప్రీం కోర్టు యొక్క మిలిటరీ కొలీజియం ఈ కేసులను సమీక్షించి, చట్టవిరుద్ధంగా శిక్షించబడిన ఈ దిగువ జాబితాలోని వ్యక్తులకు మరణానంతర పునరావాసం కల్పించాలని ప్రతిపాదించడం అవసరమని మేము నమ్ముతున్నాం:

1. కొసియర్ స్టానిస్లావ్ వికేంటేవిచ్ –యు.యస్.యస్.ఆర్ మినిస్టర్ల కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్, 1907 నుండి సి.పి.యస్.యు సభ్యుడు.
2. ఎయిఖ్ రాబర్ట్ ఇంద్రికోవిచ్ – యు.యస్.యస్.ఆర్ మాజీ వ్యవసాయ శాఖ ప్రజా కమిస్సార్, 1905 నుండి సి.పి.యస్.యు సభ్యుడు.
3. బుబ్నోవ్ ఆంద్రీ సెర్గీవిచ్ –ఆర్.యస్.యఫ్.యస్.ఆర్ (రష్యన్ రిపబ్లిక్) మాజీ విద్యాశాఖ ప్రజా కమిస్సార్, 1903 నుండి సి.పి.యస్.యు. సభ్యుడు.

4. ఎవ్డోకిమోవ్ ఎఫిమ్ జార్జీవిచ్ – పార్టీ యొక్క అజోవ్–నల్ల సముద్ర ప్రాంతీయ కమిటీ మాజీ సెక్రటరీ, 1918 నుండి సి.పి.యస్.యు. సభ్యుడు.

...

6. కాబకోవ్ ఇవాన్ డిమిట్రీవిచ్ – పార్టీ యొక్క స్వెర్డ్ లోవస్క్ ఒబ్లాస్ట్ కమిటీ మాజీ సెక్రటరీ, 1914 నుండి సి.పి.యస్.యు. సభ్యుడు.

...

14. రుఖిమోవిచ్ మోసీ లావోవిచ్ – ఆర్.యస్.యఫ్.యస్.ఆర్. రక్షణ పరిశ్రమ మాజీ ప్రజా కమిస్సార్, 1913 నుండి సి.పి.యస్.యు. సభ్యుడు.

17వ కాంగ్రెసులో ఎన్నికయిన ఇతర ఎ.యు.సి.పి.(బి) కేంద్ర కమిటీ సభ్యుల, కేండిడేట్ సభ్యుల, పార్టీ కంట్రోల్ కమిషన్, కేంద్ర రివ్యూ కమిషన్ సభ్యుల కేసులను కూడా సమీక్షించి సి.పి.యస్.యు. కేంద్ర కమిటీకి నివేదించడం జరుగుతుంది.

మీ నిర్ణయాన్ని తెలియజెయ్యమని ప్రార్థిస్తున్నాం.

యు.యస్.యస్.ఆర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్ల యొక్క రాజ్య భద్రతా కమిటీ అధ్యక్షుడు
ఐ. సెరోవ్

యు.యస్.యస్.ఆర్ జనరల్ ప్రొక్యూరర్ (ప్రాసిక్యూటర్)
ఆర్. రుడెంకో

సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్రిసైడియం ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా పునరావాస డిక్రీని జారీ చేసింది.

'మార్చి 5, 1956

No.3.II.54 – **చట్టవిరుద్ధంగా శిక్షించబడిన 17వ పార్టీ కాంగ్రెసులో ఎన్నికయిన ఎ.యు.సి.పి. (బి) కేంద్ర కమిటీ సభ్యుల మరణానంతర పునరావాసం గురించి**

యు.యస్.యస్.ఆర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్ల యొక్క రాజ్య భద్రతా కమిటీ అధ్యక్షుడు కామ్రేడ్ ఐ. సెరోవ్, యు.యస్.యస్.ఆర్ జనరల్ ప్రొక్యూరర్ (ప్రాసిక్యూటర్) కామ్రేడ్ ఆర్. రుడెంకో లు, చట్టవిరుద్ధంగా శిక్షించబడిన 17వ పార్టీ కాంగ్రెసులో ఎన్నికయిన ఎ.యు.సి.పి. (బి) కేంద్ర కమిటీ సభ్యుల, కేండిడేట్ సభ్యుల – కొసియర్ యస్. వి., ఎయిఖ్ ఆర్. ఐ., బుబ్నోవ్ ఎ. యస్., ఎవ్డోకిమోవ్ ఇ. జి., ...కాబకోవ్ ఐ.డి.,.....రుఖిమోవిచ్ యం. ల – మరణానంతర పునరావాసం గురించి చేసిన ప్రతిపాదనను ధృవీకరిస్తోంది.

♦

12వ అధ్యాయం

ముగింపు: కొనసాగుతున్న కృశ్చేవ్ వంచనా వారసత్వం

తన రహస్యనివేదికలో పేర్కొన్న కారణాల వలననే కృశ్చేవ్ స్టాలిన్ పై దాడి చేశాడని దశాబ్దాలుగా భావించడం జరిగింది. స్టాలిన్ కు వ్యతిరేకంగా కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో చేసిన ఆరోపణలు, లేదా వెల్లడించిన విషయాలు, అబద్ధాలని మనం ఇప్పుడు నిరూపించాము కనుక వాస్తవంగా అసలేమి జరిగిందనే ప్రశ్న తిరిగి బలంగా మన ముందు నిలుస్తుంది.

కృశ్చేవ్ స్టాలిన్ పై ఎందుకు దాడి చేశాడు?

కృశ్చేవ్ స్టాలిన్ పై ఎందుకు దాడి చేశాడు? అతని అసలు ఉద్దేశాలు ఏమిటి? అతను పేర్కొన్న కారణాలు నిజం కాదు. కృశ్చేవ్ వెల్లడింపులు అసత్యాలు. (చాలా సందర్భాలలో) కృశ్చేవ్ కు ఈ విషయం తెలుసు, లేదా పట్టించుకోలేదు.

కృశ్చేవ్ కు ఏదో విధమైన వేరే ఉద్దేశాలు ఉన్నాయి. 20వ పార్టీ మహాసభలోని తన ప్రసంగంలోనూ, ఆ విషయానికి వస్తే అతని మిగతా జీవితకాలంలోనూ, కృశ్చేవ్ సరిగ్గా ఈ ఉద్దేశాల గురించే పెదవి విప్పలేదు. మరొక మాటలో చెప్పాలంటే, ప్రపంచానికి తెలిసిన అతని "రహస్య ప్రసంగం" వెనుక రెండవ, ఎప్పుడూ వెల్లడించబడని, నిజమైన రహస్యంగా మిగిలిపోయిన మరొక "రహస్య ప్రసంగం" ఉంది. ఈ పుస్తకంలో నా ఉద్దేశం ఈ ప్రశ్నను లేవనెత్తడమే కాని జవాబు చెప్పడం కాదు. మరింత లోతుగా పరిశోధించడానికి నేను కేవలం కొన్ని సంభావ్యతలను మాత్రమే ప్రస్తావిస్తాను. వీటిలో కొన్ని స్పష్టమైనవి, మరికొన్ని అంత స్పష్టం కానివి.

1930ల నాటి అక్రమ సామూహిక అణచివేతల నేరాన్ని స్టాలిన్ పై నెట్టడం

ద్వారానూ, బాధితులకు పునరావాసం కల్పించడం ద్వారానూ, ఈ అక్రమాల్లో తన పాత్ర బయటపడకుండా అడ్డుకోవాలనుకున్నాడు కృశ్చేవ్. పునరావాసం పొందినవారు నేరస్తులా కాదా అనేదానితో నిమిత్తం లేకుండా, ఈ పునరావాసాలతో పార్టీలోని అగ్రశ్రేణులలో తనకు ఆదరణ పెరుగుతుందని కృశ్చేవ్ బహుశా అనుకుని ఉంటాడు. మాస్కో, యుక్రెయిన్ లలో సామూహిక అణచివేతల సూత్రధారిగా కృశ్చేవ్ పేరు మారు మోగింది. అక్కడ కూడా ఆ నేరాన్ని చనిపోయిన స్టాలిన్ పైకి నెట్టి, అణచివేయబడిన వ్యక్తులనూ, ముఖ్యంగా వారి కుటుంబాలనూ, నిర్దోషులని ప్రకటించడం తనపట్ల అనేకమందికి ఉన్న ద్వేషాన్ని తుడిచివేస్తుందని కృశ్చేవ్ బహుశా భావించి ఉండవచ్చు.

కృశ్చేవ్ ప్రసంగాన్ని ఇప్పటివరకూ పైకి కనపడుతున్న విధంగానే తీసుకోవడం జరిగింది. ఆవిధంగా చెయ్యడం తప్పని ఇక్కడ ప్రచురించిన మా పరిశోధన నిరూపిస్తోంది. ఇది అనేక ప్రశ్నలకు తావిస్తోంది. కృశ్చేవ్ ఆ ప్రసంగం ఎందుకు చేశాడు? పచ్చి అబద్ధం తప్ప మరేమీ కాని ఈ ప్రసంగాన్ని చెయ్యడానికి మోసపూరిత పరిశోధన, నిజమైన పత్రాలను దాయటం లాంటివి ఎందుకు చేశాడు?

చైనా కమ్యూనిష్టు పార్టీ దీనికి ఒక సమాధానం ఇచ్చింది. స్టాలిన్ కాలంలో ప్రయాణించిన మార్గంలో కాక మరొక రాజకీయ మార్గంలోకి సోవియట్ రష్యాను మళ్ళించాలని కృశ్చేవ్, అతని సహచరులూ ఆశించారని చెప్పింది. మార్క్సిష్టు లెనినిష్టు సూత్రాల నుండి వైదొలగడంగా చైనా కమ్యూనిష్టు పార్టీ భావించిన, కృశ్చేవ్ నాయకత్వంలో అమలులోకి వచ్చిన, కొన్ని రాజకీయ, ఆర్థిక విధానాలను మేము క్లుప్తంగా ప్రస్తావించాము.

ఈ సూత్రీకరణలో కొంత నిజం ఉండి తీరాలి. కాని అటువంటి ఆలోచనలకు పునాది సోవియట్ రష్యాలో అప్పటికే ఉంది. ఇప్పుడు కృశ్చేవ్, అతని అనంతరం వచ్చిన బ్రెజ్నేవ్ తదితరుల విధానాలుగా గుర్తించబడుతున్న ఈ విధానాల మూలాలు, స్టాలిన్ మరణానంతర తక్షణ కాలంలో, సోవియట్ నాయకత్వం కృశ్చేవ్ చేతుల్లోకి రావడానికి చాలా కాలం ముందే, ఉన్నాయి. వాస్తవానికి వీటిలో చాలా వాటి మూలాలను 1940ల చివరలోనూ, 1950ల ప్రారంభం లోనూ, స్టాలిన్ యుగ ఆఖరి సంవత్సరాలలోనే గుర్తించగలం.

ఈ విధానాలను స్టాలిన్ స్వయంగా ఏ మేరకు సమర్థించాడు లేదా వ్యతిరేకించాడు అన్నది తెలుసుకోవడం కష్టం. **తన చివరి సంవత్సరాలలో అతను రాజకీయంగా అంత క్రియాశీలంగా లేడు.** అప్పుడప్పుడు స్టాలిన్ కమ్యూనిజం వైపు

మరొక మార్గాన్ని ప్రకటించడానికి ప్రయత్నించినట్లు కనుపించినా – ఉదాహరణకు తన చివరి పుస్తకం "యు.యస్.యస్.ఆర్ లో సోషలిజం నిర్మాణంలో ఆర్థిక సమస్యలు" (1952) లోనూ, 1952 అక్టోబరులో జరిగిన 19వ పార్టీ మహాసభలోనూ ఇలా ప్రయత్నించాడు – ఆ తరువాత కాలంలో, చివరి దశలో స్టాలిన్ అభిప్రాయాలు 'నమ్మశక్యంగాని అతివాద పెడధోరణి" అని మికోయాన్ రాశాడు.[211] కాని స్టాలిన్ మరణించిన వెంటనే సమిష్టి నాయకత్వం మొత్తంగా స్టాలిన్ పుస్తకాన్ని ప్రస్తావించకూడదనీ, పార్టీ నిర్వహణలో స్టాలిన్ ప్రవేశ పెట్టిన నూతన పద్ధతులను చెత్త బుట్టలో పడెయ్యాలనీ అంగీకరించింది

స్టాలిన్, బెరియాలపై దాడిని కృశ్చేవ్ "సమిష్టి నాయకత్వానికి" వ్యతిరేకంగా, ప్రత్యేకించి మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్ లకు వ్యతిరేకంగా, ఒక ఆయుధంగా ఉపయోగించుకున్నాడు. కాని ఈ మార్గం ప్రమాదంతో కూడుకున్నది. వారు తనను అంతే తీవ్రంగా, లేదా అంతకన్నా ఎక్కువగానే, ఆరోపించరని అతను నిశ్చింతగా ఎలా ఉండగలడు? సామూహిక అణచివేతలలో తన పాత్ర గురించి ఆర్కైవ్ లో ఉన్న పత్రాలను తొలగించడంలో పోస్పెలోవ్ వంటి సహచరుల మీద ఆధార పడడం అందుకు ఒక కారణమై ఉండవచ్చు.

బెరియా అడ్డు తొలగిపోవడంతో తనకు మాత్రమే ఒక ప్రణాళికా, ఆ ప్రణాళికను కొనసాగించే చొరవా, ఉందనే విషయం కృశ్చేవ్ గమనించి ఉంటాడు. వెనక్కు తిరిగి చూస్తే ఈ కాలంలో ప్రిసైడియంలోని ఇతర సభ్యులు ఆశ్చర్యంగొలిపేంత నిష్క్రియాపరత్వంతో ఉండడం మనం గమనిస్తాం. చొరవ తీసుకొనడానికీ, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనడానికీ బహుశా వారు ఎప్పుడూ స్టాలిన్ పై ఆధారపడి ఉండి ఉంటారు. లేదా ఈ నిష్క్రియాపరత్వం మాటున నాయకత్వ సంస్థలకు మాత్రమే పరిమితమైన రాజకీయ విభేదాలు దాగి ఉండి ఉండవచ్చు.

చరిత్రకారుడు యూరీ ఝుకోవ్ మూడవ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అతని అభిప్రాయం ప్రకారం, స్టాలిన్ పేరుతో ముడివడి ఉన్న ప్రజాస్వామ్య సంస్కరణలను చెత్త బుట్టలో పడెయ్యడం కృశ్చేవ్ లక్ష్యం. ప్రిసైడియంలో (1952 అక్టోబరు వరకూ పాలిట్ బ్యూరో అని పిలవబడేది)ఉన్న స్టాలిన్ సహచరులు కొందరు, ముఖ్యంగా మాలెంకోవ్, ఈ ప్రజాస్వామ్య సంస్కరణలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సంస్కరణలు, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల మీద పార్టీ నియంత్రణను తొలగించి, ఈ బాధ్యతను ఎన్నికైన సోవియట్లకు అప్పగించడానికి ఉద్దేశించినవి. ఇది, రాబందుల దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థను తీసుకు వచ్చిన గోర్బచేవ్

'పెరిస్త్రోయికా' కు భిన్నంగా, నిజమైన 'పెరిస్త్రోయికా' లేదా 'పునర్నిర్మాణం', కాని సోషలిజం పరిమితులలో, అయి ఉండేది.

పార్టీని నియంత్రణాధికారం నుండి తప్పించాలని భావిస్తున్న స్టాలిన్ కూ, అతని అనుయాయులకూ, ఈ ప్రతిపాదనను దృఢంగా వ్యతిరేకిస్తున్న పాలిట్ బ్యూరో లోని ఇతర సభ్యులకూ మధ్య జరిగిన అనేక పోరాట దశలను ఝుకోవ్ వివరించాడు. 1953 మేలో స్టాలిన్ చనిపోయిన వెంటనే సోవియట్ ప్రభుత్వంలోని కార్యాచరణ విభాగం (ద కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్), పార్టీ నాయకుల 'అదనపు వేతనాలను' రద్దు చేస్తూ ఒక తీర్మానం చేసింది. సౌకర్యాలను, ప్రత్యేకించి ఉన్నత శ్రేణి నాయకుల, బ్యూరోక్రాట్ల (ఉన్నత అధికారుల) ప్రత్యేక భత్యాలను, తొలగిస్తూ ఆదేశాలను జారీ చేసింది. దీనితో **పార్టీ నాయకుల వేతనాలు, అటువంటి స్థానాలలో ఉన్న ప్రభుత్వాధికారులకన్నా ఒకటి లేదా రెండు స్థానాల దిగువకు తగ్గాయి.** ఝుకోవ్ చెప్పిన దాని ప్రకారం, మాలెంకోవ్ ఈ సంస్కరణలను ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన, ఎన్నికైన సోవియట్లకు అధికారాన్ని బదిలీ చేసి, పార్టీ పాత్రను తగ్గించి, దేశాన్నీ, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలనూ నడిపే పాత్ర నుండి పార్టీని తొలగించే ప్రణాళికకు అనుగుణంగా ఉన్నది. ముఖ్యంగా, ఇది లావ్రెంటీ బెరియాను చట్టవిరుద్ధంగా అణచివేయక ముందు జరిగింది. ఇదే ప్రణాళికను బెరియా సమర్థించాడని మనకు ఇప్పుడు తెలుసు.

1953 జూన్ లో బెరియాను అణచివేశారు. అతను అరెష్టు అయి ఉండవచ్చు, లేదా జైలుకు పంపబడి ఉండవచ్చు, లేదా వెంటనే హత్య చెయ్యబడి ఉండవచ్చు. ఆగస్టులో కృశ్చేవ్ ఉన్నత శ్రేణి పార్టీ నాయకులకు ప్రత్యేక బోనసులను పునరుద్ధరించాడు. మూడు నెలల బకాయిలు కూడా చెల్లించాడు. ఇదంతా ఎలా చేశాడన్నది మనకు తెలియదు. మూడు వారాల తరువాత, కేంద్ర కమిటీ ప్లీనం ముగుస్తుండగా పార్టీ ఫస్ట్ సెక్రటరీ పదవి పునరుద్ధరించబడింది. (1934 వరకూ ఈ పదవిని జనరల్ సెక్రటరీ అని పిలిచేవారు). కృశ్చేవ్ ఆ పదవికి ఎన్నికయ్యాడు. దీనిని పార్టీ ముఠా 'తమ మనిషికి' ఇచ్చిన బహుమతిగా గ్రహించడం ఏమంత కష్టం కాదు.

ఝుకోవ్ ఇలా ముగించాడు:

> *'ఈ విధంగా పార్టీ యంత్రాంగం అధికారంలోకి తిరిగి రావడంలో 20వ మహాసభ అసలు అర్థం ఉందని నా నా ధృఢ నమ్మకం. ఈ వాస్తవాన్ని కప్పి పుచ్చవలసిన అవసరం..... వర్తమాన సంఘటనల నుండి ప్రజల దృష్టిని రహస్య నివేదిక సహాయంతో గతం మీద కు మళ్ళించడానికి దారి తీసింది'.*

(రహస్య ప్రసంగం –గ్రో.ఫ)[212]

మొదటి రెండు వివరణలూ – 'రివిజనిష్టు వ్యతిరేక' లేదా 'చైనా' వివరణా, 'అధికారం కోసం పోరు' వివరణా – రెండింటిలోనూ నిశ్చయంగా వాస్తవ అంశాలు ఉన్నాయి. కాని నా అభిప్రాయంలో ఝుకోవ్ సూత్రీకరణ మనకు అందుబాటులో ఉన్న వాస్తవాలన్నింటినీ సరిగా ప్రతిబింబిస్తోంది. రహస్య ప్రసంగంలో ఉన్న విషయాలకూ, ఇప్పుడు మనం గమనించినట్లు ఈ ప్రసంగం మొత్తం అసత్యం అనే వాస్తవానికీ అనుగుణంగా ఉంది.

స్టాలిన్, అతన్ని సమర్థించేవారూ, పోటీ ఎన్నికల ద్వారా యు.యస్.యస్.ఆర్ ను ప్రజాస్వామీకరించడానికి ప్రయత్నించారు. వారి ప్రణాళిక ఉద్దేశం అధికార కేంద్రాన్ని కృశ్చేవ్ లాంటి పార్టీ నాయకుల చేతులనుండి ఎన్నికైన ప్రభుత్వ ప్రతినిధులకు బదిలీ చెయ్యడం. ఈ విధంగా చెయ్యడం వలన పార్టీని, పదవీ వ్యామోహంతో తపించే కెరీరిస్టుల పార్టీగా కాకుండా, అంకితభావంతో కమ్యూనిజం కోసం సంఘర్షించే వ్యక్తుల సంస్థగా పునరుద్ధరించడానికి పునాది పడుతుంది.[213] ఈ ప్రణాళికను ధ్వంసంచేసి, తమ స్వప్రయోజనాలను శాశ్వతంగా కాపాడుకోవడానికి సంసిద్ధులైన పార్టీ ఫస్ట్ సెక్రెటరీల మద్దతు కృశ్చేవ్ కు ఉన్నట్లు కనపడుతున్నది.

జాతీయ, అంతర్జాతీయ రంగాలలో కృశ్చేవ్ అనుసరించిన విధానాలు స్టాలిన్ నాయకత్వం అనుసరించిన విధానాలకు చాలా భిన్నమైన విధానాలని సమకాలీన పరిశీలకులు గుర్తించారు. వాస్తవానికి ఇటువంటి విధానపరమైన మార్పులే, కాని తర్వాత కృశ్చేవ్ చొరవతో లేదా ప్రోత్సాహంతో చేసిన మార్పులవంటివి కాకపోయినా స్థూలంగా చూస్తే వాటితో సరితూగే విధానాలు, స్టాలిన్ మరణించిన వెంటనే అమలులోకి వచ్చాయి. అప్పటి కింకా కృశ్చేవ్ పార్టీ కేంద్ర కమిటీ ప్రిసైడియంలో ఒక సభ్యుడు మాత్రమే, చాలా ప్రముఖుడైన సభ్యుడు కాదు.[214] దీర్ఘ కాలం స్టాలిన్ అనుసరించిన విధానాలకు ప్రత్యక్షంగా భిన్నంగా ఉన్న సంస్కరణలలో ఈ క్రింది వాటిని తరచు ఉటంకిస్తుంటారు:

- *'మార్కెట్' వైపు మొగ్గు చూపే సంస్కరణలు*
- *భారీ పరిశ్రమలనుండీ, ఉత్పత్తి సాధనాల ఉత్పత్తినుండీ, వినియోగ వస్తువుల ఉత్పత్తికి ఏకకాలంలో మార్పు.*
- *అంతర్జాతీయ రాజకీయాలలో, సామ్రాజ్యవాదం ఉన్నంత వరకూ యుద్ధం అనివార్యమనే సాంప్రదాయక మార్క్సిష్టు లెనినిష్టు భావన నుండి, ఎంత మూల్యమైనా చెల్లించి సామ్రాజ్యవాదులతో యుద్ధాన్నుండి తప్పించుకోవాలనే ధోరణి.*

- అన్య వర్గాలతో పొత్తుల గురించి నొక్కి చెప్పడానికి, కార్మికవర్గం సోషలిష్టు విప్లవ అగ్రగామి దళం అన్న భావనకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం.
- విప్లవాలు లేకుండానే శాంతియుత పోటీ ద్వారానూ, పార్లమెంటరీ పద్ధతుల ద్వారానూ సామ్రాజ్యవాదాన్ని అధిగమించగలమనే కొత్త భావన.
- ప్రస్తుతమున్న సోషలిష్టు దశనుండి నూతన సోషలిష్టు దశకూ, ఆ తరువాత అసలైన కమ్యూనిజం వైపుకూ పురోగమించడానికి స్టాలిన్ రచించిన ప్రణాళికను వదలివెయ్యడం.

సోవియట్ సమాజంలోనూ, సోవియట్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీలోనూ తీవ్రమైన మార్పులు లేకుండా, కృశ్చేవ్ అధికారం చేపట్టడం జరిగి ఉండేది కాదు, 'రహస్య ప్రసంగం' అనే ఆలోచన వచ్చి, అంత పరిశోధన జరిగి ఉండేది కాదు. కృశ్చేవ్ ప్రసంగానికి ఇప్పుడు లభించిన విజయం లభించేది కాదు.[215]

కృశ్చేవ్ కుట్ర?

రాబర్ట్ ఎయిఖ్ నాయకత్వంలో ఫస్ట్ సెక్రెటరీలు 1937 – 38 నాటి సామూహిక అణచివేతలను ప్రారంభించినట్లు ఝుకోవ్ మరొక చోట చెప్పాడు.[216] శక్తివంతులైన ఈ ఫస్ట్ సెక్రెటరీలలో ఒకడైన కృశ్చేవ్ స్వయంగా, వేలాదిమందిని కాల్చివేయడంతో సహా, సామూహిక అణచివేతలను భారీ ఎత్తున అమలు జరపడంలో చురుకుగా పాల్గొన్నాడు.

ఈ ఫస్ట్ సెక్రెటరీలలో చాలామందిని తరువాత విచారించి, కాల్చివేశారు. వారిలో కాబకోవ్ వంటి కొందరిని ఒక కుట్రలో భాగస్వాములని ఆరోపించడం జరిగింది. పొస్తిషేవ్ వంటి మరికొందరి మీద, కనీసం ప్రారంభంలోనయినా, పెద్దమొత్తంలో పార్టీ సభ్యులను అనవసరంగా అణచివేశారనే నేరం ఆరోపించబడింది. ఎయిఖ్ కూడా ఈ గ్రూపుకు సంబంధించిన వాడే అనిపిస్తోంది. ఆ తరువాత వీరిలో చాలా మంది వివిధ కుట్రలలో భాగస్వాములని ఆరోపించడం జరిగింది. 1937 – 38 సంవత్సరాలలో అటువంటి ఆరోపణలనుండి తప్పించుకున్న ఫస్ట్ సెక్రెటరీలలో కృశ్చేవ్ ఒకడు. కృశ్చేవ్ తప్పించుకోవడం మాత్రమే కాదు, ఉన్నత పదవికి ఎగబాకగలిగాడు.

కృశ్చేవ్ అటువంటి కుట్రలో, కాని బహిరంగం కాని అత్యున్నత స్థాయి సభ్యులలో, ఒకడు అయి ఉండవచ్చునా? ఈ ఊహను మనం నిరూపించనూ లేము, నిరాకరించనూ లేము. కాని ఇది ఇప్పుడు మన ముందున్న సాక్ష్యమంతటికీ అర్థాన్ని చెబుతుంది.

కృశ్చేవ్ ప్రసంగం బుఖారిన్ కు పునరావాసం కల్పించడానికి ఉద్దేశించినదని చెప్పబడింది. వాస్తవంలో 1938నాటి మాస్కో విచారణలలో బుఖారిన్ తో పాటు శిక్షించబడిన వారు కొందరు పునరావాసం పొందారు. అందుచేత బుఖారిన్ ను కూడా వారిలో చేర్చడం తార్కికంగా ఉండి ఉండేది, కాని ఆ విధంగా జరగలేదు. తాను బుఖారిన్ కు పునరావాసం కల్పించాలని అనుకున్నాను అనీ, కాని కొందరు విదేశీ కమ్యూనిష్టు నాయకులు వ్యతిరేకించినందున ఆ విధంగా చెయ్యలేకపోయాననీ కృశ్చేవ్ స్వయంగా రాశాడు. బుఖారిన్‌కు పునారావసం కల్పించడానికి పత్రాల మీద సంతకాలు పెట్టడం జరిగింది కాని కృశ్చేవ్ వెనక్కు తగ్గాడని మికోయాన్ రాశాడు.[217]

మూడు పెద్ద మాస్కో విచారణలలోఉన్నవారందరిలోనూ ప్రత్యేకంగా ఒక్క బుఖారిన్ కు మాత్రమే పునరావాసం కల్పించాలని కృశ్చేవ్ ఎందుకు అనుకున్నాడు? ఇతరుల పట్ల కన్నా బుఖారిన్ పట్లే అతనికి ఎక్కువ విశ్వాసం ఉండి ఉండవచ్చు. బహుశా ఈ విశ్వాసం బుఖారిన్ భావాల పట్ల అయి ఉంటుంది. కాని ఇది ఒక్కటి మాత్రమే సంభావ్యమైన వివరణ కాదు.

కృశ్చేవ్ కాలం నుండీ, ప్రత్యేకించి 1988లో గోర్బచేవ్ హయాంలో అధికారికంగా పునరావాసం కల్పించినప్పటినుండీ, బుఖారిన్ నిర్దోషి అనే భావనను అంగీకరించడం జరిగింది. దీనిని నిజమని నమ్మడానికి కారణమేదీ లేదని ఇటీవలనే నేనూ, వ్లాదిమర్ బుబ్రోవూ ప్రచురించిన వ్యాసంలో నిరూపించాము.[218] 1930లలో సోవియట్ ప్రభుత్వం వద్ద ఉన్న సాక్ష్యాధారాలతో పోల్చి చూసినప్పుడు, మావద్ద ఉన్న సాక్ష్యం చాలా చిన్న భాగమే అయినప్పటికీ, బుఖారిన్ విస్తృతమైన కుట్రలో పాల్గొన్నాడని ఏ సందేహానికి తావు లేకుండా స్పష్టం చేస్తోంది. రష్యన్ భాషలో ఇటీవలనే ప్రచురించిన మరొక అధ్యయనంలో[219]., గోర్బచేవ్ యుగంలో సోవియట్ సుప్రీం కోర్టు ప్లీనం 1988 ఫిబ్రవరి 4న జారీ చేసిన ఆదేశంలో ఉద్దేశపూర్వక వక్రీకరణలున్నాయని మేము నిరూపించాము.

ఈ సూత్రీకరణ ప్రకారం, మార్చి 1938 మాస్కో విచారణలలో బుఖారిన్ తన నేరామోద ఒప్పుకోళ్ళలో నిజం చెప్పాడు. కాని బుఖారిన్ పూర్తి సత్యాన్ని చెప్పలేదని మనకు తెలుసు. తుఖాచ్ వస్కీ తన నేరాన్ని ఆమోదిస్తూ ఒప్పుకోలు ఇచ్చేవరకూ బుఖారిన్ తన నేరాలను అంగీకరించడం ప్రారంభించ లేదనీ, జెయిలులో ఉన్న బుఖారిన్ కు తుఖాచ్ వస్కీ ఒప్పుకోలు గురించి తెలిసిన తర్వాత మాత్రమే, తుఖాచ్ వస్కీ పేరును అతను చెప్పాడనీ గెట్టీ సూచించాడు.

ఇతర కుట్రదారుల గురించి కూడా బుఖారిన్ కు తెలుసును కాని అతను వారి పేర్లు చెప్పలేదని నిరూపించే సాక్ష్యం ఉంది. యఝోవ్ వారిలో ఒకడని క్రినోవస్కీ

పేర్కొన్నాడు.[220] యఝోవ్ గురించి ఇప్పుడు మన దగ్గరున్న ఆధారాల వెలుగులో చూస్తే ఇది నమ్మదగ్గదే అనిపిస్తోంది. బుఖారిన్ కు తెలిసినా తెలియకపోయినా కృశ్చేవ్ కూడా ఈ వ్యక్తులలో ఒకడు అయి ఉంటాడా? అతను వారిలో ఒకడై ఉంటే, ఆ కుట్రదారులలో అత్యున్నతస్తాయిలో ఉన్నవాడై ఉంటాడు. అందుచేత అతను చాలా రహస్యంగా ఉండి ఉంటాడు.

యఝోవ్ నూ అతని మనుషులనూ, బహుశా రాబర్ట్ ఎయిఖ్ నూ ప్రక్కన బెడితే, మరి ఏ ఇతర వ్యక్తి కంటే కృశ్చేవ్ పెద్ద సంఖ్యలో ప్రజలను అణచివేశాడనీ మనం ఇప్పుడు చెప్పగలం. బహుశా అతను 1938 జనవరి వరకూ మాస్కో నగరానికీ, మాస్కో ప్రాంతానికీ ఫస్ట్ సెక్రటరీగానూ, ఆ తరువాత యుక్రెయిన్ కు ఫస్ట్ సెక్రటరీగానూ ఉండడం అందుకు కారణం కావచ్చు. ఇవి రెండూ చాలా విశాలమైన ప్రాంతాలు. పార్టీలో కుట్ర జరుగుతుంటే, లేదా అటువంటి కుట్ర ఒకటి పార్టీలో ఉన్నదని అనుమానిస్తే, అది మాస్కోలో బలంగా ఉంటుందని భావించడం సహేతుకం. యుక్రెయిన్ లో జాతీయవాద ప్రతిపక్షం ఎప్పుడూ ఉంటూనే ఉంది.

అందరికంటే తాము విశ్వాసపాత్రులుగా కనుపిస్తూ తమ కుట్రపూరిత కార్యకలాపాల మీద ఒక ముసుగు వెయ్యడానికి తనూ, యఝోవ్ అనేకమందిని అణచివేశామని – చిత్రహింస చెయ్యడం, తప్పుడు ఒప్పుకోళ్ళు సంపాదించడం, చట్టబద్ధంగా హత్య చెయ్యడం చేశామని – ఫ్రినోవస్కీ చాలా స్పష్టంగా చెప్పాడు. ఈ ఫ్రినోవస్కీ ఒప్పుకోలు నమ్మదగినది మాత్రమే కాదు, ఈ ఒప్పుకోలు మాత్రమే జరిగినది మనకు వివరించగలుగుతుంది. విదేశీ దురాక్రమణ యుద్ధం మీద పడితే, ప్రజలలో తిరుగుబాట్లు రెచ్చగొట్టేందుకు సోవియట్ వ్యవస్థ వట్ల అసంత ృప్తిని వ్యాపింపజేయడం మరొక ఉద్దేశమని యఝోవ్ పేర్కొన్నాడు.[221]

ఫస్ట్ సెక్రటరీలైన పొస్తిషేవ్, ఎయిఖ్ లు ఇద్దరూ ఇదే ఉద్దేశంతో అనేక మంది అమాయకులను అణచివేసినట్లు కనపడుతున్నది. ఇలా నిరపరాధులను అణచివెయ్యడంలో ఎయిఖ్, యఝోవ్ తో ఎంతో సన్నిహితంగా కలిసి పని చేశాడని మనకు తెలుసు. ఇతర ఫస్ట్ సెక్రటరీలు కూడా ఇదే విధంగా పని చేసి ఉంటారా? ప్రత్యేకించి కృశ్చేవ్, కుట్రలో తన పాత్రను కప్పిపుచ్చడానికి భారీగా తప్పుడు కేసుల సృష్టికీ, అనధికార విచారణలు, కాల్చివేతలకూ పాల్పడి ఉంటాడా?

ప్రత్యామ్నాయ వివరణలు: (1) లక్షలాది ప్రజలు వాస్తవంగా కుట్రదారులు, లేదా (2) 'స్టాలిన్ అనుమానపు జబ్బు' కారణంగా – అంటే భవిష్యత్తులో తనకు ప్రమాదకరంగా మారగల ఎవరినైనా చంపెయ్యాలని స్టాలిన్ భావించిన కారణంగా – ఈ ప్రజలను హత్య చెయ్యడం జరిగింది. అణచివెయ్యవలసిన వారి సంఖ్యను

పెంచాలని చొరవ తీసుకుని డిమాండు చేసింది **కృశ్చేవ్ అనీ,** స్టాలిన్ లేదా పాలిట్ బ్యూరోలు కారనీ మనకు తెలుసు. కాని ఎవ్వరూ కృశ్చేవ్ కు అనుమానపు జబ్బు ఉందని అనలేదు.

కమ్యూనిష్టు వ్యతిరేకులూ, ట్రాట్స్కీ వాదులూ, నిరంకుశత్వ వరవడి నమూనాను అంగీకరించేవారూ, సాధారణంగా ఈ అనుమానపు జబ్బు కారణమని చెబుతారు. నిజానికి ఇది వివరణ కాదు, వివరణ లేకపోవడానికి ఒక సాకుగా మాత్రమే ఇది ఉపయోగపడుతుంది. ఆ విధంగా జరగలేదని ఇప్పుడు మనకు తెలుసు. స్టాలిన్ కాక, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రత్యేకించి ఫస్ట్ సెక్రటరీలు, ఈ సామూహిక అణచివేతలనూ, కాల్చి వేతలనూ ప్రారంభించారు.

యఝోవ్ మితవాద – ట్రాట్స్కీవాద కుట్రలో భాగస్వామి అనే విషయం బుఖారిన్ కు తెలుసుననీ, అయినా విచారణలో కాని, తన ఒప్పుకోలులో కాని యఝోవ్ పేరును వెల్లడించలేదనీ, క్రినోవస్కీ ప్రత్యేకించి చెప్పాడు. ఈ మౌనానికి ప్రతిఫలంగా తనను మరణ దండన నుండి తప్పిస్తానని యఝోవ్ మాట ఇచ్చినందున బుఖారిన్ ఇలా చేశాడని చెప్పాడు. ఇలా జరగడం సాధ్యమే. కాని ఈ వివరణ 1917 అక్టోబరు విప్లవ కాలం నాటి కాకలు తీరిన యోధుడైన బోల్షివిక్ బుఖారిన్ పట్ల ఏ మాత్రం గౌరవం కలిగించదు.

రహస్య జీవితం గడుపుతున్న విప్లవకారులు కొన్ని సందర్భాలలో ప్రాణాలను త్యాగం చేశారు తప్ప తమ సహచరుల సమాచారాన్ని వెల్లడించలేదు. ఈ ఒక్క కారణంగానే యఝోవ్ పేరును వెల్లడించడానికి బుఖారిన్ తిరస్కరించాడని మనమెందుకు అంగీకరించగూడదు? తన విచారణకు ముందు ఇచ్చిన ఏ ప్రకటన లోనూ 'మొత్తం వాస్తవాన్ని' బుఖారిన్ వెల్లడించలేదని మనకు తెలుసు. ఎందుకని? అతను ఇంకా 'నిరాయుధుడు' కానందుకా? లేక అతను స్టాలిన్ పై ఇంకా పోరాడుతున్నందునా? బుఖారిన్ భయంతో ప్రాధేయపడుతూ, స్టాలిన్ పట్ల ప్రేమ ఒలకబోస్తూ, రాసిన రాతలను చదవడానికి ఇబ్బందిగా ఉంటుంది.[222] అవేవీ నిజాయితీతో రాసినవి అనుపించదు. ఆ రాతలను మనం ఈనాడు నమ్మనట్లే, ఆ నాడు స్టాలిన్ కూడా నమ్మి ఉండడు.

తుఖాచ్ వస్కీ అరెష్టయి నేరాన్ని ఒప్పుకున్నాడని తెలుసుకున్న తరువాత మాత్రమే బుఖారిన్ అతని పేరును బయటపెట్టాడనే విషయం మనకు తెలుసు. క్రినోవస్కి ఆ తరువాత పేర్కొన్నట్లు, కారణం ఏదైనా, యఝోవ్ ను సహ కుట్రదారునిగా పేర్కొనకుండా బుఖారిన్ ఉరి కంబాన్ని ఎక్కి ఉంటే, అదే విధంగా ఇతర సహ కుట్రదారులను కూడా ఎందుకు కాపాడి ఉండడు?

ఇంకా వెల్లడికాని కుట్రదారులలో కృశ్చేవ్ ఒకడు అవునా, కాదా, అతని గురించి బుఖారిన్ కు తెలుసా, తెలియదా అన్నది మనకు స్పష్టంగా తెలియదు. 1937 – 38 ల తరువాత కూడా ప్రభుత్వ వ్యతిరేక కుట్రదారులు ఉన్నారనీ,[223] వారిలో కొందరు ఉన్నత పదవులలో ఉన్నారనీ మనకు తెలుసు. బుఖారిన్ మరణించి చాలా కాలం గడిచిన తరువాత కూడా కృశ్చేవ్ అతనికి విశ్వాస పాత్రుడిగా ఉన్నాడనే విషయం కూడా మనకు తెలుసు.

అనేక శాఖలుగా చీలిన 'మితవాద –ట్రాట్స్కీ వాద కుట్ర'లో, ఒక శాఖలో కృశ్చేవ్ రహస్య సభ్యుడు అయి ఉండవచ్చు అనే ఊహకు, ఇప్పుడు మనకు తెలిసిన అనేక ఇతర కుట్రలలో అతని పాత్ర ఉంది అనే వాస్తవం ఊపిరి పోస్తుంది.

- *మార్చి 5న, స్టాలిన్ ఇంకా చనిపోకముందే, పాత పాలిట్ బ్యూరో సభ్యులు సమావేశమై, గత అక్టోబరులో 19వ మహాసభ ఆమోదించిన, విస్తృతపరచబడిన ప్రిసైడియంను రద్దుచేశారు. ఇది వాస్తవంగా పార్టీలో జరిగిన ఒక తిరుగుబాటు. ప్రిసైడియంలో కాని, కేంద్ర కమిటీలో కాని దీనిపై చర్చించలేదు, ఓటింగు జరగలేదు.*
- *లావ్రెంటీ బెరియా 'అణచివేత'కు – అరెష్టు, బహుశా హత్య కు – జరిగిన కుట్ర వెనుక కీలక వ్యక్తి కృశ్చేవ్. ఈ అరెస్టు ముందుగా అనుకుని చేసినది కాదని మనకు తెలుసు. ఎందుకంటే బెరియా అరెష్టు లేదా హత్య జరిగిన ప్రిసైడియం సమావేశంలో ప్రసంగించడానికి తయారుచెయ్యబడిన మాలెంకోవ్ ముసాయిదా ప్రసంగం ప్రచురించబడింది. ఈ ముసాయిదా ప్రసంగం బెరియాను, యం.వి.డి–యం.జి.బి. అధిపతి పదవినుండి, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్ల చైర్మన్ పదవినుండి తొలగించి, పెట్రోలియం శాఖ మంత్రి పదవిలో నియమించాలని మాత్రమే ప్రతిపాదించింది.*
- *పోస్పెలోవ్ నివేదికా, పునరావాస కమిషన్లూ అధ్యయనం చేసిన పత్రాలను ప్రిసైడియం సభ్యులకు అందకుండా కృశ్చేవ్ చెయ్యగలిగాడంటే, తనకు తప్ప ఇతరులెవ్వరికీ సమాచారం ఇవ్వని మరొక కుట్రకు అతను నాయకత్వం వహించి ఉండాలి.*

ఈ నివేదిక రాసిన పోస్పెలోవ్ ఈ కుట్రదారులలో ఉండి ఉండాలి. ప్రధాన పునరావాస నివేదికలన్నింటి పైనా సంతకం చేసిన రుడెంకో కూడా ఈ కుట్రదారులలో ఉండి ఉండాలి. పునరావాస, పోస్పెలోవ్ కమిషన్లు తమ నివేదికలను ఎలా తయారు చేశాయి అన్న విషయం గురించి పరిశోధన ఇంకా జరగవలసి ఉంది. బహుశా పునరావాస కమిషన్ల లోని ఇతర సభ్యులూ, ఈ నివేదికలకై అధ్యయనం చేసిన

పరిశోధకులూ, ఈ నివేదికల కొరకూ, పోస్పెలోవ్ నివేదికల కొరకూ పత్రాలను ఎక్కడున్నవో గుర్తించిన పురాతన పత్ర భాండాగార నిర్వాహకులను మౌనంగా ఉంటామని ప్రమాణం చేయించి ఉంటారు, లేదా వారు కూడా ఈ కుట్రలో భాగస్వాములై ఉంటారు.

దర్యాప్తు విషయాలను సమీక్షించిన కొందరి పేర్లూ, వివరాలూ కొద్దిగా మనకు తెలుసు. ఉదాహరణకు పునరావాస కార్యక్రమాలలో పాల్గొన్న న్యాయవేత్తలలో ఒకడైన బోరిస్ విక్టారోవ్ గురించి మనకు కొద్దిగా తెలుసు. 1988 ఏప్రిల్ 29వ తేదీ ప్రావ్దాలో విక్టారోవ్ తన పని గురించి ఒక వ్యాసాన్ని ప్రచురించాడు. 1937 జూన్ 11న శిక్షించబడిన తుఖాచ్ వస్కీ, ఇతర సైనికాధికారులూ నిర్దోషులని ధృవీకరించడం ఈ వ్యాసం ఉద్దేశం. అనేక ఇతర అణచివేతల గురించి వివరాలను ఇస్తున్నానంటూ 1990లో విక్టారోవ్ ఒక పుస్తకాన్ని ప్రచురించాడు.

అతని కథనం నిశ్చయంగా నిజాలను కప్పి పుచ్చే ఒక మోసపూరిత ప్రయత్నం. వారు (తుఖాచ్ వస్కీ తదితరులు)నిర్దోషులని విక్టారోవ్ ప్రకటించాడు కాని నిరూపించలేక పోయాడు. అతను ఒక వివాదాస్పద పత్రాన్ని ఉటంకించాడు, కాని వారు నేరస్తులని స్పష్టంగా ఉన్న సాక్ష్యాన్ని విస్మరించాడు. అతను పుస్తకం రాసేనాటికి ఇంకా రహస్యంగా ఉన్న ఆ సాక్ష్యాన్ని అతను చూసే ఉంటాడు. ఇప్పుడు ఆ సాక్ష్యం బహిరంగమై మన వద్ద ఉంది. ఆ కారణం వలన, కృశ్చేవ్ తన ప్రసంగంలో ప్రస్తావించిన వారు నిర్దోషులని నిరూపించడానికి మోసపూరితమైన అసత్యపు సాక్ష్యాలను అందించే కుట్రలో విక్టారోవ్ కు పాత్ర ఉంది అని మనం భావించవచ్చు.

కృశ్చేవ్ అధికారాన్ని చేపట్టిన తరువాత ఆర్కైవులను వెదికించి, వాటిలోని పత్రాలను తొలగించాడనీ, నిస్సందేహంగా నాశనం చేశాడనీ సాధారణంగా అందరూ అంగీకరించారు.[224] ఈ పత్రాలు 1930లలో జరిగిన సామూహిక అణచివేతలలో కృశ్చేవ్ పాత్రకు సంబంధించినవై ఉండవచ్చునని కూడా ఆ పరిశోధకులు అంగీకరిస్తున్నారు. కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో చేసిన ప్రతీ ప్రకటనా అబద్ధమనీ, పునరావాస నివేదికలూ, పొస్పెలోవ్ నివేదిక కూడా అనేక వక్రీకరణలతో కూడుకున్నవనీ ఇప్పుడు మనకు తెలుసు కనుక కృశ్చేవ్ ఇతర పత్రాలను కూడా తొలగించి ఉండవచ్చు.

ఇది చాలా పెద్ద పని. ఈ పనిని పర్యవేక్షించడానికి చాలామంది ప్రాచీన గ్రంధ పరిరక్షకులు పని చేసి ఉంటారు. పోస్పెలోవ్, రుడెంకోలు ఇద్దరి వల్లా మాత్రమే అయ్యే పని కాదు ఇది. అందుచేత ఇప్పటికీ మనకు తెలియని, కృశ్చేవ్ కు నమ్మకస్తులైన అనేక మంది పరిశోధకులూ, అధికారులూ, బహుశా పార్టీ నాయకులూ, ఈ పనిలో

పాల్గొని ఉంటారు. ఏ సాక్ష్యాధారాలను కృశ్చేవ్ దాచిపెట్టాడు, వేటిని నాశనం చేశాడు అనేది సహజంగా వారికే తెలిసిఉంటుంది.

అలెగ్జాండర్ ఎస్. షెర్బకోవ్

1938 జనవరిలో మాస్కో నగర, ఒబ్లాస్ట్ ఫస్ట్ సెక్రటరీ పదవి నుండి కృశ్చేవ్ ను తొలగించి యుక్రెయిన్ ఫస్ట్ సెక్రటరీగా నియమించారు. కృశ్చేవ్ స్థానంలో అలెగ్జాండర్ యస్. షెర్బకోవ్ ను నియమించడం జరిగింది.

కృశ్చేవ్ తన జ్ఞాపకాలలో ఉటంకించిన కారణాలు అస్పష్టంగా ఉన్నా, షెర్బకోవ్ పట్ల నిజమైన ద్వేషాన్ని వెళ్ళగక్కాడు. ఈ మధ్యనే సెంట్రల్ మాస్కో ఆర్కైవ్స్ ప్రచురించిన ఎ.యన్. పొనొమరేవ్ రాసిన షెర్బకోవ్ జీవిత చరిత్ర ఈ ద్వేషానికి కారణాలను కొంతమేరకు వివరంగా పరిశీలించింది. విత్తన ధాన్యాన్ని పంట ధాన్యంగా రెండుమార్లు లెక్క చూపించి, ధాన్యం ఉత్పత్తిని ఎక్కువగా చూపడానికి కృశ్చేవ్ చేసిన ప్రయత్నాన్ని షెర్బకోవ్ అనుమతించక పోవడం ఈ ద్వేషానికి కారణమని ఈ అధ్యయనం సూచిస్తున్నది.[225]

అంతకంటే కృశ్చేవ్ కు ప్రమాదకరమైన విషయం మరొకటి ఉంది. 1937 – 38 లలో కృశ్చేవ్ మాస్కో నగర, ఒబ్లాస్ట్ ఫస్ట్ సెక్రటరీగా ఉన్న కాలంలో పార్టీ నుండి బహిష్కరించిన వారి విజ్ఞప్తులను పరిశీలించి వారిలో 90 శాతం మంది సభ్యత్వాన్ని పునరుద్ధరించడంలో, ప్రత్యేకించి 1937 లోనే 12,000 మందికి పైగా సభ్యత్వాన్ని పునరుద్ధరించడంలో, షెర్బకోవ్ పాత్ర కృశ్చేవ్ కు ప్రమాదకరంగా మారింది. పొనొమరేవ్ చెప్పకుండా వదిలివేసిన విషయమేమిటంటే వీరిలో చాలామంది పార్టీ సభ్యులు కృశ్చేవ్ హయాంలో కాల్చివేయబడ్డారు. వారి కుటుంబాలు వారి తరఫున విజ్ఞప్తులను పంపాయి.[226]

వాస్తవానికి సామూహిక అణచివేతలపై నిర్ణయాలు తీసుకొనే ట్రయోకా అనే పిలువబడే త్రిమూర్తులలో కృశ్చేవ్ సభ్యుడు. అప్పుడప్పుడు కృశ్చేవ్ బదులు అతని డిప్యూటీ ట్రయోకాలో ఉండేవాడు. మాస్కో ట్రయోకాలోని ఇతర సభ్యులందరూ చట్టవిరుద్ధంగా అణచివేతలకు పాల్పడినందుకు కాల్చివెయ్యబడ్డారు. అందువలన తనకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉన్నదని కృశ్చేవ్ భావించాడనడం తర్కబద్దమే! కృశ్చేవ్ అమలు జరిపినంత అణచివేతను – పార్టీనుండి తొలగించడం, కాల్చివేయడం లాంటి చర్యలను – ఈ స్థాయిలో మరే ఫస్ట్ సెక్రటరీ అమలు చెయ్యలేదు. (1939 నాటికి కృశ్చేవ్ యుక్రెయిన్లో ఉన్నాడు)

కృశ్చేవ్ పట్ల షెర్బకోవ్ అభిమానంతో ఉండకపోవడానికి ఇతర కారణాలను

పొనొమరేవ్ ఉదహరించాడు. 1939లో జరిగిన 18వ మహాసభకు షెర్బకోవ్ సమర్పించిన నివేదికలో తను పదవి చేపట్టడానికి ముందు ఫస్ట్ సెక్రటరీ పదవిలో ఉన్న కృశ్చేవ్ గురించి ఒక్క మారుగూడా ప్రస్తావించ లేదు. కృశ్చేవ్, షెర్బకోవ్ లు ఇద్దరి దగ్గరా సెకండ్ సెక్రటరీగా పని చేసిన జార్జి పొపోవ్ తన ప్రసంగంలో కృశ్చేవ్ ను ప్రత్యేకంగా పొగిడాడు. అతని పొగడ్త షెర్బకోవ్ మౌనాన్ని ప్రత్యేకంగా ఎత్తిచూపించింది.[227]

షెర్బకోవ్ కుటుంబ సభ్యులిచ్చిన సాక్ష్యాన్ని, మాస్కో అర్మైవులలోని పత్రాలనూ పరిశీలించి, కృశ్చేవ్ తన జ్ఞాపకాలలో షెర్బకోవ్ పై చేసిన అనేక ఆరోపణలను ఖండించడానికి పొనొమరేవ్ గొప్ప కృషి చేశాడు. ఉదాహరణకు షెర్బకోవ్ పచ్చి తాగుబోతు అని కృశ్చేవ్ ఆరోపించాడు.[228] అతని పిల్లలు చెప్పినదానిని బట్టి షెర్బకోవ్ చాలా అరుదుగానే తాగేవాడు.[229] షెర్బకోవ్ మరణం తరువాత అతని కుటుంబం పట్ల ప్రవర్తనలో కృశ్చేవ్ ద్వంద్వ ప్రవృత్తిని పొనొమరేవ్ వివరించాడు. స్టాలిన్ జీవించి ఉన్నప్పుడు షెర్బకోవ్ కుటుంబంతో కృశ్చేవ్ స్నేహపూర్వకంగా ఉండేవాడు. తను అధికారంలోకి రావడంతోనే కృశ్చేవ్, షెర్బకోవ్ కుటుంబానికి కేటాయించిన కుటీరాన్ని రద్దు చేశాడు. షెర్బకోవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జ్ఞాపక చిహ్నాలన్నిటినీ రద్దు చేశాడు.

నిశ్చయంగా కృశ్చేవ్ ఒక విషనాగు. మృతుడైన షెర్బకోవ్ పట్ల కృశ్చేవ్ ప్రయోగించిన భాషలో చెప్పాలంటే, (కృశ్చేవ్‌కు) 'విషనాగు లాంటి స్వభావం ఉంది'[230]. అనస్తాస్ మికోయాన్ కృశ్చేవ్ కు ఒక సన్నిహిత రాజకీయ సహచరుడు. అయినా అతను, కృశ్చేవ్ వ్యక్తుల పట్ల ప్రవర్తనలో ఏ మాత్రం నిజాయితీ లేనివాడనీ, విశ్వాస ఘాతకుడనీ, అదే విధంగా చారిత్రక వాస్తవాలను చెప్పటంలో నిజాయితీ లేనివాడనీ ఖండించాడు.[231] కాని షెర్బకోవ్ పట్లా, అతని కుటుంబం పట్లా కృశ్చేవ్ కు ఇంతటి పగ ఎందుకు ఉంది? ఇంతగా షెర్బకోవ్ ను కృశ్చేవ్ ఎందుకు ద్వేషించాడు?

1937 నాటి కుట్రలలో ఒక కుట్రదారుడైన ఎ.వి. స్నెగోవ్ ను బహిరంగం చెయ్యడంలో షెర్బకోవ్ పాత్ర ఉంది అనే విషయాన్ని కృశ్చేవ్ తన జ్ఞాపకాలలో ప్రస్తావించలేదు. కృశ్చేవ్ ఆ తరువాత స్నెగోవ్ కు సన్నిహిత మిత్రుడయ్యాడు. స్నెగోవ్ ను నిర్బంధ శ్రామిక శిబిరం నుండి విడుదల చేసి, ప్రముఖ స్థానంలో నియమించాడు. తన రహస్య ప్రసంగం గురించి అతనితో సంప్రదించాడు, రహస్య ప్రసంగంలో అతన్ని ఉదహరించాడు. కృశ్చేవ్ అల్లుడు అలెక్సీ అజుబీ చెప్పిన దాని ప్రకారం, స్నెగోవ్ కృశ్చేవ్ కు స్నేహితుడుగా, నమ్మకస్తుడుగా మారాడు.[232]

కృశ్చేవ్ ఎందుకు స్నెగోవ్ పట్ల ఇంతగా పక్షపాతం చూపించాడు? 1954లో

తను వ్యక్తిగతంగా జోక్యం చేసుకొని నిర్బంధ శ్రమ శిబిరం నుండి విడుదల చేయించి, పదోన్నతి కల్పించి, ఎందుకు ఇంత ఉపకారం చేశాడు? కృశ్చేవ్, స్నెగోవ్ అరెష్టుకు ముందు చాలాకాలం నుండే అతని స్నేహితుడు అయి ఉండవచ్చు. స్నెగోవ్ కు వ్యతిరేకంగా తగినంత సాక్ష్యం ఉండి, అతను కేటగిరి 1 నేరస్తుడైనప్పటికీ, కాల్చి చంపబడకుండా బహుశా కృశ్చేవ్ చక్రం తిప్పి అతని ప్రాణాలు కాపాడి ఉండవచ్చు.

కృశ్చేవ్, స్నెగోవ్ లు సన్నిహితంగా ఉండేవారు, ఒక కుట్రలో భాగస్వామి అయినందున స్నెగోవ్ కు శిక్ష పడింది, స్నెగోవ్ ఉన్నత స్థాయి పార్టీ సభ్యుడు కాదు, నిశ్చయంగా అంత శక్తివంతుడు కాదు, అయినా ఈ స్నెగోవ్ ను కాపాడడానికి కృశ్చేవ్ కృషి చేశాడు – ఈ వాస్తవాలన్నీ గమనించినప్పుడు, కృశ్చేవ్ కు సంబంధించిన రహస్యమేదో స్నెగోవ్ కు తెలుసునని ఊహించడం తర్క సమ్మతమే కదా? అయితే కృశ్చేవ్, స్నెగోవ్ ను హత్య చేయించగలిగేవాడు అనడంలో సందేహం లేదు. కాని వారిద్దరూ పాత మిత్రులనుకుంటే, కృశ్చేవ్ చేసినది అర్థమవుతుంది.

సమకాలీన పరిశోధకులు, సామూహిక అణచివేతలలో తన స్వంత పాత్రను కప్పిపుచ్చుకొనడానికి కృశ్చేవ్ త్వరపడ్డాడని నిరూపించారు. స్టాలిన్ కాలంలో చాలా మంది పార్టీ నాయకులూ, యన్.కె.వి.డి అధికారులూ అటువంటి అధికార దుర్వినియోగానికి గాను విచారించబడి, కాల్చివేతకు గూడా గురయ్యారు. అక్రమమైన భారీ అణచివేతలలో తన పాత్ర గురించి ఎక్కడ తెలిసిపోతుందోననే భయంతో కృశ్చేవ్ అనేక సంవత్సరాల పాటు గడిపి ఉండవచ్చు. మనం అనుమానిస్తున్నట్లు అతను నిజంగా మితవాద – ట్రాట్స్కీ వాద కుట్రలలో స్వయంగా భాగస్వామి అయి ఉండి, బయట పడకుండా తప్పించుకొని ఉంటే, అతని భయం మరింత ఎక్కువగా ఉండి ఉంటుంది.

సామూహిక అణచివేతలలో కృశ్చేవ్ పాత్ర గురించి మరెవరికన్నా షెర్బకోవ్ కు ఎక్కువగా తెలిసి ఉండడం మాత్రమే కాదు, స్టాలిన్ వద్దా, పాలిట్ బ్యూరోలోనూ అతని మాట చెల్లుబడి అయ్యేంత ప్రభావ శీలి అతను.[233] 1941 మే నెలలో అతనిని కేంద్ర కమిటీ సెక్రెటరీలలో ఒకనిగా నియమించారు. ఈ పదవి కృశ్చేవ్ పదవి కన్నా ఎక్కువ అధికారాలున్న పదవి.

1945 మే నెలలో షెర్బకోవ్ తన 44వ ఏట మరణించాడు. 1944 డిసెంబరు 10న అతనికి గుండె పోటు వచ్చింది. అప్పటినుండీ అతను ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. నాజీ జర్మనీతో యుద్ధంలో అష్టకష్టాలు పడి సాధించుకున్న విజయోత్సవాన్ని తిలకించడానికి మాస్కో వెళ్ళడానికి అతని డాక్టర్లు 1945 మే 9న

అనుమతించారు. ఇది అతనికి ఆఖరి గుండెపోటు రావడానికి దారితీసి, మే నెల 10న తుది శ్వాస విడిచాడు.

అతని గుండె పరిస్థితికి ప్రాథమిక వైద్యం పడక మీద పూర్తి విశ్రాంతి అయినప్పుడు, డాక్టర్లు షెర్బకోవ్ మాస్కో వెళ్ళడానికి ఎందుకు అనుమతించారు?[234]. షెర్బకోవ్ డాక్టర్లలో ఒకడైన ఎటింజర్ తనను ప్రశ్నించిన దర్యాప్తు అధికారి యం. టి. లిఖచేవ్ తో షెర్బకోవ్ ను తాను యూదు వ్యతిరేకిగా భావించి, అతని జీవితాన్ని కుదించడానికి చెయ్యవలసినదంతా చేశానని తన ఒప్పుకోలులో చెప్పాడు.[235] దేశ అంతరంగిక భద్రతా మంత్రి (యం.జి.బి. అధిపతి)అబకుమోవ్ ప్రశ్నించినప్పుడు, ఎటింజర్ తన ఒప్పుకోలును ఉపసంహరించుకున్నాడు, కాని ఆ తరువాత అవే ఒప్పుకోళ్ళను తిరిగి చెప్పాడు. ఆ తరువాత అనతికాలంలోనే అతను జైలులో చనిపోయాడు.

ఇది ఆ తరువాత 'డాక్టర్ల కుట్ర' అని పిలువబడిన కుట్రలో ఒక భాగం. ఇదంతా ఒక మురికి వ్యవహారం, ఈ కుట్రలోని కొన్ని విషయాలు నిశ్చయంగా కల్పితాలు. ఎటింజర్ ఒప్పుకోలును బల ప్రయోగం ద్వారా సేకరించి ఉండవచ్చు, తప్పుడు వైద్యం చేసి షెర్బకోవ్ మరణానికి కారకుడు అయి ఉండని నిరపరాధుడయి ఉండవచ్చు. అయినా, 1948లో ఆంద్రీ ఝుడ్నోవ్ కు వైద్యం చేసిన 'డాక్టర్ల కుట్ర'లో భాగస్వాములైన డాక్టర్లు, అతనికి తప్పుడు వైద్యం చేశామనీ, అలా చెయ్యడం వలన అతను మరణించాడనీ అంగీకరించారు. వారు అతనిని తన పడకపై నుండి లేవడానికి అనుమతించడం మాత్రమే కాదు, నడవనిచ్చారు కూడా. ఇ.సి.జి. తీయడానికి కార్డియాలజిస్టుని పిలిచారు. ఆమె ఝుడ్నోవ్ కు గుండె పోటు వచ్చిందని చెప్పినప్పుడు నువ్వు తప్పు చెబుతున్నావని ఆమెతో అన్నారు. ఆమె చెబుతున్నదానిని నమ్మడానికి తిరస్కరించడమే కాక, ఝుడ్నోవ్ ఆరోగ్య పట్టికలో ఆ విషయాన్ని నమోదు కూడా చెయ్యనివ్వలేదు. ఇది ఒక పొరాపాటేనా? వాస్తవానికి ఈ డాక్టర్ల ప్రవర్తన ఒక కుట్ర అనిపించేలా ఉంది. కాని ఈ కుట్ర, ఆ తరువాత ఆరోపించినట్లు, పార్టీ నాయకులను చంపడానికి పన్నిన కుట్రా, లేదా ఒక కుట్రను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నమా అనేది ఇదమిద్ధంగా తెలియదు.

అంతేకాక ఇటువంటి కుట్రలకు ఒక చరిత్ర ఉంది. 1938లో బుఖారిన్, రైకోవ్, తదితరుల విచారణలలో, ప్లెతెనేవ్, లెవిన్ అనే ఇద్దరు వైద్యులు, ప్రఖ్యాత రచయిత మాగ్జిం గోర్కీ, పాలిట్ బ్యూరో సభ్యుడు వలేరియన్ వి.క్యుబిషెవ్, ఒ.జి.పి.యు. అధిపతి వ్యాచెస్లావ్ మెన్ ఝిన్స్కీ లను హత్య చెయ్యడానికి కుట్ర చేశామని అంగీకరించారు. ఒ.జి.పి.యు.లో వ్యాచెస్లావ్ మెన్ ఝిన్స్కీ తరువాతి

స్థానంలో యగోడా ఉన్నాడు. సాధ్యమైనంత త్వరలో అతన్ని తన దారినుండి తప్పించాలని యగోడా ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు ఈ ఆరోపణలను ధృవపరిచే పత్రాలు ప్రచురింపబడి మనకు అందుబాటులో ఉన్నాయి. విచారణకు ముందు యగోడాను ప్రశ్నించిన వివరాలు, యగోడా–డాక్టర్ లెవిన్, ప్లెతెనేవ్‌ల మధ్యా, క్రుచ్కోవ్–లెవిన్‌ల మధ్యా జరిగిన ముఖాముఖి వాదోపవాదాలు (*ochnye stavki*) ఇప్పుడు ప్రచురింపబడ్డాయి.

న్యాయస్థానంలో విచారణకు ముందు దర్యాప్తులో భాగంగా ఎవెల్ ఎనుకిడ్జేని రెండు మార్లు ప్రశ్నించిన సందర్భంలో ఇచ్చిన వాంగ్మూలాలు మన వద్ద ఉన్నాయి. అవి సాధారణంగా యగోడా ఒప్పుకోలును ధృవీకరిస్తున్నాయి. ఎనుకిడ్జేతో తనకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని డాక్టరు లెవిన్ అంగీకరించాడు కూడా. ఈ పుస్తక రచయిత డాక్టరు ప్లెతెనేవ్ పునరావాసానికి సంబంధించిన నివేదికనూ, దాని ఆధారంగా జరిగిన పరిశోధననూ అధ్యయనం చేశాడు. ప్లెతెనేవ్ 'పునరావాసం 'కూడా ఒక వక్రీకరణే అని ఈ అధ్యయనం వెల్లడించింది. ప్లెతెనేవ్ నేరం చేశానని ఒప్పుకున్నాడు. ఆ ఒప్పుకోలును అతను ఎన్నడూ ఉపసంహరించ లేదు.[236]

బుఖారిన్ విచారణలలో ముద్దాయిలలో ఒకడైన అక్బల్ ఇక్రమోవ్ కు 1957 జూన్ లో పునరావాసం కల్పించారు. అతని పునరావాసానికి చూపించిన ఏకైక కారణం – బుఖారిన్ తో సహా అతనిపై నేరారోపణ చేసినవారు, ఇతర వ్యక్తులపై కూడా నేరారోపణలు చేశారు, వారందరికీ పునరావాసం కల్పించబడింది కనుక ఇక్రమోవ్ కు కూడా పునరావాసం కల్పించాలి.[237] న్యాయస్థానంలో విచారణ సందర్భంగా తన నేరాన్ని ఒప్పుకున్న ఇక్రమోవ్ కాని, అతనిపై నేరారోపణలు చేసిన ఇతరులు కాని, బల ప్రయోగం వలన ఆ విధంగా చేశామని ఎన్నడూ చెప్పలేదు.

1957 డిసెంబరు నాటికి చాలామంది ముద్దాయిలకు ఇదే విధంగా పునరావాసం కల్పించారు. ఈ పునరావాసం లాంఛనప్రాయమే అయినా, ముద్దాయిలలో మిగిలిన వారికి 1988లో గోర్బచేవ్ అధికారం చేబట్టేవరకూ పునరావాసం కల్పించబడలేదు. 1962లో ఒక రాష్ట్ర చరిత్రకారుల సమావేశంలో నిందితుల గురించి విద్యార్థులకు ఏమి చెప్పాలని పోస్పెలోవ్ ను అడిగారు. "బుఖారిన్ కాని, రైకోవ్ కాని గూఢచారులు లేదా ఉగ్రవాదులు కారు" అని అతను జవాబు చెప్పాడు.[238] ఏదేమైనా సాక్ష్యాధారాలను చూడగోరిన శ్రోతలలోని చరిత్రకారులకు వాటిని చూసే అవకాశాన్ని కల్పించడానికి పోస్పెలోవ్ నిరాకరించాడు.

ఒప్పుకోళ్ళలో బుఖారిన్ తను ఉగ్రవాదినని అంగీకరించాడు. కాని వ్యక్తిగతంగా గూఢచర్యంలో పాల్గొనలేదనీ, తన సహకుట్రదారుల ద్వారా మాత్రమే పాల్గొన్నాననీ

చెప్పాడు. రైకోవ్ తను గూఢచారినని అంగీకరించడానికి తిరస్కరించాడు. కాని ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించానని చెప్పాడు. అంటే కృశ్చేవ్ ఇంతకు ముందు గూఢంగా చెప్పిన విషయాన్ని – మాస్కో విచారణలు కల్పితాలనీ, ఒప్పుకోళ్ళు అబద్ధాలనీ చెప్పిన విషయాన్ని – 1962లో పోస్పెలోవ్ స్పష్టంగా చెప్పాడు. ఇది అబద్ధమని మనం ఇప్పుడు నిరూపించగలం.

తన రహస్య ప్రసంగంలో కృశ్చేవ్ 'డాక్టర్ల కుట్ర' కట్టు కథ అని ప్రకటించాడు. అతను ఈ విషయంలో పూర్తిగా అబద్ధం చెప్పాడు. ఇది బెరియా సృష్టించిన అసత్యపు కేసు అని కృశ్చేవ్ చెప్పాడు. కాని వాస్తవంలో, బెరియా దర్యాప్తు ద్వారానే ఇది కల్పితమని మొట్టమొదటగా బయటపడింది. డాక్టరు తిమాషుక్ ఈ కుట్రను ప్రారంభించిందని కృశ్చేవ్ ఆమెను కూడా నిందించాడు. కాని డాక్టరు తిమాషుక్ కు ఈ కుట్రతో ఎటువంటి సంబంధం లేదు. మనవద్ద ఉన్న ప్రాథమిక సాక్ష్యమంతా కూడా ఈ వాస్తవాలను ధృవీకరిస్తోంది.

ఏది ఏమైనప్పటికీ షెర్బకోవ్ మరణం కృశ్చేవ్ కు ఆహ్వానించదగ్గదే కాని వేరేమీ కాదు. స్టాలిన్ యుగం గురించి కృశ్చేవ్ చెప్పిన విషయాలు ఎన్నో అబద్ధాలని నిరూపితమైనాక, ఈ కేసు విషయంలో అతను చెప్పినదానిని నమ్మడం అవివేకమవుతుంది. 1938 మాస్కో విచారణలలో ఆరోపించబడిన 'డాక్టర్ల కుట్రకు' సంబంధించి ఇప్పుడు మనవద్ద ఉన్న సాక్ష్యాధారాల వెలుగులో చూసినప్పుడు, యుద్ధానంతర కాలంలో అటువంటి 'డాక్టర్ల కుట్ర'లలో కనీసం కొన్నింటికయినా వాస్తవంగా కొంత ఆధారం ఉండదు అనే నిర్ణయానికి రావడం ఒక తప్పు అవుతుంది.

♦

సోవియట్ సమాజంపై ప్రభావాలు

కృశ్చేవ్ వ్యక్తిగత ఉద్దేశాలను ప్రక్కన బెడితే, చాలా ఆసక్తి కలిగించే ముఖ్యమైన విషయం, సోవియట్ సమాజం మీదా, రాజకీయాల మీద కృశ్చేవ్ ప్రసంగం కలిగించే ప్రభావాలు.

రహస్య ప్రసంగంలో అక్కడక్కడా నిజాయితీ లోపించడం కాక మొదటి నుండి చివరిదాకా అసత్యాలతోనే నిండి ఉన్నందున, మనం మొత్తం చారిత్రిక, రాజకీయ చట్రాలనే తిరిగి పరిశీలించాల్సిన అవసరం ఉంది.

కృశ్చేవ్ తన ప్రసంగంలో ఉపయోగించిన సమాచారాన్ని అందించిన పరిశోధన, పునరావాస కమిషన్, పోస్పెలోవ్ కమిషన్ లు, నిజాయితీతో పరిశోధన చెయ్యలేదు. ఈ వాస్తవం, కృశ్చేవ్ కాలంలో చారిత్రిక పరిశోధన కొరకు నియమించబడి, అతనికి జవాబుదారీగా ఉన్న ఇతర కమిషన్, లేదా కమిషన్ల విషయంలోనూ అనుమానికి తావిస్తుంది.

ఉదాహరణకు, శిక్షలు విధించబడి కాల్చి వెయ్యబడడమో, లేదా నిర్బంధ శ్రామిక శిబిరాలలో దీర్ఘకాలం నిర్బంధించబడడమో జరిగిన వ్యక్తులపై కేసులను, చాలా మటుకు కమ్యూనిష్టుల కేసులను, అధ్యయనం చెయ్యడానికి అనేక పునరావాస కమిషన్లను కృశ్చేవ్ యుగంలో నియమించడం జరిగింది. మనకు తెలిసిన ఇటువంటి కేసుల్లో, దాదాపు అన్నింటి విషయంలోనూ, ఈ కమిషన్లు శిక్షకు గురైన ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించి పునరావాసం కల్పించాయి. ఆ విధంగా పునరావాసం కల్పించబడిన వారు 'స్టాలినిష్టు అణచివేత బాధితులు' అని ప్రకటించాయి.

కాని ఒకటి రెండు కేసులలో మాత్రమే పునరావాసం పొందిన వ్యక్తి నిర్దోషి అని నిరూపించే ఆధారాలు ఇవ్వడం జరిగింది. దానికి భిన్నంగా కొన్ని కేసులలో

పునరావాసం పొందినవారు ఏ మాత్రం నిర్దోషులు కారని నమ్మడానికి తగినంత ఆధారం ఉంది.

ఉదాహరణకు, కృశ్చేవ్ ను ఫస్ట్ సెక్రటరీ పదవినుండి తొలగించడానికి కుట్ర పన్నారనే నెపంతో కృశ్చేవూ, అతని సమర్ధకులూ, స్టాలిన్ సహచరులైన మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్ లను, 1957 జూన్ కేంద్ర కమిటీ ప్లీనంలో వెళ్ళగొట్టారు. ఈ ప్లీనంలో కమాండర్ (జనరల్) అయోనా యకీర్ రాసిన ఒక లేఖను మార్షల్ ఝుకోవ్ చదివాడు. ఈ లేఖ వక్రీకరించబడింది. జర్మన్లతోనూ, యు.యస్.యస్.ఆర్ లోని ప్రభుత్వ వ్యతిరేక శక్తులతోనూ చేతులు కలిపి ఒక తిరుగుబాటుకు కుట్ర చేసిన నేరానికి జనరల్ యకీర్ ను, మార్షల్ తుఖాచ్ వస్కీతో పాటు 1937 జూన్ లో విచారించి కాల్చివేశారు.

మార్షల్ ఝుకోవ్ ఈ క్రింది విధంగా ఉటంకించాడు:

1937 జూన్ 29న తను చనిపోయే ముందు అతను (యకీర్ – గ్రో.ఫ.) స్టాలిన్ కు ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో అతను ఇలా అన్నాడు: 'ప్రియమైన సన్నిహిత కామ్రేడ్ స్టాలిన్! నేను అంతా చెప్పాను. అనేక సంవత్సరాలుగా పార్టీకీ దేశానికీ ప్రజలకూ అంకితమైన గౌరవనీయుడైన యోధుడిగా ఉన్న నేను ఇప్పుడు కూడా ఆ విధమైన యోధుడిగానే ఉన్నానని నాకు అనిపిస్తోంది. ఆ కారణంగా నేను మిమ్మల్ని ఈ విధంగా సంబోధించడానికి సాహసిస్తున్నాను. చైతన్యపూరితంగా ఉన్న నా జీవితకాలమంతా పార్టీ, పార్టీ నాయకుల కనుసన్నలలో నిస్వార్థమైన, గౌరవప్రదమైన పనిలోనే గడిచింది. కమ్యూనిజం విజయం సాధిస్తుందనే ప్రగాఢమైన విశ్వాసంతోనూ, దేశం పట్లా, పార్టీ పట్లా, మీ పట్లా ప్రేమతోనూ నా జీవితం ముగిస్తున్నాను.'

ఈ ప్రకటనపై ఈ దిగువ వ్యాఖ్యానం కనుపిస్తుంది: 'నా ఆర్మైవులలోకి స్టా.... ఒక పుండాకోరు, తిరుగుబోతు – స్టాలిన్. ఒక సరైన వర్ణన – మాలటోవ్. ఒక విలన్, పంది, దొంగ లం ..., అతనికి ఒకే ఒక శిక్ష, మరణ శిక్ష – కగనోవిచ్.

–మాలటోవ్, మాలెంకోవ్, కగనోవిచ్. 1957. మాస్కో, 1988, పేజీ 39.[239]

యకీర్ లేఖలో, తన నేరాన్ని ధృవీకరిస్తూ పశ్చాత్తాపం ప్రకటించిన భాగాన్ని వదిలి వెయ్యడం ద్వారా లేఖను వక్రీకరించడం జరిగింది. కృశ్చేవ్ ను అధికారం నుండి తొలగించడానికి కొద్దికాలం ముందు, తుఖాచ్ వస్కీ కేసుకు సంబంధించి ష్వెర్నిక్ నివేదిక ఒకటి కృశ్చేవ్ కు అందజెయ్యడం జరిగింది. ఈ నివేదిక 1994లో

కాని ప్రచురణకు నోచుకోలేదు. ఈ నివేదిక నుండి లేఖ పాఠం ఇస్తున్నాం. 1957లో ఝుకోవ్ చదవకుండా విడిచి పెట్టిన వాక్యాలను క్రింది గీతతో ఇస్తున్నాం:

> *'ప్రియమైన సన్నిహిత కామ్రేడ్ స్టాలిన్! నేను అంతా చెప్పాను. అనేక సంవత్సరాలుగా పార్టీకీ దేశానికీ ప్రజలకూ అంకితమైన గౌరవనీయనైన యోధుడిగా ఉన్న నేను* ***మరొకమారు*** *ఇప్పుడు కూడా ఆ విధమైన యోధుడిగా ఉన్నానని నాకు అనిపిస్తోంది. ఆ కారణంగా నేను మిమ్మల్ని ఈ విధంగా సంబోధించడానికి సాహసిస్తున్నాను. చైతన్యపూరితంగా ఉన్న నా జీవితకాలమంతా పార్టీ, పార్టీ నాయకుల కనుసన్నలలో నిస్వార్థమైన, గౌరవప్రదమైన పనిలోనే గడిచింది.....ఆ* ***తర్వాత నేను ఒక పీడకలలో పడిపోయాను, సరిదిద్దుకోలేని భయంకరమైన దేశద్రోహంలో కూరుకుపోయాను....దర్యాప్తు ముగిసింది. నా మీద దేశ ద్రోహ నేరం ఆరోపించబడింది... నా నేరాన్ని నేను అంగీకరించాను. నేను పూర్తిగా పశ్చాత్తాప పడ్డాను. న్యాయస్థాన, ప్రభుత్వ నిర్ణయం న్యాయమైనదని, తగినదని ఆ నిర్ణయం పట్ల నాకు అపరిమిత విశ్వాసం ఉంది. ఇప్పుడు నేను చెప్పే ప్రతీ మాటా నిజాయితీతో కూడుకున్నది.*** *కమ్యూనిజం విజయం సాధిస్తుందనే ప్రగాఢమైన విశ్వాసంతోనూ, దేశం పట్లా, పార్టీ పట్లా, మీ పట్లా ప్రేమతోనూ నా జీవితం ముగిస్తున్నాను.'*
>
> *ఈ ప్రకటనపై ఈ దిగువ వ్యాఖ్య కనుపిస్తుంది: 'నా ఆర్కైవులలోకి స్టా.... ఒక పుండాకోరు, తిరుగుబోతు – స్టాలిన్. ఒక సరైన వర్ణన – కె. వొరోషిలోవ్, మాలటోవ్. ఒక విలన్, పంది, దొంగ లం ..., అతనికి ఒకే ఒక శిక్ష, మరణ శిక్ష – కగనోవిచ్.'*[240]

యకీర్ ఈ ఉత్తరాన్ని ఝుకోవ్ చెప్పినట్లు 1937 జూన్ 29న కాక జూన్ 9న రాశాడు. ఝుకోవ్ కథనంలో సాపేక్షంగా అంత ప్రాముఖ్యత లేని ఇటువంటి తప్పుల సంగతి అటుంచి, ఆ లేఖలో ముఖ్యమైన వక్రీకరణలున్నాయి. ఈ లేఖలో యకీర్ తన నేరాన్ని మళ్ళీ మళ్ళీ ధృవీకరించాడు. స్టాలిన్, మాలటోవ్, కగనోవిచ్ ల తో పాటు వొరోషిలోవ్ కూడా ఆ లేఖపైన తన స్పందన రాశాడు. ఈ విషయాన్ని ఝుకోవ్ చెప్పలేదు. 1957లో కృశ్చేవ్ ను తొలగించే ప్రయత్నం నుండి వొరోషిలోవ్ తప్పుకున్నాడు. వయస్సు మళ్ళిన మార్షల్ వొరోషిలోవ్ ను కృశ్చేవ్ తీవ్రంగా విమర్శించినప్పటికీ, ఇతరులకు (మాలటోవ్, మాలెంకోవ్, కగనోవిచ్ లకు – అను) విధించిన శిక్షను అతనికి వెయ్యలేదు. 1961 నవంబరులో జరిగిన పార్టీ 22వ మహాసభలో ఇదే అసత్యపు లేఖను అలెగ్జాండర్ షెలెపిన్ చదివాడు.[241]

1957లో ఆరోపణలకు గురయిన మాలెంకోవ్, మాలటోవ్, కగనోవిచ్ లలో ఎవ్వరూ యకీర్ లేఖను ఝుకోవ్ వక్రీకరించాడని ఆరోపించలేదు. అందువలన ప్రిసైడియం సభ్యులైనప్పటికీ ఆ ఉత్తరాన్ని వారికి చూపించలేదని మనం భావించాలి. తను వక్రీకరించబడిన ఉత్తరాన్ని చదువుతున్నానని ఝుకోవ్ కు కూడా తెలిసి ఉండకపోయే అవకాశం ఉంది. కాని కృశ్చేవ్ పనుపున పనిచేసి లేఖ పాఠాన్ని అందించిన పరిశోధకులకు వాస్తవం తెలుసు. కృశ్చేవ్ కు తెలియకుండా ఈ విధమైన తప్పుడు సమాచారాన్ని ఇచ్చే సాహసం వారెప్పుడూ చెయ్యరు. అందుచేత ఈ లేఖలోని విషయం అసత్యమని కృశ్చేవ్ కు కూడా తెలుసు.[242]

(1997లో ప్రచురించిన యకీర్ లేఖ పాఠాంతరంలో కూడా 'దేశద్రోహం' అన్న పదం తర్వాత మూడు చుక్కలు – రష్యన్ భాషలో *troetochie* -ఉన్నాయన్న విషయం మనం గమనించాలి. యకీర్ లేఖలో ఇంకా కొంత భాగాన్ని బహిరంగం చెయ్యకుండా విడిచిపెట్టడం జరిగింది. అందుచేత వాస్తవమైన యకీర్ లేఖ పూర్తి పాఠాన్ని బహిరంగం చెయ్యడానికి ఇప్పటికీ రష్యన్ ప్రభుత్వం నిరాకరిస్తోంది).

అందుచేత చాలామంది అణచివేయబడిన కమ్యూనిస్టులను అమాయకులని ప్రకటించిన ఏ పునరావాస నిర్ణయాన్నీ దాని ముఖవిలువ ఆధారంగా అంగీకరించలేం. కృశ్చేవ్ అవసరాలకు సృష్టించబడిన ఇతర పత్రాలకు కూడా ఇదే వర్తిస్తుంది.

అలాంటి కొన్ని పత్రాల సెట్ ఒకటి 'కల్నల్ పావ్లోవ్' నివేదికలు అనే పేరుతో ఉంది. ఒలెగ్ ఖ్లేవ్నిక్ ఇటీవల ఒక రచనలో, ఈ నివేదికలను 'అణచివేతల స్థాయిని తెలుసుకొనడానికి ప్రధాన మూలం' అన్నాడు.[243] 1930లలో ఎంతమందిని అణచివేశారో అంచనా వెయ్యడానికి ఇవి ప్రధాన మూలాలు అయ్యాయి.[244] కాని వీటిని కృశ్చేవ్ కోసం తయారు చేసినందున నిజాయితీతో చేశారని మనం భావించలేము. కృశ్చేవ్ ప్రయోజనానికి అనుగుణంగా, కాల్చివేయబడిన వారి సంఖ్యను అతిగా చేసి చెప్పడం కాని, లేదా తక్కువ చేసి చెప్పడం కాని జరిగి ఉండవచ్చు. లేదా పావ్లోవ్, పోస్పెలోవ్ మాదిరిగానే, అతిగా కాని, తక్కువ గా కాని చెప్పాలని భావించి ఉండవచ్చు. కృశ్చేవ్ చేయించిన యితర అధ్యయనాల మోసపూరిత స్వభావం దృష్ట్యా కల్నల్ పావ్లోవ్ నివేదికలు సరైనవని ఎంత మాత్రమూ భావించలేము.

పరిశోధనల విషయానికి వస్తే, గత అర్ధ శతాబ్దిగా స్టాలిన్ యుగం గురించి ప్రచురింపబడిన పరిశోధనలన్నీ దాదాపు కృశ్చేవ్ కాలంనాటి సోవియట్ ప్రచురణలపై ఆధారపడివే..[245] రాబర్ట్ కాంక్వెస్ట్ రచించిన 'గ్రేట్ టెర్రర్' లాంటి అనేక పుస్తకాలలోనూ, స్టీఫెన్ కోహెన్ రచించిన ప్రఖ్యాతి గాంచిన బుఖారిన్ ఆత్మ కథ[246] లోనూ, మరి అనేక ఇతర రచనలలోనూ, ఉటంకింపబడిన వలసేతర (Non-Emigre)

మూలాలలోనూ చాలామటుకు కృశ్చేవ్ కాల ప్రచురణలనుండే వచ్చాయి. కోహెన్, 1930 దశాబ్దం గురించి రాసిన తన చివరి అధ్యాయంలో కృశ్చేవ్ యుగ మూలాలనుంచి, కృశ్చేవ్ ప్రసంగం నుంచి సమాచారాన్ని గ్రహించాడు. ఫలితమేమిటంటే ఈ అధ్యాయంలో చెప్పిన విషయాలన్నీ దాదాపు అవాస్తవాలే అయ్యాయి. అటువంటి ఏ పరిశోధననూ, అందులో వెల్లడించబడిన విషయాలు నిజమని స్వతంత్రంగా నిరూపించగలిగితే తప్ప ఆమోదించకూడదు.

ఇది 'ప్రాధమిక మూల పత్రాలు' అని చెప్పబడుతున్న వాటికి కూడా వర్తిస్తుంది. కృశ్చేవ్‌తో, ఇతరులూ అటువంటి మూలాల నుండి మోసపూరితంగా ఉటంకించారు. పరిశోధకులు స్వయంగా మూల పత్రాల మాతృకలనూ, ఆ పత్రాల పూర్తి పాఠాన్ని చూడగలిగితే తప్ప, కృశ్చేవ్ కాని, లేదా కృశ్చేవ్ యుగ పుస్తకాలలో, వ్యాసాలలో, ప్రసంగాలలో కాని వాటిని నిజాయితీగా ఉటంకించారని భావించకూడదు.[247]

రాజకీయ చిక్కుముళ్ళు

కృశ్చేవ్ 'రహస్య ప్రసంగం' ప్రపంచ కమ్యూనిష్టు ఉద్యమాన్ని సంక్షోభంలోకి నెట్టింది. కాని జరిగిన ఈ నష్టమంతా రోగ నివారణకు అవసరమని చెప్పబడింది. ప్రపంచ కమ్యూనిష్టులకూ, యు.యస్.యస్.ఆర్ లోని కమ్యూనిష్టులకూ తెలియని, గత చరిత్రకు సంబంధించిన చెడును బహిరంగం చెయ్యాలి, ప్రపంచ కమ్యూనిజంలో వ్యాపించిన ఈ ప్రాణాంతకమైన కేన్సరు వ్యాధిని నిర్దాక్షిణ్యంగా శస్త్ర చికిత్స చేసి తొలగించాలి. ఆ విధంగా ఉద్యమం తనను తాను సరిదిద్దుకుని తన అంతిమ లక్ష్యం వైపుగా మళ్ళీ పురోగమిస్తుంది.

ఈ రహస్య నివేదిక సమర్పించిన తరువాతి సంవత్సరాలలో యు.యస్.యస్.ఆర్ వర్గ రహిత సమాజం వైపుగా పురోగమించడం లేదనీ, దానికి వ్యతిరేక దిశలో నడుస్తోందనీ మరింత స్పష్టం కాసాగింది. అయినప్పటికీ, సోవియట్ నాయకత్వంలో నడిచిన ఉద్యమానికి కట్టుబడి ఉన్నవారు, అసలు ఆశయానికి నిబద్ధులై ఉన్న కారణంగా, సోవియట్ నాయకత్వ ఉద్యమానికి అలాగే అంటి పెట్టుకుని ఉండిపోయారు. అంతటి తీవ్ర నష్టాలను ఎదుర్కొని నిలవగలిగిన, తన పేరుతో జరిగిన నేరాలను ఒప్పుకొని, కృశ్చేవ్ తను చేశానని చెప్పిన విధంగా నిర్దాక్షిణ్యంగా బహిరంగం చెయ్యగలిగిన ఉద్యమానికి, తన తప్పులను సరిదిద్దుకొని, ఎటువంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొని కమ్యూనిష్టు భవిష్యత్తు వైపు ముందుకు సాగడానికి అవసరమైన నిజాయితీ, ధైర్యమూ ఉన్నాయని, ప్రపంచ వ్యాపితంగా కోట్లాదిమంది ప్రజలు నమ్మారు. కాని ఈ చిత్రం మసకబారింది.

కమ్యునిజం అనే ఓడను సరైన దిశలో నడిపే ప్రయత్నమేదీ కృశ్చేవ్ చెయ్యలేదు. రహస్య ప్రసంగం వంటి అబద్ధాల పుట్ట మార్మిజానికి కాని, లేదా ఏ రకమైన ఆదర్శవాద ఉద్దేశాలకు కాని అనుగుణమైనది కాదు. అబద్ధాల పునాది మీద సానుకూల, ప్రజాస్వామిక లేదా విముక్తి కలిగించే ఏ ఉద్యమాన్నీ నిర్మించడం సాధ్యం కాదు. తీవ్రమైన తప్పుల కారణంగా తన అసలు మార్గం నుండి తప్పిన కమ్యూనిష్టు ఉద్యమాన్నీ, బోల్షివిక్కు పార్టీనీ పునర్నిర్మించడానికి బదులు కృశ్చేవ్ దాన్ని చంపేశాడు.

ఒక ఆదర్శ కమ్యూనిష్టుగా కాక, ఆదర్శవాదం, సత్ప్రవర్తనల మాటున దాగి ఉండి, వ్యక్తిగత అవకాశాలను వెదుక్కొనే ఒక రాజకీయ నాయకునిగా కృశ్చేవ్ తనే 'వెల్లడయ్యాడు'. పెట్టుబడిదారీ సమాజంలో ఇటువంటి వ్యక్తులను మనం చూస్తూనే ఉంటాం. 1953లో బెరియాను అతని అనుయాయులను 'బెరియా ముఠా' పేరున హత్య చెయ్యడాన్ని పరిగణనలోకి తీసుకుంటే, అతను అంతకంటే అధ్వాన్నంగా, ఒక రాజకీయ బందిపోటుగా, కనుపిస్తాడు. తన రహస్య ప్రసంగంలో ఉద్దేశపూర్వకంగా, వక్రీకరణలతో ఏ నేరాలను స్టాలిన్ చేశాడని కృశ్చేవ్ చెప్పాడో, వాస్తవానికి అవే నేరాలను కృశ్చేవ్ చేశాడు.

కృశ్చేవ్ రహస్య ప్రసంగం లోని మోసపూరిత స్వభావం, 1957లో కృశ్చేవ్ ను పార్టీ నాయకత్వాన్నుండీ తొలగించడానికి ప్రయత్నించి, విఫలమై, చివరకు పార్టీనుండి బహిష్కరించబడిన 'స్టాలినిస్టుల' పట్ల అభిప్రాయాన్ని తిరిగి పరిశీలించమని ఒత్తిడి చేస్తుంది. వయస్సు మళ్ళిన మాలటోవ్, కగనోవిచ్ ల తప్పులనూ, వైఫల్యాలనూ అట్లా ఉంచితే, ఫెలిక్స్ చుయేవ్ తో వారి సంభాషణలు (ఫెలిక్స్ చుయేవ్ చెప్పినట్లు) వారిద్దరూ చివరివరకూ లెనిన్, స్టాలిన్ లకూ, కమ్యూనిష్టు ఆశయాలకూ అంకితభావంతో ఉన్నారని తెలియజేస్తున్నాయి. ఈ ఇద్దరూ తరచు యు.యస్.యస్.ఆర్ చివరిదశలో చోటు చేసుకుంటున్న పెట్టుబడిదారీ పరిణామాలపై గట్టిగా వ్యాఖ్యానించారు. 80, 90 ఏళ్ల వయస్సులో తనను పార్టీలోకి తిరిగి తీసుకోమని ప్రాధేయపడుతున్నా, పార్టీలో ఉన్న పెట్టుబడిదారీ శక్తులు సోషలిష్టు వ్యవస్థను కూలదోస్తాయని మాలటోవ్ ముందే ఊహించాడు.

అయినా, స్టాలిన్ పై కృశ్చేవ్ దాడిలోని ప్రధాన అంశాలను వారు అంగీకరించిన తీరు, స్టాలిన్ కాలంలో అనుసరించిన కొన్ని రాజకీయ విధానాలపై వారిద్దరికీ తమవైన కొన్ని అనుమానాలు ఉన్నాయనే విషయాన్ని సూచిస్తున్నాయి. ఏదో మేరకు కృశ్చేవ్ రాజకీయ అభిప్రాయాలతో వారికి ఏకాభిప్రాయం ఉన్నది. అదీకాక 1930ల లోనూ, ఆ తరువాతా, జరిగిన అణచివేతల వివరాలు వారికి తెలియవు. కృశ్చేవ్, అతని

అనుయాయులూ, చెబుతున్న దానిని ఖండించడానికి వారు ఏ మాత్రం సిద్ధంగా లేరు. వారు ఖండించడానికి ప్రయత్నించేటప్పటికి సమయం మించిపోయింది.

బహుశా స్టాలిన్ అనంతర సోవియట్ నాయకత్వం తీసుకున్న ఏకైక సానుకూల చర్య, స్టాలిన్ వ్యక్తిత్వం చుట్టూ తామే నిర్మించిన అసహ్యకరమైన వ్యక్తిపూజను విమర్శించడం, పాక్షికంగా ధ్వంసం చెయ్యడం. ఈ విషయంలో కూడా కృశ్చేవ్ ను పొగడనక్కర్లేదు. స్టాలిన్ చనిపోయిన కొద్దిరోజులకే వ్యక్తిపూజను విమర్శించడానికి మాలెంకోవ్ చేసిన ప్రయత్నాన్ని కృశ్చేవ్ అడ్డుకున్నాడు. ఈ వ్యక్తిపూజకు స్టాలిన్ కాక, తనతో సహా, స్టాలిన్ చుట్టూ ఉన్న వారు బాధ్యులని అంగీకరించే నిజాయితీ మాలెంకోవ్ కు ఉంది. ఈ వ్యక్తి పూజను స్టాలిన్ ఎన్నడూ ఆమోదించలేదు, అయిష్టంగా గమనిస్తుండేవాడు. చివరకు అలవాటు పడిపోయాడు.

స్టాలిన్ వ్యక్తి పూజ కంటే మరింత ఎక్కువగా తన వ్యక్తిపూజను సృష్టించుకోవడానికి కృశ్చేవ్ సమయాన్ని ఏమాత్రం వృధా చెయ్యలేదు. ఆవిధంగా చేసినందుకు అతని అనుయాయులే 1956, 1957లలో అతనిని నిందించారు. 1964 అక్టోబరులో అతనిని పదవి నుండి తొలగించినప్పుడు ప్రిసైడియం నాయకులు చేసిన ప్రధానమైన ఆరోపణలు – కృశ్చేవ్ స్వంత డబ్బా కొట్టుకోవడం, అతని అహంకారం.[248]

కృశ్చేవ్ ప్రసంగంలోని మోసపూరిత స్వభావం స్టాలిన్ యుగం గురించీ, స్టాలిన్ గురించీ మనం పునర్మూల్యాంకనం చెయ్యవలసిన అవసరాన్ని ఎత్తి చూపుతున్నది. విగ్రహారాధన తరహాలో స్టాలిన్ చుట్టూ అల్లబడిన వ్యక్తిపూజనూ, స్టాలిన్ మీద కృశ్చేవ్ వేసిన అభాండాలనూ పక్కన పెడితే, స్టాలిన్ వ్యక్తిత్వం, అతను అమలు జరిపిన విధానాల రూపం, సోవియట్, కొమింటర్న్ చరిత్రలో కేంద్ర సమస్యగా ముందుకు వస్తాయి. స్టాలిన్ విజయాలనూ, వైఫల్యాలనూ కేవలం అధ్యయనం చెయ్యడంతో ఆగిపోకూడదు, వాటిని ఇంకా కనుగొని, అంగీకరించాల్సి ఉంది.

ట్రాట్స్కీ

ఇది ట్రాట్స్కీ గురించీ, ట్రాట్స్కీయిజం గురించీ తిరిగి పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. కృశ్చేవ్ రహస్య ప్రసంగం స్టాలిన్ ను ఖండించిన తీరులో, సారంలో, గతంలో స్టాలిన్ ను ఒక రాక్షసునిగా చిత్రించిన ట్రాట్స్కీ గొంతు ప్రతిధ్వనిస్తోంది. కాని 1956లో ట్రాట్స్కీవాదం నామమాత్రపు శక్తిగానే ఉంది. ట్రాట్స్కీ 1940లోనే హత్య చెయ్యబడ్డాడు. తను ఒక మహా వ్యక్తిని అనే ఉన్మాదంలో ఉండిన వ్యక్తిగా ట్రాట్స్కీని తరచు కొట్టి పడెయ్యడం జరిగేది.

ట్రాట్స్కీ చిత్రీకరించిన స్టాలిన్ వ్యంగ్య చిత్రం దాదాపు మసకబారి పోతుంటే కృశ్చేవ్ ప్రసంగం దానికి ఊపిరి పోసింది. కమ్యూనిష్టులూ, కమ్యూనిష్టు వ్యతిరేకులూ కూడా ట్రాట్స్కీని ఒక ప్రవక్తగా పరిగణించడం ప్రారంభించారు. కృశ్చేవ్ వాస్తవాలు అని ఏ విషయాలను వెల్లడించాడో దాదాపు అటువంటి విషయాలనే ట్రాట్స్కీ చెప్పలేదా? వీరందరూ, ఎవరూ చదవకుండా మూలపడిఉన్న ట్రాట్స్కీ రచనల మీద దుమ్ము దులిపారు. ట్రాట్స్కీ, అతని అనుచరుల కీర్తి ఆకాశాన్ని అంటింది. కృశ్చేవ్ రహస్య ప్రసంగం, అనధికారికంగా ట్రాట్స్కీ కి పునరావాసం కల్పిస్తున్నదని ట్రాట్స్కీ వితంతువు సెడోవా గుర్తించింది. ఆ ప్రసంగం తరువాత ఒక్క రోజులోపే చనిపోయిన తన భర్తకూ, కుమారునికీ, ఇరువురికీ, పూర్తిస్థాయి పునరావాసం కల్పించమని ఆమె 20వ మహాసభ ప్రిసైడియంకు విజ్ఞాపన పంపింది.[249] కాని ఇప్పుడు ట్రాట్స్కీ భావాలను కృశ్చేవ్ వాంగ్మూలం ఇంకెంత మాత్రమూ 'ధృవీకరించడం' లేదు. ఆ కారణంగా స్టాలిన్ గురించీ, సోవియట్ సమాజం, రాజకీయాల గురించీ, అత్యంత పక్షపాత ధోరణితో ట్రాట్స్కీ తన కాలంలో చిత్రించిన చిత్రాన్ని తిరిగి విమర్శనాత్మక దృక్కులతో చూడవలసి ఉంది.

సోవియట్ సోషలిష్టు వ్యవస్థలోని అపరిష్కృత బలహీనతలు

కృశ్చేవ్ ను విమర్శించడం తేలిక, ఈ విమర్శ సమర్థనీయం కూడా. స్టాలిన్ గురించీ, సోవియట్ యూనియన్ చరిత్ర గురించీ ఉద్దేశపూర్వకంగా అసత్యాలు చెప్పడం ద్వారా, సి.పి.యస్.యు కూ, ప్రపంచ కమ్యూనిష్టు ఉద్యమానికీ గొయ్యి తవ్వడానికి అతను ప్రయత్నించాడు. కృశ్చేవ్ నూ అతని శకాన్నీ సృష్టించిన చారిత్రిక పరిస్థితుల గురించి మనం ఏ నిర్ణయాలకు వచ్చినప్పటికీ, అతని చర్యలకు అతను బాధ్యుడే. ఈ బాధ్యత నుంచి అతనిని తప్పించడం ఎవరికీ సాధ్యం కాదు.

సోషలిజం పట్ల కృశ్చేవ్ దృక్పథం ఇతర పార్టీ నాయకుల దృక్పథానికి చాలా భిన్నమైనది అయి ఉంటే, కృశ్చేవ్ పాలిట్ బ్యూరో లోనూ/ ప్రిసైడియం లోనూ చేరగలిగేవాడు కాడు. కృశ్చేవ్ పైపైకి ఎగబాకడానికి కారణం కొంతమేరకు నిస్సందేహంగా అతని అసాధారణమైన శక్తి, చొరవలు. ఇతర ప్రిసైడియం సభ్యులలో ఈ గుణాలు లోపించాయి. కాని అతను మితవాది లేక చెడ్డ కమ్యూనిష్టు అనే విషయం స్టాలిన్ దృష్టికి కాని, మరి ఇతర ఉన్నత నాయకుల దృష్టికి కాని వచ్చి ఉంటే, అతను ఇలా పైకి ఎగబాకగలిగేవాడు కాడు. బోల్షివిక్కు పార్టీలో సోషలిజం అంటే ఏమిటో ఒక భావన విప్లవ కాలం నుండి ఏర్పడింది.

దశాబ్దాలుగా స్టాలిన్ తో కలిసి పనిచేసిన ప్రధాన నాయకులు మాలెంకోవ్,

మాలటోవ్, కగనోవిచ్ లు, ఎంత అయిష్టంగానైనా కృశ్చేవ్ రహస్య ప్రసంగాన్ని ఆమోదించారు. కృశ్చేవ్ కొరకు అతని మిత్రులు సిద్ధం చేసిన పత్రాలను వారు చూడలేదనేది సుస్పష్టం. ఆ కాలంలోనూ, ఆ తరువాత కూడా, వారు చేసిన వ్యాఖ్యలు, కృశ్చేవ్ అబద్ధాలు చెబుతున్నాడని వారు అనుమానించలేదు అని తెలుపుతున్నాయి. అంతేకాక ఆ ఉపన్యాసం యొక్క రాజకీయ పర్యవసానాలను వారు ఆమోదించారు.

ఏదో విధంగా మాలెంకోవ్ కృశ్చేవ్ ను అడ్డుకొని సి.పి.యస్.యు నాయకత్వాన్ని చేజిక్కించుకొని ఉంటే, ఈ రహస్య ప్రసంగం అనేది ఉండేది కాదు. కమ్యూనిష్టు ఉద్యమ చరిత్రా, ప్రపంచ చరిత్రా చాలా భిన్నంగా రూపు దిద్దుకొనేవి. అదే విధంగా, యూరీ ఆండ్రోపోవ్ సోవియట్ యూనియన్ నాయకుడిగా మరికొంత కాలం జీవించి ఉంటే, గోర్బచేవ్ అధికారాన్ని ఎప్పటికీ చేపట్టగలిగేవాడు కాదనీ, సోవియట్ యూనియన్ ఇంకా జీవించి ఉండేదనీ చాలా మంది అభిప్రాయపడ్డారు. కాని ఎంతటి సమర్ధుడైన నాయకునికైనా 'చరిత్రలో వ్యక్తి పాత్ర' హద్దులు లేని అవకాశాన్ని ఇవ్వదు. గోర్బచేవ్ యు.యస్.యస్.ఆర్ ఎంత సంక్షోభంలో ఉందో అంతే సంక్షోభంలో అండ్రోపోవ్ యు.యస్.యస్.ఆర్ కూడా ఉంది, లేదా 1953లో యు.యస్.యస్.ఆర్ ఉన్నట్లుగానే ఉంది.

కృశ్చేవ్ అధికారం చేబట్ట లిగాడు. కట్టుకధలతో నిండిన రహస్య ప్రసంగం అనే బాంబును పేల్చగలిగాడు. ఆ రహస్య ప్రసంగాన్ని అంగీకరింప చెయ్యగలిగాడు. సోవియట్ ప్రజలలో మెజారిటీతో సహా సోవియట్ ఉన్నత నాయకత్వాన్నీ, ప్రపంచ వ్యాపితంగా ఉన్న కమ్యూనిష్టులలో ఎక్కువమందిని తనవైపు తిప్పుకోగలిగాడు. ఈ వాస్తవాలన్నింటికీ ఒక వివరణ కావాలి. ఈ పరిణామానికి మూలాలను గత కాలపు సోవియట్ చరిత్రలోనూ, స్టాలిన్ యుగంలోనూ, అంతకు ముందు లెనిన్ నాయకత్వ కాలంలోనూ, రష్యా విప్లవానికీ, బోల్షివిక్కుల విజయానికీ దారి తీసిన పరిస్థితులలోనూ వెతకాలి.

కృశ్చేవ్ ప్రసంగానికి చారిత్రిక, సైద్ధాంతిక మూలాలు ఉన్నాయి. ఈ మూలాలను సోవియట్ చరిత్రలో వెతకాలి. రష్యా, ప్రపంచ కమ్యూనిష్టు ఉద్యమం ఉన్న పరిస్థితులకు లెనిన్ విశ్లేషణను అన్వయించడానికి స్టాలిన్ చాలా కృషి చేశాడు. లెనిన్, మార్క్స్ ఏంగెల్స్ ల ఆలోచన లోతులను అన్వయించడానికి కృషి చేశాడు. రష్యాలో సోషలిజాన్ని నిర్మించడంలో ఎదురౌతున్న సంక్లిష్ట సమస్యలకు సమాధానాలను, ఆధునిక కమ్యూనిజం స్థాపకుల రచనలలో వెతకడానికి లెనిన్ ప్రయత్నించాడు.

తాను నూతన ఆవిష్కరణలు చేశానని స్టాలిన్ ఎప్పుడూ చెప్పలేదు. లెనిన్

నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలను జాగ్రత్తగా అనుసరించడానికి స్టాలిన్ ప్రయత్నించాడు. అదే సందర్భంలో, ట్రాట్స్కీ, బుఖారిన్, ఇతర ప్రతిపక్షాలు కూడా లెనిన్ రచనలలోనే తాము ప్రతిపాదిస్తున్న విధానాలకు మద్దతు కనుగొన్నాయి. కృశ్చేవ్, గోర్బచేవ్ తో సహా అతని తరువాత వచ్చిన వారిలా, తను ఎన్నుకున్న ప్రతీ విధానాన్నీ సమర్థించి, లెనినిస్టు ముసుగు వెయ్యడానికి లెనిన్ మాటలను ఉటంకించాడు.

అందుచేత లెనిన్ రచనలలోనూ, లెనిన్ కు అత్యున్నత గురువులు అయిన మార్క్స్, ఏంగెల్స్ ల రచనలలోనూ, నిజాయితీ పరుడైన స్టాలిన్ నిజాయితీగా చేసిన తప్పులకూ, నిజాయితీ లోపించిన కృశ్చేవ్ తన ద్రోహాన్ని కప్పిపుచ్చుకొనడానికీ, సౌలభ్యం కలిగించేది ఏదో ఉండి ఉండాలి.

కాని అది మరింత శోధించవలసిన మరొక పరిశోధనాంశం. మరొక పుస్తకం చెయ్యవలసిన పని.

జనవరి 2005 – ఫిబ్రవరి 2007. సవరించబడిన ముద్రణ డిసెంబరు 2010.

♦

అనుబంధం – ప్రాథమిక, ఇతరమూలాల నుంచి ఉటంకింపులు

1.వ్యక్తిపూజ

కృశ్చేవ్:

'కామ్రేడ్స్! 20వ పార్టీ కాంగ్రెసులో పార్టీ కేంద్ర కమిటీ సమర్పించిన నివేదికలోనూ, కాంగ్రెస్ కు హాజరయిన ప్రతినిధుల అనేక ప్రసంగాలలోనూ, అంతకుముందు (సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ) ప్లీనం సమావేశాలలోనూ, వ్యక్తి పూజ గురించీ, దాని ప్రమాదకర పర్యవసనాల గురించీ, చాలా చెప్పడం జరిగింది. స్టాలిన్ మరణం తర్వాత పార్టీ కేంద్ర కమిటీ,ఒక వ్యక్తిని ఆకాశానికెత్తడం, అతన్ని దేవుడిలా అద్భుతశక్తులు గల సుపర్ మాన్ లా మార్చడం అనుమతించకూడనిదనీ, మార్క్సిజం–లెనినిజానికి విరుద్ధమైనదనీ, వివరించే విధానాన్ని అమలు చెయ్యడం ప్రారంభించింది. అటువంటి వ్యక్తికి అంతా తెలుసు, అంతా గమనిస్తుంటాడు, అందరి తరపున తనే ఆలోచిస్తాడు, ఏదైనా చెయ్యగలడు, అతని ప్రవర్తనలో ఏ తప్పూ ఉండదు. ఒక వ్యక్తి పట్ల అటువంటి నమ్మకం, ముఖ్యంగా స్టాలిన్ పట్ల, సంవత్సరాలుగా మనలో నాటడం జరిగింది.

ప్రస్తుత నివేదిక లక్ష్యం స్టాలిన్ జీవితాన్ని, కార్యకలాపాలను సంపూర్ణంగా అంచనా వెయ్యడం కాదు……..

ప్రస్తుతం మనం మన పార్టీకి వర్తమానంలోనూ, భవిష్యత్తులోనూ అత్యంత ప్రాముఖ్యత గల ఒక ప్రశ్న గురించి ఆలోచిస్తున్నాం. స్టాలిన్ వ్యక్తి పూజ క్రమంగా ఎలా పెరిగిందీ, ఒక ప్రత్యేక దశలో పార్టీ సూత్రాలూ, పార్టీ ప్రజాస్వామ్యమూ, విప్లవాత్మక చట్టబద్ధతా చాలా ప్రమాదకరమైన, తీవ్రమైన తప్పుదారి పట్టడానికి ఈ వ్యక్తి పూజ ఎలా మూలమైనదీ అన్న ప్రశ్న గురించి అలోచిస్తున్నాం."

1.వ్యక్తిపూజకు స్టాలిన్ వ్యతిరేకత

జూన్ 1926:

'...కామ్రేడ్స్, నన్ను పొగుడుతూ చెప్పబడిన విషయాలలో సగానికి కూడా నేను అర్హుడిని కానన్న విషయాన్ని నా మనస్సాక్షిగా చెప్పి తీరాలి. నేను అక్టోబరు విప్లవంలో హీరోనట, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడినట, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకుడినట, చరిత్ర ప్రసిద్ధికెక్కిన యోధుడినట – ఇలా చాలా చెప్పడం జరిగింది. కామ్రేడ్స్, ఇవి అర్థం లేని మాటలు, అనవసరమైన అతిశయోక్తులు. సాధారణంగా ఇటువంటి మాటలను ఒక విప్లవకారుడు మరణించినప్పుడు సమాధి దగ్గర చెబుతారు. కాని నాకు ఇప్పుడే మరణించే ఉద్దేశం లేదు.....

'....నేను టిఫ్లిస్ రైల్వే వర్క్ షాపులలో పని చేసే పురోగామి కార్మికుల శిష్యుడిగా ఉండేవాడిని, ఇప్పుడు కూడా వాళ్ళ శిష్యుడినే....' (J. V. Stalin: Works, Vol. 8, Moscow, 1954, P. 182).

అక్టోబర్ 1927:

'....స్టాలిన్ ఎవరు? స్టాలిన్ ఒక అల్ప వ్యక్తి మాత్రమే.' (J. V. Stalin, Works, Vol. 10, Moscow, 1954, P. 177).

డిసెంబరు 1929:

'....మీ అభినందనలూ శుభాకాంక్షలూ, నన్ను భరించిన, నన్ను తన రూపంలో పెంచి తయారు చేసిన మహత్తర కార్మిక వర్గ పార్టీకి చెందుతాయి. కీర్తి ప్రతిష్టలు గల మన లెనినిస్టు పార్టీ కి మీ అభినందనలు అందచేస్తున్న కారణంగా మీకు నా బోల్షివిక్ కృతజ్ఞతలను తెలుపడానికి సాహసిస్తున్నాను..' (J. V. Stalin, Works, Vol. 12, Moscow, 1955, P. 146).

ఏప్రిల్ 1930:

'విజయాలతో మత్తెక్కి' అనే వ్యాసం స్టాలిన్ వ్యక్తిగత చొరవ ఫలితమని భావించే

వారు కొందరున్నారు. ఇది అర్థం లేని మాట. ఇటువంటి విషయంలో ఏ వ్యక్తి అయినా, అతను ఎవరైనా సరే, వ్యక్తిగత చొరవ తీసుకోవడం సరియైన పద్ధతి కాదు. మనకు ఒక కేంద్ర కమిటీ ఉంది.'(J. V. Stalin, Works, ibid, P. 218).

ఆగస్ట్ 1930:

'నా పట్ల 'భక్తి' గురించి మీరు మాట్లాడుతున్నారు. బహుశా ఇది యాదృచ్ఛికంగా వెలువడిన పదం అయి ఉంటుంది. బహుశా.....ఇది యాదృచ్ఛికంగా వెలువడిన పదం కాకపోతే, వ్యక్తుల పట్ల భక్తి 'సూత్రాన్ని' వదులుకోమని నేను మీకు సలహా ఇస్తాను. ఇది బోల్షివిక్ పద్ధతి కాదు. మీరు కార్మిక వర్గం పట్లా, కార్మిక వర్గ పార్టీ పట్లా, రాజ్యం పట్లా అంకిత భావంతో ఉండాలి. అది మంచిది, ఉపయోగకరమైనది. దీన్ని వ్యక్తుల పట్ల భక్తితో గందరగోళ పడవద్దు. ఇటువంటి అంకిత భావం దుర్బలమైన మనస్సులు గల మేధావులు ధరించే ధగధగలాడే నిరుపయోగమైన చవకబారు నకిలీ ఆభరణం. (Letter to Comrade Shatunovsky. Works, Vol. 13, Moscow, 1955, P. 20).

1951 డిసెంబర్:

'...నా మటుకు నేను లెనిన్ శిష్యుడిని మాత్రమే. నా జీవిత లక్ష్యం ఆయన శిష్యుడిగా ఉండడానికి తగిన అర్హతను సంపాదించుకోవడం.....

'...మార్క్సిజం విశిష్ట వ్యక్తుల పాత్రను కాని, ప్రజలు చరిత్ర నిర్ణేతలన్న విషయం కాని నిరాకరించదు. కాని..... పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకున్నంత మేరకు, పరిస్థితులను ఎలా మార్చాలో అర్థం చేసుకున్నంత మేరకు మాత్రమే విశిష్ట వ్యక్తులకు విలువ ఉంటుంది. పరిస్థితులను అర్థం చేసుకోకుండా తమ ఊహల ప్రకారం మార్చాలని ప్రయత్నించినట్లయితే వాళ్ళు డాన్ క్విగ్జోట్ (ఒక నవలలోని పాత్ర)లా నవ్వులపాలవుతారు....

'.....వ్యక్తులు నిర్ణయించలేరు. వ్యక్తుల నిర్ణయాలు ఎప్పుడూ, దాదాపు ఎప్పుడూ, కూడా ఏక పక్ష నిర్ణయాలే.....ప్రతీ సమిష్టి సంస్థలోనూ కొంతమంది వ్యక్తుల అభిప్రాయాలను మనం పరిగణలోకి తీసుకు తీరాలి.....సమిష్టిగా చర్చించి సరిదిద్దకుండా వ్యక్తులు తీసుకునే ప్రతీ 100 నిర్ణయాలలోనూ సుమారు 90 ఏక పక్షంగా ఉంటాయని మూడు విప్లవాల అనుభవం మనకు తెలుపుతోంది....

'.....ఒక వ్యక్తి చేతుల్లో అధికారాన్ని మన కార్మికులు ఎట్టి పరిస్థితులలోనూ సహించరు. మన వ్యవస్థలో కార్మిక సమూహాల విశ్వాసాన్ని కోల్పోయిన

వెంటనే, మహా నాయకులు అనామకులై పోతారు, శూన్యంగా మిగులుతారు.' (J. V. Stalin, ibid; p. 107-08, 109, 113).

ఫిబ్రవరి 1933:

'...మీకు అందిన రెండో ఆర్డర్ ను నా కృషికి పురస్కారంగా నాకు అందజేస్తూ మీరు రాసిన లేఖ అందింది.

'అభిమానంగా మీరు అన్న మాటలకూ, సోదరపూర్వక బహుమతికీ, నా కృతజ్ఞతలు. నా కోసం మీరు వదులుకొంటున్నదేమిటో నాకు తెలుసు. మీ మనోభావాలను నేను అర్థం చేసుకున్నాను.

'అయినా నేను మీ రెండో ఆర్డర్ ను అంగీకరించలేను. ఇది మీకు మాత్రమే చెందుతుంది, మీరు మాత్రమే దీన్ని సంపాదించుకున్నారు. అందువలన నేను అంగీకరించలేను, అంగీకరించకూడదు. కామ్రేడ్స్ నా పట్ల చూపిస్తున్న శ్రద్ధ, గౌరవాలతో నాకు తగినంత పురస్కారం లభిస్తోంది. మీరు అర్హులైన ఆర్డర్ ను నేను దోచుకోలేను. అందువలన కూడా నేను ఈ ఆర్డర్ ను అంగీకరించ లేకపోతున్నాను.

'ప్రముఖ వ్యక్తుల కోసం కాక, బయట అంతగా తెలియని, అందరికీ తెలియవలసిన వీరుల కోసం ప్రధానంగా ఆర్డర్లను ప్రారంభించడం జరిగింది. 'అదీకాక నాకు ఇప్పటికే రెండు ఆర్డర్ లు ఉన్నాయి. ఒకరికి ఇంతకంటే ఎక్కువ అక్కర్లేదని నేను అనుకుంటున్నాను.' (J. V. Stalin: ibid, P. 241).

1933 మే:

'రాబిన్స్: మిమ్మల్ని ఇలా కలిసే అవకాశం నాకు లభించడం ఒక గొప్ప గౌరవంగా నేను భావిస్తున్నాను.

స్టాలిన్: ఇందులో గొప్ప విశేషమేమీ లేదు. మీరు దాన్ని పెద్ద విషయంగా చూస్తున్నారు.

రాబిన్స్: నాకు చాలా ఆసక్తి కలిగించిన విషయం ఏమిటంటే రష్యాలో ఎక్కడ చూసినా లెనిన్–స్టాలిన్, లెనిన్–స్టాలిన్, లెనిన్–స్టాలిన్ అంటూ ఈ రెండు పేర్లూ జోడించబడడం.

స్టాలిన్: ఇది కూడా అతిశయోక్తే. నన్ను లెనిన్ తో ఎలా పోల్చగలరు? (J. V. Stalin: ibid; P. 267).

1938 ఫిబ్రవరి:

'...స్టాలిన్ బాల్యం నాటి కథలు' అనే ఈ పుస్తకాన్ని ప్రచురించడాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

'ఈ పుస్తకంలో అసంఖ్యాకమైన అవాస్తవాలు, చేర్పులు, అతిశయోక్తులు, అనర్హమైన పొగడ్తలు ఉన్నాయి.....

'కాని.....సోవియట్ పిల్లల మనస్సులలోనూ(సాధారణ ప్రజల మనస్సులలోనూ) నాయకుల వ్యక్తి పూజ గురించీ, ఎన్నడూ తప్పులు చెయ్యని నాయకుల గురించీ, ఒక ముద్ర వేసే ధోరణి ఈ పుస్తకంలో ఉంది. ఇది ప్రమాదకరమైనది, నష్టం కలిగించేది. 'మహా నేతలు (heroes)' 'గుంపు' అనే సిద్ధాంతం బోల్షివిక్ సిద్ధాంతం కాదు, సోషల్ రివల్యూషనరీ సిద్ధాంతం.....

'ఈ పుస్తకాన్ని తగలబెట్టమని నేను సూచిస్తున్నాను.....' (J. V. Stalin: iid; P. 327)

1946 ఫిబ్రవరి:

'...స్టాలిన్ గౌరవార్థం పలికే అతిశయోక్తులతో కూడిన ఈ రణగొణ ధ్వనులతో చెవి చిల్లులు పడుతోంది. ఇది చదవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది.' ("Answer to Comrade Razin", Works Vol. 16).

డిమిట్రోవ్ డైరీ

డిమిట్రోవ్: (స్టాలిన్ ను చాలా పొగుడుతూ డిమిట్రోవ్ ఒక టోస్ట్ (అభినందిస్తూ త్రాగడం) ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదనను ఈ మాటలతో ముగించాడు) స్టాలిన్ పేరు కలపకుండా లెనిన్ గురించి మనం మాట్లాడడం సాధ్యం కాదు.

స్టాలిన్: నేను కామ్రేడ్ డిమిట్రోవ్ ను చాలా గౌరవిస్తాను. మేం స్నేహితులం, స్నేహితులుగానే ఉంటాం. కాని నేను అతనితో విభేదించి తీరాలి. అతను ఇక్కడ ఒక మార్క్సిస్టు విరుద్ధమైన రీతిలో మాట్లాడాడు. ఒక ఆదర్శం (cause) విజయం సాధించాలంటే సరియైన పరిస్థితులుండాలి. సరియైన పరిస్థితులున్నప్పుడు నాయకులు ఎప్పుడూ వస్తూనే ఉంటారు. (P. 66; November 7, 1937).

డిమిట్రోవ్: .....ఇది (విజ్ఞప్తి) సమిష్టి కృషి, కామ్రేడ్ మాన్ (మాన్యులిస్కీ) దీనికి చీఫ్ ఎడిటర్.

స్టాలిన్: (విజ్ఞప్తిలో స్టాలిన్ ను పొగుడుతూ ఉన్న పేరాను పరిశీలిస్తూ, ముఖ్యంగా

మన స్టాలిన్ వర్ధిల్లాలి

స్టాలిన్ అంటే శాంతి

స్టాలిన్ అంటే కమ్యూనిజం

స్టాలిన్ మన విజయం
అన్నది చూస్తూ)
మాన్యులిస్కీ ఒక భట్రాజు (toady). అతను ట్రాట్స్కీ అనుచరుడుగా ఉండేవాడు. ట్రాట్స్కీయైటు బందిపోట్లను ప్రక్షాళనంలో తొలగించినప్పుడు అతను మాట్లాడకుండా మౌనంగా ఉన్నందుకు మేం విమర్శించాం. ఇప్పుడు అతను భట్రాజు పొగడ్తలు మొదలు పెట్టాడు. ఇక్కడ అనుమానించవలసినదేదో ఉంది.
–ప్రావ్దా లో అతని వ్యాసం – 'స్టాలిన్ – ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం' – ప్రమాదకరమైనది, రెచ్చగొట్టేవిధంగా ఉంది.
జె.వి. (స్టాలిన్), విజ్ఞప్తిలో 'మార్క్స్–ఏంగెల్స్–లెనిన్–స్టాలిన్ ల పతాకం నీడన'అన్న మాటలు ఉండడానికి అంగీకరించలేదు. కేవలం 'మార్క్స్–ఏంగెల్స్–లెనిన్' అని మాత్రమే ఉండాలని పట్టుబట్టాడు.' (PP. 104-105, April 26 1939).

1934 డిసెంబరులో, స్టాలిన్ 55వ జన్మదిన సందర్భంగా అతని గౌరవార్థం ఒక ప్రదర్శనను నిర్వహించడానికి స్టాలిన్ అనుమతించలేదు:
'.....స్టాలిన్ 55వ జన్మదినానికి అంకితం చేస్తూ ఒక ప్రచారోద్యమాన్ని నిర్వహించాలని ఆల్ యూనియన్ సొసైటి ఆఫ్ ఓల్డ్ బోల్షివిక్స్ ఒక లేఖ రాసింది. ఆ లేఖ మీద స్టాలిన్ ఇలా రాశాడు: 'నేను వ్యతిరేకిస్తున్నాను. ఎందుకంటే అటువంటి పనులు వ్యక్తిపూజ బలపడడానికి దారి తీస్తాయి. వ్యక్తిపూజ ప్రమాదకరమైనది, మన పార్టీ చైతన్యంతో (spirit) పొసగనిది.'
-Rogovin,1937, Chapter 41, citing Voprosy Istorii KPSS. No. 3, 1990, P.104

స్టాలిన్ తన గురించి 'వోజ్డ్ (Vozhd)' అన్న పదాన్ని వాడినందుకు నాటక రచయిత అఫినోజెనోవ్ ను విమర్శించాడు:
'1933లో ఎ. యన్. అఫినోజెనోవ్ నాటకం ది లై (అసత్యం) చిత్తుప్రతిని చదివిన తర్వాత స్టాలిన్ ఆ నాటక రచయితకు ఒక పెద్ద ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరంలో చివరన ఇలా రాశాడు: 'పి.యస్. మీరు వోజ్డ్ (నాయకుడు) గురించి రాసినది ప్రయోజనకరమైంది కాదు. ఇది చెడ్డది. మీరు అనుమతిస్తే అసభ్యమైన పదం అని కూడా అంటాను. ఇది ఒక 'నాయకుని' ప్రశ్న కాదు, సమిష్టి నాయకుడిగా పార్టీ కేంద్ర కమిటీ ఉంది – జె. స్టాలిన్'. స్టాలిన్

మనసులో ఏముంది? నాటకంలో హీరోలలో ఒకడు, అసిస్టెంట్ కమిస్సార్ రియోడోవోయ్, అంతకు ముందు ప్రతిపక్షంలో ఉండిన నకటోవ్ తో వాదిస్తూ ఇలా అంటాడు – 'మన కేంద్ర కమిటీ గురించి మాట్లాడుతున్నాను..... నాయకుడి గురించి మాట్లాడుతున్నాను. ప్రపంచమంతటా ప్రజల నాలుక మీద అతని పేరు బోల్షివిక్ ఆదర్శానికి సంకేతంలా వినబడుతుంది. ఈ నాయకుడు అజేయుడు.....'

స్టాలిన్ స్వహస్తాలతో ఈ పొగడ్తల దాడిని సరిదిద్దుతూ, కీలకమైన ఈ దిద్దుబాటు రాశాడు: 'మనల్ని నడిపిస్తున్న మన కేంద్ర కమిటీ గురించి మాట్లాడుతున్నాను. ఉన్నత చదువులు చదివిన నాయకుల కప్పుకున్న ముసుగుల్ని చించివేసి మనల్ని నడిపిస్తున్న కేంద్ర కమిటీ గురించి మాట్లాడుతున్నాను. విద్యావంతులైన ఈ నాయకులకు అపరిమితమైన అవకాశాలున్నాయి, కాని వాళ్ళు దివాలాకోరులుగా వెల్లడయ్యారు. సోవియట్ కమ్యూనిస్టుల పార్టీ కేంద్ర కమిటీ గురించి మాట్లాడుతున్నాను. కోట్లమంది ప్రజల అచంచల విశ్వాసమే తన బలంగా ఉన్న కేంద్ర కమిటీ గురించి మాట్లాడుతున్నాను. ప్రపంచమంతటా ప్రజల నాలుక మీద కేంద్ర కమిటీ పేరు బోల్షివిక్ ఆదర్శానికి సంకేతంలా వినబడుతుంది. ఈ సమిష్టి నాయకుడు అజేయుడు....'

1937 జనవరి 27న 'ది గ్రేట్ సిటిజన్' అనే సినిమా చూసిన తర్వాత (యఫ్. యం. ఎర్మర్ దర్శకత్వం నిర్వహించిన ఈ సినిమా కథా వస్తువు యస్. యం. కిరోవ్ హత్య ఉదంతాన్ని పోలి ఉంటుంది) స్టాలిన్ సోవియట్ సినిమాటోగ్రఫీ డైరెక్టర్ బి. జడ్. షుమియాట్ స్కీ కు ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో సుప్రసిద్ధమైన ఈ నిర్దిష్ట ఆదేశాన్ని స్టాలిన్ ఇచ్చాడు: 'స్టాలిన్ గురించి ఎక్కడా ప్రస్తావించకూడదు. స్టాలిన్ కు బదులు పార్టీ సెంట్రల్ కమిటీ అని ఉండాలి'. (Surovaia drama naroda. Uchenye i publitsisty o prirode stalinizma. Sost. I U.P. Senokosov, Moscow. Politizdat, 1989).

'....1936లో సెర్జీ ఆర్డోనికిడ్జ్ జీవితం గురించి యం. డి. ఆరాఖ్లేష్ విల్లీ ఒక పుస్తకం ప్రచురించాడు. స్టాలిన్ ఈ పుస్తకాన్ని చదివి, పేజీలలో అనేక చోట్ల గుర్తులు పెట్టాడు. ఉదాహరణకు పుస్తకంలో 1917 జులై సంక్షోభం గురించి ఇలా చెప్పబడింది: 'కార్మిక వర్గ విప్లవానికి ఎదురయిన ఈ గడ్డుకాలంలో, సమీపిస్తున్న ప్రమాదాన్ని చూసి అనేక మంది అడుగులు తడబడినప్పుడు, కామ్రేడ్ స్టాలిన్, కేంద్ర కమిటీ నాయకత్వంలోనూ, పెట్రోగ్రాడ్ పార్టీ సంస్థ

నాయకత్వంలోనూ తన స్థానం వద్ద ధృఢంగా నిలబడ్డాడు (లెనిన్ రహస్య జీవితంలో ఉన్నాడు – యల్. యం). పార్టీ ఇస్తున్న లెనినిస్టు నినాదాల కోసం శక్తివంతమైన పోరాటం చేస్తూ కామ్రేడ్ ఆర్డోనికిడ్జ్ నిరంతరం స్టాలిన్ సరసనే ఉన్నాడు.' (ibid, p. 33). స్టాలిన్ ఈ వాక్యాలను అండర్ లైను చేసి, పేజీ అంచున ఎర్ర పెన్సిల్ తో ఇలా రాశాడు: 'సెంట్రల్ కమిటీ మాటేమిటి? పార్టీ మాటేమిటి?'. మరో చోట ఆర్.యస్.డి.యల్.పి. 6వ కాంగ్రెస్ గురించి చర్చించడం జరిగింది. రాజ్లీవ్ లో రహస్య జీవితం గడుపుతున్న లెనిన్ 'కాంగ్రెస్ ఎజెండాలో ఉన్న ప్రశ్నల గురించి (ఎలా) ఆదేశాలు ఇచ్చినదీ' ప్రస్తావించడం జరిగింది. కామ్రేడ్ స్టాలిన్ ఆజ్ఞతో లెనిన్ ఆదేశాలను అందుకోవడానికి కామ్రేడ్ ఆర్డోనికిడ్జ్ రెండు సార్లు లెనిన్ కుటీరానికి వెళ్ళాడు.' స్టాలిన్ మళ్ళీ ప్రశ్నించాడు: 'మరి కేంద్ర కమిటీ ఎక్కడుంది?

- L. Maksimenkov, in Al 'manakh' Vostok 12 (24), December 2004. Also quoted in Iulia Ivanova, The Dreaming Doors.

స్టాలిన్ 'హీరో ఆఫ్ సోవియట్ యూనియన్' బిరుదును తిరస్కరించాడు (మే 1945):

'పెరేడ్ జరిగిన మర్నాడు, యు.యస్.యస్.ఆర్ సుప్రీం సోవియట్ ప్రిసైడియం ఒక ఆదేశంలో జె. వి. స్టాలిన్ కు హీరో ఆఫ్ ది సోవియట్ యూనియన్ బిరుదును ప్రదానం చేసింది. ఈ వ్యవహారంలో మాలెంకోవ్ చొరవ తీసుకున్నాడు కాని స్టాలిన్ ఈ ఉన్నత పురస్కారాన్ని తిరస్కరించాడు. పురస్కారం ప్రదానం చేస్తూ ఇచ్చిన ఆదేశం మీద సంతకం చేసిన కాలినిన్ తో చాలా కటువుగా మాట్లాడాడు. 'నేను సైనిక చర్యలలో పాల్గోలేదు, ఏ సాహస కృత్యాలూ చెయ్యలేదు. నేను ఒక నాయకుడిని మాత్రమే.'

- V. F. Alliluev, 'Chronicle of a family': Alliluev - Stalin. Moscow, 1995, P. 195.

ఇతరులు చెప్పినది కూడా ఈ విషయాన్ని ధృవ పరుస్తున్నాయి:

'....యుద్ధానంతరం స్టాలిన్ కు హీరో ఆఫ్ ది సోవియట్ యూనియన్ బిరుదు ప్రదానం గురించి సంభాషణ జరిగింది. హీరో ఆఫ్ ది సోవియట్ యూనియన్ బిరుదు వ్యక్తిగత ధైర్యం ప్రదర్శించిన వారికి మాత్రమే ప్రదానం చెయ్యబడుతుందనీ, ఆ బిరుదును స్వీకరించడానికి తనకు అర్హతలు లేవనీ అన్నాడు స్టాలిన్.

'నేను అటువంటి ధైర్యాన్ని ప్రదర్శించలేదు' అన్నాడు స్టాలిన్. అతను ఆ నక్షత్రాన్ని (Star) అంగీకరించలేదు. ఈ నక్షత్రం అతని చిత్రాలలో

మాత్రమే కనుపిస్తుంది. స్టాలిన్ మరణించినప్పుడు, పురస్కారాల ప్రదాన విభాగ అధిపతి హీరో ఆఫ్ ది సోవియట్ యూనియన్ పతకాన్ని తీసుకు వచ్చాడు. ఈ బంగారు నక్షత్రాన్ని స్టాలిన్ భౌతిక కాయం ఉంచిన దిండుకు గుచ్చి మోసుకుపోయారు....'

స్టాలిన్ ఒక చిన్న నక్షత్రాన్ని – హీరో ఆఫ్ సోషలిస్టు లేబర్ నక్షత్రాన్ని – మాత్రమే ధరించేవాడు అని చెప్పాడు మాలటోవ్.

- Felix Cheuv, P. 140, Conversations with Molotov. From the Diary of F. Cheuv. Moscow, 1994, P. 254.

'హీరో – ప్రజలు'గురించి స్టాలిన్ ఏం రాశాడో కృశ్చేవ్ ఉటంకింపు కూడా సరిగ్గా అలాగే ఉంది.

కృశ్చేవ్:

'ప్రజలను కూడగట్టే వ్యక్తుల (organisers), నాయకుల పాత్రకు మహత్తర ప్రాముఖ్యతనిస్తూనే అదే సమయంలో వ్యక్తి పూజకు సంబంధించిన ప్రతీ వ్యక్తీకరణనూ లెనిన్ నిర్దాక్షిణ్యంగా చీల్చి చెండాడాడు. మార్క్సిజానికి విరుద్ధమైన 'హీరో' 'మూక' భావజాలంతో చాలా తీవ్రంగా పోరాడాడు. ప్రజలకు వ్యతిరేకంగా ఒక హీరోను నిలబెట్టే ప్రయత్నాలను ఎదుర్కొన్నాడు.' (P. 2) పైన ఇవ్వబడిన స్టాలిన్ ఉటంకింపు చూడండి.

2. 1953 ఏప్రిల్ లో 'వ్యక్తి పూజ' విషయం చర్చించడానికి కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం ఏర్పాటుకు మాలెంకోవ్ ప్రయత్నం

Zhukov, Tainy Kremlia. 617–621. 1953 ఏప్రిల్ లో స్టాలిన్ వ్యక్తిపూజ విషయం చర్చించడానికి కేంద్ర కమిటీ అసాధారణ సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని మాలెంకోవ్ భావించాడు. పే. 618–19లలో ఝుకోవ్ మాలెంకోవ్ నివేదిక చిత్తు ప్రతి నుంచీ, చిత్తు తీర్మానం నుంచీ, ఉటంకింపులు ఇచ్చాడు.

'ఈ సూత్రబద్ధమైన ఆలోచన, మార్గదర్శకునిగా సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ, సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్లీనం పరిశీలనకు ఈ క్రింది చిత్తు తీర్మానాన్ని సమర్పిస్తోంది:

మన ముద్రిత, మౌఖిక ప్రచారంలో ఒక అసాధరణ పరిస్థితి ఉందనీ, మన ప్రచారకులు చరిత్రలో వ్యక్తి పాత్ర గురించి మార్క్సిస్టు విరుద్ధమైన అవగాహనతో తప్పుదారిన పోతున్నారనీ, వ్యక్తిపూజను ప్రచారం చేస్తున్నారనీ,

సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ భావిస్తోంది.

(కామ్రేడ్ స్టాలిన్ ధృఢంగా అటువంటి వ్యక్తిపూజను ఖండించారనీ, అటువంటి వ్యక్తిపూజ సోషలిస్టు రివల్యూషనరీ తప్పిదమని అన్నారనీ అందరికీ తెలిసినదే). ఈ సందర్భంలో సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ మన ప్రచారంలో చోటు చేసుకుంటున్న మార్క్సిస్టు విరుద్ధమైన, ప్రధానంగా సోషలిస్టు రివల్యూషనరీ ధోరణులను ఖండించడం, ఆ ధోరణులకు స్వస్తి చెప్పడం, తన విధిగా భావిస్తోంది. ఈ ధోరణులు వ్యక్తిపూజ పంథా నుంచి తలెత్తుతున్నాయి. మన పార్టీ నిర్ణయించిన రాజకీయ పంథా ప్రాముఖ్యతనూ పాత్రనూ తక్కువ చేస్తున్నాయి. ఒక సంఘటితమైన, ఏకశిలా సదృశమైన, ఐక్యమైన పార్టీ, ప్రభుత్వ సమిష్టి నాయకత్వ పాత్రను తక్కువ చేస్తున్నాయి.'

కామ్రేడ్ స్టాలిన్ తరచు ఈ విధంగా మాట్లాడేవారనీ, చరిత్రలో వ్యక్తి పాత్ర గురించి మార్క్సిష్టు–వ్యతిరేక, సోషలిస్టు–రివల్యూషనరీ అవగాహనను ధృఢంగా ఖండించేవారనీ, ఇక్కడున్న వారిలో చాలామందికి తెలుసు.'

- Zhukov, Taini Kremlia, pp. 618-19; sentence in brackets is quoted as part of this same draft resolution in M.P. Odesskii, D>M. Fel" dman, "Cult of the Individual (Materials for a Hy[er-reference)", in Osvoboditel 'noe Drizheniie v Rossii, 2003 (Saratov University),
at http://www.sgu.ru/files/nodes/873/09.pdf.

ఈ ఇద్దరి పరిశోధకుల ప్రకారం, ఈ వ్యాఖ్యలు స్టాలిన్ మరణించిన ఒక వారం లోపున (మార్చి 5న స్టాలిన్ మరణించాడు) 1953 మార్చి 10 న జరిగిన ప్రిసైడియం చర్చల గురించి పోస్పిలోవ్ రాసుకున్న నోట్సు నుంచి గ్రహించబడ్డాయి.

కేంద్ర కమిటీని సమావేశ పరచడానికి మాలెంకోవ్ కు అనుమతినివ్వలేదు. ఎవరు అనుకూలంగా ఓటు చేశారో, ఎవరు వ్యతిరేకంగా ఓటు చేశారో తెలియదు. కృశ్చేవ్ వ్యతిరేకించి ఉంటాడని ఝుకోవ్ భావిస్తున్నాడు.

3. 1953 జులై ప్లీనం – 'వ్యక్తిపూజ'ను వ్యతిరేకించినందుకు బెరియా మీద దాడి

1953 జులై కేంద్ర కమిటీ ప్లీనం సమావేశంలో బెరియా మీద దాడి చేస్తూ మికోయాన్, స్టాలిన్ 'వ్యక్తిపూజ' మీద దాడి ప్రారంభించినందుకు బెరియాను తీవ్రంగా

విమర్శించాడు. ఈ మికోయాన్ తర్వాత కృశ్చేవ్ సన్నిహిత మిత్రులలో ఒకడయ్యాడు.

> 'మరో విషయం, బెరియా రెండు ముఖాలు. (స్టాలిన్ మరణించిన తర్వాత – గ్రోవర్ ఫర్) తొలి రోజులలో వ్యక్తిపూజ గురించి అతను గట్టిగా మాట్లాడాడు. కామ్రేడ్ స్టాలిన్ జీవించి ఉండగా కూడా ఈ విషయంలో అతిగా పోవడం జరిగిందని మనకు తెలుసు. కామ్రేడ్ స్టాలిన్ మనల్ని తీవ్రంగా విమర్శించారు. సోషలిస్టు రివల్యూషనరీలు తన వ్యక్తి పూజను సృష్టించారని స్టాలిన్ అన్నాడు. అప్పుడు మనం సకాలంలో సరిదిద్దలేకపోయాం కనుక వ్యక్తిపూజ కొనసాగింది. మనం వ్యక్తి పాత్ర సమస్యను మార్క్సిస్టు పద్ధతిలో పరిశీలించాలి. కాని బెరియా తీవ్రంగా మాట్లాడాడు. కామ్రేడ్ స్టాలిన్ వ్యక్తిపూజను నాశనం చేసి తన వ్యక్తిపూజను సృష్టించాలని అతను భావిస్తున్నాడని స్పష్టమైంది'.

-Lavrentii Beria, 1953, p. 168

వ్యక్తిపూజ అసలు సమస్యే కాదంటూ ఈ సమస్యను లేవనెత్తినందుకు ఆంద్రీవ్ (పే. 207) కూడా బెరియాను నిందించాడు. కగనోవిచ్ కూడా అలాగే మాట్లాడాడు (*ibid* p. 283).

(వ్యక్తిపూజ సమస్యను లేవనెత్తినది – అను) మాలెంకోవ్ అని వారందరికీ స్పష్టంగా తెలుసు!

మేగ్జిమెంకోవ్ కూడా ఈ విషయం గురించి చర్చిస్తూ, మాలెంకోవ్ 1953 మార్చిలో 'వ్యక్తిపూజ' మీద చేసిన దాడిని 'ఆత్మ విమర్శ'గా పేర్కొన్నాడు. ఎందుకంటే మాలెంకోవ్ కూడా స్టాలిన్ వ్యక్తిపూజలో పాల్గొన్నవాడే. బెరియా మీద దాడి చెయ్యడానికి సమావేశమైన జులై 1953 కేంద్ర కమిటీ ప్లీనంలో నిజాయితీ లోపించిన విమర్శలను బెరియా మీద గుప్పించడం జరిగింది. 'వ్యక్తిపూజ' సమస్యను లేవనెత్తినందుకు ఆంద్రీవ్ బెరియాను నిందించాడు

4. 'వ్యక్తిపూజ'ను ఎవరు పెంచి పోషించారు?

రాయ్ మెద్వేదేవ్ ఇలా పేర్కొన్నాడు:

> '1934 సంవత్సరపు మొదటి ప్రావ్దా సంచికలో స్టాలిన్ మీద పొగడ్తల వర్షం కురిపిస్తూ రాడెక్ రాసిన రెండు పేజీల వ్యాసం ప్రచురించబడింది. అనేక సంవత్సరాలుగా స్టాలిన్ వ్యతిరేక పక్ష నాయకుడిగా ఉన్న ఈ మాజీ ట్రాట్స్కీయిట్ ఇప్పుడు స్టాలిన్ ను 'లెనిన్ యొక్క అత్యుత్తమ శిష్యుడు, లెనినిస్టు

పార్టీ కి మాడల్, పార్టీ ఊపిరిలో ఊపిరి, పార్టీ రక్తంలో రక్తం'.....స్టాలిన్ 'లెనిన్ అంతటి దూరదృష్టి కలవాడు' అని పొగిడాడు. పత్రికలలో స్టాలిన్ పొగడ్తలకు అంకితమైన మొట్టమొదటి పెద్ద వ్యాసం ఇదేలా కనుపిస్తోంది. వెంటనే ఈ వ్యాసాన్ని ఒక కరపత్రంగా 2,25,000 కాపీలు ప్రచురించి విడుదల చెయ్యడం జరిగింది. ఆ కాలానికి ఇది చాలా పెద్ద సంఖ్యే.'

- R.A. Medvedev: Let History Judge: The Origins and Consequences of Stalinism. London; 1972; p. 148. Quoted from Bland, pp.8-9). Radesk "s article was published as a 32-page pamphlet: Zodihii sotsialisticheskogo o schestva (Architecct of socialist society) Mosco: Partiinoe izdatel" stv 1934).

బుఖారిన్: అటువంటి సంఘటన ఒకటి నాకు గుర్తుకు వస్తోంది. క్లిమంట్ ఎఫ్రిమోవిచ్ (వొరోషిలోవ్) ఆదేశాలతో ఎర్ర సైన్యానికి సంబంధించిన ప్రదర్శన గురించి నేను ఒక వ్యాసం రాశాను. అందులో వొరోషిలోవ్, స్టాలిన్ తదితరుల గురించి రాశాను. 'అక్కడ నువ్వు ఏం రాశావు?' అని స్టాలిన్ అన్నప్పుడు ఎవరో 'అటువంటిది అతను రాయకుండా ఎలా ఉండగలడు?' అని సమాధానమిచ్చారు. నేను ఈ విషయాలన్నీ చాలా సరళంగా వివరించాను. స్టాలిన్ వ్యక్తిపూజను సృష్టించవలసి అవసరం లేదని నాకు తెలుసు, కాని నాకు సంబంధించినంత వరకూ అది ఉపయోగకరమైనదే.

సోస్నోవస్కీ: నా విషయంలో మాత్రం అది అవసరమని నువ్వు అనుకున్నావు.

బుఖారిన్: దానికి చాలా సామాన్యమైన కారణం ఉంది. ఎందుకంటే నువ్వు ఇంతకు ముందు ప్రతిపక్షంలో ఉన్నావు. ఇందులో నాకు తప్పేమీ కనుపించడం లేదు.

- Voprasy Istorii No. 3, 2002, P. 28

5. కృశ్చేవ్ - మికోయాన్ లు

'వ్యక్తిపూజ' ను పెంచి పోషించిన నేరస్తులలో ప్రధాన నేరస్తుడు కృశ్చేవే. (Bland, 9-11).

'...వోజ్డ్ (నాయకుడు - జర్మన్ పదం ఫ్యూరర్ తో సమానార్థకం) అన్న పదాన్ని మొట్టమొదట ప్రయోగించిన వ్యక్తి కృశ్చేవ్. 1932 జనవరిలో మాస్కో పార్టీ సమావేశంలో కృశ్చేవ్ తన ప్రసంగాన్ని ఇలా ముగించాడు:

'...ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా మాస్కో బోల్షివిక్కులు లెనినిస్టు కేంద్ర కమిటీ వెనుకా, మన పార్టీ వోజ్డ్ కామ్రేడ్ స్టాలిన్ వెనుకా నిలిచారు. సోషలిజం కొరకూ, ప్రపంచ కార్మిక వర్గ విప్లవం కొరకూ జరుగుతున్న పోరాటంలో కొత్త విజయాల వైపు చిరునవ్వుతో, ఆత్మ విశ్వాసంతో, నడుస్తున్నారు.' (Rabochaia Moskva, 26 January 1932: cited in: L. Pistrak: *The Grand Tactician: Khruschev's Rise to Power,* London, 1961, P. 159).

1934 జనవరిలో జరిగిన 17వ పార్టీ సమావేశంలో కృశ్చేవ్, కృశ్చేవ్ ఒక్కడే, స్టాలిన్ ను '...వోజ్డ్ మేధావి' అని వర్ణించాడు. (nashego geneal "nogo vozhdia tobarischa Stalina) (XVII S' ezd Vsesoiuznoi kommunisticheskoi Partii (B); P. 145, cited in: L. Pistrak: ibid; p. 160). Transcript of Khruschev" s speech at http://www.hrono.ru/vkpb_17/6_4.html

1936 ఆగస్టులో దేశద్రోహ నేరానికి లెవ్ కామెనేవ్, గ్రిగరీ జినోవీవ్ ల విచారణ సందర్భంలో, మాస్కో పార్టీ సెక్రటరీ హోదాలో కృశ్చేవ్ ఇలా అన్నాడు:

'నికృష్టులైన మరుగుజ్జులు! మానవాళిలో అత్యంత మహనీయుడైన వ్యక్తి మీద.....తెలివైన మన వోజ్డ్ కామ్రేడ్ స్టాలిన్ మీద, చేతులు ఎత్తారు.....కామ్రేడ్ స్టాలిన్, నువ్వు మహత్తరమైన మార్క్సిజం – లెనినిజం పతాకాన్ని ప్రపంచమంతటా ఉన్నతంగా ఎగరవేశావు, ముందుకు తీసుకు వెళ్ళావు. కామ్రేడ్ స్టాలిన్, స్టాలినిస్టు జాగరూకతను ఇంకా పెంచుతామనీ, ట్రాట్స్కీయైటు-జినోవివైట్ అవశేషాలను కూకటి వేళ్ళతో పెళ్ళగిస్తామనీ, స్టాలినిస్టు కేంద్ర కమిటీ వెనుకా, మహనీయుడైన స్టాలిన్ వెనుకా పార్టీ, పార్టీయేతర బోల్షివిక్కులను సంఘటితం చేస్తామనీ, స్టాలినిస్టు కేంద్ర కమిటీకి విశ్వాసపాత్రమైన మద్దతుగా నిలిచిన మాస్కో బోల్షివిక్ సంస్థ తరఫున మేం హామీ ఇస్తున్నాం....' (Pravda, 23 August 1936, cited in: L. Pistrak: ibid; p. 162. The entire speech is reprinted in N. G. Tomilina, ed. *Nikita Sergeevich Khruschev, Dva Tsveta Vrenemi. Dokumenty iz lichno go gonda N.S. Khruschev. Tom 1* (Moscow: Mezhdunarodnyi Fond Demokratiia, 2009), pp. 440-456).

1936 నవంబరులో జరిగిన 8వ ఆల్ యూనియన్ కాంగ్రెస్ ఆఫ్ సోవియట్స్ లో కాంగ్రెస్ అనుమతి కోసం సమర్పించబడిన నూతన రాజ్యంగం గురించి

మాట్లాడుతూ కృశ్చేవ్, ఈ నూతన సోవియట్ రాజ్యాంగాన్ని 'స్టాలినిస్టు రాజ్యాంగం' అని పిలవాలని ప్రతిపాదించాడు. ఎందుకంటే –

'...ఈ రాజ్యాంగం మొదలు నుంచి తుదివరకూ కామ్రేడ్ స్టాలిన్ స్వయంగా రాసిన రాజ్యాంగం..' (Pravda, 30 November 1936, cited in: L. Pistrak: ibid; p. 161).

అప్పటి ప్రధాన మంత్రి వియాచిస్లావ్ మాలటోవ్ కాని, లెనిన్ గ్రాడ్ పార్టీ సెక్రటరీ ఆంద్రీ ఝుడ్నోవ్ కాని, రాజ్యాంగ రచనలో స్టాలిన్ కు ప్రత్యేక పాత్ర ఉందని ఏమీ చెప్పలేదన్నది ఇక్కడ మనం గమనించాలి.

అదే ప్రసంగంలో కృశ్చేవ్ 'స్టాలినిజం' అనే పదాన్ని ప్రయోగించాడు:

'భూమండలంలో ఆరవ వంతును జయించిన మార్క్సిజం–లెనినిజం–స్టాలినిజం మన రాజ్యాంగం.' (ibid).

1937 జనవరిలో, దేశద్రోహ నేరానికి జార్జి పియాటకోవ్, కారల్ రాడెక్ ల విచారణ జరుగుతున్న సమయంలో, మాస్కోలో రెండు లక్షలమంది శ్రోతల ముందు కృశ్చేవ్ చేసిన ప్రసంగం కూడా అదే ధోరణిలో ఉంది:

> 'కామ్రేడ్ స్టాలిన్ మీద తమ చెయ్యి ఎత్తడం ద్వారా వాళ్ళు మానవజాతి కున్న అత్యుత్తమ నాయకుని మీద చెయ్యి ఎత్తారు. ఎందుకంటే స్టాలిన్ మన ఆశ, మన నిరీక్షణ, అతను ప్రగతిశీల మానవాళికి దారి చూపించే దీపస్తంభం. స్టాలిన్ మన పతాకం. స్టాలిన్ మన సంకల్పం. స్టాలిన్ మన విజయం.' (Pravda, 31 January 1937), cited in L. Pistrak: ibid; p. 162. Entire speech at Tomilina ed., *Nikita Sergeevich Khruschev* T. 1 pp. 465-8; this exact passage at top of p. 467).

1939 మార్చిలో స్టాలిన్ ను '....మన మహా మేధావి, మన ప్రియతమమైన స్టాలిన్' అని కృశ్చేవ్ వర్ణించాడు. (*Visti VTsVK,* 3 March 1939, cited in: L. Pistrak: ibid; p. 164).

1939 మార్చిలో 18వ పార్టీ కాంగ్రెస్ లో (కృశ్చేవ్ స్టాలిన్‌ను) '...మానవజాతిలో అత్యున్నతమైన మేధావి, ఉపాధ్యాయుడు, 'హోజ్జే'..' అని వర్ణించాడు (XVII *S'ezd Vesoiuznoi Kommunisticheskoi Partii* (b), p. 174, cited in L. Pistrak: ibid, p. 164).

1945 మేలో '...విజయాన్ని సాధించిన గొప్ప మార్షల్' అని వర్ణించాడు. (*Pravda Ukrain*), 13 May 1945, cited in: L. Pistrak: ibid; p. 164)

మికోయాన్

1929 డిసెంబరులో స్టాలిన్ 50వ జన్మదిన సందర్భంగా అభినందిస్తూ అనస్తాస్ మికోయాన్ ఇలా డిమాండు చేశాడు.

> '...ప్రజల న్యాయమైన కోరికను అంగీకరిస్తూ మేము స్టాలిన్ జీవిత చరిత్రను రచించి పార్టీకీ, మన దేశ కార్మికులందరికీ, అందించడానికి ప్రయత్నాలు ప్రారంభించాం.' (*Izvestia*, 21 December 1929, cited in: L. Pistrak: ibid; p. 164).

పది సంవత్సరాల తర్వాత కూడా స్టాలిన్ 60 జన్మదిన సందర్భంగా 1939 డిసెంబరులో మికోయాన్, స్టాలిన్ '....శాస్త్రీయమైన జీవిత చరిత్రను..' తయారు చెయ్యాలని విన్నవిస్తూనే ఉన్నాడు.

వ్యక్తి పూజ గురించి స్టాలిన్ అనుమానాలు – ట్యూమినెన్, ఫ్యూక్ట్ వేన్గర్ (బ్లాండ్, 12)

ముసుగులో ఉన్న రివిజనిస్టులు 'వ్యక్తి పూజ' వెనుక ప్రధాన శక్తిగా ఉన్న విషయం స్టాలిన్ కు తెలుసు అన్న విషయాన్ని ఫిన్నిష్ రివిజనిస్టు ట్యూమినిన్ 1935లో వెల్లడించాడు. మాస్కోలో ఉన్న ప్రధాన ఆర్ట్ గేలరీ, ట్రెట్యాకోవ్ లో, స్టాలిన్ విగ్రహాలు ముఖ్యమైన స్థానాలలో ఉన్నాయని ట్యూమినిన్ స్టాలిన్ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు, స్టాలిన్ 'ఇది స్పష్టంగా విధ్వంసక చర్య' అన్నాడు (A. Tuominen: op. Cit; p. 164). 12-13 (fm Tuominen) - Bill Bland, "TheCult of the Individual", http://www.mltranslations.org/Britain/StalinBB.html Bland has collected much more evidence of Stalin's opposition to the"cult'.

తనను అపకీర్తి పాలు చేసే ఉద్దేశంతో 'వ్యక్తి పూజ'ను 'విధ్వంసకులు' ప్రోత్సహిస్తున్నారని స్టాలిన్ అనుమానించాడన్న విషయాన్ని 1936 లో జర్మన్ రచయిత లియోన్ ఫ్యూక్ట్ వేన్గర్ (24) ధృవపరిచాడు:

> 'తనను అలా ఆరాధించడం స్పష్టంగా స్టాలిన్ కు చాలా ఇబ్బందికరంగా ఉండేది. అప్పుడప్పుడు అతను ఈ వ్యక్తిపూజను పరిహసించేవాడు....నాకు తెలుసున్న వ్యక్తులందరిలోనూ స్టాలిన్ చాలా నిరాడంబర వ్యక్తిగా కనుపించాడు. అశ్లీలమైన, అవధులు మించిన అతని వ్యక్తిపూజ గురించి అతనితో నిర్మొహమాటంగా మాట్లాడాను. అతను కూడా అంతే నిష్కపటంగా సమాధానమిచ్చాడు....తనను అపకీర్తి పాలు చేసే ఉద్దేశంతో వ్యక్తి పూజ

వెనుక 'విధ్వంసకారులు' ఉండే అవకాశం ఉన్నదని అతను భావించాడు....'

(L. Feuchtwanger: Moscow 1937; London; 1937; p. 93, 94-95).

మొదటిసారి 1945లో ఐదుగురు పాలిట్ బ్యూరో సభ్యులూ, మళ్ళీ 1949లో స్టాలిన్ 70వ జన్మదిన సందర్భంగానూ, 'ఆర్డర్ ఆఫ్ స్టాలిన్' అనే పురస్కారాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. స్టాలిన్ ఈ ప్రతిపాదనను తిరస్కరించాడు. స్టాలిన్ మరణం తర్వాత ఈ పురస్కారం అమలులోకి వచ్చింది.

ఎ.సి.పి.(బి) సి.సి. పాలిట్ బ్యూరోలో

పాలిట్ బ్యూరో పరిశీలనకు మేము ఈ క్రింది తీర్మానాలను పెడుతున్నాం.

1. కామ్రేడ్ స్టాలిన్ కు విక్టరీ ఆర్డర్ ను ప్రదానం చెయ్యాలి.

2. కామ్రేడ్ స్టాలిన్ కు 'హీరో ఆఫ్ ది సోవియట్ యూనియన్' బిరుదును ప్రదానం చెయ్యాలి.

3. ఆర్డర్ ఆఫ్ స్టాలిన్ ను ఏర్పాటు చెయ్యాలి.

4. మాస్కో–మిన్స్క్ ఆటో మార్గంలో, మాస్కోలో ప్రవేశించే ప్రదేశంలో స్టాలిన్ ఆర్చ్ ఆఫ్ విక్టరీను నిర్మించాలి.

సుప్రీం సోవియట్ 12వ సెషన్లో అనుగుణమైన డిక్రీలు జారీ చెయ్యాలని మేం ప్రతిపాదిస్తున్నాం.

22.VI.45

వి. మాలటోవ్

యల్. బెరియా

జి. మాలెంకోవ్

కె. వొరోషిలోవ్

ఎ. మికోయాన్

- V. A. Durov, "Orden Stalinna Stalin ne utverdil", Rodina No. 4, 2005. http://chss.montclair.edu/englsih/furr/research/durovorden.pdf.

చివరి రెండు ప్రతిపాదనలు చర్చకు రాలేదు. ఈ పత్రం ఎడం వైపు మూలలో 'నా పత్రాల సంగ్రహాలయం లోకి – జె. స్టాలిన్' అని రాసినది కనుపిస్తోంది.

మాస్కోకు తన పేరు పెట్టడానికి స్టాలిన్ అంగీకరించలేదు

1937–38లలో మాస్కో పేరును 'స్టాలినోదార్' (స్టాలిన్ కానుక)గా మార్చాలని ఒక ప్రతిపాదన చెయ్యబడింది.

'కాని ఇది ఆచరణలోకి రాలేదు. స్టాలిన్ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాడని యు.యస్.యస్.ఆర్, ఆర్.యస్.యఫ్.యస్.ఆర్ సుప్రీం సోవియట్ ప్రిసైడియంకు యం. ఐ. కాలినిన్ తెలియజేశాడు.

మాస్కో, మాస్కోగానే మిగిలింది'.

= B. A. Starkov, "Kak Moskva chut' ne stala Stalinodarom" Izvestiia Tsk KPSS. 1990,No.12,pp.126-127.At

http://chss.montclair.edu/english/furr/research/stalinodar.pdf.

2. లెనిన్ 'వీలునామా'

కృశ్చేవ్:

1922 డిసెంబరు లో పార్టీ కాంగ్రెస్ కు రాసిన ఒక లేఖలో వ్లాదిమర్ ఇల్లిచ్ ఇలా రాశారు: ' సెక్రెటరీ జనరల్ పదవిని చేపట్టిన తర్వాత కామ్రేడ్ స్టాలిన్ చేతుల్లోకి అపరిమితమైన అధికారం పోగుపడింది, అతను ఈ అధికారాన్ని ఎల్లప్పుడూ తగినంత జాగ్రత్తగా వినియోగిస్తాడా అని నాకు ఒక సందేహం ఉంది.'

ఈ లేఖను, మహత్తరమైన ప్రాముఖ్యత గల ఈ రాజకీయ పత్రాన్ని, పార్టీ చరిత్రలో లెనిన్ 'వీలునామా' అంటారు. ఈ లేఖను 20వ పార్టీ కాంగ్రెస్ డెలిగేట్లకు అందజెయ్యడం జరిగింది. మీరు చదివారు, నిస్సందేహంగా ఒకసారి కంటే ఎక్కువసార్లే చదువుతారు. పార్టీ, ప్రజలు, రాజ్యం, పార్టీ పాలిసీ భవిష్యత్తు దిశల గురించి వ్లాడిమిర్ ఇల్లిచ్ తన ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేసిన ఈ మాటల గురించి మీరు ఆలోచిస్తారు.

వ్లాడిమిర్ ఇల్లిచ్ ఇలా అన్నారు:

'...స్టాలిన్ మరీ మొరటు. ఈ లోపం, మన మధ్యలోనూ, కమ్యూనిస్టులమైన మనతో జరిపే వ్యవహారాలలోనూ సహించతగినది అయినప్పటికీ, జనరల్ సెక్రెటరీ పదవిని చేపట్టిన వ్యక్తిలో సహించరానిదవుతుంది. అందుకని ఆ పదవి నుంచి స్టాలిన్ ను తొలగించి అతని బదులు మరొక వ్యక్తిని నియమించడం గురించి కామ్రేడ్లు ఆలోచించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. ఆ మరొక వ్యక్తి ఒకే ఒక గుణంలో మాత్రమే, అంటే ఎక్కువ సహనమూ, కామ్రేడ్ల పట్ల ఎక్కువ చిత్త శుద్ధీ, మర్యాదా, సుహృద్భావమూ, చపలచిత్తత

లేకపోవడం వగైరాలు కలిగి ఉండడం అనే గుణంలో మాత్రమే, స్టాలిన్ కంటే భిన్నంగా ఉండాలి.'

లెనిన్ రాసిన ఈ పత్రం గురించి 13వ పార్టీ కాంగ్రెస్ డెలిగేట్లకు తెలియజెయ్యడం జరిగింది. సెక్రెటరీ జనరల్ పదవినుంచి స్టాలిన్ ను తొలగించే విషయం గురించి డెలిగేట్లు చర్చించారు. వ్లాడిమిర్ ఇల్లిచ్ విమర్శలను స్టాలిన్ పరిగణలోకి తీసుకుంటాడనీ, లెనిన్ కు తీవ్ర ఆందోళన కలిగించిన ఈ లోపాలను అధిగమించగలడనీ, ఆశిస్తూ స్టాలిన్ ఈ పదవిలో కొనసాగాలని డెలిగేట్లు తీర్మానించారు.

'కామ్రేడ్స్! పార్టీ కాంగ్రెస్ మరి రెండు కొత్త పత్రాల గురించి తెలుసుకోవాలి. వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ తన 'వీలునామా'లో అంతకు మునుపే సూచించిన స్టాలిన్ స్వభావాన్ని ఈ రెండు పత్రాలూ ధృవపరుస్తాయి. ఈ రెండు పత్రాలు – ఒకటి, నాదెజ్డా కాన్ స్టాంటినోవ్నా కృపస్కయా, ఆ కాలంలో పాలిట్ బ్యూరో అధిపతిగా ఉన్న (లియో బి.) కామెనేవ్ కు రాసిన లేఖ, రెండోది, వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ స్టాలిన్ కు రాసిన ఒక వ్యక్తిగత లేఖ. ఈ రెండు పత్రాలనూ ఇప్పుడు నేను చదువుతాను:

'లెవ్ బోరిసోవిచ్,

'వైద్యుల అనుమతితో లెనిన్ నాకు చెప్పి రాయించిన చిన్న లేఖ విషయంలో, స్టాలిన్ నిన్న నన్ను తీవ్రంగా నిందించాడు. పార్టీలో నేను నిన్న చేరలేదు. గడిచిన ముప్పై సంవత్సరాలలోనూ పార్టీలో ఏ కామ్రేడ్ నుండి కూడా ఒక్క దురుసు మాట నాకు వినబడలేదు. పార్టీ, ఇల్లిచ్ (లెనిన్)ల వ్యవహారాల పట్ల నాకున్న ఆప్యాయత స్టాలిన్ కున్న ఆప్యాయత కన్న తక్కువేమీ కాదు. ఇప్పుడు నాకు చాలా నిగ్రహం కావాలి. ఇల్లిచ్ కి ఏమి చెప్పాలో ఏమి చెప్పకూడదో డాక్టర్లకు మించి నాకే ఎక్కువగా తెలుసు. ఎందుకంటే లెనిన్ ని ఏది ఆందోళన పరుస్తుందో, ఏది ఆందోళన పరచదో నాకు తెలుసు. ఏది ఏమైనా, ఈ విషయం స్టాలిన్ కంటే నాకు బాగా తెలుసు. వి. ఐ. కు మరింత సన్నిహిత మిత్రులుగా భావించి మీకూ, గ్రిగోరీ కు (యఫ్. జినోవీవ్)కూ నేను ఇది విన్నవిస్తున్నాను. నా వ్యక్తిగత జీవితంలో మొరటుగా కలుగజేసుకోవడం, నీచమైన నిందలు, బెదిరింపులనుంచి నన్ను రక్షించవలసిందిగా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. కంట్రోల్ కమిషన్ విషయం లేవనెత్తి స్టాలిన్ నన్ను బెదిరించాడు. కంట్రోల్ కమిషన్ ఏకగ్రీవ నిర్ణయం

ఎలా ఉంటుందన్న విషయం గురించి నాకేమీ సందేహం లేదు.అయితే ఈ తెలివితక్కువ వివాదంలో తలదూర్చే సమయం కాని, శక్తి కాని నాకు లేవు. నేను సజీవంగా ఉన్న మనిషినే. నా నరాలు చిట్లిపోయేట్లున్నాయి. యల్. కృపస్కయా'

నాదెజ్డా కాన్ స్టాంటినోవ్నా ఈ లేఖను 1922 డిసెంబరు 23న రాసింది. రెండు నెలల తర్వాత, 1923 మార్చిలో, వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్, స్టాలిన్ కు ఈ లేఖను పంపించారు.

'కామ్రేడ్ స్టాలిన్ కు,

ప్రతులు: కామ్రేడ్ కామెనేవ్, కామ్రేడ్ జినోవీవ్ లకు,

డియర్ కామ్రేడ్ స్టాలిన్,

నా భార్యను మొరటుగా ఫోను దగ్గరకు పిలిచి, మొరటుగా ఆమెను మందలించావు. జరిగినది మరచిపోతానని ఆమె నీతో చెప్పినా ఆ సంఘటన గురించి ఆమె కామెనేవ్, జివోనీవ్ లకు తెలియజేసింది. నాకు వ్యతిరేకంగా జరిగిన దానిని మర్చిపోవడానికి నేను సిద్ధంగా లేను. నా భార్యకు వ్యతిరేకంగా జరిగిన దానిని నాకు వ్యతిరేకంగా కూడా జరిగిన దానిగా నేను భావిస్తాననే విషయాన్ని ఇక్కడ నొక్కి చెప్పవలసిన అవసరం లేదు. అందుచేత నువ్వు అన్న మాటలను ఉపసంహరించుకుని క్షమార్పణ చెప్పటానికి అంగీకరిస్తున్నావా, లేక మన మధ్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలనుకుంటున్నావో జాగ్రత్తగా ఆలోచించమని కోరుతున్నాను.

గౌరవాలతో,

లెనిన్

మార్చి 5, 1923'

(హాలులో కలకలం)

కామ్రేడ్స్! ఈ రెండు పత్రాల గురించి నేనేమీ వ్యాఖ్యానించను. ఆ పత్రాలే స్వయంగా గట్టిగా మాట్లాడుతున్నాయి. లెనిన్ జీవితకాలంలోనే ఈ విధంగా స్టాలిన్ ప్రవర్తించగలిగితే, పార్టీకి సుపరిచితురాలు, లెనిన్ కు విశ్వాసపాత్రురాలు, పార్టీ పుట్టినప్పటినుంచీ ఒక క్రియాశీల యోధురాలు అయిన కృపస్కయా పట్ల ఇలా ప్రవర్తించగలిగితే – ఇతరుల పట్ల స్టాలిన్ ఎలా వ్యవహరించేవాడో మనం తేలికగా ఊహించగలం. అతనిలోని ఈ దుర్గుణాలు క్రమంగా పెరిగి, చివరి సంవత్సరాలలో భరించశక్యం కాని స్వభావాన్ని సంతరించుకున్నాయి.'

లెనిన్ 'వీలునామా' రాశాడు అన్న విషయాన్ని ట్రాట్స్కీ ఖండించాడు, 1925.

'.....ఈ పుస్తకంలో అనేక చోట్ల ఈస్ట్ మాన్, లెనిన్ తన చరమ దశలో రచించిన అసాధారణమైన ప్రాముఖ్యత గల కొన్ని పత్రాలను సెంట్రల్ కమిటీ పార్టీ నుంచి తొక్కి పెట్టిందని రాశాడు (జాతుల సమస్య గురించి ఉత్తరాలు, 'వీలునామా' అని చెప్పబడే పత్రం, మొదలైనవి). దీన్ని పార్టీ సెంట్రల్ కమిటీకి వ్యతిరేకంగా అపనిందగా మాత్రమే భావించాలి కాని మరే రకంగాను చూడలేం. ఈస్ట్ మాన్ రాసిన దానిని బట్టి చూస్తే, పార్టీ అంతర్గత నిర్మాణానికి సంబంధించి సలహా స్వభావం గల ఈ ఉత్తరాలను లెనిన్ ప్రచురించే ఉద్దేశంతో రాసినట్లు అనిపిస్తుంది. ఇది పూర్తిగా అసత్యం.... ఆ లేఖలు, ప్రతిపాదనలు – అన్నింటి గురించీ 12వ, 13వ కాంగ్రెస్ ల డెలిగేట్లకు చెప్పడం జరిగింది. అవి పార్టీ నిర్ణయాల మీద అనివార్యంగా తమ ప్రభావం చూపాయి. ఈ ఉత్తరాలన్నింటినీ ప్రచురించకపోవడానికి కారణం లేఖల రచయిత వాటిని ప్రచురించాలని ఉద్దేశించకపోవడమే. కామ్రేడ్ లెనిన్ 'వీలునామా' అన్నది ఏదీ రాయలేదు. పార్టీతో ఆయనకున్న సంబంధాల స్వభావం కారణంగానూ, పార్టీకి స్వయంగా ఉండే స్వభావం కారణంగానూ కూడా, అటువంటి 'వీలునామా' ఉండే అవకాశం లేదు. సంస్థాగత విషయాలపై సలహాలిస్తూ పార్టీకి లెనిన్ రాసిన లేఖలలో ఒక లేఖను విదేశీ బూర్జువా, మెన్షివిక్ పత్రికలు (ఈ లేఖను గుర్తుపట్టలేనంతగా మార్చివేసి) 'వీలునామా'గా వర్ణిస్తున్నాయి. 13వ కాంగ్రెస్ అత్యంత శ్రద్ధతో ఈ లేఖను, ఇతర లేఖలను పరిశీలించి, ఆ నాటి పరిస్థితులకు అనుగుణంగా తగిన నిర్ణయాలు తీసుకుంది. 'వీలునామా' తొక్కిపెట్టబడిందన్న, అతిక్రమించబడిందన్న, ప్రచారమంతా కామ్రేడ్ లెనిన్ నిజమైన ఇచ్ఛకు వ్యతిరేకంగానూ, ఆయన సృష్టించిన పార్టీ ప్రయోజనాలకు వ్యతిరేకంగానూ ఉద్దేశించబడిన తుచ్ఛమైన అబద్ధం తప్ప మరేమీ కాదు.'

- L.D. Trotsky: "Concerning Eastman's Book" *Since Lenin Died', in: Bolshevik*, 16; 1 Sep, 1925; p. 68, my translation; emphasis GF. Cf. the text in Trotsky, Leon, "Two Statements" By Trotsky'. *The Challenge of the Left Opposition (1923-25)*, p. 310. [250]

1922 డిసెంబరులో సెంట్రల్ కమిటీ ప్లీనం, లెనిన్ మీద ఏ బరువు బాధ్యతలు పడకుండా ఒంటరిగా ఉంచే బాధ్యతను స్టాలిన్ కు అప్పగించాలని ఒక నిర్ణయం తీసుకుంది:

'రష్యన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) సెంట్రల్ కమిటీ ప్లీనం నిర్ణయం
18 డిసెంబరు 1922

విదేశీ వ్యాపార ప్రశ్న మీద ప్లీనం నిర్ణయం గురించి (కామ్రేడ్) లెనిన్ అడిగితే, స్టాలిన్, డాక్టర్ల అంగీకారంతో తీర్మాన పాఠాన్ని లెనిన్ కు అందజేయాలి. తీర్మానం, కమిషన్ నిర్మాణం ఏకగ్రీవంగా జరిగాయని తెలియజేయాలి.

ఎట్టి పరిస్థితులలోనూ(కామ్రేడ్) యరోస్లావస్కీ నివేదికను (లెనిన్‌కు) అందజేయకూడదు. డాక్టర్లు అనుమతించినప్పుడు మాత్రమే స్టాలిన్ అంగీకారంతో (లెనిన్ కు) అందచేయాలి.

కార్యకర్తలను (workers) వ్యక్తిగతంగా కలవడం, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించి, లెనిన్ ను ఒంటరిగా ఉంచే (isolate) వ్యక్తిగత బాధ్యత (personal responsibility) (కామ్రేడ్) స్టాలిన్ కు అప్పగించబడింది.'

- Izvestia Tsk KPSS No. 12, 1989, p. 191. Also at http://www.hrono.ru/libris/stalin/16-62.html.

వొల్కొగొనోవ్ (తదితరులు) చెప్పిన దాని ప్రకారం–

'(1922) డిసెంబరు 24 ఉదయం స్టాలిన్, కామెనేవ్, బుఖారిన్ లు పరిస్థితి గురించి చర్చించారు. తమ నాయకుడిని మౌనంగా ఉండమని చెప్పే అధికారం తమకు లేదని వాళ్ళు నిర్ణయించారు. కాని జాగ్రత్త, ముందు జాగ్రత్తలు, సాధ్యమైనంత ఎక్కువ ప్రశాంతత అవసరమని భావించారు. వారు ఈ నిర్ణయం తీసుకున్నారు:

'1. రోజూ ఐదు నుండి పది నిమిషాల పాటు ఏదయినా చెప్పి రాయించేందుకు వ్లాదిమిర్ ఇల్లిచ్ కి అనుమతి ఇవ్వబడింది. అయితే ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించకూడదు. ఇల్లిచ్ తన నోట్సుకు సమాధానాలు ఆశించ కూడదు. సమావేశాలు నిషేధించడమైనది.

2. ఏ రాజకీయ విషయాన్ని గురించి అయినా స్నేహితులు గాని, ఇంట్లో ఉండేవారు కాని (domestic persons) లెనిన్ కు చెప్పడం నిషేధించబడింది. ఆయన లోతైన ఆలోచనకు, ఆందోళనకు గురి కాకుండా ఉండేందుకు ఇది ఉద్దేశించబడింది.'

– Volkogonov, Dimitri. Stalin. Vol. I. M., 1992, Ch. 2, par. 156; cited at

http://militera.lib.ru/bio/volkogonov_dv/02.html.

కృపస్కయా విషయమై లెనిన్ కు స్టాలిన్ సమాధానం

'మార్చ్ 7, 1923.

కామ్రేడ్ లెనిన్,

సుమారు ఐదు వారాల క్రిందట నేను యన్. కె. తో (నాదెజ్డా కాన్ స్టాంటినోవా) సంభాషించడం జరిగింది. నేను ఆమెను మీ భార్యగా మాత్రమే కాక పార్టీలో నా సీనియర్ కామ్రేడ్ గా కూడా భావిస్తాను. నేను ఆమెతో (టెలిఫోనులో) ఇంచుమించు ఈ విధంగా చెప్పాను:

'ఇల్యిచ్ కు ఏ రాజకీయ సమాచారాన్నయినా అందజేయడాన్ని డాక్టర్లు నిషేధించారు. ఈ పద్ధతి ఆయన నయం కావడానికి చాలా ప్రభావశీలమైన పద్ధతి అని వారు భావిస్తున్నారు. నాదెజ్డా కాన్ స్టాంటినోవా, మీరు ఈ ఆదేశాలను అతిక్రమిస్తున్నారు. ఇల్యిచ్ జీవితంతో మనం ఆడుకోకూడదు'.

యన్. కె. కు నేను ఇచ్చిన వివరణలు, ఇందులో ఏమీ లేదనీ, ఇది కేవలం ఒక అపార్థమేననీ ధృవపరుస్తాయి. మరేమీ ఉండే అవకాశమే లేదు.

మన మధ్య 'సంబంధం' కొనసాగడానికి నేను పైన చెప్పిన నా మాటలను 'ఉపసంహరించుకోవాలని' మీరు భావిస్తే నేను ఆ మాటలను ఉపసంహరించుకోగలను. కాని ఇక్కడ సమస్య ఏమిటో, నా 'తప్పు' ఏమిటో, నా నుంచి ఏం కోరబడుతోందో నాకు అర్థం కావడం లేదు.'

- Ibid., p.193. Also at http://www.hrono.ru/libris/stalin/16-47.html.

ఇంటర్నెట్ లో

http://chss.montclair.edu/english/furr/research/staltolenin03071923.jpg లో నేను స్టాలిన్ చేతి రాతతో ఉన్న ఉత్తరం కాపీ ఒకటి పెట్టాను.

లెనిన్ సోదరి చెప్పినదాని ప్రకారం, లెనిన్ ఆరోగ్యం మరింత పాడవడం వలన స్టాలిన్ ఉత్తరాన్ని లెనిన్ కు ఇవ్వడం జరగలేదు. స్టాలిన్ ఈ ఉత్తరం రాసినట్లు లెనిన్ కు తెలియదు.

'..... క్షమార్పణలు చెబుతూ స్టాలిన్ రాసిన లేఖ గురించి వి. ఐ. కు తెలియదు.'

- M. Ul' ianova, Izvestiia TsK KPSS. No. 12, 1989, p. 195.

లెనిన్ చివరి దశలో అతని దగ్గర పని చేసిన సెక్రెటరీలలో ఒకరైన యమ్. వొలోదిచేవా, లెనిన్ లేఖను స్టాలిన్ కు అందించినప్పుడు స్టాలిన్ ప్రవర్తన గురించి ఇలా చెప్పింది:

> '...నేను వ్యక్తిగతంగా స్టాలిన్ కు ఆ ఉత్తరం అందించాను. వ్లాడిమిర్ ఇల్లిచ్ చాలా ఆందోళన చెందుతున్నారనీ, సమాధానం కోసం ఎదురు చూస్తున్నారనీ చెప్పి, వెంటనే సమాధానం ఇవ్వమని కోరాను. స్టాలిన్ అలా నిలబడే నా ముందే ఉత్తరమంతా చదివాడు. అతని ముఖం ప్రశాంతంగానే ఉంది. కొంచెం సేపు మౌనంగా ఆలోచిస్తూ ఉండిపోయి ప్రతీ మాటా స్పష్టంగా నొక్కి, ఆగి ఆగి పలుకుతూ ఇలా అన్నాడు: 'లెనిన్ కాదు, అతని అనారోగ్యం మాట్లాడుతోంది. నేను డాక్టర్ను కాను, పాలిటీయన్ ను, నేను స్టాలిన్ ను. పార్టీ సభ్యురాలైన నా భార్య తప్పుగా ప్రవర్తిస్తే, పార్టీ ఆమెను క్రమశిక్షణతో మెలగమని మందలిస్తే, ఆ విషయంలో నేను కలుగజేసుకోవడం సవ్యమని అనుకోను. కృపస్కయా పార్టీ సభ్యురాలు. అయినా వ్లాదిమిర్ ఇల్యిచ్ కోరుతున్నారు కాబట్టి నేను కృపస్కయా పట్ల 'మొరటుగా' ప్రవర్తించినందుకు క్షమార్పణలు చెప్పడానికి సిద్ధపడుతున్నాను.'

- M. Volodicheva, cited by A. Bek, Moskovskie Novosti April 23, 1989.

ఫెలిక్స్ చుయేవ్ అనే రచయితతో సంభాషణలలో యల్. యమ్. కగనోవిచ్, లెనిన్ – స్టాలిన్ ల మధ్య పరస్పర సంబంధాల విషయం గురించి ఇలా చెప్పాడు:

> '...లెనిన్ కాలంలో చాలా అప్రియమైన సంఘటనలు కొన్ని సంభవించాయి. లెనిన్ లేఖ గురించి స్టాలిన్ నాతో ఒకసారి అన్నాడు: 'ఈ పరిస్థితిలో నేనేం చెయ్యగలను? లెనిన్ మీద ఏ బరువూ పడకూడదనీ, అతనికి కాగితం కాని, వార్తాపత్రికలు కాని ఇవ్వకూడదనీ, డాక్టర్ల ఆదేశాలు అమలు జరిగేలా చూడమనీ, పాలిట్ బ్యూరో నాకు ఒక బాధ్యతను అప్పగించింది. నేనేం చెయ్యగలను? పాలిట్ బ్యూరో నిర్ణయాన్ని అతిక్రమించాలా? నేను అది చెయ్యలేకపోయాను. అందుకు నా మీద దాడి చేశారు.' స్టాలిన్ చాలా వ్యధతో, చాలా వ్యధతో, మనో వేదనతో ఇది నాకు వ్యక్తిగతంగా చెప్పాడు....'

- Chuev, F. *Tak govoril Kaganovich, Moscow,* 1992, p. 191. Also in Felix I. Chuev, Kaganovich, Shepilov. Moscow: OLMA-PRESS, 2001, p. 263.

For Maria Il 'ninchn Ul' ianova's letters, published in Izvestiia TsK KPSS No. 12, 1989, pp. 195-199, see

http://chss.montclair.edu/english/furr/research/ulianova.html.

లెనిన్ సహాయకులలో మరొకరు, లిడియా ఫోతియేవా, ఇలా చెప్పింది:

'నాదెజ్డా కాన్ స్టాంటినోవా తను ప్రవర్తించవలసిన విధంగా ఎల్లప్పుడూ ప్రవర్తించేది కాదు. ఈ విషయం గురించి ఆమె వ్లాడిమిర్ ఇల్యిచ్ తో చర్చించి ఉండి ఉండవచ్చు. ప్రతీ విషయాన్ని ఆయనకు చెప్పే అలవాటు ఆమెకు ఉంది. అలా చెప్పకూడని సందర్భాలలో కూడా...ఉదాహరణకు, ఫోనులో స్టాలిన్ మొరటుగా మాట్లాడాడని ఆమె వ్లాడిమిర్ ఇల్యిచ్ కు ఎందుకు చెప్పింది?'

- Cited by A. Bek, Moskovskie Novosti April 23, 1989.

తను కోరినప్పుడు విషం ఇవ్వాలని లెనిన్ స్టాలిన్ ను అడిగాడు:

'శనివారం, మార్చి 17న, సి.ఉల్యానోవా (యన్. కె).(లెనిన్ సోదరి – అను), సోడియం సైనేడ్ సంపాదించి వి. ఐ. ఇల్యిచ్ కు ఇచ్చే బాధ్యతను నేను, అంటే స్టాలిన్ ను, తీసుకోవాలనే కోరికను రహస్యంగా తెలియజేసింది. ఈ సంభాషణలో యన్. కె., ఇతర విషయాలతో పాటు, 'వి. ఐ. ఇల్యిచ్ ఊహాతీతమైన బాధను అనుభవిస్తున్నాడనీ', 'ఇలా జీవించడం ఊహించసాధ్యం కాదనీ' చెప్పింది. 'ఇల్యిచ్ కోరికను నేను కాదనకూడదని' చాలా పట్టుబట్టింది. యన్. కె. ప్రత్యేకంగా పట్టుపట్టడం వలనా, లెనిన్ నా అంగీకారాన్ని కోరినందువలనా (ఈ సంభాషణ జరుగుతున్నప్పుడు యన్. కె. ను వి. ఐ. రెండు మార్లు లోపలికి పిలిచి చాలా ఆవేశంగా స్టాలిన్ తన కోరికను అంగీకరించాలని డిమాండు చేశాడు) ఆయన కోరికను తిరస్కరించడం అసాధ్యమని నేను భావించి ఇలా సమాధానం ఇచ్చాను: 'అవసరమైనప్పుడు నేను ఏ సందేహం లేకుండా ఆయన కోరికను నెరవేరుస్తాను. వి. ఐ. ఇల్యిచ్ నిశ్చింతగా ఉండవచ్చును.' (నా సమాధానం తర్వాత) వి. ఐ. ఇల్యిచ్ కుదుట పడ్డాడు.

కాని లెనిన్ కోరికను నెరవేర్చే శక్తి నాకు లేదనీ, ఎంత మానవతా దృక్పథంతో కూడినదైనా, అవసరమైనా, ఈ పని చెయ్యడానికి తిరస్కరిస్తున్నాననీ నేను చెప్పాలి. ఆ విధంగా నేను సెంట్రల్ కమిటీ పాలిట్ బ్యూరో సభ్యులకు తెలియజేస్తాను – జె. స్టాలిన్'

రిమార్క్: ఈ నోటు ఆర్.సి.పి.(బి) సెంట్రల్ కమిటీ సెక్రటరీ, జె. వి. స్టాలిన్, అఫీషియల్ ఫారం మీద ఉంది. తేదీ మార్చి 21, 1923. నోటు పై భాగంలో చదివిన వారి – జి. జినోవీవ్, వి. మాలటోవ్, యల్. బుఖారిన్, యల్. కామెనేవ్, యల్. ట్రాట్స్కీ, యమ్. టామ్స్కి ల – సంతకాలున్నాయి. టామ్స్కి

తన అభిప్రాయాన్ని చెప్పడం అవసరమని భావించి ఇలా రాశాడు: 'చదివాను. స్టాలిన్ 'అశక్తత (indecision)' సరియైనదేనని నేను అనుకుంటున్నాను. ఈ విషయాన్ని మనం కేవలం పాలిట్ బ్యూరో సభ్యుల మధ్యే చర్చించాలి.' సెక్రటరీలు లేకుండా (అంటే టెక్నికల్ సెక్రటరీలు లేకుండా).

- Dmitrii Volkogonov, stalin, Russian edition, Vol. 2, between pages 384 and 385. ఈ పత్రాల మాతృకల నకళ్ళను నేను http://chss.montclair.edu/english/furr/research/stalinleninpoison23.pdf లో పెట్టాను.

3. పనిలో 'సమానత్వ సంబంధాలు
(Collegiality)

కృశ్చేవ్ తన ప్రసంగంలో అనేక చోట్ల స్టాలిన్ సమిష్టి నాయకత్వాన్ని విస్మరించాడనీ సమానత్వ సంబంధాలు ఉండేవి కావనీ ఆరోపించాడు:

'స్టాలిన్ జీవిత కాలంలో జరిగినది మళ్ళీ ఏ రూపంలోనూ జరిగే అవకాశం లేకుండా చెయ్యడానికి ఈ విషయాన్ని మనం సీరియస్ గా పరిశీలించి విశ్లేషించాలి. నాయకత్వంలోనూ, పనిలోనూ స్టాలిన్ సమానత్వ సంబంధాలను ఏ మాత్రం అంగీకరించేవాడు కాదు. తనను వ్యతిరేకించిన వారిని మాత్రమే కాకుండా అతని చపలచిత్త, నియంతృత్వ స్వభావానికీ, అతని భావాలకూ విరుద్ధంగా కనుపించిన వారిని కూడా అతను క్రూరంగా హింసించేవాడు.'

స్టాలిన్, వ్యక్తులను ఒప్పించి, వివరించి, ఓపికగా సహకరించి పని చేసేవాడు కాదు. తన భావాలను ఇతరుల మీద రుద్దేవాడు. తన అభిప్రాయాన్ని ఇతరులు ప్రశ్నించకుండా అంగీకరించి తీరాలనే వాడు. అతని భావాలను ఎవరేనా వ్యతిరేకించినా, లేదా తన భావాలను, సరియైన తన దృక్కోణాన్ని చెప్పడానికి ప్రయత్నించినా, స్టాలిన్ అతన్ని సమిష్టి నాయకత్వం నుంచి తొలగించేవాడు. తర్వాత నైతికంగానూ, భౌతికంగానూ అంతం చేసేవాడు.' (5-6)

'ఆచరణలో స్టాలిన్ పార్టీ నిబంధనలను నిర్లక్ష్యం చేసేవాడు. సమిష్టి పార్టీ నాయకత్వం అనే లెనినిస్టు సూత్రాన్ని తుంగలో తొక్కాడు.'

మార్షల్ ఝుకోవ్:

'స్టాలిన్ మరణం తర్వాత అతను ఏకపక్షంగా సైనిక, వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకునేవాడు అంటూ ఒక కట్టుకథ ప్రచారంలోకి వచ్చింది. ఇది ఏ మాత్రం

నిజం కాదు. నువ్వు చెప్పదలుచుకున్న విషయం గురించి పూర్తి పరిజ్ఞానంతో సుప్రీం కమాండరుకు (స్టాలిన్ కు – అను) రిపోర్టు చేస్తే అతను ఆ విషయాలను పరిగణలోకి తీసుకునేవాడని నేను ఇంతకు ముందే పైన చెప్పాను. తన ముందటి అభిప్రాయాలనూ, తీసుకున్న నిర్ణయాలనూ మార్చిన సందర్భాలు నాకు తెలుసు.'

- Zhukov, G.K. Vospominaniia i razmyshleniia. V. 2 tt. Moscow: OLMA-PRESS, 2002, p. 163. Also at http://militera.lib.ru/memo/russian/zhukov1/17.html.

'జె.వి. స్టాలిన్ ముందు ఎవరైనా తీవ్రమైన సమస్యలను చర్చించవచ్చుననీ, వాదించవచ్చుననీ, ధృఢంగా తన అభిప్రాయాన్ని సమర్థించుకోవచ్చుననీ యుద్ధ కాలంలో నాకు నమ్మకం కుదిరింది. దీనికి విరుద్ధంగా ఎవరేనా చెబుతుంటే (ఉదాహరణకు కృశ్చేవ్ – జి.యఫ్), వారు చెప్పేది నిజం కాదని నేను సూటిగా చెప్పగలను.'

- Ibid.p. 229. Also at http:// militera.lib.ru/memo/russian/zhukov1/09.html.

మరొక చోట:

'అతను సాధారణంగా ఒక క్రమ పద్ధతిలో సమర్థవంతంగా పనిచేసేవాడు. ఏ మాత్రం భయపడకుండా ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాన్ని వెల్లడించవచ్చు. సుప్రీం కమాండరు అందరి పట్లా ఒకే విధంగా – ఖచ్చితంగా, అధికారికంగా (officially) – వ్యవహరించేవాడు. మాట్లాడుతున్న విషయం గురించి అవగాహనతో నువ్వు అతనికి నివేదిస్తుంటే శ్రద్ధగా ఎలా వినాలో అతనికి తెలుసు. అతను స్వయంగా క్లుప్తంగా మాట్లాడేవాడు, వాగుడుకాయలను ఇష్టపడేవాడు కాదు.'

- Ibid.p. 338. Also at http:// militera.lib.ru/memo/russian/zhukov1/11.html

అనస్తాస్ మికోయాన్:

'మాలో ప్రతీ ఒక్కరికీ తన అభిప్రాయాన్ని కాని, ప్రతిపాదనను కాని, వెల్లడించడానికీ, సమర్థించుకోవడానికీ, పూర్తి అవకాశం ఉండేదని నేను చెప్పి తీరాలి. మేము అనేక క్లిష్ట సమస్యలను, భిన్నాభిప్రాయాలను నిర్మొహమాటంగా చర్చించేవాళ్ళం. (నా మటుకు నేను పూర్తి బాధ్యతో

ఈ విషయం గురించి చెప్పగలను). మేము చెప్పేది తనకు అంగీకారం కాకపోయినా స్టాలిన్ ఓపిగ్గా వినేవాడు.

జనరల్స్ ప్రతిపాదనలను అతను శ్రద్ధగా వినేవాడు. ఎదుటివారు చెప్పేదాన్ని, సలహాలను స్టాలిన్ చాలా జాగ్రత్తగా వినేవాడు. భిన్నాభిప్రాయాలను చాలా ఆసక్తితో వినేవాడు. తెలివిగా వారి దగ్గరనుంచి వాస్తవాన్ని రాబట్టేవాడు. సమిష్టి చర్చల ఫలితంగా పరిస్థితికి తగిన అంతిమ నిర్ణయాలను ఈ విధంగా తీసుకోవడం జరిగేది. అంతే కాదు, మేము చూపించిన రుజువులను వాస్తవమని గ్రహించి స్టాలిన్ అనేక విషయాలలో తన ముందటి అభిప్రాయాన్ని మార్చుకున్నాడు.'

- Mikoian N. Tak bylo. Moscow. Vagrius, 1999. Chapter 37, p. 464

'... సహచరులతో కలిసి పని చేసే వాతావరణం స్టాలిన్ పాత్రను తగ్గించేది కాదు. లాంఛనప్రాయంగా స్టాలిన్ సంతకం చేసిన మా ప్రతిపాదనలు స్టాలిన్ చేసినవి కావనీ, మరో కామ్రేడ్ వి అనీ, వెల్లడించకుండా, దాదాపు ఎప్పుడూ స్టాలిన్ కే ఆపాదించేవాళ్ళం. అతను ప్రతిపాదనల మీద సంతకం చేసేవాడు, ఒక్కొక్కప్పుడు సవరణలు చేసేవాడు. ఒక్కొక్కప్పుడు ఏ మార్పులూ చేసేవాడు కాదు. మేమంటే విశ్వాసం ఉంది కాబట్టి ఒక్కొక్కప్పుడు చదవకుండా కూడా సంతకం పెట్టేవాడు.'

- Mikoian, Tak bylo, Chapter 41.

వ్యవసాయ రంగంలో చాలాకాలం ఉన్నతాధికారిగా పని చేసిన బెనిడిక్టోవ్:

'...ఇప్పుడు విస్తారంగా ప్రచారంలో ఉన్న అభిప్రాయానికి విరుద్ధంగా ఆ సంవత్సరాలలో, నాయకత్వ స్థానంలో ఉన్న పార్టీ, ప్రభుత్వ, సైనిక అధికారుల బదిలీల సమస్యలతో సహా, అన్ని విషయాలూ పాలిట్ బ్యూరోలో సమిష్టిగా నిర్ణయించబడేవి. పాలిట్ బ్యూరో సమావేశాలలో వాదనలూ, చర్చలూ చెలరేగేవి. ఒక్కొక్కప్పుడు సహజంగానే పార్టీ డైరెక్టివ్స్ పరిమితుల లోపల భిన్నాభిప్రాయలను వెల్లడించడం జరిగేది. ఏ సంఘర్షణా లేకుండా మౌనంగా ఏకాభిప్రాయం వెల్లడయ్యేది కాదు. స్టాలిన్, అతని అనుచరులూ అటువంటిది ఇష్టడేవారు కాదు. నేను ఈ విషయాలను సాధికారంగా చెప్పగలను. ఎందుకంటే నేను అనేక మార్లు పాలిట్ బ్యూరో సమావేశాలు జరుగుతున్నప్పుడు ఉన్నాను. అవును, సాధారణంగా స్టాలిన్ అభిప్రాయాన్ని చివరన అంగీకరించేవారు. కాని స్టాలిన్ అందరికంటే వస్తుగతంగా ఆలోచించేవాడు

కనుకా, సమగ్రంగా సమస్యల గురించి ఆలోచించే వాడు కనుకా, అందరికంటే సుదూరంగా, లోతుగా చూడగలిగేవాడు కనుకా, ఇది జరిగేది..'

- I.A. Benedikov, "O Staline I Khruscheve", 'Molodaia Gvardiia No. 4, 1989. At http://Stalinism.newmail.ru/benedikt.html

మార్షల్ స్టెమెంకో:

"యుద్ధ కాలంలో స్టాలిన్‌తో సన్నిహితంగా పని చేసిన ఆర్మీ జనరల్ యస్. యం. స్టెమెంకో ఈ విధంగా రాశాడు: 'ముఖ్యమైన సైనిక సమస్యల గురించి స్టాలిన్ ఏకపక్షంగా నిర్ణయాలను తీసుకునేవాడు కాదనీ, అలా తీసుకోవడానికి ఇష్టపడేవాడు కాడనీ నేను చెప్పి తీరాలి. ఈ క్లిష్టమైన రంగంలో సమిష్టిగా పని చెయ్యాల్సిన అవసరాన్ని అతను బాగా అర్థం చేసుకున్నాడు. ఏ సైనిక సమస్యకు సంబంధించి అయినా ఆయా సమస్యలకు సంబంధించిన నిపుణులను సంప్రదించేవాడు, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే వాడు, వారిని గౌరవించేవాడు. టెహ్రాన్ సమావేశం తర్వాత 1943 డిసెంబరులో భవిష్యత్తులో సైనిక చర్యలగురించి మేం పధకాలు తయారు చెయ్యవలసి వచ్చింది. యుద్ధరంగంలో యుద్ధం జరుగుతున్న తీరు గురించీ, భవిష్యత్తులో తీసుకోదలచిన చర్యల గురించీ, ఎ. యం. వాసిలేవస్కీ, ఎ. ఐ. ఆంటోనేవ్ లు, ఎయుసిపి (బి) కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో, సుప్రీం డిఫెన్స్ కమిటీ, జనరల్ స్టాఫ్ ల సంయుక్త సమావేశానికి ఒక నివేదికను సమర్పించారు. యుద్ధ ఆర్థిక వ్యవస్థ గురించి యన్. ఎ. వోజ్నె జెన్స్కీ తన నివేదికను సమర్పించాడు. స్టాలిన్ అంతర్జాతీయ స్వభావం గల సమస్యల విశ్లేషణ చేశాడు."

- S.M. Shtemenko, The General Staff during the War Years. Book 2. Moscow, 1981, p. 275. Cited from B. Solov'ev and V. Sukhdeev, Polkovodets stalin. M 2003, at http://militera.lib.ru/research/suhodeev_vv/04.html.

డిమిత్రి షెపిలోవ్:

'స్టాలిన్ ఏదో కారణం వలన సంతోషంగా కనుపించాడు. అతను జోకులు వేశాడు, నవ్వాడు, చాలా ప్రజాస్వామికంగా ఉన్నాడు.

♦ షెపిలోవ్ ప్రావ్దా పత్రికకు సంపాదకత్వం వహించడం చాలా కష్టమని ఇప్పుడే

నాకు చెప్పాడు. నిజమే, ఇది కష్టమే. మనం ఇద్దరు ఎడిటర్లను నియమించాలా అని అనుకున్నాను?

అందరూ గోలగా తమ అనంగీకారాన్ని వెల్లడించడం ప్రారంభించారు:

- వద్దు, ద్వంద్వ నాయకత్వం ఉంటుంది....ఒక క్రమ శిక్షణ ఉండదు. ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు.
- ప్రజలు నాకు మద్దతివ్వడం లేదు. ప్రజలు ఎక్కడకు నడిస్తే, నేను అక్కడికే నడుస్తా."
- Neprimknuvshii,M.2001,pp.236-7. Also at http://www.pseudology.org/ShepilovDT/11.htm

స్టాలిన్ లో ఉన్న ఈ గుణాన్ని కృశ్చేవ్ కూడా అంగీకరించాడు:

'నేను నా అభిప్రాయానికి కట్టుబడి ఉన్నాను. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఒకటి జరిగింది (అది స్టాలిన్ స్వాభావిక లక్షణం (characeristic) కూడా): ఈ మనిషి కోపంలో ఎంత హాని అయినా చెయ్యగలడు. కాని నువ్వు చెప్పేది సరియైనది అని రుజువు చెయ్యగలిగితే, వాస్తవాలు చూపిస్తే, నువ్వు ఒక ఉపయోగకరమైన చర్యను సమర్థిస్తున్నావని అతను చిట్టచివరకు అర్థం చేసుకునే వాడు, నీకు మద్దతిచ్చేవాడు.....అవును, అతనితో ధృఢంగా విభేదించిన సందర్భాలున్నాయి. నువ్వు చెప్పేది సరియైనదని అతనికి నమ్మకం కుదిరినట్లయితే, తన అభిప్రాయాన్ని అతను వదలుకుని తనను వ్యతిరేకించిన వారి అభిప్రాయాన్ని స్వీకరించేవాడు. ఇది ఒక మంచి గుణమే.

వెంటనే కృశ్చేవ్ ఈ విధంగా చెప్పాడు:

'కాని దురదృష్టవశాత్తూ ఇటువంటిది వేళ్ళ మీద లెక్క పెట్టగలిగినన్ని సార్లు జరిగింది.'

(తను ఇంతకు ముందే ఇది స్టాలిన్ 'స్వాభావిక గుణమని' చెప్పినదాన్ని కృశ్చేవ్ అప్పుడే మరిచిపోయాడు.)

- Khruschev, N. S. Vrenia, Liudi, Vlast'. Book 2, Part 3. Moscow: Moscovskie novosti, 1999, Chapter 3, pp. 43-4 (Russian edition). Also at http://hronos.km.ru/libris/lib_h/hrush34.html

నిజానికి కృశ్చేవే సమిష్టి నాయకత్వాన్ని అంగీకరించలేదు. 1964లో అతన్ని పదవినుంచి తొలగించడానికి ఇది ఒక ప్రధాన కారణం.

(సుస్లోవ్ ప్రసంగం నుండి) "పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రటరీ, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ఛెయిర్మన్ పదవులను తన చేతుల్లోకి తీసుకున్న కామ్రేడ్ కృశ్చేవ్

తన హక్కులనూ బాధ్యతలనూ ఎల్లప్పుడూ సవ్యంగా ఉపయోగించలేదు. సమిష్టి నాయకత్వం అనే లెనినిస్టు సూత్రాన్ని ఉపేక్షించి, పార్టీ, ప్రభుత్వాలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన విషయాలను ఏకపక్షంగా నిర్ణయించడం ప్రారంభించాడు. పార్టీ, ప్రభుత్వ నాయకుల సమిష్టి అభిప్రాయాలను నిర్లక్ష్యం చెయ్యడం ప్రారంభించాడు. తన కామ్రేడ్స్ అభిప్రాయాలను, సలహాలను పట్టించుకోవడం మానేశాడు. ఇటీవల తన స్వీయమానసిక (subjective) అభిప్రాయాలను – తరచు పూర్తిగా తప్పుడు అభిప్రాయాలను – అంగీకరించాలని మొరటుగా పట్టుబడుతూ చాలా ముఖ్యమైన విషయాలను కూడా ప్రధానంగా వ్యక్తిగత పద్ధతిలో నిర్ణయించాడు. తను ఏ తప్పులూ చెయ్యని వాడినని అతను అనుకుంటున్నాడు. సత్యం పట్ల తనకే గుత్తాధికారం ఉన్నట్లు భావిస్తున్నాడు. తమ అభిప్రాయాలను వెల్లడించిన, కామ్రేడ్ కృశ్చేవ్ కు సంతోషం కలిగించని విషయాలు మాట్లాడిన కామ్రేడ్స్ కు, అతను కించపరిచే, అవమానకరమైన పేర్లు పెట్టేవాడు. ఈ పేర్లు వారి వ్యక్తిగత గౌరవాన్ని దిగజార్చేవిగా ఉండేవి. ..... కామ్రేడ్ కృశ్చేవ్ తప్పుడు ప్రవర్తన కారణంగా కేంద్ర కమిటీ ప్రిసైడియం క్రమంగా సమిష్టిగా సృజనాత్మక చర్చలు చేసే, నిర్ణయాలు తీసుకునే సంస్థగా లేకుండా పోయింది. నిజానికి సమిష్టి నాయకత్వం అసాధ్యమైంది.

కృశ్చేవ్ సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్రిసైడియం ను నిర్లక్ష్యం చేసి తనను ఉన్నతంగా చిత్రించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని అంతకంతకు స్పష్టమవుతోంది. కామ్రేడ్ కృశ్చేవ్ తన స్వంత వ్యక్తి పూజను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నాడని ఈ తప్పుడు చర్యలను బట్టి మనం భావించవచ్చు. ..'

- "Kak snimali N. S. Khrushcheva". Istoricheskii Arkhiv No. 1, 1993, pp.7-10

పార్టీ ఫస్ట్ సెక్రటరీ పదవి నుండీ, ఆ తర్వాత సెక్రటరీ పదవినుండీ రాజీనామా చెయ్యడానికి స్టాలిన్ చేసిన నాలుగు ప్రయత్నాలు

ఆగస్టు 19, 1924

ఆర్.సి.పి. కేంద్ర కమిటీ ప్లీనం కు –

లెనిన్ పదవీ విరమణ, మరణాల తర్వాత కామ్రేడ్స్ జినోవీవ్, కామెనేవ్ లతో పాలిట్ బ్యూరోలో ఒకటిన్నర సంవత్సరాలు కలిసి పని చేశాను. ఒక

చిన్న సమిష్టి సంస్థలో ఈ కామ్రేడ్లతో నిజాయితీగా, నిష్కపటంగా పని చేయడం అసాధ్యమని ఈ ఒకటిన్నర సంవత్సరాల పని నాకు స్పష్టం చేసింది. ఈ కారణంగా కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో నుంచి నా రాజీనామాను అంగీకరించవలసినదిగా కోరుతున్నాను.

నేను రెండు నెలల మెడికల్ లీవు కోరుతున్నాను.

ఈ రెండునెలల తర్వాత నన్ను తురుఖాన్ స్క్ ప్రాంతానికో, లేదా లాకుట్ స్క్ ఒబ్లాస్ట్ కో, లేదా విదేశాలలో ఎక్కడికైనా, నలుగురు దృష్టి పడని ఏ రకమైన పని చెయ్యడానికైనా, పంపించమని కోరుతున్నాను.

నేను లేనప్పుడు, నా వైపు నుంచి వివరణలు లేకుండా ఈ సమస్యలన్నింటి గురించి నిర్ణయం తీసుకోవలసిందని ప్లీనం ను (కేంద్ర కమిటీ ప్లీనం – GF) కోరుతున్నాను. ఎందుకంటే ఈ లేఖ మొదటి పేరాగ్రాఫ్ లో ఇచ్చిన వ్యాఖ్యల కంటే వివరణలు ఇవ్వడం మన పనికి హానికరమని నేను భావిస్తున్నాను.

కేంద్ర కమిటీ సభ్యులకు ఈ లేఖ కాపీలు పంచమని నేను కామ్రేడ్ క్యుబిషేవ్‌నుఅర్థిస్తున్నాను.

కమ్యూనిస్టు శుభాకాంక్షలతో, జె. స్టాలిన్.

19. VIII. 24

– Rodina.1994, No. 7, C. 72-73.

డిసెంబరు 27, 1926

కేంద్ర కమిటీ ప్లీనంకు (కామ్రేడ్ రైకోవ్ కు). కేంద్ర కమిటీ జెన్ సెక్ (జనరల్ సెక్రటరీ) పదవి నుంచి నన్ను విడుదల చెయ్యమని నేను కోరుతున్నాను. నేను ఈ పదవిలో ఇంకే మాత్రం పని చెయ్యలేననీ, ఈ పదవిలో కొనసాగే శక్తి నాకు ఇంకే మాత్రం లేదనీ తెలియజేస్తున్నాను. జె. స్టాలిన్.

27. XII. 26

– Rodina. 1994. No. 7, C. 72-73.

డిసెంబరు 19, 1927

కేంద్ర కమిటీ ప్లీనం చర్చల రికార్డు నుంచి ఒక భాగం.

స్టాలిన్: కామ్రేడ్స్! నేను మూడు సంవత్సరాలుగా కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ బాధ్యతలనుంచి నన్ను విడుదల చెయ్యమని అడుగుతున్నాను. ప్రతీ సారీ ప్లీనం నా అభ్యర్థనను తిరస్కరించింది. ఇటీవలి వరకూ పార్టీకి నా అవసరం ఉన్న పరిస్థితులున్నాయని నేను అంగీకరిస్తాను. కామ్రేడ్ లెనిన్ లేఖ గురించి అందరికీ తెలుసు. లెనిన్ ఆ లేఖ వ్రాసినా, కొంచెం కఠినంగా వ్యవహరించే వ్యక్తిగా , ప్రతిపక్షం నుంచి ఎదురవుతున్న ప్రమాదాలకు ఒక రకమైన విరుగుడుగా, నేను జనరల్ సెక్రటరీ పదవిలో కొనసాగవలసిన అవసరం ఉందని అంగీకరిస్తాను. కాని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఇప్పుడు ప్రతిపక్షం చిత్తు చెయ్యబడింది కనుక ఆ పరిస్థితులు అదృశ్యమయ్యాయి. గతంలో ఎన్నడూ ప్రతిపక్షం ఇటువంటి ఓటమి నెరుగదు. ప్రతిపక్షం చిత్తు చెయ్యబడడమే కాదు, పార్టీనుంచి తొలగించబడింది కూడా. జనరల్ సెక్రటరీ బాధ్యతలనుంచి విడుదల చెయ్యమని నేను చేసిన అభ్యర్థనను నిరాకరించిన ప్లీనంకు ఇప్పుడు నిరాకరించడానికి సరియైన కారణాలు ఏమీ లేవు. కామ్రేడ్ లెనిన్ ఆదేశం కూడా ఉంది. ఈ ఆదేశాన్ని మనం పరిగణలోకి తీసుకోవాలి, నా ఉద్దేశంలో ఈ ఆదేశాన్ని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉంది. ఇటీవలివరకూ పరిస్థితుల ఒత్తిడి వలన పార్టీ ఈ ఆదేశాన్ని ఆచరించలేకపోయిందని నేను అంగీకరిస్తాను. అందరికీ పార్టీ లోని ఈ ఆంతరంగిక పరిస్థితుల గురించి తెలుసు. కాని ఈ పరిస్థితులు ఇప్పుడు అదృశ్యమయ్యాయని నేను మళ్ళీ చెబుతున్నాను. నాయకత్వానికి కామ్రేడ్ లెనిన్ ఇచ్చిన ఆదేశాన్ని అమలు చెయ్యాల్సిన సమయం వచ్చింది. ఆ కారణంగా కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ పదవినుంచి నన్ను విడుదల చెయ్యమని ప్లీనంను ప్రార్థిస్తున్నాను. కామ్రేడ్స్, ఈ పని చెయ్యడం వలన పార్టీకి లాభం మాత్రమే కలుగుతుందని నేను మీకు హామీ ఇస్తున్నాను.

దోగ్దనోవ్: చర్చలేవీ లేకుండా ఓటు చెయ్యండి.

వొరోషిలోవ్: ఇప్పుడు మనం విన్న ప్రతిపాదనను తిరస్కరించాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

రైకోవ్: చర్చ లేకుండా మనం ఓటు చేద్దాం.....జనరల్ సెక్రటరీ పదవినుంచి

తనను విడుదల చెయ్యమన్న స్టాలిన్ ప్రతిపాదన మీద ఇప్పుడు ఓటు తీసుకుందాం. ఎవరు ఈ ప్రతిపాదనను సమర్థిస్తున్నారు? ఎవరు వ్యతిరేకిస్తున్నారు? ఎవరు ఎటూ ఓటు చెయ్యడం లేదు?

కామ్రేడ్ స్టాలిన్ ప్రతిపాదన తిరస్కరించబడింది. ఒక్కరు మాత్రం ఓటు చెయ్యలేదు.

స్టాలిన్: అయితే నేను మరో ప్రతిపాదన చేస్తాను. జనరల్ సెక్రటరీ పదవిని రద్దు చెయ్యాల్సిన అవసరాన్ని కేంద్ర కమిటీ బహుశా పరిశీలించాలి. మన పార్టీ చరిత్రలో అటువంటి పదవిలేని సమయాలున్నాయి.

వొరోషిలోవ్: అప్పుడు మనతో లెనిన్ ఉన్నారు.

స్టాలిన్: 10వ కాంగ్రెసుకు ముందు మనకు జెన్ సెక్ పదవి లేదు.

ఒక గొంతు: 11వ కాంగ్రెస్ వరకూ.

స్టాలిన్: అవును, 11వ కాంగ్రెస్ వరకూ ఈ పదవి లేనట్లే ఉంది. లెనిన్ పని చెయ్యలేని పరిస్తితి ఏర్పడడానికి ముందు అలా ఉంది. జెన్ సెక్ పదవిని ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని లెనిన్ నిర్ణయించినట్లయితే 10వ కాంగ్రెసుకు ముందున్న ప్రత్యేక పరిస్థితుల వలన ఆయన అలా చేసి ఉంటాడని నేను అనుకుంటున్నాను. అప్పుడు పార్టీలో ఇంచుమించు బలమైన, సుసంఘటితమైన ప్రతిపక్షం ఉంది. కాని ఇప్పుడు పార్టీలో అటువంటి పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రతిపక్షం పూర్తిగా చిత్తు చెయ్యబడింది. అందువలన మనం ఈ పదవిని రద్దు చెయ్యవచ్చు. ఈ పదవిలో ఉన్న జన్ సెక్ కు ఏవో రకమైన ప్రత్యేక హక్కులుంటాయనే భావన కొందరిలో ఉంది. జన్ సెక్ కు సెక్రటేరియట్ లోని ఇతర సభ్యులకు లేని ఏ ప్రత్యేక హక్కులు ఉండకూడదని నేను నా అనుభవాన్ని బట్టి చెప్పి తీరాలి. కామ్రేడ్స్ ఈ విషయాన్ని ధృవపరుస్తారు.

ఒక గొంతు: బాధ్యతలు?

స్టాలిన్: ఇతర సెక్రటేరియట్ సభ్యులకున్న బాధ్యతలు కాకుండా అదనంగా ఏమీ ఉండవు. నేను ఈ విధంగా అనుకుంటున్నాను: కేంద్ర కమిటీ యొక్క అత్యున్నత సంస్థ అయిన పాలిట్ బ్యూరో ఉంటుంది, ఐదుగురు సభ్యులతో కూడిన కార్యనిర్వాహక సంస్థ అయిన సెక్రటేరియట్ ఉంటుంది. సెక్రటేరియట్ లోని ఈ ఐదుగురు సభ్యులూ సమానులు. ఆచరణలో పని ఇలాగే జరిగింది. జనరల్ సెక్రటరీకి ప్రత్యేక హక్కులు కాని బాధ్యతలు కాని లేవు. దీని ఫలితం ఏమిటంటే ప్రత్యేక హక్కులతో ఉండే జన్ సెక్ పదవి అన్నది మనలో

ఆచరణలో ఎన్నడూ లేదు. కేంద్ర కమిటీ సెక్రటేరియట్ అని పిలువబడే సమాన హక్కులతో ఉండే సభ్యులతో కూడిన ఒక నిర్వాహక సంస్థ (collegium) మాత్రమే ఉంది. మృతప్రాయమైన ఈ పదవిని ఇంకా ఎందుకు ఉంచాలో నాకు తెలియదు. జన్ సెక్ అని పిలువబడే ఈ పదవి కొన్ని చోట్ల కొన్ని వక్రీకరణలకు దారి తీసిందన్న విషయాన్ని కూడా నేను ప్రస్తావించడం లేదు. అన్ని ఒబ్లాస్టులలోనూ తమను తాము సెక్రటరీలు అని పిలుచుకునే కామ్రేడ్స్ మధ్య ఈ పదవి కోసం ఒక పెనుగులాట జరుగుతోంది – ఉదాహరణకు జాతీయ కేంద్ర కమిటీలు. ఈ కమిటీలలో చాలామంది జన్ సెక్కులు తయారయ్యారు, వారితో పాటు ఆ ప్రాంతాలలో ప్రత్యేక హక్కులు కూడా ఉన్నాయి. దీని అవసరం ఏమిటి?

షిమ్ డిట్: ఈ ప్రాంతాలలో మనం వారిని తొలగించగలం.

స్టాలిన్: జన్ సెక్ పదవిని రద్దు చేస్తే పార్టీకి లాభం చేకూరుతుందని నేను అనుకుంటున్నాను. అలా రద్దు చేస్తే నేను ఆ పదవినుంచి విముక్తుడనయ్యే అవకాశం లభిస్తుంది. ఇది చెయ్యడం చాలా తేలిక. ఎందుకంటే పార్టీ నిబంధనావళిలో జన్ సెక్ పదవి లేదు.

రైకోవ్: ఈ పదవినుంచి తప్పుకునే అవకాశం కామ్రేడ్ స్టాలిన్ కు ఇవ్వకూడదని నేను ప్రతిపాదిస్తున్నాను. ఒబ్లాస్టులలోనూ, స్థానిక సంస్థలలోనూ ఉన్న జన్ సెక్ లకు సంబంధించి, కేంద్ర కమిటీలోని పరిస్థితిని మార్చకుండా అక్కడ మార్చాలి. వ్లాడిమిర్ ఇల్లిచ్ ప్రతిపాదన మీద జనరల్ సెక్రటరీ పదవి సృష్టించబడింది. వ్లాడిమిర్ ఇల్లిచ్ జీవించి ఉన్నప్పుడూ తర్వాతా కూడా రాజకీయంగా ఈ పదవి అవసరం అని పూర్తిగా రుజువైంది. ఈ సంస్థను సృష్టించడంలోనూ, జన్ సెక్ పదవికి స్టాలిన్ ను నియమించడంలోనూ, మొత్తం ప్రతిపక్షం కూడా పాల్గొంది. ఇప్పుడు పార్టీనుంచి మనం తొలగించిన వారందరూ పాల్గొన్నారు. పార్టీలో ఉన్న ప్రతీ ఒక్కరికీ ఈ విషయంలో ఏ మాత్రం సందేహం లేదు (జెన్ సెక్ పదవి అవసరమా? జనరల్ సెక్రటరీగా ఎవరుండాలి అనే విషయంలో). తద్వారా, నా అభిప్రాయంలో, "వీలునామా" (ఈ విషయం గురించి నిర్ణయం తీసుకోవడం జరిగింది) విషయం గురించి మనం నిర్ణయించడం జరిగింది. మొత్తం పార్టీకి ఇది తెలుసు. 15వ కాంగ్రెస్ తర్వాత ఏం మారింది? జన్ సెక్ పదవిని ఇప్పుడు రద్దు చెయ్యాల్సిన అవసరం ఏమిటి?

స్టాలిన్: ప్రతిపక్షం చిత్తయింది.

(సుదీర్ఘమైన చర్చ జరిగిన తర్వాత).

గొంతులు: నిజం, ఓటు చెయ్యండి.

రైకోవ్: ఓటు చెయ్యాలని ప్రతిపాదన వచ్చింది.

గొంతులు: అవును, అవును.

రైకోవ్: మనం ఓటు వేస్తున్నాం. జనరల్ సెక్రటరీ పదవిని రద్దు చెయ్యాలనే కామ్రేడ్ స్టాలిన్ ప్రతిపాదనకు ఎవరు ఓటు చేస్తున్నారు? ఎవరు ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు? ఎవరు ఓటును వినియోగించడం లేదు?

స్టాలిన్: కామ్రేడ్స్, జనరల్ సెక్రటరీ బాధ్యతనుంచి నన్ను విడుదల చెయ్యడం గురించి మొదట జరిగిన ఓటింగులో నేను ఓటు వెయ్యలేదు. ఓటు వెయ్యడం మరిచిపోయాను. నేను 'వ్యతిరేకంగా'ఓటు చేసినట్లు లెక్కించమని కోరుతున్నాను.

ఒక గొంతు: దాని ప్రాముఖ్యత ఏమీ లేదు.

- Quoted from G. Cherniavskii. "Prizhok iz partiinykh dzhunglei". askad (Baltimore, MD) at http://kackad.com/kackad/?p=855

అక్టోబరు 16, 1952

అకాకీ గెలాడ్జే జ్ఞాపకాలులో ఇలా ఉంది:

'.....19వ పార్టీ కాంగ్రెస్ తర్వాత సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్లీనం మొదటి సమావేశంలో (నేను కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై ఈ ప్లీనం పనిలో పాల్గొన్నాను) స్టాలిన్, సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ పదవి నుంచి కాని, యు.యస్.యస్.ఆర్. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సు ఛెయిర్మన్ పదవి నుంచి కాని, తనను విడుదల చెయ్యమని ప్రతిపాదించాడు. స్టాలిన్, తన వయసు, పనిభారం గురించి ప్రస్తావించి, కేడర్లు తయారయ్యారనీ, తన స్థానంలో పని చెయ్యడానికి వ్యక్తులున్నారనీ, ఉదాహరణకు యన్. ఐ.బుల్గానిన్ ను కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సు ఛెయిర్మన్ గా నియమించవచ్చుననీ అన్నాడు. కాని కేంద్ర కమిటీ సభ్యులు అతని అభ్యర్థనను అంగీకరించలేదు. కామ్రేడ్ స్టాలిన్ రెండు పదవులలోనూ కొనసాగాలని అందరూ పట్టుబట్టారు.

- A. I. Mgeladze, Stalin. Kakim ia ego znal. Strannitsy nedavnogo proshlogo.

2001, p. 118. Also see Chapter 9, where Stalin's speech to this Plenum recalled by L. N. Efremov is discussed.

4. తనను వ్యతిరేకించిన నాయకులను స్టాలిన్ 'నైతికంగానూ భౌతికంగానూ నిర్మూలించే వాడు'

కృశ్చేవ్:

"స్టాలిన్ వ్యక్తులను ఒప్పించి, వివరించి, ఓపిగ్గా సహకరించి పనిచేసే వాడు కాదు. తన భావాలను రుద్ది తన అభిప్రాయాన్ని మారుమాట్లాడకుండా అంగీకరించాలని డిమాండు చేసేవాడు. అతని అభిప్రాయాన్ని వ్యతిరేకించినా, లేదా తన అభిప్రాయం సరియైనదని రుజువు చెయ్యడానికి ఎవరైనా ప్రయత్నించినా, స్టాలిన్ అతన్ని సమిష్టి నాయకత్వం నుంచి తొలగించేవాడు. తర్వాత నైతికంగానూ భౌతికంగానూ నిర్మూలించేవాడు."

5. భారీస్థాయి అణచివేతల గురించి ...

కృశ్చేవ్:

"సరిగ్గా ఈ కాలంలోనే (1935-1937-1938,) ప్రభుత్వ యంత్రాంగం ద్వారా భారీ ఎత్తున అణచివేత ప్రారంభమైంది. మొదట లెనినిజం శతృవులకు వ్యతిరేకంగా - పార్టీ ఎన్నడో రాజకీయంగా ఓడించిన ట్రాట్స్కీయిట్లు, జినోవివైట్లు, బుఖారినైట్లకు వ్యతిరేకంగా - ప్రారంభమైంది. తర్వాత అనేక మంది నిబద్ధులైన కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా కూడా ప్రారంభమైంది....."

కృశ్చేవ్ అందరికంటే ఎక్కువమందిని హత్య చేశాడు:

1939-45 కాలంలో మాస్కో సోవియట్ అధ్యక్షుడిగా ఉన్న వి. పి. ప్రోనిన్ తో ఇంటర్వ్యూ, Voenno-Istoricheskii Zhurnal No.10, 1991, పత్రిక నుండి.....

"ప్రశ్న: మరి కృశ్చేవ్? అతని గురించి మీ జ్ఞాపకాలేమిటి?

జవాబు: '...అణచివేతలలో అతను చురుగ్గా పాల్గొన్నాడు. అతని తల మీద ఒక కత్తి వేలాడుతుండేది. 1920లో కృశ్చేవ్ ట్రాట్స్కీయిస్టులకు ఓటు చేశాడు. అందుకని పర్యవసానాల గురించి అతను భయపడ్డాడు. ఆ కారణంగా మరింత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ, అజాగ్రత్త, రాజకీయంగా అప్రమత్తత, రాజకీయ అంధత్వాలకు వ్యతిరేకంగా "పోరాడాడు". కృశ్చేవ్ పెద్ద సంఖ్యలో పార్టీ, సోవియట్ కార్యకర్తల అణచివేతను ఆమోదించాడు. నగరంలో అతని క్రింద

పని చేస్తున్న 23 రైకోమ్స్ సెక్రటరీలూ అరెస్టయ్యారు. (మాస్కో) రాష్ట్రంలోని (ఒబ్లాస్ట్) రైకోమ్స్ లో దాదాపు అందరూ సెక్రటరీలూ అరెస్టయ్యారు. పార్టీ మాస్కో కమిటీ, మాస్కో సిటీ కమిటీల సెక్రటరీలందరూ – కేట్సెనెలెన్ బోగెన్, మార్గోలిన్, కోగన్, కోరిత్నియ్ లు – అణచివేతకు గురయ్యారు. కృశ్చేవ్ అసిస్టెంటుతో సహా అన్ని సెక్షన్ల మేనేజర్లూ కూడా అణచి వెయ్యబడ్డారు. కృశ్చేవ్ యుక్రెయిన్ కు వెళ్ళిన తర్వాత కూడా, పార్టీ మాస్కో నగర కమిటీ రెండోశ్రేణి నాయకత్వాన్ని అణచి వెయ్యాలని 1938లో పాలిట్ బ్యూరో సమావేశంలో పట్టుబట్టాడు. అప్పుడు పార్టీలో యువ కార్యకర్తలుగా ఉన్న మేం ఆశ్చర్యపోయాం. తన చుట్టూ ఉన్న వారంతా ప్రజా శతృవులే అయినప్పుడు కృశ్చేవ్ 'అప్రమత్తత' గురించి మాకు ఎలా బోధించగలడు? మాస్కో సిటీ కమిటీలో క్షేమంగా ఉన్న వ్యక్తి అతను ఒక్కడే.

ప్ర. మాస్కోలో ఈ స్థాయిలో అణచివేతలకు వ్యక్తిగతంగా కృశ్చేవ్ బాధ్యుడనవచ్చా?

జ: చాలామటుకు. 1938 ఆకురాలు కాలంలో (మాస్కో) సిటీ కమిటీ నాయకుడిగా షెర్బకోవ్ వచ్చిన తర్వాత ,మాస్కో సోవియట్, మాస్కో (పార్టీ) కమిటీ, మాస్కో నగర (పార్టీ) కమిటీ లేదా ప్రాంతీయ కమిటీలలో ఒక్క పార్టీ కార్యకర్త కూడా అణచివేయబడలేదు. 1940 జులైలో విమాన ఫాక్టరీలలో సరిగ్గా పని జరగనందుకు షెర్బకోవ్ ను తొలగించాలన్న ప్రశ్న తలెత్తినప్పుడు, అణచివేతలకు అరుదుగా, అప్పుడు కూడా అయిష్టంగా, అంగీరించాడనే ఆరోపణ కూడా చెయ్యడం జరిగిందని నాకు తెలుసు. దానికి విరుద్ధంగా, సిటీ కమిటీ సెక్రటరీల సమావేశంలో, షెర్బకోవ్ ప్రతిపాదనమీద, నిరపరాధులను అరెస్టు చేసినందుకు యన్.కె.వి.డి (పోలీసు సంస్థ) పరిశోధక విభాగ అధిపతిని, నా సమక్షంలో పార్టీ నుంచి వెళ్ళగొట్టడం జరిగింది.

- Cited in Vladimir Alliluev, Khronika odnoi semd'i: Alliluevy, Stalin. Moscow, Molodaia gvardiia, 2002, p.172.

కృశ్చేవ్ అణచివేతను ప్రోత్సహించాడు:

"ఈ పుండాకోరులందరినీ మనం నిర్మూలించాలి. ఒకటి, రెండు, డజన్లను నిర్మూలించి మనం లక్షలమందికి మేలు చేస్తాం. అందుకని మన చెయ్యి వణకకూడదు, ప్రజల ప్రయోజనాల కోసం మనం శతృ శవాల మీద కదం తొక్కాలి."

-Khruschev, August 14, 1937. Vadim Kozhinov, Russia. 20th Century. 1939-

1964. Ch. 8, at http://www.hrono.ru/libris/lib_k/kozhin20v11.php Mark IUnge and S.A. Kokin state that Khruschev made this remark to a plenum of the Moscow City Soviet; "Cherez trupy vraga na blago naroda" T. 1. Moscow: ROSSPEN 2010), p. 13.

చరిత్రకారుడు యూరీ ఝుకోవ్, 'కేటగిరీ 1'లో ఉన్న సంఖ్యను 20,000 కు పెంచడానికి అనుమతి కోరుతూ కృశ్చేవ్ రాసిన పత్రాన్ని తాను చూశానని చెప్పాడు. ఈ పత్రంలో కేవలం సంఖ్యే కాని పేర్లు లేవు:

'యూరీ నికోలయేవిచ్, జోరియా లియోనిదోవ్నా సెరిబ్రియాకోవా లైను మీద ఉంది. స్టాలిన్ గురించి అంచనా వేసేటప్పుడు, 'కాల్చి వెయ్యాల్సిన వారి లిస్టుల'ను ఎందుకు పరిగణలోకి తీసుకోవు? ఈ లిస్టులలో, స్టాలిన్ స్వయంగా పెన్సిల్ తో టిక్కు చేసి, వేలమందిని మత్యువు నోట్లోకి పంపించాడు కదా' (అని జోరియా లియోనిదోవ్నా సెరిబ్రియాకోవా అనే పేరుగల ఆమె చరిత్రకారుడు యూరీ ఝుకోవ్ ను టెలిఫోనులో అడిగింది –అను)

(సమాధానంగా యూరీ ఝుకోవ్ – అను) 'జోరియా లియోనిదోవ్నా, ఈ లిస్టులను ఎలా లెక్కలోకి తీసుకోవాలి? ఇక్కడ పేర్లు కూడా లేవు, కేవలం' 20,000 మందిని కాల్చివేయడానికి నాకు అనుమతి కావాలి' అనే వాక్యం మాత్రం ఉంది. 'కృశ్చేవ్, నికిటా సెర్గియేవిచ్' అని సంతకం ఉంది. ఈ పత్రం ఎక్కడుందో నేను మీకు చెబుతాను.'

- Komsomolskaia Pravda December 3, 2002.

'.....మొట్ట మొదట కాల్చివేయబడిన వారిలో సగం మందిని మాస్కో రాష్ట్రం (ఒబ్లాస్ట్) లోనే కాల్చి వేశారు. ఈ ఒబ్లాస్ట్ దేశంలో పెద్దదేమీ కాదు. ఇక్కడ ఏర్పడిన 'ట్రయోకా'లో, ముందు చెప్పిన విధంగా, పార్టీ మాస్కో ఒబ్కోమ్ ఫస్ట్ సెక్రటరీ, యన్. యస్. కృశ్చేవ్ పేరు, మొదట ఉంది. అతని పేరు, సంతకం తర్వాత, మనకు ఎప్పుడూ మాస్కో ఒబ్లాస్ట్ యు.యన్.కె.వి.డి. అధిపతీ, స్టాలిన్ రెండో భార్య చుట్టం అయిన రెడెన్స్ పేరూ, సంతకం, కనుపిస్తాయి. ఇప్పుడు రెడెన్స్ పేరు, 'స్టాలిన్ తన ఇచ్ఛానుసారం హత్య చేసిన' వ్యక్తుల లిస్టులలో కనుపిస్తుంది. కృశ్చేవ్, రెడెన్స్ లు ఏం చేశారో ఇక్కడ తెలుస్తుంది.... నేను చెప్పడం కంటే, పాలిట్ బ్యూరోకు వారి విన్నపాన్ని ఉదహరించడం బాగుంటుంది: '2,000 మంది కులక్కులను, 6,500 మంది నేరస్తులను కాల్చివేయాలి. 5,869 కులక్కులకు, 26,936 నేరస్తులకు ప్రవాస శిక్ష వెయ్యాలి.' ఇది కేవలం ఒక కత్తి ఝుళిపింపు మాత్రమే'.

- Zhukov, Komsomolskaia Pravda Nov. 19, 2002:

వేలమందిని హత్య చెయ్యడంతో సహా, భారీ సంఖ్యలో ప్రజలను అణచి వేసేందుకు తనకు అధికారమివ్వాలని కృశ్చేవ్ కోరాడు:

'ఎ.సి.పి(బి) సి.సి. కు –కామ్రేడ్ స్టాలిన్ జె. వి. కు,

శిక్షలు పూర్తి చేసి, మాస్కో నగరంలోనూ, రాష్ట్రంలోనూ నివాసం ఏర్పరుచుకున్న నేరస్తులనూ, కులక్కులనూ, మొత్తం 41,305 మందిని, మేము లెక్కించామని తెలియజేస్తున్నాను.

వీరిలో 33,436 మంది నేరస్తులు. మా దగ్గరున్న సమాచారం ప్రకారం 6,500 మంది నేరస్తులను కేటగిరీ 1 లోనూ (కాల్చివేయబడే వారు – గ్రోవర్ ఫర్), 26,396 మందిని కేటగిరీ 2 లోనూ (ప్రవాస శిక్ష) ఉంచవచ్చు. ఈ సంఖ్యలో, మాస్కో నగరంలో 1500 మంది కేటగిరీ 1 లోనూ, 5,272 మంది కేటగిరీ 2 లోనూ ఉన్నారు.

శిక్షలు పూర్తి చేసి, మాస్కో నగరంలోనూ, ఒబ్లాస్ట్ లోనూ నివాసం ఏర్పరుచుకున్న కులక్కులు 7,869 మంది ఉన్నారని మేం లెక్కించాం. మా దగ్గరున్న సమాచారం ప్రకారం ఈ గ్రూపులోనుండి కేటగిరీ 1లో 2,000 మందిని, కేటగిరీ 2లో 5,869 మందిని ఉంచవచ్చు.

యు.యన్.కె.వి.డి. మాస్కో ఒబ్లాస్ట్ అధినేత కామ్రేడ్ రోడెన్స్, మాస్కో ఒబ్లాస్ట్ అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ మాస్లోవ్, మాస్కో కమిటీ, మాస్కో నగర కమిటీల సెక్రటరీ యన్. యస్. కృశ్చేవ్ ల తో కూడిన ఒక కమిషన్ ను నియమించమని కోరుతున్నాం. అవసరమైనప్పుడు, కృశ్చేవ్ స్థానంలో, మాస్కో నగర కమిటీ రెండో సెక్రటరీ ఎ. ఎ. వోల్కోవ్ ను తీసుకోవచ్చు.

ఎ.సి.పి. (బి) మాస్కో కమిటీ సెక్రటరీ (యన్. కృశ్చేవ్), జులై 10, 1937.

- Trud June 4, 1992; republished in Molotov, Malenkov, Kaganovich. 1957. P. 747. N. 22.

గెట్టీ (Excesses, 127లో), రెండు కేటగిరీలలోనూ 41,000 మందిని చేర్చడానికి అనుమతిని కోరుతూ కృశ్చేవ్ రాసిన లేఖను ఉదహరించాడు:

"తను సరిగ్గా 41,805 మంది కులక్కులనూ, నేరస్తులనూ అణచి వెయ్యాలని మాస్కోలోని ఫస్ట్ సెక్రటరీ కృశ్చేవ్ కు తెలుసు. స్టాలిన్ టెలిగ్రాంకు నమాధానంగా 40 రాష్ట్రాలనుంచీ, రివబ్లిక్కులనుంచీ వచ్చిన విన్నపాలన్నింటిలోనూ అలాంటి ఖచ్చితమైన సంఖ్యలే ఉన్నాయి."

(నోట్: ఝుకోవ్, మొత్తం 41,305 అని చెబుతుంటే, గెట్టీ 41,805 అని చెప్పాడు. ఈ సంఖ్య, పైన ఉదహరించిన పత్రం నుండే తీసుకుని ఉండాలి. అందువలన గెట్టీ తప్పుగా చెప్పాడు – గ్రో.ఫ)

గెట్టీ చెబుతున్నదాని ప్రకారం, మాస్కో సమావేశం తర్వాత, ఈ అణచివేతకు గురవుతున్న ప్రజల కేటగిరీలను భారీగా పెంచడం జరిగింది. 'స్థానిక అధికారులు ఇంతకుముందు ప్రతిపాదించిన లక్ష్యాల సంఖ్యలను మార్చడం జరిగింది. తరచు సంఖ్యను తగ్గించడం జరిగింది.' (పే. 128). 'కేంద్రం' – అంటే స్టాలిన్, పాలిట్ బ్యూరోలు – అణచివేతలను పరిమితం చెయ్యడానికి ప్రయత్నించింది.

టాబ్ మాన్ బృహత్తర రచన (876 పే) క్రుశ్చేవ్: మనిషి, అతని యుగం (*Khruschev: The Man and His Era* (NY: Norton, 2003), మాస్కోలో క్రుశ్చేవ్ అణచివేతల గురించి, మరే ఇతర ప్రాంతంలో కన్నా అక్కడ సంఖ్య ఎక్కువైనా, పేర్కొనలేదు.

క్రుశ్చేవ్ వ్యక్తిగత పర్యవేక్షణలో జరిగిన యుక్రెయిన్ అణచివేత గురించి అతను ఇలా చెప్పాడు:

> 'ఇదే క్రుశ్చేవ్ నాయకత్వంలో ప్రక్షాళనలు జరిగాయి. అతను (యుక్రెయిన్) చేరిన తర్వాత మరింత వేగంగా జరిగాయి. కేవలం 1938 సంవత్సరంలోనే, 1,06,119 మందిని అరెస్టు చెయ్యడం జరిగిందని చెప్పబడింది. 1938–1940 మధ్య కాలంలో, మొత్తం 1,65,565 మంది అరెస్టయ్యారు. ఈ విషయం గురించి చాలా వివరంగా తెలిసిన మాలటోవ్ చెప్పిన దాని ప్రకారం'(యుక్రెయిన్) ట్రయోకా సభ్యుడిగా క్రుశ్చేవ్, 54,000 మందిని పర లోకానికి పంపించాడు'.
>
> క్రుశ్చేవ్ ప్రసంగాలు విషం కక్కుతుండేవి. కనీసం ఒక పత్రం మీద అతను రాసినది వెలుగులోకి వచ్చింది. యుక్రెయిన్ కామ్సోమాల్ లో ఒక ఉన్నత అధికారిని నాశనం చేసిన ఒక పత్రం మీద క్రుశ్చేవ్ 'అరెస్ట్' అని రాశాడు.'

- Taubman, 116.

అణచివేతకు తను ప్రతిపాదించిన సంఖ్యలను, 'మాస్కో', అంటే స్టాలిన్, పాలిట్ బ్యూరోలు, తగ్గించి వెయ్యడం గురించి, క్రుశ్చేవ్ స్టాలిన్ కు చేసిన ఫిర్యాదులకు ఒక ఉదాహరణ, స్టాలిన్ కు క్రుశ్చేవ్ రాసిన ఈ నోటు:

> 'డియర్ జోసెఫ్ విస్సారియోనోవిచ్! యుక్రెయిన్ ప్రతీ నెల 17,000–18,000 మంది వ్యక్తులను అణచివెయ్యాలని అభ్యర్థనలు పంపిస్తోంది. కాని మాస్కో

2,000–3,000 మందిని అణచివెయ్యడాన్ని మాత్రమే ధృవపరుస్తోంది. మిమ్మల్ని సరియైన చర్యలు తీసుకోమని నేను కోరుతున్నాను. మీ విధేయుడు, యన్. కృశ్చేవ్."

- Cited from Kosolapov, Slovo Tovarishchu Stalinu. M. Eksmo, 2002, p. 355.

ఈ నోటును విస్తారంగా ఉటంకించడం జరుగుతోంది కాని, దీనికి సంబంధించినదేదీ పురాతన పత్రాల సంగ్రహాలయంలో నేను చూడలేకపోయాను:

'యుక్రెయిన్ కమ్యూనిస్టు పార్టీ (బి) కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రెటరీగా కృశ్చేవ్ నియామకం, అణచి వేత కార్యక్రమంలో ఒక గుణాత్మకమైన పెరుగుదలను తీసుకువచ్చింది. యుక్రెయిన్ కమ్యూనిస్టు పార్టీ 14వ కాంగ్రెస్ లో కృశ్చేవ్ ప్రసంగంలోని ఈ భాగం ఆ విషయాన్ని రుజువు చేస్తుంది. "ఎ.సి.పి. (బి) కేంద్ర కమిటీ, కామ్రేడ్ స్టాలిన్ లు మనకు ఇచ్చిన కర్తవ్యాన్ని, ఆదేశాలను అమలు జరిపేందుకూ, (ప్రజా) శతృవులు చొరలేని దుర్భేధ్య దుర్గంగా యుక్రెయిన్ ను చేసేందుకూ, మనం చెయ్యవలసినదంతా చేస్తాం.

...పార్టీ 20వ కాంగ్రెస్ లో చేసిన ప్రసంగంలో, యన్. యస్. కృశ్చేవ్, ఇతర ప్రాంతాలలో అణచివేతలను ఉదహరించాడు కాని, యుక్రెయిన్ లో జరిగిన సంఘటనల గురించి ఉద్దేశపూర్వకంగానే దాటవేశాడు. కాని ఒక సామెత చెప్పినట్లు 'పై అంగీలో నువ్వు సూదిని దాచలేవు'. యుక్రెయిన్ లో, ప్రజల అణచివేతలలో కృశ్చేవ్ పాత్ర గురించి, యుక్రెయిన్ కమ్యూనిస్టు పార్టీ (బి) 14వ కాంగ్రెసులో, (యుక్రెయిన్) రిపబ్లిక్ ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ యుస్పెన్స్కి, తన ప్రసంగంలో చెప్పిన దానిని సరియైన అంచనాగా మనం పరిగణించాలి: 'ఇక్కడ ప్రసంగించిన ఇతర కామ్రేడ్ల లాగానే, నేను కూడా, యుక్రెయిన్ లో ప్రజాశత ృవులను నిర్మూలించే కార్యక్రమం, వాస్తవంగా కేవలం కొన్ని నెలల క్రితం మాత్రమే, మనకు నాయకుడుగా అనుభవంగల బోల్షివిక్, మహనీయుడైన స్టాలిన్ శిష్యుడు, సహచరుడు అయిన నికిటా కృశ్చేవ్ వచ్చినప్పుడు మాత్రమే, ప్రారంభమైందని చెప్పాలి.'

– S. Kuz'min. "K repressiiam prichasten. Strikhi k politicheskomu portretu N. S. Khruschev. Vozrozhdenie Nadezhdy. No. 2, 1997. At http://memory.irkutsk.ru/pub/fr2.htm Also quoted in N.F. Bugai, Narody Ukrainy v 'Osoboi papke' Stalina. Moscow: Nauka, 2006, pp. 252-3.

1936–37 లలో మాస్కోలో కృశ్చేవ్, పెద్ద సంఖ్యలో వ్యక్తులను

'అణచివేయడం' గురించి మరిన్ని వివరాలు:

'1936-37 సంవత్సరాలలో, ఎ.సి.పి. (బి) మాస్కో కమిటీ, మాస్కో నగర కమిటీల ఫస్ట్ సెక్రెటరీగానూ, 1937 నుంచి యుక్రెయిన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రెటరీ గానూ పని చేస్తున్న సమయంలో, యన్. యస్. కృశ్చేవ్, గణనీయమైన సంఖ్యలో పార్టీ, సోవియట్ కార్యకర్తల అరెస్టులకు అనుమతించాడు. యుద్ధానికి ముందు సంవత్సరాలలో, మాస్కో, మాస్కో ఒబ్లాస్ట్ ల లోనూ, యుక్రెయిన్ లోనూ, భారీ అణచివేతల కార్యక్రమంలో కృశ్చేవ్ భాగస్వామ్యాన్ని రుజువు చేస్తూ కె.జి.బి. ఆర్కైవ్స్ లో పత్రాలున్నాయి. ముఖ్యంగా, పార్టీ మాస్కో సోవియట్, మాస్కో ఒబ్లాస్ట్ కమిటీలలో నాయకత్వంలో ఉన్న కార్యకర్తల అరెస్టుకు కృశ్చేవ్ వ్యక్తిగతంగా తన ప్రతిపాదనలతో పత్రాలను పంపాడు. 1936-37 సంవత్సరాలలో మొత్తం 55,741 మంది వ్యక్తులను మాస్కో, మాస్కో ఒబ్లాస్ట్ లకు చెందిన యన్.కె.వి.డి. సంస్థలు అణచివేశాయి.

1938 జనవరి నుంచీ కృశ్చేవ్, యుక్రెయిన్ పార్టీ సంస్థకు నాయకుడయ్యాడు. 1938లో, యుక్రెయిన్ లో 1,06,119 మంది అరెస్టయ్యారు. తరువాతి సంవత్సరాలలో కూడా ఈ అణచివేతలు ఆగలేదు. 1939లో సుమారు 12,000 మంది అరెస్టయ్యారు, 1940లో సుమారు 50,000 మంది అరెస్టయ్యారు. 1938-1940 సంవత్సరాలలో యుక్రెయిన్ లో మొత్తం 1,67,565 మందిని అరెస్టు చెయ్యడం జరిగింది.

1938 సంవత్సరంలో యుక్రెయిన్ లో అణచివేతలలో పెరుగుదలకు కారణం, కృశ్చేవ్ యుక్రెయిన్ చేరిన తర్వాత, మితవాద-ట్రాట్స్కీయైట్ ల రహస్య ముఠా విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలు చాలా వేగంగా పెరగడమే నని యన్.కె.వి.డి. వివరించింది. తనకు వ్యతిరేకంగా టెర్రరిస్టు చర్యలు (హత్యా ప్రయత్నాలు) చేపట్టారన్న అనుమానంతో, కృశ్చేవ్ వ్యక్తిగతంగా, అనేక వందలమందిని అణచి వెయ్యడానికి అనుమతించాడు.

1938 వేసవిలో, కృశ్చేవ్ అనుమతితో, పార్టీలోనూ, సోవియట్ లోనూ, ఆర్థిక రంగంలోనూ ఉన్న ప్రముఖ కార్యకర్తలను భారీ సంఖ్యలో అరెస్టు చెయ్యడం జరిగింది. వీరిలో, యుక్రెయిన్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ ఉపాధ్యక్షుడు, ప్రభుత్వ మంత్రులు, సహాయక మంత్రులు, పార్టీ ఒబ్లాస్ట్ కమిటీల సెక్రెటరీలూ ఉన్నారు. వీళ్ళందరికీ మరణ శిక్ష కాని, దీర్ఘ కాల జైయిలు శిక్ష కాని విధించబడింది. సోవియట్ యూనియన్

యన్.కె.వి.డి పాలిట్ బ్యూరోకి పంపించిన లిస్టుల ప్రకారం, 1938 సంవత్సరంలో 2,140 మంది యుక్రెయిన్ రిపబ్లిక్ పార్టీ, సోవియట్ కార్యకర్తలను అణచి వెయ్యడానికి అనుమతి ఇవ్వబడింది.'

– "Massovye repressii opravdany byt' nd mogut." Istochnik No. 1, 1995, 126-7; Reabilitatsia. Kak Eto Bylo. III (Moscow, 2004), 146-7.

1956 ఫిబ్రవరి 1వ తేదీన కృశ్చేవ్:

(రోడోస్ కు) కామ్రేడ్ కృశ్చేవ్ ప్రశ్న: కామ్రేడ్స్ పొస్తిషేవ్, కొసియర్ లను మీరు ప్రజా శత్రువులని ప్రకటించారు. ఆ విషయం గురించి చెప్పండి.

కామ్రేడ్ కృశ్చేవ్: నేరస్తులు ఉన్నత స్థానాలలో ఉన్నారు. ఈ నేర విచారణలకు, అర్ధ నేర శక్తులను నియమించడం (semi criminal elements) జరిగింది. ఇందుకు స్టాలిన్ నే తప్పు పట్టాలి.

అరిస్తోవ్: కామ్రేడ్ కృశ్చేవ్, మనకు నిజం చెప్పగల ధైర్యం ఉందా?

అరిస్తోవ్: ఎయిఖ్ చివరి వరకూ తన నేరాన్ని అంగీకరించలేదు. అయినా అతన్ని కాల్చి చంపారు.

కామ్రేడ్ కృశ్చేవ్: బహుశా యఝోవ్ అమాయకుడు. నిజాయితీ గల వ్యక్తి.

కామ్రేడ్ మికోయాన్: టెర్రర్ కు వ్యతిరేకంగా డిక్రీ 1934 డిసెంబరు 1న జారీ అయింది.

(....)

కామ్రేడ్ కృశ్చేవ్: బహుశా యగోడా అమాయక (chistiy = clean) వ్యక్తి. యఝోవ్ (కూడా).

– RKEB 1 308-9, p. 308-9.

6. 'ప్రజా శత్రువు'

కృశ్చేవ్:

'ప్రజా శత్రువు' అనే భావనను స్టాలిన్ సృష్టించాడు. ఈ భావనను సృష్టించడంతో, ఒక వివాదంలో ఒక వ్యక్తి లేక వ్యక్తుల సైద్ధాంతిక తప్పిదాలను రుజువు చెయ్యాల్సిన అవసరం లేకపోయింది. ఈ పదం, విప్లవాత్మక న్యాయబద్ధత సూత్రాలన్నింటినీ తుంగలోకి తొక్కి, స్టాలిన్ తో ఏదో రకంగా విభేదించినవారిని ఎవరినైనా, వ్యతిరేకమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారని కేవలం అనుమానించబడిన ఎవరినైనా, చెడ్డ పేరు గలవారిని ఎవరినైనా, అత్యంత క్రూరమైన అణచివేతకు గురిచెయ్యడానికి ఉపయోగపడింది. 'ప్రజా శత్రువు' అనే ఈ భావన వాస్తవంలో, ఏ రకమైన సైద్ధాంతిక సంఘర్షణా జరిగే, ఒక

విషయం గురించి, ఆచరణాత్మక స్వభావం గల విషయాల గురించి కూడా, ఒక వ్యక్తి తన అభిప్రాయాలను వెల్లడించే, అవకాశాన్ని నిర్మూలించింది. ప్రధానంగా, వాస్తవంలో, అమలులో ఉన్న న్యాయ శాస్త్ర నియమాలకు విరుద్ధంగా, నేరస్తుడు తన నేరాన్ని అంగీకరించిన 'ఒప్పుకోలు (Confession)' ఒక్కటే నేరాన్ని రుజువు చేసే సాక్ష్యమయ్యేది. తర్వాత విచారణలు వెల్లడించినట్లు, ఈ ఒప్పుకోళ్ళు నేరాలు ఆరోపించబడిన వ్యక్తులను చిత్రహింస చెయ్యడం ద్వారా సంపాదించడం జరిగేది. ఇది విప్లవాత్మక న్యాయబద్ధతను ఉల్లంఘించడానికి దారి తీసింది. అంతకు ముందు పార్టీ పంథాను సమర్థించిన అనేక మంది నిరపరాధులు శిక్షించబడడానికి కారణమైంది.

ఆ కాలంలో పార్టీ పంథాను వ్యతిరేకించిన వ్యక్తులకు సంబంధించి, వారిని భౌతికంగా నిర్మూలించడానికి తగిన తీవ్రమైన కారణాలేమీ లేవన్న విషయాన్ని మనం నొక్కి చెప్పాలి. 'ప్రజా శత్రువు' అనే ఫార్ములా అటువంటి వ్యక్తులను భౌతికంగా నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రవేశ పెట్టబడింది.'

Jean-Paul Marat used the term 'Tennemi du peopleμ in the first issue of his journal L' Ami due Peuple of 1793. See http://members.multimania.fr/jpmarat/admidpaf.html#ennemi.

'ప్రజా శత్రువు' అనేది ఇబ్సెన్ రచించిన ఒక సుప్రసిద్ధ నాటకం పేరు కూడా.

మేగ్సిమ్ గోర్కీ, 1897లో, 'Khersones Tavricheskii' అనే కథలో –

'....కుట్రలో నేను కమ్యూనిటీకి వ్యతిరేకంగా కాని, ప్రజా శత్రువు అని ప్రకటించబడని ఏ పౌరుడికి వ్యతిరేకంగా కాని, ఎటువంటి చర్యలూ చేపట్టను..' అని రాశాడు.

- Text at http://www.archaelogy.ru/online/Gorki/gorky.html. S. Lifshits, "Preslovutiy Doklad Khruschevaμ, at http://www.m-s-k.newmail.ru/pub/1.htm (retrieved July 5, 2004) gives the print citation as Gorμkii, M. Sobranie sochinenii. V 30-ti t. 23, p. 266.

లెనిన్ కూడా ఈ పదాన్ని ప్రయోగించాడు:

'భూ ఉద్యమం – ఇస్క్రా ప్రణాళిక', 1903:

'జెమ్ ట్సోవో విజ్ఞప్తులకు కార్మికుల మద్దతు అంటే జెమ్ ట్సోవో ప్రతినిధులు,

ఏ షరతులకు లోబడి ప్రజల పేరుతో మాట్లాడాలనే దానిపై ఏకీభావం కాదు, ప్రజా శతృవులకు వ్యతిరేకంగా ఒక దెబ్బ కొట్టడం ద్వారా మద్దతునివ్వాలి.'

- http://www.marxists.org/russkij/lenin/works/9-19.htm

లెనిన్, 'రష్యాలో విప్లవ ప్రారంభం' 1905:

'మనం, సోషల్ డెమోక్రాట్లం, బూర్జువా ప్రజాస్వామ్య విప్లవకారులతో కలిసి కాకుండా, స్వతంత్రంగా నడవాలి, నడవగలం. ఆ విధంగా కార్మిక వర్గ స్వతంత్రతకు మనం హామీ ఇవ్వగలం. కాని తిరుగుబాటు సమయంలోనూ, జారిజాన్ని సూటిగా దెబ్బ తీసేటప్పుడూ, సైన్యాన్ని వ్యతిరేకించడంలోనూ, మొత్తం రష్యన్ ప్రజల శతృవు బాస్టైల్స్ మీద దాడి చెయ్యడంలోనూ, మనం వారితో చేయీ చేయీ కలిపి నడవాలి.'

- http://www.marxists.org/russkij/lenin/1905/01/12a.htm

లెనిన్, మే 9, 1918:

'అదనపు ధాన్యం ఉండి, ఆ ధాన్యాన్ని ఎగుమతి స్థానాలకు తీసుకురాని యజమానులనూ, మద్యం తయారు చెయ్యడానికి ధాన్యాన్ని వినియోగించేవారినీ, ప్రజా శతృవులుగా ప్రకటించాలి. రివల్యూషనరీ న్యాయస్థానానికి వాళ్ళను అప్పగించాలి. ఇప్పటినుండీ, వారికి 10 సంవత్సరాలకు తక్కువ కాకుండా జెయిలు శిక్ష వెయ్యాలి. వాళ్ళ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి. వాళ్ళ కమ్యూనిటీ (obshchina) నుంచి జీవిత కాల ప్రవాస శిక్ష వెయ్యాలి. మద్యం తయారు చేసేవారి చేత నిర్బంధ సామాజిక శ్రమ చేయించాలి.'

-Lenin, Complete Works v. 36, p. 318 (Russian edition). Quoted at http://www.kursach.com/biblio/0010024/103_1.htm. The Decree was taken with minor changes. Dekrety Sovetskoi vlasti. Ed. G.D. Obichina et al. T. 2:17 marta-10 iulia 1918 g. Moscow: Gospolitizdat, 1959, p. 265.

1932, ఆగస్టు 7న కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రజా కమిస్సార్ల సోవియట్, జారీ చేసిన డిక్రీ:

'....సామాజిక ఆస్థిని స్వప్రయోజనం కోసం వినియోగించే వారిని ప్రజా శతృవులుగా పరిగణించాలి. ఆ కారణంగా సామాజిక ఆస్థులను దోచుకునే వారికి వ్యతిరేకంగా ఒక నిర్ణయాత్మక పోరాటం చెయ్యడం సోవియట్ ప్రభుత్వ సంస్థల ప్రధమ కర్తవ్యం అవుతుంది.'

- Tragediia Sovetskoi Derevni. Kollektivizatsia I raskulachivanie. Dokumenty

I materialy. 1927-1939. Tom 3. Konets 1930-1933. Moscow: ROSSPEN, 2001. No. 160, p. 453. Also at the Russian Wikisource page http://tinyurl.com/law-of-aug-7-32

కృశ్చేవ్ ఈ పదాన్ని ప్రయోగించిన పద్ధతి:

> '3. కార్యకర్తల కేటాయింపులో ప్రజా శతృవులు చాలా నష్టాన్ని కలిగించగలిగారు. ప్రతీ కమాండరునూ, రాజకీయ కార్యకర్తనూ, ప్రమోషను సమయంలో జాగ్రత్తగా పరిశీలించడం ద్వారా (సరియైన వాడే అని – అను) ధృవీకరించబడిన, నిబద్ధులైన కార్యకర్తలను ధైర్యంగా ప్రమోట్ చెయ్యడం ద్వారా, శతృ శక్తుల అవశేషాలను పూర్తిగా నిర్మూలించడం తన ప్రధాన కర్తవ్యంగా మిలిటరీ సోవియట్ నిర్ణయించింది.'

- Quoted by Volkogonov, Stalin. Vol. 1, ch. 7, at note 608. For full text and context, see below, under »Commanders Killedμ.

> 'ట్రాట్స్కీయైట్లూ, బుఖారినిస్టులూ, బూర్జువా జాతీయవాదులూ, తదితర ప్రజా శతృవులూ, కేపిటలిజాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న వారూ, పార్టీలో ఉంటూ లెనినిస్టు పార్టీ శ్రేణుల ఐక్యతను నాశనం చెయ్యాలని తీవ్ర ప్రయత్నాలు చేశారు – వాళ్ళందరూ ఆ ఐక్యతను ఢీ కొట్టి తలలు పగలగొట్టుకున్నారు.'

- Cited by IU.V. Emelμianov. Khruschev. Smutμian v. Kremle. Moscow: Veche, 2005, p. 32.

6ఎ. 'ఒప్పించడం, బోధించడం'

కృశ్చేవ్:

> 'ప్రజలతో స్టాలిన్ కు పూర్తిగా భిన్నమైన సంబంధం ఉండేది. లెనిన్ కున్న లక్షణాలు – ప్రజలతో ఓపికగా పని చెయ్యడం, పట్టుదలతో, కష్టపడి ప్రజలకు బోధించడం, నిర్బంధం లేకుండా సైద్ధాంతిక ప్రభావంతో ప్రజలు తనను అనుసరించేలా చేసే సామర్థ్యం, లాంటివి – స్టాలిన్ కు లేవు. ఒప్పించి, బోధించే లెనినిస్టు పద్ధతినీ, సైద్ధాంతిక సంఘర్షణ పద్ధతినీ వదిలేసి, ప్రభుత్వ యంత్రాంగ హింసనూ, ప్రజల అణచివేతనూ, భీభత్సాన్నీ స్టాలిన్ అనుసరించాడు..' (pp. 7–8)

క్రింద చూడండి.

7. జినోవీవ్, కామెనేవ్ లు.

కృశ్చేవ్:

'తన 'వీలునామా'లో లెనిన్, 'జినోవీవ్, కామెనేవ్ ల అక్టోబరు సంఘటన ఒక యాదృచ్ఛిక ఘటన కాదు' అని హెచ్చరించాడు. కాని లెనిన్ వారిని అరెస్టు చెయ్యాలనే ప్రశ్నను కాని, నిశ్చయంగా కాల్చి వెయ్యాలనే ప్రశ్నను కాని, లేవనెత్తలేదు.' (p. 9),

1936 ఆగస్టులో జినోవీవ్–కామెనేవ్ ల '16 మంది విచారణ' లో సాక్ష్యాధారాల గురించి కగనోవిచ్ తో స్టాలిన్:

'...రెండవ విషయం. ట్రాట్స్కీయైట్–జినోవీవైట్ బ్లాక్ భవిష్యత్తులో ఏర్పరచబోయే 'ప్రభుత్వం' తో ఫ్రెంచ్ ప్రభుత్వ సంబంధాల గురించి కామెనేవ్, తన భార్య గ్లెబోవా ద్వారా, ఫ్రెంచ్ రాయబారి (హెర్వే) ఆల్ఫాండ్ అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించాడు. కామెనేవ్, ఇంగ్లీషు, జర్మన్, అమెరికన్ రాయబారుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి కూడా ప్రయత్నించాడని నేను అనుకుంటున్నాను. దీనర్థం ఏమిటంటే కామెనేవ్, కుట్ర గురించీ, బోల్షివిక్ పార్టీ నాయకులను హత్య చెయ్యడం గురించీ కూడా ఈ విదేశీయులకు వెల్లడించే ఉంటాడు. కామెనేవ్ ఈ పథకాలను వాళ్ళకు అప్పటికే వెల్లడించి ఉంటాడు. లేకపోతే, ఈ విదేశీయులు, భవిష్యత్తులో ఏర్పడబోయే జినోవీవ్ – ట్రాట్స్కీయైట్ 'ప్రభుత్వం' గురించి అతనితో చర్చించడానికి అంగీకరించి ఉండేవారు కారు. సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బూర్జువా ప్రభుత్వాలతో కామెనేవ్, అతని సహచరులూ ఒక ప్రత్యక్ష కూటమిని ఏర్పరచడానికి ఇది ఒక ప్రయత్నం. అమెరికన్ విలేఖరులు ముందుగానే సంస్మరణల వార్తలను (obituaries) పంపించడం వెనుకనున్న రహస్యాన్ని ఇది వెల్లడిస్తుంది. స్పష్టంగా, గ్లెబోవాకు ఈ తుచ్ఛమైన విషయాలన్నింటి గురించీ తెలుసు. మనం గ్లెబోవాను మాస్కోకు రప్పించి జాగ్రత్తగా ప్రశ్నించాలి. ఆసక్తికరమైన అనేక విషయాలను ఆమె వెల్లడించవచ్చు.'

-Stalin I Kaganovich, *Perepiska 1931-36 gg*. (Stalin-Kaganovich Correspondence, 1931-1936) (Russian), No. 763, pp. 642-3.

ఈ సంఘటన గురించి డి. యమ్. డిమిట్రీవ్ ఒప్పుకోలు:

'నాకు ఈ కేసులు గుర్తున్నాయి:

1. తాతియానా కామెనీవా కేసు. ఆమె యల్. ఇ. కామెనేవ్ భార్య. యల్. బి. కామెనేవ్ ఆదేశాలననుసరించి తాతియానా కామెనీవా, మాస్కోలోని ఫ్రెంచ్ రాయబారి ఆల్ఫండ్ ను కలిసింది. యు.యస్.యస్.ఆర్ లో రహస్యంగా పని చేస్తున్న ట్రాట్స్కీయైట్లకు ఫ్రెంచ్ ప్రభుత్వ సహాయం గురించి, యల్. బి. కామెనేవ్ తో విప్లవ ప్రతీఘాత చర్చలు జరపడానికి ఒక సమావేశం ఏర్పాటు చెయ్యాలనే ప్రతిపాదనతో ఆమె అతన్ని కలిసింది.

నేనూ, ఛర్తోక్, తాతియానా కామెనేవ్ ను ప్రశ్నించాం. ఆమె ఈ ఆరోపణ గురించి మాట్లాడకుండా 'మాట మార్చింది' (steered away). విచారణలో ఈ వాస్తవం గురించి సాక్ష్యాన్ని దాటవేసే అవకాశం ఆమెకు లభించింది.

- *Lubianka* 2, Doc.356, p. 586. "L.E. kamenevμ is a typographical error for L. B. Kamenev. The Kameneva referred to here is the same person as the Glebova of the previous quotation.

8. ట్రాట్స్కీ వాదులు

కృశ్చేవ్:

'....లేదా, మనం ట్రాట్స్కీయైట్ల ఉదాహరణ తీసుకుందాం. ఇప్పుడు, తగినంత సుదీర్ఘమైన చారిత్రక కాలం గడిచిన తర్వాత, ట్రాట్స్కీయైట్లతో పోరాటం గురించి మనం పూర్తిగా ప్రశాంతంగా మాట్లాడుకోవచ్చు, నిష్పక్షపాతంగా ఈ విషయాన్ని విశ్లేషించవచ్చు. ఏ విధంగానూ బూర్జువా సమాజం నుంచి వచ్చిన వారు అని చెప్పలేని వ్యక్తులు ట్రాట్స్కీ చుట్టూ ఉండేవారు. వారిలో కొంతమంది పార్టీ మేధావులుండేవారు. కొంతమంది కార్మికవర్గాన్నుంచి వచ్చిన వారుండేవారు. ఒక కాలంలో ట్రాట్స్కీయైట్లతో తిరిగిన అనేకమంది వ్యక్తుల పేర్లు మనం చెప్పవచ్చు. విప్లవానికి ముందు కార్మికోద్యమంలోనూ, సోషలిస్టు అక్టోబరు విప్లవంలోనూ, విప్లవాలలో మహత్తర విప్లవమైన అక్టోబరు విప్లవ విజయాన్ని సుస్థిరం చెయ్యడంలోనూ, ఈ వ్యక్తులే ఒక క్రియాశీల పాత్ర ను పోషించారు. వారిలో చాలామంది ట్రాట్స్కీయిజంతో సంబంధాలు తెంచుకుని లెనినిస్టు మార్గంలోకి తిరిగి వచ్చారు. అటువంటి వ్యక్తులను నాశనం చెయ్యడం అవసరమా?'

1937 ఫిబ్రవరి–మార్చిలలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, మార్చి 3న,

ట్రాట్స్కీయైట్ల గురించి స్టాలిన్:

'5. దారి తప్పించే, విధ్వంసక చర్యలు చేపట్టే, విదేశీ గూఢచార సంస్థలకు గూఢచారులుగా పని చేసే శక్తులలోని క్రియాశీల శక్తులకు ప్రాతినిధ్యం వహించే ట్రాట్స్కీయైట్లు, కార్మిక వర్గంలో ఒక రాజకీయ ధోరణిగానూ. కార్మిక వర్గ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండే ఏ విధమైన ఆలోచనతోనూ, ఎప్పటినుండో లేరు. ఇప్పుడు వారు నీతినియమాలూ, ఆలోచనలూ లేకుండా విదేశీ గూఢచార సంస్థల తరఫున పనిచేసే విధ్వంస కారుల, గూఢచారుల, హంతకుల ముఠాగా తయారయ్యారని మనం మన పార్టీ కార్యకర్తలకు వివరించాలి.

సమకాలీన ట్రాట్స్కీయిజానికి వ్యతిరేకంగా పోరాటంలో, చర్చల లాంటి పాత పద్ధతులు కాకుండా, ట్రాట్స్కీయిజాన్ని నిర్మూలించే, కూకటివేళ్ళతో పెళ్ళగించే, కొత్త పద్ధతులను ఉపయోగించాలని వివరించాలి.'

- J.V. Stalin, Mastering Bolshevism. NY: Workers Library Pubglishers, 1937, pp. 26-7; cited from http://www.marx2mao/Stalin/MB37.html.

మార్చి 5న, స్టాలిన్, ప్లీనం ముగింపు ప్రసంగంలో:

'కాని ఇక్కడ ప్రశ్న ఇది. ట్రాట్స్కీయిజం యొక్క జర్మన్, జపాన్ ఏజెంట్లను నిర్మూలించడం, కూకటి వేళ్ళతో పెళ్ళగించడం ఆచరణలో ఎలా నిర్వహించాలి? దీనర్థం మనం నిజమైన ట్రాట్స్కీయిస్టులను కూకటివేళ్ళతో పెళ్ళగించడం మాత్రమే కాకుండా, ఒకప్పుడు ట్రాట్స్కీయిజం వైపు ఊగిసలాడి, చాలాకాలం క్రిందటే ట్రాట్స్కీయిజాన్ని వదలి వేసిన వారిని కూడా నిర్మూలించాలనా? విధ్వంసకారులుగా ఉన్న నిజమైన ట్రాట్స్కీయైట్ ఏజెంట్లనే కాకుండా, ఒకప్పుడు ట్రాట్స్కీయైట్ వీధిలో వెడుతుంటే అదే సమయంలో నడచిన వ్యక్తులను కూడా నిర్మూలించాలా? ఏది ఏమైనా, ప్లీనంలో అటువంటి మాటలు వినబడ్డాయి. తీర్మానాన్ని అలా వ్యాఖ్యానించడం సరైనదని మనం భావించగలమా? లేదు, ఆ వ్యాఖ్యానాన్ని సరియైనదిగా భావించలేం.

ఈ ప్రశ్న విషయంలో కూడా, ఇతర ప్రశ్నల విషయంలో లాగానే, ప్రత్యేకత, తేడా గమనించే ద ృష్టి ఉండాలి. ఒకే కొలబద్దతో అందరినీ కొలవకూడదు. అందరినీ ఒకేలా చూసే అటువంటి దృష్టి, నిజమైన ట్రాట్స్కీయైట్ విధ్వంసకారులకు, గూఢచారులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి నష్టం కలుగ జేస్తుంది.

చాలా కాలం క్రిందటే ట్రాట్స్కీయిజాన్ని వదలివేసిన మాజీ ట్రాట్స్కీయిస్టులు

ఇప్పుడు బాధ్యతగల మన కామ్రేడ్స్ లో ఉన్నారు. వారు, ట్రాట్స్కీయిజం పట్ల ఎప్పుడూ ఏ మాత్రం ఊగిసలాట చూపించని మన గౌరవనీయులైన కామ్రేడ్స్ కంటే మెరుగ్గానే ఇప్పుడు ట్రాట్స్కీయిజంతో పోరాడుతున్నారు. అటువంటి కామ్రేడ్స్ ను ఇప్పుడు ట్రాట్స్కీయిస్టులని నిందించడం తెలివితక్కువతనం అవుతుంది.

మన కామ్రేడ్స్ లో సైద్ధాంతికంగా ట్రాట్స్కీయిజానికి వ్యతిరేకంగా ఎప్పుడూ నిలిచిన కామ్రేడ్స్ ఉన్నారు. అలా వ్యతిరేకిస్తున్నా ట్రాట్స్కీయిట్లలో కొందరితో వ్యక్తిగత సంబంధాలు కొనసాగించారు. ట్రాట్స్కీయిజం నిజరూపం స్పష్టం కాగానే ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా ఆ సంబంధాలను తెంచుకున్నారు. ట్రాట్స్కీయిట్లతో వెంటనే వ్యక్తిగత స్నేహపూర్వక సంబంధాలు తెంచుకోకుండా, ఆలస్యంగా తెంచుకోవడం మంచి విషయం కాదు. కాని అటువంటి కామ్రేడ్స్ నూ, ట్రాట్స్కీయిట్లనూ, ఒకే రకంగా చూడడం మూర్ఖత్వం.'

- Ibid., pp. 43-4

కృశ్చేవ్ స్వయంగా ఏం చెప్పాడో గుర్తు తెచ్చుకోండి – స్టాలిన్ 1937 ఫిబ్రవరి–మార్చి ప్లీనంలో ఏం ప్రతిపాదించాడో సరిగ్గా అవే మాటలు:

'ఏ విధంగానూ బూర్జువా సమాజంలో నుండి వచ్చిన వారు అని చెప్పలేని వ్యక్తులు ట్రాట్స్కీ చుట్టూ ఉండేవారు. వారిలో కొంతమంది పార్టీ మేధావులుండేవారు. కొంతమంది కార్మికవర్గాన్నుంచి వచ్చిన వారుండేవారు. ఒక కాలంలో ట్రాట్స్కీయిట్లతో తిరిగిన అనేకమంది వ్యక్తుల పేర్లు మనం చెప్పవచ్చు. విప్లవానికి ముందు కార్మికోద్యమంలోనూ, సోషలిస్టు అక్టోబరు విప్లవంలోనూ, విప్లవాలలో మహత్తర విప్లవమైన అక్టోబరు విప్లవ విజయాన్ని సుస్థిరం చెయ్యడంలోనూ, ఈ వ్యక్తులే ఒక క్రియాశీల పాత్ర పోషించారు. వారిలో చాలామంది ట్రాట్స్కీయిజంతో సంబంధాలు తెంచుకుని లెనినిస్టు మార్గంలోకి తిరిగి వచ్చారు.' (పైన – పేజీ చూడండి).

అంతే కాకుండా, కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో, ఒక పేరాలో, 1930లలో యు.యస్.యస్.ఆర్. లో ట్రాట్స్కీయిట్ల సమస్య గురించి మళ్ళీ మాట్లాడాడు. ఆ పేరాను మళ్ళీ పరిశీలించడం ఉపయోగకరంగా ఉంటుంది:

'1927లో, 15వ పార్టీ కాంగ్రెస్ జరుగబోతుండగా, పార్టీ పంధాకు 7,24,000 ఓట్లు వేస్తే, ట్రాట్స్కీయిట్–జినోవీవైట్ ప్రతిపక్షానికి 4,000 ఓట్లు మాత్రమే వెయ్యడం జరిగిందన్న విషయం మనం గుర్తుకు తెచ్చుకోవాలి. 15వ పార్టీ కాంగ్రెస్ నుండి, ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనం వరకూ గడచిన 10

సంవత్సరాలలోనూ ట్రాట్స్కీయిజం పూర్తిగా నిరాయుధం చెయ్యబడింది. చాలామంది మాజీ ట్రాట్స్కీయైట్లు తమ భావాలను మార్చుకుని సోషలిస్టు నిర్మాణంలో వివిధ శాఖలలో పని చేశారు. సోషలిజం విజయం సాధించిన పరిస్థితిలో దేశంలో విస్తృతంగా టెర్రర్ (హింసకు) కు పునాదిలేదని స్పష్టమవుతుంది.'

ఫిబ్రవరి–మార్చ్ 1937 కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్:

'1927లో మన పార్టీలో ట్రాట్స్కీయిజం మీద జరిగిన చర్చను గుర్తుకు తెచ్చుకోండి.... 8,54,000 మంది పార్టీ సభ్యులలోనూ, 7,30,000 సభ్యులు అప్పుడు ఓటు చేశారు. వారిలో, 7,24,000 మంది పార్టీ సభ్యులు, ట్రాట్స్కీయైట్లకు వ్యతిరేకంగా, బోల్షివిక్కులకూ, పార్టీ కేంద్ర కమిటీకు, ఓటు చేశారు. 4,000 మంది పార్టీ సభ్యులు, లేదా సుమారు 0.5 శాతం ట్రాట్స్కీయైట్లకు ఓటు చేశారు. 2,600 మంది పార్టీ సభ్యులు ఓటు చెయ్యలేదు.... ట్రాట్స్కీయైట్లకు ఓటు చేసిన వారిలో చాలామంది ట్రాట్స్కీయిజంలో భ్రమలు తొలగి తప్పుకున్నారన్న వాస్తవం గమనిస్తే, ట్రాట్స్కీయైట్ శక్తులు ఎంత స్వల్పంగా ఉన్నాయో గ్రహించవచ్చు.'

- J.V. Stalin, Mastering Bolshevism. NY: Workers Library Publishers, 1937, pp.59-60. At http://www.marx2mao.com/Stalin/MB37.html (Emphasis added in both cases -- GF).

కృశ్చేవ్ ఈ పేరాను స్టాలిన్ ప్రసంగం నుంచే కాపీ చేసి ఉండవచ్చు!

ట్రాట్స్కీయైట్ల నేరాల గురించి సుదోప్లాటోవ్:

'రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా, 1930లలో, విదేశాలలో, ట్రాట్స్కీ, అతని మద్దతుదారుల కార్యకలాపాలను ప్రాపగాండా అని మాత్రమే చెప్పడం జరిగింది. కాని ఇది వాస్తవం కాదు. ట్రాట్స్కీయైట్లు (విచ్ఛిన్నకర – అను) కార్యకలాపాలలో కూడా పాల్గొన్నారు. జర్మన్ సైనిక గూఢచార శాఖ (the 'Abwehr') తో సంబంధాలున్న వ్యక్తుల మద్దతును ఉపయోగించుకుంటూ, ట్రాట్స్కీయైట్లు 1937లో బార్సిలోనా లో రిపబ్లికన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక తిరుగుబాటును నిర్వహించారు. ఫ్రెంచ్, జర్మన్ ప్రత్యేక గూఢచార విభాగాలలో ఉన్న ట్రాట్స్కీయిస్టు శాఖల నుండి, సోవియట్ యూనియన్ కు

మద్దతుగా కమ్యూనిస్టు పార్టీల కార్యకలాపాల గురించి 'సూచనాత్మక' సమాచారం వచ్చేది. 1937లో బార్సిలోనాలో ట్రాట్స్కీయిస్టు తిరుగుబాటు నాయకులకున్న సంబంధాల గురించి, షుల్జ్-బోయ్ సెన్ నుండి మాకు సమాచారం చేరింది....అతని అరెస్టు తర్వాత, ఈ సమాచారాన్ని మాకు చేరవేశాడని గెస్టపో ఆరోపించింది. హిట్లరైట్ న్యాయస్థానం అతనికి మరణ శిక్ష విధించడానికి ఇది కారణమైంది.

1941లో ఫ్రాన్స్ లో రహస్య జీవితం గడుపుతున్న ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ నాయకులను వెతకడంలో, ట్రాట్స్కీయిట్లతో తమకున్న సంబంధాలను జర్మన్ గూఢచార సంస్థ (ఏబ్వెర్) ఉపయోగించడం గురించి ఇతర ఉదాహరణలు ఇస్తూ, 1940లో కొమింటర్న్ నిర్వాహక కమిటీ ప్లెనీ పొటెన్షియరీగా పదవికి నియమించబడిన పారిస్ లోని రష్యన్ రెసిడెంట్ వాసిలేవస్కీ మాకు తెలియజేశాడు.'

- English translation from Gen. Pavel Sudoplatov, The Intelligence Service and the Kremlin, Moscow 1996, p. 58:

సుదోప్లాటోవ్ చెప్పిన దానిని ధృవపరుస్తూ నాజీ మిలిటరీ న్యాయస్థానంలో సంబంధింత పేరాగ్రాఫ్:

'1938 ప్రారంభంలో, స్పానిష్ అంతర్యుద్ధం జరుగుతున్నప్పుడు, ముద్దాయి (షుల్జ్-బోయ్ సెన్ – అను) తన అధికార హోదాలో, బార్సిలోనా ప్రాంతంలో జర్మన్ గూఢచార శాఖ సహకారంతో స్థానిక ఎర్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక తిరుగుబాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలుసుకున్నాడు. పోల్ నిజ్ సమాచారంతో సహా, ఈ సమాచారాన్ని, అతను పారిస్ లో సోవియట్ రాయబార కార్యాలయానికి పంపించాడు.'

(Pollnitz was Gisella von Pollnitz, a recent recruit to the 'Red Orchestra' (Rote Kapelle) anti-Nazi Soviet spy ring who worked for United Press and who 'shoved the report through the mailbox of the Soviet embassy.' Shareen Blair Brysac, Resisting Hitler, Mildred Harnack and the Red Orchestra. Oxford University Press, 2000, p. 237).

-Hasse, N. Das Reichskriegsgericht und der Widerstand gegen nationalsozialistische Herrschaft. Berlin, 1993, S.105. See also Grover Furr. 'Evidence of Leon Trotsky's collaboration with Germany and Japa.' Cultural Logic 2009. At http://clogic.eserver.org/2009/Furr.pdf.

9. స్టాలిన్ పార్టీని నిర్లక్ష్యం చేశాడు.

కృశ్చేవ్:

'18వ కాంగ్రెస్ తర్వాత 19వ పార్టీ కాంగ్రెసు, 13 సంవత్సరాల తర్వాత జరిగింది. ఈ సంవత్సరాలలో మన పార్టీలో, మన దేశంలో అనేక ముఖ్య సంఘటనలు జరిగినప్పుడు ఇది సహజమేనా?'

'(1947) ఫిబ్రవరిలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో ఆంద్రీ ఝుడ్నోవ్ 1947 చివరన కాని, 1948 లో కాని, ఎ.సి.పి.(బి) 19వ కాంగ్రెస్ ను సమావేశ పరచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పాడు. అంతే కాకుండా, పార్టీ అంతర్గత జీవితాన్ని చైతన్యవంతం చెయ్యడానికి, పార్టీ సమావేశాలను ఏర్పాటు చెయ్యడానికి ఒక సరళమైన విధానాన్ని అనుసరించాలని అతను ప్రతిపాదించాడు. ప్రతీ సంవత్సరం ఈ సమావేశాలను ఏర్పాటు చెయ్యాలి. కేంద్ర కమిటీ ప్లీనం మొత్తం సభ్యత్వంలో ఆరవ వంతుకు తగ్గకుండా తప్పనిసరిగా కొత్త సభ్యులను చేర్చుకోవాలి.'

- Pyzhikov, A. V. 'Leningradskaia gruppa: Put' vo vlasti (1946-1949)'. Svobodnaia Mysl'3, 2001, p. 96.

కృశ్చేవ్:

'దేశభక్తి ప్రపూరిత యుద్ధం జరిగన అన్ని సంవత్సరాలలోనూ కేంద్ర కమిటీ ప్లీనం ఒక్కసారి కూడా సమావేశం కాలేదని చెప్పడం సరిపోతుంది. 1941 అక్టోబరులో కేంద్ర కమిటీ ప్లీనం సమావేశానికి పిలుపునిచ్చే ప్రయత్నం జరిగిన మాట వాస్తవమే. అప్పుడు దేశమంతటి నుండీ కేంద్ర కమిటీ సభ్యులను మాస్కోకు పిలవడం జరిగింది. వారు రెండు రోజులు ప్లీనం సమావేశం కోసం ఎదురు చూశారు, కాని ఫలితం లేకపోయింది. కేంద్ర కమిటీ సభ్యులను కలుసుకుని, మాట్లాడడానికి స్టాలిన్ ఇష్టపడలేదు. యుద్ధ కాలంలో తొలి నెలలలో స్టాలిన్ ఎంత అధైర్యంగా ఉన్నాడో, ఎంత అహంకారంగా, అలక్ష్యంగా కేంద్ర కమిటీ సభ్యుల పట్ల వ్యవహరించాడో, ఇది వెల్లడిస్తుంది.'

ఈ ప్రసంగం మాతృక, New Leader ప్రచురణకు, బోరిస్ నికోలయేవస్కీ నోట్:

'సోవియట్ అధికార మూలాలను నమ్మినట్లయితే, కృశ్చేవ్ చెప్పినది అసత్యమవుతుంది. 'సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసుల, కేంద్ర కమిటీ ప్లీనంల తీర్మానాలు, నిర్ణయాలు' (1954లో పార్టీ కేంద్ర కమిటీ యొక్క మార్క్స్-ఏంగెల్స్-లెనిన్-స్టాలిన్ ఇన్స్టిట్యూట్ ప్రచురణ) ప్రకారం, యుద్ధ కాలంలో ఒక కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం జరిగింది (1944 జనవరి 27). ఆ సమావేశంలో వివిధ యూనియన్ రిపబ్లిక్కులకు, తమ విదేశాంగ మంత్రాలయాలను ఏర్పరుచుకునే హక్కు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అంతర్జాతీయ గీతం స్థానంలో కొత్త సోవియట్ జాతీయ గీతం ఉండాలని కూడా నిర్ణయించబడింది.'

నికోలయేవస్కీ ఇంకా ఇలా చెప్పాడు: 'బహుశా 1944లో కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం జరగలేదని కృశ్చేవ్ చెప్పినది నిజమే కావచ్చు. ఒక మోసం జరిగింది: ప్లీనం సమావేశం ప్రకటించబడింది కాని ఎప్పుడూ జరుగలేదు.' (నోట్ 10).

నికోలయేవస్కీ తప్పు చెప్పాడు. 'మోసం చేసింది' కృశ్చేవే, స్టాలిన్ కాదు.

కృశ్చేవ్ ప్రసంగం 1989 రష్యన్ ముద్రణ, నోట్ 8:

'ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో, 1941 అక్టోబరు 2 తేదీ గల ఒక డిక్రీ ద్వారా, 1941 అక్టోబరు 10న ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ ప్లీనం సమావేశానికి ఒక నోటీసు ఇచ్చింది. నోటీసులో ఉన్న ఎజెండా: '1. దేశంలో సైన్య పరిస్థితి. 2) దేశ రక్షణ కోసం పార్టీ, ప్రభుత్వం చెయ్యాల్సిన పని.' ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో, 1941 అక్టోబరు 9న, ఒక డిక్రీ ద్వారా, 'యుద్ధరంగాలలో ఇటీవల ప్రకటించబడిన అత్యవసర పరిస్థితి కారణంగానూ, యుద్ధ రంగాలనుంచి ప్రముఖ కామ్రేడ్లను వెనక్కు పిలవడం సమంజసం కాదని భావించడం వలనూ', ప్లీనం సమావేశాన్ని రద్దు చేసింది.యుద్ధ సంవత్సరాలలో ఒకే ఒక్క కేంద్ర కమిటీ ప్లీనం సమావేశం, 1944 జనవరి 27న జరిగింది'.

Decisions of the January 1944 Plenum of the CC are described in a 1985 Soviet textbook. See P.N. Bobylev et al., Velikiaia Otechestvennaia Voina. Voprosy I Otvety. Moscow: Politizdat, 1985, at http://www.biografia.ru/cgi/bin/quotes.pl?oaction=show&ame=voyna083.

10. 'కేంద్ర కమిటీ ప్రిసైడియం నియంత్రణలో ఒక పార్టీ కమిషన్'; అణచివేతలలో కట్టుకథల గురించి ప్రస్తావన.

కృశ్చేవ్:

'పెద్ద ఎత్తున, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తప్పుడు కేసులకూ, తప్పుడు ఆరోపణలకూ, సోషలిస్టు చట్టబద్ధతను దుర్వినియోగం చెయ్యడానికీ సంబంధించి యన్.కె.వి.డి. సంగ్రహాలయంలో ఉన్న పత్రాలనూ, ఇతర పత్రాలనూ కమిషన్ పరిశీలించింది. ఈ తప్పుడు కేసులు అనేకమంది అమాయకుల మరణానికి కారణమయ్యాయి. 1937–38 కాలంలో 'శతృవులు'గా ముద్ర వెయ్యబడిన పార్టీ, సోవియట్, ఆర్థిక కార్యకర్తలలో చాలామంది నిజానికి ఎన్నడూ శతృవులూ, గూఢచారులూ, విధ్వంసకారులూ కానే కారు. వాళ్ళు ఎప్పుడూ నిజాయితీ పరులైన కమ్యూనిస్టులే. వాళ్ల మీద ఆ ముద్ర పడింది. తరచు క్రూరమైన చిత్రహింసలు భరించలేక, (నేరవిచారణ చేస్తున్న న్యాయమూర్తులు ఆదేశించినట్లు) అన్ని రకాల నమ్మశక్యంగాని తీవ్ర నేరాలను అంగీకరించారు.'

....

'17వ కాంగ్రెసుకు పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయిన 139 సభ్యులూ, కేండిడేట్లలో, 98 మంది, అంటే 70 శాతం, అరెస్టయి, కాల్చివేయబడ్డారు (చాలామటుకు 1937–38లలో) (హాలులో ఆగ్రహం)....కేంద్ర కమిటీ సభ్యుల విషయంలోనే కాదు, 17వ పార్టీకి హాజరయిన డెలిగేట్లలో మెజారిటీకి కూడా అటువంటి గతే పట్టింది. ఓటింగు హక్కులు కాని, సలహా హక్కులు కాని ఉన్న 1966 మంది డెలిగేట్లలోనూ, 1108 మంది, విప్లవ వ్యతిరేక నేరాల మీద అరెస్టయ్యారు, అంటే ఖచ్చితంగా మెజారిటీ కన్నా ఎక్కువే.'

- See under Ezhov, below (#17).

11. ఎనుకిడ్జే సంతకం చేసిన 1934 డిసెంబరు 1 తేదీ గల 'ఆదేశం'

కృశ్చేవ్:

'1934 డిసెంబరు 1వ తేదీ సాయంత్రం, స్టాలిన్ చొరవతో (పాలిట్ బ్యూరో అనుమతి లేకుండా – రెండు రోజుల తర్వాత గుడ్డి వేటుగా ఆమోదించబడింది)....'

The 1989 critical edition of the Russian text of Khruschev'o speech (ed. Ayermakher, K., ed. *Doklad N. S. Khruscheva o Kul' te Lichnosti Stalina na XXs' ezde KPSS. Dokumentry.* Moscow: ROSSPEN 2002) states, in n. 11:

> 'ఇది, 1934 డిసెంబరు 1న సోవియట్ యూనియన్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ 'టెర్రరిస్టు చర్యలకు సన్నాహాలు, లేదా నిర్వహణకు సంబంధించి కేసులను సరిగ్గా నిర్వహించే పద్ధతి గురించి' జారీ చేసిన డిక్రీ కు సంబంధించినది. ఈ డిక్రీ, తరువాత '1934 డిసెంబరు 1 చట్టం' అని పిలవబడి, 1956 వరకూ అమలులో ఉంది. సోవియట్ రాజ్యాంగంలో చెప్పినట్లు, యు.యస్.యస్.ఆర్. కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ డిక్రీని ధృవపరచడానికి ప్రవేశపెట్టడం జరుగలేదు.'
>
> See reproduction of the original copy from the Volkogonov Papers online at: http://chss.montclair.edu/english/furr/research/12_01_34_law.pdf.

12. కిరోవ్ హత్యలో స్టాలిన్ కు పాత్ర ఉంది అని కృశ్చేవ్ పరోక్షంగా ఆరోపించాడు

కృశ్చేవ్:

> 'కిరోవ్ హత్య జరిగిన పరిస్థితులు, వివరించలేని, నిగూఢమైన అనేక విషయాలను ఈ నాటి వరకూ కప్పిపుచ్చుతున్నాయన్న విషయం గురించి నొక్కి చెప్పాలి. ఈ పరిస్థితులను జాగ్రత్తగా పరిశోధించాల్సిన అవసరం ఉంది. కిరోవ్ ను కాపాడవలసిన వ్యక్తులనుండి, కిరోవ్ హంతకుడు నికోలయేవ్ కు సహకారం లభించిందని ఆనుమానించడానికి ఆస్కారం ఉంది. హత్య జరగడానికి ఒక నెల ముందు, అనుమానాస్పద ప్రవర్తన మీద నికోలయేవ్ అరెస్టయ్యాడు కాని విడుదలయ్యాడు. అతన్ని పరిశోధించడం కూడా జరుగలేదు. కిరోవ్ రక్షణకు నియమించబడిన ఛెకిస్టు, 1934 డిసెంబరు 2న విచారణకు తీసుకు వస్తున్నప్పుడు. 'ప్రమాదం'లో మరణించడం అనుమానించవలసిన సంఘటనే. అతను ప్రయాణించిన కారులో మరెవ్వరికీ ఏ హానీ జరుగలేదు. కిరోవ్ హత్య తరువాత, లెనిన్ గ్రాడ్ యన్.కె.వి.డి.లోని ఉన్నతాధికారులకు చిన్న చిన్న శిక్షలు మాత్రమే విధించబడ్డాయి, కాని 1937లో వారిని కాల్చివేయడం జరిగింది. కిరోవ్ హత్యను ఏర్పాటు చేసిన

వారి జాడలు తుడిచి వెయ్యడానికి వారిని కాల్చి చంపడం జరిగిందని మనం భావించవచ్చు.'

సుదోప్లాటోవ్:

'కిరోవ్ హత్యలో స్టాలిన్, లేదా యన్.కె.వి.డి యంత్రాంగ భాగస్వామ్య సిద్ధాంతానికి మద్దతుగా ఏ పత్రాలూ, సాక్ష్యాలూ లేవు....కిరోవ్ స్టాలిన్ కు ప్రత్యామ్నాయం కాదు. అతను ధృఢమైన స్టాలినిస్టులలో ఒకడు. కృశ్చేవ్ కథను తర్వాత గోర్బచేవ్, తన స్టాలిన్ వ్యతిరేక ఉద్యమంలో ఒక భాగంగా ఉపయోగించుకున్నాడు'.

- Razvedka I Kreml'Moscow, 1996, pp.60-61.

అల్లా కిరిలీనా:

'....ఏదైనా చెయ్యొచ్చు' అన్న నేటి పరిస్థితులలో, 1934 డిసెంబరు 1న ఏం జరిగిందీ అనే దాన్ని గురించి ఒక నిష్పాక్షికమైన అవగాహనకు రావాలనే ప్రయత్నం ఏమీ లేకుండా, డాక్యుమెంట్లను అన్వేషించకుండా, రచయితలు రాసే వ్యాసాలు ప్రత్యక్షమవుతున్నాయి. ఈ వ్యాసాల ప్రధాన లక్ష్యం, 'స్టాలిన్ కిరోవ్ ను హత్య చేశాడు' అని మరోమారు ప్రకటించడం. ప్రాధమిక, లేదా ద్వితీయ సాక్ష్యం లేకపోయినా, కట్టుకథలూ, నీలి వార్తలూ ఉపయోగించి ఇటువంటి వ్యాసాలు రాస్తున్నారు.'

-Neizvestniy Kirov. Moscow, 2001, p. 304. స్టాలిన్ కిరోవ్ ను చంపించాడు అనే నీలి వార్తలకు ఆధారం ట్రాట్స్కీ అని ఈ పుస్తకంలో కిరీలియా పే. 335లో వెల్లడించింది. కృశ్చేవ్, పోస్ప్ లోవ్ లు, ట్రాట్స్కీ నుంచి ఇది కాపీ చేశారని ఇది సూచిస్తుంది

ఆర్చ్ గెట్టీ:

'కిరోవ్ గురించి, ఒక ప్రత్యేక క్రమంలో కాకుండా:

1.గడచిన సంవత్సరాలలో, కిరోవ్ హత్య గురించి మూడు, బహుశా నాలుగు, 'నీలి రిబ్బన్' విచారణలు జరిగాయి. ప్రతీ విచారణా, పాలిట్ బ్యూరో జనరల్ సెక్రటరీ ఆదేశాలతో, నిజమైన సోవియట్ పద్ధతిలో, ముందే తీసుకున్న నిర్ణయంతో, ప్రారంభమైంది. స్టాలిన్ ఈ హత్యకు జినోవీవ్, ట్రాట్స్కీలను బాధ్యులను చెయ్యాలని చూశాడు; కృశ్చేవ్, గోర్బచేవ్ లు స్టాలిన్ ను బాధ్యుడిని చెయ్యాలని చూశారు. వీళ్ళందరూ తాము ఎంపిక చేసిన పరిశోధకులను నియమించారు. ఈ ప్రయత్నాలకు సంబంధించి పురాతన పత్రాలను చూసిన

తర్వాత, ఈ మూడు విచారణలలోనూ ఏదీ కూడా వారి ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని స్పష్టమైంది. ముఖ్యంగా, కృశ్చేవ్–గోర్బచేవ్ యుగ విచారణలలో, పురాతన పత్ర సంగ్రహాలయాలను జల్లెడ పట్టడం జరిగింది, ఇంటర్వ్యూలు చెయ్యడం జరిగింది. కాని ఈ హత్య వెనుక స్టాలిన్ ఉన్నాడని ఈ విచారణలు రుజువు చెయ్యలేకపోయాయి. స్టాలిన్, ప్రతిపక్షం హత్య చేసిందనే నిర్ణయానికొచ్చాడు. మాస్కో విచారణలకు ఆధారం ఇది. నమ్మశక్యం కాని ప్రతివాదుల ఒప్పుకోళ్ళ మాట అటుంచి, ఈ ముందస్తు నిర్ణయానికి మద్దతుగా ఎటువంటి సాక్ష్యమూ లేదు.'

On the H-RUSSIA discussion list, August 24, 2000. See http://tinyurl.com/hjput.

13. పాలిట్ బ్యూరోకు స్టాలిన్, ఝుడ్నోవ్ లు 1936 సెప్టెంబరు 25న పంపిన టెలిగ్రాం

కృశ్చేవ్:

'1936 సెప్టెంబరు 25న సోచీ నుండి స్టాలిన్, ఝుడ్నోవ్ లు, కగనోవిచ్, మాలటోవ్, తదితర పాలిట్ బ్యూరో సభ్యులకు, ఒక టెలిగ్రాం పంపించిన తర్వాత 1936 చివరనుండి ప్రజల అణచివేతలు చాలా ఎక్కువయ్యాయి. ఆ టెలిగ్రాంలో ఇలా ఉంది:

'కామ్రేడ్ యఝోవ్ ను తక్షణం ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ పదవికి నియమించడం చాలా అవసరం అని మేం భావిస్తున్నాం. యగోడా, తను ట్రాట్స్కీయైట్–జినోవీవైటు బ్లాక్ ను బయటపెట్టలేని అసమర్థుడినని రుజువు చేసుకున్నాడు. ఒ.జి.పి.యు. ఈ పరిణామానికి నాలుగు సంవత్సరాల వెనుకనుంది. ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలందరూ, యన్.కె.వి.డి. ప్రతినిధులలో మెజారిటీ గుర్తించారు.'

ప్రజల అణచివేతలో 'యన్.కె.వి.డి నాలుగు సంవత్సరాలు వెనుకనుంది' అనీ, నిర్లక్ష్యం చెయ్యబడ్డ పనిని 'వేగంగా పూర్తి చెయ్యాల్సిన' అవసరం ఉందనీ చెప్పే ఈ స్టాలినిస్టు సూత్రీకరణ, యన్.కె.వి.డి. అధికారులను, భారీ అరెస్టులు, కాల్చివేతల మార్గంలోకి ప్రత్యక్షంగా నెట్టింది.'

కృశ్చేవ్ తన 'రహస్య ప్రసంగం'లో టెలిగ్రాంలోని ఒక చిన్న భాగాన్ని మాత్రమే

చదివాడు. ఈ టెలిగ్రాం పూర్తి పాఠం ఈ దిగువన ఇవ్వబడింది:

CC of the VKP(b). Moscow

'కామ్రేడ్స్ కగనోవిచ్, మాలోటోవ్, తదితర పాలిట్ బ్యూరో సభ్యులకు–

మొట్టమొదటి విషయం. కామ్రేడ్ యఝోవ్ ను ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ గా శీఘ్రంగా నియమించడం చాలా అవసరమని మేము భావిస్తున్నాం. ట్రాట్స్కీయైట్–జినోవీవైట్ ముఠాను బహిరంగం చెయ్యడంలో అతను (యగోడా) స్పష్టంగా విఫలమయ్యాడు. ఈ విషయంలో ఒ.జి.పి.యు నాలుగు సంవత్సరాలు వెనుకబడింది. పార్టీ కార్యకర్తలందరూ, ఒబ్లాస్టులలోని యన్.కె.వి.డి ప్రతినిధులలో చాలామందీ, ఈ మాటే అంటున్నారు. యన్.కె.వి.డి లో యఝోవ్ డిప్యూటీగా అగ్రనోవ్ కొనసాగవచ్చు.

రెండో విషయం. రవాణా శాఖ ప్రజా కమిస్సార్ పదవి నుండి రైకోవ్ ను తొలగించి శీఘ్రంగా అతని స్థానంలో యగోడాను నియమించడం చాలా అవసరమని మేము భావిస్తున్నాం. ఈ విషయం గురించి వివరణ అవసరమని మేము అనుకోవడం లేదు. ఎందుకంటే ఇది స్పష్టంగానే ఉంది.

మూడో విషయం. కలప పరిశ్రమ ప్రజా కమిస్సార్ గా లోబోవ్ ను తొలగించి అతని స్థానంలో శీఘ్రంగా ఉత్తర ప్రాంత కమిటీ సెక్రెటరీ ఇవనోవ్ ను నియమించడం చాలా అవసరమని మేము భావిస్తున్నాం. ఇవనోవ్ కు అటవీ శాఖ గురించి తెలుసు, అతను సమర్థుడైన వ్యక్తి. ప్రజా కమిస్సార్ గా లోబోవ్ తన కర్తవ్యాన్ని సరిగా నిర్వహించడం లేదు. ప్రతీ ఏడాదీ విఫలమవుతూనే ఉన్నాడు. లోబోవ్, కలప పరిశ్రమ ప్రజా కమిస్సార్ ఇవనోవ్ కు ఫస్ట్ అసిస్టెంటుగా ఉండాలని మేము ప్రతిపాదిస్తున్నాం.

నాలుగో విషయం. పి.సి.సి (పార్టీ కంట్రోల్ కమిషన్) కు సంబంధించి, యఝోవ్ పి.సి.సి. ఛెయిర్మన్ గా కొనసాగవచ్చు. కాని అదే సమయంలో అతను తన సమయంలో (పనికి కేటాయించిన సమయంలో) పదింట తొమ్మిదివంతులు యన్.కె.వి.డి కోసం వెచ్చించగలగాలి. పి.సి.సి. లో యఝోవ్ ఫస్ట్ అసిస్టెంటుగా యకోవ్ ఎ. యకోవ్ లేవ్ ను ప్రమోట్ చెయ్యవచ్చు.

ఐదో విషయం. యఝోవ్ మా ప్రతిపాదనలకు తన అంగీకారం తెలిపాడు.

స్టాలిన్, ఝుడ్నోవ్

No. 44.25/IX.36.

-Stalin I kaganovich. Perepiska 1931-1936 gg. Moscow: ROSSPEN, 2001,

No.827, pp. 682-3. Also at
http://www.hrono.ru/dokum/193_dok/19360925stal.html and
http://www.alexanderyakovlev.org/almanah/inside/almanah-doc/56532. A slightly different translation is in the English version of this book, The Stalin-Kaganovich Correspondence, Ed.R.W. Davies, Oleg V. Khlevniuk, and E.A. Rees. New Haven, CT: Yale University Press, 2003, No. 169, pp. 359-60.

ధర్‌స్టన్ :

'నాలుగు సంవత్సరాలు అన్న పదం దేన్ని గురించి ప్రస్తావిస్తోంది? పశ్చిమ దేశాల రచయితలు సాధారణంగా ఈ పదం రియుటిన్ మెమోరాండం గురించి ప్రస్తావిస్తోందని సమాధానమిస్తారు. కాని 1936 డిసెంబరులో యఝోవ్, ఒక కేంద్ర కమిటీ ప్లీనంలో ప్రసంగిస్తూ, మళ్ళీ ఇలా అన్నాడు: '1932 చివరన టెర్రర్ మీద ఆధారపడిన జినోవీవైట్–ట్రాట్స్కీయైట్ ముఠా ఒకటి ఏర్పడింది' (n.83, p. 244 to this passage cites an archival document. The partial transcript of the December 1936 CC Plenum printed in VI I/95, pp.5-6 mentions these same points, but without the word 'block', and without the direct quotation here). (p.35).

జాన్సెన్ & పెట్రోవ్:

'నాలుగు సంవత్సరాలు అన్న పదం 1932లో ఒక ట్రాట్స్కీయైట్–జినోవీవైట్ ముఠా నిర్మాణం గురించి చెబుతుంది. ఈ ముఠా ను 1936 జూన్–జూలై తర్వాత మాత్రమే కనుగొనడం జరిగింది....(p. 54).'

14. 1937 ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ నివేదిక

కృశ్చేవ్:

'1937 ఫిబ్రవరి–మార్చిలలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, 'పార్టీ పనిలో లోపాలు – ట్రాట్స్కీయైట్లనూ, రెండు ముఖాల వారినీ నిర్మూలించడానికి పద్ధతులు' అన్న పేరుతో స్టాలిన్ సమర్పించిన నివేదికలో, మనం సోషలిజం వైపుకు ప్రయాణించిన కొలదీ వర్గ పోరాటం తీవ్రమవుతుందనే నెపంతో,

విస్తృత భీభత్స (మాస్ టెర్రర్) విధానాన్ని సైద్ధాంతికంగా సమర్థించడానికి చేసిన ప్రయత్నం ఉంది. చరిత్రా, లెనినూ తనకు ఇది నేర్పారని స్టాలిన్ చెప్పాడు.'

లెనిన్, ఇంచుమించు స్టాలిన్ చెప్పినదే చెబుతూ:

'వర్గాల నిర్మూలనం చాలాకాలం జరిగే, కఠినమైన, పట్టువిడవకుండా జరిగే వర్గ పోరాటానికి సంబంధించిన విషయం. ఈ వర్గ పోరాటం (పాత సోషలిజానికీ, పాత సోషల్-డెమోక్రసీకి చెందిన మందబుద్ధులు (philistines) ఊహించినట్లు), పెట్టుబడి అధికారాన్ని కూలద్రోయగానే, బూర్జువా రాజ్యాన్ని నాశనం చెయ్యగానే, కార్మిక వర్గ నియంతృత్వం ఏర్పడగానే, అదృశ్యమైపోదు. అది రూపాలు మాత్రమే మారుస్తుంది. అనేక అంశాలలో మరింత తీవ్రమవుతుంది.'

-Lenin, V.I. 'Prive vengerskim rabochim. 27 maia 1919 g. 'Complete Works (Russian: Polnoe Sobranie Sochinenii, v. 38, p. 387. 1929 ఏప్రిల్ లో, 'బోల్షివిక్ పార్టీలో మితవాద పెడధోరణి గురించి' స్టాలిన్ చేసిన ప్రసంగంలో ఈ భాగాన్ని ఉటంకించాడు. At http://www.hrono.ru/libris/stalin/12-9-html.

1937 ఫిబ్రవరి-మార్చిలో జరిగిన ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ ప్లీనంలో, కృశ్చేవ్ ఉదహరించిన శీర్షికతో స్టాలిన్ ఒక నివేదికను సమర్పించినది నిజమే. కాని ఆ నివేదికలో 'మనం సోషలిజం వైపు ప్రయాణించిన కొలదీ' వర్గ పోరాటం **తీవ్రమై తీరాలని** సూచించేదేమీ లేదు.

తన రహస్య ప్రసంగంలో కృశ్చేవ్ చేసిన ఈ వక్రీకరణ గురించి, రిచర్డ్ కొసొలపోవ్ ఇలా రాశాడు:

'అంతులేకుండా. మళ్ళీ మళ్ళీ 'స్టాలినిస్టు' థీసిస్ అని చెప్పబడే పై థీసిస్ వాస్తవానికి స్టాలిన్ నివేదికలో కాని, ముగింపు ప్రసంగంలో కాని లేదు. 'మనం సోషలిజం వైపు వేసిన ప్రతీ అడుగు తోనూ వర్గ పోరాటం మెల్లిగా నశించిపోతుందనీ, మనం ఏ మేరకు విజయాలు సాధిస్తామో ఆ మేరకు వర్గ శత్రువు బలహీనపడతాడనీ చెప్పే తుప్పు పట్టిన సిద్ధాంతాన్ని తోసిపుచ్చవలసిన, నాశనం చెయ్యవలసిన' అవసరం ఉందని స్టాలిన్ చెప్పిన మాట నిజమే. 'వర్గ పోరాటంలో ఒక కొస యు.యస్.యస్.ఆర్. సరిహద్దుల లోపల ఉంటే, మరో కొస మనల్ని చుట్టుముట్టి ఉన్న బూర్జువా రాజ్యాల సరిహద్దులకు విస్తరించింది' అని కూడా స్టాలిన్ నొక్కి చెప్పాడు. కాని అతను ఎన్నడూ 'వర్గ పోరాటం తీవ్రమవుతుంది' అని 1930 దశకం రెండో భాగంలో

సూత్రీకరించలేదు. ఈ రెండో భాగంలో యు.యస్.యస్.ఆర్ ఆర్థిక వ్యవస్థలో సోషలిస్టు రూపాల ప్రాబల్యాన్ని గేరంటీ చెయ్యడం జరిగింది. విజయవంతమైన సోషలిష్టు రాజ్యాంగం ఆమోదించబడింది...'

-R.K. Kosolapov, 'Uverenno torit' tropy v buduschchee. Doklad 'O resheniiakh XX i XXII s' ezdov KPSS po voprosu 'O kul' te lichnosti i ego posledstviiakh'. (2003. At http://www.cea.ru/shenin/news/news20.htm

1937, మార్చి 3వ తేదీన స్టాలిన్ సమర్పించిన నివేదికలోని 7వ అంశం, 1937 మార్చి 29 ప్రావ్దా పత్రికలో ప్రచురించబడింది.

'7. మనం సోషలిజం వైపు వేసిన ప్రతీ అడుగు తోనూ వర్గ పోరాటం మెల్లిగా నశించిపోతుందనీ, మనం ఏ మేరకు విజయాలు సాధిస్తామో ఆ మేరకు వర్గ శత్రువు బలహీనపడతాడనీ చెప్పే తుప్పు పట్టిన సిద్ధాంతాన్ని తోసి పుచ్చాలి, నాశనం చెయ్యాలి.

ఇది పనికిమాలిన సిద్ధాంతం మాత్రమే కాదు, ప్రమాదకరమైన సిద్ధాంతం కూడా. ఇది మన ప్రజలను జోకొడుతుంది, వలలో చిక్కుకునేలా చేస్తుంది, సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి వర్గ శత్రువు ధైర్యం కూడదీసుకుని నిలబడేలా చేస్తుంది.

మనం పురోగమించిన కొలదీ, మనం మరిన్ని విజయాలు సాధించిన కొలదీ, ముక్కచెక్కలైన దోపిడీ వర్గాల అవశేషాల ఆగ్రహం మరింత ఎక్కువవుతుంది. /పేజీ 30/

వాళ్ళు తీవ్రమైన పోరాట రూపాలను అవలంబించినప్పుడు సోవియట్ ప్రభుత్వానికి మరింత హాని తలపెట్టాలని చూస్తారు. మునిగిపోయేవాడు గడ్డిపరకను పట్టుకున్నట్లుగా వాళ్ళు దేనికైనా తెగించి పోరాడుతారు.

యు.యస్.యస్.ఆర్. లో ఓడిపోయిన శక్తుల అవశేషాలు ఒంటరిగా లేవన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. యు.యస్.యస్.ఆర్. సరిహద్దులకావలనున్న మన శత్రువులనుండి వారికి ప్రత్యక్షంగా సహాయం లభిస్తోంది. వర్గ పోరాటం యు.యస్.యస్.ఆర్. సరిహద్దులకే పరిమితమవుతుందని భావించడం పొరపాటు. వర్గ పోరాటంలో ఒక కొస యు.యస్.యస్.ఆర్. సరిహద్దుల లోపల ఉంటే, మరొక కొస మనల్ని చుట్టుముట్టిన బూర్జువా దేశాలలో ఉంది. ఓడిపోయిన శక్తుల అవశేషాలకు ఇది తెలుసు. అది తెలుసు కాబట్టే, వాళ్ళు భవిష్యత్తులో కూడా తెగించి పోరాడుతూనే ఉంటారు.

చరిత్ర మనకు నేర్పే పాఠం ఇది. లెనినిజం మనకు చెప్పే పాఠం ఇది.

ఇదంతా మనం గుర్తుంచుకోవాలి, అప్రమత్తంగా ఉండాలి.'

- Joseph Stalin, Mastering Bolshevism. NY: Workers Library Pubs, 1937, pp.1-40. http://www.marx2mao.com/Stalin/MB37.html.

రాజకీయ శిక్షణ గురించీ, ప్రతీ ఉన్నతోద్యోగీ తన స్థానంలో తనే మరొకరిని నియమించడం గురించి స్టాలిన్ ప్రతిపాదన:

'నాయకత్వ స్థానంలో ఉన్న కేడర్ సైద్ధాంతిక స్థాయినీ, రాజకీయ సామర్థ్యాన్నీ పెంచడం, పదవోన్నతి కోసం ఎదురు చూస్తున్న కొత్తవారికి నాయకత్వ స్థానంలో ప్రవేశం కల్పించడం, ఆ విధంగా మన నాయకత్వ శ్రేణులను విస్తరింప చెయ్యడం మన కర్తవ్యం.

దీనికి మనం ఏం చెయ్యాలి?

మొట్టమొదట మనం, మన పార్టీ యూనిట్ల సెక్రటరీలతో ప్రారంభించి, ప్రాంతీయ సెక్రటరీలకూ, రిపబ్లికన్ పార్టీ సంస్థలకూ, ఒక నిర్దిష్ట కాలంలో, తమ డెప్యూటీలుగా పని చెయ్యడానికి సమర్థులైన ఇద్దరు పార్టీ కార్యకర్తలను ఎంపిక చెయ్యాలని ఒక ప్రతిపాదన చెయ్యాలి.

ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తవచ్చు. అటువంటి వ్యక్తులు లేనప్పుడు, ఈ అర్హతలకు తగ్గ కార్యకర్తలు లేనప్పుడు, ఒక్కొక్కరికి ఇద్దరు డెప్యూటీలను ఎక్కడనుంచి తీసుకురాగలం? ఇది తప్పు కామ్రేడ్స్. మన దగ్గర వేలమంది సమర్థులైన, ప్రతిభ గల కామ్రేడ్స్ ఉన్నారు. వాళ్ళని మనం గుర్తించాలి, సకాలంలో ఉన్నత పదవుల్లో నియమించాలి. ఆ విధంగా వారు తమ పాత స్థానాల్లో చాలా కాలం ఉండిపోయి నీరసించి పోకుండా చూడాలి. వెతకండి. మీకు తప్పకుండా (అటువంటి కార్యకర్తలు) దొరుకుతారు.

అంతేకాకుండా, పార్టీ సెక్రటరీలకు శిక్షణ ఇచ్చి తగిన విధంగా తీర్చిదిద్దడానికి ప్రతీ ప్రాంతీయ కేంద్రంలోనూ నాలుగు నెలల పార్టీ తరగతులు ప్రారంభించాలి. ప్రాథమిక పార్టీ సంస్థల (యూనిట్ల) సెక్రటరీలందరినీ ఈ తరగతులకు పంపించాలి. ఈ శిక్షణ పూర్తి అయి వాళ్ళు తిరిగి తమ యూనిట్లను చేరుకున్నాక, వారి డిప్యూటీలనూ, ప్రాథమిక పార్టీ సంస్థలలో అత్యంత సమర్థులైన సభ్యులనూ ఈ తరగతులకు పంపించాలి.

అంతే కాకుండా, జిల్లా సంస్థల ఫస్ట్ సెక్రటరీలకు రాజకీయంగా తగిన శిక్షణ ఇవ్వడానికి, యు.యస్.యస్.ఆర్. లో 8–నెలల లెనిన్ తరగతులను చాలా ముఖ్యమైన కేంద్రాలలో పదింటిలో ఏర్పాటు చెయ్యాలి.

జిల్లా, ప్రాంతీయ పార్టీ సంస్థల ఫస్ట్ సెక్రటరీలను ఈ తరగతులకు

పంపించాలి. ఈ శిక్షణ పూర్తి అయి, వారు తిరిగి తమ స్థానాలకు చేరుకున్నాక, వారి డిప్యూటీలనూ, జిల్లా, ప్రాంతీయ సంస్థలలో అత్యంత సమర్థులైన సభ్యులనూ ఈ తరగతులకు పంపించాలి.

అంతే కాకుండా, పట్టణ పార్టీ సంస్థల సెక్రెటరీల సైద్ధాంతిక, రాజకీయ స్థాయిని పెంచడానికీ, చరిత్ర, పార్టీ (పాలిసీ) విధానాల అధ్యయనం చెయ్యడానికీ, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో 6 నెలల తరగతులను నిర్వహించాలి. పట్టణ పార్టీ సంస్థల మొదటి, రెండవ సెక్రెటరీలను ఈ తరగతులకు పంపించాలి. ఈ శిక్షణ పూర్తి అయి, వారు తిరిగి తమ స్థానాలకు చేరుకున్నాక, పట్టణ పార్టీ సంస్థలలో అత్యంత సమర్థులైన సభ్యులను ఈ తరగతులకు పంపించాలి.

చివరగా, సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్గత, అంతర్జాతీయ విధానానికి సంబంధించిన సమస్యలను చర్చించడానికి ఒక 6 నెలల సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలి.

డివిజన్ల, రాష్ట్ర సంస్థల, జాతీయ కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీల ఫస్ట్ సెక్రెటరీలను ఈ సమావేశానికి పంపించాలి. ఈ కామ్రేడ్లు, మన పార్టీ కేంద్ర కమిటీ నాయకుల స్థానంలో పని చెయ్యడానికి, ఒక్కరిని కాకుండా అనేకమందిని తయారు చెయ్యాలి. ఇది మనం చెయ్యాలి, చేసి తీరాలి.'

- Joseph Stalin, Mastering Bolshevism. NY: Workers Library Pubs, 1937, pp.36-38. At http://www.marx2mao.com/Stalin/MB37.html.

ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ మరొక నివేదికను సమర్పించాడు. మార్చి 5 న సమర్పించిన ఈ నివేదిక ముగింపు నివేదిక:

'ఇక్కడ ప్రశ్న ఇది – ట్రాట్స్కీయిజం యొక్క జర్మన్–జపనీస్ ఏజెంట్లను ఆచరణలో ఎలా నాశనం చెయ్యాలి? ఎలా నిర్మూలించాలి? దీనర్థం, మనం నిజమైన ట్రాట్స్కీయిట్లనే కాకుండా, ఏదో ఒక సమయంలో ట్రాట్స్కీయిజం వైపు మొగ్గి, ఆ తర్వాత చాలా కాలం క్రితమే ట్రాట్స్కీయిజాన్ని వదలివేసిన వారిని కూడా నిర్మూలించాలనా? విధ్వంస కార్యకలాపాలు సాగిస్తున్న నిజమైన ట్రాట్స్కీయిట్ ఏజెంట్లనే కాకుండా, ట్రాట్స్కీయిటో మరెవ్వరో ఒకప్పుడు నడిచిన వీధిలో నడిచిన వారిని కూడా నిర్మూలించాలనా? ప్లీనం సమావేశంలో అటువంటి మాటలు వినిపించాయి. తీర్మానాన్ని ఆ విధంగా వ్యాఖ్యానించడం సరియైనదేనని మనం భావించగలమా?

కాదు, అది సరియైనదని మనం భావించలేం. ఈ ప్రశ్న గురించి

పరిశీలించేటప్పుడు, ఇతర ప్రశ్నలను పరిశీలించినప్పుడు చేసే విధంగానే, **వ్యక్తుల మధ్య తేడాలను పరిగణలోకి తీసుకునే (individual, differentiated) ఒక విధానం ఉండాలి.** ఒకే కొలబద్దతో అందరినీ కొలవకూడదు. అటువంటి విచక్షణారహిత విధానం నిజమైన ట్రాట్స్కీయిట్ విధ్వంసకారులకు, గూఢచారులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి హాని చేస్తుంది.

బాధ్యతాయుతమైన స్థానాలలో ఉన్న మన కామ్రేడ్స్ లో కొంతమంది మాజీ ట్రాట్స్కీయిట్లు ఉన్నారు. వీళ్ళు చాలా కాలం క్రితమే ట్రాట్స్కీయిజాన్ని విడిచిపెట్టారు. ఏ నాడూ ట్రాట్స్కీయిజం వైపు మొగ్గని కొంతమంది గౌరవనీయులైన కామ్రేడ్స్ కంటే ఇప్పుడు వారు ట్రాట్స్కీయిజంతో తీవ్రంగా పోరాడుతున్నారు. అటువంటి కామ్రేడ్స్ ను ఇప్పుడు తప్పుపట్టడం తెలివితక్కువతనం అవుతుంది.

మన కామ్రేడ్స్ లో ఊగిసలాటలేకుండా ట్రాట్స్కీయిజానికి సైద్ధాంతికంగా వ్యతిరేకంగా నిలిచిన కామ్రేడ్స్ ఉన్నారు. అయినా వారు ట్రాట్స్కీయిస్టులతో వ్యక్తిగత సంబంధాలు కొనసాగించారు.

/పేజీ 44/

ట్రాట్స్కీయిజం యొక్క నిజరూపం బయటపడగానే ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా వారు ఈ సంబంధాలు తెంచివేసుకున్నారు. ట్రాట్స్కీయిట్లతో తమ వ్యక్తిగత, స్నేహపూర్వక సంబంధాలను తక్షణం తెంచుకోకుండా, ఆలస్యంగా తెంచుకోవడం మంచిది కాదు. కాని అటువంటి కామ్రేడ్స్ ను ట్రాట్స్కీయిట్లతో కలిపి చూడడం మూర్ఖత్వం అవుతుంది...' (వక్కాణింపు నాది – గ్రోవర్ ఫర్).

ఆ నివేదికలో మరో చోట, అటువంటి సామూహిక విధానానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ స్టాలిన్ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పాడు (పే. 58–9):

'7. చివరగా, మరో ప్రశ్న. కొంతమంది (individual) పార్టీ కామ్రేడ్ల స్థితి గురించీ, పార్టీ నుండి సభ్యులను తొలగించే ప్రశ్న గురించీ, తొలగించబడిన సభ్యులకు పార్టీ సభ్యత్వ హక్కును పునరుద్ధరించే ప్రశ్న గురించీ, కొంతమంది పార్టీ కామ్రేడ్ల నిర్దయతో కూడిన అధికారిక బ్యూరోక్రాటిక్ ధోరణికి సంబంధించిన ప్రశ్న గురించీ మాట్లాడుతున్నాను.

వాస్తవమేమిటంటే మన పార్టీ నాయకులలో కొంతమంది ప్రజల పట్ల, పార్టీ సభ్యుల పట్ల, కార్యకర్తల పట్ల శ్రద్ధ చూపించడం లేదు. అంతేకాకుండా, వారు పార్టీ సభ్యుల పరిశీలన చెయ్యరు, సభ్యుల హృదయంలో ఏముందో,

ఎలా అభివృద్ధి చెందుతున్నారో వారికి తెలియదు. సాధారణ కార్యకర్తల గురించి తెలియదు. ఆ కారణంగా వారు పార్టీ సభ్యుల పట్ల వ్యక్తిగత పద్ధతిని అనుసరించరు. అటువంటి వ్యక్తిగత పద్ధతి లేనందువలన, పార్టీ సభ్యుల, పార్టీ కార్యకర్తల పనిని అంచనా వేసేటప్పుడు, వారు తరచు తమకు తోచిన విధంగా, ఏ ఆధారం లేకుండా పొగడడం కాని, లేదా అణగదొక్కడం కాని చేస్తుంటారు. లెక్కలేకుండా వేల సంఖ్యలో పార్టీనుంచి తొలగిస్తుంటారు.

సాధారణంగా అటువంటి నాయకులు, 'యూనిట్ల'నూ, విడివిడిగా పార్టీ సభ్యులనూ, వారి పరిస్థితినీ పట్టించుకోకుండా, వేలల్లో ఆలోచించడానికి ప్రయత్నిస్తుంటారు. మన పార్టీలో 20 లక్షలమంది సభ్యులున్నారనీ, పార్టీ నుంచి వేలమంది సభ్యులను తొలగించడం అల్ప విషయమనీ, వేలమంది సభ్యుల తొలగింపు పార్టీ స్థితిలో ఏ మార్పూ తీసుకురాదనీ వారు అనుకుంటారు. సారంలో పార్టీ వ్యతిరేక ధోరణి ఉన్న వ్యక్తులు మాత్రమే పార్టీ సభ్యుల పట్ల అటువంటి విధానాన్ని అవలంబించగలరు.'

- Joseph Stalin, Mastering Bolshevism. NY: Workers Library Pubs, 1937, pp. 40-63. At http://www.marx2mao.com/Stalin/MB37.html. ఈ ప్రచురణలో ఇక్కడ మార్చి 5 బదులు మార్చి 3 అని తప్పుగా ఉంది కాని శీర్షిక మాత్రం సరిగానే 'ముగింపు ప్రసంగం' అని ఉంది.

బుఖారిన్, రైకోవ్ ల విచారణ కమిషన్ గురించి స్టాలిన్ నివేదిక. ఫిబ్రవరి 27, 1937 (గెట్టీ & నౌమోవ్ చూడండి. 409–11, Russian text in voprosy Istorii 1/94, 12-13, for whole text).

ఈ నివేదిక గురించి గెట్టీ, నౌమోవ్ లు:

'ఇటువంటి నివేదికలను స్టాలిన్ స్వయంగా సమర్పించడం చాలా అసాధారణమైన విషయం. స్టాలిన్ ఇలా స్వయంగా నివేదికను సమర్పించడం పార్టీ చరిత్రలో ఇది మొట్టమొదటి సారి, ఈ ఒక్కసారి మాత్రమే. ఈ నివేదిక పాఠం రహస్యంగా ఉంది. స్టెనోగ్రాఫిక్ రిపోర్టుల ఏ పాఠాంతరంలోనూ ఇది ఎప్పుడూ ప్రచురించబడలేదు. ప్లీనంకు సంబంధించిన ఇతర పత్రాలతో పాటు దీన్ని పార్టీ సంగ్రహాలయంలోకి పంపించలేదు.....బుఖారిన్ గురించి అస్పష్టమైన, వైరుధ్యపూరితమైన ఈ నిర్ణయానికి సంబంధించిన నకలు (transcript), తీవ్రంగా ఎడిట్ చెయ్యబడిన, పరిమితమైన సర్క్యులేషన్ గల స్టెనోగ్రాఫిక్ రికార్డులో కూడా చేరలేదు. ఈ రికార్డు ప్లీనం ఫిబ్రవరి 27న – వాస్తవంగా ప్లీనం ప్రారంభమైన నాలుగు రోజుల తర్వాత – జరిగిందని

చూపిస్తుంది. (411).

పురాతన మూలాలను అధ్యయనం చెయ్యడంలో కొత్త పుంతలు తొక్కిన చరిత్రకారుడు యూరీ ఝుకోవ్, ప్రచురించబడని 1937 ఫిబ్రవరి–మార్చిల కేంద్ర కమిటీ ప్లీనం తీర్మానాన్ని ఉదహరించి, ఇలా వ్యాఖ్యానించాడు:

'స్టాలిన్ నివేదిక మీద ఆధారపడిన తీర్మానం, స్టాలిన్ అంతిమ మాటలుగా చెప్పబడే 'ట్రాట్స్కీయిస్టులను వేటాడే' (witch-hunt)' ఉద్యమానికి భిన్నమైనది. గత కొన్ని సంవత్సరాలలోనూ ఒక సంప్రదాయంగా చేసినట్లే ఏ వ్యాఖ్యానం చెయ్యకుండా ప్లీనం సభ్యులు ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించారు. 'ట్రాట్స్కీయిస్టు–ఫాసిస్టుల దేశద్రోహ, గూఢచార, విధ్వంసక కార్యకలాపాలు' అన్న పదం ఒకే ఒక్కసారి, అది కూడా పీఠికలో మాత్రమే, ప్రస్తావించబడింది. పార్టీ సంస్థల, సంస్థల నాయకుల పనిలో తీవ్రమైన లోపాలను చెప్పడానికి మాత్రమే ఆ పదాలను ఉపయోగించడం జరిగింది. తీర్మానం ఈ క్రింద పేర్కొన్న వాటి గురించి ప్రత్యేకించి వివరించింది:

1. పార్టీ సంస్థలు ఆర్థిక కార్యకలాపాలలో మునిగిపోయి, తమ పార్టీ–రాజకీయ నాయకత్వ కార్యకలాపాల నుండి దూరమయ్యాయి. 'వ్యవసాయరంగ ప్రజా కమిస్సారియేట్ స్థానిక సంస్థలను (పార్టీ సంస్థలు – అను) తమకు లోబరుచుకుని ఆ స్థానిక సంస్థలకు స్వస్తి చెప్పాయి. వాటి స్థానాన్ని ఆక్రమించాయి. సంకుచిత ఆర్థిక రంగ నాయకులుగా మారాయి.'

2. మన పార్టీ నాయకులు పార్టీ–రాజకీయ పనినుండి, ఆర్థిక, ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యమాల వైపు మళ్ళారు. ఆ విధంగా తాము పని చెయ్యవలసిన ప్రధాన పునాదిని నగరం నుంచి ఒబ్లాస్ట్ కు క్రమంగా మార్చారు. కార్మిక వర్గం ఉండే నగరాన్ని ఒబ్లాస్ట్ లో రాజకీయ, సాంస్కృతిక నాయకత్వ శక్తిగా కాక, ఒబ్లాస్ట్ లో ఉండే అనేక విభాగాలలో ఒకటిగా చూశారు.

3. మన పార్టీ నాయకులకు సైద్ధాంతిక పని పట్ల ఆసక్తి తగ్గడం ప్రారంభమైంది. పార్టీ, పార్టీయేతర ప్రజలను పార్టీ తరహాలో రాజకీయంగా అభివృద్ధి చేసే పనిని విడిచిపెట్టడం ప్రారంభించారు.

4. మన తప్పులను విమర్శించడం పట్లా, పార్టీ నాయకుల ఆత్మ విమర్శల పట్లా ఆసక్తి చూపడం లేదు.

5. పార్టీ సభ్యులకు ప్రత్యక్షంగా బాధ్యులం అనే విషయాన్ని విస్మరించడం ప్రారంభించారు... ఎన్నికల స్థానంలో కో–ఆప్టేషన్ వద్ధతిని ప్రవేశపెడుతున్నారు... ఈ విధంగా ఒక బ్యూరోక్రాటిక్ సెంట్రలిజం (నిర్వహకుశాధికార కేంద్రీకృత వ్యవస్థ – అను) ఏర్పడింది.

6. తీర్మానం కార్యకర్తల పని మీద కూడా దృష్టి కేంద్రీకరించింది: 'కార్యకర్తలతో లాంఛన ప్రాయంగా, బ్యూరోక్రాటిక్ వద్ధతిలో వ్యవహరించకూడదు. వాస్తవ పరిస్థితిని అనుసరించి, అంటే ప్రప్రధమంగా రాజకీయ దృక్కోణాన్ననుసరించి (రాజకీయంగా వాళ్ళు నమ్మదగిన వారా, కాదా), రెండోది, వారి పని దృక్కోణం నుంచి (వారికిచ్చిన పనిని నిర్వహించడానికి సమర్థులవునా, కాదా), వ్యవహరించాలి.

7. పార్టీ సంస్థల నాయకులు 'ప్రజల పట్లా, పార్టీ సభ్యుల పట్లా, కార్యకర్తల పట్లా అవసరమైన శ్రద్ధ చూపించడం లేదు.....ప్రజల, పార్టీ సభ్యుల, పార్టీ కార్యకర్తల పట్ల అటువంటి శ్రద్ధ లేని సంబంధాల వలన, పార్టీలో ఒక భాగంలో అసంతృప్తి, ఆగ్రహం కృత్రిమంగా సృష్టించబడుతోంది.'

8. చివరగా పార్టీ తీర్మానం, చదువు లేకపోయినా పార్టీ నాయకులు తమ విద్యా స్థాయిని పెంచుకోవాలని అనుకోవడం లేదనీ, అధ్యయనం చెయ్యడం లేదనీ, (నూతన పరిస్థితులకు అనుగుణంగా) మారడం లేదనీ పేర్కొంది. ఈ విధంగా పార్టీ పనిలో గుర్తించబడిన నిజమైన లోపాలను తక్షణం తొలగించాలనే డిమాండును పార్టీ తీర్మానం సహజంగానే ప్రతిధ్వనించింది. 1–8 అంశాలలో, స్థానిక సంస్థల స్థానంలో పార్టీ సంస్థలు అధికారాన్ని చేపట్టే పద్ధతినీ, స్థానిక సంస్థలను రద్దు చెయ్యడాన్నీ, ఖండించింది. తక్షణం కేవలం పార్టీ తరహా రాజకీయ పని వైపు తిరిగి మళ్ళాలనీ, ముఖ్యంగా ఈ పనిని నగరానికి బదిలీ చెయ్యాలనీ, పత్రికల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలనీ, తీర్మానం పేర్కొంది. 9–14 అంశాలలో, 'ఒబ్లాస్ట్ కమిటీల, ప్రాంతీయ కమిటీల, పార్టీ, నగర కార్యకర్తల సమావేశాలు మొదలైన వాటిని, పెరేడ్లుగానూ, ప్రదర్శనలగానూ మార్చడాన్నీ, పార్టీ నాయకులను గొంతులు పెంచి కీర్తించడాన్నీ' ఖచ్చితంగా తిరస్కరించింది. పార్టీ సంస్థలు ప్లీనంకు బాధ్యులుగా ఉండే పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టాలంది. పార్టీ సంస్థలలో కో–ఆప్టేషన్ పద్ధతిని ఆపు చెయ్యాలంది. 15–18 అంశాలలో, కార్యకర్తల పనికి సంబంధించి మౌలికంగా ఒక నూతన పద్ధతి గురించి చర్చించడం జరిగింది. 19–25 అంశాలలో, పార్టీ నాయకులకు మళ్ళీ శిక్షణ ఇవ్వాలనే ఆదేశం ఉంది.

- IUrii Zhukov. Inoi Stalin. Politicheskie reform v SSSR v 1933-1937 gg. Moscow, Vagrius, 2003, pp. 360-363 and notes on p. 506, referring to the archieves at RGASPI F.17 Op. 2 D. 612 Vyp. III L. 49 ob.-50.

15. 'అనేకమంది సభ్యులు, ముఖ్యంగా పొస్తిషేవ్, సామూహిక అణచివేతను (Mass repression) ప్రశ్నించారు'

కృశ్చేవ్:

'1937 ఫిబ్రవరి–మార్చిలలో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో, 'రెండు ముఖాల'తో పోరాటం అనే నెపంతో సామూహిక అణచివేత సరియైనదేనా, అని అనేకమంది సభ్యులు ప్రశ్నించారు.'

కామ్రేడ్ పొస్తిషేవ్ ఈ సందేహాలను చాలా సమర్థవంతంగా వ్యక్తీకరించాడు. అతను ఇలా అన్నాడు:

'తీవ్రమైన పోరాటాల కాలం ముగిసిందని నేను సూత్రీకరించాను. వెన్నెముకలేని పార్టీ సభ్యులు ముక్కచెక్కలయ్యారు, లేదా శత్రు శిబిరంలో చేరారు. ఆరోగ్యకరమైన శక్తులు పార్టీ కోసం పోరాడాయి. పారిశ్రామికీకరణ, వ్యవసాయ సమిష్టీకరణ సంవత్సరాలు ఇవి. తీవ్రమైన ఈ పోరాటాల యుగం గడచిన తర్వాత, కార్పోవ్, అతని లాంటి వారూ శత్రు శిబిరంలో చేరడం సాధ్యమని నేను ఎన్నడూ అనుకోలేదు (యుక్రేనియన్ కేంద్ర కమిటీలో కార్పోవ్ ఒక కార్యకర్త. పోస్తీషేవ్ కు బాగా తెలుసు). ఇప్పుడు, సాక్ష్యం ప్రకారం, ట్రాట్స్కీయిట్లు కార్పోవ్ ను 1934లో రిక్రూట్ చేసుకున్నట్లు కనుపిస్తోంది. పార్టీ శత్రువులకు వ్యతిరేకంగానూ, సోషలిజం కోసమూ పట్టువిడవని పోరాట మార్గంలో చాలా దూరం నడిచిన నిజాయితీగల పార్టీ సభ్యుడెవరూ 1934లో శత్రు శిబిరంలో చేరుతాడని నేను వ్యక్తిగతంగా నమ్మడంలేదు. ఇది నేను నమ్మను.... **గడ్డు సంవత్సరాలలో పార్టీతో ప్రయాణించి. ఆ తర్వాత 1934లో ట్రాట్స్కీయిట్లతో చేతులు కలవడం ఎలా సాధ్యమో నేను ఊహించలేకపోతున్నాను. ఇది అసహజమైన విషయం...'**

ఫిబ్రవరి–మార్చి కేంద్ర కమిటీ ప్లీనంలో పొస్తిషేవ్ తన ప్రసంగంలో వాస్తవంగా చెప్పినదాన్ని కృశ్చేవ్ ఉద్దేశపూర్వకంగానూ, తీవ్రంగానూ వక్రీకరించాడు. పొస్తిషేవ్ వ్యాఖ్యాన పాఠం ఇప్పుడు ప్రచురింపబడింది. Voprosy Istorii Nos.5-6, 1995, pp.3-8. This part is on p.4.

'కీవ్ ఒబ్లాస్ట్ కమిటీలో నా తప్పుల గురించి చెప్పడానికి ఇక్కడ నేను కొంచెం ఆగుతాను. నాకు చాలా సమీపంలో కూర్చున్న వ్యక్తులను నేను వ్యక్తిగతంగా ఎలా గమనించలేకపోయాను? చాలా కాలం వాళ్ళతో కలిసి

పని చేశాను కనుక వాళ్ళను ఎందుకు గమనించలేకపోయాను?

.....ఉదాహరణకు కార్పోవ్. అతన్ని నేను చాలా నమ్మాను. కార్పోవ్ పది సంవత్సరాలు నిరంతరాయంగా పార్టీ పనిలో ఉన్నాడు. అతను యుక్రేయిన్ జాతీయుడు, యుక్రేయిన్ భాష మాట్లాడుతాడు, యుక్రేయిన్ గురించి తెలుసు, యుక్రేయిన్ లో పుట్టి పెరిగాడు. అందుచేత అతన్ని నా కూడా తీసుకువెళ్ళాను. నాకే కాదు, అనేక మంది పార్టీ కామ్రేడ్స్ కు కూడా అతను ఒక మంచి వ్యక్తిగా తెలుసు.

నేను ఎందుకు దారి తప్పాను? 1923–24లో నా కళ్ళ ఎదురుగా కార్పోవ్ ట్రాట్స్కీయిట్లతో పోరాడాడు. కీవ్ లో కూడా వాళ్ళతో పోరాడాడు... **తీవ్రమైన పోరాటాల కాలం ముగిసిందని నేను సూత్రీకరించాను.** ఈ కాలంలో కొంతమంది **ముక్కచెక్కలైపోవడం కాని** లేదా తమ కాళ్ళమీద ధృఢంగా నిలబడడం కాని, లేదా **శత్రు శిబిరంలో చేరడం కాని** లాంటి పరిణామాలు సంభవించాయి. **పారిశ్రామికీకరణ, సమిష్టి వ్యవసాయ ఉద్యమం సంవత్సరాలలో,** పార్టీకి, శత్రువుకూ మధ్య తీవ్రమైన పోరాటం జరిగింది. ఈ తీవ్రమైన యుగం గడచిన తర్వాత ఎవరైనా శత్రువు శిబిరంలోకి వెళ్ళడం సాధ్యమని నేను ఎప్పుడూ ఊహించలేదు. 1934లో అతను శత్రువులతో చేతులు కలిపాడనీ, ఒక శత్రువుగా మారాడని ఇప్పుడు తెలుస్తోంది. ఇది నమ్మవచ్చు, నమ్మకపోవచ్చు. **పార్టీ శత్రువులకు వ్యతిరేకంగానూ. సోషలిజం కోసమూ పట్టువిడవని పోరాట మార్గంలో చాలా దూరం నడిచిన ఒక వ్యక్తి ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు శత్రు శిబిరంలో చేరడం చాలా కష్టమని** నేను **వ్యక్తిగతంగా** అనుకుంటున్నాను. **ఇది నమ్మడం చాలా కష్టం.**
(మాలటోవ్. 1934లో మాత్రమే అతను శత్రువుగా మారాడని నమ్మడం కష్టమా? బహుశా అతను అంతకు ముందే శత్రువుగా మారి ఉండవచ్చు). అవును, బహుశా ముందే మారి ఉండవచ్చు. **కఠినమైన కాలంలో పార్టీతో ప్రయాణించి, ఆ తర్వాత 1934లో ట్రాట్స్కీయిట్లతో చేతులు కలపడం ఎలా సాధ్యమో నేను ఊహించలేకపోతున్నాను. ఇది అసహజమైన విషయం.** ఈ కాలమంతా అతనిలో ఏదో విషక్రిమి ఉంది. ఈ విషక్రిమి ఎప్పుడు ప్రవేశించింది – 1926, లేదా 1924, లేదా 1930 – చెప్పడం కష్టం. కాని స్పష్టంగా ఏదో రకమైన విషక్రిమి ఉంది. శత్రువు ముఠాలో అంతిమంగా కలిసే విధంగా అతనిని ప్రేరేపించినదేదో ఉంది.

కృశ్చేవ్ తన రహస్య ప్రసంగంలో ఉటంకించిన మాటలను ఇక్కడ బోల్డుగా

క్రింది గీతలతో చూపించడం జరిగింది. పొస్తిషేవ్ ప్రసంగం మొత్తం Voprosy Istorii No. 5, 1995, లో ఉంది:

http://chss.montclair.edu/english/furr/research/postyshevspmar0437.pdf

Khruschev's own harsh speech is in VI No. 8, 1995, pp. 19-25. It is available at

http://chss.montclair.edu/english/furr/research/khruschevspmar0537.pdf

సామూహికంగా సభ్యులను పార్టీ నుంచి తొలగించడంలో పొస్తిషేవ్ అత్యంత కఠినంగా వ్యవహరించాడు. ఆ కారణంగా 1938 జనవరిలో జరిగిన కేంద్ర కమిటీలో సమావేశం పొస్తిషేవ్ ను తొలగించింది. గెట్టీ, నౌమోవ్ లు ఈ విషయం గురించి చాలా చర్చించారు (పే. 498–512). మితి మీరిన అణచివేతను సాగించినందుకు ఈ ప్లీనంలో పొస్తిషేవ్ ను చాలా తీవ్రంగా విమర్శించడం గురించి గెట్టీ సుదీర్ఘమైన ఉటంకింపు ఇచ్చాడు.

ఝుకోవ్ విశ్లేషణ:

> '1938 జనవరి ప్లీనంలో ప్రధాన నివేదికను మాలెంకోవ్ సమర్పించాడు. కనీసం 'ట్రయోకాల' శిక్షకు గురయిన వ్యక్తుల లిస్టులు కూడా ఫస్ట్ సెక్రటరీలు ఇవ్వడం లేదనీ, ఎంతమంది శిక్షించబడ్డారో ఒక సంఖ్యను సూచిస్తూ కేవలం రెండు వాక్యాలు మాత్రమే రాస్తున్నారనీ అతను అన్నాడు. మాలెంకోవ్, పార్టీ యొక్క క్యుబిషేవ్ ఒబ్ కామ్ ఫస్ట్ సెక్రటరీ, పి.పి. పొస్తిషేవ్ మీద బహిరంగంగా ఆరోపణ చేశాడు: నువ్వు ఒబ్లాస్ట్ లోని పార్టీ, సోవియట్ యంత్రాంగం మొత్తాన్ని జెయిలులో పెట్టావు. సమాధానంగా పొస్తిషేవ్ అంతే తీవ్రతతో, 'శత్రువులనూ, గూఢచారులనూ, అందరినీ నాశనం చేసేదాకా నేను అరెస్టు చేశాను, అరెస్టు చేస్తున్నాను, అరెస్టు చేస్తాను'. కాని అతను (పొస్తిషేవ్ – అను) ఏకాకి అయిపోయాడు. ఈ వాదోపవాదాలు జరిగిన రెండు గంటల తర్వాత పాలిట్ బ్యూరో కేండిడేట్ సభ్యత్వంనుంచి అతన్ని డిస్మిస్ చెయ్యడం జరిగింది. ప్లీనంలో సభ్యులెవరూ అతని తరఫున మాట్లాడలేదు.

–Komsomolskaia Pravda Nov. 19, 2002.

పొస్తిషేవ్ తొలగింపునూ, అరెస్టునూ ధృవపరచిన పత్రం, గెట్టీ & నౌమోవ్, పే. 514–6 లో పునర్ముద్రింపబడింది. పొస్తిషేవ్‌కు వ్యతిరేకంగా తీవ్రంగా

ప్రసంగించిన వారిలో కృశ్చేవ్ ఒకడు (G&N 512). పొస్తిషేవ్ స్థానంలో పాలిట్ బ్యూరో కేండిడేట్ సభ్యుడిగా కృశ్చేవ్ నియామకం గురించి... Stalinskoe Politbiuro……..p. 167.

పొస్తిషేవ్ గురించి 1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనంలో చర్చకు సంబంధించి రోగొవిన్ ఉటంకింపు:

'పొస్తిషేవ్ ప్రసంగ స్వభావం గురించి రికార్డులోని ఈ భాగం ఒక అవగాహననిస్తుంది. పొస్తిషేవ్ గురించి చర్చ అతని విచారణగా మారింది.

పొస్తిషేవ్: అక్కడి (క్యుబిషేవ్ ఒబ్లాస్ట్) నాయకత్వం – పార్టీ, సోవియట్స్, రెండింటి నాయకత్వం కూడా – ఒబ్లాస్ట్ నాయకత్వంతో ప్రారంభించి రేయాన్స్ దాకా, శతృవులే.

మికోయాన్: ప్రతి ఒక్కరూ?

పొస్తిషేవ్: నీకు ఎలా ఆశ్చర్యంగా ఉంది?.....నేను అంతా లెక్కవేశాను. పన్నెండు సంవత్సరాలుగా శతృవులు అక్కడ తిష్ట వేశారు. సోవియట్లలో కూడా అదే శతృ నాయకత్వం తిష్ట వేసింది. అక్కడ వాళ్ళు తిష్ట వేసి తమ స్వంత కేడర్ ను ఎంపిక చేశారు. ఉదాహరణకు, మా ఒబ్లాస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో, క్రిందనున్న సాంకేతిక కార్యకర్తల స్థాయి దాకా, చాలా మొండిఘటాలైన శతృవులున్నారు. వాళ్ళు తమ విధ్వంసక కార్యకలాపాలను ఒప్పుకున్నారు. అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. ఒబ్లాస్ట్ ఎగ్సిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడితో ప్రారంభించి, అతని అసిస్టెంటు, సలహాదారులు, సెక్రెటరీలు – అందరూ శతృవులే. ఒబ్లాస్ట్ ఎగ్సిక్యూటివ్ కమిటీలో అన్ని విభాగాలూ పూర్తిగా శతృవులతో నిండిపోయాయి....రేయాన్ నిర్వాహక వర్గ కమిటీల అధ్యక్షుల విషయమే తీసుకుందాం – అందరూ శతృవులే. రాయిస్ పోల్కోంల 60 మంది అధ్యక్షులూ శతృవులే. రెండవ సెక్రెటరీలలో అధిక భాగం – నేను ఫస్ట్ సెక్రెటరీల గురించి ఇంకా మాట్లాడడం లేదు – శతృవులే. శతృవులు మాత్రమే కాదు, వారిలో చాలామంది గూఢచారులున్నారు – పోల్స్ ను (పోలెండు ప్రజలు – అను), లాత్వియన్లను, కరడుగట్టిన పందులను వాళ్ళు ఎంపిక చేసుకున్నారు...

బుల్గానిన్: అక్కడ కనీసం కొంతమందైనా నిజాయితీపరులు లేరా?....నువ్వు చెబుతున్న దాన్ని బట్టి అక్కడ నిజాయితీపరుడు ఒక్కడు కూడా లేనట్లు కనుపిస్తోంది.

పొస్తిషేవ్: నేను నాయకత్వం గురించి, నాయకుల గురించి మాట్లాడుతున్నాను. నాయకత్వ సంస్థలో, రేయాన్ కమిటీల సెక్రటరీలు, రాయిస్ పోల్కోమ్‌ంల అధ్యక్షులూ –వీళ్ళలో దాదాపు ఒక్క నిజాయితీపరుడు కూడా లేడు. నువ్వు ఎందుకు ఆశ్చర్యపోతున్నావు?

మాలటోవ్: కామ్రేడ్ పొస్తిషేవ్, నువ్వు అతిశయోక్తులు చెప్పడం లేదా?

పొస్తిషేవ్: లేదు, నేను అతిశయోక్తులు చెప్పడం లేదు. ఉదాహరణకు ఒబ్లాస్ట్ నిర్వాహక కమిటీ చూడండి. జనం జెయిళ్ళలో ఉన్నారు. మా దగ్గర విచారణకు సంబంధించిన సమాచారం ఉంది. వాళ్ళు నేరాన్ని అంగీకరించారు. తమంతట తామే తమ శత్రు కార్యకలాపాల గురించీ, గూఢచర్యం గురించీ ఒప్పుకున్నారు.

మాలటోవ్: ఈ సమాచారం సరియైనది అవునో కాదో మనం పరిశీలించాలి.

మికోయాన్: క్రింది స్థాయిలో, ప్రతీ రేయాన్ కమిటీలోనూ శత్రువులున్నారనిపిస్తోంది.

బెరియా: రేయాన్ కమిటీల ప్లీనంలలో సభ్యులందరూ శత్రువులవడం సాధ్యమేనా?

కగనోవిచ్: వాళ్ళందరూ దగాకోరులు అని చెప్పడానికి ఆధారమేమీ లేదు.

పొస్తిషేవ్ పద్ధతులను స్టాలిన్ ఈ విధంగా అంచనా వేశాడు: 'ఇది సంస్థను సామూహికంగా హత్య చేయడం. తమ తప్పులు తాము గుర్తించకుండా, రేయాన్ సంస్థలలోని ప్రతీ ఒక్కరినీ కాల్చివేస్తున్నారు...దీనర్థం ఏమిటంటే కేంద్ర కమిటీకి వ్యతిరేకంగా పార్టీ (అనుకూల – అను) ప్రజానీకాన్ని రెచ్చగొట్టడం. మరేవిధంగానూ దీనిని అర్థం చేసుకోలేము.'

- Rogovin, Partiia rasstreliannykh. Ch. 2, Section III: 'The JanuaryPlenum: The Case of Postyshev.' At http://trst.narod.ru/rogovin/t5/iii.htm. Fuller text at Stalinskoe Politbiuro v 30-e gody, pp. 161-4. See the text of this session with Postyshev from Stalinskoe Politbiuro……. At http://chss.montclair.edu/english/furr/research/postyshev0138.pdf.

రష్యన్ చరిత్రకారుడు, రచయిత, సైనికాధికారి అయిన వ్లాడిమిర్ కార్పోవ్ చెప్పిన దాని ప్రకారం, పొస్తిషేవ్ తన ఒప్పుకోలును మాలటోవ్ దగ్గర ధృవీకరించాడు:

'మాలటోవ్ తో అతని దాచా లో (నివాసం – అను) జరిగిన సంభాషణలలో అణచివేతల గురించి మాట్లాడడం జరిగింది. నేను ఒకసారి అతన్ని అడిగాను: – నీకు ఎప్పుడూ ఏ అనుమానం రాలేదా? విప్లవానికి ముందూ,

అంతర్యుద్ధంలోనూ, తమ పని ద్వారా నీకు బాగా తెలుసున్న వ్యక్తులను అరెస్టు చేస్తున్నారు కదా.

– అనుమానాలు వచ్చాయి. ఈ విషయం గురించి నేను స్టాలిన్ తో ఒకసారి మాట్లాడాను. స్టాలిన్, 'లుబ్యంకాకు వెళ్ళి నీ అంతట నువ్వే పరిశీలించు. వొరోషిలోవ్ ను కూడా తీసుకు వెళ్ళు.' అన్నాడు. అప్పుడు వొరోషిలోవ్ ఆఫీసులో ఉన్నాడు. వెంటనే మేము ఇద్దరం వెళ్ళాం. పొస్తిషేవ్ అరెస్టు విషయంలో మాకు కొత్తగా సందేహాలు తలెత్తిన రోజులు అవి. మేము యఝోవ్ దగ్గరకు వెళ్ళాం. పొస్తిషేవ్ ఫైలు తీసుకురమ్మని యఝోవ్ ఆదేశించాడు. విచారణకు సంబంధించిన పత్రాలను (transcripts) మేము పరిశీలించాం. పొస్తిషేవ్ తన నేరాన్ని అంగీకరించాడు. నేను యఝోవ్ తో అన్నాను: 'పొస్తిషేవ్ తో నేను మాట్లాడాలి'. పొస్తిషేవ్ ను తీసుకు వచ్చారు. అతను పాలిపోయి ఉన్నాడు, బరువు తగ్గాడు, మానసికంగా కృంగిపోయినట్టు కనుపించాడు. నేను అతన్ని అడిగాను: విచారణ పత్రాలలో నీ ఒప్పుకోలు సరిగ్గానే రాశారా? అతను సమాధానం ఇచ్చాడు: సరిగ్గానే రాశారు. నేను మళ్ళీ అడిగాను – 'దీనర్థం, నువ్వు నేరం చేశావని ఒప్పుకుంటున్నావా?' అతను మౌనంగా ఉండి, తర్వాత అయిష్టంగా సమాధానం ఇచ్చాడు: 'నేను ఆ పత్రాల మీద సంతకం చేశాను కాబట్టి...దానర్థం నేను ఒప్పుకుంటున్నాను అని..ఇంక చెప్పడానికేముంది?..' అదీ జరిగినది. అతను తన నేరాన్ని అంగీకరించినప్పుడు మేం నమ్మకుండా ఎలా ఉండగలం?'.

- Karpov, Vladimir Vasil' evich. Marshal Zhukov, ego soratnikii I protivniki v goty voiny I mira. Book 1, Chapter 6, "The Tukhahevsky Affair." At http://militera.lib.ru/bio/karpov/06.html.

పొస్తిషేవ్ అనుసరించిన చట్టవిరుద్ధ, నిరంకుశ అణచివేతల గురించి ఆండ్రీవ్ 1938 జనవరి 31న స్టాలిన్ కు రాసిన లేఖ.

'...2) ఆగస్టు నుండి 3,000 మంది సభ్యులను పార్టీనుంచి వెళ్ళగొట్టడం జరిగింది. వీరిలో గణనీయమైన సంఖ్యను 'ప్రజా శత్రువులు' అని కాని, లేదా ప్రజా శత్రువులకు సహకరించేవారు అని కాని, ఏ విధమైన ఆధారం లేకుండా వెళ్ళగొట్టడం జరిగింది. ఒబ్లాస్ట్ కమిటీ ప్లీనంలో, పార్టీ సమావేశాలలో, ఒబ్లాస్ట్ నాయకత్వాన్ని (అంటే స్వయంగా పొస్తిషేవ్ ను) ఏ మాత్రం విమర్శించినందుకు కాని, లేదా ఏ కారణం లేకుండా కూడాను, నిజాయితీపరులైన పార్టీ సభ్యులను పార్టీనుంచి వెళ్ళగొట్టి, అరెస్టు చేసిన

పొస్తిషేవ్ నిరంకుశత్వం గురించి రేయన్ కమిటీల సెక్రటరీలు వాస్తవాలు వెల్లడించారు.

3) ఇదంతా కూడా ఒక రెచ్చగొట్టే చర్య కింద కనుపిస్తోంది కనుక, ఒబ్లాస్ట్, నగర కమిటీలలో చాలా అనుమానాస్పదంగా కనుపిస్తున్న, పెడదారిని పట్టిస్తున్న కొంతమందిని – మాజీ రెండో సెక్రటరీ ఫిలిమోనోవ్, ఒబ్కామ్ కార్యకర్తలు సిరోటినీస్కి, అలాకిన్, ఫోమెంకో తదితరులను – మేము అరెస్టు చెయ్యాల్సి వచ్చింది. మొదటి విచారణలోనే తాము ఒక మితవాద – ట్రాట్స్కియైట్ సంస్థ సభ్యులుగా ఇప్పటివరకూ ఉన్నామని వారు అంగీకరించారు. పొస్తిషేవ్ చుట్టూతా ఉండి, అతని విశ్వాసాన్ని పొంది, వాళ్ళు సంస్థను విచ్ఛిన్నం చేసే, పార్టీ సంస్థలను నీరు గార్చే, సామూహికంగా పార్టీ సభ్యులను వెళ్ళగొట్టే కార్యక్రమం చేపట్టారు. పొస్తిషేవ్ అసిస్టెంటు పాష్కోవస్కీని కూడా మేము అరెస్టు చెయ్యాల్సి వచ్చింది. తాను గతంలో సోషల్ రివల్యూషనరీననే విషయాన్ని దాచి పెట్టానని అతను ఒప్పుకున్నాడు. 1933లో కీవ్ నగరంలో మితవాద–ట్రాట్స్కియైట్ సంస్థ తనను రిక్రూట్ చేసిందని అంగీకరించాడు. అతను స్పష్టంగా ఒక పోలిష్ గూఢచారి. క్యుబిషేవ్ లో సంస్థలను విచ్ఛిన్నం చెయ్యడంలోనూ, నిరంకుశత్వంలోనూ పొస్తిషేవ్ ముఠాలో అతను చాలా చురుకుగా పని చేసిన వారిలో ఒకడు. ఈ ముఠా ముసుగు తొలగించడానికి విషయాల్ని మేం ఇంకా పరిశీలిస్తున్నాం.

4) జూన్ ఎన్నికల తర్వాత ఒబ్లాస్ట్ కమిటీ ప్లీనం ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. క్యుబిషేవ్ లోని రేయన్ కమిటీలు ప్లీనం సమావేశాలు జరపడాన్ని ఒబ్లాస్ట్ కమిటీ ప్రత్యక్షంగా నిషేధించింది. కార్యకర్తలు కూడా లేరు.

– Sovetskoe rukovodstvo. Perepiska. 1928-1941. Ed. A. V. Koshonkin et al., Moscow: ROSSPEN, 1999, P. 387. Full text at http://chss.montclair.edu/english/furr/research/andreevrepostyshev0138.pdf.

16. ఎయిఖ్

కృశ్చేవ్:

'17వ పార్టీ కాంగ్రెసులో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయిన సభ్యులకు వ్యతిరేకంగా అల్లబడిన కట్టుకథల 'కేసుల' గురించి కాంగ్రెసుకు తప్పనిసరిగా

తెలియజెయ్యాల్సిన అవసరం ఉందని కేంద్ర కమిటీ భావిస్తోంది.నీచమైన, అసహ్యకరమైన కల్పనకూ, విప్లవాత్మక చట్టబద్ధత అతిక్రమణకూ ఒక ఉదాహరణ 1905 నుండీ పార్టీ సభ్యుడిగా ఉన్న కామ్రేడ్ ఎయిఖ్ కేసు. కామ్రేడ్ ఎయిఖ్ కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో మాజీ సభ్యుడు. పార్టీలోనూ, సోవియట్ ప్రభుత్వంలోనూ చాలా గౌరవనీయుడైన కార్యకర్త.'

-Eikhe'o letter to Stalin of October 27, 1939: selections in the Pospelev report, at http://www.alexanderyakovlev.org/almanah/inside/almanah-doc/55752. Published in full in Ayermakher, K., ed. Doklad N. S. Khruscheva o Kul'te Lichnosti Stalina na XXs' ezde KPSS. Dokumenty. Moscow: ROSSPEN 2002, pp. 225-229.

1939 ఏప్రిల్ నుండీ యఝోవ్ కుడిభుజంగా ఉన్న ఫ్రినోవస్కీ వివరణ ఇప్పుడు మన దగ్గర ఉంది. ఈ వివరణలో అతను, మితవాద కుట్రలో యఝోవ్, ఎవ్డోకిమోవ్ ల ప్రమేయం గురించి చర్చించాడు. ఈ సందర్భంలో అతను ఎయిఖ్ గురించి కూడా చెప్పాడు.

1935లో ఫ్రినోవస్కీ తో సంభాషణలో ఎవ్డోకిమోవ్ ఎయిఖ్ గురించి ప్రస్తావించాడు:

'1935లో తన అపార్టుమెంటులో జరిగిన సమావేశాలలో ఒక సమావేశంలో, ఎవ్డోకిమోవ్, పియాటిగోరస్క్ లో పని చెయ్యడానికి తను ఆహ్వానించిన అనేకమంది వ్యక్తుల గురించి చెప్పాడు. పివోవరోవ్ పేరు, ఒక పెద్ద ఛెకిస్టుల గ్రూపులో ఉన్న బోయర్, డయాట్కిన్, షాట్స్కీ ల పేర్లూ చెప్పాడు. ఇక్కడే ఖటేవిచ్ తో తనకున్న సంబంధాల గురించి చెప్పాడు. అతనికి గ్రామీణ ప్రాంతం బాగా తెలుసని పొగిడాడు. ఎయిఖ్ తో తన సంబంధాల గురించి చెప్పాడు. లెనిన్ గ్రాడ్ గ్రూపులో ఒక భాగం గురించి చెప్పాడు.....
- Lubianka 3, p. 40.

ప్లీనం సమావేశాలలో ఒక సమావేశం తర్వాత (1937 అక్టోబరు కేంద్ర కమిటీ ప్లీనం), సాయంత్రం, ఎవ్డోకిమోవ్, నేనూ, యఝోవ్, యఝోవ్ దాచాకు వెళ్ళాం. మేము చేరేటప్పటికే ఎయిఖ్ అక్కడ ఉన్నాడు. కాని ఎయిఖ్ మాతో ఏమీ సంభాషించలేదు. యఝోవ్ ఇంటిని మేము చేరడానికి ముందు ఎయిఖ్ తో ఏమి సంభాషించినదీ యఝోవ్ నాకు చెప్పలేదు. డిన్నర్ తర్వాత ఎయిఖ్ వెళ్ళి పోయాడు. మేం దాదాపు తెల్లవారేదాకా మాట్లాడుకుంటూనే ఉన్నాం.'

- Lubianka 3, p. 44

యూరీ ఝుకోవ్:

అది జూన్ 29 (1937 – గ్రోవర్ ఫర్). ప్లీనం అప్పటికే ముగుస్తోంది. ఆ సమయంలో నోవోసిబిర్స్క్ ఒబ్లాస్ట్ కమిటీ ఫస్ట్ సెక్రటరీ, ఆర్. ఐ. ఎయిఖ్ దగ్గరనుంచి ఒక నోటు వచ్చింది. తన ప్రాంతంలో తాత్కాలికంగా తనకు అసాధారణ అధికారాలను ఇవ్వాలని పాలిట్ బ్యూరోను అతను ఈ నోటులో కోరాడు. నోవోసిబిర్స్క్ ఒబ్లాస్ట్ లో ఒక బలమైన సోవియట్ వ్యతిరేక, విప్లవ ప్రతీఘాత సంస్థ ఒకదానిని గుర్తించడం జరిగిందనీ, అందులో చాలామంది సభ్యులున్నారనీ, యన్.కె.వి.డి. సంస్థలు ఈ ప్రతీఘాత సంస్థను పూర్తిగా నిర్మూలించలేకపోయాయనీ అతను రాశాడు. ఈ క్రింది సభ్యులతో ఒక 'ట్రయోకా'ను నియమించాల్సిన అవసరం ఉందని అతను అన్నాడు: పార్టీ ఒబ్కామ్ ఫస్ట్ సెక్రటరీ (అంటే స్వయంగా ఎయిఖ్ – గ్రోవర్ ఫర్), ఒబ్లాస్ట్ ప్రొక్యురేటర్ (ప్రాసిక్యూటర్ – గ్రోవర్ ఫర్), యన్.కె.వి.డి. ఒబ్లాస్ట్ డైరెక్టరేట్ అధిపతి. ఈ ట్రయోకాకు సోవియట్ వ్యతిరేక శక్తులను ప్రవాసానికి పంపించడానికి, ఈ వ్యక్తులలో మరింత ప్రమాదకరమైన వ్యక్తులకు మరణ శిక్షలు విధించడానికి అధికారాలు ఇవ్వాలని కోరాడు. అంటే, సైనిక ఫీల్డ్ కోర్టులాగా అన్నమాట – నేరం ఆరోపించబడిన వ్యక్తి తరఫున డిఫెన్సు ఉండదు, సాక్షులుండరు, తక్షణం కాల్చివేసే హక్కు ఉంటుంది. అటువంటి బలమైన ప్రతీఘాత విప్లవ శక్తులు ఉన్న పరిస్థితిలో, సుప్రీం సోవియట్ కు ఎన్నికలు జరిగితే అవాంఛనీయమైన ఫలితం ఉంటుంది అని ఎయిఖ్ విన్నపానికి ఒక హేతు బద్ధత కల్పించబడింది.'

- IUri Zhukov. Stalin, Inoi Vzgliad. Beseda s avtorom knigi 'Inoi Stalin'. Nash sovremennik. 2004, No. 12. Text at http://nash-sovremennik.ru/p.php?y=2004&n=12&id=4.

Zhukov first developed these ideas in his now-famous series 'Zhupel Stalina' ('The scarecrow of Stalin') in Komsomolskaia Pravda in November 2002. This subject is covered in the article of November 16, 2002.

This series is now widely reprinted on the Internet; for example, at http://www.x-libri.ru/elib/smi_958/00000001.htm (emphasis added GF).

మళ్ళీ ఝుకోవ్:

'(స్టాలిన్ తో మొదటి సమావేశానికి) యఝోవ్ సంతోషంగానే వెళ్ళాడు.

1938 ఏప్రిల్ లో (ఈ పదవితో పాటు – అను) 'నీటి రవాణా ప్రజా కమిస్సార్' గా అతన్ని నియమించడం జరిగింది. రెండో హెచ్చరిక ఆగస్టులో వచ్చింది. యఝోవ్ ఫస్ట్ అసిస్టెంటుగా యల్. పి. బెరియా నియామకాన్ని అంగీకరించమని యఝోవ్ ను ఒప్పించడానికి స్టాలిన్, మాలటోవ్ లు నాలుగు గంటల పాటు ప్రయత్నించారు. (see Lubianka 2, 545 for this decree -- GF). ఈ సుదీర్ఘమైన అంకంలో మూడవ, చివరి ఘట్టం నవంబరు 23న జరిగింది. యఝోవ్ ను స్టాలిన్ తో సమావేశానికి పిలిచారు. అక్కడ మాలటోవ్, వొరోషిలోవ్ లు కూడా ఉన్నారు. స్పష్టంగా, వారు ఆదేశించిన విధంగా యఝోవ్ రాసిన పత్రాన్ని నేను చూశాను. ఈ పత్రం మూడు పేజీల మీద రాయబడింది. ఈ మూడు పేజీలు వేరు వేరు సైజుల పేజీలు. అంటే అందుబాటులో ఉన్న తెల్లకాగితాలను చింపి అవి యఝోవ్ వైపు విసిరి, అతను ఆగకుండా రాసేలా చేసేరన్నమాట. అతన్ని పదవినుంచి తొలగించడానికి నిర్ణయించినట్లు కనుపిస్తోంది. స్పష్టంగా అతను ప్రతిఘటించాడు, నిరసన తెలియజేశాడు. కాని 'తన కోరిక మేరకు' పదవినుంచి తప్పుకోవడం జరిగిందని ఒక మాట ఏదో విధంగా అతని నుంచి రాబట్టడం అవసరమైంది. గేరంటీ లాగా ధ్వనించే డిక్రీ డ్రాఫ్ట్ ఒకటి రాయబడింది: 'కామ్రేడ్ యఝోవ్ ను ఎ.సి.పి. (బి) కేంద్ర కమిటీ సెక్రటరీ స్థానంలోనూ, పార్టీ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుని పదవిలోనూ, నీటి రవాణా ప్రజా కమిస్సార్ పదవిలోనూ కొనసాగించడానికి'. చివరగా ప్రకటనను రాసి సంతకం పెట్టడం జరిగింది: 'యన్. యఝోవ్'. దీనితో 'యఝోవిశ్చినా' ముగింపు ప్రారంభమైంది. పాలిట్ బ్యూరో తక్షణమే ఈ టెలిగ్రాంలు పంపించింది: అణచివేతలను ఆపండి, 'ట్రయోకాల'ను రద్దు చెయ్యండి. స్టాలిన్ గ్రూపు చొరవ తన చేతుల్లోకి తీసుకుని, దాదాపు సంవత్సరం పాటు తప్పుడు కేసులు బనాయించి, వేలమంది ప్రజలను అరెస్టు చేసి, ప్రవాసానికి పంపించి, కాల్చివేసిన యన్.కె.వి.డి. అధికారులకు వ్యతిరేకంగా 1938 అంతానికే మొట్టమొదటి న్యాయ విచారణ ప్రక్రియను ప్రారంభించింది. ఆ విధంగా స్టాలిన్ గ్రూపు గ్రేట్ టెర్రర్ ను ఆపు చెయ్యగలిగింది.'

-KP Nov. 20, 2002.

జేన్సెన్ & పెట్రోవ్, పే. 91:

'1937 జులైలో జరిగిన మాస్కో సమావేశంలో, పశ్చిమ సైబీరియన్ యన్.కె.వి.డి. చీఫ్ మిరోనోవ్, ఫస్ట్ పార్టీ సెక్రటరీ రాబర్ట్ ఎయిఖ్ కు

వ్యతిరేకంగా యఝోవ్ ముందు వెలిబుచ్చిన అభ్యంతరాలను పరిశీలిద్దాం. మిరోనోవ్ తన అరెస్టు తర్వాత ఇచ్చిన సాక్ష్యంలో ఎయిఖ్ 'యన్.కె.వి.డి. వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నాడని' యఝోవ్ కు చెప్పినట్లు చెప్పాడు. **అతను (ఎయిఖ్), చాలా సందర్భాలలో సాక్ష్యం లేకపోయినా పార్టీ సభ్యులను అరెస్టు చెయ్యమని కుజ్బాస్ యన్.కె.వి.డి నగర శాఖల ఛీఫ్ లను ఆదేశించాడు. తన పరిస్థితి బాగా లేదని మిరోనోవ్ అనుకున్నాడు: ఖైదీలలో కొంతమందిని విడుదల చేసి ఎయిఖ్ తో సంఘర్షించాలి, లేదా యన్.కె.వి.డి సంస్థలను 'తప్పుడు కేసులు బనాయించమని' ఒత్తిడి చెయ్యాలి.** తను అంగీకరించిన ఆదేశాలను మాత్రమే అమలు జరపాలని యన్.కె.వి.డి సంస్థలకు మౌఖిక ఆదేశాలు ఇవ్వాలని మిరోనోవ్ సూచించినప్పుడు, యఝోవ్ ఇలా సమాధానం ఇచ్చాడు: 'తనేం చేస్తున్నదీ ఎయిఖ్ కు తెలుసు. అతను పార్టీ సంస్థకు బాధ్యుడు. అతనితో పోరాడడం వృధా. వివాదాస్పద అంశాలు తలెత్తినప్పుడు నాకు చెప్పు. నేను పరిష్కరిస్తాను....ఎయిఖ్ ఆదేశాలను పాటించు. అతనితో నీ సంబంధాలను పాడు చేసుకోకు.' మిరోనోవ్ ఇంకా ఇలా చెప్పాడు. 'యన్.కె.వి.డి. ఆఫీసులకు హఠాత్తుగా వచ్చి, (నేరస్తులను) ప్రశ్నిస్తున్నప్పుడు అక్కడ ఉండి, విచారణలో కలుగజేసుకుని, ఏదో ఒక దిశలో ఒత్తిడి తీసుకు వచ్చి, విచారణను అస్తవ్యస్తం చేసే అలవాటు ఎయిఖ్ కు ఉంది.'

కాని యఝోవ్ తన అభిప్రాయానికే కట్టుబడ్డాడు. 38 (n.38, p. 237, is to archival documents no longer available: 38. Ibid., (fm previous note -- 'TsA FSB, f. 3-os, op. 4, d. 6, 1.61.").

Archival investigation case of Frinovskii, N-15301, t. 7,II. 36-37).

-p. 107:

'ఎన్నికలలో ఇస్తున్న స్వాతంత్ర్యాన్ని వర్గ శత్రువులు దుర్వినియోగం చేస్తారని ప్రాంతీయ పార్టీ నాయకులు భయపడ్డారు. 1937 జూన్ ప్లీనంలో, కజక్ ప్రభుత్వ నాయకుడు, యు. డి. ఐసేవ్, ఇలా హెచ్చరించాడు: 'ఇక్కడ ప్రత్యక్ష వర్గ పోరాట పరిస్థితి గురించి మేము విభేదిస్తాము. ఇప్పుడు కూడా, ముల్లాలు, ట్రాట్స్కీయిస్టులూ, వివిధ రకాల విప్లవ ప్రతీఘాత శక్తులూ ఎన్నికలకు సంసిద్ధమవుతున్నారు.' (108) 1937 అక్టోబరులో జరిగిన ప్లీనంలో మాస్కో పార్టీ నాయకుడు, ఎ. ఐ. యుగరోవ్, మళ్ళీ శత్రు కార్యకలాపాలు తీవ్రమవడం గురించి పేర్కొన్నాడు. కాని ఈ పాటికి, అతని పశ్చిమ సైబీరియన్ సహచరుడు

ఆర్. ఐ. ఎయిఖ్, తను విప్లవ ప్రతీఘాత స్థావరాన్ని అణచివెయ్యడం వలన, పరిస్థితి బాగా మెరుగుపడింది అని రుజువు చెయ్యగలిగాడు. స్టాలిన్ అంగీకరించాడు: 'విధ్వంసకారులనుంచి విముక్తి పొందినందుకు ప్రజలు సంతోషిస్తున్నారు.'109. భద్రత దృష్ట్యా, అదే నెలలో, పోటీ ఎన్నికలను రద్దు చేసి, పోటీ లేకుండా ఒకే కేండిడేట్ ను ఎన్నుకునే పద్ధతిని ప్రవేశ పెట్టాలని నిర్ణయించడం జరిగింది.

(both nn. 108 and 109 are to archival documents no longer available. '108. RTsKhIDNI, f. 17, op. 2, d. 617, 1. 167. 109. Ibid., d. 626, II. 40-41, 62').

17. యఝోవ్

మాతృకలో (కృశ్చేవ్ రహస్య నివేదిక – అను) ఉన్న క్రమానికి కొంతమేరకు అంతరాయం కలిగించినా, ఇక్కడ యఝోవ్ గురించి కృశ్చేవ్ ఏమన్నాడో చూడడం ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది ఎయిఖ్ తో సన్నిహితంగా ముడిపడి ఉంది.

కృశ్చేవ్:

'1937లో జరిగిన అక్రమాలకు యఝోవ్ ను మనం సరిగానే తప్పు పడుతున్నాం. కాని మనం ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి: ఉదాహరణకు, స్టాలిన్ కు తెలియకుండానే యఝోవ్, కొసియర్ ను అరెస్టు చెయ్యగలడా? దీనికి సంబంధించి ఏమైనా చర్చ జరిగిందా, లేదా పాలిట్ బ్యూరో నిర్ణయం ఏదైనా ఉందా? లేదు, ఈ రకమైన ఇతర కేసులలో లేనట్లుగానే ఈ కేసులో కూడా అటువంటిదేమీ లేదు. అటువంటి పార్టీ ప్రముఖుల జీవితాలను నిర్ణయించే లాంటి ముఖ్యమైన విషయాల గురించి యఝోవ్ ఒక్కడే నిర్ణయం తీసుకోగలడా? లేదు, ఇది యఝోవ్ పని మాత్రమే అని భావించడం తెలివితక్కువతనాన్ని ప్రదర్శించడమే అవుతుంది. ఈ విషయాలను స్టాలిన్ నిర్ణయించేవాడనీ, అతని ఆదేశాలు, అనుమతి లేకుండా యఝోవ్ ఇదంతా చేసి ఉండేవాడు కాడనీ స్పష్టమవుతోంది'.

1939 ఏప్రిల్ 11 తేదీ గల ఫ్రినోవస్కీ వివరణ:

'బుఖారిన్, రైకోవ్ ల అరెస్టు కు ముందు యఝోవ్ నాతో దాపరికం లేకుండా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితిలో ఛెకిస్టు కార్యకలాపాల పధకాల గురించీ, అనివార్యమవబోతున్న బుఖారిన్, రైకోవ్ ల అరెస్టుల గురించీ,

చెప్పడం ప్రారంభించాడు. మితవాదులకు ఇది ఒక పెద్ద దెబ్బ అన్నాడు యఝోవ్. ఈ అరెస్టుల తర్వాత, మనం ఇష్టానిష్టాలతో నిమిత్తం లేకుండా, కేంద్ర కమిటీ ఆదేశాలతో, మితవాద కేడర్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవలసి రావచ్చునన్నాడు. ఈ సందర్భంలో తన (యఝోవ్), నా (ఫ్రినోవస్కీ) ప్రధాన కర్తవ్యం ఏమిటంటే, మితవాద సభ్యులను సాధ్యమైనంతవరకూ కాపాడే విధంగా విచారణలను జరపడం. తర్వాత అతను ఈ విషయం గురించి తన పధకాన్ని వివరించాడు. ప్రధానంగా ఈ పధకం ఇలా ఉంటుంది: 'సీక్రెట్ పోలీసు డిపార్టుమెంటు (SPO) యంత్రాంగంలో ప్రధానంగా మన మనుషులను ఉంచాలి. నేర పరిశోధకులుగా పూర్తిగా మనతో ఉన్నవారిని నియమించాలి. లేదా ఏదో రకమైన నేరం చేసినట్లు రికార్డులలో ఉన్నవారిని నియమించాలి. తమ రికార్డులలో ఈ నేరాల గురించిన వివరాలు ఉన్నాయని వాళ్ళకు తెలుస్తుంది. ఈ నేరాల ఆధారంగా వాళ్ళను పూర్తిగా మన గుప్పెట్లో ఉంచుకోగలం. మనం వాళ్ళను విచారణలతో జోడించి నిర్దేశిస్తుండాలి.' యఝోవ్ ఇంకా ఇలా అన్నాడు: 'ఇది ఈ విధంగా ఉంటుంది. అరెస్టయిన వ్యక్తి చెప్పే ప్రతీదీ రాయకూడదు. నేర పరిశోధకుడు అన్ని చిత్తు ప్రతులను డిపార్టుమెంటు చీఫ్ కు చూపించాలి. అరెస్టయిన వ్యక్తులలో, గతంలో ముఖ్యమైన స్థానాలలో ఉన్న వ్యక్తులకు, మితవాద నిర్మాణంలో నాయకత్వ స్థానంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి, వారి పేర్లను ఒక ప్రత్యేక పట్టికలో రాయాల్సిన అవసరం ఉంది. ప్రతీ సందర్భంలోనూ చీఫ్ కు తెలియజెయ్యాలి. (మితవాద) నిర్మాణంతో ఇప్పటికే సంబంధాలున్న వ్యక్తులను కేంద్ర యంత్రాంగంలోకి తీసుకోవడం మంచిదని యఝోవ్ అన్నాడు. 'ఉదాహరణకు, ఎవ్డోకిమోవ్ కొంతమంది వ్యక్తుల గురించి నీతో మాట్లాడాడు. వారిలో కొంతమంది నాకు తెలుసు. మొట్టమొదట కేంద్ర యంత్రాంగంలోకి వాళ్ళను చేర్చుకోవడం అవసరం. సాధారణంగా సమర్థులైన వ్యక్తులతో మనం పరిచయం ఏర్పరుచుకోవాలి. కేంద్ర యంత్రాంగంలో ఇప్పటికే పని చేస్తున్న వారిని ఏదో రకంగా మనకు దగ్గరగా తీసుకు వచ్చి, రిక్రూట్ చేసుకోవాలి. ఎందుకంటే ఈ వ్యక్తులు లేకుండా మన పని కొనసాగించడం సాధ్యం కాదు. కేంద్ర కమిటీకి కొంత పనిని చూపించడం అవసరం.'

యఝోవ్ సూచనను అమలు చెయ్యడానికి, యన్.కె.వి.డి నాయకత్వ స్థానాలలో ఉన్న యగోడా మనుషులను కాపాడాలని నిర్ణయించాము. మేం

చాలా కష్టంతోనే ఇది చెయ్యగలిగాము అని చెప్పడం అవసరం. ఎందుకంటే ఈ వ్యక్తులలో మెజారిటీ వ్యక్తులు కుట్రలో పాల్గొనడం గురించీ, సాధారణంగా సోవియట్ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడం గురించీ (యన్.కె.వి.డి) వివిధ స్థానిక సంస్థలలో సమాచారం ఉంది. – పే. 42.

1937 అక్టోబరులో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనం తర్వాత, నేనూ, ఎవ్డోకిమోవ్, మొట్టమొదటసారి యఝోవ్ దాచాలో కలిశాం. అప్పుడు ఎవ్డోకిమోవ్ సంభాషణ ప్రారంభించాడు. యఝోవ్ వైపు తిరిగి అతను అడిగాడు: 'ఏం చేస్తున్నావు నువ్వు? యగోడా విషయాన్ని సరిదిద్దుతానన్నావు. దానికి బదులు కేసు మరింత తీవ్రమవుతూ మన మెడకు చుట్టుకుంటోంది. స్పష్టంగా ఈ వ్యవహారాన్ని నువ్వు సరిగా నిర్వహించడం లేదు.' మొదట యఝోవ్ మౌనంగా ఉండి, ఆ తర్వాత అన్నాడు: 'నిజంగా పరిస్థితి చాలా కష్టంగా ఉంది. ఇప్పుడు మనం ఆపరేషన్ల పరిధిని తగ్గించడానికి చర్యలు తీసుకుందాం. కాని స్పష్టంగా మన మితవాదుల నాయకుడితో వ్యవహరించాల్సి ఉంటుంది.' ఎవ్డోకిమోవ్ తిట్లు లంకించుకున్నాడు. ఉమ్మేసి ఇలా అన్నాడు: 'యన్.కె.వి.డి. లో నన్ను చేర్చలేవా? ఇతరులకంటే నేను ఎక్కువ సహాయపడగలను'. యఝోవ్ అన్నాడు; 'చేరితే మంచిదే, కాని నిన్ను యన్.కె.వి.డి. కి బదిలీ చెయ్యడానికి కేంద్ర కమిటీ అంగీకరించదు. పరిస్థితి అంత నిరాశాజనకంగా లేదని నేను అనుకుంటున్నాను. కాని నువ్వు ఒక సారి దాగిన్ తో మాట్లాడాలి. నీ ప్రభావం అతని మీద ఉంది. ఆపరేషన్స్ డిపార్టుమెంటులో పనిని అతను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. టెర్రరిస్టు చర్యలు అమలు చెయ్యడానికి మనం సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది...' – పే. 43

.....ఇక్కడ ఎవ్డోకిమోవ్, యఝోవ్ లు ఇద్దరూ ఆపరేషన్స్ పై పరిమితి విధించడం గురించి చర్చించారు. ఇది అసాధ్యమని నిర్ణయానికొచ్చి, దెబ్బను తమ స్వంత కేడర్ నుండి, కేంద్ర కమిటీకి విధేయులైన, నిజాయితీ పరులైన కార్యకర్తల వైపు మళ్ళించాలని నిర్ణయించారు. ఇది యఝోవ్ ఆదేశం. – పే. 44.

మితవాద కేంద్ర సభ్యులను అరెస్టు చేసిన తర్వాత, యఝోవ్, ఎవ్డోకిమోవ్ లు వాస్తవానికి (మితవాద – అను) కేంద్రమయ్యారు. వారు ఈ పనులు చేశారు:

1) సాధ్యమైనంతవరకూ, సోవియట్ వ్యతిరేక మితవాద కేడర్ నాశనమవకుండా కాపాడారు, 2) ఎసిపి(బి) కేంద్ర కమిటీకి విధేయులైన,

నిజాయితీపరులైన పార్టీ కార్యకర్తల వైపు దెబ్బలను మళ్ళించారు, 3) అంతర్జాతీయంగా క్లిష్టపరిస్థితులు ఏర్పడినప్పుడు ఉపయోగించే ఉద్దేశంతో, ఉత్తర కకాసస్ లోనూ, యు.యస్.యస్.ఆర్ లోని ఇతర క్రెయిస్, ఒబ్లాస్ట్ లలోనూ తిరుగుబాటు కార్యకర్తలను కాపాడారు, 4) పార్టీ, ప్రభుత్వ నాయకులకు వ్యతిరేకంగా టెర్రరిస్టు చర్యలకు సన్నాహాలను ఉధృతం చేశారు, 5) యఝోవ్ తమ నాయకుడిగా మితవాదులు అధికారాన్ని చేజిక్కించుకున్నారు – పే. 45

-Lubianka 3, also at:

http://chss.montclair.edu/english/furr/research/frinovskyeng.html

దర్యాప్తు పని

'యన్.కె.వి.డి. యొక్క అన్ని విభాగాలలోనూ దర్యాప్తు యంత్రాంగం – 'ఎముకలు విరగ్గొట్టే పరిశోధకులు' (investigator-bonebreakers), 'ఎముకలు విరగ్గొట్టేవారు (bonebreakers)', 'సాధారణ' పరిశోధకులుగానూ – విభజింపబడింది'.

(గమనిక: జేన్సెన్ & పెట్రోవ్ ఈ పదాన్ని, kolol' shchiki ను, 'కసాయివాడు (butcher)' అని అనువదించారు. 'థగ్స్ (Thugs) అనే పదం ఆధునిక ఇంగ్లీషులో సమానక పదంగా ఉంటుంది. అంటే ప్రజలను కొట్టడం తమ పనిగా ఉండే వ్యక్తులు అని అర్థం వస్తుంది – గ్రోవర్ ఫర్)

– అంటే యఝోవ్ కూ, నాకూ –

ఈ గ్రూపులు చేసే పని ఏమిటి? ఎవరు వారు?

'ఎముకలు విరగ్గొట్టే పరిశోధకులు' విభాగంలో సాధారణంగా కుట్రదారులనో, లేదా లొంగిపోయిన వ్యక్తులనో నియమించేవారు. అరెస్టయిన వ్యక్తులను వాళ్ళు కొడుతున్నప్పుడు పర్యవేక్షణ ఉండేది కాదు. వారు స్వల్పకాలంలోనే 'ఒప్పుకోళ్ళు' సంపాదించేవారు. నేరస్తులు చెప్పిన దాన్ని చక్కగా, వ్యాకరణ దోషాలు లేకుండా రాయడం వాళ్ళకు తెలుసు.

ఈ విభాగంలో – నికోలయేవ్, ఆగాస్, ఉషకోవ్, లిజెన్ గర్ట్, యూజినేవ్, ఝుపాఖిన్, మినేవ్, దావిదోవ్, ఆల్ట్ మాన్, గీమాన్, లిత్విన్, లెప్లెవస్కీ, కరేలిన్, కెర్జోన్, లామ్మిటిస్కీ తదితరులూ ఉన్నారు.

అరెస్టయి, అటువంటి పద్ధతుల ద్వారా నేరాలు ఒప్పుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంటే, విచారణ ఎలా జరపాలి అని తెలిసిన పరిశోధకుల అవసరం ఏర్పడింది. 'ఎముకలు విరగ్గొట్టే పరిశోధకుల' లో ప్రతీ ఒక్కరూ తమంతట తాము సాధారణ 'ఎముకలు విరగ్గొట్టే గ్రూపు'లను సృష్టించసాగారు.

'ఎముకలు విరగ్గొట్టే' గ్రూపులో సాంకేతిక కార్యకర్తలుండేవారు. అనుమానితుడి గురించి సాక్ష్యం వీళ్ళకు తెలియదు. వీళ్ళను లెఫోర్టోవ్ (మాస్కోలో జెయిలు)కు పంపించేవారు. అపరాధులను పిలిచి కొట్టడం ప్రారంభించేవారు. నేరాలు ఆరోపించబడిన వ్యక్తి ఒప్పుకోలు ఇవ్వడానికి అంగీకరించేవరకూ కొట్టడం జరిగేది.

పరిశోధకులలో మిగిలిన గ్రూపు తీవ్ర నేరాలు చెయ్యని వ్యక్తుల విచారణలతో వ్యవహరించేవారు. ఒక నాయకుడు లేకుండా వారంతట వారే పని చేసేవారు.

తర్వాత జరిగే విచారణ ప్రక్రియ ఇలా ఉండేది: దర్యాప్తు చేసే వ్యక్తులు నేరస్తుడిని ప్రశ్నించేవారు. ప్రశ్నల– సమాధానాల నకలుకు (transcript) బదులు నోట్సు తయారు చేసేవారు. అలా అనేకమార్లు ప్రశ్నించిన తర్వాత, దర్యాప్తు చేసే వ్యక్తులు ప్రశ్నల– సమాధానాల నకలు చిత్తు ప్రతిని తయారు చేసేవారు. ఈ చిత్తు ప్రతిని సరిదిద్దడానికి సంబంధించిన డిపార్టుమెంటు చీఫ్ దగ్గరకు పంపించేవారు. అక్కడనుంచి, ఇంకా ఏ సంతకం లేకుండానే, మాజీ ప్రజా కమిస్సార్ యఝోవ్ కు 'సమీక్ష' కోసం పంపబడేది. అరుదైన సందర్భాలలో నా వద్దకు వచ్చేది. యఝోవ్ నకలును చూసి మార్పు చేర్పులు చేసేవాడు. చాలా సందర్భాలలో అరెస్టయిన వ్యక్తులు నకలుకు చేసిన మార్పులను అంగీకరించేవారు కారు. విచారణలో తాము అలా చెప్పలేదంటూ సంతకం చెయ్యడానికి నిరాకరించేవారు.

అప్పుడు దర్యాప్తు చేసే వ్యక్తులు అరెస్టయిన వ్యక్తులకు 'ఎముకలు విరగ్గొట్టేవారి' గురించి గుర్తు చేసేవారు. అప్పుడు అరెస్టయిన వ్యక్తి నకలు మీద సంతకం చేసేవాడు. అరెస్టయిన వ్యక్తిని తన కళ్ళతో ఎన్నడూ చూడకుండానే – చూసినప్పుడయినా 'సెల్స్',లేదా విచారణ జరుగుతున్న గదులను క్షణకాలం చూసినప్పుడే మాత్రమే వాళ్ళను చూసే వాడు – యఝోవ్ నకళ్ళను 'సరిదిద్దేవాడు', 'పరిష్కరించేవాడు (edit)'. అటువంటి పద్ధతులతో విచారణలు నేరస్తుల పేర్లను అందించేవి.

సాధారణంగా తరచు ఒప్పుకోళ్ళు, నేరస్తులని ఆరోపించబడిన వారినుంచి కాక విచారణాధికారులనుంచే వచ్చేవి అని నేను చెబితే నిజం చెప్పినట్లవుతుంది.

ప్రజా కమిస్సారియేట్ నాయకత్వానికి – అంటే యఝోవ్ కూ, నాకూ ఇది తెలుసా? తెలుసు.

మా స్పందన ఏమిటి? నిజం చెప్పాలంటే – ఏమీ లేదు. యఝోవ్ దాన్ని ప్రోత్సహించాడు కూడా. ఏ అపరాధిని శారీరక హింసకు గురిచెయ్యడం జరిగింది అనేది తెలుసుకోవడానికి ఎవరూ ప్రయత్నించలేదు. ఈ పద్ధతులను అమలు జరుపుతున్న వారిలో మెజారిటీయే ప్రజా శత్రువులూ, కుట్రదారులూ అయినందువలన తప్పుడు ఆరోపణలు ఉన్నాయి. మేము తప్పుడు ఆరోపణలు చేశాం, అరెస్టు చేసి అమాయకులను కాల్చివేశాం. అరెస్టు చెయ్యబడిన ఈ నిరపరాధులను ప్రజా శత్రువులని అరెస్టయిన ప్రజా శత్రువులలో కొందరూ, విచారణాధికారులలో ఉన్న ప్రజా శత్రువులూ నిందించారు. నిజమైన విచారణ తుడిచి పెట్టుకుపోయింది – పే. 45–6.

రైకోవ్, బుఖారిన్, క్రెస్టిన్ స్కీ, యగోడా తదితరుల విచారణకు సన్నాహాలు

సాధారణంగా విచారణలలో చురుకుగా పాల్గొనే యఝోవ్ ఈ విచారణ సన్నాహానికి దూరంగా ఉన్నాడు. విచారణకు ముందు అనుమానితులతో ముఖాముఖి సంభాషణలలో, ప్రశ్నించడంలో, యఝోవ్ పాల్గొనలేదు. యగోడాతో అతను చాలా సేపు మాట్లాడాడు. ఈ సంభాషణ ప్రధానంగా తనను కాల్చివెయ్యడం జరగదని యగోడాకు హామీ ఇవ్వడానికి సంబంధించినది.

యఝోవ్ అనేకమార్లు బుఖారిన్, రైకోవ్ లతో సంభాషించాడు. వాళ్ళను శాంతింప చెయ్యడానికి ఎట్టి పరిస్థితులలోనూ వాళ్ళను కాల్చివేయడం జరగదని హామీ ఇచ్చాడు.... అరెస్టయి, బహిరంగ విచారణకు వెళ్ళబోతున్న మితవాద నాయకులతో తనకున్న సంబంధాలను కప్పి పుచ్చవలసి అవసరం వలన యఝోవ్ అలా చెయ్యవలసి వచ్చింది.' – పే. 47–8.

పార్టీని, ప్రభుత్వాన్ని మోసగించడం

యఝోవ్ యన్.కె.వి.డి. కి వచ్చినప్పుడు, అన్ని సమావేశాలలోనూ, ఆపరేషనల్ కార్యకర్తలతో సంభాషణలలోనూ, అతను సంస్థాగత సంకుచిత స్వభావాన్ని, పార్టీనుంచి వేరుపడడాన్ని సరిగ్గానే విమర్శించాడు. తను కార్యకర్తలలో పార్టీ చైతన్యం కలిగిస్తాననీ, తను ఎప్పుడూ పార్టీ నుంచీ, స్టాలిన్

నుంచీ, ఏదీ దాచలేదనీ, ఎన్నడూ దాచననీ నొక్కి చెప్పాడు. వాస్తవంలో అతను ప్రధాన విషయాలలోనూ, అల్ప విషయాలలోనూ – రెండింటిలోనూ – పార్టీని మోసగిస్తూనే ఉన్నాడు. నిజాయితీపరులైన యన్.కె.వి.డి కార్యకర్తల జాగరూకతను జోకొట్టడానికి యఝోవ్ ఇలా మాట్లాడాడు. – పే. 49

-Original at

http://chss.montclair.edu/english/furr/research/frinovskyeng.html

1939 ఏప్రిల్ 26న యఝోవ్ విచారణ:

సమాధానం: పోలెండు తరఫున నా గూఢచార చర్యల గురించి నేను ఒప్పుకోలు ఇచ్చినా, జర్మన్లతో నా గూఢచార సంబంధాల గురించి విచారణ చేసే వారికి చెప్పలేదని నేను అంగీకరించి తీరాలి. – పే. 52

ప్రస్తుత పరిస్థితి గురించి యగొరోవ్ తో చర్చించిన తర్వాత, పార్టీ, సామాన్య ప్రజలూ ఎసిపి (బి) నాయకత్వం వెనుకనే ఉన్నారనీ, తిరుగుబాటుకు పునాది తయారు కాలేదని మేము నిర్ణయానికి వచ్చాం.

అందువలన, నేను భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే పరిస్థితులను సృష్టించే ఉద్దేశంతో, ఏదో సోవియట్ వ్యతిరేక సంస్థ జెండా క్రింద, స్టాలిన్ ను కాని మాలటోవ్ ను కాని హత్య చెయ్యడం అవసరమని మేము నిర్ణయించాం. ఆ తర్వాత, ఒకసారి నేను మరింత అధికారం ఉండే స్థానంలోకి చేరిన తర్వాత, జర్మనీ ప్రయోజనాలకు అనుగుణంగా పార్టీ, సోవియట్ ప్రభుత్వ విధానాలలో మరిన్ని నిర్ణయాత్మక మార్పులు తీసుకు వచ్చే అవకాశం ఏర్పడుతుంది.

నేను కొస్ట్రింగ్ ద్వారా మన పథకాలను జర్మన్లకు ప్రసారం చేసి, దీని గురించి జర్మన్ ప్రభుత్వ అభిప్రాయాన్ని అడగమని యగోరోవ్ తో చెప్పాను.

ప్రశ్న: నీకు ఎటువంటి సమాధానం వచ్చింది?

సమాధానం: తర్వాత వెంటనే కొస్ట్రింగ్ ద్వారా సమాధానం వచ్చింది. జర్మన్ ప్రభుత్వం మన సూచనకు అంగీకరించిందని యగరోవ్ చెప్పాడు.

ప్రశ్న: నీ దేశద్రోహ పథకాన్ని అమలు చెయ్యడానికి నువ్వు ఏం చేశావు?

సమాధానం: యన్.కె.వి.డి.లో ఒక కుట్ర చెయ్యాలనీ, ఈ కుట్రలోకి వ్యక్తులను ఆకర్షించి వారి ద్వారా పార్టీ, ప్రభుత్వ నాయకులకు వ్యతిరేకంగా టెర్రరిస్టు చర్యలు అమలుజరపాలని నిర్ణయించాను.

ప్రశ్న: యగోరోవ్ తో సంభాషణ తర్వాత మాత్రమే నువ్వు యన్.కె.వి.డి.లో ఒక కుట్ర విభాగాన్ని ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించావా?

సమాధానం: లేదు. వాస్తవంలో ఇలా జరిగింది. యగొరోవ్ తో ఈ సంభాషణకు చాలా ముందే, నన్ను ఆంతరంగిక వ్యవహారాల కమిస్సార్ గా నియమిస్తున్నప్పుడు, ప్రతీఘాత విప్లవ కార్యక్రమంలో నాతో సన్నిహితంగా ఉన్న ఉద్యోగుల సమూహాన్ని నాతో కూడా యన్.కె.వి.డి. లోకి తీసుకు వెళ్ళాను. గేమర్న్ టీన్ తో నా సంభాషణలనూ, సైనిక కుట్రదారులతో నేను సంబంధాలు ఏర్పరుచుకోవడాన్నీ, యన్.కె.వి.డి. లోనే ఒక కుట్ర సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థను మరింత విస్తృతంగా, వేగంగా అభివృద్ధి చెయ్యాల్సిన అవసరం ఏర్పడిందనే అర్థంలో మాత్రమే నా ఒప్పుకోలును అర్థం చేసుకోవాలి. – పే. 64

ఎవ్డోకిమోవ్, ఫ్రినోవస్కీలకు సంబంధించి, ఫ్రినోవస్కీకి నేను కుట్ర వివరాలన్నీ చెప్పాను. ఎర్ర సైన్యంలో సైనిక కుట్రదారుల గ్రూపుతోనూ, జర్మన్ మిలిటరీతోనూ నా సంబంధాలతో సహా అతనికి అంతా తెలుసు. – పే. 65

.....సైనికాధికారులు మరి కొంతమంది అరెస్టవబోతున్న విషయం గురించి కొస్టింగ్ కు తెలియజేసి, ఈ అరెస్టులను ఆపు చెయ్యడం నా వల్లకాదని చెప్పాను. ముఖ్యంగా యగోరోవ్ అరెస్టు గురించి చెప్పాను. అతని అరెస్టు, మొత్తం కుట్ర కూలిపోవడానికి కారణం కావచ్చునని చెప్పాను. ఈ పరిస్థితి పట్ల కొస్టింగ్ చాలా ఆందోళన చెందాడు. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ఏదో ఒకటి చెయ్యాల్సిన సమయం రాలేదా అని అతను తీవ్రంగా ప్రశ్నించాడు. లేకపోతే మీరు ఒక్కొక్కరుగా నాశనమైపోతారని అన్నాడు. – పే. 67.

జవాబు: ఆ తర్వాత నేను కొస్టింగ్ ను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు ఖోజియనోవ్ ద్వారా నడిచాయి.

ప్రశ్న: పార్టీ, ప్రభుత్వ నాయకులకు వ్యతిరేకంగా నువ్వు తలపెట్టిన టెర్రరిస్టు చర్యల గురించి ఖోజియనోవ్ కు తెలుసా?

జవాబు: తెలుసు. ఆ విషయాల గురించి నేను చెప్పడం మాత్రమే కాదు, జర్మన్ గూఢచార శాఖ ద్వారా కూడా అతనికి తెలిసింది. ఎందుకంటే, మా ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన తర్వాత జరిగిన మొట్టమొదటి సమావేశంలో ఖోజియనోవ్ జర్మన్ల దగ్గరనుంచి వచ్చిన ఒక ఆదేశాన్ని – టెర్రరిస్టు చర్యలను సాధ్యమైనంత వేగంగా పూర్తి చెయ్యండి – అన్న ఆదేశాన్ని చూపించాడు.

అంతేకాకుండా, యన్.కె.వి.డి నుంచి నన్ను తొలగించి, బెరియాను

ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ గా నియమించిన సందర్భంలో, జర్మన్ గూఢచార శాఖ ఆదేశాలను ఖోజియనోవ్ నాకు చూపించాడు. ఈ ఆదేశాలలో పాలిట్ బ్యూరో సభ్యులలో ఎవరినో ఒకరిని హత్య చేసి, ఆ విధంగా యన్.కె.వి.డి. లో ఒక నూతన నాయకత్వాన్ని (అంటే బెరియాను తొలగించి– గ్రోవర్ ఫర్) తీసుకురావడం అవసరమని జర్మన్ గూఢచార శాఖ భావిస్తోంది అని ఉంది.

ఇదే కాలంలో యన్.కె.వి.డి. లోనే నా నాయకత్వంలో కుట్రలో క్రియాశీలంగా పని చేస్తున్న వారిని అరెస్టు చెయ్యడం ప్రారంభమైంది. అప్పటికప్పుడు 1938 నవంబరు 7న ఏదో ఒకటి చెయ్యడం చాలా అవసరమని మేము ఒక నిర్ణయం తీసుకున్నాం.

ప్రశ్న: 'మేము' అంటే ఎవరు?

జవాబు: నేను – యఝోవ్, ఫ్రినోవస్కీ, డాగిన్, ఎవ్డోకిమోవ్ లు – పే. 67. ..... నీటి రవాణా ప్రజా కమిస్సారియేట్ లోని నా ఆఫీసులో జరిగిన సమావేశాలలో ఒకదానిలో, లేజెబ్నీ తో, అతని గురించి యన్.కె.వి.డి. లో ప్రమాదకరమైన సమాచారం ఉందనీ, అతను అరెస్టయి, నాశనమయ్యే ప్రమాదం ఉందనీ చెప్పాను. నేను లేజెబ్నీతో ఇలా చెప్పాను: 'నీకు వేరే దారి లేదు, నువ్వు మునిగిపోయావు, కాని నువ్వు త్యాగం చేసి ఒక పెద్ద గ్రూపును కాపాడగలవు.' ఈ సందర్భంలో అతని ప్రశ్నకు సమాధానంగా స్టాలిన్ హత్య దేశంలో పరిస్థితిని చక్కదిద్దుతుందని చెప్పాను. లేజెబ్నీ అంగీకరించాడు – పే. 69

- Originals at

http://chss.montclair.edu/english/furr/research/ezhov042639.html

యఝోవ్ మీద నేరారోపణకు కారణం: జేన్సెన్ & పెట్రోవ్, పే. 108 ff.

పే. 108:

యఝోవ్ నాయకత్వంలో ఉన్న యన్.కె.వి.డి. కి చట్టం పట్ల లక్ష్యం లేదు. యఝోవ్ ను తొలగించిన తర్వాత, 1939 జనవరిలో, ఆంద్రీవ్, బెరియా, మాలెంకోవ్ లతో కూడిన ఒక కమిషన్ చట్టవిరుద్ధ విచారణ పద్ధతులను ఉపయోగించాడని యఝోవ్ మీద ఒక ఆరోపణ చేసింది: 'చాలా ఘోరమైన విధంగా విచారణ పద్ధతులను వక్రీకరించడం జరిగింది. తప్పుడు సాక్ష్యాలను, 'ఒప్పుకోళ్ళ'ను సంపాదించడానికి ఖైదీలను విచక్షణా రహితంగా కొట్టడం జరిగింది.' '24 గంటలలో దర్యాప్తుదారుడు తరచు అనేక డజన్ల

ఒప్పుకోళ్ళు సంపాదించవలసి వచ్చేది. దర్యాప్తుదారులు తాము సేకరించిన సాక్ష్యం గురించి ఒకరికొకరు తెలియజేసుకునే వారు. ఆ విధంగా అనుగుణంగా ఉండే వాస్తవాలు, పరిస్థితులు, లేదా పేర్లను ఇతర ఖైదీలకు సూచించడం జరిగేది. ఫలితంగా, ఈ రకమైన విచారణ తరచు పూర్తిగా నిరపరాధులైన వ్యక్తుల మీద ఒక క్రమ పద్ధతిలో ఆరోపణలు చెయ్యడానికి దారి తీసింది.' చాలా తరచుగా ఒప్పుకోళ్ళను 'సూటిగా రెచ్చగొట్టడం ద్వారా' సంపాదించడం జరిగేది. 'విదేశీ ప్రభుత్వాలను అపఖ్యాతి పాలు చెయ్యడంలో' పార్టీకి, ప్రభుత్వానికి సహకరించడానికై తమ 'గూఢచార కార్యకలాపాల' గురించి తప్పుడు సాక్ష్యం చెప్పమని ఖైదీలను ఒప్పించడం జరిగేది. బదులుగా విడుదల చేస్తామని వాగ్దానం చెయ్యడం జరిగేది. ఆండ్రీవ్ చెప్పిన దాని ప్రకారం, 'యన్.కె.వి.డి. నాయకత్వంలో ఉన్న యెఝోవ్, అలా యదేచ్ఛగా వ్యవహరించడాన్నీ, అరెస్టు చెయ్యడంలో, విచారణ జరపడంలో అతిగా పోవడాన్ని ఆపలేదు సరికదా కొన్ని సందర్భాలలో తనే ప్రోత్సహించాడు.' ఎక్కడ వ్యతిరేకత తలెత్తినా అణచివెయ్యడం జరిగేది. (112).

(note 112, p. 241, is to archival documents no longer available%: '112. TsA FSB, f.3-os, op. 6, 1, II. 1-2')

pp. 109–110:

'ట్రయోకాల పనిని కూడా తీవ్రంగా విమర్శించడం జరిగింది. ట్రయోకాల పనిలోనూ, గ్రాండ్ కొల్లీజియం (bol'shaia kollegiia) పనిలోనూ, 'తీవ్రమైన లోపాలు' ఉన్నాయని ఆండ్రీవ్ తదితరులు రిపోర్టు చేశారు. ఈ గ్రాండ్ కొల్లీజియంలో తరచు ఒకే ఒక్క సాయంకాలం సమావేశంలో 600–2000 కేసులను పరిశీలించడం జరిగేది. (ఆండ్రీవ్ తదితరులు జాతీయ ఆపరేషన్స్ లో మాస్కోలో ఆల్బంలు పరిశీలించడం గురించి ప్రస్తావించారు. ఆంతరంగిక వ్యవహారాల కమిస్సార్, ప్రొక్యురేటర్లు సంతకం పెట్టడానికి ముందు, కేంద్ర యన్.కె.వి.డి. యంత్రాంగానికి చెందిన అనేక డిపార్ట్ మెంట్ల చీఫ్ లు ఈ ఆల్బంలను పరిశీలించేవారు). ప్రాంతీయ ట్రయోకాల కార్యకలాపాల మీద యన్.కె.వి.డి. నియంత్రణ ఏ మాత్రం ఉండేది కాదు. సుమారు రెండు లక్షల ప్రజలకు మిలిషియా ట్రయోకాలు రెండేళ్ళ శిక్ష వేశాయి. 'ఈ మిలీషియా ట్రయోకాలు చట్టబద్ధమైనవి కావు.' యన్.కె.వి.డి ప్రత్యేక బోర్డు 'చట్ట రూపంలో ఒక్కసారి కూడా సమావేశమవలేదు'.[113]

యన్.కె.వి.డి. యొక్క టియూమెన్ విభాగ అధికారి ఒకరు తర్వాత సాక్ష్యం

ఇచ్చినట్లు, సాధారణంగా అరెస్టులు యదేచ్ఛగా జరిగేవి. వాస్తవంలో లేని గ్రూపులకు చెందినట్లు ఆరోపించి ప్రజలను అరెస్టు చేసేవారు. ఆపరేషనల్ గ్రూపు ప్రవర్తించినట్లే ట్రయోకా ప్రవర్తించేది:

'ట్రయోకా సమావేశంలో ముద్దాయిల నేరాలను పరిశీలించడం జరిగేది కాదు. ఒక్కొక్కప్పుడు నేను ఒక గంటలో 50–60 మందికి సంబంధించిన కేసులను ట్రయోకాకు నివేదించేవాడిని.'. తర్వాత మరో ఇంటర్వ్యూలో, టియూమెన్ అధికారి ట్రయోకా విధించిన 'మొదటి కేటగిరీ' శిక్షలను ఆపరేషనల్ గ్రూపు ఎలా అమలు జరిపేదో మరింత వివరంగా చెప్పాడు. మరణశిక్ష విధించబడిన వారిని బేస్మెంటులో ఒక ప్రత్యేక గదిలో తల వెనుక కాల్చి చంపేవారు. రెండోసారి కణతమీద కాల్చేవారు. ఆ తర్వాత శవాలను నగరానికి వెలుపల ఒక స్మశానానికి తీసుకు వెళ్ళేవారు. 1938లో ఈ అధికారిని తోబోల్స్క్ కు బదిలీ చెయ్యడం జరిగింది. అక్కడ ఖైదీలను జెయిలులోనే కాల్చి పాతిపెట్టేవారు. స్థలం లేకపోవడం వలన శవాలు గుట్టలుగా పడి ఉండేవి.[114] సారటోవ్ పోలీసు విభాగంలో ఉన్న అసిస్టెంట్ చీఫ్ అటువంటి సాక్ష్యమే ఇచ్చాడు: 'ప్రధాన ఆదేశమేమిటంటే ఎన్ని కేసులు వీలు పడితే అన్ని కేసులు తయారు చెయ్యాలి, కేసులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలి, నేర విచారణ చాలా సరళం చెయ్యాలి. కేసుల కోటాలకు సంబంధించి (యన్.కె.వి.డి. చీఫ్), శిక్షపడిన వారి కేసులనూ, పోలీసులు పట్టుకున్న వాళ్ళ కేసులనూ, పట్టుకునే సమయానికి వారు ఏ నిర్దిష్ట నేరం చెయ్యకపోయినా, కోటాలో చేర్చాలని డిమాండు చేశాడు.[115]

/110/

అరెస్టయిన తర్వాత యఝోవ్ డెప్యూటీ ఫ్రినోవస్కీ, యన్.కె.వి.డి. దర్యాప్తు అధికారులు ప్రధానంగా, 'కుట్రదారులనుండి లేదా లొంగిపోయిన వారినుండి' ఎంపిక చేసిన 'కసాయివాళ్ళని' వివరించాడు. 'అడ్డూఆపూలేకుండా ఖైదీలను కొట్టేవారనీ, 'స్వల్పకాలంలోనే సాక్ష్యం సంపాదించేవారనీ' అతను చెప్పాడు. వాంగ్మూలం ఎలా ఉండాలో ఖైదీ కాక దర్యాప్తు అధికారి నిర్ణయించేవాడు. తర్వాత, సాధారణంగా ఖైదీని కలవకుండా కాని లేదా ఒక చూపు చూసికాని, ఈ ఒప్పుకోళ్ళను యఝోవ్, ఫ్రినోవస్కీలు 'పరిష్కరించేవారు'. ఫ్రినోవస్కీ చెప్పిన దాని ప్రకారం యఝోవ్, విచారణలో శారీరక హింసను ప్రోత్సహించాడు. అతను వ్యక్తిగతంగా విచారణలను పర్యవేక్షించి, ఫలితాలు అసంతృప్తిగా ఉంటే 'శారీరక హింస పద్ధతులు' ప్రయోగించమని దర్యాప్తు అధికారులను

ఆదేశించేవాడు. ఖైదీలను ప్రశ్నించే సమయాల్లో అప్పుడప్పుడు అతను తాగి ఉండేవాడు.[116]

దర్యాప్తు అధికారులలో ఒకరు తర్వాత వెల్లడించినట్లు, యఝోవ్ ఆదేశాల మీద ఎవరైనా అరెస్టయితే, సాక్ష్యాధారాలు లేకపోయినా ముందుగానే అరెస్టయిన వ్యక్తి నేరం చేశాడని దర్యాప్తు అధికారులు నమ్మేవారు. 'అన్ని రకాల పద్ధతులు ఉపయోగించి ఆ వ్యక్తి దగ్గర నుంచి ఒక ఒప్పుకోలు సంపాదించడానికి' ప్రయత్నించేవారు.[117] అరెస్టయిన మాజీ మాస్కో యన్.కె.వి.డి డిప్యూటీ చీఫ్ ఎ. పి. రాడ్జీవిలోవస్కీ, సాక్ష్యం లేకపోతే '(ఖైదీలను చావగొట్టి) అవసరమైన సాక్ష్యం సంపాదించాలని' యఝోవ్ చెప్పేవాడని వెల్లడించాడు. రాడ్జీవిలోవస్కీ చెప్పిన దాని ప్రకారం, సాక్ష్యాన్ని 'సాధారణంగా ఖైదీలను చిత్రహింస చెయ్యడం ద్వారా సంపాదించడం జరిగేది. ఈ పద్ధతి కేంద్ర, రాష్ట్ర యన్.కె.వి.డి యంత్రాంగాలు రెండింటిలోనూ విస్తారంగా అమలులో ఉండేది.'[118]

ప్రశ్నించే సమయంలో ఖైదీలను కొట్టడంలో యఝోవ్ వ్యక్తిగతంగా పాల్గొనేవాడని, తమ అరెస్టు తర్వాత, మాస్కో లెఫోర్టోవో కారాగారం చీఫ్, అతని డెప్యూటీ – ఇద్దరూ సాక్ష్యమిచ్చారు.[119] (యఝోవ్) డెప్యూటీ ఫ్రినోవస్కీ కూడా అలాగే చేసేవాడు.[120] స్టాలిన్ మరణం తర్వాత, కృశ్చేవ్ తన సహచరులతో ఇలా చెప్పాడని షెపిలోవ్ వెల్లడించాడు. ఒక రోజు యఝోవ్ కేంద్ర కమిటీ ఆఫీసుకు కృశ్చేవ్ వెళ్ళినప్పుడు, యఝోవ్ దుస్తుల మీద రక్తపు మరకలు చూసి కృశ్చేవ్ అవేమిటని అడిగాడు. యఝోవ్ పరవశత్వంతో అది విప్లవ విద్రోహుల రక్తమనీ, అటువంటి రక్తపు మరకలు గర్వ కారణమనీ చెప్పాడు.'[121]

(Notes are on p. 241)

113. Ibid., II. 2-3. (TsA FSB, f. 3-os, op. 6, d. 1, II. 1-2)

114. Gol'dberg, 'Slovo I delo po-sovetski.'

115. Hagenloh, 'Socially Harmful Elements,' p. 301.

116. TsA FSB, Archival investigation case of Frinovskii, N-15301, t. 2, II. 32-35.

117. B.A. Starkov, 'Narkom Ezhov,' in J.A. Getty an R. T. Manning, eds., Stalinist Terror. New Perspectives (Cambridge, Eng., 1993), pp. 21-39, esp. p. 33; Pravda, 29 A[ril 1988.

118. 'M. N. Tukhachevskii I 'voenno-fashistskii zagovor,' 'Voenno-istoricheskii arkhiv, no. 2 (Moscow, 1998): 3-81, esp. pp. 55-56.

119. Ibid., p. 50; see also, V. Shentalinskii, 'Okhota v revzapovednike,' Novyi mir 1998, no. 12: 170-96, esp. p. 180.

120. Papkov, Stalinskii terror v Sibiri, p. 269; 'Tukhachevskii', Voenno-istoricheskii arkhiv, no. 1 (Moscow, 1997): 149-255, esp. p. 179.

121. D. Shepilov, 'Vospominaniia,' Voprosy istorii 1998, no. 4: 3-25, esp. p. 6 (NB: This passage is in Shepilov'o memoirs in book format, Neprimknuvshiy, M. Vagrius, 2001, p. 43-GF).

స్టాలిన్ యఝోవ్ ను నిందించాడు

జేన్సెన్ & పెట్రోవ్, పే. 210:

'యఝోవ్ ను తొలగించిన కొన్ని నెలల తర్వాత స్టాలిన్ విమానాల డిజైనర్ ఎ.యాకోవ్లేవ్ తో సంభాషిస్తూ ఇలా అన్నాడు: యఝోవ్ ఒక పుండాకోరు (Scoundrel). అతను మన అత్యుత్తమ కార్యకర్తలను నాశనం చేశాడు. అతను నైతికంగా పతనమైపోయాడు. అతని కోసం ప్రజా కమిస్సారియేట్ కు ఫోను చేస్తే, కేంద్ర కమిటీకి వెళ్ళాడని సమాధానం వస్తుంది. కేంద్ర కమిటీకి ఫోను చేస్తే, అతను పని మీద వెళ్ళాడని చెబుతారు. అతని కోసం ఇంటికి మనిషిని పంపిస్తే, అతను తప్పతాగి పడుకుని ఉంటాడు. అతను చాలా మంది అమాయకుల జీవితాలను నాశనం చేశాడు. అందువలనే మేం అతన్ని కాల్చివేశాం. 42.

యాకోవ్లేవ్ జ్ఞాపకాల నుండి:

(స్టాలిన్) – బలాండిన్ ఎలా ఉన్నాడు?

(యాకోవ్లేవ్) – కామ్రేడ్ స్టాలిన్! అతను ఏం జరగనట్లే మామూలుగానే పని చేస్తున్నాడు.

(స్టాలిన్) – అవును, నిష్కారణంగా అతన్ని జెయిలులో పెట్టారు.

స్టాలిన్ స్పష్టంగా నా కళ్ళల్లో – అమాయకులను ఎలా జెయిలులో పడెయ్యగలరు? – అన్న ప్రశ్నను చూశాడు. నేనేమీ అడగకుండానే అతను ఇలా అన్నాడు:

– అవును, అలాగే జరిగింది. తెలివైన, కష్టపడి పనిచేసే వ్యక్తి అంటే అసూయ

కలుగుతుంది. అతని కాళ్ళక్రింద గొయ్యి తవ్వుతారు. దానికి తోడు అతను ధైర్యస్తుడై తన మనసు లోని మాట చెబితే – అసంతృప్తి ఏర్పడుతుంది. అనుమానించే ఛెకిస్టుల కన్ను అతని మీద పడుతుంది. వాళ్ళకు వాళ్ళ పని తెలియదు కాని అన్ని రకాల నీలి వార్తలను, పుకార్లను ఇష్టపూర్వకంగా ఉపయోగిస్తారు.... (అధ్యాయం 20).

–Iakovlev, A.S. The purpose of Life. Moscow, 1973, Ch. 20.

జేన్సెన్ & పెట్రోవ్:

స్టాలిన్ ప్రత్యేకంగా 1938 సంవత్సరం గురించి ప్రస్తావించడం చూస్తే, అతని అభిప్రాయం ప్రకారం 1937లో వలె కాక 1938లో టెర్రర్ అదుపు తప్పి, దేశ భద్రతకు ప్రమాదకరంగా తయారైంది.[43] స్టాలిన్ తన చివరిదశలో తన అంగరక్షకుడితో 'తాగుబోతు యఝోవ్'ను యన్.కె.వి.డి పదవికి మాలెంకోవ్ సిఫారసు చేశాడని చెప్పాడు. 'తాగి ఉన్న స్థితిలో, అనుమతికోసం తనకు పంపించిన లిస్టుల మీద సంతకాలు చేసేవాడు. తరచు అమాయకులు అరెస్టు అయ్యేవారు.'[44]

1970లలో ఇంటర్వ్యూలలో మాలటోవ్ కూడా ఆ విధంగానే చెప్పాడు. అతను చెప్పిన దాని ప్రకారం, 'నైతికంగా పతనమయ్యేవరకూ'యఝోవ్ కు మంచి పేరుండేది. 'ఒత్తిడి పెంచమని' స్టాలిన్ అతన్ని ఆదేశించాడు. యఝోవ్ కు 'కఠినమైన ఆదేశాలు' ఇవ్వబడ్డాయి. అతను 'ఒక పద్ధతి ప్రకారం తరగడం మొదలు పెట్టాడు', కాని అతను 'హద్దులు అతిక్రమించాడు'. 'అతన్ని ఆపుచెయ్యడం అసాధ్యమైంది.' తన జ్ఞాపకాల గురించి చెప్పడంలో చాలా జాగ్రత్తగా ఉన్న మాలటోవ్, యఝోవ్ తనంతట తానే కోటాలను నిర్ణయించేవాడనీ, అందువలనే అతన్ని కాల్చివేయడం జరిగిందనే అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టాలిన్ ఆదేశాలను మాత్రమే యఝోవ్ అమలు జరిపాడనే దానితో అతను ఏకీభవించలేదు. 'స్టాలిన్ కు ఈ విషయం తెలియదు అని చెప్పడం అర్థం లేని మాట. కాని దీనంతకీ బాధ్యత స్టాలిన్ దే అనడం కూడా తప్పే.'[45] ప్రక్షాళనలను సమర్థించిన మరొక స్టాలిన్ సహచరుడు కగనోవిచ్. విధ్వంసక చర్యలు మొదలైనవి జరుగుతున్న 'ఆ సమయంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పోవడం అసాధ్యం'. యఝోవ్ 'మితి మీరి చేశాడు'. 'ఎవరు ఎక్కువమంది ప్రజా శత్రువులను కనిపెడతారు' అని చూడడానికి పోటీలు కూడా ఏర్పాటు చేశాడు. ఫలితంగా, 'చాలామంది అమాయకులు నశించిపోయారు. ఎవ్వరూ దీన్ని సమర్థించరు.'[46]

(nn. 42-46, p. 261:

42. A. Iakovlev, Tsel' zhizni, 2nd ed. (Moscow, 1970), p. 509.

43. Reference to 1938 in A. Iakovlev, Tsel' Zhizni: Zapiski aviakonstruktora (Moscow, 1966), p. 179.

44. RTsKhIDNI, f. 558, op. 4, d. 672, 1. 10.

45. F. Chuev, Sto sorok besed s Molotovym (Moscow, 1991), pp. 398-400, 402, 438.

46. F. Chuev, Tak govoril Kaganovich (Moscow, 1992), p. 89).

18. రుడ్జుతక్

కృశ్చేవ్:

'కామ్రేడ్ రుడ్జుతక్ పాలిట్ బ్యూరో కేండిడేట్-సభ్యుడు, 1905 నుండి పార్టీ సభ్యుడుగా ఉన్నాడు, జారిస్టు కఠిన శ్రమ కేంపులో పదేళ్ళు శిక్ష అనుభవించాడు. తన మీద బలవంతంగా రుద్దబడిన ఒప్పుకోలును అతను కోర్టులో పూర్తిగా వెనుకకు తీసుకున్నాడు....1955లో అతని కేసును జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, అతని మీద చేసిన ఆరోపణలు అసత్యాలనీ, ఆ కేసు అపనిందల సమాచారం మీద ఆధారపడినదనీ రుజువైంది. మరణానంతరం రుడ్జుతక్‌కు పునరావాసం కల్పించబడింది.'

N0.136

1937 మే 24న జరిగిన పాలిట్ బ్యూరో సమావేశంలో రుడ్జుతక్, తుఖాచ్ వస్కీల అరెస్టులను ఆదేశించడం జరిగింది. రుడ్జుతక్, తుఖాచ్ వస్కీల గురించి పాలిట్ బ్యూరో తీర్మానం:

మే 24, 1937.

309. రుడ్జుతక్, తుఖాచ్ వస్కీల గురించి...

ఈ దిగువ తీర్మానాన్ని ఎసిపి(బి) సభ్యుల, కేండిడేట్ సభ్యుల ఓటుకు ప్రతిపాదించడమైనది:

'ఎసిపి(బి) కేంద్ర కమిటీ సభ్యుడు రుడ్జుతక్, ఎసిపి(బి) కేంద్ర కమిటీ కేండిడేట్ సభ్యుడు తుఖాచ్ వస్కీలు, యు.యస్.యస్.ఆర్ కు వ్యతిరేకంగా ఫాసిస్టు జర్మనీ తరపున గూఢచర్యం చేస్తున్నారనీ, సోవియట్ వ్యతిరేక ట్రాట్స్కీయిస్టు-మితవాద ముఠా కుట్రలో భాగస్వాములనీ వెల్లడించే సమాచారం ఎసిపి(బి)

కేంద్ర కమిటీకు చేరింది. ఈ సందర్భంలో, పార్టీ నుండి రుద్జుతక్ , తుఖాచ్ వస్కీలను తొలగించి, వారి కేసులను ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సారియేట్ కు అప్పచెప్పాలనే ఒక తీర్మానాన్ని ఎసిపి(బి) కేంద్ర కమిటీ యొక్క పాలిట్ బ్యూరో, ఎసిపి (బి) కేంద్ర కమిటీ సభ్యుల, కేండిడేట్ల ఓటుకు ప్రవేశపెడుతోంది.

- Stalinskoe Politbiuro v 30-e gody. Ed. O.V. Khlevniuk et al. Moscow: AIRO-XX, 1995, p. 156.

రక్షణ ప్రజాకమిస్సారియేట్ కు జోడించబడిన మిలిటరీ కౌన్సిల్ విస్తృత సమావేశం 1937 జూన్ 2న జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ స్టాలిన్ రుద్జుతక్ గురించి చెప్పాడు:

'ట్రాట్స్కీ, రైకోవ్, బుఖారిన్ – ఈ ముగ్గురూ రాజకీయ నాయకత్వం అనవచ్చు. వీరితో పాటు నేను రుద్జుతక్‌ను కూడా చేరుస్తున్నాను. రుద్జుతక్ కూడా నాయకత్వంలో ఉంటూ చాలా కపటంగా పని చేశాడు, ప్రతీ విషయాన్నీ గందరగోళం చేశాడు. కాని చివరకు కారాఖాన్, ఎనుకిడ్జే లలా ఒక జర్మన్ గూఢచారిగా తేలాడు.'

'మనం ఈ విషయాన్ని చూద్దాం. నేను 13 మంది వ్యక్తుల పేర్లు చెప్పాను. మళ్ళీ వాళ్ళ పేర్లు చెబుతాను: ట్రాట్స్కీ, రైకోవ్, బుఖారిన్, ఎనుకిడ్జ్, కారాఖాన్, రుద్జుతక్, యగోడా, తుఖాచ్ వస్కీ, యకీర్, యుబోరెవిచ్, కోర్క్, ఈద్ మాన్, గమర్నిక్.'

'బుఖారిన్: బుఖారిన్ స్వయంగా (జర్మన్లకు) సమాచారం చేరవేశాడనడానికి మన దగ్గర సాక్ష్యం లేదు. కాని ఎనుకిడ్జ్, కారాఖాన్, రుద్జుతక్ లతో అతనికి చాలా సన్నిహిత సంబంధాలున్నాయి. అతనికి వారు సలహాలిస్తుండేవారు....'

'రుద్జుతక్ : తను గూఢచారినని రుద్జుతక్ అంగీకరించడం లేదని నేను ఇంతకుముందు చెప్పాను. కాని మన దగ్గర తగిన సాక్ష్యం ఉంది. ఎవరికి అతను సమాచారం చేరవేశాడో మనకు తెలుసు. జర్మనీలో, బెర్లిన్ లో, అనుభవజ్ఞురాలైన గూఢచార స్త్రీ ఏజెంటు ఒకామె ఉంది. ఆమె పేరు జోసెఫీనా గెన్జీ. మీలో ఎవరైనా బెర్లిన్ వెళ్ళినప్పుడు ఆమెను చూసి ఉండవచ్చు. ఆమె అందగత్తె. అనుభవంగల గూఢచారి శాఖ ఏజెంటు. ఆమె కారాఖాన్ ను రిక్రూట్ చేసింది. లైంగిక సంబంధాల ద్వారా రిక్రూట్ చేసింది. ఆమె ఎనుకిడ్జ్ ను కూడా రిక్రూట్ చేసింది. తుఖాచ్ వస్కీని రిక్రూట్ చెయ్యడంలో సహాయం చేసింది. ఆమె రుద్జుతక్‌ను తన గుప్పెట్లో బంధించింది.'

'ఇది కేంద్రం. ఇది మనకు ఏం తెలియజేస్తోంది? వీళ్ళలో ఎవరైనా ట్రాట్స్కీ కి ఓటు చేశారా? రుద్జుతక్ ఎన్నడూ ట్రాట్స్కీకి ఓటు చెయ్యలేదు. అయినా అతను ఒక రహస్య గూఢచారిగా మారాడు... 'ఎవరు ఎవరికి ఓటు చేశారు?' అనే మీ దృక్కోణానికి అంత విలువ ఉంది..'

1938 మార్చిలో జరిగిన 'బుఖారిన్' విచారణలో రుద్జుతక్ పేరు అనేకమంది ప్రతివాదులు ప్రస్తావించారు. ఒక్క క్రెస్టిన్స్కీయే అనేక మార్లు రుద్జుతక్ పేరు ప్రస్తావించాడు. క్రెస్టిన్స్కీ చెప్పినదాని ప్రకారం, ప్రభుత్వ వ్యతిరేక కుట్రలో రుద్జుతక్ ఒక కీలకమైన వ్యక్తి.

'క్రెస్టిన్స్కీ : 1935 ఫిబ్రవరిలో ఈ విషయం గురించి పియాటకోవ్ నాతో మాట్లాడినప్పుడు, మితవాదులను, ట్రాట్స్కీయిట్లను, మిలిటరీ వ్యక్తులను ఐక్యం చేస్తూ సంస్థ ఒకటి ఏర్పడిందని అతని ద్వారా తెలుసుకున్నాను. ఈ సంస్థ ఒక సైనిక తిరుగుబాటుకు సన్నాహాలు చేసే లక్ష్యంతో ఏర్పడింది. నాయకత్వ కేంద్రంలో, మితవాద పక్షాన్నుంచి రైకోవ్, బుఖారిన్, రుద్జుతక్, యగోడాలూ, సైన్యాన్నుంచి తుఖాచ్ వస్కీ, గమర్నిక్ లూ, ట్రాట్స్కీయిట్ల నుంచి పియాటకోవ్ ఉన్నారని కూడా నాకు తెలుసు.....

ఒక అంగీకారానికి రావడం జరిగిందని 1935 ప్రారంభంలో పియాటకోవ్ నాతో చెప్పి, నిన్న నేను వెల్లడించిన కేంద్రంలో ఎవరెవరు ఉంటారో చెప్పాడు. నేనూ, రోజన్ గోల్జ్ లు కేంద్రంలో ఉండకపోయినా, మేము ప్రధానంగా భవిష్యత్తులో ఏర్పడబోయే ప్రభుత్వ యంత్రాంగానికి ప్రణాళిక వెయ్యడంలోనూ, సన్నాహాలు చెయ్యడంలోనూ కేంద్ర నిర్దేశకత్వంలో పని చెయ్యాలని చెప్పాడు. ఇక్కడ ఒక శ్రమ విభజన ఉంది. ఈ పనిలో మితవాద పక్షం నుంచి రుద్జుతక్ తోనూ, తుఖాచ్ వస్కీ తోనూ మాకు సంబంధాలు ఏర్పరచబడతాయని చెప్పాడు. రుద్జుతక్ పేరే ప్రసావించినట్లు నాకు అనిపిస్తోంది. కాని రోజన్ గోల్జ్ దీనిలో క్రియాశీల పాత్ర పోషించాడు. రైకోవ్ తో తన సమావేశాల గురించి అతను తర్వాత నాకు చెప్పాడు. సాధారణంగా, మితవాదులనుంచి రైకోవ్, రుద్జుతక్‌లు, సైనిక గ్రూపునుంచి తుఖాచ్ వస్కీ ఉంటారు. తుఖాచ్ వస్కీతో సంబంధాల గురించి నాకు తెలియడమూ, రోజన్ గోల్జ్ కు తెలియకపోవడమూ అన్నది లేదు. కాని శ్రమ విభజనలో భాగంగా రుద్జుతక్ ను నేనే కలుస్తున్నా;అతను ప్రధానంగా మితవాదులతో సంబంధాల బాధ్యత తీసుకున్నాడు. తుఖాచ్ వస్కీ కి సంబంధించి నేను ప్రధానంగా ఉన్నాను, అతను కూడా ఉన్నాడు.

Report of Court Proceedings in the Case of the Anti-Soviet 'Bloc of Rights

and Trotskyites' Heard Before the Military Collegium of the Supreme Court of the U.S.S.R. Moscow, March 2-13, 1938……..Verbatim Report. (Moscow: People' s Commissariat of Justice of the U.S.S.R., 1938), pp. 184; 279-80. (1938Trial).

ఆ విచారణలో రోజన్ గోల్జ్ అనేక సార్లు రుడ్జుతక్ పేరు ప్రస్తావించాడు. యఝోవ్ రోజన్ గోల్జ్ పేరు ప్రస్తావించాడు.

ప్రశ్న: జర్మన్లు నిర్దేశించిన పని చెయ్యడానికి నువ్వు ఏం చేశావు?

జవాబు: నా మద్దతిస్తానని కన్డేలాకి వాగ్దానం చేశాను. అటువంటి ఒప్పందం ఒకటి కుదుర్చుకోవడం గురించి నేను రోజన్ గోల్జ్ తో సంప్రదింపులు జరిపాను. ఫలితంగా (64) విదేశీ వ్యాపార ప్రజా కమిస్సారియేట్ ఈ ఒప్పందం గురించి ఒక సానుకూల నిర్ణయం తీసుకుంది.

–'Transcript of the Interrogation of the Prisoner Ezhov Nikolai Ivanovich of April 26, 1939', *Lubianka. Stalin I NKVD-NKGB-GUKR 'SMERSH'. 1939 -- MART 1946.* Moscow, 2006, pp. 63-4. Translation at http://chss.montclair.edu/english/furr/research/ezhov042639eng.html.

రుడ్జుతక్ కూడా చేరాడని ఆరోపించబడిన తుఖాచ్ వస్కీ మిలిటరీ కుట్రలో ఉన్న ఇతర కుట్రదారులతో ఇతనికున్న సంబంధాన్ని ఇది ధృవపరుస్తుంది. ఇటీవలే ప్రచురించబడిన ప్రశ్నలు–ఒప్పుకోలులో తామరిన్, రోజెన్ గోల్జ్ ను ఒక ముఖ్య మితవాద కుట్రదారుడిగా అనేక మార్లు పేర్కొన్నాడు. తనను వ్యక్తిగతంగా రిక్రూట్ చేసిన వ్యక్తి అని చెప్పాడు.

1938 జనవరి 31న రుఖిమోవిచ్ తన ఒప్పుకోలులో రుడ్జుతక్ పేరు ప్రస్తావించాడు:

ప్రశ్న: ఈ లాత్వియన్ సంస్థ కార్యకలాపాల గురించి నీకేం తెలుసు?

జవాబు: బామన్, మెర్ఝూక్ లు లాత్వియన్సు తో సంబంధం నిర్వహించారని నేను ఇంతకు ముందే చెప్పాను. ఆ కారణంగా ఈ సంస్థ లో పని చేసే వ్యక్తుల గురించి, సంస్థ కార్యకలాపాల గురించి వివరాలు మీకు వాళ్ళే చెప్పగలరు. రుడ్జుతక్, ఆల్క్నిస్ లు ఈ సంస్థ నాయకత్వంలో ఉన్నారని మాత్రమే నాకు తెలుసు. ఈ సంస్థకు లాత్వియన్, జర్మన్ గూఢచార సంస్థలతో బలమైన సంబంధాలున్నాయి. పెద్ద సంఖ్యలో విప్లవ ప్రతీఘాత కార్యకర్తలున్నారు. ముఖ్యంగా లాత్వియన్ సైనిక సంస్థలోని సాయుధ

యూనిట్లను 'అంతఃపుర తిరుగుబాటు'లో ఉపయోగించే ప్లాను ఉంది.'
- Lubianka 3, No. 290, p. 484.

19. రోజన్ బ్లియం

కృశ్చేవ్:

'మాజీ యన్.కె.వి.డి. అధికారులు, రక రకాల కల్పిత 'సోవియట్ వ్యతిరేక కేంద్రాలు', 'ముఠాలు' ఏ పద్ధతుల ద్వారా సృష్టించేవారో కామ్రేడ్ రోజన్ బ్లియం ఒప్పుకోలును బట్టి తెలుస్తుంది. కామ్రేడ్ రోజన్ బ్లియం 1906 నుండి పార్టీ సభ్యుడు. 1937లో లెనిన్ గ్రాడ్ యన్.కె.వి.డి. అతన్ని అరెస్టు చేసింది.

1955లో కొమరోవ్ కేసును పరిశీలిస్తున్నప్పుడు, రోజన్ బ్లియం ఇలా వెల్లడించాడు: 1937లో రోజన్ బ్లియం అరెస్టయినప్పుడు, అతన్ని భయంకరమైన చిత్రహింసకు గురి చేశారు. తన గురించీ, ఇతరుల గురించీ తప్పుడు సమాచారాన్ని ఒప్పుకోమని ఆదేశించారు. ఆ తర్వాత అతన్ని జకోవస్కీ ఆఫీసుకు తీసుకు వెళ్ళారు. 'లెనిన్ గ్రాడ్ లో ఒక టెర్రరిస్టు కేంద్ర విద్రోహ, గూఢచార, తప్పుదోవ పట్టించే కార్యకలాపాల' గురించి యన్.కె.వి.డి. 1937లో తయారు చేసిన ఒక తప్పుడు ఒప్పుకోలును కోర్టు ముందు రోజన్ బ్లియం అంగీకరిస్తే, అతనిని విడుదల చేస్తామని జకోవస్కీ ఒక షరతు పెట్టాడు. (హాలులో కలకలం). నమ్మశక్యం కాని క్రూరత్వంతో, 'సోవియట్ వ్యతిరేక కుట్రలను' మోసపూరితంగా సృష్టించే ఒక కిరాతక విధానం గురించి జకోవస్కీ అతనికి చెప్పాడు.

'రోజన్ బ్లియం ఇలా చెప్పాడు: 'నాకు ఒక ఉదాహరణ చూపించడానికి జకోవస్కీ, ఈ కేంద్రాన్నీ, దాని శాఖలనూ ఎన్ని రకాలుగా సృష్టించవచ్చునో చెప్పాడు. సంస్థ గురించి వివరించిన తర్వాత, యన్.కె.వి.డి. ఈ కేంద్రం గురించి ఒక కేసు తయారు చేస్తుందనీ, బహిరంగ విచారణ జరుగుతుందనీ నాకు చెప్పాడు. కోర్టు ముందుకు ఈ కేంద్రానికి చెందిన నలుగురైదుగురు సభ్యులను – ఛుదోవ్, యుగరోవ్, స్మోరోడిన్, పోజర్న్, షపోష్నికోవా (ఛుదోవ్ భార్య) తదితరులను – తీసుకు వస్తారు. వీరితో పాటు ఈ కేంద్రానికి చెందిన శాఖలనుంచి ఇద్దరు ముగ్గురు సభ్యులను తీసుకు వస్తారు....

'.....లెనిన్ గ్రాడ్ కేంద్రం కేసు చాలా బలంగా ఉండాలి. అందుకని సాక్షులు కావాలి. సాక్షి (గతంలో) ఏ సామాజిక వర్గం నుంచి వచ్చినదీ, పార్టీలో అతని స్థానం ఏమిటి అన్న అంశాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

జకోవస్కీ ఇంకా ఇలా చెప్పాడు, 'నువ్వు ఏవీ సృష్టించాల్సిన అవసరం లేదు. కేంద్రం యొక్క ప్రతీ శాఖ గురించి యన్.కె.వి.డి. ఒక నోటు తయారు చేసి ఇస్తుంది. నువ్వు దాన్ని జాగ్రత్తగా చదివి, కోర్టు అడిగే ప్రశ్నలు, జవాబులు బాగా జ్ఞాపకం ఉంచుకోవాలి. నాలుగైదు నెలలలో, లేదా అర్ధ సంవత్సరంలో, ఈ కేసు తయారవుతుంది. విచారణ నీరుగారకుండా, నీకు ప్రమాదం లేకుండా, ఈ కాలంలో నువ్వు బాగా తయారవ్వాలి. విచారణ ఎలా జరుగుతుందీ, ఫలితాలు ఏమిటీ అన్న దాని మీద నీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. నువ్వు అబద్ధం చెప్పడం, తప్పుడు వాంగ్మూలం ఇవ్వడం ప్రారంభించావంటే, (ఫలితానికి – అను) నిన్ను నువ్వే నిందించుకోవాలి. నువ్వు ఈ విచారణలో సహకరిస్తే నీ తల నిలుస్తుంది. నువ్వు చచ్చేదాకా ప్రభుత్వ ఖర్చుతో నీకు తిండీ బట్టా ఏర్పాటు చేస్తాము.'

అప్పుడు ఇటువంటి కిరాతకమైన పనులు జరిగేవి.'

ప్రజలను, అపరాధులను కాని నిరపరాధులను కాని, హింసించి ఒప్పుకోళ్ళు రాబట్టే పద్ధతి గురించి, యఝోవ్ గురించి ఉన్న 16వ భాగమూ, ఫ్రినోవస్కీ వివరణ నుంచి ఉటంకింపులూ చూడండి.

తనకు (యఝోవ్ కు) వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వకుండా, దారినుంచి తొలగించడానికి 1938 ఆగస్టులో యఝోవ్ జకోవస్కీని కాల్పించాడని జేన్సెన్ & పెట్రోవ్ లు చెప్పారు:

'బెరియా నియమాకం జరిగిన తర్వాత, ఫ్రినోవస్కీ ఆగస్టు 25న మాస్కోకు తిరిగి వచ్చాడు. అతన్ని వెంటనే యన్.కె.వి.డి. కి ఆహ్వానించడం జరిగింది. అక్కడ యఝోవ్ తో ఒక గంట కంటే ఎక్కువ ఉన్నాడు. అరెస్టయిన తర్వాత ఫ్రినోవస్కీ ఇలా సాక్ష్యం ఇచ్చాడు: 'యఝోవ్ ను నేను అటువంటి నిరుత్సాహ స్థితిలో ఎన్నడూ చూడలేదు. 'విషయాలు విషమంగా ఉన్నాయి' అన్నాడు అతను. వెంటనే తన అభిప్రాయానికి విరుద్ధంగా బెరియాను నియమించడం గురించి మాట్లాడాడు.' ఆగస్టు 27–28లలో ఫ్రినోవస్కీ ఎవ్డోకిమోవ్ ను కలిశాడు. తమని చిక్కుల్లో పడేసే అంసపూర్ణ కేసులేమైనా ఉంటే బెరియా

రాకముందే జాగ్రత్త పడమని అతను నొక్కి చెప్పాడు. అతను ఫ్రినోవస్కీతో ఇలా చెప్పాడు: 'జకోవస్కీని, ఇతర యగోడా మనుషులను కాల్చివేయడం జరిగిందో లేదో చూడు. ఎందుకంటే బెరియా వచ్చిన తర్వాత ఈ కేసుల విచారణ తిరిగి ప్రారంభం కావచ్చు. ఈ కేసులు మనకు వ్యతిరేకంగా తిరగవచ్చు.' జకోవస్కీ, మిరొనోవ్ ల తో సహా ఒక ఛెకిస్టు గ్రూపును ఆగస్టు 26–27లలో కాల్చివేయడం జరిగిందని ఫ్రినోవస్కీ నిర్ధారించుకున్నాడు. (వాస్తవంలో వాళ్ళను ఆగస్టు 29న కాల్చివేయడం జరిగింది).

-Jansen & Petro, p. 151. This is the same document as the Frinovskii statement published recently (2006) and which I put on the Internet at http://chss.montclair.edu/english/furr/research/frinovskyeng.html.

ఫ్రినోవస్కీ తదితరులతో సహా యెఝోవ్ కుట్రలో జకోవస్కీ కి భాగస్వామ్యం ఉంది.

1939 జనవరి 10వ తేదీ గల స్టాలిన్ టెలిగ్రాం, 'సాధారణంగా' ప్రజలను చిత్రహింస చేసినందుకు జకోవస్కీ ని స్పష్టంగా తప్పు పట్టింది. ఈ పత్రానికి సంబంధించిన చర్చ గురించీ, జకోవస్కీ ప్రస్తావన గురించీ, ఈ క్రింద చూడండి. క్రుశ్చేవ్ ఈ టెలిగ్రాంను ఉటంకించాడు కనుక అతని దగ్గర ఆ టెలిగ్రాం ఉంది. కాని జకోవస్కీ గురించి ఉన్న భాగాన్ని మాత్రం అతను ఉటంకించలేదు. ఆ భాగాన్ని ఉటంకిస్తే, స్టాలిన్ కోరిక మేరకు జకోవస్కీ పని చేస్తున్నాడని స్టాలిన్ మీద పరోక్షంగా క్రుశ్చేవ్ వేసిన నిందకు ఆధారం లేకుండా పోతుంది.

20. కాబకోవ్

క్రుశ్చేవ్:

'రాష్ట్రాలలో అంతకంటే ఎక్కువగా తప్పుడు కేసులను సృష్టించడం జరిగింది. స్వెర్డ్ లోవ్ ఒబ్లాస్ట్ లోని యన్.కె.వి.డి. కేంద్ర కార్యాలయం 'యురల్ తిరుగుబాటుదారులు' అనే మితవాదులు, ట్రాట్స్కీయిస్టులు, సోషలిస్టు రివల్యూషనరీలు, చర్చి నాయకులతో కూడిన ఒక ముఠాను 'ఆవిష్కరించింది'. ఈ ముఠాకు నాయకుడు స్వెర్డ్ లోవ్ ఒబ్లాస్ట్ పార్టీ కమిటీ సెక్రటరీ, ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అయిన కాబకోవ్ అని ఆరోపించబడింది. కాబకోవ్ 1914 నుండి పార్టీ సభ్యుడిగా ఉన్నవాడు.

ఆ కాలం నాటి విచారణ పత్రాలు, దాదాపు అన్ని క్రెయిస్ లు, ఒబ్లాస్ట్ లు (రాష్ట్రాలు), రిపబ్లిక్కులలోనూ 'మితవాద ట్రాట్స్కీయైట్, గూఢచార, విధ్వంసక సంస్థలూ, కేంద్రాలూ ఉన్నాయని' చెబుతాయి. మనకు తెలియని ఏదో కారణం వలన ఈ సంస్థల నాయకులుగా సాధారణంగా ఒబ్లాస్ట్ లేదా రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీ కమిటీల లేదా సెంట్రల్ కమిటీల ఫస్ట్ సెక్రటరీలు ఉంటారు.'

1955 నాటి మిర్జోయన్ పునరావాస పత్రాల నుండి:

మిర్జోయన్, తన ఒప్పుకోలులో, 1930–1933లో యురల్స్ లో ఉన్నప్పుడు, మితవాద నాయకులలో ఒకడైన కాబకోవ్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు అంగీకరించినట్లు చెప్పబడింది. తను ఈ విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలలో పాల్గొంటూనే ఉన్నాననీ, 1933–38 కాలంలో రైకోవ్, బుఖారిన్ ల ఆదేశాలతో, కజక్ స్థాన్ లో మితవాద–ట్రాట్స్కీయైట్ రహస్య సంస్థకు నాయకుడిగా ఉన్నానని అంగీకరించాడనీ, చెప్పబడింది.

- RKEB 1, No. 52, p. 280.

1937 మే 17–19 తేదీగల ఒక తీర్మానాన్ని కేంద్ర కమిటీకి సర్కులేట్ చెయ్యడం జరిగింది. ఈ తీర్మానం కాబకోవ్ ను కేంద్ర కమిటీనుండి, పార్టీ నుండి తొలగించింది. ఈ తీర్మానం 1937 (జూన్ లో జరిగిన కేంద్ర కమిటీ ప్లీనంలో – అను) జూన్ 29న ధృవపరచబడింది.

కుట్ర విస్తారంగా వ్యాపించిన విషయం గురించి, 1937 జూన్ లో జరిగిన సెంట్రల్ కమిటీ ప్లీనానికి యఝోవ్ సమర్పించిన నివేదికలో కాబకోవ్ ప్రస్తావన వచ్చింది:

'యఝోవ్ తన నివేదికలో స్టాలిన్ కు వ్యతిరేకంగా విశాలమైన కుట్ర గురించి వివరించాడు. వివిధ ప్రతిపక్ష ముఠాల చొరవతో ఒక ఐక్య 'కేంద్రాల కేంద్రం' తయారైందని చెప్పబడింది. ఈ కేంద్రంలో మితవాదులు, సోషలిస్టు రివల్యూషనరీలు, మెన్షివిక్కుల తరఫున రైకోవ్, టామ్ స్కీ, బుఖారిన్ లు; ఎర్ర సైన్యం, యన్.కె.వి.డి. కుట్రదారుల తరఫున ఎనుకిడ్జ్; జినోవీవైట్ల తరఫున కామెనేవ్, సొకోల్నికోవ్ లు; ట్రాట్స్కీయిస్టుల తరఫున పియాటకోవ్ – ఉన్నారు. ఈ 'కేంద్రాలకు కేంద్రం' లేదా 'ఐక్య కేంద్రం' యొక్క ప్రధాన కర్తవ్యం ఏమిటంటే సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయడం, యు.యస్.యస్.ఆర్ లో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించడం. తుఖాచ్ వస్కీ నాయకత్వాన ఉన్న సైనిక కుట్రదారులూ, యగోడాతో పాటు

యన్.కె.వి.డి.లో ఉన్న అతని అనుచరులూ, ఈ కేంద్రం క్రింద పని చేస్తున్నారని చెప్పబడింది. యఝోవ్ పధకంలో కొత్త విషయం ఏమిటంటే ప్రతీ రిపబ్లిక్ లేదా రాష్ట్ర నాయకత్వంలోనూ కూడా కుట్రదారులున్నారు. అతను స్థానిక పార్టీ నాయకులను – కుర్స్క్ నుంచి షెబోల్దేవ్, ఇర్క్ టస్క్ నుండి రాజుమోవ్, స్వెర్ద్ లోవస్క్ నుండి కాబకోవ్, స్మోలెన్ స్క్ నుండి రుమియాన్ ట్సేవ్ లను – పేర్కొన్నాడు. వీళ్ళందరూ ప్లీనం కు ముందు అరెస్టు చెయ్యబడిన కేంద్ర కమిటీ సభ్యులు.[104]

104. TsA FSB,

- Jansen & Petrov, p. 75 & 233.

ఒబ్కామ్ సెక్రటరీ స్టోలియర్, పాలిట్ బ్యూరోకు పంపించిన ఒక పత్రంలో కాబకోవ్ ను యురల్స్ ప్రాంతంలో ఒక విప్లవ ప్రతీఘాత సంస్థ అధిపతిగా పేర్కొన్నాడు:

ఒబ్కామ్ లో లభ్యమవుతున్న సాక్ష్యాధారాల మీదా, ఈ ఒబ్లాస్ట్ కు పార్టీ కంట్రోల్ కమిషన్ ప్రత్యేకంగా నియమించిన యంత్రాంగం నుండి అరెస్టయిన ఐదుగురు కార్యకర్తల ఒప్పుకోళ్ళమీదా ఆధారపడి, సి.పి.సి ప్లెనీ పొటెన్షియరీ బుఖారిన్ (ఈ బుఖారిన్ అందరికీ తెలిసిన బుఖారిన్ కాదు – గ్రోవర్ ఫర్), పార్టీ కాలేజ్ సెక్రటరీ నోసోవ్ లు ప్రజా శత్రువులుగా, యురల్స్ లో కాబకోవ్ నాయకత్వంలో ఉన్న విప్లవ ప్రతీఘాత సంస్థలో క్రియాశీల భాగస్వాములుగా వెల్లడయ్యారు.

- Lubianka 2, No. 276, 7 Jan 1938.

1938 మార్చిలో జరిగిన 'బుఖారిన్' మాస్కో విచారణలో ఒక ముద్దాయి జుబరేవ్, 1929 నుండి యురల్స్ ప్రాంతంలో మితవాద కుట్రలో సభ్యుడిగా కాబకోవ్ తనకు తెలుసునని వెల్లడించాడు. బుఖారిన్ తో పాటు మరొక ప్రధాన ముద్దాయి అయిన రైకోవ్ కూడా కాబకోవ్ మితవాద కుట్రలో ఒక ముఖ్య సభ్యుడని పేర్కొన్నాడు.

జుబరేవ్: .....నేను అంగీకరించిన వెంటనే అతను యురల్స్ లో నేను ఒక్కడిని మాత్రమే కాదనీ, అక్కడ విప్లవ ప్రతీఘాత సంస్థలో అప్పటికే క్రియాశీలంగా పని చేస్తున్న ఒక సభ్యుడు ఉన్నాడనీ, అతనికి చాలా పలుకుబడి ఉందనీ, రైకోవ్ ద్వారా యూనియన్ కేంద్రంతో అప్పటికే అతనికి ప్రత్యక్షంగా సంబంధాలున్నాయని చెప్పాడు. అతను కాబకోవ్ పేరు చెప్పాడు.

జుబరేవ్: ఎ. పి. స్మిర్నోవ్ గురించి ప్రస్తావించి రైకోవ్, నేను (జుబరేవ్) మితవాద సంస్థలో ఒక క్రియాశీల సభ్యుడిననే విషయం అతని దగ్గరనుంచి విన్నానని చెప్పాడు. యురల్స్ లో సాధారణ పరిస్థితి గురించీ, మా సంస్థ స్థితి

గురించీ నేను అతనికి వివరించాను. 1929 అంతానికే, డిసెంబరులో, కాబకోవ్, నేనూ, మొత్తం పనినంతా సమన్వయపరిచే ఒక స్థానిక నాయకత్వ గ్రూపును ఏర్పరిచామని చెప్పాను. ఈ గ్రూపులో ఎవరెవరు ఉన్నది – కాబకోవ్, నేనూ, సోవెట్నికోవ్, తదితరుల గురించి – అతనికి చెప్పాను. స్మిర్నోవ్ ఆదేశాల ప్రకారమూ, కాబకోవ్ ద్వారా అందజేయబడిన అతని (రైకోవ్) ఆదేశాల ప్రకారమూ, నేను చేసిన పని గురించి చెప్పాను.

రైకోవ్: ....ఇంతకు ముందు చెప్పినట్లుగా, కాబకోవ్, సెక్రటరీ....లాంటి వారితో సహా వివిధ ప్రదేశాలలో మా సంస్థకు చెందిన సభ్యులు అనేకమంది ఉన్నారు.

- 1938 Trial pp. 139;160.

పోస్పెలోవ్ నివేదిక, సెక్షన్ II లో కాబకోవ్ ప్రస్తావన ఉంది:

మితవాదులు, ట్రాట్స్కీయిట్లు, సోషలిస్టు రివల్యూషనరీలు, మతవాదులు, ROVS సంస్థ (విదేశాలలో ఉండే 'తెల్ల' రష్యన్ మిలిటరీ సంస్థ – గ్రోవర్ ఫర్) లతో కూడిన 'యురల్స్ తిరుగుబాటుదారులు' అనే ముఠాను స్వెర్డ్ లోవస్క్ ఒబ్లాస్ట్ కు చెందిన యు.యన్.కె.వి.డి ఆవిష్కరించింది'. ఈ ముఠాకు నాయకుడు, 1914 నుండి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉన్న స్వెర్డ్ లోవస్క్ ఒబ్కామ్ సెక్రటరీ కాబకోవ్. ఈ ముఠా, సైనిక పద్ధతిలో ఏర్పాటు చెయ్యబడింది. 200 ఉపముఠాలనూ, 15 తిరుగుబాటు సంస్థలనూ, 56 గ్రూపులనూ ఐక్యం చేసింది.

- RKEB 1, p. 323; Doklad Khruscheva p. 192.

జాన్ డి. లిటిల్ పేజ్ యురల్స్ లో విధ్వంసక చర్యల గురించి చర్చించాడు (విధ్వంసక చర్యల గురించి చెప్పిన అధ్యాయాలు 9, 10, 25 చూడండి).

ప్రత్యేకంగా కాబకోవ్ గురించి:

పే. 99:

'ఆ సమయంలో ఈ కమిషన్ ఎంపికా, కలాటాలో కమిషన్ పని చేసిన తీరూ వెనుక స్వెర్డ్ లోవస్క్ లో ఉన్న కమ్యూనిస్టు హై కమాండు హస్తం ఉందని నాకు స్పష్టమైంది. ఈ గనులలో జరిగిన ద్రోహపూరితమైన అజాగ్రత్తకు కాని, లేదా వాస్తవంగా విధ్వంసక చర్యలలో భాగస్వాములుగా కాని, ఈ కమ్యూనిస్టు హై కమాండు సభ్యులను బాధ్యుల్ని చెయ్యాలి. /100/

కాని యురల్స్ లో కమ్యూనిస్టు పార్టీ చీఫ్ సెక్రటరీ, కాబకోవ్ అనే వ్యక్తి, యురల్స్ లో ఈ గనులు, పరిశ్రమలు మహత్తరంగా అభివృద్ధి చెందిన

కాలమంతా, 1922 నుండి ఈ పదవిలో ఉన్నాడు. నాకు స్పష్టంకాని ఏదో కారణం వలన అతనిలో క్రెమ్లిన్ పూర్తి విశ్వాసం ఉంచింది. అతను ఎంత బలవంతుడని పరిగణించబడేవాడంటే, వ్యక్తిగత సంభాషణలలో అతన్ని 'యురల్స్ లో బోల్షివిక్ వైస్ రాయ్' అని వర్ణించేవారు.

ఇతని రికార్డును పరిశీలించినట్లయితే. అతను పొందిన పేరు ప్రఖ్యాతులకు అతను అర్హుడు కాడని తెలుస్తుంది. యురల్స్ ప్రాంతం రష్యాలో చాలా విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రాంతం. ఈ ఖనిజ సంపదను వెలికితీయడానికి అంతులేకుండా పెట్టుబడి ఈ ప్రాంతానికి ఇవ్వబడింది. కాని ఇతని సుదీర్ఘ పాలనలో ఎన్నడూ ఈ ప్రాంతం ఉత్పత్తి చెయ్యగలిగినంత ఉత్పత్తి చెయ్యలేదు. .....మనకు కనుపిస్తున్నదానికంటే ఏదో చాలా జరుగుతోందనీ, ఇది పైనుంచి ఎక్కడ నుంచో ఆదేశాల ప్రకారం జరుగుతోందని నాకు అనిపిస్తోందనీ నేను కొంతమంది రష్యన్ స్నేహితులతో ఆ కాలంలో చెప్పాను.

1937 జనవరి విచారణలో, పియాటకోవ్ తన సహచరులతో సహా బహిరంగ న్యాయస్థానంలో, 1931 నుండీ గనులలో, రైల్వేలలో, ఇతర పరిశ్రమలలో విధ్వంసక చర్యలు సాగించినట్లు ఒప్పుకోవడంతో నాకు సంబంధించినంతవరకూ ఈ సంఘటనలన్నీ స్పష్టమయ్యాయి. ఈ విచారణ పూర్తయి, పియాటకోవ్ కు మరణ శిక్ష విధించిన తర్వాత, పియాటకోవ్ సన్నిహిత సహచరుడూ, యురల్స్ చీఫ్ సెక్రటరీ అయిన కాబకోవ్, ఇదే కుట్రలో అతనికి పాత్ర ఉందనే ఆరోపణ మీద అరెస్టయ్యాడు.'

- Littlepage, with Demaree Bess. In Search of Soviet Gold NY: Harcourt, Brace & Co., 1938 (1927).

జాన్ ఆర్. హేరిస్, కాబకోవ్ విచారణ ఫైలును చూడగలిగాడు. అతను చెప్పినది:

కాబకోవ్ చెప్పినట్లు, 'అనేకమంది పార్టీ నాయకులు తమకు తెలియకుండానే మెల్ల మెల్లగా ఈ ముఠాలోకి (చట్టవిరుద్ధ బహుమతుల ద్వారా) చేరారు. ఒకటి రెండు సంవత్సరాల తర్వాత తాము ఎటువంటి నేర స్వభావంగల దానిలో ఇరుక్కున్నదీ అర్థం చేసుకునేటప్పటికే, వాళ్ళు మాకు బందీలైపోయారు.'

The Great Urals: regionalism and the evolution of the Soviet system. Ithaca: Cornell U.P. 1999, p. 163.

21. కొసియర్ 22. చుబార్ 23. పొస్తిషేవ్ 24. కొసరేవ్

కృశ్చేవ్:

> 'అమానుషంగా తప్పుడు కేసులు బనాయించిన కారణంగా, అన్నిరకాల నిందాపూరితమైన 'ఒప్పుకోళ్ళు' అంగీరించిన కారణంగా, తనకూ, ఇతరులకూ వ్యతిరేకంగా బలవంతంగా ఆరోపణలను రాబట్టే విధానం కారణంగా, అనేక వేలమంది నిజాయితీ పరులైన, అమాయకులైన కమ్యూనిస్టులు బలైపోయారు. ప్రముఖ పార్టీ, ప్రభుత్వ కార్యకర్తలైన కొసియర్, చుబార్, పొస్తిషేవ్, కొసరేవ్ తదితరులకు వ్యతిరేకంగా ఈ పద్ధతిలోనే 'కేసులను' తయారు చెయ్యడం జరిగింది.'

కొసియర్, చుబార్ లు

1939 ఏప్రిల్ 26 నాటి యఝోవ్ విచారణ–ఒప్పుకోలు ఇటీవలనే ప్రచురించబడింది. ఈ ఒప్పుకోలు కొసియర్, చుబార్ లు ఇద్దరూ జర్మన్ గూఢచార విభాగానికి చెందిన ఏజెంటు నార్డెన్ ను కలిసిన వ్యక్తులలో ఉన్నట్లు వెల్లడిస్తోంది. ఈ నార్డెన్ యఝోవ్ ను కూడా రిక్రూట్ చేశాడు:

> 'నార్డెన్ సంప్రదించిన అనేకమంది వ్యక్తులలో, నాకు ప్రత్యేకంగా గమర్నిక్, యకీర్, చుబార్, పెట్రోవస్కీ, కొసియర్, విన్ బెర్గ్, మెటాలికోవ్ లు గుర్తున్నారు. నార్డెన్ నన్ను కూడా సంప్రదించాడు'. – పే. 57 (యఝోవ్)

- Ezhov interrogation-confession of April 26 1939; see http://chss.montclair.edu/english/furr/research/ezhov042639eng.html.

కృశ్చేవ్ కోసం తయారు చెయ్యబడిన పొస్తిషేవ్ పునరావాస వివరాల ప్రకారం కొసియర్, పొస్తిషేవ్ ను కేసులో ఇరికించాడు, ఆ తర్వాత ఒప్పుకోలును వాపసు తీసుకున్నాడు, మళ్ళీ అవే ఆరోపణలను పునరుద్ఘాటించాడు.

కొసియర్, యకీర్, చుబార్ తదితరులకు వ్యతిరేకంగా పొస్తిషేవ్ తన ఒప్పుకోలులో చెప్పాడు:

> 'కొసియర్ యస్. వి., విచారణ ప్రారంభంలో యుక్రెయిన్ సైనిక కుట్రలో ఉన్న వ్యక్తులలో ఒకనిగా పొస్తిషేవ్ ను పేర్కొన్నాడు. తర్వాత తన ఒప్పుకోలును ఉపసంహరించుకున్నాడు. కాని ఆ తర్వాత మళ్ళీ ఆ ఆరోపణలను

ధృవపరిచాడు. కొసియర్ ఫైలులో, యన్. కె. ఏంటిపోవ్ వ్యాఖ్య ఒకటి ఉంది. అందులో అతను కొసియర్ – పొస్తిషేవ్ ల మధ్య పూర్తిగా అసాధారణమైన వ్యక్తిగత సంబంధాలున్నాయని చెప్పాడు. యుక్రెయిన్ లో విప్లవ ప్రతీఘాత సంస్థల కేంద్రంలో పొస్తిషేవ్ లేడని అతను చెప్పాడు. ఈ పరిస్థితిలో పొస్తిషేవ్ గురించి కొసియర్ ఒప్పుకోలు చెప్పేది వాస్తవమా అని అనుమానించడానికి ఆస్కారముంది'.

- RKEB 1, 219 -- rehab of Postyshev.

పొస్తిషేవ్, కొసియర్ ను కేసులో ఇరికించాడు:

'పొస్తిషేవ్ తను 1934 నుంచి యుక్రెయిన్ లో విప్లవ ప్రతీఘాత మితవాద–ట్రాట్స్కీయైట్ సంస్థలో సభ్యుడిగా ఉన్నాననీ, ఆ కారణంగా తను నేరస్తుడిననీ ఒప్పుకున్నాడు. కొసియర్ తోనూ, సంస్థలోని ఇతర సభ్యులతోనూ కలిసి, తను విధ్వంసక చర్యలకు, తిరుగుబాటు చర్యలకు పాల్పడ్డానని అంగీకరించాడు.

1920 నుండి తను జపనీస్ గూఢచార శాఖ ఏజెంటుగా ఉన్నానని కూడా తన నేరం అంగీకరించాడు. తను అరెస్టయ్యే రోజువరకూ జపనీస్ గూఢచార శాఖకు యు.యస్.యస్.ఆర్. ప్రభుత్వ రహస్యాలకు సంబంధించిన సమాచారాన్ని అందించానని కూడా ఒప్పుకున్నాడు.

ప్రాథమిక విచారణలోనూ, విచారణలోనూ పొస్తిషేవ్ తన నేరాన్ని అంగీకరించాడు. కాని పొస్తిషేవ్ విచారణ ప్రశ్నానువాదాల రికార్డులలో వెల్లడైన విషయాలు పునఃపరిశీలన (verification) లో రుజువు కాలేదు.

పొస్తిషేవ్ 'ఒప్పుకోళ్ళ'లో, విప్లవ ప్రతీఘాత కార్యక్రమంలో అతనికి వ్యక్తిగతంగా బాలిట్ స్కీ వి.ఎ., కొసియర్ యస్. వి., యకీర్ ఐ.ఇ., చుబార్ వి.య. లా., పోపోవ్ యన్.యన్., ముసుల్బాస్ ఐ.ఎ..ల తోనూ, యుక్రెయిన్ లో తదితర సోవియట్ వ్యతిరేక సంస్థలలో పని చేస్తున్న వ్యక్తులతోనూ సంబంధాలున్నట్లు చెప్పబడింది'.

- RKEB 1, 218.

p. 251 – చుబార్ పునరావాస పత్రాలలో –

మితవాద–ట్రాట్స్కీయైట్ సంస్థలలో చుబార్ సభ్యత్వం గురించి ఆరోపణలు, అరెస్టయిన ఏంటిపోవ్, కొసియర్, ప్రామ్ నెక్, సుఖోమ్ లిన్, పొస్తిషేవ్, బోల్దిరేవ్ తదితరుల పరోక్ష ఒప్పుకోళ్ళ మీద ఆధారపడినవి. చుబార్ విప్లవ

ప్రతీఘాత సంస్థలో సభ్యుడని గుర్తించడంలో వీరు రైకోవ్, గ్రింకో, బుబనోవ్ తదితరుల గురించి ప్రస్తావించారు. వీళ్ళ ఒప్పుకోళ్ళలో చుబార్ ప్రస్తావన లేదు.'

పే. 252: అదే, కొనసాగింపు:

సుఖోమ్ లిన్, మితవాద-ట్రాట్స్కీయైట్ సంస్థలోనూ, జపనీస్ గూఢచార శాఖలోనూ ఉన్నాడనే ఆరోపణ, అరెస్టయిన తియాగ్నిబేడ, మార్చాక్, షుమియాట్ స్కీ, ఎర్మోలెంకో తదితరుల ఒప్పుకోళ్ళ మీద ఆధారపడినది. వీరు కొసియర్, పొస్తిషేవ్, యకీర్, తదితరులను ప్రస్తావించారు.

మితవాద-ట్రాట్స్కీయైట్ కుట్రలో చుబార్ ను ఏంటిపోవ్, కొసియర్, ప్రోమ్ నెక్, సుఖోమ్ లిన్, పొస్తిషేవ్, బోల్దిరేవ్ తదితరులు ఇరికించారు.

ఫెలిక్స్ చుయేవ్ తో ఒక ఇంటర్వ్యూ లో కగనోవిచ్:

'(ఆ నాటి) సాధారణ పరిస్థితి, సామాజిక అభిప్రాయం ఎలా ఉన్నాయంటే అది సాధ్యం కాదు. నేను కొసియర్, చుబార్ ల తరపున మాట్లాడాను. కాని చుబార్ రాసిన ఒక నోటు బుక్ నూ, అతని చేతి వ్రాతతో ఉన్న ఒప్పుకోళ్ళనూ నాకు చూపించినప్పుడు, నేను ఒప్పుకోవలసి వచ్చింది (నేను చేతులెత్తేయాల్సి వచ్చింది).

-చుయేవ్, Tak govoril Kaganovich, pp. 68-69.

చుబార్ స్నేహితుడు ఏంటిపోవ్, చుబార్ మీద ఆరోపణలు చేసినప్పుడు తను స్వయంగా అక్కడ ఉన్నానని మాలటోవ్ చుయేవ్ తో చెప్పాడు. చుబార్ ఆ ఆరోపణను తీవ్రంగా ఖండించి అంటిపోవ్ మీద విరుచుకు పడ్డాడు. మాలటోవ్ కు వారిద్దరూ బాగా తెలుసు (చుయేవ్, Molotov: Poluderzhavnyi Vlastelin, pp. 486-7).

కృశ్చేవ్ కోసం తయారు చెయ్యబడిన పోస్పెలోవ్ నివేదిక ప్రకారం, కొసియర్ 1938 మే 3న అరెస్టయ్యాడు - అంటే యెఝోవ్ కాలంలో, యన్.కె.వి.డి లో బెరియా చేరడానికి చాలాకాలం ముందే అరెస్టయ్యాడు. ఇద్దరూ చిత్రహింసకు గురిచేశారు (వివరాలు లేవు), ఏక బిగిని 14 గంటలు ప్రశ్నించారు. కొసియర్ ను 54 సార్లు ప్రశ్నించడం జరిగింది కాని 4 సార్లు ప్రశ్నించిన రికార్డులు మాత్రమే భద్రపరచబడ్డాయి. ఇటీవల వెల్లడయిన ఖ్రినోవస్కీ వ్యాఖ్యకు ఇది అనుగుణంగా ఉంది.

నం. 139

జూన్ 16, 1938

60, కామ్రేడ్ చుబార్ వి. ఐఎ. కు సంబంధించి..

1. కొసియర్, ఎయిఖ్, టిఆర్. చుబార్ ల ఒప్పుకోళ్ళే కాకుండా రుద్జుతక్, ఏంటిపోవ్ ల ఒప్పుకోళ్ళు కూడా కామ్రేడ్ వి. ఐఎ. చుబార్ ను అనుమానించడానికి తావిస్తున్నాయి కనుక అతను (చుబార్) కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో సభ్యుడిగానూ, యు.యస్.యస్.ఆర్. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ డిప్యూటీ ఛెయిర్మన్ గానూ కొనసాగకూడదని కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో భావిస్తోంది. అతన్ని పరీక్షించడానికి (on a trial basis) రాష్ట్రాలలో మాత్రమే అతనికి పని ఇవ్వాలి అని భావిస్తోంది.

2. రాబోయే రెండు రోజులలోనూ కామ్రేడ్ చుబార్ పని గురించి నిర్ణయించాలి.

- Stalinskoe Politbiuro v 30-e gody, p. 167 (వక్కాణింపు చేర్చబడింది, గ్రోవర్ ఫర్).

డిమిట్రీవ్ ఒప్పుకోలు:

లెప్లెవిస్కీ యుక్రెయిన్ వచ్చాడనీ, బాల్టిస్కీ మనుషులందరినీ ఏరి పారెయ్యడం గురించి పెద్ద గొడవ చేశాడనీ లిష్కోవ్ నాకు చెప్పాడు. అతను యుక్రెయిన్ యన్.కె.వి.డిలో నాయకత్వ స్థానంలో ఉన్న అనేకమంది కార్యకర్తలను అరెస్టు చేశాడు. బాలిట్ స్కీ ఆదేశాల మీద వారు విప్లవ ప్రతీఘాత కార్యకలాపాలు చేపట్టారనీ, అదే సమయంలో అతని ఆదేశాల మీద పని చేస్తున్న అనేకమంది కుట్రదారులతో కలిసి కుట్ర చేశారనీ ఆరోపించాడు. అన్ని విధాలా సంస్థ నాయకత్వం బహిరంగం కాకుండా కాపాడుతూ లెప్లెవస్కీ మితవాదులకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించాడు. లిష్కోవ్ మాటల్లో చెప్పాలంటే, ఈ సందర్భంలో కొసియర్ యస్. వి., యుక్రెయిన్ యన్.కె.వి.డి. కార్యకలాపాలకు నాయకత్వంలో ఉన్నాడు....

ఒకప్పుడు నేను, బాలిట్ స్కీ, లెప్లెవస్కీలు ఇద్దరూ పరస్పరం యుద్ధం చేస్తున్నారనీ, వ్యక్తిగత శత్రువులనీ అనే అభిప్రాయంతో ఉండేవాడిని. ఇదంతా నాటకమనీ, వాస్తవానికి తనూ బాలిట్ స్కీ కొసియర్ నేతృత్వంలో రహస్యంగా పని చేస్తున్న ఒకే విప్లవ ప్రతీఘాత సంస్థలో ఉన్నామని లెప్లెవస్కీ నాకు చెప్పాడు. **కొసియర్ యుక్రెయిన్ లో అత్యంత రహస్యంగా పని చేస్తున్న మితవాదులలో ఒకడు అని చెప్పాడు.**

– Lubianka 2, No. 356, pp. 577-602, at 590-91 (వక్కాణింపు నాది, గ్రోవర్ ఫర్)

కొసరేవ్

కొసరేవ్ గురించి బాబులిన్ చెప్పాడు. బాబులిన్, యఝోవ్ మేనల్లుడు, తోటి కుట్రదారుడు. యఝోవ్, యఝోవ్ భార్య యవ్ జీనియాల 'నైతిక పతనం' చూసిన వ్యక్తి. తరచు పియాటకోవ్ లాంటి ఇతర కుట్రదారులతో కలిసి కొసరేవ్, యఝోవ్ ను కలుస్తుండేవాడని బాబులిన్ వెల్లడించాడు.

> సమాధానం: యఝోవ్, అతని భార్య యవ్ జీనియా సొలొమొనోవ్నాలకు అనేక మంది పరిచయస్తులుండేవారు. వారందరితోనూ స్నేహపూర్వక సంబంధాలుండేవి. యఝోవ్ ఇంటికి వారు వస్తుండేవారు. యఝోవ్ ఇంటికి తరచు వచ్చే వారు – పియాటకోవ్, యు.యస్.యస్.ఆర్. స్టేట్ బేంక్ మాజీ డైరెక్టర్ మారియాసిన్, స్టేట్ బేంక్ విదేశ విభాగ మాజీ మేనేజర్ స్వెనిడ్జ్, ఇంగ్లండులో మాజీ వ్యాపార ప్రతినిధి బోగోమోలోవ్, పెజంట్ గెజెట్ పత్రిక సంపాదకుడు యూరిట్స్కి సెమియన్, కోల్ త్సోవ్ మైఖేల్, కొసరేవ్ ఎ. వి., రైఝోవ్ అతని భార్యా, జినియైదా గ్లింకినా మరియు జినియైదా కోరిమాన్ లు. – (బాబులిన్)

- Babulin confession, p. 75. At

http://chss.montclair.edu/english/furr/research/babulinru.html

ఇతర పరిశోధకులకు ఇంకే మాత్రం లభ్యం కాని బాబులిన్ ఒప్పుకోలూ, ఇతర సంగ్రహాలయ పత్రాల ఆధారంగానూ, జేన్సన్, పెట్రోవ్ లు, కొసరేవ్, యఝోవ్ భార్యల మధ్య అటువంటి సంబంధం ఏదో ఉందని ఊహించారు.

> యఝోవ్ భార్యకు అలెగ్జాండర్ కొసరేవ్ తోనూ, పారిశ్రామిక ఎకాడమీ విద్యార్థి నికోలాయ్ బారిష్నికోవ్ తోనూ సన్నిహిత సంబంధాలున్నాయని కూడా విక్టర్ బాబులిన్ చెప్పాడు. మాజీ కామ్సోమాల్ నాయకుడు కొసరేవ్ [యవ్ జీనియా అధ్వర్యంలో నడుస్తున్న 'నిర్మాణంలో ఉన్న యు.యస్.యస్.ఆర్' (అనే పత్రికకు – అను) కు కొసరేవ్ ముఖ్య సంపాదకుడు] అప్పటికే 1938 నవంబరు 28న అరెస్టయ్యాడు. మరుసటి సంవత్సరం ఫిబ్రవరి 23న అతన్ని కాల్చివేయడం జరిగింది. కామ్సోమాల్ కుట్రలో భాగస్తుడిగా అతన్ని ఆరెస్టు చెయ్యడం జరిగింది. కాని అతని కేసు యఝోవ్ కేసుతో ముడిపడి ఉందనడానికి సాక్ష్యమేమీ లేదు.

- Jansen & Petrov, 185.

రోగొవిన్:

'(కామ్సోమాల్ కేంద్ర కమిటీ) ప్లీనం కొసరేవ్ నూ, అతనితో పాటు కామ్సోమాల్ కేంద్ర కమిటీ సెక్రెటరీలను నలుగురినీ, వారి స్థానాలనుండి బర్తరఫ్ చేసింది. కామ్సోమాల్ కేంద్ర కమిటీ 'పని లో బలహీనతలను వెల్లడించడానికి ప్రయత్నించిన నిజాయితీగల కామ్సోమాల్ కార్యకర్తల పట్ల నిర్లక్ష్యంగా, నిరంకుశంగా వ్యవహరించినందుకూ, కామ్సోమాల్ అత్యుత్తమ కార్యకర్తలలో ఒకనిపై (కామ్రేడ్ మిషకోవా కేసు) పగ తీర్చుకున్నందుకూ, బర్తరఫ్ చేసింది.'

- Rogovin, Partiia rasstreliannykh. Ch. 26 at http://trst.narod.ru/rogovin/t5/xxvi.htm

అకాకీ గెలాడ్జే చెప్పిన దాని ప్రకారం, Stalin. Kakim Ia Ego Znal. N.p. (Tbilisi?), n. pub.2001. గెలాడ్జే 1930లలో ప్రధాన కామ్సోమాల్ నాయకుడు. తర్వాత అతను జార్జియన్ పార్టీ ఫస్ట్ సెక్రెటరీ అయ్యాడు. అతను 1947లో కొసరేవ్ గురించి స్టాలిన్ తో చర్చించాడు (పే. 165). ఈ సంభాషణలో స్టాలిన్ ఇలా చెప్పాడు:

.....కొసరేవ్ గురించి పాలిట్ బ్యూరోలో రెండు సార్లు చర్చించింది. సాక్ష్యాధారాలలో నిజానిజాలను పరిశీలించడానికి ఝుడ్నోవ్, ఆండ్రీవ్ లను నియమించడం జరిగింది. మిషకోవా తదితరులు తమ వాంగ్మూలాలలో వెల్లడించినది వాస్తవమేననీ, యన్.కె.వి.డి సేకరించిన సమాచారం ఎటువంటి సందేహాలకు తావివ్వడం లేదనీ వారు ధృవపరిచారు.

గెలాడ్జే, కొసరేవ్ పూర్తిగా అమాయకుడనీ, బెరియా వ్యక్తిగత కారణాలతో అతన్ని కేసులో ఇరికించాడనీ, లేదా ఇది ఒక పొరపాటు అనీ, నమ్మాడు. అతను ఇలా అన్నాడు:

నేను VLKSM (ఆల్ యూనియన్ లెనినిస్టు కమ్యూనిస్టు సోవియట్ ఆఫ్ యూత్ – కామ్సోమాల్ – కు సంక్షిప్తరూపం – గ్రోవర్ ఫర్) కేంద్ర కమిటీ ప్లీనం రికార్డులు చదివాను. ఈ ప్లీనంలో కొసరేవ్ ను తొలగించడం జరిగింది. ఝుడ్నోవ్, ఆండ్రీవ్ ల ప్రసంగాలలోనూ, ష్కిరియేటోవ్ నివేదికలోనూ ప్రతీదీ ఎంత సమగ్రంగా ఉందంటే, అనుమానించడానికి ఆస్కారమే లేదు.

గెలాడ్జే చెప్పిన దాని ప్రకారం, ప్రతీవారు పొరపాట్లు చేస్తారని స్టాలిన్ వివరించాడు. 1937లో అనేక పొరపాట్లు జరిగాయని అన్నాడు. కాని స్టాలిన్ కొసరేవ్ కేసును పొరపాటుగా పేర్కోలేదు (పే. 172).

25. జాబితాలు

అధ్యాయం 4 పాఠ్యాంశంలోని ఉటంకింపులను చూడండి.

26. 1938 జనవరి కేంద్ర కమిటీ ప్లీనం తీర్మానాలు

కృశ్చేవ్:

'అఖిల యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ 1938 జనవరి ప్లీనం తీర్మానాలు పార్టీ సంస్థలను కొంతమేరకు మెరుగుపరిచాయి. కాని, 1938లో కూడా అణచివేత విస్తారంగా సాగింది.'

గెట్టీ, నౌమోవ్ లు:

'పార్టీలో విస్తారమైన అక్రమాలకు బాధ్యత (కొంత నిజం కూడా ఉంది) మాజీ పార్టీ సెక్రటరీలది. వీరిలో చాలామందిని అప్పటికే తొలగించడం జరిగింది. (496).

'(1938 జనవరి ప్లీనం) తర్వాతి నెలలలో, పార్టీ నుండి భారీ తొలగింపులు ఆగిపోయాయి. తొలగించబడిన సభ్యులలో చాలామందిని తిరిగి పార్టీలోకి తీసుకోవడం జరిగింది. 1933 తర్వాత మొట్టమొదటిసారి కొత్త సభ్యుల నియామకం ప్రారంభమైంది.' (497).

రాబర్ట్ థర్ స్టన్:

'విషిన్ స్కీ 'భీభత్సం జరిగిన తీరు మొత్తాన్ని ప్రశ్నించాడు' (109). 'జెన్ సెక్ (స్టాలిన్) అనుమతి లేకుండా, ప్రొక్యూరసీ భీభత్సాన్ని ప్రతిఘటించడానికీ, అణచి వెయ్యడానికీ తను తీసుకున్న చర్యలను తీసుకొనగలిగేది కాదు.'

'జాతీయ స్థాయిలో కాకపోయినా, స్థానిక స్థాయిలో యన్.కె.వి.డి. అదుపు తప్పిందని చుయనోవ్ కథనం వెల్లడిస్తుంది....ఇక్కడ సేకరించబడిన సాక్ష్యాధారాలన్నీ భీభత్సానికి రెండు పద్ధతులున్నాయని సూచిస్తాయి: మొదటి పద్ధతి – స్టాలిన్ వ్యక్తిగతంగా ప్రోత్సహించాడు, విచారణ ప్రదర్శనలను (show trials) ఏర్పాటు చేశాడు, 1937లో లక్షలమందిని అరెస్టు చెయ్యమని అస్తవ్యస్త పద్ధతిలో డిమాండు చేశాడు. **మరో పద్ధతి – పోలీసులు తప్పుడు కేసులు సృష్టించారు, స్టాలిన్ ఆదేశాలలో లేని ప్రజలను చిత్రహింస చేశారు, తమంతట తామే ఒక అధికారంగా మారారు.' (వక్కాణింపు నాది, – గ్రోవర్ ఫర్).**

See also Zhukov, Tainy Kremlia, Ch. 2; Getty & Naumov 501-2; Postyshev's insistence on mass expulsions, Tainy pp. 50-51. For Malenkov's report, see

Tainy pp. 48-9. See decree (postanovlenie) “Ob oshibkakh……..”).

బెనిడిక్టోవ్:

> అణచివేతలలో జరిగిన అదుపు లేని చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి స్టాలిన్ కు నిస్సందేహంగా తెలుసు. అందుగురించి అతను విచారించాడు. జరిగిన అత్యాచారాలను సరిదిద్దడానికీ, జెయిళ్ళలో ఉన్న నిజాయితీపరులను విడుదల చెయ్యడానికీ, నిర్దిష్ట చర్యలు తీసుకున్నాడు. ఆ రోజుల్లో అపవాదులు వేసేవారినీ, ఇతరులను నేరస్తులుగా ఆరోపించే వారినీ మేము సహించేవాళ్ళం కాదని ఇక్కడ చెప్పాలి. అటువంటివారి నిజస్వరూపం బయటపడిన తర్వాత, వారిలో చాలామందిని, వారు తమ బాధితుల్ని పంపిన కేంపులకే పంపించడం జరిగింది. విచిత్రమేమిటంటే, క్రుశ్చేవ్ ‘థా’ కాలంలో (thaw) విడుదల చెయ్యబడ్డ ఈ వ్యక్తులలో కొంతమంది, అందరికంటే బిగ్గరగా స్టాలినిస్టు చట్టవిరుద్ధ చర్యల గురించి అరవడం ప్రారంభించారు. ఆ విషయం గురించి తమ జ్ఞాపకాలను ప్రచురించడానికి కూడా సాహసించారు…
>
> 1938 జనవరి నాటి ఎ.సి.పి. (బి) సి.సి. ప్లీనం, నిజాయితీపరులైన కమ్యూనిస్టుల, కమ్యూనిస్టేతర ప్రజల పట్ల జరిగిన అక్రమాలను బహిరంగంగా అంగీకరించింది. దీనికి సంబంధించి ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం అన్ని కేంద్ర వార్తాపత్రికలలోనూ ప్రచురింపబడింది. అంత బహిరంగంగానూ 1939 నాటి 18వ పార్టీ కాంగ్రెస్ నిరాధారంగా ప్రజలను అణచివెయ్యడం వలన జరిగిన హాని గురించి దేశం ముందు చర్చించింది. 1938 జనవరి నాటి కేంద్ర కమిటీ ప్లీనం జరిగిన వెంటనే, ప్రముఖ సైనికాధికారులతో సహా, అక్రమంగా అణచి వెయ్యబడిన వేలమంది వ్యక్తులను జెయిలునుంచి విడుదల చెయ్యడం జరిగింది. అధికారికంగా వారందరికీ పునరావాసం కల్పించబడింది. స్టాలిన్ స్వయంగా కొంతమందికి క్షమార్పణలు చెప్పాడు.’

- I.A. Benediktov, ‘O Staline I Khruscheve’, Molodaia Gvardiia No. 4, 1998, 12-65; cited at http://rksmb.ru/print.php?143 Benediktov was either Minister or First Deputy Minister of Agriculture from 1938 to 1953 (http://www.hrono.ru/biograf/benediktov.html).

లెవ్ బాలెయిన్:

> ‘సోషలిస్టు న్యాయసూత్రాలను అతిక్రమించడం గురించి 1938లో ఎ.సి.పి (బి) సి.సి. మొత్తం 6 తీర్మానాలను ఆమోదించింది. పైన చర్చించినవే

కాకుండా.....(ఈ ఆరు తీర్మానాల గురించి ఇక్కడ వివరించడం జరిగింది). యన్.కె.వి.డి. కి జత చెయ్యబడిన ట్రయోకాలు, ద్వోకాలు అంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్ (యల్. పి. బెరియా) ఆదేశాల మీద 1938 నవంబరు 26న రద్దు చెయ్యబడ్డాయి.'

- Balain, Stalin I Khruschev, 28-9/237. All but the first (28 March) are in Lubianka 2. The date of abolition of troikas was Nov. 17, 1938, by 'Obarestakh.....'

వొలోగోదిస్కీ ఒబ్కామ్ సెక్రటరీ అభ్యర్థనపై, ప్రధాన సైనిక ప్రొక్యురసీ, వొలోగోదిస్కీ యు.యన్.కె.వి.డి. ఉద్యోగులు చేసిన ప్రమాదకరమైన నేరాల గురించి వాస్తవాలను పరిశీలించిందని, యు.యస్.యస్.ఆర్. ప్రొక్యురేటర్ ఎ.ఐ. విషిన్ స్కీ 1938 ఫిబ్రవరి 1వ తేదీన, జె.వి. స్టాలిన్, వి. యం. మాలటోవ్ లకు నివేదించాడు. తప్పుడు క్రిమినల్ కేసులను బనాయించిన వారు, నిందితులు తాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలా తీవ్రమైన నేరాలు చేశామని అంగీకరించారన్నట్లుగా ప్రశ్నోత్తరాల తప్పుడు అనువాదాలను సృష్టించారని రుజువైంది. ....ఇలా కట్టుకథలతో తయారైన కేసులను వొలోగోదిస్కీ ఒబ్లాస్ట్ యు.యన్.కె.వి.డి కు జతచెయ్యబడిన ట్రయోకాకు అప్పగించారు. వందమందికి పైగా ప్రజలను కాల్చివేయడం జరిగింది..... ప్రశ్నించే సమయంలో అత్యాచారాలు జరిగాయి. నేరాలు ఆరోపించబడిన వారిని అన్ని రకాల చిత్రహింసలకూ గురి చేశారు. ఇది ఏ స్థాయికి చేరిందంటే విచారణ సమయంలో నలుగురు వ్యక్తులు చనిపోయారు.

సోషలిస్టు న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ తీవ్ర నేరాల కేసును లెనిన్ గ్రాడ్ మిలిటరీ జిల్లా మిలిటరీ ట్రైబ్యునల్ రహస్యంగా విచారించింది. ఈ విచారణ యన్.కె.వి.డి. వోలోగోదిస్కీ డైరెక్టరేటుకు చెందిన కొద్దిమంది కార్యకర్తల, వోలోగోదిస్కీ ప్రొక్యూరసీల సమక్షంలో జరిగింది. ఈ ఘోరమైన నేరాలకు బాధ్యులుగా నిందితులు వ్లాసోవ్, లెబెదేవ్, రోస్కురియకోవ్ లను కాల్చివేయాలని నిర్ణయించబడింది. వారితో సహకరించిన ఏడుగురికి దీర్ఘకాల కారాగార శిక్ష విధించబడింది. (L. Mlechin, Smert' Stalina, p.215). దేశమంతటా అటువంటి వ్లాసోవ్ లు, లెబెదేవ్ లు, రోస్కురియకోవ్ లు 11,842 మంది ఉన్నారు. గోర్బచేవ్ కాలంలో ఇటువంటి పుండాకోరులందరికీ క్షమాభిక్ష పెట్టి పునరావాసం కల్పించి అప్రదిష్టలపాలయిన యాకోవ్లేవ్ కమిషన్ కూడా, వీళ్ళకు పునరావాసం కల్పించడం సాధ్యం కాదని భావించింది. (I.

Rashkovets. 'Nesudebnye Organy', in Rasprava. Prokurorskie sud' by, p. 317). తప్పుడు కేసులు బనాయించి, నిరాధారంగా భారీ అరెస్టులు సాగించిన, పరిశోధనలో అక్రమ పద్ధతులను అవలంబించిన (చిత్రహింస – యల్. బి) ఈ నేరస్తులకు అర్ధ శతాబ్దం తర్వాత కూడా 1989 జనవరి 16న యు.యస్.యస్.ఆర్. సుప్రీంకోర్టు జారీ చేసిన డిక్రీ పునరావాసం కల్పించలేకపోయింది. 'వేల మంది అమాయకులు శిక్షించబడడానికి బాధ్యత మరణించిన జె.వి. స్టాలిన్' దే అని కృశ్చేవ్, అతని శిష్యుడు గోర్బచేవ్, స్టాలిన్ ను బాధ్యుడిని చేశారు కాని ఈ నేరాలకు బాధ్యత పూర్తిగా ఈ నేరస్తులదే.'

- Balaian, Stalin I Khruschev, Ch. 2. At http://www.stalin.su/book.php?action=header&id=6 Balain refers to the collection Rasprava. Prokurorskie sud'by (Moscow: ფuridicheskaia literature, 1990), p. 314 for the disbanding of the 'triokas' and gives the incorrect date of November 26, 1938. In fact the decree is dated November 17, 1938 (cf. Lubianka 2. No. 362, pp. 607-11).

Vyshinsky'o letter to Stalin is in Sovetskoe Rukovodstvo: Perepiska 1928-1929. M, 1999, No. 239, pp. 398-400 and is online at http://chss.montclair.edu/english/furr/research, vyshinsky_stalinfeb0139.html

భారీ స్థాయిలో తప్పుడు కేసులు తయారు చెయ్యడానికి సంబంధించి యఝోవ్ ఆదేశాల గురించి యుస్పెన్స్కి (జేన్సన్ & పెట్రోవ్):

....స్థానిక యన్.కె.వి.డి. చీఫ్ లు మౌనంగా యఝోవ్ పధకాలను వ్యతిరేకించారనీ, యఝోవ్ అరెస్టు చేస్తానని బెదిరించి ఈ భారీ అణచివేతలు నిర్వహించేలా చేశాడనీ ఒక అభిప్రాయం ఉంది. ఓరెన్ బర్గ్ యన్.కె.వి.డి. చీఫ్, ఎ. ఐ. యుస్పెన్స్కి వాంగ్మూలం (అతని విచారణ సందర్భంగా 1939 ఏప్రిల్ లో ఇచ్చినది) ఈ అభిప్రాయానికి విరుద్ధంగా ఉంది. అతని మాటల్లో 'అరెస్టయిన వారి గురించి భారీ సంఖ్యలు వెల్లడిస్తూ వారు ఒకరితో ఒకరు పోటీ పడ్డారు'. 'అరెస్టయిన వ్యక్తులు' అని యుస్పెన్స్కి తప్పుగా చెప్పాడు. ఎందుకంటే ఈ సమావేశం ప్రతీ ప్రాంతంలోనూ భవిష్యత్తులో అరెస్టుల కోటాల గురించి చర్చించింది. అతను చెప్పినదాని ప్రకారం, యఝోవ్ ఆదేశాల సారం ఏమిటంటే 'కొట్టు, అపరాధులు, నిరపరాధులు అని చూడకుండా

నాశనం చెయ్యి'. శత్రువును నాశనం చెయ్యడం గురించి యఝోవ్ చెప్పినది అతను ఉటంకించాడు. 'కొంతమంది అమాయకులు కూడా నాశనమైపోతారు' కాని ఇది 'అనివార్యం'.[15] మరో రెండు మూలాలు కూడా అటువంటి భావాన్నే వెల్లడిస్తాయి. 'ఈ ఆపరేషన్లో ఒక వెయ్యిమందిని అదనంగా కాల్చివెయ్యాల్సి వస్తే, అది పెద్ద విషయం కాదు /85/.

సమావేశంలో యఝోవ్, ఫ్రినోవస్కీలు, యన్.కె.వి.డి. చీఫ్ లు ప్రతీ ఒక్కరితోనూ మాట్లాడారు. అరెస్టులకు, కాల్చివేయడానికి ఈ చీఫ్ లు నిర్ణయించిన కోటాల గురించి చర్చించారు. ఈ ఆపరేషన్ నిర్వహించడానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. పశ్చిమ సైబీరీయన్ నాయకత్వంలో ఆవిష్కరించబడిన ఒక 'మితవాద–ట్రాట్స్కీయిస్టు ముఠా' గురించి మిరొనోవ్, యఝోవ్ కు చెప్పాడు. అరెస్టయిన కొంతమంది వ్యక్తులకు వ్యతిరేకంగా ఇవ్వబడిన సాక్ష్యం నమ్మదగిందిగా లేదు అని అతను అన్నప్పుడు యఝోవ్ 'వాళ్ళను నువ్వు ఎందుకు అరెస్టు చెయ్యవు? నీ పని మేము చెయ్యం. ముందు అరెస్టు చెయ్యి, ఆ తర్వాత విచారించి సాక్ష్యాలు లేకపోతే కేసులు మూసెయ్యి. మరింత ధైర్యంగా వ్యవహరించు. నీకు చాలా సార్లు ఈ విషయం గురించి చెప్పాను' అన్నాడు. కొన్ని సందర్భాలలో డిపార్టుమెంటు చీఫ్ లు 'కేసులను తేల్చడానికి శారీరక హింసా పద్ధతులను' (17) కూడా వినియోగించవచ్చునని చెప్పాడు. మిరోనోవ్ దీనికి అంగీకరించాడు. 70 సంవత్సరాల వయసు దాటిన ఖైదీల విషయం గురించి యుస్పెన్స్కి యఝోవ్ ను అడిగినప్పుడు, వాళ్ళను కాల్చివేయమని యఝోవ్ ఆదేశించాడు.

అణచివేతకు గురయిన వ్యక్తుల సంఖ్యను యన్.కె.వి.డి చీఫ్ లు చాలా అధికం చేసి చెప్పడాన్ని యఝోవ్ ఆమోదించాడు. ఉదాహరణకు, పశ్చిమ సైబీరియా యన్.కె.వి.డి చీఫ్, 55,000 మంది అరెస్టయ్యారని చెప్పాడు. అలాగే స్వెర్డ్ లోవస్క్ రాష్ట్రానికి చెందిన డిమిట్రీవ్ – 40,000, బెలోరష్యాకు చెందిన బెర్మన్ – 60,000, ఓరెన్ బెర్గ్ కు చెందిన యుస్పెన్స్కి – 40,000, దూర ప్రాచ్య ప్రాంత చీఫ్ లిష్కోవ్ – 70,000, మాస్కో రాష్ట్ర చీఫ్ రెడెన్స్ – 50,000. (రెడెన్స్ కృశ్చేవ్ తో పాటు మాస్కో 'ట్రయోకా' సభ్యుడు). యుక్రెయిన్ యన్.కె.వి.డి చీఫ్ లు ప్రతీ ఒక్కరూ అరెస్టయిన వ్యక్తుల సంఖ్య 30,000–40,000 అని చెప్పారు. ఈ సంఖ్యలు విన్న తర్వాత యఝోవ్ సమావేశం ముగిస్తూ 'బాగా పని చేసిన' వారిని పొగిడాడు. నిస్సందేహంగా ఈ సందర్భంలో అక్కడక్కడ అతిగా పోవడం జరిగిందన్నాడు. ఉదాహరణకు,

క్యుబిషేవ్ లో పొస్తిషేవ్ ఆదేశాల మీద ఝురావ్లేవ్, క్రియాశీల రాష్ట్ర పార్టీ సభ్యులందరినీ తొలగించాడన్నాడు. కాని అతను వెంటనే ఇలా అన్నాడు 'అటువంటి భారీ స్థాయి ఆపరేషన్ లో తప్పులు అనివార్యం'. (Jansen & Petrov, 131).

అతని తాగుబోతు మాటలు విని యుస్పెన్స్కి ఆశ్చర్యపోయాడు, భయపడ్డాడు. ప్రయాణంలో యఝోవ్ విరామం లేకుండా తాగుతూనే ఉన్నాడు. 'పాలిట్ బ్యూరో నా గుప్పెట్లో ఉంది' అనీ, తాను ఏదైనా చెయ్యగలననీ, పాలిట్ బ్యూరో సభ్యులతో సహా ఎవరినైనా అరెస్టు చెయ్యగలననీ' గొప్పలు చెప్పాడు (J&P 133).

27. 'బెరియా ముఠా'

కృశ్చేవ్:

'ఈలోగా ప్రభుత్వ భద్రతా సంస్థలను నిర్వహిస్తున్న బెరియా ముఠా, అరెస్టయిన వారి నేర నిరూపణలోనూ, తప్పుడు నమాచారాన్ని వాస్తవంగా చిత్రించడంలోనూ మరింత ముందుకుపోయింది.'

థర్ స్టన్, పే. 118:

'బెరియా నాయకత్వంలో పోలీసు చిత్రహింస ఏ అడ్డంకులూ లేకుండా కొనసాగడమే కాక మరింత పెరిగిందని కృశ్చేవ్ సూచించాడు. ఎందుకంటే కృశ్చేవ్ ప్రసంగంలో ఒక ఉద్దేశం స్టాలిన్ మరణం తర్వాత తన బద్ధ శత్రువు, రాజకీయ విరోధి (అయిన బెరియాను) రాక్షసుడిగా చిత్రించడం కనుక ఈ మాటలను ఒక నిర్దిష్ట వివరణగా తీసుకోకూడదు.

బెరియా వ్యతిరేక చిత్రీకరణ.....యఝోవ్ స్థానంలో అతను వచ్చిన తర్వాత ఏం జరిగింది అనే విషయం గురించి లభిస్తున్న ప్రాథమిక సాక్ష్యాధారాలను తప్పుగా తోసిపుచ్చుతున్నది. స్మోలెన్స్క్ లో ప్రతివాద అటార్నీ అయిన బోరిస్ మెన్షాగిన్, బెరియా 'అధికారం చేబట్టిన వెంటనే ఆశ్చర్యం గొలిపేటంత ఉదారవాదాన్ని ప్రదర్శించాడు' అని వ్యాఖ్యానించాడు. ఆలెగ్జాండర్ వీస్ బెర్గ్ అన్నట్లు అరెస్టులు 'దాదాపు ఆగిపోయాయి'....ఒక నూతన, మెరుగైన విధానం అమలులోకి వచ్చింది./119/. 1939-41 ల మధ్య రాజకీయ అణచివేత చాలా తగ్గిపోయింది....

1938 చివరి కాలంలో జెయిళ్ళలోనూ, కేంపుల్లోనూ ఉన్నవారు పుస్తకాలు చదవడం, చెస్ తదితర ఆటలు ఆడడం, అనుమతించబడింది. ఈ హక్కు యగోడా కాలంలో ఉండేది, కాని యఝోవ్ కాలంలో రద్దు అయింది....విచారణ జరిపే వారు అరెస్టయిన వ్యక్తులను, అవమానకరంగా 'తై' అని సంబోధించడానికి బదులు మర్యాద పూర్వకంగా 'వై' అని సంబోధించడం మొదలు పెట్టారు.....కృశ్చేవ్ చెప్పినట్లు కాక చిత్ర హింస అనేది మళ్ళీ చాలా అరుదుగా జరిగే విషయమైంది.... ఇతరులతో పాటు, ఆర్. వి. ఇవనోవ్–రాజుమ్నిక్, మారియా యాఫ్, అబ్దురక్మాన్ అవ్ తోర్ ఖనోవ్ లాంటి ఖైదీలు, బెరియా పోలీసు వ్యవస్థ అధిపతి అయిన తర్వాత తామున్న జెయిళ్ళలో శారీరక హింస ఆగిపోయిందని చెప్పారు.

బెరియా నాయకత్వంలో యన్.కె.వి.డి అంతటా ఒక ప్రక్షాళన జరిగింది. యఝోవ్ సన్నిహిత అనుచరులనూ, క్రింది స్థానాలలో ఉన్న అతని అనుచరులనూ తొలగించడం జరిగింది'

పోస్పెలోవ్ నివేదిక ప్రకారం, 1937, 1938 సంవత్సరాలతో పోల్చి చూస్తే 1939, 1940 సంవత్సరాలలో అరెస్టులు గణనీయంగా, 90 శాతానికి పైగా, తగ్గిపోయాయి.

సంవత్సరం	1935	1936	1937	1938	1939	1940
అరెస్టులు	1,14,456	88,873	9,18,671	6,29,695	41,627	1,27,313
పై సంఖ్యలో మరణశిక్ష విధించబడిన వారి సంఖ్య.	1,229	1,118	3,53,074	3,28,618	2,601	1,863

http://www.alexanderyakovlev.org/almanah/inside/almanah-doc/55752; published in many places, including Doklad Khruscheva, p. 185).

1937, 1938 సంవత్సరాలలో కాల్చివేయబడిన వారి సంఖ్యతో పోల్చి చూస్తే 1939, 1940 సంవత్సరాలలో కాల్చివేయబడిన వారి సంఖ్య ఒక శాతం కంటే తక్కువగా ఉంది. 1938 డిసెంబరులో బెరియా యన్.కె.వి.డి. అధిపతి అయ్యాడు. అందుకని ఇది ఖచ్చితంగా బెరియా కాలానికి అనుగుణంగా ఉంది.

28. 'చిత్రహింస టెలిగ్రాం'

కృశ్చేవ్:

'1939లో భారీ స్థాయి అరెస్టులు ఆగిపోతున్నప్పుడు, ప్రాంతీయ పార్టీ సంస్థల నాయకులు, యన్.కె.వి.డి కార్యకర్తలు, అరెస్టయిన వ్యక్తులను శారీరకంగా హింసిస్తున్నారని ఆరోపించడం ప్రారంభిస్తున్నప్పుడు, 1939 జనవరి 10వ తేదీన ఒబ్లాస్టుల, క్రెయిల కమిటీ సెక్రెటరీలకూ, రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీలకూ, ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్లకూ, యన్.కె.వి.డి. సంస్థల అధిపతులకూ స్టాలిన్ కోడ్ లో ఉన్న ఒక టెలిగ్రాం పంపించాడు. ఆ టెలిగ్రాంలో ఇలా ఉంది:

'ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ అనుమతించినట్లుగా, 1937 నుండి అరెస్టయిన వ్యక్తుల మీద యన్.కె.వి.డి. శారీరక హింస పద్ధతులను (methods of physical pressure) అనుసరించడం అనుమతించబడిందని ఆల్-యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ వివరిస్తోంది....సోషలిస్టు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా అన్ని బూర్జువా గూఢచార సంస్థలు శారీరక హింసా పద్ధతులను ప్రయోగిస్తున్న సంగతి అందరికీ తెలుసు. చాలా క్రూరమైన రూపాలలో ఆ సంస్థలు ఈ హింసను ప్రయోగిస్తాయి.

ప్రమాదకరమైన బూర్జువా ఏజెంట్లకు వ్యతిరేకంగా, కార్మిక వర్గానికి, కోల్కోజ్ కార్మికులకు అత్యంత ప్రమాదకరమైన శత్రువులకు వ్యతిరేకంగా, సోషలిస్టు గూఢచార శాఖ ప్రయోగించే పద్ధతులు మరింత మానవత్వంతో ఎందుకు ఉండాలి అనే ప్రశ్న తలెత్తుతోంది. ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ, ప్రజాశత్రువులు అని వెల్లడైన, మొండిగా ఉండే వ్యక్తులకు వ్యతిరేకంగా అరుదుగా శారీరక హింస ప్రయోగం సమర్థనీయమనీ, తగినదనీ, భావిస్తోంది.'

ఆ విధంగా, ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్స్) కేంద్ర కమిటీ పేరుతో స్టాలిన్, సోషలిస్టు న్యాయసూత్రాలను అత్యంత క్రూరంగా అధిగమించడాన్నీ, చిత్రహింసనూ, అణచివేతనూ, అనుమతించాడు. ఇది అమాయక ప్రజలను నిందలకు గురిచేయడానికి, తమ మీద తాము నిందలు మోపుకోవడానికి దారి తియ్యడం మనం చూశాం.

ఈ టెలిగ్రాం ఒరిజినల్ గురించి కాని, లేదా అటువంటి టెలిగ్రాం గురించి కాని గెట్టీ:

> 'ఈ పరిశోధనలో, 1956 లో తన రహస్య నివేదికలో కృశ్చేవ్ పేర్కొన్న, విచారణ సమయంలో 'శారీరక (హింస) పద్ధతుల' గురించి 1939 సంవత్సరం నాటి స్టాలిన్ ఆదేశాలను మేము కనుగొన్నాం. (ఐ.వి. కురిలోవ్, యన్.యన్. మైఖలోవ్, వి. పి. నౌమోవ్, eds., Rehabilitatsia: Politicheskie protsessy 30-50-kh godov (Moscow 1991), 40). It is in TsA FSB, f.100, op.1, por.6,II.1-2 (second series). Dated 27 July (not 10 July (this is an error for 10 January -- GF)according to Khruschev). ఈ టెలిగ్రాం స్టాలిన్ అన్ని ప్రాంతాలలోని పార్టీ సెక్రటరీలకు పంపించిన టెలిగ్రాం. అరుదైన సందర్భాలలో శారీరక హింసను అనుమతించిన 1937 సంవత్సరం నాటి కేంద్ర కమిటీ ఆదేశం గురించి ఈ టెలిగ్రాంలో ప్రస్తావించబడింది. కాని ఈ ఆదేశం ఇంతవరకూ లభ్యం కాలేదు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, 1939 టెలిగ్రాం యన్. ఐ. యఝోవ్ ను తొలగించిన తర్వాత పంపించబడింది. **కృశ్చేవ్ పేర్కొనకుండా వదిలేసిన ఈ టెలిగ్రాంలోని ఒక పేరాలో 'అరుదైన సందర్భాన్ని సాధారణ విషయంగా చేస్తూ' యఝోవ్ ముఠా అత్యధికంగా చిత్రహింసను ప్రయోగించిందనే ఆరోపణ ఉంది.**

-Getty, 'Excesses Are not Permitted.' The Russian Review 61 (January 2002): 113-38, at p. 114, n. 45.

I have put a photocopy of the only known text of the 'Torture Telegram of January 10, 1939' at http://chss.montclair.edu/english/furr/research/ShT_10_01¬_39.pdf

'చిత్రహింస టెలిగ్రాం పూర్తి పాఠం'

క్రింది గీతలతో ఉన్న భాగాలు కృశ్చేవ్ ఉటంకింపులు.

చిన్న అక్షరాలలో ఉన్నవి కృశ్చేవ్ ఉటంకించకుండా వదలిపెట్టిన భాగాలు. 20వ కాంగ్రెస్ సభ్యులను తప్పుదారి పట్టించాలనే అతని ఉద్దేశాన్ని ఇది రుజువు చేస్తుంది.

కోడ్ ద్వారా సిసి వికెపి(బి)

ఒబ్లాస్ట్, స్థానిక పార్టీ సెక్రటరీలకూ, జాతీయ కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీలకూ, ఆంతరంగిక వ్యవహారాల ప్రజా కమిస్సార్లకూ, యన్.కె.వి.డి డైరెక్టరేట్ల అధిపతులకూ–

యన్.కె.వి.డి డైరెక్టరేట్లలో పని చేస్తున్న ఉద్యోగులను పర్యవేక్షిస్తున్నప్పుడు ఒబ్లాస్ట్, స్థానిక పార్టీ కమిటీల సెక్రటరీలు, ఆ ఉద్యోగులు అరెస్టయిన వ్యక్తుల మీద శారీరక హింసను ప్రయోగించడం ఒక నేరం అన్నట్లు నిందించారన్న విషయం వికెపి (ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ) సిసి (కేంద్ర కమిటీ) కి తెలిసింది. **వికెపి కేంద్ర కమిటీ ఇచ్చిన అనుమతిని అనుసరించి 1937 నుండి యన్.కె.వి.డి ఆచరణలో శారీరక హింసను ప్రయోగించడాన్ని అనుమతించడం జరిగిందని వికెపి కేంద్ర కమిటీ వివరిస్తోంది.** అదే సమయంలో శారీరక హింస చాలా అరుదుగా మాత్రమే అనుమతించబడిందని చెప్పింది. అంతే కాకుండా, మానవత్వంతో కూడిన విచారణ పద్ధతులను ఒక అవకాశంగా తీసుకుని, మొండిగా తన సహ కుట్రదారులను వెల్లడించడానికి నిరాకరించే, నెలల తరబడి తమ నేరాలను అంగీకరించడానికి నిరాకరించే, ఇంకా బయటపడని కుట్రదారులను కనుగొనే ప్రక్రియను మెల్లగా జరిగేలా చేస్తూ, జెయిలులో ఉండి కూడా సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించే కరుడుగట్టిన (blatant) ప్రజాశత్రువులకు వ్యతిరేకంగా మాత్రమే ఉపయోగించాల్సిన పద్ధతి ఇది. ప్రజా శత్రువులను చాలా వేగంగా బహిరంగం చెయ్యడానికి ఈ విధానం ఉపయోగపడిందని అనుభవం వెల్లడించింది. తర్వాత జకోవస్కీ, లిత్విన్, యుస్పెన్స్కీ లాంటి ద్రోహుల చేతుల్లో శారీరక హింస పద్ధతి దుర్వినియోగమైందన్న మాట వాస్తవమే. ఎందుకంటే ఈ ద్రోహులు ఒక అరుదైన, మినహాయింపుగా ఉన్న విధానాన్ని సాధారణ విధానంగా మార్చి, యాదృచ్ఛికంగా అరెస్టయిన నిజాయితీపరుల మీద అమలు జరిపారు. ఈ నేరాలకు వాళ్ళను శిక్షించడం జరిగింది. కాని ఆచరణలో సరిగ్గా ఉపయోగించినట్లయితే ఈ పద్ధతి తప్పుకాదు. **బూర్జువా గూఢచార శాఖలన్నీ సోషలిస్టు కార్మికవర్గ ప్రతినిధులకు వ్యతిరేకంగా శారీరక హింసను అత్యంత క్రూరమైన రూపంలో ప్రయోగిస్తున్న సంగతి తెలిసినదే. కార్మిక వర్గ, సమిష్టి క్షేత్రాల రైతాంగ బద్ధ శత్రువులకూ, బూర్జువా ఏజెంట్లకూ వ్యతిరేకంగా ఒక సోషలిస్టు గూఢచార శాఖ మరింత మానవత్వంతో ఎందుకు వ్యవహరించాలి అన్న ప్రశ్న ఎదురవుతోంది. చాలా అరుదైన సందర్భాలలో, పశ్చాత్తాప పడని ప్రజా శత్రువులకు వ్యతిరేకంగా, శారీరక హింస విధానాన్ని**

ప్రయోగించడం పూర్తిగా సరియైనదేననీ, అవసరమైన పద్ధతి అనీ, భవిష్యత్తులో కూడా కొనసాగించాలని వికెపి సిసి భావిస్తున్నది. యన్.కె.వి.డి. ఉద్యోగులను పర్యవేక్షించే సమయంలో ఒబ్లాస్ట్, ప్రాంతీయ కమిటీలు, జాతీయ కమ్యూనిస్టు పార్టీల కేంద్ర కమిటీలూ ఈ వివరణకు అనుగుణంగా వ్యవహరించాలని కోరుతోంది.

వికెపి(బి) సిసి సెక్రటరీ, జె. స్టాలిన్ (టైపు చెయ్యబడింది. సంతకం చెయ్యబడలేదు – గ్రోవర్ ఫర్)

(చేతి ద్వారా అందచెయ్యబడింది – గ్రోవర్ ఫర్) 10/I-39 g. 15 hrs)

అదనంగా ముద్రించబడిన

రెండు కాపీలు. 8.II.1956 .[251]

కృశ్చేవ్ 'రహస్య ప్రసంగం' చేసిన ఒక సంవత్సరం తర్వాత, 1957 జూన్ కేంద్ర కమిటీ ప్లీనంలో అటువంటి టెలిగ్రాం గురించి చర్చించడం జరిగింది. ఈ చర్చంతా ఒక మిస్టరీగా ఉంది. ఎందుకంటే ఇప్పుడు 'చిత్రహింస టెలిగ్రాం' (పైన ఇవ్వబడినది) అని వెల్లడైన పత్రం గురించి ఆ చర్చలో ప్రస్తావనే లేదు. దానికి మారుగా ఒకటి లేదా రెండు, వేరే పత్రాల గురించి అక్కడ చర్చ జరిగింది. ఈ చర్చలో అరిస్తోవ్ ప్రస్తావించిన (పార్టీ యొక్క) దాగెస్తాన్ ఒబ్కామ్ (ఒబ్లాస్ట్ కమిటీ) కాపీ, మన దగ్గర ఇప్పుడు ఉన్న కాపీ కాదు. ఈ ప్రశ్న ఎన్నడూ సంతృప్తికరంగా పరిష్కరించబడలేదు.

కగనోవిచ్: నేను పొరబడనట్లయితే, అటువంటి పత్రం ఒకటి అధికారికంగా పార్టీ ఒబ్కామ్ (ఒబ్లాస్ట్, లేదా రాష్ట్రం, కమిటీలు – గ్రోవర్ ఫర్)లకు పంపించడం జరిగింది. మనం ఆ పత్రాన్ని వెతుకుదాం.

కృశ్చేవ్: అటువంటి టెలిగ్రాం ఒకటి పంపించడం జరిగింది. కాని నేను మరో పత్రం గురించి మాట్లాడుతున్నాను.....

కగనోవిచ్: .....పార్టీ ఒబ్కామ్ లన్నింటికీ పంపించబడిన పత్రం ఒకటి ఉంది.

కొన్ని గొంతులు: మరో పత్రం ఉంది, మా అందరికీ అది తెలుసు.

కృశ్చేవ్: ఒరిజినల్ నాశనం చెయ్యబడిందా?

మాలటోవ్: గూఢచారులకూ, గూఢచారులవంటి వ్యక్తులకూ వ్యతిరేకంగా శారీరక పద్ధతులు ప్రయోగించడం గురించి ఇప్పుడు మనం మాట్లాడుతున్న టెలిగ్రాం ఒకటి కేంద్ర కమిటీ సభ్యులందరికీ, అన్ని ఒబ్కామ్ లకూ పంపించడం జరిగింది.

మాలిన్: కేంద్ర కమిటీ పత్రాల సంగ్రహాలయంలో (ఆర్కైవ్స్) ఒరిజినల్ లేదు. దాన్ని నాశనం చెయ్యడం జరిగింది. ఒబ్కామ్ లకు పంపించబడిన కాపీ మాత్రమే ఉంది.

అరిస్తోవ్: ఒకే ఒక్క పార్టీ ఒబ్కామ్ లో మాత్రమే, దాగెస్తాన్ ఒబ్కామ్ లో మాత్రమే, మేం ఇది కనుగొన్నాం.

– Molotov, Malenkov, Kaganovich, 1957. Stenogramma iiun'okogo plenuma TsK KPSS I drugie dokumenty. Ed. A. N. Iakovlev, N. Kovaleva, A. Korotkov, et al. Moscow: MDF, 1998, pp. 121-2).

Both Iurii Zhukov ('%Zhupel Stalina%', Part 3, Komsomol'okaia Pravda, Nov. 12, 2002), and Mark Junge and Rolf Binner (Kak Terror Stal Bol'shim. Moscow, 2003, p. 16, n. 14) - ఈ పరిశోధకులు కృశ్చేవ్ మరే ఇతర వ్యక్తి కంటే ఎక్కువ పత్రాలను నాశనం చేసినట్లు కనుపిస్తోందని అభిప్రాయపడ్డారు.

ఈ పత్రాల నాశనం గురించి బెనెడిక్టోవ్ కూడా విన్నాడు:

బెనెడిక్టోవ్:

> '1930, 1940ల అణచివేతలకు సంబంధించిన అనేక ముఖ్య పత్రాలను నాశనం చెయ్యమని కృశ్చేవ్ ఆదేశాలిచ్చినట్లు ఈ విషయం గురించి తెలుసున్న వ్యక్తులు నాకు చెప్పారు. కేంద్ర ప్రాపకం కోసం మాస్కో, యుక్రెయిన్ లలో అనేకమంది అమాయకులను శిక్షించిన చట్ట విరుద్ధ చర్యలలో తన పాత్రను కప్పి పుచ్చుకునే ఉద్దేశంతో కృశ్చేవ్ ఇది చేశాడు, కాని అదే సమయంలో మరో రకమైన పత్రాలను కూడా నాశనం చెయ్యడం జరిగింది. 1930లలో ప్రముఖ పార్టీ, సైనిక నాయకులకు వ్యతిరేకంగా తీసుకున్న అణచివేతలు సరియైనవే అని ఏ అనుమానానికీ తావివ్వకుండా రుజువు చేసే పత్రాలు ఇవి. ఈ ఎత్తుగడను మనం అర్థం చేసుకోగలం. తన్ను కాపాడుకుంటూ, అక్రమ చర్యలన్నింటికీ బాధ్యతను స్టాలిన్ మీదా 'స్టాలినిస్టుల' మీదకూ నెట్టడానికి కృశ్చేవ్ ప్రయత్నించాడు. ఎందుకంటే స్టాలినిస్టులనుంచి తన అధికారానికి ప్రమాదం ఉందని అతను భయపడ్డాడు.

- Molodaia Gvardiia No. 4, 1989, cited at http://rksmb.ru/print.php?143.

29. బెరియా ఆదేశాల మీద రోడోస్ – చుబార్, కొసియర్లను చిత్రహింస చేశాడు.

కృశ్చేవ్:

'ఇటీవలనే – ప్రస్తుత కాంగ్రెస్ సమావేశానికి కొన్ని రోజుల ముందే – న్యాయమూర్తి రోడోస్ ను కేంద్ర కమిటీ ప్రిసైడియం సమావేశానికి పిలిచి ప్రశ్నించాం. రోడోస్ తను న్యాయమూర్తిగా ఉన్నప్పుడు కొసియర్, చుబార్, కొసరేవ్ ల కేసులు విచారించాడు. అతను కోడిబుర్ర ఉన్న ఒక కిరాతకుడు (Vile person). పూర్తిగా నైతికంగా దిగజారిపోయిన వ్యక్తి. ఈ వ్యక్తి ప్రముఖ పార్టీ కార్యకర్తల చావుబతుకులను నిర్దేశించిన వ్యక్తి. ఈ విషయాలలో రాజకీయాలకు సంబంధించి కూడా అతను తీర్పులు చెప్పాడు. ఎందుకంటే, వారి 'నేరాలను' రుజువు చేసిన తర్వాత, ఆ నేరాలనుండి ముఖ్యమైన రాజకీయ పర్యవసానాలను నిర్ణయించేందుకు అతను సమాచారం ఇచ్చాడు.

ఇక్కడ ఒక ప్రశ్న ఎదురవుతుంది – అటువంటి కోడిబుర్ర గల ఒక వ్యక్తి ఒంటరిగా కొసియర్ లాంటి వ్యక్తుల నేరాలను రుజువు చేసే విధంగా విచారణ చెయ్యగలడా? లేదు, తగిన ఆదేశాలు లేకుండా అతను ఇది చేసి ఉండడు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలో అతను మాకు ఈ విధంగా చెప్పాడు: 'కొసియర్, చుబార్ లు ప్రజా శతృవులనీ, ఆ కారణంగా, విచారణ చేస్తున్న న్యాయమూర్తిగా, తాము శతృవులమని వాళ్ళ చేత ఒప్పించాలని నాకు చెప్పడం జరిగింది.

(హాలులో హాహాకారాలు)

అతను చాలాకాలం చిత్రహింస చేసిన తర్వాత మాత్రమే ఈ విధంగా ఒప్పించగలడు. బెరియానుంచి వివరంగా ఆదేశాలు అందుకుని అతను ఇది చేశాడు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలో రోడోస్ మూర్ఖంగా ఇలా అన్నాడని నేను చెప్పాలి: 'పార్టీ ఆదేశాలను నేను అమలు చేస్తున్నానని అనుకున్నాను.' ఈ విధంగా, అరెస్టయిన వ్యక్తుల మీద శారీరక హింసా పద్ధతులు ఉపయోగించడానికి సంబంధించిన స్టాలిన్ ఆదేశాలను ఆచరణలో అమలు చెయ్యడం జరిగింది.

ఈ వాస్తవమూ, అనేక ఇతర వాస్తవాలూ, సరియైన విధంగా సమస్యలు పరిష్కరించే పార్టీ నియమాలన్నింటినీ పక్కకు నెట్టడం జరిగిందనీ, ప్రతీదీ

ఒక్క వ్యక్తి ఇచ్ఛ మీద ఆధారపడి ఉందనీ, వెల్లడిస్తాయి.

రోడోస్ విచారణలు, ఒప్పుకోళ్ళు, కేసు ఫైలు ఎన్నడూ ఏ పరిశోధకులకూ ఇవ్వడం జరగలేదు. మనం పాఠ్యాంశంలో గమనించినట్లు, రోడోస్, మరితర మాజీ యన్.కె.వి.డి. అధికారులూ బలిపశువులయినట్లు కనుపిస్తుంది. పై 'చిత్రహింస టెలిగ్రాం' చెప్పినట్లు, వారు కేంద్ర కమిటీ ఆదేశాలను అమలు చేసినట్లయితే, కొంతమంది ముద్దాయిలను కొట్టినా, హింసించినా, వారు ఏ చట్ట విరుద్ధ చర్యలూ చేపట్టినట్లు కాదు.

30. స్టాలిన్ యుద్ధం గురించి హెచ్చరికలను లక్ష్య పెట్టలేదు.

కృశ్చేవ్:

'ఒక వ్యక్తి – స్టాలిన్ – చేతుల్లో, పోగుపడిన అధికారం దేశభక్తి ప్రపూరిత మహా యుద్ధంలో తీవ్ర పరిణామాలకు దారి తీసింది.....యుద్ధం జరుగుతున్నప్పుడూ, యుద్ధం ముగిసిన తర్వాతా, యుద్ధం మొదటి దశలో మన దేశం అనుభవించిన విషాదం 'అనుకోని విధంగా' జర్మనీ సోవియట్ యూనియన్ మీద దాడి చెయ్యడం వలన జరిగినదే అనే థీసిస్ స్టాలిన్ ప్రతిపాదించాడు.....ఈ హెచ్చరికలను స్టాలిన్ లక్ష్యపెట్టలేదు. అంతేకాదు, సైనిక చర్యలను ప్రారంభించడానికి (జర్మనీకి) అవకాశం ఇవ్వకుండా ఉండడానికి ఇటువంటి సమాచారానికి ఎటువంటి విలువా ఇవ్వకూడదని స్టాలిన్ ఆదేశించాడు.....ప్రతీ హెచ్చరికా నిర్లక్ష్యం చెయ్యబడింది – కొంతమంది సైనిక కమాండర్ల హెచ్చరికలూ, శత్రు సైన్యాన్ని విడిచి పెట్టి మనవైపు వచ్చిన వారి వాంగ్మూలాలూ, బహిరంగ శత్రు చర్యలూ – ప్రతీదీ ఉపేక్షించబడింది.

.....ముఖ్యమైన ఈ చారిత్రక సమయంలో పార్టీ, ప్రభుత్వ అధినేత జాగరూకతకు ఉదాహరణ ఇదా?'

మార్షల్ గొలోవనోవ్:

'ఏ తేదీన, ఎన్ని గంటలకు మన దేశం మీద జర్మనీ దాడి చేస్తుంది అన్న విషయానికి సంబంధించి ఊహించలేని విధంగా జర్మనీ దాడి చేసింది. రక్షణ విభాగ ప్రజా కమిస్సార్ గా యస్.కె. టిమోషెంకోకూ, జనరల్ స్టాఫ్ హెడ్ గా జి. కె. ఝుకోవ్ కూ, చాలామంది ఇతర కామ్రేడ్లకూ ప్రత్యక్ష బాధ్యత ఉన్నా, సాధారణంగా దీనికి బాధ్యతంతా ప్రభుత్వాధినేత కనుక మనం స్టాలిన్

మీదకు నెట్టేస్తాం. కాని (ఇతర కామ్రేడ్ల) బాధ్యత గురించి ఎవరూ మాట్లాడరు. (అపజయాలతో పాటు) ప్రపంచ వ్యాపితంగా ప్రాముఖ్యత గల వ్యూహాత్మక విజయాల గురించి మాట్లాడడం, ఈ విజయాలను ఆ యుద్ధాలు, లేదా మొత్తం యుద్ధానికి బాధ్యత వహించిన వ్యక్తుల వలన కలిగాయని చెప్పడం సరియైనదవుతుంది. ఇది తార్కికమైనది. రెండో ప్రపంచ యుద్ధంలో మహత్తరమైన, ప్రపంచ చారిత్రక విజయాన్ని మన దేశం, మన పార్టీ, మన సైన్యం, స్టాలిన్ నాయకత్వంలో సాధించాయి.

- Andrew Kazantsev, in Nakanune, June 22, 2005, at
http://www.nakanune.ru/articles/22_ijunja_dva_blickriga

వాదిమ్ కొఝినోవ్:

'కాని నిష్పాక్షికంగా చూస్తే, స్టాలిన్, రూజ్వెల్ట్ – ఇద్దరి తప్పులకూ పూర్తిగా విశ్వసనీయమయిన ఒక వివరణ ఉంది. గూఢచార శాఖల సమాచారం ఏదో మేరకు ఎప్పుడూ వైరుధ్యపూరితంగా ఉంటుంది. ఎందుకంటే ఈ సమాచారం చాలా వైవిధ్యభరితమైన మూలాలనుంచి వస్తుంది. తరచు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చే మూలాలనుంచి వస్తుంది. ఇటీవలనే 'స్టాలిన్ టేబులు మీద హిట్లర్ రహస్యాలు – మార్చ్ – జూన్ 1941. యు.యస్.యస్.ఆర్ మీద జర్మన్ దాడికి సన్నాహాల గురించి గూఢచార, విదేశీ గూఢచారుల మీద నిఘా (intelligence & counter-intelligence) సంస్థల సమాచారం' అన్న పేరుతో ఒక పత్రాల సంకలనం ప్రచురింపబడింది. ఈ కాలంలో శత్రువు ఉద్దేశపూర్వకంగా అందించే తప్పుడు సమాచారంతో సహా, చాలా వైవిధ్యమైన గూఢచార సమాచారం స్టాలిన్ కు అందేదని ఈ సంకలనం స్పష్టం చేస్తుంది. ఈ తప్పుడు సమాచారంలో యు.యస్.యస్.ఆర్ మీద దాడి చెయ్యడానికి ముందు జర్మనీ ఇంగ్లండును ఆక్రమించాలని చూస్తోందనే తప్పుడు సమాచారం కూడా ఉంది (స్టాలిన్ కూడా అలాగే భావించాడు). ఆ కాలంలో గూఢచార శాఖలో నాయకత్వ స్థానంలో ఉన్న జనరల్ పి. ఎ. సుదోప్లటోవ్, తర్వాత ఇలా చెప్పాడు: 'జర్మనీలోని మూడు విశ్వసనీయమైన (వక్కాణింపు నాది – వి.కె) మూలాలనుంచి అందిన సమాచారాన్ని – వెహర్ మాక్ట్ (జర్మన్ సైన్యం – అను) నాయకత్వం రెండు రంగాలలో యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది అన్న సమాచారాన్ని – ప్రత్యేకంగా పేర్కొనాలి.'

జర్మన్ దాడి గురించి గూఢచార శాఖ ఇచ్చే సమాచారాన్ని

విశ్వసించకపోవడానికి మరో కారణం కూడా ఉంది. యుద్ధం ఏ తేదీన ప్రారంభ అవుతుందీ అన్న దాన్ని గురించి అనేక రకాల సమాచారం వచ్చేది. 'మే 14, 15, మే 20, 21, జూన్ 14 – చిట్టచివరగా జూన్ 22.....మే గడచిపోయిన తర్వాత స్టాలిన్ చివరకు.... 1941లో జర్మనీ యు.యస్.యస్.ఆర్ మీద దాడి చెయ్యదని భావించాడు....'

1960 దశకంలోనూ, ఆ తర్వాతా, చాలామంది రచయితలు చాలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదాహరణకు, యుద్ధం ప్రారంభం కావడానికి ఒక వారం ముందు గూఢచారి రిచర్డ్ సార్జ్ నుంచి వచ్చిన సమాచారాన్ని ఎవ్వరూ నమ్మలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిచర్డ్ సార్జ్ తర్వాత ప్రపంచంలో చాలా ప్రసిద్ధికెక్కాడు. అతనిచ్చిన సమాచారంలో జర్మన్ దాడి తేదిని, జూన్ 22, ఖచ్చితంగా పేర్కొనడం జరిగింది. కాని 'విశ్వసనీయమైన' మూలాలు అని భావించబడిన వాటినుంచి వచ్చిన అనేక తేదీలు తప్పు అని తేలిన తర్వాత ఈ తేదీని నమ్మడం సాధ్యం కాదు. (సార్జ్ మొదట మే లో జర్మనీ దాడి చేస్తుందని సమాచారం పంపించాడు), ప్రపంచానికంతా ఇప్పుడు తెలిసినట్లు, యుద్ధం ఖచ్చితంగా జూన్ 22న ప్రారంభమైందని తెలిసిన సమకాలీన 'విశ్లేషకులు', సార్జ్ జూన్ 15న ఖచ్చితంగా చెప్పిన తేదీని నిర్లక్ష్యం చేశాడని స్టాలిన్ మీద నిప్పులు చెరగడం, చాలా సరళంగా చెప్పాలంటే, పిల్లతనపు చేష్ట అవుతుంది....'

- Vadim Kozhinov, Rossiia. Vek XX. (1939-1964). Opyt bespristrastnogo issledovaniia. Moscow: Algoritm, 1999, pp. 73-74 (His chapter 2 is entitled 'Suddenness and Lack of Prepation'). Also at http://www.hrono.ru/libris/lib_k/kozhin20v03.php

కృశ్చేవ్ తన 'రహస్య ప్రసంగం' లో ఇలా చెప్పాడు (పే. 26):

'దురదృష్టవశాత్తూ ఇది టాంకులు, ఫిరంగులు, విమానాలకు మాత్రమే సంబంధించినది కాదు. యుద్ధ ప్రారంభంలో సైన్యంలో చేరడానికి ముందుకు వచ్చిన ప్రజలకు ఇవ్వడానికి మన దగ్గర తగినన్ని తుపాకులు కూడా లేవు. ఆ రోజుల్లో నేను కీవ్ నుంచి కామ్రేడ్ మాలెంకోవ్ కు ఫోను చేసిన సంగతి నాకు గుర్తుకు వస్తోంది. 'కొత్త సైన్యంలో చేరడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. నువ్వు మాకు ఆయుధాలు పంపించాలి' అని అతనితో చెప్పాను.

'మేము నీకు ఆయుధాలు పంపించలేం. మా దగ్గరున్న తుపాకులన్నీ

లెనిన్ గ్రాడ్ కు పంపిస్తున్నాము. నువ్వే ఆయుధాలు సమకూర్చుకోవాలి' అని మాలెంకోవ్ సమాధానం ఇచ్చాడు.'

మార్షల్ వాసిలేవస్కీ చెప్పిన దాని ప్రకారం వాస్తవంగా జరిగినది మరోలా ఉంది:

'(సంభాషణ – అను) ముగిస్తూ సుప్రీ కమాండర్ (స్టాలిన్ – అను) నైరుతి యుద్ధ రంగానికి సహాయం చెయ్యడానికి తాను అవసరమైన చర్యలన్నీ తీసుకుంటానన్నాడు. కాని అదే సమయంలో ఈ విషయంలో వారు తమ ప్రయత్నాల మీద ఎక్కువ ఆధారపడాలని చెప్పాడు.

మేము అంతా తయారు చేసి నీకు ఇస్తామని ఆలోచించడం సరియైన ఆలోచన కాదు అని అతను అన్నాడు. నీ అంతట నువ్వే (ఆయుధాలు – అను) సమకూర్చుకోవడం నేర్చుకో. ప్రతీ సైన్యంలోనూ సరఫరా విభాగాలు ఏర్పాటు చెయ్యి. తుపాకులు, మర తుపాకులు ఉత్పత్తి చెయ్యడానికి అనేక ఫాక్టరీలను సిద్ధం చెయ్యి. నువ్వు అవసరమైనదంతా చెయ్యి. యుక్రెయిన్ లోనే యుద్ధరంగానికి అవసరమైనది చాలా మటుకు నువ్వే తయారు చేసుకోగలవని గ్రహిస్తావు. ప్రస్తుతం లెనిన్ గ్రాడ్ ఈ విధంగా పని చేస్తోంది. తన యంత్ర నిర్మాణ పునాదులను ఉపయోగించుకుంటోంది. వారు ఈ విషయంలో ఇప్పటికే చాలా విజయాలు సాధించారు. యుక్రెయిన్ కూడా అలాగే చెయ్యగలదు. లెనిన్ గ్రాడ్ ఇప్పటికే RSల (కాట్యూషా రాకెట్లు – అను) ఉత్పత్తి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసింది. మైన్ స్వీపర్ లాగా ఇది చాలా ప్రభావశీలమైన ఆయుధం, అక్షరాలా ఇది శత్రువును తుడిచి వేస్తుంది. ఇది నీ అంతట నువ్వు ఎందుకు తయారు చెయ్యవు?

కిర్పోనోస్, కృశ్చేవ్ లు ఇలా సమాధానం ఇచ్చారు:

'కామ్రేడ్ స్టాలిన్, నీ ఆదేశాలన్నింటినీ మేము అమలు చేస్తాం. దురదృష్టవశాత్తూ RSల వివరాలు మాకు ఏమీ తెలియవు. డయాగ్రమ్ లతో సహా ఒక RS నమూనాను మాకు పంపించమని కోరుతున్నాం. ఇక్కడ మేము ఆ ఆయుధాన్ని తయారు చేస్తాం.

స్టాలిన్ ఇలా అన్నాడు:

'నీ వాళ్ళ దగ్గర డయాగ్రమ్ లు ఇప్పటికే ఉన్నాయి. చాలా కాలంగా నీ దగ్గర నమూనాలు ఉన్నాయి. ముఖ్యమైన ఈ విషయం పట్ల అశ్రద్ధ చూపించడం నీ తప్పు. సరే, నేను RS బేటరీ ఒకటి, డ్రాయింగులు, తయారు చెయ్యడానికి అవసరమైన సూచనలు ఇచ్చే వ్యక్తులతో సహా పంపిస్తాను. మీకు విజయం కలుగు గాక.'

- Marshal A. M. Vasilevskii, Delo vsei zhizni (My Life's Work). 3rd ed. Moscow, Politizdat 1978, Chapter 11. Cited from the Russian at http://www.victory.mil.ru/lib/books/memo/vasilevsky/11.html.

వాదిమ్ కొఝినోవ్ పేర్కొన్నట్లు,

> '1956లో అధికారం కోసం తన పోటీదారుడు అయిన మాలెంకోవ్ ను అపకీర్తి పాలు చేసే ప్రయత్నంలో, కృశ్చేవ్ తనకు తెలియకుండానే తనను తాను అపకీర్తిపాలు చేసుకున్నాడు. ఎందుకంటే జూన్ 22 నాటికి కృశ్చేవ్, కీవ్ లోనూ, మొత్తం యుక్రెయిన్ లోనూ, 1938 జనవరినుండి మూడున్నర సంవత్సరాలుగా 'సుప్రీం బాస్' గా ఉన్నాడు (యుక్రెయిన్ కి 1939 సెప్టెంబరు నుండి జర్మనీతో ఉమ్మడి సరిహద్దు ఉంది). కాని కనీసం తుపాకులనైనా సమకూర్చుకునే ప్రయత్నం కూడా అతను చెయ్యలేదు అని స్పష్టమవుతోంది. 1956లో తను పేర్కొన్న సాక్ష్యాధారాల పట్ల (జర్మన్ దాడి పట్ల) కృశ్చేవ్ తగినంత శ్రద్ధ అయినా చూపించి ఉండలేదు, లేదా ఈ 'సాక్ష్యం' ఆధారంగా ఆచరణాత్మకంగా ఏమీ చెయ్యలేదు (ఎందుకంటే యుక్రెయిన్ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రటరీ, పాలిట్ బ్యూరో సభ్యుడు అయిన కృశ్చేవ్ కు ఆ తుపాకులను తయారు చెయ్యడానికి తగినంత వ్యవధి ఉంది).

-Kozhinov, V.V. Rossiia: Vek XX (1939-1964) Chapter 2, p. 50; also at http://www.hrono.ru/libris/lib_k/kozhin20v03.php

సోవియట్ నాయకత్వానికి తప్పుడు సమాచారాన్ని అందించే జర్మన్ సైన్య పధకం మీద 1941 ఫిబ్రవరి 15న కెయిటెల్ సంతకం చేశాడు. ఇది http://chss.montclair.edu/English/furr/research/germandisinfo.html (in Russian only) లో ఉంది.

మార్షల్ మెరెట్ స్కోవ్, 1968:

> 'నేను మరో విషయం చెప్పాలి. యుద్ధ ప్రారంభంలో మాత్రమే హిట్లర్ వ్యతిరేక ఐక్య సంఘటనలో ఇంగ్లండ్, అమెరికాలు మన మిత్ర దేశాలయ్యాయి. ఆ కాలంలో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి ప్రయత్నించే వ్యక్తులు, ఆ నిర్ణయాలను సోవియట్–జర్మన్ యుద్ధ స్థాయిలోనే యాంత్రికంగా విశ్లేషిస్తారు. ఆ విధంగా వారు తప్పు చేస్తున్నారు. ఎందుకంటే 1941 వసంతకాలంలో పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. ఆ సమయంలో జర్మనీ, జపాన్, ఇంగ్లండ్, అమెరికాలతో కూడిన పెట్టుబడిదారీ దేశాల సోవియట్ వ్యతిరేక ఐక్యసంఘటన ఒకటి ఏర్పడుతుందో

ఏర్పడదో మాకు ఖచ్చితంగా తెలియదు. 1940లో ఇంగ్లండు మీద దాడి చెయ్యకూడదని హిట్లర్ నిర్ణయించాడు. ఎందుకని? అతనికి తగిన బలగాలు లేవా? ఇంగ్లండు సంగతి తర్వాత చూడవచ్చునని అతను అనుకున్నాడా? లేదా, సోవియట్ వ్యతిరేక ఐక్య సంఘటన ఏర్పాటు గురించి రహస్య సంప్రదింపులు జరుగుతున్నాయా? ఈ సంభావ్యతలన్నింటినీ పరిగణలోకి తీసుకోకపోవడం తీవ్రమైన నేరం అవుతుంది. ఎందుకంటే నిజం చెప్పాలంటే సోవియట్ యూనియన్ భద్రత, సరియైన రాజకీయ నిర్ణయాన్ని తీసుకోవడం మీద ఆధారపడి ఉంది. యుద్ధ రంగాలు ఎక్కడ ఉంటాయి? ఎక్కడ మన బలగాలను కేంద్రీకరించాలి? కేవలం పశ్చిమ దేశ సరిహద్దులలో మాత్రమేనా? లేదా దక్షిణ సరిహద్దులో కూడా యుద్ధం ప్రారంభమయ్యే అవకాశం ఉందా? దూర ప్రాచ్యంలో పరిస్థితి ఎలా ఉంటుంది? తీసుకోవలసిన చర్యలకు ఇన్ని దారులూ, వాటితో పాటు ఒక నిర్దిష్ట సందర్భంలో వెంటనే సరియైన మార్గాన్ని ఎంచుకోగలమని గేరంటీ లేకపోవడమూ, పరిస్థితిని రెట్టింపు క్లిష్టం చేశాయి.'

- K. A. Meretsko, Na slushbe narodu (In Service to the People). Moscow: Politizdat, 1968.

మార్షల్ ఝుకోవ్:

'నేను ఈ విషయమంతటి గురించి చాలా కాలం ఆలోచించిన తర్వాత ఒక అభిప్రాయానికొచ్చాను. మౌలికంగా, విశాలార్థంలో, దేశ రక్షణ సరిగానే నిర్వహించబడిందని నాకు అనిపిస్తోంది. అనేక సంవత్సరాల కాలంలో, ఆర్థిక సామాజిక రంగాలలో, సాధ్యమైన ప్రతీదీ, దాదాపు ప్రతీదీ, చెయ్యబడింది. 1939–1941 మొదటి సగ భాగ కాలంలో, మన రక్షణను బలరచడానికి ప్రజలు, పార్టీ మన శక్తినీ, వనరులనూ పూర్తిగా వినియోగించి ప్రత్యేకంగా కృషి చేశారు.

- G. K. Zhukov, Vospominaniia I razmyshleniia (Reminiscences and Thoughts) Vol. 1, Ch. 9, Moscow, 2002.

బలగాలన్నింటినీ సరిహద్దులో తమ స్థానాలకు తరలమని స్టాలిన్ ఆదేశాలిచ్చి ఉండాల్సిందా అన్న ప్రశ్నకు మార్షల్ ఝుకోవ్, వాసిలేవస్కీలు విభేదించారు. 1965లో వాసిలేవస్కీ ప్రచురించిన వ్యాసం గురించి వ్యాఖ్యానిస్తూ ఝుకోవ్ ఇలా రాశాడు:

'సరిహద్దులలో సైన్యాన్నంతా కేంద్రీకరిస్తే సోవియట్ యూనియన్ నాశనమయ్యేది అని నేను అనుకుంటున్నాను. అలా జరగక పోవడం మంచిదే

అయింది. మన ప్రధాన బలగాలు దేశ సరిహద్దులో నాశనమైతే, హిట్లర్ సైన్యాలు మరింత విజయవంతంగా యుద్ధాన్ని కొనసాగించే అవకాశం ఉండేది. 1941లో మాస్కో, లెనిన్ గ్రాడ్ లను ఆక్రమించేవి.' – జి. ఝుకోవ్, డిసెంబరు 12, 1965.

- Shaptalov, B. Ispytania voiny (The Trials of War) Moscow: AST, 2002. Russian edition at http://militera.lib.ru/research/shaptalov/02.html. The same passage, with a longer quotation from Vasilevskii's unpublished MS, is found in Gor 'kov, IU.A. Kremlin. Stavka. General Staff. Tver' 1995, Chapter 4, p. 68. Russian edition at http://militera.lib.ru/research/gorkov2/04.html.

జనరల్ డిమిట్రి పావ్లోవ్ ద్రోహం గురించి సాక్ష్యం

హిట్లర్ దురాక్రమణను ఎదుర్కోవడానికి బెలోరష్యన్ యుద్ధ రంగాన్ని సంసిద్ధం చెయ్యడంలో విఫలమైనందుకు 1941 జులైలో జనరల్ డిమిట్రి పావ్లోవ్ ను కాల్చివేశారు. కృశ్చేవ్ అతని పేరు స్పష్టంగా పేర్కొనలేదు.

పావ్లోవ్ నేరస్తుడనీ, సైనిక కుట్రలో ఒక సభ్యుడనీ,మాజీ సోవియట్ పురాతన పత్రాల సంగ్రహాలయం నుండి ఇప్పుడు చాలా సాక్ష్యాధారాలు లభ్యమవుతున్నాయి. ఇక్కడ ఆ సమాచారాన్ని ఇవ్వడం లేదు. ఈ పుస్తక రష్యన్ ప్రచురణలో ఈ సాక్ష్యాధారాలలో కొంత భాగాన్ని, సాక్ష్యానికి రిఫరెన్సులను ఇవ్వడం జరిగింది (పే. 368).

31. వొరోన్ త్సేవ్ లేఖ

కృశ్చేవ్:

'మన స్వంత సైనిక, దౌత్య మార్గాల ద్వారా కూడా సోవియట్ యూనియన్ మీద జర్మన్ సైనిక బలగాలు దాడి చేసే ప్రమాదం గురించి సమాచారం వస్తోందన్న విషయాన్ని మనం నొక్కి చెప్పాలి. కాని నాయకత్వం అటువంటి సమాచారాన్ని అంగీకరించే స్థితిలో లేనందువలన, అటువంటి సమాచారాన్ని భయంతోనూ, సందేహంతోనూ పంపించడం జరిగేది.

ఉదాహరణకు, 1941 మే 6న బెర్లిన్ లోని సోవియట్ మిలిటరీ అధికారి (attache) కెప్టెన్ వొరోన్ త్సేవ్ పంపిన సమాచారం ఈ విధంగా ఉంది:

'సోవియట్ పౌరుడు బోజర్.....హిట్లర్ హెడ్ క్వార్టర్స్ లో పని చేస్తున్న ఒక జర్మన్ ఆఫీసర్ చెప్పినదాని ప్రకారం, జర్మనీ మే 14న ఫిన్లాండు, బాల్టిక్ దేశాలు, లాత్వియాల నుండి సోవియట్ యూనియన్ పై దాడి చెయ్యడానికి సన్నాహాలు చేస్తోంది అన్న సమాచారాన్ని ఉప నావికా అధికారి (ఎటాచి)కి పంపించాడు. అదే సమయంలో మాస్కో, లెనిన్ గ్రాడ్ ల మీద కూడా తీవ్రమైన దాడులు జరుగుతాయి. సరిహద్దు పట్టణాలలో పేరాట్రూపర్లు దిగుతారు....'

Voenno-Istoricheskii Zhurnal No.2, 1992, లో 39–40 పేజీలలో కెప్టెన్ వొరోన్ త్సేవ్ ప్రకటన పూర్తి పాఠం ఉంది. 1941 మే 6 న ఎడ్మైరల్ కుజ్నెట్సేవ్ స్టాలిన్ కు రాసిన లేఖలో ఈ ప్రకటన ఉంది. ఈ లేఖ నుండి కృశ్చేవ్ వెల్లడించకుండా వదిలేసిన కీలకమైన భాగం **బోల్డ్ లోక్రింది గీతలతో చూడవచ్చు:**

టాప్ సీక్రెట్
మే 6 1941
నం. 48582సిసి
సి.సి. ఎ.సి.పి (బి)

కామ్రేడ్ స్టాలిన్ జె. వి.

బెర్లిన్ లోని నావికా ఎటాచి కెప్టెన్ 1 డిగ్రీ వొరోన్ త్సేవ్ ఈ సమాచారాన్ని ఇచ్చాడు: సోవియట్ పౌరుడు బోజర్ **(జ్యూయిష్ జాతీయుడు, ఇంతకు ముందు లిథుయేనియా పౌరుడు)** ఉప నావికా ఎటాచికి ఈ విధంగా తెలియజేశాడు. హిట్లర్ హెడ్ క్వార్టర్స్ లోని ఒక జర్మన్ ఆఫీసర్ చెప్పినదాని ప్రకారం జర్మనీ, ఫిన్లాండు, బాల్టిక్ దేశాలు, లాత్వియాల గుండా మే 14న సోవియట్ యూనియన్ మీద దాడి చెయ్యడానికి సన్నాహాలు చేస్తోంది. అదే సమయంలో మాస్కో, లెనిన్ గ్రాడ్ ల మీద కూడా తీవ్రమైన దాడి జరుగుతుంది. సరిహద్దు పట్టణాలలో పేరాట్రూపర్లు దిగుతారు.

ఈ సమాచారానికి ప్రాథమిక ఆధారాన్ని కనుగొనడానికి, మరిన్ని వివరాలు సేకరించడానికి మేము చేసిన ప్రయత్నాలు, బోజర్ ఈ పని చెయ్యడానికి నిరాకరించడం వలన, ఇంతవరకూ ఫలించలేదు. అతనితో మా పని కొనసాగిస్తున్నాం. సమాచారం నిజమా కాదా అని నిర్ధారించే పని (verification) కొనసాగుతోంది.

ఈ సమాచారం తప్పుడు సమాచారమనీ, సోవియట్ యూనియన్ ఈ

సమాచారానికి ఎలా స్పందిస్తుంది అన్న విషయాన్ని తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఈ మార్గం ద్వారా మన ప్రభుత్వానికి పంపించడం జరిగిందని నేను నమ్ముతున్నాను.

ఎడ్మైరల్ కుజ్నెట్సోవ్.

32. జర్మన్ సైనికుడు

కృశ్చేవ్:

'ఇప్పుడు నేను చెప్పబోయే విషయం కూడా అందరికీ తెలుసున్నదే: సోవియట్ యూనియన్ మీద జర్మన్ సైన్యం దాడి చెయ్యబోతోందనగా, ఒక జర్మన్ సైనికుడు సరిహద్దు దాటి వచ్చి, సోవియట్ యూనియన్ మీద జూన్ 22 రాత్రి 3.00 గంటలకు దాడి ప్రారంభించమని జర్మన్ సైన్యాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాడు. వెంటనే ఈ సంగతి స్టాలిన్ కు తెలియజేశారు, కాని ఈ హెచ్చరిక కూడా నిర్లక్ష్యం చెయ్యబడింది'.

ఆ సైనికుడు ఆల్ఫ్రెడ్ లిస్కో:

'1941 జూన్ 22న ఒక జర్మన్ సైనికుడు మన వైపుకు వచ్చి జర్మన్ సైనిక దాడి జరగబోతోందని చెప్పిన విషయం చాలామందికి తెలుసు. జర్మనీ–సోవియట్ యూనియన్ ల మధ్య యుద్ధాన్ని ప్రేరేపించడానికి కుట్ర పన్నుతున్న వ్యక్తిగా (provocateur) పరిగణించి ఈ సైనికుడిని వెంటనే కాల్చి వేయడం జరిగింది అనే కట్టుకథ పెరిస్త్రోయికా కాలం నుంచి ప్రచారంలోకి వచ్చింది. ఉదాహరణకు 1990లో న్యూ యార్క్ లో ప్రచురింపబడిన స్టాలిన్ జీవిత చరిత్రలో ఈ సంఘటన గురించి ఇలా చెప్పబడింది:

ఏ సమయంలో జర్మనీ దాడి చెయ్యబోతోంది అని ఖచ్చితంగా టైము తెలియజెయ్యడానికి కమ్యూనిస్టు అయిన ఒక జర్మన్ సైనికుడు సాహసంగా సరిహద్దు దాటాడు. ఈ తప్పుడు సమాచారాన్ని అందించినందుకు అతన్ని వెంటనే కాల్చి వెయ్యాలని స్టాలిన్ ఆదేశాలిచ్చాడు.

ఇది పూర్తిగా అసత్యం. It is a reference to Lewis Jonathan, Whitehead Phillip. Stalin. A time for Judgement. New York, 1990. P. 121, cited from Zhores and Roi Medvedev, Neizvestniy Stalin, Russian ed. Moscow 2002, pp. 309-10. The English edition of this book, The Unknown Stalin (Woodstock and

New York: The Overlook Press, 2004), fully refutes Khruschev's tale on pp. 240-1.

కృశ్చేవ్ కథ కూడా కట్టు కథే.

కళ్ళు తెరిపించే ఇగార్ పైఖలోవ్ అధ్యయనం Velikaia Obolganniai Voina (The Great Calumniated War) Moscow 2005, నుండి ఈ విషయం గురించి వివరంగా ఉటంకించడం తప్ప మరేమీ చెయ్యవలసిన అవసరం లేదు. అధ్యాయం 9. 'జర్మన్ సైన్యాన్ని వదలి పెట్టి వచ్చిన సైనికుడి కథ'.

> '1941 జూన్ 22న ఒక జర్మన్ సైనికుడు మన వైపుకు వచ్చి జర్మన్ సైన్యం దాడి చెయ్యబోతోందన్న విషయాన్ని చెప్పిన సంగతి చాలా మందికి తెలుసు. జర్మనీ–సోవియట్ యూనియన్ ల మధ్య యుద్ధాన్ని ప్రేరేపించడానికి కుట్ర పన్నుతున్న వ్యక్తిగా (provocateur) పరిగణించి ఈ సైనికుడిని వెంటనే కాల్చి వేయడం జరిగింది అనే కట్టుకథ పెరిస్త్రోయికా కాలం నుంచి ప్రచారంలోకి వచ్చింది. ఉదాహరణకు 1990లో న్యూ యార్క్ లో ప్రచురింపబడిన స్టాలిన్ జీవిత చరిత్రలో ఈ సంఘటన గురించి ఇలా రాశారు:
>
> > ఏ సమయంలో జర్మనీ దాడి చెయ్యబోతోంది అని ఖచ్చితంగా టైము తెలియజెయ్యడానికి కమ్యూనిస్టు అయిన ఒక జర్మన్ సైనికుడు సాహసంగా సరిహద్దు దాటాడు. ఈ తప్పుడు సమాచారాన్ని అందించినందుకు అతన్ని వెంటనే కాల్చి వెయ్యాలని స్టాలిన్ ఆదేశాలిచ్చాడు.
>
> కాని ఇది నిజమేనా? ఈ వ్యక్తికి ఏం జరిగిందో మనం తెలుసుకుందాం. 90వ సరిహద్దు యూనిట్ కు చెందిన సోకాలస్కు కమాండు యూనిట్ 1941 జూన్ 21న 2100 గంటలకు జర్మన్ సైనికుడు ఆల్ఫ్రెడ్ లిస్కో ను పట్టుకుంది. జూన్ 22 రాత్రి 0310 గంటలకు లొవోవ్ ఒబ్లాస్ట్ యు.యన్.కె.వి.డి, టెలిఫోను ద్వారా యుక్రెయిన్ యస్.యస్.ఆర్. కు చెందిన యన్.కె.జి.బి.కి ఒక సందేశం పంపింది. ఆ సందేశంలో ఇలా ఉంది:
>
> > 'సోకాల్ ప్రాంతంలో సరిహద్దు దాటి వచ్చిన జర్మన్ కార్పొరల్ ఈ విధంగా తెలియజేశాడు: అతని పేరు లిస్కో ఆల్ఫ్రెడ్ జర్మనోవిచ్. వయసు 30 సంవత్సరాలు, బవేరియాలోని కొహెల్ బెర్గ్ నగరంలో ఫర్నిచర్ ఫాక్టరీలో వడ్రంగి పని చేసే కార్మికుడు. అక్కడ అతని భార్య, బిడ్డ, తల్లిదండ్రులు ఉన్నారు.
> >
> > ఈ కార్పొరల్ 15వ డివిజన్ యొక్క 221 సేపర్ రెజిమెంటులో ఉన్నాడు. ఈ రెజిమెంటు సొకాల్ కు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న

సెలెంజ్ గ్రామంలో ఉంది. 1939లో అతన్ని రిజర్వు నుంచి సైన్యంలోకి తీసుకోవడం జరిగింది.

తను ఒక కమ్యూనిస్టుననీ, యుద్ధ రంగ ఎర్ర సైనికుల యూనియన్ (Union of Red Front-line soldiers) సభ్యుడిననీ అతను చెబుతున్నాడు. జర్మనీలో కార్మికుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని అతను చెప్పాడు. సాయంకాలమవుతోందనగా అతని కంపెనీ కమాండర్ లెఫ్టెనెంట్ షుల్జ్ ఆ రాత్రి, ఫిరంగి కాల్పుల తర్వాత తమ యూనిట్, బోట్లు, తెప్పలు, పాంటూన్ ల సహాయంతో బగ్ నది దాటుతుందని చెప్పాడు.

సోవియట్ ప్రభుత్వానికి మద్దతునిచ్చే ఒక వ్యక్తిగా, ఈ విషయం తెలిసిన తర్వాత జర్మన్ సైన్యం నుండి పారిపోయి మనకు తెలియజెయ్యాలని నిర్ణయించుకున్నాడు.'

90వ సరిహద్దు యూనిట్ కమాండర్ మేజర్ యం. సి. బిచ్కోవస్కీ నివేదికలో **ఈ సంఘటన గురించి మరిన్ని వివరాలను ఇవ్వడం జరిగింది:**

'జూన్ 22న 2100 గంటలకు సొకాలస్కి కమాండ్ ప్రాంతంలో జర్మన్ సైన్యాన్నుంచి పారిపోయి వచ్చిన లిస్కో ఆల్ఫ్రెడ్ ను పట్టుకోవడం జరిగింది. కమాండు స్టేషన్ లో అనువాదం చెయ్యడానికి ఎవరూ లేనందువలన, ఆ సైనికుడిని ఒక ట్రక్కులో వ్లాడిమిర్ పట్టణంలో ఉన్న యూనిట్ స్టాఫ్ దగ్గరకు తీసుకువెళ్ళమని ఆ ప్రాంత కమాండర్ కెప్టెన్ బెర్వాద్ స్కీను ఆదేశించాను.

1941 జూన్ 22న 0030 గంటలకు ఆ సైనికుడిని వ్లాడిమిర్ పట్టణానికి తీసుకు వెళ్ళారు. రాత్రి సుమారు 1.00 గంటకు ఒక అనువాదకుని ద్వారా లిస్కో, జూన్ 22 తెల్లవారకట్ల జర్మన్ సైన్యం సరిహద్దు దాటుతుందని తెలియజేశాడు. నేను వెంటనే ఈ విషయాన్ని సంబంధిత ఆర్మీ స్టాఫ్ డ్యూటీ అఫీసర్ బ్రిగేడ్ కమిస్సార్ మాస్లోవస్కీ కి తెలియజేశాను. అదే సమయంలో స్వయంగా టెలిఫోను ద్వారా 5వ సైన్య కమాండర్ మేజర్ జనరల్ పోటాప్ పోప్ కు చెప్పాను. అతను నా నివేదిక అనుమానాస్పదమైనదని భావించి పట్టించుకోలేదు. నేను స్వయంగా లిస్కో చెప్పినదంతా నిజమేనని దృఢంగా నమ్మలేదు. అయినా, దేశ సరిహద్దులలో ఉన్న గార్డు దళాలకు అదనపు బలగాలు పంపించమని ఆ ప్రాంత కమాండర్లను ఆదేశించాను. బగ్ నది దగ్గర సరిహద్దుల అవతల ఏం జరుగుతున్నదీ గమనించడానికి ప్రత్యేకంగా పోస్టులను (listening

posts) ఏర్పాటు చెయ్యమన్నాను. జర్మన్లు నదిని దాటడానికి ప్రయత్నిస్తే కాల్పులు జరిపి నాశనం చెయ్యమన్నాను. అదే సమయంలో ఏదైనా అనుమానాస్పదంగా కనుపిస్తే (అవతలి ఒడ్డున ఏ రకమైన కదలిక అయినా) తక్షణం నాకు వ్యక్తిగతంగా తెలియజెయ్యమని ఆదేశించాను. నేను ఆ సమయమంతా స్టాఫ్ హెడ్ క్వార్టర్స్ లోనే ఉన్నాను.

జూన్ 22 రాత్రి 0100 గంటకు జోన్ల కమాండర్లు నదికి అవతల అనుమానాస్పదమైనదేదీ కనుపించడం లేదనీ, అంతా ప్రశాంతంగా ఉందనీ తెలియజేశారు. మా యూనిట్ లోని అనువాదకులు అంత నైపుణ్యం కలవారు కాని కారణంగా, నేను పట్టణాన్నుంచి జర్మన్ భాష బాగా తెలిసిన ఒక ఉపాధ్యాయుడిని పిలిపించాను. లిస్కో మళ్ళీ అదే– అంటే జర్మన్లు 1941 జూన్ 22 తెల్లవారకట్ల సోవియట్ యూనియన్ మీద దాడి చెయ్యడానికి సన్నాహాలు చేశారని – చెప్పాడు. తను కమ్యూనిస్టుననీ, మనలను హెచ్చరించడానికి తనంతట తానే మన వైపుకు వచ్చాననీ చెప్పాడు. సైనికుడిని ప్రశ్నించడం ఇంకా పూర్తి కాకముందే యుస్తిలుగ్ దిశ (మొదటి కమాండ్ సెంటర్) నుండి భారీ ఫిరంగి కాల్పుల శబ్దం విన్నాను. మన ప్రదేశం మీద జర్మన్లు దాడి ప్రారంభించారని అర్థం చేసుకున్నాను. ఇదే విషయాన్ని ఆ సైనికుడు కూడా ధృవపరిచాడు. నేను వెంటనే ఫోనులో కమాండర్ తో మాట్లాడడానికి ప్రయత్నించాను కాని లైను తెగిపోయింది.

సోవియట్ ప్రాపగాండా లిస్కో ను ఉపయోగించుకోవడం చాలా సహజమైనదే. ఆగస్టు 1944 నుండి ఎర్ర సైన్య ప్రధాన రాజకీయ డైరెక్టరేట్ యొక్క ప్రత్యేక ప్రాపగాండ విభాగ అధిపతిగా ఉన్న మేజర్ జనరల్ బుర్త్ సేవ్, తన జ్ఞాపకాలలో ఈ సంఘటన గురించి ఇలా రాశాడు:

‘జూన్ 27 నాటికే జర్మన్ ఏంటీ ఫాసిస్టు ఆల్ర్పెడ్ లియొస్కో యొక్క మొట్టమొదటి కరపత్రం ప్రత్యక్షమైంది. రెండు ఒడ్డులనుండి కాల్పుల ప్రమాదాన్ని ఎదుర్కొని, సోవియట్ యూనియన్ మీద జరగబోతున్న దాడి గురించి సరిహద్దు గార్డులను హెచ్చరించడానికి అతను బగ్ నదిని ఈదుకుంటూ దాటాడు. అతను పని చేస్తున్న 75వ డివిజన్, 222 రెజిమెంటులో దాడి గురించి ఆదేశాన్ని చదివి వినిపించగానే లియొస్కో ఈ పని చేశాడు. జర్మన్ సైన్యాన్ని వదలి పెట్టి వచ్చిన మొట్టమొదటి సైనికుడితో సంభాషించే అవకాశాన్ని మేం వదలుకోలేదు. వెంటనే

లిష్కోవ్‌ను మాస్కో తీసుకు వచ్చాం. 'కార్మిక వర్గం నుంచి వచ్చిన వాడిలా' కనుపిస్తున్న ఈ పొడుగాటి జర్మన్, సానుభూతిపరుడిగా, నమ్మదగిన వాడుగా కనుపించాడు.

'నేను కోహెల్ బర్గ్ నగరంలోని ఒక కార్మిక వర్గ కుటుంబం నుంచి వచ్చాను. నా తల్లిదండ్రులూ, నేనూ హిట్లరునూ, అతని ప్రభుత్వాన్నీ అసహ్యించుకుంటాం. మాకు సోవియట్ యూనియన్ ఒక మిత్రదేశం. సోవియట్ ప్రజలతో మేము యుద్ధం చెయ్యాలనుకోవడం లేదు. జర్మనీలో అటువంటి కార్మిక వర్గ కుటుంబాలు అనేకం ఉన్నాయి.' అని చెప్పాడు అతను.

ప్రావ్దా లో అతని కథ ప్రచురింపబడింది. అతని చిత్రంతో ముద్రించబడిన ఈ మొదటి కరపత్రానికి ఆ కథ ఆధారమైంది. ఈ కరపత్రం, జర్మన్ సైన్యంలో యుద్ధాన్ని, హిట్లరిజాన్ని వ్యతిరేకించే సోవియట్ యూనియన్ మిత్రులున్నారని జర్మన్ సైనికులకు తెలియజెయ్యడానికి ఉపయోగపడింది.'

యుద్ధంలో పాల్గొన్న చాలామందికి లిస్కో పేరున్న ప్రచార కరపత్రాలు గుర్తున్నాయి. ఉదాహరణకు, లెనిన్ గ్రాడ్ కు చెందిన రచయిత డిమిట్రీ చెగ్లోవ్ ఇలా రాశాడు:

'జూన్ 28.....గోడల మీద అతికించబడిన వార్తా పత్రికలలో ప్రజలు ఈ వార్త చదవసాగారు...'జర్మన్ సైనికుడు ఆల్ఫ్రెడ్ లిస్కో, సోవియట్ ప్రజలకు వ్యతిరేకంగా పోరాడడానికి ఇష్టపడక మన వైపుకు వచ్చాడు.

ఆల్ఫ్రెడ్ లిస్కో హిట్లర్ ప్రభుత్వాన్ని కూలద్రోయమని జర్మన్ సైనికులకు విజ్ఞప్తి చేశాడు.

రెండో పేజీలో లిస్కో ప్రకటన, చిత్రం ఉన్నాయి: 'జర్మన్ సైనికులలో ఒక నిరాశావాతావరణం నెలకొంది'

దురదృష్టవశాత్తూ నేను ఆల్ఫ్రెడ్ లిష్కోవ్‌కు తర్వాత ఏం జరిగిందీ అన్నది తెలుసుకోలేకపోయాను. య.ఐ. బుర్ త్సేవ్ ఇలా రాశాడు:

'తర్వాత ఎ. లియొస్కో మరణించాడు. ఊపిరున్నంతవరకూ అతని ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం అనే భావనకు అంకితమయ్యే ఉన్నాడు.'

లిస్కో కు తర్వాత ఏం జరిగినా, యుద్ధం మొదటి రోజుల్లో మాత్రం అది జరగలేదు.

Pykhalov's whole chapter may be consulted (in Russian) at http://militera.lib.ru/research/pyhalov_i/09.html.

కృశ్చేవ్ తన జ్ఞాపకాలలో సోవియట్ వైపుకు వచ్చిన జర్మన్ సైనికుడి కథ మళ్ళీ చెప్పాడు కాని ఆ సైనికుడి హెచ్చరిక నిర్లక్ష్యం చెయ్యబడిందన్న ఆరోపణ చెయ్యలేదు. తన గురించి మాత్రమే చెప్పుకునే కృశ్చేవ్ జ్ఞాపకాలలో ప్రతీ విషయం లాగే, ఇక్కడ కూడా అతను చెప్పిన కథ వాస్తవం కాదు. అతని జ్ఞాపక శక్తి క్షీణించి ఉండవచ్చు, లేదా ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పి ఉండవచ్చు. ఏది ఏమైనా, ఈ సంఘటన జరిగినప్పుడు కృశ్చేవ్ లేడు, ఆ సంఘటనతో అతనికి ప్రత్యక్ష పరిచయం లేదు.

> 'యుద్ధం రంగంనుండి ఒక సైనికుడు మన వైపుకు పారిపోయి వచ్చాడు. అతన్ని ప్రశ్నించడం జరిగింది. అతను తన కథనం గురించి ఇచ్చిన వివరాలన్నీ తార్కికంగా, నమ్మదగినవిగా ఉన్నాయి. జర్మన్ దాడి మర్నాడు తెల్లవారకట్ల 3.00 గంటలకు ప్రారంభమవుతుందని అతను చెప్పాడు. మొదటగా, రేపే ఎందుకు ప్రారంభమవుతుంది? సైనికులకు మూడు రోజులకు సరిపడా పొడి రేషన్లు (dry rations) ఇవ్వబడ్డాయని తెలియజేశాడు. మూడు గంటలకే ఎందుకు? ఎందుకంటే అటువంటి పరిస్థితులలో జర్మన్లు ఎప్పుడూ ఉదయం గంటలే ఎంచుకుంటారు. మూడు గంటల సమయం గురించి సైనికులకు చెప్పడం జరిగిందని అతను చెప్పాడా, లేదా 'సైనికుల రేడియో' ద్వారా అతను విన్నానని చెప్పాడా, అన్నది నాకు గుర్తు లేదు. (సైనికుల రేడియో) దాడి జరిగే సమయాన్ని చాలా ఖచ్చితంగా తెలుసుకునేది. మనం చెయ్యాల్సినదేమిటి?

-Khruschev'o memoirs: Vremia, Liudi, Vlast'. Vol. 1, Part 2, p. 299.
The article featuring Liskow, with a photograph of him, from Pravda, June 27, 1941, p. 2 may be consulted here:http://chss.montclair.edu/english/furr/research/liskowpravda062741.pdf

33. కమాండర్ల హత్య

కృశ్చేవ్:

> 'స్టాలిన్ అనుమాన స్వభావం, తప్పుడు ఆరోపణల కారణంగా 1937–1941

కాలంలో అనేకమంది సైనిక కమాండర్లు, రాజకీయ కార్యకర్తలు బలైపోయారు. ఫలితంగా యుద్ధ ప్రారంభంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ కాలంలో మిలిటరీ కేడర్ లలో కొన్ని విభాగాలలో అణచివేత జరిగింది. కంపెనీ, బెటాలియన్ కమాండర్ స్థాయి మొదలుకుని ఉన్నత సైనిక కేంద్రాల వరకూ ఈ అణచివేత విస్తరించింది. ఈ కాలంలో స్పెయిన్ లోనూ, దూర ప్రాచ్యంలోనూ యుద్ధానుభవం గడించిన నాయకులను పూర్తిగా నిర్మూలించడం జరిగింది.'

ఇక్కడ కృశ్చేవ్ సైనిక కుట్ర గురించీ, 'తుఖాచ్ వస్కీ ఉదంతం' గురించీ మాట్లాడుతున్నాడన్న విషయంలో సందేహమేమీ లేదు. ఈ సంఘటనలను అతను స్పష్టంగా పేర్కోలేదు. వారు నేరస్తులా, అమాయకులా అన్న ప్రశ్నను పూర్తిగా దాటవేశాడు. తుఖాచ్ వస్కీ, అతనితోపాటు విచారించబడి మరణశిక్ష విధించబడిన ఇతర ఉన్నత సైనికోద్యోగులూ, నిజంగా జర్మన్లతోనూ, జపనీస్ తోనూ, ప్రతిపక్షంలో ఉన్న మితవాద శక్తులతోనూ చేతులు కలిపి, సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర చేశారన్న విషయం గురించి సాక్ష్యాధారాలు చాలా ఉన్నాయి.

కృశ్చేవ్ వారందరికీ పునరావాసం కల్పించాడు. స్టాలిన్ మీదా, అతని మద్దతుదారుల మీదా బురద చల్లడానికి కృశ్చేవ్ సహచరులు 1957లోనూ, 1961లోనూ కత్తిరింపులు చేసిన కె. ఐ. యకీర్ లేఖను ఉపయోగించారు. యకీర్ లేఖ వాస్తవ పాఠం యకీర్ నేరస్తుడని స్పష్టం చేస్తుంది.

దీనర్థం జెయిలు పాలయి, చిత్రహింసలకు గురయి, కాల్చివేయబడిన సైనిక కమాండర్లందరూ నేరస్తులని కాదు. యఝోవ్, అతని ముఠా, లక్షలమంది అమాయకుల మీద తప్పుడు కేసులు బనాయించినట్లుగానే, ఎంతోమంది సైనికాధికారుల మీద కూడా తప్పుడు కేసులు బనాయించారు.

మార్షల్ కోనేవ్ 1965లో రచయిత కాన్ స్టాంటిన్ సైమనోవ్ తో మాట్లాడుతూ ఇలా చెప్పాడు:

'ఈ పది పన్నెండు, లేదా ఆరేడు మందికి 1937–38లలో మరణశిక్ష పడకుంటే, యుద్ధ ప్రారంభంలో సైన్యానికి వారు నాయకత్వం వహిస్తే, యుద్ధం మరోలా జరిగేది అని చెప్పడం ఒక అతిశయోక్తి.'

-Konstantin Simonov, Glazami cheloveka moego pokoleniia (Through the Eyes of a Man of My Generation), Moscow: Novosti, 1988, 393.

'అప్పుడు మరణ శిక్షకు గురయిన వ్యక్తులలో ఎవరు జర్మన్లతో ఎలా పోరాడేవారు, ఈ వ్యక్తులు జీవించి ఉంటే జర్మన్లను ఓడించడానికి ఎంత

కాలం పట్టేది – దురదృష్టవశాత్తూ ఇల్లాంటి ప్రశ్నలన్నీ ఊహాగానాలే. అదే సమయంలో మనం నిరాకరించలేని వాస్తవం ఒకటి ఉంది. జీవించి ఉన్న వారు యుద్ధంలో రాటు దేలి సైన్యాలను నడిపించారు. క్రమంగా ఉన్నత స్థానాలలోకి వచ్చిన వీరు మాత్రమే విజయానికి కారకులు.'

- Ibid. c. 401

కీవ్ (యుక్రెయిన్) మిలిటరీ జిల్లాలో చాలామంది కమాండర్లను 'నిర్మూలించడానికి' కృశ్చేవ్ స్వయంగా, ప్రత్యక్షంగా బాధ్యుడు. వొల్కొగొనోవ్ 1938 మార్చిలో క్ర శ్చేవ్ జారీ చేసిన ఒక ఆదేశం నుండి ఉటంకింపు ఇచ్చాడు. రష్యన్ ప్రచురణనుండి దీర్ఘమైన అనువాదం ఈ క్రింద ఇవ్వబడింది. ఇంగ్లీషు ప్రచురణలో చాలా చిన్న అనువాదం ఇవ్వబడింది. Dimitrii A. Volkogonov, Stalin: Triumph and Tragedy. (NY: Grove Weidenfeld, 1991), p. 329.

'జిల్లాలోని కమాండ్, ఆపరేషనల్ కమాండ్, రాజకీయ సిబ్బంది కేడర్ల పరిస్థితికి సంబంధించి కీవ్ సైనిక జిల్లా మిలిటరీ సోవియట్ జారీ చేసిన డిక్రీ.

1. ఎర్ర సైన్యం నుండి శత్రు శక్తులను నిర్మూలించడానికి, ఏ సందేహానికి తావులేకుండా లెనిన్ – స్టాలిన్ ల పార్టీ పనికి ధృఢంగా అంకితమైన కమాండర్లకు, రాజకీయ కార్యకర్తలకు, ఆపరేషనల్ కమాండర్లకు ఉన్నత హోదా ఇవ్వడానికి చేసిన మహత్తరమైన క్ర షి ఫలితంగా, కేడర్....మన పార్టీ వెనుకా, ప్రజా నాయకుడు కామ్రేడ్ స్టాలిన్ వెనుకా సంఘటితమయ్యారు. ఎర్ర సైన్య యూనిట్ల సైనిక శక్తిని పెంచే పనిలో రాజకీయ ధ ృఢత్వం, విజయాలను గేరంటీ చేస్తున్నారు.....

2. ప్రజా శత్రువులు (vragi naroda - స్టాలిన్ 'ఆవిష్కరించాడని' ఆరోపించి స్టాలిన్ మీద దాడి చెయ్యడానికి ఉపయోగించిన ఈ పదాన్ని కృశ్చేవ్ ఇక్కడ ఉపయోగిస్తున్నాడు. స్టాలిన్ ఈ పదాన్ని ఎన్నడూ ప్రయోగించలేదు – గ్రోవర్ ఫర్) – కేడర్ల నియామకంలో ఎంతో నష్టాన్ని కలిగించగలిగారు. ప్రమోషను పొందిన ప్రతీ కమాండర్ నూ, ఆపరేషనల్ కమాండర్ నూ, రాజకీయ కార్యకర్తనూ మిలిటరీ కౌన్సిల్ లోతుగా పరిశీలించి శత్రు శక్తుల అవశేషాలను పూర్తిగా నిర్మూలించడం తన ప్రధాన కర్తవ్యంగా నిర్ణయించింది. అంకితభావంతో ఉండి అభివ ృద్ధి చెందుతున్న కేడర్ కు ధైర్యంగా ఉన్నత పదవులిస్తూ....

కీవ్ మిలిటరీ జిల్లా బలగాల కమాండర్, రెండవ రేంకు ఆర్మీ కమాండర్ టిమోషెంకో, మిలిటరీ కౌన్సిల్ కోర్ కమాండర్ స్మిర్నోవ్‌బీ మిలిటరీ కౌన్సిల్ సభ్యుడు, యుక్రెయిన్ కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సెక్రటరీ, కృశ్చేవ్.'

తర్వాత టిమోషెంకో, స్మిర్నోవ్, కృశ్చేవ్ లు 1938 మార్చి 28వ తేదీ నివేదికలో – 'ట్రాట్స్కీయైట్, బుఖారినైట్, బూర్జువా జాతీయవాద శక్తులను నిర్దాక్షిణ్యంగా, సమూలంగా నిర్మూలించే కార్యక్రమంలో, జిల్లా నాయకత్వ సిబ్బందిలో ఈ మార్పులు చెయ్యబడ్డాయి' అని వెల్లడించారు:

రేంక్ ఆధారంగా:

తొలగించబడిన కోర్ కమాండర్లు	9	9
డివిజనల్ కమాండర్లు	25	24
బ్రిగేడ్ కమాండర్లు	9	5
బెటాలియన్ కమాండర్లు	137	87
ఫోర్టిఫైడ్ ప్రాంతాల కమాండర్ల	4	4
కోర్ సిబ్బంది హెడ్లు	9	బి
డివిజనల్ స్టాఫ్ హెడ్లు	25	18
ఫోర్టిఫైడ్ ప్రాంతాల సిబ్బంది హెడ్లు	4	3
బెటాలియన్ సిబ్బంది హెడ్లు	135	78
జిల్లా సిబ్బంది విభాగాల హెడ్లు	24	19

- Volkogonov, Stalin. Vol. 1, Ch. 7, at note 608.

34. యుద్ధం ప్రారంభమైన తర్వాత స్టాలిన్ 'నిరుత్సాహం, పిరికితనం'

కృశ్చేవ్:

'యుద్ధ రంగంలో మొట్టమొదటి అపజయం, తీవ్ర వినాశనం తర్వాత స్టాలిన్ అంతా అయిపోయింది అని భావించాడన్న విషయాన్ని మరచిపోవడం తప్పు.

ఆ రోజుల్లో ఒక ప్రసంగంలో స్టాలిన్ ఇలా అన్నాడు:

'లెనిన్ సృష్టించినదంతా మనం శాశ్వతంగా కోల్పోయాం'

1941 జూన్ 21–28 మధ్య కాలపు లాగ్ పుస్తకాలు Istoricheskii Arkhiv No. 2, 1996, లో 51–54 పేజీలలో ప్రచురింపబడ్డాయి. వీటిని ఇక్కడ చూడవచ్చు: http://www.hrono.ru/libris/stalin/16-13.html

మార్షల్ ఝుకోవ్:

'యుద్ధం మొదటి రోజుల్లో స్టాలిన్ విషాదంలో మునిగిపోయాడనీ, రేడియో ప్రసంగం కూడా చెయ్యలేక మాలటోవ్ ను ప్రసంగించమన్నాడనీ చెప్పడం జరుగుతోంది. ఇది వాస్తవానికి విరుద్ధంగా ఉంది. మొదటి ఘడియల్లో స్టాలిన్ (యుద్ధం మీద పడినందుకు) బాధపడ్డాడన్న మాట నిజమే. అతను ఎక్కువగా ఆందోళన పడడం పనికి అడ్డుపడడం నిజమే అయినా అతను వెంటనే మామూలు పరిస్థితికి వచ్చి ఇనుమడించిన శక్తితో పని చెయ్యడం ప్రారంభించాడు.'

- G. K. Zhukov, Vospominaniia I razmysheleniia (Reminiscences and Thoughts) Vol. 1, Ch. 9. Moscow, 2002, cited from the Russian at http://militera.lib.ru/memo/russian/zhukov1/10.html

చాలా ఉపయోగకరమైన తన పుస్తకం Velikaia Obolgannaia Voina Igor' లో, వి. పైఖలోవ్ 10వ అధ్యాయాన్ని పూర్తిగా ఈ ప్రశ్నను చర్చించడానికే కేటాయించాడు. It is on line in Russian at http://militera.lib.ru/research/pyhalov_i/10.html

రాయ్ మెద్వెదేవ్:

'ఆదివారం స్టాలిన్ తన క్రెమ్లిన్ కార్యాలయానికి పోలేదు. కాని ఆ రోజు స్టాలిన్ పారిపోయి తన దాచాలో (కుటీరంలో) తలుపులు వేసుకు కూర్చున్నాడని అతని జీవిత చరిత్ర రాసిన రాడ్జిన్స్కీ, వొల్కొగొనోవ్ లు చెప్పినది వాస్తవంగా జరిగిన దానికి అనుగుణంగా లేదు. ఈ ఇద్దరు రచయితలూ క్రెమ్లిన్ కార్యాలయ విజిటర్స్ పుస్తకంలో జూన్ 29, 30వ తేదీలలో ఏ ఎంట్రీలు లేవు అన్న దాని మీద ఆధారపడి ఈ నిర్ణయానికి వచ్చారు. కాని మార్షల్ ఝుకోవ్ చెప్పిన దాని ప్రకారం '29న రక్షణ కమిస్సారియేట్ లో ఉన్న స్టవ్కా (Stavka) కార్యాలయానికి స్టాలిన్ రెండు మార్లు వచ్చాడు. రెండు మార్లూ పశ్చిమ రంగంలోని వ్యూహాత్మక పరిస్థితి గురించి చాలా కటువుగా మాట్లాడాడు.' జూన్ 30వ తేదీన స్టాలిన్ తన దాచాలో పాలిట్ బ్యూరో సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సమావేశంలో స్టేట్ డిఫెన్స్ కమిటీ (GKO) ఏర్పాటు చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.'

- Roi and Zhores Medvedev, The Unknown Stalin (Woodstock & New York: Overlook Press, 2004), pp. 242-43.

స్టాలిన్ కార్యాలయంలో విజటర్స్ రిజిస్టరులో ఎంట్రీలు లేని ఈ రెండు

రోజుల్లోనూ, జూన్ 29–30 1941లలో, ఏం జరిగింది అన్న విషయం గురించి మనం KPSS v. rezoliutsiiakh I resheniiakh s"ezdov, konferentsii I Plenumov TsK (The Communist Party of the Soviet Union in resolutions and decisions of congresses, conferences, and Central Committee Plenums) Vol. 6 (Moscow: Politizdat, 1971), p. 19, చూడవచ్చు:

> 'జూన్ 29, 1941– అంటే దురాక్రమణ ప్రారంభమైన ఒక వారం తర్వాత, యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్, ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బి) కేంద్ర కమిటీలు, యుద్ధం రంగంలోనూ, యుద్ధరంగానికి సమీపంగానూ ఉన్న పార్టీ, సోవియట్ సంస్థలకు ఒక ఆదేశాన్ని జారీ చేశాయి.
>
> శత్రు ఆక్రమిత ప్రాంతాలలో శత్రు సైన్య యూనిట్లతో పోరాడడానికీ, ప్రతీ చోటా పార్టిజాన్ యుద్ధాన్ని రగల్చడానికీ, వంతెనలు, రోడ్లు పేల్చివేయడం, టెలిఫోను, టెలిగ్రాఫ్ సమాచార సౌకర్యాలను నాశనం చెయ్యడం, గిడ్డంగులను తగులబెట్టడం లాంటి చర్యలు చేపట్టడానికీ, పార్టిజాన్ యూనిట్లను ఏర్పాటు చెయ్యాలి. ఆక్రమిత ప్రాంతాలలో శత్రువుకూ, వాడితో చేతులు కలిపేవారికీ ఊపిరాడని పరిస్థితులు సృష్టించాలి. శత్రువునూ, వాడి తాబేదారులనూ అడుగడుక్కూ తరిమి తరిమి నాశనం చెయ్యాలి. వాళ్ళు చేపట్టే ప్రతీ చర్యనూ అడ్డగించాలి.

-Cited by V.V. Kvachkov, Spetsnaz Rossii. Moscow: Voennaia literature, 2004, at http://militera.lib.ru/science/kvachkov_vv/en/documents/87-orders-and-reports/314/order/to/soviet/organizations/frontline-1941.html

1941 జూన్ 30వ తేదీన స్టాలిన్ నాయకత్వంలో స్టేట్ కమిటీ ఫర్ డిఫెన్స్ ను ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

> 'యు.యస్.యస్.ఆర్ సుప్రీం సోవియట్ ప్రిసైడియం, యు.యస్.యస్.ఆర్. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్, ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీలు 1941 జూన్ 30న జారీ చేసిన డిక్రీ:
>
> ఒక అసాధారణ పరిస్థితి ఏర్పడిన కారణంగానూ, మన మాతృభూమి మీద ద్రోహపూరితంగా దాడి చేసిన శత్రువుకు వ్యతిరేకంగా ప్రతిఘటనకు యు.యస్.యస్.ఆర్ ప్రజల బలగాలన్నింటిని వేగంగా సమీకరించడానికీ, యు.యస్.యస్.ఆర్ సుప్రీం సోవియట్ ప్రిసైడియం, యు.యస్.యస్.ఆర్. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్, ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీలు జారీ చేసిన డిక్రీ ఈ క్రింది పేర్కొన్నవి అవసరమని నిర్ణయించింది:

1. ఈ క్రింది సభ్యులతో స్టేట్ కమిటీ ఫర్ డిఫెన్స్ ఏర్పరచాలి:

కా. స్టాలిన్, జె. వి. (అధ్యక్షుడు)

కా. మాలటోవ్ వి.యం. (ఉపాధ్యక్షుడు)

కా. వొరోషిలోవ్ కె.ఇ.

కా. మాలెంకోవ్ జి. యం.

కా. బెరియా యల్. పి.

2. స్టేట్ కమిటి ఫర్ డిఫెన్స్ చేతుల్లో ప్రభుత్వాధికారాన్నంతా కేంద్రీకరించాలి.

3. స్టేట్ కమిటి ఫర్ డిఫెన్స్ తీసుకునే నిర్ణయాలను, చర్యలను బేషరతుగా పౌరులు, పార్టీ, సోవియట్, యువ కమ్యూనిస్టు లీగ్, మిలిటరీ సంస్థలు అమలు జరపాలి.

యు.యస్.యస్.ఆర్ సుప్రీం సోవియట్ ప్రిసైడియం అధ్యక్షుడు – యం.ఐ. కాలినిన్

యు.యస్.యస్.ఆర్. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ అధ్యక్షుడు, ఎ.సి.పి. (బి) కేంద్ర కమిటీ సెక్రెటరీ – జె.వి. స్టాలిన్

మాస్కో, ది క్రెమ్లిన్, జూన్ 30, 1941.

- http://www.hrono.ru/libris/stalin/15-21.html

వొల్కొగొనోవ్:

'లేదు, యుద్ధం ప్రారంభమైన మొట్టమొదటి రోజు స్టాలిన్ పెద్ద షాక్ కు గురవలేదు'

- Stalin, Vol. 2, Ch. 8, cited from the Russian at http://militera.lib.ru/bio/volkogonov_dv/08.html

పావెల్ సుదోప్లటోవ్ తన జ్ఞాపకాలలో రాసిన దాని ప్రకారం:

'వివిధ పుస్తకాలలో, ముఖ్యంగా కృశ్చేవ్ జ్ఞాపకాలలో, యుద్ధం ప్రారంభమైన తొలి దినాలలో స్టాలిన్ భయంతో వణికిపోయినట్లు చదువుతాం. నాకు సంబంధించినంత వరకూ నేను అటువంటిదేమీ గమనించలేదని చెప్పగలను....క్రెమ్లిన్ (అంటే స్టాలిన్ కార్యాలయం – గ్రోవర్ ఫర్) ను సందర్శించిన వ్యక్తులు ప్రచురించిన నోట్స్, స్టాలిన్ ప్రతీ రోజూ వ్యక్తులను స్వయంగా కలిసేవాడనీ, రోజు రోజుకు విషమిస్తున్న పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించేవాడనీ రుజువు చేస్తాయి.'

- Razvedka I Kreml'. Zapiski nezhelatel'nogo svidetelia. Moscow, 1996. Pp. 159-60.

35. స్టాలిన్ ఒక అసమర్థుడైన కమాండర్

కృశ్చేవ్:

'యుద్ధరంగంలో ఏర్పడుతున్న వాస్తవ పరిస్థితి గురించి స్టాలిన్ కు ఏ మాత్రం సరియైన అవగాహన ఉండేది కాదు. ఇది సహజమే. ఎందుకంటే దేశభక్తి యుద్ధం జరిగిన మొత్తం కాలంలో, అతను యుద్ధ రంగంలో ఏ భాగాన్నీ, విముక్తి పొందిన ఏ నగరాన్నీ చూడలేదు. ఒకే ఒక్క సారి, యుద్ధరంగంలో పరిస్థితి స్థిరపడిన తర్వాత మొజాయిస్క్ హైవే లో కొద్ది సేపు ప్రయాణించాడు. ఈ సంఘటన గురించి పూర్తిగా కల్పనలతో కూడిన రచనలూ, అనేక పెయింటింగులూ మనం చూస్తాం. ఆపరేషన్స్ లో స్టాలిన్ కలుగజేసుకునే వాడు. యుద్ధ రంగంలో ఒక నిర్దిష్ట విభాగంలోని వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకొనకుండా ఆదేశాలిచ్చేవాడు. ఈ ఆదేశాలవలన ప్రయోజనం లేకపోగా సైన్యానికి విపరీతమైన నష్టాలు కలిగేవి.'

మార్షల్ ఝుకోవ్:

'మొత్తం యుద్ధాన్ని నిర్దేశించడంలో జె.వి. స్టాలిన్ కు సహజమైన అతని తెలివితేటలు, రాజకీయ నాయకత్వ అనుభవం, జరగబోయేది ఊహించగల శక్తి, విస్తారమైన పరిజ్ఞానం, చాలా ఉపయోగపడ్డాయి. ఒక వ్యూహాత్మక పరిస్థితిలో ప్రధాన లింకును కనిపెట్టడం అతనికి తెలుసు. ఆ లింకును పట్టుకోవడం ద్వారా శత్రువును ప్రతిఘటించే మార్గం కనుగొని, ఆ ఆపరేషనో మరొకటో విజయవంతంగా నిర్వహించేవాడు. నిస్సందేహంగా అతను పేరుకు తగ్గ సుప్రీం కమాండర్....

అంతే కాకుండా, ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడంలోనూ, వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటు చెయ్యడంలోనూ, మిలిటరీ టెక్నాలజీ ఉత్పత్తిని ఏర్పాటు చెయ్యడంలోనూ, మొత్తం యుద్ధ నిర్వహణకు అవసరమైనదంతా సృష్టించడంలోనూ, సుప్రీం కమాండర్ తను ఒక గొప్ప ఆర్గనైజర్ నని రుజువు చేసుకున్నాడని నేను సూటిగా చెబుతున్నాను. ఈ విషయంలో అతని గొప్పతనాన్ని మనం గుర్తించకపోవడం అధర్మం అవుతుంది.'

- Zhukov, Memoirs and Reflections, Ch. 11, cited from the Russian at http://militera.lib.ru/memo/russian/zhukov1/11.html

మార్షల్ వాసిలేవస్కీ:

'యుద్ధం ముగిసిన తొలి సంవత్సరాలలో యన్. యస్. కృశ్చేవ్ తో నాకు మంచి సంబంధాలుండేవి. కాని జె. వి. స్టాలిన్, ఆపరేషన్ల, వ్యూహాత్మక సమస్యలను అర్థం చేసుకునే వాడు కాదనీ, సుప్రీం కమాండర్ గా సైన్యాలను సవ్యంగా నడిపించలేదనీ కృశ్చేవ్ చేసిన ప్రకటనలను సమర్థించడానికి నేను నిరాకరించిన కారణంగా మా మధ్య సంబంధాలు చాలా తీవ్రంగా క్షీణించాయి. అతను ఇలా ఎలా చెప్పగలిగాడో ఈ రోజువరకూ నేను అర్థం చేసుకోలేకపోతున్నాను. కృశ్చేవ్ పార్టీ కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో సభ్యుడు, అనేక యుద్ధ రంగాలలో మిలిటరీ సోవియట్ల సభ్యుడు. సైనిక చర్యలలో స్టవ్కా, స్టాలిన్ ల సామర్థ్యమేమిటో అతనికి తెలియనిది కాదు. యుద్ధ రంగంలోని కమాండర్లూ, సైన్యాలూ, స్టవ్కా, స్టాలిన్ లను చాలా గౌరవంతో చూసేవారన్న సంగతీ, సైనిక పోరాటాలకు నాయకత్వం వహించడంలో స్టవ్కా, స్టాలిన్ ల అసాధారణమైన సామర్థ్యానికి ఎంతో విలువనిచ్చేవారన్న సంగతీ అతనికి తెలియనిది కాదు.'

- Marshal A. M. Vasilevskii, Delo vsei Zhizni (My Life's Work). 3rd ed. Moscow, Politizdat 1978, Chapter 11, cited from the Russian at http://victory.mil.ru/lib/books/memo/vasilevsky/16.html

ఎడ్మైరల్ యన్. జి. కుజ్నెట్సోవ్ ఈ విషయం గురించి ఈ విధంగా చెప్పాడు:

'యుద్ధం జరిగిన సంవత్సరాలలో మరెవ్వరి కంటే ఎక్కువ మార్లు మార్షల్ జి. కె. ఝుకోవ్ స్టాలిన్ ను కలిశాడు. అతని కంటే మరెవ్వరూ స్టాలిన్ పాత్రను మెరుగుగా చిత్రీకరించలేరు. ఝుకోవ్, స్టాలిన్ ను 'పేరుకు తగ్గ సుప్రీం కమాండరు' అన్నాడు. నాకు తెలుసున్నంతవరకూ, స్టాలిన్ ను కలిసిన మిలిటరీ కమాండర్లందరూ అదే అభిప్రాయంతో ఉన్నారు – నాకు తెలుసున్నంతవరకూ'

- N. G. Kuznetsov, cited from his memoirs in Russian at http://www.victory.mil.ru/lib/books/memo/kuzvetsov_ng3/01.html Also in Voenno-Istoricheskii Zhurnal, 4 (1993), p. 51.

మార్షల్ గొలొవనోవ్:

'యుద్ధ కాలంలో ఎర్ర సైన్య కమాండర్లలోనూ, మొత్తం సైనికులు, ఆఫీసర్లందరిలోనూ స్టాలిన్ అంటే చాలా గౌరవం ఉండేది. ఇది నిరాకరించలేని సత్యం.....

ఒక గొప్ప వ్యక్తితో, అత్యంత మహనీయులైన వ్యక్తులలో ఒకరితో (one of the greatest), పని చెయ్యడం నా అదృష్టం. అతనికి, మన ప్రభుత్వం,

ప్రజల ప్రయోజనాలు తప్ప మరేమీ ముఖ్యమైనవి కాదు. అతను తన జీవితమంతా, తనకోసం కాక మన దేశాన్ని ప్రపంచంలో అత్యంత ప్రగతిశీల, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడానికే జీవించాడు. 1937 సంవత్సరాన్ని చూసిన (ఆ కాలంలో గొల్వనోవ్ ను కూడా అక్రమంగా శిక్షించడం జరిగింది. తర్వాత స్టాలిన్ అతన్ని విడుదల చేయించి ఉన్నత పదవులిచ్చి గౌరవించాడు – అను) నేను ఇది చెబుతున్నాను.'

- Felix Chuev, 'Nespisochnyi marshal' (An unscheduled (i.e. extraordinary) marshal'), cited from the Russian at

http://www.pseudology.org/Chuev/Golovanov_01.htm

కృశ్చేవ్ తన ప్రసంగంలో తన ఆరోపణలను మార్షల్ బగ్రమియాన్ ధృవపరుస్తాడని చెప్పాడు. కాని జనరల్స్ కాకుండా అన్ని నిర్ణయాలను స్టాలిన్ స్వయంగా ఏకపక్షంగా తీసుకునే వాడనే ఆరోపణ గురించి మార్షల్ బగ్రమియాన్ ఇలా చెప్పాడు:

'స్టాలిన్ కు గల అపరిమితమైన అధికారం గురించీ, ఉక్కు సంకల్పం గురించీ తెలిసిన నేను అతను నాయకత్వం వహించే పద్ధతిని చూసి ఆశ్చర్యపోయాను. అతను 'సైన్యాన్ని యుద్ధరంగంలో దింపు' అని ఒక ఆదేశం ఇవ్వగలడు. కాని స్టాలిన్ చాలా నేర్పుతో, ఓర్పుతో ఆదేశాలను అమలు చెయ్యవలసిన వ్యక్తితో వ్యవహరించి, ఈ చర్య అవసరమని అతను భావించేలా చేసేవాడు. ఆ తర్వాత యుద్ధరంగ కమాండర్ గా, సుప్రీం కమాండరుతో నేను స్వయంగా తరచు మాట్లాడే అవకాశం లభించింది. తన క్రింద పనిచేసేవారి అభిప్రాయాలను చాలా శ్రద్ధగా ఎలా వినాలో స్టాలిన్ కు తెలుసు అనే నమ్మకం నాకు కలిగింది. ఆ ఆఫీసరు తను చెప్పేది సరియైనదేనని ధృఢంగా చెప్పగలిగితే, బలంగా వాదిస్తే, స్టాలిన్ దాదాపు ఎల్లప్పుడూ అంగీకరించేవాడు.'

I. Kh. Bagramian. Tak nachinalas' voina. Kiev: Politizdat Ukrainy, 1977. Online at http://militera.lib.ru/memo/russian/bagramyan1/index.html. This exact citation is in Part 4, 'Krushenie mifa.' Chapter 2: 'Otkhod otkhodu rozn', p. 404 at http://militera.lib.ru/memo/russian/bagramyan1/0

36. ఖార్కోవ్ 1942

కృశ్చేవ్:

'యుద్ధ రంగాలలో స్టాలిన్ ఆపరేషన్స్ ను ఎలా నిర్వహించాడో వెల్లడించే ఒక

వాస్తవాన్ని మీకు తెలియజేస్తాను. ఇక్కడ ఈ సమావేశంలో మార్షల్ బగ్రమియాన్ ఉన్నాడు. అతను ఒకప్పుడు నైరుతి యుద్ధరంగ హెడ్ క్వార్టర్స్ లో చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ గా పని చేశాడు. నేను చెప్పబోయే విషయాన్ని అతను ధృవపరచగలడు. 1942 లో ఖార్కోవ్ ప్రాంతంలో మన సైన్యానికి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఎదురైనప్పుడు....దీని ఫలితం ఏమిటి? మేము ఊహించిన వినాశనమే. జర్మన్లు మన సైన్యాన్ని చుట్టుముట్టారు. పర్యవసానంగా మనం లక్షలమంది సైనికులను కోల్పోయాం. ఇదీ స్టాలిన్ మిలిటరీ 'ప్రతిభ (genius)'.ఈ ప్రతిభ మనకు ఇంత విపత్తును తెచ్చిపెట్టింది.

సెర్జీ కాన్ స్టాంటినోవ్ చెప్పినదాని ప్రకారం:

'కృశ్చేవ్ యొక్క స్టాలిన్ వ్యతిరేక నిందా ప్రచారం సామాన్య ప్రజల నెత్తి మీద మాత్రమే ఒక పిడుగు దెబ్బలా పడలేదు. 20వ కాంగ్రెస్ సమావేశంలో కృశ్చేవ్, స్టాలిన్ మిలిటరీ ఆపరేషన్స్ కొరకు గ్లోబు మాత్రమే ఉపయోగించేవాడని పచ్చి అబద్ధం చెబుతున్నప్పుడు, స్టాలిన్ బలాలు, బలహీనతలు తెలిసిన ఉన్నత సైనికాధికారులు హాలులోనే కూర్చుని ఉన్నారు. వారికి ఇది ఎలా అనిపించింది? 1942లో ఖార్కోవ్ లో ఎర్ర సైన్య ఘోర అపజయానికి స్టాలిన్ ను పూర్తిగా బాధ్యుడిని చేసినప్పుడు స్పష్టంగా కృశ్చేవ్ ఒక అబద్ధం చెప్పాడు. అలెగ్జాండర్ వాసిలేవస్కీ, జార్జి ఝుకోవ్, సెర్జీ స్టెమెంకో లు తమ జ్ఞాపకాలలో ఉదహరించిన వాస్తవాలను ఇటీవల ప్రచురింపబడిన సంగ్రహాలయ పత్రాల ప్రచురణలు (archival publications) ధృవపరిచాయి. ఈ ఘోర విపత్తుకు బాధ్యులు ప్రధానంగా కృశ్చేవ్, నైరుతి రంగ కమాండర్ సెమియన్ టిమోషెంకో, యుద్ధ రంగ మిలిటరీ కౌన్సిల్ సభ్యుడు ఇవాన్ బగ్రమియాన్ లు అని ఈ పత్రాలు ధృవపరిచాయి. స్టాలిన్ తో యుద్ధంలో పని చేసిన సైనికాధికారులలో మెజారిటీ నిస్సందేహంగా కృశ్చేవ్ ప్రారంభించిన స్టాలిన్ వ్యతిరేక ప్రచారం పట్ల వ్యతిరేక భావంతో ఉన్నారు. ఎందుకంటే నికిటా సెర్గియేవిచ్ చారిత్రక వాస్తవాలను మొరటుగా వక్రీకరించాడు. అంతే కాకుండా ఈ సైనికాధికారులలో కొందరికి ఒక వ్యక్తిగా స్టాలిన్ పట్ల చాలా గౌరవం ఉంది. చీఫ్ మార్షల్ ఆఫ్ ఎవియేషన్ (వైమానిక బలగాల చీఫ్ మార్షల్) అలెగ్జాండర్ గొలొవనోవ్, రచయిత ఫెలిక్స్ చుయేవ్ కు ఈ క్రింది సంఘటన గురించి చెప్పాడు. 20వ కాంగ్రెస్ లో చెప్పిన విధంగా (స్టాలిన్ ను ఖండిస్తూ – అను) ఒక వ్యాసం రాయమని మార్షల్ రొకొస్సోవస్కీని కృశ్చేవ్ అడిగాడు. 'నికిటా సెర్గియేవిచ్, కామ్రేడ్ స్టాలిన్ నాకు దేముడితో

(saint) సమానం' అని సమాధానమిచ్చాడు రొకోస్సోవస్కీ. మరో సందర్భంలో రోకాస్సోవస్కీ, గొలొవనోవ్ లు ఒక విందులోనో మరెక్కడో కృశ్చేవ్ తో పాటు టోస్ట్ త్రాగడానికి నిరాకరించారు.'

- Sergei Konstantinov. 'Shokovaia terapia Nikity Khrushcheva.' Nezavisimaia Gazeta February 14, 2001. At http://www.ng.ru/style/2001-02-14/16_therapy.html

సామ్సొనోవ్ చెప్పిన దాని ప్రకారం, ఝుకోవ్ కృశ్చేవ్ కథనాన్ని అంగీకరించలేదు:

'ఈ విషయానికి సంబంధించి సోవియట్ యూనియన్ మార్షల్ ఝుకోవ్, ఎదురుదాడిని కొనసాగించాలనే నైరుతి యుద్ధ రంగ మిలిటరీ సోవియట్ నివేదికల మీద ఆధారపడి స్టాలిన్ జనరల్ స్టాఫ్ ప్రతిపాదనలను తిరస్కరించాడు, అని రాశాడు.

'దక్షిణ, నైరుతి యుద్ధ రంగాల మిలిటరీ సోవియట్లు, రానున్న విపత్తు గురించి స్టవ్కా (జనరల్ స్టాఫ్) ను హెచ్చరించినట్లు ఇప్పుడు చెప్పబడుతున్న కథలు వాస్తవాలకు అనుగుణంగా లేవు. నేను ఇది ధృవీకరించగలను. ఎందుకంటే సుప్రీం కమాండర్ తో సంభాషణలు జరుగుతున్నప్పుడు నేను స్వయంగా అక్కడ ఉన్నాను.'

- Samsonov, A. M. Stalingradskaia Bitva. 4 izd. Isp. I dop (The Battle of Stalingrad, 4th corrected and enlarged edition). Moscow, 1938, Ch. 2, at note 50, cited from the Russian at http://militera.lib.ru/h/samsonov1/02.html

తన జ్ఞాపకాలలో ఝుకోవ్ ఈ ఖార్కోవ్ అపజయానికి స్టాలిన్ ను పాక్షికంగా బాధ్యుడిని చేశాడు.

http://militera.lib.ru/memo/russian/zhukov1/15.html (కాని ఝుకోవ్ కు స్టాలిన్ అంటే చాలా ఆగ్రహం ఉంది. జర్మనీ నుండి ట్రోఫీలను దొంగిలించిన నేరానికి స్టాలిన్, ఝుకోవ్ హోదాను తగ్గించాడు. See Voennie Arkhivy Rossii, 1993, pp. 175 ff. Zhukov's confession, 241-44). కృశ్చేవ్ కు ఝుకోవ్ (నేరం) గురించి తెలుసు. నిస్సందేహంగా ఝుకోవ్ ను తన వైపుకు తిప్పుకొనే ఉద్దేశంతో ఆ కేసు మొత్తం కొట్టించేశాడు.

దేశభక్తి ప్రపూరిత మహాయుద్ధ క్లుప్త చరిత్ర (Short history of the Great Patriotic War), ఈ విపత్తుకు స్టాలిన్ నూ, జి.కె.ఒ. ను కాక, యుద్ధ రంగ కమాండును తప్పు పట్టింది:

'ఖార్కోవ్ ఆపరేషన్ విఫలమవడానికి ప్రధాన కారణం, నైరుతి కమాండ్ పరిస్థితిని తప్పుగా అంచనా వేసింది అని అంది. నైరుతి రంగ బలగాలు ఒక క్లిష్ట పరిస్థితిలో చిక్కుకున్నప్పుడు, నైరుతి రంగ కమాండు సకాలంలో ఎదురుదాడిని నిలుపు చెయ్యడంలో విఫలమైంది. అంతేకాదు, ఎదురుదాడిని ఇంకా కొనసాగించడానికి జనరల్ స్టాఫ్ అనుమతిని కోరింది. ఎదురు దాడిని నిలుపు చెయ్యాలని మే 19న నిర్ణయం తీసుకోవడం జరిగింది, కాని అప్పటికే చాలా ఆలస్యమైంది. షాక్ గ్రూపుల ద్వారా పార్శ్వాలను రక్షించడానికి అవసరమైన చర్యలేమీ నైరుతి రంగ కమాండ్ తీసుకోలేదు. శత్రువును సరిగా అధ్యయనం చెయ్యలేకపోయింది. యుద్ధం జరుగుతుండగా శత్రువు ఎత్తుగడలను మార్చే అవకాశాన్ని తక్కువ అంచనా వేసింది. యుద్ధరంగ స్టాఫ్, శత్రు బలగాలను 30 శాతం తక్కువ అంచనా వేసింది.

- Velikaia Otechestvennaia Voina. Kratkaia istoriia (The Shoft History of the Great Patriotic War. Short edition). Moscow. Voenizdat, 1970, 164-5.

ఇది అనేకమంది ఉటంకించిన 1942 జూన్ 26 తేదీగల స్టాలిన్ లేఖకు అనుగుణంగానే ఉంది. పోర్తుగల్స్కిఎట్ ఆల్' రచించిన టిమోషెంకో జీవిత చరిత్రలో(Portu-gal 'skii etal's biography of Timoshenko) కూడా ఇలాగే ఉంది. ఈ జీవిత చరిత్ర బగ్రమియాన్ నే కాకుండా టిమోషెంకో, కృశ్చేవ్ లను కూడా తప్పు పట్టింది!

'బగ్రమియాన్ మొదట తొలగించబడ్డాడు. తన బాధ్యతలను నిర్వహించడంలో విఫలమైనందుకూ, 'స్టవ్కాకు సాధారణ సమాచార వాహకుడిగా అసంత ప్తికరంగా పని చేసినందుకు' స్టవ్కా అతన్ని పదవినుంచి తొలగించింది. 'అంతే కాదు, నైరుతి యుద్ధ రంగంలో ఏర్పడిన ఈ విపత్తు నుండి కామ్రేడ్ బగ్రమియాన్ ఏ పాఠం నేర్చుకోలేదు. అతని నిర్లక్ష్యం కారణంగా మూడువారాలలో నైరుతి రంగం ఖార్కోవ్ ఆపరేషన్ లో అపజయం పొందడమే కాకుండా, శత్రువుకు 18–20 డివిజన్లను కోల్పోవడం జరిగింది.' అన్నాడు స్టాలిన్. బగ్రమియాన్ ను 28వ సైన్యం చీఫ్ ఆఫ్ స్టాఫ్ గా నియమించి, ఆ విధంగా ఆచరణలో తను సమర్థుడనని నిరూపించుకోవడానికి ఒక అవకాశం ఇచ్చి సుప్రీం కమాండర్ ఇలా నొక్కి చెప్పాడు: 'ఇది కేవలం కామ్రేడ్ బగ్రమియాన్ కు సంబంధించిన కేసు మాత్రమే కాదని అర్థం చేసుకోవాలి. ఇది మిలిటరీ సోవియట్ సభ్యులందరూ చేసిన – అంతకంటే ముఖ్యం కామ్రేడ్స్ టిమోషెంకో, కృశ్చేవ్ లు చేసిన – తప్పులకు సంబంధించిన సమస్య కూడా.

మనం 18–20 డివిజన్ల సైన్యాన్ని కోల్పోవడం వలన యుద్ధ రంగంలో ఇబ్బంది కలిగింది, ఇంకా కలుగుతూనే ఉంది. ఈ విపత్తు గురించి పూర్తి వివరాలు దేశానికి తెలియజేస్తే మీకు మరింత కష్టమనిపిస్తుంది. అందుకని మీరు చేసిన తప్పుల గురించి ఆలోచించి భవిష్యత్తులో అటువంటి తప్పులు జరగకుండా అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలి.'

- Portugal'okii, R.M., et al. Marshal S. K. Timoshenko, M. 1994, Ch. 5, from the Russian version at http://militera.lib.ru/bio/domank/05.html. The same letter is also quoted by Beshanov, 1942 god -- uchebnyi. (The Year of Learning 1942), Minsk: Kharvest, 2003. Chapter 14: 'How Bagramian Alone Doomed Two Fronts', at http://militera.lib.ru/research/beshanov_vv/14.html

వొల్కొగొనోవ్:

'యన్. యస్. కృశ్చేవ్ 20వ పార్టీ కాంగ్రెస్ కు సమర్పించిన నివేదికలో ఖార్కోవ్ సంఘటనల గురించి పూర్తిగా ఒక అధ్యాయమే కేటాయించాడు. అప్పుడు కృశ్చేవ్ నైరుతి రంగ మిలిటరీ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నాడు. కృశ్చేవ్ కథనం ప్రకారం, యుద్ధం రంగం నుండి స్టాలిన్ కు ఫోను చేశాడు. అప్పుడు స్టాలిన్ తన దాచాలో ఉన్నాడు. కాని మాలెంకోవ్ ఫోను ఎత్తాడు. కృశ్చేవ్ తాను స్వయంగా స్టాలిన్ తో మాట్లాడుతానని పట్టుపట్టాడు. కాని 'టెలిఫోనుకు కొన్ని అడుగుల దూరంలోనే' (కృశ్చేవ్ రహస్య ప్రసంగం నుంచి ఉటంకింపు – గ్రోవర్ ఫర్) ఉన్న సుప్రీం కమాండర్ టెలిఫోను దగ్గరకు రాలేదు. మాలెంకోవ్ తో మాట్లాడమని కృశ్చేవ్ కు మాలెంకోవ్ ద్వారానే ఆదేశమిచ్చాడు. మాలెంకోవ్ ద్వారా ఎదురుదాడిని నిలిపివేయాలనే యుద్ధరంగ ప్రార్థనను స్టాలిన్ కు నివేదించిన తర్వాత – 20వ పార్టీ కాంగ్రెస్ డెలిగేట్లకు చెప్పిన కథ – 'అంతా అలాగే జరగనీ' అన్నాడు స్టాలిన్. ఒక్కమాటలో చెప్పాలంటే, కృశ్చేవ్ ఏ సందేహానికి తావు లేకుండా ఖార్కోవ్ విపత్తుకు నింద స్టాలిన్ మీద వేశాడు.

జి. కె. ఝుకోవ్ ఈ సంఘటన గురించి మరో కథ చెప్పాడు. దక్షిణ, నైరుతి యుద్ధ రంగ మిలిటరీ కౌన్సిళ్ళ కమాండర్లు కూడా ఈ విపత్తుకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నాడు. రానున్న ప్రమాదం గురించి యుద్ధ రంగంలో ఉన్నవారి కంటే ముందే జనరల్ స్టాఫ్ గ్రహించింది అని ఝుకోవ్ తన Memoirs and Reflections లో రాశాడు. ఖార్కోవ్ ఎదురుదాడిని నిలిపివేయవలసిందిగా మే 18న జనరల్ స్టాఫ్ మరోసారి చెప్పింది.....మే

18 సాయంత్రం ఈ విషయం గురించి యుద్ధరంగంలో మిలిటరీ కౌన్సిల్ సభ్యుడయిన యన్. యస్. కృశ్చేవ్ తో సంభాషించడం జరిగింది. నైరుతి యుద్ధ రంగం కమాండు అభిప్రాయమే కృశ్చేవ్ వెల్లడించాడు – క్రమాటోర్ లో ఉన్న శత ృ సైన్యం నుండి ప్రమాదం గురించి చాలా అతిశయోక్తులు చెప్పడం జరుగుతోందనీ, ఆపరేషన్ నిలిపి వెయ్యడానికి తగిన కారణమేమీ లేదనీ అతను కూడా చెప్పాడు. దాడిని కొనసాగించడం అవసరం అని చెప్పిన నైరుతి యుద్ధరంగ మిలిటరీ కౌన్సిల్ అభిప్రాయం మీద ఆధారపడి, సుప్రీం కమాండర్ జనరల్ స్టాఫ్ అభిప్రాయాలను తోసిపుచ్చాడు. దక్షిణ, నైరుతి యుద్ధరంగాల మిలిటరీ సోవియట్స్ రాబోయే విపత్తు గురించి స్టవ్కా (జనరల్ స్టాఫ్)ను హెచ్చరించాయని ఈనాడు చెప్పబడుతున్న కథ వాస్తవాలకు అనుగుణంగా లేదు. నేను ఈ విషయాన్ని ధృవీకరించగలను. ఎందుకంటే సుప్రీం కమాండర్ తో ఈ సంభాషణలు జరుగుతున్నప్పుడు నేను స్వయంగా అక్కడ ఉన్నాను.'

ఈ విషయంలో మార్షల్ ఝుకోవ్ చెప్పేది వాస్తవానికి దగ్గరగా ఉందని నేను అనుకుంటున్నాను. యన్.యస్. కృశ్చేవ్ ఈ విపత్తు జరిగిన అనేక సంవత్సరాల తర్వాత తన నివేదికలో తన జ్ఞాపకాల మీద ఆధారపడి చెప్పాడు. ఇన్ని సంవత్సరాల తర్వాత ప్రతీ ఒక్కరికీ ఖార్కోవ్ రంగంలో ఆ సమయంలో ఒక విపత్తు మీద పడబోతోందని స్పష్టమైంది. టిమోషెంకో, కృశ్చేవ్ ల నివేదికల మీద ఆధారపడి సుప్రీం కమాండర్ నిర్ణయం తీసుకున్నాడని మార్షల్ ఝుకోవ్ చాలామార్లు నొక్కి చెప్పాడు. కృశ్చేవ్ ఈ విషయం గురించి మరచిపోయి ఉంటే అది ఒక విషయం. కాని తను నిర్దోషినని నిరూపించుకోవడానికి ఒక వాస్తవాన్ని వక్రీకరించే ప్రయత్నమైతే అది వేరే విషయం.'

- Volkogonov, Stalin, 2, Ch. 8, cited from the Russian at http://militera.lib.ru/bio/volkogonov_dv/08.html

37. స్టాలిన్ మిలిటరీ ఆపరేషన్స్ కు గ్లోబును ఉపయోగించేవాడు

కృశ్చేవ్:

'నేను వాసిలేవస్కీకి ఫోను చేసి ప్రార్థించాను: 'అలెగ్జాండర్ మైఖేలోవిచ్, మేప్ తీసుకో' – వాసిలేవస్కీ ఇక్కడే ఉన్నాడు – 'మేపు తీసుకుని, ఏర్పడిన పరిస్థితి

గురించి కామ్రేడ్ స్టాలిన్ కు వివరించు.' స్టాలిన్ ఒక గ్లోబు మీద ఆపరేషన్స్ ను ప్లాను చేసేవాడనే విషయం ఇక్కడ మనం గమనించాలి (హాలులో కలకలం). అవును కామ్రేడ్స్, అతను గ్లోబు తీసుకుని దాని మీద యుద్ధరంగ రేఖ గీసేవాడు. కామ్రేడ్ వాసిలేవస్కీతో నేను చెప్పాను: 'పరిస్థితిని మేపు మీద స్టాలిన్ కు చూపించండి....'

మార్షల్ మెరెట్ స్కోవ్:

'మనం కొన్ని పుస్తకాలలో జె. వి. స్టాలిన్ మిలిటరీ ఆపరేషన్లను గ్లోబు ఆధారంగా వేసేవాడనే కథ చదువుతాం. ఇంత అజ్ఞానమైన కథను నేను ఎన్నడూ చదవలేదు.'

- K.A. Meretsko, Na sluzhhe narodu (In Service to the People). Moscow : Politizdat, 1968, cited from the Russian at http://militera.lib.ru/memo/russian/meretskov/29.html

జనరల్ గ్రిబ్కోవ్ ను ఉదహరిస్తూ సొలొవేవ్, సుఖొదీవ్ లు:

'గ్లోబు గురించిన అసత్యాన్ని ఆపరేషనల్ పత్రాలు కూడా రుజువు చేస్తాయి. యుద్ధ సంవత్సరాలలో జనరల్ స్టాఫ్ ఆపరేషనల్ డైరెక్టరేట్ లో పని చేసిన జనరల్ ఎ. ఐ. గ్రిబ్కోవ్ తన వాంగ్మూలంలో: 'స్టాలిన్ వ్యక్తిపూజను నిరసిస్తూ యన్.యస్. కృశ్చేవ్, స్టాలిన్ గ్లోబు మీద యుద్ధ ప్రణాళికలను రచించేవాడని చెప్పాడు. ఇదంతా ఒక అబద్ధం. మిలిటరీ ఆర్కైవ్స్ లో సుప్రీం కమాండరు స్వహస్తాలతో రాసిన వ్యాఖ్యలతో అనేక స్కేళ్ళ మేపులున్నాయి.'

- B. Solov'ev and V. Sukhodeev, Stalin the Military Leader. Moscow, 2003, cited from the Russian at http://militera.lib.ru/research/solovyov_suhodeev/01.html

'ఎడ్మైరల్ యన్. జి. కుజ్నెట్సోవ్ కూడా తన పుస్తకం 'యుద్ధ ప్రారంభంలో' కృశ్చేవ్ 'గ్లోబు' ఆరోపణను కొట్టిపడేశాడు. 'గ్లోబును ఉపయోగించి స్టాలిన్ పరిస్థితులను అంచనా వేసేవాడనీ, నిర్ణయాలు తీసుకునే వాడనీ చేస్తున్న ఆరోపణ పూర్తిగా అసత్యం, ద్వేషపూరిత ఆరోపణ. సైనికాధికారులతో యుద్ధరంగంలోని పరిస్థితిని చర్చిస్తున్నప్పుడు, అవసరమైనప్పుడు ఏ బెటాలియన్ ఎక్కడుందో, బెటాలియన్ స్థానాలు కూడా స్టాలిన్ గుర్తించేవాడని నేను అనేక ఉదాహరణలు ఇవ్వగలను.' కె.యస్. మొస్కలెంకో రచన 'నైరుతి దిశగా (In the Southwestern direction)' నుండి: 'నికోలాయ్ ఫయోడొరోవిచ్ (యుద్ధరంగ కమాండర్ వటునిన్) సుప్రీం కమాండరు

(స్టాలిన్) తో తన సంభాషణ గురించి చెప్పినప్పుడు, స్టాలిన్ ఎంత ఖచ్చితంగా సైనిక కార్యకలాపాలను విశ్లేషించినది గమనించి నా ఆశ్చర్యాన్ని దాచుకోలేకపోయాను. 'మన కార్యకలాపాలను గమనించడానికి సుప్రీం కమాండరు ఏ మేప్ ఉపయోగిస్తాడు? మనం చూస్తున్న దాని కంటే మరింత వివరంగా, లోతుగా అతను ఎలా గమనించగలిగాడు?' అని అడిగాను. ఫయోడోర్ నవ్వి, సమాధానమిచ్చాడు:'1:2000 నుండి 1:5000 స్కేలు మేపులు యుద్ధరంగాలను అధ్యయనం చెయ్యడానికి, 1:1,00,000 స్కేలు మేపు ప్రతీ సైన్యాన్ని గమనించడానికి ఉపయోగిస్తాడు. కాని ముఖ్యమైన విషయం ఏమిటంటే, అతను సలహాలు ఇచ్చి మన తప్పులను సరిదిద్దుతాడు. అందుకనే అతను సుప్రీం కమాండర్....'

కాని వైమానిక బలగాల మార్షల్ నొవికోవ్, కృశ్చేవ్ కు సరియైన స్పందన ఇచ్చాడు: 'స్టాలిన్ యుద్ధకాలంలో ఆపరేషన్స్ ను తన ఆఫీసులో ఉన్న పెద్ద గ్లోబు మీద వేసి నిర్దేశించేవాడనే కృశ్చేవ్ ఆరోపణ విలువ ఎంత? (కృశ్చేవ్) నివేదికలోని ఈ ఆరోపణ పట్ల ఆ కాలంలో నిశ్శబ్దమైన నిరసన వ్యక్తమైంది. ముఖ్యంగా మిలిటరీ అధికారులూ, యుద్ధంలో పాల్గొన్న యోధులూ చాలామంది ఈ ఆరోపణను విస్తారంగా నిరసించారు.'

- Balaian, Stalin I Khruschev, Ch. 22: 'Polkovodets Josif Stalin', at http://stalin.su/book.php?action=header&id=20

మాలటోవ్:

'హాలులో అన్ని గోడల మీదా మేపులు ఉండేవి. కృశ్చేవ్ (స్టాలిన్) గ్లోబు చూసి సైన్యాలను నడిపించేవాడని చెప్పాడు....ఈ ఆరోపణకు విరుద్ధంగా స్టాలిన్ భౌగోళిక మేపులంటే చాలా ఇష్టపడేవాడు.

- Chuev, F. Molotov: Poluderzhavyi Vlastelin, 361.

మార్షల్ ఝుకోవ్:

'సుప్రీం కమాండరు పరిస్థితిని గ్లోబు మీద అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకునే వాడని ప్రచారం చెయ్యబడుతున్న కథ వాస్తవాలకు అనుగుణంగా లేదు.....ఆపరేషనల్ మేపులను, ఆ మేపుల మీద గుర్తించబడిన పరిస్థితులను అతను చాలా బాగా అర్థం చేసుకునేవాడు.'

- G. K. Zhukov, Vospominaniia I razmyshleniia (Reminiscences and Thought) Vol. 1, Ch. 9. Moscow, 2002, from the Russian at http://militera.lib.ru/memo/russian/zhukov1/11.html

38. ఝుకోవ్ హోదా తగ్గింపు

కృశ్చేవ్:

'ఒక సైనికాధికారిగా కామ్రేడ్ ఝుకోవ్ గురించి అంచనా ఏమిటి అనేది తెలుసుకోవాలని స్టాలిన్ కు చాలా ఆసక్తిగా ఉండేది. నన్ను తరచు ఝుకోవ్ గురించి నీ అభిప్రాయం ఏమిటి? అని అడుగుతుండేవాడు. అప్పుడు నేను స్టాలిన్ కు ఇలా చెప్పాను, 'ఝుకోవ్ నాకు చాలా కాలంగా తెలుసు. అతను ఒక సమర్థుడైన జనరల్, ఒక సమర్థుడైన సైనికాధికారి.'

యుద్ధం తర్వాత స్టాలిన్ ఝుకోవ్ గురించి చాలా చెత్త (nonsense)గా మాట్లాడసాగాడు. అటువంటి మాటల్లో ఒకటి – 'నువ్వు ఝుకోవ్ ను పొగుడుతావు, కాని అతను ఈ పొగడ్తకు తగడు. యుద్ధరంగంలో ప్రతీ ఆపరేషన్ ప్రారంభించడానికి ముందు ఝుకోవ్ 'గుప్పెడు మట్టి తీసి వాసన చూసి, మనం యుద్ధం ప్రారంభించవచ్చు' అనేవాడు, లేదా దానికి వ్యతిరేకంగా 'మనం ప్లాను చేసిన యుద్ధం చెయ్యలేం' అనేవాడు అని విన్నాను' అని స్టాలిన్ నాతో చెప్పాడు. అప్పుడు నేను స్టాలిన్‌తో అన్నాను, 'కామ్రేడ్ స్టాలిన్, ఈ కట్టుకథ ఎవరు కల్పించారో నాకు తెలియదు కాని ఇది వాస్తవం కాదు'. మార్షల్ ఝుకోవ్ పాత్రను, సైనిక ప్రతిభను తక్కువ చేసి చూపించే ఉద్దేశంతో స్టాలినే స్వయంగా ఈ కథ కల్పించి ఉండవచ్చు.'

ఝుకోవ్ స్వయంగా చెప్పిన దాని ప్రకారం, స్టాలిన్ అతనిని ఎన్నడూ అవమానించలేదు:

'జి. కె. ఝుకోవ్ 'స్టాలిన్ నా గురించి ఎన్నడూ ఒక చెడుమాట కూడా మాట్లాడలేదు' అని అనేకమార్లు నొక్కి చెప్పాడు. 'తన ఎదురుగా ఎవరైనా నన్ను అవమానించడానికి ప్రయత్నిస్తే నా తరఫున స్టాలిన్ అతన్ని చాలా తీవ్రంగా మందలించేవాడు' అని కూడా చెప్పాడు.'

- B. Solov'ev and V. Sukhodeev. Polkovodets Stalin (Stalin the General), Moscow, EKSMO, 2003, Ch. 1, cited from the Russian at http://militera.lib.ru/research/solovyov_suhodeev/01.html

నిజంగానే 1948లో ఝుకోవ్ ను, హోదా తగ్గించి క్రింది పదవికి పంపించడం జరిగింది. అతను జర్మనీ నుండి విలువైన సంపదను దోచుకు వచ్చి సోవియట్ ప్రభుత్వానికి అప్పగించకుండా చట్టవిరుద్ధంగా తన దగ్గరే ఉంచుకున్న నేరం చేసినందుకు అతన్ని శిక్షించారు. ఝుకోవ్ తన నేరాన్ని అంగీకరించాడు

కూడా. ఈ విషయానికి సంబంధించిన పత్రాలను 15 సంవత్సరాల క్రితమే ప్రచురించినా, దీన్ని గురించి రష్యాలో కూడా చాలామందికి తెలియదు. ఈ పత్రాలు ఆన్ లైన్ లో

http://chss.montclair.edu/english/furr/research/zhukovtheft4648_var93.pdf –

ఈ క్రింద ఇచ్చిన ఉటంకింపులు ఝుకోవ్ నేరం గురించీ, స్టాలిన్ అతని హోదాను తగ్గించడానికి కారణం గురించీ కొంత అవగాహనకు రావడానికి ఉపయోగపడతాయి.

టాప్ సీక్రెట్

యు.యస్.యస్.ఆర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్

కామ్రేడ్ స్టాలిన్ జె. వి. కు,

.....ఈ సంవత్సరం జనవరి 8–9 రాత్రి మాస్కో సమీపంలో రుబ్లెవో గ్రామంలో ఉన్న ఝుకోవ్ దాచాలో రహస్యంగా శోధించాం.

ఈ శోధన లో దాచాలో రెండు గదులను స్టోర్ గదులుగా మార్చినట్లూ, ఈ గదులలో భారీ ఎత్తున వివిధ రకాల వస్తువులు, విలువైన సామగ్రి భద్రపరచినట్లు వెల్లడైంది.

ఉదాహరణకు:

ఉన్ని వస్త్రాలు, పట్టు, బ్రోకేడ్, వెల్వెట్ తదితరాలు – మొత్తం 4,000 మీటర్లు, జంతు చర్మాలు (Furs) – సేబుల్ (విలువైన ఫర్ గల జంతువు), కోతి, నక్క, సీల్ స్కిన్, ఆస్ట్రఖాన్ (విలువైన ఉన్ని) – మొత్తం 323 చర్మాలు;

చాలా నాణ్యమైన కిడ్ స్కిన్ – 35 చర్మాలు

పోట్స్ డాం, తదితర జర్మన్ రాజభవనాలు, గృహాల నుండి సేకరించిన విలువైన తివాసీలు, చాలా పెద్ద సైజు గోబెలిన్ రగ్గులు – మొత్తం 44. వీటిలో కొన్నింటిని వేరు వేరు గదులలో నేలమీద పరిచారు, లేదా గోడలకు వేలాడదీశారు, మిగిలినవి స్టోరు రూంలో ఉన్నాయి.

ముఖ్యంగా పేర్కొనవలసినది ఒక చాలా పెద్ద తివాసీ. దీన్ని దాచాలో ఒక గదిలో ఉంచారు.

విలువైన క్లాసికల్ లాండ్ స్కేప్ పెయింటింగులు, చాలా పెద్ద సైజువి– కళాత్మకమైన ఫ్రేములలో ఉన్నాయి. మొత్తం 55 – దాచాలోని వివిధ గదులలో గోడలకు వేలాడుతున్నాయి. కొన్ని పెయింటింగులు స్టోర్ రూంలో ఉన్నాయి.

చాలా ఖరీదైన టేబులు, టీ సెట్టులు (కళాత్మకంగా అలంకరించబడిన

పింగాణి, క్రిస్టల్) – 7 పెద్ద పెట్టెలు

వెండి టేబులు సెట్లు, టీ సెట్లు – 2 పెట్టెలు

అందంగా, కళాత్మకంగా ఉన్న అకార్డియన్లు – 8

గోట్లాండ్ కంపెనీ, ఇతర కంపెనీలు తయారు చేసిన అసాధారణమైన వేట తుపాకులు – 20

ఈ సామగ్రి అంతా 51 ట్రంకు పెట్టెలలోనూ, సూటుకేసులలోనూ ఉంచబడింది. కొంత సామాను గుట్టలుగా పడి వుంది.

అంతే కాకుండా, దాచా లోని అన్ని గదులలోనూ, కిటికీలు, మెట్లు, బల్లలు, మంచం పక్కన బల్లల మీదా భారీ ఎత్తున కంచు, పింగాణీ కుంభాలు, కళాత్మకంగా తయారు చేసిన పింగాణి విగ్రహాలు, విదేశాలలో తయారైన నగలు, నకిలీ ఆభరణాలు.

ఈ శోధన సాగించిన ఉద్యోగులు, ఝుకోవ్ దాచా, లోపలంతా వివిధరకాలైన కళాఖండాలతో వాస్తవానికి ఒక పురాతన వస్తువుల భాండారం లేదా మ్యూజియం లాంటిదని చెప్పిన విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అక్కడ ఎన్నో విలువైన పెయింటింగులు గోడలకు వేలాడుతున్నాయి.

ఇవి ఒక అపార్టుమెంటులో ఉంచడానికి అనువైనవి కావు. వీటిని ప్రభుత్వానికి పంపించి ఒక మ్యూజియంలో ఉంచాలి.

20 కంటే ఎక్కువ పెద్ద కార్పెట్లు దాదాపు అన్ని గదుల లోనూ పరచబడి ఉన్నాయి.

ఫర్నిచరు, తివాసీలు, పాత్రలు, అలంకరణలతో ప్రారంభించి కిటికీలలో పరదాల దాకా అన్ని వస్తువులు విదేశాలనుంచి, ప్రధానంగా జర్మనీ నుంచి వచ్చినవే. దాచాలో సోవియట్ యూనియన్ లో తయారైన వస్తువు ఒక్కటి కూడా లేదు....

దాచాలో సోవియట్ పుస్తకం ఒక్కటి కూడా లేదు. పుస్తకాల షెల్ఫ్ ల నిండా బంగారు అక్షరాలు చిత్రించబడి అందంగా బైండు చెయ్యబడిన పుస్తకాలు ఉన్నాయి. అన్నీ కూడా జర్మన్ భాషలో ఉన్న పుస్తకాలే.

ఆ ఇంట్లోకి అడుగు పెట్టినప్పుడు మనం జర్మనీలో కాక మాస్కో సమీపంలో ఉన్నామని ఊహించడం కష్టం.

ఈ లేఖతో పాటు ఝుకోవ్ అపార్టుమెంటులోనూ, దాచాలోనూ మేం కనుగొన్న కొన్ని విలువైన వస్తువుల, వస్త్రాల ఫొటోలు కూడా పంపిస్తున్నాము.

అబకుమోవ్

జనవరి 10, 1948.

- Voennie Arkhivy Rossii (1993), pp. 189-191; also at the URL above.

39. జాతుల బహిష్కరణ

కృశ్చేవ్:

'కామ్రేడ్స్, మనం కొన్ని వాస్తవాలు చూద్దాం. సోవియట్ యూనియన్ ను అనేక జాతులతో కూడిన రాజ్యానికి ఒక మాడల్ గా పరిగణిస్తారు. ఎందుకంటే ఆచరణలో మన దేశంలో నివసించే జాతుల సమానత్వ, మిత్రత్వ సూత్రాన్ని మనం అనుసరించాం.

స్టాలిన్ చేపట్టిన రాక్షస చర్యలు సోవియట్ ప్రభుత్వ జాతుల విధానాన్ని రూపొందించిన మౌలిక లెనినిస్టు సూత్రాలను మొరటుగా అతిక్రమించడమే. తాము పుట్టిన ప్రదేశాలనుండి, కమ్యూనిస్టులు, కామ్సోమాల్స్ తో సహా ఏ మినహాయింపు లేకుండా మొత్తం జాతులను బహిష్కరించడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ఈ బహిష్కరణ చర్య ఏ సైనిక కారణాల వలనా జరుగలేదు.... కొంతమంది వ్యక్తుల, సమూహాల శత్రు చర్యలకు మొత్తం జాతులను బాధ్యులుగా చేసి, స్త్రీలు, పిల్లలు, ముసలివారు, కమ్యూనిస్టులు, కామ్సోమాల్స్ తో సహా ప్రజలందరిని అణచి వెయ్యడం, కష్టాలపాలు చెయ్యడం, ఒక మార్క్సిస్టు-లెనినిస్టు మాత్రమే కాదు, ఇంగిత జ్ఞానం ఉన్న ఏ మనిషీ అర్థం చేసుకోలేడు.'

బహిష్కరణలలో మినహాయింపుల గురించి ఐ. పైఖలోవ్:

'సాధారణంగా ప్రచలితంలో ఉన్న అభిప్రాయం ఏమిటంటే, ఏ మినహాయింపు లేకుండా క్రిమియన్ తార్తార్లను, ఎర్ర సైన్యంలో, గెరిల్లా దళాలలో పోరాడిన వారితో సహా, తమ నివాస ప్రదేశాలనుండి బహిష్కరించారు అన్నది. వాస్తవంలో ఇలా జరగలేదు. 'క్రిమియాలో శత్రువు వెనుకతట్టులో రహస్యంగా పని చేసిన వారినీ, వారి కుటుంబాలనూ 'ప్రత్యేక సెటిలర్' స్థితి నుండి మినహాయించడం జరిగింది. సిమిఫెరోపోల్ కు చెందిన యస్. యస్. యుసినోవ్, క్రిమియా జర్మన్ ఆక్రమణలో ఉన్నప్పుడు, డిసెంబరు 1942 నుండి మార్చి 1943 వరకూ రహస్య జీవితం గడుపుతూ పోరాడి, జర్మన్ల చేత చిక్కి కాల్చివేయబడ్డాడు. అతని కుటుంబం సిమిఫెరోపోల్ లోనే ఉండడానికి అనుమతించారు.'

....యుద్ధంలో పోరాడిన క్రిమియన్-తార్తార్ యోధులు వెంటనే తమ

బంధువులను 'ప్రత్యేక సెటిలర్' స్థితి నుండి మినహాయించాలని విన్నవించారు. అటువంటి విన్నపాలను కమాండర్ ఇ. యు. ఛాల్ బాష్ (commander of the second air squadron of the first fighter battalion of the Higher Officer School of air combat), మేజర్ కె. హెచ్. ఛాల్ బాష్ (Major of armored forces), తదితరులు పైకి పంపించారు.....ఇటువంటి విన్నపాలను పాక్షికంగా అంగీకరించడం జరిగింది. ముఖ్యంగా ఇ. ఛాల్ బాష్ కుటుంబాన్ని ఖేర్సాన్ ఒబ్లాస్ట్ లో నివసించడానికి అనుమతించారు...'

- I, Pykhalov, Vremia Stalina: Fakty protiv mifov. 'Leningrad' (St. Petersburg), 2001, p. 84, citing N. Bugai, L.Beria -- J. Stalinu: 'Soglasno Vashemu Ukazaniiu' ..... Moscow, AIRO-XX, 1995, PP. 156-7.

జర్మన్లు కకాసస్ వైపు వేగంగా పురోగమిస్తున్నప్పుడు 1943 ఫిబ్రవరిలో జర్మన్లకు అనుకూలంగా, సోవియట్లకు వ్యతిరేకంగా జరిగిన ఛెచెన్ జాతీయవాద తిరుగుబాటు గురించి ఫిబ్రవరి 23, 2000న రేడియో స్వోబోదా (రేడియో లిబర్టీ) చెప్పినది:

'ఇక్కడ ఇంతవరకూ మనం మాట్లాడని, చాలామందికి తెలియని ఒక చారిత్రక సంఘటన గురించి నేను చెబుతాను. ఛెచెన్లు ఎప్పుడూ తమ స్వాతంత్ర్యం, స్వయం నిర్ణయ హక్కు గురించి పోరాడుతూనే ఉన్నారు. 1943 ఫిబ్రవరిలో న్యాయవాది మెర్ బెక్ షెరిపోవ్, ప్రముఖ రచయిత ఖాసాన్ ఇజ్రాయిలోవ్ ల నాయకత్వంలో పర్వతాలలో ఒక తిరుగుబాటు రగిలింది. రష్యన్లు, జర్మన్లతో పోరాటంలో చిక్కుకున్న అవకాశం తీసుకుని ఛెచెన్లు సాయుధ పోరాటం ద్వారా యు.యస్.యస్.ఆర్ నుండి విడిపోయి స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి ప్రయత్నించారు. వారి అంతిమ లక్ష్యం కకాసస్ ప్రజల యూనియన్. సోవియట్ సామ్రాజ్యం నుండి విడిపోయి ఒక కాన్ఫెడరేషన్ లో స్వతంత్రంగా జీవించాలనుకున్నారు.'

- http://www.svoboda.org/programs/LL/2000/II.022300-3.shtml

కకాషియన్ జాతీయవాద ముఠా 'స్వేచ్ఛా' పతాకంలో నాజీ స్వస్తికా ఉంది.

http://stalinism.narod.ru/foto/chech_1.jpg

బహిష్కరణ జరిగినప్పుడు ఛెచెన్లలో నష్టాలు తక్కువగానే ఉన్నాయి.

'ఆపరేషన్ ఛెచెవిస్తా 1944 ఫిబ్రవరి 23న ప్రారంభమై మార్చి మూడవ వారానికి ముగిసింది. యన్.కె.వి.డి రికార్డుల ప్రకారం ఛెచెన్, ఇంగూష్ తదితర జాతులకు చెందిన 4,93,269 మందిని 180 రైళ్ళలో తరలించారు. ఈ ఆపరేషన్ లో 50 మంది చనిపోయారు. ప్రయాణాలలో 1272 మంది చనిపోయారు.'

- Bugai and Gomov, Russian Studies in History, vol. 41, no. 2, Fall 2002, p. 56. This is 0.268 of those deported, about 2.5 deaths of every 1000 persons.

40. లెనిన్ గ్రాడ్ ఉదంతం

కృశ్చేవ్:

'దేశభక్తి ప్రపూరిత యుద్ధం ముగిసిన తర్వాత సాటిలేని త్యాగాలు, బ్రహ్మాండమైన కృషి ద్వారా మహత్తర విజయాలు సాధించి సోవియట్ యూనియన్ సగర్వంగా నిలిచింది. దేశమంతటా ఒక రాజకీయ ఉత్సాహం నెలకొంది....

సరిగ్గా ఇటువంటి కాలంలోనే 'లెనిన్ గ్రాడ్ సంఘటన' అని చెప్పబడేది సంభవించింది. ఇప్పుడు మనం రుజువు చేసినట్లు ఈ కేసు ఒక కల్పన. నిరపరాధులైన వోజ్నె జెన్స్కి, కుజ్నెట్సోవ్, రోడియోనోవ్, పోప్కోవ్ తదితరులు బలైపోయారు....

ఈ వ్యక్తులను ప్రజా శత్రువులుగా ముద్ర వేసి నిర్మూలించడం ఎలా జరిగింది?

'లెనిన్ గ్రాడ్ సంఘటన' కూడా పార్టీ కేడర్ కు వ్యతిరేకంగా స్టాలిన్ ఇచ్ఛానుసారం జరిగినదేనని వాస్తవాలు రుజువు చేస్తున్నాయి.'

1953 జూన్ 25న బెరియా ప్రిసైడియం కు రాసిన లేఖ లెనిన్ గ్రాడ్ సంఘటనను తప్పుగా చిత్రించినందుకు రియుమిన్ ను నిందించింది.

'లోజోవస్కీ, మైఖోల్స్, ఫెఫర్ తదితరుల నాయకత్వంలో జ్యూల ఫాసిస్టు వ్యతిరేక కమిటీలో గూఢచార కేంద్రం కేసు గురించీ, 'లెనిన్ గ్రాడ్ సంఘటన' కేసు గురించీ తప్పుడు కేసులు బనాయించడంలో రియుమిన్ ప్రత్యేకంగా పాత్ర వహించాడు. లెనిన్ గ్రాడ్ కేసులో లెనిన్ గ్రాడ్ నగర నాయకత్వంలో ఉన్న పార్టీ, సోవియట్ కార్యకర్తలు కుజ్నెట్సోవ్, పోప్కోవ్, కపూస్టిన్ తదితరులను అరెస్టు చేసి శిక్షించిన సంగతి అందరికీ తెలుసు. 1950 నవంబరులో అబకుమోవ్ ఆదేశాలననుసరించి అరెస్టయిన ప్రొఫెసర్ ఎటింగర్ ను విచారించే బాధ్యత రియుమిన్ కు అప్పగించబడింది. ఎ. యస్. షెర్బకోవ్ కు చికిత్స చేసిన వైద్యులలో ఎటింగర్ ఒకడని తెలిసిన రియుమిన్ చట్టవిరుద్ధ విచారణ పద్ధతులను ఉపయోగించి, ఎ. యస్. షెర్బకోవ్ కు తప్పుడు చికిత్స చేశారనీ, ఆ కారణంగా అతను మరణించారనీ ఎటింగర్ చేత బలవంతంగా

ఒప్పుకోలు అంగీకరింపచేశాడు.'

Lavrentii Beriia. 1953. Stenogramma iul' skogo plenuma TsK KPSS I drugie dokumenty. Moscow, 1999, pp. 64-66.

'లెనిన్ గ్రాడ్ సంఘటన'లో అరెస్టులకు, శిక్షలకు, మరణాలకు స్టాలిన్ ను నిందించిన కృశ్చేవ్, 1957 జూన్ లో స్టాలిన్, వొజ్నె జెన్స్కి తదితరుల అరెస్టులను వ్యతిరేకించాడని చెప్పాడు.

'కృశ్చేవ్: మాలెంకోవ్, నీకు ఇది తెలుసు – మాలటోవ్, మికోయాన్, సబురోవ్, పెర్వీఖిన్ లకు కూడా తెలుసు....నేను పేర్కొన్న కామ్రేడ్లు అందరికీ వోజ్నెజెన్స్కి, కుజ్నెట్సోవ్ ల అరెస్టులను స్టాలిన్ వ్యతిరేకించాడని తెలుసు. అతను అరెస్టులను వ్యతిరేకించాడు. ఆ జెస్యూటికల్ పశువులు, బెరియా, మాలెంకోవ్ లు, స్టాలిన్ మీద ఒత్తిడి తీసుకు వచ్చి వోజ్నెజెన్స్కి, కుజ్నెట్సోవ్, పోపోవ్ ల అరెస్టు, మరణశిక్షకు కారణమయ్యారు. మాలెంకోవ్, నీ చేతులకు రక్తం అంటుకుంది, నీ మనస్సు మలినమైంది. నువ్వు ఒక అధముడివి.

మాలెంకోవ్: నువ్వు నన్ను నిందిస్తున్నావు.

కృశ్చేవ్: స్టాలిన్ నా ఎదురుగా అన్నాడు, ఇతరులు కూడా ఇది విన్నారు – స్టేట్ బ్యాంకులో పదవిలో వోజ్నెజెన్స్కి ని ఎందుకు నియమించకూడదు? దీనికి సంబంధించి ప్రతిపాదనలు ఎందుకు లేవు? కాని బెరియా, మాలెంకోవ్ లు వోజ్నెజెన్స్కి, కుజ్నెట్సోవ్, పోపోవ్ తదితరులు నేరస్తులని స్టాలిన్ ముందు ఒక కేసు ఉంచారు. ఎందుకని? ఎందుకంటే ఒక సమయంలో స్టాలిన్, అర్హత ఉన్నా లేకపోయినా, మాలెంకోవ్ బదులు కుజ్నెట్సోవ్ ను ఉన్నత పదవిలోకి ప్రమోట్ చేశాడు, వోజ్నెజెన్స్కిని సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ అధ్యక్షుడిని చేద్దామనుకున్నాడు. అందుకని వాళ్ళ తలలు తెగాయి.

- Malenkov, Molotov, Kaganovich 1957. Stenogramma iun'o kogo plenuma TsK KPSS I drugie dokumenty. Moscow, 1998, pp. 201-02, emph. Added GF.

41. మింగ్రెలియన్ విషయం

కృశ్చేవ్:

'జార్జియాలో ఉందని చెప్పబడిన మింగ్రెలియన్ జాతివాద సంస్థ కేసు కూడా

ఇటువంటిదే. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ నవంబరు 1951లోనూ మార్చి 1952లోనూ ఈ విషయం గురించి తీర్మానాలు చేసిన సంగతి అందరికీ తెలుసు. పాలిట్ బ్యూరోలో ముందు చర్చలు జరుగకుండా ఈ తీర్మానాలను ఆమోదించడం జరిగింది. స్టాలిన్ స్వయంగా ఈ తీర్మానాలను డిక్టేట్ చేశాడు. ఈ తీర్మానాలు విశ్వాసపాత్రులైన కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తీవ్రమైన ఆరోపణలు చేశాయి. తప్పుడు పత్రాల ఆధారంగా, జార్జియాలో ఒక జాతివాద సంస్థ ఉన్నట్లు, సామ్రాజ్యవాద దేశాల సహకారంతో ఆ రిపబ్లిక్ లోని సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు రుజువు చెయ్యడం జరిగింది.

'జార్జియాలో లంచగొండితనం, 'బరామియాలో పార్టీ వ్యతిరేక ముఠా' ల గురించి 1951 నవంబరు 9న పాలిట్ బ్యూరో జారీ చేసిన డిక్రీల ప్రచురణ నోట్స్ లో ఇలా ఉంది:

'పాలిట్ బ్యూరో సమావేశాల రికార్డు మాతృక (original)లో పొస్క్రిబిషేవ్ (స్టాలిన్ పెర్సనల్ సెక్రటరీ – గ్రో.ఫ) రాసిన డిక్రీ కాపీ ఒకటి ఉంది. టైపు చెయ్యబడిన, స్టాలిన్ సరిదిద్దిన చిత్తుప్రతి కాపీ కూడా ఉంది.'

డిక్రీకి స్టాలిన్ అనేక సవరణలు చేశాడు. అదే ప్రచురణలో 1952 మార్చి 27 తేదీ గల మరో నోటులో – ఈ మారు జార్జియన్ కమ్యూనిస్టు పార్టీలో పరిస్థితి గురించి పాలిట్ బ్యూరో డిక్రీ కి సంబంధించిన నోటులో – ఇలా ఉంది:

'పాలిట్ బ్యూరో సమావేశ చర్చల రికార్డు మాతృకలో, డిక్రీ చిత్తుప్రతి శీర్షికలో స్టాలిన్ ఇలా రాశాడు. 1952 మార్చి 25, మార్చి 27 తేదీలలో జరిగిన పాలిట్ బ్యూరో సమావేశాలలో చర్చల ఫలితంగా డిక్రీ తయారైంది. (వక్కాణింపు నాది – గ్రో.ఫ)

These texts and the relevant context are from the work Politbiuro TsK VKP (b) I Soviet Ministrov SSSR 1945-1953. Ed. Khlevniuk, O.V. et al. Moscow: ROSSPEN, 2002, pp. 351 and 354. These pages and the releant context (texts of decrees) are now at

http://chss.montclair.edu/english/furr/research/mingrelianres.pdf.

బోరిస్ సొకొలోవ్, 2003 ఏప్రిల్ 10 Rossiiskaia Gazeta లో:

'1953 ఏప్రిల్ 10న 'యు.యస్.యస్.ఆర్., జార్జియన్ యస్.యస్.ఆర్ మాజీ రాజ్య భద్రత మంత్రులు సోవియట్ చట్టాలను అతిక్రమించడం గురించి' సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ డిక్రీ ఒకటి వెలువడింది. ఈ డిక్రీ, జార్జియాలో

ఒక మింగ్రెలియన్ జాతివాద సంస్థ గురించి 1951 నవంబరు 9న, 1952 మార్చి 27న జారీచేసిన డిక్రీని రద్దు చేసింది. ఇంతకుముందు అరెస్టయిన జార్జియన్ నాయకులను విడుదల చేశారు. కాని వెంటనే వారిలో చాలామందిని బెరియాతో సంబంధాలున్నాయనే ఆరోపణ మీద తిరిగి అరెస్టు చేశారు.'

న్యూ లీడర్ ప్రచురణకు బోరిస్ నికోలయేవస్కీ నోటు:

51. 'మింగ్రెలియన్ కుట్ర' గురించి కృశ్చేవ్ ప్రకటన 1952లో జార్జియాలో జరిగిన ప్రక్షాళన గురించి వివరిస్తుంది. 'లెనిన్ గ్రాడ్ కేసు' లాగా 'మింగ్రెలియన్ కేసు' కూడా బెరియా, అబకుమోవ్ ల కల్పనేనని అర్థం వచ్చేటట్లు చెప్పాడు, కాని ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన వక్రీకరణ. 1951 నవంబరులో బెరియా బద్ధ శత్రువులలో ఒకడైన యస్.డి. ఇగ్నటేవ్ దేశ భద్రతా శాఖ మంత్రిగా నియమించబడ్డాడు. ఆ కారణంగా 'మింగ్రెలియన్ కేసు' బెరియాను ఉద్దేశించిన దెబ్బ అని అప్పుడు ప్రచారం జరిగింది. మింగ్రెలియన్ కేసూ, ఆ తర్వాత జార్జియాలో జరిగిన ప్రక్షాళనలు (ఏప్రిల్, సెప్టెంబరు, నవంబరు 1952) బెరియాను బలహీనపరిచి, 'రెండో యఝోవిశ్చినా (యఝోవ్ ఉన్మాదం – అను)'కు దారి సుగమం చేశాయి. ఈ రెండో యఝోవిశ్చినా 1952 నవంబరులో 19వ పార్టీ కాంగ్రెసు తర్వాత 'డాక్టర్ల కుట్ర'తో ప్రారంభమైంది.'

కృశ్చేవ్ చెప్పినదాని ప్రకారం, ఇగ్నటేవ్ ప్రసంగ శ్రోతలలో ఒకడు:

'ఇక్కడ ఈ కాంగ్రెస్ డెలిగేట్ గా మాజీ దేశ భద్రతా శాఖ మంత్రి, కామ్రేడ్ ఇగ్నటేవ్ ఉన్నాడు.' (పే. 38)

కృశ్చేవ్ సభ్యుడిగా ఉన్న ప్రిసైడియం, మింగ్రెలియన్ కేసు, డాక్టర్ల కుట్ర కేసు తదితర విషయాలలో తప్పుడు కేసులు బనాయించినందుకు ఇగ్నటేవ్ ను తొలగించింది. బెరియా నివేదికలను (రష్యన్ భాషలో) చూడండి:

http://chss.montclair.edu/english/furr/research/mingrelianaff.pdf.

42. యుగోస్లోవియా

కృశ్చేవ్:

'యుగోస్లోవియాతో సంఘర్షణ తలెత్తడానికి కారణాలను కేంద్ర కమిటీ జులై ప్లీనం వివరంగా అధ్యయనం చేసింది. ఈ విషయంలో స్టాలిన్ పాత్ర

సిగ్గుపడవలసినదిగా ఉంది. పార్టీల మధ్య చర్చల ద్వారా కామ్రేడ్స్ పరిష్కరించలేని సమస్యలేవీ 'యూగోస్లోవియా వ్యవహారం' లో లేవు. ఈ 'వ్యవహారం' తలెత్తడానికి తగిన ఆధారమేమీ లేదు. ఆ దేశంతో సంబంధాలు చెడిపోకుండా నిరోధించడం పూర్తిగా సాధ్యమే. దీనర్థం యూగోస్లోవియా నాయకులు తప్పులు చెయ్యలేదని కాని, వాళ్ళలో లోపాలు లేవని కాని కాదు. కాని ఈ తప్పులను, లోపాలను స్టాలిన్ వికృతంగా వెయ్యింతలు చేశాడు. ఫలితంగా ఒక మిత్ర దేశంతో సంబంధాలు తెగిపోయాయి.'

1953 జూలై లో కృశ్చేవ్, ఇతర ప్రిసైడియం సభ్యులూ యుగోస్లోవియాతో సంబంధాలు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నందుకు బెరియా మీద దాడి చేశారు – అంటే సోవియట్ రష్యా, యూగోస్లోవియాల మధ్య సంబంధాలు కమ్యూనిస్టు దేశాల మధ్య సంబంధాలుగా ఉండాలని వారు భావించలేదు.

'మాలటోవ్: కామ్రేడ్ మాలెంకోవ్ లేఖ చిత్తుప్రతిని చదివాడు – 'కామ్రేడ్ టిటో' కు బదులు 'కామ్రేడ్ రాంకోవిచ్' అని చదివాడు. ఈ లేఖతో బెరియా తప్పు చేస్తూ దొరికిపోయాడు. బెరియా స్వహస్తాలతో ఈ లేఖను వారికి రాశాడు. ఈ ప్రశ్నను ప్రిసైడియం చర్చించకూడదని అతను భావించాడు. బెరియా ఎటువంటి మనిషి?

రెండు దేశాలూ రాయబారులను నియమించాయి, నిజమే.

మాలెంకోవ్: మనం సంబంధాలను సాధారణీకరించాలని కోరుకున్నాం.

మాలటోవ్: మన సంబంధాలను సాధారణీకరించాలని కోరుకున్నాం....ఇతర బూర్జువా ప్రభుత్వాలతో ఎటువంటి సంబంధాలుంటాయో అటువంటి సంబంధాలను యూగోస్లోవియాతో ఏర్పరుచుకోవడం అవసరమని మనం నిర్ణయించాం....ఇక్కడ ఇది ఏమిటి: 'కామ్రేడ్ రాంకోవిచ్, కామ్రేడ్ బెరియా నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు అందజెయ్యడానికి నేను ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను. ఈ దృక్కోణంతో కామ్రేడ్ టిటో కూడా ఏకీభవిస్తే సమంజసంగా ఉంటుందని కామ్రేడ్ టిటోకు తెలియజెయ్యమని కోరుతున్నాను.....' మొదలైనవి. ఇదంతా ఏమిటి?

.....

అతనికి విదేశీ పెట్టుబడిదారుల మద్దతు లభించి ఉండవచ్చు. టిటోలు, రాంకోవిచ్ లు పెట్టుబడిదారుల ఏజెంట్లు. బెరియా వాళ్ళ దగ్గరనుంచి నేర్చుకున్నాడు. మన దగ్గరనుండి తిన్నగా వాళ్ళ దగ్గరకు వెళ్ళిపోయాడు.

...

దీనర్థం – సోవియట్ యూనియన్ శత్రువులలా ప్రవర్తిస్తున్న రాంకోవిచ్, టిటోలతో ఒక అంగీకారానికి రావడానికి బెరియా ప్రయత్నం అర్థం ఏమిటో స్పష్టం కావడం లేదా? ప్రభుత్వానికి తెలియకుండా బెరియా రహస్యంగా తయారు చేసిన ఈ లేఖ సోవియట్ ప్రభుత్వాన్ని వెన్నుపోటు పొడవడానికీ, సామ్రాజ్యవాద శిబిరానికి ప్రత్యక్షంగా సహకరించడానికీ మరో తీవ్ర ప్రయత్నమని స్పష్టం కావడం లేదా? బెరియా విదేశీ శిబిర ఏజెంటు అనీ, వర్గ శత్రువు ఏజెంటు అనీ నిర్ణయానికి రావడానికి ఈ ఒక్క వాస్తవం చాలు.'

Lavrentiii Beria. 1953. Stenogramma iul'○kogo plenuma TsK KPSS I drugie dokumenty. Moscow, 1999. Pp. 103-4; 246.

43. డాక్టర్ల కుట్ర

కృశ్చేవ్:

'డాక్టర్ల కుట్ర వ్యవహారం' కూడా మనం గుర్తు చేసుకుందాం (హాలులో కలకలం). వాస్తవానికి లేడీ డాక్టర్ తిమాషుక్ ప్రకటన తప్ప 'కుట్ర' అనేది ఏదీ లేదు. బహుశా ఎవరో ఆవిడను స్టాలిన్ కు లేఖ రాయమని ఆదేశించి ఉంటారు, లేదా ప్రేరేపించి ఉంటారు (ఆవిడ అనధికారికంగా రాజ్య భద్రతా సంస్థలతో పని చేస్తోంది). ఈ లేఖలో ఆవిడ, డాక్టర్లు వైద్య చికిత్సలో తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నారని ఆరోపించింది.

సోవియట్ యూనియన్ లో డాక్టర్ కుట్రదారులున్నారని వెంటనే ఒక నిర్ణయానికి రావడానికి స్టాలిన్ కు అటువంటి లేఖ చాలు. ప్రముఖ మెడికల్ స్పెషలిస్టులను అరెస్టు చెయ్యమని అతను ఆదేశించాడు. అరెస్టయిన వ్యక్తుల విచారణ ఎలా జరపాలి, వారిని ఎలా ప్రశ్నించాలి అన్న విషయాల గురించి అతను స్వయంగా సలహా ఇచ్చాడు. ఎకడమీషియన్ వినోగ్రదోవ్ కు సంకెళ్ళు వేయాలనీ, మరొక వ్యక్తిని కొట్టాలనీ అతను చెప్పాడు. ఇక్కడ ఈ కాంగ్రెస్ లో ఒక డెలిగేట్ గా మాజీ దేశ భద్రత శాఖ మంత్రి కామ్రేడ్ ఇగ్నటేవ్ ఉన్నాడు. స్టాలిన్ అతనితో మొరటుగా ఇలా అన్నాడు: 'నువ్వు డాక్టర్ల దగ్గరనుండి ఒప్పుకోళ్ళు సంపాదించకపోతే, నీ తల తీసేస్తాం.'

విచారణ జరుపుతున్న న్యాయమూర్తిని స్టాలిన్ స్వయంగా పిలిచి ఎలాంటి

విచారణ పద్ధతులను ఉపయోగించాలో ఆదేశాలు, సలహాలు ఇచ్చాడు. ఈ పద్ధతులు చాలా సరళమైనవి – కొట్టు, మళ్ళీ కొట్టు, ఇంకో సారి కొట్టు.

డాక్టర్లు అరెస్టయిన కొద్ది కాలం తర్వాత, పాలిట్ బ్యూరో సభ్యులైన మేము డాక్టర్ల నేరాంగీకార పత్రాలను అందుకున్నాం. ఈ పత్రాలను అందరికీ ఇచ్చిన తర్వాత స్టాలిన్, 'పిల్లి పిల్లల్లా మీరు గుడ్డివాళ్ళయిపోయారు. నేను లేకపోతే ఏమవుతుంది? మీకు శత్రువును ఎలా గుర్తించాలో తెలియదు కనుక దేశం నాశనమైపోతుంది. '

ఏ వాస్తవాల మీద విచారణ ఆధారపడి ఉందో సరిచూడడానికి అవకాశం లేకుండా కేసును తయారు చెయ్యడం జరిగింది. నేరాలను ఆమోదించిన వ్యక్తులను కలిసి వాస్తవాలను సరిచూడడానికి ఏ అవకాశం లేదు.

అయినా అరెస్టయిన డాక్టర్ల కేసు సందేహాస్పదమైనదని మేము అనుకున్నాం. ఈ వ్యక్తులలో కొంతమంది మాకు వ్యక్తిగతంగా తెలుసు. ఎందుకంటే ఆ వ్యక్తులు ఒకప్పుడు మాకు వైద్యం చేశారు. స్టాలిన్ మరణం తర్వాత మేము ఈ 'కేసు'ను పరిశీలించినప్పుడు, మొదలు నుండి తుది దాకా ఈ కేసు కల్పితమని మేము కనుగొన్నాం.

ఈ నీచమైన 'కేసు' స్టాలిన్ కుట్రే, కాని ఈ కేసును తుది దాకా (అతను భావించిన 'తుది') తీసుకువెళ్ళడానికి అతనికి వ్యవధి చిక్కలేదు. ఆ కారణంగా డాక్టర్లు ఇంకా బతికే ఉన్నారు. ఇప్పుడు అందరికీ పునరావాసం కల్పించబడింది. ఇంతకు ముందు పని చేసిన స్థానాలలోనే వాళ్ళు పని చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులతో సహా ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులకు వైద్యం చేస్తున్నారు. వారి పట్ల మాకు పూర్తి నమ్మకం ఉంది. ఇంతకు ముందు లాగానే వారు తమ విద్యుక్త ధర్మాలను నిజాయితీతో నిర్వహిస్తున్నారు.

స్టాలిన్ విశ్వాసాన్ని పొందిన మన పార్టీ శత్రువు, విదేశీ గూఢచార శాఖల ఏజెంటు అయిన బెరియా, అసహ్యకరమైన, అవమానకరమైన వివిధ కేసుల సృష్టిలో చాలా నీచమైన పాత్ర పోషించాడు.'

యు.యస్.యస్.ఆర్ పతనం తర్వాత డా. తిమాషుక్ లేఖలన్నింటినీ ప్రచురించడం జరిగింది.[252] ఆమెకు 'డాక్టర్ల కుట్ర'తో ఏ మాత్రం సంబంధం లేదు. పాలిట్ బ్యూరో సభ్యుడు ఆంద్రీ ఝుడ్నోవ్ అనారోగ్యంగా ఉన్నప్పుడు 1948లో అతనికి చేసిన చికిత్సకు, లేదా తప్పుడు చికిత్సకు, సంబంధించి మాత్రమే తాను గమనించినది ఆమె లేఖలలో రాసింది.

వాస్తవానికి 'డాక్టర్ల కుట్ర' కేసు ముగించినది బెరియా. బహుశా స్టాలిన్ సలహా మీద అతను ఈ కేసు ముగించి ఉండవచ్చు.

1953 ఏప్రిల్ 1న బెరియా ప్రిసైడియంకు సమర్పించిన నివేదిక నుండి కొన్ని భాగాలు:

'యు.యస్.యస్.ఆర్. దేశ భద్రత శాఖ (= MGB, గ్రో.ప) మాజీ మంత్రి కామ్రేడ్ ఇగ్నటేవ్ తన బాధ్యతను నిర్వర్తించలేదు, విచారణ మీద అవసరమైన నియంత్రణ లేదు, రియుమిన్, మరికొంతమంది MGB కార్యకర్తలకు అండగా నిలబడ్డాడు. ఇది అవకాశంగా తీసుకుని రియుమిన్ తదితరులు అరెస్టయిన వ్యక్తులను దారుణంగా హింసించారు, ఇష్టం వచ్చినట్లు విచారణ విషయాలను వక్రీకరించారు.

.....

4) యు.యస్.యస్.ఆర్. దేశ భద్రత శాఖ మాజీ మంత్రి కామ్రేడ్ ఇగ్నటేవ్ యస్. డి. బాధ్యతకు సంబంధించిన విషయాన్ని సమీక్షించడానికీ, భవిష్యత్తులో యం.వి.డి. సంస్థలు సోవియట్ చట్టాలను అలా అతిక్రమించడం మళ్ళీ జరుగకుండా నిరోధించడానికీ యు.యస్.యస్.ఆర్. ఆంతరంగిక వ్యవహారాల మంత్రాలయం చర్యలు తీసుకుంది.

డాక్టర్ల కుట్ర గురించి 1953 ఏప్రిల్ 3న ప్రిసైడియం తీసుకున్న నిర్ణయం నుండి ఒక భాగం:

'3. దేశ భద్రత శాఖ చాలా మొరటుగా సోవియట్ చట్టాలను అతిక్రమించడం గురించీ, తప్పుడు విచారణ పత్రాలను అనుమతించడం గురించీ యు.యస్.యస్.ఆర్. దేశ భద్రత శాఖ మాజీ మంత్రి కామ్రేడ్ ఇగ్నటేవ్ యస్. డి. నుండి ఒక వివరణను కోరాలని సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్రిసైడియం ప్రతిపాదించింది.'

-Lavrentii Beria, 1953. Pp. 21-25.

సోవియట్ ప్రభుత్వంతో విభేదించే అసమ్మతివాది ర్యోర్స్ మెద్వెదేవ్, పత్రికలలో 'డాక్టర్–విధ్వంసకారుల'ను నిందించడాన్ని, స్టాలిన్ స్వయంగా ఆపుచేసి ఉంటాడని భావించాడు:

'స్టాలిన్ ఫిబ్రవరి 27 సాయంత్రం కాని, ఫిబ్రవరి 28 ఉదయం కాని, ప్రావ్దా పత్రికకు ఫోను చేసి, యూదు వ్యతిరేక వ్యాసాల, 'డాక్టర్ల కుట్ర'కు సంబంధించిన ఇతర సమాచారాలన్నింటి ప్రచురణను నిలుపు చేశాడని మనం భావించవచ్చు.....ఆ కాలంలో సోవియట్ యూనియన్ లో, ప్రావ్దా

సంపాదకుడికి కాని, సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ఏజిటేషన్–ప్రాపగాండా శాఖకు కాని, ఒక్క టెలిఫోను కాల్ చేసి అధికార విధానాన్ని మార్చగల ఒకే ఒక వ్యక్తి ఉన్నాడు.....స్టాలిన్ మాత్రమే ఇది చెయ్యగలడు....'

మెద్వెదేవ్ ఈ క్రింది విషయాన్ని కూడా నొక్కి చెప్పాడు:

'స్టాలిన్ జీవిత చరిత్ర పుస్తకాలు దాదాపు అన్నింటిలోనూ అతని ఏంటీ – సెమిటిజం (యూదు మత వ్యతిరేకత) గురించి చదువుతాం. ఈ వ్యతిరేకత మత సంబంధమైనది కాని, జాతి సంబంధమైనది కాని, సంస్కృతి సంబంధమైనది (bytovym = based on lifestyle or mores -- GF) కాని, కాదు. అది రాజకీయమైనది, ఏంటీ–జియోనిజంలో వ్యక్తీకరించబడినది, యూదుమతస్తులను ద్వేషించడం (iiudofobii) కాదు.'

- ZH.A. Medvedev. Stalin I evreiskaia problema. Noviy analiz. Moscow: Pravacheloveka, 2003, pp. 216-7.

సూటిగా చెప్పాలంటే మెద్వెదేవ్, స్టాలిన్ ఏ మాత్రం ఏంటీ–సెమిటిక్ కాదని ధృవపరిచాడు. ఎందుకంటే ఇజ్రాయిల్ దేశంతో సహా, మత, మతరహిత యూదులలో జియోనిజం వ్యతిరేకత ఉమ్మడిగా ఉంది.

– స్వెత్లానా ఆల్లీలుయేవా (స్టాలిన్ కూతురు – అను):

'స్టాలిన్ జీవితంలో ఆఖరి శీతాకాలంలో 'డాక్టర్ల కుట్ర' కేసు సంభవించింది. సంఘటనలు జరుగుతున్న తీరు పట్ల నాన్న చాలా ఆవేదన చెందాడని వాలెంటినా వాసిలేవ్నా నాతో తర్వాత చెప్పింది. భోజనాల సమయంలో ఈ విషయం గురించి చర్చ ఎలా జరిగినది ఆమె వింది. భోజనాల సమయంలో ఆమె ఎప్పుడూ వడ్డిస్తుండేది. నాన్న, వారి (డాక్టర్ల – అను) 'నీతిబాహ్యత (dishonorableness)' ను తాను నమ్మనని అన్నాడు. అలా జరగదన్నాడు. డా. తిమాషుక్ ఆరోపణలు తప్ప మరే 'రుజువు' లేదు అన్నాడు.'

- Twenty Letters to a Friend, Letter 18.

44. బెరియా

కృశ్చేవ్:

'అసహ్యకరమైన, సిగ్గుమాలిన కేసులు బనాయించడంలో, మన పార్టీకి కరడు గట్టిన శతృవు, విదేశ గూఢచార సంస్థ ఏజెంటు అయిన బెరియా, స్టాలిన్

విశ్వాసం పొంది, చాలా నీచమైన పాత్ర పోషించాడు.'

1953 కేంద్ర కమిటీ ప్లీనంలో మికోయాన్:

'అతను గూఢచారి అని కాని, విదేశ ప్రభుత్వాలనుంచి అతనికి ఆదేశాలు అందేవని కాని, మన దగ్గర ప్రత్యక్ష సాక్ష్యం లేదు.....'

- Lavrentii Beria. 1953. Stenogramma iiul'skogo plenuma TsK KPSS I drugie dokumenty. Ed. Naumov, V., IU. Sigachev. Moscow: Mezhdunarodnyi Fond 'Demokratiia', 1999, p. 174.

కృశ్చేవ్:

'జర్మన్ సమస్యను చర్చిస్తున్నప్పుడు, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ లో సోషలిజం నిర్మాణాన్ని చేపట్టకూడదని, పశ్చిమ దేశాలకు లొంగి ఉండాలని చెప్పినప్పుడు, బెరియా సామ్రాజ్యవాదుల ఏజెంటుగా వెల్లడయ్యాడు. దీనర్థం ఒక కోటి 80 లక్షలమంది జర్మన్లను, అమెరికన్ సామ్రాజ్యవాదుల పాలనకు వదలివెయ్యడం. 'మనం ఒక తటస్థ ప్రజాస్వామ్య జర్మనీని నిర్మించాలి.' అన్నాడు బెరియా.

బెరియా నేరపూరిత, దేశద్రోహ కార్యకలాపం, విదేశీ గూఢచార సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకోవడం, అంతర్యుద్ధ కాలంలో ప్రారంభమైందని న్యాయస్థానం ధృవపరిచింది. 1919 లో యల్. పి. బెరియా బాకూలో ఉన్న సమయంలో, అజర్ బైజాన్ విప్లవ ప్రతీఘాత ముసావత్ ప్రభుత్వ సీక్రెట్ ఏజెంటుగా పని చెయ్యడానికి అంగీకరించడంతో అతని దేశద్రోహ కార్యకలాపం ప్రారంభమైంది. ఈ గూఢచార సంస్థ ఇంగ్లీషు గూఢచార సంస్థల అధీనంలో పని చేస్తుండేది.

1919లో బాకూలోని విప్లవ కార్మికోద్యమానికి వ్యతిరేకంగా క్రియాశీలంగా సంఘర్షిస్తూ బెరియా, అజర్ బైజాన్ లో ముసావత్ ప్రభుత్వ విప్లవ ప్రతీఘాత గూఢచార సంస్థలో ఒక సీక్రెట్ ఏజెంటుగా చేరాడు. ఒక విదేశీ గూఢచార సంస్థతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఆ తర్వాత అతను సీక్రెట్ ఏజెంటుగా వెల్లడై, అరెస్టయ్యేవరకూ విదేశీ గూఢచార సంస్థలతో నేరపూరిత రహస్య సంబంధాలు కలిగే ఉన్నాడు....

- Lavrentii Beria, pp. 238; 388; 390.

కగనోవిచ్:

'నేను ఒక విషయం చెబుతాను. బెరియాకు సామ్రాజ్యవాద దేశాలతో

సంబంధాలున్నాయనీ, అతను ఒక గూఢచారి అనీ చేసిన ఆరోపణలను రుజువుచేసే ఏ పత్రాలనూ మాకు ఎన్నడూ ఇవ్వలేదు. నేను కాని, మాలటోవ్ కాని అటువంటి పత్రాలను ఎన్నడూ చూడలేదు.'

నేను (ఛుయెవ్) మాలటోవ్ ను అడిగాను: 'అతను గూఢచారా?' మాలటోవ్ సమాధానమిచ్చాడు: 'ఒక ఏజెంటు, గూఢచారి కానక్కర్లేదు.'

కగనోవిచ్ ఇలా అన్నాడు: నేను మాలటోవ్ ను అడిగాను – బెరియా సామ్రాజ్యవాదుల ఏజెంటు అనే ఆరోపణకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా నీ దగ్గర ఉన్నాయా? అతను అన్నాడు: ఏమీ లేవు. వాళ్ళు మాకు అటువంటి పత్రాలను అందజెయ్యలేదు. ఆ పత్రాలు లేవు. అదీ విషయం. విచారణ సమయంలో అటువంటి పత్రాలున్నాయని చెప్పారు.'

- Chuev, Feliks. Tak govoril Kaganovich. Ispoved' Stalinskogo apostola. Moscow: 'Otechestvo', 1992, p. 66. Same texst in Chuev, Kaganovich, Shepilov. Moscow: OLMA-Press, 2001, pp. 83-84.

చుయేవ్ కు చెబుతూ మాలటోవ్ ఏకీభవించాడు:

'ఈ రోజు వరకూ బెరియా విదేశీ గూఢచార సంస్థ ఏజెంటా, కాదా అని చర్చిస్తూనే ఉన్నారు'

అతను ఏజెంటు కాదని నేను అనుకుంటున్నాను, అన్నాడు మాలటోవ్.'

- Chuev, Molotov: Poluderzhavniy Vlastelin. Moscow: OLMA-Press, 2000, p. 409:

అంతిమంగా బెరియాను అరెస్టు చెయ్యడం కాని, హత్య చెయ్యడం కాని, జరిగిన ప్రిసైడియం సమావేశంలో మాలెంకోవ్ ప్రసంగ చిత్తు ప్రతి అంతకంటే స్పష్టంగా చూపిస్తుంది. ఈ చిత్తుప్రతిలో మాలెంకోవ్ ఈ క్రింది ప్రతిపాదనలను ప్రిసైడియం సమావేశంలో ప్రవేశపెడదామనుకున్నాడు:

a) MVD - ఈ పదవిని మరొకరికి (క్రుగ్లోవ్)కు ఇవ్వాలి, కేంద్ర కమిటీ....

b) (బెరియాను) కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ డిప్యూటీ ఛెయిర్మన్ పదవినుంచి బర్తరఫ్ చేసి పెట్రోలియం పరిశ్రమ మంత్రిగా నియమించాలి.

- Lavrentii Beria, p. 70.

కాని ఈ ప్రసంగ చిత్తుప్రతి ప్రారంభంలో మాలెంకోవ్ 'vragi' – శత్రువులు MVD ను ఉపయోగించడం గురించి ప్రస్తావించాడు. ఇది బెరియా పట్ల తీవ్ర వ్యతిరేకతను సూచిస్తుంది.

వాస్తవానికి ప్రిసైడియం సభ్యులకు (లేదా మాలెంకోవ్, కృశ్చేవ్ లతో సహా కొంతమందికి) ఇబ్బంది కలిగించిన విషయం, ప్రిసైడియం సభ్యుల, ఇతర పార్టీ నాయకుల కార్యకలాపాలపై MVD పర్యవేక్షణ. దీనర్థం సోవియట్ ప్రభుత్వం, పార్టీ కంటే ఉన్నత స్థానంలో ఉంది. పార్టీ నాయకులు చట్టానికి జవాబుదారీగా ఉండాలి. ఇది అమెరికాలో, FBI ఉన్నత స్థాయి ప్రభుత్వ నాయకులను విచారించడం వంటిది.

> 'బెరియాకు వ్యతిరేకంగా ఏ నిర్దిష్ట ఆరోపణలూ చెయ్యకపోయినా 1953 జూన్ 26వ తేదీన కేంద్ర కమిటీ ప్లీనం సమావేశంలో అతన్ని అరెస్టు చెయ్యడం జరిగింది (గమనిక: ఇది తప్పు. ఈ సమావేశం కేంద్ర కమిటీ ప్రిసైడియం సమావేశమని భావించబడుతోంది – గ్రో.ఫ). అతన్ని వ్యతిరేకించిన వారికి ఇది అర్థమైంది. ప్రారంభంలో కృశ్చేవ్ కూడా, విచారణను కొనసాగించడానికి వీలుగా బెరియాను 'డిటెయిన్' చెయ్యడం గురించి మాత్రమే మాట్లాడాడు. 'నేను అతన్ని 'డిటెయిన్' చెయ్యమని అన్నాను. ఎందుకంటే మనం అతనికి వ్యతిరేకంగా ఏ ప్రత్యక్ష నేరారోపణలు చెయ్యలేదు. అతను ముస్సావత్ ఏజెంటు అని నేను అనుకోగలను కాని కామెన్ స్కీ దీన్ని గురించి మాట్లాడాడు. ఈ వాస్తవాలు సరియైనవా కావా అని ఎవరూ సరిచూడలేదు.' బెరియాను అతని పదవి నుంచి తొలగించాలని మాత్రమే ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనను మాలటోవ్ వ్యతిరేకించినట్లు కనుపిస్తోంది. బెరియాను స్వేచ్ఛగా వదిలేస్తే ప్రమాదం అని అతను భయపడ్డాడు: 'బెరియా చాలా ప్రమాదకరమైన వ్యక్తి. మనం మరిన్ని తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేను అనుకుంటున్నాను.' n. 16: 'బెరియానుంచి ఏ ప్రమాదం కలుగకుండా ప్రిసైడియం కామ్రేడ్స్ ముందస్తు అరెస్టు చేశారు. అతనంటే వాళ్ళు చాలా భయపడ్డారు. తర్వాత విపరీతంగా ప్రచారం చెయ్యబడ్డా నిజానికి 'బెరియా కుట్ర' అనేది లేదు. స్టాలిన్ కు అత్యంత విశ్వాస పాత్రుడైన శిష్యుడిని ఎందుకు అరెస్టు చెయ్యాల్సి వచ్చిందనేది ప్రజలకు వివరించడానికి ఈ కుట్ర కథ అల్లారు.' Interview with M. Smirtiukov, Kommersant-Vlast (a business newspaper) August 2, 2000.

- Piotr Vagner, in Arkhiv. No.20, 2002. At http://history.machaon.ru/all/number_14/analiti4/vagner_print/index.Html; Smirtiukov article at http://www.kommersant.ru/doc.aspx?DocsID=16455

45. బెరియా, ముస్సావత్ తో పని చెయ్యడం గురించి కామిన్స్కీ

కృశ్చేవ్:

'బెరియా పార్టీ శత్రువు అనడానికి ఏమైనా సంకేతాలున్నాయా? ఉన్నాయి. 1937లోనే, ఒక కేంద్ర కమిటీ ప్లీనంలో, మాజీ ఆరోగ్య శాఖ ప్రజా కమిస్సార్ కామిన్స్కీ బెరియా ముస్సావత్ గూఢచార శాఖ తరఫున పని చేశాడని చెప్పాడు. కాని కేంద్ర కమిటీ ప్లీనం ముగిసీ ముగియకముందే కామెన్స్కీని అరెస్టు చేసి కాల్చి వేశారు. కామెన్స్కీ వెల్లడించినది స్టాలిన్ పరిశీలించాడా? లేదు, ఎందుకంటే బెరియా అంటే స్టాలిన్ కు నమ్మకం ఉంది. అది చాలు అతనికి.'

బోల్షివిక్ పార్టీ తరఫున బెరియా జాతీయవాదులలో రహస్యంగా పని చేశాడని ధృవపరుస్తూ 1937 జూన్ లో పాప్లనొవస్కీ రాసిన లేఖ:

'ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ సెక్రటరీ కామ్రేడ్ స్టాలిన్ కు –

బెరియా గురించి. 1926లో ట్రాన్స్ కకాషియన్ జి.పి.యు. అధ్యక్షుడిగా నన్ను ట్రాన్స్ కకాషియా పంపించడం జరిగింది. నేను టిఫ్లిస్ కు బయలుదేరబోయే ముందు, ఒ.జి.పి.యు. అధ్యక్షుడు, కామ్రేడ్ జెర్జెన్స్కీ నన్ను పిలిచి ట్రాన్స్ కకాషియాలో పరిస్థితి గురించి వివరంగా చెప్పాడు. అప్పుడు కామ్రేడ్ జెర్జెన్స్కీ ట్రాన్స్ కకాషియాలో నా సహచరుడు ఒకడు, కామ్రేడ్ బెరియా, ముస్సావత్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ముస్సావత్ గూఢచార నిఘా సంస్థ (Mussavat counterintelligence) తరఫున పనిచేశాడని చెప్పాడు. నేను ఈ విషయం గురించి ఏమీ గందరగోళ పడకూడదనీ, బెరియా పట్ల ఏ దురభిప్రాయం ఏర్పరుచుకోకూడదనీ చెప్పాడు. ట్రాన్స్ కకాషియన్ కామ్రేడ్స్ లో బాధ్యులైన వ్యక్తులకు బెరియా ముస్సావత్ గూఢచార నిఘా సంస్థలో పని చేస్తున్నాడని తెలుసుననీ, తనకూ, కామ్రేడ్ సెర్గో ఆర్డోనికిడ్జ్ లకు కూడా ఈ విషయం తెలుసుననీ జెర్జెన్స్కీ చెప్పాడు. నేను రెండు నెలల తర్వాత టిఫ్లిస్ చేరాను. కామ్రేడ్ సెర్గోను కలిసి కామ్రేడ్ జెర్జెన్స్కీ కామ్రేడ్ బెరియా గురించి నాకు చెప్పినదంతా చెప్పాను.

పార్టీ ఈ బాధ్యతను కామ్రేడ్ బెరియాకు అప్పగించడం వలన ముస్సావత్ గూఢచార నిఘా సంస్థలో పని చేశాడనీ, తనకూ, కామ్రేడ్ ఆర్డోనికిడ్జ్, కామ్రేడ్ కిరోవ్, కామ్రేడ్ మికోయాన్, కామ్రేడ్ నజరేతియాన్ లకూ ఈ విషయం గురించి చాలా బాగా తెలుసుననీ చెప్పాడు. ఆ కారణంగా నేను

బెరియా మీద పూర్తి విశ్వాసంతో పని చెయ్యవచ్చుననీ, తనకు (సెర్గో ఆర్డోనికిడ్జ్) బెరియా పట్ల పూర్తి విశ్వాసం ఉందనీ చెప్పాడు.

నేను ట్రాన్స్ కకాషియాలో పని చేసిన రెండు సంవత్సరాలలోనూ ఆర్డోనికిడ్జ్ అనేక మార్లు కామ్రేడ్ బెరియాను ఒక మంచి కార్యకర్తగా చాలా గౌరవిస్తాననీ, అతను ఒక ధృఢమైన కార్యకర్తగా అభివృద్ధి చెందుతాడనీ చెప్పాడు. కామ్రేడ్ బెరియా గురించి తన అంచనాను స్టాలిన్ కు తెలియజేశానని చెప్పాడు. రెండు సంవత్సరాల క్రితం కామ్రేడ్ సెర్గో నాతో సంభాషిస్తూ ఏ కారణం వల్లనో ఇలా అన్నాడు. కామ్రేడ్ బెరియా కు వ్యతిరేకంగా పోరాటంలో మితవాదుల గేంగు, అతను ముస్సావత్ గూఢచార నిఘా సంస్థలో పని చేశాడన్న వాస్తవాన్ని ఉపయోగించుకోవాలని చూస్తున్నారనీ, ఈ విషయంలో వారు ఏ మాత్రం విజయం సాధించలేరనీ చెప్పాడు.

కామ్రేడ్ స్టాలిన్ కు ఈ విషయం గురించి తెలుసా అని నేను కామ్రేడ్ సెర్గోను అడిగాను. స్టాలిన్ కు తెలుసుననీ, తను ఈ విషయం గురించి స్టాలిన్ తో మాట్లాడాననీ కామ్రేడ్ సెర్గో ఆర్డోనికిడ్జ్ సమాధానమిచ్చాడు. 25 జూన్ 1937 వి.కె.పి (బి) సిసి కేండిడేట్ పావ్లూనొవస్కీ.'

- Aleksei Toptygin, Lavrentii Beria. Moscow: Jauza, EKSMO, 2005, pp.11-12.

బెరియా ఆత్మకథ – జాతీయవాదుల మధ్య బెరియా రహస్యంగా పని చెయ్యడం గురించిన పేరాలు:

'1919 ఫిబ్రవరి నుండి 1920 ఏప్రిల్ వరకూ, నేను సాంకేతిక కార్యకర్తల సెల్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, సీనియర్ కామ్రేడ్ల ఆదేశంతో నేను ప్రాంతీయ కమిటీ కర్తవ్యాలను అనేకం నిర్వహించాను. శిక్షకుడిగా అనేక సెల్స్ లో పని చేశాను. 1919 ఆకురాలు కాలంలో నేను 'గుమ్మెత్' పార్టీ నుండి గూఢచార నిఘా సంస్థలో చేరాను. అక్కడ నేను కామ్రేడ్ ముస్సెవీ తో కలిసి పని చేశాను. 1920 మార్చిలో కామ్రేడ్ ముస్సెవీ హత్య తర్వాత నేను గూఢచార నిఘా సంస్థ పనిని విడిచి పెట్టి బాకూ కస్టమ్స్ హౌస్ లో చేరాను.'

- Beria: Konets Kar' iery. Ed. V. F. Nekrasov. Moscow: Politizdat, 1991, pp. 320-5, at page 323. Beria'o whole autobiography is online at http://chss.montclair.edu/english/furr/research/beriaautobiog.pdf

mperiia Stalina లో జాలెస్కీ:

'1920 ఏప్రిల్–మే నెలలలో బెరియా 11వ సైన్య రివల్యూషనరీ మిలిటరీ

కౌన్సిల్ కు జోడించిన ఆకాషియన్ యుద్ధరంగ రిజిస్ట్రేషన్ విభాగంలో ఒక అధికారిగా ఉండేవాడు. అక్కడనుండి జార్జియాలో రహస్యంగా పని చెయ్యడానికి అతన్ని పంపించారు. 1920 జూన్ లో అతను అరెస్టయ్యాడు, కాని సోవియట్ అధికారి యస్. యమ్. కిరోవ్ డిమాండు మేరకు అతన్ని విడుదల చేసి అజర్ బైజాన్ కు పంపించారు.'

- At http://www.hrono.ru/biograf/beria.html

1933 మార్చి 2వ తేదీన ఆర్డోనికిడ్జ్ కు బెరియా రాసిన లేఖ:

'డియర్ సెర్గో,

.....IV. లెవాన్ గోగోబెరిడ్జ్ సుఖుమిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. లకోవా, ఇతర కామ్రేడ్లు చెబుతున్నదాన్ని బట్టి కామ్రేడ్ గోగోబెరిడ్జ్ నా గురించీ, కొత్త ట్రాన్స్ ఆకాషియన్ నాయకత్వం గురించీ నీచంగా మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ముస్సావత్ గూఢచార నిఘా సంస్థలో నేను గతంలో చేసిన పని గురించి పార్టీకి తెలియదని చెబుతున్నాడు.

ముస్సావత్ గూఢచార నిఘా సంస్థలోకి పార్టీ నన్ను పంపించిందని నీకు బాగా తెలుసు. ఈ విషయాన్ని 1920 లో జరిగిన ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ సమావేశంలో నీ ఎదురుగానూ, కామ్రేడ్స్ స్టసోవా, కామిన్స్కి, మీర్జా దావూద్ గుసినోవ్, హరిమనోవ్, సార్కిస్, రుఖుల్, అఖున్దోవ్, బునియత్-జేడ్ తదితరుల ఎదురుగానూ, పరిష్కరించడం జరిగింది. (1925లో నేను ఈ విషయం గురించి ఎ.కె.బి(బి) కేంద్ర కమిటీ అధికారిక నిర్ణయాన్ని నీకు అందజేశాను. ఈ నిర్ణయం ప్రకారం నాకు పూర్తిగా పునరావాసం కల్పించబడింది - అంటే కామ్రేడ్స్ మీర్జా దావూద్ గుసినోవ్, కాసుమ్ ఇస్మాయిలోవ్ తదితరుల ప్రకటనల ద్వారా గూఢచార నిఘా సంస్థలో నా పని గురించి పార్టీకి తెలుసునని ధృవీకరించబడింది). నీకు ఈ లేఖను అందిస్తున్న కామ్రేడ్ దాతికో మరిన్ని వివరాలు చెబుతాడు.

నీ లవ్రెంటీ బెరియా

1933 మార్చి 2

- In Sovetskoe Rukovodstvo. Perepiska. 1928-1941. Moscow: ROSSPEN, 2001. No. 116, p. 204. Letter online at http://chss.montclair.edu/english/furr/research/beriatoordzhon33.pdf

ఈ విషయాన్ని 1960లలో రాసిన జ్ఞాపకాలలో కృశ్చేవ్ కూడా అంగీకరించాడు:

'....(బెరియాకు) వ్యతిరేకంగా మా దగ్గర ప్రత్యక్ష నేరారోపణలు ఏమీ లేవు.

కామిన్స్కీ చెప్పినట్లు నేను బెరియా ముసావిటిస్టుల ఏజెంటు అని అనుకోవచ్చు. కాని ఇది వాస్తవమవునా కాదా అని ఎవరూ పరిశీలించలేదు...'

Khrusche, Vremia. Liudi. Vlast'. (Vospominaniia). Kn. 2, Chast' 3. Moscow: Moskovskie Novosti, 1999. Chapter 'Posle smerti Stalina', p. 168. Also in the online edition at http://hrono.ru/libris/lib_h/hrush-48.html

46. కర్త్వేలిష్ విలి (లావ్రెంటీవ్)

కృశ్చేవ్:

'కర్త్వేలిష్ విలి, బెరియాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు లేని విషయం చాలామందికి తెలుసు. ట్రాన్స్ కకాసస్ లో కామ్రేడ్ సెర్గో (ఆర్డోనికిడ్జ్) క్రియాశీలంగా పని చేస్తున్న కాలం నుంచీ ఈ సంబంధాలు అలాగే ఉన్నాయి. కర్త్వేలిష్ విలి, ఆర్డోనికిడ్జ్ కి అత్యంత సన్నిహితుడైన అనుచరుడు. స్నేహపూర్వకమైన సంబంధాలు లేని కారణంగా బెరియా, కర్త్వేలిష్ విలికి వ్యతిరేకంగా ఒక 'కేసు' అల్లాడు. బెరియాకు వ్యతిరేకంగా కర్త్వేలిష్ విలి టెర్రరిస్టు చర్యకు పాల్పడ్డాడన్నది ఆరోపణ.'

లావ్రెంటీవ్ కర్త్వేలిష్ విలి సభ్యుడుగా ఉన్న ఒక మితవాద రహస్య ముఠాను బెరియా బట్టబయలు చేశాడు.

20 జూలై 1937

నం. 1716/s

డియర్ కోబా,

జార్జియాలో విప్లవ ప్రతీఘాతకుల విషయంలో విచారణ మరింత ముందుకుపోయింది. సోవియట్ ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా నీచమైన కుట్రలు పన్నుతున్న మరికొంతమంది కొత్త సభ్యులను కనుగొనడం జరిగింది. మితవాద విప్లవ ప్రతీఘాత సంస్థ సభ్యులుగా జి. గలోబ్లిష్ విలి, యల్. లవ్రెంటీవ్ (కర్త్వేలిష్ విలి), యస్. హెచ్. ఎలియవాల దేశద్రోహ కార్యకలాపాల గురించి వారి అరెస్టులు మరింత స్పష్టంగా వెల్లడిస్తున్నాయి....ట్రాన్స్ కకాషియన్ మితవాద విప్లవ ప్రతీఘాత కేంద్రంలో:

జార్జియా నుండి: యస్. హెచ్. ఎలియవా, ఒరాఖేలాష్విలి యమ్., యల్. లవ్రెంటీవ్, ఎనుకిడ్జ్ ఎ.

- Lubianka: Stalin I GUGB NKVD. 1937-1938. Documenty. Moscow: Materik, 2004. No. 142, p. 252. Hereafter Lubianka 2.

గూఢచార పనిలో సెర్జీవ్ కు, మాస్కోలో ముఖ్లేవిచ్, స్ట్రెల్కోవ్ ల తోనూ, దూర ప్రాచ్య ప్రాంతంలో లెవ్రెంటీవ్, డెరిబాస్, క్రుటోవ్, కొసియర్ ల తో కూడిన ప్రాంతీయ కేంద్రంతోనూ సంబంధాలుండేవి.

- Lubianka 2, No. 196, p. 347 of Sept. 11 1937 (Liushkov document)

లెవ్రెంటీవ్ అపార్టుమెంటులో ఒక సమావేశం జరిగిందనీ, ఆ సమావేశంలో మంత్రి పదవులు మొదలైనవాటి పంపకం జరిగిందనీ లీ-కు-సేన్ వెల్లడించాడు.

- Ibid, No. 207, p. 370 of September 19, 1937 (Liushkov document)

ఖబరోవస్క్ లో అరెస్టయిన మాజీ ప్రాంతీయ ప్రొక్యురేటర్ ఛెర్నిన్, కుట్రలో తన పాత్రను ఒప్పుకున్నాడు. లెవ్రెంట్రీవ్, క్రుటోవ్ లతోనూ ఇతర క్రియాశీల కుట్రదారులతోనూ సంబంధాలున్నాయని అంగీకరించాడు.

-Ibid, No. 309, p. 507 of March 29, 1938 (Liushkov document)

యాకోవ్లేవ్, (కాబకోవ్ తదితరులతో సహా) కర్త్సేలిష్ విలి పేరు కూడా చెప్పాడు.

'అంతే కాకుండా, వరేకిస్-బామన్ ల ద్వారా మాకు మాస్కోలోని కామిన్స్కి, బుబనోవ్ మితవాద ముఠాతో సంబంధాలుండేవి.....పరిసరాలలో ఒబ్లాస్ట్, ప్రాంతీయ పార్టీ సంస్థల నాయకులతో - సోవియట్ వ్యతిరేక సంస్థలను నడుపుతున్న మితవాదులు, ట్రాట్స్కీయిట్లు, షెబోల్దేవ్, ఖతేవిచ్, కాబకోవ్, ఇవనోవ్, లవ్రెంటీవ్, షుబ్రికోవ్, టుఖా, క్రినిట్ స్కీలతో.

- Ibid, No. 226, p. 392 of October 15-18, 1937.

కర్త్సేలిష్ విలి పునరావాస ఫైలు ప్రతీదానికీ బెరియాను తప్పు పడుతుంది. ఒక వేళ కర్త్సేలిష్ విలి మీద తప్పుడు కేసు బనాయించినప్పటికీ, బెరియాను నిందించడం సరికాదు. అతనికి వ్యతిరేకంగా ఉన్న పత్రాలలో చాలా మటుకు లిస్కో వి, లేదా యాకోవ్లేవ్ ఒప్పుకోలులో ఉన్నవి. బెరియాకు ఏ మాత్రం సంబంధం లేనివి.

47. కెడ్రోవ్

కృశ్చేవ్:

'కామ్రేడ్ ఆంద్రీయేవ్ (కామ్రేడ్ ఆంద్రీయేవ్ అప్పుడు ఒక కేంద్ర కమిటీ

సెక్రటరీ) ద్వారా పాత కమ్యూనిస్టు, కామ్రేడ్ కెడ్రోవ్ ఇలా విన్నవించాడు: 'లెఫోర్టోవస్కీ జెయిలులో ఒక చీకటి కూపం నుంచి మీతో మాట్లాడుతున్నాను. నా భయానక ఆక్రందన మీ చెవుల పడనివ్వండి, చెవిటివారుగా ఉండిపోవద్దు, నన్ను రక్షించండి, పీడకలలాంటి విచారణలనుంచి నన్ను కాపాడండి. ఇదంతా ఒక పొరపాటు అని వెల్లడించండి.'

నిర్దోషినయిన నేను ఇదంతా అనుభవిస్తున్నాను....'

మిలిటరీ కాలేజియం పాత బోల్షివిక్ కామ్రేడ్ కెడ్రోవ్ నిరపరాధి అని గుర్తించింది. అయినా కూడా అతను బెరియా ఆదేశాల మీద కాల్చివేయబడ్డాడు.

కెడ్రోవ్, బెరియా ఆదేశం మీద కాక చీఫ్ ప్రాసిక్యూటర్ ఆదేశం మీద కాల్చివేయబడ్డాడు: 'యు.యస్.యస్.ఆర్ సంస్థలు' నిర్దేశించిన ప్రకారం, యు.యస్.యస్.ఆర్ యన్.కె.వి.డి. 1941 అక్టోబరు 17న, 25 మందిని కాల్చివేసి మరణశిక్ష అమలుజరపాల్సిన అవసరం గురించి ఒక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మీద యు.యస్.యస్.ఆర్ ప్రాక్యురేటర్ (అటార్నీ జనరల్) వి. బొచ్కోవ్ అంగీకారంతో, యు.యస్.యస్.ఆర్ యన్.కె.వి.డి లో చాలా ముఖ్యమైన విషయాల విచారణ విభాగ అధిపతి, యల్. వ్లోజిమిర్స్కి సంతకం చేశాడు. యు.యస్.యస్.ఆర్ అంతరంగిక వ్యవహారాల సహాయక ప్రజా కమిస్సార్ బి. కోబులోవ్ ధృవపరిచాడు. ఈ నిర్ణయం మీద ఆధారపడి ఈ వ్యక్తులను కాల్చివేయాలన్న ఆదేశం మీద 1941 అక్టోబరు 18న బెరియా సంతకం పెట్టాడు.'

- Organy gosudarstvennoi bezopasnosti SSSR v Velikoi Otechestvennoi Voine. T. 2. Nachalo, Kn. 2, 1-sentiabria-31 dekabria 1941 goda. Moscow: Rus', 2000. No. 617, p. 215, n. 1.

'శిక్ష' ఒక న్యాయ విచారణను సూచిస్తుంది:

'స్టేట్ సెక్యూరిటీ సీనియర్ లెఫ్టెనెంట్ కామ్రేడ్ డి.యి. సెమినిఖిన్ కు – ఈ ఆదేశం అందిన తరువాత నీవు క్యుబిషేవ్ నగరానికి వెళ్ళి ఈ క్రింద చెప్పబడిన వ్యక్తులకు వెయ్యబడిన శిక్షను – **అత్యున్నతమైన శిక్షను (కాల్చివేయడం) అమలు జరపాలని** అదేశించడమైనది. (వక్కాణింపు – గ్రో.ఫ)

- Ibid, pp. 215-216.

కెడ్రోవ్ కేసులో ప్రాసిక్యూటర్ తీర్పు (లేదా, బహుశా, ఒక భాగం) (Prudnikova దీన్ని పునర్ముద్రించింది. పే. 386):

'శిక్ష విధించబడిన ఖైదీలు అఫోన్స్కీ, కెడ్రోవ్ యల్. యం, షిల్కిన్ లు, యమ్. యస్. కెడ్రోవ్ గురించి తమ ఒప్పుకోళ్ళను, ప్రాథమిక విచారణ సమయంలోనూ, న్యాయస్థానంలోనూ పూర్తిగా ధృవీకరించారు.

పైన ప్రస్తావించినవాటి మీద ఆధారపడి – కెడ్రోవ్ మైఖోల్ సెర్గియేవిచ్, జననం 1878, మాస్కో నివాసి, రష్యన్ జాతీయుడు, యు.యస్.యస్.ఆర్ పౌరుడు, ఉన్నత విద్యావంతుడు, మాజీ భూస్వామి, బోల్షివిక్ పార్టీ సభ్యుడు, అరెస్టు కు ముందు పెన్షనర్ – ఈ నేరాలు చేశాడని ఆరోపించబడింది – అతను ఒక సోవియట్ వ్యతిరేక సంస్థలో సభ్యుడు, మితవాదుల విప్లవ ప్రతీఘాత అభిప్రాయాలు గలవాడు, ప్రభుత్వ వ్యతిరేక, రెచ్చగొట్టే సంభాషణలు అనేక మార్లు జరిపాడు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం 1918లో ఉత్తర నావికా దళంలో విద్రోహ చర్యలకు పాల్పడ్డాడు – అంటే రష్యన్ ఫెడరేషన్ క్రిమినల్ కోడ్ లోని 58–1ఎ, 58–10, 58–11 నిబంధనలు పేర్కొన్న నేరాలు చేశాడు. యు.యస్.యస్.ఆర్ సంస్థల ప్రత్యేక ఆదేశంలో నిర్దేశించిన విధంగా యం.యస్. కెడ్రోవ్ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయి, అతని నేరాలు నిరూపించబడిన కారణంగా –

ప్రతిపాదన:

కెడ్రోవ్ మైఖేల్ సెర్గీవిచ్, జననం 1878, ను కాల్చివేయాలి.

(సం) వ్లోజిమిర్స్కి.'

- Sukhomlinov, A. V. Kto vy, Lavrentii Beriia? Moscow: Detektiv-Press, 2003, p. 216. Reprinted in Prudnikova, Elena. Beriia, Prestupleniia, kotorykh ne bylo. Spb: Neva, 2005, p. 386. Sukhomlinov believes Vlodzimirsky's signature on the facsimile is forged, while Prudnikova accepts it as genuine.

యస్. యస్. కెడ్రోవ్ గురించిన నివేదిక 1941 మార్చి 28వ తేదీ గల 'స్టాలిన్ కాల్చివేత లిస్టుల'కు జత చేయబడింది:

'మాస్కోలో 'ఉత్తరదేశీయుల ఎసోసియేషన్ (Association of Northerners)' అనే పేరుతో పని చేస్తున్న సోవియట్ వ్యతిరేక సంస్థలో క్రియాశీల కార్యకర్త. జినోవీవైట్–ట్రాట్స్కీయిస్ట్ సంస్థలో నాయకత్వస్థానంలో ఉన్న జి. సఫరోవ్ తో సంబంధం ఉంది. పార్టీకి, సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న

పోరాటంలో అతని (సఫరోవ్ యొక్క – అను) విప్లవప్రతీఘాత పద్ధతులను ఆమోదించాడు.

ఈ క్రింద వివరించిన వాస్తవాల మీద ఆధారపడి కెడ్రోవ్ జారిస్టు రహస్య పోలీసు నంత్ (ఒఖ్రానా)తో సంబంధాలు కలిగి ఉన్నాడని అనుమానించబడింది:

1912లో, ఒఖ్రానా అనేక మార్లు అరెస్టు చేసిన తర్వాత, అనుమానాస్పద పరిస్థితులలో అతను స్విడ్జర్లాండు వెళ్ళాడు. అక్కడ ఒక మెన్షివిక్ సంస్థతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. 1914లో 'రాజకీయంగా నమ్మదగినవాడుగా' రష్యాకు తిరిగి రావడానికి అతనికి అనుమతి లభించింది.

అర్టుజోవ్ జర్మన్ గూఢచార సంస్థ యొక్క క్రియాశీల ఏజెంట్ (ఇతనికి మరణశిక్ష విధించబడింది), యన్.కె.వి.డిలోని కుట్ర సంస్థలో నాయకత్వ స్థానంలో ఉన్న వ్యక్తి. ఇతనితో కెడ్రోవ్ కు సన్నిహిత సంబంధాలున్నాయి. అర్టుజోవ్ ను ఛెకా–ఒ.జి.పి.యు సంస్థలలో పని కి కెడ్రోవ్ సిఫారసు చేశాడు.

అమెరికాలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న కెడ్రోవ్ భార్య సోదరుడు, మెయిజెల్, అనేకమార్లు యు.యస్.యస్.ఆర్ వచ్చినప్పుడు కెడ్రోవ్ ను కలిశాడు.

మెయిజెల్ అమెరికన్ గూఢచార సంస్థ ఏజెంటు అని యు.యస్.యస్.ఆర్ యన్.కె.వి.డి. కి తెలుసు.

అంతే కాకుండా, 1918లో, కెడ్రోవ్ ఉత్తర యుద్ధ రంగ కమాండర్ గా ఉన్నప్పుడు, బ్రిటిష్ బలగాలు దాడి చేసిన సమయంలో అనుమతి లేకుండా తనంతట తాను ఆర్కేంజలెస్క్ ను వదలి వెళ్ళిపోయాడు. ఈ చర్యవలన సైన్యం విచ్ఛిన్నమైంది. శతృవు దాడి చెయ్యడానికి యుద్ధ రంగం తెరవబడింది. ఇదంతా రుజువు చెయ్యబడింది.

(మరణశిక్ష విధించబడిన) మాజీ జల వనరుల ప్రజా కమిస్సారియేట్ ఉద్యోగి పి. పి. షిల్కిన్, (మరణ శిక్ష విధించబడిన) మాజీ కంపెనీ కమాండర్ వి. ఎ. అఫోన్స్కి, (అరెష్టయి, యన్.కె.వి.డి. విచారణ సాగిస్తున్న) జి. ఐ. సఫరోవ్ ల ఒప్పుకోళ్ళ ద్వారాను, సఫరోవ్, అఫోన్స్కి లతో ముఖాముఖి సంభాషణల ద్వారానూ, సాక్షి వి. ఐ. తగునోవా ఒప్పుకోలు ద్వారానూ, ఉత్తర రంగంలో కెడ్రోవ్ దేశద్రోహ కార్యకలాపాల గురించిన అధికార పత్రాల ద్వారానూ, అతను విద్రోహకర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు వెల్లడైంది.

- http://stalin.memo.ru/spravki/13-184.HTM.

కెడ్రోవ్, దోషా, నిర్దోషా అనే విషయంలో వాస్తవాలు ఏమైనా, సోవియట్ ప్రాసిక్యూటర్ సంతకం చేసిన ఆదేశాన్నుసరించి అతనికి మరణదండన విధించడం జరిగింది.

48. ఆర్డోనికిడ్జ్ సోదరుడు

కృశ్చేవ్:

'కామ్రేడ్ ఆర్డోనికిడ్జ్ కుటుంబం వట్ల కూడా బెరియా క్రూరంగా వ్యవహరించాడు. ఎందుకని? ఎందుకంటే బెరియా తన నీచ పథకాలను అమలుజరుపకుండా ఆర్డోనికిడ్జ్ అడ్డుపడ్డాడు. తనను అడ్డుకోగలవారని భావించిన వారందరినీ బెరియా తన మార్గం నుండి తొలగించాడు. ఆర్డోనికిడ్జ్ ఎప్పుడూ బెరియాను వ్యతిరేకిస్తుండేవాడు. ఈ విషయం స్టాలిన్ కు కూడా చెప్పాడు. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి బదులు స్టాలిన్ ఆర్డోనికిడ్జ్ సోదరుడి హత్యను అనుమతించాడు. ఆర్డోనికిడ్జ్ ని కూడా తనను తాను కాల్చుకునే స్థితికి చేరుకునేలా చేశాడు.'

సెర్గో బెరియా:

'నాకు పాపులియా ఆర్డోనికిడ్జ్ (సెర్గో ఆర్డోనికిడ్జ్ సోదరుడు – అను) బాగా తెలుసు. ఎందుకంటే మేమిద్దరం ఒకే ఇంట్లో ఉండేవాళ్ళం. అతను ఎప్పుడూ ప్రముఖ పదవుల్లో ఉండేవాడు. వేట, తాగుడు, విందువినోదాలతో విలాస జీవితం గడిపేవాడు. అతను తన సోదరుడు సెర్గోని – ఈ పదం ప్రయోగిస్తున్నందుకు నన్ను క్షమించాలి – 'షిట్' అని తప్ప మరో రకంగా పిలిచే వాడు కాదు. అతను ఎప్పుడూ సోషలిజాన్ని ద్వేషిస్తుండేవాడు.

పాపులియా విలాస జీవితం గురించి సెర్గో కు చాలా బాగా తెలుసు. సెర్గో అతని ప్రవర్తనను నిరసించేవాడు. సెర్గో టిబిలిసి వచ్చినప్పుడు మాతో ఉండేవాడు. ఈ నాటి దృక్కోణం నుంచి బహుశా పాపులియాను 'ప్రజాస్వామ్యవాది' గా పరిగణించవచ్చు. కాని ఆ కాలంలో సోషలిస్టు వ్యవస్థను నిందించడాన్ని క్షమించేవారు కారు, అలా నిందించే వ్యక్తి ఆ సోషలిస్టు వ్యవస్థ నాయకులలో ఒకరి సోదరుడు అయినా సరే....

- Raul Chilachava, Syn Lavrentiia Beriia raskazyaet.....Kiev, KITS Inko-press, 1992, p. 17.

పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి ఖ్లేవ్ నుక్ అధ్యయనం బెరియా నిర్దోషి అని చెబుతుంది:

'వలికో (ఇవాన్) ఆర్డోనికిడ్జ్, టిబిలిసి సోవియట్ ఆర్థిక విభాగంలో ఒక ఇనస్పెక్టర్ గా పని చేస్తుండేవాడు. 1936 నవంబరు ప్రారంభంలో, అతని సహచరులలో ఒకడు పార్టీ కమిటీకి పంపిన నోటులో పాపులియా ఆర్డోనికిడ్జ్ నిర్దోషి అనీ, ట్రాట్స్కీయిట్లతో తిరిగేవాడు కాదనీ ఇవాన్ కాన్ స్టాంటినోవిచ్ చెప్పమని పట్టుపట్టాడని వెల్లడించాడు. టిబిలిసి సోవియట్ పార్టీ కమిటీ ఒక ఖండన జారీ చేసింది. వలికోను విమర్శించింది. వలికో నోటులో వెల్లడించినదంతా నిజమేనని ధృవీకరించడమే కాకుండా. 'పాపులియా ఆర్డోనికిడ్జ్ తన సోదరుడు సెర్గో ఆర్డోనికిడ్జ్ కు కాని, మన ప్రజల నాయకుడు స్టాలిన్ కు వ్యతిరేకంగా కాని లేడు. స్టాలిన్ అతనికి వ్యక్తిగతంగా తెలుసు.....పాపులియా ఆర్డోనికిడ్జ్ కు వ్యతిరేకంగా అటువటి ఆరోపణలను నమ్మడం సాధ్యం కాదు. అవన్నీ అసత్యాలే' చెప్పాడు. పార్టీ కమిటీ సభ్యులకు వలికో తన నిరసనను తెలిపాడు: 'నా సోదరుడు మాత్రమే కాక ఇతరులు కూడా నిర్దోషులని మీరు గుర్తిస్తారు. వాళ్ళందరూ త్వరలోనే విడుదలవుతారు' అటువంటి మొండి ప్రవర్తనకు పార్టీ కమిటీ అతన్ని పార్టీ సానుభూతిపరుల సమూహాన్నుంచి వెళ్ళగొట్టింది.

ఆ తర్వాత సెర్గో ఒక కేసులో చిక్కుకున్నాడు. డిసెంబరు మధ్యలో అతను బెరియాకు ఫోను చేసి ఈ కేసులో సహాయం అడిగాడు. బెరియా ఈ సారి సానుభూతితో విన్నాడు. ఆరోపించబడిన వ్యక్తితో మాట్లాడాడు. టిబిలిసి సోవియట్ అధ్యక్షుడి దగ్గరనుంచి వివరణ అడిగాడు. బెరియా వివరణ పత్రం ఉన్న కవరు ఒకటి వారంలోపున సెర్గోకు చేరింది. బెరియా ఈ విధంగా రాశాడు: 'డియర్ కామ్రేడ్ సెర్గో. నీ ఫోను తర్వాత నేను వలికోను వెంటనే పిలిచాను. తను బర్తరఫ్ కావడం గురించి అతను చెప్పాడు. టిబిలిసి సోవియట్ అధ్యక్షుడు, కామ్రేడ్ నియోరడ్జ్ పంపిన వివరణను నీకు పంపిస్తున్నాను. ఈ వివరణలో చెప్పబడిన దాన్ని వలికో స్థూలంగా ధృవపరిచాడు. ఈ రోజు వలికో తిరిగి తన ఉద్యోగంలో జాయినయ్యాడు, నీ యల్. బెరియా'

Khlevniuk, Oleg V. In Stalin's Shadow. The Career of 'Sergo' Ordzhonikidze (Armonk, London: M. E. Sharp, 1995), p. 108. The Russian edition of this book, Stalin I Ordzhonikidze. Konflikty v Politbiuro v 30-e gody (Moscow: Izd. 'Rossiia Molodaia', 1993) is not identical to the English translation.

49. స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర

కృశ్చేవ్:

'కామ్రేడ్స్, ప్రధానంగా స్టాలిన్ కారణంగానే వ్యక్తి పూజ ఇటువంటి వికృత స్థాయికి చేరింది. ఎందుకంటే స్టాలిన్ ఊహించగలిగిన అన్ని రకాల పద్ధతులను అవలంబించి, తన వ్యక్తి పూజను ప్రోత్సహించాడు. అనేక వాస్తవాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. స్టాలిన్ తనను తాను కీర్తించుకునేవాడు అనడానికి, లేదా అతనికి కనీస నమ్రత కూడా లేదనడానికి, చాలా ప్రముఖమైన ఉదాహరణలలో ఒకటి 1948లో ప్రచురింపబడిన స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర (Short Biography).

ఏ మాత్రం సిగ్గులేని పొగడ్తలకు ఈ పుస్తకం ఒక ఉదాహరణ. ఒక మనిషిని దేవుడిని చెయ్యడానికి, ఎన్నడూ ఏ తప్పూ చెయ్యని రుషిగా మార్చడానికి, ఏ కాలంలోనూ, ఏ దేశంలోను లేని మహా నాయకుడు, అద్భుతమైన వ్యూహకర్త'గా కీర్తించడానికి ఒక ఉదాహరణ. చివరకు స్టాలిన్ ను ఆకాశంలోకి లేపడానికి మరి ఇంక మాటలే దొరకలేదు.

జుగుప్స కలిగించే పొగడ్తలతో నిండిన ఈ పుస్తకం నుండి మనం ఇక్కడ ఉదాహరణలు ఇవ్వనక్కర్లేదు. స్టాలిన్ ఈ పొగడ్తలను అంగీకరించాడనీ, స్వయంగా ఎడిట్ చేశాడనీ, పుస్తకం చిత్తుప్రతిలో తన స్వహస్తాలతో కొన్ని పొగడ్తలను చేర్చాడని మనం చెబితే సరిపోతుంది.

ఈ పుస్తకంలో ఏమి రాయడం అవసరమని స్టాలిన్ అనుకున్నాడు? తన సంక్షిప్త జీవిత చరిత్రను రాస్తున్న భట్రాజుల అత్యుత్సాహాన్ని అదుపు చెయ్యాలనుకున్నాడా? లేదు, తన గురించి తగినంత పొగడ్త లేదు అన్న చోట అతను గుర్తులు పెట్టాడు. స్టాలిన్ కార్యకలాపాల గురించి స్టాలిన్ స్వహస్తాలతో చేర్చిన దానికి కొన్ని ఉదాహరణలు:

'సందేహవాదులూ, లొంగుబాటుదారులూ, ట్రాట్స్కీయైట్లు, జినోవీవైట్లు, బుఖారినైట్లు, కామెనేవైట్లకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో, లెనిన్ మరణం తర్వాత, పార్టీలో లెనిన్ పతాకాన్ని అందుకున్న ఆ నాయకత్వ కేంద్రం సంఘటితమైంది.... ఈ నాయకత్వం, లెనిన్ ఆదేశాలను అమలు జరుపడం కోసం పార్టీని కూడగట్టింది, సోవియట్ యూనియన్ ను పారిశ్రామిక దేశంగా మార్చింది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమిష్టీకరణ

చేసింది. ఈ నాయకత్వ కేంద్ర నాయకుడు, పార్టీకి, ప్రభుత్వానికి మార్గదర్శకుడు కామ్రేడ్ స్టాలిన్.' (1) – (క్రింద చర్చ చూడండి – గ్రో.ఫ).

స్టాలిన్ తన స్వహస్తాలతో అలా రాసిన తర్వాత, ఇది చేర్చాడు:

> స్టాలిన్, పార్టీ, ప్రజల నాయకుడిగా ఎంతో నైపుణ్యంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించి ఏ మినహాయింపులూ లేకుండా మొత్తం సోవియట్ ప్రజల సహకారాన్ని పొందినప్పటికీ, అతను ఏ మాత్రం అతిశయం, గర్వం, స్వీయ ముఖస్తుతి తన పనికి అడ్డుపడనిచ్చేవాడు కాడు. (2) – (క్రింద చర్చ చూడండి – గ్రో. ఫ)

ఎక్కడైనా, ఎప్పుడైనా ఒక నాయకుడు తనను తాను అలా పొగుడుకోగలడా? మార్క్సిస్టు–లెనినిస్టు తరహా నాయకుడికి ఇది తగినదేనా? లేదు, సరిగ్గా దీన్ని వ్యతిరేకిస్తూ మార్క్స్, ఏంగెల్స్ లు తీవ్రంగా మాట్లాడారు. వ్లాడిమిర్ ఇల్లిచ్ లెనిన్ కూడా దీన్ని తీవ్రంగా ఖండించాడు.

పుస్తక చిత్తుప్రతిలో 'స్టాలిన్ నేటి లెనిన్' అని ఒక వాక్యం ఉంది.

ఈ వాక్యం స్టాలిన్ కు తక్కువ అనిపించింది. అందుకని తన స్వహస్తాలతో స్టాలిన్ ఆ వాక్యాన్ని ఇలా మార్చాడు: 'స్టాలిన్ లెనిన్ పనిని కొనసాగించడానికి అర్హుడైన వ్యక్తి, లేదా మన పార్టీలో అంటున్నట్లు స్టాలిన్ నేటి లెనిన్.' ((3) – క్రింద చర్చ చూడండి – గ్రో. ఫ). ఎంత గొప్పగా ఇది చెప్పడం జరిగిందో చూడండి – దేశం కాదు, స్టాలిన్ స్వయంగా చెప్పుకున్నాడు.

స్టాలిన్ స్వహస్తాలతో పుస్తకం చిత్తుప్రతిలో చేర్చిన, తనను తాను కీర్తించుకుంటూ చేసిన పొగడ్తలను ఎన్నింటినో ఉదహరించవచ్చు. ముఖ్యంగా తన మిలిటరీ ప్రతిభ గురించి, వ్యూహం విషయంలో తన తెలివితేటల గురించి స్టాలిన్ తనను తాను విపరీతంగా పొగుడుకున్నాడు.

స్టాలినిస్టు మిలిటరీ ప్రతిభ విషయం గురించి స్టాలిన్ చేర్పు మరొకటి ఉదహరిస్తాను. 'ఆధునిక సోవియట్ యుద్ధ శాస్త్రం కామ్రేడ్ స్టాలిన్ చేతుల్లో మరింత పురోగమించింది. యుద్ధ ఫలితాలను నిర్ణయించే శాశ్వతంగా పని చేసే అంశాల సిద్ధాంతాన్ని కామ్రేడ్ స్టాలిన్ మరింత విశదీకరించాడు, క్రియాశీల రక్షణ (active defense), దాడి (offensive), ఎదురుదాడి (counteroffensive) సూత్రాలు; ఆధునిక యుద్ధంలో అన్నిరకాల ఆయుధాల, బలగాల సమన్వయం; ఆధునిక యుద్ధంలో టాంకు సమూహాల, విమాన బలగాల పాత్ర; సాయుధ బలగాలలో ఫిరంగి దళం అత్యంత శక్తివంతమైన దళంగా గుర్తింపు – ఈ విషయాలన్నింటినీ స్టాలిన్ వివరించాడు. యుద్ధ

వివిధ దశలలో స్టాలిన్ ప్రతిభ, పరిస్థితులను పరిగణలోకి తీసుకుని సరియైన పరిష్కారాలను కనుగొంది.' (4) – క్రింద చర్చ చూడండి – గ్రో.ఫ).

స్టాలిన్ ఇంకా ఇలా రాశాడు: 'రక్షణ యుద్ధాలలోనూ దాడులలోనూ స్టాలిన్ సైనిక నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కామ్రేడ్ స్టాలిన్ ప్రతిభ శత్రువుల పధకాలను ముందే ఊహించి, ఓడించడాన్ని సాధ్యం చేసింది. కామ్రేడ్ స్టాలిన్ సోవియట్ సైన్యాన్ని నడిపించిన యుద్ధాలు ఆపరేషనల్ సైనిక నైపుణ్యానికి ఉదాహరణలు.' (5) – క్రింది చర్చ చూడండి – గ్రో.ఫ).

ఈ రకంగా స్టాలిన్ ను ఒక వ్యూహకర్తగా కీర్తించడం జరిగింది. ఈ పొగడ్త ఎవరు చేశారు? స్వయంగా స్టాలిన్ – ఒక వ్యూహకర్త పాత్రలో కాదు, ఒక రచయిత–ఎడిటర్ పాత్రలో, పొగడ్తలతో నిండిన తన జీవిత చరిత్ర ప్రధాన సృష్టికర్తలలో ఒకడు. కామ్రేడ్స్, ఇవీ వాస్తవాలు – వాస్తవాలు అనడం కంటే సిగ్గుపడాల్సిన వాస్తవాలు అని చెప్పాల్సి ఉంటుంది.'

వి.ఎ. బెలియనోవ్, స్టాలిన్ వ్యాఖ్యల (remarks) సంపాదకుడు:

'(స్టాలిన్) సమర్థకులు తమ నాయకుడి (vozhd) నమ్రత గురించి అనేక విషయాలు చూడగలరు. ఎందుకంటే తనను పొగడుతూ, భట్రాజు మనస్తత్వం గల గ్రంధకర్తలు చేర్చిన అనేక పదాలను ('స్టాలిన్ నాయకత్వంలో', 'ప్రతిభ' లాంటి పదాలను) అతను కొట్టేశాడు.'

స్టాలిన్ చేసిన అనేక మార్పులలో స్త్రీల పాత్ర ప్రాముఖ్యత గురించి నొక్కి వక్కాణిస్తూ చేర్చిన ఒక పేరా:

'స్టాలిన్ చేసిన గొప్ప సేవలలో ఒకటి ఏమిటంటే, పారిశ్రామికీకరణ, సమిష్టీకరణ అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో, మహత్తర కర్తవ్యాలను నిర్వహించడానికి మన శ్రామిక శక్తులన్నింటినీ సమీకరించడం అత్యవసరమైన ఈ కాలంలో, స్త్రీల సమస్య పట్ల – స్త్రీ స్థానం, మహిళా శ్రామికులు, సమాజం యొక్క ఆర్థిక, సామాజిక, రాజకీయ జీవితంలో చాలా ముఖ్యమైన స్త్రీల, మహిళా కార్మికుల, రైతాంగ స్త్రీల పాత్ర పట్ల – అతను చాలా శ్రద్ధ చూపించాడు. ఈ సమస్యకు అవసరమైన ప్రాముఖ్యతను కల్పించి సరియైన పరిష్కారాన్ని చూపించాడు.'

- Izvestiia TsK KPSS No. 9, 1990, pp. 113-129. Online at http://grachev62.narod.ru/stalin/t16/t16_17.htm

మేగ్జిమెంకోవ్ ముక్తాయింపు:

'ఈ రెండు ఉదాహరణలలోనూ కృశ్చేవ్ చెప్పిన దానికి విరుద్ధంగా స్పష్టంగా కనుపించేదేమిటంటే, స్టాలిన్ స్వయంగా 'వ్యక్తి పూజ' కు సంబంధించిన భావజాల వ్యక్తీకరణలను గణనీయంగా తగ్గించడం, లెనినిస్టు సిద్ధాంతాలను ఉన్నతంగా చూపడం. 'స్టాలిన్ బోధనల' గురించి ఉన్న సూత్రీకరణలన్నింటినీ తొలగించడం జరిగింది. స్టాలిన్ ఆదేశాలననుసరించి 1950 లో తయారు చేసిన లెనిన్ జీవిత చరిత్ర చిత్తుప్రతి లో, వోజద్ (Vozhd – నాయకుడు, అంటే స్టాలిన్ – గ్రో.ఫ) స్వయంగా, క్రమబద్ధంగా, 'లెనిన్ – స్టాలిన్' లను సమానంగా చూపిస్తున్న ఎంతో సమాచారాన్ని సరిదిద్దాడు.....తమకున్న కారణాల వలన 'థా' (Thaw – మంచు కరుగు కాలం – ఇక్కడ స్టాలిన్ మరణం తర్వాత ప్రారంభమైన నూతన యుగం – అను) యుగానికి చెందిన యన్.యస్. కృశ్చేవ్, పి. యన్. పోస్పెలోవ్, యం. ఎ. సుస్లోవ్, యల్. యఫ్. ఇలిచేవ్ తదితర సిద్ధాంతవేత్తలు, తమ బహిరంగ ప్రకటనలలో కాని, వ్యాసాలలో కాని,(స్టాలిన్ చేసిన) ఈ దిద్దుబాట్లను ఉదహరించలేదు. పెరిస్ట్రోయికా సంవత్సరాలలో కూడా ఈ ప్రాధమిక మూలాల గురించి ఎక్కడా ప్రస్తావించబడినట్లు ఈ రచయితకు తెలియదు.'

- Leonid Maksimenkov. 'Kul't. Zametski o slovakh-simvolakh v sovetskoi politichesoi kul 'ture.' (Cult. Remarks about word-symbols in Soviet political culture'). Svobodnaia Mysl' 10 (1993). Also at http://www.situation.ru/app/j_art_677.htm

స్టాలిన్ వ్యాఖ్యల గురించి మొఛలోవ్ నోట్సునుంచి కొన్ని భాగాలు:

'ఇందులో చాలా తప్పులున్నాయి. చెప్పిన ధోరణి బాగా లేదు – సోషలిస్టు రివల్యూషనరీ ధోరణి లాగా ఉంది. యుద్ధంలో శాశ్వతంగా పని చేసే సూత్రాల గురించి ఏదో రకమైన జ్ఞానంతో సహా నాకు అన్ని రకాల జ్ఞానం ఉన్నట్లు చెప్పబడింది. లెనిన్ సోషలిజం గురించి మాత్రమే మాట్లాడి కమ్యూనిజం గురించి ఏమీ చెప్పకుండా ఉన్నట్లు, నాకు కమ్యూనిజం గురించి బాగా తెలుసున్నట్లు చెప్పబడింది. నేను కమ్యూనిజం గురించి మాట్లాడినట్లు చెప్పబడింది. నాకు దేశ పారిశ్రామికీకరణ, వ్యవసాయ సమిష్టీకరణ మొదలైన వాటి గురించి చాలా తెలుసున్నట్లు చెప్పబడింది. వాస్తవానికి మన దేశ పారిశ్రామికీకరణ, వ్యవసాయ సమిష్టీకరణలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తింది లెనిన్, ఈ విజయాలు కూడా ఆయనకే చెందాలి.

ఈ జీవిత చరిత్రలో ఎంతో పొగడ్త ఉంది, వ్యక్తిని ఆకాశానికెత్తడం ఉంది. ఈ జీవిత చరిత్ర చదివిన తర్వాత పాఠకుడు ఇంక చెయ్యడానికి ఏముంది? మోకాళ్ళ మీద వంగి నన్ను ప్రార్థించడం తప్ప....

ఇక్కడ బాకూకు నేను వెళ్ళడానికి ముందు బోల్షివిక్కులు ఏమీ చెయ్యనట్లుగా ఉంది. నేను అడుగు పెట్టడంతో తక్షణం అంతా మారిపోయింది. నమ్మితే నమ్మండి. వాస్తవంలో జరిగిందేమిటి? మేం కేడర్ ను ఏర్పాటు చెయ్యాల్సి ఉంది. బాకూలో బోల్షివిక్ కేడర్ ను ఏర్పాటు చేశాం. తగిన చోట నేను ఈ వ్యక్తుల పేర్లు ఇచ్చాను.

మరో కాలం గురించి కూడా అలాగే రాయడం జరిగింది. జెర్జెన్స్కీ, ఫ్రుంజ్, క్యుబిషేవ్ లాంటి వ్యక్తులు ఎంతో పని చేశారు, కాని వాళ్ళ గురించి ఏమీ రాయలేదు, వాళ్ళు ఇక్కడ కనుపించరు,...

రెండో ప్రపంచ యుద్ధ కాలం గురించి. సమర్థులైన వ్యక్తులను గుర్తించి, శిక్షణ ఇచ్చి, ఒక చోట చేర్చి, తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది. అటువంటి వ్యక్తులు ఎర్ర సైన్య ప్రధాన కమాండ్ లో చేరారు.

నేను లెనిన్ శిష్యుడిననే విషయం ఎక్కడా చెప్పలేదు....నిజానికి నన్ను నేను లెనిన్ శిష్యుడిగా భావించాను, ఇంకా భావిస్తున్నాను. లుడ్విగ్ తో సంభాషణలో నేను ఈ విషయాన్ని స్పష్టం చేశాను.....నేను లెనిన్ శిష్యుడిని, లెనిన్ నాకు బోధించాడు కాని నేను లెనిన్ కు బోధించలేదు. ఆయన ఒక మార్గం వేశాడు. మనం ఆయన వేసిన మార్గంలో నడుస్తున్నాం.'

– Richard Kosolapov, Slovo tovarishchu Stalinu. Moscow: EKSMO-Algoritm, 2002, pp. 470-472.

మరో చోట కొసొలపోవ్, తన 'చిత్రం' పట్ల స్టాలిన్ రోతను ప్రదర్శించడం గురించి ఒక కథ చెప్పాడు. ఈ కథ నిజమో కల్పితమో తెలియదు, కాని చాలామంది ఈ కథ చెప్పారు.

'జోసెఫ్ విస్సారియోనోవిచ్ (స్టాలిన్) తన కొడుకు వాసిలీతో మాట్లాడుతున్నాడు. కొడుకు అహంకారం చూసి కోపం వచ్చి స్టాలిన్ అతన్ని మందలించాడు; 'నువ్వు స్టాలిన్ ను అనుకుంటున్నావా? నేను స్టాలిన్ ను అనుకుంటున్నావా?' – అక్కడ ఉన్న స్టాలిన్ చిత్రం ఒకటి చూపిస్తూ అన్నాడు – 'అతను – ఆ వ్యక్తి స్టాలిన్'

- Speech on 122nd anniversary of Stalin'o birth, Solnce truda No. 3 (2003), pp. 3-4. At http://www.cprf.info/analytics/10828.shtml

ఇజ్వెస్తియా విలేఖరి యూరీ బొగొమోలోవ్ లాంటి, స్టాలినిస్టులు కాని రచయితలు కూడా అటువంటి కథలను ఉదహరించారు:

> 'తండ్రి జోసెఫ్ (స్టాలిన్), కొడుకు వాసియాల మధ్య సంభాషణ గురించి ఒక కథ ప్రచారంలోకి వచ్చింది. 'నువ్వు స్టాలిన్ ను అనుకుంటున్నావా? నేను స్టాలిన్ ను అనుకుంటున్నావా? అతను స్టాలిన్' స్టాలిన్ చిత్రాన్ని చూపిస్తూ తండ్రి కొడుకుకు ఒక పాఠం చెప్పాడు.

– 'Stalin I TV', now at http://web.archive.org/web/20050224073133/http://www.politcom.ru/2003/pvz74,php

50. సంక్షిప్త పాఠ్యాంశం (కోర్సు)

కృశ్చేవ్:

> 'తాను స్వయంగా 'ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త కోర్సు' రాశానని స్టాలిన్ ప్రకటించినప్పుడు మనం ఆశ్చర్యపడకుండా ఉండలేం. ఒక మార్క్సిస్టు-లెనినిస్టు తనను తాను ఆకాశానికెత్తి కీర్తించుకుంటూ ఆ విధంగా రాయగలడా?'

మాలటోవ్:

> 'చుయేవ్: సంక్షిప్త కోర్సును యరోస్లావస్కీ రాశాడని నేను విన్నాను... మాలటోవ్ – అది అసంభవం. కాని దీన్ని స్టాలిన్ రాయలేదు. తను రాశానని అతను ఎన్నడూ చెప్పలేదు. తను తత్వశాస్త్రం మీద రాసిన ఒక్క అధ్యాయం మాత్రమే అతను మాకు చదివి వినిపించాడు.'

Chuev, Molotov: Poluderzhavnyi Vlastelin, 302.

రాయ్ మెద్వెదేవ్ పేర్కొన్నట్లు నిజానికి ఆ పాఠ్యగ్రంథం తయారు చెయ్యడంలో స్టాలిన్ పాత్ర చాలా ముఖ్యమైనది. 'స్టాలిన్ – సంక్షిప్త కోర్స్ ప్రధాన రచయిత' అన్న శీర్షికతో ఉన్న అధ్యాయంలో రాయ్ మెద్వెదేవ్ ఇలా చెప్పాడు:

> 'స్టాలిన్....ఈ సంక్షిప్త కోర్సులో అనేక పేజీలను ఎడిట్ చేశాడు, రాశాడు. ఈ పుస్తకం ఎలా ఉండాలి అన్న సాధారణ ప్రణాళిక మాత్రమే కాక ప్రతీ అధ్యాయం శీర్షికా, ఈ అధ్యాయాలలోని పేరాలు కూడా స్టాలిన్ ఆలోచనే. సిద్ధాంతానికి సంబంధించిన అన్ని భాగాలూ, పేజీలూ స్టాలినే రాశాడు....'

1938 నవంబరు 28 నాటికే, ప్రభుత్వ విప్లవ మ్యూజియం డెరెక్టర్, ఫియొడోర్ సమోయ్లోవ్.....స్టాలిన్ సెక్రటేరియల్ స్టాఫ్ చీఫ్ ఎ. యన్. పొస్క్రిబిషేవ్ కు ఒక లేఖ రాశాడు:

'ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీకి, కామ్రేడ్ పొస్క్రిబిషేవ్ కు – యు.యస్.యస్.ఆర్ విప్లవ మ్యూజియంలో ఆల్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్) చరిత్ర సంక్షిప్త కోర్సు గురించి ప్రదర్శన ఏర్పాటు చెయ్యడానికి కామ్రేడ్ స్టాలిన్ రాసిన పేజీలు కాని, సరిదిద్దిన పేజీలను కాని, మార్జిన్ లో స్టాలిన్ స్వయంగా వ్యాఖ్యానించిన పేజీలు కాని కొన్నింటిని ఇవ్వాలని కోరుతున్నాము. పైన సూచించిన పేజీల మాతృకలను ఇవ్వడం సాధ్యపడకపోతే, మ్యూజియం కు ఫొటోకాపీలు పంపించగలరా? ఈ పత్రాల ప్రదర్శన మ్యూజియం సందర్శకులకు చాలా విలువైనదిగా, ఆసక్తికరంగా ఉంటుంది.' కొన్ని రోజుల తర్వాత పొస్క్రిబిషేవ్ ఈ ఉత్తరాన్ని స్టాలిన్ కు చూపించాడు. స్టాలిన్ తన జవాబుని విప్లవ మ్యూజియం లెటర్ హెడ్ మీదే రాశాడు: 'కామ్రేడ్ సమోయ్లోవ్. నీ వార్ధక్యంలో ఇటువంటి అల్ప విషయాలను నువ్వు పట్టించుకుంటావని నేను అనుకోను. పుస్తకం వేల కాపీలలో ప్రచురింపబడిన తర్వాత, నీకు వ్రాతప్రతులు ఎందుకు? అభినందనలతో, జె. స్టాలిన్, 1938 డిసెంబరు 6.' 1955లో సి.పి.యస్.యు. 20వ కాంగ్రెసుకు సన్నాహాలు జరుగుతున్నప్పుడు, ఆర్కైవ్స్ నుండి ఈ లేఖను తవ్వి తియ్యడం జరిగింది. ఈ పత్రం ఆధారంగా యన్. యస్. కృశ్చేవ్, స్టాలిన్ గ్రంథ చౌర్యం చేశాడని ఆరోపించాడు. సంక్షిప్త కోర్సు అనేకమంది రచయితలు రాశారనీ, 1948లో ప్రచురించబడిన స్టాలిన్ సంక్షిప్త జీవిత చరిత్ర లో 'ఎ.సి.పి.(బి) చరిత్ర సంక్షిప్త కోర్స్' కామ్రేడ్ స్టాలిన్ రాయగా, ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ కమిషన్ ఆమోదించిందనీ' స్టాలిన్ స్వయంగా చేర్చాడనీ కృశ్చేవ్ ఆరోపించాడు. కాంగ్రెస్ సమావేశానికి సమర్పించిన రహస్య నివేదికలో యన్.యస్. కృశ్చేవ్ ఇలా అన్నాడు: 'దీనర్థం అనేకమంది చేసిన కృషిని స్టాలిన్ రాసిన పుస్తకంగా మార్చడమే'

ఇక్కడ కృశ్చేవ్ పొరపడ్డాడు. అన్ని వ్రాతప్రతులనూ తగలబెట్టలేదని మనకు తెలుసు. టైపు చెయ్యబడిన సంక్షిప్త కోర్స్ కాపీ లో కొంతభాగం, స్టాలిన్ చేసిన రకరకాల దిద్దుబాట్లతో, చేర్పులతో ఉన్నది, మిగిలింది. దీన్ని 2002–2003లో 'Voprosy Istorii' జర్నల్ లో ప్రచురించారు.

R. A. Medvedev, Liudi I Knigi. Chto chital Stalin? Moscow: Prava cheloveka, 2005, pp. 216-217.

51. 1951 జులై 2న స్టాలిన్ తన స్మారక చిహ్న నిర్మాణం గురించిన ఆదేశాల మీద సంతకం చేశాడు

కృశ్చేవ్:

'వోల్గా–దాన్ కాలువ మీద బ్రహ్మాండమైన స్టాలిన్ స్మారక చిహ్న నిర్మాణం గురించి యు.యస్.యస్.ఆర్. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ చేసిన ఒక తీర్మానం మీద స్టాలిన్ స్వయంగా 1951 జులై 2న సంతకం చేశాడు అన్నది ఒక వాస్తవం. ఈ స్మారక చిహ్న నిర్మాణానికి 33 టన్నుల రాగిని కేటాయించవలసిందని అదే సంవత్సరం సెప్టెంబరు 3న అతను ఒక ఆదేశాన్ని జారీ చేశాడు.'

1951 ఫిబ్రవరి 16వ తేదీగల పాలిట్ బ్యూరో నిర్ణయం:

'యు.యస్.యస్.ఆర్ సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ ప్రిసైడియం, యు.యస్.యస్.ఆర్ సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ ప్రిసైడియం బ్యూరో సమావేశాలలో, అధ్యక్ష స్థానంలో, యు.యస్.యస్.ఆర్ సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ ప్రిసైడియం ఉపాధ్యక్షులు బుల్గానిన్, బెరియా, మాలెంకోవ్ లు వంతులవారీగా ఉండాలి. వర్తమాన విషయాలను చర్చించి నిర్ణయాలు తీసుకునే బాధ్యత కూడా వీరికి అప్పగించబడింది.

యు.యస్.యస్.ఆర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ డిక్రీలు, ప్రకటనలు, యు.యస్.యస్.ఆర్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ అధ్యక్షుడు కామ్రేడ్ జె.వి. స్టాలిన్ సంతకంతో జారీ చెయ్యబడుతాయి.'

- IU. Zhukov, Tainy Kremlia, Stalin, Molotov, Beria, Malenkov. Moscow: Terra-Knizhnyi Klub, 2000, pp. 544.5.

The original of this document:

http://www.rusarchives,ru/evants/exhibitions/stalin_exb/31.shtml

The rubber stamps of Stalin'o signature used to sign documents in his name:

http://www.rusarchives.ru/evants/exhibitions/stalin_exb/31.shtml

స్టాలిన్ తన చివరి దశలో రాజకీయంగా క్రియాశీలంగా లేకపోవడం గురించి 1953 జులైలో మాట్లాడుతూ పాలిట్ బ్యూరో సభ్యులు:

కృశ్చేవ్:

> 'మనమందరం కామ్రేడ్ స్టాలిన్ ను గౌరవిస్తాం. కాని వయోభారం మీద పడుతుంది. ఇటీవల కాలంలో కామ్రేడ్ స్టాలిన్, అనారోగ్య కారణంగా పత్రాలను చదవడం కాని, వ్యక్తులను కలవడం కాని చెయ్యలేదు.'

- Lavrentii Beria, p. 236.

కగనోవిచ్:

> 'మనం ఒక విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పాలి. ఇక్కడ పేర్కొన్నట్లు స్టాలిన్ ఇటీవలి కాలంలో చాలా క్రియాశీలంగా పని చెయ్యలేకపోయినా, పాలిట్ బ్యూరో పనిలో పాల్గొనకపోయినా, స్టాలిన్ కాలంలో అతని సాధారణ రాజకీయ నాయకత్వం ఉన్నందువలన మనం మరింత ప్రశాంతంగా జీవించాం.'

- Lavrentii Beria, p. 274.

వొరోషిలోవ్:

> 'చాలా కష్టపడి పనిచెయ్యడం వలన, గత కొన్ని సంవత్సరాలుగా తను తరచు అనారోగ్యం పాలవుతున్న సంగతి మనందరితో పాటు స్టాలిన్ కు కూడా తెలుసు.....'

- Lavrentii Beria, p. 334.

మికోయాన్:

> 'ఈ సంస్థల నిర్మాణంలో కామ్రేడ్ స్టాలిన్ మొట్టమొదట ఒక క్రియాశీల పాత్ర నిర్వహించాడు. కాని గత రెండు సంవత్సరాలుగా అతను ఈ సంస్థలలో ఆసక్తి చూపించడం మానేశాడు.'

- Lavrentii Beria, p. 170.

- All citations from Lavrentii Beria. 1953. Ed. Naumov and Sigachev. Moscow 1999.

52. సోవియట్ల సౌధం (Palace of Soviet)

కృశ్చేవ్:

> 'అదే సమయంలో లెనిన్ స్మృతుల పట్ల తనకు గౌరవం లేదని స్టాలిన్ రుజువు

చేశాడు. 30 సంవత్సరాల క్రితం వ్లాడిమిర్ ఇల్లిచ్ స్మారక చిహ్నంగా పేలేస్ ఆఫ్ సోవియట్స్ ను నిర్మించాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ పేలేస్ నిర్మాణాన్ని వాయిదా వేస్తూ పోవడం, ఇది నిర్మించక పోవడం, యాదృచ్ఛికం కాదు. అంతిమంగా ఈ నిర్మాణాన్ని ఆపివెయ్యడం జరిగింది.'

మేగ్జిం వొల్చెంకోవ్ పుస్తకం 'ద్వారెట్స్ సోవిటోవ్' (ది పేలేస్ ఆఫ్ సోవియట్స్):

'ఎంతో ఉత్సాహంతో ప్రారంభించినా ఈ నిర్మాణాన్ని ఆపు చెయ్యవలసి వచ్చింది. అంతేకాదు, యుద్ధ సమయంలో ఈ నిర్మాణానికి కేటాయించిన లోహాన్ని ఫాసిస్టు జర్మనీతో జరుగుతున్న యుద్ధావసరాలకు మళ్ళించాల్సి వచ్చింది. బ్రహ్మాండమైన ఈ స్మారక చిహ్నాన్ని నిర్మించే ఆలోచనను స్టాలిన్ తన మరణం వరకూ విడిచి పెట్టక పోయినా, యుద్ధం ముగిసిన తర్వాత ఈ నిర్మాణం తిరిగి ప్రారంభం కాలేదు. ఈ నిర్మాణంతో కేపిటలిస్టు దేశాల కంటే సోవియట్ వ్యవస్థ ఉన్నతమైనదని రుజువు చెయ్యాలని వోజద్ (నాయకుడు – స్టాలిన్ – అను) భావించాడు: 'మనం యుద్ధంలో గెలిచాం. విజేతలుగా ప్రపంచంలో గుర్తింపు పొందాం. మన నగరాలకు విదేశీ పర్యాటకులు వస్తారు. దానికి మనం సిద్ధం కావాలి. ఈ పర్యాటకులు మాస్కో వచ్చి అక్కడ ఆకాశ హర్మ్యాలు ఏమీ లేకపోవడం చూసి ఏమనుకుంటారు? ఈ పర్యాటకులు కేపిటలిస్టు దేశాల రాజధానులతో మన రాజధానిని పోల్చి చూస్తే మనకు నష్టం కలుగువచ్చు'

ఈ భయంకర యుద్ధం తర్వాత ఈ పేలేస్ నిర్మాణానికి కేటాయించిన వనరులను దేశ పునర్నిర్మాణానికి వినియోగించారు. దీనికి తోడు 'ప్రచ్ఛన్న యుద్ధం' ప్రారంభమైంది, అణు బాంబు తయారు చెయ్యడానికి భారీ స్థాయిలో నిధులను కేటాయించాల్సి వచ్చింది. శత్రువు అణుబాంబులతో దేశాన్ని ప్రపంచ పటాన్నుంచి తుడిచి వేయగలిగినప్పుడు, ఎంతో ఖర్చు చేసి ఒక బ్రహ్మాండమైన స్మారక చిహ్నాన్ని నిర్మించడంలో అర్థం ఏముంది? అప్పుడు సోవియట్ నిర్మాణ కౌశల్యాన్ని మెచ్చుకునే వాళ్ళు ఎవరు ఉంటారు? వ్యవధి లేకుండా ఈ స్మారక చిహ్న నిర్మాణాన్ని వాయిదా వెయ్యాలనేది స్పష్టమైంది. అయినా కూడా సోవియట్ ఆఫ్ మినిస్టర్స్ కు అనుసంధానించబడిన పేలేస్ ఆఫ్ సోవియట్ నిర్మాణ డైరెక్టరేట్ ఆ తర్వాత అనేక సంవత్సరాలు ఉంది. ఆ తర్వాత పేలేస్ ఆఫ్ సోవియట్స్ సంవత్సరాల డిజైన్ల అనుభవాన్ని ఉపయోగించి బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాన్ని ఈ డైరెక్టరేట్ కు అప్పగించడం జరిగింది.

మరికొన్ని సంవత్సరాల తర్వాత ఈ డైరెక్టరేట్, ఒస్టాంకినోలో టెలివిజన్ టవర్ నిర్మించింది.

.....(కృశ్చేవ్ రహస్య ప్రసంగంలో స్టాలిన్ మీద చేసిన దాడి గురించి వొల్చెంకోవ్ ఉటంకించి). పాత ప్రాజెక్టునూ, దాని నిర్వాహకులనూ కృశ్చేవ్ కఠినంగా విమర్శించినా, కొత్త (డిజైన్ కోసం) పోటీ, మరింత మెరుగైనదాన్ని సృష్టించలేకపోయింది. కృశ్చేవ్ కాలంలో కాని, ఆ తర్వాత కాని, ఈ స్మారక చిహ్నం నిర్మించబడలేదు.'

- Maksim Volchenkov. 'Dvorets Sovetov.'

http://www.4ygeca.com/dv_sovetov.html

53. లెనిన్ బహుమతి

కృశ్చేవ్:

'విద్యాసంబంధమైన కృషి కి లెనిన్ బహుమతుల'కు సంబంధించి సోవియట్ ప్రభుత్వం 1925 ఆగస్టు 14న ఆమోదించిన తీర్మానాన్ని మనం మరచిపోలేం. ఈ తీర్మానం పత్రికలలో ప్రచురించబడింది, కాని ఈ రోజు వరకూ లెనిన్ బహుమతులనేవి లేవు. దీన్ని కూడా మనం సరి చెయ్యాలి.'

కృశ్చేవ్ ప్రసంగ ప్రచురణకు జత చేసిన నోట్సులో, సంపాదకులు లెనిన్ బహుమతులను రద్దు చెయ్యడానికీ, స్టాలిన్ బహుమతులను ఏర్పాటు చెయ్యడానికీ మధ్య సంబంధం ఉందని ఎక్కడా చెప్పలేదు.

'సైన్సు, టెక్నాలజీ, సాహిత్యం, కళ, నిర్మాణ విజ్ఞాన రంగాలలో అసాధారణ ప్రతిభకు లెనిన్ బహుమతులను ఇస్తారు. ఈ బహుమతులను 1925లో ఏర్పాటు చేశారు కాని 1935 – 1957 సంవత్సరాల మధ్య బహుమతి ప్రదానం ఏదీ జరగలేదు. 1955 నవంబరు – 1956 మార్చ్ మధ్య కాలంలో, లెనిన్ బహుమతుల ప్రదానం గురించి సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ ప్రిసైడియంలోనూ, సెక్రటేరియట్ లోనూ చర్చించడం జరిగింది. 1958 నుండి 1990 వరకూ ప్రతీ సంవత్సరం లెనిన్ జన్మదినాన ఈ బహుమతులను ప్రదానం చెయ్యడం జరిగింది.'

- Doklad Khruscheva, p. 161, n. 89

సాహిత్య రంగంలో బహుమతులివ్వాలి అనే విషయాన్ని మొట్టమొదట గోర్కీ సూచించినట్లు అనిపిస్తుంది. ఎ.సి.పి.(బి) కేంద్ర కమిటీ, కేంద్ర కంట్రోల్ కమిషన్ల

ఐక్య ప్లీనంలో స్టాలిన్ ప్రసంగాన్ని (జనవరి 7–12, 1933) చదివిన తర్వాత గోర్కీ ఉత్సాహంతో ఈ లేఖను రాశారు.

జనవరి 16, 1933

డియర్ జోసెఫ్ విస్సారియోనోవిచ్,

అంతర్యుద్ధ చరిత్ర మొదటి నాలుగు వాల్యూంలకు సంబంధించిన సమాచారాన్ని ఆ ప్రణాళిక సెక్రటేరియట్ సేకరించింది.

సమాచారాన్ని తిరిగి రాయడానికి నియమించబడిన రచయితల రచనలను ప్రధాన సంపాదకుల గ్రూపు ధృవీకరించడం ఇప్పుడు అవసరం. ఈ విషయంలో మీ సహకారం కోరుతున్నాను. రచయితలు తమ వ్రాత ప్రతులను మార్చి 31 లోపున పంపించాలి. ఈ విషయం ముందుకు కదిలేలా చూడమని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ప్రధాన సంపాదకుల గ్రూపు ఈ ప్రయత్నాన్ని భగ్నం చెయాలని చూస్తోందని నాకు అనిపిస్తోంది.

ఎంతో సంతృప్తితోనూ, ఉత్సాహంతోనూ నేను, శక్తివంతమైన, వివేకంతో కూడిన, మీ ప్లీనం ప్రసంగాన్ని చదివాను. కార్మిక వర్గ ప్రపంచంలో ప్రతీ చోటా అటువంటి శక్తివంతమైన ప్రతిధ్వని వినిపిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రశాంతంగా కనుపించే (ప్రసంగ) రూపం వెనుక ఒక ఉరుము దాగి ఉంది. గతించిన సంవత్సరాల నిర్మాణ ధ్వనులను మీరు మీ మాటలలో చేర్చినట్లు నాకు అనిపిస్తోంది. మీకు పొగడ్తలు అవసరం లేదని నాకు తెలుసు. కాని నీకు నిజం చెప్పే హక్కు నాకు ఉందని నేను అనుకుంటున్నాను.

నువ్వు ఒక మహనీయుడివి, నిజమైన నాయకుడివి. నీ తర్క శక్తీ, అపరిమితమైన నీ శక్తీ కారణంగా తనను నడిపించే రెండో ఇల్లిచ్ ఉండడం సోవియట్ యూనియన్ కార్మిక వర్గం చేసుకున్న అదృష్టం. డియర్ గౌరవనీయులైన కామ్రేడ్,

కరచాలనం చేస్తున్నాను.

ఎ. పెష్కోవ్

కాగితం రెండో వైపున గోర్కీ దస్తూరీతో రెండు నోట్లు ఉన్నాయి. రెండో నోటులో ఇతర విషయాలతో పాటు ఈ దిగువనిచ్చినది ఉంది:

‘అలెగ్జీ టాల్ స్టాయ్ కు, హాస్య రచనలకు ఆల్ యూనియన్ పోటీ నిర్వహించాలనే ఉద్దేశం ఉంది. ఈ పోటీ గురించి చిత్తు తీర్మానాన్ని ఈ ఉత్తరానికి జతపరుస్తున్నాను.

మన రచయితలలో ఇనుమడించిన శక్తితో, సీరియస్ గా పని చెయ్యాలనే కోరిక ఉంది, అందుకని ఈ పోటీ మంచి ఫలితాలనివ్వవచ్చు. కాని ఆల్ యూనియన్ పోటీకి 7 బహుమతులు చాలా తక్కువ, ఈ సంఖ్యను కనీసం 15కు పెంచాలి, మొదటి బహుమతి మొత్తాన్ని 25,000 రూబుళ్ళకు పెంచాలి. ఈ బహుమతులను స్టాలిన్ బహుమతి అనే పేరు తో ఇవ్వాలి (వక్కాణింపు నాది – గ్రో.ఫ). ఎందుకంటే ఈ ఆలోచన మీది.

అంతేకాదు, హాస్య రచనలకే ఎందుకు ఇవ్వాలి? నాటకం కూడా చేర్చాలి. మిమ్మల్ని విసిగించినందుకు క్షమించాలి.

ఎ. పి.

1933 ఫిబ్రవరి 3న స్టాలిన్, గోర్కీకి సమాధానమిచ్చాడు:

'డియర్ అలెగ్జీ మేస్కిమోవిచ్,

1933 జనవరి 16 తేదీగల మీ ఉత్తరం అందింది. మీ అభిమానానికి మీ 'పొగడ్త'కు ధన్యవాదాలు. ఎన్ని బడాయి కబుర్లు చెప్పినా, 'పొగడ్త'కు పొంగిపోని వారు ఎవరూ ఉండరు. ఒక వ్యక్తిగా నేనూ మినహాయింపు కాదని అనుకోవచ్చు. (No matter how people may boast, no one can be indifferent to 'praise'. Understandably I, as a person, am no exception……..)

1. హాస్య రచనల పోటీకి పధకాలను త్వరలోనే పూర్తి చేస్తాం. టాల్ స్టాయ్ కోరికను కాదనం. మీరు కోరినట్లుగా ప్రతీదీ జరుగుతుందని మేము హామీ ఇస్తున్నాం. 'బహుమతులకు స్టాలిన్ పేరు పెట్టడానికి' సంబంధించి, నేను చాలా తీవ్రంగా (చాలా తీవ్రంగా) అభ్యంతరం తెలుపుతున్నాను. (వక్కాణింపు నాది – గ్రో. ఫ).

అభినందనలతో,

కరచాలనం చేస్తూ

జె. స్టాలిన్.

పి.యస్. మీ ఆరోగ్యం జాగ్రత్త.

- Soima, Vasilii. Zapreshchennyi Stalin. Moscow: OLMA-Press, 2005, pp. 20-21. This volume is online at http://zapravdu.ruindex.php?option=com_content&task=view&id =79 & Itemid= 51.

This passage is on the second 'page' of the online book, at

http://zapravdu.ru/index. [hp?option=com_content&task=view&id=79&Itemid=51?&Itemid=51 &limitstart=1

స్టాలిన్ పేరుతో బహుమతులు, పురస్కారాలు ఇవ్వడం గురించి యు.యస్.యస్.ఆర్. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ జారీ చేసిన ఒక డిక్రీని 1939 డిసెంబరు 21 తేదీ ప్రావ్దా ప్రచురించింది. సి.పి.సి అధ్యక్షుడు మాలటోవ్, బిజినెస్ మేనేజర్ ఖ్లోమోవ్ ల సంతకాలతో ఈ డిక్రీ వెలువడింది (వక్కాణింపు – గ్రో. ఫ): 'కామ్రేడ్ జోసెఫ్ విస్సారియోనోవిచ్ స్టాలిన్ 60వ జన్మదిన సందర్భంగా యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ జారీ చేసిన డిక్రీ:

I. శాస్త్రాలలో, కళలలో అసాధారణ ప్రజ్ఞ కనబరచిన వ్యక్తులకు ప్రతీ సంవత్సరం ఈ దిగువ వివరించిన రంగాలలో స్టాలిన్ పేరుతో 16 బహుమతులను (ఒక్కొక్క బహుమతి ఒక లక్ష రూబుళ్ళు) ప్రదానం చెయ్యడం జరుగుతుంది:

1. భౌతిక–గణిత శాస్త్రాలు
2. సాంకేతిక శాస్త్రాలు
3. రసాయన శాస్త్రాలు
4. (పుస్తకంలో లేదు – అను)
5. వ్యవసాయ శాస్త్రం
6. వైద్య విజ్ఞాన శాస్త్రం
7. తత్వ శాస్త్రం
8. ఆర్థిక శాస్త్రం
9. చారిత్రక భాషా శాస్త్రం
10. న్యాయ శాస్త్రం
11. సంగీతం
12. చిత్ర లేఖనం
13. శిల్ప నిర్మాణం
14. నిర్మాణ విజ్ఞానం (architecture)

15. రంగస్థల కళలు

16. సినిమాటోగ్రఫీ

II.అత్యుత్తమ ఆవిష్కరణకు ప్రతీ సంవత్సరం స్టాలిన్ బహుమతి ఏర్పాటు చెయ్యాలి;

ఒక్కొక్కటి లక్ష రూబుళ్ళ చొప్పున 10 మొదటి బహుమతులు;

ఒక్కొక్కటి 50 వేల రూబుళ్ళ చొప్పున 20 రెండవ బహుమతులు;

ఒక్కొక్కటి 25 వేల రూబుళ్ళ చొప్పున 30 మూడవ బహుమతులు.

III. సైనిక విజ్ఞాన రంగంలో అసాధారణ ప్రతిభకు ప్రతీ సంవత్సరం స్టాలిన్ బహుమతులను ఏర్పాటు చెయ్యాలి.

ఒక్కొక్కటి లక్ష రూబుళ్ళ చొప్పున మూడు మొదటి బహుమతులు;

ఒక్కొక్కటి 50 వేల రూబుళ్ళ చొప్పున ఐదు రెండవ బహుమతులు;

ఒక్కొక్కటి 25 వేల రూబుళ్ళ చొప్పున పది మూడవ బహుమతులు.

యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ అధ్యక్షుడు వి. మాలటోవ్

యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ బిజినెస్ మేనేజర్ యం. ఖ్లోమోవ్

డిసెంబరు 20, 1939

మాస్కో, ది క్రెమ్లిన్.

– 'Premii bez prenii', Kommersant' Den'gi, February 7, 2005. At http://www.kommersant.ru/doc.aspx?DocsID=544976

ఆ తర్వాత మరో డిక్రీ జారీ చేయ్యబడింది. ఈ డిక్రీలో స్టాలిన్ బహుమతుల గురించి మరింత వివరణ ఇవ్వడం జరిగింది:

'యు.యస్.యస్.ఆర్ సి.పి.సి. 1939 డిసెంబరు 20న జారీ చేసిన డిక్రీ కి అదనంగా.... యు.యస్.యస్.ఆర్ సి.పి.సి. ఈ విధంగా డిక్రీ చేస్తోంది:

కవిత్వానికి – ఒకటి

గద్యానికి – ఒకటి

నాటకకళకు – ఒకటి

సాహిత్య విమర్శకు – ఒకటి

యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ అధ్యక్షుడు వి. మాలటోవ్

యు.యస్.యస్.ఆర్ ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ బిజినెస్ మేనేజర్ యం. ఖ్లోమోవ్

ఫిబ్రవరి 1, 1940

మాస్కో, ది క్రెమ్లిన్.

1930 నుండి 1991 వరకూ యు.యస్.యస్.ఆర్ ప్రభుత్వ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' మాత్రమే కాని 'ఆర్డర్ ఆఫ్ స్టాలిన్' బహుమతి కాదు. 'ఆర్డర్ ఆఫ్ స్టాలిన్' ప్రతిపాదించబడింది, కాని మనం పైన సెక్షన్ 1లో గమనించినట్లు, దాన్ని స్టాలిన్ స్వయంగా దృఢంగా వ్యతిరేకించాడు. ఇది ఎన్నడూ అమలులోకి రాలేదు.

యు.యస్.యస్.ఆర్ ప్రభుత్వం యొక్క రెండు కొత్త ఆర్డర్లు – 'ఆర్డర్ ఆఫ్ లెనిన్', 'ది రెడ్ స్టార్' – ఏర్పాటుకు సంబంధించి:

యు.యస్.యస్.ఆర్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రిసైడియం (1924 రాజ్యాంగం ప్రకారం అత్యున్నత ప్రభుత్వ సంస్థ – గ్రో.ఫ) 1930 ఏప్రిల్ 6న జారీ చేసిన డిక్రీ:

1. యు.యస్.యస్.ఆర్ యొక్క రెండు కొత్త ఆర్డర్లు – 'ఆర్డర్ ఆఫ్ లెనిన్', 'ది రెడ్ స్టార్' – ఏర్పాటు చెయ్యాలి.

'ఆర్డర్ ఆఫ్ లెనిన్' యొక్క చట్టం.

యు.యస్.యస్.ఆర్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రిసైడియం 1930 మే 5న జారీ చేసిన డిక్రీ.

యు.యస్.యస్.ఆర్ కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రిసైడియం ఈ విధంగా..... డిక్రీ చేసింది:

ఈ దిగువనివ్వబడిన 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' చట్టాన్ని ధృవపరుస్తోంది....'

- Text at http://glory.rin.ru/cgi-bin/article.pl?id=99

54. స్టాలిన్ సమిష్టి వ్యవసాయ క్షేత్రాల (ఖోల్ఖోజ్ ల) మీద భారీ పన్ను ప్రతిపాదించాడు

కృశ్చేవ్:

'అంతే కాదు, ఈ ప్రాజెక్టుని సమీక్షిస్తున్నప్పుడు స్టాలిన్, ఖోల్ఖోజ్ లు, ఖోల్ఖోజ్ కార్మికులు చెల్లిస్తున్న పన్నులను అదనంగా 40 బిలియన్ రూబుల్స్

పెంచాలని ప్రతిపాదించాడు. అతను చెప్పినదాని ప్రకారం రైతులు ధనికులయ్యారు; ఖోల్ఖోజ్ కార్మికుడు తన పన్నును పూర్తిగా చెల్లించడానికి ఇంకో కోడిని అమ్మితే సరిపోతుంది.

దీనర్థం ఏమిటో ఆలోచించండి. ఖోల్ఖోజ్ కార్మికులు తాము ఉత్పత్తి చేసినదంతా ప్రభుత్వానికి అమ్మినా 40 బిలియన్ల రూబుల్స్ పొందలేదు. ఉదాహరణకు, 1952లో ఖోల్ఖోజ్ లు, ఖోల్ఖోజ్ కార్మికులు తాము ఉత్పత్తి చేసినదంతా ప్రభుత్వానికి అమ్మి 26,280 మిలియన్ రూబుల్స్ పొందారు.

స్టాలిన్ ప్రతిపాదన ఏ రకమైన గణాంకాల మీదేనా ఆధారపడినదా? లేదు, అటువంటి సందర్భాలలో అంకెలు, వాస్తవాలు అంటే స్టాలిన్ కు ఆసక్తి లేదు'

1953 జులై కేంద్ర కమిటీ ప్లీనంలో కృశ్చేవ్:

'కృశ్చేవ్: దురదృష్టవశాత్తూ (పన్ను పెంపు ప్రతిపాదనకు) మూడవ మార్గం ఉన్నప్పుడు, స్టాలిన్ ఖోల్ఖోజ్ లు, ఖోల్జోజ్నిక్కుల మీద పన్నులను 40 బిలియన్లకు పెంచాలని ప్రతిపాదించాడు, కాని మొత్తం ఆదాయం 42 బిలియన్లు మాత్రమే.

మికోయాన్: ప్రస్తుతమున్న పన్నును 15 బిలియన్ల నుండి 40 బిలియన్లకు పెంచడానికి...

కృశ్చేవ్: లేదు, పన్నులలో అదనంగా 40 బిలియన్లు పెంచడానికి.... No, raise it 40 billion more in taxes. That is already, I don't know what.

(ఇక్కడ రష్యన్ భాషనుంచి ఇంగ్లీషు అనువాదంలో స్పష్టత లేదు – అను)

మికోయాన్: ఇది అసాధ్యం.

– Lavrentii Beria, p. 171. అదే సమావేశం యొక్క రెండో డ్రాఫ్ట్ లో పే. 313లో ఇదే కథను పునరుద్ఘాటించడం జరిగింది. కాని బెరియా మీద దాడి చెయ్యడానికి మికోయాన్ చెప్పినది మరింత వివరంగా ఇవ్వబడింది.

మాలెంకోవ్, తర్వాత అదే సంఖ్యను పేర్కొన్నాడు కాని ప్లీనం కు ముందు ఈ సంఖ్య గురించి ఎన్నడూ వినలేదని స్పష్టం చేశాడు.

'కామ్రేడ్స్, ప్రస్తుత ప్లీనంలో మీ దృష్టికి ఈ విషయం వచ్చింది. పశుపోషణ సమస్యలకు సంబంధించి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో కామ్రేడ్ స్టాలిన్ గ్రామీణ ప్రాంతాలలో పన్నులను 40 బిలియన్ల మేరకు పెంచాలని పట్టుపట్టాడు. మనమంతా స్పష్టంగా కనుపిస్తున్న ఈ అన్యాయాన్ని, అటువంటి చర్యవలన ఏర్పడే ప్రమాదాన్ని అర్థం చేసుకున్నాం....'

- Ibid. p. 351. Note that Khruschev had said Stalin mentioned this

'by the way' or 'as an aside' (poputno). Malenkov has turned that into 'insistently' proposed. ఈ విషయం గురించి మాట్లాడుతూ స్టాలిన్ 'యాదృచ్ఛికంగా' (by the way) ప్రస్తావించాడని కృశ్చేవ్ చెప్పాడని గమనించాలి. కాని మాలెంకోవ్ దీనిని 'పట్టుపట్టాడు' అని మలిచాడు.

మికోయాన్ తన జ్ఞాపకాలలో ఈ విషయం గురించి చెబుతున్నప్పుడు '40 బిలియన్ రూబుల్స్' కథ మళ్ళీ చెప్పలేదు. స్టాలిన్, రైతాంగం మీద అదనపు పన్ను ప్రతిపాదించడాని విన్నది కృశ్చేవ్ అని మికోయాన్ చెప్పాడు.

మికోయాన్ '40 బిలియన్ రూబుల్స్' సంఖ్యను కూడా ఉదహరించలేదు. 'ఒక్కొక్క రైతు కుటుంబం ఒక కోడిని అదనంగా అమ్మినా పెద్ద మొత్తం రాదు, ఇంత పెద్ద మొత్తం అసలే రాదు.' స్టాలిన్ ఈ మాటలనడం తను వినలేదని మికోయాన్ అంగీకరించాడు.

స్టాలిన్ నుంచి తాను స్వయంగా ఏమి విన్నాడో చెప్పడంలోనూ, తనంతట తాను ఈ రకమైన మాటలు వినలేదని చెప్పడంలోనూ, మికోయాన్ చాలా జాగ్రత్తగా ఉండడం ఆసక్తికరమైన విషయం. దీన్ని, ముఖ్యంగా కృశ్చేవ్ సంఖ్యను, తాను నమ్మడం లేదని చెబుతున్నట్లుగా మనం అర్థం చేసుకోవచ్చు.

> 'ప్రతీ రోజు జరిగినట్లుగానే ఒక రోజు సాయంత్రం, ఇతర ప్రిసైడియం సభ్యులు స్టాలిన్ నివాసంలో ఉన్నప్పుడు, స్టాలిన్ స్పందన తెలుసుకోవడానికి మాలెంకోవ్ ఈ విషయ సారాంశం గురించి చెప్పాడు. అక్కడ నేను లేను. స్టాలిన్ కు చాలా కోపం వచ్చిందని కృశ్చేవ్ తరువాత చెప్పాడు. మనం రైకోవ్, ఫ్రుమ్కిన్ ల కార్యక్రమానికి ప్రాణం పోస్తున్నామనీ, కార్మిక వర్గం మరింత పేదరికంలోకి దిగజారిపోతుంటే రైతాంగం బలుస్తోందనీ స్టాలిన్ అన్నాడు. స్టాలిన్ ఈ విషయం గురించి (1952) అక్టోబరు ప్లీనంలో మాట్లాడాడనీ, మాంసం, పాల ఉత్పత్తులు కొనే ధరలను పెంచడాన్ని ప్రతిపాదించినందుకు నన్ను తీవ్రంగా విమర్శించాడనీ ఇతర కేంద్ర కమిటీ సభ్యులు నాకు చెప్పారు. అతను చాలా అల్పుడిలా (mean) కనుపించాడనీ, సాధారణంగా అలవాటుగా నడిచినట్లు అటూ ఇటూ నడుస్తూ, అతను నా గురించి ఇలా అన్నాడనీ వారు చెప్పారు: 'ఒక కొత్త ఫ్రుమ్కిన్ (Frumkin) తయారయ్యాడు'. నిజం చెప్పాలంటే, అలా అనడం నేను వినలేదు. ఆ తర్వాత రైతుల మీద మరో కొత్త పన్ను మనం వెయ్యాల్సిన అవసరం ఉందని స్టాలిన్ అన్నాడని నేను విన్నాను. 'ఒక రైతుకు ఇదేం బరువు కాదు. అతనికి ఒక కోడి తక్కువవుతుంది – అంతే'.

అదే చర్చలో **రైతాంగం మీద మరొక అదనపు పన్ను విధించడానికి సంబంధించిన స్టాలిన్ ప్రతిపాదన గురించి కృశ్చేవ్ విన్నాడు.** కృశ్చేవ్ కలత చెంది, మనం రైతుల మీద పన్ను పెంచాలంటే, మాలెంకోవ్, బెరియా, జ్వెవెరేవ్ (ఆర్థిక మంత్రాలయ అధిపతి) లాంటి వ్యక్తులను కమిషన్ లో చేర్చాలన్నాడు. స్టాలిన్ దానికి అంగీకరించాడు. కొంతకాలం తర్వాత కొత్త సభ్యులతో కూడిన కమిషన్ సమావేశమైంది. స్టాలిన్ ఆదేశాన్ని అమలు జరపడం సాధ్యం కాదని బెరియా, మాలెంకోవ్ లు భావిస్తున్నారని కమిషన్ గమనించింది. కాని వ్యక్తిగత సంభాషణలలోనే ఇది వివరించబడింది. లెక్కలు చూడడానికి, వివరించడానికి దీన్ని జ్వెవెరేవ్ కు అందజేశారు. ఈ విషయాన్ని సాధ్యమైనంత కాలం సాగదీశారు. కొనే ధరలు పెంచకుండా రైతాంగం మీద కొత్త పన్నులు వెయ్యాలనే స్టాలిన్ ప్రతిపాదన అమలు చెయ్యడం సాధ్యం కాదని ప్రతీ ఒక్కరూ భావించారు. (వక్కాణింపు – గ్రో.ఫ)

- Tak Bylo (Mikoian'o memoirs), Chapter 46, p. 578.

55. స్టాలిన్ పొస్తిషేవ్ ను అవమానించాడు

కృశ్చేవ్:

'తన ప్రసంగాలలో ఒక ప్రసంగంలో స్టాలిన్ పొస్తిషేవ్ పట్ల అసంతృప్తిని వెల్లడించి ఇలా అడిగాడు, 'వాస్తవంగా నువ్వు ఎవరివి?'

'నేను ఒక బోల్షివిక్ ను కామ్రేడ్ స్టాలిన్, ఒక బోల్షివిక్ ను' అని పొస్తిషేవ్ స్పష్టంగా సమాధానమిచ్చాడు.

పొస్తిషేవ్ ఇలా సమాధానం చెప్పడం మొట్టమొదట స్టాలిన్ పట్ల అగౌరవం చూపించడంగా భావించడం జరిగింది. తర్వాత ఇది ఒక ప్రమాదకరమైన చర్య అని భావించడం జరిగింది. చివరకు పొస్తిషేన్ ను ఏ కారణం లేకుండా 'ప్రజా శతృవు' గా ముద్ర వెయ్యడానికీ, అంతం చెయ్యడానికీ దారి తీసింది.'

స్టాలిన్ ఈ విధంగా మాట్లాడాడు అన్నదానికి సాక్ష్యం కేవలం కృశ్చేవ్ మాత్రమే. మరెవ్వరూ లేరు. ఈ ఉటంకింపు మరెక్కడా కనుపించలేదు. స్టాలిన్ ఇలా అన్నాడని మరెవ్వరూ చెప్పలేదు. అది ఒక ప్రసంగంలో కనుక ఉండి ఉంటే ఈ పాటికి ఎక్కడో అక్కడ అది కనుపించేది. పాఠ్యాంశంలో ఈ విషయం గురించి చర్చించాం.

56. పాలిట్ బ్యూరో పని 'అస్తవ్యస్తం' అవడం

కృశ్చేవ్:

'పాలిట్ బ్యూరోలో వివిధ కమిషన్లను – క్వింటెట్స్, సెక్సెట్స్, సెప్టెట్స్, నోవెనరీలు (the so-called 'quintets,', 'sextets,' 'septets' and 'novenaries')

– సృష్టించడంతో కేంద్ర కమిటీ పాలిట్ బ్యూరో ప్రాధాన్యత తగ్గింది, పని అస్తవ్యస్తమైంది. ఉదాహరణకు 1946 అక్టోబర్ 3 వ తేదీగల పాలిట్ బ్యూరో తీర్మానాన్ని ఇక్కడ చూద్దాం:

స్టాలిన్ ప్రతిపాదన:

1. విదేశీ వ్యవహారాల పాలిట్ బ్యూరో కమిషన్ సెక్సెట్ భవిష్యత్తులో, విదేశీ వ్యవహారాలే కాకుండా, అంతర్గత నిర్మాణం, దేశీయ విధానాలను కూడా చూస్తుంది.

2. సెక్సెట్ తనలో యు.యస్.యస్.ఆర్ ఆర్థిక ప్రణాళిక స్టేట్ కమిషన్ అధ్యక్షుడు కామ్రేడ్ వోజ్నెజెన్స్కి ని చేర్చుకుని సెప్టెట్ గా వ్యవహరించబడుంది.

(సం) కేంద్ర కమిటీ సెక్రటరీ, జె. స్టాలిన్.

పేకాట రాయుడి పదజాలం, ఎలాంటి పదజాలం? (హాలులో నవ్వులు). పాలిట్ బ్యూరోలో ఈ రకమైన – క్వింటెట్స్, సెక్సెట్స్, సెప్టెట్స్, నోవెనరీల – కమిషన్ల ఏర్పాటు సమిష్టి నాయకత్వ సూత్రానికి విరుద్ధమైనదని స్పష్టమవుతుంది. దీని ఫలితం ఏమిటంటే, ఈ విధంగా కొంతమంది పాలిట్ బ్యూరో సభ్యులను చాలా ముఖ్యమైన ప్రభుత్వ విషయాలలో పాల్గొనకుండా దూరం చెయ్యడం జరిగింది.'

స్టాలిన్ ను తీవ్రంగా వ్యతిరేకించే స్టాలిన్ జీవిత చరిత్రకారుడు ఎడ్వర్డ్ రాడ్జిన్స్కి:

'స్టాలిన్ మరణం తర్వాత వ్యక్తి పూజ గురించిన నివేదికలో కృశ్చేవ్, స్టాలిన్ 'కేంద్ర కమిటీలో క్వింటెట్స్, సెక్సెట్స్ లను ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేక అధికారాలను ఇవ్వడం ద్వారా పాలిట్ బ్యూరో పాత్రను కుదించివేశాడని' ఆగ్రహం వ్యక్తం చేశాడు.....' 'పేకాట ఆడేవాడి పదజాలం వంటి ఎలాంటి పదజాలం' అంటూ కృశ్చేవ్ నిప్పులు చెరిగాడు. కాని లెనిన్ తరువాతి పార్టీ తరంతో మాట్లాడుతున్న కృశ్చేవ్ కు, చాలా పాత పార్టీ సంప్రదాయాలను తాను ఖండిస్తున్నాను అన్న విషయం తెలియదు (లేదా తెలియనట్లు

నటించాడు). వోజద్ (స్టాలిన్ – అను) తన నాయకత్వ గ్రూపులో ఏర్పాటు చేసిన, వోజద్ కు వాటిలో సభ్యులైన వారికి మాత్రమే తెలిసిన 'ట్రయోకాలు', 'క్వింటెట్స్' తదితర 'సంకుచిత నిర్మాణాలు' లెనిన్ జీవితకాలంలోనే ప్రారంభమయ్యాయి.

- Radzinsky, Stalin. Chapter 4. The Russian edition, Stalin. Moscow: Vagrius, 1997, is on line at http://militera.lib.ru/bio/radzinsky_es 1/02.html

57. వొరోషిలోవ్ 'ఇంగ్లీషు ఏజెంటు' అని స్టాలిన్ అనుమానించాడు

కృశ్చేవ్:

'అతని తీవ్ర అనుమాన స్వభావం కారణంగా, వొరోషిలోవ్ ఇంగ్లీషు ఏజెంటనే అసంబద్ధమైన, హాస్యాస్పదమైన అనుమానం స్టాలిన్ కు కలిగింది (హాలులో నవ్వులు). ఇది నిజం – ఇంగ్లీషు ఏజెంటట... (పే. 48)'

కృశ్చేవ్ జ్ఞాపకాలు:

'స్టాలిన్ మాలో కొంతమందితో (ఒక సన్నిహిత సమూహం, v uzkom krugu, గ్రో. ఫ) వొరోషిలోవ్ ఒక ఇంగ్లీషు ఏజెంటని తను అనుమానిస్తున్నానని అన్నాడు కూడా. ఇది నిశ్చయంగా హాస్యాస్పదమైన మూర్ఖత్వం...'

– Khrushchev, N. S. Vremia. Liudi. Vlast'. Kv. 2. Chast' 3. Moscow: Moskovskie novosti, 1999, pp. 128-129. Online at http://hrono.ru/libris/lib_h/hrush45.html

ఈ కథకు మరే ఆధారం లేదు. ఆ 'సన్నిహిత సమూహం'లో ఉన్న కృశ్చేవ్ సహచరులెవ్వరూ ఎప్పుడూ దీన్ని ధృవపరచలేదు.

58. ఆండ్రీవ్ 59. మాలటోవ్ 60. మికోయాన్

ఆండ్రీవ్

కృశ్చేవ్:

'ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని, స్టాలిన్ పాలిట్ బ్యూరో పని నుంచి మరొకరిని – ఆండ్రీ ఆండ్రియేవిచ్ ఆండ్రీయేవ్ ను – కూడా తప్పించాడు. స్టాలిన్ తన ఇష్టానుసారం చేసిన నిరంకుశ చర్యలలో ఇది ఒకటి.'

ఎఫ్రిమోవ్:

'ఎన్నికయిన వారి కొత్త లిస్టులో, కామ్రేడ్ ఎ. ఎ. ఆండ్రీవ్ తప్ప, పాత పాలిట్ బ్యూరో సభ్యులందరూ ఉన్నారు. ఆండ్రీవ్ దురదృష్టవశాత్తూ పూర్తిగా చెవిటివాడయిపోయాడనీ, పని చెయ్యలేకపోతున్నాడనీ మనందరకూ తెలుసు.'

– 'V Ch'l Ruki Vruchim Estafetu Nashego Velikogo Dela?' Neopublikovannaia rech' J.V. Stalina na Plenume Tsentral' nogo Komiteta KPSS. 16 Oktobria 1952 goda (po zapisi L. N. Efremova)' Sovetskaia Rossiia. 13 janvariia 2000 g. p. 6. Fascimile online at http://chss.montclair.edu/english/furr/research/stalinoct1652.pdf Also at http://www.prometej.info/solnce/st03.htm

కాన్ స్టాంటిన్ సైమనోవ్:

'కేంద్ర కమిటీ ప్రిసైడియం సభ్యులలోనూ, కేండిడేట్లలోనూ చేర్చబడని ఆండ్రీ గురించి స్టాలిన్ సమాధానం మాత్రమే నాకు గుర్తుంది. ఆండ్రీ కార్యకలాపాలకు దూరమయ్యాడనీ, ఇంకెంత మాత్రం క్రియాశీలంగా పని చెయ్యలేకపోతున్నాడనీ స్టాలిన్ అన్నాడు.'

- Simonov, Glazami cheloveka moego pokoleniia (Through the Eyes of a Man of My Generation) 1988, p. 246.

మాలటోవ్, మికోయాన్

కృశ్చేవ్:

'19వ పార్టీ కాంగ్రెస్ తర్వాత జరిగిన కేంద్ర కమిటీ ప్లీనం మొదటి సమావేశం గురించి మాట్లాడుకుందాం. ఈ ప్లీనంలో స్టాలిన్ ప్రసంగిస్తూ, మన పార్టీ పాత కార్యకర్తలు వి. యం. మాలటోవ్, అనస్తాస్ ఇవనోవిచ్ మికోయాన్ లు ఏవో ఆధారరహితమైన నేరాలు చేశారని చెప్పాడు. కామ్రేడ్ స్టాలిన్ మరి కొన్ని నెలలు అధికారంలో వుంటే కామ్రేడ్ మాలటోవ్, మికోయాన్ లు బహుశా ఈ కాంగ్రెస్ లో మాట్లాడగలిగి ఉండేవారు కాదన్న సంగతిని మనం కాదనలేం.'

ఎఫ్రిమోవ్:

'మన వ్యవహారాలలో ఐక్యత గురించి మాట్లాడుతున్నప్పుడు కొంతమంది ప్రముఖ రాజకీయ వ్యక్తుల తప్పుడు ప్రవర్తన గురించి మాట్లాడవలసిన అవసరం

ఉంది. కామ్రేడ్స్ మాలటోవ్, మికోయాన్ లు నా దృష్టిలో ఉన్నారు.

కామ్రేడ్ మాలటోవ్ మన ఆదర్శాలకు పూర్తిగా అంకితమైన వ్యక్తి. అడిగితే ఏ మాత్రం సంకోచించకుండా పార్టీకోసం ప్రాణాలైనా ఇస్తాడన్న విషయంలో నాకే సందేహం లేదు. కాని అతని తప్పులను మనం ఉపేక్షించలేం. మన విదేశ వ్యవహారాల మంత్రిగా కామ్రేడ్ మాలటోవ్, ఒక దౌత్య కార్యాలయ విందులో కొంచెం మందు ఎక్కువ తీసుకుని, మన దేశంలో బూర్జువా పత్రికలు, మేగజైన్లు ప్రచురించడానికి బ్రిటిష్ రాయబారికి తన అంగీకారాన్ని తెలియజేశాడు. ఎందుకని? దేనిమీద ఆధారపడి అతను అటువంటి దానికి అంగీకరించాడు? బూర్జువా మన వర్గ శత్రువనీ, సోవియట్ ప్రజల మధ్య బూర్జువా పత్రికల ప్రచారం మనకు హాని తప్ప మేలు చెయ్యదనీ స్పష్టం కావడం లేదా? ఇది ఒక తప్పటడుగు. దీన్ని మనం అనుమతిస్తే సోవియట్ ప్రజల మనసుల మీదా, వారు ప్రపంచాన్ని చూసే దృష్టి కోణం మీదా హానికరమైన, ప్రతికూలమైన ప్రభావం చూపుతుంది. మన కమ్యూనిస్టు భావజాలం బలహీన పడడానికి బూర్జువా భావజాలం బలపడడానికీ దారి తీస్తుంది. కామ్రేడ్ వి. యం. మాలటోవ్ చేసిన మొదటి రాజకీయ తప్పు ఇది.

సోవియట్ యూదులకు క్రిమియా ను అప్పగించడానికి మాలటోవ్ చేసిన ప్రతిపాదన సంగతి ఏమిటి? కామ్రేడ్ మాలటోవ్ చేసిన మొరటు తప్పు ఇది. ఇది ఎందుకు చెయ్యాల్సి వచ్చింది? దీన్ని ఎలా అనుమతించగలం? దేని మీద ఆధారపడి కామ్రేడ్ మాలటోవ్ ఈ ప్రతిపాదన చేశాడు? మనకు యూదుల స్వయంప్రతిపత్తి (జ్యూయిష్ ఆటానమస్) రిపబ్లిక్ ఉంది. అది సరిపోదా? ఈ రిపబ్లిక్ ను మనం అభివృద్ధి చేద్దాం. సోవియట్ క్రిమియా మీద తమకు హక్కు ఉందని చట్టవిరుద్ధంగా యూదులు చేస్తున్న డిమాండ్లను మాలటోవ్ ప్రతిపాదించి ఉండకూడదు. కామ్రేడ్ వి. ఐ. మాలటోవ్ రెండో రాజకీయ తప్పు ఇది. కామ్రేడ్ మాలటోవ్ ఒక పాలిట్ బ్యూరో సభ్యుడు వ్యవహరించవలసిన రీతిగా వ్యవహరించలేదు. అతని ఊహాజనిత ప్రతిపాదనలను మనం పూర్తిగా తిరస్కరిస్తున్నాం.

కామ్రేడ్ మాలటోవ్ కు తన భార్య అంటే ఎంత గౌరవం ఉందంటే, పాలిట్ బ్యూరో ఏదైనా ముఖ్యమైన రాజకీయ విషయం గురించి ఒక నిర్ణయం తీసుకున్న వెంటనే అది కామ్రేడ్ ఝెమ్చుఝినా కు చెప్పేస్తాడు. కనుపించని ఏదో తీగ, పాలిట్ బ్యూరోను మాలటోవ్ భార్యతోనూ, ఆమె స్నేహితులతోనూ

కలుపుతున్నట్లు కనుపిస్తోంది. ఆమె చుట్టూ మనం విశ్వసించలేని స్నేహితులుంటారు. స్పష్టంగా, ఒక పాలిట్ బ్యూరో సభ్యుడు ఇలా ప్రవర్తించడాన్ని అనుమతించకూడదు.

ఇప్పుడు కామ్రేడ్ మికోయాన్ గురించి. రైతాంగం మీద వ్యవసాయ పన్నులు పెంచడాన్ని అతను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాడన్న విషయం మీరు గమనించారా? మన అనస్తాస్ మికోయాన్ ఎవరు? అతనికి స్పష్టం కాని విషయం ఏమిటి? రైతు మన రుణ గ్రహీత. రైతాంగంతో మనకు ఐక్యత ఉంది. మనం భూమిని శాశ్వతంగా ఖోల్కోజ్ లకు ఇచ్చాం. వాళ్ళు ప్రభుత్వానికి పడ్డ బాకీని చెల్లించాలి. ఆ కారణంగా మేము మికోయాన్ అభిప్రాయంతో ఏకీభవించం.

('ఆండ్రీవ్' క్రింద ఇచ్చిన రిఫరెన్సులను చూడండి).

కృశ్చేవ్ జ్ఞాపకాలు:

'ప్లీనంలో స్టాలిన్ తన ప్రసంగంలో, మాలటోవ్, మికోయాన్ లను తల వాచేలా చివాట్లు వేశాడు. వాళ్ళ నిజాయితీని సందేహించాడు. తన ప్రసంగంలో పరోక్షంగా వాళ్ళంటే రాజకీయంగా విశ్వాసం లేదనే, రాజకీయంగా ఏదో మోసం జరిగిందనే అనుమానాన్ని సూచించాడు.'

- Khruschev, N.S. Vremia, Liudi, Vlast'. Vol. 2 Part 3. Chapter '19th Congress of the Communist Party of our country'. Online at http://hrono.ru/libris/lib_h/hrush41.html

డి. టి. షెపిలోవ్, ప్లీనం సమావేశంలో జరిగినది ప్రత్యక్షంగా చూసిన వ్యక్తులలో ఒకడు. అతను జరిగినదేమిటో ఇలా చెప్పాడు:

'కేంద్ర కమిటీ ప్లీనంలో స్టాలిన్ ఎటువంటి ఆధారం లేకుండా మాలటోవ్ పట్ల రాజకీయ అవిశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. 'అమెరికన్ సామ్రాజ్యవాదులకు లొంగిపోయాడని' ఆరోపించి, కేంద్ర కమిటీ ప్రిసైడియం బ్యూరో స్టాఫ్ లో మాలటోవ్ ను నియమించకూడదని ప్రతిపాదించాడు. అది జరిగింది. ఒక్క మాట కూడా మాట్లాడకుండా వి. యం. మాలటోవ్ దీన్ని అంగీకరించాడు.

స్టాలిన్ వేదిక మీద నిలబడి అనుమానాస్పద వ్యక్తీకరణతో, అమెరికన్ సామ్రాజ్యవాదం మాలటోవ్ ను ఎలా భయపెట్టినదీ చెప్పాడు. అతను (మాలటోవ్) అమెరికాలో ఉన్నప్పుడు, ఆందోళనతో కూడిన టెలిగ్రాంలు

పంపించాడనీ, అటువంటి నాయకుడి పట్ల మనం విశ్వాసం ఉంచడం తగదనీ, పార్టీ నాయకత్వ కేంద్రంలో అతను ఉండకూడదనీ చెప్పాడు. అదే స్వరంలో స్టాలిన్ ఎ. మికోయాన్, కె. వొరోషిలోవ్ ల పట్ల కూడా రాజకీయ అవిశ్వాసాన్ని వ్యక్తం చేశాడు.

……ప్రిసైడియం టేబులు వెనకాల కూర్చున్న మాలటోవ్ లో ఏ స్పందన కనుపించలేదు. అతను మౌనంగా ఉన్నాడు. ముఖంలో ఒక్క కండరం కూడా కదలలేదు. తన కళ్ళజోడులోంచి హాలులోకి సూటిగా చూశాడు. అరుదుగా మాత్రమే, బ్రెడ్ తయారు చెయ్యడానికి పిండి కలుపుతున్నట్లు, టేబుల్ క్లాత్ మీద కుడి చేతి మూడు వేళ్ళూ కదిపాడు. ఎ. మికోయాన్ చాలా భయ పడ్డాడు. అతను తలాతోకా లేకుండా ఏదో మాట్లాడాడు. ఈ ఊహాజనిత ఆరోపణలకు వ్యతిరేకంగా తనను తాను సమర్థించుకుంటూనే, మాలటోవ్ పట్ల ఒక విసురు విసరడం మాత్రం మరవలేదు. భయంకరమైన నేరస్తుడయిన వోజ్నెజెన్స్కి కి మాలటోవ్ మిత్ర్రుడని ఆరోపించాడు.'

- Shepilov, Dmitrii T. Neprimknuvshii. Moscow: Vagrius, 2001, p. 19; p. 229. Online at http://www.pseudology.org/ShepilovDT/11.htm

61. ప్రిసైడియం విస్తరణ

కృశ్చేవ్:

'పాత పాలిట్ బ్యూరో సభ్యులను అంతం చెయ్యడానికి స్టాలిన్ స్పష్టంగా ఒక పధకం వేశాడు. పాలిట్ బ్యూరో సభ్యుల స్థానంలో కొత్తవారు రావాలని తరచు అనేవాడు. 19వ కాంగ్రెస్ తర్వాత కేంద్ర కమిటీ ప్రిసైడియం కు 25 మంది వ్యక్తులను ఎన్నుకోవడం గురించిన అతని ప్రతిపాదన, పాత పాలిట్ బ్యూరో సభ్యులను తొలగించడానికీ, అన్ని విధాలుగా తన్ను కీర్తించే విధంగా అనుభవంలేని వారిని చేర్చడానికీ ఉద్దేశించబడింది. పాత పాలిట్ బ్యూరో సభ్యులను భవిష్యత్తులో నాశనం చెయ్యడానికి ఇది ఒక పధకం అని కూడా మనం భావించవచ్చు. ఈ విధంగా సిగ్గుమాలిన స్టాలిన్ చర్యలను కప్పి పుచ్చడానికి ఇది ఒక ముసుగు. ఈ చర్యలను మనం ఇప్పుడు పరిశీలిస్తున్నాం.'

ఎఫ్రిమోవ్ నోట్లు:

'అవును, మన పార్టీ కాంగ్రెసు సమావేశాన్ని జరుపుకున్నాం. అది చాలా

బాగా జరిగింది. మనలో పూర్తి సామరస్యం, ఐక్యత ఉన్నాయని మీలో చాలామంది అనుకోవచ్చు. కాని మనలో ఈ సామరస్యం, ఆలోచనలో ఐక్యత లేదు. మన నిర్ణయాలతో కొంతమంది విభేదిస్తున్నారు.

మనం కేంద్ర కమిటీ సభ్యత్వాన్ని గణనీయంగా ఎందుకు పెంచామని వాళ్ళు అడుగుతున్నారు. కేంద్ర కమిటీలోకి కొత్త శక్తులు రావాలన్న విషయం స్పష్టం కావడం లేదా? మనం వృద్ధులం, మరణిస్తాం, కాని మన మహత్తర కర్తవ్యాన్ని ఎవరికి, ఎవరి చేతులకు అప్పగించాలన్న విషయం గురించి మనం ఆలోచించాలి. ఎవరు దీన్ని ముందుకు తీసుకువెడతారు? దీనికోసం మనకు యువకులైన, అంకితభావంతో పని చేసే వ్యక్తులు, రాజకీయ నాయకులు కావాలి. ఒక నిబద్ధుడైన, అంకిత భావంతో పని చేసే ప్రభుత్వ రాజకీయ నాయకుడిని తయారు చెయ్యడమంటే అర్థం ఏమిటి? ఒక ప్రభుత్వ నాయకుడికి శిక్షణ ఇవ్వడానికి పది, కాదు పదిహేను సంవత్సరాలు పడుతుంది.

దీన్ని కోరుకోవడం మాత్రమే సరిపోదు. పార్టీ సాధారణ విధానాన్ని అమలు జరిపే దైనందిన కార్యకలాపాల ద్వారానే, సోషలిస్టు నిర్మాణాన్ని భగ్నం చెయ్యాలనీ ఆలస్యం చెయ్యాలనీ ప్రయత్నిస్తున్న శత్రు, అవకాశవాద శక్తులు కల్పించే అన్ని రకాల అవరోధాలను అధిగమించడం ద్వారానే – ఆచరణ ద్వారానే, సైద్ధాంతికంగా ధృఢంగా నిలిచే ప్రభుత్వ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వగలం. ఈ శత్రు శక్తులను ఓడించడానికి జరిగే పోరాటంలోనూ, మన మహత్తర లక్ష్యాలను విజయవంతంగా పూర్తిగా సాధించడానికీ, మన పార్టీ శిక్షణ పొందిన, లెనినిస్టు అనుభవంగల, రాజకీయ కార్యకర్తలు మనకు కావాలి.

మన పార్టీ, పార్టీ కమిటీల పాత్రను ఉన్నతికి తీసుకు వెళ్ళాలనే విషయం స్పష్టం కావడం లేదా? లెనిన్ బోధించినట్లు, ప్రజలలో పార్టీ పనిని మెరుగుపరచడం మరచిపోగలమా? ఇదంతా జరగాలంటే, మన పార్టీ జనరల్ స్టాఫ్ అయిన కేంద్ర కమిటీలోకి సరికొత్త యువ రక్తం చేరుతుండాలి. లెనిన్ ఆదేశాలననుసరించి మనం ఇది చేశాం. ఆ కారణంగానే మనం కేంద్ర కమిటీ సభ్యత్వాన్ని విస్తరించాం. పార్టీ కూడా కొంత పెరిగింది.

మంత్రులుగా ఉన్న కొంతమంది ప్రముఖ పార్టీ, రాజకీయ నాయకులను మనం వారి పదవులనుంచి ఎందుకు తొలగించామన్న ప్రశ్న ఒకటి తలెత్తుతోంది. దీన్ని గురించి మనం ఏం చెప్పాలి? మనం కామ్రేడ్స్ మాలటోవ్, కగనోవిచ్, వొరోషిలోవ్ ల స్థానాలలో కొత్తవారిని నియమించాం. ఎందుకని?

కారణమేమిటి? మంత్రి పదవి నిర్వహణ చాలా కష్టమైనది, రైతు శ్రమ లాంటిది. ఈ పదవిని నిర్వహించాలంటే చాలా శక్తి, నిర్దిష్ట పరిజ్ఞానం, మంచి ఆరోగ్యం కావాలి. ఆ కారణంగానే మనం యోగ్యులైన కొంతమంది కామ్రేడ్స్ ను వారి పదవులనుండి విడుదల చేసి వారి స్థానాలలో కొత్తవారిని, మరిన్ని అర్హతలు గల, చొరవ గల వ్యక్తులను నియమించాం. వారు యువకులు, శక్తి యుక్తులు కలవారు. వారు చేసే ముఖ్యమైన పనిలో వారికి మనం మద్దతునివ్వాలి.

(ఇంతకు ముందటి రిఫరెన్సులను చూడండి).

♦

గ్రంధ సూచిక, మూలాలు

ఈ పుస్తకాన్ని రచించడంలో అనేక ప్రాధమిక, ద్వితీయ మూలాలను సంప్రదించడం జరిగింది. ఇవి చాలామటుకు రష్యన్ భాషలో మాత్రమే ఉన్నాయి. ఈ పుస్తక ప్రచురణ కాలానికి చాలా కొద్దిగా మాత్రమే ఇంగ్లీషులో లభ్యమవుతున్నాయి. పుస్తకంలో ప్రాధమిక, ద్వితీయ మూలాలనుండి అన్ని ఉటంకింపులు ఇవ్వడానికి ఇది ఒక కారణం. మరో విధంగా చెప్పకపోతే, పుస్తకంలోని అనువాదాలన్నీ రచయిత చేసినవే.

కనుగొనడానికి కష్టమైన అనేక ప్రాధమిక మూలాల పూర్తి పాఠాలను, కృశ్చేవ్ రహస్య ప్రసంగ పూర్తి పాఠాన్ని, పూర్తి గ్రంధ సూచికనూ ఇస్తే, పుస్తకం ఖరీదు 15–20 శాతం పెరిగిపోతుంది. ఆ కారణంగా:

- రచయిత ఉపయోగించిన కృశ్చేవ్ ప్రసంగ పూర్తి పాఠ అనువాదం అన్ లైన్ లో చూడవచ్చు. http://chss.montclair.edu/english/furr/research/kl/speech.html
- రష్యన్ భాష తెలుసున్న పాఠకుల సౌకర్యార్థం కనుగొనడానికి కష్టమైన అనేక ప్రాధమిక మూలాలను రచయిత ఆన్ లైన్ లో ఉంచాడు. ఈ ప్రాధమిక మూలాల URLs, ప్రాధమి, ద్వితీయ మూలాల పూర్తి గ్రంధ సూచిక ఇక్కడ చూడవచ్చు. http://chss.montclair.edu/english/furr/research/kl/bibliography.html

సంపాదకుడు.

సందర్భ వివరణలు

1. కృశ్చేవ్ రహస్య నివేదిక పూర్తి పాఠాన్ని ఈ దిగువనిచ్చిన లింకు నుండి పొందవచ్చు. http://chss.montclair.edu/english/furr/ research /kl/ spcech.html

2. Khrushchev, Nikita S. The New Leader. The Crimes of the Stalin Era. Introduction by Anatol Shub, notes by Boris Nikolaevsky. New York: The New Le' ader, 1962.

3. ఇక్కడ కొన్ని ఉదాహరణలు: టాబ్మన్ చెప్పినట్లు 'లక్షలలో' కాకపోయినా వేలలోనైనా, బందీలను విడుదల చేసింది బెరియాయే కాని కృశ్చేవ్ కాదు. టాబ్మన్ కీర్తిస్తున్న 'థా (Thaw)' స్టాలిన్ చివరి సంవత్సరాలలో ప్రారంభమయ్యింది. కృశ్చేవ్ దీన్ని (కారుణ్య కార్యక్రమాన్ని) మితవాదులకూ, స్టాలిన్ వ్యతిరేకులకూ మాత్రమే పరిమితం చేశాడు. స్టాలిన్ 1952 అక్టోబర్ లో పదవీ విరమణకు ప్రయత్నించాడు. కాని 19వ పార్టీ మహాసభ దానిని ఆమోదించడానికి నిరాకరించింది.

తాను అణచివేతలలో పాల్గొనలేదని కృశ్చేవ్ అన్నాడని టాబ్మన్ చెబుతున్నాడు. స్టాలిన్ డిమాండు చేసిన మేరకు మాత్రమే కృశ్చేవ్ స్పందించలేదు, కృశ్చేవ్ అణచివేతలలో చొరవ తీసుకున్నాడు. స్టాలిన్ నాయకత్వం ఆమోదించిన కోటాలను మించి మరింత ఎక్కువగా అణచివేతల కోటాలను డిమాండు చేశాడు. కృశ్చేవ్ 'ఏదోవిధంగా తన మానవత్వాన్ని నిలుపుకున్నాడని' టాబ్మన్ చెబుతున్నాడు. కాని దీనికి వ్యతిరేకంగా చెప్పడమే వాస్తవం అవుతుంది. కృశ్చేవ్ ఒక దారిదోపిడీ దారునిగా (thug), హంతకునిగా కనుపిస్తాడు

అధ్యాయం 1

4. తన వ్యక్తిపూజను వ్యతిరేకించిన స్టాలిన్ ఉటంకింపుల సుదీర్ఘ పట్టికను అనుబంధం 1 లో అధ్యాయం 1 ఉటంకింపులలో చూడవచ్చు.

5. ఇక్రమోవ్ కు 1957 జూన్ 3న పునరావాసం కల్పించారు. Reabilitatsiia. Kak Eto Bylo. Febral' 1956 - nachalo 80-kh godov. Moskva: "Materik", 2003. (hearafter RKEB 2), 851. See also http://www.memo.ru/memory/communarka/chapter5.htm లో చూడండి.

6. Aimermakher, I., V.IU. Afiani, et al. eds. Doklad Khrushcheva o kul'te lichnosti Stalina na XX s"ezdt KPSS. Dokumenty. Moscow: ROSSPEN, 2002. (hereafter Doklad Khrushcheva) Razdel IV, Dok. No. 3, p%. 610. ఈ అధికారిక సంపుటి సంపాదకులు ఈ లేఖను ఫిబ్రవరి 25న గాని ఆ తరువాత గాని రాయడం జరిగిందని చెప్పారు, అంటే ఆ లేఖను అదే రోజున కృశ్చేవ్ చేసిన ప్రసంగానికి సంబంధించినదిగా గుర్తించారు. ఈ లేఖను అదే రోజున అందజెయ్యడం జరిగింది. మరో సంభావ్యత ఏమిటంటే – మికోయాన్ ఫిబ్రవరి 16న పార్టీ మహాసభనుద్దేసించి చేసిన ప్రసంగానికి ప్రతిస్పందనగా సెడోవా ఈ లేఖను రాసి ఉండాలి. 20 వ మహాసభ ప్రిసైడియంకు సెడోవా రాసిన ఈ లేఖ ప్రతిని http:/ / chss. montclair. edu/english /furr/ research/ sedovaltr022856.jpg లో చూడవచ్చు.

7. V.A. Sakharov, "Politicheskoe zaveshchanie" V I.Lenina: real 'nost' istorii i mify politiki. Moscow: Izdatel' stvo MGU (Moscow State University), 2003.

8. పాలిట్ బ్యూరో కు స్టాలిన్ సమర్పించిన 1923 మార్చి 23వ తేదీ గల లేఖ ప్రతి, D.A. Volkogonov, Lenin. Politcheskii portret, V 2-kh knigakh. kn. II. Moscow: Novosti, 1994,pp. 384-385, లో ప్రచురింపబడింది. మార్చి 23, 1923న స్టాలిన్ పాలిట్ బ్యూరో కు రాసిన లేఖ ప్రతి వ్యాఖ్యానంతో సహా http://www.hrono.ru/libris/stalin/16-67.html లోనూ, ఈ పుస్తకం ఒకటవ అనుబంధం లోనూ ఇవ్వబడింది.

9. ఈ నోట్ 1991లో ప్రచురింపబడింది. http://www.hrono.ru/libris/stalin/16-9.html లో చూడవచ్చు.

10. Volkogonov, Dmitri. Stalin. Vol. I.M., 1992 Ch. 2, par. 156; cited at http://militera.lib.ru/bio/volkogonov_dv/02.html

11. V.S. Dridzo, "Vospominania." Kommunist 5 (1989)

12. L. Fotieva. cited in A. Bek, "K istorii poslednikh leninskikh dokumentov. Iz. arkhiva pisatelia, besedovavshego v 1967 s lichnymi sekretariami lenina." Moskovskie Novosti No. 17, April 23, 1989, pp. 8-9.

13. Cited in E.N. Gusliarov, Stalin v zhizni Sistematizirovannyi svod

vospominanii sovremennikov, dokumentov zpokhi, versii istorikov. Moscow: O.L.MA-Press, p. 237. Online at
http://www.stalin.su book.php?action=page&fr_page=6
&fr_book_id=l Also cited in Novoe Vremia No. 46,
Nov. 14. 2004.

అధ్యాయం 2

14. ఇవీ, ఇతర కొటేషన్లు, అనుబంధం 1లో ఇవ్వబడ్డాయి.

15. కృశ్చేవ్ చేసిన ఈ ఆరోపణను అధ్యాయం 9 లో చర్చించడం జరిగింది.

16. E.g. by IUrii Shapoval, "Proshchanie s vlast'iu". Zerkalo Nedeli Oct 23-29, 2004. At
http://www.zerkalo-nedeli.com/nn/print/48113/

17. Roderick Macfarquhar, The Origins of the Cultural Revolution. VoL 2 (New York: Columbia University Press, 1983), p. 194,

18. యూరీ ఝుకోవ్ ఈ రక్తపిపాసుల బృందంలో రాబర్ట్ ఎయిఖ్ ను కూడా చేర్చాడు. "Podlinnaia istoriia Iosifa Stalina?" Literaturnaia Gazeta No. 8 ,February 28, 2007లో చూడండి. ఈ ప్రశ్నకు మనం తిరిగి వద్దాం.

19. మనం ఈ ప్రశ్నకు జవాబును చివరి (చాప్టర్) అధ్యాయం లో చూద్దాము.

20. 'పోస్పెలోవ్ కమిషన్ నివేదిక' లేదా క్లుప్తంగా 'పోస్పెలోవ్ నివేదిక' 1956 ఫిబ్రవరి 9 నాటిది. దాని అధికారిక శీర్షిక 'సి.పి.యస్.యు. 17వ మహాసభలో ఎన్నికైన సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ సభ్యుల, కేండిడేట్ సభ్యుల సామూహిక అణచివేతలకు కారణాలను నిర్ధారించడానికి సి.పి.యస్.యు. కేంద్ర కమిటీ నియమించిన కమిషన్, సి.పి.యస్.యు. కేంద్ర కమిటీకి, ప్రిసైడియంకూ సమర్పించిన నివేదిక" (Its official title is 'The Report of the Commission of the CC CPSU to the Presidium of the CC CPSU to Establish the Causes of the Mass Repressions Against Members and Candidate Members of the CC CPSU Elected at the 17th Party Congress'). పోస్పెలోవ్ తో పాటు ఎ.బి.అరిస్తోవ్, ఎన్.ఎం.ష్వెర్నిక్, పి.టి.కొమరోవ్ లు ఈ నివేదికపై సంతకాలు చేశారు. For the Russian text see Doklad Khrushcheva 185-230; RKEB 1 317-348 does not contain the appendices, including Eikhe's letter.)

21. అధ్యాయం 4లో చూడండి.

22. ఈ అధ్యాయంలోని కొంత భాగం కొరకు ప్రస్తుత అధ్యాయంపై అనుబంధంలో ఇచ్చిన దానిలో చూడండి.

23. See http://membres.lycos.fr/jpmarat/jpmif.html

24. The last time Khrushchev used this term before the 'Secret Speech' was just 11 days before in his regular report to the 20th Party Congress. See IU. V. Emel'ianov, Khruschev. Smut'ian v Kremle. Moscow: Veche, p.32

25. స్టాలిన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చేసిన కుట్రలో యు. యస్. యస్. ఆర్ లోని ప్రభుత్వ వ్యతిరేకశక్తులతో పాటు ట్రాట్స్కీ భాగస్వామి అనీ, ఆతనికి జర్మనీ, జపాన్ దేశాల సైన్యాధికారులతో సంబంధాలున్నాయనీ, 1930లలో సోవియట్ యూనియన్ చేసిన ఆరోపణలకు మద్దతుగా ఇప్పుడు గణనీయంగా సాక్ష్యాధారాలు అందుబాటులో ఉన్నాయి. పార్టీ లోపలా వెలుపలా ఉన్న రహస్య ట్రాట్స్కీవాద ముఠాలు యు.యస్.స్.ఆర్ లోపల విధ్వంసకర చర్యలకూ, గూఢచార చర్యలకూ పాల్పడ్డాయనీ, శత్రు గూఢచార వర్గాలుగా పని చేశాయనీ, ఇతరులపై మోసపూరితంగా దేశద్రోహులనే ముద్రవేశాయనీ అనడానికి కూడా సాక్ష్యాధారాలు ఉన్నాయి.

26. See Grover Furr, 'Evidence of Leon Trotsky'o Collaboration with Germany and Japan.' Cultural Logic (2009), at http://clogic.eserver.org/2009/Furr.pdf)

27. See Ustav Vsesoiuznoi Kommunisticheskoi Partii (bol'shevikov) . . . Moscow, 1945, p.13

28. Doklad Khrushcheva 152 n. 23.

29. Further decisions of the January 1944 plenum of the CC are described in a 1985 Soviet text book velikaia Otechestvennaia Voina. Voprosy i Otvety.Eds.P.N. Bobylev et al. Moscow: Politizdat,1985.At htpp://www.biografia.ru/cgi- bin/quotes.pl?oaction=show&name=voyna083

అధ్యాయం 3

30. అధ్యాయం 10 చూడండి. "A Typology of Khtushchev's Prevarications,"for discussion of this and other catcgories of Khtushchev's prevarications.

31. Cr. Reabilitatsiia. Kak Eto Bylo. Dokumenty Prezidiuma TsK KPSS i drugie materialy. V 3-kh tomakh Tom I. Mart 1953 -- Fevral' 1956. Moscow: Mezhdunarodnyi Fond Demokratiia, 2000, pp. 317- 348. Also at

htpp://www.alexanderyakovlev.org/almanah/inside/almanah-doc/55752

32. Op. at. మేము పునరావాస సంబంధ విషయాల గురించి మరి రెండు సంపుటాలను కూడా పరిశీలించాము కాని ఈ సంపుటాలలో 20వ మహాసభ అనంతర కాలానికి సంబంధించిన సమాచారం ఉన్నందున వాటికి 'కృశ్చేవ్ రహస్య ప్రసంగం' తో ప్రత్యక్ష సంబంధమేమీ లేదు.

33. In Izvestiia TsK KPSS No. 12, 1989, pp. 82-113.

34. ఈ నిర్ణయాన్ని ప్రచురించాలని స్టాలిన్, మాలటోవ్ లు అంగీకరించి ఎనుకిడ్జేకు తిరిగి పంపించారని వొల్కొగొనోవ్ ఫొటోకాపీ వెల్లడిస్తోంది. ఈ నిర్ణయాన్ని వార్తాపత్రికలకు పంపిన సూచనగా ఎనుకిడ్జే డిసెంబరు 2, 1934న రెండవ మారు సంతకం చేశాడు. వివరాలకు

http://chss.montclair.edu/english/fur/research/12_01_34_law.pdf లో చూడండి• .

35. వీటి ప్రస్తావనలన్నిటికీ గ్రోవర్ ఫర్ రచన "Stalin and the Struggle for Democratic reform" (two parts) in Cultural Logic (2005). (ఈ రచనను "ప్రజాస్వామ్యవాది స్టాలిన్" పేరున స్టాలిన్ సొసైటీ – ఇండియా వారు తెలుగులో ప్రచురించారు – అను) At http://clogic.eserver.org/2005/furr.html and http://clogic.eserver.org/2005/furr2.html లో చూడండి.

36. Lubianka. Stalin, I VChK-GPU-OGPU-NlKVD. lAnvar' 1922 – dekabr' 1936. Moscow: IDF, 2003, NOS. 481 and 482, pp. 575-577. Vladimir Bobrov and I are preparing a detailed study of the Kirov Assassination. వ్లాదిమర్ బొబ్రోవ్, నేనూ కిరోవ్ హత్య గురించి సంపూర్ణంగా అధ్యయనాన్ని తయారు చేస్తున్నాము.

37. Getty, Origins, Chapter 5; Getty, "The Great Purges Reconsidered". Unpub. PhD diss. Boston College, 1979, p. 326.)

38. Robert Thurston. Life and Terror in Stalin's Russia, 1934- 1941. (Yale University Press; 1998), p.35; Marc Jansen, Nikita Petrov. Stalin's Loyal Executioner: People's Commissar Nikolai Ezhov, 1895-1940. (Hoover Institution Press, 2002), p.54.

39. J. Arch Getty, "Trotsky in Exile: The Founding of the Fourth International." Soviet Studies 38No. 1 (January 1986), 28 and n. 19 p. 34; Pierre Broue', "Trotsky et le bloc des oppositions de 1932." Cahiers Leon Trotsky

5 (1980) 5-37.

40. J.V. Sialin, Mastering Bolshevism (New York: Workers Library, 1937). p. 30. At http:// www.marx2mao.com/Stalin/MB37.html

41. Ibid., 60.

42. "Iakir I Bukharin: Spletni I Dokumenty." http://delostalina.ru/?p=333 and elsewhere. It is reprinted in Igor' Pykhalov, Velikii Obolgannyi Vozhd' (Moscow: Yauja, 2010), Chapter 6, 355-366.

43. ఆల్ యూనియన్ కమ్యూనిష్టు పార్టీ బోల్షివిక్ కేంద్ర కమిటీ, కేంద్ర కంట్రోలు కమిషన్ ల సంయుక్త ప్లీనంలో, ఏప్రిల్ 22, 1929 నాటి స్టాలిన ప్రసంగ సరిదిద్దని ప్రాతప్రతి నకలును (Uncorrected transcript of Stalin'o speech at the Joint Plenum of the CC and the CCC of the AUCP(b) .April 22. 1929), in Kak lomali NEP. Stenogrammy Plenumov TsK VKP (b) 1928- 1929 gg. V 5 tomakh. Tom 4. (Moscow: MDF,2000). p. 655 లో చూడండి.

44. See Lubianka. Stalin i Glavnoe upravlenie gosbezopasnosti NKVD 1937-1938. Moscow: MDF, 2004 (hereafter Lubianka 2) No. 17, pp. 69 ff., a report made to Stalin by Ezhov on February 2,1937 of an interrogation of Asranfian about a "Right-Leftist" organization in the Ukraine that was collaborating with the Trotskyist and Ukrainian Nationalist undergrounds. In the transcript of Asranfian's confession of January 14, 1937 Stalin circled Karpov's name and wrote "Who is this?"n the margin - p. 71-2.

45. Getty, J. Arch and Oleg V. Naumov, 'The Road to Terror'. Stalin and the Self-Destruction of the Bolsheviks, 1932-1939. New Haven: Yale University Press, 1999 (hereafter Getty & Naumov), 517; cf. 533 ff. The document confirming Postyshev's expulsion and arrest is reproduced on pp. 514-516.

46. Stalinskoe Politbiuro v 30-e gody. Sbornik dokumentov (Moscow: AIRO-XX, 1995), p.l67.

47. Getty & Naumov, 512

అధ్యాయం 4

48. ఈ లేఖను దోక్లాడ్ కృశ్చెవా, పిపి. 225–229, లో ఎటువంటి పురాతన పత్ర గుర్తింపులు లేకుండా ప్రచురించారు. లేఖ మాతృకనూ (Original), ఎయిఖ్ విచారణ

దస్త్రంలోని మరికొన్ని వివరాలను ఇప్పటికీ రష్యన్ అధికారులు రహస్యంగానే ఉంచారు. ఈ రహస్యపత్రాలు అసలెక్కడ ఉన్నాయో ఉదహరించడానికి ఈ అధికారిక ప్రచురణల సంపాదకులను సహితం అనుమతించలేదు. దిగువన 11వ అధ్యాయంలో మేము దీనిని అనువదించి, వ్యాఖ్య ఇచ్చాం. (The letter is published in Doklad Khrushcheva, pp. 225-229, without archival identifiers. The original letter, as well as perhaps much else from Eikhe's investigation file, is still kept top secret by Russian authorities today. Even the editors of this official publication were not permitted to cite its exact location in the archives. We have translated and annotated it in Chapter 11 below.)

49. RKEB 1.p. 328.

50. See S.N. Mironov's note to Nikolai Ezhov of June 17, 1937, printed in Ezhov's "special communication" to Stalin of June 22, 1937, in Vladimir Khaustov and Lennart Samuel'son, Stalin, NKVD i repressii 1936-1938gg. (Moscow: ROSSPEN, 2009) 332-333. Mironov explicitly names Eikhe in this note.

51. Lubianka. Stalin i NKVD-NKGB-GUKR "Smersh". 1939 - 'mart 1946. Moscow: MDF, 2006, Doc. No. 37, pp. 52-72. and Doc. No. 33, pp. 33-50. This volume will be cited hereafter as Lubianka 3.

52. Eikhe confirms one such visit to Ezhov's together with Evdokimov in the letter to Stalin Cf. Doklad p. 228.

53. Lubianka 3, p. 38.

54. Ibid

55. M.Jansen, N.Petrov. Stalin's Loyal Executioner: People's Comaissar Nikolai Ezhov. 1895- 1940 (Hoover Instituion Press, 2002). p.91.

56. యు.యస్.యస్ ఆర్ సుప్రీం సోవియట్ కు జరగబోయే ఎన్నికలలో ఒక స్థానానికి ఇద్దరు లేక ముగ్గురు అభ్యర్థులు ఉండాలని స్టాలిన్ భావించాడు. అభ్యర్థులను కేవలం కమ్యూనిస్టు పార్టీ [ACP (B)] మాత్రమే ప్రతిపాదించదు. యూనియన్ల సామాజిక సంస్థలు కూడా ప్రతిపాదిస్తాయి. దీనికి సాక్ష్యంగా ఝుకోవ్ 1937 డిసెంబరు నాటి బ్యాలట్ పత్ర నమూనాను ప్రచురించాడు. ఆ బ్యాలట్ పత్రంపై ఇలా ముద్రించబడి ఉంది. "మీరు వోటు వెయ్యాలనుకున్న అభ్యర్థి పేరును వదిలి వేసి మిగిలిన పేర్లను కొట్టివేయండి". It is the 6th illustration after p. 256 in Zhukov, IU. Inoi Stalin.

Moscow: Vagrius 2003. I have put it online at http://chss.montclair.edu/english/furr/research/sample_ballot_1937.html

57. Lubianka 2 Doc. No. 26, pp. 387-395.

58. A.S. Iakovlev, Tsel'Zhizni. Moscow: Politizdat, 1973, జూ. 264. This book is also available online at http://militera.lib.ru/memo/russian/yakovlev-as/20.html

59. I.ubianka3, 45.

60. Doklad Khrushchcva, p. 229.

61. 2010 నాటికి ప్రచురించబడిన యఝోవ్ విచారణకు సంబంధించిన అన్ని పత్రాల ఆంగ్ల అనువాదాలు గ్రోవర్ ఫర్ "గతంలో అంతరంగికవ్యవహారాల ప్రజా కమిస్సార్ గా పనిచేసిన నికోలాయ్ యఝోవ్ విచారణలు"లో ఉన్నాయి. (English translations of the texts of all of Ezhov's interrogations published as of 2010 are in Grover Furr, "Interrogations of Nikolai Ezhov, former People's Commissar for Internal Affairs,"at

http://chss.montclair.edu/english/furr/research/ezhovinterrogs.html

62. ఉటంకింపుల కోసం ఈ అధ్యాయానికి ఇచ్చిన అనుబంధంలో చూడండి. (See the Appendix to this chapter for quotations.)

63. See RKEB 1, pp. 308-9 and Appendix to this chapter.

64. RKEB 1 pp. 294-5.

65. F.I Chuev. Molotov: Poluderzhavnyi Vlastelin. Moscow: OLMA-PRESS, 1999. p. 484.

66. RKEB 1.p.328.

67. RKEB 1 .pp. 294-5.

68. Lubianka 2, No. 92 pp. 202 ff. On Rudzutak particularly see 204-5.

69. Ibid p. 537.

70. Lubianka 3, 84-90, 92-93.

71. Chuev, Molotov, 483-5.

72. Ezhov is called "one of the closest coworkers of N.I. Ezhov" in the Zakovskii biography from Zalesky, lmperiia Stalina, at

http://www.hrono.ru/biograf/zakovski.html

73. A.M. Rozenblium, according to the Pospelov Report of Feb. 9, 1956 - see

Doklad Khruscheva, p. 193, 865; RKEB 1, 323. When arrested in 1937 he was the chief of the Political department of the October railroad. In his speech Khrushchev did not refer to Rosenblium's criminal case file but to his statements to the Commission of the CC CPSU in 1955.

74. Jansen & Petrov, 151. Lubianka 3, p. 45. Cf text at http://chss.montclair.edu/english/furr/research/frinovskyeng.html

75. James R.Harris. The Great Urals: regionalism and the evolution of the Soviet system (Ithaca NY: Cornell University Press, 1999) 163 at notes 78 and 81.

76. RKEB 1, Doc. No. 52, p. 280; cf Pospelov report, ibid., p. 323.

77. Jansen & Petrov, p. 75.

78. Lubianka 2, Doc. No. 276, p. 463

79. Lubianka 3, p.57.

80. RKEB 1, p.219.

81. Ibid., p. 251.

82. F.I.Chuev. Kaganovich. Shepilov. Moscow: OLMA --PRESS, 2001. p. 117

83. Chuev, Molotov, pp. 486-7.

84. RKEB1, p. 326.

85. Lubianka 3. p. 590.

86. కృశ్చేవ్ హయాం లోని పునరావాస నివేదికలు అతనిని మాయజేసి నేరాన్ని ఒప్పించారని రూఢిగా చెబుతుండగా, ఉరిల్క్ యొక్క లేఖ అతను నేరాన్ని ఒప్పుకున్నాడని స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ,ఈ పుస్తకాలలో/ వ్యాసాలలో కొన్ని కొసరేవ్ ఎప్పుడూ నేరాన్ని ఒప్పుకోలేదని నొక్కి చెబుతున్నాయి. అందుచేత ఈ పుస్తకాలు/ వ్యాసాలు కనీసం నమ్మదగినవి అనిపించడం లేదు. దర్యాప్తులనుండీ, కోర్టులోని వాదోపవాదాలు, విచారణ నుండీ మరికొంత సమాచారం/ మరికొన్ని సాక్ష్యాధారాలు లేకుండా మనం ఏమీ చెప్పలేము. (Some of these articles insist that Kosarev never confessed, despite the fact that the Khrushchev-era rehabilitation materials affirm that he was "tricked" into a confession while the Ulrikh letter states definitely that he confessed, Therefore, it's unlikely that the articles are reliable in the least. Without more evidence from interrrogation and trial materials, we just can't tell.)

87. A.I. Mgeladze. Stalin. Kakim ia ego znal. Stranitsy nedavnogo proshlogo. N.pl., 2001, pp. 165: 172.

88. Sovetskoe Rukovodstvo. Perepiska 1928-1941. Moscow: Rosspen, 1999, reprints a number of these letters by both Andreev and Zhdanov.

89. E.V. Taranov, 'Partiinii gubernator Moskvy Georgii Popov (Moscow: Izd-vo Glavarkhiva Moskvy, 2004), 12-14 and note 17 p. 104.

90. Zhertvy politicheskogo terrora v SSSR. Na 2-kh diskakh. Disk 2. Stalinskie rasstrel 'nye spiski. Moscow: zven'ia, 2004. At http://www.memo.ru/history/vkvs/

91. At

http://www.memo.ru/history/vkvs/images/intro1.htm

92. "పాలిట్ బ్యూరోలో సభ్యులందరూ కాదు, స్టాలిన్ సన్నిహిత సభ్యులు మాత్రమే ఈ జాబితాల పునఃపరిశీలనలో భాగస్వాములయ్యారు (వాస్తవానికి సహసంతకం చేశారు). At http:/ / www.memo.ru /history / vkvs/ images/ intro.htm("Not all the members of the Politburo, but only the members who were closest to Stalin, took part in the review (in reality, the cosigning) of the lists" .At http:/ / www.memo.ru /history / vkvs/ images/ intro.htm)

93. "8 జాబితాలపైన యెఝోవ్ సంతకాన్ని మేము చూశాము. (అతనిక్కడ అంతరంగిక వ్యవహారాల కమిస్సార్ గా కాక కేంద్ర కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడన్నది స్పష్టమే.),ibid. ("On 8 lists we find the signature of Ezhov (evidently here he was acting not as the people's commissar for Internal affairs, but as a secretary' of the CC)", ibid.)

94. Cf. http://www.memo.ru/history/vkvs/spiski/pg02049.htm

95. 1937ఆగష్టు 11న వోల్కోవ్, బైలోరష్యా కమ్యూనిష్టు పార్టీ (బోల్షివిక్) కేంద్రకమిటీ ఫస్టు సెక్రెటరీగా ఎంపిక అయ్యాడు. 1938 అక్టోబరు నుండి 1940 ఫిబ్రవరి వరకు చువాష్ ఓబ్కాం ACP(b) ఫస్టు సెక్రెటరీగా పదవిలో ఉన్నాడు. అతను బహుశా 1941లోనో లేదా 1942లోనో చనిపోయాడు. 2001 ఏప్రిల్ 21నాటి సోవియట్ స్కయా బైలోరష్యా పత్రికలో మరిన్ని వివరాలు ప్రచురించారు. Cf http://sb.by/article.php?articleID=4039 లో చూడండి. (On .August 11 1937 Volkov was chosen First Secretary of the CC of the Communist Party (b) of Belorussia, and from October 1938 to February 1940 occupied the post of First

SecretarydŸ of the Chuvash Obkom of the ACP(b). As far as we can tell he died in 1941 or 1942. A more detailed account of Volkov was published in the newspaper Sovietskaia Belorussia of April 21, 2001. Cf http://sb.by/article.php?articleID=4039)

96. Cf. http:// www. mosoblproc.ru/history/ prokurors/7/ and http /www.memo.ru/memory/donskoe/d39.htm

97. Cf. http:// www.mosoblproc.ru/history /prokurors/8/ and http://mos.memo.ru/shot-63.htm

98. Jansen & Petrov, pp. 84; 148.

99. RKEB 3, p. 660.

100. Getty & Naumov 498-512.

101. (Robert Thurston. Life and Terror in Stalind's Russia, 1934-1941. (Yale University Press; 1998), p. 109. 11 2; also see Part 4 of his book.)

102. Khrushchev, Vremia, Liudi, Vlast'. Kn. I, chast'1 (Moscow: Moskovskie Novosti, 1999), pp 172-3

103. Jansen & Petrov p. 84; p. 148.

104. Thurston, pp. 118-119.

105. RKEB 1, p. 317. Cf. http://www.alexanderyakovlev.org/almanah/insidc/almanah-doc/55752

106. See the note by Okhotin and Roginskii in Danilov, V., et al., ed., Tragediia Sovetskoi Derevni vol. 5 No. 2 (Moscow: ROSSPEN 2006) 517. Also - Mark IUnge. Gennadii Bordiugov, Rol'f Binner, Vertikal 'bols'hogo Terrora (Moscow: Novyi Khronograf, 2008), 490. n. 55.

107.Komsomolskaia Pravda December 3 2002: J. Arch Getty. "Excesses are not permitted: Mass Terror and Stalinist Governance in the Late 1930s". The Russian Review. Vol.6l (January 2002), p.l27.

108. Lubiyanka 3, No. 8, pp. 14-15 and n. p. 15

109. Molotov, Malenkov, Kaganovich, 1957. Stenogramma iiun'skogo plenuma TsK KPSS I drugie dokumenty. ED. A.N. Iakovlev, N. Kovaleva, A. Korotkov, et al. Moscow: MDF, 1998, PP. 121 -- 2

110. Getty, "Excesses" p. 114, n.4.

111. lU. Zhukov, “Zhupel Stalina”, Part 3. Komsomol’skaia Pravda, Nov. 12, 2002, Nikita Petrov, lvan Serov, Moscow 2005, pp. 1 57- 1 62; Mark Junge and Rolf Binner, Kak Terror Stal Bol shim. Moscow, 2003. p. 16, n. 14.

112. రోడోస్ ను 1953 అక్టోబరు 5న నిర్బంధంలోకి తీసుకున్నారని (అరెష్టు చేశారని)నికిటా పెట్రోవ్ పేర్కొన్నాడు. అదే సమయంలో “బెరియా ముఠా” లోని ఇతరులను కూడా నిర్బంధించి విచారిస్తున్నారు. (Nikita Petrov states that Rodos was arrested on October 5 1953, during the same period that others in “Beria’s gang” were under arrest and being interrogated. N. Petrov, Pervyi predsedatel’ KGB Ivan Serov. Moscow, 2006, p. 393.)

113. RKEB 1, p. 411 , note 13. Rodos’s investigative file has not yet been declassified. In the exhibition “1953 god. Mezhu proshlym i budushchim” (2004) in the Exhibition Hall of the Federal Archives in Moscow there were on exhibit two documents concerning Rodos. See the catalog of the exhibition at http://www.rusarchives.ru/evants/exhibitions/stalin_sp.shtml, Nos 269 and 270. It seems likely that Rodos’investigative file still exists.

114. Pavel Sudoplatov, Spetsoperatsii. Lubianka i Kreml’ 1930-1950 gody. Moscow: Sovremennik, 1997. The chapter in question is online at http://www.hrono.ru/libris/lib_s/beria1.php

అధ్యాయం 5

115. 1941 god. Dokumenty. V. 2-kh kn. Kn.1 . Moscow, 1998, pp. 661-664. The document is “Ukazanie Shtaba Operativnogo Rukovodstva O Meropriiatiiakh Dezinformatsii” I have put it on line at

http://chss.montclair.edu/english/furr/research/germandisinfo.html.

116. ఈ విషయాన్ని కృశ్చేవ్ ఇక్కడ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఎక్కడైతే ఎర్ర సేన పూర్తిగా సంసిద్ధంగా లేదో, ఎక్కడైతే పెద్ద ఎత్తున నష్టం జరిగిందో, జూన్ 22 తరువాత ఎక్కడైతే జర్మనీ యు.యస్.యస్.ఆర్ లోనికి పెద్ద ఎత్తున చొరబడగలిగిందో, ఆ రంగంలో జర్మన్లకు లాభం కూర్చే విధంగా రష్యా ఓటమికి కుట్ర పన్నడంలో పశ్చిమ రంగ కమాండరు అయిన జనరల్ డిమిట్రీ పావ్లోవ్ నేరస్తుడని నిరూపించే సాక్ష్యాధారాలు పెద్ద సంఖ్యలో ప్రచురించబడినాయని మేము చెప్పదలచుకున్నాము. ఈ అంశంపై కొన్ని ఉదాహరణలూ మరియూ బిబ్లియోగ్రఫీ రష్యన్ భాషా విభాగంలో

చేర్చాము. (Although Khrushchev does not directly address the question here, we wish to mention that good evidence has now been published that General Dmitry Pavlov, commander of the Western front, where the Red Army was taken completely unprepared, where the greatest losses were suffered, and where the Germans effected their greatest penetration into the USSR after June 22, was in fact guilty of plotting defeat to benefit the Germans. Some quotations and bibliography on this question are included in the Russian language section at this point.)

117. 1941 god V 2-kh knigakh. Kniga pervaia (Moscow: MFD, 1998) p. 154.

118. "22 iiunia 1941 goda. Moglo li vse byt' po-inomu?" ("June 22, 1941: Could it have all been otherwise?"), Krasnaia Zvezda June 16 2001. Online at http:/ /www.redstar.ru/ 2001 /06/ 1 6_06/4_01 .html

119. I have put this article online at http://chss.montclair.edu/english/furr/research/liskowpravda062741.pdf

120. I have put this confession-interrogation of Ezhov's online at http://chss.montclair.edu/english/ furr/research/ezhov042639eng.html (Russian text:../ezhovru.html). The full bibliographical reference to it is at the top of the article there.

121. కాల్చివేతకు గురైన తుఖాచ్ వస్కీ మరి ఇతర కమాండర్లు నేరస్తులని నిరూపించే సాక్ష్యాధారాలు అపారంగా ఉన్నాయి. తుఖాచ్ వస్కీ ఉదంతానికి సంబంధించి, సుదీర్ఘమైన మొత్తం అధ్యయనానికి రచయితా, మాస్కో చరిత్రకారుడూ అయిన వ్లాడిమిర్ ఐ. బ్రోవ్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నాడు. (There is an enormous amount of evidence that Tukhachevsky and the other commanders tried and executed with him were guilty as charged. The author and Moscow historian Vladimir L.Bobrov are preparing a lengthy study on the whole "Tukhachevsky Affair" question.)

122. They have been reproduced at http://www.hrono.ru/libris/stalin/16-13.html. One convenient source for this information is in Igor' Pykhalov's article "Did Stalin Collapse into Inactivity?" ("Did Stalin fall into Prostration?"), Chapter 10 of his book Velikaya Obolgannaya Voina (The Great Calumniated War), also online at http://militera.lib.ru/ research /pyhalov_i/

10.html Facsimiles of the original archival copies are at http://chss.montclair.edu/english/furr/ research/ stalinvisitors41 .pdf. The pages from Istoricheski Arkhiv No. 2, 1996, are reproduced at http://chss.montclair.edu/english/furr/research/stalinvisitors41_istarkh96.pdf.

123. The Diary of Georgi Dimitrov, ed. Ivo Banac (Yale U.P., 2003), p. 166)

124. R.Medvedev, Z.Medvedev. The Unknown Stalin (Woodstock, NY:Overlook Press 2003), p. 242

125. However, Zhukov was very angry at Stalin - Stalin demoted him for stealing German trophies. This is fully documented in Voennie Arkhivy Rossii, 1993, pp. 175 ff.; fur Zhukovs confession see pp. 241-44. Khrushchev knew this, and had it all quashed, undoubtedly to get Zhukov on his side. కాని ఝుకోవ్ కు స్టాలిన్ అంటే చాలా కోపం ఉంది. ఎందుకంటే ఝుకోవ్ జర్మనీ నుండి కళాసంపద దోచి తన దగ్గర ఉంచుకున్న నేరానికి శిక్షగా స్టాలిన్ అతని హోదాను తగ్గించాడు. ఈ సంఘటన Voennie Arkhivy Rossii వివరించబడింది. ఝుకోవ్ తన నేరాన్ని అంగీకరించాడు. పే. 241–44 చూడండి. కృశ్చేవ్ కు ఇదంతా తెలుసు. నిస్సందేహంగా ఝుకోవ్ ను తన వైపుకు తిప్పుకునే ఉద్దేశంతో ఈ కేసును కొట్టిపారేయించాడు.

126. Vadim Kozhinov, Rossiia. Vek XX (1939-1964). Moscow: Algoritim, 1999, p. 75. IUrii Emel'ianov says much the same thing in "Mif XX S'ezda". 'Slovo No. 3, 2000. Cf. http:/ / stalinism.newmail.ru/emelian2.htm.

127. The details were published in an obscure but evidently official journal Voenniye Arkhivy Rossii1, 1993, pp. 175-245. There was never another issue of this mysterious journal. A facsimile of these specific pages may be downloaded from http://chss.montclair.edu/english/ furr/ research/ zhukovtheft4648_var93.pdf)

అధ్యాయం 6

128. N.F. Bugai and A.M. Gonov. "The Forced Evacuation of the Chechens and the Ingush." Russian Studies in History. vol 41, no. 2, Fall 2002, pp. 43-61 , at p. 59.

129. Zhukov, IU. Stalin: Tainy Vlasti. Moscow: Vagrius, 2005. pp. 432-3.

130. తీవ్రమైన కమ్యూనిష్టు వ్యతిరేకి, చరిత్ర పరిశోధకుడు అయిన జె. ఒట్టో పోహల్ జర్మన్ మూల సాక్ష్యాధారాలను ఉటంకిస్తూ వారంతా నాజీలలో చేరలేదని వాదించాడు. "చెచెన్లు మరియూ తార్తారులపై తప్పుడు కేసులు"లో చూడండి. (క్రిమియాపై అంతర్జాతీయ కమిటీ, వాషింగ్ టన్ డిసి, 18 మే2010.) ఇది నిజమైనా కూడా, సైన్యం నుండి పారిపోవడం తీవ్రమైన నేరం, వీరిలో చాలా మంది సోవియట్ పార్టిజాన్లకు వ్యతిరేక ముఠాలలోనో, బందిపోటు దొంగలలోనో చేరి ఉంటారు. (Researcher J. Otto Pohl, an extremely anticommunist author, has argued from German sources that not all these men joined Nazi forces. See "The false charges of Treason against the Crimean Tatars." (International Committee for Crimea, Washington DC, 18 May 2010). But even if true this makes no difference, The Soviets could not have known this; desertion was still a serious offense; and most men would have joined anti Soviet partisan or bandit groups.)

131. లెనిన్ గ్రాడ్ ఉదంతంలో కల్పితమేమీ లేదనే దానికి కావలసినంత సాక్ష్యాధారాలు ఉన్నాయి. కానీ మనమిక్కడ సంక్లిష్టమైన ఈ అంశంపై అధ్యయనాన్ని చేపట్టడం లేదు. (In fact there is good evidence that no fabrication was involved in the "Leningrad Affair" either, but we will not undertake a study of this complicated matter here.)

132. Politbiuro TsK VKP(b) i Soviet Ministrov SSSR. 1945-1953 gg. Moscow, 2002, p. 350- 352

133. For the texts see Appendix and facsimiles of the pages from ibid., 349-354, at http:// chss.montclair.edu/english/furr/research/ mingrelianres.pdf

134. Petrov, Nikita. Pervyi predsedatel KGB. Ivan Servo. Moscow: Materik, 2005. p. 114.

135. See facsimiles of Berias reports from RKEB 1at http://chss.montclair.edu/english/ furr/research/mingrelianaff.pdf

136. All sources are quoted and identified in the Appendix to this chapter.

137. 'మనకు తెలియని స్టాలిన్ (The Unknown Stalin)' వేరు వేరు సందర్భాలలో రాసిన వ్యాసాల సంకలనం, ఈ సంకలనంలో రోయ్, ఝోర్స్ మెద్వెదేవ్ లు ఇద్దరూ, స్టాలిన్, యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టి, ఆ తర్వాత దాన్ని గురించి పత్రికా

ప్రచారాన్నీ, డాక్టర్ల కుట్రలో విచారణలకు సన్నాహాలనూ హఠాత్తుగా నిలుపు చేశాడని ఆరోపించారు. అంటే ఈ ఇద్దరు స్టాలిన్ వ్యతిరేక రచయితలూ డాక్టర్ల కుట్ర ప్రచారాన్ని స్టాలినే ముగించాడని చెప్పారు. (In The Unknown Stalin a collection of essays written at various times, Roi and Zhores Medvedev both accuse Stalin of inciting anti-Semitism and then of decisively ending the press campaign about, and preparations for a trial in, the "Doctors' Plot" . That is, these two anti-Stalin authors decide that it was Stalin who put an end to the "Doctors' Plot" campaign. The Unknown Stalin (Woodstock and New York: Overlook Press, 2004), 32.)

అధ్యాయం 7

138. Lavrentii Beriia. 1933. Stenogramma iul'skogo Plenuma TsK KPSS i drugie dokumenty. Moscow: MDF, 1999, p. 315.

139. See also Feliks Chuev, Kaganovich. Ispoved' stalinskogo apostola. Moscow, 1992, p 66.

140. Beriia: Konets kar'ery. Ed. V.F. Nekrasov. Moscow: Politizdat, 1991, pp. 320-325; 323. This tendentious and poorly-document volume nonetheless contains interesting materials.

141. Seehttp://www.memo.ru/memory/communarka/Chaptl0.htm#_KMi_2450.

142. Lubianka 2, No. 334, p. 545; N.V. Petrov, K.V. Skorkin. Kto rukovodil NKVD. 1934-1941. Spravochnik. Moscow: Zvenia, 1999, 107. Cf. http://www.memo.ru/history/NKVD/kto/biogr/gb42.htm

143. Organy gosudarstvennoi bezopasnosti SSSR v Velikoi Otechestvennoi voine. T.2 Nachalo. Kn. 21 sentiabria - 31 dekabria 1941 goda. Moscow: Rus', 2000, p. 215-6 and note on p. 215. ఈ పత్రాలలో (డాక్యుమెంట్లలో) పొందుపరచబడిన వాస్తవాలను వ్లోజిమిర్స్కి మరియూ కొబులోవ్ లు "బెరియా ఉదంతం" విచారణ సందర్భంగా నిర్ధారించారు. వివరాలకు A.V. Sukhomlinov, Ktovy, Lavrentii Beriia? Moscow: Detektiv-Press, 1993, p. 153 and 219–220.లో చూడండి.అక్కడ కెడ్రోవ్ గురించి మరింత సమాచారం అందుబాటులో ఉంది. వాస్తవానికి ఒక విచారణలో అతనికి మరణ శిక్ష విధించబడినదని దాదాపు

స్పష్టంగా ఉన్నది. ఈ విభాగం కోసం అనుబంధంలోని పాఠాలను చూడండి. కృశ్చేవ్ వద్ద ఈ సమాచారమంతా ఉంది కూడా. ఈ అంశంలో బెరియా పాత్రను గురించి అబద్దమాడాడని చెబితే సరిపోతుంది. (Organy gosudarstvennoi bezopasnosti SSSR v Velikoi Otechestvennoi voine. T.2 Nachalo. Kn. 21 sentiabria - 31 dekabria 1941 goda. Moscow: Rus', 2000, p. 215-6 and note on p. 215. The facts laid out in these documents were confirmed by Vlodzimirskii and Kobulov during the investigation on the "Beria Affair"; see A.V. Sukhomlinov, Ktovy, Lavrentii Beriia? Moscow: Detektiv-Press, 1993, p. 153 and 219-220. There is more information available about Kedrov. It is almost certain that he did, in fact, get sentenced to death at a trial. See texts in the Appendix for this section. Suffice is to say that Khrushchev had all this information at his disposal, and lied about Beria's part in this.)

144. Khevniuk, Chapters 12-13; cf. O.V. Khevniuk, Stalin i Ordzhonikidze. Konflikty v Politbiuro v 1930-e gody. Moscow: Rossiia molodaia, 1993, p. 115. The English language version of Khlevniuks book is somewhat different from the Russian original.

145. Vladimir L Bobrov, "T'aina smerti Ordzhonikidze", at http://vif2ne.ru/nvz/forum/archive/238/238967.htm ; fully footnoted Russian version at http://chss.montclair.edu/english/furr/research/bobrov-ordzhon08.html ; English translation at http://chss.montclair.edu/english/furr/research/bobrov- ordzhon08eng.html

146. Compare the opening section of the 1963 version of I. Dubinskii-Mukhadze, Ordzhonikidze with that of the "second, corrected edition" of 1967 (both editions Moscow: Molodaia Gvardiia).

147. Cf. Russian version, p. 77.

148. Cf. Russian version, p. 80.

149. Cf. Russian version, pp. 116-129.

150. J. Arch Getty, "The Politics of Repression Revisited," p. 131 and n. 64, p.140. In Ward, Chris, ed. The Stalinist Dictatorship. London, New York: Arnold, 1998.

అధ్యాయం 8

151. L. V. Maksimenkov. “Kul’t. Zametki o slovakh-simvolakh v sovetskoi politichestoi kul’ture.” Svobodnaia mysl’. No. 10, 1993. At : http://www.situation.ru/app/j_artp_677.htm

152. E.g. Robert Service. Stalin. A Biography (Harvard University Press, 2005) p. 654, note 1 to Chapter 50.

153. Maksimenkov.” Kul’t”.

154. “J.V. Stalin v rabote nad’Kratkim kursom istorii VKP(b)’. Publikatsiia, kommentarii i vstupitel’naia stat’ia M. V. Zelenova.”Voprosy lstorii Nos 11-12 (2002), Nos. 3-4 (2003).

155. Istoricheskii Arkhiv No. 1, 1997, p. 24.

156. A photograph of these stamps may be viewed at http://chss.montclair.edu/english/furr/research/ stalinsigstamps51.jpg

157. క్రెమ్లిన్ లోని స్టాలిన్ ఆఫీసు సందర్శకుల జర్నల్ లోని ఈ పేజీల కొరకు ఈ దిగువ నిచ్చిన చోట అంతర్జాలంలో http://chss.montlclair.edu/english/furr/ research/istarkh197.pdf లో చూడగలరు.

158. “V ch’i ruki vruchim estafetu nashego velikogo dela?’ Neopublikovannaia rech’ I.V. Stalina na Plenume Tsentral’nogo Komiteta KPSS 16 oktiabria 1952 goda (po Zapisi L.N. Efremova).” Sovetskaka Rossiia January13, 2000. At http://chss.montclair.edu/english/furr/research/stalinoct1652.pdf , and also at

http://grachev62.narod.ru/stalin/t18/t18_262.htm

159. ఐయు.ఎన్.ఝుకోవ్, టైనీ క్రెమ్లియా. స్టాలిన్, మాలటోవ్, బెరియా, మాలెంకోవ్. మాస్కో TERRA, 2000, పేజీ 549. సిఎఫ్. మరియూ పైనా ఇచ్చిన వివరణ 7 మూలాలలో కూడా చూడవచ్చు. స్టాలిన్ స్మృతి చిహ్నాన్ని నిర్మించడమైతే జరిగింది కానీ కృశ్చేవ్ హయాంలో దానిని కూలగొట్టారు/ తొలగించారు. తరువాత దాని స్థానంలో లెనిన్ స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. స్టాలిన్ స్మృతి చిహ్నం: http://elefantmuller.users.photofile.ru/photo/ elefantmuller/2911172/xlarge/115411211.jpg;to Lenin:http://foto-fleet.users.photofile.ru/photo/foto-fleet/95172224/xlarge/115411831.jpg

(IU.N.Zhukov, Tainy Kremliya. Stalin, Molotov, Beriia, Malenkov. Moscow:TERRA,2000, P.549.Cf. also sources at note 7 above. The monument to Stalin was built but taken down during Khrushchev's time and later replaced by a monument to Lenin. Monument to Stalin: http://elefantmuller.users.photofile.ru/photo/ elefantmuller/2911172/xlarge/115411211.jpg;to Lenin:http://foto-fleet.users.photofile.ru/photo/foto-fleet/95172224/xlarge/115411831.jpg)

160. అలాగే, ఈ విరామమూ, 'లెనిన్ బహుమతి' ప్రదానమూ ఆగిపోవడం లెనిన్ బహుమతులు ఇవ్వడానికి ఏర్పరచిన కమిషన్ కు అనుసంధానించబడిన కమ్యూనిష్టు అకాడమీ మూసివేతతో ముడిపడి ఉన్నది. "రెండు సమాంతర అకాడమీలు – శాస్త్ర విజ్ఞాన అకాడమీ, కమ్యూనిష్టు అకాడమీలను – నడపడంలో ఉన్న అనౌచిత్యం" గురించి 1935 ప్రారంభం నుండీ చర్చలో ఉంది. 'లెనిన్ బహుమతుల' ప్రదానం కూడా ఇదే కాలంలో ఆపివెయ్యబడింది. "కమ్యూనిష్టు అకాడమీ" రద్దును గురించి కేంద్ర కమిటీ మరియు ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ 1936 ఫిబ్రవరి 7న జారీ చేసిన డిక్రీని http://www.ihst.ru/projects/sohist/documcnt/an/ 181.htm. లో చూడండి. (It is likely that the pause and then cessation in the award of the Lenin prizes was related to the closing of the Communist Academy to which the commission on the Lenin prizes was attached. The question of closing the Communist Academy "in view of the inexpediency of two parallel Academies, the Academy of Sciences and the Communist Academy," a matter under discussion after the beginning of 1935. The Lenin prize awards ceased at this same time. See the Decree "Concerning the liquidation of the Communist Academy", by theC.C. and the (Council of People's Commissars dated February 7, 1936. reproduced at

http://www.ihst.ru/projects/sohist/documcnt/an/ 181.htm)

161. స్టాలిన్ గౌరవార్ధం బహుమతులు, అవార్డులు ఏర్పాటు చేస్తూ యు.యస్.యస్.ఆర్ యొక్క సోవ్ నార్కోం, 1939 డిసెంబరు 20న డిక్రీ జారీ చేసింది. ఈ డిక్రీ మీద సోవ్ నార్కోం చైర్మన్ వి. యం. మాలటోవ్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ యం.డి. ఖ్లోమోవ్ లు సంతకం చేశారు. (ప్రావ్దా 21 డిసెంబరు 1939.) మొట్టమొదట ఈ అవార్డులలో కళాత్మక సృష్టి, విమర్శన రంగాలను చేర్చలేదు. 1940 ప్రారంభంలో

"సాహిత్యంలో స్టాలిన్ బహుమతుల ఏర్పాటు గురించి" అనే ఇదే విధమైన డిక్రీని జారీ చేశారు. ఈ డిక్రీపై కూడా మాలటోవ్, ఖ్లూమోవ్ ల సంతకాలు చేశారు. (ప్రావ్దా 2, ఫిబ్రవరి 1940) వీటిని
http://feb-web.ru/feb/sholokh/critics/nos/nos-486-.htm. లో చూడండి.

అధ్యాయం 9

162. A.l. Mikoian, Tak Bylo. Moscow: Vagrius. 1999, Ch. 46, pp. 559-568.
163. Ibid, p.553.
164. కనీసం ప్రత్యేక ప్రచురణగా కాదు. కాంగ్రెస్ జరుగుతున్నప్పుడు 1952 అక్టోబరు లో, ప్రావ్దాలో అధికారిక ఉపన్యాసలన్నింటినీ ప్రచురించారు. బహుశా ఇది మాత్రమే లభ్యమవుతోంది.
165. Cf. the biographical entry on Andreev at
Hrono.ru / hrono.info - http:// www. hrono.ru/biograf/ andreev_aa.html
166. According to L.N. Efremov's notes on the Plenum published in Sovetskaia Rossia Januaryl3, 2000. At http://chss.montclair.edu /english/ furr/research/stalinoct 1652.pdf and also at
http://grachev62.narod.ru/stalin/t18/tl8_262.htm
167. Konstantin M. Simonov, Glazami cheloveka moego pokoleniia. Moscow: Novosti, 1988. జూ. 246.

అధ్యాయం 10

168. లైఫ్ పత్రికలో ముందుగా ప్రచురించబడి, ఆ తరువాత పుస్తక రూపంలో ముద్రించబడిన తన జ్ఞాపకాలలో ఈ శ్రోతల స్పందనలన్నీ అబద్ధాలని కృశ్చేవ్ అంగీకరించాడు. 'ప్రతినిధులు ఏ మాత్రం సవ్వడి చెయ్యకుండా నిశ్శబ్దంగా విన్నారు. ఆ హాలు, ఒక ఈగ ఎగురుతున్న శబ్దం కూడా వినిపించేంత నిశ్శబ్దంగా ఉంది.' లైఫ్. 1970 డిసెంబరు 11, పేజీ 63, స్ట్రోబ్ టాల్బోట్ (అనువాదం & సంపాదకత్వం, కృశ్చేవ్ జ్ఞాపకం ఉంచుకున్నాడు: అంతిమ ప్రకటన (బోస్టన్ లిటిల్ బ్రౌన్. 1974), 494. (In his memoir, published first in Life magazine and then in book form, Khrushchev admitted these "audience reactions" were a lie. "The delegates listened in absolute silence. It was so quiet in the huge hall you could here a fly buzzing." Life, December 11, 1970,p. 63; Strobe Talbot (trans. & ed.), Khrushchev Remembers: The Last Testament . (Boston: Little, Brown. 1974),

494.)

169. అధికారిక పత్రిక ఇజ్వెస్తియా TsK KPSS No. 1 2 (1989) పేజీ 86 లో ప్రచురించిన వార్త ప్రకారం ప్రతినిధుల సంఖ్య 97 (44 + 53), 98 కాదు. దీనివల్ల సారంశమేమీ మారదు.

170. నేను నాకు తెలవదు అని చెప్పిన ఒక్కటి తప్ప. (Except for the one I have marked as "Don"t Know.")

171. ఇక్కడ ప్రస్తావించిన ప్రకటన నేను చెబుతున్న 3 ప్రత్యేక కేసులలో ఒకటి.

172. సొల్జెన్ త్సిన్ వివిధ రచనలూ, అత్యంత ప్రాచుర్యం పొందిన గులగ్ ఆర్కిపేలగో వివిధ ముద్రణలూ, ఏవీ కూడా గట్టిగా చెప్పాలంటే చారిత్రిక విలువలు కలిగిన రచనలు కావు. సొల్జెన్ త్సిన్ పుకారులపైనా, ప్రచురణకు నోచుకోని కొందరి జ్ఞాపకాల పైనా ఆధారపడి వ్రాశాడు. సమాచార మూలాలను విమర్శనాత్మక పరిశీలన చెయ్యడమనేది అతని నిఘంటువులోనే లేదు. తన స్వంత జీవిత విషయాలతో సహా అనేక తప్పుడు ప్రకటనలను ఇచ్ఛాపూర్వకంగానే సొల్జెన్ త్సిన్ చేశాడు. అంతేకాక గులగ్ ఆర్కిపెలగోను సొల్జెన్ త్సిన్ పూర్తిగా వ్రాయలేదు (కంపోజు చెయ్యలేదు). తన జీవిత చరిత్రను ఏ మేరకు సరిగ్గా చిత్రించాడు, ఏ మేరకు అబద్ధాలు చెప్పాడు అనేది అధ్యయనం చెయ్యవలసి ఉన్నది. సొల్జెన్ త్సిన్, అతని రచనలలో ఇమిడి ఉన్న అనేక సమస్యల గురించి సంబంధిత పత్రాలతో వివరంగా ఉన్న అలెగ్జాండర్ వి. ఓస్ట్రోవస్కీ రచన చూడండి AJeksandr V. Ostrovskii, Solzhenitsyan: proshchanie s mifom ("Solzhenistyan: Farewcll to the myth") Moscow: lAuza. 2004.)

173. Mark Grimsley, "Noam Chomsky (1928 -)". At http://people.cohums.ohio-State.edu/grimsley1 /h582/2001 /Chomsky .htm

174. వాస్తవానికి కృశ్చేవ్ ఈ దృక్కోణాన్ని, ఇతరులతో పాటు ట్రాట్స్కీ నుండి స్వీకరించాడనడానికి తగినన్ని ఆధారాలు ఉన్నాయి. 1934 డిసెంబరు1 న జరిగిన కిరోవ్ హత్యలో స్టాలిన్ పాత్రధారి అనేటటువంటి స్టాలిన్ వ్యతిరేక కట్టుకథలను నిశ్చయంగా ట్రాట్స్కీ నుండి కృశ్చేవ్ స్వీకరించాడు.

175. See Frinovskii's statement published in Lubianka 3 No. 33 pp. 33-50; my translation at http://chss.montclair.edu/english/ furr/research/ frinovskyeng.html. See also the transcript of N.I. Ezhov's confession, ibid. No. 37 pp. 52-72; my translation at http://chss.montclair.edu/english/furr/ reaserch/ezhov042639eng.html

176. For example in Doklad Khrushcheva (cited above), pp. 185-230.)
177.Or "Stalin" -the document itself is of questionable authenticity, as I explain separately in Chapter 4.

అధ్యాయం 11

178. Reabilitatsia. Kak Eto Bylo. Dokumenty Prezidiuma Ts KPSS I Drugie Materialy. V 3-x tomakh. T. 1. Mart 1953- Fevral' 1956 gg. (rehabilitation. How It Happened Documents of the Presidium of the CC CPSU and Other Materials. In 3 volumes. Volume 1. March l953- February 1956.μμ) Moscow: MDF, 2000. Hearafter RKEB 1. The Pospelov Report is on pp. 31 7-348; online at http://www.alexanderyakovLev.org/almanah/inside/almanah- doc/55752
179. RKEB 1, 322-3. See J. Arch Getty, "Trotsky in Exile: The Founding of the Fourth International," Soviet Studies 38, No. 1 (January 1986), p. 28 & notes 18-21, p. 34: Pierre Broue', "Trotsky et le bloc des oppositions de1932," Cahiers Leon Trotsky 5 (January - March 1980), pp. 5-37.
180. Naumov, V.V. "K istorii sekretnogo doklada N.S. Khrushcheva na XX s" ezd KPSS," Novaia i Noveishaia Istoriia No. 4 (1996); also at http://vivovoco.rsl.ru/VV/PAPERS/HISTORY/ANTIST.HTM Rogovin, Vadim.
"Prilozhenie I: Iz istorii razoblacheniia stalinskikh prestupleniy." Partiia rasstreliannykh. Also at http://web.mit.edu/people/fjk/Rogovin/volume5/pi.htmI Rogovin naively repeats Khrushchev's self-serving version of events. Naumov is a bit more critical of Khrushchev's and Mikoian's memoir accounts, but never questions the validity of the process itself, starting with the rehabilitation reports.
181. Getty, J. Arch and Oleg V. Naumov, The Road to Terror. Stalin and the Self-Destruction of the Bolsheviks. 1932-1939. New Haven: Yale University Press, 1999, p. 5; Tivel' is discussed on pp. 1-5.
182. Getty & Naumov, p.1.
183. Report of Court Proceedings in the Case of the Anti-Soviet Trotskyite Centre. ... Verbatim Report. Moscow: People's Commissariat of Justice of the

U.S.S.R., 1937, pp- 162-3,165.

184. We know these pre-trial interrogations exist because a very short section of an interrogation of Sokol'nikov was published in 1991 in Reabilitatsia: Politicheskie Protsessy 30-x-50-x gg.(Moscow, 1991), pp. 228-9.

185. "Stenogramma ochnykh stavok v TsK VKP(b). Dekabr' 1936 goda." Voprosy Istorii No. 3, 2002, pp. 3-31. at p. 6.

186. In Voprosy Istorii, 5/6, 1995. The Postyshev quotation Khrushchev cited dishonestly is on p. 4.

187. దీనికి చెప్పబడుతున్న ఒక కారణం ఏమిటంటే, ఇటువంటి సమాచారం బహిరంగం చెయ్యడానికి, విచారణకు గురయి, కాల్చి వేయబడిన వ్యక్తుల బంధువుల అనుమతి కావాలి అనే ఒక వింత చట్టం. పొస్తిషేవ్ కుమారుడైన ప్రఖ్యాత అర్ధ శాస్త్రవేత్త లియెనిడ్ ఇచ్చిన ఇంటర్వ్యూలలో తన తండ్రిని గురించి గొప్పగా చెబుతూ అతని నిర్దోషి అనే భావం వ్యక్తపరిచాడు.

దేశద్రోహ నేరానికి మరణదండన విధించబడిన వారి కుటుంబ సభ్యులు, వివిధ అధికారిక, అనధికారిక పద్ధతులలో వివక్షతకు గురిచెయ్యబడినందున, 'పునరావాసం' ఆ వ్యక్తుల కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది. అనేక కేసులలో కుటుంబ సభ్యులు పునరావాసానికి అర్జీ పెట్టుకున్నా, పొస్తిషేవ్ కేసులో మాత్రం కృశ్చేవ్ తనంతట తానే చొరవ తీసుకుని ఉండవచ్చు.

188. RKEB 1, 325.

189. Signed by Presidium members: pp. 203, 207, 217, 220, 227, 229, 231 , 233, 236, 237, 251, 260, 261, 263. Addressed to Khrushchev: p. 192, In some cases the reports were not specifically addressed to Khrushchev but notes on them make it clear that they went directly to him. See p. 188, 191, 208, 233, 236, 237, 251, 264. A few were either sent first to Malenkov or Bulganin, or theirs are the copies that were found in the archives and printed.

190. RKEB 1, 218-220. Dated May 19. 1955.

191. పైన ప్రస్తావించబడిన ప్రిసైడియం సభ్యులే కాకుండా (కృశ్చేవ్, బుల్గానిన్, మాలటోవ్, కగనోవిచ్, మికోయాన్), 1939 కి ముందూ, 1956 లోనూ కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఏకైక వ్యక్తి షెర్నిక్, కృశ్చేవ్ కు సన్నిహిత సహచరుడు. మార్షల్ బుడెన్నీ 1934, 1939, 1956లలో కేండిడేట్ సభ్యుడు, ఎ.పి. జవేనియాగిన్

1934లోనూ, స్పష్టంగా 1939లోనూ. 1956లొనూ కేండిడేట్ సభ్యుడు. 1934లో బుల్గానిన్ కేండిడేట్ సభ్యుడు

192. 1939, మార్చి 16న న్యాయాధిపతి ఉల్ రిఖ్ స్టాలిన్ కు వ్రాసిన లేఖ నుండి, విచారణ సందర్భంగా నేరాన్ని ఆమోదించినవారిలో పొస్తిషేవ్ ఉన్నాడని మనకు తెలుసు. ఉల్ రిఖ్ ను http://stalin.memo.ru/images/intro1.htm. అసలు ఉత్తరం ఫెసిమెయిల్ కాపీ కొరకు http://stalin.memo.ru/images/ulrih-39.jpg లేదా మరింత స్పష్టంగా చదవగలిగిన కాపీ కొరకు http:// chss.montclair.edu/english / furr/ research/ ulrih-39.jpg లో చూడండి.

193. RKEB I 233-4. The entire Postyshev rehabilitation report is at http://chss.montclair.edu/english/ furr/research/postyshevrehab.html

194. M RKEB 1, 234. The Russian text of the Frinovskii statement is at http://chss.montclair.edu/english/furr/research/frinovskyru.html; the English at http://chss.montclair.edu/english/lurr/research/ frinovskyeng.html.

195. తనతోపాటు నిర్బంధించబడిన పొస్తిషేవ్ మరియూ బుబ్నోవ్ లను పిలిపించి విచారిస్తే తాను చేస్తున్న ప్రకటనలను సులభంగా సరిచూడవచ్చని సెర్పెంటో చెప్పినట్లు ఉదహరించబడింది (RKEB 1 219). పొస్తిషేవ్ మరియూ బుబ్నోవ్ లు ఇరువురూ అప్పటికే కాల్చివేయబడి, ఆ విషయం సెర్పెంటోకు తెలిసి ఉండకపోయే అవకాశం కూడా ఉంది.

196. RKEB 1,166–168

197. “proekt doklada ‘O kul’te lichnosti I ego Postledstviiakh’, predstavlenniy P.N. Pospelovym 1 A.B. Aristovym. 18 fevralia 1956 g.” DokladNS. Khrushcheva 0 Kul’te Lichnosti Stalina na XX S”ezde KPSS. Dokumenty. Ed K. Aimermakher et al. Moscow: ROSSPEN,2002. pp. 120-133; also in RKEB 1. 353-364.

198. “Dopolneniia N.S. Khrushcheva k proektu doklada ‘O kul’te lichnosti i ego posledstviiakh”. Doklad Khrushcheva, pp. 134-150; also in RKEB 1, 365-379.

199. Khrushchev, N.S. Vremia, Liudy, Vlast’ (Time, People, Power). Moscow: ‘Moskovskie Novosti’, 1999. I, Ch. 11, p. 119. Available at http://kursk1943.mil.ru/kursk/arch/books/memo/khruschev_ns/11.html

200. సోవియట్ వ్యతిరేక మితవాద, ట్రాట్స్కీవాద కుట్రలోనూ, జర్మనీ తరఫున గూఢచర్యంలోనూ తుఖాచ్ వస్కీ, రుద్జుటాక్ లు పాల్గొన్నారని 1937 మే నెల 24న అదే పాలిట్ బ్యూరో తీర్మానం ఆరోపించింది. 1937 మే నెల 25 – 26లలో కేంద్ర కమిటీ ప్లీనం వారిని పార్టీ నుండి వెళ్ళగొట్టింది.

201. Stalin's speech is in Istochnik No.3, 1994; Lubianka 2, No. 92, pp. 202-209 and is reprinted widely, eg.

http://grachcv62.narod.ru/stalin/tl4/t14_48.htm

202. RKEB 1.294-5.

203. RKEB 1.328-329.

204. RKEB 1, 300-1 Januaty 14 1956.

205. For Rychagov see RKEB 1, 165. For lagoda, see his final statement at the March 1938 "Bukharin"Moscow Trial; English text at The great purge trial. Edited, and with notes, by Robert C Tucker and Stephen F. Cohen. With an introd. by Robert C Tucker. New York: Grosset & Dunlap, 1965, p. 675. Russian text at http:/ / magister.msk.ru/library/trotsky/ trotlsud.htm

206. రుఖిమోవిచ్ ను మెషిక్ కొట్టాడని ప్రత్యక్ష సాక్షి కథనం ఒకటి ఉంది. ఈ మెషిక్ తర్వాత బెరియా అనుచరుడయ్యాడు, 1953 డిసెంబరులో ఇతరులతో పాటు కాల్చివేయబడ్డాడు. పునరావాస నివేదిక రుద్జుటక్ ఒప్పుకోళ్ళను సృష్టించిన వ్యక్తిగా యార్ట్సేవ్ ను పేర్కొంది. అటువంటి వక్రీకరణలు చేసిన నేరానికి అతన్ని తర్వాత కాల్చివేయడం జరిగిందని పేర్కొంది. బెరియా హయాంలో, యార్ట్సేవ్ 1939 జూన్ లో అరెస్టయ్యాడు, యఝోవ్, యన్.కె.వి.డి.లో అతని మనుషులు అనేకమందితో పాటు, కాల్చివేయబడ్డాడు. అంటే మెషిక్, బెరియాలకు వ్యతిరేకంగా చేసిన ఆరోపణ అసత్యమని దీనర్థం. See Nikita Petrov and K.V. Skorkin, Kto rukovodil NKVD 1934-1941. Spravochnik (Moscow,1999).At

http://www.memo.ru/history/nkvd/kto/biogr/gb572.htm

207. Reabilitatsia Kak Eto Bylo. Fevral'1956 - Nachalo 80-kh godov. Ed. Artisov et al. Moscow Materik, 2003, pp. 16-18. Hereafter RKEB 2. See pp. 18-19 for the Presidium resolution rehabilitating them.

208. "Pis'mo R.I. Eikhe I.V. Stalinu" (Letter of R.I. Eikhe to J.V. Stalin), Doklad Khrushcheva 225-229.

209. The following remarks do not pretend to be a comprehensive study of

this very important document.

210. Petrov and Skorkin, op.cit,
http.//www.memo.ru/history/nkvd/kto/biogr/gb355.htm. Both Nikolaev and Ushakov are on the same "list"of January 16, 1940 as Ezhov; see "Stalinskie rasstrel'nye spiski"(= "Stalin Shooting Lists")
http://stalin.memo.ru/spiski/pg12117.htm and ff.

అధ్యాయం 12

211. "Neveroiatno Levatskii zagib." Mikoian, Tak Bylo, Ch. 46: "On the eve of and during the 19th Party Congress: Stalin's last days."

212. lU. N. Zhukov, "Krutoi povorot...nazad" ("A sharp turn ... backwards"), XX S"ezd. Materialy konferenntsii k 40-letiiu XX s"ezda KPSS. Gorbachev-Fond, 22 fevralia 1996 goda. Moscow: April-85, 1996, pp. 31-39; quotation on p. 39. This was the only presentation to which Gorbachev himself personally responded in sharp disagreement. Also at
http;//www.gorby.ru/activity/conference/show_553/view_24755/

213. "స్టాలిన్ అండ్ ద స్ట్రగుల్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్" కల్చరల్ లాజిక్ 2005లో రేఖామాత్రంగా ఈ వాదనను వినిపించాను. వివరాలకు
http://clogic.eserver.org/2005/2005.html లో చూడండి.

214. "స్టాలిన్ – అనంతర 'థా' "నిజానికి కనీసం సంస్కృతికి సంబంధించినంత వరకూ స్టాలిన్ కాలంలోనే ప్రారంభం అయ్యిందని చెప్పవచ్చు. ఈ ఆలోచనను చరిత్రకారుడు 'వాదిమ్ కొఝినోవ్' చాప్టరు 8 Rossiia: Vek XX (1939-1964). (Moscow: EKSMO / Algoritm, 2005), "On the so-called 'Thaw". pp. 309-344.లో ప్రతిపాదించాడు.

215. 1952 కు ముందు పార్టీ పేరు ఆల్ – యూనియన్ కమ్యూనిష్టు పార్టీ (బోల్షివిక్).

216. "స్టాలిన్ అండ్ ద స్ట్రగుల్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్" (దీని తెలుగు అనువాదం "ప్రజాస్వామ్య వాది స్టాలిన్" పేరున విడుదల ఐనది – అను.) అనే రెండు భాగాల సంకలనంలో ఝుకోవ్ సూత్రీకరణలను అతను రాసిన అన్ని పుస్తకాలనూ, వ్యాసాలనూ ఉదాహరిస్తూ సంక్షిప్తంగా వివరించి 'కల్చరల్ లాజిక్ 2005లో చర్చించాను. దీనిని
http://clogic.eserver.org/2005/2005.html లో చూడవచ్చు.

217. Khrushchev, N.S., Vremia, Liudi, Vlast', Vospominania. ("Times, People. Power : Memoirs"). (Moscow, 1999), Book 2, Part 3. p. 192. Anastas Mikoian, Tak Bylo ("That's How it Was"). Moscow: Vagrius, 1999. Chapter 49, "Khrushchev u Vlasti" (Khrushchev in power), print version p. 611.

218. Grover Furr and Vladimir L. Bubrov, "Nikolai Bukharin's First Statement of Confession in the Lubianka". 'Cultural Logic 2007. At http://clogic.eserver.org/2007/Furr_Bobrov.pdf. This article was first published in the Russian historical joumal Klio 1 (36), 2005, 38-52. I have put the Russian version online at http://chss. montclair.edu/english/furr/research/furrnbobrov_bukharin_kilo07.pdf

219. "Reabilitatsionnoe moshenichestvo", in Grover Furr and Vladimir Bobrov, 1937. Pravosudie Stalina. Obzhalovaniiu ne podlezhit! (Moscow: Eksmo, 2010). Glava 2, 64-84.

220. Lubianka 3, p. 47.

221. See Ezhov's interrogation-confession of August 4 1939 in Nikita Petrov, Mark Jansen. "Stalinskii pitomets"- 'Nikolai Ezhov. Moscow: ROSSPEN, 2008. pp. 367-379. English translation at http://chss.montclair.edu/english/furr/research/ezhov080439eng.html

222. 1937 డిసెంబరు 10న స్టాలిన్ కు బుఖారిన్ రాసిన లేఖ ప్రతిని అదే సంవత్సరంలో రష్యా లోని రెండు 'చరిత్ర పత్రికలలో' ప్రచురించారు. ఉదాహరించిన ప్రకరణం కొరకు "Poslednoe pis'mo"Rodina 2, 1993, p. 52 col. 2; "Prosti menia, Koba...' Neizvestnoe pis'mo N. Bukharina," Istochnik 0, 1993, p. 23 col. 2.లో చూడండి. దీని అనువాదాన్ని గెట్టీ&నుమోవ్ ల 'రోడ్ టు టెర్రర్' లో ప్రచురించారు. పేజీ 556 ఎఫ్ ఎఫ్‌బీ ఉదాహరించిన ప్రకరణ 557వ పేజీలో.

223. For one example see (Grigory T'okaev, Comrade X. London: Harvill Press, 1956.

224. lU. N. Zhukov, "Zhupel Stalina... Chast' 3". Komsomol'skaia Pravda Nov. 12 2002; Nikita Petrov, Pervyi predsedatel' KGB Ivan Serov. Moscow: Materik, 2005, pp. 157-162; Mark lUnge and R. Binner, Kak terror stall "Bal'shim". Sekretnyi prikaz No. 00447 i tekhnologiia eto ispolneniia. Mos-

cow: AIRO-XX, 2003, p. 16. For convenience I have repeated these references in my discussion of No. 28, the “Torture Telegram”.

225. A.N. Ponomarev. Aleksandr Shcherbakov. Stranitsy biografii.M: Izd.Glavarkhiva Moskvy 2004. p. 49.

226. యన్.కె.వి.డి యొక్క ట్రయోకా (త్రిమూర్తుల) నిర్ణయాలపై 1939 ఏప్రిల్ లో వచ్చిన అప్పీళ్ళు, విచారించిన వాటిని ఉదాహరణలుగా ప్రత్యేకంగా పోనోమరేవ్ ఇస్తున్నాడు. 690 అభ్యంతరాలలో, న్యాయాధిపతులు 1939 ఏప్రిల్ లో పునర్విచారణ జరిపిన 130 కేసులలో 14 కేసులలో తప్ప మిగిలిన అన్నిటిలోనూ,అంటే దాదాపు 90% పైగా పునరావాసం కల్పించారు.

227. పోనోమరేవ్, పేజీలు 51–2. తరువాతి సంవత్సరాలలో కృశ్చేవ్ కోపాన్ని పోపోవ్ మరిచిపోలేదు, తన జ్ఞాపకాలలో కృశ్చేవ్ కు వ్యతిరేకంగా గట్టిగా వ్రాశాడు. వివరణ కొరకు Taranov, ‘Partiinii gubernator Moskvy Georgii Popov. Moscow: Izd. Glavarkhiva Moskvy, 2004.లో చూడండి.

228. Khrushchev. N.S. Vremia. Liudy. Vlast’. Kn. 2. Chast’ III, p. 41.

229. పోనోమరేవ్, పేజీలు 204–5. ఇతర అంశాలలో సహితం ఆరోపణలు సందేహాస్పదంగా ఉన్నాయి.యుద్ధ సమయంలో షెర్బకోవ్ పాలిట్ బ్యూరోలో క్యాండిడేట్ సభ్యుడుగా ఉన్నాడు. డిఫెన్సు కమిటీలో స్టాలిన్ కు ప్రత్యామ్నాయంగా, ఎర్ర సేనలో రాజకీయ కమిస్సార్ గానూ, యుద్ధ వ్యవహారాల ప్రచార సంస్థలన్నిటికీ ఇన్చార్జిగా వ్యవహరించాడు. స్టాలిన్ కనుసన్నలలో గంటలకొద్దీ పనిచెయ్య వలసి వచ్చింది. తాగుడువల్ల అతని సామర్థ్యం కుంటుబడడాన్ని సహించే ఆవకాశం లేదు.

230. These are the words Khrushchev uses about Shcherbakov at op.cit. p. 39.

231. Ponomarev, p. 207 n. 32, citing Mikoian, Tak bylo. I have verified these quotations with the digital version of Mikoian’s memoirs.

232 Shcherbakov discusses confessions against Snegov in a letter to Zhdanov of June 18, 1937. See No. 206, p. 363 in Sovetskoe Rukovodstvo. Perepiska. 1928-1941. Moscow: ROSSPEN, 1999. Adzhubei, Krushenie Illiuzii (Moscow: Interbuk, 1991), pp. 162-167. After Khrushchev’s ouster Snegov was in fact disciplined by the Party for spreading; Trotskyist ideas. See RKEB 2, Section 6, No. 23, pp. 521 -525.)

233. ఫస్ట్ సెక్రెటరీగా యుక్రెయిన్ లోనూ మాస్కోలోనూ కృశ్చేవ్ తీవ్రమైన

అణచివేతలకు పాల్పడ్డాడు. కానీ 1949 వరకు 12 సంవత్సరాలపాటు అక్కడ ఆ పదవిలో కొనసాగాడు. తన తప్పులను దాయటానికి, యుక్రెయిన్ పార్టీని తన చెప్పుచేతల్లో ఉండేవారి చేతులలో ఉంచడానికి ఆయనకు తగినంత సమయముంది.

234. Ponomarev, p. 275 and p. 277 n. 20. States that the doctors "did not object" to Shcherbakov making the trip that killed him. That is, Ponomarev raises, and so acknowledges, the question of the doctors' decision, incompetent if not criminal. But he does not pursue it.

235. IA.IA. Etinger, Eto nevozmozhno zabyt'. Vospominaniia. Moscow: Ves' Mir, 2001, p. 87. At http://www.sakharov-center.ru/asfcd/auth/auth_pages.xtmpl?Key= 10153&page=78&print=yes Riumin's letter to Stalin of July 2 1951, from which these details ultimately come, is printed in translation in Jonathan Brent and Vladimir P. Naumov,Stalin's Last Crime: The Plot Against the Jewish Doctor, 1948-1953. NY: Harper Collins. 2003, pp. 115-118. The book itself is terribly unreliable. But the documents may well be genuine, as they come from Naumov who, as a prominent archivist, could certainly have had access to them. He has never made available the Russian originals. Ponomarev examines the accusations of anti- Semitism against Shcherbakov and concludes that they are all false; see pp. 212-3; 218 ff.; 227-8.

236. యాగోడా యొక్క నేర విచారణ, ముఖాముఖి జరిగిన సంభాషణల వివరాలు Genrikh lagoda. Narkom vnutrennikhdel SSSR, General'niy komissar gosudarstvennoi bezopasnosti. Sbornik dokumentov. Kazan', 1997, pp. 218–223. లో ఉన్నాయి. ఎనుకిడ్జే రెండు నేరవిచారణలలో 1937 మే 30న జరిగిన మొదటి దాని వ్రాతప్రతుల నకళ్ళు ఇక్కడకూడా ప్రచురించబడినాయి. (పేజీలు 508 –517). దానిలో ఆ యన్.కె.వి.డి నేర పరిశోధకుడు ఇంతకు ముందు 1937 ఏప్రిల్ 27నాడు జరిగిన ఎనుకిడ్జే పై జరిగిన నేర విచారణను గురించి ఉదాహరించాడు. వీటిని ఇప్పుడు లుబియాంకా 2 (సంఖ్య)నం. 60, పేజీలు 144–156లలో ప్రచురించారు. ఈ చివరి ప్రచురణను పాక్షిక అధికారిక స్థాయి గల 'యాకోవ్లేవ్ ఫండ్' సహాయంతో ప్రచురించినందున మొదటి దాని ప్రామాణికతను నిర్ధారిస్తున్నది. లెవిన్, ఎనుకిడ్జేల మధ్య సంబంధాలను గురించి 222 పేజీలో చూడండి.

237. RKEB 2p. 135.

238. Vsesoiuznoe soveshchanie o merakh uluchsheniia podgotovki nauchno-pedagogicheskikh kadrov po istoricheskim naukam, 18-21 dekabria 1962 g. Moscow: Nauka, 1964, p. 298.lUri Fel'shtinskii, a well-known Russian Trotskyist scholar, claims that Pospelov said this "summarised the official results of the secret researches undertaken by the appropriate organs of the CC CPSU" See lU. G. Fel'shtinskii, Razgovory s Bukharinym. Kommentarii k vospominaniem AM. Larinoi (Bukharinoi 'Nezabyvaemoe's prelozheniami. Moscow: Izd. Gumanitarnoi literatury, 1993, p. 92.There is no reason to think this is true since the full context of Pospelov's statement is this: "I can state that it is sufficient to study carefully the documents of the 22nd Party Congress to say that neither Bukharin nor Rykov, of course, were spies or terrorists." We know that utter fabrications were stated as fact at the 22nd Party Congress - Shelepin's misreading of lona IAkir's letter, discussed below, is an example - so there is no reason to think Pospelov was telling the truth here.

239. Molotov, Malenkov, Kaganovich 1957. Moscow, 1998, p. 39

240. RKEB 2 (2003), 688; Voenno-Istoricheskii Arkhiv, Vypusk 1. Moscow, 1997, p. 194. Also in Voennye Arkhivy Rossi No. 1, 1993, p. 50. This was the first publication of the "Shvernik Report." But this journal, whose sole issue is surrounded in mystery, is very hard to find. There was evidently never another issue, and this one, while dated 1993, may not have actually been published until the following year.)

241. At the 22nd Party Congress in 1961, during which Khrushchev and his supporters levelled an even more virulent attack on Stalin than in 1956, Alexander Shelepin repeated this same distortion, reading aloud lakird's letter while omitting the parts in which lakir confined his guilt (Sokolov, B.V. Mikhail Tukhachevskii. Zhizn' I Smert' 'Krasnogo Marshala' Smolennsk, 1999; also at

http://militera.lib.ru/bio/sokolov/09.html ; Leskov, Valentin. Stalin i Zagovor Tukhachevskogo, Moscow: Vechc, 2003, n. 171 p. 461. The actual transcript of Shelepin's Speech to the 22nd Party Congress of the CPSU is printed in

Pravda, October 27, 1961. Shelpins dishonest misquotation of lakir's letter is at p. 10, cols 3-4. It is also in the official transcript: XXII s"ezd Kammuniticheskoi Partii Sovetskogo Soiuza 17- 31 oktiabria 1961 goda. Stenograficheskii otchiot. Moscow: Gos. Izd. Politicheskoi Literatury, 1962,399-409.)

242. ముఖ్యమైన పత్రాలను మాలటోవ్ మరి ఇతరులనుండి కృశ్చేవ్ రహస్యంగా ఉంచాడని మేథ్యూ లెనోయ్ కూడా నిర్ధారించాడు. "ద కిరోవ్ మర్డర్ అండ్ సోవియట్ హిస్టరీ (న్యూ హెవెన్: ఏల్ యూనివర్సిటీ ప్రెస్ 2010)592లో చూడండి. చాలా దోషపూరితమైన ఈ పుస్తకంపై సవివరమైన విమర్శను నేను రాస్తున్నాను.

243. The History of the Gulag. Yale U.P. 2004,p. 287.

244. They are a main source in the now-famous article by Getty, Rittersporn and zemskov, "Victims of the Soviet Penal System in the Prewar Years: A first Approach on the Basis of Archival Evidence." AHR October 1993. 1017-1049.

245. Careful students have long questioned the historical worth of some of these works, like that of Roi Medvedev's Let Histoty Judge (Russian title: K sudu istorii) or Alexander Solzhenitsyn's The GULAG Archipelago.

246. Bukharin and the Bolshevik Revolution (1 973).

247. ఇదివరకటి సోవియట్ రహస్య పురాతన పత్రాలనుండీ ఉదాహరిస్తూ నేనూ, వ్లాదిమర్ బబ్రోవ్ లు కలిసి రాసిన వ్యాసం కోహెన్ 'బుఖారిన్ జీవిత చరిత్ర లోని చిట్టచివరి అథ్యాయంలో వ్రాసినదంతా' అబద్ధమని నిరూపిస్తున్నది. అతను వ్రాసినదంతా కృశ్చేవ్ హయాంలోని మూలాధారాలనూ, కొందరు ప్రవాసులు చెప్పిన కట్టు కథలనూ ఆధారంగా తీసుకొని రాసినది. See "V krivoi zerkale = antistalinskoi paradigvy=" in 1937. Pravosudie Stalin. Obzhalovaniiu ne podlezhit' (Moscow: Eksmo 2010) 195-333. ఈ వ్యాసం ఆంగ్ల ప్రతి 2011లో వెలువడనున్న కల్చరల్ లాజిక్ 2010 ప్రతిలో రానున్నది.

248. The transcript of the October 1964 Plenum at which Khrushchev was removed has been published in Istoricheskii Arkhiv1, 1993, pp. 3-19.

249. Doklad Khrushcheva, p. 610. I have put a facsimile of Sedova's letter on the web at http:// chss.montclair.edu/english/furr/ research/ sedovaltr022856.jpg

అనుబంధం

250. ట్రాట్స్కీ ఈ పత్రాలను రాసినా, ఈ పత్రాల మీద సంతకం చేసినా, అతని నిజమైన భావాలను ఇవి వ్యక్తం చెయ్యవన్నట్లు ఈ వాల్యూంను సంస్కరించిన ట్రాట్స్కీయిస్ట్ సంపాదకులు, ట్రాట్స్కీ పేరు చుట్టూరా కొటేషన్ మార్కులు ఉంచారు. ఇది ట్రాట్స్కీని, అతని వ్యతిరేకులు ఆరోపించినట్లు, నిజాయితీలేని, తనను తాను కీర్తించుకునే వ్యక్తిగా చేస్తుందని సంపాదకులు గుర్తించినట్లు కనుపించదు.

251. My translation; that by Mark Kramer on the H-HOAC list Feb.27 2005, at http://tinyurl.com/bqp6j, and widely reprinted - for example, at the Marxist Internet Archive - is inaccurate.

252. "Tsel'byla spastic zhizn'bol'nogo'. Pis'ma Lidii Timashuk v svoiu zashchitu." ('The goal was to save tha patient's life.' Lidia Timashuk's letters in her own defense') Istochnik 1997, No. 1, pp. 3-16.

♦ ♦ ♦